జవహర్ లాల్

నెహ్రూ సమగ్ర చరిత్ర

గ్రంథసంధాత.

శ్రీ నేమనూరి గంగాధరం



పబ్లిషర్సు

కొండపల్లి వీరవెంకయ్యా అండ్ సన్సు

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో

రాజమండ్రి.

1966

[వెల రు 15-00

సహాయగ్రంథములు - పత్రికలు

1. కాంగ్రెసు చరిత్ర
   భోగరాజు పట్టాభి సీతారామయ్య 1935
2. నెహ్రూ ఆత్మకథ
   ఆంధ్రీకరణ శ్రీ ముదిగంటి జగ్గన్నశాస్త్రి 1936
3. నెహ్రూ పరిశీలన
   అనువాదం. శ్రీ పరుచూరి - 1960 సం॥
4. నెహ్రూ
   రచన శ్రీ ప్రతాపరావు - 1961 సం॥
5. అఖండ భారతము
   రచన : కోటమర్తి చినరఘుపతిరావు 1958 సం॥
6. నెహ్రూ ఉపన్యాసములు
   1. భారత ప్రభుత్వ సమాచార శాఖవారు ప్రచురించిన మూడు సంపుటాలు 2. పాత ఉత్తరాల పొత్తి 1958 సం॥ ప్రకటించారు. జాస్తి జగన్నాథం ఆంధ్రీకరణం.
7. నెహ్రూ రచనలు
   1 సోవియట్ రష్యా 2. చిరంజీవి ఇందిరకు లేఖలు 3. ప్రపంచ చరిత్ర 4. భారత దర్శనము.
8. ఆంధ్రపత్రిక
   సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్
9. ఆంధ్రప్రభ
   సంపాదకులు : శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య
10. ఆంధ్రజ్యోతి
    సంపాదకులు : శ్రీ నార్ల వెంకటేశ్వరరావు
11. ఆంధ్రప్రదేశ్
    ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖవారి ప్రచురణ
12. కృష్ణాపత్రిక
    సంపాదకులు ముదిగొండ శివలింగప్రసాద్
13. అమెరికన్ రిపోర్టర్
    అమెరికా ప్రభుత్వ - యాజమాన్యం
14. సోవియట్ భూమి
    రష్యా ప్రభుత్వ - యాజమాన్యం

సహాయగ్రంథకర్తలకూ, పత్రికాసంపాదకులకూ, పత్రికాప్రచురణ ప్రభుత్వములకు ఇందుమూలంగా కృతజ్ఞతాభివందనములు అందించుచున్నాను.



కృతిభర్త:
శ్రీ శ్రీ శ్రీ డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు.

అంకితము

చరితార్థతగల జీవితమే - ఓచరిత్ర.

అట్టిచరిత్ర పుటలలో విశేషవిషయాల దిట్టగా, తన తరంవారిలో మిన్నగా, పరిణతి నందినవారు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు.

గుంటూరుజిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో జన్మించి; జాతీయతనుద్దీపింపజేసే బందరు జాతీయకళాశాలలో పాఠాలు నేర్చి, విశ్వకవి రాగూరు ప్రోల శాంతి నికేతనంలో జాతీయపురుషుడుగా, సాహితీవేత్తగా; ప్రభాసించిన వారు శ్రీ రెడ్డిగారు-

దేశదాసిస శృంఖాలవిచ్ఛేదనకై జాతీయోద్యమంలో పాల్గొని; మహాత్ముని యడుగుజాడలనడచి కారాగారక్లేశాల ననుభవించి; అకుంఠిత దేశభక్తిని ప్రకటించిన ధీరోదాత్తుడు శ్రీ రెడ్డిగారు-

ప్రజాపరిపాలనలో పదహారేండ్లు వివిధరాష్ట్రమంత్రి పదవులను, జనరంజితముగా పురోగామిగా; దీక్షతో; దక్షతతో నిర్వహించి, విదేశపర్యటనలతో; విజ్ఞానంగడించిన రాజకీయ నీతికోవిదుడు శ్రీ రెడ్డిగారు-

విద్యాశాఖా మంత్రిపదవితో ప్రోచాన్సలరుగా ఆంధ్రాయూనవర్శిటీ మన్ననలుపొంది "డాక్టరేటు" బిరుదుపొందిన విద్యాశేముషి ధురంధరుడు శ్రీ రెడ్డిగారు-

సంగీతసాహిత్యాది లలితకళారాధకుడుగా సాహితీ కృషీవలుడుగా; రాగూరు రచనాను వాదకుడుగా; ఉజ్జ్వలయశస్సు నార్జించిన వారు, శ్రీ రెడ్డిగారు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడమీ అధ్యక్షులుగా ఉత్తమదేశీయ సాహితీ సంపత్తును, అఖిలాంధ్రావనికి సమకూర్చుతున్న వదాన్యులు శ్రీ రెడ్డిగారు-

నవభారతనిర్మాత, విశ్వశాంతిదూత, శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ మంత్రిమండలిలో కృషి చేసి; మన్ననలుపొందిన పుంఖానుభావాల ప్రోది; సుగుణాల సుమాలరాశి అయిన 'శ్రీ బెజవాడగోపాలరెడ్డి'గారికి ఈ గ్రంథాన్ని భక్తిపురస్కారముగా అంకితమిస్తున్నాను.

12-12-66
రాజమహేంద్రవరము

భవదీయ
నేదునూరి గంగాధరం.

మహారాజశ్రీ దేవత రామమోహనరావు బి. ఏ., గారొసంగిన

అ భి ప్రా య ము



మహాత్మా గాంధీగారు అస్వతంత్ర భారతదేశము యొక్క దాస్యాల్ని పోగొట్టాలని, జాతీయోద్యమములో శాంతి,అహింసాపూర్వక సత్యాగ్రహ సమరమును సాగించారు. ఆయన ఆదేశం ఆసేతుహిమాచలం పాటించి. సమరాంగణంలో పాల్గొన్న దేశభక్తుల శ్రేణిలో శ్రీ జవహర్ లాల్ నెహ్రూ యోధానుయోధుడు - ధీరోదర గుణాలంకారుడు. అందుచే గాంధీజీ రాజకీయ వారసుడుగా స్వతంత్ర భారత పాలనాపీఠం అధిరోహించి, ప్రగతిపథంలో నవభారతాన్ని నడిపి; ప్రపంచ దేశాల ప్రశంసలు అందిపొందిన విశ్వశాంతి కాముడు శ్రీ నెహ్రూ.

అస్వతంత్ర స్వతంత్ర భారతదేశ చరిత్రలే శ్రీ నెహ్రూజీ సంపూర్ణ చరిత్ర. ఈ గ్రంథమున నెహ్రూజీ బాల్య కౌమార యౌవన వృద్ధజీవిత దశలు, తోటి దేశనాయకుల సహాచర్య, చరిత్రలు, ఖండ ఖండాంతరాలలో ప్రముఖుల సన్నిహితాలు, పాలనా శేముషీ నవ్యపథాలు, పథకాలూ, ఆయన అమరజీవితంతో విషాదమైన ప్రపంచ విలాపము, సంపూర్ణముగా సంధాన పరచిన కృషి, శ్రీ నేదునూరి గంగాధరం గారి ఓర్పు, నేర్పు; కూర్పులకు తార్కాణము. యిట్టి గ్రంథం వెలువడడం; అమితానందకరం......

జాతీయతను జీర్ణించుకొన్న దేశసేవలో సానదీరిన జాతిరత్నం డాక్టర్ శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు. శాంతినికేతనములో విశ్వకవి ఠాకూరుగారి సన్నిధిని విద్యాభ్యాసం చేసి, మహాత్మాగాంధీ, పండిత జవహర్‌లాల్ గార్లతో సాన్నిత్యంకల్గి, వారి యడుగుజాడల నడచి ప్రజాసన్నిహితుడైన సాహిత్యవేత్త, సాహిత్యాభిలాషి అయిన శ్రీ గోపాలరెడ్డిగారికి, ఈ గ్రంథం అంకితమీయడం, కరకంకణ న్యాయంగా వుంది. గంగాధరంగారి భావన గణనీయంగానూ వుంది. ఈ గ్రంథ సంధాత శ్రీ నేదునూరి గంగాధరంగారి సారస్వత కృషి, ప్రత్యేకించి జానపద వాఙ్మయ సేకరణ, సంధానం గత నలుబదేండ్లుగా, అహరహకృషి ఆంధ్రసాహితీ లోకానికి తేటతెల్లమే.

పన్నెండేండ్ల క్రితం, గంగాధరంగారి జానపద సారస్వత ప్రదర్శనంలో, వందలూ, వేలూగల జానపదగేయాలు, సామెతలు, జాతీయాలు, నుడికారాలు, కథలూ—గాథలు, యుక్తిలెక్కలు, పొడుపుడు కథలు, వినికిడి చారిత్రలు, వాడుకమాటలు, మొదలైనవి ప్రదర్శించిన కమిటీఅధ్యక్షుడుగా నేను నాడే శ్రీ గంగాధరం గారి అమూల్య అముద్రిత వాఙ్మయకృషిని తెలుసుకున్నాను. వీటిని వివిధ శీర్షికలతో, పుస్తకములుగా వెలువరించ వలసిన బాధ్యత— మన దేశీయులపై నున్నది.

ముఖ్యంగా వాడుకమాటలు ''జీవద్భాషా నిఘంటువు''గా శ్రీ గంగాధరంగారి సముఖంలోనే, గ్రంథరూపంలో వెలువడుట అత్యంతావశ్యకము. జాతి కవసరము. ఈ ప్రయత్నమునకు, శ్రీ ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడెమీవారు, తగు వనరులు చేకూర్చి, గంగాధరంగారిని ప్రోద్బలించి, ఆవశ్యకృషి వెంటనే ప్రారంభించ వలసినదిగా అభ్యర్థిస్తున్నాను.

జానపద వాఙ్మయ సేకరణకృషిలో నలుబదేండ్లు పండి; ఇల్లూ; వళ్లూ; గుల్లచేసుకుని అసహాయుడై అందరి ఆదరణ కావలసిన స్థితిలో ఉన్న శ్రీ గంగాధరంను "శ్రీ ఢిల్లీ కేంద్రప్రభుత్వ సైన్టిఫిక్ రీసెర్చికల్చరల్ ఎఫైర్సు" వారునూ. "శ్రీ ఆంధ్రప్రదేశ్ సాహిత్య ఎకాడెమీ" వారునూ. ఇస్తున్న ఆర్థిక ఆదరణ వల్లననే మన మధ్య యింకను చూడగల్గుతున్నామని భావిస్తున్నాను—అందుచేత వీరికి; కృషికి; జీవికకూ కావలసిన ఆర్థిక సహాయమును మరింత పెంపొందించమని సారస్వత వదాన్యులకు విన్నవించు కుంటున్నాను.

డాక్టర్ శ్రీ గోపాలరెడ్డిగారు పై ఆకాంక్షకు దోహదమిచ్చి "జీవద్భాషా నిఘంటువును" సత్వరమే ఆంధ్రమహాజనులకు అందించుటకు, కృషి సల్పవలసినదిగా కోరుచున్నారు.

"జవహరులాల్ నెహ్రూ సమగ్ర చరిత్ర" గ్రంథమును, అఖిలాంధ్రము పఠించి, ఆదరించగలందులకు; ఆకాంక్షిస్తున్నాను.

ఇట్లు

దేవత రామమోహనరావు.



నేదునూరి గంగాధరం (కృతికర్త)

ఉపోద్ఘాతము.

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారి పేరు విననివారూ; ఆయన ప్రతిభ అంతోయింతో తెలియనివారూ; బాలల్లోగాని; పడుచుల్లోగాని; వృద్ధుల్లోగాని; నేటి భారతదేశంలో ఒక్కరూ లేరంటే; అది అతిశయోక్తి యెంత మాత్రమూ కాదు.

ప్రస్తుత కాలంలో దేశదేశాల్లో; ఖండఖండాల్లో కూడా ఆయనపేరు మారుమ్రోగుతోంది. అల్లాంటప్పుడు ఆయన చరిత్ర పూర్తిగా తెలుసుకోవడం ప్రతిభారతీయునికీ విధి. అసమగ్రమైన చరిత్రలెన్నో వెలువడ్డాయి. అవి ఆయన జీవించి యుండగా వ్రాసినవి. అందుచేత వాటికి సంపూర్ణత్వం సిద్ధించలేదు. ఆయన నిర్యాణానంతరం నేను, ఆయన సంపూర్ణచరిత్ర వ్రాసి ఆ మహామహుని పట్ల నాకున్న భక్తిగౌరవాలు వ్యక్తం చేసుకోవాలని ఈ గ్రంథాన్ని సంధానించాను.

ఏ దేశం గొప్పతనమైనా, ఆ దేశంలో పుట్టి అన్ని రంగాల లోనూ సేవచేసి చూపిన మహామేధావులను బట్టి వుంటుంది. మన భరతఖండం అనాదినుంచీ కూడా అనేక రంగాల్లో మహాపురుషుల జననానికీ; పుట్టినిల్లయింది. నైసర్గికంగా చూస్తే, కాశ్మీరము లగాయతు కన్యాకుమారీ అగ్రందాకా; ఎన్నెన్నో మహాపర్వతాలు; మహానదులు; ఉపనదులు; పీఠభూములు; మహారణ్యాలు, సారవంతములైన మైదానాలు; వివిధములైన ఖనిజసంపదలు; సమస్త శీతోష్ణస్థితులు; సువృష్టులూ కలిగి భూతలస్వర్గంలా వుండి "రత్నగర్భ" "ఆర్యావర్తనము" "పుణ్యభూమి" "సస్యశ్యామల" "పరమపవిత్ర భారతి" అనెడి నామములతో పిలువబడుతూ ఖ్యాతిని సంపాదించింది,

హిందూ దేశ మహారాజ్యాలలోని పండ్లుతిని, నదుల్లోని నీళ్ళు త్రాగితే చాలు, ఎన్నాళ్లైనా హాయిగా బతకవచ్చును'' అని పూర్వం యెందరో విదేశీ యాత్రికులు మన దేశాన్ని గురించి శ్లాఘించారు. అవి వట్టిమాటలు కావు. అక్షరాలా నిజం. ప్రాచీన మహర్షులంతా అడవుల్లో కూర్చొని తపస్సులుచేసి, ఆధ్యాత్మికశక్తిని పెంపుచేసుకుని ఎన్నెన్నో శాస్త్రాలు వ్రాయగలిగారు.

ఇటువంటి సర్వాంగ సుందరమైన వసుంధరను చూస్తే విదేశీయులకి కన్ను కట్టిందంటే, ఆశ్చర్యమేముంది ? గ్రీకులు, పరిష్యనులు, తురుష్కులు మొగలాయీలు, ఆఫ్ఘనులు మొదలైన వారంతా వచ్చి ఈ దేశాన్ని దోచుకుపోయిన వారు కొందరూ, నాశనంచేసినవారు కొందరూ, స్థిరపడి కొన్నిరాజ్యాలను ఆక్రమించుకుని పరిపాలనలు సాగించినవారు కొందరూను.

ఇదిల్లా వుండగా పోర్చుగీసులు, డచ్చీలు, ఫరాసులు, ఆంగ్లేయులు మొదలైన వారంతా వర్తకాలకని వచ్చి, మన మెత్తదనం కనిపెట్టి ''ఏకు అయివచ్చి మేకయి బిగిసినట్లు'' వర్తకం మాటుంచి మనలో మనకి వైషమ్యాలు కల్పించి, దేశంలో కొన్ని కొన్ని భాగాలు సంపాదించుకుని పరిపాలన సాగించారు. క్రమక్రమంగా యావద్భారత దేశాన్నీ తమ కైవసంచేసుకుని, ఏకచ్ఛత్రాధిపత్యం వహించి, భారతీయుల్ని తమ బానిసలుగా భావించుచూ పాలించారు.

అటువంటి పరిస్థితులలో దేశముయొక్క రాజకీయ పారతంత్ర్యమును నిర్మూలించు ఉద్దేశంలో, ''ఉద్భవించిన కాంగ్రెసు'' నకు పూర్వం యాభై సంవత్సరములపై నుండీ జాతీయ నిర్మాణమునకు కొందరు మహామహులు కృషిచేశారు. రాజారామమోహనరాయలు, సురేంద్రనాథబెనర్జీ, ఆనందబోసు, మెహతా, తెలాంగ్,

తయాబ్జీ, రాజేంద్రలాల్ మైత్రా, రామగోపాల్ ఘోష్, మంగల్ దాసు నాథూభాయి, నౌరోజీపురంద్ జీ, దాదాభాయినౌరోజీ, జగన్నాథశంకరసేతు, యస్. విజయరాఘవాచారి, గా॥ రంగయ్య నాయుడు, జి. సుబ్రహ్మణ్య అయ్యర్, న్యాపతి సుబ్బారావు పంతులు గార్లవంటి పెద్దలు ప్రజాసేవచేస్తూ, ప్రజలను ఉద్దీపింప జేశారు.

బొంబాయిలో 1885 సం॥రం డిశంబరు 28 వ తేదీని, గోకుల్ దాసు తేజపాల్ సంస్కృత కళాశాలలో మొదటి జాతీయ మహాజనసభ జరిగింది—సభాధ్యక్షుడు డబ్లియు. సి. బెనర్జీగారు, దాదాభాయి నౌరోజీగారు ప్రప్రథమంగా స్వాతంత్ర్య సమరానికి నాందివచనం పలికారు. వారి పలుకుల్లో, ఏ బీజాక్షరాలున్నాయో కాని, స్వాతంత్ర్యేచ్ఛ ప్రతీ భారతీయుని హృదయంలోనూ అంకురించింది. దాదాభాయి ప్రవచించిన "స్వాతంత్ర్య సమరం" అంటే అది యుద్ధం కాదు. వాక్సమరం మాత్రమే. ఆ నాటినుంచీ లేసి, శ్రీ నౌరోజీగారి తరువాత, బాలగంగాధర తిలక్, చిత్తరంజన దాసు, గోపాలకృష్ణగోఖ్లే, ఆనీబిసెంటు, మదనమోహనమాలవ్యా వినాయకసావర్కార్ వంటి యెందరెందరో నాయకులు మహాత్యాగాలు చేసారు. కొందరు ఆత్మబలిదానాలు కూడా చేసారు.

తుదకు మోహన్ దాస్ కరమ్‌చంద్ గాంధిగారు, కాంగ్రెసుకు నాయకత్వం వహించి శాంతి సమరాన్ని నాగిస్తూవుండగా, మన భారత జనయిత్రి రత్నాల గర్భంలోంచి పండిత మోతీలాల్ స్వరూపరాణి పుణ్యదంపతుల తపఃఫలంగా అవతరించిన వొక జీవ రత్నం. దానిని సానబట్టించడానికి బ్రిటిషు కర్మాగారాలకి వప్పగించాడు మోతీలాల్. ఆ రత్నమక్కడ చక్కగా సానదీరి తిరిగి వచ్చింది స్వదేశానికి—ఈ రత్నమే జవహర్‌లాల్.

ఆ తరుణంలో మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధిగారు నాయకత్వం వహించి, దేశస్వాతంత్ర్యానికై శాంతి సమరాన్ని సాగిస్తూవున్నారు. భారత జాతిరత్నం జవహర్‌లాల్‌ను, గాంధీ మహాత్ముడు బాగానా డెంచేసి, భారతమాత హీరహారానికి నాయక మణిగా అమర్చాడు. ఆ దివ్యమణి ప్రభలకి భారతీయులంతా జోహారు లర్పించి దాసోహం చేశారు.

సమధికోత్సాహంతో దాని ధగధగత్కాంతులకి, బ్రిటిష్ ప్రభువుల కళ్ళు చీకట్లుకమ్మాయి. వాటిని తట్టుకోలేక నింపాదిగా నింపాదిగా బ్రిటిషు చిమ్మచీకట్లు స్వస్థానాలకి చేరుకున్నాయి. నాటితో అనగా 1947 సం॥రం ఆగస్టు 15 వ తేదీకి భారతమాత దాస్యశృంఖలాలు విడిపోయాయి. ఆమె ముఖపద్మం వికసించింది. కలకలలాడుతూ ప్రకాశించింది అమందానందంతో మురిసిపోయింది. ఆ మణి దీప్తులకి యావత్ప్రపంచమూ మెచ్చుకుని అద్భుతానందాలు పొందింది. విధి బలీయంకదా ? ఉన్నట్లేవుండి తుదకామణి 1964 సం।రం మే 27 వ తేదీని అనంతాకాశంలోకి యెగిరిపోయి శాశ్వత స్థానానికి చేరుకుని, ద్యుమణియై ప్రకాశిస్తూవుంది. ఆ దివ్య భారతీయమణి పండిత జవహరులాలుగారి సవిస్తరమైన చరిత్ర తెల్పడానికే యీ చరిత్ర—

హిందూదేశం వేదకాలం నుంచీ, పురాణకాలం నుంచీ, చారిత్రక కాలంనుంచీ, కూడా చూస్తే పోతుగడ్డే! ఎప్పటికప్పుడే వుద్భవించారు. సమస్త రంగాల్లోనూ సుప్రసిద్ధులైన మనీషులు స్త్రీలలోనూ, పురుషులలోనూ కూడా.

అయినా మన దేశానికి వచ్చిన తెగులల్లా వొక్కటే, అనైక్యత, "ఎవరి మర్గానికి వారే సేనాపతుల మంటారు" ప్రతివారూనూ, నిజానికి అంతటి సమర్థులేగాని, అనైక్యతావ్యాధిచేతనే, పరదేశీయులకు లోకువై, ఏ కాలాని కాకాలాంలోనే దేశమాతను పరహస్తం చేస్తూవచ్చారు.

"పుస్తకం వనితావిత్తం పరహస్తం గతంగతః।
అథవాపునరాయాతం జీర్ణం భ్రష్టంచ ఖండశః॥"

అన్నట్లే మన హిందూదేశాన్ని, విడగొట్టి "పాకిస్థాన్" చేసారు. అందుకే స్వతంత్రభారత భాగ్యవిధాత గాంధీమహాత్ముడే కాకుండా, నవభారత నిర్మాత జవహర్‌లాల్ నెహ్రూకూడా, "ఐకమత్యం" "ఐకమత్యం" మతసామరస్యం, "మతసామరస్యం" అంటూ చెవినిల్లుకట్టుకుని చెబుతూనే వచ్చారు. ఆ సత్యాన్ని విప్పి చూపించేదే యీ చరిత్ర—

రామాయణ భారత భాగవతాది మహాగ్రంథాలు చదవడం వల్ల, ఆయా కాలాలలో దేశచరిత్ర యెల్లా మన కవగాహన మవుతుందో, అలాగే యీ కాలంనాటి మహాపురుషుల చరిత్రలు కూడ మనకి రాజకీయ, వైజ్ఞానిక ఆధ్యాత్మిక జ్ఞానాల నందిస్తాయి.

పురాణకాలంనాటి బృహస్పతి, శుక్రాచార్యులు యెటువంటి వారో, పూర్వచరిత్రల్లోని, యౌగందరాయణుడు, చాణుక్యుడు, యుగంధరుడు, తిమ్మరుసుమంత్రి యేలాంటివారో, మనయీ కాలం నాటి పండిత జవహరులాల్ ప్రధానికూడా ఆ కోవకే చెందిన పురుషోత్తముడని నిరూపించడానికే యీ చరిత్ర.

పాఠక మహాశయులు చదివి సత్యాసత్యాలు తెలుసుకోవాలని కోరుచున్నాను. నా భ్రమ ప్రమాదాలుంటే తెలియజేసిన వారికి కృతజ్ఞత తెలుపుకుంటూ సరిదిద్దుకుంటాను.

ఇట్లు
విద్వజ్జన విధేయుడు
నేదునూరి గంగాధరం
టౌన్ పోలీసులైన్, రామకృష్ణా స్కూలు
లక్ష్మీవార పేట, రాజమండ్రి.

అనుబంధ రచయితలు

1. **చేబోలు చిన్నయబ్రహ్మము**
   కావ్యరచనలో "మధురకవి"గా సాహితీ-ప్రక్రియలలో "కవితాభూషణు"డుగా ప్రసిద్ధిపొందిన రచనాధిషణుడు.
2. **పున్నంరాజు నాగేశ్వరరావు**
   చవులూరు మిగడల తెల్గు వ్యావహారిక భాషారచనాప్రౌఢిగా పంచకావ్యములను వెలయించి వికసించిన యువరచయిత.
3. **ఎ. ఎల్. భాస్కరరావు**
   బిగువు బిగువుల భాషతో ఉదాత్తశైలితో, రచనచేయడంలో రక్తిమగలనవ రచయిత.
4. **సన్నిధానం నరసింహశర్మ**
   గద్యపద్యరచనల్లో చతురతు చేవజేర్చి ముందుకురికే-ఆధునిక భావాల మేటి.
5. **బొమ్మకంటి వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి**
   నిరంతర సాహితీ కృషిలో అవలోకనం, ఆరాటం, పడుతూ ముందు మాపుతో పరిశ్రమిస్తున్న - యువరచయిత.
6. **ఓగేటి శివరామకృష్ణశాస్త్రి**
   ప్రాచీనము, ఆధ్యాత్మికము కలసాహితీ చందనములో ఆధునిక సుపరిమళాన్ని మేళవించే నవభావుకుడు.
7. **వాడ్రేవు శేషగిరిరావు**
   లలితకళాను రక్తిగా; భక్తిను క్తలజీవిగా; జాతిచైతన్యానికి మేలిమెరుగుల రచనలందించిన "కవిరాజు"
8. **హరి వెంకటేశ్వర్లు, బి. ఎ., బి. యి. డి.**
   జీవిత వికాసానికి సాహితీ జీవనం ఆలంబనం చేసుకొన్న అభ్యుదయభావకుడు.
9. **పోలిశెట్టి నాగేశ్వరరావు**
   తృప్తి; పుష్టి; గల వ్యావహారిక భాషాకంఠుడుగా ఎన్నో రచనలద్వారా ప్రస్తుతించబడ్డ అభ్యుదయ రచయిత.
10. **బెజవాడ వెంకటేశ్వరరావు, బి. ఎ.,**
    చరిత్ర; సాహిత్యము - మేధస్సుగా ఓజస్సుగా ప్రభాసించిన విజ్ఞానవేత్త.
11. **పురాణపండ కామేశ్వరరావు (చిత్ర)**
    గేయ, బాలసాహిత్యరచనల్లో; అలరించు; మురిపించరాగశైలుల వర్ధమానుడు.

విషయసూచిక

హరిహర హిరణ్యగర్భేభ్యోనమః

జవహర్‌లాల్

నెహ్రూ సమగ్రచరిత్ర

ప్రార్థన

సీ. శ్రీ పరబ్రహ్మచిం ♦ తా పరులైన యో
గీంద్ర శేఖరులు వ ♦ సించుభూమి
రామకృష్ణాది సా ♦ ర్థక రూపసంసేవ
నాలోలభక్తుల ♦ కాలయంబు
సాహసోపేతవి ♦ శ్వ ప్రశస్త విమల
నీర ప్రసూనముల్ ♦ వెలయుతోట
జాతీయభావ ప్ర ♦ శాంతి దూతల మహో
జ్జ్వల చరిత్రగడించు ♦ గ్రంథసీమ
తే. గీ. అమర దేశవాసి ప్రము ♦ దాంకసంబు
వివిధ మత సంస్కృతులమంచి ♦ బెంచుపొలము
ఆర్య దేశ గుణాఢ్య సం ♦ ప్రాప్తవిభవ
భారతజనయిత్రికొనర్తు ♦ వందనములు.

— చేబోలు చిన్మయబ్రహ్మము

ఉపక్రమణిక

శ్రీయుతమై, శేముషీవిభవమై, ధీరవీరసాహసౌదార్యగుణో పేతమై సహజవనశాంతిప్రబోధనావిలసితమై, విలసిల్లిన భారతదేశము ఆసియాఖండానికి అలంకారప్రాయమై అలరారుచున్నది. ఈ ఆర్యావర్తమునందు ప్రతి కాలమునందూ, పుణ్యధనులూ, పవిత్ర జీవనులూ,

త్యాగమూర్తులూ, దారస్వభావులూ, ధన్యచరిత్రులూ, పరమపత ప్రతాలలామలూ, వీరాగ్రేసరులూ, భక్తశిఖామణులూ, మహావిద్వాంసులూ, నూతన మతికర్తలూ, నవీన శకకారులూ, నవనవోన్మేష ప్రతిభావంతులూ, కర్మయోగులూ, కవిపుంగవులూ, త్యాగధనులూ జన్మించి తమజీవితాలను, భాషాసేవకో, దేశసేవకో, మతసేవకో ధారపోయుచునే వున్నారు.

అందు కొందరు కేవల జగజ్జేగీయమాన యశోవిశాలురై వివిధ రంగాలలో కృషిచేసి, తమ కీర్తివల్లికల దశదిశల ప్రాకించి, సూక్తిముక్తామణులు పండించి దేశీయులకందించినవారు గలరు. కొందరు వీరాగ్రగణ్యులై తమ భీమ బలప్రతాపాలను విదేశీయులకు కూడ చవిచూపించి, ఖండఖండాంతరాల సువర్ణహారతుల నందు కొనినవారున్నారు మరికొందరు తమ జీవితములనూ, ప్రాణములనూ, దేశమాతకే యర్పించి దేశసేవానిమగ్నులై, తోటి దేశీయుల మన్ననలందిన మహామహులున్నారు.

భారత దేశంలో విశ్వజగత్తునకు విజ్ఞాన ఫలదంబనీ, వేదకల్పము బుట్టిన మూలవాలమని సంకల్పమాత్రంబుగనే సృష్టికి ప్రతిసృష్టి సలిపిన పూర్వ సంతతుల ప్రాచీనప్రతిభను నిలబెట్టగల శక్తిమంతు లున్నారని, సత్యమునూ, అహింసనూ, శాంతినీ, రక్షించి దీక్ష వహించి, మన పూర్వీకుల ప్రకృతి ధర్మలత నుష్కించ లేదని, భారత మాత, ఆ వీరవరుల గన్న వీరమాతయని ఋజువుచేయగల మేధా వంతులూ, సదాచారసంపన్నులూ, త్యాగధనులూ, పలువురుద్భవించారు. వారిలో రాజకీయ ప్రాంగణమున భారత పతాకమును కేల గీలించి నిలిచి భరతమాతకు జయజయధ్వానంబులు సలుపు ధీరులు కొందరున్నారు.

"భారతిగడ్డ సజీవమై యున్నది. భారత మాగాణి ఊషర క్షేత్రంకాదు, భారతబిడ్డ తేజస్సంపన్నుడేగాని, దీనుడుకాడు." అంటూ భారతమాత తన యనుంగుబిడ్డలు కూర్చిన నూగుటుయ్యాలలో నూగులాడి, వాహవాడల నూరేగి, గంగా బ్రహ్మపుత్రా గౌతమీ కృష్ణా కావేరీ తుంగభద్రాది పావనోదకముల తానమాడి ప్రాచీన భారత చక్రవర్తుల జేజేల నందుకొనుచు, ఉత్సాహవతియై గారాబు బిడ్డల కానందము లందించి, విశ్వతల్పంబున సరియైన సరిహద్దుల గట్టుకొని తన ముద్దుబిడ్డలతో మురిపెంపులాడుచూ, భారత రమణీలలామ సువర్ణహారతులందుకొన్న దినాలున్నాయి. భారత మాతను యిట్టి వైభవోపేతగా జేసిన పుత్రరత్నములలో జవహర్ లాల్ నెహ్రూ ముఖ్యముగా సంస్తవనీయుడు.

మహాత్మాగాంధి - మహత్తు

ప్రతీయుగమందూ ధర్మహానిసంభవించినప్పుడు, సాధువుల సరక్షించుటకూ, అసాధువులను శిక్షించుటకూ, ధర్మసంస్థాపనకై, ఏదోఒకరూపంతో పరమాత్ముడు జన్మిస్తాడని విశ్వసించే భారతీయులలో పెక్కురు గాంధీమహాత్ముని యుగపురుషుడంటూ పేర్కొంటున్నారు. అది సమంజసమే. ఏలననగా? సుమారు ఏబదికోట్ల భారతీయులచే పలువిధంబులైన మన్ననలందిన మహాపురుషుడు చరిత్రలో కానరాడు. ఆవిశిష్టత ఆ మహాత్మునందేవుంది. అంతేగాక నేటి భారతరాజకీయ ప్రపంచాన ఆపూజ్యుని పేరుతో "గాంధీ శకము" ఏర్పడి జాజ్వల్యమానమగుచున్నది. మరియు ఆధన్యజీవనుని సనాతనాధునిక ధర్మసమ్మేళనము ప్రపంచ రాజకీయములకే దోహద మొనర్చినది.

ఆ శాంతియుత విప్లవవీరుడు మానవసంఘాన్ని సజీవశక్తిగ ధర్మపథగామిగా నొనర్చిన, అద్వితీయ ప్రతిభాశాలి. భారతజాతిని నిద్రాస్థితిలో వుండగా. తన సవ్యశక్తిత్వమనే శంఖారావాన్ని పూరించి భారతీయులను మేల్కొలిపినాడు. రాజకీయ వాతావరణమున నూతనశోభను ప్రజ్వలింప జేసినాడు. అధర్మములకు పుట్టినిల్లయిన రాజకీయప్రవృత్తిని, సత్యధర్మ శౌచమార్గాలచే మధించి, పవిత్రయుతంబగు ధర్మసూత్రాన్ని ప్రతిష్ఠించాడు భారత రాజకీయాలు అధః పతనమున్న్యో కాలాన సత్యాగ్రహమను బ్రహ్మాస్త్రాన్ని ఉపాసించి, మంత్రించి, రాజకీయ క్షేత్రాన ప్రయోగించాడు. దానితో భారత జాతీయోద్యమ మహాసాగరాన క్రొంగ్రొత్త విప్లవ తరంగాలు ఉబికి దేశసేవాశక్తులూ, అద్వితీయ త్యాగధనులూ, బయల్వెడలి స్వాతంత్ర్యరథాన్ని నిర్మించి భారతవీధులలో విహరింప ఆరంభించారు.

ఒకప్పుడు త్యాగనిరతిని, ధైర్యమన నెట్టిదో, జగానికే రుచిచూపి, మధ్యకాలంలో వాటిని విస్మరించినజాతి పునఃత్యాగ ధైర్యోత్తేజకమై, మహాత్యాగంతో స్వాతంత్ర్య సమరాంగణమున నిల్చింది. దానితో వేనవేలు ప్రభావశక్తిపరాయణులు దేశసేవకులుగ మారారు. స్వాతంత్ర్య భావవీధులలో భారతజాతి పరవళ్లు త్రొక్క నారంభించింది. వానిలో అఖండ సాహసోపేతములూ, అఘటనాఘన శక్తివంతములూ. అయినవన్ని వేశాలు ఎన్నో సంభవించాయి. అందులో పుట్టుకతోనే ముందుచూపువాడై దర్శిన్యాన్నే ప్రేమించే జవహరిలాల్ నెహ్రూ హఠాత్తుగా అహింసావాదియై గాంధీకి శిష్యపరమాణువు కావడం, భారతీయసంప్రదాయాన్ని ద్యోతకం చేస్తుంది.

భారతయుద్ధంలో శ్రీకృష్ణభగవానుని ఉపదేశము నాలించిన అర్జునుడూ, శ్రీరామకృష్ణపరమహంసబోధలువిన్న వివేకానందస్వామి

మహాత్మాగాంధీ సూచనల ననుసరించిన జవహర్‌లాల్ భారతీయ సంప్రదాయానికి నిదర్శనం. మహాత్మాగాంధీకి. జవహర్‌లాల్ శిష్యుడగుటయే గాక, రాజకీయవారసుడై, స్వరాజసంపాదకుడై, స్వతంత్ర భారతావనికి ప్రథమప్రధానియై, భారతదేశాన్ని దిద్దితీర్చే ప్రణాళికలను నిర్మించి, ప్రపంచరాజ్యాలతో మైత్రిసృష్టించి విశ్వవిఖ్యాతి గాంచిన రాజకీయవేత్తగా భారతజాతి పిత గాంధీజీకి రాజకీయ వారసుడుగా, ప్రపంచశాంతిదూతగా పదిహేడుసంవత్సరాలు భారత ప్రధానిగా దేశంలోనూ, ప్రపంచంలో మన్ననలందిన మహనీయుడు. పండితజవహర్‌లాలా నెహ్రూ, భారతీయుల ప్రియతమనాయకుడు. ఈపుణ్యపురుషుని చరిత్ర చదువుకొనుట మేల్తరము గదా!

కాశ్మీరు

జవహర్‌లాల్ పూర్వీకులు. కాశ్మీరమువారు.

భారత దేశానికి ఉత్తరదిశను తొల్లి కాళిదాసాది మహాకవులచే, తన ప్రకృతి వైభవాన్ని వర్ణింపజేసికొని మించిన హిమాలయ పర్వతాలలరారుచున్నాయి. ఆపర్వతపంక్తినుండి గంగానది మహోన్నత ధారలుగ ఉద్ఘోషధ్వానాలతో ప్రవహిస్తుంది. ఈ ప్రాంతాన్ని దేవభూమి అని వాకొన్నచూ అసత్యంకానేరదు అచటి ప్రకృతి సౌందర్యాన్ని వర్ణించడం ఊహాతీతమైనది అచటికి వాయువ్య దిశను, ప్రకృతి జన్యరామణీయ దృశ్యాలకు ఆటపట్టయి, సకలకళారాధకులకు నిలయమయి మేటివిజ్ఞాన సీమయై చందనాద్య మూల్య తరురాజంబులతోనూ, మొగలి, గులాబిమున్నగు మనోహరలతా కదంబులతోనూ, పాంథులకు ఆకర్షణీయమై "కాశ్మీరము" అలరారుతూంది. రూప ధైర్య సాహసౌదార పరాక్రమములు కాశ్మీరులకు పుట్టుకతోనే వుంటాయనడం వింతకానేరదు.

జవహర్‌లాల్ వంశీయులు

క్రీస్తుశకము 1716 వ సంవత్సరప్రాంతంలో ఢిల్లీసింహాసనాన్ని "ఫర్‌కిషోర్" అనే మొగలాయిచక్రవర్తి పాలిస్తూవుండేవాడు. ఆయన తనకొడుకులికి తగిన పండితుణ్ణిపెట్టి విద్యనేర్పించాలని కుతూహలంపడ్డాడు., "కాశ్మీరదేశంలో, రాజకౌల్" అనే బ్రాహ్మణపండితుడున్నాడు. ఆయన సంస్కృతంలోనూ, పారసీకంలోనూకూడా సాటిలేని మేటిపండితుడు" అని తెలిసి. ఆయన్ని సకుటుంబంగా, సగౌరవంగా ఢిల్లీకిరప్పించి ఆయనకొక జాగీర్ యీనాంగా యిచ్చాడు. రాజకౌల్ వైదికాచార సంపన్నుడవడంచేత, ఆయన స్నానపానజప తపాలకీ, అనుకూలంగా వుండేలాగ, ఒక కాలువవడ్డున వొక మేడ కట్టించియిచ్చి, తనబిడ్డలకి సంస్కృతమూ, పారశీకమూ నేర్పించుకొన్నాడు. రాజకౌల్ చక్రవర్తిబిడ్డలను మంచివిద్యావేత్తలుగా తయారుచేశాడు.

అప్పటిదేశభాషలో "నహార్" అంటే "కాలువ" అని అర్థం. కాలువవొడ్డునున్న రాజకౌలుగారు అనడానికి బదులు ఆదేశస్థులు "రాజకౌల్‌నహార్" అని మొదటపిలిచేవారు. క్రమంగా కొన్నాళ్లకి. ఆపేరులో "కౌల్" పదము లుప్తమైపోయి "రాజనహార్" గానూ, మరికొన్నాళ్లకి ఆ "నహార్" శబ్దంక్రమంగా "నెహ్రూ"గా మారిపోయి "రాజనెహ్రూ" అయి క్రమక్రమంగా. ఆ "నెహ్రూ" పదమే యింటిపేరుకింద నిల్చిపోయింది. అప్పటినుంచీ ఆ కుటుంబీకులకు పేరుకుముందు "పండిత"అనే బిరుదమునూ. పేరుకు చివర "నెహ్రూ"అని యింటిపేరున్నూ,పరంపరగా సంప్రదాయంగా వస్తూవుంది.

కొంతకాలానికి ఢిల్లీలో రాజకౌలు (గారూ) గతించారు. ఆయన్ని ఆదరించిన ఫరుక్‌సియారు చక్రవర్తి గతించాడు. ఆయన తర్వాత ఢిల్లీ చక్రవర్తులకీ యీ పండిత నెహ్రూలకీ సరిపడిందికాదు. వారు జాగీరును వూడబుచ్చేసుకొన్నారు రాజకౌలుగారి కుటుంబీకుల పరిస్థితులు తారుమారయ్యాయి ఎన్నో కష్టాలూ ఎంతో హీనపరిస్థితీ కూడా అనుభవించవలసి వచ్చింది. తరువాత వారికి అయినా వారు ఢిల్లీనివాసం విడిచిపెట్టలేదు.

ఇల్లాఉండగా రానురాను మన కథానాయకుడైన జవహర్‌లాల్ నెహ్రూగారి ముత్తాత పండితలక్ష్మీనారాయణ నెహ్రూగారు నామమాత్రం చక్రవర్తిగా వుండి మొగలాయి చక్రవర్తిగారి ఆస్థానంలో అప్పటి సర్కారుకంపెనీ తరపున మొట్టమొదటి న్యాయవాదిగా పనిచేస్తూవుండేవాడు. ఆయన తర్వాత జవహరులాల్ నెహ్రూగారి తాతగారైన గంగాధర నెహ్రూగారు క్రీ శ. 1857 నాటి సిపాయీల తిరుగుబాటుకు పూర్వం ఢిల్లీలో కొత్వాల్‌గా (సబినస్పెక్టరు వుద్యోగం వంటిది) పనిచేస్తూ వుండేవాడు. ఆ సంఘర్షణలో తాతగారి ఆస్తిఅంతా పోయింది. అందుచేత ఆయన తన యిద్దరుకుమారులను కుమార్తెను తీసికొని ఢిల్లీనుంచి ఆగ్రావెలస వచ్చేశారు. అప్పటికింకా జవహరులాల్ నెహ్రూగారి తండ్రి జన్మించలేదు.

గంగాధర నెహ్రూగారి పెద్దకుమారుడు బన్సీధర్ నెహ్రూ యున్నూ రెండవకుమారుడు నందలాల్ నెహ్రూయున్నూ ఢిల్లీలో వుండగానే యింగ్లీషుభాష కొంచెం చదువుకొన్నారు ఆ భాషాపరిచయంచేతనే వారు ఢిల్లీనుంచి ఆగ్రావచ్చేశేటప్పుడు వొక మహా విపత్కర ఘట్టాన్నుంచి తప్పించుకొని యీవల పడగలిగారు. అదేమిటంటే.

ఢిల్లీనుంచి గంగాధర్ గారు ఆగ్రావచ్చే నాటికే బన్సీధర్,
నందలాలులు పెద్దవాళ్ళూను వివాహితులూ అయి యున్నారు. వారి
చెల్లెలుకూడా వయసువచ్చినయువతి. ఆమె చాలా చక్కనిదిన్నీ
తెల్లగా దొరసానిలా వుండేదట. ఢిల్లీనుంచి ఆగ్రావచ్చేటప్పుడు వారి
కుటుంబము, గంగాధర్ దంపతులు, వారి యిద్దరు కొడుకులు,
యిద్దరు కోడళ్ళూ, కుమార్తెయు మొత్తం ఏడుగురూ రైలులో
వస్తూండగా ఆగ్రాస్టేషనులో ఆంగ్లసిపాయీలు తొంగిచూచి తెల్లగా
దొరసానిలా వున్న గంగాధర్ గారి కుమార్తెను చూచి వారు ఒక
ఆంగ్ల యువతిని తమతో ఎత్తుకొని పోతూవున్నారనుకొని గంగాధర్
కుటుంబాన్ని అరెస్టుచేసి బాధింప బోయారు. అప్పుడు బన్సీధర్
నందలాలు తమ వచ్చీరాని యింగ్లీషులో ఆసిపాయీలకు నచ్చచెప్పి
విడిపించుకొని యీవల పడగలిగారు. కాని తాత్కాలికంగా గంగాధర్
గారిని బాగాయెరిగివున్న వొక పెద్దమనిషికూడా అక్కడ తారసించి
ఆయువతి గంగాధరుగారి కుమార్తెయేననిన్నీ, తాను బాగా యెరు
గుదుననిన్నీ సాక్ష్యంకూడా యివ్వడంతో అప్పటికి ఆగండం గడిచింది
లేకపోతే ఆఘట్టంలోని తీవ్రతనుబట్టి వారికుటుంబమంతా సర్వనాశన
మైపోయేదే! ఏతావాతా యెందుకు చెప్పవచ్చునంటే అప్పటికి బన్సీధర్
నందలాలులకుండే యింగ్లీషుభాషా పరిచయం అప్పటివారి ప్రాణా
పాయాలను తప్పించింది

మోతీలాల్ నెహ్రూ

నెహ్రూకుటుంబం ఆగ్రావచ్చి స్థిరపడింది. మరి నాలుగేళ్ళ
తర్వాత 1861వ సం॥ ఫిబ్రవరి నెలలో గంగాధర్ గారు పరమపదిం
చారు. అప్పటికీ మోతీలాలుగారు మాతృగర్భంలో వున్నారు, మరి

మూడుమాసాలకి 1861వ సం॥ మేనెల 6వ. తేదీని శ్రీమోతీలాల్ నెహ్రూగారు జన్మించారు. సరిగా ఇదే దినమందు జన్మించారు శ్రీవిశ్వకవి రవీంద్రనాథ్ టాగూరుగారు కూడా అదెంత పుణ్యదినమో.

తండ్రిగారు స్వర్గస్థులైన కారణంచేత అన్నగార్లిద్దరి మీదా పడింది మోతీలాలుగారిని పెంచి ప్రయోజకుణ్ణి చేసే బాధ్యత. పెద్దన్నగారు బన్సీధర్ గారు బ్రిటిషు ప్రభుత్వ న్యాయశాఖోద్యోగిగా చేరడంచేత ఆయనకు తరచు ఆగ్రానుంచి యింకోవూరు, యింకోవూరునుంచి మరొకవూరు, బదిలీ కాబడుతూవుండడంచేతను రెండవ అన్నగారు రాజపుత్రస్థానములోని ఖేత్రీ సంస్థానములో దివానుగా వుంటూ వున్న కారణంచేతనున్నూ మోతీలాలున్నూ తల్లిన్నీ నందలాలు వద్దనే వుంటూవచ్చారు. నందలాలు మోతీలాలును తండ్రిలేని పిల్లవాడిని అతిగారాబంగా పెంచుతూ వచ్చారు. అంతేకాకుండా నాయనమ్మగారికికూడా మోతీలాలుగారిమీద ఎక్కువప్రేమ. అందుచేత మోతీలాలుకు తండ్రిలేని లోపం యేమిన్నీ లేదు మోతీలాలుకు కూడా నందలాలుగారి మీద భ్రాతృ, పితృ, భక్తులు రెండూ వుండేవి.

ఖేత్రీ సంస్థానంలో నందలాలునెహ్రూ పదేళ్ళు దివానుగిరీ చేసి యెందుచేతనో తిరిగి ఆగ్రాలోని స్వగృహానికి వచ్చేసి అక్కడే క్రొత్తగా స్థాపించిన హైకోర్టులో న్యాయవాదిగా ప్రవేశించారు, మరికొన్నాళ్ళకా హైకోర్టు అల్లాహాబాదుకు మార్చబడడంచేత నందలాలుగారు కూడా తమనివాసాన్ని అల్లాహాబాదుకు మార్చుకోవలసి వచ్చింది. నాటినుండి నెహ్రూకుటుంబానికి అలహాబాదే నివాసస్థానమయింది. అలహాబాదు హైకోర్టులో నందలాలుగారు పేరుపడ్డ

న్యాయవాది అయ్యాడు. ఆయన వద్దకు ఎందరో క్లయింట్లు వస్తూ వుండేవారు. అంచేత అయన అక్కడ చాలాడబ్బు సంపాదించి చాలా దర్జాగా కాలక్షేపంచేస్తూ వుండేవాడు.

మోతీలాలును అలహాబాదులో వారి కుటుంబం స్థిరపడ్డాక కాని చదువవేయలేదు ఆయన చదువు మొదట కాన్పూరులోనూ పిదప అలహాబాదులోనూ నడిచింది. చిన్నప్పటినుంచీ మోతీలాలు మోటుపిల్లవాడై అల్లరిపిల్లకాయలతో కూడి వాళ్ళకి నాయకుడై సకలఅల్లర్లూ చేస్తూండేవాడు. కాని చాలా కుశాగ్రబుద్ధీ, ఏకసంత గ్రాహి. తరగతిలోమాత్రం యెప్పుడు తెలివైన పిల్లలలోనే జమ. పరీక్షలెక్కడా తప్పిపోవటం యెరగడు. చిన్నప్పుడు మోతీలాలు కేవలం వుర్దూ పారసీక భాషలుమాత్రమే నేర్చుకొన్నాడు తరువాత ఉన్నతపాఠశాలల్లో చేరాకనే ఆంగ్లాన్ని అభ్యసించాడు.

చిన్నప్పుడతడు పరిష్యనుభాష బాగా నేర్చివుండడంచేత అతనంటే చదువుకొన్న పెద్దలకి కూడా యెక్కువగౌరవం. ఆ అతిశయంతో అతను బడిలోతిన్నగా చదువక బళ్ళోని అల్లరిచిల్లరిపోకిరీ కుర్రాళ్ళతో చేరి చిలిపిపనులు చేస్తూ తరచు ఆటపాటలతోటే కాలక్షేపం చేస్తూండేవాడు. ఉన్నతపాఠశాలచదువు పూర్తిఅయి కళాశాలలో చేరాక ఆంగ్లేయుల వేషభాషలు బాగా ఆకర్షించాయి, డబ్బుకు లోటులేదు. అన్నగారు ఏంకావాలంటే అది అడిగిందే తడవుగా యిచ్చేస్తున్నాడు. అంచేత ఇంగ్లీషు బాగా చదవడం, రాయడం చక చకా దొరల్లాగ మాట్లాడ్డం, హేటూ, బూటూ, సూటూ వేస్తూండడం పోకిరీకుర్రాళ్ళతో తిరుగుతూవుండడం, గుర్రాలెక్కడం కర్రాకత్తి సాములు నేర్వడం. కుస్తీలు నేర్వడం ఇదే దినచర్యగా నడుపుతూ వుండేవాడు,

పై కారణాలచేత మోతీలాలు బి. ఏ తరగతి దాకా చదువలేదు, వాళ్ళతరగతిని బి.ఏ, పరీక్షకు ఆగ్రా సెంటరుకు పంపించారు ఇంగ్లీషు మొదటిపరీక్ష మొదట జరిగింది. అందులో మొదటి ప్రశ్నపత్రానికి సంతృప్తిగా సమాధానాలు రాయలేకపోయాడు. ఆపత్రంలో ప్యాసుమార్కులు రావని తోచింది. దాంతో నిరుత్సాహపడిపోయి మిగతాపరీక్షకి హాజరుకాక పరీక్ష వేళకి ఆగ్రాలోని తాజ్ మహల్ కు వెళ్ళి కాలక్షేపం చేసి యింటికి వచ్చేస్తూండేవాడు. ఆసంగతి వాళ్ళ ప్రిన్సిపాలుగారికి తెలిసి మోతీలాలునుపట్టుకొని. ఫస్టుపేపరులో ఆన్సర్ చేసిన విధాన మడిగి తెలుసుకొని, "నీవు పేపరు ఆన్సరు వ్రాసినవిధానంలో ఏమీతప్పు లేదు. దురదృష్టంకొద్దీ లేనిపోని అపోహపడి మిగతా ప్రశ్నలకు హాజరుకాక బుద్ధిపూర్వకంగా పరీక్ష పోగొట్టుకున్నావు ఇంతటి తెలివితక్కువవాళ్ళెవరైనా వుంటారా?" అని గట్టిగా చివాట్లుపెట్టాడు. కాని ఏంలాభం?

దానితోటే అతను చదువుకు స్వస్తిచెప్పేశాడు. మరి పట్టభద్రుడు కానేలేదు. మంచివృత్తిలో చేరి అన్నగారికంటె ఎక్కువ డబ్బు సంపాదించాలనే జిజ్ఞాస పట్టుకుని అంత అపారపారావారంగా డబ్బువచ్చేది ప్లీడరీ తప్ప మరొకవృత్తి లేదని నిశ్చయించి వెంటనే లా చదివి హైకోర్టు ప్లీడరు పరీక్షకు కూచుని ప్రప్రథముడుగా అందులో వుత్తీర్ణుడయ్యాడు. సువర్ణపతకాన్ని కూడా బహుమతి పొందాడు. పరీక్ష ప్యాసవుతూనే కాన్పూరు జిల్లాకోర్టులో ముందు ప్రాక్టీసు మొదలుపెట్టాడు. అన్నగారైన నందలాల్ నెహ్రూగారి సలహాసహాయాలు తనకు చాలా లాభం కలుగజేశాయి. పట్టిన కేసల్లా అతిశ్రద్ధతో పనిచేస్తూ జయము పొందుతూ రావడంతో తనకు వుత్సాహమూ, ఎక్కువగా కేసులు వస్తూండడమూ, ధనా

దాయం నానాటికి పెరుగుతూవుండడముతో మోతీలాలు నెహ్రూ అనతికాలంలోనే బాగా పేరుప్రతిష్ఠలుగల వకీలయ్యాడు. చాలా అభివృద్ధికి వస్తూవుండడం చేతినిండా డబ్బు వస్తూండడముతో విసుగు విరామమూ మర్చిపోయి ఆటపాటలు వినోదకార్యక్రమాలు విస్మరించి అహర్నిశలు తదేకదీక్షతో కేసులవిషయమై పనిచేస్తూ వుండేవాడు. కాన్పూరు కుస్తీలకి ప్రసిద్ధి. మోతీలాలు కుస్తీఅంటే చెవికోసుకునే వాడు. అల్లాంటి కుస్తీలుచూడ్డానికైనా బుద్ధిపుట్టనంతగా విసర్జించే శాడు.

ఈవిధంగా మూడు సంవత్సరాలు ప్లీడరీవృత్తిలో బాగా ఆరి తేరి తరువాత తనప్రాక్టీసు అలహాబాదు హైకోర్టుకు మార్చుకొన్నాడు. "పోదుసుమీ కీర్తి … పొందిన పెదవన్" అన్నట్లుగా అక్కడకువెళ్లినా తనపని జయభేరీ మ్రోగిస్తోంది. కాని అలహాబాదులో చేరిన కొద్దికాలంలోనే ఆయన చిన్నన్న నందలాలుగారు స్వర్గస్థులైనారు. వారికుటుంబ మెప్పుడూ యెంతడబ్బు వచ్చినా మస్తుగా భోగభాగ్యా లనుభవించడమేకాని ధనం కూడబెట్టాలని యెప్పుడూ యోచించేదికాదు. నందలాలుగారు అకస్మాన్మరణము పొందుటచేతను ఆయన తనను అన్నలాగున గాక తండ్రికంటేకూడా చిన్నప్పటినుంచి అతి గారాలా మహాగారాలా పెంచినవాడనడంచేత ఆయన మరణం తననెంతో బాధపెట్టింది. అది తీరే కష్టంకాదు. పితృతుల్యులైన నందలాలు మరణించడముతోనే ఆయన కుటుంబ భారంకూడా మోతీలాలుగారిమీదే పడింది. అది తనకర్తవ్యము, కృతజ్ఞత అనుకున్నాడేకాని యితరవుద్దేశ మేమీపడలేదు.

ఇప్పుడుఒక్కడిభుజంమీద రెండుకుటుంబాల బరువు పడడంతో పూర్వపు తన, తన అన్నగార్ల కుటుంబగౌరవమర్యాదలకూ దర్జ

లకూ పీసమెత్తుకూడా లోటురానీతాకుండాద్విగుణీకృత శ్రమతో తన కృషి సాగించి తన సంసారయానాన్ని నడుపుతున్నాడు. అందుచేత నున్నూ తనుపట్టిన కేసల్లాజయముపొందుతూవుండడము చేతనుతనఅన్న గారిపార్టీలుఅంతా తనవద్దకేవచ్చారు. ఆరోజులలో మోతీలాలుగారికి అది రాత్రోపగలోకూడా తెలియనంత వుక్కిరిబిక్కిరిగా పనిగలిగింది. ఫలితంకూడా అవి వందలో వేలో కూడా తెలియనంతగా వచ్చి పడపోతూవుండేది. అలహాబాదు హైకోర్టుప్లీడర్లలో అగ్రశ్రేణివాడే కాకుండా మొట్టమొదటివాడే అనికూడా అనిపించుకున్నాడు. ఇతని పేరు చెప్పాకే మరోప్లీడరుపేరు చెప్పవలసినంత గొప్పవాడయ్యాడు.

ఆయనదృష్టి యెంతసేపున్నూ అపారంగా ధనమార్జించడం, పిచ్చలవిడిగా సుఖభోగా లనుభవించడమూ, అందుకు కావలసిన ధనము ప్లీడరీలో సంపాదించడమూ రాత్రింబగళ్ళు నిర్విరామంగా తనుపట్టిన కేసులవిషయమై కృషిచేయడమూ, నెగ్గించడమూ మీదనే వుండేది. కారణ మేమిటంటే ఆయన స్వతహాగా మహాభోగి రసికుడూను అతడు పాశ్చాత్యులను చూచినప్పుడల్లా వారి వేష భాషలు, నాగరికత, సుఖభోగాలూ ఆకర్షించేవి. గవర్నరులనూ వైస్రాయిలను చూచి "వీరనుభవించేదంతా యింద్రభోగముకాదా? మనముమాత్రము అల్లా యెందు కుండకూడదు. అంతకంటేకూడా గొప్ప దర్జాగా వుండాలి" అని వూలు లూరుతూవుండేవాడు. అంతే కాదు అందుకే ఘోరతపస్సు చేసేవాడు. ఆ తపస్సే నిర్విరామకృషి. ఆయన న్యాయదేవతనే అహర్నిశలు ఆరాధించాడు ప్రసన్నంచేసు కొన్నాడు. వరాలు పొందాడు. ఈచేతి తెచ్చి ఆచేతి ఖర్చుపెట్టేవాడు. "మోతీలాల్ నెహ్రూగారికంటె హిందూదేశంలో వైభవోన్నతుడు లే"డనిపించుకొన్నాడు. భారత దేశాని కాయన "మకుటంలేని మహా రా" జనిపించుకొన్నాడు.

అప్పుడప్పుడే దేశంలో స్వాతంత్ర్యసమరం కాంగ్రెస్ క్రొత్త క్రొత్తగా ప్రారంభించింది. అవి పత్రికలలో ఆయన చదివినప్పుడల్లా “ఆ గొడవలు పనిపాటులు లేని మధ్యమతరగతి విద్యావంతులు చేసే అనవసరపు గొడవలు. వీళ్ళవల్ల యేమవుతుంది. నక్కెక్కడ నాగలోక మెక్కడ, ఇవన్నీ ఊసుపోకల కార్యక్రమాలు. వీటిల్లో కలుగజేసుకొని పనిపాటులు పాడుచేసుకోవడం తప్ప, ఇదేమన్నా తెగేదా ముడిపడేదా? ఉత్తఉత్త కబుర్లతోటే వచ్చేస్తుందా స్వరాజ్యం చేసే చేసే కాపురం చెడగొట్టుకోవడానికిగాని, ఎందుకొచ్చిన మీటింగులు ఎందుకొచ్చిన లెక్చర్లు? ఈ ప్లాట్‌ఫారం లెక్చర్లు పదుగురూ విని గంగిరెద్దుల్లాగ తలలూపడానికే కాని యెందుకూ పనికిరావు. కార్యశూరత్వ ముండాలిగాని ఈ వాక్శూరత్వాలవల్ల గిడ్డిపరిక తెగా తెగదు, ముడిపడదు. మన కెందుకీ అనవసరపు రచ్చ” అనుకొనే వాడు. అప్పుడప్పుడే వేవోకొన్ని సమ్మతిపత్రాలమీద పదుగురితో బాటూ తానుకూడా ఏవోసంతకాలు పెట్టాడేకానినిజంగాఅందులో దిగి పనిచేద్దామని కాదు. ఆయన అంతరాత్మలో జాతీయాభిమానమే మాత్రమైనా వున్నా ఆయన నిశ్చితాభిప్రాయాలు లేని జాతీయవాది మాత్రంగానే వుండేవాడు ఆయనకి ఏపనిపట్టినా అనామధేయుడులాగ ఏమూలో కూర్చుని కాలక్షేపంచేసి రావడమంటే సుతరామూ యిష్టంలేనిపని కార్యరంగంలో దూకి, కష్టించిపనిచేసి విజయం సంపాదించి, పేరుప్రతిష్టలు సంపాదించాలనేతత్వం. పట్టుదల లేని మనిషి పనికిరాడని ఆయన ఉద్దేశం.

కాగా క్రమంగా తన యిల్లంతా పాశ్చాత్యనాగరకతా పద్ధతులతో అమర్చేశాడు. పాశ్చాత్యులతోసహవసించేవాడు. ఒక్కొక్కప్పుడు వాళ్ళ కేళీవిలాసాలలో పాల్గొనేవాడు. నిత్యమూ కలెక్టర్ల

గవర్నర్లు ఇంకా తత్తుల్యులైన తెల్లదొరలు తనయింటికి వస్తూవుండే వారు. అన్నీ ఆయన అనుకున్నట్లు కుదిరాయి కాని భవనం మాత్రం ఇంద్రభవనంలాంటిది యింకా అమరలేదు కారణం? పెద్దమొత్తాలు వుంటేనేగాని తాననుకున్న భవనాలు రావు. అంత పెద్దమొత్తం తనవద్దలేదు. ధనం కూడబెట్టి మూటగట్టడము చేతకాదు. ఆజిజ్ఞాసతో మెల్లమెల్లగా యింట్లో వెలితిపడకుండా కొన్నివేలో లక్షో పోగుచేశాడు.

కు మా ర స ం భ వ ం

అయినా హిందువులంటే పూర్తిగా ద్వేషించి త్యజించలేదు. మహామేధావులై తనకువలెనే కార్యశూరత్వము గలవారూ గొప్ప దర్జా వుండా, విశాలహృదయం వున్నవారంటే వారి యెడల అత్యంత భక్తివిశ్వాసాలూ ప్రేమాకూడా చూపించేవాడు. *ఒకప్పుడాయన యేదో పనిమీద శ్రీ మదనమోహన మాలవ్యా, శ్రీ దీన్ దయాల్ శాస్త్రి గార్లతో కలిసి హృషీకేశ్ వెళ్లారు. సాయంకాలము షికారుగా వారు ముగ్గురూ ఊరిబయటి తోటలలోకి వెళ్ళారు. అకస్మాత్తుగా వారొక తోటలో మామిడిచెట్టు కొమ్మమీద కూర్చుని తనలో తానేదో గొనుగుకొంటూవున్న వొక వృద్ధ సాధువుని చూచారు.ఆయన తలంతా పెద్దపెద్ద జడలతో ఒడలంతా నెరసిపోయి దట్టమైన రోమకళతో బక్కచిక్కి వున్నాడు. చూచీ చూడ్డంతో ఒక తెల్ల ఎలుగుబంటి ఏమోఅని భ్రమపడ్డారు. నిదానించి చూచి సాధువని గ్రహించారు. ఆలా గ్రహించీ గ్రహించడంతోనే అవ్యాజంగా ఆయన యందొక భక్తిభావం ఆ ముగ్గురికీ వుదయించింది.''దాసోహ''మని ముగ్గురూ ఆయనకు సాష్టాంగనమస్కారములు చేశారు. ఆయన ఏదో గొణిగాడు. వారి కర్థంకాలేదు.

అల్లారు ముద్దులపట్టి, చిన్నారి పాప. అత్యంతము సుందరమైన రూపం. కేవలమూ వరప్రసాదము. అవతారపురుషుడు. ఆగర్భ శ్రీమంతుడైన మోతీలాలుగారి పుణ్యాలపంట. ఇంక చెప్పవలసిన దేముంది? అందుచేత అందరికీ అతిగారం మహాగారమూను.

జవహర్‌లాల్ బాల్యం

చంటితనంలో జవహరును యెవరూ క్రిందికి దిగనియలేదు. తండ్రిగారికి అన్నీ పాశ్చాత్య [illegible]రాలు. [illegible]తోటే తనబిడ్డకి పాశ్చాత్య[illegible]న్ని [illegible]నాలని [illegible]. అందుచేత ఆబిడ్డని పెంచటానికి ఆంగ్లేయ యువతులను దాదులుగా (గవర్నెస్లుగా) యేర్పాటు చేశారు. అంతా బ్రిటిష్ నాగరికతా పద్ధతులలో సాగించే యేర్పాట్లన్నీ చేశారు. ఆంగ్లేయయువతీ స్తన్యాన్నికూడా త్రాగించేవారేమో [illegible] "అత్తతాత" అనడానికి బదులుగా "[illegible]" అనే నేర్పించారు. జవహరు అత్యంతము సున్నితమైన పిల్లవాడు. ఎప్పుడు చూచినా నవ్వుముఖం. అంత [illegible] ఆరోగ్యానికి తక్కువ కాడు. ముట్టుకుంటే కందిపోతాడేమో నన్నంత సుకుమార శరీరం పచ్చని దబ్బపండు ఛాయ. విశాలమైన నుదురు. చాలా [illegible]ముకలవాడు. జవహరుకు తల్లి స్వరూపరాణిగారు పేరుకు తగ్గ సౌందర్యరాశి, అత్యంత సుకుమార శరీరి. కడుమట్టపు శరీరం, ఎక్కువ నాజూకుగల ఆదర్శ గృహిణి. హైందవసంప్రదాయాలు, పూర్వ ఆచారాలు, నోములు వ్రతాలు, అన్నీ బాగా పాటించే భారతీయ మహిళా రత్నం. హిందూపురాణాలన్నీ చక్కగా చదువుకొంది. జవహరుకు తండ్రి పాశ్చాత్యపురాణగాథలు చెప్పించుతూ వుంటే



బాల్యంలో నెహ్రూ.

తల్లి, పెత్తల్లి (నందలాలుగారి భార్య) హిందూపురాణగాథలు వీర కథలూ చెబుతూవుండేవారు.

తండ్రి పిల్లవాణ్ణి వీధిగుమ్మం దాటి ఆవల కాలు పెట్టనిచ్చే వాడు కాడు. బయటిపిల్లలతో కలిసి ఆడుకోనిచ్చేవాడు కాడు. వాళ్ల అల్పబుద్ధులు తనపిల్లవాడికెక్కడ అంటుకుపోతాయో నని భయం. ఇంట్లో జవహరు యీడువాళ్లు పిల్లలెవ్వరూ లేరు అంతా అతనికంటె చాలా పెద్దవాళ్లే. అందుచేత పిల్లవాడు ఖులాసాగా ఆడు కోడానికి కావలసిన మెక్కానో రకాల ఆటవస్తువులు తెప్పించియిచ్చాడు ఆంగ్ల బాలురు ఆడుకొనేలాంటివి. ఆంగ్లదాదులు పిట్టకథలు చెప్ప టము, గుర్రపు బండిలోనో మూడుచక్రాల సైకిలుమీదో కూర్చోపెట్టి దొడ్డంతా తిప్పటమూను. తిప్పితే తల్లో పెత్తల్లో కథలు (రామాయణభారతవీరుల) చెప్పటం.

పిల్లవానికి ఐదేళ్లవయస్సు వచ్చిందనగానే హైందవ సంప్రదా యానుసారంగా ఒక గొప్ప సంస్కృత పండితుని చేత అక్షరాభ్యాసం చేయించి సంస్కృతం నేర్పిస్తున్నారు. ఇంటిపట్టునే ప్రక్కనే గొప్ప ఆంగ్ల పండితుడైన గొరిష్ ట్యూటరును పెట్టి యింగ్లీషు నేర్పిస్తు న్నారు. మొదటినుంచీ మోతీలాలుగారికి అనిబెసెంటు అమ్మ అంటే గురుతుల్యా. పిల్లవాడి పెంపకం విషయంలో ఆమె యేంచెబితే అంతే. [illegible] వాస్తుడు యింగ్లీషు ప్రొఫెసరు అయిన "ఫెర్డినాండ్ టి బ్రూక్స్" అనేఆయన్ని ఆమెసూచనమీదే యేర్పాటు చేశాడు. ఆయన రెండేళ్లపాటు జవహరుగారి యింట్లోనే నివసిస్తూ సర్వకాల సర్వావస్థల యందు సంస్కృతం నేర్చుకొనే సమయంలో కాక కేవలమూ వ్రాయు టమూ చదవటమే కాకుండా పాశ్చాత్య పిరాగ్రసుల చరిత్ర లన్నీ చదివించి అర్థం చెప్పి బాగా మనస్సు [illegible]ంచాడు.

అందులో స్కాట్ డికెన్సు, థాకరీ వెల్సు, మార్కుట్వెయిన్, కిప్లింగ్ షెర్లాక్ హోమ్సు, జెండా కారాగార గ్రంథాలు ముఖ్యమైనవి. పైగా పెద్దవాని భావిపురోభివృద్ధికోసం ఎన్నో గట్టిపునాదులు వేశాడు. ఆయన ప్రభావమే జవహరులో ఎప్పుడు ఎవరికైనా కనిపిస్తూవుండేది. ఫర్డినాండ్, బ్రూక్సు కేవలం క్రైస్తవమత పట్టుదల కలవాడు కాక భారతీయ దృక్పథం కూడా కలవాడు. ఉన్నత భావాలు కలవాడు, నిరాడంబర జీవిని. పూర్తిగా శాకాహారన్ని మద్యపాన నిషేధన్ని అనిబెసెంటుగారి అనుయాయిన్ని. అందేచేతనే జవహరుని భావి భారత పౌరునిగా తయారు చేయడానికి ఫర్డినాండు గారిని ట్యూటరుగా పెట్టించి ఉంటారు. ఆయన అంతేగాక జవహరుకి కవితాభిలాష, విజ్ఞాన విచిత్రాలను చూచి ఆనందించేలాగ చేశాడు.

ఇంక సంస్కృత పండితుడు గీర్వాణభాష బాగా చదవడం ప్రాయంలో ఉపనిషత్తులు, భగవద్గీత, రామాయణ పురాణాలు చదివి అర్థం చేసుకొనలేకపోయినా ఆ గ్రంథాలు జవహరుని వదలిపోకొని అవగాహన చేసుకొని వాటిగురించి తరువాత లేమిటో బాగా చదివాడు కాని అవి అతని కంటికి రుచించలేదు. వారి కుటుంబములో రెండు మూడు తరాలుగా వస్తున్న పాశ్చాత్య స్వభావం ఈయనలో కూడా బాగా బలీయమైనది. మతమన్నా, జాతిఅన్నా. వేదాంతాలన్నా సుతరామూ కట్టుబడు. తల్లి, పెత్తల్లి చేసుకొనే నోములు వ్రతాలూ అంటే వారింట్లో పురుషులకెవరికీ సమ్మతమూ, యిష్టమూ లేక పోయినా వారి ఆచరణలకి తండ్రిగారు కూడా యెప్పుడూ అభ్యంతరం పెట్టేవారు కారు. ఆయనకు కావలసింది యిల్లెప్పుడూ కలకలలాడుతూ ఆనందంతో తాండవమాడుతూ వుండడమే. పైగా ఆయన బాగా సంపాదిస్తున్నాడు, పీనాశి కాడు. అందుచేత జవహరు కూడా ఆ విషయాలలో తండ్రినే పోలాడు.

జవహరు శైశవమునాటికే ఆంగ్లేయులు, ఆంగ్లో యిండియనులు హిందువులని నీచముగా చూస్తూవుండేవారు. వాటినిగురించి ఆయన పెత్తండ్రి కొడుకులు ఏవేవో సంభాషించుకొనేవారు కాని ఆ కాల ప్రాయంలో అవి అతని కంతగా తెలిసేవికావు. అవి బహుశా వాళ్ళ ధూర్తప్రవర్తనని గురించి నవే అయివుంటాయని ఊహించుకొనే వాడు. అల్లాంటిప్రవర్తనలని సహించక శిక్షించవలసినదే ప్రతీ భారతీయుడి ధర్మమని చెప్పుకొనుచుండేవారట. అల్లాంటి సందర్భాలలో ఉభయులమధ్య జరిగే ముష్టాముష్టి, కాహాకాహి సంఘర్షణలను గురించి సోదాహరణాలతో ఆయన్నదమ్ములు చెప్పుకొనేవారట వాటినిగూర్చి తనకి తెలియజెప్పమని జవహర్ ఎన్నడూ వారిని అడిగేవాడుకాడు. కాని తనకి పూర్తిగా తెలిసినా తెలియకపోయినా వింటూ మాత్రము కూర్చుంటూ వుండేవాడు.

ఆరోజుల్లో తెల్లవాడెవడైనా నల్లవాడిని చంపితే కేసేలేదు. ఉన్నా వాడిని తెల్లవారలే నామకః విచారణచేసి మాఫ్ చేసేవారు. అదే తెల్లవాడిని నల్లవాడు చెయిచేసుకొంటే చాలు వాడికి ఉరిశిక్షే విధించేవాళ్ళట. రైలుబండ్లల్లో తెల్లవాళ్ళెక్కే పెట్టెల్లో నల్లవాళ్ళెక్కితే లాగి పారేసేవారు. బహిరంగమైన పార్కుల్లో కూడా తెల్లవాళ్ళు కూర్చునే బల్లలు కుర్చీలు వేరు. నల్లవాళ్ళు కూర్చునేవి వేరు. తారుమారైతే తగాయిదాయే. ఇల్లాంటి అన్యాయాలని గురించి జవహరు అన్నగార్లు చెప్పుకొంటూ వుంటే యితనికీ కోపం మండుకొచ్చేదట. మరి జాత్యభిమానం యెక్కడికి పోతుంది? అల్లాంటి సంఘర్షణలని భారతీయుడెవడైనా యెదుర్కొని నెగ్గాడంటే జవహర్ సంతోషంతో గంతులేసేవాడు. జవహరు పెత్తండ్రి కొడుకుల్లో ఒకాయన చాలా బలిష్ఠుడుగా వుండేవాడట. ఆయన కుస్తు

యిల్లాంటి తగాదాలు డీకొంటూ వుండేవాడు. అల్లాంటప్పుడు చూస్తే వారి అన్నదమ్ములందరితో బాటూ తనూ చొక్కాలు పైకితీసే వాడట. ఆంగ్లో యిండియనులు కూడా తామూ తెల్లదొరలమే, పాలకజాతివాళ్ళమే అనుకొని భారతీయులమూ ఆంగ్లసంపర్కము వల్ల పుట్టినవాళ్ళము అనేమాట విస్మరించి మనవాళ్ళమీదకి ఆంగ్లేయులకంటే కూడా యెక్కువ ధూకుడుగా వచ్చేవారట! తరుచు నందలాలుగారి భీముడు (బలిష్ఠకుమారుడు) అల్లాంటి వాళ్లతోటే తరుచు ఘర్షణలు పడుతూవుండేవాడు. ఇల్లాంటి తగాదాలు తరుచ రైలుప్రయాణాల్లోనే తటస్థించేవి. పరాయి ప్రభుత్వంవారి ప్రవర్తనలు ఎంత అసహ్యంగా తోచినా జవహరుమాత్రం వ్యక్తిగతంగా యెవరితోనూ కలహించలేదు. ఎంచేతనంటే తన వుపాధ్యాయినులు వుపాధ్యాయులు, చిన్నారి బాలలు అంతా ఆంగ్లేయులే. అంతేగాక నిత్యమూ సాయంకాలాలు [illegible] తమయింటికి ఎందరో ఆంగ్లేయులు వచ్చేవారు. వారంతా తన తండ్రిగారి స్నేహితులు.

ఆ స్నేహితులు వచ్చేసరికల్లా మోతీలాలుగారు తనపగల్లా తనుపడ్డశ్రమ అంతా పటాపంచలైపోయేటట్టుగా గొప్పగా స్వా[illegible]ంచి వచ్చేవారు. ఆయన నవ్వులు పువ్వులు. ఆప్తులుగారందరితోను కూర్చుని హాయిగా విచ్చలవిడిగా నవ్వుకొంటూ సారాలాది పానీయాలు సేవించేవారు. వారు మాట్లాడుకొనే సంగతులేమిటో వినాలని జవహరు గుమ్మంతెరచాటున నుంచుని వింటూవుండేవాడు. తనకవేవి తెలిసేవి కావు కాని ఆ నౌకరులు తన్ను కనక చూచేరా తన్నుపట్టుకొని నవ్వుతూ తీసుకువెళ్ళి తనతండ్రిగారి తొడమీద కూర్చోపెట్టేవారు. ఒకప్పుడల్లాకూర్చుండగా మోతీలాలుగారూ స్నేహితులూ కూడా గ్లాసుల్లో పోసుకొని యెర్రటి పానీయ మేదో

తాగుతున్నారు. అదిచూచి భయపడి జవహరు చటుక్కున తల్లిదగ్గరకి పరుగెత్తుకువెళ్ళి "అమ్మా! నాన్నగారు రక్తం తాగుతున్నారే! నేను చూచాను భయంవేసింది!" అన్నాడట. ఆమాటవిని ఆమె చిరునవ్వు నవ్వి "రక్తంకాదు బాబూ! అదొకరకం పానీయ"మని మాత్రం చెప్పి "అల్లాంటప్పుడు నువ్వెప్పుడూ అక్కడికిపోకు" అని చెప్పిందట.

తండ్రిగారియందు తన కెంతగౌరవమున్నా ఆయనపేరు చెప్పితే భయంకూడా వేసేది. మోతీలాల్‌గారు ఒక విచిత్రవ్యక్తి. ఆయనలో ధైర్యసాహసాలుం, శక్తిసామర్థ్యాలు బుద్ధివివేకమూ మూర్తీభవించినట్లుండేవి. ఆయన మిక్కిలి ముక్కోపి. అంతట్లోనే ఎవరిమీదనైనా భగ్గున మండిపడేవారు. కాని ఆయనకోపం తాటాకుమంట. ఆ ఘటలోనే చల్లారిపోయేది. మరునిముషంలోనే వాళ్ళతో పక్కున నవ్వుతూ ఎంతో ప్రేమగామాట్లాడేవారు. అసత్యమంటే ఎంతమాత్రమూ సహించేవారు కారు.

ఒకప్పుడు మోతీలాలుగారి వ్రాయడుబల్లమీద రెండు ఫౌంటెన్ పెన్నులున్నాయట. అవి చాలా అందంగా వున్నాయి. జవహర్ వాటిని చూచాడు. తండ్రిగారికి రెండుపెన్ను లెందుకు? ఒకదానికటి తీసికొందామని అందులో వొకటి తీసుకొని దానితో వ్రాసుకుంటున్నాడు. కొన్నాళ్ళదాకా మోతీలాలుగారు వాటిని గురించి తలచనేలేదు. ఒకనాడు జ్ఞాపకంవచ్చి చూడమకొంటే కనిపించలేదు. ఇల్లంతా వెదకించారు. ఎక్కడా దొరకలేదు. "నువ్వు వ్రాయడు మీది పెన్ను వొకటి తీశావా?" అని జవహరు నడిగితే తా నెరుగ నన్నాడు. కాని తీశానని చెప్పలేదు. మరికొన్నాళ్లకా పెన్నుతో వ్రాసుకొంటూండగా తండ్రి చూచి ఆనాడు అసత్యము

చెప్పినందుకు మండిపడి జవహరును చావగొట్టాడు. వొళ్ళంతా హూనమైపోయింది. అవమానముచేత దెబ్బలబాధచేత యేడుస్తూ తల్లిదగ్గరికి పరుగెత్తాడు. చాలా రోజులదాకా ఆ దెబ్బలూ నొప్పులూ కూడా తగ్గలేదు. అసత్యమాడితే మోతీలాలుగారికి తల్లీ లేదు, పిల్లా లేదు. ఆనాటినుంచీ జవహరు తండ్రిగారిపేరు చెబితే గడగడా వడికి పోయేవాడు. ఆనాటిశిక్షతో జన్మాంతమూ అబద్ధమాడి ఎరుగడు జవహరు. తనకేమి కావలసిన తల్లితో చెప్పేవాడు. తండ్రి తెచ్చి యిచ్చేవాడు. అల్లా శిక్షించాడని తండ్రిమీద ఎంత మాత్రమూ కోపములేదు. భయంమాత్రం హెచ్చింది.

జవహరులాలుకు తల్లియెడల భయములేదు. ఆమె సరళ స్వభావ. ఆమెదగ్గర జవహరుకు చనువెక్కువ. తనేమి తప్పుచేసినా ఆమె కప్పిపుచ్చేది. కొడుకును ఆమె యెక్కువగా ప్రేమించేది అందుచేత ఆమెమీద అధికారము కూడా అప్పుడప్పుడు చలాయిస్తూ వుండేవాడు. తన మంచిచెడ్డలన్నీ తల్లితోటే చెప్పుకొంటూవుండేవాడు ఆమె పూర్వులు రెండు తరాలక్రితమే కాశ్మీరాన్నుంచి దిగివచ్చారు అందుచేత నెహ్రూ కుటుంబంకంటె అర్వాచీనులు.

ఇంట్లోకూడా తండ్రి ఎవరితోనూ కలిసి ఆడుకోనివ్వక పోవడంచేత ఒంటరిగానే ఉండవలసివచ్చేది ఏమీ తోచేదికాదు అతనికి స్నేహితులల్లా (తనకంటె చాలా పెద్దవారైనప్పటికీ కూడా) తేజ బహదూరు సప్రూగారొకరున్నూ మున్షీ ముబారక్ గారొకరున్నూ, తేజబహదూరుగారు జవహరుని మేనల్లుడిగా చూచుకొనేవాడు. నిత్యమూ వీరింటికేవచ్చి చూచి వెళ్ళుచుండేవాడు. రెండవ ఆయన మున్షీ ముబారక్ గారు వీరింటివారికి తురకచదువు చెప్పే గురువు గారు. ఆయన భధానులలోని వొక గొప్పకుటుంబానికి చెందినవారు.

వారి కుటుంబము 1857 నాటి సిపాయీల కలహంలో యింగ్లీషు సిపాయీలచే నాశనము చేయబడింది. ఈ కష్టాలవల్ల నష్టాలవల్ల ఆయన ఆ విచారం పోవడానికి ఆయన యెప్పుడూ పిల్లలతో ఖులాసాగా ఆడుకొంటూ వుండేవారు. అందరియందూ కూడా మృదుమధురంగా మాట్లాడుతూ వుండేవారు. ఆయన జవహరును ఎక్కువగా ప్రేమించి తరుచు వారింటికి వెళ్ళి ఆ బాలుడితో సంతోషంగా ప్రొద్దుపుచ్చుకొంటూ వుండేవాడు. జవహరుకు ఆయన దగ్గర చనువెక్కువ. ఆయన యితనికి మహమ్మదీయ పురాణకథలు "అరేబియన్ నైట్సు" లోని కథలు, 1857-58 సం॥ములలో జరిగిన వింతచర్యలు చక్కగా కళ్ళకుకట్టినట్లు చెప్పేవాడు. ఆయన కథ చెపుతూవుంటే నిశ్చేష్టుడై గంటలకొద్దీ అల్లే వింటూ కూర్చుండిపోయేవాడు జవహరు లేచి ఏ విధమైన కష్టమునచ్చినా మున్షీ గారింటికి వెళ్ళిపోయేవాడు. ఆయన అతనిని సేద దేర్చి కథలు చెప్పి సంతోషపెట్టి పంపించేవాడు. ఒక్కొక్క సమయంలో చక్కలిగింతలు ముద్దులూ కూడా పెట్టుకొంటూ వుండేవాడు మున్షీగారు వారి పండుగపర్వాలలో తాను మంచి దుస్తులు వేసుకొని జవహరుగారింటికి వచ్చి యతడిని తన యింటికి తీసుకువెళ్ళి సేమ్యా పాయసము మిఠాయిలు పెట్టేవాడు. అనంతరం తనతో కూడా పెద్దమసీదుకు దైవప్రార్థనకు తీసుకువెళ్ళేవాడు. ఏవితాంతమూ జవహరు మున్షీగారిని మరచిపోలేదు.

నెహ్రూకుటుంబం కాశ్మీర బ్రాహ్మణకుటుంబముకావడముచేత హిందువులనోములపట్ల పండుగులపట్ల ఇంట్లో పురుషులందులో జోక్యము కలిగించుకోకపోయినా) స్త్రీలు మాత్రము పూర్వాచారాలు మానకుండా చాలాభక్తిశ్రద్ధలతో ఆచరించేవారు. జవహరు పెత్తల్లీ తల్లీ అప్పుడప్పుడు గంగాస్నానానికి వెడుతూవుంటే తనుకూడా వారివెంట

వెళ్లేవాడు. ఒక్కొక్కప్పుడు నాయనఅలహాబాదులోగాని కాశీలోగాని దేవాలయాలకు వెళుతూవుంటే తనూ వెళ్లేవాడు. ఎక్కడైన గొప్ప సాధువుగారున్నారని తెలిసి వారి దర్శనానికి వెళుతూన్నా వారి వెంట వెళ్ళేవాడు. ఇంకా అనేక పర్వదినాల్లో అనగా హోలీపండుగనాడు అందరితోనూ కలిసి కోలాహలంగా రంగునీళ్లు వొకరిమీద నొకరు చల్లుకోవడము, దీపావళినాడు వందలకొద్దీ మట్టిప్రమిదలలో చమురు పోసి దీపాలు పెట్టుకోవడము, బాణాసంచాలు కాల్చుకోవడమూ, శ్రీకృష్ణజన్మాష్టమినాటి వుత్సవసంబరాలు చూడడం. దసరాసంబరాలూ, రామలీలలు అంటే రామాయణములోని. లంకావిజయంలోని కొన్ని ఘట్టాలని నాటకాలుగా ప్రదర్శిస్తూవుంటె వెళ్ళి చూడ్డమూ తోడి వాళ్ళతో కలిసి వెళ్ళి తానూ చూచేవాడు. తర్వాత హాస్సేను హుస్సేనుల విషాదగాథలు తెలిపే రంజాం పండుగా, (పీర్ల పండుగనాటి గుమ్మటాల వూరేగింపులున్న మొహరం పండుగనూ మునీషీ గారితో వెళ్ళి చూచేవాడు కాని అవియేవీ కూడా తన మనోభావాలను యెంతమాత్రము నూర్చ లేకపోయేవి. ఊరకే వేడుకకు మాత్రమే వెళ్లి చూచివచ్చేవాడు. ఇంతేగాకుండా కాశ్మీర దేశస్థులు ముఖ్యంగా నౌరోజు (సంవత్సరాది) పండుగ చాలా గొప్పగా చేసుకొంటారు, ఆవేళ అంతా క్రొత్తబట్టలు కట్టుకొని ఇళ్ళల్లో పిండివంటలు చేసుకొంటారు. పిల్లలకి మిఠాయిలు కొనుక్కోడానికి పెద్దలంతా డబ్బులు యిస్తారు.

వీటన్నిటికంటే కూడా జవహరుకు పుట్టినరోజు పండుగ అంటే చాలా ప్రీతి. అది వారింట్లో చాలా ఘనంగా జరిపించేవారు మోతీలాలుగారు. ఆనాడు వుదయాన్నే అభ్యంజనస్నానం చేయించి ఛక్కగా క్రొత్తదుస్తులతో అలంకరించి మంచిమంచి ఆభరణాలు

పెట్టి ఒక కాటాలో కూర్చోపెట్టి అతని ఎత్తు గోధుమలుగాని యితర ధాన్యాలుగాని తూచి వాటినన్నింటిని పేదవాళ్ళకు పంచిపెట్టేవారు. ఆ తులాభారం తూచేటప్పుడు ఊళ్ళో పేరంటాండ్రని పెద్దలనీ చూడడానికి ఆహ్వానించేవారు. ఆ వచ్చినవారంతా ఆ బాలునికి మంచిమంచి బహుమతులు యిచ్చేవారు. మధ్యాహ్నం ఆవచ్చినవారందరికీ గొప్పగా విందుచేసేవారు, మధ్యాహ్నం అతన్ని మళ్ళీ గొప్పగా ముస్తాబుచేసి కుర్చీలో కూర్చోపెట్టి ముత్తైదువలంతా వానియెదుట మంచిమంచి పాటలు పాడి హారతు లిచ్చేవారు దీవించి నెత్తిమీద అక్షతలు వేసేవారు. అనంతరం వారికొల్లి ఆముత్తైదువు లందరికీ తాంబూలాలూ వాయనాలూ యిచ్చేవారు. ఈవిధంగా సంవత్సరంలో చాలాసార్లు చేస్తే గొప్పసంతోషమనిపించేదట జవహరుకు. ఎందుచేతనంటే ఆదినమున ఆయనను ఒక మహారాజో చక్రవర్తో అన్నట్లు చూచేవారు అంతాను. అది ఆయనకి చాలా సరదాగా వుండేది.

ఇంకొకందుకు కూడా జవహరుకు చాలా సరదాఅయినది చుట్టాలయిళ్ళలో పెళ్ళికి వెళ్ళడము. ఆయన బంధువులు అక్కడక్కడ దూరప్రదేశాల్లో వుండుటచేత వారిళ్ళలో పెళ్ళిళ్ళకి కుటుంబసహితంగా రైళ్ళల్లోను బళ్ళల్లోను ప్రయాణాలుచేసి వెళ్ళడం. ఇతరబంధువులందరితోపాటు పిల్లలూ కూడా ఒకేగృహంలో విడిది చేయడము. పెళ్ళిసమయాలలో కట్లుకాట్లన్నీ సడలివుండడంచేత ఇతరబంధువుల పిల్లలతో కలిసి స్వేచ్ఛగా తిరగడమూ, ఆడుకోవడమూ, అల్లరి చేయడమూ ఆయనకు ఎంతో సరదాగా వుండేది. అప్పుడు వొంటరితనమంతా పోయి స్వరాజ్యం అనుభవిస్తూవున్నట్లుండేదట. అంతేగాకుండా ఆరోజులలో ఎన్నెన్నో వేడుకలు వినోదాలు బాణాలు ఊరేగింపులు బాణాసంచాలు చూడడానికి ఎంతో

హాయిగావుండేది. పైగా నిత్యవిందులు, ఎందరో పిన్నలు పెద్దలూ అంతా వొక్కమారుగా, బారులుతీరి కూర్చుని సంతోషంగా కబుర్లు చెప్పుకుంటూ విందు లారగించడమూ ఎంతో ఆనందంగా వుండేదట.

కాశ్మీర దేశస్థులలో ఆడవారికి ఘోషాపద్ధతులు లేవు. స్త్రీ పురుషులంతా కలసిమెలసి స్వేచ్ఛగా మెలగుతూ వుంటారు పైగా యిల్లాంటి శుభసమయాల్లో యిక చెప్పనక్కర లేదు. వరుసలైన వాళ్ళు ఒకరినొకరు స్త్రీపురుష భేదం లేకుండా వేళాకోళా లాడు కొంటూ ఆనందంగా వుంటారు. అంతేగాని పాశ్చాత్యుల్లాగ డ్యాన్సింగులు అణుమాత్రం చేయరు. భోజన ఫలహారాది సమయాల్లో మాత్రం స్త్రీలంతా వొక పంక్తిలోను పురుషులంతా వొక పంక్తిలోను కూర్చుని ఆనందంగా ఆరగిస్తారు. ఇల్లాంటిశుభసమయాల్లోనే ఎక్కడెక్కడవున్నా చుట్టాలూ బంధువులూ అంతా ఒక్క చోటుకు చేరి వొకరియోగక్షేమా లొకరు తెలుసుకొని ఆనందంగా అయిదారు దినాలు కలిసిమెలసి వుండి వారివారి భ్రమలు తీర్చుకోవ డానికి సదవకాశం, అందుకోసమే ఏర్పరచారేమో యీ ఆచారం పెద్దలు.

మోతీలాలుగారికి తనమీద యెంతో ప్రేమవున్నదని ఒక ప్పుడు తెలుసుకొన్నారట జవహరు. అప్పు డతని కెనిమిదే ళ్లుంటాయి. నిత్యమూ ప్రతీసాయంకాలమూ గుఱ్ఱంమీద షికారు వెళ్ళేవాడటతాను. అలవాటుగా ఒకానొక సాయంకాలము తన గుర్రానికి ఏమి కోపంవచ్చిందో చాలాదూరం తీసుకువెళ్లినతర్వాత జవహరును క్రిందపడద్రోసి యింటికి గేలప్పు మీద పరుగెత్తుకు వచ్చేసింది. మోతీలాలుగారు అప్పుడు టెన్నిసు క్రీడాకారులకు విందుచేస్తున్నారట. గుర్రంఒక్కటీ వొగర్చుకొంటూ రావడము

చూచి కుర్రవాణ్ణి ఎక్కడో పడగొట్టి వచ్చేసివుంటుందని వూహించి జవహారుకోసం ఎంతోమంది సైకిళ్ళమీదా బళ్ళమీదా, కాలిపరుగునా తన్ను వెదక్కొంటూ వచ్చేస్తున్నారు. అందులో జవహారు వచ్చేదారి యెమురుగుండా ? యింకా కొందరితో కలిసెగోజుకొంటూ మోతీలాలుగారూ వస్తున్నారట. ఆపడడంలో అదృష్టవశాత్తూ తన కేమీ దెబ్బలు తగలకపోవటముచేత సుఖముగా లేచినొళ్ళుదులుపుకొని యింటివైపు నడచి వస్తున్నాడట తాను. త్రోవలో తనను కలుసుకొని తండ్రిగారు తక్షణమే తన్ను ఎత్తుకొని ఎక్కడా దెబ్బలు తగలలేదుగదా నాయనా ?'' అని యెంతో ఆదరంగా మాట్లాడారుట ! తను ఏదో ఏగోచిత కార్యం చేసినట్లు అంతా తలవారు.

మోతీలాలుగారు తానెంత జాతిమతపట్టుదల పూర్వాచారాలూ లేనివాడైనా ఇంట్లో ఆడవారి పట్టుదలచేతనో మరి యేవుద్దేశంచేతనో జవహారులాలుకు పదవయేట యథావిధిగా వుపనయనం మహావైభవంగా జరిపారు. అందులో వ టువు భిక్షచేయడం అతనికది యెందు కేర్పడిందో అనిపించింది. బ్రహ్మగారు తనను పళ్ళెముచేత పట్టించుకొని వచ్చినబందుగు లొక్కొక్కరినద్దకే దీసుకువెడితే వారంతా తనను దీవించి ఆపళ్లెములో బంగారువస్తురూపములుగాను ధనరూపములుగాను ఎన్నో బహుమతులు యిచ్చేవారు.

ది వ్య జ్ఞా న స మా జ ము

జవహారులాలుగారికి పదోయేట మోతీలాలుగారు ఒక అత్యంత విశాల ప్రదేశంలో ఒకగొప్ప భవనము నిర్మించి దానికి ''ఆనంద భవన'' మని పేరు పెట్టారు. ఆ భవనమే కాకుండా యింటి చుట్టూ పూలవనాలూ వాటిమధ్య సుర్రపుస్వారి చేయడం

నికి అనుకూలంగా వుంటే ఒకదొడ్డు, అందులోనే స్నానాలు చేయ డానికే కాకుండా ఈతకొట్టడానికి కూడా అనుకూలించే వొక కొలను. హాకీ, క్రికెట్, బేడ్మింటన్, టెన్నిసులు ఆడుకోవడానికి ప్రత్యేక ఆటస్థలాలు, ఆడవారు కూడా విలాసార్థం విహరించడానికి అనుకూలమైన పూలతోటలు, ఇంకా నానా జాతుల ఫలవృక్షాలూ, యింటినిండా రంగు రంగుల విద్యుద్దీపాలూ. నిజంగా ఆనంద భవన మంటే పేరుకు తగినట్లు వుండా భవనం. అందులోనే యింకా రెండు మూడు చిల్లర భవనాలు కూడా నిర్మించడంగానే నెహ్రూగారి కుటుంబం అందులో గృహప్రవేశమైంది. అందులోని యితర భవనాల నిర్మాణం జరుగుతూవున్న మేస్త్రీలను, పనివాళ్ళను వాళ్ళు మండుటెండలో మొగంనిండా చెమటలు కారుతూ వారు కష్టపడి చేస్తూవున్న పనిని చూచి జవహరులాల్ చాలా జాలి పడుతూ వుండేవాడు.

జవహరు గుర్రపుస్వారి చేయడమూ ఈతకొట్టడంలో కూడా చాలా నేర్పువుంది. అందులో ఈదడమూ అంటే అతనికి చాలా సరదా. ఈతరానివాళ్ళు ఈదలేక భయపడుతూవుంటే వాళ్ళని నీటిలోకి తోసేసి, లాక్కుపోయి, మొగంనిండా ఉక్కిరిబిక్కిరయ్యేలాగ నీళ్ళు చిమ్మి నానాఅల్లరి చేసేవాడు. తండ్రిగారికి యీత అంతగా రాలేదు. కాని ఏదో కుక్క యీత యీదడ ఎల్లాగో ఈగట్టు నుంచి ఆగట్టుకు చేరేవారు. డాక్టరు సప్రూగారు అలహాబాదులో వొక వకీలు. మోతీలాలు గారితో స్నేహంకొద్దీ వారింటికి వచ్చి ఆయనతో ఆకొలనులో స్నానానికి దిగేవాడు కాని, పాపం ఆయనకూ ఈతకూ సగమెటికి చాలా భయపడేవాడు. మోకాలి లోతులో మెట్లుమీద కూర్చుని చేతితో తీసికొని నీళ్లు మీదపోసుకొనేవాడు.

ఎవరైనా పరిహాసంగా నీళ్ళల్లోకి తోయబోయినా మొగంనిండా నీళ్ళుకొట్టినా ఫూపెరి సలపక పక్కిరిబిక్కిరౌతూ లబోలబో మనే వాడు.

ఆ రోజుల్లో బోయరు యుద్ధం జరుగుతూ వుండేది జవ్హారుకు బోయర్ల యెడ సానుభూతి వుండేది. యుద్ధవిశేషాలు తెలిసికోడానికి నిత్యమూ వార్తాపత్రికలు చదువుతూండేవాడు. ఊళ్ళో తనతోడి పిల్లలకు అక్కలని అన్నలనీ, చెల్లెళ్ళనీ, తమ్ముళ్ళనీ వుండేవారు. ఏదైనా మాటల సందర్భాల్లో వాళ్ళు "మా తమ్ముడు, మా చెల్లెలూ" అని చెప్పుతూ వుంటే తనకు తమ్ముడుగాని చెల్లెలుగాని వుంటె యెంత బాగుండును అని చింతిస్తూవుండేవాడు. తుదకి తన కోర్కె తీర్చడానికేమో అన్నట్లు తనకు పదకొండన యేడు రాబోతూండగా (18-8-1900 సం॥) నొక చెల్లెలు పుట్టింది. అప్పుడు జవ్హారు సంతోషానికి పట్టపగ్గాలు లేవు. ఆమెకు "విజయలక్ష్మి" అని పేరు పెట్టుకొన్నారు. తనకు తీరికైనప్పుడల్లా చెల్లాయని ఆడిస్తూండేవాడు. ముద్దులాడేవాడు.

విజయలక్ష్మి పుట్టేసరికి మోతీలాలుగారు యూరపులో పర్యటిస్తున్నారు. కాశ్మీర బ్రాహ్మణులలో గుసగుసలు బయలుదేరాయి. మోతీలాలు విరోపా వెళ్ళాడుట! వచ్చాక ప్రాయశ్చిత్తము చేసుకుంటాడా లేదా "అని ఈయనకంటె ముందు" పండిత భిషన్ నారాయణధార్ అనే ఆయన విదేశాలు తిరిగివచ్చి శాస్త్రోక్తంగా ప్రాయశ్చిత్తం చేయించుకొన్నా నాటివాళ్ళు ఆయన్ని వెలివేశారట. ఆసంగతి తెలిశాక మోతీలాలుగారు ఎందుకు చేయించుకుంటారు? అసలే మొండిఘటం. పట్టాడురా అంటే రాహువుపట్టు. దానితో కాశ్మీరపు బ్రాహ్మణులలో పార్టీలు యేర్పడ్డాయి. ఆప్రాయశ్చిత్త

కొంత ఉంటూ వట్టిబూటకం. అందులో మాకు మేమీ లేదు. తర్వాత యూరపు తిరిగివచ్చిన వారంతా మోతీలాలుగారి పార్టీలో చేరి పోయేవారు. క్రమంగ ఇదే బలమైంది. శ్రోత్రియులమనిపించుకొన్న వారిలో చాలమంది పైకి బ్రాహ్మణ సంఘాచారాలు గురించి శబ్దాలు వ్రాయించడమూ చాటునమాటున వెళ్ళి బ్రాహ్మణేతరుల తోను హైందవేతరులతోనూ కలిసి భోజనాలు విందులు చేసి రావడ మూను అల్లాంటప్పుడు ఈ బూటకపు నిర్బంధం తెంపుకు [illegible] చేయుటే? పైగా కాశ్మీర బ్రాహ్మణులలో మున్నెన్నడూ సహపంక్తి నిషేధం లేనే లేదట. అందుచేత మోతీలాలుగారు "నేను ప్రాయశ్చిత్తం చేయించుకోను. ఇష్టమున్నవాళ్ళు నాయింటికి రండి, లేకపోతే మానెయ్యండి. నే నొకరి లెక్క చేసేవాణ్ణికాను. మనస్సాక్షి వ్యతి రేకంగా నడిచే వాణ్ణీ కాను" అని నిర్భయంగా చెప్పారు కాలక్రమేణా యిప్పుడు వారితోసహా ఆ నియమాలన్నీ సడలిపోయాయి. అంతా యేకమైపోయారు. జవహరులాలుగారి చెల్లెళ్ళిద్దరూ కాశ్మీరేతరులనే పెళ్ళిచేసుకొన్నారు. వారి కుటుంబంలో వొకాయన హంగేరీ దేశకన్యనే పెళ్ళాడేడు. అంతర్వివాహాల విషయంలో మతం పట్టువల నేమీ లేదు. కాని ఏ దేశపువారైనా భారతీయ భావా రైతే చాలు. కాశ్మీర బ్రహ్మణ సంఘాన్ని, వారి ఆర్యముఖలక్ష ణాలని అయినా నిలుపుకోవాలని కాశ్మీర బ్రాహ్మణులలో చాలా మందికి కోరిక వుంది.

జవహరుకు పదకొండవ యేడు వచ్చింది. అప్పటికి చదువుచెప్పే ఫెర్డినాండుగారు స్వదేశం వెళ్ళిపోయారు. అందుచేత యీమారు యింగ్లాండునుంచి మోతీలాల్‌గారు తమ కొడుక్కు విద్యనేర్పేందుకు "బ్రూక్సు" అనే దొరగారిని రప్పించి గురుకులవాసం యేర్పాటు

చేశారు. ఈ గోరగారు కూడా పూర్తిగా థియసాఫికల్ (దివ్యజ్ఞాన) సమాజపుడు. గొప్ప తెలివైనవాడు. ఆనీబెసెంటమ్మగారి సలహామీదనే యీయన్ని కూడా రప్పించారు ఇతడు కూడా మూడుసంవత్సరాలపాటు వుండి తన శక్తినంతను ధారపోసి జవహరును తీర్చిదిద్దాడు. హిందీ, సంస్కృతమూ నేర్పడానికి వేరే వొక ముసలిపండితుణ్ణి యేర్పాటు చేశారు. ఆ ముసలాయన ఎన్నియేళ్లు చెప్పినా ఆ చదువు లేమీ జవ హరుకు వంటబట్టలేదు. కాని బ్రూక్సగోరగారి పాఠాలు చాలా ఆసక్తిగావుండి వెంటనే వచ్చేవి ఆయనఅనేకగ్రంథాలు యింగ్లీషువి. చదివించి అర్థంచెప్పి వ్యాఖ్యానాలసైతంగా అవగాహన అయ్యేలాగ చెప్పేవాడు. హిందీ సంస్కృతాలు రాకపోవడాని కా గురువుగారి లోపంగాదు. భాషలంటే జవహరుకు చురుకుగా వచ్చేవికావు. అందు లోను ఆ రెండు భాషలకీ వ్యాకరణం ప్రధానం. అది అంటే ఇతనికి తలనొప్పి. బ్రూక్సగోరగారు ఇతడిని వ్యాకరణాలతో బాధపెట్టక మౌఖికంగానే చాలా విషయాలు, అందులో రాజకీయ వ్యవహా రాలూ, కావ్య రస మాధుర్యాలూ విడదీసి చెప్పి బుర్రకెక్కేలాగ చేశేవాడు. ఇంగ్లీషులో గద్యపద్య కావ్యాలన్నీ నాడు నాటి చారి త్రక పరిస్థితులతో సమన్వయించి సరదాగా చెప్పేవాడు. ఈయన వద్ద చదువుతో జవహరులో చాలా మార్పులు వచ్చాయి. తండ్రి గారు చాలా సంతోషించారు

అంతేగాకుండా బ్రూక్సగోరగారు భౌతికరసాయనిక శాస్త్రా లలో కూడా ఆరితేరినచేయి. అందుచేత ఆయన ఆ పాఠాలు చెప్తూ తూవుంటె అవన్నీచేసి చూడాలనిపించేది వెంటనే వొక చిన్న రసాయనిక పరిశోధనశాలను ఏర్పాటు చేసుకొన్నారు అందులో గంటలతరబడి కాలక్షేపం చేస్తూవుండేవారు. బ్రూక్సగోరగారు

దివ్యజ్ఞాన సమాజ విషయాలుకూడా బోధిస్తూ వుండేవారు. ఆయన తన మందిరంలో ప్రతీవారము దివ్యజ్ఞానసభలు యేర్పాటు చేసు కొనేవారు. వాటిని వినడానికి జవహారునుకూడా తీసుకువెళ్ళేవారు. వినగావినగా జవహారుకు కూడా అందులోని పరిభాష, పదసముదా యమూ దివ్యజ్ఞానభావాలు తెలుస్తూ వుండేవట. ఆసభల్లో ఆత్మా నాత్మవాదము, అవతారాలని గురించీ, దివ్యపురుష, ముక్తపురుష, సిద్ధపురుష విచక్షణ, ఇతరలోకాలు, కర్మసిద్ధాంతాలు, బ్లావిట్స్కీ మొదలైన గొప్ప దివ్యజ్ఞాన సమాజకుల గ్రంథాలున్నూ, హిందూ మత గ్రంథాలూ, బుద్ధధర్మపదము, పైథాగ్రసు, అపోలోనియను మొదలగు యితర వేదాంతులను గురించి, ఆత్మానలోకనులు మొద లైన వారినిగూర్చి చర్చించుకొంటూ వుండేవారు. ఆ చర్చలు జవ హారుకు పూర్తిగా అవగాహన మయ్యేవికావు. కాని వినడానికి మాత్రం చాలా అద్భుతంగా వుండేవి. లోకరహస్యమంతా అందులోనే వున్నట్లుత డనుకునేవాడు

మతాన్ని గురించి, ఇతరలోకాలని గురించి జవహారు ఆలో చించేవాడు. అందులో హిందూమతంమీద ఉపనిషత్తులు, భగవద్గీ తలమీద క్రమక్రమంగా గౌరవం ఎక్కువయ్యేది. కాని అవి తనకి పూర్తిగా అర్థమయ్యేవికావు. కాని యీ మతానికివి చాలా గొప్ప గ్రంథాలని మాత్రం తెలుసుకొన్నాడు. దివ్యశరీరాలూ ఆకాశగమ నాలు, దూరదృష్టి, దూరశ్రవణాలని గూర్చి విన్నప్పుడు తనకు వొళ్ళు పులకరించేది. కలల్లో కూడా తాను ఆకాశంలో ఎంతో యెత్తున యెగిరిపోతూ వున్నట్లున్నూ, క్రిందికి చూస్తే ఈలోకమంతా ఒక పెద్ద అడవిలాగా, ప్రపంచమంతా గిర్రున తిరిగిపోతూవున్నట్లు అతను ఎన్నోసార్లు కలలుకంటూ వుండేవాడట. ఫ్రాయిడ్ మొదలైన

అధునాతనులు ఈకలలను గురించి యేమి చెబుతారో అడగాలి అని
పించేదట.

ఇలావుంటూండగా ఆనిబెసెంటుదొరసానిగారు అలహాబాదు
వచ్చి దివ్యజ్ఞాన వుపన్యాసాలు ఎన్నో చప్పారట. అవి తప్పకుండా
వెళ్ళి వినేవాడు. ఆవక్తృత్వ ధోరణి చూస్తే జవహరుకు చాలా
అద్భుతంగా కనిపించి, నొక్కొకరెండు కమ్మీ కలలోనున్నట్టు తోచించే
దట "ఆసమాజంలో చేరాలని వుంది" అని తండ్రిని అడిగేసరికి
ఆయన నొక్కొమారుగా పక్కున నవ్వి "సరే! అల్లాగేచేరు"
అన్నారట. (అప్పుడాయన కంటిలో అంతగా విశ్వాసము లేదు
కాబోలు ననుకొన్నాడట. మిగతా [illegible]లలో జవహరు
తనతండ్రివలె తానుకూడా అవాలని [illegible]వాడు. తండ్రిగారు
కూడా దివ్యజ్ఞానసమాజంలో కొంత [illegible]రు. అందుకు ఆయన
అందులో వినోదంకోసం చేరాడని తాననుకొన్నాడు. ఈసంఘంలో
నెహ్రూచేరడం ఆయన భవిష్యత్తునకే తోడ్పడింది.

జవహరులాలు తనపదమూడోయేట దివ్యజ్ఞానసమాజంలో
చేరాడు. ఆయనకు అనేక అద్భుత విషయాలని గురించి అనిబిసెంటు
స్వయంగా బోధించి సలహాలిచ్చింది. ఉపదేశముకూడా చేసింది.
అతడా దివ్యజ్ఞానసమాజంలో నున్నన్ని నాళ్లూ తాను నిర్జీవంగా
నున్నట్లు భావించేవాడు. ఆవృష్టి యిప్పటికీ అనేక స్త్రీపురుషులలో
కనిపిస్తోందని ఆయనఅన్నారు. మరికొన్నాళ్ళకు బ్రూక్సుదొరగారు
వెళ్ళిపోయారు. తానూ దివ్యజ్ఞానసమాజానికొక స్వస్తి చెప్పేశాడు.
కాని ఆసమాజంమీద తనకి గౌరవంమాత్రం తొలగిపోలేదు. దివ్య
జ్ఞాన సమాజంలో చేరినంతమాత్రాన వారు స్వర్గలోకాన్నుంచి
వూడిపడలేదు. దేవత్వం యేమీ వారిలో లేదు. వారూ సామాన్య

మానవులే. అయినా అనిబెసెంటుసతియందు మాత్రము తనకెంతో గౌరవమున్నదని ఆయన చెప్పేవారు జవహరునకు 15 వ యేడు వచ్చింది. గొప్పగ్రంథాలు పఠించేవాడు.

ఇంతలో రష్యాజపానుల యుద్ధాలు వచ్చాయి. జపానంటే తన కవ్యాజంగా ప్రేమపుట్టింది వారి విజయవార్తలు చదవడాని కెంతో వుత్సాహంగా వుండి పత్రికవచ్చేవేళకి ఎదురు చూస్తూ వుండేవాడు. ఎన్నో పుస్తకాలు పెట్టి జపానుసాహిత్యమంతా తెప్పించాడు. అవి చదివేటప్పుడు వొళ్లుమరచిపోయేవాడు. ఆరోజుల్లోనే మొట్టమొదటగా తనలో జాతీయ భావాలు అంకురించాయి. ''ఇంగ్లీషువాళ్ల సంకెళ్లనుంచి భారతదేశం యెప్పుడు విముక్తి పొందుతుందా'' అని అనుకొనేవాడు. చేత్తో కత్తిపట్టుకొని భారతమాత స్వేచ్ఛకోసం మహావీరుడై పోరాడుతూవున్న స్వప్నాల్లో కలలు వచ్చేవి జవహరుకు.

ఇంతలో తనకి పదానుగోయేడు వచ్చింది. ఇంట్లో ఎన్నో మార్పులు వచ్చాయి. జవహరు పెత్తండ్రికొడుకులు పెద్దవారై వాళ్లో వేరే వేరే కాపురాలు పెట్టుకొన్నారు. తన మనస్సులోనూ నిశ్చయంలేని ఎన్నో ఆశయాలు మొలకలెత్తాయి. కన్యలమీద కొంచం ప్రేమ పుట్టడం ప్రారంభించింది. కాని ఇంకా తను కొంత కాలం బాలురతోనే కలసి వుండాలి కాని బాలికలతో కలవడము తగని పని అని తనలో తనకే తోచింది. వారి కాశ్మీరస్థుల విందుల సందర్భాలలో చక్కని బాలికలను చూడడం వారిని తాకడం తన కెంతో వొళ్లు పులకరించినట్లు వుండేదట హాయిగా.

హారో, కేంబ్రిడ్జి, లండన్‌లలో విద్యాభ్యాసం

మోతీలాల్ నెహ్రూ తన ఆశయాలన్నీ జవహరులోనే పొదివి యుంచుకొన్నారు. అందుచేత తనకుమారుడి విద్యాపరిపూర్తి ఇంగ్లండ్‌లో చేయించాలని వుద్దేశం. ఇంతలో జవహరుకు పది హేనోయేడు చొరబడింది. 1905 వ సం|| మేనెలలో కుర్రవాడిని తీసుకొని భార్యాసమేతంగా లండన్ చేరారు ఆనెలాఖరునాటికి. దారిలో డోవరువద్ద రైలు యెక్కుతూ జపానువారు సముద్రయుద్ధంలో జయించారని పత్రికలో చదివి జవహరు చాలా వుప్పొంగిపోయాడు. ఆమరునాడు డర్బీ గుర్రంపందాలు చూడడానికి వెళ్ళారు. అసలు వారు లండనులో దిగీదిగటంతోనే అన్సారీగారింటికి వెళ్ళి ఆయన్ను కలుసుకున్నారు. ఆయన డాక్టరీ పరీక్షల్లోకల్లా గొప్ప పరీక్ష ప్రథమ శ్రేణిలో వుత్తీర్ణుడై లండను ఆస్పత్రిలో పనిచేస్తున్నాడు. అప్పటి కప్పుడే జవహరుకు పదిహేనేళ్ళుండడంచేత స్కూలులో వెంటనే చేర్చుకున్నారుకారు. కాని కొద్దిరోజులలోనే వొక సీటు ఖాళీరావడముచేత ఏదో కంట్రోవేసును తెప్పించి అందులో ప్రవేశపెట్టినారు. తరువాత మోతీలాలుగారు పిల్లవాడిని అక్కడ దిగబెట్టి భార్యా తనూ యూరపు అంతా కొన్ని నెలలపాటు పర్యటించి భారతదేశం వచ్చేశారు. మొదట్లోమాత్రం కొన్నాళ్ళు జవహరుకు దూరదేశంలో వొంటరిగా వుండడం కొంత బెంగగావుంది. కాని అది కొద్దిరోజుల లోనే సరిపెట్టుకుపోయింది. క్రమక్రమంగా బడిపాఠాలు చదువుకోవడంతోను బడికె వెళ్ళడంలోనూ అక్కడ తోడివిద్యార్థులతో కలిసి ఆడుకోవడాలతోనూ, ఆబడి జీవితము తనకి సరిపోయింది. స్వచ్ఛంద సేవాదళంలో చేరాడు. పడవపందెముల లోనూ పర్వతారోహణంలోనూ పాల్గొనేవాడు. పూరుకాకలలో వొక్కొక్కో వెలలా గడిపేవాడు.

మొట్టమొదట జవహరుకు లాటినుభాష రాకపోవుటచేత ముందు తనను తక్కువతరగతిలోనే వేశారట. కాని పట్టుదలపట్టి ఆభాష చరచరా నేర్చుకొని కొద్దికాలంలోనే పైకి రాగలిగాడు. చాలావిషయాలలో ముఖ్యంగా సైన్సులోను యితను తనతరగతి వారందరికంటె ముందుకు వచ్చాడు. తరుచు పుస్తకాలు వార్తాపత్రికలు ఎక్కువగా చదువుతూండేవాడు ఆంగ్లేయ బాలురకు ఆటలుతప్ప యితరపాఠాలేవీ బాగా వచ్చేవికావట. అనతికాలం తాను పైతరగతులకి వెళ్ళాక తెలుసుకొన్నాడట. వారిలోనూ కొందరు చాలా తెలివైనవాళ్ళున్నారని ఎలెక్షనులు అక్కడ 1905లో జరిగాయి. ఆవిషయాలు ఎక్కువ శ్రద్ధగా తెలుసుకొంటూ వుండేవాడు. అందులో లిబరలుపార్టీ కడకు నెగ్గింది. అప్పుడుపు వారి ఉపాధ్యా - క్రొత్తప్రభుత్వాన్ని గురించి ప్రశ్నలు వేశారట. తనతరగతి ఎవ్వరూ ఏమీ చెప్పకపోతే తాను ఆ వుపాధ్యాయుడు ఆశ్చర్యపడేలాగ కార్యనిర్వాహకసర్గంవారి పేర్లు సైతంగా గడగడా యేకరువు పెట్టేశాడట. తనకె రాజకీయాలయందే కాక వాయుయానం మీదకూడా ఎంతో ఆసక్తివుండి రైటుసోదరులు, డ్యూమాండు మొదలైన ప్రముఖుల కృషిని క్షుణ్ణంగా తెలుసుకొన్నాడు. లండనునుంచి తిరిగితాను స్వదేశానికి వచ్చేటప్పుడు వాయువిమానంలో వెళ్లాలని కుతూహలం పడేవాడు.

హారో విద్యాలయంలో అప్పుడతనితోబాటు మరి నలుగు రైదుగురు భారతీయ విద్యార్థులు యింకా వుండేవారు. జవహరు నివసించే యింటియందే వారి ప్రధానోపాధ్యాయులూ కాపురముండే వారు. వారిని ఆ వుపాధ్యాయుని యింటిలోనే కలుసుకొంటూ వుండే వాడు. వారిలో వొకాయన బరోడా మహారాజుగారి అబ్బాయి,

జవహరుకంటె వయసులో చాలాపెద్దవాడూను. క్రికెట్ ఆటలో మొన గాడూను. ఇతను వెళ్ళిన కొద్దికాలంలోనే అతగాడు స్వదేశానికి వచ్చేశాడు. తర్వాత ఆస్కూలులోనికి కపుర్థాలమహారాజుగారి పెద్ద కుమారుడు వచ్చాడు. ఆయన పేరు "పరమజిత్." అతని కక్కడి పరిస్థితు లేమీ సరిపడలేదు. ఎవరితోనూ కలసిమెలసి వుండేవాడు కాకపోవడంచేత తోటివిద్యార్థులు వేళాకోళాలు చేశేవారు. అందు కాతనికి కోపంవచ్చి "మాకపుర్థలవస్తే మిమ్మల్నేమిచేస్తానో చూడండి" అనేవాడు. ఆమాటకి అందరు నవ్వేవారు. కాని ఆయన తన పద్ధతిని మాత్రం మార్చుకోలేదు.

హేరోలో అతని కంతా బాగానే వుండేది కాని అది అతనికి తృప్తినీయలేకపోయింది విశ్వవిద్యాలయంలో చేరాలనిపించేది. 1906, 1907 లలో భారతదేశంలో జరిగిన వార్తలు చదివేసరికి అవి అతన్ని ఆందోళనపరచేవి ఇంగ్లీషుపత్రికలలో నిజమైన పూర్తి సంగతు లుండేవికావు. అవున్న కొద్దిఅయినా "బంగాళము, పంజాబు మరాఠాలలో గొప్పసంగతులు జరిగాయట" అని మాత్రమే వుండేవి. "లజపతిరాయిని, అజితసింగును ప్రవాసానికి పంపారు. వంగదేశం గందరగోళంగా వుంది. అని వుండేవి పూనాలో తిలకు గారి పేరు మారుమ్రోగుతూ వుంది. విదేశవస్తుబహిష్కారాలు జరుగుతున్నాయి" అని వుండేది. అవన్నీ చదివితే తన మనస్సు చాలా కలతపడేది. ఎవరితోనైనా కలిసి చర్చించుకొందామంటే అక్కడ యెవ్వరూ లేరు. సెలవులలో ఆ దేశంలోవుండే తనస్నేహి తులనీ బంధువులనీ కలుసుకొని తనభావాలు వారితో చెప్పుకొనే వాడు.

బడిలో జవహరు బాగాచదువుతూ వుండటంచేత అతనికి "గారిబాల్డీ" రచించిన ట్రెవిల్ మాన్ జీవితభాగంవొకపుస్తకాన్ని

బహూకరించారు. అది ఇటలీ వీరయోధునికథ. అది చదువుకొని చాలా బాగుండుటచేత యితర భాగాలుకూడా తాను తెప్పించుకొని పూర్తిగా చదివేశాడు. దాంతో భారతదేశంలో కూడా యిల్లాంటి వీరకలాపాలూ స్వాతంత్ర్యసమరాలూ జరుగుతూన్నట్లు గోచరించేది. ఆయన దృష్టికి ఇటలీ హిందూదేశాలు రెండూ వొకే స్థాయిలో నున్నట్లు తోచేది. ఆ భావాలకీ ఆ చదువుకీ హారో చదువు చాల దనిపించింది. వెంటనే తండ్రిగారికి వ్రాసి వారిసమ్మతి పుచ్చుకొని హారోచదువు చాలించారు.

1907వ సం॥ అక్టోబరులో కేంబ్రిడ్జిలోని ట్రినిటీకాలేజీ తెరవ గానే అందులో ప్రవేశించాడు. అప్పటికతనికి పదిహేడో పద్దెనిమిదో సం॥రాలుంటాయి. కేంబ్రిడ్జిలో తన యిష్టంవచ్చినట్టు చేయడానికి బళ్లోకంటె యింటిదగ్గర ఎక్కువస్వేచ్ఛ లభించింది. ఇంక తనకు పెద్దతనం వచ్చునట్లు తోచింది, అందుచేత ఆవూళ్లో చిన్నపెద్దవీధు లన్నీ తిరిగేవాడు. కేంబ్రిడ్జిలో మూడేళ్లపాటున్నాడు. ఆటలతోటీ, స్నేహితులతోటీ చదువులతోటీ ఆమూడేళ్లూ మూడునాళ్లల్లో జరిగి పోయినట్లు తోచింది. క్రమంగా బుద్ధివికాసం కలుగుతోంది. రసాయ నిక భూగర్భ వృక్షశాస్త్రాలు ఆప్షనలుగా తీసుకొని చదివాడు. ఫాబి యన్ సోషలిజం తన్నాకర్షించింది. ఆ కాలేజీలో తనతోటివారు చాలామంది పుస్తకాలనుగురించి సాహిత్యాన్నిగురించీ, చరిత్రను గురించి ఆర్థికరాజకీయాలని గురించి అంతా తమకే తెలిసినట్లు మాట్లాడుతూవుండేవారు. మొదట వారిధోరణి చూచి తాను కంగారు పడ్డాడు కాని, తానూ ఆయాగ్రంథాలన్నీ చదవడంతో అందులో కీలకమంతా తనకీ తెలిసిపోయింది. దాంతో తానుకూడా నీట్షే, బెర్నార్డుషా, డికిన్సను మొదలైనవారి గ్రంథాల గురించి

చర్చించుతూ వుండేవాడు. నీతినిగురించి, స్త్రీపురుష సంబంధాలని గురించీ, విమర్శించుకొనేవారు. కాని తామందరూ కూడా క్రియాశూన్యులే వట్టి పిరికివారు. కేంబ్రిడ్జిచదువు పూర్తయ్యేదాకా తనకున్నదంతా పుస్తకజ్ఞానమే కాని స్వానుభవమేమీ లేదు. అల్లా చేయడము పాపమనీ పుణ్యమనీ అనుకోలేదు. కారణమేమో తనకే తెలియదట పరమతమనీ ఆలోచించలేదట. నీతీఅనుకోలేదు. అవినీతి అనుకోలేదు. ఆలోచించి చూస్తే తనలోని పిరికితనమే యేమో అనిపించిందిట.

తనకు యౌవనదశ రావడంచేతనైతేనేమి, ఆస్కార్ వైల్డు వాల్టరు పీటరుల గ్రంథాలు చదవడం చేతనైతేనేమి భోగములేని సుకుమారితనము అడవిగాచిన వెన్నెలవంటిదని తోచింది. మహా స్వభావంగాని మతనిర్బంధంగాని అతని కెప్పుడూ లేవు. నీచంకాని ఏభోగాన్నైనా స్వేచ్ఛగా ననుభవించుట తప్పుగా దనిపించింది. పుష్కలంగా తండ్రి డబ్బు పంపేవాడు. విచ్చలవిడిగా ఖర్చుపెట్టి తనకు పొందాలనిపించిన భోగాన్నల్లా పొందాడు. అది తనకు పాపమనిగాని పుణ్యమనిగాని అత డూహించనేలేదు జీవితసుఖాలతోను ధనముతోను జూద మాడాడు.

1907, 1908 సం॥లలో జరిగిన భారతీయ రాజకీయములలో పాల్గొనాలనిపించింది. కాని, అది సుకుమార జీవితానికి సరిపడని సమస్య. ఒకవంక భోగవాంఛ, వొకవంక, భారతీయ రాజకీయాలల్లో చేరలేక పోతిమేననీ చింతిస్తూ వుండేవాడు. తుదకి యేదీ నిర్ణయించుకోలేకపోయాడు. శీతాకాలం చలిమంట చుట్టూ తోడివిద్యార్థులూ తనూకూర్చుని జీవితసమస్యలను గురించి తీవ్రముగాచర్చించుకొంటూ వుండేవారు. జరుగుబాటున్నవారి కా జీవితము సుఖముగానే కానిపిం

చింది. 1857 వ. సం॥ నాటి సిపాయీల తిరుగుబాటు తర్వాత హిందూదేశం పరప్రభుత్వానికి దాసోహమనడం మానేసింది. శ్రీబాలగంగాధరతిలకుగారి కార్యకలాపాలు, ఆయనశిక్ష, అరవింద ఘోష బెంగాలు, స్వదేశీవస్త్రాపేరణ, విదేశీ బహిష్కారము ఇంగ్లండు లోని భారతీయులని వ్యాపించేస్తోంది. జవహరులాల్ సమాజికులంతా తిలకేయులె. అందుచేత అతివాదులయారు. కేంబ్రిడ్జిలో భారతీయు లందరకూ వర్తించే "మజ్లిస్" అనే సంఘ మొకటుండేది. అందులో వీరంతా తరుచు రాజకీయచర్చలు చేసుకొనేవారు. పార్లమెంటు పోకడలనీ, విశ్వవిద్యాలయవాదనలను అనుకరించడమే కాని యథార్థవిషయాలని ఎదుర్కొలేక పోయేవారు. మజ్లిసు వుపన్యాసాలు వింటూ కూర్చోడమే కాని జవహరునూ త్రి మెప్పుడూ మాట్లాడి యెరుగడు అతనికి పిరికితనమెక్కువ. కళాశాల చర్చ లలోకూడా జుల్మానాఅయినా చెల్లించుతూ వుండేవాడుగాని మాట్లాడడానికి సాహసించలేక పోయేవారు.

మజ్లిసులో భారతవిద్యార్థులు భారతరాజకీయాలని గురించి మాట్లాడుకొనే టప్పుడు వర్గానర్గ లేర్పడి చాలా తీవ్రంగా వాదించు కొంటూ వుండేవాళ్లు. అందులో కొందరు అప్పుడు వంగదేశంలో జరుగుతూ వుండిన దౌర్జన్యాలని మెచ్చుకొనేవారు కూడాను. ఆ వీరులే స్వదేశానికి తిరిగి వచ్చాక కలక్టర్లు జడ్జీలు బారెట్లాలు అయి చలనంలేని వుద్యోగాలు చేస్తూండేవారు. ఆ తర్వాత మనదేశంలో జరిగిన రాజకీయసంరంభాల్లో ఈవీరాగ్రేసరులంతా ఏమైపోయారో! ఒక్కడూ కాడ లేడు ఆనాటి రాజకీయవేత్తలలో కొందరు యింగ్లాండు వచ్చినపుడు తాను కేంబ్రిడ్జిలో కలుసుకొన్నాట్ట జవహరుడు అందులో బిపినచంద్రపాలు,లాలాలజపతిరాయ్ గోపాలకృష్ణగోఖలే ముఖ్యులు.

జవహరు అతిథిగృహంలో మెంబర్ల సంఖ్య పన్నెండుగురుమాత్రమే. ఒకమారు "పాల్"గారు వారి అతిథిగృహంవచ్చి వుపన్యసించారు. ఆయన వాగ్జాలం వురిమినట్లుండేది. తున కాయన చెప్పినది మాత్రం వారిలో యెవ్వరికీ పూర్తిగా అర్థంకాలేదట. లజపతిరాయ్‌గారి వుపన్యాసం మృదుమధురంగానుండి అందరికీ చక్కగా బోధపడేటట్లుండేది. తర్వాత గోఖ్లేగారి వుపన్యాసంకూడా విన్నారు. అదీ బాగానే వుందనిపించింది. కాని చివరకి ఖ్వాజాగారు లేచి గోఖ్లేగారిని వొక పెద్ద ప్రశ్న వేశారు. ఆ ప్రశ్నకే అంతూపొంతూ కనబడలేదు. అదేమిటో ఎవరికీ తెలియలేదు. విసిగి ఎవరిమట్టుకు వారే లేచిపోయారు. హర్దయాళుగారికి ఇంగ్లాండులో మంచిపేరుంది.

జవహరు కేంబ్రిడ్జి సహచారుల్లో చాలమంది ఇక్కడి రాజకీయాల్లో కాంగ్రెస్ తరఫున చాలాముఖ్యపాత్రలు ధరించారు. అందులో సేనుగుప్త, కిచులు, షెర్వాలీలు ముఖ్యులు. కొందరు మంత్రులు, కలెక్టర్లు అయ్యారు. లండనులో వుండగా జవహరులాలు శ్యామజీ కృష్ణవర్మను గురించి ఆయన భారతగృహాన్ని గురించి వింటూ వుండేవారు. 1920 లో ఆయన్ను జనీవాలో కలుసుకొన్నారు. ఆయన జేబులనిండా పాత పత్రికలుంటూ వుండేవట. ఆయన తనతో మాట్లాడేవారిని చూడడానికి వచ్చినవారినీ అందర్నీకూడా బ్రిటిషు గూఢచారులనే భావిస్తూవుండేవాడు. పట్టి అనుమానం మనిషి. లండనులో భారతకార్యాలయములు వారు యేర్పాటుచేసిన విద్యార్థి కేంద్ర మొకటుండేది. అది భారతీయ విద్యార్థుల మనస్తత్వాలని రహస్యంగా తెలుసుకోడానికి యేర్పడిందని అనుకొనేవారట. ఇష్టమున్నా కష్టమున్నా ప్రతీభారతీయవిద్యార్థి దాన్ని సహించక తప్పేది కాదు. ఎంచేతనంటే, ఆ కేంద్రం శిఫారసు లేనిదే లండనులో ఏవిశ్వవిద్యాలయంలోనూ భారతీయులకి సీటు యిచ్చేవారుకారు.

జవహరు లండనులో చదువుకు ప్రారంభించుటకుముందే మోతీలాలుగారు యిక్కడ భారతరాజకీయాల్లో ప్రవేశించారు. ఆయన మితవాద పక్షాన్ని చేపట్టారు ఎందులోనో వొకదాంట్లో అసలు చేరారుగదా మిగతాసంగతి తర్వాత చూచుకోవచ్చునని జవహరు సంతోషించాడు. మోతీలాలుగారి స్నేహితులు యితర చాలమంది వకీళ్ళు కూడా మితవాదుల్లోనే చేరారు. మోతీలాలు గారు తమరాష్ట్రంలోని వొకరాజకీయ సభకి అధ్యక్షుడై మహారాష్ట్ర బంగాళాలలోని అతివాదులను ఖండిస్తూ వుండేవారు. ఆయన రాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి కూడా అధ్యక్షుడుగా నుండెను. 1907 లో సూరత్తు కాంగ్రెస్సు నాశనమై కేవల మితవాదసంఘముగా యేర్పడిన సందర్భంలో ఆయన అక్కడనే వుండిరట తరువాత కొద్దిరోజుల లోనే "నెలిన్‌సన్"అనునాయన అలహాబాదువచ్చి మోతీలాలుగారికి అతిథిగా నుండి తన "ఇండియా" అనే గ్రంథంలో మోతీలాలుగారు ఔదార్యంలో తప్ప మిగతా అన్నింటా మితవాగులే" అని వ్రాశారు. అది యెంతమాత్రము నిజముకాదు. ఆయన రాజకీయాలలో మినహా అన్నింటిలోనూ అతివాదులే అంటే చాల సమంజసంగా వుండేది. తీవ్రభావాలు తీవ్ర అనురాగ విరాగాలు, తీవ్రఅభిమానము, తీవ్ర బుద్ధిబలము కల ఆయన మితవాది ఎలాగవును ? కొన్నాళ్ళకా రాజ కీయరంగంలో కూడా అతివాదే అయ్యారు. ఆయన మొదటినుండీ ఆంగ్లేయాభిమానము కలవాడౌటచేతనూ, తాను బారెట్లాకనుక న్యాయచట్టనిబంధాలని ఎరిగినవాడౌటచేతను భారతీయులలోని సనా తన మతాచారాలయందు విముఖుడౌటచేతనూ అతివాదమంటే ఆయనకి కిట్టేదికాదు.

సాంఘికంగా చూస్తే 1907 నాటి జాతీయతత్వం చాలా హాని కరంగానే వుండేది. తూర్పు దేశాలన్నింటితో బాటు యిక్కడకూడా కొత్తజాతీయత్వం మతంతో ముడిపెట్టబడి వుండేది. ఈ విషయంలో మితవాదులే ముందడుగు వేశారు అటువంటివారు మడికట్టుకొని మొక్కతో కూర్చుండేవారు. ఆర్థికవిషయాలలో మధ్యమతరగతి ప్రజానీకంలో కలిసేవారు. వారు జాతీయాభివృద్ధికి భంగం కలిగించే సనాతన కులాచారాలని త్రోసివేసే చిన్నచిన్న సంస్కరణలను కూడా సమర్థించేవారు. ఇట్టిసందర్భాలలో మితవాదులలోచేరి మోతీలాలుగారు మితవాదనలో తీవ్రరూపాన్ని ధరించారు. బంగాళములోనూ పూనాలోనూ కూడా ఏకొద్దిమందో కాక మిగతా అందరూ అతివాదులుగా యువకులూను, వారందరూ బరితెగించి మోతీలాలును రెచ్చగొట్టారు వారిని సహించలేక మోతీలాల్ తన్ను మూర్ఖుడన్న వాడినల్లా యెగుర్కొని పడదులిపేవాడు. ఆ వ్యాసాలు చదివి జవహరు తండ్రిగారికి "మీ రాజకీయాలతో బ్రిటిషు ప్రభుత్వంవారు మాత్రం చాలా తృప్తి పొందగలరని ఒక వుత్తరం వ్రాశారు. ఆలేఖ చదువుకొని మోతీలాల్ మండిపడి జవహరును తక్షణమే యింగ్లండు చదువు మాన్పించి యింటికి రమ్మందామని వ్రాయాలనుకొన్నారట. కాని మళ్ళీ ఏమిపన్నాయించుకొన్నారో వూరుకొన్నారు.

ఆ తర్వాత జవహరుగారి యింటిలో ఆయన కాలేజీ చదువు పూర్తిఅయ్యాక యేమివృత్తిలోకి మార్చుదామా అన్న సమస్య వచ్చిందట. అంతా ఐ. సి. యస్. చదివిస్తే గొప్పపదవి వస్తుంది, అది మంచిది అని సలహాలిచ్చారట మిత్రులుసైతంగా. నిజంగా చూస్తే జవహరు తలిదండ్రులకు ఆయన్ని విడిచివుండటం సుతలామూ

యిష్టము లేదు.'' ఐ. సి. యస్. అయితే ఏజిల్లా కలెక్టరీవో యిచ్చి యీనద్వారా భారత దేశంలోనూ అన్ని జిల్లాలలోనూ త్రిప్పుతారు. ఆతని కూడా తాము తిరగలేరు కొడుకును విడిచి వుండనూ లేరు. ఐ. సి. యస్. ప్యాసై రావడానికి ఇంకా అయిదారేళ్ళు పడుతుంది. ఈ యేడాదితో కేంబ్రిడ్జి చదువు పూర్తైతే మరి రెండేళ్ళలాగో వోపిక పడితే కుర్రవాడు యింటికివస్తాడు'' అని చివరకి బారెట్లా చదివించడానికే నిశ్చయించారు.

1910 వ సం॥ములో జవహరు డిగ్రీపట్టా పుచ్చుకొని కేంబ్రిడ్జి మకాం విడిచిపెట్టారు అప్పటికి ఆయనకు యిరవయ్యో యేడు వచ్చింది ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. అనంతరము రెండేండ్లు పాటు లండన్ చుట్టుపట్లనున్న వూళ్ళన్నీ స్వేచ్ఛగా తిరిగారు ఆ రోజులలో ఎంతసేపూ తన పుస్తకాలు చదువుకోవడం, సామ్యవాదాన్ని గురించి విశేషాలు తెలుసుకోవడము వీలైనవారితో చర్చించుతూవుండడము, రాజకీయవిశేషాలు తెలుసుకోవడమూ ఇదేఆయనపని ఆచూచినవాటిలో ఐర్లండులోని స్త్రీల స్వాతంత్ర్యోద్యమము చాలా నచ్చింది. అక్కడ అప్పుడప్పుడే ప్రారంభమవుతూన్న ''సిన్ ఫెన్'' ఉద్యమం ప్రత్యేకంగా తన నాకర్షించిందట. తాను కొందరు హారో స్నేహితులతో కూడి ధనము ఆడంబరాగా ఖర్చుపెట్టి పాడైపోతున్నాడని మోతీలాలుగారు భావించారు. కాని అల్లాంటి తప్పు పనులేమీ ఆయన చేయలేదు. కేవలం సుకుమారిగా బ్రతుకుట తనకేమీ అర్థం లేనిదని తోచింది. తనసెలవులలో యూరపు వెళ్ళేవాడు. 1909 వేసవిసెలవుల్లో మోతీలాలుగారితో కలిసి బెర్లిన్ నగరం వెళ్ళారు. బెర్లిన్ ప్రభువు తనక్రొత్త విమానంలో 'కాన్ స్టన్' చెరువువద్దనుండి వచ్చారట. దూరప్రయాణం

జేయుట ఆయన కదియే తొలిసారి యగుటచేత గొప్ప ఉత్సవం జరిపించారు. 20 లక్షలమంది జనం గుమిగూడగా కైజరు ఆయనకి స్వాగత మిచ్చారు. జవహరు మరిరెండు నెలలకి పారిసు పట్టణమంతా తిరిగివచ్చిన విమానాన్ని చూచారు. 1910లో డిగ్రీపుచ్చుకొని జవహరు వొక చిన్ననావలో నార్వే వెడుతూవుండగా వొక నీటి గండం తప్పింది. వారొక కొండప్రదేశంలో చాలసేపు తిరుగడంచేత ఎండదెబ్బకు చాలా అలిసిపోయారు అక్కడిహోటలు యజమానిని స్నానానికి నీరివ్వమంటే ఇక్కడ అల్లాంటి సదుపాయాలేమీ లేవు. కావలస్తే ఈదగ్గరగానేవున్న యేటిలో స్నానంచేసి రండని సలహా చెప్పాడు. అంచేత తనూ మరియొక యింగ్లీషు యువకుడూ కలిసి ఆయేటికి వెళ్ళారు. ఏరు లోతులేదు. కాని అడుగున జారు నీటివడి ఎక్కువగా నున్నాయి అయినా లెక్కచేయకుండా అందులో యిద్దరూ దుమికేరు అతిశీతలంచేత నీరు గడ్డకట్టుతూ వుండడంచేత జవహరు ఆచలికి కొయ్యబారి కాళ్ళుచేతులూ కొయ్యబారి కొట్టుకు పోతున్నారు, అదిచూచి తక్షణం ఆస్నేహితుడు జవహరు కాళ్ళు పట్టుకుని వొడ్డుకులాగి ప్రాణాపాయాన్నుంచి కాపాడాడు. ఈవిధంగా కాలక్షేపం రెండేళ్ళూచేసి తిరిగి లండను వెళ్ళి అక్కడ మరి రెండేళ్ళు బారెట్లా చదివి పరీక్షప్యాసై తిరిగి హిందూదేశం 1912 ఆగష్టు నెలలో గొప్పయింటిదొరలాగ జవహరు వచ్చేశారు. ఆయన యింగ్లండులో మొత్తం ఏడేళ్ళున్నారు. ఇంతకాలంలోనూ ఆయన రెండుపర్యాయములు మాత్రమే స్వదేశానికి వచ్చి చూచి వెళ్ళారు.

యుద్ధకాలంలో భారతీయ రాజకీయ పరిస్థితులు.

1912 వ సం॥రంలో చివరిభాగానికి భారత దేశపరిస్థితులు చాలా అధ్వాన్నంగా వుండినవి. తిలక్ మహాశయుని జెయిల్లో పెట్టారు.

తగిన నాయకుడు లేక అతివాదులు ఎక్కడివారక్కడే దిగజారిపోయారు. బెంగాలు రాష్ట్రవిభజన సమస్య రద్దయిపోవుటచేత అక్కడ యేమీ గొడవలు లేవు మితవాదు లందరు మింటో మార్లే శాసన సభా చట్టం చుట్టూ మూగారు. దక్షిణాఫ్రికా భారతీయులయెడల మాత్రం కొంత శ్రద్ధచూపుతున్నారు. కాంగ్రెస్ ఏవేవో కొన్ని తీర్మానాలైతే చేసేదికాని అవి యెవర్ని ఆకర్షించలేదు. కాంగ్రెస్ అంతా మితవాదులతో నిండిపోయింది. 1912 లోని బంకిపుర కాంగ్రెస్సుకు తొలిసారిగా జవహరు హాజరైనారు. అక్కడికువచ్చిన మెంబర్లంతా ప్రాతఃకాలపు దుస్తులు కోట్లు, ఇస్త్రీబట్టలు, హేటులు సూటులు వేసుకొని దొరల్లాగ వచ్చారు. ఆమీటింగు రాజకీయోద్రేకంలేని ముసలివాళ్ళ సమావేశము. ఆవచ్చిన వారిలో గోఖ్లేగారొక్కరే ముఖ్యులు. ఆయన రాజకీయాలయందు మంచి శ్రద్ధ సామర్థ్యము, సునిశితమైన అభిమానము, ప్రజాసేవా చేస్తూండేవారు. ఆయన వొక్కరే జవహరుకు నచ్చినవారు.

జవహర్‌లాల్ న్యాయవాద వృత్తి

తరువాత జవహరులాల్ నెహ్రూ అలహాబాదు హైకోర్టులో చేరారు. అవి తానులండన్‌నుంచి తిరిగివచ్చిన క్రొత్తరోజులగుటచేత పాతస్నేహితులంతా వచ్చిస్నేహం మళ్ళీ కలుపుకోవడము మొదలు పెట్టారు. కొన్నాళ్ళపాటు బాగానే వుందనిపించింది. పోనుపోను ఆజీవితము నట్టి నిష్ప్రయోజనకరమైన దనిపించింది. ఎంతసేపూ కోర్టు పార్టీలు వకీళ్ళు లైబ్రరీ, తోడివాళ్ళంతా లాను గురించే అడిగిన సమస్యే పదేపదే అడుగుతుండడమూ, చర్చించినవే చర్చించుకోవడమూ అంతా చిరాకుగా కనిపించింది. క్లబ్బులుమాత్రం వొక మోస్తరుగా నున్నాయి. ఇంగ్లండులో అలవాటుబడ్డ జీవిత సౌకర్యా

లేవీ యిక్కడ లేవు. వారింట్లో మాత్రం మొదటినుంచీ పాశ్చాత్య నాగరకతా పద్ధతే కాబట్టి కొంత సరిపోయింది కాని ఇతర కాలక్షేపాల కేమీ లేవు.

తర్వాత జవహరులాల్ యు. పి. కాంగ్రెస్‌లో మెంబరుగా మొట్టమొదటిగా చేరారు. కాని అప్పటికి తాను రాజకీయరంగంలో దిగాలనిగాని, ఇటువంటి జీవితం గడపాలనిగాని ఏదీ నిర్దిష్టంగా ఆయన నిర్ణయించుకోలేదు. హేరో కేంబ్రిడ్జి లండన్‌లయం దలవరచుకొన్న అహంకారాలు అహంభావాలూ హుందాదర్జాలూ యింకా తనను వీడలేదు. అవన్నీ ఆయనలో జీర్ణమైపోయాయి. తన సమానస్థాయీవారితోనే మాట్లాడాలనీ క్రిందవారితో మాట్లాడకూడదని అనుకొంటూండేవాడు గోఖ్లేగారి దేశసేవాతత్పరత్వమూ ఆయన "సర్వెంట్సాఫ్ యిండియా" పత్రికా అయితే బాగున్నాయి కాని అవన్నీ జీవకారుణ్యానికి సంబంధించినవి. అవి తనస్థాయికి సరిపడవనిపించింది. యు. పి. కాంగ్రెస్‌లో చేరాక తను ఎక్కడకు వెళ్ళినా ప్రజలంతా తన్నే చూచేవారు. అది అంతా తన తండ్రిగారి ఖ్యాతియే అనిపించింది. ఏమీటింగుకు వెళ్ళినా ఏమూలనో కూర్చుండేవాడు కాని ముందరికి రావడం మాట్లాడడం చాలా సిగ్గుగా వుండేది. 1915 లో అలహాబాదులో జరిగిన బహిరంగసభలో తొలిసారిగా గద్దెనెక్కి ప్రసంగించారు. మొదట హిందీలో మాట్లాడుదామని ప్రారంభించి మాటలు తోణక్క యింగ్లీషులోకి దిగి అనర్గళప్రవాహంగా వుపన్యసించారు. అప్పు డక్కడ వున్న సప్రూగారు ఆనందం పట్టలేక స్టేజిమీదకే వచ్చి వుపన్యాసం పూర్తి కాగానే ఆనందబాష్పాలతో కౌగలించుకొని ముద్దుపెట్టుకొన్నారు. ఆయన ఆనందమల్లా కాంగ్రెస్‌లో సమర్థుడైన యొక యువకప్రతి

నిధి వచ్చి చేరాడు గదా యని! ముందు ముందింకా రగడ దేరి మహా నాయకుడు కాగల లక్షణాలు చాలా జవహరులో ద్యోతకమయ్యాయట.

ఇంగ్లాండునుంచి వచ్చిన క్రొత్తలో హిందూ దేశ జీవితము ఆనందాన్ని యివ్వలేకపోయింది. న్యాయవాదవృత్తియందు ఆసక్తి లేదు, రాజకీయాలకు న్యాయవాదానికి పొత్తు కుదరదు. కాంగ్రెస్‌లో అయితే చేరాడు కాని భారత దేశ రాజకీయ పరిస్థితులు తనకి పూర్తిగా అర్థం కాలేదు. ఫిజీ వెళ్లే భారత నిర్బంధకూలీలకు దక్షిణాఫ్రికా భారతీయులకి తన శక్త్యానుసారంగా కొంత సహాయాలు చేస్తూండేవాడు. కొత్తిగానానికి ఏమీ తోచనప్పుడు వేటకి వెళ్లేవాడు. వేటా పాటయందంతగా ఆసక్తి లేదు, నేర్పూ లేదు. కాని ఈవంకనైనా అరణ్యసీమలు చూచి ఆనందించవచ్చునని మాత్రమే ఉబలాటం. ఒకసారి కాశ్మీరు వెళ్ళినప్పుడు అక్కడి అడవికి వేటకు వెళ్ళి [illegible], యొక లేడిని కొట్టాడు. నిరపరాధియైన ఆ చిరుప్రాయపు లేడి తన తుపాకి దెబ్బకు తన కాళ్ళముందర పడి [illegible] కన్నీళ్ళు కార్చుతూ ప్రాణాలువిడిచింది. ఆదృశ్యాన్ని చూశాక ఆయన ప్రాణం సగమైపోయింది. "ఛా! యింక యే సాధు జంతువుని చంపకూడదు. ఇంక యెప్పుడూ వేటాడకూడదు" అని ఒట్టుపెట్టుకొని ఆనాటితో మానివేసినాడు. ఆదృశ్యం జ్ఞాపకంవచ్చినప్పుడల్లా ఆయన మనస్సెంతో బాధపడేదట.

తరువాత "భారతసేవకసంఘ" మొకటి జవహరు నాకర్షించింది. కాని తనవృత్తినింకా మానుటకు యిష్టపడ లేదు. పైగా దేశమంతా అతి-మితవాదులమధ్య సతమతమౌతోంది. అందుచేత అందులో చేరాలని అనుకోలేదు. కాని దేశసేవకోసం స్వల్ప జీతా

లతో అహర్నిశలు పనిచేయ సమ్మతించిన ఆసంఘ సభ్యులయెడ నెక్కువ యాదరణ ముండేది. ఆసంఘమైతే సమగ్ర పద్ధతిలో లేదు. కాని అందులో చేరితే తదేకదీక్షతో మొక్క తెగని దేశసేవచేయడానికి మాత్రం మంచి అవకాశ మున్నదని అనుకొన్నారు. అలహాబాదులో రాజకీయాలతో ఏమాత్రమూ సంబంధంలేని యొక విద్యార్థి సంఘంలో శ్రీ శ్రీనివాసశాస్త్రిగారు ఉపన్యసిస్తూ, విద్యార్థులు మర్యాదగా మసలుకోవాలనీ, ఉపాధ్యాయులయెడ పండితులయెడ విధేయులుగా నుండాలనీ, ప్రభుత్వనిబంధనల జాగ్రత్తగా పాటించాలనీ చెప్పారు. ఈధర్మపన్నాలు జవహర్‌లాలు కెంతమాత్రమూ నచ్చలేదు. ఈబోధనలో కేవలమూ హిందూదేశంలోని నౌకరీ తత్వమే కనిపించింది. పైగా శాస్త్రిగారు "తోడివిద్యార్థులు క్రమం తప్పి నడిస్తే అది కనిపెట్టిన విద్యార్థులు వెంటనే అధికార్లకి చెప్పవలెను" అన్నారు ఆమాటతో తనకొక్కమాటుగా ఒళ్ళుమండుకు వచ్చింది. పాశ్చాత్యదేశాలలో "తోడివిద్యార్థు లొకరినొకరు మోసగించుకోకూడదని బోధించేవారుకాని వొకరిగుణదోషాలని మిగతా వారందరూ గూఢచారులై గమనించుతూ వుండాలని యెక్కడా చెప్పలేదు. దీన్నిబట్టి చూస్తే శాస్త్రిగారింకా ప్రభుత్వానికి దోసిలొగ్గే తత్వంవారని తనకప్పుడు తెలిసిపోయింది.

ఇంతలో మొదటి ప్రపంచమహాసంగ్రామం వచ్చింది. అది మొదట జర్మనీఫ్రాన్సులతో ప్రారంభించి, క్రమంగా మిత్రమండలంతా కలియదిరిగింది. ఆ యుద్ధా లెక్కడో బహుదూరదేశంలో జరుగుతూండడంచేత మనదేశీయుల కంతగా భయం కనపడలేదు. దాంతో రాజకీయాలన్నీ మూలపడ్డాయి. భారతరక్షణ చట్టము అమలులోకి వచ్చింది. రెండవసంవత్సరంలో కాల్పులు, పేల్పులూ కుట్రలూ,

ఆక్రమణలూ సంబంధించిన వార్తలు వినవచ్చేవి. దానితో పంజాబులో సైనికులను చేర్చడానికి ప్రారంభించారు మన బ్రిటిషుప్రభువులు.

రాజభక్తి గీతాలు యెంతగా పాడించినా భారతీయు లెవ్వరికీ బ్రిటిషువారియందు సానుభూతి లేదు. ఆరోజుల్లో అతివాదులూ మితవాదులూ కూడా మిత్రమండలి యోటమినీ జర్మనీ విజయమునే కాంక్షించుచుతూ వుండిరి. జవహరుమాత్రం మా దేశాలలో ఏడేళ్లు వాసంచేసి వచ్చినవాడగుటచే ఫ్రాన్సుదేశము పాడైపోతోందంటే చాలా పరితాపపడేవాడు. అందులో ఫ్రాన్సంటే తనకెందుచేతనో యెక్కువ అభిమానం మిత్రమండలివారి ఎడతెగని ప్రచారం తుదకు మిత్రమండలి విజయానికె బాగాపనిచేసింది.

1917లో తిలకూ, అనిబెసెంటూ యిద్దరూ స్వపరిపాలన ఆందోళనోద్యమం లేవదీశారు వారి యుపన్యాసాలు కొన్ని విన్న పిమ్మటనే అప్పటి భారతదేశ యథార్థ పరిస్థితి తనకు పూర్తిగా అర్థమైంది. అప్పటినుంచి దేశవిముక్తికోసం సుదీర్ఘంగా యోచించడం ప్రారంభించాడు. అనిబెసెంటు ప్రభావం ఆయనపై యెక్కువగా మంత్రశక్తివలె పనిచేసింది. తాను ఆంగ్లేయవనితఅయ్యినన్నీ హిందూదేశానికి తమ బ్రిటిషువారు చేస్తూవున్న అన్యాయాలని పూర్తిగా గ్రహించి, గర్హించి, వారపై ధైర్యంగా, నిర్భయంగాతిరుగుబాటు చేయడంచూస్తే జవహరులాలుకు చాలా ఆశ్చర్యంవేసింది. అందుకామెను చాలా మెచ్చుకున్నాడు. 1917లో బ్రిటిషుపాలకు లామెను అరెస్టుచేశారు. ఆమాటను వినేటప్పటికల్లా జవహరుకు అరికాలు మంట నెత్తికెక్కింది.

చంపరాన్ సత్యాగ్రహం

ఉత్తరహిందుస్థానంలో బీహారురాష్ట్రంలో "చంపారణ" అనే జిల్లావుంది. భూమిసారవంతమైనది. ప్రజలు అనాగరికులు నీలిరంగు తయారుచేయుటకు తోటలు పెంచేవారు.

ఆంగ్లేయులు చౌకగా కొని, ధనవంతులయ్యేవారు. ఈదుస్థితిని బాపుటకు గాంధీగారిని రైతులు 1917లో ప్రార్థించారు. గాంధీ వెళ్లగా, ఆంగ్లేయులప్రోత్సాహంతో మేజస్ట్రేటు గాంధీపై 144 సెక్షను ప్రయోగించాడు. గాంధీ ఆజిల్లానుండి కదలలేదు. పోలీసువారు కేసుపెట్టగా, రైతులకష్టాలను తొలగించుటకు నేను మేజస్ట్రేటు ఆజ్ఞను నిరాకరించాను. అని గాంధీ కోర్టులో స్టేటుమెంటుపెట్టాడు. యీవిషయం దేశమంతటా వ్యాపించింది. గవర్నమెంటువారీ కేసును రద్దుచేసారు రైతులు అదనపుపన్ను యీయనక్కరలేదనియూ, నీలిని ఉచితంగా యీయనక్కరలేదనియూ తీర్పుచెప్పారు. గాంధీ యీవిధంగా మనదేశంలో సత్యాగ్రహం చేసి విజయం పొందాడు. ఈదేశంలో యిదే యీయనచేసిన మొదటిసత్యాగ్రహం. 1916లో లక్నోలో కాంగ్రెస్ మహాసభ జరిగింది. దానికి నెహ్రూకూడా హాజరయ్యాడు. ప్రప్రథమంగాగాంధీగారిని ఆమీటింగులోకలుసుకొన్నాడు. ఆరోజుల్లో గాంధీ పూర్తిగా భారత రాజకీయాల్లోకిదిగలేదు. దక్షిణ ఆఫ్రికానుంచి కొత్తగా ఆరోజులలోనే తిరిగివచ్చాడు. గాంధీ నాయకత్వంమీద అప్పటికింకా ప్రజలకి అందులో ముఖ్యంగా యువకులకి మోజు కలగలేదు చంపరాన్ సత్యాగ్రహంలో ఆయన విజయం పొందడము చదివినపిమ్మట యువకభారతీయులకి క్రమంగా గురి యేర్పడింది. అప్పటివరకు మనకాంగ్రెస్ మీటింగుల్లో యువకులూ వృద్ధులూ అంతా వుపన్యాసాలు దంచి గొప్పవాళ్లనిపించుకోవడమే కాని ప్రత్యక్షంగా యెవ్వరూ ఏకార్యరంగంలోనూ దిగి పనిచేసిన పాపాన పోలేదు. మొట్టమొదట గాంధీ తనఅహింసావాదాన్ని చంపరాన్ లో నిరూపించడముతో ప్రజలందరికి ఆయన నాయకత్వం మీద సిద్ధాంతాలమీద మోజూ, భక్తి శ్రద్ధ ఎక్కువయ్యాయి.

బిసెంటు సతి ప్రవాసంతో మోతీలాలూ మరికొందరు మిత వాదులూ ఆమె యేర్పాటు చేసిన హోమ్‌రూలు వుద్యమంలో చేరారు. కాని కొద్దిమాసాలలోనే ఆమిగతా మితవాద బృందమంతా పప్పులో గరిటెల్లాగ మెల్లగా జారుకున్నారు. మోతీలాలుగారు మాత్రం నిల్చి వుండి అలహాబాదు శాఖకి అధ్యక్షుడయ్యాడు. అప్పటి నుంచి తన సనాతన మితవాద తత్వాన్ని క్రమంగా వదలిపెట్ట నారంభించారు. భారతీయులను లక్ష్యము చేయకుండా అతినీచంగా-చూస్తూ వున్న ప్రభుత్వానికి దోసిలొగ్గడంకంటె హైన్యం మరొకటి లేదని ఆయనికి తోచింది. కాని పాత అతివాదనాయకు లాయనను యింకా పూర్తిగా విశ్వసించలేక తటపటాయిస్తూ వున్నారు. ఆ సనాతనుల వాగ్ధోరణి మోతీలాలుకు నచ్చలేదు. బిసెంటు ప్రవాసానంతరమున జరిగిన సంగతులు చూస్తే ఆయనలో వుద్రేకము పుట్టి ముందు కురి పింపసాగినవి. కాని యెందుకో యింకా అనుమానిస్తూనే వున్నాడు. మితవాద రాజకీయాలవల్ల యేమీలాభం లేదనిన్నీ, హిందూమహమ్మదీయసమస్య ముందుగా తేలిపోతేనేగాని ఏపని సక్రమంగా జరగాడాని కవకాశాలు లేవనీ ఆయన చెప్పేవాడు.

1916 డిసెంబరు నెలలో లక్నోలో జరగబోయే అఖిలభారత కాంగ్రెసు కమిటీవారు మోతీలాలుగారి ఆనందభవనంలో సమావేశమై తయారుచేసిన సంయుక్త కాంగ్రెస్-లీగు పద్ధతి ఆకాంగ్రెస్ మీటింగులో ఆమోదింపబడడంతో ఆయన సంతుష్టిపడి తన అది వరకటి మితవాదిపార్టీతో సంబంధము పూర్తిగా త్రెంచుకొని వచ్చుటకు ఆయన మనస్సు పూర్తిగా సమ్మతించింది. మాంటేగు భారత కార్యదర్శిగా వచ్చేవరకూ ఆయన మితవాదులతో కలసియేవుండెను,

మాంటేగు చెమ్సుఫర్డు ప్రణాళిక ప్రచురమైనాటతోనే మోతీలాలు గారికి అభిప్రాయభేదాలు ప్రారంభించాయి. 1916లో ప్రత్యేక రాష్ట్రసభ ఆయన అధ్యక్షతను లక్నోలో జరిగింది. అప్పుడు మిత వాదులంతా మాంటేగు చెమ్సుఫర్డ్ ప్రణాళిక అందులో ఖండింపబడు తుందని వూహించి ఆమీటింగును బహిష్కరించారు అంతేకాకుండా అఖిలభారత కాంగ్రెస్ సభకుకూడా వారెవ్వరూ హాజరుకాలేదు. అప్పటినుంచీ మితవాదులంతా కాంగ్రెస్‌తో సంబంధాలు వదులు కున్నారు. దీనితో మితవాదుల పిరికితనము అందరికీ తెలిసిపోయింది. శ్రీనివాసశాస్త్రిగారు మాత్రము అప్పుడప్పుడు కొన్ని సభలకి వచ్చి యుపన్యాసాలిచ్చేవారు అందుచేత ప్రజలకి ఆయనయందు కొంత గౌరవముంచారు. మితవాదనాయకులలో కల్లా తేజబహదూరు, శాస్త్రిగారు చాలా చురుకుపాలతో మాట్లాడేవారు మోతీలాలు గారికంటె ఆయన చాలా భావోద్రేకి అందుచేత ముందుముందా యన దేశాన్నుద్ధరించగలడని జవహర్‌లాలు అనుకునేవాడు. పండిత మదనమోహనమాలవ్యాగారు చిరకాలం దేశసేవా ప్రజాసేవా చేశారు. కాగిచల్లారిన పాలు. జవహరులాలు అవకాశం చిక్కినప్పు డల్లాఆయనతో చాలావిషయాలనిగురించి సుదీర్ఘంగా చర్చించుకొనే వారు. ఆయన అభిప్రాయాలుకూడా జవహరును బాగా నచ్చి దేశాన్ని నడపవలసిందని చాలసార్లు బలవంతపెట్టేవాడు.

బిడ్డని ప్రవాసంలో మోతీలాలు గారికి రాజకీయ విషయాలలో చాలామార్పులు వచ్చాయి 1919లో పంజాబులో జరిగిన దురంతాలతో ఆయన తన పూర్వపు సుకుమార జీవితాన్నీ వృత్తినీ కూడా విడిచిపెట్టేశారు. గాంధీగారుప్ర రచిన నూతన వుద్యమంలో కలిసిపోయారు 1915 మొదలు 1917 వరకూ మాత్రము ఆయనమనస్సువూగిసలాడుతూవుండేది జవహరు

ఎక్కడ అతివాద నాయకుడై కార్యరంగాల్లో వురుకుతాడో అని సందేహిస్తూ రాజకీయప్రస్తావన వచ్చినపుడల్లా జవహరుపై మండిపడేవాడు. లక్నో కాంగ్రెస్ అయిపోయిన తర్వాత శ్రీమతి సరోజినీనాయుడు అలహాబాదులో యొకగంభీరోపన్యాసంయిచ్చింది. అది యువక కాంగ్రెస్ వీరుల మనస్సులను వుర్రూత లూగించింది. లోననుండి ఒక్కొక్కళ్ళకి వుద్రేకాలు గట్లు తెంచుకొని పొర్లిపొవ జొచ్చాయి. ఆవుపన్యాసంపూర్తిగాజాతీయతతోనూ, దేశభక్తితోనూ నిండపోయివుంది,

వి వా హ ం

1916 సం॥లో జవహరునకు కమలతో వివాహం జరిగింది. అప్పటికి జవహరునకు 27సం॥లు కమలాదేవికి 17సం॥లు ఢిల్లీపురవాసి అయిన జవహర్లాల్ కౌలు అనే కాశ్మీర బ్రాహ్మణ భూస్వామి కుమార్తె కమలాదేవి రూపంలోనూ విద్యా వినయాలలోనూ, గుణ గణాలలోనూ, అన్నివిధాల్లా నెహ్రూపండితునకు తగిన యిల్లాలు ఈయనుకూడా జాతీయోద్యమంలో ప్రవేశించి భర్త ఆజ్ఞప్రకారం కృషిసల్పి వీరనారి అని ప్రశంశింపబడ్డది. జీవితాంతం వరకూ దేశ సేవ జేసిన భారతమహిళామణి. ఆమె పుట్టినింట అన్నీ పూర్వాచారాలూ అత్తింట అన్నీ యపూర్వాచారాలూను. పూర్తిగా పాశ్చాత్య నాగరకాడంబరాలతో వెల్లివిరిసే ఆనంద భవనంలో అడుగుపెట్టడంతోనే ఆమెకి అర్థమైపోయాయి. అత్తింటి పడికట్లన్నీని అనతికాలంలోనే భర్త్రాభీష్టమే ఆత్మాభీష్ట మనుకొన్న ఆయిల్లాలు కూడా వారి నడవడికలలో కలిసిపోయింది ఎంతసేపు భార్యభర్త కర్ధాంగి కనుక ఆయన కష్టసుఖాలలోను ఆదర్శాలలోను తోడవడ్డానికే ఆమె తల్లడపడుతూ వుండేది. ఆకోడలినీ కొడుకనూ చూచ్చు



నెహ్రూ - దంపతుల తీర్థయాత్ర.

కొని శ్రీమతి స్వరూపరాణి యెంతో మురిసిపోయేది. కుమారుని సర్వతో ముఖ ప్రజ్ఞాధురంధరత్వానికీ అభివృద్ధికీ లోలోన యెంతో ఆనందపడుతూ వుండేది. జవహరు చెల్లెళ్ళు విజయలక్ష్మి, కృష్ణలు అన్నగారి దర్జాకి, హుందాతనానికి అందచందాలకీ యెంతో ముగ్ధులౌతూ వుండేవారు,

నూతన దంపతులు కాశ్మీర్ సందర్శనం

ఆ వేసవి కాలంలోనే వివాహమైన కొన్ని మాసాలలోనే జవహరులాలు సతీసమేతంగా తన పూర్వుల నివాసస్థానమైన కాశ్మీరం విహారానికి వెళ్లారు. అప్పుడు వారితో జవహర్ పెత్తండ్రి కుమారుణ్ణి కూడా తీసుకువెళ్లారు. అక్కడ కొన్ని మాసాలు కాశ్మీరం యావత్తూ ఆనందంగా చూచి, తర్వాత తన కుటుంబాన్ని ఒక సురక్షిత స్థానంలో దిగవిడిచి పెత్తండ్రి కుమారుడూ తనూ కొన్ని వారాలపాటు టిబెట్టుకు వెళ్ళే మార్గాన విహారయాత్రకు వెళ్లారు. అల్లా కొన్నాళ్ళు ఆ కొండలూ, లోయలూ చూచుకొంటూ పోయిపోయి లడక్ వెళ్లేవొడ్డు నెక్కారు నెహ్రూకు పర్వతారోహణమంటే చాలా సరదా అందుచేత అక్కడ దాకా వెళ్లాక కైలాస శిఖరం, మానస సరోవరమూ చూచి రావలెనని మనసు పుట్టింది. అక్కడనుంచి వారితో కూడా పర్వతారోహణ ప్రజ్ఞావంతుడైన కొండవానినొకణ్ణి తమతో సాయం తీసుకొని క్రమంగా అడ్డదారిని కైలాసశిఖరారోహణకుపక్రమించారు. జోజిలా కనుమ దాటినతర్వాత అమర్ నాథ్ గుహ అక్కడికి యెనిమిది మైళ్ళు మాత్రమే వుందని విని దాన్ని చూడాలని జవహరు దీక్షపట్టాడు. అడ్డదారిని ఒక కొండనెక్కవలసి వచ్చింది ఆ కొండని యెక్కి దిగితే గాని అమర్ నాథ్ గుహకి చేరలేరు. గాలి అతిశీతలంగా వుంది. పగలు యెండ కొంచెము హాయి నిచ్చేది. రాళ్ళన్నీ మంచుతో పూత పూయబడ్డాయి. పైగా యెదురుగుండా అంతా పొగమంచు దారి సుల

భంగా కనిపించడంలేదు వారితో వెళ్ళిన పర్వతారోహకుడు కొంత అనుభవం వున్నవాడౌటచేత వాడు తనతో వొకమెత్తని పెద్దపగ్గము తెచ్చాడు దాన్ని ముగ్గురు వొకరితర్వాత వొకళ్ళు నడుములకి బిగించి కట్టుకొన్నారు. ఇంకా అలాగే దారితడుముకొంటూ వెళ్ళిపోతున్నారు. కొంతదూరం వెళ్ళాక ఆకొండచరియలో వొకగుహావుంది. అదంతా మంచుతోకప్పబడి మామూలుకొండలాగేకనిపించింది. వారిలో జవహారు ఆపగ్గము మొదటికొసని కట్టుకొన్నాడు. మధ్యలో జవ్హారుఅన్న గారు కట్టుకొన్నారు. వెనుకటికొసని ఆగిరిజనుడు కట్టుకొన్నాడు ముందు నడుస్తూన్న జవహారు అమాంతంగా ఆగుహాలోపడిపోయాడు "పడ్డాను బాబో" అనిఅరిచాడు. "పర్వాలేదని" ఆయిద్దరూనిలబడి నడుముసుకట్టు కొన్నత్రాటినిగట్టిగా పట్టుకున్నారు అలాగుహాలో వ్రేలాడుతూ జవహారు లోపలికి చూస్తే అంతా-చీకటిమయం. ఏమీ కనబడలేదు పైనున్న ఆయిద్దరూ త్రాడు పైకి లాగి జవహారును పైకి తీశారు. ఆత్రాడే తోడూ లేకపోతే జవహారుఏమైపోయేవాడో. కమలసూత్రం గట్టిది. జవహారుకు ప్రాణాపాయం గడిచింది ఇది ఆయనకి రెండో గండం.

అయినా ఆయన నిరుత్సాహం పొందకుండా ముందుకు వెళ్లాలని బయలుదేరారు అప్పటికి వారు 15 లేక 16 వేల అడుగుల యెత్తున నుండవచ్చునని వూహించారు. వారికిచాలా నీరసముగానూ ఆయాసముగానూ కూడ వుంది మార్గము అయోమయ మైపోయింది ఇంకా యిల్లాంటి బొరియలు చాలా వున్నట్లుతోచింది వారింకా అరమైలు యెత్తుయెక్కి ఆవలకి దిగాలి, ఇల్లాంటి బొరియల్లో మళ్ళీ పడిపోవడమే తటస్థిస్తే యికజీవితాశలు యెవరికీ లేవు. అందరికీ ధైర్యాలు జారిపోయాయి. ఇంక నిరుత్సాహపడి నిరాశచెంది ప్రాప్తం లేదనుకొని అమర్ నాథ్ గుహ చూడకుండానే యింటికి ప్రాణాలు దక్కించుకొని చేరారు. తిన్నగా కమలానెహ్రూవున్న తావుకి వెళ్ళి

ఆగండం వివరంచెప్పుకోనేదాకాజవహరుహృదయం శాంతించలేదు. కాని ఆసంగతివిన్న ఆమెమాత్రం యెంతయేడ్చిందో! ఇంటికి అలహాబాదు వెంటనే వచ్చేశారు. ఇంక జవహరు ఆయన జన్మలో ఎప్పుడూ కైలాసశిఖరాన్ని గాని, అమర్ నాథ్ గుహకాని చూడనే లేక పోయారు.

మొదటి ప్రపంచమహాసంగ్రామం 1914 లో ప్రారంభించి రెండేళ్ళలో తీవ్రరూపం ధరించింది. అప్పుడు ఫ్రెంచివారు బ్రిటిషు వారినీ అమెరికావారినీ సహాయంకోరి మిత్రమండలిగా యేర్పడి జర్మనీ జపానుల నెదుర్కొనుచుండిరి. కాని వారి వుదృతం అంత కంత కెక్కువౌతూ హిందూదేశానికకూడా ముప్పువాటిల్లవచ్చు నన్నంత తీవ్రమైంది. మిత్రమండలికి కూడా శత్రువును జయించ గలమనే ఆశలు సన్నగించనారంభించాయి. ఆరోజుల్లో వొక జలాంతర్గామి (యెమ్డెను) వచ్చి మన మద్రాసు హైకోర్టుమీద వొక ఫిరంగి పేల్చింది. నష్టమాట్టే కలుగలేదు. కాని భారతీయులికి కూడా దేహాలు గడగడలాడసాగాయి. బ్రిటిషుప్రభువులు భారత దేశ రక్షణసంఘంక్రింద తోడ్పడవలసిందని కాంగ్రెస్ వారినికోరారు. మహానాయకులెవరికీ అంతులోనూ యువకులకీ సుతలామూ సమ్మతం కాలేదు, కాని దేశంలో మహాసంగ్రామకారణంగా మనవాళ్ళకితిండీ గుడ్డలుకరువై జీవితాలుదుర్భరమైపోయాయి. ఆసమయంలో రిక్రూటింగుఆఫీసర్లువూరూరాతిరిగి యుద్ధంలో చేరినవాళ్ళకి మంచి జీతాలూ వుచితంగా తిండీ గుడ్డలు యిస్తాము. యుద్ధానంతరాన్ని వారందరికి మంచి మంచి వుద్యోగాలిస్తాము అని ప్రచారాలు చేయడంతో మన వారిలో మధ్యమతరగతివారూ మూడవతరగతివాళ్ళు కూడా ఈ దుర్భరదారిద్ర్యంతో యిక్కడ యెండి యెండి చచ్చే కంటే

యుద్ధంలో చేరితే మస్తుగా తినావచ్చు యింటికి పుష్కలంగా డబ్బు పంపుకోనూవచ్చు. యుద్ధంలో వొకవేళ మనం చచ్చినా మనవాళ్లకి (భార్యలకి) పింఛనులూ, కొడుకులకి మంచి వుద్యోగాలూ యిస్తారని జనులు తండోపతండాలుగా యుద్ధంలో చేరారు. ఇంక అల్లాంటప్పుడు "మనం వల్లకాదని అంటే మాత్రం మాటవెత్తే కాని అయ్యేపని అవనే అవుతోంది. మనంకూడా మాటదక్కించుకుంటే మంచి"దని కాంగ్రెస్ వారుకూడా తాత్కాలికంగా రాజకీయాలు కట్టకట్టి మూలపారేసి అతివాద మితవాదతత్వాలకి వాయిదా లేసి అందరూ ప్రభుత్వానికి (దేశరక్షణకి) తోడ్పడ్డారు.

ఇల్లా మనవాళ్ళానాడు యుద్ధరంగంలో ప్రవేశించడంలో రెండులాభాలు మనకి లభించాయి. వొకటి మన భారతీయులందరికీ వుచితంగా యుద్ధశిక్షణ కలగడమూ రెండోది సమయమువస్తే భారతీయులు 'మనమనుకున్నట్లు పిరికిపందలుకారు. వారి శౌర్యపరాక్రమ నైపుణ్యాలుకూడా శ్లాఘనీయాలు' అని బ్రిటిషు ప్రభువులకివ్యక్తం కావడమూను. అదృష్టంకొద్దీ మనవారు యుద్ధరంగంలో దిగాక జర్మనులు క్రమక్రమంగా వోడిపోవడమూ తుదకి మిత్రమండలి విజయంపొందడమూ లభించింది 1919 నాటికి.

కాని యుద్ధానంతరాన్ని కూడా మనపాలకులు పాతపాటే పాడనారంభించారు వారిలో కొంచెమైనా హృదయ పరివర్తన కలగలేదు. దానితో వారి స్వకసుక్షత ఆత్మలాభ పరాయణత కాంగ్రెస్ వారికేగాక యావన్మందికీ వెల్లడైపోయింది.

దేశంలో పరిస్థితులన్నీ యీవిధంగా వుంటే జవహరులాలుకు రాజకీయపరిస్థితులు చైతన్యహీనంగా పడివుండటము ఇంటిలో తండ్రిగారు మితవాదిగా వుండడమూ తాను అతివాదాన్ని అభి

లపించడమూ, రాజకీయాలమాట తలపెట్టేసరికల్లా మోతీలాలుగారు మండిపడుతూవుండడమూ తనకు న్యాయవాదవృత్తి నిర్జీవంగా కనిపించి అందులో ఆసక్తి ఆనందమూ లేకపోవడమూ పోనీ యెల్లాగో ఆవృత్తి లోనే కృషిచేస్తూ వుందామా అంటే దీపందగ్గర దివ్వెలాగ తండ్రి గారి ప్రతిభముందు తనప్రజ్ఞావిశేషాలు కనిపించకపోతూవుండడమూ ఇవన్నీచూస్తే చాలా కంపరముగానూ చిరాకుగానూ తోచింది.

రైతుజనులు - జవహర్ లాల్

పండిత మదనమోహన మాలవ్యాగారు 1915 వ సం॥లో యు. పి. లో రైతాంగం అనుభవిస్తున్న నికృష్టపరిస్థితులు బాగు పరచుటకై రైతుసంఘాన్ని స్థాపించాడు. అది జవహరులాలునకు ఉత్సాహాన్ని రేకెత్తించింది. కార్యదీక్షకు మరల్చింది. కార్య క్రమాన్ని గురించి తీవ్రంగా, ఆలోచించడం మొదలుపెట్టాడు. ఆ సంవత్సరమే లక్నో కాంగ్రెసు మహాసభలో తొలిసారిగా మహాత్మా గాంధీని దర్శించడం తటస్థించింది. గాంధీగారిలోని సనాతనపోకడలు వేషభాషలూ తనకు నచ్చకపోయినసూ, ఆయనలోని నిజాయితీ, ధైర్యసాహసాలూ జవహరులాల్ హృదయాన్ని చూరగొన్నాయి. తనను రైతు ఉద్యమంబాగా ఆకర్షించుటచేత, అందులోని ప్రజా కార్యకలాపాలలోకి దిగాడు. 1918 వ సం॥ రైతుసంఘానికి ఉపా ధ్యక్షుడుగా ఎన్నికయినాడు అనేక పల్లెటూళ్ళు తిరగడం ప్రారం భించాడు. రైతులు తమ హక్కులకోసమూ, జీవనస్థితిగతులు మెరుగుపరచుకొనుటకూ , పోరాడాలని ఉద్బోధించాడు, రైతాం గంతో పరిచయమెక్కువయిన పర్యవసానంగా తనదృక్పథంలోనూ జీవనవిధానంలోనూ. మార్పులువచ్చాయి. సూటూ, బూటూ మానేసి ''అబ్ కాన్'' ధరించసాగాడు. కాషుషికార్యమాని, కాలి

నడకను గ్రామగ్రామం పర్యటించేవాడు. యూరపియన్ వంటకాలు తినుటమాని రైతులసరసను కూర్చొని వారు వండిపెట్టినది తిన సాగాడు. వారి పూరికొంపలలో పెక్కు రాత్రులు గడిపి వారిలో ఒకడైపోయాడు. ఈమార్పులు అకస్మాత్తుగా వచ్చాయి. ఈమార్పు తండ్రికి నచ్చలేదు. ఉద్యమంలోపాల్గొని తనకొడుకు అలగాజనంతో కలిసితిరగడం యిష్టంలేక మార్చాలని ఎంతో ప్రయత్నించాడు. కాని లాభం లేకపోయింది. జవహరులాల్‌నకు తక్షణ కార్యాచరణమే ముఖ్యం. మితవాదులకూ, అతివాదులకూ మధ్య వుండే అభిప్రాయభేదాలు తనకు పట్టలేదు. రైతుసేవను చక్కగా చేస్తూ రైతుజనబాంధవ్యు సేవిపించుకొన్నాడు, జవహర్‌లాల్ నెహ్రూ కొద్ది కాలంలోనే.

రౌలట్టు చట్టం

యుద్ధానంతరాన్ని స్వరాజ్యం యిస్తామని ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని బట్టి ప్రజలందరికెంతో ఆశయున్నా యుద్ధానంతరాన్ని వారుసమపట్లచూపే దమనపద్ధతులను చూచి ఆందోళనా, భయమూ అన్నీ వొక్కమారుగా ముప్పిరిగొని చైతన్యహీనులై యుండేవారు. పెద్దవుద్యోగస్థులు, ధనవంతులూ, పెద్దవర్తకులూ జమీందారులూ అధికలాభాశాపరులై ప్రజలని పీడిస్తూవుంటే ప్రభుత్వంకూడా వారికే తోడుపడుతూ మధ్యమాధమతరగతుల జనాన్ని తలెత్త కుండా కొట్టుతూ, స్వరాజ్యంమాట గలపెట్టినవాళ్ళనందరినీ తమ యిష్టంవచ్చినట్లు శిక్షించడానికి అనుకూలంగా "రౌలట్టు చట్ట" మంటూ వొకటి తయారుచేసి బ్రిటిషుప్రభువులు తమఅధికారాన్ని చలాయించడం ప్రారంభించారు. అదిచాలా అన్యాయమనిన్నీ దాన్ని ప్రభుత్వమువారు త్వరగా తీసివేయవలెననిన్నీ లేదా సంస్క-

రించవలసిందని ప్రభుత్వానికి చెప్పకోవడంకోసం గవర్నరుజనరల్ గారిని కలుసుకోవడానికి శ్రీ గాంధీమహాత్ముడు వెడితే ఆయనతో మాటాడ లేదు, సరిగదా పైపెచ్చు ఆయన్ని అరెస్టుకూడాచేశారు.

అది చాలా అన్యాయమని భారతీయులంతా జలియన్‌వాలా బాగ్ తోటలో లక్షలాదిగా ప్రోగై నిరసనజరుపుతూండగా అదీ చాలదని "మార్షల్‌లా" అంటూ వొకటి తక్షణం ప్రవేశపెట్టి ప్యాసుచేసి, "డయ్యరు" అనే ఆంగ్లేయసేనాని అపారసైన్యంతో సాయుధంగావచ్చి మీటింగుచుట్టూ ముట్టడివేసి మహాక్రూరంగా ఆమీటింగులోని వొక్కపురుగునికూడా ఆవలకి పోనీయకుండా స్త్రీ బాలవయోవృద్ధులనే భేదమైనా చూపకుండా అందరిమీదను కాల్పులు సాగించి అమానుషంగా హింసించాడు. దానితో ప్రతీ భారతీయుడికీ కూడా వుద్రేకంపుట్టి ప్రభుత్వాన్ని పూర్తిగా యెదిరించడానికే నిశ్చయించారు. దానితో ప్రభువుల దమనపద్ధతి సౌధం పునాదులలోకి కూలిపోయింది. దేశమంతటా ప్రజలు చెలరేగిపోయారు. లక్షోపలక్షలుగా జనాన్ని జెయిళ్లలో బంధించారు. వెంటనే గాంధీని విడుదలచేశారు. ఆయన తొలిసారిగా సత్యాగ్రహోద్యమాన్ని లేవదీశాడు. భారతీయులు డయ్యరుమీద కసిబట్టారు దానితో హడలెత్తిపోయి ప్రభుత్వం "ఈచట్టం మూడేళ్లు మాత్రమే అమలులో వుంచి తర్వాత తీసివేస్తామని చెప్పారు కాని మళ్ళీ అల్లాంటి అమానుషకృత్యాన్ని వాళ్లు మళ్ళీ యెన్నడూ జరపలేదు. 1857 నాటి విప్లవంతర్వాత యిది రెండవది. ఇది 1919వ సంవత్సరాంతమున జరిగింది ఆతర్వాతనైనా దేశము శాంతంగా నడిచిందా అంటే ఈకాలంలోనే ఎన్నడూ కనీ వినీ యెరగని యెన్నో క్లిష్టపరిస్థితుల నెదుర్కోవలసి వచ్చింది.

జలియన్‌వాలాబాగ్ హత్యాకాండను పరీక్షించేందుకు మోతీలాలుగారు మదనమోహనమాలవ్యా, చిత్తరంజన్‌దాసు, శ్రద్ధానందగార్లతో కలిసి వెళ్లారు. మోతీలాలుగారు తా మక్కడకి వెళ్ళేముందు గాంధీగారితో సంప్రదించి మరీ వెళ్ళారు. శ్రీమదన మోహన మాలవ్యా, శ్రద్ధానందగార్లు సహాయశాఖగానూ, మోతీలాలు దేశబంధుచిత్తరంజనదాసుగార్లు పరిశోధనశాఖగానూ అక్కడకు వెళ్ళారు. దాసుగారికి సహాయకునిగా జవహర్‌నూ పంపారు. అక్కడ దాసుగారి చేతిక్రింద పనిచేసి యెన్నో కొత్తసంగతులు తెలుసుకొన్నారు. వారంతా ఆప్రదేశాన్ని,ఆ నూరుగజాల యిరుకు సందును, అందులో జనాన్ని పిట్టలమీద ప్రాకించిన సంగతులను, ఆసందుగోడలమీద తుపాకీగుండ్లు తగులగా పెచ్చులు లేచిపోయిన గుర్తులనూ ఆగోడల కిరుప్రక్కలా చచ్చి గుట్టలుగుట్టలుగా పడియున్న శవాలనూ చూచేసరికి అందరికీ గ్రుడ్లనీరు కారిపోయింది. అప్పటినుంచీ మోతీలాలుగారి హృదయం పూర్తిగా పరివర్తన పొందింది. బ్రిటిషుప్రభువు లాచరించిన ఆ దౌర్జన్యాలు యిక సహించ లేక పోయారు.

అక్కడనుంచి తిరిగివచ్చాక తమతోడిమితవాదబృందాని కంతా స్పష్టపరచి చెప్పి యింక మనమందరము కూడా అతివాదులలో చేరిపోవాలని చెప్పితే వారెవ్వరూ సమ్మతించ లేదు. పైగా ప్రభుత్వాన్నే బలపర్చేమాటలు చెప్పారు. దానితో మోతీలాలుగారు వారితో సంబంధాల్ని తెగతెంపులు చేసుకొని మితవాద పత్రికయైన "లీడరును" విడిచిపెట్టి 1919 లో "ఇండిపెండెంటు" అనే పత్రికను ప్రారంభించి అందులో చాలా ఘాటైన వ్యాసాలు వ్రాశేవారు. అనతికాలంలోనే అది భారతీయులందరి ఆదరణకు

పాత్రమైంది. కాని కొన్నాళ్ళపిమ్మట మోతీలాలూ, జవహరులాలు ఉపసంపాదకుడూ యిద్దరూ ప్రవాసాలకె వెళ్ళడంతో దానిని సమగ్రంగా నడిపే సమర్థుడులేక ధనాభావంచేతాకూడా 1923 లో ఆపత్రిక ఆగిపోయింది.

జాతీయోద్యమము క్రొత్తరూపం

అమృతసర్ కాంగ్రెస్సులో లోకమాన్యబాలగంగాధరతిలకు గారూ, గాంధీగారూ ప్రముఖపాత్రలు వహించారు. ఆసభలో గాంధీ గారు చెప్పిన వుపన్యాసం హెచ్చుమంది ప్రతినిధులనీ, బయటనున్న జనసందోహాన్నీ యెక్కువగా ఆకర్షించింది. ప్రజలంతా ''మహాత్మా గాంధీకి జెయ్'' అంటూ భూనభోంతరాళాలు మారు మోగేలాగ నినాదాలు చేశారు. దానితో భారత రాజకీయాకాశంలో ఆయన పేరు మారుమోగిపోయింది. అప్పుడే ప్రవాసాన్నుంచి విడుదలై వచ్చిన మహమ్మదాలీ, షౌకతాలీగార్లు తక్షణమే కాంగ్రెస్ లో చేరి పోయారు. దానితో జాతీయోద్యమానికి క్రొత్తరూపం వచ్చింది.

తర్వాత మహమ్మదాలీ ఖిలాఫతు సంఘం తరపునై రోపా వెళ్ళారు. హిందూదేశంలోని ఖిలాఫత్ సంఘం పూర్తిగా గాంధీగారి పలుకుబడిక్రిందికివచ్చి ఆయన దౌర్జన్యరహిత సహాయనిరాకరణ విధానంతో యేకీభవించారు. ఖిలాఫత్ నాయకులూ మౌల్వీలూ, ఉలేమాలూ అందరూ కలిసి తమహక్కులను కోరుకోడానికి 1920లో శ్రీ గాంధీని కూడా తీసుకొని వెళ్ళారు. ఆయన ఆహక్కుల ముసాయిదాచిత్తుకాపీని చదివి అందులో ముఖ్యమైనసవరణలు చెప్పి వేరే అర్జీగావ్రాయించి వైస్రాయిగారికి సమర్పింపజేశారు. కాని వైస్రాయిగారు కుయుక్తిచేసి మొదటి అర్జీనే బాగున్నదని ప్యాసు

చేశారు. దానితో ప్రభుత్వం ఖిలాఫతుసంఘంవారి కోర్కెలను తీర్చేదికాదనీ స్పష్టపడింది. కాంగ్రెస్‌లో జాతీయ, ఖిలాఫత్ సంఘాలు రెండూకలసి గాంధీగారిచేతల్లో దౌర్జన్యరహితసహాయ నిరాకరణోద్యమం నడపడానికి 1920వ సం॥ము ఆగష్టు 1 వ తేదీ నిర్ణయింపబడింది. ఆ తేదీకిముందుగా ఖిలాఫత్ సంఘీయులంతా అలహాబాదులో గాంధీగారినాయకత్వాన నడుచుకొనుటకు తమలో తాము ఆలోచించుకొని తుదినిర్ణయించేసుకోవడంలో మొట్ట మొదటవారిలో చాలామంది తొలుత చాలా తటపటాయించారు కాని చివరకు అంతా సమ్మతించారు.

ఆ వుద్యమం తొలుతగా గాంధీగారిచే ప్రారంభోత్సవంచేయించడానికి అంతా తీర్మానించారు. ఆ సమయాన జవహర్‌లాలుగారు కూడా గాంధీ చెంతనే వున్నారు. కాని దురదృష్టవశాత్తూ 1920 ఆగష్టు 1 వ తేదీనాడే శ్రీ లోకమాన్య బాల గంగాధరతిలకు పరమ పదించారు. అందుచేత గాంధీగారు తక్షణం సింధుదేశం విడిచి వెంటవెంటనే జవహరు సైతంగా బొంబాయివచ్చి సుమారు10లక్షల మంది జనముకూడిన మహానాయకుడైన శ్రీతిలక్‌గారి అంత్యక్రియా మహోత్సవంలో పాల్గొనడానికి వచ్చేశారు.

ఆ మరునాటినుంచి గాంధీగారి ఆధ్వర్యాన సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించబడింది. పెద్ద పెద్ద కాంగ్రెస్ నాయకులంతా స్త్రీ పురుష భేదం లేకుండా అన్ని బట్టలదుకాణాలవద్ద విదేశ వస్తువుల దుకాణాలవద్ద, కల్లు దుకాణాలవద్ద పికిటింగులు ప్రారంభించారు. బ్రిటిష్ ప్రభువులిచ్చిన బిరుదులు విడిచిపెట్టేశారు. విద్యార్థులు చాలమంది కాలేజీలు బహిష్కరించారు. కొందరు ప్రభుత్వోద్యోగాలనేవిసర్జించారు. విదేశీవస్త్రాలను బహిరంగంగా తగల బెట్టేశారు.

అందువల్ల విదేశ మిల్లుదారులకు నష్టం కలుగుతుందని ఆలోచించి మన ప్రభువులు ఆపికెటింగు దారులను లాఠీచార్జీలు చేయుట జెయిళ్లలో పెట్టుట వంటి దారుణాలకి వొడిగట్టారు. దానితో ప్రజలు రెచ్చిపోయి అదివరకే జలియన్ వాలా బాగ్ దురంతాలతో వొళ్ళుమండిపోతూ వున్న ప్రజలు తిరుగబాటు చేసి పోలీసుస్టేషనులను లూఠీచేయడమూ తగులబెట్టడమూ పోలీసులను చంపడము, పోస్టాఫీసులను తగుల బెట్టడము, రైల్వేలైనులను పాడుచేయడమూ వంటి దుండగాలు చేయడ మారంభించారు. ఆ సంఘటనలో 20 మంది పోలీసులతో సహా వొక యినస్పెక్టరుకూడా చంపబడ్డాడు. ఈ సంఘటన జవహారు లాలుగారి స్వరాష్ట్రమైన ఘోరక్ పూర్ జిల్లా ''చౌరీచౌరా'' అనే గ్రామంలో జరిగింది. ఈ సంఘటన క్రమంగా భయంకరరూపం ధరించింది. అహింసామూర్తి అడగిపోయింది.

ఇదం తాచూచేసరికి జవహారుకు చాలా దుస్సహమైపోయింది. వెంటనే గాంధీమహాత్ముడికి వుత్తరం వ్రాశాడు. ఆయన అప్పటికే ''అరెస్టై'' జెయిల్లో వున్నాడు. ఆ వుత్తరం ఆయనకి అందింది. ఆయన అహింసామార్గం విడువ వద్దనిన్నీ అసహాయోద్యమం మాన వద్దనీ జవాబిచ్చాడు. దానితో జవహారు వొళ్ళు మండుకొచ్చింది. ఇంక రాజకీయాలలో పనిచేయకూడదనుకొన్నాడు. ఇంక కలుగ జేసుకోవడం మానివేశాడు.

జమీందారీ రైతుల సమస్యల పరిష్కారము

జవహారులాలుకు కాంగ్రెసులో కలుగజేసుకోవడం మానివేసి నప్పటినుంచి యేమీతోచడంలేదు. ఏమీచేయడానికీ మనసు వొప్ప డంలేదు. ఆయన యిల్లాంటి పరిస్థితుల్లో వుంటూండగా దేశంలో

జాతీయోద్యమం చల్లబడిపోయింది. అతివాదులు మితవాదులూ కూడా ప్రభుత్వాన్నాశ్రయించి పెద్దపెద్ద పదవులు సంపాదించుకొన్నారు. ఏనిక వర్గానికెప్పుడూ ఏ వాదనా అక్కర లేదు. అధమజాతి అష్టకష్టాలూ పడుతున్నారు మధ్యమ తరగతి వారు వుద్యోగాల్లో చేరి జమిందారులవద్ద ధనికులవద్దనున్నా యిటు పేద రైతులవద్దనూ కూడా యీచేతా ఆచేతా సంపాదించు కొంటున్నారు. జమీందారులు రైతులని నానాహింసలూ పెట్టుతున్నారు. వారిక్రింది వుద్యోగస్థుల అధికారం చెలాయింపులకి మేర లేదు.

పొలమంతా జమీందారులది. వ్యవసాయ దారులంతా పేద రైతులు. రైతులకి దీర్ఘకాలపు కౌళ్ళు యివ్వరు. ఎన్ని ఏకసాలీలే ఎప్పుడు ఎవడో పదిరూపాయలు యెక్కువకట్టుతానంటే అప్పుడే వున్నరైతునుతొలగించి భూమి క్రొత్తవాడికి స్వాధీనం చేస్తున్నారు. లంచంయిస్తే అల్లామార్చరు. జమీందారుకు రైతుశిస్తు చెల్లిస్తే రసీదు యివ్వరు గుమస్తాకి ఎప్పుడుకోపంవస్తే అప్పుడే శిస్తు చెల్లించు లేకపోతే ఆస్తి జప్తుచేస్తా''మని తాఖీదులిస్తాడు. జమీందారుగారు రైతులకి దర్శనమివ్వరు. వారి మొరలు వినరు. వారెంత సేపూ గవర్నర్లకీ, కలెక్టర్లకి, విందులూ, బహుమతులూ యిస్తూ వారివల్ల బిరుదులు పొందుతూ తమ వాంఛితాలు తీర్చుకొంటూ కార్లూ షికార్లూ, రిఫ్రెష్‌మెంటులూ, డ్యాన్సింగులు భోగాలూ (పాశ్చాత్య విలాసినీజనంతో) వైను బ్రాందీలతోనూ కైపెక్కి ఏ నగరాల్లోనో సిమ్లా డార్జిలింగులలో మైమరచి పడివుంటారు. తన దివాణంలో మేనేజర్లూ రాణేదార్లూ రైతులని నానావిధాల బాధించి అపారంగా ధనం గుంజి తాము తీసుకోదలచుకొన్నంతా తీసుకొని మిగిలినది ఏ తావుననో యింద్రభోగాల్లో వున్న జమీందార్లకి పంపిస్తూ వుంటారు.

పండించడానికి సరియైన నీటివసరులు లేక తగినంత పెట్టుబడీ లేక రైతు రేయింబవళ్ళు యెంతశ్రమపడినా జమీందారుకి చెల్లించ వలసిన శిస్తుకేనా సరిపోదా పండినపంట. ఏ కొంతో పొలంమార్చే ఏదో శిస్తుబకాయే నిత్యమూ యింట్లోప స్తే.దస్తుయివ్వలేదని మేనేజర్లూ రైతులని దివాణానికి రప్పించి ఆస్తులు జప్తులు వేలాలుచేసి యింకా బాకీతీరకపోతే చావచితకబాదటం యింకావాళ్ళయిష్ట మొచ్చిన చర్యలున్నూ ప్రభుత్వంతో రైతులు మొర్రలుపెట్టుకొంటే వారూ వినిపించుకోరు.

ఇల్లా నానాయమచరలూ పడుతున్నారు, జమీందారీ రైతులు 1920 వ సం॥ జూన్ నెల మండువేసవిలో ఒకనాడు మిట్టమధ్యాహ్నా నికి ప్రతాపఘుర్ జిల్లానుండి 200 మంది పేదరైతులు వచ్చి తమ యిక్కట్లన్నీ అల్లాబాదు రాజకీయవేత్తలతో చెప్పుకొందామని వచ్చారు వాళ్ళందరికీ. రామచంద్రుడనే వొకాయన నాయకుడుగా వున్నాడు. ఈ కిసానులంతా యమునానదియొడ్డున వొకతావున కూర్చుని జవహరుకు కబురుచేసినారు రామచంద్రుని ద్వారా అప్పు డాయన కొందరు స్నేహితులని వెంటబెట్టుకొని వెళ్ళారు వార్ని చూడడానికి. వారందరూకలిసి జమీందారులూ తాలూకాదారులూ తమ్ముపెట్టే బాధలన్నీ వివరించి చెప్పుకొని, ఇప్పుడీగోడు తమతో చెప్పుకోడానికి వచ్చినందుకు కూడా వారు తమపై కసిబట్టి చాలా విధాల బాధిస్తారనిన్నీ, తమకష్టములన్నింటినీ జవహరులాలు గారిని తమ గ్రామాలకు ఒకమారు దయచేయవలసినదనిన్నీ బ్రతిమాలు కొన్నారు.

ప్రస్తుతంలో తాను రాజాలనవీ తన తల్లీ భార్యా జబ్బుగా వుండడంచేత ముస్సోరీలో దిగవిడిచివచ్చాననీ, వారు స్వస్థులయ్యాక

తాను తప్పకుండావచ్చి కార్యం చక్కబెడతాననీ ఎన్నివిధాల చెప్పినా వారువినక జవహరుగారి కాళ్ళమీదపడి అదేగోలగా యేడ్వడం చేత తక్షణం వారితోబయలుదేరి వెళ్ళడం తప్పిందికాదు 'మరికొందరు స్నేహితులను వెంటదీసుకొని రెండుదినములలో తప్ప కుండగా వస్తాను పదండి' అని వారికభయమిచ్చి వారిని సాగనంపి యింటికివచ్చి తనలో తా నాలోచించుకొన్నాడు జవహరులాలు జాతీయత నిస్తేజము కావడముచేతను, మితవాదులలో చేరడానికి యిష్టం లేకపోవడంచేతను, ఏపార్టీకి చెందకుండా జమీందారులూ తాలూకాదారులూ ఆపేదరైతుల దుర్భరకష్ట దారిద్ర్యాలని నిర్మూలించేందుకు పనిచేసే ప్రజలలో చైతన్యానికి తన పలుకుబడికీకూడా అనుకూలంగా వుంటుందని ఆకిసానుల కష్టపరిస్థితులన్నీ స్వయంగా పరిశీలించి మెరుగు పరచడానికే నిర్ణయించుకొన్నాడు జవహరులాలుగారు.

రైలుమార్గాలుగాని మంచిరోడ్లుగాని లేని ఆమారుమూల గ్రామాలకి కొందరుమిత్రులని కూడా వెంటబెట్టుకొని ఆ మండు టెండలో బయలుదేరివెళ్ళి జవహరులాల్ ఆపేదరైతులని కలుసుకొని వారితో కలిసి ఆచుట్టుపట్టుల గ్రామాలన్నీ కాలినడకను మూడు రోజులు పర్యటించి సంగతులన్నీ సమగ్రంగా తెలుసుకున్నాడు, ఆమూడురోజులున్నూ వారిమట్టికొంపల్లోనూ పూరిగుడిసెల్లోనూ నివసిస్తూ వారి యాతిథ్యాన్ని పొందుతూ వారిదైనికజీవితపరిస్థితి నంతనూ పూర్తిగా అర్థముచేసుకొని దేశంలో నూటికి ముప్పాతిక వంతులైనా యీపేదరైతు లీవిధమైన నికృష్టజీవితాలని గడుపుతూ దుర్భర గర్భదారిద్ర్యంతోనూ జమీందారులు తాలూకాదారులు పెట్టేబాధలతోనూ నిత్యమూ యమయాతన లనుభవిస్తూ వుంటే తాను యింద్రభోగా లనుభవించుతూవుండడం ఛాలా అన్యాయమని

వారిపరిస్థితులు మెరుగుపరుచుటకు వారికి అభయమిచ్చి ధైర్యం చెప్పాడు. జవహరు వారందరికీ కాంగ్రెస్ ఆశయాలను గురించి బోధించాడు, రైతులందర్నీ సమైక్యంగావుండి ''కిసానుసభ'' అనే పేరు పెట్టుకొని మీ మీ కష్టాలను మాకు చెప్పుకొంటువుంటే తాము ప్రభుత్వంతో పోరాడి మీవాంఛితాలు నెరవేరుస్తూవుంటామని బోధించి వారందరిచేత సభస్థాపింపజేసి తీర్మానాలుచేయించి వాటిని తను తీసుకువెళ్ళాడు ప్రభుత్వానికి విన్నవించి కొన్ని సత్వరసదుపాయాలు చేయించాడు. దానితో జవహరులాలుగారిమీద వారందరికీ అపారమైన విశ్వాసం కుదిరింది.

ఆ కిసానులందరికీ ఈమాత్రం తెలివితేటలైన మప్పినవాడు ''రామచంద్రబాబా'' అనే ఆయన. ఆయన మహారాష్ట్రుడు. నిర్బంధకూలీగా ఫిజ్ దీవులకి వెళ్ళి కొంతకాలముండి తిరిగివచ్చేసిన వాడు. ఆయన పెద్దవిద్యావంతుడు కాదు కాని తులసీదాసురామాయణాన్ని క్షుణ్ణంగా వల్లించాడు. మెల్లగా రైతులకి వాక్కొక్క ఘట్టమే మొట్టమొదట పురాణంగా చెప్పుతూ సందర్భంవచ్చిన చోటనల్లా వారికి భక్తినిగురించే కాకుండా రైతుక్షేమాన్ని గురించి కూడా చిన్నచిన్న వుపన్యాసాలిస్తూ వారిలోవారికి కలహాలూ మతభేదాలు పోగొట్టి సమైక్యంచేయడం ఆరంభించి క్రూమారా తిరిగి అందరినీ కూడగట్టాడు. ఆరామచంద్రబాబా చెప్పే రామాయణోపన్యాసం క్రమంగా జమీందార్లపై తిరుగుబాటువుద్యమంగా మార్చి వారికి ''రామదండు'' అనే పేరుపెట్టి ''సీతారామ్'' అని నినాదాలు చేస్తూ తనపేరుచెప్పితే వారందరూ అన్నిపనులూ మానుకునైనా వచ్చేఅలవాటు చేశాడు. ఆవిధంగా రైతుల్లో సంఘీభావాన్ని నెలకొల్పి వారికి తాను నాయకుడుగావుండి సంఘాన్ని నడుపుకుంటూ వస్తున్నాడు. అందులో అతనికి

అంతా సంఘసేవయేగాక స్వార్థంకూడా కొంతవుండేదట. అయినా సరే రైతులకి మొదట కనువిప్పుకలిగించిన మహాశయు డాతడే.

ఈరైతులనందరినీ ఆనాడు అలహాబాదుకు రామచంద్రబాబా తీసుకురావడానికి ముందు జవహరులాల్ ముస్సోరీనుంచి తిరిగివచ్చి రెండుమూడురోజులుమాత్రమే అయింది. అక్కడ తల్లిని భార్యని విడిచివచ్చాడు. ఎందుచేతనంటే జవహరులాలు తనతల్లినీ భార్యను ముస్సోరీ తీసుకువెళ్లి సెవాయ్ హోటలులో మకాంచేశారు. అప్పుడు ఆఫ్ఘనులకూ బ్రిటిషువారికి మధ్య సంధిప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆఫ్ఘను రాయబారులుకూడావచ్చి ఆహోటలులోనే దిగినారట. అది జవహరులాలుకు తెలియనే తెలియదు. ఒకనాడు పోలీసు సూపరింటెండెంటు జవహరువద్దకువచ్చి ''మీరు యిక్కడనుండి ఆఫ్ఘన్ రాయబారవర్గంతో ఎంతమాత్రమూ మాట్లాడకుండా వుంటా మని వ్రాసియివ్వవలసినదని కోరారట. అప్పుడు తెలిసింది జవహరుకు ఆహోటలులో మకాంచేసినవారు ఆఫ్ఘన్ రాయబారులని ఇది వరకే వారిప్రమేయం తన కేమీలేదు. అందుచేత తానలా వ్రాశి యివ్వడానికి అభ్యంతరములేక వ్రాసియిచ్చుటకు తాను సమ్మతించ లేదు. అప్పటికప్పుడే నెలరోజులనుండి తానందులో వుంటూవున్నా తానెవరో వారికిగాని వారెవరో తనకిగాని । తెలియనే తెలియదు. బ్రిటిషురాయబారులు వారినెప్పుడూ కాచుకు తిరుగుతూనే వున్నారట రేయింబవల్లు. అందుచేత హఠాత్తుగా మరికొన్నాళ్ళకి తను 24 గంటలలో విడిచివెళ్ళిపోవలసిందని పోలీసువారు మరియొక ఆర్డరు పట్టుకువచ్చి యిచ్చారు. అందుకు జవహరు ''నేనిప్పుడు మీయాజ్ఞ చొప్పునసైతే వెళ్ళిపోతున్నాను కాని యిక్కడ నాతల్లికి భార్యకు వైద్యముచేయించుకొంటున్నాను. వారికి కనక విషమిస్తేమాత్రం

నేను రాక తప్పనిసరి అవుతుంది. అది మీరు ప్రభుత్వాధికారముగా భావించుటకు వీలులేదు" అని వ్రాసియిచ్చి వెళ్ళిపోయాడు. ఆ గొప్పవ ఆనాడు ఆ ఆజ్ఞను రాసినవారు తమయొక్క జవహరులాలుగారని తెలుసుకొని జాలిపడి నిత్యము జవర్ కుటుంబానికి పంపెడేసి పండ్లు పంపిస్తూ చాలా జాగ్రత్తగా చూస్తూవుండేవారట. ఆ రాన తెంపానకం జవహరులాలు నేరుగా అలహాబాదు వచ్చేశారు.

జవహరు రైతులమధ్య సంచారము.

అసలే కర్షకులని పీడించుకొని తింటూన్న జమీందారులూ వారి తాబేదార్లూ ప్రభుత్వంయొక్క మద్దత్తుతో రైతులని నానా హింసలూపెట్ట నారంభించారు. రైతుల విజ్ఞాపనచే కాంగ్రెస్ నాయకులంతా పల్లెలవెంటబడి కాంగ్రెస్సు ఆశయాలనీ, అహింసా తత్వాన్నీ అసహాయోద్యమాన్ని బోధించడం ప్రారంభించారు. కాంగ్రెస్ వారు తమ కష్టాలన్నీ తీర్చుతారని విశ్వసించి కాంగ్రెస్ మీటింగులకి పేదప్రజలు వేలకువేలు తండోపతండాలుగా వచ్చివినే వారు. పల్లెటూళ్ళల్లో ప్రతీయింటా రాట్నాలుపెట్టి దారాలు తీస్తూ నిత్యసూత్రయజ్ఞాలు హోరెత్తిస్తూండేవారు. దీర్ఘసత్రయాగాల్లాగ విదేశీవస్త్రాలన్నీ గుట్టలుగుట్టలుగా పోగుపెట్టి తగులబెట్టేశేవారు. వారి శ్రద్ధాభక్తులు చూస్తే కాంగ్రెస్ నాయకులంతా ఆశ్చర్యపోయేవారు. నిజంగా భారతీయులంటే, పీడితప్రజానీకం అంటే అర్ధనగ్నశరీరులైన ఆ పేదప్రజలే అని గుర్తించారు. కాంగ్రెస్ మహానాయకుడైన జవహర్‌లాలు వారి గ్రామాలువెళ్ళి తరుచు వుపన్యసిస్తూ వుండేవారు. ఆయన తన స్వంతకారుమీద వస్తూవుంటే ఆ కారు వెళ్ళడానికి కూడా వీలుపడాలని ఆ గురువు, మట్టిరోడ్లమీద రైతులు ఆ కారును తమ భుజాలమీదనే మోసుకుపోయేతమప్రేమని

తెలియపరచేవారు. వుపన్యసించడమంటే పిరికితనంపడే జవహారు లాలు ఆ పల్లెటూరి సమావేశాల్లో సంతోషంచేత వొళ్ళుమరచి గంటలతరబడి చెప్పేస్తూ వుండేవాడు. మొదట్లో కొన్నాళ్లు పూర్తిగా వాళ్ళకి అర్థమయ్యే హిందీలో సులభశైలిని మాట్లాడలేకపోయే వాడు. అప్పుడు తనకూడా ట్రాన్సులేటరును తీసుకువెడుతూవుండే వాడు. జవహారు వారితో వుపన్యసించే రగడదేరాడు.

ఈ అమాయక కిసానుల సమస్యలను ప్రభుత్వంతో వ్యవహ రించి కొన్ని దురంతచర్యలను మాన్పించారు. పన్నులివ్వలేకపోతే కొట్టడం, తిట్టడం, తొడపాశాలు పెట్టడం లాంటివి.పన్నులు వెంటనే యివ్వలేకపోతే మరొకమరొక వాయిదాలు యివ్వడం మొదలైనవి కాలక్రమేణా తమ బాధలన్నీ తీరగలవని ప్రజలు విశ్వసించారు. పేదరైతులు సాధుజనులని ప్రభుత్వం అనుకొనే పరిస్థితికి వస్తోంది దేశం.

ఈ సమయంలో జమీందారుల తాలూకాదారుల పప్పు లం తగా వుడకడంలేదు. తమ స్థానాలకి కొన్నాళ్ళలో ముప్పువాటిల్లే సూచన లున్నాయని వారు గ్రహించారు. ప్రభుత్వానికీ కాంగ్రెస్ వారికీ కర్షకులు దౌర్జన్యపరులని రుజువుచేయాలని జమీందారులు కపటోపాయాలు పన్నడం ప్రారంభించారు. తాముకూడా కాం గ్రెస్‌లో చేరినట్లు నటించి రైతులకి విశ్వాసం కలిగించి లేనిపోని మాయమాటలు జమీందార్లమీద తాలూకాదార్లూ, తాలూకా దార్లమీద జమీందారులూ చెప్పి ''గాంధీగారు అల్లాంటివారినీ సహించవద్దు. వెంటనే వారికొంపలు దోచెయ్యండన్నా''రని ఆ అమాయకులైన కర్షకుల బుర్రలకెక్కించి ఒకటి రెండుతావుల తాలూకాదార్లను రైతులు దోచేలాగచేసి తీరాసమయానికి పోలీసు

లని రప్పించి పట్టించి యిచ్చి రైతులు దుర్మార్గులని కేసులు పెట్టించారు.

ఆ సంగతి తెలిసి జవహరులాలు మండిపడి ఆ రైతు గ్రామాలు వెళ్ళి నిజపరిస్థితులు దర్యాప్తు చేయడానికి పెద్దమీటింగు పెట్టి వారు చేసిన పని కాంగ్రెస్ కే అవమానం తెచ్చిందనీ దౌర్జన్యాన్ని కాంగ్రెస్ ఎప్పుడైనా సమ్మతిస్తుందా? నిజముగా ఆదుష్కార్యాలు చేసినవారెవరో యీ సభలో భిడియపడకుండా చేతు లెత్తి నావద్దకు వస్తే నేను వారిని రక్షించుతా''నని చెప్పేసరికి అమాయకులైన పేదరైతులు రెండు డజన్లమంది చేతులెత్తుకొని ఆయన వద్దకువచ్చి క్షమార్పణ వేడుకొన్నారు. అప్పుడు జవహరులాలు మీకీపని చేయమని ప్రోద్బలం చేసినవారెవరో కూడా చెప్పవలసిందంటే ''ఫలానా జమీందారుగారు'' అని చెప్పేశారు. ఆ సంగతులన్నీ రికార్డు చేసుకొని జవహరు ప్రభుత్వానికి యధార్థపరిస్థితిని వెల్లడించి జమీందారుల కుట్రలను రుజువుచేశాడు.

ఐనప్పటికీ ప్రభుత్వం కాంగ్రెసు నెల్లాగైనా అడచివేస్తేనే గాని తమస్థానానికి సుఖంలేదని ఆదౌర్జన్యపరులన్యవారిని రెస్టుచేసి విచారణ వాయిదా వేస్తే ఆనాటికి కిసానులు లక్షలులక్షలుగా ఆ మేజస్ట్రీటుగారి ఆఫీసుచుట్టూవచ్చి ''ఏమిచెప్పుతారో విందామని'' గుమిగూడారు. దానితో భయంవేసి ఆ మేజస్ట్రీటు కేసు మరునాటికి వాయిదా వేస్తే ఆమరునాడు జనం యింకా రెట్టింపై జెయిల్ దాకా ముట్టడించారు. దానితో రైతులకి వ్యతిరేకంగా యేమితీర్పు చెప్పినా తనప్రాణాలు దక్కవని జడిసి ఆ యెరెస్టు చేసినవారిని విడిచి పెట్టి పొమ్మన్నారు.

ఆతర్వాత ప్రభుత్వం ఖద్దరుధరించినా నూలువడికినా గాంధీ గారి పటముపెట్టుకున్నా వారందరినీ రాజద్రోహనేరంక్రింద ఎరస్టు చేయవలసిందని ఆర్డరిచ్చింది. దానితో పోలీసులు విజృంభించి పల్లె టూళ్లమైబడి రాట్నాలన్నీ పట్టుకొని తగులబెట్టి గాంధీపటాలు బద్దలుకొట్టి నూలువడికినవాళ్లు చేతులు విరగగొట్టి లాఠీచార్జీలుచేసి యెందరినో పట్టుకొని జెయిళ్లలో పెట్టారు. అది అన్యాయమని రైతు జనం లక్షలాదిగా ఆ ఎరస్టుచేసిన రై బెరిల్లీ జెయిలువద్దకు వస్తు న్నారు. దారిలో చిన్న యేరు దాటవలసివుంది. ఆప్రజలకి ఆఏటిమీద సన్ననివంతెన వొకటిమాత్రంవుంది. అదిచాలక రైతులు కొందరు రేవుల్లోదాటి జెయిలుమాత్రం చేరారు. యింకాయెందరో దాటు తున్నారు ఎందరో అవలియొడ్డున యిసుకవేస్తే రాలనంతమంది వేచి వున్నారు.

ప్రభుత్వం వారి నందరినీ చూచి పోలీసుచర్యలు జరపనిశ్చ యించి జెయిలున్న గట్టున సిద్ధపడియున్నారు ఈసంగతి తెలిసి జవహరులాలు ఉరకలూపరుగులుగా ఆతావుకి రైతులని వుద్రేకపడ వద్దని చెప్పి సాగనంపడంకోసంవచ్చి వేస్తూవున్నారు. పోలీసులు ఆయ నను ముందుకు వెళ్లడానికి వీలులేదని ఆర్డరు పట్టుకువచ్చి ఆయన కిచ్చారు. అదిచూచుకొని జవహరు ఆకాగితంవెనుకనే కారణం తెలిపితేనేకాని ఆగనుఅని వ్రాశియిచ్చి ముందుకు నడుస్తూవున్నారు. నారాక తెలిసికొని అవలిగట్టున సిపాయిలు జనసమూహంమీద కాల్పులుకాల్చేస్తున్నారు, ముందుకు పోకుండా జవహరును మిలిటరీ వాళ్లు నిల్పివేశారు. జవహరుచుట్టూ భయభ్రాంతులైన కిసానులంతా దండాలుపెట్టుతూ మూగివున్నారు. రెండుగంటలసేపు జవహరులాలు గారు ఉద్రేకపడవద్దనిరైతులకి ప్రబోధంచేస్తూనేవున్నారు. కావలసిన

కార్యాలు ఆవలిగట్టున అయిపోతూనేవుంది కాల్పులు పూర్తయిన తర్వాత కేసానులు చల్లబడినతర్వాత జిల్లాకలెక్టరుగారు అక్కడ నుండి బయలుదేరి జవహరువద్దకువచ్చి ఆయన్ను బలవంతంగా తమయింటికి తీసుకువెళ్లి ఏకోమింపపెట్టి రెండుగంటలసేపు ఆపి వేశారు.

ఈకాల్పులలో చాలాజనం మృతులయ్యారు. జెయిలువద్ద మూగినజనం దౌర్జన్యాలూ గోలా చేయకపోయినా "పొమ్మంటే వెనక్కి పోయారు కారనే నేరంమీద కాల్చివేశారు ఆ దుర్మార్గపు సిపాయిలు. జవహరునునంతెన యీవల నిలిపివేయకపోయినట్లయితే ఇంత దారుణం జరిగివుండదు తమకు విశ్వాసమున్నవారు చెప్పినప్పుడు కాని జనులు నిరాసు ఇల్లాగే ఆరోజుల్లో రెండుచూర్లు కాల్పులు సాగించారు. ఈ రెండు సంఘటనలతోనూ ప్రజలు ప్రభుత్వానికి లొంగక తప్పిందికాదు.

జాతీయ సమరం అణగిపోయింది కాని సన్న సన్నంగా అక్కడక్కడ జరుగుతూనేవుంది రైతులకి ప్రత్యేక సౌకర్యాలు యిచ్చే చట్టాలు నిర్మిస్తామని ప్రభుత్వం చెప్పడం ప్రారంభించింది కొన్ని చేయనూ చేసింది. ఊరూరా పంచాయితీ బోర్డులు యేర్పాటు చేసింది. వానిద్వారా రైతులకు కావలసిన సదుపాయాలు చేస్తామని చెప్పింది జమీందారీ రైతులకి యావజ్జీవకౌలు అధికారం యిచ్చింది. ఆలోచించి చూస్తే దానివల్లకూడా ప్రజలకి విశేష లాభం కలగలేదు. కాని గుడ్డిలో మెల్ల ఇంతలో 1929లో ఆర్థిక మందం వచ్చి పండిన పంటకు పన్నులైనా తీరే దారిలేకుండా పోయింది. మళ్ళీ విషమపరిస్థితి యేర్పడింది.

సహాయ నిరాకరణోద్యమము

పంజాబులో ఖిలాఫత్ సంఘం హిందువులకి చాలా అన్యాయాలు చేయడం ఆరంభించింది. అవి భారత దేశమంతటా వ్యాపించింది. ఈ యన్యాయాలని సవరించడానికి అసహాయోద్యమం చాలా కృషిచేసింది. జాతీయ స్వాతంత్ర్యమంటె స్వరాజ్యం అనే పెద్ద సమస్యకు తాత్కాలికంగా అంత ప్రాధాన్యత యివ్వబడలేదు. అయినా ప్రజలంతా అసహాయోద్యమమే స్వరాజ్యమనుకొని దాన్ని తారక నామంలాగ జపించడ మారంభించారు. అసహాయోద్యమాన్ని నడుప వలసిన పద్ధతు లనుసరించి చర్చించడానికి 1920 వ. సం॥ శరత్కాలంలో కలకత్తాలో ప్రత్యేక కాంగ్రెస్ సమావేశం జరిపారు. ఆసభకి అప్పుడప్పుడే అమెరికా వెళ్ళి తిరిగివచ్చిన లాలాలజపతిరాయిగారు అధ్యక్షత వహించారు. ఆయన ధోరణి పైకి మితవాదతత్వంలాగ కనిపించినా అతివాదం గుంభితమై యుంటుంది. ఆయనకి సాంఘిక ఆర్థిక పరిజ్ఞాన మెక్కువ చాలా విశాలదృష్టి వున్న మహామేధావి.

ఆనాటి సభకువచ్చిన ప్రతినిధులలో మోతీలాలుగారు చాలా వృద్ధులు. చాలమంది మధ్యమతరగతివారు ఎక్కువ అందులో విశేష మేమిటంటే సభ్యులంతా ప్రతినిధులసైతంగా ఏప్రాంతమువారు ఆప్రాంతపుదుస్తులనే ధరించారు. కాంగ్రెస్ కార్యకలాపాలన్నీ హిందిలోనే జరుపబడ్డాయి. ఇంగ్లీషు విదేశీభాషగా లెక్కచూడబడింది. ఈమార్పులన్నీ చూస్తే విప్లవాత్మకంగా కనిపించింది. గాంధీనాయకుడైన తర్వాత కాంగ్రెస్‌సంస్థ కేవలం ప్రతినిదులదిమాత్ర మేకాదు. ప్రజలందరిదీని, అని గాంధీ నిర్వచనంచేసి చెప్పాడు, జిన్నాగారు, ''అల్లా పనికిరాదు. స్కూలుఫైనలు పరీక్షనైనా ప్యాసైనవారికి

వోటింగుహక్కు వుండాలి. అంతేగాని యీ బేడీమూకంతకీ హక్కు యివ్వకూడదు'' అన్నాడు. అందుకు గాంధీగాని, యితర ప్రతినిధివర్గం గాని, నాయకులుగాని యెవ్వరూ సమ్మతించలేదు. దానితో జిన్నా గారు కాంగ్రెస్‌కు రాజీనామా యిచ్చి వెళ్లిపోయాడు.

ఆరోజులలో మోతీలాలుగారున్నూ చిత్తరంజన దాసు గారున్నూ వొక పెద్ద కేసులో యిద్దరూ చెరియొకపక్షాన్ని పని చేస్తూండడంచేత విరామసమయాల్లో యిద్దరూ తరుచుకూర్చుని సంప్రతించుకొనుచుండేవారు. తుదకు వారిద్దరూ అసహాయోద్యమసమస్యను వొకదృష్టితోనే చూచి వొకేవిధమైన పర్యవసానానికి వచ్చారు.

ఈ కలకత్తా ప్రత్యేక కాంగ్రెసుతో రాజకీయరంగంలో గాంధీ శకం ప్రారంభమైంది, కాంగ్రెసురూపమే మారిపోయింది. యూరపియన్ దుస్తులంతరించాయి. ఆస్థానంలో ఖద్దరుదుస్తులు ప్రవేశించాయి. హిందూస్థానీభాష యెక్కువగా వాడనారంభించారు. ఒక్కొక్కప్పుడు కాంగ్రెస్‌సభజరిగేది రాష్ట్రభాష యేగాని యితరభాషలో జరుపరాదు. అనే భావంకూడా యేర్పడింది. నూతనోత్సాహం వెల్లివిరిసింది. నూతనశక్తి ఆవేశించింది. నూతనశ్రద్ధాభక్తులు తొణికిసలాడాయి. ఆసభనుంచి తిరిగివచ్చేటప్పుడు అమృతబజారు పత్రికాధిపతియైన మోతీలాలుఘోషుగారిని సందర్శించారు. ఆయనతో జవహరుకూడా వున్నారు. ఘోషుగారు తన మరణశయ్యపైనుండి గాంధీని ఆశీర్వదించారు. అక్కడనుండి గాంధీనెహ్రూలు తిన్నగా రవీంద్రనాథ ఠాకూరుగారి అన్నగారైన బరోదాదాను చూడడానికి వెళ్లారు. అక్కడ కొన్నాళ్లున్నారు. అచట సి.యఫ్. ఆండ్రూస్ అనే దొరగారిని కలుసుకొన్నారు. ఆయన జవహరుకు కొన్ని పుస్తకాలిచ్చారు. అవి ఆఫ్రికాలోని సామ్రాజ్యతత్వ ఆర్థికవిధానమును తెలుపుగ్రం

ధాలు. అందులోకల్లా "నల్లవానిభారము" అని వొకటుంది. అది వ్రాసినవారు రూరెల్‌ఎొరగారు. వాటితోబాటు అంద్రూస్‌గారు పిల్‌గారు వ్రాశిన "స్వాతంత్ర్యము- సత్వరావసరము" అనే పేరుతో వున్న కరపత్రాన్నికూడా యిచ్చారు. ఆకరపత్రం హిందూదేశానికి సర్వాంగా స్వాతంత్ర్యమివ్వాలని ఆరోజుల్లోనే ఆ ఇంగ్లీయదొర గారు వ్రాశిన భావము.

మరి మూడుమాసాలలో భారతదేశమంతటా అసహాయో ద్యమం విజృంభించింది. పెద్దపెద్దవారంతా శాసనసభని బహిష్కరిం చేశారు. వొక్కడూ సభకి వెళ్ళలేదు. ఆఖాళీలలో చేరడానికి యెవ్వరూ సాహసించలేదు. ప్రభుత్వం ఆఖాళీలని పూర్తిచేయలేక ఎన్నికలు పెట్టించి. కావాలని నిలబడినవారేలేరు. ఎవరినో కొందరిని వారిచేతిక్రిందివారిని నిలబెట్టి "ఏపదిమంది వోటుచేసినాసరే" అంటె అసలు వొక్కవోటయూ పోలింగుస్టేషను ఎక్కడుందో కూడా తొంగిచూడలేదు. చిత్తరంజనుదాసు మొదలగువారు అసహాయోద్య మానికి ప్రతికూలురే అయినా కాంగ్రెస్ తీర్మానానికి కట్టుబడి వూరు కొన్నారు. తరువాత 1920వ. డిసెంబరునెలలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్‌సభలో రెండుపక్షాలవారూ కలుసుకున్నారు. ఉద్యమం విజయవంతమైనందున అందరిసందేహాలూ పటాపంచలైపోయాయి.

మొట్టమొదట జిన్నాగారు కాంగ్రెస్‌లో చేరి చాలా గొప్పగా పనిచేశారు. శ్రీమతి సరోజినీనాయుడుగారిచే "హిందూ ముస్లిమ్ ఐక్యతాసంధానకర్త" అని పేరుపొందారు కాంగ్రెస్‌ను చాలా పటిష్ఠపరచారు. కాని క్రొత్తగా గాంధీగారు ప్రవేశపెట్టిన అసహాయోద్యమమున్నూ కాంగ్రెసు ప్రజలసంస్థకాని కేవలం నాయ కులదీ ప్రతినిధులదీ మాత్రమే కాదని చెప్పడమూ జిన్నాగారికి

యెంతమాత్రము యిష్టము లేకపోయింది. "కాంగ్రెస్ ప్రతినిధి" అన్న వానికి కొంచెమైనా స్టేటస్సు వుండాలనిన్నీ కనీసం మెట్రిక్యులేష నైనా ప్యాసుగానివానికి రాజకీయాలూ కాంగ్రెస్ కార్యకలాపాలూ పూర్తిగా అర్థంకావు. కనుక ఆమాత్రం యోగ్యతవున్న వారికిగాని వోటింగు హక్కులయివ్వరాదన్నారు. అల్లాంటి వారితో సమానంగా తాముకూడా పరిగణింపబడటం చాలా అన్యాయమని ఆయనకు తోచి కాంగ్రెస్‌కు రాజీనామాచేసి వెళ్లి ముస్లింలీగుకు నాయకత్వం వహించాడు ముస్లింలీగు ముఖ్యముగా కులతత్వవాద సంస్థ. ఈతని పెద్దరికం అండగా చూచుకొని ముస్లిములు చెలరేగి మతకలహాలు లేవదీసి ఢిల్లీ, నాగపూర్, లక్నో, షాజహానుపూర్, అలహాబాదు లలో చాలాఘోరంగా పరిణమించింది. దీన్నే "మోప్లా తిరుగుబాటు" అంటారు. ఈ మతకలహంలో నెహ్రూ స్వరాష్ట్రమైన యు.పి. లోనే వందమందికి పైగా చచ్చిపోయారు. ఇది తెలిసి గాంధీగారు హిందూ ముస్లిములు శాంతివహించి సమైక్యం కాకపోతే అన్నం ముట్టనని యిరవైయొక్క దినాలు నిరశనవ్రతం చేశారు. దానితో ప్రజల వుద్రేకాలు కొంత శాంతించి కాంగ్రెస్ ఐక్యమహాసభ జరిపి రాజీ పడ్డారు. గాంధీప్రాయోపవేశదీక్ష విరమించారు.

జవహరులాలుగారికి మాత్రం అదియెంతమాత్రం యిష్టం లేదు. అసలుకీలకం జిన్నాగారిని కూడా రెచ్చగొట్టేది బ్రిటిషు ప్రభుత్వం. కాబట్టి వారు మనదేశాన్ని వదిలివెళ్ళిపోయేవరకూ మనకీ బాధలు తప్పవు. ఈవేళ మతకలహాలు లేవదీశారు. రేపు మురా, కులాలమధ్య తగవులు లేవదీయిస్తారు. ఎల్లుండి కాంగ్రెసుకు లిబరలుపార్టీకీ మధ్య తగవులు రేపుతారు. పుండు ఒకచోటవుంటే రచ్చ యింకొకచోట వేస్తే అది నివారణకాదు. కనుక అసహాయో

ద్యమ మెల్లగా పట్టాముకాబట్టి శాసనధిక్కారంకూడా చేసి వాళ్ళ అంత ఆనుకోవాలి. కాని యిల్లాంటి చిల్లరవిషయాలకెల్ల నిర సనవ్రతాలు ప్రాణాలు తీసుకోవడాలు అనవసరం అంటాడు జనహరు లాలు. పొంగుతూవున్నపాలు. గాంధీగారు కాగిచల్లారినపాలు. తొందరపడకూడదంటాడు. ఇదీ వీరిద్దరిమధ్య భేదం.

ఎల్లాగా హిందూముస్లిం మతికలహాలు కొంత శాంతించాయి అంటే జవహరులాలుగారు చెప్పినట్లు ప్రభుత్వంవారు "లిబరలుపార్టీ అంటూ పేరుపెట్టి మతవాదులందరినీ చేర్చుకొని వారందరికీ పెద్ద పెద్ద పదవులూ హోదాలు యిచ్చి కాంగ్రెసుమీదకి దండయాత్రకి లేవదీశారు. వారికి కావలసిన వేవో వారికి ముట్టాయిగనుక ప్రభుత్వంతో యేకీభవించి కాంగ్రెసును దుయ్యబట్టుకున్నారు. అల్లాంటివారిలో శ్రీనివాసశాస్త్రిగారు వొకరు. ఆయన బ్రిటిషు సామ్రాజ్యానికి రాయబారియై ప్రభుత్వం తరఫున బ్రిటిషు డొమిని యనులను అమెరికానూ కూడా పర్యటించి బ్రిటిషు ప్రభుత్వంతో యేకమై కాంగ్రెస్‌నూ భారతప్రజలనూ కూడా తనచిత్తంవచ్చి నట్టు విమర్శిస్తూవుండేవారు.

అంతమాత్రాన లిబరలు పక్షంవారికి సుఖమనిపించలేదు. ఎంచేతనంటే తల్లిపాలు తాగి రొమ్ముగుద్దినట్టు తాముచేసే అన్యాయం వారిఆత్మను వేధించకపోవడంలేదు. తనవారిలో తాము వెలి అయ్యారు. అందరి 'ఛీ, ఛీ'లు నెత్తిని దాల్చుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వాన్ని కాదంటే తమపని వుభయ భ్రష్టత్వంసు వ్వగసన్యాసం అవుతుంది. కనుక ప్రభుత్వాపు అండనే వుండిచేయరాని పనులన్నీ చేస్తు న్నారు. కాంగ్రెసువారు అసహాయోద్యమాన్ని ఎంత శాంతియుతంగా దౌర్జన్యరహితంగా నడుపుతున్నారో ప్రభుత్వం అంత రోషంతోనూ

కౌర్జన్యముగానూ ప్రవర్తిస్తోంది. గాంధీఅంటే వారికిగుండెలలో దడ పుట్టుకుంది. 'కాంగ్రెసు మీటింగు జరుగుతోంది' అంటే వారి హృదయాలలో బాంబార్డ్మెంటు జరుగుతున్నట్టుండేది. ప్రతీమీటింగుకూ పోలీసులు అధికారులు సాక్షిదారులూ హాజరు. ఎల్లాగైనా కాంగ్రెస్ మీటింగులను సంస్థనూ అణచివేస్తేనేకాని తమకి సుఖంలేదని సమయంకోసం ఎదురుచూస్తోంది.

సహాయనిరాకరణమంటే భారతీయులందరికి స్వరాజ్యంవచ్చినంత ఆనందం కలిగింది. ప్రజలంతా ధైర్యంగా ప్రభుత్వాన్ని శాంతియుతంగా ఎదిరించ కంకణాలు ధరించి స్వేచ్ఛగా మూలమూలలనున్న బజారులలోనూ, సంతలలోనూ ప్రజలు కాంగ్రెస్‌ను గురించి స్వరాజ్యాన్ని గురించీ, పంజాబు హత్యలను గురించి ఖిలాఫతును గురించీ చర్చించుకోవడము ప్రారంభించారు. ఈవిధంగా తమలోతాము చర్చించుకొంటూ కాంగ్రెస్ సభలకు హాజరౌతూ వారి వుపన్యాసాలువింటూ అర్థంచేసుకుంటూ వుంటే ప్రజలకి రాజకీయ విజ్ఞానం ఎక్కువకాజొచ్చింది. 1921 లో కాంగ్రెసు నాయకులంతా అద్భుతావేశంతో నిండిపోయారు. ఏక్టివ్ వర్కు వుంటే యిక జవహరులాలుగారి యుత్సాహానికి మేరవుండదు. ఎండనకు, వాననకు రాత్రిలేదు. పగలు లేదు. తిండీ తిప్పలుకూడా మరచి భార్యనీ బిడ్డనీకూడా మరచి వారాలతరబడి, నెలలతరబడి ఏకసంచారాలే, వుపన్యాసాలే. పికిటింగులే జవహరుగారిల్లావుంటే ఆయన భార్య సోదరీలు తక్కువ చదవడంలేదు. వారుకూడా స్వయంగా మహిళా జనాన్ని వెంటబెట్టుకొని బజారులలోను, సారాదుకాణాలదగ్గర విదేశ వస్తువిక్రయశాలదగ్గర మైమరచి వుపన్యాసాలూ, పికిటింగులూ చేస్తూవుండేవారు. అది తెలిసికొన్న జవహరులాలుగారి ఆనందానికి

అవధులు లేవు. వారందరికీ ఒకే దీక్ష. స్వరాజ్యం యివ్వనైనా యివ్వాలి, జెయిలుకి తీసుకువెళ్ళనైనా వెళ్లాలి. తమ ఉద్దేశాలు యొక్క చయింకొద్దీ తమకు శ్రీకృష్ణజన్మస్థానం సమీపిస్తోందని వారికి తెలుసును. ఏక్షణమందో ఈలోగా తమకార్యక్రమాన్ని పూర్తిచేసుకోవాలని దీక్ష. పాపం ప్రభుత్వం గూఢచారులు వీరి వెంట తిరగలేక పడేపాట్లు చూస్తుంటే తమకి నవ్వువచ్చేది. ఎక్కడ చూచినా స్వరాజ్యమంత్రం ఎక్కడచూచినా అసహాయోద్యమం. అంతా దౌర్జన్యరహితం, శాంతియుతం. ఎక్కడ అరెస్టులు చేద్దామంటే దారి దొరకడంలేదు. ప్రభుత్వం కింకర్తవ్యమూఢత్వంలో పడింది.

ఎక్కడజూచినా రెచ్చిపోతూవున్న వ్యతిరేకభావం ప్రభుత్వ ధిక్కారం చూస్తే ప్రభుత్వోద్యోగుల నాడులు చల్లబడ నారంభించాయి. ప్రభుత్వానికికూడా నడివర్షాకాలంలో పట్టిన కారు మేఘాలు ఆకాశాన్నంతని క్రమ్ముకొని లోకాన్నంతనీ గాఢాంధకారంలో ముంచివేసినట్లయింది. వారిహృదయాల్లో ప్రచండఝంఝూ మారుతం వీస్తోంది. దేశమంతా ఒక్కమాటు, ఒక్కఘడియలో తిరగబడితే ఇంక చేసేదేముంది? పలాయనసూత్రం తప్ప. ప్రతీ తెల్లదొర జేబులో రివాల్వరు సిద్ధంగా పెట్టుకొని మరీ యీవలకి వచ్చేవాడు.

జవహరులాలు మొదటి జెయిలు వాసము

దేశంమొత్తంమీద ముస్లిములు మాల్వీలు కాంగ్రెస్ నాయకులు, కర్షకులు, కార్మికులు ఒక్కరేమిటి? యావద్భారత దేశమూ వుద్రేకపూరితమై స్వరాజ్యంవస్తే తమవాంఛితాలన్నీ నెరవేరుతాయనే ఆశతో అవసరార్థం అంతా యేకమై దేశాన్నంతని ఒక్క

మారుగా మారుమోగించేస్తున్నారు. సహాయనిరాకరణోద్యమంతో మహానాయకుల మనుకొన్నవారంతా వుపన్యాసాలతో ప్రాచరగొట్టి యింకా వుద్రేకపరుస్తున్నారు.

ఇల్లాంటిసమయంలో దారితెన్నూతోచక ప్రభుత్వము ఒక యెత్తు యెత్తింది. ఈసమయంలో ప్రిన్సుఆఫ్‌వేల్సు (బ్రిటిషుయువ రాజు)ను వొక్కమాటు మనదేశంరప్పిస్తే ఆయనచేత ఏవో కొన్ని బూటకపు అభయప్రదానాలు చేయిస్తే ప్రజానీకమంతా మనవైపు తిరుగుతుంది. ఆయువరాజుగారికీ వూరూరా ఘనస్వాగతాలు జరుగు తాయి అని భావించి ఆయన 1921వ సం॥ డిసెంబరు నెలనాటికి మనదేశమువచ్చేలాగ యేర్పాటుచేశారు. ఈలోగా యీ మహా నాయకులు బయటవుంటే మన యత్నము సాగనివ్వరు కనుక ఏదో వొకవంకబెట్టి ఆనాటికి అందరినీ జెయిళ్ళలో బంధించివేయాలని తీర్మానించుకున్నారు, రహస్యంగా పైకి ఫలానా తేదీకి బ్రిటిషుయువ రాజుగారు మనదేశం వస్తున్నారుకనుక ఎక్కడా జాతీయసమా వేశాలూ కాంగ్రెసుమీటింగులు వినాదాలు చేయకూడదనిన్నీ, అంతా సమైక్యంగా తమతోకలిసి పనిచేయవలసిందనీ అలాచేస్తే ఆయనతో మీకోరికలు చెప్పి సానుకూలపరుస్తామనీ ప్రకటించారు.

ఆవలిస్తే పేగులులెక్కపెట్టే గాంధీ, జవహరూ యింకా కొందరునాయకులూ తమలో తాము ఆలోచించుకొని మీయువ రాజుగారి రాకతో మాకు నిమిత్తంలేదు. వారెందుకు వస్తున్నారో మొదలే తెలియదు మేము వారిరాకకుగాని, పర్యటనకుగాని అభ్యం తరం చేసే వాళ్ళము కాము. మాజాతీయసమావేశాలకి గాని సభ లకిగాని వూరేగింపులకిగాని మీకేమీ జోక్యంలేదు. అది యెంత మాత్రము మాకిష్టములేదు. మామా కార్యక్రమాలు మేము శాంతి

యుతంగాను దౌర్జన్యరహితంగాను జరుపుకుపోక మానము''అని తిరిగి కాంగ్రెసువారు ప్రకటించు అందులో మొదటివారిగా శ్రీ మోతీలాలుగారు తిరువాత యింకాయింకా పెద్దలూ జవహారు లాలుగారూ సంతకాలు చేసి పంపారు.

కాంగ్రెస్ వారు యింత పట్టుదలగా నున్నారుకనుక వి రను కున్నంత పని చేసితీరుతారు. తర్వాత విచారిస్తే లాభంలేదు. ముందుగానే వీళ్ళని ఏరివెయ్యాలని గాంధీగారిని మొట్టమొదట అరెస్టు చేస్తే ప్రజలంతా వొక్కమాటుగా తిరగబడతారని యోచించి స్వల్పనాయకులతో ప్రారంభించి క్రమంగా పైకి వస్తు న్నారు ఆర్డర్లుజారీచేస్తూ. ఇదంతా కాంగ్రెస్ వారనుకొన్న తతం గమే. అందుకేనరూ జంకడమూ, దాగడమూ నోరుమూసికోనడమూ లేదు. పదిమందితో చావు పెళ్ళితో సమానమన్నట్టు అంతా ద్విగుణీకృతోత్సాహాలతో వాలంటీర్లతో వూరేగింపులూ నినా దాలూ వుపన్యాసాలూ బహుజాగ్రత్తగా తప్పటడుగులు వేయి కుండా చేస్తున్నారు. కాంగ్రెసు యువరాజుగారి ఆహ్వానోత్సవాల్లో పాల్గొనరాదు. వ్యతిరేకించాలి. వాలంటీర్లని తీసుకొని నల్లజండాలు పట్టుకొని శాంతియుతంగా ఆయన వూరేగింపుకు ముందుగా నినా దాలు చేసుకొంటూ మావూరేగింపులుసాగాలి. ప్రతిరాజవీధిలోను అడ్డంగా నిరసన తెలిపే తడకలు కట్టాలి పెద్దపెద్ద అక్షరాలతో అని ఆదేశించింది.

ఏసమయాన్ని ఎవరివంతు వస్తుంకో జెయిలుకు వెళ్ళడానికని అంతా తమతమపనులను చాలచురుకుగా చేసికొంటున్నారు, పెళ్లి వారి పనుల్లాగ. పోలీసులు తాఖీదులుపట్టుకువస్తే సంతోషంగా ఆహ్వానించి స్వీకరించి వాదికూడా వెడుతున్నారు పెళ్ళికి వెడుతూ

న్నట్టు. ఎక్కడో ఎప్పుడో మోతీలాలుగారూ, జవహరులాలు గారూ యిచ్చిన వుపన్యాసాలు రాజద్రోహములుగా వున్నాయనే నేరంమోపి వారిని ఎరస్టుచేయడానికి పోలీసులు ఆనందభవనానికి వెళ్ళారు. ఆఫీసులో వ్రాసుకోవలసిం వ్రాతలన్నీ పూర్తిచేసుకొని యింటివద్ద యేమి జరుగుతూవున్నాదో చూద్దామని వచ్చేసరికి యింటి దగ్గర ఆయన రాక కెదురుచూస్తూ వున్న పోలీసులు తాఖీదు చూపించారు. అదే ప్రథమం అవడంచేత ఒక్కక్షణం విచారపడ్డారు. కాని మరుక్షణంలోనే ధైర్యాం తెచ్చుకొని వుత్సాహంగా నవ్వు కొంటూ వారి వెంట వెళ్ళి వాన్ యెక్కేశారు. జవహరుగారి మీద ఇంకోనేరంకూడా మోపబడింది.

జెయిలుకు వెళ్ళడం అదే ప్రథమం కావడంచేత మొదట కొన్నాళ్ళపాటు ఏమీ తోచేదికాదు. క్రమంగా తన దినచర్య కార్యక్రమం ఏర్పరచుకొన్నాడు. ఉదయాన్ని లేచి కాలకృత్యాలు తీర్చుకొని గదిని శుభ్రంచేసుకోవడం స్నానం చేయడం హాయిగా కూర్చుని గ్రంథకాలక్షేపం చెయ్యడము. భోజనం వచ్చినప్పుడు చేయడం, కొంతసేపు విశ్రాంతి తీసుకోవడమూ తిరిగి గ్రంథకాలక్షే పము సాయంకాలము భోజనమూ నిద్రపోవడమూను మొదటిలో తన తండ్రినీ తననూ ఒకే జెయిల్లోవుంచడంచేత అప్పుడప్పుడు తండ్రి గారిని చూచుకొంటూ వుండడము. ఇంత వార్థక్యంలో తండ్రిని సుఖపెట్టడానికి బదులు కష్టపెట్టుతున్నానే అంటే మితవాదుల్లోవుండే తండ్రి తనమూలాన్నే అతివాదవలోకి దిగారని అభిప్రాయంతో అను కొని కొంచెం చింతిస్తూ వుండేవారు. అయినా ప్రభుత్వాం భారతీయు లని అందులో జాతీయవాదులని అంతనిచంగా చూచి దారుణ హత్యలు చేస్తూవుంటే చూస్తూ ఏ దేశభక్తుడు సహిస్తాడు ? అని

మరల తనలోతానే సమాధానపడుతూ వుండేవాడు. తనకి ఆరు నెలలు శిక్ష విధించబడింది. తనని బంధించిన మరిరెండుమూడు నెలలకే గాంధీనికూడా బంధించారని విని దేశంలో ప్రజలు రెచ్చిపోయి హింసాకాండకే దిగుతారో నాయకులంతా జెయిళ్ళల్లో పడ్డారని నిరాశచెంది దిగజారే పోతారో అని వూహించేవాడు. రెండవదే జరిగింది. అహింసాపూర్వక సహాయనిరాకరణోద్యమానికి ప్రతిష్ఠాభంగం లేవకుండా ఊరుకోవడం కూడా వొకందుకు మంచిదే అనుకొనేవాడు.

ఎల్లాగైతేనేమి ప్రభుత్వంవారు యువరాజుగారు మన దేశం వచ్చేసరికి నాయకులనల్లా ఏరేసి బంధించివేశారు. కాని అంత మాత్రాన వారాశించినంత పరివర్తన ప్రజలలో రాలేదు. యువరాజావారికి భారతప్రభుత్వం ఘనస్వాగతమైతే యిచ్చింది. కాని అందులో ఏ భారతీయుడూ కనబడలేదు. వాళ్ళల్లో వాళ్ళే తుమ్ము కొని "చిరంజీవి" అనుకొన్నారు. పైగ కాంగ్రెస్ చచ్చిపోలేదు. అందరి హృదయాల్లోనూ రాజుతూనేవుంది. యువరాజుగారిని త్రిప్పే నగరాలన్నింటిలోను రాజవీధులనిండా యింటింటికీ నల్లజెండాలే కట్టారు. రోడ్డులకడ్డంగా యువరాజుగారు మర్యాదగా వెళ్ళిపోవాలి అనే పెద్దక్షరాల బోర్డులే వెలిశాయి. పైగా ఆయన వూరేగింపుకు ముందుగా స్వాగతవ్యతిరేక నినాదాలు చేసుకొంటూ కాంగ్రెస్ వాలంటీరు దళాలు దిక్కులు మారుమ్రోగేలాగ వూరేగడం ఆరంభించారు. ప్రభువులు ఊడుకుపట్టలేక వాలంటీర్లని ఎరస్టులు చేస్తు న్నారు. జెయిళ్ళకి వెళ్ళినవాళ్ళు వెడుతూవుంటే వారిస్థానంలోకి కొత్తవాలంటీర్లు తక్షణం వచ్చి చేరేవారు. ప్రభుత్వం వారు యువరాజుగారిని ఏపట్టణం వూరేగించుతూంటే అక్కడే ఎదురయ్యేవి

నల్లజెండా వాలంటీరు దాళాలు. తుదకి యిదంతా చూచి యువ రాజుగారు ప్రభుత్వాన్ని చాలా విధాల నిందించి బుర్రవంచుకొని కొద్దిరోజులలోనే వచ్చినత్రోవనే వెళ్ళారు. ఈ పరాభవంతోనే ప్రభుత్వం చాలా వుడుకెత్తిపోయి ప్రజలని కారుణ్యం లేకుండా దారుణంగా హింసించి జెయిళ్ళకెక్కించారు వేలకువేలుగా. దానితో దేశం కొంత చల్లబడింది. ప్రభుత్వోద్యోగస్థులు హాయిగా వూపిరి పీల్చుకొన్నారు. జెయిళ్ళలో పెట్టినవారిని మెల్లమెల్లగా విడుదలలు చేస్తున్నారు.

అసలు జరిగిన ప్రమాదమల్లా ఎక్కడవచ్చిందా అంటే 1922 ఫిబ్రవరిలో చౌరాచౌరీలోజరిగిన దుస్సంఘటన ఆపల్లెటూరి ప్రజలు తమ్ముని పోలీసులు అన్యాయముగా పట్టుకొని చావగొట్టి నందుకు తామంతా తిరగబడి పోలీసులను తిరగబడికొట్టడమూ వారి స్టేషను లను తగలబెట్టడం చేశారు. అందులోనూ ఆరుగుపోలీసులు లోపల వుండగా వారిని బయటికి రానియకుండా తగులబెట్టితే పాపం వారు అందులోనే దగ్ధమైపోయారు. అదొకసాకుగానున్నా, బ్రిటిష్‌యువ రాజు అలహాబాదువచ్చి నప్పుడు జవహరులాలు ప్రజల నందరినీ "హర్తాళ్" చేయమని కరపత్రాలు పంచిపెట్టడము వొకసాకుగానూ యివన్నీ నెహ్రూగారి ప్రోద్బలంతో జరిగాయని ఆయన్ని జెయిల్లో పెట్టారు. చౌరాచౌరీ వ్యవహారం జవహరులాలు ఎంత మాత్రమూ ఎరుగడు. జరిగినతర్వాత ఆయనే వాళ్ళనందరినీ సకలవిధాలా నిందించి మందలించారు. ప్రత్యక్షంగా బహిరంగ సభలలో అది ఋజువై ఆ నేరము పోయింది ండవది చట్టరీత్యా ప్రజలని హర్తాళ్ చెయ్య మని చెప్పడం నేరంకాకపోవడాన్ని బట్టిన్నీ ఆర్నెల్లు కాకుండానే జవహర్ను విడుదల చేశారు. చౌరాచౌరీ సంఘటన జరగడంతోటే

ప్రజలు వుద్రిక్తులై అత్యాచారాలకి దిగుతున్నారని 'తక్షణం ఉద్య
మాన్ని నిలిపివేయవలసిందిగా గాంధీగారు ఆదేశించారు. అదివిన్న
జవహరుకు చాలా బాధకలిగింది. ఏమారుమూలనో శిక్షితులు కాని
అనాగరిక జనం పోలీసులు వాళ్ళని పెట్టిన బాధలకి తాళలేక తిరగ
బడ్డారంటే అదివుద్యమలోపమా? 33 కోట్ల భారతీయుల సంస్థయైన
అసహాయోద్యమం ఇంతమాత్రాన నిలిపివేస్తే నిరుత్సాహపడిపోరా?
మళ్ళీ యెన్నాళ్ళకు కూడగట్టగలం పైగాలోకులు ఇది మన చేతగాని
తనము? దానాదీనా ఏలాగైతేనేమి ప్రస్తుతంలో దేశం చప్పబడి
పోయింది. జవహరు బయటికి వచ్చేసరికి గాంధీని పట్టుకొని దీర్ఘకాల
శిక్షవేసి జెయిల్లో పెట్టారు. తాను వస్తూనే సబర్మతీవెళ్లెను. కాని
ఆయన జెయిలులో నున్నారనివిని చిన్నగా అక్కడకు వెళ్ళి సంగతు
లన్నియుమాట్లాడెను. కాని ఆయనతనపట్టుదలమాన లేదు. అంతటితో
తాను అలహాబాదువచ్చి విదేశవస్త్ర బహిష్కారాన్ని ప్రబలంగా
బోధించాడు. వర్తకులెవ్వరు విదేశవస్త్రాలు తెప్పించరాదని బాండు
వ్రాయించాడు. కాని పెద్దవర్తకులు తమ లాభాలు పోగొట్టుకోలేక
ప్రమాణ పత్రాన్ని వ్యతిరేకించారు. లోలోపల దీనికి ప్రభుత్వ
మద్దత్తు కూడావుంది. ఇంతలోనే జవహరుకు అరెస్టు వారంటు మళ్ళీ
వచ్చింది, ఈ వలకు వచ్చి ఆరువారాలైనా కాకుండానే.

అలహాబాదులో విదేశవస్త్రాలు తెప్పించితే జుల్మానాలు
చెల్లించాలని పెద్ద వర్తకులంతా కలిసి బాండు వ్రాసుకొని అందుకు
వ్యతిరేకంగా ప్రవర్తించినందుకు జవహరులాలు వారి వద్ద జుల్మా
నాలు వసూలుచేసి ఆమొత్తాలు వర్తక సంఘానికి జమకట్టివస్తే
అన్యాయంగా జుల్మానాలు వసూలుచేసి అపహరించారని ఆయన
మీద ప్రభుత్వం నేరంమోపి మొత్తంమీద ఆయనకు యించుమించు

మూడేళ్లు జెయిలు శిక్ష విధించారు. కాని ఆరునెలలు తిరక్కుండ గానే ఆ కేసుపునర్విమర్శనచేసి నేరంకొట్టేసి జెయిలునుంచి విడుదల చేశారు.

ఇది యిల్లావుండగా దేశంలో స్వరాజ్య పక్షం వారికి నోఛేంజర్ల'కు మధ్య ద్వంద్వయుద్ధాలు జరిగి క్రమంగా స్వరాజ్య పక్షమే జయించుతూ వచ్చేది. ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కాంగ్రెస్‌లో స్వరాజ్యవాదులకు యింకా యెక్కువ జయాలు కలిగాయి. ఈ కాంగ్రెస్ అయిన వెంటనే జవహరుకు యింకొక విచిత్రానుభవము కలిగింది.

సిక్కులలో ముఖ్యంగా అకాలీలకు పంజాబు ప్రభుత్వముతో తరుచు సంఘర్షణలు జరుగుతూవుండేవి. ఎందుచేతనంటే గురుద్వారములలో మహంతులు అవినీతిగా నడుచుకొంటూండేవారు. అందుచేత మత సంస్కర్తలు వొక వుద్యమం లేవదీసి అవినీతిపరులైన మహంతులని తీసివేసి గురుద్వారాలని పునీతం చేయాలని సంకల్పించి వాటి తాలూకు ఆస్తులను స్వాధీనం చేసుకోబోయారు. ఆ విషయంలో ప్రభుత్వం మహంతుల తరఫున జోక్యం చేసుకొని సంస్కర్తల వుద్యమాన్ని పడగొట్టాలని వారితో సంఘర్షణలకు దిగారు.

గురుద్వారోద్యమ మంతా దౌర్జన్యరాహిత్యమైన అసహాయోద్యమాన్నే ఆదర్శంగా పెట్టుకొని ప్రభుత్వం ఎంత దౌర్జన్య ప్రయోగాలు జరిపినా వొక్కరూ కిక్కురుమనలేదు లాఠీచార్జీలు చేస్తున్నా చేయెత్తి ఆపడే దెబ్బని కాసుకోడానికైనా వొక్కరూ యత్నించలేదు. తమస్థానాల్లో తాముండి తమ ధర్మాలని తాము నిర్వర్తించుకొంటూ వుంటే ప్రభుత్వ పోలీసులు వారిని గొడ్లను బాదినట్లు బాది బాది విసుగెత్తి వెళ్ళిపోయేవారు. ఈ దౌర్జన్య

రాహిత్య సమరాన్ని చూస్తే భారతదేశమంతా నిర్ఘాంతపడి చూచింది. ప్రభుత్వము గురుద్వారకమిటీ అక్రమమైనదని ప్రకటించేది. ఇల్లా కొన్నియేళ్ళు క్రిందామీదా పడ్డాక తుదకి సిక్కులకే (గురుద్వారకమిటీకే) జయము ప్రాప్తించింది. తమ అసహాయోద్యమాన్ని ఆదర్శంగా పెట్టుకొని ప్రభుత్వంతో పోరాడి జయము సంపాదించినందుకు కాంగ్రెసు వారికి అందులో ముఖ్యంగా జవహరు గారికి సిక్కులయెడ అభిమానం కలిగింది

పంజాబులో నాభా అని పాటియాలా అనీ రెండు సిక్కు సంస్థానా లున్నాయి. వారిద్దరూ ఏదో గిల్లికజ్జాలు పెట్టుకొని తరుచు పోరాడుకొంటూండేవారు. ఈకలహాల్లో ప్రభుత్వం జోక్యంకలుగ జేసికొని నాభాసంస్థానాధిపతిని సింహాసనభ్రష్టుణ్ణి చేసింది. ఆసంస్థాన పరిపాలనకొక బ్రిటిషుయేజెంటును నియమించింది. సిక్కులు ఈ కార్యాన్ని గర్హించి సంస్థానంలోనూ వెలుపలా కూడా ఆందోళన సాగించారు. ఈసందర్భంలో "జయితో" అనేచోట వొక మత వుత్సవం చేసుకొంటూంటే బ్రిటిషు ఏజెంటుగారు దాన్ని ఆపివేయించారు. ఇది చాలా అన్యాయమని చెప్పుకొనడానికి మతోత్సవం మామూలుగా జరుపుకోడానికీ అనుజ్ఞ యివ్వవలసినదని ఆయేజెంటు గారి వద్దకు జాతా (రాయబారవర్గము)ను పంపనారంభించింది. పోలీసులు వారిని దారిలో ఆపి చావబాది నిర్బంధించి ఎక్కడో మారుమూలనున్న దారితెన్నూలేని ఏ అడివిలోకో తీసుకుపోయి విడిచి పెట్టేది. ఈకధనంతా జవహరుగారు అప్పుడప్పుడు వింటూ వచ్చారు.

ఇంతలో ఢిల్లీ ప్రత్యేక కాంగ్రెస్ యేర్పడినతర్వాత మళ్ళీ ఏజెంటుగారివద్దకి జాతాను పంపుచున్నామనిన్నీ తమరువచ్చి జరుగు

తూన్న అన్యాయాన్నంతను స్వయంగా చూడవలసినదనిన్నీ సిక్కులు జవహరుగారికి ఆహ్వానం పంపారు. అందుకు ఆయన సమ్మతించి గిద్వానీగారినీ, సంతానంగారినీ తమతోకూడా తీసుకొని అక్కడకు బయలుదేరి వెళ్ళారు. జాతాసంఘం కాలినడకనే బయలుదేరింది. జాతా జయితో క్షేత్రానికి చేరేసమయానికి జవహరుగారు వారి మిత్రులు వొకబండిలో బయలుదేరి వెళ్ళారు. ఇంకా వారిని కలుసుకొనలేదు. దూరాన్నుంచే వారిని చూస్తూవున్నారు. ఇంతలో పోలీసులు వచ్చి ఆజాతాలను ఆపవేశారు. తక్షణమే ''నాభాసంస్థానంలో మీరు అడుగుపెట్టరాదనిన్నీ, ఒకవేళ పెట్టినట్లైతే తక్షణమే వెనుదిరిగి వెళ్ళిపోవలసినదనిన్నీ జవహరుగారి కొక హుకుము పత్రాన్ని ఆ ఇంగ్లీషుదొరగారి సంతకంతో వొకపోలీసు పట్టుకువచ్చి జవహరుకిచ్చాడు. ఇది వారిముగ్గురికీ యిచ్చిన ఆంక్షాపత్రమే. నాభాప్రభుత్వానికి జవహరుగారిపేరేగాని మిగిలిన యిద్దరిపేర్లూ తెలియకపోవుటచేతవారిపేరు లుదహరించకుండానేనోటీసుయిచ్చారు. అప్పుడుజవహరు కమిటీ తాము జాతాగొడవలో కలుగజేసుకోవడానికి రాలేదనిన్నీ వూరికే చూచి వెళ్ళడానికే వచ్చామనిన్నీ, నాభాచట్టాలు వేటికీ మేము భంగం చేయదలచుకోలేదనీ ఆ పోలీసుతో చెప్పి పంపారు. కాని జవహరు కమిటీని పోలీసులువచ్చి వెంటనే అరెస్టుచేసి తీసుకుపోయారు. వారిని తీసుకుపోయిన తర్వాత జాతాను యథాప్రకారంగానే పట్టుకుని కొట్టి లారీలో యెక్కించుకొని తీసుకుపోయారు అడివిలోకి.

జవహరుగారికీ సంతానంగారికీ కలిపి జంటబేడీలువేసి మధ్య నొకయినుపగొలుసు కట్టి కుక్కలని తీసుకువెళ్లేటట్టు తీసుకుపోయారు. గిద్వానీగారికి మాత్రం ఒక్కడికీ బేడీని గొలుసునూ కట్టి సాయంత్రం దాకా అక్కడే నిలవేసి తర్వాత జయితో వీధులన్నీ వూరేగించి

రైలుస్టేషనుకు తీసుకువెళ్ళి వారిముగ్గురినీ వొక మూడవతరగతి పెట్టెలో యెక్కించి తీసుకుపోయారు. నాభాపట్టణం తీసుకువెళ్ళి మరునాటి మధ్యాహ్నందాకా అల్లాగే వుంచారు ఆబేడీలూ గొలుసులతో. తర్వాత వారిని విచారించడం వ్రాయడమూ చేతగాని, మేజస్ట్రేటు వద్ద కొన్నాళ్ళు విచారణలు జరిపి తుదకి ఏమరతులుకోరకుండానే వారిని విడిచిపెట్టారు. ఆకేసు నకళ్ళను ఇప్పించవలసినదని ఎన్ని విధాల నాభాఏజెంటుగారికి వ్రాసినా ఆయన ఎప్పటికీ అనుమూ లేదు మినుమూ లేదు. ఆసంగతే భారతప్రభుత్వానికి రాస్తే "సంస్థానాల గొడవలు సంస్థానేతరుల కివ్వబడవని వొక గుడ్డిసమాధానం చెప్పారు. వారు ముగ్గురూ యిళ్ళకు చేరుకొనగానే టైఫాయిడుజ్వరాలు వచ్చాయి. అవి నాభావెళ్ళి వచ్చిన లాభాలు. జవహరులాల్ కోలు కొన్నాడు గాని మిగతా యిద్దరికీ "చావుదప్పి కన్నులొట్టబోయిం" దన్నంత పని జరిగింది.

మోతీలాలుగారు జవహరులాలుగారికంటె ముందుగానే ఈపై సంఘటనకిపూర్వం విడుదల అయ్యారు. ఆయన కుటుంబ పరిస్థితి కొంచెం యిక్కట్టులలో పడింది. మోతీలాలుగారు ఎంత ఆర్జనపరు డైనా యెక్కడా సెంటు భూమికూడా లేదు. తెచ్చినంతా ఏనెల కానెలేహాళ్ళికిహాళ్ళి సున్నకిసున్నా. ఆయనదర్జా జీవితానికే వ్యయమై పోయేది. పైగా యిప్పుడు తానుకూడా అతివాదపార్టీలో చేరడం వల్ల వారంటులు, అరెస్టులు, జెయిళ్ళూ సరిపోతోంది. న్యాయవాద వృత్తి మూలబడింది. ఇంట్లో చాలా యిబ్బంది వచ్చింది. ఆయన సుదీర్ఘంగా ఆలోచించాడు. కొడుకువల్ల ఏగానీరాదు. తనూ వెళ్ళి జెయిల్లో కూర్చుంటే యింట్లో కుండలు డింకీలు కొడతాయని వూహించి మళ్ళీ న్యాయవాదవృత్తిలో దిగారు. ఇంటివద్దా గుర్రాలు

బల్లు అవసరపు పరివారము అంతా తగ్గించేశారు. తనవిలాసాలన్నీ మానేశారు. ముఖ్యంగా కావలసినయిద్దరుముగ్గురు పనివాళ్ళనుమాత్ర ముంచారు. భోజనసదుపాయాలు మాత్రం యథాతథంగానే వుంచారు. కుమారుడికి పూర్తిగా స్వేచ్ఛ నిచ్చేశారు.

జెయిలునుంచి తిరిగివచ్చాక జవహరుగారూ ఈమార్పును గ్రహించారు. తనఅభిరుచికి వ్యతిరేకముగా నడుచుకోలేడు. తండ్రికి సాయము చేయలేడు. పోనీ తానే యేవుద్యోగంలోనైనా చేరుదామా అని వొక్కొక్కప్పుడు ఉద్రేకము చెందేవాడు. ఇంత వార్ధకంలో వున్న తండ్రిగారికి చాలా కష్టము తెచ్చిపెట్టానని పరితపించేవారు. ఆఖరుకి మనసుపట్టలేక తండ్రిగారితో చెప్పారు తన మనోభావాన్ని, తానుకూడా వుద్యోగంలో దిగుతానని ఆమాటలువిని తండ్రి నవ్వుకొని కుమారుణ్ణి కూకలేశాడు. "నీవెందుకురా బాధపడడం. నీదీక్ష మంచిదే నీవు దానిని త్యజించనక్కరలేదు. ఇంతకీ నీకూ, నీభార్యకీ, నీబిడ్డకూ కావలసినవి ముతగగుడ్డ లేకదా. మీభోజనాలేవా పిట్టతిళ్లు. మీతిండికి గుడ్డకీ ఎంతో కానేకాదు. నేను ఒకవారంలో సంపాదించిన డబ్బైతే నాకుటుంబానికి పూర్తిగా వొక ఏడాదికి సరిపోతుంది. నీవు విచారపడకు. వుత్సాహంగా పనిచెయ్యి." అని జవహరును సముదాయించారు.

ఇల్లా కొద్దికాలంనడిచేసరికి 1924 వ సం॥రములో కాంగ్రెస్ కార్యదర్శులకు జీతాలివ్వాలని కాంగ్రెస్ నిర్ణయించిది. దానితో జవహరులాలుగారు తండ్రివద్దకువెళ్ళి ఆసంగతి తెలిపారు. తనకైతే జీతంపుచ్చుకొని యింటిఖర్చులక్రింద యివ్వాలనేవుంది. కాని తండ్రిగారు "తప్పుతప్పు! నాయనా అప్రతిష్ఠ తేకు. మనం యింతబ్రతుకు బ్రతికి దేశసేవ, కూలి కటరా చేయడం. నీవెన్నడూ అల్లాంటి తప్పు

పనిమాత్రం యెన్నడూ చేయకు. మనకుటుంబాన్ని నేను బ్రతికి వున్నంతకాలము దర్జాగా నడిపేభారము నాది. నీవు యథేచ్ఛగా వుండు" అని కుమారుణ్ణి హెచ్చరించారు. ఆయన సౌజన్యత ఎంత శ్లాఘ్యమైనదో!

కాకినాడ కాంగ్రెస్ మహాసభ

1923 వ సం॥ డిసెంబరు నెలలో అఖిలభారత కాంగ్రెస్ మహాసభ కాకినాడలో జరిగింది. ఆసమయానికి గాంధీమహాత్మ డింకను జెయిలులోనే వుండుటచేత ఆయన రాలేకపోయారు. ఆసభకి మహమ్మదాలీగారు అధ్యక్షతపీఠ మలంకరించారు. మహమ్మదాలీ ముస్లింమతిపట్టుదల కలవాడౌటచేత శ్రీనెహ్రూ ఆసభకి కార్యనిర్వాహకునుగా నుండుటన్నారు. అయినా మహమ్మదాలీ బలవంతంగా ఆయన్నికోరినందువల్ల వుండక తప్పినదికాదు. జవహరుకు మతమంటే తలనొప్పి. అంతమాత్రముచేత ఆయన ఏకమతానికి చెందినవాడు కాకపోలేదు. అయినా ఆయనకు వ్యక్తిగతంగా మతాచారాలంటే కిట్టవు. రాజకీయాలలో మతప్రసక్తి అసలే తలపెట్ట కూడదు మహమ్మదాలీగారు బ్రహ్మాండమైన వుపన్యాసం యిచ్చారు అదిఅందరూ విని చాలా అద్భుతపడ్డారు. కాని మాటిమాటికీ ఆయన ధోరణిలో మతమూ భగవంతుడూ అంటూ తలపెట్టుచుండుటచే జవహరుగారికి అది అంతగా నచ్చలేదు.

జవహరులాలు ఆసభలో ఏపెద్దమనిషి పేరుచివరగాని మొదటగాని "మహాత్మా, మౌలానా, పండిట్, షేక్, సయ్యద్, మున్షీ, శ్రీయుత, శ్రీ, మిస్టర్, ఎస్క్వైర్" యిత్యాది మర్యాదవాచకాలు చేర్చరాదని ఏకతీర్మానము ప్రవేశపెట్టారు. కాని చాలమంది సభ్యులున్నూ మహమ్మదాలీగారూకూడా అందుకు సమ్మతించలేదు.

ఎవరిగౌరవబిరుదులు వారికి తప్పకుండా వుండవలసినవే అనిన్నీ లోకమంతా గాంధీజిని "మహాత్మ" డంటూంటే ఆ గౌరవము నాయనకు తీసివేయడము మనకందరకు అపకీర్తి కాదా! ఆయనను మనము న్యూనతపరచడం ఎంతఅమర్యాద! మనవారిని ముందు మనము గౌరవించుకొంటేనేకదా పరులు గౌరవించేది. కనుక ఆతీర్మానము ఆమోదించబడదు అని త్రోసివేశారు. ఆ తర్వాత స్వరాజ్యపక్షంవారు శాసనసభలలో ప్రవేశించడానికీ, రెండుపక్షాల వారూ ఖద్దరు, హిందీల వ్యాప్తికని, మద్యపానము మొదలైన వాని నిర్మూలనకునూ కృషి చేయాలని మరియొక తీర్మానం ప్రవేశపెట్టారు. దీని నందరూ ఆమోదించారు. ఈవిధంగా చేస్తే యిరుపక్షాలలోనూ సామరస్యం కుదురుతుందని జవహరులాలుగారే గొప్పకృషి చేసి తీర్మానం నెగ్గింపజేశారు. ఇందులో మోతీలాలుగారు పెద్దల పక్ష మనీ, జవహరులాలుగారు యువకులపక్షమనీ భావించబడింది. మత చర్చ, మహమ్మదాలీ జవహర్ లాలుగార్లను రెచ్చగొట్టి వుద్రేక పరుస్తుందేమోనని జవహరు మొదట భయపడ్డారు. కాని తుదకు వారిద్దరికీ సామరస్యమే పెరిగింది. తీరికసమయాల్లో వారిద్దరూ మత ప్రసంగాలు చేసుకొనేవారు. వారి ముసల్మాను మతము చాలా గొప్పదనీ, దానిముందు హిందూమత మొకమతముగా చెప్పడానికి వీలు లేదనీ, కొరాన్ లో నూటికి తొంభైఏడువాళ్లు అంతా సహేతుక మయినదే ననీ వాదించారు. అప్పుడు జవహరుగారు "సరే మీమతంలోకూడా నూటికి ఏమూడుపాళ్లైనా బూటకముందని వొప్పుకుంటూరా లేదా! అలాగే కొద్దోగొప్పో అన్నిమతాలలోను వుంటుందనుకోండి. హిందూమతము అనాదిసిద్ధమైనది. ఎన్ని ప్రళ యాలువచ్చినా చలించనిదీ అనేమాట చారిత్రక నిదర్శనము. దాని

సిద్ధాంతాలు సాధారణులకు పూర్తిగా అర్థమయ్యేవి కావు. వేదమూ, వేదాంగాలు, వుపనిషత్తులు, భగవద్గీత పూర్తిగా నేర్చి అవగాహన చేసికొంటేనే కాని అందలి యదార్థము గోచరించదు. పైవాళ్ళందరూ ఏపురాణగాథలనో పట్టుకొని దాన్ని విమర్శింపబోతే ఏమీ తెగదు, ముడిపడదు. అందులో చెప్పబడ్డ వొకేకథ వివిధపురాణాల్లో వివిధ ములుగా వుంటుంది. అవి ఎందుచేత వున్నాయో అందలి ప్రధా నాంశమేమో తెలుసుకోవాలంటే మీపెద్దలూ మాపెద్దలూ కూడా దిగిరావాలి. కాని అవి అన్నీ కొన్నికొన్ని ధర్మాలని చెప్పడానికి సాదృశ్యాలే కాని అంతప్రాముఖ్యం అందులో లేనే లేదు. అసలు హిందూమతము వేదాంతము, అంటే జీవాత్మా పరమాత్మా అను సంధానమార్గము. అన్ని మతములూ కూడా ఆమార్గాన్వేషణకే వారిశక్త్యానుసారాలుగా విరచించారు. వాటినిపట్టుకొని మనము (రాజకీయవాదులము) చర్చించుకొనుట కేవలము అసందర్భము. మనది "దేశము - ప్రజ - క్షేమం" ఈమూటిని గురించే పాటుపడ వలసియున్నాము. మిగిలినది అప్రస్తుతమూ, కంఠశోష, బుర్రనాడు పైగా వైషమ్యాలకి దారితీయడమూను, నాకు మతపట్టుదల లేదు. నాతో యెన్నడూ మతప్రసక్తి తేకండి" అని జవహరు సమాధానం చెప్పి ఆయనను సమాధానపరచేవారు.

తరువాత కాకినాడకాంగ్రెస్ లో "అఖిలభారత సేవాదళ ము"ను నిర్మించుటకు పునాదులు వేయబడ్డాయి. ఈసమస్యలో కొంద రిది క్రమంగా దౌర్జన్యానికి దారితీయవచ్చునేమో అదితుదకు మిలిటరీపద్ధతిలోకిమారి మనశాంతి తత్వానికి భంగకారణ మౌతుం దేమో నని చాలసేపు వాదించుకొన్నారు. చిట్టచివరకు ఈసేవా దళము ముఖ్యవిధులు, దౌర్జన్యరహితము. పైవారి ఆజ్ఞలను బట్టి

వర్తించుట మాత్రమే అనిన్నీ సిద్ధాంతానికి వచ్చి కడకంతా సమ్మతించారు. ఆమోదన కూడా జరిగింది.

మహమ్మదాలీగారితో జవహరులాలుకు సాహచర్యం ఒక సంవత్సరకాలం జరిగింది. ఈ కాలంలో ఆయన మతపట్టుదలగలవాడైనా రాజకీయాలతో వాటిని ముడిపెట్టే స్వభావిమాత్రంకాడు. జవహరు పూర్తిగా మతప్రసక్తి అక్కరలేని పదహారణాల రాజకీయవాది. అవుటచేత ఆ యిద్దరకూ రాజకీయవిషయాలలో భేదాభిప్రాయాలు లేక సమానముగా ఒకే గమ్యానికి చేరేవారు. అందుచేత వారిద్దరికీ యేబేటీ లేకుండాసుఖముగానే ఆసంవత్సరమూ గడచిపోయింది. తర్వాత ఆయనంతట ఆయనే మహమ్మదాలీ మెల్లగా కాంగ్రెస్‌నుండి జారిపోయాడు. ఈ తగ్గిపోవడం మెల్లమెల్లగా జరగడంచేత చాలా సంవత్సరాలు పట్టింది. పూర్తిగా తగ్గిపోయేసరికి ఈలోగాకాంగ్రెస్ కార్యకలాపాలతో జోక్యంచేసుకోకుండా చాలా మీటింగులకు మాత్రం హాజరవుతూ వుండేవాడు. అప్పుడప్పుడు కమిటీ మీటింగులలోమాత్రం ప్రధానపాత్రనే వహించేవాడు. కాలక్రమేణా అభిప్రాయాలు భేదించి పెరిగిపెరిగి మార్గాలు వేరయ్యాయి. ఇందుకే వ్యక్తి కారణభూతుడుకాడు. దేశంలో నానాటికి మారుతూన్న పరిస్థితులే కారణం. కాని మహమ్మదాలీవంటి సమర్థుడు జారిపోవడం కాంగ్రెస్ దురదృష్ట మనుకొన్నాడు జవహరు.

1923వ.సం॥ వేసవిలో ఆయన (మహమ్మదాలీ) యూరపు వెళ్లారు. ఆసమయానికి భారతదేశంలో హిందూముస్లిం సమైక్యత విషయమై చాలా కృషిజరుగుతోంది. అది ఆయన మూలంగా చాలాభాగం విజయవంతమైంది కాని కాంగ్రెస్ దురదృష్టవశాత్తూ ఆయన యూరపువెళ్లిపోయారు. ఆయన తిరిగి వచ్చేసరికి దేశంలో

పరిస్థితులన్నీ భిన్నమయ్యాయి. అందుచేత ఆయన తనస్వమతమందే చేరిపోయాడు. 1930 లో శాసనోల్లంఘున తీవ్రంగా జరుగుతూవున్న రోజుల్లో ఆయన కాంగ్రెస్ తీర్మానాన్ని పూర్తిగా వ్యతిరేకించి లండను రౌండు టేబిలు సమావేశానికి హాజరయ్యారు. తీరా వెళ్లిన తర్వాత అక్కడివ్యవహారాలన్నీ ఆయనకే చాలాబాధ కలిగించాయి. ఆ సమయాన్న ఆయన భారత దేశంలోనే వుండివున్నట్లయితే తక్షణమే ఆయన ప్రభుత్వంతో పోరాటములోనికి దుమికేవాడని జనహారులాలుకు తోచింది. బహుకాలాన్నుంచి ఆయనను బాధించే రోగమే జయించి ఆయనను పొట్టను పెట్టుకొన్నది. పాప మాయన వొకవంక వ్యాధితో బాధపడుతూ తగిన ఔషధసేవకు విశ్రాంతికీ కాలాన్ని వినియోగించక అమోఘమైన గొప్ప ఫలితాన్నేదో సాధించాలని పట్టుబట్టి నిర్విరామదీర్ఘకృషి చేయడముచేతనే ఆయన అంతలో మృత్యువాతబడినారు. కడసారిగా మహమ్మదాలీని జవహరు 1929 వ సంవత్సరము కాంగ్రెస్ లో మాత్రమే కలుసుకొన్నాడు. ఆ మీటింగుకు అధ్యక్షస్థానము వహించి జవహరు యిచ్చిన వుపన్యాసంలో చాలవరకు ఆయనకు నచ్చినవట. కాని కొన్నిమాత్రం ఆయనకు సంతృప్తి నియకపోవుటచేత వాటిని పూర్తిగా ఖండించాడు. కాంగ్రెస్ లో జవహరు చాల ముందుకు నిరాధారంగా దూకుచున్నాడనిన్నీ, ఆయన నమ్మినవాళ్లే తుదకాయనను గోతిలో పడదోస్తారనిన్నీ, ఆనాడు తనకు ఏవిధమైన అండదండలూ లేకుండా అతని కర్మాన అత డనుభవించవలసివస్తుందనిన్నీ ఆయన మొగము మీదనే చెప్పేశాడు. కాని ఆయనచెప్పినదానికి వ్యతిరేకాలే అయ్యాయి.

1923 లో జరిగిన శాసనసభల ఎన్నికలలో స్వరాజ్యపక్షం వారు అన్నిస్థానాల్లోను ప్రభుత్వపక్షంవారితో పోటీచేసి విజయాలు పొంది భారత అసెంబ్లీలో నొకబలమైన పక్షంగా ప్రవేశించారు. ప్రభుత్వ దౌర్జన్యాలన్నీ మొప్పరికప్పడు నిర్భయాగా ఖండించేవారు. ఈప్రతిపక్షానికంతకీ శ్రీ మోతీలాలుగారు నాయకుడు. ప్రభుత్వం ప్రవేశపెట్టే అన్యాయపు బిల్లులన్నీ ఆయనచే ప్రతిఘటింపబడుతూండడంచేత బిల్లులకు అసెంబ్లీ ఆమోదంతో నిమిత్తం అక్కరలేకుండా వైస్రాయిగారే ప్యాస్ చేసేశేవారు. దానితో యింక శాసనసభలో స్వరాజ్యపక్షంవారు వున్నా లాభం లేదని అంతా వొక్కమారుగా రాజీనామాలు దాఖలుచేసి యీవలకి వచ్చేశారు. ఈచర్య యిల్లా జరుగుతుందని వూహించే జవహరు అసలు ఆసభలోనే చేరక నిర్మాణకార్యక్రమాలు అమలుజరుపుతూ బయటనే వుండిపోయారు.

అల్హాబాద్ కుంభమేళా

కాకినాడ కాంగ్రెస్ పూర్తిఅవుటతోనే 1924 న జనవరి నెలలో గంగాపుష్కరాలు ప్రారంభించాయి. దానినే "కుంభ మేళా" అంటారు. అలహాబాదులో (ప్రయాగ) గంగాయమునా సరస్వతులు యేకమవ్వే తాన్రను త్రివేణీసంగమ పుణ్యక్షేత్రమంటారు. ప్రతీ పర్వదినాన్నీ ఆత్రివేణిలో వేలకువేలు జనం పుణ్యంకొరకు స్నానాలు చేస్తారు. ఇది హైందవమతాచారము. ఇక కుంభ మేళా వచ్చినప్పుడు చెప్పాలా! జనం అపారంగా వస్తారు.

ఆ సంవత్సరము గంగలో స్నానాలుచేస్తే ప్రమాదమనిన్నీ జనులెవ్వరూ స్నానాలుచేయరాదనీ ప్రభుత్వం ఆ రేవుకు అడ్డంగా కర్రలతో దడికట్టేసి పోలీసులను కాపలావుంచారు. మదనమోహన

మాలవ్యా గంగాస్నానానికి వచ్చారు. పోలీసులు అభ్యంతరపెట్టారు. మాలవ్యా "అది మా మతాచారము. దానిని ప్రభుత్వం అడ్డుపెట్టుటకు వీలులేదు. లక్షలాది జనం వ్యయప్రయాసల కోర్చి స్నానాలకని వస్తారు. నిరుత్సాహపడతారు. నేనూ అందుకే వచ్చాను. మీరు అభ్యంతరంపెట్టడానికి వీలులేదు. వెంటనే దడితీయించి వేయవలసినది'' అని ప్రభుత్వానికి తెలియజేశారు. ప్రభుత్వం దాన్ని నిరాకరించి స్నానాలు చేయడానికి వీలులేదన్నారు. దానిపైని మదనమోహనమాలవ్యాగారు "నేను తప్పకుండా స్నానంచేసి తీరుతా''నని మళ్లీ తెలియబరచారు. పోలీసులు అడ్డగించారు. పైగా కాల్బలాన్నీ అశ్వికదళాన్నీ కూడా పంపించారు పోలీసులకు మద్దత్తుగా. మాలవ్యా మొండిపట్టు బట్టి అక్కడే కొంచెం ఎడంగా కూర్చున్నాడు. ఆయనతో తక్షణమే రెండువందలమందిచేరారు ఆయనతో బైటోచేయడానికి. అందులో జవహరులాలుకూడా చేరారు. అంతా జాతీయజండాలు పట్టుకు కూర్చున్నారు. క్రమక్రమంగా ఎండ తీవ్రమాతూవుండడంచేత అందరికీ బాధకలిగింది.

ఉన్నట్లుగానేవుండి జండాపట్టుకుని అమాంతంగా జవహరులాలు ఆ దడియెక్కి "జయ్ స్వరాజ్యపథానికీ!'' అని వొక్కబొబ్బపెట్టి ఆవలకు దిగి స్నానంచేస్తున్నారు. ఇంతలోనే "పాలోపాలి'' అంటూ "జయస్వతంత్ర భారత్ కి'' అంటూ దడి యెక్కేసి ఆవలకి దూకేసి స్నానాలు చేశేస్తున్నారు. ఈసందట్లో మాలవ్యాగారు కూడా అప్పటికే వృద్ధులైయుండీ కూడా దడిఎల్లాగెక్కారో ఎల్లా దిగారో ఆయనా సుఖంగా స్నానం చేశేశారు. ఒక్క నిముషంలో ఆ దడి ఏమైపోయిందో, ఆయాశ్వికులూ పదాతులూ యేమయ్యారో పత్తాలేదు. లక్షలాది యాత్రికులంతా జవహర్ లాల్ గారి ధర్మమా అని సుఖంగా స్నానాలుచేసి యెవరియిళ్ళకు వారు వెళ్ళేరు. వెంటనే

తమకి అరెస్టువారంటులు వస్తాయని కొన్నాళ్ళవరకు జవహరులాలు ఎదురుచూచారట కాని ఆ సంఘటనకి ఎవరిమీదా ఏ కేసూ పెట్టలేదు ప్రభుత్వం. బహుశా ఇది మాలవ్యాగారితో సంబంధించిన కారణం చేతనేమో అనుకొన్నారు.

స్థానిక సంస్థలో జవహర్.

దేశంలోవ్యవహారాలన్నీ తారుమారుగావుంకుటచేత జవహరులాలుగారు కాంగ్రెస్ సంఘాన్నుంచి విరమించి స్థానికసంస్థలలో పని చేయాలనివుద్దేశించారు. ఇంతలో నేఅలహాబాదు పురపాలక సంఘానికి ఎన్నికలు వచ్చాయి. జవహరులాలు వొకప్రత్యర్థిగా నిలబడడమే తడవుగా పోటీదార్లంతాతగ్గిపోయిఏకగ్రీవంగాఎన్నుకొన్నారు.మ్యునిసిపలు మెంబరుగా మాత్రమే కాకుండా మ్యునిసిపల్ చైర్మన్ గా కూడా చేశేసి పీరమెక్కించారు. అందులో కొన్నాళ్ళు పనిచేసి మంచిచెడ్డలన్నీ తెలిసికొని ప్రజలందరికీ ఎన్నోసదుపాయాలు చేయాలనీ మూలమూలలలో వుండే మురికిపేటలు కూడా స్వయంగా వెళ్ళి చూచి పారిశుధ్యం ఆరోగ్యవంతంగా వుండేటట్లుచేయాలనీ కావాలన్న వీధికల్లాలైటింగులు పారశాలలూ ఏర్పరచాలనీ, ఆస్పత్రులను చాలా మెరుగుపరచాలనీ, భాండాగారాలలో కావలసినన్ని రాజకీయగ్రంధాలు నింపాలనీ ఆశించారు. కానిప్రజలలో జాతీయభావాలు పెంపుచేశే గ్రంధా లుండగూడదని పాఠశాలల్లో జాతీయగీతాలు కూడా పాడించగూడదని, తోచిన చోట్లనల్లా పాఠశాలల నీయరాదనీ కార్యాలయాలమీంద జాతీయపతాకాలు పెట్టగూడదనీ అధికారులు శాసించడంతో అస్వతంత్రమైన అల్లాంటి సంస్థలలో తనవంటివాడు వున్నాలాభం లేదని అందులోంచికూడా విరమించేశారు, రాజీనామా

యిచ్చి తన స్వంతకుటుంబ వ్యవహారాలు సరిచూచుకొనవలసివచ్చు టచే అందులో శ్రద్ధవహించారు.

విదేశయాత్ర

తనకు వివాహమైన యిరవై మాసములకే తన యేకైక పుత్రిక యిందిర జన్మించినది కమలాదేవి సహజముగా బలహీను రాలగుటచే యీ వొక్క కానుపుతోనే చాలా నీరసించింది. యెన్ని మందులు యిచ్చినా కోల్కొన లేదు. పైగా అది క్రమక్రమముగా క్షయవ్యాధిలోకి దింపినది. దానితో జవహరులాలుకు ఆందోళన హెచ్చి జాతీయ కార్యకలాపాలు స్థానికపరిపాలనా విషయాలూ అన్నీకూడా దస్త్రంకట్టేసి తన ప్రియసతీమణి ఆరోగ్యవిషయమై శ్రద్ధ వహించాడు. లక్నోలో తనకు అత్యంతప్రియమిత్రుడు గొప్పడాక్టరు నైన యం. ఏ. అన్సారీ అనునాయన యొద్దకు తీసుకొనిపోయి తన భార్యకు చికిత్స ప్రారంభించాడు. ఆమె వ్యాధితో బాధపడుచుండ తా నామె మంచముపై కూర్చుని దీర్ఘవిచారముతో అహర్నిశలు చాలకాలము గడిపాడు. వ్యాధి యెంతమాత్రమూ తగ్గుదల చూపిం చక పోవుటచే డాక్టరుగారు కూడా అధైర్యపడ్డారు. ఆయన "ఈ దేశపు శీతోష్ణస్థితిలో ఈమె వ్యాధి కుదిరేలాగున తనకు తోచుట లేదనిన్నీ, వెంటనే స్విట్జర్ లాండు శానిటోరియముకు తీసికొని వెడితే ఆ వీరభూమి శీతోష్ణస్థితి అనుకూలించునని తనకు తోచుచున్న దనియు అక్కడ తానే నెరిగియున్న యొక డాక్టరుకు వుత్తరమిచ్చి నెహ్రూగారితో శ్రీమతికమలానెహ్రూను వెంటనే అక్కడకు తీసికొని వెళ్ళవలసిన"దని సలహాయిచ్చారు.

డాక్టరుగారి హితవాక్యముల ప్రకారము జవహరులాలు మరునాడే కమలనూ అప్పటికి 8 ఏళ్ళ వయస్సుదైన తనకుమార్తె యిందిరాగాంధీ నెహ్రూను తీసికొని బొంబాయివెళ్ళి అచ్చటనుండి స్టీమరుమీద వెన్నీసు మీదుగా స్విట్జర్లాండ్ బయలుదేరారు. అంతకుముందే విదేశయాత్రకై బయలుదేరబోవుచున్న తన చెల్లెలు విజయ, ఆమె భర్త రంజిత్ పండితుడూ కూడా వారితో కలసి ప్రయాణం సాగించారు వారందరూ కలిసి స్విట్జర్లాండు వెళ్ళి జినేవా నగరంలోని శానిటోరియముకు తీసుకువెళ్ళి ఆ డాక్టరుగారికి తమ డాక్టరుగారిచ్చిన యుత్తరము చూపగానే ఆయన శ్రీమతి కమలా నెహ్రూను తక్షణమే చేర్చుకొని ప్రత్యేక శ్రద్ధతో చికిత్స ప్రారంభించాడు. ఆమెవ్యాధి పూర్తిగా నివారణ కావడానికి ఆరు మాసములు పట్టుతుందని డాక్టరుగారు చెప్పుటచేత అంతకాలమూ తానుగూడ అక్కడనే వుండిపోవలసి వచ్చింది.

కమల నానాటికి కోలుకుంటూ ఆనందోత్సాహాలతో నుండుట చేతను, సహజంగా సోమరిగా కూర్చునే స్వభావం కలవాడు కాక పోవుటచేతను, పదమూడు సంవత్సరాల అనంతరం మళ్ళీ వచ్చిన విదేశాన్ని తిరిగిమరొకమారు తిరిగేసి మరీ యింటికి వెళ్లాలనుకు న్నాడుజవహరుజీ.

మెల్లగా బయలుదేరి జర్మనీ మొదలైన దేశాలన్నీ వరుసగా పయనించి చూచి వెళ్ళినచోటనల్లా పాతపరిచయస్థులని, చెదురు చెదురుగా ఏనాడో ఆయాదేశాలువచ్చి స్థిరపడిపోయిన భారతీయు లనీ, గొప్ప రాజకీయవేత్తలనీ, పేరొందిన మహాకవులనీ కలుసు కొంటూ ఆయాదేశాల పరిపాలనా విధానాలన్నీ, తెలిసికొంటూ స్వల్పాధిసంఖ్యాకులగు సమస్తప్రజలకీ ఏయేదేశాలలో పరిపాలనలు

యెల్లాజరుగుతూవున్నదీ, కర్షక, కార్మిక జాతుల పరిస్థితు లెట్లున్నవీ, విశ్వవిద్యాలయాలలో విద్యావిజ్ఞానా లే యంతరువులలో నున్నది, సోషలిజం ఎలాసాధించబడిందీ, విప్లవాలు యేరూపంగా బయలుదేరి ఏగమ్యాలు యెట్లా చేరినదీ మొదలగు సమస్త సంగతులూ పూర్తిగా అవగాహన చేసుకొంటూ మన భారత దేశ పరిస్థితిని, పాలితపాలకుల పరిస్థితులను భారతీయసంస్కృతీ విజ్ఞానాలను ఆయాచోట్ల వుపన్యసిస్తూ, పత్రికలలో ప్రకటింపజేస్తూ సంచారం చేశాడు. ఆసంచారం వల్ల ఆయన ఎన్నో మంచివిషయాలు తెలుసుకొన్నాడు. అవి ముందుముందు మన దేశంలో ప్రవేశపెట్టి దేశాన్ని అభివృద్ధిలోకి తేవడానికి ఎంతో సహాయకారులయ్యాయి.

1926–1927 లమధ్య యూరప్‌లో వుండడముచేత నెహ్రూలో చాల మార్పువచ్చింది. ఆయనకి సోషలిజం అంటే యేమిటో పూర్తిగా అర్థమైంది. విశ్రాంతికోసమని విదేశాలువెళ్లినా ఆకాలాన్నంతను ఆర్థిక రాజకీయ సమస్యలని దీర్ఘంగా పరిశీలించడానికి వినియోగించాడు. ఫ్రాన్సు, యింగ్లండు, బెల్జియం, హాలెండు, జర్మనీ దేశాలలోను తుదకు సోవియట్ యూనియనులోనూకూడా పర్యటించి వచ్చాడు. బెల్జియం దేశపు రాజధానియైన బ్రసెల్సులో 1927వ సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన సామ్రాజ్యవాదుల వ్యతిరేక జాతుల మహాసభలో యిండియాతరఫున కాంగ్రెస్ ప్రతినిధిగా పాల్గొన్నాడు. అందుచేత ఆయనలో క్రొత్తవుత్సాహం, ఆశ రేకెత్తాయి. అందుకు శ్రీమతి సరోజినాయుడు తన సంతసాన్ని వెలిబుచ్చుతూ ''మీహృదయం మళ్లీవుత్తేజిత మవడానికినవయావన శోభితం కావడానికి సదవకాశం లభించింది.'' అని వ్రాసింది. యూరపులో వుండినప్పుడే నెహ్రూ గాంధీజీవితాన్ని వ్రాశిన మహాకవి

"గోమాగోలా" అను నాయనను కలుసుకొన్నారు. ఆసమయం లోనే మోతీలాలు నెహ్రూగారు కోడలిని చూచుటకై స్విట్జర్ లాండు వచ్చి అక్కడనుంచి ఎర్నెస్టులాలుయూ, తనూ కలిసి తాను మాస్కోలోవుండగా అక్కడకువచ్చి కలుసుకొన్నారు. వారు ముగ్గురు మాస్కోలో నున్నప్పుడే అక్కడ "బోల్షివిక్కు" దశమ వార్షికమహోత్సవం (రష్యావిప్లవవార్షికోత్సవం) జరిగింది. దానికి తండ్రీకొడుకులిద్దరూ సోవియట్ ప్రభుత్వం అతిథులుగా వెళ్లి అందులో పాల్గొన్నారు. అప్పుడు సోవియట్ప్రజలు వారికి ఘనమైన స్వాగత మిచ్చారు. వారక్కడ నాల్గుదినాలు మాత్రమే గడిపినప్పటికి ఎన్నో నూతనవిషయాలు తెలిసికొన్నారు. అప్పుడే వారికి సోవియట్ యూని యనుపట్ల ఎంతో అనురాగం గల్గింది. కమ్యూనిజంయొక్క పూర్తి మైన అర్థాన్ని తెలిసికొన్నారు. ఇంకో సోవియట్ స్నేహాన్ని యింకా పెంపొందించాలని కుతూహలంపడ్డారు.

1927వ సంవత్సరాంతాన్ని వారు తిరిగి భారతదేశం వచ్చాక భారతీయపత్రికలో సోవియట్ వారు తమకుగావించిన ఆదరాభి మానాలన్నీ వివరిస్తూ సుదీర్ఘమైన వ్యాసం "స్థూలమైన రూపురేఖలు మనోచిత్రాలు" అనే పేరుతో వరుసగా వారాలు ప్రకటించారు. అందులో రష్యన్లంటే వారికుండే ప్రగాఢమైన ప్రేమ, సానుభూతి, అనురాగం ఎల్లాంటివో వ్యక్తపరచారు. "అక్కడ భోగభాగ్యాలతో తులతూగే తెగ, కటికిదరిద్రంతో కుమిలిపోయే తెగ కంటికి కలి కాన్నికైనా కనబడరు. వర్గవ్యవస్థగాని, కులవ్యవస్థగాని అచ్చట మందు కైనాలేదు. సోవియట్ అధికారులూ, కమ్యూనిస్టు పార్టీసభ్యులూ అంతా నిరాడంబరజీవితాన్నే గడుపుతారు." అని స్పష్టంచేశారు. వారు నిరక్షరాస్యతని నిర్మూలించేందుకు చేస్తూవున్న కృషి చాలా

ఆశ్చర్యకరమైనది. అల్లాగే అల్పసంఖ్యాకుల సమస్యలని పరిష్కరించేందుకు వారనుసరించే పద్ధతిన్నీ, జెయిలు సంస్కరణలు, స్త్రీ పురుషుల సమానత్వానికి సాగిస్తూన్నకృషీ చాలా మెచ్చదగివున్నది. లెనిన్ మృతకాయాన్ని చూచి అందులోగోచరించే చిత్రమైన సౌందర్యం యింకా సజీవంగానే వున్నట్లే కనిపిస్తోందని మెచ్చుకొన్నారు.

ఇంతలో కమలానెహ్రూ ఆరోగ్యం బాగుపడినందున, స్వదేశం రావడానికి తిరుగుమొగం పెట్టి దారిలోవచ్చేటప్పుడు యింగ్లాండు దర్శించారు. సతీసమేతంగా, గయోపాఖ్యానంలో చిలకమర్తివారు చెప్పినట్లు "అదియే అయ్యమునా తరంగిణి" అను పద్యంలోవలె తన విద్యార్థిదశలో చూచిన, ఆడిన, పాడిన, చదివిన, నివసించిన, స్థలాలన్నీ శ్రీమతిగారికి చూపి ఆనందపరిచారు. తానూ పొందుతూ, ఇదివరకు తాను స్వదేశంలో బారిష్టరుగా పని చేసేటప్పుడు పనిచేసిన జమీందారీ కేసువొకటి అప్పుడు ప్రీవీకౌన్సిలులో విచారణ జరుగుతుండగా ఆకేసుకు లండన్‌లో న్యాయవాదియైన "సైమన్" దొరకోరికపై కేసువివరాలన్నీ ఆయనకి తెలియజెప్పాడు. అదేరోజులలో యింగ్లాండుమొత్తంమీద జరుగుతూవున్న కార్మికులసమ్మెలో వారు ప్రభుత్వాన్ని ఎల్లా యెదుర్కొంటున్నారో, తమకోర్కెల నెల్లా సఫలం చేసుకొంటున్నారో ఎంతో ఆసక్తితో గమనించాడు. ఆకార్మికులకున్న చైతన్యాన్ని చూచిచాలా విభ్రాంతుడయ్యాడు. అక్కడ నుంచి తాను సకుటుంబంగా బయలుదేరి స్వదేశానికి వచ్చేశారు. అవి 1927వ సం॥ నవంబరు డిసెంబరు నెలలు.

మద్రాసు కాంగ్రెస్ సభ.

లండనునుంచి తిరిగి కొలంబో వచ్చేసరికల్లా అఖిలభారత కాంగ్రెస్ మీటింగు మద్రాసులో జరుగబోతూవున్నదని తెలిసి అక్కడనుంచి సరాసరి మద్రాసువచ్చి చేరుకొన్నాడు సమయానికి. అందుకంతా బ్రహ్మానందం పొందారు. ఆసభలో జవహరులాలు చాలా తీర్మానాలు ప్రవేశపెట్టారు. అందుల్లోకల్లా ముఖ్యంగా చెప్ప వలసినవి విదేశీవ్యవహారాలకు సంబంధించినవిన్ని, సంపూర్ణజాతీయ స్వాతంత్ర్యం నెలకొల్పా లనడమూను. అవి కొందరికి యిష్టమున్నా కొందరికి లేకపోయినా మొత్తానికి అన్ని ఆమోదింపబడ్డాయి జవ హరుపట్టుదలవల్ల. ఆమద్రాసుమీటుంగు సమయానికి కాంగ్రెసులో చీలికలేర్పడడంవల్ల మద్రాసు అ. భా. కాం. కు ముందుగానే గాంధీ గారు రాజకీయాలతో సంబంధంవదలుకొని పైగావుండి ఖద్దరువ్యాప్తి హరిజనోద్ధరణ మొదలైనవాని అభివృద్ధికై కృషి చేస్తూన్నారు. అందుచేత ప్రస్థుతం సమర్థుడైన రాజకీయనాయకునికోసం కాంగ్రెస్ పరితపిస్తోంది. ఆకారణంచేత లండనునుంచి జవహరులాలు సకా లానికి తిరిగిరావడం అందరికీ బ్రహ్మానందం కలిగించింది. ఆయన్ని అందులో ప్రవేశపెట్టడంకోసమే ఆయనపెట్టిన తీర్మానాలనల్లా ఏదో విధంగా సరిపెట్టుకొని ఆమోదించారు. ఆకీలకమంతా ముందుగా జవహరుకు తెలియదు. ఆసంవత్సరము అఖిలభారతకాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగా జవహరును అందరూ పట్టుబట్టి నిలబెట్టారు. అపుడు నెహ్రూ అధ్యక్షతక్రింద కాంగ్రెస్‌కార్యాలు జరిపేందుకు హిందూస్థాన్ సేవాదళంకూడా యేర్పరిచారు. ఆసంవత్సరం ఆయన ఘనమైన కృషిచేసి జాతీయోద్యమానికి నూతనజీవం పోశాడు. జవ హరు అఖిలభారత సంపూర్ణజాతీయస్వాతంత్ర్యం తీర్మానించి ఆమో

దింపజేసినందుకు తర్వాత గాంధీగారు ఆయనను చాలా మందలించారు. కాని నెహ్రూ తనపట్టుదల వదలలేదు. గాంధీకొన్నాళ్ళకు నింపాదిగా ఆతీర్మానంలోని మంచిచెడ్డలను వ్యాఖ్యానించి చెప్పి తనశిష్యుని మొత్తానికి తనవైపు త్రిప్పుకొన్నాడు.

మద్రాసు మహాసభానంతరం జవహరులాలు దేశం నలుతట్టులా సంచారంచేసి అనేకసభలలో వుపన్యసించాడు. అనేకరాష్ట్ర సభలకి అధ్యక్షస్థానా న్నలంకరించాడు. సోషలిజాన్ని గురించి గంభీరోపన్యాసాలిచ్చి కార్మికవర్గానికంతకూ ప్రేమపాత్రుడయ్యాడు. జవహరుకు చెప్పకుండగానే అఖిలభారత ట్రేడ్‌యూనియనువారు ఆయనను అధ్యక్షునిగా యెన్నుకొన్నారు. జవహరు ఈపర్యాయము జాతీయపోరాటాన్ని కొత్తపంథాని నడిపించి తీవ్రంగా సోషలిస్టు పద్ధతికి మార్చాడు. ఆయన పోరాటం కేవలమూ రాజకీయమైనది మాత్రమే కాకుండా ఆర్థిక సంబంధమైనది కూడా కావడముచేత యువకులందరి హృదయాలనూ ఆకర్షించి వారందరికీ నాయకుడు కాగలిగాడు, వారందరినీ కార్యరంగంలోకిదూకింపగల్గాడు. అందుకు అప్పటిదేశం యొక్క కాలపరిస్థితికూడా తోడుపడింది. భారతదేశమంతటా కార్మికులలో అశాంతి జ్వాలలు ప్రజ్వరిల్లాయి. ఆవిధంగానే రైతాంగంలోకూడా అసంతృప్తిజ్వాలలు రేగి దేశాన్నంతనీ కుతకుతలాడించింది.

సరిగ్గా ఆదినములలోనే గుజరాత్‌లోని బార్డోలీజిల్లాలో భారతప్రభువులు భూమిశిస్తులను యింకా పెంచడంవల్ల రైతులంతా మండేమంటలో కిరసనాయిలు పోసినట్లు వొక్కమారుగా గప్పుమన్నారు. వారందరిని సక్రమమార్గములోకి మళ్ళించేందుకు శ్రీవల్లభాయిపటేలుగారు తక్షణం రంగంలోకి దూకి నెహ్రూతో కలిసి

స్వతంత్ర భారత దేశానికి చక్కని రూపు రేఖలు దిద్దారు. బార్డోలీలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా తక్షణమే పన్నులనిరాకరణాన్ని శ్రీపటేలే ప్రప్రథమంగా లేవదీశాడు. గాంధీకూడా ఆచర్యను దీవించాడు. దాన్ని అణచడానికి ప్రభుత్వం కఠినచర్యలు జరిపింది. అసంఖ్యాకంగా జనాన్ని అరెస్టులుచేసింది. రైతుల భూములని బల వంతంగా స్వాధీనంచేసుకొంది. ఐనా పటేలు జంకలేదు. ఆయన "మనభూమిని యింగ్లాడు మోసుకుపొమ్మనండి" అనికూడా హేళన చేశేవాడు. వారిచర్యలు చూచి, వీరోచితంగా బార్డోలీలో జరిగిన సత్యాగ్రహపోరాటప్రభావం దేశమంతటా వ్యాపించి క్రమంగా జమీందారులకీ రైతులకీ మధ్య జరిగిన పోరాటానికి కూడా దారి చూపింది. ఇరుపక్షాలకీ మధ్య దారుణాలు చెలరేగకుండా వారికి తోడై కాంగ్రెస్ జాగ్రత్తపడింది.

కార్మికరంగంలో కూడా యిదే మాదిరిగా మారింది. పెక్కు పారిశ్రామిక కేంద్రాలలో సమ్మెలు వాకౌట్లు జరిగాయి. ఇది క్రమ క్రమంగా మీరట్‌కుట్రకేసులో తారస్థాయి నందుకొంది. అందులో నిందితులైనవారి సహాయార్థం నెహ్రూ స్వయంగా విరాళాలు పోగు చేసి న్యాయస్థానంలో వాదించేందుకు న్యాయవాదులకు ఖర్చు పెట్టారు. మీరట్‌కుట్రకేసులో చాలమంది నిందితులు కమ్యూనిస్టులు. కార్మి కులలో క్రొత్తవుద్యమానికి నాయకత్వం వహించే వాళ్లే చాలచోట్ల హింసాకాండలు జరిపారు. అందులో చాలమంది బ్రిటిషు అధికారులు చంపబడ్డారు. ఆంగ్లేయ వున్నతాధికార్లు ప్రయాణంచేస్తూ వున్న రైలును పడగొట్టారు. భీషణ చర్యలు జరిపారు. అందులో భగత్సింగ్ అను నాతడు మహావీరుడుగా అవతరించి పెద్దపేరు సంపాదించి దేశ మంతటా మారుమోగించాడు. యథార్థం చెప్పవలసివుంటె కొంచె

ముగా దౌర్జన్యాలు జరిగినా మొత్తానికి చాలవరకు అహింసామార్గాన్నే జరిగింది.

సైమన్ కమీషను వారి రాక

మద్రాసుకాంగ్రెస్ సభను పూర్తిచేసి యింటికి వచ్చేసరికల్లా ఢిల్లీలో హకీము అజ్మల్‌ఖాన్ గారు కాలధర్మము పొందారని తెలిసింది. ఆవార్త జవహరుకు చాల విచారము కలిగించింది. ఎంచేతనంటే ఆయనకు తనతండ్రిగారికీ చాలా స్నేహము. అజ్మల్‌ఖాను గారు పాత మొగలాయి పద్ధతులలో పెరిగిన పరిష్యను దేశపు గొప్ప యింటిబిడ్డ. ఆయన ఆచారవ్యవహారాలన్నీ నవాబుదర్జాలో నుండేవి. గొప్ప సనాతనుడు. వారికుటుంబము వారెప్పుడూ రాజకీయ వాసన లేని ఘనవైద్యులు. ఘోషాసంప్రదాయకులు. ఈయన కూడ మోతీలాలుగారివలె దర్జాకె హుందాతనానికి, పేరు పొందినవారు. అందుచేతనే వారిద్దరికి అత్యంతమైత్రి ఈయనకూడ వైద్యులలో ఘన కీర్తి నార్జించారు మోతీలాలుగారుకాని జవహరులాలుగారుకాని ఢిల్లీ వెళ్ళారంటే వారిదే ఆతిథ్యము.

పంజాబువధలు, ఖిలాఫత్‌సమస్య అయనని యెక్కువగా సంచలింపజేశాయి. ఆయన అసహాయోద్యమాన్ని ఆమోదించాడు. కాంగ్రెస్సుకొక వరప్రదాత అయ్యాడు. పాత సంప్రదాయాలకీ కొత్తసంప్రదాయకులకీ మధ్య సామరస్యము చేకూర్చాడు. హిందువులను ముస్లిములను చాల సన్నిహితము చేయుటకై కృషిచేసి చాల వరకు జయము పొందాడు. హిందూమహమ్మదీయ విషయాలలో ఆయన సూచనలే మహాత్ముడికి శాసనతుల్యములుగా నుండేవి. ఆయన వొకమారు అఖిలభారత కాంగ్రెసు మహాసభకు అధ్యక్షతకూడ వహించి చాల సమర్థవంతంగా నిర్వహించాడు. మృదుమధుర వాక్కులతో హాస్యమును మేళవించి మాటాడుస్వభావము గలవాడు.

ప్రత్యేకము ఆయన కుటుంబానికి ఘోషాపద్ధతి అంతగా పాటింపు లేదు. స్త్రీలు స్వేచ్ఛ పొందితే నేగాని ఏ జాతిగాని యే దేశము గాని అభివృద్ధి పొందజాలదని ఆయన విశ్వాసము. అందుచేత నే ఆయన జవహరులాలుకు దీనిని గురించియే నచ్చజెప్తూ పూర్వం టర్కీ దేశపు స్త్రీలు తమస్వాతంత్ర్యపోరాటంలో నహించిన పాత్రను యెంతో శ్లాఘిస్తూ చెప్పేవాడు. కెమల్ పాషా యీ టర్కీ స్త్రీల వలన నే స్వాతంత్ర్యము సాధించగలిగాడని చెప్పేవాడు. అటువంటి మహాపురుషుని అస్తమయం కాంగ్రెస్ కెంతో లోపం కలిగించింది.

1928 వ సంవత్సరం భారతచరిత్రలో చాలా ముఖ్యమైనది. అంతవరకూ లేనివి పెద్దపెద్ద పట్టణాల్లో యువజనకాంగ్రెస్ సంఘా లెన్నో యేర్పడ్డాయి. కార్మికసంఘాలు కూడా అపారంగా వెలి శాయి. వాని యన్నింటిలోను ఎన్నెన్నో సభలు జరిగాయి. స్వారా జ్యాన్ని గూర్చి చర్చలు వినిపిస్తూ వుండేవి.

ఇక్కడి పరిస్థితు లిల్లా వుంటూండగా విదేశాలన్నీ బ్రిటిషు వారిని "హిందూ దేశానికి స్వరాజ్యం యెందుకు యివ్వారు కారు?" అని ప్రశ్నించేవి. వాటికి బ్రిటిషుప్రభుత్వంవారు "హిందూ దేశానికి స్వరాజ్య మివ్వడమంటే మాటలుకాదు. అక్కడ యెన్నెన్నో తెగలు యెన్నెన్నో పార్టీలు ఎన్నెన్నో మతాలూ వున్నాయి. వారిలో వారికి ఐకమత్యం లేదు. అవన్నీ కుదుర్చుకొని ఏదేనా ఒక రాజ్యాంగ విధానాన్ని వాళ్లేర్పరచుకొని వచ్చి అడిగితే యివ్వమన్నామా? అది వాళ్ళలోపమే కాని మాది యెంతమాత్రమూ కాదు" అని సమా ధానాలు వ్రాస్తూ వుండేవారు పత్రికల్లో.

అదంతా నిజమేయేమో అదీ చూద్దామని మనవారు అన్ని పక్షాలూ యేకమై నాయకులందరూ కలిసి భారతదేశాని కొక

రాజ్యాంగ విధానాన్ని రూపొందించుదామనీ పార్టీల నన్నింటిని ఐక్య పర్చుదామని జవహరులాలుగారు అహర్నిశలు చాలా శ్రమపడ్డారు.

1919వ సం॥పు ప్రభుత్వ చట్టాన్ననుసరించి హిందూదేశపు రాజ్యాంగవిధానాన్ని పదేసియేళ్లకొకమారు మార్పుచేస్తూవుండే ఆచారముంది. అదంతా లాంఛనప్రాయమూను నట్టిహంగామూ మాత్రమేనూ. దానికి ఏమేమి సభ్యులుకలిసి ఆలోచించి చేయాలని చట్టం అది వారియిష్టానుసారంగా నడవడానికి అందరినీ ఆంగ్లిదేశాన్నుంచే రప్పించి చిత్తానుసారం ఏవేవో మార్పులు, చేర్పులు, కూర్పులూ చేసుకొని ఆఖర్చంతా మననెత్తిని రుద్దుతూం టారు. ఇప్పుడు అనగా 1928 లో దానికోసం ఏడుగురు బ్రిటిషుదొర లతో నొకసంఘం యేర్పడింది. దానికి "సర్ జాన్ సైమన్" అను నాయన అధ్యక్షుడు కనుక ఆ సంఘానికి "సైమన్ కమీషన్" అని పేరుపెట్టారు. ఇక ఆ సంఘంలో నొక్క భారతీయుడూ లేనప్పుడు అందులో భారతీయులకు ఏమి సదుపాయాలు జరుగుతాయి. ఆసంఘం యింగ్లాండులో బయలుదేరింది. ఆవార్త తెలిసిందే తడవుగా భారత దేశంలోని అన్నిపక్షాలవారు ఏకమైపోయి చర్చించుకొని సైమన్ కమీషనుని బహిష్కరించాలని తీర్మానించుకొని యావద్భారతానికీ అందించారు ఆవార్త. 'సైమన్ కమీషను వస్తే యెవరమూ అభినం దించవద్దు. ఆహ్వానించవద్దు. వారు యీ దేశంలో తిరుగుతూవుంటే "సైమన్ గోబాక్" అనే నినాదాలు రాజవీధుల కర్ణంగా కట్టండి. మన వాలంటీర్లంతా నల్లజండాలు పట్టుకొని "సైమన్ గో బాక్" అనే నినాదాలు చేయండి.' అని అందరికీవార్త లందించారు జవహరుగారు. పెద్ద పెద్ద నాయకులంతా పట్టణాల్లోనూ, నగరాల్లోనూ కాంగ్రెస్ వాలంటీరు దళాలకి నాయకత్వాలు వహించారు, ఎక్కడా దౌర్జ న్యాలు జరగకుండా చూడడానికి.

సైమన్ కమీషను లాహోరుకు వచ్చేసరికి వేలాది కాంగ్రెసు వాలంటీర్లు నల్లజెండాలు పట్టుకొని యెదురై "సైమన్ కమీషన్ గో బాక్" అనే నినాదాలు చేశారు. ఆసంఘానికి లాలా లజపతి రాయిగారు నాయకులై ముందు నిల్చారు, రోడ్డుప్రక్కని. ఇంగ్లీషు వాళ్లకి చాలా కోపంవచ్చింది. ప్రజలు ఈ నినాదము తప్ప యితర గందరగోళం యేమీ చేయటము లేదు. అప్పుడొక యింగ్లీషు పోలీసు దళం వచ్చి యీ వాలంటీర్ల నందరనూ లాఠీ చార్జీ చేయడం ప్రారంభించారు. 'ఎన్ని దెబ్బలు కొట్టినా సహించుతూన్నారే కాని వొక్కడూ యెదురుకోలేదు. చలించనూ లేదు. అంతకంతకు నినాదాలు మిన్ను ముట్టుతూన్నాయి. అప్పుడొక యింగ్లీషు సార్జంటు చరచరా లజపతి రాయిగారిమీదకు వచ్చి లాఠీతో ఆయన ఛాతీపై బలముగా కొట్టాడు. కసితీరే పుచ్చుకొని వాడి లుంగ్లాలు తేలే లాగ గట్టిగా కొట్టాడు. ఆయన పురుషుడు వృద్ధుడవడంచేతనూ, అసలే హృద్రోగంతో బాధపడుతూన్న వాడవడంచేతను ఆఘాతాలకి తట్టుకోలేక పోయాడు. చూచిన వాళ్ల కళ్ళ వెంబడి నీళ్లు కారాయి. అంతటి మహానాయకుణ్ణి అల్లాగ కొట్టడం భారతజాతికంతకీ పరాభవంగా తోచింది. ఆ మహానుభావుడు పళ్లెత్తుకుంటూ అన లేదు చలించ లేదు గుండెలమీద తగిలిన దెబ్బలకి తట్టుకోలేక క్రిందబడిపోయాడు. వెంటనే వాలంటీర్లు ఆయనను ఆస్పత్రిలో చేర్చారు. ఆసందర్భమంతా చూచిన వొక విప్లవకారుడు ఆ సార్జంటును తుపాకీగుండు వాడిమీద కసి పట్టాడు. దెబ్బకు దెబ్బతీయాలని యెప్పటికైనానని మరికొద్ది దినాలకే లజపతిరాయిగారు మరణించారు.

విప్లవకారులందరు దెబ్బకు దెబ్బతీయ్యాలనే సిద్ధాంతం గలవారు. వీళ్ళు ఆకాలంనాటికే మహోద్యమాల్లో ప్రతిమే స్థాపించబడినా దీనియందు

మితవాదులకు గాని అతివాదులకుగాని తుదకి కమ్యూనిస్టులకిగాని యెవరికీ అంతగా నచ్చలేదు వారి ఆశయంకూడ భారతజాతి స్వాతంత్ర్యసిద్ధికోసమే అయినా దౌర్జన్య సిద్ధాంతం. ఇందులోని వారంతా మధ్యమాధమ తరగతులవారైనప్పటికి గొప్పవిద్యావంతులు. మంచి సాంకేతికవిద్యానిపుణులు, యువకులు. "రాబిన్ హుడ్ ది ఫేమస్ వుడ్డు ఫారెస్టులాగనూ" ఛత్రపతి శివాజీవలెను ఎక్కడవుంటారో ఎల్లావుంటారో అంతు తెలియనీయరు. వారి దౌర్జన్యాన్ని కూడా అధర్మాన్ని అణచడానికీ దుష్టబుద్ధులకి సద్బుద్ధి పారంచెప్పడానికి వుపయోగిస్తారు ఈ సైమన్‌కమీషను కాలానికి వారికి భగత్సింగనే యువకుడు నాయకుడై నడుపుతున్నాడు.

ఆనాడు లాహోరులో లజపతిరాయ్‌గారిని ఆవిధంగా నిర్దాక్షిణ్యంగా బాదిన ఆంగ్లసార్జంటును కళ్ళారా చూచాడు ఆమూకలోనుండి. అంతే ఆనాటినుంచే ప్రారంభించాడు తెల్లదొరల శాస్త్రీలు తీసెయ్యడానికి ఆంగ్లవుద్యోగులు ప్రయాణిస్తూన్న రైలును తలక్రిందులుగా పడగొట్టించేశాడు. గుండెలు చేతబట్టుకొని రైఫిళ్ళు జేబుల్లో పెట్టుకునే యీావల మసులుతున్నారు తెల్లవారు. మరి ఆటెర్రరిస్టులు కనిపిస్తేగా. ఏచాటునుండో వాళ్ళపని వాళ్లు కావించుకు పోయారు. లాలాజపతిరాయిని చావగొట్టిన ఆంగ్లసార్జెంటు గుండెల్లోనే చొచ్చుకు పోయాయి తుపాకీ గుళ్లు. మళ్ళీ మంచినీళ్లైనా అడక్కుండా పరలోకాన్ని చేరుకొన్నాడు. మొత్తంమీద పోలీసులాత న్నెలాగైతేనేమి కృత్యాద్యవస్థమీద పట్టుకొని జెయిల్లో పెట్టారు. కాని అతను ఈషణ్మాత్రమూ జంకలేదు. వానిమొగాన కసిదీర్చుకొన్నా నంతే చాలు నన్ను తృప్తేగాని విచార రేఖలేలేవు. భగత్సింగుతోబాటు నతని సహచరుడు జతీంద్రనాద్ దాసునిన్నీ

జైల్లో వీరికి తగిన సదుపాయాలు చేయని వారిద్దరు ప్రభుత్వాన్ని
కోపించి నిరాహారం దీక్ష పట్టారు. కాని ప్రభుత్వం యేమీ పట్టించుకో
లేదు. ఆవిధంగా వారు అరవై యొక్క దినము నిరశన వ్రతము
సాగించిన తర్వాత జతీంద్రనాథ్ మరణించారు. వారి నిరాహార
దీక్షా కాలంలో శ్రీ జవహరులాలు జైలులోని వారితో సంప్ర
తించి వచ్చారు. వారు చేసిన పనులేవీ ధర్మ విరుద్ధాలుగా తోచ
లేదు. సాధన విధానాలు మాత్రమే వ్యత్యాసం. అని జవహరు
చెప్పారు. ఈ సంఘటనతో భగత్సింగు పేరు ఆసేతుహిమాచల
పర్యంతం ఆనోట్లల్లో మారుమోగి పోయింది.

సైమను కమీషను లహోరు పర్యటించి పిమ్మట లక్నో
వెళ్ళారు. అక్కడి వాలంటీరుదళానికి శ్రీ నెహ్రూ నాయకత్వం
వహించారు. అక్కడకూడా లాఠీ చార్జీ జరిగింది. ఇదివరలో జవహరు
లాలు జైలువాసమే కాని లాఠీ దెబ్బ లెరుగరు. కాని యిక్కడ
ఆ లోపముకూడా తీరిపోయింది. అందరితో బాటూ ఆయన్ని కూడా
గట్టిగా లాఠీప్రయోగించేశారు. అయితే నెహ్రూ యవ్వనంలో
వుండడంచేత ఆ దెబ్బలు తట్టుకోగలిగారు. లక్నోలో జరిగినట్లే అలహా
బాదులో జవహరులాల్ తల్లి స్వరూపరాణిని కూడా లాఠీ చార్జీ
చేశారంటే ఇంక యెవరిని విడిచి పెడతారో ఆలోచించండి. ఆ
పోలీసులలో భారతీయ పోలీసులు కూడా కొందరున్నారు. వారు
మాత్రం భారతీయులని లాంఛన ప్రాయంగా టిప్, టప్, మనిపించి
దాటుకుపోతూవుండేవారు. ఈ ఆంగ్లేయులకి మాత్రం జాలి జంకూ
ఎక్కడిదీ? వారి బలంకొద్దీ బాదేవారు.

ఈవిధంగా సైమను బృందం దేశంలో ఎక్కడికి వెళ్ళినా
ఈపరాభవమే జరిగింది. ఇంక వారు తాము వచ్చినపని చేయ
కుండానే ఓడయెక్కేశారు.

ఈ విధంగా సైమన్ బృందానికి వ్యతిరేక ప్రదర్శనలు చేస్తే బలమైన గాయాలు తగిలినవారిలో గోవిందవల్లభ పంతు (పిదప స్వరాజ్యం వచ్చేక మనకి 'హోం మంత్రిగా పనిచేశారు', అను నాయన ఒకరు ఆ సంఘటనలు జరిగిన వెంటనే గాంధీమహాత్ముడు జవహరుకు యిల్లా వ్రాశారు.

"నా ప్రియమైన జవహర్,

నా ప్రేమపూర్వక ఆశీస్సులు. అంతా చాలా ధైర్యంగా జరిగినందుకు సంతోషం. నీవింకా యెన్నో సాహసవంతమైన పనులు చేయవలసి యున్నావు. భారత దాస్యవిముక్తికి భగవంతుడు నీకు దీర్ఘాయు రారోగ్యాలు ప్రసాదించుగాక.

వార్ధా }
3-12-28 } నీ
బాపు

కార్మికవర్గాలలో కూడా దేశభక్తి పెంపొందాలని జవహరు యెక్కువగా కష్టపడ్డాడు. ఆయేడే జాతీయ ట్రేడ్‌యూనియను ఆయన్ను తమ అధ్యక్షుడుగా ఎన్నుకొన్నారు. కార్మిక నాయకుల్లో కూడా కాంగ్రెస్ కమ్యూనిస్టు భేదాలుండి వొకరినొకరు విశ్వసించే వారుకారు.

ఈలోగా హిందూ ముస్లిం సమైక్యతకోసం గట్టి ప్రయత్నాలు సాగిస్తున్నారు. అందుచేత ఆసంవత్సరం అఖిల పక్ష సమావేశం ఆగస్టునెలలో లక్నోలో యేర్పాటు చేశారు. అదే సమయంలో ముస్లింలీగువారు కూడా తమ సభను ఆ వూళ్ళోనే వేరే పెట్టు కొన్నారు. ఆఖరున వుభయపక్ష నాయకులూ అ యఖిల పక్ష సమా

వేశంలో కలిసి పనిచేశారు. ఎంతో దీర్ఘంగా నెహ్రూ నివేదికను గూర్చి అంతా చర్చించుకొని చివరికి అందరూ దానిమీద సంత కాలు పెట్టారు. ఈ చర్చల్లో అందరినీ సమ్మతి పరచడానికి మోతీ లాలుగారు చాలా శ్రమపడ్డారు. అందులో తుదకి అధునివేశప్రతి పత్తి లక్ష్యంగా పెట్టుకొని ఆ నివేదికను తయారు చేయడంచేత ఆ సంగతి జవహరు కెంతమాత్రమూ నచ్చలేదు, ఆ చర్చలకూ ఆనివేదికకూ కూడా చాలా దూరదూరంగా వుండేవాడు. గాంధీ ఈసంగతిని కనిపెట్టి యువతరంలో జవహరుప్రభావం యెరుగున్న వాడౌటచేత ఆతని సహజపాత్ర నిర్వహింపబడేందుకు అనువుగా గాంధీ జవహరుని కాంగ్రెస్ అధ్యక్షునిగా నిర్ణయించాడు. ఆరీత్యా సంపూర్ణ స్వరాజ్యంకోసం పిలుపు యివ్వడానికి జవహరుకు అవ కాశం లభించింది.

నెహ్రూ కమిటీ రిపోర్టు

కాంగ్రెస్సువారు దేశములోని అన్నిపక్షాల మతాల జాతుల వారిని 1928 లో ఢిల్లీలో సమావేశపరచి వారందరిని సంఘటితపరచ డానికి ఆకార్యభారాన్ని నెహ్రూలు యిద్దరూ వహించారు. మోతీ లాలుగారు ఆసభకి అధ్యక్షులుగావున్నారు. జవహరులాలుగారు ఆల్ యిండియా కాంగ్రెస్ కు కార్యదర్శులుగా వున్నారు. ఆకారణాల చేత యీకార్యభారమంతా ఆ తండ్రీకొడుకులమీద పడింది.

ఆసందర్భంలో వారిద్దరూ చేసినకృషి అపారమైనది. పంజా బులో కులతత్వాల పట్టుదల మత తత్వాల పట్టుదల కూడా వున్నాయి. వారందరిని శ్రీమోతీలాలుగారు తమ వాకచక్యమంతా వినియోగించి అందరినీ వొకదారికి తీసుకురాగలిగారు. తూర్పున అయోధ్యలోనూ ఇంకా కొన్ని చోట్ల చూడబోతే జమీందారుల

పట్టుదల రైతుల పట్టుదల యింకా దేశంలో నలుమూలలా వున్న కార్మిక జనం పట్టుదల యివన్నీ వచ్చాయి. వీటి యన్నింటితోనూ శ్రీ జవహరు యిదివరకే చాలా సన్నిహితం కలిగివున్న వాడగుటచే తనబుద్ధినంతనీ వినియోగించి వారందరికీ నచ్చచెప్పి అందరినీ వొక దారిని తీసుకువచ్చారు. ఇంక మిగిలినవి అతిమితవాద పక్షాలవారూ కాంగ్రెస్ కమ్యూనిస్టుపార్టీలవారూను. ఇంక వీరినందరినీ, రాజకీయ దృక్పథంలో అందరికి స్వరాజ్యం రావాలనే వుంది కనుక వారిని సంఘటితపరచడం తేలికయే అయింది. మొత్తానికి అంతా ఏకమై చర్చించుకొని ఏకనిర్ణయానికి వచ్చిన తర్వాత మితవాదులు "ఏదో వొక విధంగా కొంత స్వాతంత్ర్యం ముందు చేపట్టితే సంపూర్ణస్వరాజ్యం తర్వాత పుచ్చుకోవచ్చు ఇప్పుడే సంపూర్ణంగా యిచ్చేయ్యండీ అంటే అందుకు వాళ్లు (ప్రభువులు) ఏవో కొన్ని మిషలుపెట్టి అసలే లేకు పొమ్మంటారు. కనుక ప్రస్తుతానికి అధినివేశప్రతిపత్తినికోరదాం అన్నారు. అందుకు మోతీలాలుగారూ సుముఖులే అయ్యారు. కాని జవ్హారుకు అది యెంతమాత్రమూ యిష్టంలేక పోయింది. తాను అతివాది అవడంచేత. అప్పుడు గాంధీ మొదలైన పెద్దలంతా ఆలోచించి "1929వ సంవత్సరాంతంలోగా ఈరిపోర్టులో చెప్పబడ్డప్రకారం రాజ్యాంగాన్ని ప్రభుత్వం అమలుపరచకపోతే సంపూర్ణస్వరాజ్య సాధనయే కాంగ్రెస్ ముఖ్యాశయము" అని దానిలో వొకసవరణ పెట్టించి ఆ వుభయులని సమ్మతింపజేశారు. మొత్తానికి యిది అంతా నెహ్రూల యిద్దరివల్ల రూపొందించబడింది కనుక దీనికి "నెహ్రూ కమిటీరిపోర్టు" అని నామకరణం చేశారు.

ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్


భారతదేశానికి కార్మికులూ కర్షకులూ మూలాధారమని జవహర్‌లాలు గ్రహించాడు. భారతదేశ సౌభాగ్యము అంతా

కార్మికులమీదనూ కర్షకులమీదనే ఆధారపడి యున్నది. అందుచేత ఆయన పట్టణాలలోను పల్లెల్లోను అనేకసమావేశాలు జరిపి వారందరిని వేరువేరు సంఘాలుగా యేర్పరచి పేదప్రజల నుద్ధరించేందుకు చాలా కృషిసల్పాడు. వారి లోపాలోపాలను చాలవరకు సవరింపజేస్తూ వారి కోర్కెలను తీర్చేందుకు ప్రభుత్వంతోను జమీందారులతోను యింకా వాటికి వాటికిసంబంధించిన వారందరితో పోరాడి ఆపేదకర్షకులకార్మికుల కోర్కెలు నెరవేర్చేందుకు జవహరు దీక్షవహించాడు. 1928లో బీహారురాష్ట్రంలో "ఝరియాలో" ట్రేడ్ యూనియను కాంగ్రెస్ వార్షిక సభ జరిగింది. అందులో నూతన సంవత్సరానికి జవహరును అధ్యక్షునిగా యెన్నుకొన్నారు. నాటినుంచి ఆయన వారిసభలలో సామ్యవాదసిద్ధాంతాన్ని ప్రచారంచేయడం ప్రారంభించాడు. కార్మిక నాయకులలో కొన్నాళ్లకి కమ్యూనిజం అంటుకొంది. దానితో వారు అక్కడక్కడ సమ్మెలు చేయ నారంభించారు. దాని ఫలితంగా చాల మంది కార్మిక నాయకులు అరెస్టులు చేయబడ్డారు. వారిమీద ఆ విధంగా పెట్టబడ్డ కేసులలో మీరట్ కుట్రకేసు చాలా ముఖ్యమైనది. ఆకేసు సందర్భంగా అసంఖ్యాకంగా నిరాధారులైన పేదప్రజలపై కఠినశిక్షలు విధించబడ్డాయి. ఆసంగతి తెలుసుకొన్న జవహరుకు మనసు నీరైపోయింది. వారి తరఫున కోర్టులో వాదించేందుకు "డిఫెన్సు కమిటీ" నొకటి యేర్పాటుచేసి అందులో తనతండ్రిగారిని కూడా వొక మెంబరుగా ఏర్పరచి, దాని ఖర్చులకై జవహరు దేశం నలుమూలలా తిరిగి ధనంపోగుచేసి ఖర్చుపెట్టాడు. ఆకమిటీకి సహాయ పడే నిమిత్తం 1929 వ. సం॥లో నాగపూరులో ట్రేడ్ యూనియను కాంగ్రెస్ వార్షికసభను జరిపించాడు. జవహరే దానికి అధ్యక్షత వహించి కార్యక్రమాలన్నీ అతి నైపుణ్యంతో జరిపించి కార్మికులంద రికి అమూల్యమైన సలహాలిచ్చాడు.

కాంగ్రెసు అధ్యక్షత

1929వ. సంవత్సరం డిసెంబరు నెలలో లాహూరులో జరిగిన అ. భా. కాం మహాసభకి పండిత జవహరులాల్ నెహరూ ప్రథమంగా అధ్యక్షతపీఠా న్నలంకరించాడు అప్పటికి జవహరుకు 40వ. యేడు అంత చిన్నవయస్సులో అఖిలభారతకాంగ్రెస్ మహాసభకి అధ్యక్షు డైనవారిలో కూడా యితడే ప్రథముడు కూడాను. ఆవిధంగా ఎన్ని కవడం జవహరుకు సుతలామూ యిష్టములేదు. కాని గాంధీగారికి ఏమి ఆగ్రహం వస్తుందో అని భయపడి వూరుకున్నాడు. తన కుమారు డామహాసభకి అధ్యక్షుడవడం మోతీలాలుగారికి బ్రహ్మానందమైనది. జవహరు అధ్యక్షపీఠాన్ని అలంకరించిన తక్షణమే మోతీలాలుగారు ఆనందంపట్టలేక వొకపూలమాలను గబగబాపట్టుకొని ముందుగా వెళ్లి తన కుమారుని స్కంధాన్ని అలంకరించి జలజలా ఆనంద బాష్పాలు రాల్చాడు. తన జీవితములోనే తన కుమారుడు తనకన్న గొప్ప వాడవడంచూస్తే యేతండ్రి ఆనంద పులకితుడు కాకుండా వుండగలడు!

1929 సం॥ అ. భా. కాం. మహాసభ లాహోరులోజరిగినది. ఈవొక్క విషయములోనే కాక చాలా విషయాలలో ప్రాముఖ్యత వహించి చారిత్రక ప్రసిద్ధి కాంచింది. జవహరులాలు అధ్యక్షోప న్యాసములో ఎన్నోనూతన విషయాలు చెప్పాడు. వాటిలో (1) రష్యా సోవియట్ విధానం మన భారతదేశానికి సరిపడదని సహేతుకముగా Socialism చెప్పి యిక్కడ సోషలిజ సిద్ధాంతమే తగియున్నదని నిర్ణయించుట (2) సంపూర్ణ స్వరాజ్యాన్ని సాధించి తీరాలనిచెప్పినవి కూడా చాలా ముఖ్యమైనవి. ఇంకా గాంధీ నాయ కత్వాన స్వాతంత్ర్య యుద్ధం ప్రారంభమైంది.



ఆల్ ఇండియా కాంగ్రెస్ - ప్రెశిడెంటు నెహ్రూ.

జవహరులాలుగారు యిచ్చిన ఆ మహాగంభీరోపన్యాసానికి ప్రజలంతా అద్భుతాశ్చర్య చకితులైపోయారు. తాడో పేడో యీ దెబ్బతో తేలిపోవాలని అందుకు మనమంతా స్వాతంత్ర్య సమరానికి సిద్ధపడాలని చెప్పేసరికి జనానికి వొళ్లూ జలదరించాయి. ఉద్రేకోత్సాహాలు పొంగిపొరలాయి. ప్రజల హర్ష నినాదాలు చూస్తే “వీళ్లంతా ఇప్పుడే యే దౌర్జన్యాలకి ప్రయత్నిస్తారో” అన్న భయం కూడా వేసింది జవహరుకి. అయినా అది అనివార్యం. సాధ్యమైనంత వరకు అల్లా జరగకుండా చూచుకొనే భారం కాంగ్రెసు నాయకులదే.

కలకత్తా మహాసభలో తీర్మానించి పంపిన నెహ్రూరిపోర్టును ప్రభుత్వం అంగీకరించలేదు కనుక సంపూర్ణ స్వరాజ్య సాధనమే భారతీయుల లక్ష్యమని ఆ లాహోరు సభలో మహాత్మా గాంధీ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఏ కొద్దిమంది సభ్యులో సమ్మతించకపోయినా మొత్తానికా తీర్మానము ఆమోదింపబడింది. సంపూర్ణ స్వరాజ్య సాధననిమిత్తం గాంధీజీ నాయకత్వాన శాసనోల్లంఘన ప్రారంభించబడటానికి 1930 వ. సం॥ జనవరి 26 వ తేదీ నిర్ణయించబడింది. ఈలోగా కార్యక్రమాలన్నీ సిద్ధపరచుకొనవలసియున్నదని చెప్పారు.

శాసనోల్లంఘనకి తొలిచర్యగా కేంద్రప్రభుత్వంలోను రాష్ట్రప్రభుత్వంలోనూ మొత్తం 178 మంది శాసనసభ్యులు వెంటనే తమ పదవులకి రాజీనామాలిచ్చేశారు. ఇప్పుడు జవహరులాలు జాతీయ ట్రేడ్ యూనియను తరఫునా, కాంగ్రెస్ తరఫునా కూడా అధ్యక్ష పదవులు నిర్వహించవలసివచ్చింది. అంతగా చేతినిండా పని గల్గినందుకు జవహరు మహోత్సాహవంతుడై సవ్యసాచియై అతిసమర్థతతో ఆ రెండు పదవులనూ కూడా సమగ్రంగా నిర్వహించారు.

స్వాతంత్ర్య దినోత్సవం చాలా పెద్దయెత్తున అకస్మాత్తుగా చిచ్చుబుడ్డిలాగ లేచింది. ప్రజల ఉత్సాహం వరదలాగ పొంగి పోతోంది ఈ ప్రజావాహిని ఎక్కడెక్కడ ఏమేమి ప్రమాదాలు తెస్తుందోనని కాంగ్రెస్ నాయకులు సహస్రాక్షులై చూచుకొంటున్నారు. ఈ వరద ఎక్కువమోతుగా పొంగి మన ప్రభుత్వాన్ని యెక్కడ నదీపాలం చేసేస్తుందోనని ప్రభుత్వంకూడా గజగజలాడి పోతోంది. ఆ సంవత్సరమే క్రొత్తగా వచ్చిన వైస్రాయి లార్డుయిర్విన్ ప్రభువు అనుక్షణం కంపించిపోతూన్నాడు. ఆయన "గుడ్డిలో మెల్ల" అన్నట్లు వెళ్ళిన వాళ్ళకంటె చాలా సాత్వికుడు మంచివాడూను.

అందుచేత యిర్విన్ ప్రభువు ప్రభుత్వంమీద వొత్తిడి తెచ్చి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం యివ్వకపోతే మానె అధినివేశ ప్రతిపత్తైనా యివ్వకపోతే మన (బ్రిటిషువారి) పరువేమీం దక్కేటట్లుగా లేదు. కనుక భారతరాజ్యాంగాన్ని అధినివేశప్రతిపత్తిపై రూపొందించేందుకు మనమూ భారతీయనాయకులూ కలిసి రౌండు టేబిలు కాన్ఫరెన్సును తక్షణమే యేర్పాటుచేయక తప్పదు" అని చెప్పి వారి అనుమతి పుచ్చుకొని ఆవిధంగా వుభయుల ప్రతినిధులమూ కలిసి చట్టాన్ని రూపొందించేందుకు మీ భారతీయ నాయకుల సైతంగా రావలసిందని గాంధీగారికి వ్రాసి ఆయనను వొప్పించాడు.

ఆవొప్పందాన్నే "గాంధీయిర్విన్ వొప్పందం" అంటారు. అందులో (1) శాసనసభ్యులలో సగం భారతీయులు సగం ఆంగ్లేయులూ సభ్యులుగావుండి వుభయుల సమ్మతిని పరిపాలనావిధానాన్ని నడుపుకొనేటట్టున్నూ. (2) రాజకీయ ఖైదీలను ప్రభుత్వం వెంటనే విడిచిపెట్టేటందుకును. (3) ప్రభుత్వంవారు బలవంతంగా స్వాధీనంచేసుకొన్న రైతుల భూములను ఎవరివివారికి తక్షణమే స్వాధీనపరచేందు

కను, ఇంకా యిటువంటి కొన్ని షరతులతో చట్టాన్ని రూపొందించి అమలు జరపడానికి నిర్ణయించుకొన్నారు.

ఈ చట్టనిర్మాణంలోనూ, యీ వరప్రదానంలోనూ కూడా గాంధీకూడా బుట్టలోపడ్డాడు. మొదట్లో దాని అంతరార్థాన్ని ఎవ్వరూ గ్రహించలేకపోయారు. నిశితంమీద జవహరులాలూ, సుభాష్‌చంద్రబోస్ మొదలైనవారు తెలుసుకొని దాని అంతరార్థాన్ని గాంధీకి విశదపర్చారు. ఆయనకూడా బాగా ఆలోచించి సత్యాన్ని గ్రహించి "మూలసూత్రాలలో భేదంవచ్చింది సరిచెయ్యాలని యిర్విన్ ప్రభువుకు తెలియబరిస్తే ఆయన వొప్పుకోలేదు. అందుచేత ఆ "గాంధీయిర్విన్ ఒడంబడిక రద్దుచేయబడింది.

ఇంక కాంగ్రెస్ శాసనోల్లంఘన చేయడానికే నిర్ణయించారు. ఆవిధంగా దేశమంతటికీ ముందుగానే సమాచారం తెలియబరచారు. 1930వ సం॥ జనవరి 26వ తేదీని యిదివరలో ప్రకటించిన ప్రకారమే జరపడానికి పూనుకొన్నారు. అందుకు గాంధీగారే ముందడుగు వేయడానికి నిశ్చయించుకొన్నారు. వేలకువేలుగా ప్రజలు దేశమంతటా స్వరాజ్యప్రతిజ్ఞలు తీసుకొన్నారు. 200 మంది అనుచరవర్గంతో గాంధీమహాత్ముడు సబర్మతీ ఆశ్రమాన్నుంచి కాలినడకను బయలుదేరి అరేబియా సముద్రతీరాన సబర్మతికి 200 మైళ్ళదూరాన వున్న "దండి" అనే గ్రామానికి వెళ్ళి అక్కడ మొట్టమొదటగా "ప్రజలు తమకు దాముగా వుప్పువండకూడదు" అన్న శాసనాన్ని ధిక్కరించి వుప్పువంట ప్రారంభించారు. దీన్నే "వుప్పు సత్యాగ్రహ"మంటారు. వేలకువేలుగా జనులు చూడవచ్చారు. ఈవిధంగా చేయబోతున్నామని వైస్రాయిగారికి ముందే గాంధీగారు తెలియబరిచారు. ఉప్పుతో ఎందుకు ప్రారంభించారంటే, భారతీయులందరికీ నిత్యము కావలసి

నటి ఉప్పు. జిల్లాకి దానిమీద ప్రభుత్వం పన్ను విధించడము చాలా అన్యాయము కనుక ఆపన్నును వెంటనే తీసివేయ వలసినదని ఇది వరకే గాంధీగారు ప్రభుత్వాన్ని ఎన్నోసారులు కోరారు కాని ప్రభుత్వం అందుకు నిరాకరించింది.

ఈ ఉప్పు సత్యాగ్రహము ప్రారంభించేయకి ముందే గాంధీ జవహరు లిద్దరూ ఈ శాసనోల్లంఘనం చేయగానే రాబోయే పరిణామాలన్నీ గ్రహించుకొని ఏది యెల్లా జరిగితే ఆ సైని యెన రేమి చెయ్యాలో అనేవన్నీ ముందే కాంగ్రెస నాయకులకందరకీ ఆదేశించేవారు. శాసనోల్లంఘనం చేస్తే అరెస్టులూ జెయిళ్ళు తప్పకుండా వస్తాయని యెరుగుదురు. పెద్దవాళ్ళు జెయిళ్ళకి పోతే తరవాతవాళ్లు ఆస్థానాన్ని ఎందుకు వహించి కార్యక్రమాలు ఎల్లాయెల్లా జరుపవలసిందీ అంతా వాళ్లకి బోధించారు. ఉసుగిన్నై ఉప్పు కల్లా హైటనున్న నాయకులు కాంగ్రెసు సంఘాలు పెట్టుకొని ఎప్పటికప్పుడు అవసరమైన తీర్మానాలు చేసుకొని కార్యము నిర్విఘ్నంగా కొనసాగించాలి అనిన్నీ, ప్రజలకు ప్రోత్సాహం కలిగించి దేశమంతటా ఈ శాసనోల్లంఘనం నిర్విరామంగా జరిపించాలని ఇత్యాది ముందుజాగ్రత్తలన్నీ చెప్పివుంచారు. కనుక వారిలో యెవరికీ యేవిధమైన ఆందోళనా కలగలేదు.

కుండలతో సముద్రోదకం తెచ్చి ఇళ్ళముందునే పొయ్యిలు పెట్టి కాచడం మొదలుపెట్టారు. సిపాయీఘనముగా సుశిక్షణ పొందిన కాంగ్రెస వాలంటీర్లెందరో అక్కడక్కడనే నిల్చుని రక్షణచేస్తున్నారు. వారిలో పురుష వేషములలో జవహరు భార్య, కమల సోదరి కృష్ణ కూడా వున్నారు. శాంతముగా గాంధీగారి ఆధిపత్యాన్ని వేలకువేలు కడవలు పెట్టి లవణం తయారు చేశారు. ఉప్పు సరిగ్గా

ఎల్లా చెయ్యాలో అదివర కెవరికీ తెలియదు. కాని యిప్పు డవసరం వచ్చింది కనుక దానిని గురించి వ్రాసిన గ్రంథాలన్నీ చదివారు జవహరులాలు మొదలైనవారు, ఆపద్ధతి ప్రజలందరికీకూడా వెల్లడి కావడానికి కరపత్రాలు అచ్చువేయించి పంచిపెట్టారు. మొత్తానికి ఎల్లాగైనేనేమి ఏదో వొక విధంగా వుప్పు తయారుచేశారు. ఆనాడు వారికార్యక్రమానికి యెవ్వరూ అడ్డురాలేదు. కాంగ్రెస్ వారొక గొప్ప యుద్ధాన్ని జయించినంతగా సంతోషపడ్డారు. ఆవిజ యోత్సాహంలో వుప్పు కణికలు భుజాల కెట్టుకొని గ్రామమంతా వూరేగారు. ప్రజలు మహానందంతో ఎంతో యెక్కువ ధరపెట్టి కాంగ్రెస్ వుప్పును దేవుడిప్రసాదంలాగ కొనుక్కుని కళ్ళకద్దు కున్నారు. ఈవిధంగా వూరేగుతూ గాంధీగారు జవహరులాలూ అంతా వెనక్కి తిరిగి సబర్మతికి బయలుదేరారు.

ఉప్పుసత్యాగ్రహానికి వెళ్ళేటప్పుడే మధ్యమార్గంలో వున్న జంబుసరం మకాములో మోతీలాలుగారు తమ ఆనందాన్ని భరించ లేక తమ ఆనందభవనాన్ని సర్వాధికారాలతోటి కాంగ్రెస్‌కు వ్రాశియిచ్చేశారు. దానికి ''స్వరాజ్యభవనం'' అని కొత్తగా పేరు పెట్టారు. దాని పరిపాలనకి ధర్మకర్తలని యేర్పాటు చేశారు. అందులో తనకుమారుడు జవహరులాలుకూడా వొకరు.

1929 లో లాహోరుకాంగ్రెస్ అయినతర్వాత 1930 లో మళ్ళీ కుంభమేళా వచ్చింది. జనులు లక్షోపలక్షలుగా అలహాబాదు వచ్చి త్రివేణీసంగమం స్నానాలు చేసి తిరిగి వెళ్లిపోబోయేముందు ఆజనమంతా ఆనందభవనానికి వెళ్ళి దేశానికంతకీ కాంగ్రెస్ మహానాయకుడైన జవహరులాల్‌గారినీ వారితండ్రిగారినీ చూచి దండాలుపెట్టుకొని వారి యదృష్టాన్ని నేనోళ్ళ అభినందించుకొంటూ

వెళ్ళిపోవడం పరిపాటి. ఆ ఆనందభవనం కట్టించక పూర్వం ఆస్థలానికి భరద్వాజాశ్రమమని పేరుండేది. దరిమలా కొన్నాళ్ళకక్కడే వొక విశ్వవిద్యాలయము వుండేదట. అవన్నీ కారణాంతరాలచేత నశించి ఖాళీస్థలమైపోతే మోతిలాలుగారు ఆస్థలంకొని అందులో ఆనందభవనాన్ని కట్టించారు. కనుక యెప్పుడూ అనాదినుంచీ ఆస్థలానికి గొప్ప పూజితం వుండేది.

ఈ సంవత్సరం జవహర్‌లాలుగారు అఖిలభారత కాంగ్రెస్ మహాసభకి అధ్యక్షుడుకూడా కావడంతో ప్రజలు తండోపతండాలుగా ఆమహానుభావుణ్ని దర్శించాలనీ, ఆనందభవనసౌందర్యాన్ని చూచి ఆనందించాలనీ ఈరెంటూ కలిసివస్తాయని ఆతీర్థప్రజావాహిని ఆసంవత్సరం మరీ విపరీతంగా ఆభవనానికి వచ్చారు. వచ్చేవారు వస్తూవుంటే వెళ్లేవాళ్ళు వెడుతూవుంటే ఆభవనప్రాంగణం అంతా యిసుకవేస్తే రాలనంతమంది జనసందోహంతో నిండిపోయింది. తైర్థికుల కరతాళధ్వనులూ జయజయధ్వానాలూ అఖండంగా మారుమ్రోగిపోతున్నాయి. ఐదేసినిమిషాల కొక్కొక్కమారు జవహరులాలుగారు యీవలకువచ్చి వొకయెత్తుగా వేయబడిన వేదికపై కెక్కి ఆ తైర్థాళి కందరికీ దర్శనమిచ్చి వారి వందనాలు ఆశీర్వాదాలూ గళాన్ని అలంకరించిన పూలమాలలూ స్వీకరించి ఎవరైనా పెద్దలు అడిగే ప్రశ్నలకు టూకీగా జవాబులు చెబుతూ మళ్ళీ లోపలకు వెళ్ళిపోతూ వుండేవారు. ఈ విధంగా జరుగుతూ వుంటె తనకుమారుని ఘనతకు మోతీలాలుగారు ఆయన సతీమణి స్వరూపరాణీగారు తమఆనందాన్ని మనస్సులోనే అనుభవిస్తూ వుండేవారు. బయట జనుల కోలాహలం యెక్కువైతే అక్కడుండి వొకఆఫీసరు కాలింగ్‌బెల్ నొక్కేవాడు. అది లోపల వినిపించేసరికల్లా జవహరుచెల్లెల్లూ భార్యకమలా "భారతరత్నంగారూ!

త్యాగమూర్తిగారూ! మళ్ళీ వెళ్ళి వొక్కమారు దర్శనమిచ్చిరండి'' అని వేళాకోళం చేశేవారు. ఆనందంతో జవహరుకూడా ముసిముసి నగవులతో వారివైపు చూచి మూగసమాధానం చెప్పి గబగబా వచ్చి మళ్ళీ వేదికపైకెక్కి జనాన్నందరికీ దర్శనమిచ్చి మళ్ళీ లోపలకు వచ్చేస్తూవుండేవారు. అల్లాంటి ఆనందభవనాన్ని నేడు మోతీలాలుగారు కాంగ్రెసుకు ధారపోశేశారు.

జవహరులాలు మధ్యపరగణాల్లోని రాయపూరులో వొక కాన్ఫరెన్సుకు వెళ్ళుతూండగా ఏప్రిల్ 14వ తేదీని మధ్యమార్గంలో ఆయన్ని పట్టుకొని అరెస్టుచేశారు. జవహరు బంధింపబడితే ఆయన తర్వాత గాంధీగారు ఆ అఖలభారతకాంగ్రెసుకు అధ్యక్షుడుగావుండాలనిన్నీ, వొకవేళ ఆయన అందుకు సమ్మతించకపోయినా, జెయిలుకు వెళ్ళినా ఆ స్థానాన్ని మోతీలాలుగారు భరించాలనీ యిదివరకే నిర్ణయించివుంచారు, కాంగ్రెస్ వారు. ఇప్పుడు గాంధీగారు అందుకు సమ్మతించనందున మోతీలాలుగారే ఆపదవిని భరించవలసివచ్చింది. కాని ఆయన చాలా అనారోగ్యపు మనిషి. అయినా ఆయన వెనుదీయక లేని వుత్సాహం తెచ్చుకొని ఆకార్యభారము వహించారు. సాల్టుయాక్టు చట్టం ప్రకారము జవహరుకు ఆరుమాసాలు జెయిలు విధించబడెను.

దండిలో శాసనోల్లంఘున జరిగినదే తడవుగా దేశమంతటా ప్రజలలో చైతన్యం యెక్కువై అంతా వుప్పు తయారుచేయడం ప్రారంభించారు. ఇంక అక్కడనుంచి వైస్రాయిగారికి ఆగ్రహమెక్కువై దినమునకొక ఆర్డినెన్సు జారీచేస్తూవుండడమూ, ప్రజలు తప్పకుండా ఆయార్డినెన్సునే ధిక్కరించి ఆపనే చేస్తూవుండటం మళ్ళీ కొత్తఆర్డినెన్సులూ, మళ్లీ కొత్త ధిక్కారాలూను. ఈవిధంగా వైస్రాయిగారికి వూపిరిసలపడంలేదు. రాత్రింబవళ్ళు దేపని, ఇదే

ఆలోచనాను. పోలీసులు, లాఠీచార్జీలు, షూటింగులూ కూడా ప్రారంభించారు. ప్రజలని భయపెట్టడానికి అంతకంతకు వృద్ధవుతున్నారే కాని ఎక్కడా యెవ్వరూ వెనకాడడంలేదు. జెయిళ్ళు యెక్కడా ఖాళీలు లేవు. గదులన్నీ నిండిపోయాయి

ఆనోజులలోని జాతీయోద్యమంలో పురుషులకంటే స్త్రీలే యెక్కువగా రంగంలోకి దూకి కల్లుదుకాణాలదగ్గర, విదేశవస్త్రాల షాపులదగ్గర, ఫేస్నకొట్టాలదగ్గరా యేక పికిటింగులే చేయడం ప్రారంభించారు. మహిళలంతా తమ తీరికసమయాల్లో రాట్నాలమీద నూలుతీయాలి! ఖద్దరువస్త్రాలు ధరించాలి!'' అంటూ దేశం మారు మ్రోగించారు. నిషానస్తు బహిష్కరణని గురించి వుపన్యాసాలిస్తూ ఈతచెట్లను కనిపించినవాటినల్లా నరికి పారవేశారు. తాడిచెట్లవల్ల కల్లుకంటే యితరసదుపాయిాలు ఆకు కాయ పండు మొదలగు వాటివల్ల ఉపయోగాలున్నాయని చెప్పి వాటి జోలికి మాత్రం పోయేవారు కారు.

ఈకథ యిల్లా నడుస్తూ వుంటే దేశంలో ఆర్థిక మందం వచ్చి ప్రజలలో డబ్బు లేకుండా పోయింది. అందుచేత రైతులు పన్నులియ్యలేకపోతూ వుంటే జమీందారులు ప్రభుత్వమూ కూడా వారిని జప్తులు, వారంటులు, వేలాలు, అరెస్టులు, హింసించడాలు ఇల్లా అనేకవిధాల బాధించడం ప్రారంభించారు. దేశం అంతా అట్టుడికినట్టుడికిపోతోంది ఎటుచూచినా, పత్రికలన్నీ హోరెత్తించేస్తున్నాయి వార్తలతోటి. ఆకారణంచేతనే ప్రజలు రెచ్చిపోతున్నారని వూహించి ప్రభుత్వం ''తాము జారీచేసే ఆర్డినెన్సులనీ, మితవాదుల వుపన్యాసాలనే కాని యితరసమాచారాలు ప్రకటించరాదనీ అల్లా ప్రకటించే పత్రికలను ఆపివేయడమూ జుల్మానాలు వసూలుచేయడము చేస్తామని బెదిరించారు. దానితో పత్రికలలో నిజవార్తలు కాంగ్రెస్

వారిమీద ప్రభుత్వంజరిపే దౌర్జన్యచర్యలు వ్రాయడము మాని వేశారు.

తరువాత 1931 వ సం॥రం మే 5 వ తారీఖున ఉప్పుశాసనాన్ని ఉల్లంఘించిన నేరానికి గాంధిమహాత్ముణ్ణి కూడా పట్టుకొని జెయిలులో బంధించారు. ఈవిధంగా జవహరులాలూ గాంధీగారు కూడా బంధింపబడ్డందుకు ప్రజలు వుద్రేకాలు పట్టలేక పశ్చిమ తీరాన్ని వున్న వుప్పుకొటారులపై గొప్ప గొప్ప దాడులు జరిపారు. ఈ దాడుల నణచడానికని ప్రభుత్వం అహృదయవిదారక మైన లాఠీజార్జీలు మొదలైన హింసాకాండలు జరిపారు. అందుకు నిరసనగా అన్ని పట్టణాల్లోనూ హర్తాళులు ఉత్సవాలు ప్రజలు జరుపుతూ వుంటె వాటి నణచడానికని పోలీసులు లాఠీప్రయోగాలు చేస్తూవుండేవారు. ఈవిధమైన కార్యకలాపాలన్నింటికి ఆరోజులలో బొంబాయినగరము రంగస్థలమైంది. అల్లా జరిగిన పోలీసుచర్యలలో గాయాలుపడ్డ జనానికై సేవచేయడానికి కాంగ్రెస్ వాలంటీరు దళాలూ, ప్రత్యేక ఆస్పత్రులు యేర్పాటు చేయబడ్డాయి. అది మహాపట్టణం కావడముచేత బొంబాయిలో జరిగిన చర్యలన్నీ ప్రకటన కావడానికి అనేక సాధనాలున్నాయి. అందుచేత వెంట వెంటనే దేశాని కంతకీ సమాచారాలు అందేవి. ఏ సౌకర్యాలూ లేకపోవడముచేత పల్లెలలో అంతకంటె గొప్పదారుణాలే జరిగినా ఎన్నాళ్ళకో గాని తెలియవచ్చేవికాదు.

ఆసంవత్సరమే జూన్ నెలాఖరున మోతీలాలుగారు బొంబాయి వెళ్ళారు. అప్పుడు వారితో జవహరు తల్లీ, భార్యా కూడా వెళ్లారు. బొంబాయి పురవాసు లంతా వారికి ఘనమైన స్వాగతం యిచ్చారు. వారక్కడ వుండగానే భయంకరమైన లాఠీచార్జీలు జరిగాయి. వారక్కడకు వెళ్ళిన పదిహేను రోజులకు లోకనా పెద్భుతమైన అగ్ని

పరీక్ష జరిగింది. ఆ దినమున అక్కడ కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశం జరిగింది. దానికి మదనమోహనమాలవ్యా మొదలైన పెద్ద లెందరో వచ్చారు. వేలకొలదీ మహాజనులు హాజరయ్యారు. ఆమీటింగుకు వెళ్ళుచున్న మాలవ్యాని అడ్డగించి పోలీసులు ఆయన్ని ఆరాత్రి తెల్లవార్లూ ఎటూ వెళ్ళనీయకుండా నిలబెట్టేశారు. ఆమరునాడు జూను 30 వ తేదీని మోతీలాలుగారిని, వారితో బాటుగావున్న సయ్యదు మహమ్మదు గారినీకూడా నిర్బంధించారు. వారిరువురు అప్పుడు కాంగ్రెస్ వర్కింగుకమిటీ సభ్యులవడంకారణం చేత చెరి ఆరుమాసాలూ శిక్షించారు. మోతీలాలుగారు "నాగరక జనులను ఆవిధంగా పోలీసుచర్యలూ సైనికచర్యలూ జరిపినందుకు తాము చేయవలసిన ధర్మాలని గురించి ప్రభుత్వానికీ కాంగ్రెసుకూ జారీచేసిన స్టేటుమెంటుకారణంగా నిర్బంధించారట. న్యాయశాస్త్రానికి సంబంధించిన అల్లాంటి ధర్మాలని ప్రజలకు ప్రబోధించడం మహా తప్పిదమట!

బొంబాయి వెళ్ళిన తర్వాత మోతీలాలుగారు అసలే ఆరోగ్యం సరిగాలేని మనిషి నిర్విరామంగా అహర్నిశలు వొక్క టాకీని పనిచేయడము వల్ల ఆయనకు చాలా శ్రమకలిగింది. ప్రతీదీ ముఖ్య విషయమే అవడంచేత ప్రతీదానికీ ఆయన బాధ్యతతో పనిచేయ వలసివచ్చింది. డాక్టర్లు ఆయనను చూచి సంపూర్ణవిశ్రాంతి కొంత కాలం పుచ్చుకోవలసియున్నదని చెప్పుటచేత ఆయన ముస్సోరీ వెళ్లాలని బయలుదేరేరోజుకు వొకరోజు ముందుగానే ఆయనని ప్రభుత్వం బంధించి విశ్రాంతి కలుగజేసింది.

నైనిటాల్ జెయిలులో జవహరు

ఏడు సంవత్సరాల అనంతరం మళ్ళీ నెహ్రూజీని బంధించి యు. పి. లోని నైనిటాల్ సెంట్రల్ జెయిలులో బంధించారు. దేశం

మొత్తంమీద వుండే పెద్దజెయిళ్ళల్లో అది వొకటి. గాంధీజీని పూనా సమీపానవున్న యెరవాడజయిల్లో బంధించారు. మోతీలాలుగారిని కూడా నైనిటాలు జెయిలులోనే బంధించారు.

నైనిటాలు జెయిలులో 2200 మంది లగాయతు 2500 మంది వరకూ బంధించడానికి తగినంత చోటువుంది. దానిచుట్టూ తాడి యెత్తు రాతిప్రహరీగోడవుంది. లోపల ప్రధానద్వారం యిరువైపులా కొందరు జెయిలు వుద్యోగస్థుల ఆఫీసుగదులు వగైరాలున్నాయి. లోపల సాధారణనేరస్థులని బంధించే గదులు గేటుకు ఎదురుగా కొంతదూరాన వున్నాయి. దాని కిరువైపులా ఖూనీఖైదీలని, బంది పోట్లని కేడీలని యావజ్జీవ ఖైదీలనీ వుంచేకొట్లు వున్నాయి. వీటి అన్నింటికీ వెనుక తట్టున "కుక్కలగది" అని పేరుపొందిన నాలుగు వరుసగదుల కొంప వొకటి ఉన్నది. అందులో రెండుగదులు మాత్రమే జవహరుకు యివ్వబడ్డాయి. ఆ రెంటిలోనూ వొకదాంట్లో స్నానాలూ మలమూత్రవిసర్జన చేసుకోడానికి రెండో దాంట్లో అతడు వుండడానికీ యిచ్చారు. ఆ కొంపయేనా ఏ యందచందాలు లేని పాతకొంప. అందులో మృత్యుదేవత తాండవమాడుతూన్నట్టుం టుంది. ఆ కొంపవెనకనే పెద్ద యెత్తైన గుండ్రని ప్రహరీగోడ.

ఇతని గదిలోని మంచము కదపడానికి వీలులేకుండా గొలుసు లతో భూమికి అంటగట్టేశారు. లేకపోతే అమంచాన్నే నిచ్చెనగా వుపయోగించుకొని ఖైదీప్రహరీదాటి పారిపోతాడేమోనని. జవహ రున్న గదివద్ద పవలుగాని రాత్రిగాని ఏ జనసంచారం కనిపించదు. ఏ మనుష్యులమాటా వినిపించదు. అప్పుడప్పుడు తనను చెక్కింగు చేయవచ్చిన జెయిలు ఆఫీసర్ల గావుకేకలుతప్ప, రాత్రులందు ప్రహరీ వెలుపలనుంచి పొలాలమీది రైతులకేకలో లేక అక్కడ ఏదేనా రిజన్ వుంటే అందులో తిరుగాడే క్రూరమృగాల గాండ్రింపులో అస్పష్టంగా వినవస్తూవుంటాయి.

ఇల్లాంటి యింట్లో జవహరును వొక్కణ్ణీ వుంచారు. ఆగదిలో అందులో పగలుమాత్రం ఏదో కొంచెం వెలుగు కనిపిస్తుంది. రాత్రిళ్ళు వొకగుడ్డి దీపం తప్ప తేజమైన లైటైనా లేదు, అందులో బంధించిన క్రొత్తరోజుల్లో వొకటిరెండు మాసాలుపాటు రాత్రిం బవళ్లాయన్ని గది యీవలికేనా రానిచ్చేవారుకారు. ఈపర్యాయమే యిల్లా వొంటరిగా వుంచారు. ఇదివరకటి అనుభవాలలో వ్రాసూ పలుకూ ఆడుకోడానికి యింకా వొకరిద్దరు కూడా వుండేవారు. ఈ వొంటరిజీవిత మిదివరకు అనుభవంలేక పోవడంచేత మొదట్లో చాలా బాధపడేవారు. రాత్రులు ఆకాశంమీద వెండితెరచాపలతో పయ నించే మేఘమాలలుతప్ప యింకేమీ కనిపించేవికాదు. తుదకి చంద్రబింబాన్నైనా చూచుకోడానికి నోచుకోలేదు. గోడావలి నుంచి మాత్రం హోరున వీచేగాలి హోరుమాత్రం చెవులు బద్దలు కొట్టినంత పెద్ద ధ్వనితో వినిపించేది. పగలు ఏదో కొంతసేపు పుస్తక కాలక్షేపంచేసినా ఎంతకీ పొద్దుగూకేదికాదు, తెల్లవారేదీ కాదు. రాత్రిళ్ళు చదువుకొనే అవకాశాలు ఏవీలేక తిండితినగానే మంచాన్ని అంటిపెట్టుకొనే పడివుండవలసివచ్చేది.

ఈనిర్బంధంలో కొంతసేపుచదువుకొని, కొంతసేపు ఆప్రహరీ గోడవారే అటూ యిటూ పచార్లుచేస్తూ పొద్దుగడిపేవాడు. పగలు ∙ రాత్రీ కూపస్థ మండూకంలాగ అందులోనే కాలక్షేపం చేయవలసి వచ్చేది. అందుచేత ఆయన మనస్సుకి ఎక్కడా విశ్రాంతిలేదు. ఇల్లా వొక నెలపైగా గడిచాక కాస్త యితరఖైదీల వార్డులకు వెళ్ళి కాలక్షేపం చెయ్యడానికి అవకాశం యిచ్చారు. దానితో కొంత సంతోషంకలిగి యిక ప్రారంభించాడు. వెళ్లినవార్డులో ఖైదీల సంగ తులన్నీ తెలుసుకోడానికి ఒక్కొకటి వింటూంటే చాలా హృదయ విదారకంగావుండేవి పాపం. బ్రిటిషు పరిపాలన అంత అన్యాయం

గానూ నిర్దాక్షిణ్యంగానూ వుందికదా అని వొక్కొక దీర్ఘ విశ్వాసం మాత్రం విడిచిపెట్టేవాడు ప్రతిక్రియగా.

నిజంగా పరిశీలించిచూస్తే వాళ్ళంతా చేసిన నేరాలకి తగిన శిక్షలు అనుభవించిన వాళ్లు కానేకారు. మూకవుమ్మడి నేరాలకి (దొమ్మీలు మొదలైనవాటికి) నిజంగా నేరంచేసినవాళ్లు వొకళ్ళో యిద్దరో వుంటే ఆసమయాల్లో అక్కడ వున్న మరి అయిదారుగురికి కూడా విధింపబడ్డాయి అందులో కొందరు బాలురు కూడావున్నారు. తెలివితేటలైన మొగాలు అయితే వాళ్ళకి చదువులా? సంధ్యలా? వృధాగా పోతున్నాయి వాళ్ళజీవితాలు, వాళ్ళకి చక్కగా చదువు చెప్పించితే దేశానికి ఎంతో వుపకరిస్తా రనిపించింది జవహరుకు. కొందరు దీర్ఘకాల ఖైదీలున్నారు. వాళ్ళ వయస్సులన్నీ యీకారాగారావాసాల్లోనే తీరని కోరికలతో తీరిపోతున్నాయి. వాళ్ళని చూచి చాలా చింతించారు జవహరు. ఇంకా కొందరు యావజ్జీవ ఖైదీలున్నారు. అందులో వొకాయన అప్పటికి ముప్ఫైయేళ్ళనుంచి వున్నాడట అందులో. ఇప్పటికే షష్టిపూర్తి అయినట్టున్నాడు. మరోముప్ఫయి యేళ్ళైనా గడపాలి, అతగాడి జీవితం అంతం అవడానికి. ఇంక ఆఖైదీకి కేవలం జంతుశాలలోని మృగం తంతు కాక యింకేముంది? భార్యా? బిడ్డలా? తల్లా? తండ్రా? ఇతర బంధువులా? ఇక యెవ్వరితోనూ నిమిత్తంలేదు ఆజీవికి. ఆతనికి పూర్తియైన వైరాగ్యంకాక మరేముంటుంది? అంతా అచలపూర్ణమే అనుభవిస్తున్నాడు.

స్వల్పకాలపు ఖైదీలనీ రాజకీయ ఖైదీలనీ, మాత్రమే చూడడానికి బంధువులు వస్తూవుండేవారు. వారిలోనూ కాస్త డబ్బున్నవారలైతే, బయటినుంచి వుత్తరాలు వగైరాలు వచ్చేవి. మనియార్డర్లు వస్తే, అసలువారికి రూపాయికి పావులా ముట్టేది.

కొందరు దీర్ఘకాలపుఖైదీలూ, యావజ్జీవపుఖైదీలూ;జవహర్‌లాల్‌ను చూచి "అయ్యా! స్వరాజ్యంవస్తే, మాకేమైనా విడుదల వుంటుందా ?"అంటూ ఆప్యాయంగా అడిగేవారు. పాపం వారిప్రశ్నలకు జవహరులాల్ కడుపు తరుక్కుపోయేది. "ఇంకా వీరికికూడా బయటి ప్రపంచం ఆశ వదలలేదుకదా?" అనిన్నీ "దీర్ఘకాయిలా వాడి ఆశలుకూడా యిల్లాగే వుంటాయిగదా?" అనిన్నీ, మనస్సులో తలంచేవాడు. ఒక్కక్షణంలో ఏదో తోచీ తోచని మాటగా "ఓ! తప్పకండా మీకు విడుదలవుంటుంది." అని జబాబుచెప్పేవాడు చిరునవ్వు నవ్వుతూ—

కొన్నాళ్ళకి జవహరునకు జెయిలు ఆఫీసర్లు కొందరు పరిచయులయ్యారు. వారు జవహరు నిర్బంధవిధానానికి జాలిపడి "మీకు వ్యాయామూపేక్షవుంటే, తెల్లవారకుండా, మీయిష్టంవచ్చినట్లు వ్యాయామముచేసుకొండి. ఈ ఆవరణచుట్టూ పరుగెత్తుతూ, తెల్లవారేసరికి, మీరు మీ మామూలు గదిలో వుండాలి గప్‌చిప్‌గా" అని పర్మిషను యిచ్చారు. దాంతో సగంబాధ తీరినట్లు అనిపించింది జవహరునకు. తెల్లవారుఝామున అనగా బ్రహ్మముహూర్తమున లేచి, జైలు అధికారి చెప్పినట్లు ఆ ప్రహారీగోడచుట్టూ పరుగెత్తేవాడు అదే రెండుమూడుమైళ్లు చుట్టివచ్చినట్లుండేది. దానితో కొంత హాయి అనిపించేది ఆయనకి.

తాను జెయిల్లోవుండగా జవహరు తల్లి చెల్లెళ్ళు భార్య అందరూ వుప్పుసత్యాగ్రహంలో ప్రవేశించి ముమ్మరంగా పని చేస్తున్నారని తెలిసి చాలా సంతోషించాడు. జెయిళ్లలో కూడా గూఢచారు లుండేవారు. అంటే వారు పైవారెవరూ కారు. ఆఖైదీలలోనే కొందరు ప్రభుత్వం మెహర్బానాకోసం వార్డులన్నీ స్నేహంగా తిరుగుతున్నట్లు తిరిగి ప్రభుత్వానికి వ్యతిరేకంగా యెవరేమి చెప్పు

కొంటున్నారో విని మోసేసేవారు టపా. అవి రాజకీయఖైదీలలోనే వుండేవి సాధారణంగా. ఆసంగతి తెలిసి జవహరు చాలా విచారపడ్డాడు. ఇల్లా ఆసంవత్సరం మేనెలాఖరు వరకూ నడిచింది. ఒకనాడు తెల్లవారేసరికి మోతీలాలుగారిని సయ్యదు మహమ్మదుగారినీ కూడా తీసుకువచ్చి పోలీసులు జవహరు వార్డులోనే వుంచారు. దానితో ఆయనకు కొంత సంతోషమూ కొంత విచారమూ కూడా వచ్చాయి.

మోతీలాలుగారిని నిద్రించుచుండగా బంధించారు. మరునాటి ఉదయానికే నైనిటాలు జెయిలుకు తీసుకు వచ్చారు. అప్పటికే ఆయన జబ్బుతో నున్నారు. సాధ్యమైనంత వరకూ తండ్రిగారికి ఉపచారాలు చేసుకొనే అవకాశం లభించిందికదా అని జవహరు కొంత సంతుష్టిపడేవారు. జెయిలు డాక్టరులు ఆయనను నిత్యమూ పరీక్షించి ఏవేవో మందులు యిస్తూ వుండేవారు. వ్యాధి ఏమాత్రము తగ్గుటలేదు. అందుకు జెయిలు సూపరింటెండెంటు వచ్చి ఆయనకు ప్రత్యేకవైద్యము, ప్రత్యేక ఆహారము ఏర్పాటు చేయించారు. మోతీలాలుగారికి అప్పుడప్పుడు జ్వరముకూడా తగులుతూ వుండేది.

ఎరవాడ జెయిలు

జెయిల్లో పరిస్థితిగతు లిల్లా వుంటూండగా బయట దేశమంతటా ఆర్థికమాంద్యం తటస్థించింది. దానికితోడు శాసనోల్లంఘన కార్యక్రమ మొకటీ వచ్చింది. దానాదీనా ప్రజల్లో ప్రభుత్వంమీద నిరసన చిరాకు వ్యతిరేకించాలనేబుద్ధీ, కాంగ్రెస్ నాయకు లందరినీ జెయిళ్ళలోపెట్టుతున్నారనే కోపం ప్రజలలో పెచ్చిపోయి, సమ్మెలు హర్తాళులు, వూరేగింపులు లారీచార్జీలు, తిరుగుబాటులు, కాల్పులు పేల్పులు అన్నీ చెలరేగిపోతున్నాయి, దేశం నలుతట్లూలా.

వైస్రాయిగారికి యివన్నీ చూసి చాలా కంపరం వచ్చేసింది. ఏం చెయ్యడానికీ తోచలేదు. నిత్యమూ క్రొత్త క్రొత్త ఆర్డినెన్సులు ప్రవేశపెడుతూండడము, వేలకువేలుగా జనాన్ని యెరస్టుచేసి బాధిస్తూండడము, జమీందారులతో యేకమై వారి యిష్టము వచ్చినట్లు నియంతృత్వాన్ని వహించి ప్రజల వుద్రేకాలు అణచలేక నిప్పులు దొక్కినకోతిలా గంతులేస్తున్నాడు. పాప మాయనికి యెక్కడా వూపిరి సలపడం లేదు. మనశ్శాంతి లేదు. అందుకని మితవాదశ్రేష్ఠులూ, అటూ ప్రభుత్వానికీ యిటు కాంగ్రెస్ వారికి యిష్టులైన సప్రూ, జయకర్లతో ఆలోచించారు.

ప్రస్తుతంలో భారతీయులకు గణనీయమైన యేవో కొన్ని అంశాలను దేశపరిపాలనా శాఖ్యతలో కొంత భాగాన్ని యివ్వడానికి తక్షణమే రౌండు టేబిలు సమావేశాన్ని యేర్పాటుచేయకపోతే యిక లాభం లేదని ప్రభుత్వానికి నచ్చచెప్పి ఆసమావేశం లండనులో జరిపేందుకు నిర్ణయించారు ఆపద్ధతిలో ఏయే షరతులమీదనైతే కాంగ్రెసువారు శాసనోల్లంఘనం నిల్పివేస్తారో మాట్లాడి, వుభయుల మధ్యా రాజీ కుదర్చమని రాయబారాలకు శ్రీసప్రూ, జయకరులను నియమించారు వైస్రాయిగారు.

సప్రూజయకర్లు సుదీర్ఘంగా ఆలోచించి నైనిటాలు జెయిలుకు వచ్చి, తాము ప్రభుత్వంతో రాజీ విషయమై మాట్లాడడానికి వచ్చామనిన్నీ, జెయిలు ఆఫీసుకువచ్చి సంగతులన్నీ మాట్లాడమనీ మోతీలాలు జవహర్‌లాలుగార్లకు చీటి పంపించారు. ఆచీటి చూచిన మోతీలాలుగారు చద్రున ఉగ్రుడై "జెయిలు ఆఫీసులో రాయబారాలు కుదరవు. మేము రాము" అని జవాబు వ్రాశి యిచ్చారు ఆపైని "పోనీ మీగదిలోకేవచ్చి మాట్లాడుతాము. రావచ్చునా?" అని మళ్ళీ వ్రాశిపంపారు "కాంగ్రెసు వ్యవహారాలు గాంధీగారూ,

యితర కమిటీ సభ్యులు, కాంగ్రెసు శక్రటరీగారూ లేకుండా ఏ విధంగానూ చర్చించేందుకు వీలులేదు'' అని మోతీగారు తిరిగి సమాధానం చెపితే సప్రూ జయకర్లు ''వీరందరూ యిప్పుడంతా తలొక చోట బంధింపబడివున్నారు కనక అందరినీ వొక చోటకు సమావేశపరచే ఏర్పాటు చేయవలసిం''దని వైస్రాయిగారికి తంతి నిచ్చి వెళ్ళిపోయారు ఈవిధంగా చేస్తారని మోతీలాలు జవహరు లాలుగార్లు కూడా ముందే వూహించారు.

కాని అది జవహరుకు యెంతమాత్రమూ సమ్మతికాలేదు. ప్రభుత్వం ప్రజలని రెచ్చగొట్టుతూ వుంటేనే అనివార్యంగా అక్కడ క్కడ సంఘుటనలుజరిగాయి ఉదాహరణకి చిట్టగాంగ్‌లోపోలీసులూ, సైనికులూ కలిసి అనవసరముగా వాళ్లేదో మీటింగుజరుపుకొంటు న్నారని వారిమీద దాడిచేశారు. నిరాయుధులైన ప్రజలని కాల్చి చంపారు. షోలాపూర్‌లో ప్రజలు స్వపరిపాలన ప్రారంభించారనే నెపంతో సైనికులు వారిపై దౌర్జన్యాలు జరిపితే ప్రజలు సహించ లేక తిరగబడ్డారు. సరిహద్దుగాంధీ అని పేరుపొందిన ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ నాయకత్వంలో రెడ్‌షర్టు వాలంటీర్లు పెషావరులో మనప్రభుత్వంవారి తుపాకీగుళ్ళకి యెదురై ముప్ఫైమందికిపైగా ప్రాణాలర్పించారు. ఇంకోముప్ఫైమందైనా దెబ్బలుతిని వుంటారు. ఇవన్నీ ఎల్లాంటిచర్యలు? అయితే అక్కడ భారతీయసైనికులు బ్రిటిష్‌అధికార్ల గుండెలను బేజారెత్తించారు, పెషావరులో. అదేమిటంటే నిరాయుధులైన భారతీయులమీద కాల్పులు సాగించ మని భారతీయసైనిలకు ఆర్డరిస్తే అందుకు వారు నిరాకరించారు అది చాలదా జ్ఞానంతెచ్చుకొంటే బ్రిటిషువాళ్లకి? దానివల్ల కాంగ్రెసుకీ ముస్లిములకీ మధ్య గట్టి ఐకమత్యం వుందని గ్రహించి మనప్రభువులు వారిని ఎల్లా విడగొట్టడమా అనే ఆలోచనలో

పడ్డారు. ఇంకొకవిశేషంకూడా జరిగింది. బ్రిటిష్‌ప్రభుత్వానికి మూల స్తంభాలుగావున్న పెద్దసైనికాధికారుల్లోను, మామూలుసైనికుల లోనూ కూడా యీసంచలనమే బయలుదేరింది. వారిలోకూడ యీతిరుగుబాటుతత్వం కొత్తగా రేకెత్తుతోందని వూహించే, దాన్ని యెల్లాగైనా కప్పిపుచ్చుకోవడం కోసం యిప్పుడు వైస్రాయిగారు గత్యంతరంలేక యీఎత్తు ఎత్తివుంటారు. అంతేగాని మనకు స్వరాజ్యం యిచ్చేందుకు కాదు! అని తండ్రిగారికి చెప్పాడు జవహరు.

సప్రూజయకరులు నైనిటాలునుంచి పైన చెప్పినప్రకారం వైస్రాయ్‌కి తంతినీయగా వారుకోరినవారినందరినీ గాంధీని బంధించిన ఎరవాడజెయిలుకు తీసుకువెళ్లి సంప్రతింపులు జరపమని ఆర్డర్లిచ్చాడు. ఈలోగా మోతీలాలుగారికి ఆరోజుకారోజు వ్యాధి యెక్కువైపోతూవుండడంవల్ల ఆ ముసలి పండు జెలులో యెక్కడ చిటుక్కుమనిపోతాడో అని ఝడిసి ప్రభుత్వం వెంటనే శిక్షరద్దుచేసి "మీరు మీయింటికి వెళ్లి హాయిగా మీస్వంతవైద్యుని చేతచికిత్స చేయించుకోండి" అని ఆయనను విడుదలచేసి పంపించేశారు. మోతీలాలుగారు ట్రీట్‌మెంటుకోసం ముస్సోరీ వెళ్లారు. ఆసంగతి తెలుసుకొని జవహరులాలుగారి తల్లి చెల్లెళ్లూకూడా ఆయనకు వుపచర్యలు చేసేనిమిత్తం ముస్సోరీ వెళ్ళారు.

అనంతరం మరివారంరోజులలో జవహరులాలునూ సయ్యద్ మహమ్మదునూ ఎరవాడ జెయిలుకు తీసుకువెళ్లారు. ఆవిధంగానే వల్లభాయ్‌పటేలు, సరోజినీనాయుడు, జయరామదాస్, దౌలత్‌రామ్ అనువారినికూడా వారువారున్న జెయిళ్ళనుంచి ఎరవాడ తీసుకు వచ్చారు. ముందు వీరందరినీ వేరువేరుగదులలోపెట్టారు రెండురోజులు. జయకర్, సప్రూలుకూడా వచ్చారు సంప్రతింపులకోసం కాని జవహర్ తనతండ్రిగారు స్వస్థులైవచ్చేవరకూ ఏమీ మాట్లాడడానికి

సీలు లేదన్నారు. ఇల్లా వారం పదిరోజులు జరిగేసరికి మోతీలాలుగారు కొంచెం స్వస్థులయ్యారు. వెంటనే ముస్సోరీనుంచి తిన్నగా కొడుకును చూడాలని ఎరవాడవచ్చేశారు. మిగతా కుటుంబం అలహాబాద్ వెళ్లిపోయారు. తండ్రిఆరోగ్యం కొంచెంమెరుగైనందుకు జవహరు చాలా సంతోషపడ్డాడు.

తరువాత సంప్రతింపులు ప్రారంభించుదామా అని సప్రూ జయకర్లు అడిగితే' జవహరు "మా కాంగ్రెస్ కమిటీ అందరమూ మాలో మేము రహస్యంగా మీటింగు పెట్టుకొని తేల్చుకొంటేనేగాని మీతో ఏదైనాచర్చించేందుకు ఎవరికి అధికారముంది? కనక మీకు కావలిస్తే మాకమిటీమెంబర్లలో బయటనున్నవారినీ లోనవున్న వారినీ కూడా పిలుచుకొని ఒకరహస్యభవనంలో మా మీటింగు పెట్టుకోనిస్తే అందులో తేల్చుకుంటాము, మేము కోరవలసినవి, మీకుయివ్వవలసినవీని'' అని ఖండితంగా చెప్పారు. ఒకరోజుని ఆ కాంగ్రెస్ కమిటీమీటింగుకూడా యేర్పాటుచేశారు. అందులోఅంతా కలిసి సుదీర్ఘంగా ఆలోచించి యీక్రిందిషరతులలో అన్నీ యిచ్చేటట్లయితే ప్రస్థుతం శాసనోల్లంఘనం విరమించవచ్చునని తీర్మానించారు.

1. ప్రతీభారతీయుడికీ వాక్స్వాతంత్ర్యము, పత్రికాస్వాతంత్ర్యమూ వుండాలి.

2. సంఘశాంతికీ నీతినీమాలకీ భంగంలేని పద్ధతిలో ప్రతీవ్యక్తీ తనయిష్టంవచ్చిన మతంతీసుకోవచ్చును.

3. స్త్రీపురుషవ్యత్యాసాలు, జాతిమత భేదాలు లేకుండా పౌరులంతా శాసనాలఫలితాన్ని వొకేవిధంగా పొందాలి.

4. వృత్తులలోనూ వ్యాపారాదివిషయాలలోనూ కులమత భేదాలు పాటించగూడదు.

5. పబ్లిక్ సంస్థలన్నింటిపైనా ప్రజలందరకీ సమానహక్కులుండాలి.

6. వయసువచ్చిన ప్రతివారికీఓటింగుహక్కువుండాలి.

7. ప్రభుత్వం అందరకీ నిర్బంధప్రాథమికవిద్యని వుచితంగా చెప్పించాలి.

8. మరణశిక్ష రద్దు చెయ్యాలి

9. ప్రతివ్యక్తీ దేశమంతటా స్వేచ్ఛగాసంచారంచేయడానికీ తనయిష్టంవచ్చినచోట యేదో వృత్తిసాగించి ధనము సంపాదించుకోవడానికి హక్కువుండాలి

10. కార్మికులకు దాస్యనిబంధనపనికిరాదు. కార్మిక కర్షకులను వారిరక్షణకై సంఘాలు నెలకొల్పుకోనీయాలి.

11. ఉప్పుపన్ను తీసివేయాలి.

12. నిషావస్తువులను వైద్యానికితప్ప యితరత్రా వాడనీయరాదు.

13. దేశంలోని ముఖ్యపరిశ్రమలన్నీ ప్రభుత్వంచేతిలోవుంచుకోవాలి.

ఇలాగే యింకా యెన్నో విషయాలతో ఒకతీర్మానాన్ని తయారుచేసుకొన్నారు. ఈతీర్మానాలవల్ల సామాన్యజనులందరికీ కాంగ్రెస్ మీాద ఆదరణ మరింత హెచ్చింది. మూాడురోజులువిధీ విరామంలేకుండా సంభాషణలు జరిపారు జయకర్ సప్రూగార్లతో. దీన్నే గాంధీయిర్విన్ సంధి అంటారు. తాత్కాలికంగా శాసనోల్లంఘనం విరమించబడింది.

ఈకాన్ఫరెన్సుల ఫలితంగా మోతీలాలుగారికి 16వ తేదీని వ్యాధి మళ్లీ తిరగబెట్టింది. జ్వరంకూడా చాలా వుధృతంగా వచ్చింది. అందుచేత జవహర్ మోతీలాలుల ప్రయాణంకొంచెం

ఆలస్యమైంది. 19వ తేదీని వారిని తిరిగి నైనిజెయిలుకు తీసుకువెళ్లారు. బొంబాయి ప్రభుత్వంవారు మోతీలాలుగారు సుఖంగా ప్రయాణం చేయగలిగే సదుపాయాలన్నీ చేశారు. ఆయన యెరవాడలో నున్నప్పుడు కూడా ఆయన ఆరోగ్యంవిషయమై ప్రత్యేకశ్రద్ధ తీసుకోబడింది. ఆయన ఆహారమల్లా నిద్రలేచేసరికి టీ, తరువాత కాలకృత్యాలు తీర్చుకొన్నాక కొంచెం మేకపాలు, ఆహారానికి బదులుగా ఖర్జూరపుకాయలు, అప్పుడప్పుడు తినాలనిపుంటె నారింజకాయలు. ఇదే ప్రస్తుత మాయన నిత్యభోజనం.

తిరిగి నైనిటాలుజెయిలుకు వెళ్ళిన తర్వాత మోతీలాలుగారి వ్యాధినిమిషముపరిస్థితిలో పడింది. అందుచేత ఆయనను 1930వ సెప్టెంబరు 8వ తేదీని విడిచిపెట్టి తిరిగి ముస్సోరీ పంపివేశారు. సరిగా ఆనాటితో ఆయన పదివారముల శిక్షాకాలముకూడా పూర్తిఅయింది, మరి నాలుగురోజులకల్లా జవ్వారు బానసురిది రంజిత. యస్. పండిట్టును కూడా తీసుకువచ్చి పోలీసులు నైనీజెయిలులో జవహరుగదిలోనే వుంచారు, ఆతరువాత ఆరోక నెలకు అక్టోబరు పదకొండవ తేదీని జవహరుగారి శిక్షాకాలం పూర్తికావడంచేత 1930వసం॥ అక్టోబరు 11వ తారీఖున జవహరును విడిచిపెట్టారు. వెంటనే ఆయన అలహాబాదు వెళ్లారు. తండ్రిగారువైద్యచికిత్సపొందుతూ ముస్సోరీలో నుండుటచేత తల్లిగారు చెల్లెళ్లూ కూడా అక్కడేవున్నారు. ఇంటివద్దభార్య కమల వొక్కతే వున్నది.

కమల అలహాబాదులో కాంగ్రెస్ సేవలో మునిగిపోయివుంది. స్వాతంత్ర్య సంగ్రామం యింకా జరుగుతూనేవుంది. అంతకంతకు తీవ్రతర మౌతోంది కాని ఎంతమాత్రమూ తగ్గలేదు. సంధికారులైన సప్రూ జయకరుల యత్నాలు విఫలమయ్యాయి. జవహరును విడిచిపెట్టిననాడే వైస్రాయిగారు మరొంకు ఆర్డినెన్సులు జారీచేశారు.

అందుచేత జవహరు బయటకువచ్చిన సంతోష మేమీ పొందలేదు. ఏసమయాన్ని ప్రభుత్వం తనను మళ్లీ 'అరెస్టు' అంటుందో నన్న ఆందోళన ఆయనను విడువలేదు. అందుచేత తనకుండే ఆకొలది అవకాశంలోనే తాను చేయగలిగిన సేవ చేయాలని నిశ్చయించుకొన్నాడు.

అలహాబాదులో రోజుపూటమాత్రమే వుండి జవహరు సతీసమేతంగా తండ్రిగారిని చూచుకొనేనిమిత్తం ముస్సోరీ వెళ్ళారు. ఆయనకు ఆరోగ్యం కొంచెం మెరుగ్గా వుంటున్నదని తండ్రిగారు చెప్పడంవల్ల ఆయన మనస్సు కొంచెం స్థిమితపడింది. అక్కడ మూడురోజులుమాత్రమే వుండి వెంటనే అలహాబాదు వచ్చేశారు. జవహరు ముస్సోరీనుంచి బయలుదేరి వచ్చేసిన తర్వాత మోతీలాలు గారు పట్టిదుందుడుకువాడు. మళ్లీ యెక్కడ యే మీటింగు పెడతాడో? ఎక్కడ అతడిని అరెస్టుచేస్తారో మళ్లీ నేను వాడిని చూచుకొనేయోగం వుంటుందో లేదో అని వూహించుకొని మళ్లీ మూడవనాడే ఆయన ముస్సోరీలో బయలుదేరి అలహాబాదు వచ్చేశారు.

కాలమానపరిస్థితిచేత దేశంలో యేర్పడ్డ అర్థికమాంద్యంవల్ల పల్లెసీమలలో రైతులబాధలు దుర్భరమయ్యాయి. జవహరు జెయిలునుండి వచ్చిననాడే వారంతావచ్చి ఆయనతో మొరపెట్టుకొన్నారు. వెంటనే ఆయన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నొకటి యేర్పాటుచేసి అందులో రైతుల దుస్థితిని నివారించే వుపాయాన్ని సుదీర్ఘంగా ఆలోచించి, అప్పటికి గాంధీయిర్విన్ వొడంబడిక అమలులో వుండడంచేత శాసనోల్లంఘనము చేయడానికి అభ్యంతరం వచ్చిందికనుక ఆర్థికసత్యాగ్రహం ప్రారంభించవచ్చునని తీర్మానించి

ఆ తీర్మానాన్ని అన్ని రాష్ట్రాలవారికీ అందజేశారు. దాన్ని ప్రారంభించడానికి మొట్టమొదటగా అలహాబాదులోనే కార్యకర్తల నాదరినీ రావించి బ్రహ్మాండమైన రైతుమహాసభ యేర్పాటుచేసి అది వొక రహస్య ప్రదేశమున పెట్టి యితరులు రాకుండా జేసి, అందులో రైతులు పన్నుల నిరాకరణోద్యమాన్ని యెల్లా నడపాలో అంతా వివరంగా గంభీరమైన వుపన్యాస మిచ్చి రైతులని ఆర్థిక సత్యాగ్రహం చెయ్యమని చెప్పారు. దానితో రైతులోకాని కంతకీ ఆయన దేవు డయ్యాడు.

జవహరులాల్ యెరెస్టు

ఎంత రహస్య సమావేశము జరిపినా గూఢచారులు, దానిని వెంటనే ప్రభుత్వానికి అందజేసిన కారణం చేత తక్షణమే 144 వ సెక్షనుక్రింద జవహరుకు యెరెస్టువారంటు తెచ్చారు. ఆదిన మందే తండ్రిగారు రాబోతున్నారని వారిని కలుసుకొని యింటికి తీసుకు వచ్చే నిమిత్తం శ్రీమతి కమలను కూడా తీసుకొని రైలుస్టేషనుకు వెళ్లారు. బండివచ్చుటకు యింకా చాలావ్యవధి వున్నదని తెలిసికొని యింతలో మరొక ప్రత్యేకసభలో మాట్లాడి తిరిగివచ్చుటకై ఆసభకు వెళ్ళారు. అక్కడ వుపన్యాసము పూర్తయ్యేసరికి రాత్రి 8 గంటలైంది. అప్పటికే కమలాదేవీ జవహరూ కూడా చాలా డస్సిపోయి ఆనందభవనానికి వచ్చేస్తూన్నారు. ఆనందభవనం కనుచూపు మేరలో వుండగా పోలీసులు జవహరుకారును ఆపుచేసి యెరెస్టుచేశారు. పాపం! జవహరుతండ్రినీ, తండ్రి జవహరునూ మళ్ళీ చూచుకొనే యోగంలేదు. పోలీసులు, అక్కడనుంచే ఆయన్ను స్టేషనుకు తీసుకుపోయారు. కమలా నెహ్రూ విచారంతో యింటికి చేరుకుంది. జవహరులాల్‌ని యెరస్టుచేసారని విని మోతీలాల్ చాలా బాధపడ్డాడు. కాని ఏంలాభం!

జెయిలునుంచి విడుదలైవయినప్పున్నవి కొద్దిరోజులే అయినా తాననుకొన్నంత కార్యక్రమాన్ని యించుమించు పూర్తిచేయగలిగానని జవహరు తృప్తిపడ్డాడు. తానిచ్చిన వుపన్యాసాలకి ప్రజలలో నూతనోత్సాహం రేకెత్తింది. రైతులు తప్పకుండగా పన్నుల నిరాకరణం ప్రారంభిస్తామని వాగ్దానాలు చేశారు. కాంగ్రెస్ నాయకులంతా కూడా జాతీయోద్యమాన్ని మళ్ళీపునరుద్దీపితం చేయగలిగామని ఆనందంతో పొంగిపోతున్నారు. వ్యాధితో క్రుంగిపోతూన్న మోతీలాలుగారే యిదివరలో యీ పన్నుల నిరాకరణోద్యమానికి నాయకత్వం వహించారు. మరి ఇప్పుడు తనకుమారుడు దాన్ని పునరుద్దీపన చెయడం తప్పుగాదు దానికి ప్రభుత్వం యెరెస్టు చేయడమూ తప్పుగాదు తన పరిస్థితిబట్టి తన అంత్యసమయంలో దగ్గర లేకుండా పోతున్నాడే అన్నదే ఆయన విచారానికి కారణం. దినదినానికీ క్షీణిస్తోన్న తన ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా మోతీలాలుగారు మళ్ళీనొక సభ చేసి అందులో యీ పన్నుల నిరాకరణోద్యమం దేశవ్యాప్తంగా జరగాలని మళ్ళీ రైతులని ప్రోత్సహించారు.

జవహరులాలు రైతుమహాసభలో వుపన్యసించిన కొన్ని భాగాలని వుదాహరించి దేశద్రోహం నేరంక్రింద ఆయనకు 18 మాసాలున్నూ, ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొన్నందుకు 6 మాసాలున్నూ మొత్తం రెండుసంవత్సరాలు శిక్ష విధించారు. అసలు వారి వుద్దేశం జవహరులాలు బయటవుంటే పన్నుల నిరాకరణోద్యమం తీవ్రమౌతుందని కాని నెహ్రూను యెరెస్టు చెయ్యడమే మరింత రెచ్చగొట్టింది. జవహరు జెయిలుకు వెళ్లాడు. ఇది అయిదోసారి. దేశం మొత్తంలో రైతాంగంలో గొప్ప సంచలనం బయలుదేరింది. జమీందారులుకూడా ప్రభుత్వానికి పన్నులు కట్టకూడదని కాంగ్రెసు తీర్మానించింది. కాని జాతీయోద్యమం అంటే జమీందార్లకు కడు

పుగో యెంత అభిమానమున్నా ప్రభుత్వానికి ఝడిసి కొందరు కడు లూనే వచ్చారు. నిజంగా ఆలోచిస్తే ఆకారణంచేతనే వారు ప్రభుత్వంతో సహకరించవలసి వచ్చేదై వుంటుంది. చిన్నకారు రైతులంతా మరికాస్త వుత్సాహంతో ప్రభుత్వానికి పన్నులు కట్టడం మానేశారు. ఈ యలజడి అంతా చూస్తే ప్రభుత్వానికి చాలా ఆందోళన కలిగింది. రైతులను అణచాలని చాలా ఆర్డినెన్సులు, లాఠీచార్జీలు మొదలైన చర్యలన్నీ యెక్కువచేస్తూ వచ్చారు. ఎన్ని చేసినా యీ తిరుగుబాటును అణచలేమేమోనని ప్రభుత్వం భయపడిపోయింది.

తన భర్తగారు జెయిలుకు వెళ్ళిన తర్వాత ఆస్థానాన్ని ఆయన భార్య కమలా నెహ్రూ అలంకరించి, మీటింగులలో వీరావేశంతో వుపన్యసిస్తూవుంటే చూచేవాళ్ళకు ఆమె కేవలం మహాకాళీఅవతారమేమో అనిపించేది. ఆతీవ్రమైన వుపన్యాసాలకు ప్రభుత్వం కమలా నెహ్రూను యెరెస్టు చేసింది. ఆమె జెయిలుకు వెళ్ళడం యిదే ప్రథమం. ఇదివరకు స్త్రీలు పికెటింగులు చేసినా వుపన్యాసాలిచ్చినా శాసనోల్లంఘనాలు చేసినా లాఠీచార్జీల విడిచిపెట్టేవారు. వారు స్త్రీలని యెరస్టులు చేస్తే ప్రజలలో అలజడి యెక్కువౌతుందని భయబడి వూరుకొనేవారు కాని యీమారు వారి యాగ్రహాలు స్త్రీలమీదకూడా ప్రజ్వలించనారంభించాయి. ఆమెను జెయిలు[illegible]కు వెళ్ళబోయేముందు వొక పత్రికాధిపతి "తమ సందేశ[illegible]మేమిటని" అడిగితే ఆ వీరనారి "ఇది నాకు గర్వకారణం. నాభర్తగారి అడుగుజాడలలో నడవగలుగుట కంటే నాకు భాగ్యమేముంది? ఇందుకు నేను చాలా ఆనందిస్తున్నాను" అని చెప్పారు. ఆవార్త పత్రికలలో చదువుకొని జవహరు ఆమెఅంత వీరత్వంగా దేశసేవ చేస్తూన్నందుకు ఆనందపడ్డారు. అసలే

అనారోగ్యపు మనిషి, జెయిలుజీవితంలో యింకాయెంత క్షీణించి పోతుందో నని విచారమూ పడ్డారు. ఏమైనా జరగవలసిందేదో జరిగిపోయింది. జెయిల్లో జవహారు రేయింబవళ్ళు పుస్తకాలు చదువుతూ ప్రపంచచరిత్ర అంతా విశదపరుస్తూ తనకూతురు యిందిరకు లేఖలుగా వ్రాశి పంపేవాడు. అవే తర్వాత ప్రపంచ చరిత్రరూపు రేఖలు అనే గ్రంథంగా ప్రచురించబడింది.

సంయుక్తరాష్ట్రంలో పన్నుల నిరాకరణ

గోవింధవల్లభ పంతుతో జవహారులాలు యెరెస్టుచేయబడిన వెంటనే నైనీజెయిలుకు తీసుకుపోబడ్డారు. అందులోవొకవారము గడచినతర్వాత ఆయనకు జెయిలుఆఫీసులోనే విచారణచేశారు. అలహాబాదులో ఆయనిచ్చిన యుపన్యాసము రాజద్రోహకరము గనుక దానికి 18 మాసాలు జెయిలున్నూ 500 రూపాయలు జుల్మానాయున్నూ. 124 ఎ. శెక్షనుక్రిందన్నూ, 1882లోని ఉప్పు చట్టముక్రిందమరి 6మాసాలుశిక్ష, మరినూరు రూపాయలు జరిమానా యున్నూ 1930 వ. సం॥ నాటి ఆర్డినెన్సుక్రింద ఇంకొక6మాసాలు శిక్ష యింకోనూరురూపాయలు జరిమానాయున్నూ చివరిరెండు నేరాలకీ శిక్షవొకేకాలంలో అనుభవించాలి అనిన్నీ మొత్తంరెండు సంవత్సరాలు కఠినశిక్ష 700 రూపాయలు జరిమానాలు, జరిమానాలు చెల్లించకపోయే యెడల అందులకొక ఆరుమాసాల శిక్షను అదనముగా అనుభవించవలెననియు అందులకు కావలసినట్లయితే జవహారు వాదించుకొనుటకు అవకాశమూ నిచ్చిరి. కాని జవహారు వాదించు కొనుటకు సమ్మతించలేదు కాని యొక చిన్న స్వంతస్టేటుమెంటును మాత్ర మిచ్చెను.

జవహరును ఆవిధంగా శిక్షించడమూ నిర్బంధించడమూ శాసనోల్లంఘనోద్యమ స్వభావాన్ని తాత్కాలికంగా కొంతమార్పు చేశాయి. దానివల్ల ప్రజలలో యింకా యెక్కువ వుత్సాహమూ శక్తీ కలిగాయి. అందుకు మోతీలాలుగారే ముఖ్యకారకులు. జవహరుని యెరస్టుచేసి మార్గంమధ్యలోంచే తీసుకుపోయారని, కమల ఆయనతో చెప్పేసరికి ఆయనికి శోకక్రోధాలు ఒక్కమాటుగాపెల్లుబికాయి తక్షణమే ఆయన గుడ్లింతంతలుచేసి తానిక వ్యాధిగ్రస్తుడుగా వుండబోనని దగ్గరేవున్న బల్లగుద్దిచెప్పాడు.

మోతీలాలు నెహ్రూ నిర్యాణం

ఆ క్షణంమొదలు ఆయన తనరోగాన్ని నిర్లక్ష్యంచేసి ఏరోగమూ లేనివాడిలాగ తానొక వీరకార్యానికి వెళ్లబోయేవాడిలాగ చెంగున లేడిపిల్లలాగ వీధిలోకి వురికాడు. అందు కాయనధైర్యమే కారణము అంతే ఆరోజు లగాయతు ఆయనికి నిత్యమూ వుమ్మిలో పడుతూండే నెత్తురుకూడా పడడంమానివేసింది. కొద్దిరోజుల్లో ఆయనలో గొప్ప మార్పువచ్చింది. కొద్దిరోజులు ప్రజలలో పన్నుల నిరాకణోద్యమాన్ని గూర్చి రైతుసభలు జరిపి అందులో తన కొడుకుమీద ప్రభుత్వం ఆరోపించిన నేరకారణాలుగా వారుతీసుకొన్న జవహరు వుపన్యాస భాగాలని విడమర్చి ప్రజలకు చెప్పాడు. వారంతాకూడా వుద్రేకపూరితులయ్యారు.

దేశమంతటా వొకదినమున వొకమాటుగా శాసనోల్లంఘన వార్షికోత్సవం జరపాలని మోతీలాలుగారు చెప్పారు అందుకు దేశము నలుమూలలకే యీసమాచార మందించడానికి చాలా చిక్కులు కలిగాయి. ముద్రణాయంత్రాలు వార్తాపత్రికలు కూడా యీప్రకటన కరపత్రాలు అచ్చువేయడానికిగాని ప్రకటించడా

నికిగాని ప్రభుత్వానికిజడిసి నిరాకరించాయి. ఇంక టెలిగ్రాములూ, టెలిఫోనులూ అసలేపనికిరాకపోయాయి. పోస్టులో పంపితేకూడా ప్రభుత్వం అనుమానించిన ప్రతీకవరు విప్పి చదివితేనేగానిబట్వాడా చేయరు. ఇంక మిగిలినదల్లా. సైక్లోస్టైయిలు తీయించడమూ, అంచీ మనుష్యులద్వారా కేంద్రాన్నుంచి కేంద్రానికి పంపడమూవొక్కటే మిగిలింది. అది యెక్కువవ్యయప్రయాసలతో కూడినదైనా యిక అంతేకాని మరొకవిధానంలేదు. పైగా ప్రజలందరికీ తెలపడంలో కూడా టముకులద్వారా ప్రకటిస్తూ వుంటే పట్టణాలలో పోలీసులు వాళ్లని పట్టుకొని జెయిలుకు యీడ్చుకు పోతూవచ్చారు. అయిన పట్టణవాసులు అందుకైనా వెనుకాడకుండా వొకడు వెడితే మరొకడు డప్పువేసుకొనిసిద్ధం. వాడు చెప్పినతర్వాత గదా వాడిని యెరస్టు చేయడం ఈలోగా కొన్నివీధులు వాడు తిరగనే తిరిగి వేస్తాడు ఆ విధాన్నే చేయడానికి చాలరోజులు ముందుగానే మోతీలాలుగారు అలహాబాదులో కాంగ్రెస్ కమిటీ మీటింగు పెట్టి అందులో తీర్మానించి 1600 కార్యకర్తలని రప్పించి రహస్యమీటింగుపెట్టి సైక్లోస్టైయిల్డు పత్రికలు కొన్నియిచ్చి మిగతా కావలసినవాటిని వారి వారి కేంద్రాల్లోనే తయారుచేసి వూరూరికీ అందించే యేర్పాటు చేశారు. ఈపద్ధతంతా యు. పి. లోను, అందులోను అలహాబాదు జిల్లాలోను తాను స్వయంగా మోతీలాలు నడిపించారు.

దేశమంతటా శాసనోల్లంఘన వార్షికోత్సవం బ్రహ్మాండంగా జరిగింది. ఆరోజున యెక్కడున్న పోలీసులక్కడే తలములిగినంత పని కలిగింది. ఊరూరా లాఠీచార్జీలు యెరెస్టులు లెక్కలేవు. ఇంక విసుగెత్తి పోలీసులు వూరేగింపులని బహిరంగసభలని బాదిబాది రెక్కలు నొప్పులుపట్టి యింకయేమీచేయలేక బెదిరించి చెదరగొట్టనారంభించారు. ఆవొక్కదినమున జెయిళ్ళకు వెళ్ళినవారి సంఖ్య సుమారు ౬ వేలమ్మందికి తక్కువవుండరని అంచనావేయబడింది,

ఆతర్వాతనే 1931 సం॥ జనవరి 1వ తేదీ వచ్చింది. ఆనాడే శ్రీమతి కమలానెహ్రూను అరెస్టుచేసి జెయిలు శిక్షవిధించారు. ఆవార్త తెలియగానే మోతీలాలుగారు బాధపడ్డారు. ఆయన ఆరోగ్యం క్రమంగా దిగజారిపోతోంది. కాని ఆయన లేనిఓపికా, లేనిఉత్సాహం తెచ్చుకొని జాతీయోద్యమంలో పాల్గొని విరామంలేని పనిచేస్తూ వున్నారు ఆరోజులలో ఆయనకుమారుడిని చూడడానికి జెయిలుకు వెళ్ళారు. తండ్రిగారిని చూచేసరికి జవహరుకు దుఃఖము పైకి పుబికివచ్చింది. కాని ఎల్లాగోనాన్న వెలువడకుండగా దిగమింగి లేనిసంతోషముతో తండ్రిగారితో మాట్లాడారు. ఆయన శరీరము అస్థిపంజరమైపోయింది. మొగము వుబ్బివుంది. ఆయన యింకయెంతో కాలము జీవించరని నిశ్చయించుకొన్నారు. ఇట్టి పరిస్థితిలో వుండీ కూడా ఆయన పడే శ్రమ చూస్తే అదంతా ప్రభుత్వంమీద కార్పణ్యమేకాని వేరుకాదని ఆయనకు తెలుసు. మనవైస్రాయి యిర్విన్ ప్రభువు, జాతీయవాదులనేమిటి, కనానుపార్టీనేమిటి, అందరినీ శలగశలగచేసి దేశాన్నంతని అడచివేయడానికి దమనోపాయం తీవ్రంగా అమలు జరిపారు. స్వదేశానికి తిరిగివచ్చిన కొలదిదినాల లోనే గాంధీజీనికూడా అరెస్టుచేసి జెయిలుశిక్ష విధించారు. ఈవిధంగా ప్రధాననాయకులంతా జెయిళ్ళలో పడివుండడంచేతను కాంగ్రెసుబిలు చర్యలు విఫలమైపోవుటచేతను ప్రజలలో ప్రోత్సాహశక్తి నానాటికి క్షీణించిపోతుంది. అది పట్టణవాసుల్లో మరీ దిగజారిపోయింది. వారుకూడా ఫలితంలేనిహర్తాళాలు, ఊరేగింపులు, సభలు, శాసనధిక్కారాలు వీపులుబద్దలు కొట్టించుకోవడానికే వుపయోగిస్తున్నాయి. కాని కించత్తులాభం లేదని ఎందుకొచ్చినపన్నుల నిరాకరణమని అంతా యధాప్రకారం పన్నులు యిచ్చివేయకం ప్రారంభించారు. జమీందారులఘాటు అసలు చెప్పనే అక్కరలేదు.

భూస్వాములు భారీరైతులు ఎల్లాగో అల్లాగ చెల్లించేస్తున్నారు. ఇంక యేం గొచ్చీ సన్నకారురైతుల పాట్లు పెరుమాళ్ళకెరుక. వారు ఆర్థికమందంచేత డబ్బు తెచ్చుకోలేక నైతేనేమి కాంగ్రెస్ వారు యేర్పరచిన పన్నులనిరాకరణోద్యమాన్ని నడపాలి అనే వుద్దేశంతో నైతేనేమి పల్లెలలో యీవుద్యమాన్ని జోరుగా అమలు జరుపుతున్నారు.

ఈవిధంగా వుద్యమం పట్టణాల్లోంచి పల్లెలలోకి వ్యాపించింది. అసలు యదార్థమైన సంగతి యేమిటంటే పట్టణవాసులు యెప్పుడు వట్టి ఆర్భాటాలే కాని వారివల్ల ఏసంగతి తెగదు, ముడిపడదు. వట్టి ప్రచారానికి మాత్రమే పనికివస్తుంది పట్టణవాసులు ఏయుద్యమాల్లో దిగినా వాళ్ళ మామూలు వృత్తులూ ఆదాయాలూ మామూలుగా సాగుతూనే వుంటాయి. పన్నుల నిరాకరణం అసలు వుద్దేశింపబడింకూడా పేదరైతులకొరకే వారిజనాభాయే యెక్కువ. అది యిప్పుడు పల్లెలలో విజృంభించడం చేత వేసినమందు సరిగా పనిచేసిందన్నమాటే. "స్వరాజ్యం" అంటేకూడా పల్లెలదే. పల్లెటూరి ప్రజలు అమాయకులు. వారికి ఏవిషయమైనా నచ్చాలి కాని నచ్చిందీ అంటే వారు రాడజంపట్టు పట్టుతారు. నిష్కపట హృదయాలు.

ఇక్కడ సంగతి యిల్లావుంటూండగా అలహాబాదులో మోతీలాలుగారిని చూడడానికని సలహాలు తీసుకోవడానికని నిత్యమూ పల్లెలనుంచి సుదూరాన్నుంచి వేలకువేలు నిత్యమూ నిర్విరామంగా రైతులూ కాంగ్రెస్ కార్యకర్తలు వస్తూవుంటే వారికి తగిన సమాధానాలు చెప్పడంతో వూపిరి సల్పనంత పని చేయవలసివచ్చేది. మోతీలాలుగారికి అందుచేత ఆయన ఆరోగ్యం క్రమంగా లేవలేని పరిస్థితికి కూడా వచ్చింది. డాక్టర్లు చూచి "మీరు పూర్తి విశ్రాంతి

తీసుకోకపోతే లాభంలేదు ఇక్కడవుంటే ఈజనప్రవాహం తగ్గదు. పెద్దఆస్పత్రికి వెళ్ళి మందు సేవిస్తూ విశ్రాంతి తీసుకోండి'' అని సలహా చెప్పడంచేత ఆయనను లక్నో ఆస్పత్రికి తీసుకువెళ్లారు. మోతీలాలు గారి పరిస్థితి ఆందోళనకరంగా వుందని పత్రికలు ప్రకటించాయి. జవహరుకు ప్రత్యేకలేఖను కూడా వ్రాశారు. తుది ఘడియలలో తండ్రిచెంత వుండడానికని ప్రభుత్వం జవహరులాలును 1931 జనవరి 28 తేదీని విడుదలచేసింది. ఆయన తక్షణం బయలుదేరి తండ్రిగారిని కలుసుకున్నారు. ఇంతలో గాంధీని కూడా విడిచిపెట్టారు. ఆయన బొంబాయి చేరేసరికి మునుపెన్నడూ కని విని యెరగనంతమంది జనం వచ్చి బ్రహ్మాండమైన వూరేగింపు జరిపారు. అనంతరం మీటింగు యేర్పాటుచేశారు. ఆమీటింగులో ఆయన గొప్పగా వుపన్యసించి వెంటనే బయలుదేరి మోతీలాలుగారిని కలుసుకున్నారు గాంధీరాకతో మోతీలాలుగారికే కాకుండా వారి కుటుంబం యావన్మందికీ కూడా చాలా సంతోషం కలిగింది.

అప్పుడు మోతీలాలుగారు గాంధీతో ''మహాత్మాజీ నేను త్వరలో యీలోకాన్నుంచి వెళ్లిపోతూన్నాను. స్వరాజ్యాన్ని చూచుకునే అవకాశం నాకులేదు. మీరు స్వరాజ్యాన్ని తప్పకుండా సాధించుతారని నాకు తెలుసు. త్వరలోనే అది మాకు లభిస్తుంది'' అని చెప్పారు. ఆమాటలువిని గాంధీ ''మీరల్లా అధైర్యపడకూడదు'' అని వూరడించారు. దేశం నాల్గుమూలలనుంచీ మోతీలాలుగారిని కడసారిగా చూచుకొనే నిమిత్తం చుట్టాలు బంధుగులు స్నేహితులు అంతా వచ్చారు. కాని తన పెద్దల్లుడు రంజిత్ పండితుడు రాలేక పోయాడని పలుమార్లు పలవరించాడు. డాక్టర్లు సిఫారసులు చేయగా మరినాల్గు రోజులకే ఆయనా వచ్చారు. మామగారిని చూడకొనే నిమిత్తం, దానితో ఆయన వాంఛలు భర్తీ అయ్యాయి. అప్పటి

నుంచీ మోతీలాలు కొంచెము బాగున్నట్లు కనిపించారు. తనంతట తాను లేచి యింట్లో నాలుగడుగులు నడవగలిగారు. ఆరవ తేదీని ఉదయం జవహర్‌లాల్ తన ప్రక్కనే కూర్చున్నారు. స్వరూపరాణీ కూడా ప్రక్కనే వుంది, గతరాత్రి తనకు నిద్ర సుఖంగా పట్టలేదన్నారు మోతీలాలు కాని ముఖం మాత్రం ప్రశాంతంగానే కనిపించింది. కొంతసేపటికి ఉన్నట్లుండి కళ్లు మూసుకొన్నారు. వెంటనే భార్య కెవ్వున కేక పెట్టింది. పండితగారు నిద్రపోతూ వుండివుంటారు, గొడవ పెట్టవద్దని జవహారు తల్లిగారిని కూక లేశారు. కాని మూసిన కళ్ళు ఇక మరి తెరవలేదు. మోతీలాలుగారు మరణించారని అంతా గొల్లుమన్నారు.

మోతీలాలుగారి శవాన్ని లక్నో ఆస్పత్రినుంచి నేరుగా అలహాబాదులోని ఆనందభవనానికి తీసుకువచ్చేశారు. ఆయనదహన సంస్కారం గంగానదివొడ్డున జరుపబడింది. ఆయన అంతిమయాత్రలో వేలకొలదీ జనులు గుమిగూడి శవముతో కూడా స్మశానానికి వెళ్లారు. చితికి నిప్పంటించేముందు గాంధీగారొక చిన్న వుపన్యాసం చెప్పారు. దానితో ఆ వచ్చినవారందరికీ కూడా గుడ్లనీళ్లు తిరగాయి. దానితో జవహారుసైతంగా భారతీయులంతాకూడా దుఃఖసముద్రంలో మునిగిపోయారు. మోతీలాలుగారి నిర్యాణసమయంలో జవహారును ఆదుకొని ధైర్యము చెప్పి గాంధీగారు వారింటికంతటికీ పెద్దదిక్కయ్యారు.

ఆమరునాటినుంచే జవహారుకు ఆయన తల్లిగారికి వేలకువేలు సానుభూతి లేఖలు టెలిగ్రాములూ వచ్చాయి. అందులోకల్లా వైస్రాయి పంపినది చాల ముఖ్యమైనది. దానివల్ల ఆయన ఆంగ్లేయుడైనప్పటికీ, వుద్యోగరీత్యా యిక్కడికి వచ్చినప్పటికీ, బ్రిటిష్‌పార్లమెంటువారి ఆజ్ఞలకి లోబడి భారతదేశాన్ని పరిపాలిం

చవలసినవాడైనప్పటికీ ఆయనలో వుండే మానవత్వమూ దయా శాంతి సౌజన్యాది సహజస్వభావం వెల్లడిఅయింది. తండ్రిగారు కాలంచేసినప్పటినుంచీ జవహరు గాంధిగారినే తనతండ్రిగా చూడమకో నారంభిచారు గాంధీగారి శాంతిప్రియవచనాలతో ఆయనకేకాకుండా కుటుంబంలోనివారందరికీ కూడా కొంతమనశ్శాంతికలిగింది.

ఢిల్లీ సంధి

రాజీ షరతులు చర్చించేందుకు రావలసినదని వైస్రాయిగారి వద్దనుంచి గాంధీగారికి పిలుపువచ్చింది. అది సరిగా మోతీలాలుగారి ప్రాణంపోయిన మరొక గంటకు వచ్చింది. అంతేగాక ఆయన అందుకు సంబంధించిన వారందరినీ ముందుగా అలహాబాదుకు రప్పించారు. వైస్రాయిగారి వద్దనుంచి లేఖ తెచ్చినవారు శ్రీనివాస శాస్త్రి, సప్రూగార్లు. సరిగ్గా అనాడే రౌండుటేబులు భారతసభ్యుల బృందం బొంబాయిరేవులో దిగింది. అక్కడనుంచి వారంతా తిన్నగా అలహాబాదు వచ్చేశారు. రౌండుటేబిలు సమావేశంలో చర్చనీయాంశాలు ప్రభుత్వం రాజీషరతులు కొన్ని [illegible] జవహరులాలుగారి యింటివద్దనే జరిగాయి. కాంగ్రెస్ కమిటీసభ్యులుకూడా అక్కడేవున్నారు. సభలలో లండనులోజరిగిన రౌండుటేబిలుసభ చరిత్రంతా సమగ్రంగావివరించారు. ప్రారంభంలోనే శాస్త్రిగారు తమంతట తానే ఎడింబరోలో తాను చెప్పిన దానికి తమ విచారాన్ని వెలిబుచ్చుతూ తానెప్పుడూ తన పరిసరాలకి లోబడి మాట్లాడే వాడననీ అందుచేత అప్పుడక్కడ అల్లా చెప్పవలసి వచ్చిందనీ క్షమార్పణ గోరుకొన్నాడు.

ఈ ప్రతినిధులుకూడా యిదివరలో జవహరులాల అనుకొన్న దానికంటె విన్నదానికంటేనూ యెక్కువ యేమీ చెప్పలేదు. తెల్ల

చాటు కుట్రలను గురించి యేమేమో చెప్పారు. వారెంతసేపు ఫలానా ప్రభువుగారు యిల్లా చెప్పారు, ఫలానా "సర్" గారు యిల్లా చేశారు రహస్యంగాను, భారతదేశ లిబరలు మిత్రులు చెప్పిన సిద్ధాంతాలమీద తూష్ణీంభావం చూపిస్తూ పెద్దవుద్యోగస్తులు జరిపిన రహస్య సంభాషణలకీ ఎందుకూ పనికిరాని చెత్తకూ గొప్ప ప్రాధాన్య మిస్తూ మాట్లాడారు. అందుచేత యీ లిబరలు నాయకులతో మాట్లాడిన వారి యిష్టాగోష్టీవల్ల ఏమీ ప్రయోజనం కనిపించలేదు. అందుచేత లండన్ రౌండుటేబిలు వారి తీర్మానాలవల్ల యేమీ ప్రయోజనం లేదని తేలిపోయింది.

తర్వాత గాంధీగారు వైస్రాయిని కలుసుకుని మాట్లాడడానికి అంగీకరించారు. దానివల్ల యేమైనా ఫలితమున్నా లేకపోయినా గాంధీగారి తత్వం విరోధులతో తరుచు ప్రస్తావించుతూండడమే యిష్టం. అల్లా చెయ్యటంవల్ల కొన్నాళ్ళకి కాకపోతే మరికొన్నాళ్ళకైనా ఆవిరోధికి తన ఆంతర్యం పూర్తిగా అర్థమై జరిగితే మేలూ జరగవచ్చును, లేదా వచ్చిన నష్టమూ లేదు.

అందుచేతనే వైస్రాయిగారి పిలుపుమీద మోతీలాలుగారి దిన వారాలు వెళ్ళాక జవహరులాలు సైతంగా 1931 వ ఫిబ్రవరిలోనే అంతా వెళ్ళి ఢిల్లీలో మకాం వేశారు. గాంధీగారూ యిర్విన్ ప్రభువుగారూ చాలారోజులు నిత్యం కలుసుకొంటూ యేవేవో రాజీవిషయాలని గురించి సమగ్రంగా చర్చించుకొంటూ వుండేవారు. సాయంకాలము మకాముకు వచ్చి యేనాడు జరిగిన గోష్టి, నావేళే బసలో వున్న జవహర్ మొదలైనవారికి చెప్పుతూ వుండేవారు. ఇల్లా వొక వారం పది రోజులు వరుసగా చర్చలు జరిగింతర్వాత వైస్రాయిగారు యేంకారణంచేతనో గాంధీగారికి మళ్ళీ కబురుచేయలేదు. వొకటి

రెండు మూడూ వారం రెండువారాలూ అల్లా కనిపెట్టుకొని వుండి పోయారు సంఘమంతాను.

క్రమంగా వారంతా యిక నిస్పృహ చెందారు. యిక వైస్రాయిగారు తమతో చర్చించదలచుకోలేదని, ఎవరి యిళ్ళకు వారు పోదామని మూటా ముల్లీ కట్టుకొంటూవున్నారు. 1931 మార్చి 4 వ తేదీని అకస్మాత్తుగా వైస్రాయిగారివద్దనుంచి మళ్ళీ పిలుపు వచ్చింది. దానితో వీరంతా మళ్ళీ ఆగిపోయారు. దీని పర్యవసాన మేదో చూచేపోదామని. ఆనాడుదయం 10 గంటలకి వెళ్ళిన గాంధీ గారు రాత్రి 12 దాకా బసకి రాలేదు. వైస్రాయిగారి దగ్గరనుంచి, కారణం యేమిటా అని అందరు పరిపరివిధాల అనుకొన్నారు. తుద కంతా నిద్రలో వుండగా గాంధీగారు వచ్చి జవహరులాల్ గారినీ అందరినీ లేపి రాజీకుదిరిందని చెప్పి, జరిగిన సంగతులన్నీ వివరించి చెప్పారు. అప్పటికి రాత్రి 2 గంటలైంది. అందరూ లేచి ఆరాజీ నామా ముసాయిదాను చదివారు. వైస్రాయిగారి ఆఫీసులో ఆ ముసాయిదా ప్రకారం ఫెయిర్ కాపీ వ్రాయడమూ వుభయులూ సంతకాలు చెయ్యడమూ కూడా అయిపోయింది. అందుచేత ఇంక దాన్నిగురించి ఔను, కాదు అని చర్చించుకోవడమూ అనవసర మే.

అయినా వాటిలో రెండుమూడు షరతులుమాత్రం జవహరుకు అసమ్మతిని కలిగించాయి. 1. రాజీషరతులలో రెండవదైన రక్షణలు అన్నదస లేనచ్చ లేదు. 2. అసంపూర్ణస్వాతంత్ర్యం. స్వాతంత్ర్యమె ప్పుడూ పూర్తిగానూ శాశ్వతంగానూ వుండవలెనేగాని, అసంపూర్తి గాను అశాశ్వతంగానుమాత్ర మే అయితేస్వాతంత్ర్యమన్నమాటికి అర్థ మే చాలదు. అది మధ్యమధ్య వైషమ్యాలకీ కారణభూత మౌతూనేవుంటుంది. 3. శాసనోల్లంఘనోద్యమం శాశ్వతంగా నిల్పి వేయబడాలట. అది ఎల్లాగ చెల్లుతుంది. ఆర్థిక మాంద్యవల్ల రైతు

లంతా పన్నులు చెల్లించలేక పూనేస్తే ఇప్పుడు వాళ్ళ బుర్రలు బద్దలుకొట్టి ఏక మొత్తంగా వసూళ్ళు చెయవచ్చుననా దాని అర్థం? ఇది యు.పి.లో ముఖ్యమైన సమస్య. పన్నులనిరాకరణ, కేవలం రైతులసమస్య. అదీఒక శాసన మే. దాన్నికూడా యిందులో యిము డ్చుకొన్నట్టా? దానిభావం? అది ఆర్థికసమస్య. దానికీ ముడిపట్టి అందుకూ మీ రే కారకులుకనుక వెంటనే చెల్లించండి'' అంటే మన మేం చేస్తాం? అది రాజకీయకారణం కాకూడదు.

ఆరాత్రి తెల్లవారేదాకా జవహరుకు ఈవిషయాలమీదే ఆలోచనపడి నిద్రపట్టలేదు. మర్నాడు వుదయం గాంధీగారితో యీవిషయాలని గురించి చెప్పాడు. గాంధీగారు ఈశాసనోల్లంఘనో ద్యమ విషయమూ పన్నులనిరాకరణోద్యమవిషయము తిరిగీ వివ రంగా తెలియచెప్పి దాన్ని సవరించవలసినదని కోరితే అందుకు వైస్రాయిగారు'' మీరు పన్నులనిరాకరణ మానెయ్యండి ఎవరి పన్నులు వారు మామూలుప్రకారము చెల్లించండి అనిరైతులకు చెప్పండి. అంతా ఒక్క మొత్తంగా చెల్లించాలా? కొన్నివాయిదాల మీద చెల్లించుకోవచ్చునా, అన్నది రాష్ట్రసమస్య. దాన్నిఆరాష్ట్ర గవర్నరుగారే చెబుతారు. అందుచేత మనమిప్పు డిందులో తుడు పులు పెట్టనక్కరలేదు. అనిసమాధానంచెప్పి పంపివేశారు. అదీనిజమే ఆవిషయం రాష్ట్రగవర్నరుగారితో మాట్లాడి వాయిదాలు కోరవ చ్చును. లందుకు అప్పుడు ఆయ ... చే మనవైస్రాయిగారిచే తనే చెప్పించవచ్చును. అని అండ ... సమాధానపడి వూరుకొన్నారు. కాదంటే మొత్తానికే భిన్నంగసస్తుంది. ఈమూడువారాలచర్చా ఫలితంభగ్నమవడమే కాకుండా ప్రభుత్వం యింకా యేవిధమైన దౌర్జన్యచర్యల కుపక్రమిస్తుందో అని జవహరు ''పోనీ తాత్కాలి కంగా కొంతకాలంపాటు ఈరాజీప్రకారం వూరుకొందాము. ఆవిధం

గానైన యెన్నేళ్ళబట్టో జెయిళ్ళలో మగ్గుతున్న వాళ్ళంతా వొక్క-మారుగా యివతలకి వస్తారు. కాస్త [illegible] నిల్చుకోవాలిగదూ" అని తనలో తాను అనుకొని జవహరులాలు తనసంతృప్తిని తెలిపారు.

ఇక్కడీ కథ యిల్లా జరగగా యింగ్లాండులో జనరల్ యెన్నికలు జరగడమూ అందులో లేబరుపార్టీ వోడిపోవడము కన్సర్వేటివులు అధికారంలోకి రావడమూ, రాంసే మేక్డొనాల్డు ప్రభువు యింగ్లాండు ముఖ్యమంత్రిగా కావడం జరిగాయి. దానితరువాత లండన్‌లో జరగబోయే రౌండు టేబులు కాన్ఫరెన్సులో గాంధీయిర్విన్ వొడంబడికను గురించి యింకా యితర హక్కులనుగురించి మాట్లాడేందుకు గాంధీగారిని పంపుదామనుకున్నారు. కాని ఆవిషయం జవహరుకు యెంతమాత్రమూ యిష్టంకాలేదు. అయినా గాంధీ యిర్విన్ సంధిపత్రం ముందుగా కాంగ్రెస్ కమిటీలో ఆమోదింప జేయవలసిన అగత్యమున్నది. అందుచేత 1931 డిశంబరులో అ. భా. కాం. మహాసభ కరాచీలో జరిపించారు. అందులో గాంధీ యిర్విన్ వొడంబడికను చదివి వినిపించారు. చాలమందికి యిష్టము కాలేదు. సరిరామో కాదోనన్నట్లుగా వున్నారు. అయినా గాంధీ గారికి మన మా స్వాతంత్ర్యమిచ్చి పంపించినప్పుడేకదా ఇదియెల్లా జరిగినా మనమంతా దానికి బద్ధులం కావలసిందే. కనుక ఆమోదించండి అన్నారు. ఎల్లాగయితేనేం ఆమోదించారు. ఆ తర్వాత గాంధీ తనతోకూడా సహాయార్థం శ్రీమతి సరోజినినాయుడిని కూడా తీసుకొని లండన్ రౌండు టేబులుకు హాజరయ్యారు. అక్కడి వారంతా వీరిని హేళనగా చూచి వొక్క-విషయమూ తేలకుండా ములగకుండా పంపారు.

ఈవిధంగా గాంధీగారి లండను రౌండు టేబులు సమావేశం భగ్నమైనందుకు చాలా చిన్నబుచ్చుకొని అయన వెంటనే యింటికి

మళ్ళారు. 1931 డిసెంబరు నెలాఖరు నాటికి గాంధీగారు బొంబాయి చేరుకున్నారు.

గాంధీయిర్విన్ ఒడంబడిక ప్రకారం రాజకీయఖైదీలందరినీ ప్రభుత్వం విడిచిపెట్టింది. జెయిలునుంచి యింటికైతే మహావీరనారీ మణి శ్రీమతి కమలానెహ్రూ జయోత్సాహంతో వచ్చింది కాని ఆమె ఆరోగ్యం బాగా పాడైపోయింది. అంతక్రితము జెయిలుకు వెళ్ళినప్పటినుండీ జవహర్‌గారికీ ఆరోగ్యం దెబ్బతింది. అయినా వెంటనే తండ్రిగారు మరణించడముచేతనూ, ఆవెంటనే గాంధీ గారితో కలిసి ఢిల్లీవెళ్ళి మూడువారాలపాటు సంధిచర్చలతో సత మతమవడంచేతను అక్కడనుంచి రాగానేమళ్ళీ కరాచీకాంగ్రెసుకు వెళ్ళడంచేతనూ మనస్థిమితం లేక తన ఆరోగ్యం విషయమై జవహరు కూడా శ్రద్ధతీసుకోలేదు.

కమలానెహ్రూ జెయిలునుంచి వచ్చాక యిద్దరిపరిస్థితులూ పాడుగానేవుండడంచేత యిద్దరూ కూడా కొంత దేహశాంతీ మన శ్శాంతీ కూడా పొందవచ్చునని సింహళం వెళ్ళారు అక్కడ కొన్నాళ్ళు హాయిగా విశ్రాంతి తీసుకొని తిరిగి యింటికి ఆనందభవ నానికి వచ్చేశారు. ఇంతలో లండనులో రౌండుటేబిలు వ్యవహా రము విఫలమైందని తెలిసి వెంటనే వెళ్ళి గాంధీగారిని కలుసుకొని వివరంగా అన్నీ తెలుసుకొందామని బయలుదేరి బొంబాయి సమీ పానికి వెళ్ళేసరికి పోలీసులు ఆయనను అడ్డగించి వెళ్ళడానికి వీలు లేదని అభ్యంతరపెట్టారు. దానితో ఆయనకి కోపంవచ్చి "నేను శాసనధిక్కారం చేస్తున్నానని ముందుకు త్రోసుకుపోతువుంటే వెంటనే యెరెస్టువారంటు పట్టుకువచ్చి పోలీసులు జవహరును నిర్బం ధించారు. ఇది 1931 డిశంబరు 26 వ తేదీని జరిగింది. 1932 జనవరి 4 వ తేదీనే గాంధీగారినికూడా యెరెస్టుచేసి బంధించేశారు. ఆయన

తోబాటు యింకా కొందరు నాయకులను కూడా బంధించారు. బహుశః యిదంతా యింగ్లాండుకు కన్సర్వేటివుపార్టీవారు ప్రభుత్వం వహించిన కారణము గావచ్చును. రౌండు టేబిలునుంచి గాంధీగారు తిరిగి వచ్చేటప్పుడే యీ అధికారాలు క్రొత్తరాజప్రతినిధి విల్లింగ్టన్ ప్రభువుకు పంపించి వుంటారు.

తిరిగి సత్యాగ్రహాలు ప్రారంభం

దేశంలో యీ విధంగా మళ్ళీఅరెస్టులు ప్రారంభించడముతో కాంగ్రెసువారు మళ్ళీ సత్యాగ్రహాలు ప్రారంభించారు. ఈమారు ప్రభుత్వం చాలాతీవ్రమైన చర్యలు ప్రారంభించింది. ఎన్నో కఠిన మైన ఆర్డినెన్సులు ప్యాస్ చేశారు. వేలకొద్దీ జనాన్ని జెయిళ్ళల్లో పెట్టారు. జవహరులాలుకు మళ్ళీ రెండున్నర సంవత్సరాలు శిక్ష విధించారు. ఆయన సతీమణి కమలానెహ్రూను కూడా అరెస్టు చేశారు. కాని ఆమె జబ్బుగానున్న సంగతి తెలిసికొని కొద్దిరోజుల లోనే ఆమెని విడిచిపెట్టారు.

భారతదేశానికి యిదివరలో రాజప్రతినిధియైన యిర్విన్ దొరగారు వెళ్ళిపోవడమూ, ఆయన స్థానానికి విల్లింగ్టన్‌ప్రభువు రావ డము, లండన్నుంచి వచ్చిన క్రొత్త ఆర్డర్లు అందుకోవడమూ, వెంటనే మన దేశంలో మళ్ళీఅరెస్టులు, జెయిళ్ళు, లాఠీచార్జీలు విజృంభించాయి. ఈమారు కాంగ్రెసును రాజద్రోహపు పార్టీలక్రింద భావించి కాంగ్రెస్ కార్యాలయాలమీద దాడులుచేసి వారి రికార్డులు దగ్ధాలుచేసి వారి వసతులు స్వాధీనం చేసుకొని దేశంలో యెక్కడా కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేయాలని తలపెట్టారు. ఈసందర్భంలో మోతీలాలుగారు కాంగ్రెసుకు వ్రాసియిచ్చిన "ఆనందభవనం" మీద కూడా దాడి చేసి అందలి రికార్డును ధ్వంసంచేసి ఆభవనాని

ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. దేశంలో కాంగ్రెస్ అనే మాట కూడా నిషేధింపబడింది. కొన్నాళ్ళపాటైనా శాంతంగా బ్రతుకుతారు ప్రజలు అనుకొని యెక్కడి కక్కడికే సమ్మతించి యిర్విన్ గారితో చేసుకొన్న ఒడంబడిక అశాశ్వతమైంది.

ఇల్లాంటి పరిస్థితిలో కాంగ్రెసువారు. యు. పి. లోని వ్యవసాయదారుల సమస్యని యెదుర్కోవలసి వచ్చింది. అందుకని కాంగ్రెస్ నాయకులు యు. పి. పర్యటించి వెనుకటి వొడంబడిక ప్రకారం మీరు సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వానికీ జమీందార్లకీ పన్నులు చెల్లించి వెయ్యండని చెప్పి వారికి కనీసం కొంత రిమిషన్నూ మిగిలినదానికి వాయిదాలున్నూ కోరడంకోసం యు. పి. రాష్ట్ర గవర్నరుగారి వద్దకు వెళ్ళారు. ఆరాష్ట్రంలో విశ్వాసనీయుడైన కాంగ్రెస్ నాయకుడున్నూ మంచిమాటల నేర్పుగలవాడూనైన గోవింద వల్లభపంతుగారిని ప్రభుత్వానికీ ప్రజలకీ మధ్య యీరాయబారాలు నడపడానికి యేర్పాటుచేశారు. ఆయన అ. భా. కాం. కమిటీలోని ముఖ్య మెంబరు కూడాను.

ఆయన రాష్ట్ర గవర్నరుగారివద్దకు వెళ్ళి దేశంలో ధరలు పడిపోయి ఆర్థికమాంద్యము యేర్పడడమూ, ఆకారణాన రైతులు వారివ్వవలసిన కనీసపన్నులు కూడా యివ్వలేకపోవడమూ గురించి గవర్నరుగారితో వివరంగా మంచినేర్పుతో చెప్పి గవర్నమెంటు అధికారులచేత ఆయాప్రాంతాలన్నీ తనిఖీలుచేయించి తుదకు ఆ సంగతులన్నీ యదార్థాలే అని గవర్నరుగారిచేత వొప్పించాడు. అయితే ఎంత శాతం రిమిషను యిప్పించ మంటారు ? అని గవర్నరుగారు ప్రశ్నించారు. అందు గోవిందవల్లభపంతుగారు అది అంతా తమ దయతో కూడుకొన్నవిషయము. కాబట్టి ఏలినవారు రైతు పడిపో

కుండా మళ్ళీ వానివ్యవసాయము వాడు చేసుకొనేలాగా తమరే యోచించి యీసాయము చేయవలసిందని కోరాడు.

"సరేఆలోచిస్తాం" అనిపంపారు. ఈలోపున ఆయనకి యేదో అత్యవసర పరిస్థితివచ్చి కొన్నినెలలు శెలవుపెట్టి అకస్మాత్తుగా వెళ్ళిపోయారు. కొత్తగా వచ్చిన గవర్నరుగారు "మొదటినుంచీ మీా వ్యవహారము సర్ మాల్కమ్ హైలీ దొరగారు చూచారు కనుక దాని పర్యవసానం కూడా వారిచేతిమీాదుగానే జరగాలి. అందులో నేను చెయ్యిచేసుకోకూడదు. వారువచ్చేవరకు యెల్లాగో ఓపిక పట్టండి" అని శెలవిచ్చారు. ఆకారణంచేత అది "ఆలస్య మమృతం విషమ్" అయింది.

యు. పి. రాష్ట్రమంతా చిన్నాపెద్ద జమిందారులదీ పెద్ద భూస్వాములదీ అయివుంది. అందుచేత ప్రభుత్వానికి వేరుగా పన్ను చెల్లించవలసినవారు ఆయాభూఖామందులే. కాని వారు తమక్రింది రైతులు పన్నులీయనిదే ప్రభుత్వానికి చెల్లించరు. పయిగా రైతులని ప్రభుత్వంవారికంటే దౌర్జన్యంగా హింసించుతారు. ఇప్పుడు ప్రభుత్వంవారు ఎంతశాతం రిమిషను యిచ్చినా ఆ లాభాన్ని ఆ జమిందారులూ భూఖామందులుపొంది లాఠీదెబ్బలు,జప్తులు, వేలాలు రైతులికి వప్పగిస్తారు. ఇప్పుడు గవర్నరుగారు శెలవుమీాద వుండటం చేత యేర్పడిన కాలవిలంబనలో రైతులకు జమిందారులవల్ల ప్రభుత్వంవల్ల కూడా బాధలు రెట్టింపయ్యాయి.

బెంగాలు యు. పి. రాష్ట్రాలలోనూ సరిహద్దురాష్ట్రాలలో నున్నూ కాంగ్రెస్ నాయకులు అనేకులు జెయిళ్లలో మగ్గుతున్నారు. కొత్తవైస్రాయి కాంగ్రెస్ మీాద యుద్ధాని కన్నా ప్రకటించాడు. గాంధీ ఒకసారి వైస్రాయిని కలుసుకొని సంప్రదించుదామంటే అవకాశంకూడా యివ్వక అయన్నే బంధించాడు. అప్పట్లో బ్రిటిష్

ప్రభుత్వంలో వున్న భారతదేశశాఖా కార్యదర్శి ''సర్ శ్యామూర్ హోరే. ఇల్లా వ్రాశాడు'' ప్రభుత్వంజారీచేసిన ఆర్డినెన్సులు చాలా తీవ్రమైనవి, కఠినతరమైన వనిన్నీ అంగీకరించక తప్పదు. ''భారతజాతీయజీవనంలోని సకలాంగాలకీ వర్తించే లాగ వాటిని రూపొందించి మరీ అమలుజరిపారు. అంతే గాకుండా ప్రభుత్వం కాంగ్రెసును నిషేధించి దాని ఆస్థిపాస్తులన్నీ బలవంతగా స్వాధీనం చేసికొని, కాంగ్రెస్ నిధులను కైంకర్యంచేసి రికార్డు ధ్వంసంచేసి, కాంగ్రెసుకు అనుబంధసంస్థలనూ దానిపట్ల సానుభూతిచూపే సంస్థలనూ కూడా అల్లాగేచేసింది.

రాజకీయ బహిరంగసభలు నిషేధించింది ఊరేగింపులు నిరాకరించింది. పత్రికల గొంతుకలు నొక్కేసింది. వేలకొలదీ జనాన్ని బంధించి విపరీతంగా జరిమానాలు కూడావిధించింది విల్లింగ్టన్ ప్రభువు తనకున్న శక్తినంతా వినియోగించి నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాడు. మెరుపులా లంఘించి పిడుగులా విరుచుకు పడుతూవుంటే కాంగ్రెస్ వంటి పటిష్ఠమైన సంస్థకూడా నివ్వెర పాటుతో ఏమి చేయడానికీ తోచక మూగబోయింది.

నెహ్రూ బందిఖానాలో వుండగా వృద్ధురాలైన తన తల్లిని ఏదో వూరేగింపుకు సారథ్యం వహించిందనే నెపాన పాశవికంగా హింసించి, లారీలతో చావమోది రోడ్డుప్రక్కకుయీడ్చేసిపోయారని తెలిసి చాలా బాధపడ్డాడు. ఆమె అక్కడే స్పృహతప్పి పడిపోయి వుంటే పోలీసు లామెని ఆస్పత్రికైనా చేర్చలేదు. ఈవార్త విన్నాక జవహరు హృదయం చాలా దెబ్బతింది. ఇంక అహింసామార్గాన్ని స్వరాజ్యం సంపాదించలేమనిపించింది. పశుత్వంగా సంచరించేవాళ్ళకి మానవుడిలోని మంచితనం యెల్లా తెలుస్తుంది.

నెహ్రూ సింహళయాత్రా విశేషాలు.

నైనీజెయిల్లో వున్నప్పటి నుంచి జవహరుగారికి వొంట్లో ఆరోగ్యం సరిగావుండడములేదు. పైగా కమల ఆరోగ్యం బొత్తిగా పాడయింది. అందుచేత డాక్టర్లు ఆయనను కుటుంబసైతంగా కొన్నాళ్లు విశ్రాంతి తీసుకోక తప్పదని బలవంతం పెట్టారు. భారత దేశంలో అన్ని విధాల శీతోష్ణస్థితులూవున్నా దేశానికిసంబంధించి ఆయన యెక్కడ వున్నా రాజకీయసలహాదారులు ఆయన్ని వెంబడించక తప్పదు. వచ్చేరురా అంటే వారితో నిర్విరామంగా సంభాషణలూ తప్పవు. కనక మొత్తానికి భారత దేశం దాటి యెక్కడికైనా వెళ్ళి విశ్రాంతి తీసుకుంటే మంచిదన్ని గ్రహించి ఆయన అటువంటిది మన దేశానికి దగ్గరలో నున్నది సింహళద్వీపమని తోచి జవహరులాలు సతీసుతలను వెంటబెట్టుకొని సింహళం వెళ్లారు.

అక్కడ "నువరాఎలియా" యనే గ్రామం నచ్చుబాటుగా వుండి అక్కడ విశ్రాంతితీసుకోడానికి మకాము చేశారు. 1927లో యూరోపునుంచి తిరిగివచ్చిన తర్వాత ఆయన అనుభవించిన విశ్రాంతి ఆ గ్రామంలో వున్నప్పుడే అక్కడి వాతావరణం,వసతీ, గ్రామీణులూ విహారయోగ్యస్థలాలూ ఆయన్ని ఆకర్షించాయి. అక్కడి ప్రజలు అన్ని జాతులవారూ ఆయనని యెక్కువగా గౌరవించి ఆదరించారు. మొత్తానికి ఆయూర ఆయ నున్నదల్లా రెండువారాలుమాత్రమే. ఆస్వల్పకాలంలోనే వారంతా తనకు మిత్రులైపోయారు. ఆప్రజలు ఆయనకిచ్చిన ఆతిథ్యం అపారమూ హృదయపూర్వకమూ యెన్నటికీ మరుపురానిదీని. వారిని చూచేసరికి జవహరుకు ఆనందమూ ఆశ్చర్యమూ పొంగివచ్చేవి. అందులో వారు చూపే ఆదరణకి అంతూ పొంతూ లేక పోవడంచేత మొగము మొత్తినట్టే బాధకరంగాకూడా

తోచేది. అయినా భరించవలసివచ్చేది. వాళ్లది వెర్రిమమకారం అనేకమంది కూలీజనమూ, తేయాకుతోటల్లో పనివాళ్ళూ తమ్ము చూడాలని చాలా మైళ్ల దూరాన్నుంచి నడిచి వచ్చేవారు స్త్రీలూ పురుషులూకూడాను. వాళ్ళు వచ్చేటప్పుడు తమతో అక్కడి అడివి పువ్వులూ, కూరగాయలూ, దుంపలూ, తేనె, వెన్న, నెయ్యి, పాలూ, పెరుగూ యిల్లాంటివి యెన్నో తెచ్చి వారికి కానుకగా సమర్పించే వారు. వద్దంటే వారు బాధపడేవారు. బిక్కమొగాలు వేసుకొనేవారు. బ్రతిమాలేవారు పుచ్చుకోమ్మని. జవహరు కుటుంబంఅంతా కలిసి ఆముగ్గురే. వచ్చే కానుకలు నిత్యమూ బండెడుండేవి.

నిత్యమూ తమకివచ్చే యీ పదార్థాలన్నీ ఏమిజేసుకొంటారు. ఆగ్రామంలోవుండే అనాథశరణాలయానికి కొంత, ఆస్పత్రికి కొంత పంపించివేస్తూవుండేవారు. ఆ సంస్థలవారుకూడా యీ కుటుంబాన్ని దర్శించి తమ కృతజ్ఞతలు తెలుపుకొంటూవుండేవారు. కమలా తానూ కూడా వొకరినొకరు చూచుకొని నవ్వుకొంటూవుండేవారు. వారి హృదయాలకి, జానపదుల మనస్తత్వాలు సహజంగా అల్లాగే వుంటాయని మురిసిపోతూవుండేవారు వారిలోవారు. నిత్యమూ అంత మంది జనం తమ్ము చూడవస్తూంటే చాలా వుక్కిరిబిక్కిరిగా వుండేది. ఎంతో వోపిక తెచ్చుకోవలసివచ్చేది, ఏదైనా మితిమీరితే భరించ డము కష్టమేకదా!

పైవిధంగా అక్కడ రెండువారాలు గడిపి యింకా ఆదేశంలో వుండే సుప్రసిద్ధదృశ్యాలనీ, చారిత్ర్యక ప్రదేశాలనీ, కళాశిథిలాలనీ, బౌద్ధఋషివాటికలు, సుందరారణ్యసీమలనిదర్శించి ఆనందంపొందారు. అక్కడి అనూరాధపురంలోవుండే బుద్ధవిగ్రహం అతిరమ్యంగావుంది. దాన్ని చూచి ముగ్ధులైపోయారు. తరువాత కొన్నాళ్ళకి జవహరు ఢేరాడూన్ జెయిల్లో వుండగా సింహళంలో వారికి మిత్రుడైన వొకర్థ

ఆవిగ్రహపటాన్నొకటి ఆయనకి కానుకగా పంపించారు. తరువాత కూడా జవహరు విగ్రహాన్ని తన గదిలో వొక చిన్న బల్లమీద పెట్టుకొని నిత్యం కొంతసేపు ఆనందంగా చూస్తూ వుండేవారు. క్రమంగా ఆయనకా విగ్రహమే వొక మంచి స్నేహితుడిలా అయింది. దాన్ని చూచుకొంటూంటే జవహరుకు శాంతమూ, శక్తి రావడమూ మనోవ్యాకులతపోవడమూ జరుగుతూవుండేది. అదంతా ఆచిత్రంలో వుండే బుద్ధుడి ప్రశాంత ముఖలక్షణాలనిబట్టి కలిగేది. అంత అందమైన చిత్రం అది.

కారణం యేమిటో చెప్పలేకపోయేవాడుగాని బుద్ధవిగ్రహమంటే మాత్రం జవహరుగారికి చాలా ప్రియమైంది. అంటే ఆ మతంమీద ఆసక్తి వుందన్నమాటగాదు. ఏమతంమీందా ఆసక్తి లేదాయనకి. అందులోను అనూరాధపురంలోని బుద్ధవిగ్రహాన్ని చూచినప్పుడుమాత్రం ఆమతంలో చేరిపోదామా అనిపించిందట మొదట. కాని తన తత్వంతో తర్కవేలు వేసుకు చూచుకుంటే తన కేమతంలో చేరడానికీ అనుకూలించే బుర్ర కాకపోయింది తనది. బౌద్ధమతంలో చేరితే ఆయాశ్రమంలో పడివుండాలి ఏపనీ యేగొడవా లేకుండాను. తన జాతక మట్లాంటిది కాదు. ఎక్కడా వొక్కచోట శాంతంగా సుఖంగా కూర్చునే బుద్ధి లేదు తనకి. కొన్నాళ్ళుమాత్రం తనకి ఆశ్రమం మనోహరంగా సుఖంగా వుంది. అక్కడి వృష్టవాయు ప్రసారా లనుభవిస్తూ హాయిగా మంచి మంచి కలలుకంటూ కాలం గడిపారు.

అంతట్లో ఆయన విహారదినాలు పూర్తయాయి. ఆ యాశ్రమము, సింహళద్వీపమూ కూడా విడిచి స్వదేశానికి బయలుదేరారు. కాని అక్కడనుంచి రావడమూ కొంచెము బాధగానే కనిపించింది. ఆయన జెయిల్లో వుండేరోజుల్లో ఆ సింహళద్వీపమూ, అక్కడి

అమాయిక జానపదులు, వారి ఆదరాభిమానాలూ, అనిరుద్ధపురమూ, బుద్ధవిగ్రహమూ జ్ఞాపకానికి వస్తూవుంటే ఎంతో మధురంగా అనిపించేదట జవహరుకి.

సింహళాన్నుంచి భార్యా, తనూ, యిందిరా సరాసరి కన్యాకుమారి దక్షిణాగ్రం చేరుకున్నారు. "ఈమాటు నాటుదారిని ప్రయాణం చేద్దాం, మధ్యదారిల్లో దక్షిణదేశం విశేషాలన్నీ చూచుకొంటూ" అనిపించింది. సింహళం వెళ్లేటప్పుడు యివేవీ చూడకుండా బొంబాయినుంచి నేరుగా స్టీమరుమీద వెళ్ళిపోయారు.

కన్యాకుమారి అగ్రం చాలా ప్రశాంతంగానే వున్నట్టుతోచింది. అక్కడినుంచి తిరువాన్కూరు, కొచ్చి, మలబారు, మైసూరు, హైదరాబాదు మొదలైన స్వదేశీసంస్థానాలన్నీ యెల్లావుంటాయో చూడాలని అల్లా బయలుదేరారు. అందులో కొన్ని చాలా అభివృద్ధిలో నున్నవన్నారు. కాని చాలా సంస్థానాలు వెనుకబడే వున్నాయట. తిరువాన్కూరు, కొచ్చి సంస్థానాలు బ్రిటిష్ యిండియాకంటే విద్యావిషయంలో చాలా అభివృద్ధిలో నున్నవట. మైసూరు సంస్థానం పారిశ్రామికరంగంలో చాలా ముందడుగు వేసిందట. కాని హైదరాబాదుమాత్రం ఎందులోనూ ఎదుగూ పొదుగూ లేకుండా పూర్వకాలపు ఫ్యూడలు రాజ్యంలాగ వుందట. అయినా హైదరాబాదులో కూడా జవహరులాలుగారికి ప్రజలూ అధికారులూ కూడా చాలా ఆదరాభిమానాలు చూపారట. అక్కడి ప్రజలని చూస్తే మట్టుకు ఏక్షణాన్ని ఏం వుపద్రవం తీసుకువస్తారో అనే భయంగా వుండేదట జవహరుగారికి.

మైసూరు తిరువాన్కూరులుమాత్రం ఆరోజులలో కొంచెం పౌరస్వేచ్ఛనీ, రాజకీయకృషికి కొంత సావకాశమునూ ప్రజలకి కలిగించినట్లు తోచింది. హైదరాబాదులో మాత్రం యివేవీ పనికిరావు.

మైసూరు సంస్థానంలోని బెంగుళూరులో వొక చిత్రం జరిగిందట. ఆయన అక్కడ వొక మహాసభ చేసి ఆప్రదేశములోవున్న వొక యినుప స్తంభంమీద కాంగ్రెస్ జండాని లేవదీశారట. ఆ సభా సమయంలోమాత్రం ఏ అలజడీ జరగలేదు. కాని వారు వెళ్ళిపోయిన తర్వాత మైసూరు ప్రభుత్వం ఆ స్తంభాన్ని ముక్కలుముక్కలుగా చితగగొట్టి పారవేయించి, జండాని తీసి ఆవల పారవేయించేశిందట. ఈవిధంగా ఆ సంస్థానం కాంగ్రెస్‌ను అవమానపరచిందని విని జవహరు చాలా బాధపడ్డారు. తరువాత తిరువాన్కూరులో కాంగ్రెస్ అంటే వొక అక్రమ సంఘంగా భావించబడింది. శాసనోల్లంఘనం ఆపివేయబడ్డతర్వాత అది సక్రమసంఘమే అయినా కూడా తిరువాన్కూరు సంస్థానం పేరుపెట్టి వొక్క పావులా సభ్యుడు కూడా యెన్నడూ చేరలేదు. ఈ రెండు సంస్థానాలూ మామూలు రాజకీయ కృషిని నలిపివేస్తూ తా మిదివరలో యిచ్చిన స్వల్పసావకాశాలని కూడా లాగివేశాయి. అవి క్రమంగా తిరోముఖాలుపట్టాయి.

హైదరాబాదు సంస్థానము వొకప్పుడు ముందుకు వెళ్లాలేదు, వెనక్కి తగ్గాలేదు ''ఎక్కడున్నా వేగొంగళీ అంటే వేసిన చోటే వున్నానే కంబళీ'' అన్నట్టు ఆసంస్థాన మంతా అదొక అడివి వాలకము. రాజకీయసభలంటే ఎన్నడూ ఎరుగదు. సరేకదా సాంఘికసభలుగాని మతవిషయికసభలుగాని ఎప్పుడైనా జరిగినా వాటినికూడా చాలా అనుమానంతో చూస్తుందా ప్రభుత్వం. అల్లాంటి సభలు జరుపుకోవలసివస్తే ముందుగానే సంస్థానాధీశుల అనుమతి పొందాలి. పేరుగల వార్తాపత్రికలేవీ లేవు. బయటనుండి దుర్మార్గ సమాచారాలేవీ దేశంలోకి రాకుండా వుంచడానికని భారతదేశంలోని యితరప్రాంతాలు పత్రికలేవీ కూడా అక్కడకు రాకూడదు. ఆవిషయంలో వారు అతి కఠినంగా చూస్తారు. కనుక అక్కడికి మితవాద పత్రికలను కూడా రానివ్వరు.

జవహరులాలుగారు కొచ్చిన్ సంస్థానంలో ప్రయాణించినప్పుడు "తెల్లయూదులు" అనే వారిని చూచారు. ఆసంఘము అతిస్వల్పమైనదే అయినా అతిపురాతనమైనదిన్నీ, అసామాన్యమైనదిన్నీ. కాని ఏకారణంచేతనో నానాటికీ క్షీణిస్తూనేవుంది. కొచ్చిలో ఆ తెల్ల యూదుల సంఘముండే స్థానము పూర్వకాలపు జెరూసెలీముని పోలి వుంటుందని అక్కడివారు చెప్పారు. చూస్తే ఆమాట సత్యదూరం కాదన్నట్లంతా పురాతనాకారంతోనే వుంది.

అక్కడనుంచి వారు మలబారుతీరం పొడవునా సిరియను క్రైస్తవులుండే పట్టణాలను ఎన్నో చూచారు. ఆయన అక్కడ ముఖ్యంగా తెలుసుకొన్న సంగతేమిటంటే క్రీ. శ. ఒకటవ శతాబ్దంలోనే క్రైస్తవమతము హిందూదేశానికి వచ్చిందని ఆసంగతిని ఇదివరలో మనవారెవరూ తెలిసికొని యుండలేదు. ఐరోపావారు క్రీస్తుమతాన్ని స్వీకరించడానికి చాలాకాలం ముందుగానే దక్షిణ హిందూదేశంలో మనవారు దాన్ని స్వీకరించారు. ఈమత ప్రధాని ఎక్కడో సిరియాలో వుంటూవున్నా, ఇక్కడ దాన్ని దేశీయం చేసేశారు. దానికి యితర సంబంధాలేమీ లేవట.

ఇంకా వారు దక్షిణదేశంలో నెష్టోరియనుల సంఘాన్ని కూడా చూచి చాలా ఆశ్చర్యపడ్డారు. వారిసంఖ్య పదివేలవరకూ వున్నదని వారి గురువు నెహ్రూగారికి చెప్పారు. నెష్టోరియనులు చాలాకాలము క్రిందటనే యితరజాతులతో కలిసిపోయారని ఇదివరకు జవహరు భావించేవాడు. వారు భారతదేశంలోవున్నారన్న విషయమే ఆయనకు తెలియదట. ఒకానొక కాలములో వారికి చాలమంది శిష్యులుండి వారందరూ కాశీవరకూ వ్యాపించి వుండేవారని ఆగురువు చెప్పారు.

ఇంతకు జవహరులాలుగారు హైదరాబాదు ఎందుకువెళ్లారంటే ముఖ్యంగా శ్రీమతిసరోజినీనాయుడుగారిని అమె కుమార్తెలైన పద్మజ

లీలామణులనూ చూద్దామనే ఆశ. నెహ్రూగారు సరోజినీ దేవిగారి యింటివద్ద వుండగా అక్కడే ఘోషా స్త్రీల సభ ఒకటిజరిగిందట. వారందరూ శ్రీమతి కమలానెహ్రూగారిని చూచుటకై వచ్చిరట. అప్పు డామె మహిళాస్వాతంత్ర్యాన్ని గురించి ఒక చిన్నవుపన్యాసం చెప్పినదట. అందులో కమల "పురుషుడు తనస్వలాభ సంకుచిత భావాలతో ఏవో చాలా చాలా చట్టాలు, ఆచారాలు తయారుచేసి మన నెత్తిమీద రుద్దారని, వాటివల్ల సతీధర్మం ఏమీ పెంపొందేది కాదనీ యింకా యింకా ఏవేవో అన్నీ చెప్పి అవిస్త్రీలస్వేచ్ఛకి యేవిధంగా అభ్యంతరాలు వస్తున్నాయో అనిన్నీ, ఆమూఢా చారాలవల్ల మహిళల వికసించవలసిన జ్ఞానాలు యేవిధంగా ముడుచుకుపోయాయో ప్రస్తుత కాలంలో యింకా అల్లావుండడంవల్ల యేయేఅనర్థాలు సంఘాలకి తెచ్చిపెట్టుతాయో కనుక యిప్పుడు మహిళలు యేవిధంగా తమస్వేచ్ఛకై పురుషులతో పోరాడాలో అవన్నీ సహేతుకంగా సవివరంగా చెప్పిందట. ఆతర్వాత నెహ్రూ గారుతమస్వగృహానికి చేరినతర్వాత రెండుమూడు వారాలకి హైదరాబాదునుండి యొకపురుషుడు కమల హైదరాబాదులో యిచ్చిన వుపన్యాసంవల్ల ఆయనభార్య తనపై చేసిన తిరుగుబాటు నంతా పూర్తిగా వివరిస్తూ తనభార్యను కొంచెం మందలించవలసిందని వేడుకొంటూ అతి దీనంగా వేడుకుంటూ వున్న వుత్తరం వచ్చింది. కమల ఆవుత్తరాన్ని భర్తగారికి చూపితే యిద్దరూ నవ్వుకున్నారట.

బొంబాయినుంచి సింహళంవెళ్ళిన యేడువారాలకి వారు తిరిగి బొంబాయి చేరారు. అంతే అక్కడకాలు పెట్టిందే తడవు జవహరు వెంటనే కాంగ్రెస్ రాజకీయసుడిగుండాలలోకి దుమకవలసి వచ్చింది. అక్కడ కొన్ని ముఖ్యవిషయాలని గురించి చర్చించేం దుకు కాంగ్రెస్ వర్కింగు కమిటీసభ జరుగుతూ వుంది. హిందూ

దేశ పరిస్థితులు క్షణక్షణానికీ వేగంగా మారిపోతూవున్నాయి. యు. పి. లో వ్యవసాయక పరిస్థితులు ఎక్కడివక్కడే ఆగిపోయాయి. సరిహద్దురాష్ట్రంలో సరిహద్దుగాంధీ నాయకత్వంక్రింద "రెడ్డుషర్టుల" వుద్యమం తీవ్ర మౌతూవుంది బెంగాలులో ప్రజల వుద్రేకాలు అణచివేయబడడంవల్ల వారందరికీ అశాంతి క్రోధమూ ఎక్కువౌతూవున్నవి. ఇంకనిత్యమూ పంజాబులో కులమతకలహాలు పెరిగిపోతూవున్నాయి. ఇంకా ప్రజలలో కాంగ్రెసుకీ ప్రభుత్వానికీ స్థానికంగా ఏవేవో పట్టుదలలు వచ్చినకారణంచేత ఢిల్లీసంధి భంగపర్చాలని వొక అపవాదుకూడా పుట్టి నాల్గుమూలలా వ్రాకిపోతూవుంది. ఇంక మామూలుపదం సంపూర్ణస్వరాజ్యం మాటేమిటి? మళ్ళీ జరగబోయే రెండో రౌండుటేబిలు సమావేశానికి మహాత్ముడిని వెళ్ళమనాలా? వొద్దనాలా? ఇల్లా గెన్నో సమస్యలని తక్షణమేచర్చించుకోవలసివచ్చింది.

లండనులో జరగబోయే రెండవరౌండుటేబులుసమావేశానికి వెళ్ళాలా అక్కరలేదా? అన్నవిషయం యెంతసేపుతర్కించుకొన్నా తుదిఘడియదాకా కమిటీవారుగాని తుదకిగాంధీగారుగాని నిశ్చయానికి రానేలేదు.

ఈ సమయాన్ని రౌండుటేబిలు సభకు గాంధీజీ మొదలైన వారంతా వెళ్లనక్కరలేదేమో అని అనుకొన్నారు. ఎందుచేతనంటే బ్రిటిషుప్రభుత్వం వద్దనుంచీ, వారిస్నేహితులవద్దనుంచీ కూడా కాంగ్రెస్‌కు అనేకవుత్తరాలు వచ్చాయి. ఆవుత్తరాలలో వారు వ్రాసిన కారణాలేమంటే రౌండు టేబిలుసభ చట్టంయొక్క ఆకారాన్ని యిదివరకే తేల్చివేసింది. దానిమీద యిక ప్రభుత్వం వారి ఆమోదముద్రలు పడుటయే తరవాయి. దానికోసమై మీరంతా శ్రమపడి రానక్కరలేదు అని వ్రాసారు. కాని కాంగ్రెస్ వారి

ఉద్దేశం అల్లాలేదు. ఆచట్టం అంతా మొట్ట మొదటినుంచి చిట్టచివర దాకా మళ్ళీ క్రొత్తగా వ్రాయాలి అని ఊహించారు.

కాంగ్రెస్ వారి దృష్టికి బిటిష్ ప్రభుత్వం దృష్టికిచాలా తేడా వుంది. రౌండు టేబులు సమావేశానికి వెళ్లినా ప్రభుత్వానికీ, కాంగ్రెసుకీ సామరస్యం కుదురుతుందేమోనన్న ఆశ కాంగ్రెసువారిలో యేకొద్ది మందికో గాని లేదు. గాంధీగారుకూడ అల్లాంటి ఆశ పెట్టుకో లేదు. కాంగ్రెస్ మహానాయకులంతా జయంసాధించేవరకూఢిల్లీ ఒప్పందాన్ని అనుసరించి యత్నాలు సాగించడానికి నిశ్చయించుకొనే వున్నారు. రౌండుటేబిలుకు వెళ్లుదామంటే రెండుసమస్యలు ముఖ్యంగా వారి నెదుర్కుంటున్నాయి. మొదటిది రౌండు టేబిలుకు వెళ్లినా కాంగ్రెస్ దృష్ట్యా నిర్మొగమాటంగా వాదించుకోడానికి అవకాశా లుంటాయా? అన్నదిన్నీ, ప్రస్తుతపరిస్థితులని బట్టిచూస్తే భారతదేశంలోవున్న బ్రిటిష్ ప్రభువులు ఆనాటి తమ్ము ఏమారుమూలనో బంధించకుండా వుంటారా? అనిన్నీ. ఒకవేళ వెళ్లినా అక్కడ ప్రభుత్వంతో సంఘర్షణవస్తే చేయవలసినదేమిటి? లేక యిక్కడే కఠిన శిక్షల్లో నుంటే యేమిచేయాలి? అని తర్కమీమాంసల్లో పడింది.

ఇల్లాంటిస్థితే వంగదేశంలోను యు.పి.లోను కూడా యేర్పడింది. ఇంచుమించు దేశమంతటా వొకేవిధంగ వుందని కూడా చెప్పవచ్చు. గాంధీయిర్విన్ సంధివల్ల బంగాళమువారికిగాని, యు.పి.వారికిగాని, సరిహద్దురాష్ట్రానికిగాని యెంతమాత్రమూ లాభించలేదు. ఆతావుల్లో వుద్రేకాలంతకంతకి హెచ్చువుతున్నాయిగాని యెంతమాత్రం తగ్గుమొగంలో లేవు.

వంగదేశంవారిచిక్కుసమస్య కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారిని నిరంతరమూ వేధిస్తోంది. తమశక్తివంచన లేకుండా సాధించడానికి కాంగ్రెస్ వారు పాట్లుపడుతున్నారు. యు.పి.లోచూడబోతే వ్యవ

సాయపరిస్థితులంతకన్నా అధ్వాన్నంగావున్నాయి. పన్నుల వసూళ్లకి రైతుల్ని ఏాత్రిస్లుచేస్తూ వేలకొద్దీజప్తులూవారంట్లూ జరిగించడవల్ల పేదరైతులు తినతిండి, కట్టబట్టాలేక తహతహలాడిపోతున్నారు.

కాంగ్రెసుమీద వారు గంపెడంత, ఆశపెట్టుకొని ఏదౌర్జన్యానికీ సాహసించకుండా వూరకున్నారు. రైతులపన్నుల రిమిషన్ గురించి కాంగ్రెస్ వారు మూడుసార్లు నైనిటాలులోవున్న యు.పి. గవర్నరు. సర్. మాల్కామ్ హైలీగారివద్దకు వెళ్లిమాట్లాడితే తుదకి ఆయనయిచ్చిన రిమిషన్ అతిస్వల్పమే అయినందువల్ల రైతులకు యేమీలాభించలేదు.

సరిహద్దురాష్ట్రం చూద్దామా, అంటే ఢిల్లీ వొప్పందంవల్ల వారికీ యేమీ లాభించలేదు. ఉద్రేకాలకి అక్కడ పుట్టిల్లైపోయింది. ప్రభుత్వోద్యోగస్థుల కక్కడ వ్యాపారస్థానమైపోయింది. ఇల్లాంటి పరిస్థితులని యెదుర్కొనడానికి అబ్దుల్ గఫర్ ఖాన్ గొప్ప ఆందోళన లేవదీస్తున్నాడు. ఆయనపేరుచెప్పితేనే ప్రభుత్వానికి గుండె హడలు. ఆరడుగుల మూడంగుళాల ఆజానుబాహుడైన ఆ పటాన్ వీరుడు వూరూరా కాలినడకను వెడుతూ యెక్కడికక్కడే ''యెర్రచొక్కాల'' కేంద్రాలు స్థాపిస్తూ రాష్ట్రమంతటా ''ఖుదాయీ ఖిద్మత్ గార్''ల శాఖలతో నింపేస్తున్నాడు.

ఆయనకి పెద్ద ఆలోచనాశక్తిగాని రాజకీయజ్ఞానంకాని యేమీ లేదు. శ్రీరాముడికి ఆంజనేయులులాగ గాంధీగారివద్ద నేర్చుకొన్న తారకమంత్ర మొకటే. అదే ఆయనకి దిగ్విజయమిస్తోంది. అదే శాంతిమంత్రం. కాని ప్రభుత్వంమాత్రం ఆయన్ని విశ్వసించలేదు. ఆయనకే ''సరిహద్దుగాంధీ'' అని బిరుదు. ఆయనమీద యెప్పుడూ వొక కన్ను వేసి చూస్తూనే వుంది. తరువాత తరువాత యీ యెర్రచొక్కాలసంఘం కాంగ్రెస్ లో లీనమైపోయింది.

ఇంకోసమస్య మతతత్వసమస్య. ఇది మొదటినుంచవస్తూనే వుంది. సమయం వచ్చినప్పుడల్లా ప్రభుత్వం యీ మొండిశిఖండిని ముందుకుతోస్తూ వుంటారు, ఆ భీష్ముడి ఎదటికి. ఇల్లాంటి కుల మత తత్వ చిక్కులు తెచ్చిపెట్టితే యదార్థమైన రాజకీయ ఆర్థిక సమస్యలని చక్కగా ఆలోచించడానికి అభ్యంతరం వస్తుందని గాంధీ మొదటినుంచీ చెప్తూనే వున్నారు. ప్రభుత్వం యిప్పుడు ప్రజలందరికీ కావలసిన సామాన్య విషయాలన్నీ విడిచిపెట్టి యీ తెగల ప్రయోజనాలకి ప్రాముఖ్యతనిచ్చి "ముస్లిములలో యెవరిని నాయకునిగా యేర్పరుస్తారు" అని అడిగారు. జాతీయ ముస్లిములలో యెంతటివాని పేరు చెప్పినా వారికి పనికిరాలేదు. "ఇన్ని చిక్కుసమస్యలు పూరింపబడకుండగా ఇల్లా వుంటూం. నేను లండను వెళ్ళి యేమి ప్రయోజనము? వెళ్ళనే వెళ్ళను" అని గాంధీగారు పట్టుబట్టుకు కూర్చున్నారు.

అసలు మన జాతీయోద్యమం ముందు మధ్యతరగతికి చెందిన పైతరహా విద్యార్థులతో ప్రారంభమైంది. వారు దాన్ని తమ అభివృద్ధులకోసమూ పేరుప్రఖ్యాతులకోసమూ ప్రారంభించారు. అభివృద్ధులన్నమాటలో రాజకీయ పేరుప్రఖ్యాతులతోబాటు ధనార్జన పిపాసకూడా యిమిడివుంది. క్రమంగా అది మధ్యమతరగతిలో క్రిందివారికి సంక్రమించి దేశంలో గొప్ప శక్తిగా పరిణమించింది. క్రమేపి అది (జాతీయోద్యమం) పల్లెప్రజలలో నలుమూలలా వ్యాపించి వారిని ఆందోళనల్లో ముంచివేసింది. పాపం ఆ బీదజనులు తమ జీవితాలని దుఃఖమయంచేసుకొని జీవితప్రమాణంలో అతి నికృష్టజీవితాన్ని గడుపుకోవడముకూడా చాలా దుర్భరమైంది. చాలాకాలం క్రిందటనే సర్వతోముఖ గ్రామసౌభాగ్యాలు అంతరించి పోయాయి. వ్యవసాయార్జనకి వేడినీళ్ళకి చన్నీళ్లుగా తోడ్పడే గృహపరిశ్రమలన్నీ

యంత్రపరిశ్రమలవల్ల వాటితో పోటీకి ఆగలేక క్రమంగా నశించిపోయాయి. వ్యవసాయానికి తగిన నీటివసరులూ మంచిసామగ్రి, తగిన యెరువులూ లేక అందులోనూ వారికి కిట్టుబాటు తక్కువైంది. జమీందారులూ భూఖామందులూ వారి శిస్తులు వసూళ్ళుచేసుకోవడమూ సరిగా యివ్వలేకపోతే భూములనుంచి రైతును తొలగించి మరొకనికిచ్చుకోవడమే చూచుకొంటూన్నారుగాని యితర సదుపాయాల ప్రసక్తి వారి కక్కరయేలేదు. ఈవిధంగా సతమతమౌతూ కాంగ్రెసు నాశ్రయిస్తే వారు చిరస్థాయిగా వుండేలాగ భూములు లేనివాళ్ళకి కూడా స్వరాజ్యంవస్తే భూములు పంచిపెడతారని వొక పెద్ద పేరాశపెట్టుకొని ఆ శుభదినంకోసం యెన్నికష్టాలైనా పడుతూ స్వాతివానకి ముత్యపుచిప్పల్లాగ యెదురుచూస్తున్నారు.

ప్రస్తుతం దేశమంతా ద్వంద్వపరిపాలనలో నలిగిపోతూంది. ఎల్లాగైనా జాతీయవాదుల నణచివేసి దేశాన్నంతనీ కైవసంచేసుకోవాలని బ్రిటిషు ప్రభుత్వాశయం. బ్రిటిష్‌వారిని దేశాన్నుంచి సాగనంపి దేశాన్నంతనీ ప్రజారాజ్యంగా పాలించుకోవాలి అని కాంగ్రెస్ వారి ఆశయం. జాతీయవాదుల మనుకునేవారంతా అదే కోరుతారు కాని సాధనవిధానాలలో భేదాభిప్రాయాలచేత వేరు వేరు మార్గాలవలంభిస్తూ కాంగ్రెస్‌వారి మార్గానికి యెదురువస్తూ యెన్నో అడ్డంకులు కల్పిస్తున్నారు. ఇందులో చాలా బాధకరమైనది కుల మత సంఘర్షణ. దీనినివృత్తిమార్గంకోసం సిమ్లాలోవున్న వైస్రాయిగారితో రెండుసార్లు సంప్రదింపులు జరిపారు. కాని లాభం లేకపోయింది.

రెండవపర్యాయం గాంధీగారు సిమ్లా మకాములో నుండి జవహరులాలుగారిని రమ్మని కబురుపంపారు. వెంటనే జవహరుగారు సిమ్లా వెళ్ళి అక్కడి భారతప్రభుత్వాధికారుల కొందరితో

చర్చలు జరిపారు. "భారత జాతీయసంఘమువారేమనుకొంటు న్నారో. బొత్తిగా సూర్యుడస్తమించనంత సామ్రాజ్యాన్ని పాలిస్తు న్నారు. మీరు అల్లాంటివారిని గడ్డిపరకకూడా కాకుండా తీసివేసి యీ శాసన ధిక్కారాలూ, పన్నుల నిరాకరణాలూ అంటూ మీ చిత్తం వచ్చినట్లు చెలరేగుతున్నారు. బ్రిటిషువారి ప్రభావం మీ కింకా తెలియడంలేదు. మిమ్మల్నందరినీ జెయిళ్ళలో బంధించడానికి మూడు నెలలు పట్టదు. వారు తలుచుకొంటే మీ బంధీలనే కాక యావద్భారతాన్ని దగ్ధంచెయ్యడానికి ఒక్క క్షణంచాలు. ఒక్క స్విచ్చినొక్కితే అంతా ఫైసల్. మాతో యివేమో చెలగాటా లనుకొంటున్నారేమో. చాలా జాగ్రత్త. మా ప్రభువులు చాలా మంచివారు. కనుక యింకా "ఎందుకెందుకు." అని చూస్తున్నారు. రెండుకళ్ళూ తెరిస్తే మీరాగగలరా?" అంటూ అతి నిర్మాగ మాటంగా, మాట్లాడారు. ఇంకా, బలవంత విధానమెందుకు! సామంచేతనే సాధిద్దామని ఆ ఢిల్లీ సంధి అంటూ వొకటి యేర్పాటు చేశారు. ఇప్పుడైనా మీరు దానితో సంతుష్టిపడి పూరుకోకపోతే ఎప్పుడో నే చెప్పినంతపనీ జరిగితీరుతుందిసుమా!" అని జవహరును నెరపించారు.

తర్వాత జవహరుగారు యింకో గొప్పఅధికారిగారితో సంభాషించారు. ఆసమయంలో యిద్దరూ రాజకీయవిషయాలని గురించికాక కాంగ్రెసు వా[illegible] [illegible]కి చేస్తూవున్న యితర సేవల గురించి మాట్లా[illegible] [illegible] "మీరు" రాజకీయాలతో సంబంధాలుపెట్టుకోక[illegible]తే [illegible]సి యె[illegible]తైనా మంచిపుద్యమమే. అందుకు నిస్సందేహ[illegible] [illegible]నికి చేస్తూవున్న సేవచూస్తే ముందెప్పుడూ యే దేశ[illegible] యేకాంగ్రెసూ యింత సేవ చేయలేదని నేను ఘంటాపథంగా చెప్పగలను. మీ భారతీయులు

మంచి సంఘటకులుకారని లోకంలో వొక అపవాదువుంది. అల్లాంటిది 1930లో మీకూ ప్రభుత్వానికీమధ్య యెన్నికష్టాలూ, భేదాభిప్రాయాలూ వున్నా ఆతరుణంలో కాంగ్రెస్ చూపించిన సంఘటనశక్తి నిరుపమానమైనది. అత్యద్భుతము అని శ్లాఘించారు.

గాంధీగారు మొదటిపర్యాయం సిమ్లా వెళ్ళిరావడంలో రౌండు టేబిలుకు లండను వెళ్ళవలసియున్నదీ లేనిదీ యేమీా తేలలేదు. ఆగస్టునెలాఖరున మళ్ళీ సిమ్లా వెళ్ళారు. అప్పుడు ఏదోవొకటి తుదినిర్ణయం చేసికోవలసివుంది. భారతదేశాన్ని విడిచిపెట్టి వెళ్ళడానికి మనసువొప్పడంలేదు. ఎంచేతనంటే వంగ, సరిహద్దు, యు. పి. రాష్ట్రాలలో కష్టములు కలిగే సూచనలు ఆయనకు కనిపించాయి. శాంతిఅనేది యిక్కడ లేనిరోజులలో తానువెళ్లి అక్కడకూర్చుంటే యెల్లాగ అన్నదే ఆయన సందేహం. తుట్టతుదకి ప్రభుత్వంతో వొకరాజీకుదిరింది. అదియొక వాఙ్మూలంలోను కొన్ని వుత్తరాల్లోను పొందుపరచబడింది. రౌండుటేబిలుకు వెళ్ళే యితర ప్రతినిధులు, వెళ్లే స్టీమరులోనే తానుకూడా వెళ్లేయేర్పాట్లు జరుపబడ్డాయి. అల్లా పంపుదామనే ప్రభుత్వం వుద్దేశించుకొని యింతకాలం తేలకుండా ములగకుండా అణచిపెట్టింది. చివరినిమిషము కూడా దాటిపోతేనేగాని ఆమాట గాంధిగారికి వారు చెప్పలేదు. ఆ ఆఖరిఘడియలో వొకప్రత్యేకరైలులో గాంధీని కాల్కావరకూ, దాని కెదరా వాలూ యేబండి రాకుండా నిల్పి సరాసరి సిమ్లానుంచి బొంబాయి వరకూ ప్రభుత్వమే యేర్పాటుచేసి పంపింది. అగస్టు నెలాఖరువున గాంధీవొక సుప్రభాతాన రత్నాకరపశ్చిమ తీరానికి ప్రయాణమౌతూవుండగా జవహరులాల్ ఆయనయొద్ద శెలవు తీసుకొన్నారు. అప్పటినుండి మళ్ళీ రెండేళ్లవరకూ వొకరినొకరు చూచుకొనేభాగ్యమబ్బలేదు.

మకుటంలేని మహారాజు గాంధి

గాంధీగారు భారతీయులందరి తరపునా రౌండుటేబిలు సమావేశానికి లండను బయల్దేరారు. ఆయనతో సరోజినీనాయుడు కూడా వెళ్లింది. స్త్రీలహక్కులకోసం పోరాడ్డానికి ఇంకా వెళ్ళిన వారందరూ ఆత్మలాభాపరాయణులూ, బ్రిటీషువారితరపున వెళ్లే ప్రతినిధులునూ.

నలభైకోట్ల భారతీయుల తరపున గాంధీగారే యేకైక నాయకుడు. ఆయన అందరి విశ్వాసాలూ చూరగొన్న పరమ పూజ్యుడు. ఎప్పుడెల్లా ప్రవర్తించాలో యెల్లామాట్లాడాలో ఆ రాచ కీయ చతురత్వం ఆయనకు తెలుసు. అందుకే ఆయన యావద్భారత దేశానికీ మకుటంలేని మహారాజు.

ఇక్కడ తుదిసమావేశం. బొంబాయిలో జరిపిన కాంగ్రెసు వర్కింగుకమిటీ, అందులో తాను లండను వెళ్ళితే సర్దార్ వల్లభాయి పటేలుగారు కాంగ్రెసు అధ్యక్షుడుగా వుండి యిక్కడికార్యకలాపాలు సక్రమంగా దౌర్జన్యరహితంగా నడుపుతూ వుండవలసిన దనిన్నీ, జవహర్ లాలుగారు దేశమందెక్కడా అల్లర్లూ, దౌర్జన్యాలూ, జరగకుండా, శాంతిని నెలకొల్పుతూ వుండవలసినదనిన్నీ, అవసరాల వెంబడి వర్కింగుకమిటీ తీర్మానాలు ప్యాసుచేనుకోవలసిందనిన్నీ తగినకట్టుదిట్టాలుచేసి మరీ స్టీమరెక్కాడా మహనీయుడు.

ఆయన లండను వెళ్ళిన కొద్దిరోజులలో, హిందూ దేశంలోనూ రౌండుటేబిలు కాన్ఫరెన్సులోనూ కూడా గాంధీని బాగాయెరిగిన, వొక ఆంగ్లపత్రికా రచయిత. ''మూల్టాను'' అనే ఆయనదురుద్దేశంతో ''స్టీమరులో నున్ననాయకులంతా కాంగ్రెస్ వర్కింగు కమిటీలో గాంధీగారిమీద కుట్రలేవదీస్తూ వున్నవాళ్లే ఆసంగతి బాగానాకు

తెలియును. కాలంపండినప్పుడు వారంతా యేకమై ఆయనని కాంగ్రెస్‌నుండి తమిరివేయడానికే ఆలోచిస్తున్నారు. ఆవిధంగా కాంగ్రెస్ గాంధీని తరిమివేయడమే తటస్థిస్తే అందులో సగంమంది కూడా ఆయనతో గెంటివేయబడతారు. సర్. తేజబహదూరుసప్రూ జయకరుగార్లీ సగముమంది సభ్యులని లిబరలు వుద్యమంలో జేర్చుకోబోతున్నారు. వారిభాషలో ఆయనను (గాంధీని) వొక పిచ్చివాడు అన్నమాటను వుపయోగించారు. తనతో బాటు యింకోపదిలక్షల పిచ్చివాళ్ళను కూడా తీసుకురావడము లాభదాయకమేకదా'' అంటూ వ్రాశాడు.

అవ్రాతచదువుకొని జవహరులాలు నిర్ఘాంతపోయి యీసుత్ర దారులెవరా? అనే దూరాలోచనలో పడ్డాడు. గాంధీకి ముఖ్యమైన సన్నిహితుడు తనూ, ఆయన అడుగుజాడల్లో అతివిశ్వాసంగా నడుస్తూవున్న పటేలు యిద్దరే. తనకట్టి దురుద్దేశ మేకోశానా లేదు. ఇక పటెలుగారా అంటె అల్లాఅనుకోడానికే వీలులేదు. ఆయన నిష్కల్మషహృదయుడు, భల్లూకంపట్టు పట్టేవాడు, విశేషించిగాంధీ అనుయాయిఅంటే ఆయన్ని చెప్పే యెవర్నైనా చెప్పాలి అని తనలో తాను తర్కించుకొంటూ కొన్నాళ్ళకి జవహరు ''ఇదంతా బ్రిటిషు వాళ్ల యెత్తుపైయెత్తులు. అమాయిక భారతీయులలో చీలికలు నిజంగా లేవదీద్దామని చేసిన పనేగాని ఇందులో సత్య మెంత మాత్రమూ లేదు''. అని నిశ్చయించు కొన్నాడు.

ఇల్లాగే యిదివరలో కొన్నిపుకారులు లేవదీశారు. అందులో వొకటి 1931లో గాంధీ యూరపుపయనమైననాడే వొక పేరుపొందిన ప్యారిసుపత్రికారచయిత వ్రాశాడు. అది 1921లో అసహాయోద్యమదినాల్లో వేల్సుయువరాజు యిండియావచ్చినప్పుడు ''మహాత్మాగాంధీ వొకచోట ఏప్రకటనాలేకుండా యువరాజుగారి బసలోకి

వెళ్ళి మోకరించి ఆయన రెండుకాళ్ళూ పట్టుకొని వెక్కి వెక్కి యేడుస్తూ మా దౌర్భాగ్యదేశానికి శాంతిభిక్ష పెట్టవలసిందని ప్రాధేయపడ్డాడట!'' అది యెంతనిజమో ఇక్కడే అంతే. మరొక సమాచారం గాంధీగారిదగ్గర లక్షలాది పౌనుల ధనముంది. అదంతా ఆయన తన ప్రాణగుండెకాయల దగ్గర దాచుకొని కాంగ్రెసులో "దరిద్రనారాయణుడిని" అని ప్రవేశించాడు. కాంగ్రెసు వాళ్ళుఎంతో ప్రయత్నాలు చేస్తున్నారు ఆసొమ్ము యెక్కడదాచాడో తెలుసుకోడానికి తర్వాతదాన్ని కాంగ్రెసుకి యిచ్చెయ్యమని బలవంతంచెయ్యడానికీని అంటూమరొకమాటు మరొక ఆంగ్లపత్రిక వ్రాసింది. ఇవన్నీ నీలి వార్తలే. ఆంగ్లేయులంటే మారీచు కాలనేములకి మొత్తునకెత్తు.ఇవి నమ్మకూడదు. అని నిశ్చయించుకొన్నారు.

రౌండుటేబిలు సమావేశంవల్ల మనకేదో మేలు కలుగుతుందని మహానాయకు లెవరూ ఆశించలేదు. అయినా అక్కడ మన దేశాన్ని గురించి యెల్లాంటి భావాలు యెవరెవరు వ్యక్తం చేస్తారో తెలుసుకోనైనా వచ్చునని ఆశించారు. అక్కడ సమావేశాలు జరుగుతూవున్న రోజుల్లో మన దేశంలో ప్రభుత్వానికి ఆగ్రహంవచ్చే చర్యలేమీ జరగకుండా చూడాలనే ఆదేశించబడింది జవహరు లాలుగారికి. ఆయనకూడా నిద్రాహారాలు కూడా లెక్కచెయ్యకుండా దేశం నలుమూలలా తిరిగి వ్యవహారాలన్నీ పరీక్షిస్తూనే వున్నారు. అయినా ఆయన యెరగకుండా రెండు మూడుచోట్ల కొన్ని చిన్నచిన్న సంఘటనలు జరిగాయి.

గాంధీ తిరిగి దేశంలోకి రాకుండగానే యు. పి. లోని రైతులని రాష్ట్రప్రభుత్వం పన్నులు పూర్తిగా చెల్లించవలసిన దని చాలా వొత్తిడిచేయ నారంభించింది. పన్నులు తగ్గించితేనేగాని కట్టలేమని రైతులు ఆందోళన లేవదీశారు. రైతుమహాసభలు జరిపారు, దానితో

మళ్ళీ లాఠీచార్జీలు, అరెస్టులు జెయిళ్ళూ ప్రారంభించారు. గాంధీగారు తిరిగి మన దేశానికి వచ్చేదాకా పన్నుల నిరాకరణోద్యమం ఆపు చెయ్యండని జవహరుగారు చెప్పారు. అంతవరకూ ఆగగలరా ప్రభుత్వం వొత్తిడి యెక్కువౌతూంటే తీరా వాళ్ళల్లా చేస్తే మళ్ళీ కాంగ్రెస్ నాయకులంతా జెయిళ్ళల్లో బంధింపబడి వుండవలసిందే కదా.

రైతులంతా జవహరులాలు ఆదేశంకోసం యెదురు చూస్తు న్నారు. ఆయన అందరి దగ్గరకీ వెళ్ళి కలుసుకొంటున్నారు. నిగ్రహం ఓర్పు వుండాలని బోధిస్తూనే వున్నారు. కనీసం ప్రభుత్వం తొందర పడితేనే తప్ప మీాయంతట మీారు మాత్రం వుద్రేకాలు రేగనీయ కండి అని పదేపదే హెచ్చరిస్తున్నారు.

గాంధీగారు తిరిగి యిండియాకు రావడానికి బయలుదేరారని వార్తలు తెలిశాయి. ఇంతట్లోనే బంగాళంలో రెండు సంఘుటనలు జరిగాయి. (1) హిజ్లీజెయిలో వుంచబడ్డవారందరూ రాజకీయఖైదీలే. అక్కడ జెయిలు వుద్యోగస్తులు అత్యాచారాలు చేస్తే ఖైదీలు తిరగబడ్డారు. వారిని అదుపులో పెట్టడానికని జెయిలుపోలీసులు తుపాకులు పేల్చారు. ఆకాల్పులలో వొక ఖైదీ మరణించాడు. దానితో జెయిలు వాతావరణం యావత్తూ కల్లోలమై పోయింది. (2) చిట్టగాంగ్ జెయిల్లో వొక ఖైదీ తనమీాద అత్యాచారం చేసిన వొక ముస్లిమ్ ఆఫీసరుని కాల్చి చంపేశాడు. అసంఘర్షణని ప్రభుత్వం జెయిల్లోవుండే కూడా హిందువులు ముస్లిములని చంపేస్తున్నారని లేవదీసింది. దానితో దేశంలో బయల్దేరింది మతకలహం. ముస్లి ములూ హిందువులూ కొట్లాటలు ఇంక జెయిల్లో ఖైదీలు "మా మీాద మీారు అత్యాచారాలు సాగిస్తే యింక మీాగతీ అల్లాగే అవు తుంది. అక్కడ హిందువని ముసల్మానని, ఆంగ్లేయుడనీ కూడా వెనుకాడే దేమీా లేదన్నారట. అదొక పెద్దరంధి.

వెళ్ళి మోకరించి ఆయన రెండుకాళ్ళూ పట్టుకొని వెక్కి వెక్కి యేడుస్తూ మా దౌర్భాగ్య దేశానికి శాంతిభిక్ష పెట్టవలసిందని ప్రార్థించాడట!''అదిమెంతనిజమోఇక్కిఅంతే. మరొక సేమిటంటే గాంధీగారిదగ్గర లక్షలాది పౌనుల ధనముంది. అదంతా ఆయన తన ప్రాణగుండెకాయల దగ్గర దాచుకొని కాంగ్రెసులో ''దరిద్రనారాయణుడిని'' అని ప్రవేశించాడు. కాంగ్రెసు వాళ్లుఎంతో ప్రయత్నాలు చేస్తున్నారు ఆసొమ్ము యెక్కడదాచాడో తెలుసుకోడానికి తర్వాతదాన్ని కాంగ్రెసుకి యిచ్చెయ్యమని బలవంతంచెయ్యడానికీని అంటూమరొకమాటు మరొక ఆంగ్లపత్రిక వ్రాసింది. ఇవన్నీ నీలి వార్తలే. ఆంగ్లేయులంటే మారీచు కాలనేములకి మొత్తునకెత్తు.ఇవీ నమ్మకూడదు. అని నిశ్చయించుకొన్నారు.

రౌండుటేబిలు సమావేశంవల్ల మనకేదో మేలు కలుగుతుందని మహానాయకు లెవరూ ఆశించలేదు. అయినా అక్కడ మన దేశాన్ని గురించి యెల్లాంటి భావాలు యెవరెవరు వ్యక్తం చేస్తారో తెలుసుకోనైనా వచ్చునని ఆశించారు. అక్కడ సమావేశాలు జరుగుతూవున్న రోజుల్లో మన దేశంలో ప్రభుత్వానికి ఆగ్రహంవచ్చే చర్యలేమీ జరగకుండా చూడాలనే ఆదేశించబడింది జవహరు లాలుగారికి. ఆయనకూడా నిద్రాహారాలు కూడా లెక్క చెయ్యకుండా దేశం నలుమూలలా తిరిగి వ్యవహారాలన్నీ పరీక్షిస్తూనే వున్నారు. అయినా ఆయన యెరగకుండా రెండు మూడుచోట్ల కొన్ని చిన్నచిన్న సంఘటనలు జరిగాయి.

గాంధీ తిరిగి దేశంలోకి రాకుండగానే యు. పి. లోని రైతులని రాష్ట్రప్రభుత్వం పన్నులు పూర్తిగా చెల్లించవలసినదని చాలా వొత్తిడిచేయ నారంభించింది. పన్నులు తగ్గించితేనేగాని కట్టలేమని రైతులు ఆందోళన లేవదీశారు. రైతుమహాసభలు జరిపారు, దానితో

అధికారాలు మాకు రావాలంటే మాకురావాలంటూ తగవులాడు కుంటూవుంటే యింక యిచ్చేది యెల్లాగ? ఒకత్రాటిమీదనిల్చి అడిగితే యేనాడో యిచ్చివేసివుందుము. అని యేదోసమాధానం చెప్పడానికి వీలుగా వుంటుందనినీ, వేసిన యెత్తులేకాని యదార్థానికి వారివ్వరు'' అని జవహరు చెప్పతూనే ఉన్నారు.

కాన్ఫరెన్సుల్లో అసలు ముఖ్యవిషయాన్ని తేల్చవలసినదని కాంగ్రెస్ అడిగితే ''దానిమాటకేమిగాని ముందు యీ సంగతి మాటేమిటి! అంటూఏవేవో తెగాముడీపడని చిల్లరగొడవలు యెత్తుకుంటారు చర్చించడానికి. మాటాడితే ''మీకులమత సమస్యలమాటేమిటీ?'' అని ఆ వజ్రాయుధాన్ని వుపయోగిస్తూవుంటారు.

పైగా కాన్ఫరెన్సుకువెళ్లిన భారతసభ్యులంతా యెల్లాటివా రంటే అంతా దోధానయోధులు, నానాగోత్రాలవాళ్లూను, చాలా మంది ఐచ్ఛికంగానూ, కొందరు ప్రభుత్వం వొత్తిడిచేత, స్వలాభాపే క్షలచేత భారతదేశసౌభాగ్యనికి భంగకారులే. యింక భారతీయ లిబరలు పార్టీవారు మనదేశానికి పెట్టుబడిదారులకి ప్రతినిధులే. వీరంతా బ్రిటిష్ సామ్రాజ్యానికి యేదోవొకవిధంగా బంధింపబడివున్న వాళ్లే. ఇంక కులసమస్యలమీద సామరస్యం కుదుర్చుకుందామా అంటే మెజారిటీపార్టీనుంచి వచ్చినవారూ మైనార్టీపార్టీనుంచి వచ్చి నవారూ అంతా మొండిపట్టుదలపట్టేవారే కాని సరసు లొకరూ లేరు.

ఇల్లాంటిస్వార్థాపరులసంఘానికి సామ్రాజ్యవాది, పూడలిస్టు కోటీశ్వరుడు, పారిశ్రామికుడు, మతపట్టుదలవాడు కులాభిమాని అయిన ఆగాఖాన్ గారు బ్రిటిష్ యిండియాపక్షాన నాయకుడుగా వెళ్లారంటే ఇంకేముంది? అగ్నిహోత్రానికి వాయుదేవుడు తోడ్పు

పడ్డట్టే! ఏవిధంగాచూచినా కాన్ఫరెన్సులో కాంగ్రెస్ కు జయం వ్యతిరేకంగానే కనిపిస్తోంది. ఈతంతులన్నీ మెన్నాళ్లబట్టో చూస్తూనే వున్నామని జవహరు చెప్పారు. ఈవిధంగా భారతీయ ఆర్థిక జాతీయ సమస్యలను పయిపయినగోకడానికి చేసే నిరర్థకప్రయత్నాలెన్నో అయ్యాయి యిదివరలో.

ఆ ధగద్ధగాయమైన రౌండుటేబిలుహాల్లో, ఆజనసందోహంలో ఆకారాని కేమిటి, వేషాని కేమిటి సంభాషణ కేమిటి అంతా ప్రత్యేకత. అయినవొక్కడూ యేకాకిలా కనిపిస్తాడు వారందరిలోను. కాని ఆయనభాషణ అతిగంభీరం. భావాలు అనుపమానం, సమయోచిత యుక్తిప్రయుక్తులు అమానుషమున్నూ అయివుంటాయి. ఆయన కాయనేసాటి. ఆయనెప్పుడూ ఆత్మశక్తిమీదనే అధారపడివుంటాడు. తనకొకరి జవాబు దారీ అక్కరలేదు. అయితే ఆయన వొక్కని సమ్మతీ భారతీయులందరియొక్కగాని, కనీసం కాంగ్రెస్ వారందరి యొక్కగాని సమ్మతమౌతుందా? అంటె అదివేరేమాట. కావచ్చు, కాకపోవచ్చు. అది తెచ్చుకొన్నదీకాదు. కట్టబెట్టిందీకాదు అది ఆయనకు సహజమైపోయింది. అది దేశంఅర్థంచేసుకొని జయం అన్నది కాని, చివరివరకూ ప్రభుత్వం వారర్థచేసికోలేకపోయారు.

''పాడిందేపాడరాపాచి పళ్లదాసరీ'' అన్నట్లుఆకాన్ఫరెన్సులో మామూలుపాటేపాడారు కులసమస్యనిగురించి. రాజ్యాభివృద్ధిభంగకారులైనభారతీయులంతా కులసమస్యచాటుననే దాగుతారు. ఇల్లా నాటకమాడడానికీతగినవార్లకితగినపాత్రలిచ్చిరౌండుటేబిలురంగంలో నాటకమాడించారు బ్రిటిషువారు. ఇందులో కాంగ్రెస్ అపజయం పొందిందనుకోవడము నాటకం తెలియనివారిమాట. ఎవరిపాత్ర వారు సక్రమంగానే వప్పగించారు. కాంగ్రెస్ విజయంకొరకా నాటకం జరుపబడలేదు. లోకులంతామాత్రం కాంగ్రెస్ రౌండుటేబిలు సమా

వేశంలో అపజయంపొందింది'' అని చెప్పుకొన్నారు. అదివొక అవమానమని అనుకొన్నారు. ఏనాటకంలోనైనా కథానాయకుడు ఎన్నోకష్టాలు, ఎన్నోఅపజయాలూ, అవమానాలూ భరించి సహించి తుదికి జయించితీరుతాడు. ఇదే ఇందలి సత్యమూను. కానివ్వండి ఇంకా కొంతకాలం భారతీయులంతా శ్రమలు పడవలసియున్నది. బ్రిటిషువారి జులుం చెలాయించవలసీవుంది. ఏదైనా పరిపక్వం కానిదే అనుభవయోగ్యం గాదుగదా.

ఇప్పటిపరిస్థితిలో బ్రిటిష్‌ప్రభుత్వానికి తనసామ్రాజ్యాన్ని యింకా నిల్పుకోవడానికి తగిన అంగబలం,ఆర్థికబలం వున్నాయి. తగిన రాజనీతిపరులూ, యుక్తిపరులూ వున్నారు. భారతీయ స్వాతంత్ర వాదులకక్కడ ప్రతినిధులబలం లక్ష్యసుద్ధి లేకపోవడంచేతనే వారిపాచికలు గెలుస్తున్నాయి. అక్కడ యీస్వాతంత్ర్యనిరోధకులని త్రోసి వేయడానికి తగిన శక్తిపరులు లేరు. అంతా తల్లిపాలుతాగిరొమ్ము గుద్దే రకమే సిద్ధమయ్యారు అంతా స్వార్థపరులే. అందుచేతనే అక్కడ కాంగ్రెస్‌పార్టీ విజయంసాధించలేకపోయింది. అదొక వింతకాదు.

కానివొక్కవిశేషము మాత్రము యీపర్యాయము జరిగింది. అదే కొంత జయ మనుకోవలసి వుంది. ఇదివరకు 1931 లో రౌండుటేబిలు సమావేశానికి వెళ్లినప్పుడు గాంధీగారు వస్తూ వుంటే దారిపొడుగునా అంగ్లేయులంతా నల్లజండాలు యెగరవేస్తూ, వ్యతిరేక నినాదాలు చేస్తూపేలవంగా చూచేవారు. ఈమారు హిందూదేశంలోని శాసనోల్లంఘున సమాచారం యావత్ప్రపంచాన్నీ ఆకర్షించింది. అందుచేత అవిధంగా 40 కోట్లజనులచేత యేకగ్రీవంగా శాసనోల్లంఘునం చేయించగలిగిన మహానాయకుడంటే అసాధారణు డని లోకం గుర్తించింది. ఇప్పుడు గాంధీని కనక పేలవంగా చూస్తే

యీమారు లోకం వూరుకోదు. అనే భయం బ్రిటిష్ వారికి కలిగింది. కనుకనే అందరితోబాటుగా ఆయనకూతిగిన గౌరవమర్యాదలు జరుపబడ్డాయి అదే ఈ కాన్ఫరెన్సులో మనకు వచ్చిన జయం.

అంతేగాని అన్నీపన్నాగాలు పన్ని, సమయానుకూలంగా స్వాహాపరత్వాలు చూపుతూ నిష్ప్రయోజనమైన వొంకతిరుగుళ్లు తిరిగి నానాపుట్రాకలూ పడుతూవున్న బ్రిటిషువారు తాము వేసుకొన్న పథకంప్రకారం కథనడిపించారు. అల్లానడిచింది అదంతా భారతదేశంలో పుట్టి భారతదేశంలో పెరిగి భారతమాత చేతివుప్పూపులుసూ తిని దాని పరాయివాళ్లు అవమానంచేస్తూవుంటే చూచి అడ్డుకొనే బుద్ధిలేకయింకా అవమానించండి మాఅమ్మని యింకా కొట్టండి! తిట్టండి! అనే యీవిశ్వాసఘాతకులకి యింకా భారతీయులమని చెప్పుకోడాని కెంతసిగ్గులేదో అనిపించింది వాళ్లూ మనుష్యులేనా?

శ్రీమతి కమలానెహ్రూ ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తోంది. ఆమెకు బొంబాయినగరఆస్పత్రిలో చికిత్స చేయించాలని జవహర్ అక్కడకు తీసుకువెళ్లారు .అక్కడ ఆమెకి తగిన సదుపాయాలన్నీ యేర్పాటుచేశారు. ఇంతలో యు.పి.ప్రభుత్వంవొక ఆర్డినెన్సు జారీచేసింది. దానిప్రకారం ఏవిధమైన రాజకీయకలాపాలైనా చట్టనిరోధంగానే భావించబడుతుంది. ఆరోజుల్లోనే యు.పి.లో మరొకరైతు మహాసభ జరిపారు. అందులో రైతులంతా యేకమయిప్రభుత్వానికి గాని జమీందారులకుగాని ఏవిధమైనిపన్నులూ కట్టకూడదని తీర్మానించుకున్నారు. అరెస్టులుచేస్తే జెయిళ్లకి వెడదాము మరేమీ భయంలేదని అంతా నడుములు కట్టుకు సిద్ధంగావున్నారు.

ఇల్లాంటిసమయంలో, జవహరులాలుగారు భార్యను బొంబాయిలో విడిచిపెట్టి తాను అలహాబాదుకు వెళ్లవలసినపని అగత్య

మైంది. ఇంతలో అలహాబాదులో పురుషోత్తమదాస్ టాండన్ గారిని అరెస్టుచేశారని తెలిసింది. అలహాబాదులో అయన ప్రయాణం చేస్తూన్న రైలుబండి అలహాబాదులిహా మేరలో వుండగానే జవహరు గారిమీద నిషేధపుటుత్తరువు జారీచేయబడింది అందులోవున్న విషయం "జవహరులాలు అలహాబాదునగరం విడిచి బయటకువెళ్లకూడదనిన్నీ, బహిరంగసభలకి హాజరుకాగూడదనిన్నీ ,వార్తాపత్రికలో ఏవిషయంమీందాకూడా వ్యాసాలు ప్రకటించరాదనిన్నీ" యిత్యాది విషయాలతోవుంది. ఆ వుత్తరువును జవహరు యింకా రైల్లోవుండగానే ఆయనకి అందించారు పోలీసులు. ఆయనస్టేషనులో దిగాక వెంటనే మరొకప్రతిని అందించారు ఆయనకి. ఆనందభవనానికి జవహరు చేరిన మూడవనాడు ప్రభుత్వంవారు మరొకప్రతిని పంపించారు.

ఆమర్నాడు జవహరులాలు తనకి ఆవుత్తరువునుజారీచేసిన జిల్లామేజస్ట్రేటుగారికి ఒకజవాబు వ్రాశారు "నేనేమి చేయాలో, ఏమి చేయకూడదో నాకు తెలుసును. ప్రభుత్వ మేజిస్ట్రేటులవద్దనుంచి అనుజ్ఞలు తీసుకోవలసిన అవసరం నాకులేదు. ఆవిధంగా ధిక్కరిస్తే వచ్చే ఫలితం యేమిటో కూడా నాకుతెలుసును." అని వ్రాశి పంపారు.

గాంధీజీ యింకోవారంనాటికల్లా బొంబాయి రేవుచేరుతారు అని తెలుసుకొనిముందుగా ఆయన్నికలుసుకొని మంచీచెడ్డామాట్లాడుకోవాలి అని అనుకొన్నారు జవహర్ జీ అయితే తనకు ప్రభుత్వం ముమ్మారు జారీలుచేసిన నిషేధాజ్ఞలమాటేమిటి? అని ఆలోచనలో పడ్డారు నెహ్రూ. అయనభార్యని అక్కడ ట్రీట్మెంటులో పెట్టివుంచారుకనుక జవహరును వెళ్లనిస్తారని కొందరు కాంగ్రెస్ మిత్రులు సలహా చెప్పారు. అయినా నెహ్రూ సందేహించాడు వెళ్లడానికి. ముందుకీ వెనక్కీ కొంతసేపు తటపటాయించాడు తుదకి యేమైనాసరే వెడదామనే నిశ్చయానికివచ్చారు.

నెహ్రూగారూ, మరోకాయనా యిద్దరూ యెక్కారొక పెట్టెలో ఆచుట్టుపట్ల యెక్కడా పోలీసువాళ్లున్న జాడకనిపించ లేదు. ఏ అధికారులూకూడా కనబడ లేదు. బహుశః తననుగురించి అంత పట్టింపుచెయ్యదలచుకోలేదేమో ప్రభుత్వం అనుకొన్నారు జవహరు. ఇంతలోరైలుకదిలింది. వెళ్ళిపోయింది బొంబాయివైపుకి. ఆ మర్నాడు వుదయం పేపర్లలో సరిహద్దుగాంధీ అబ్దుల్ గఫర్ ఖాన్ సాహెబును వారిమరికొందరి అనుచరులను ప్రభుత్వం ఆరెస్టుచేసినట్లు ప్రకటింపబడింది. నెహ్రూగారు అదిచదువుకొని వొక నిట్టూర్పు విడిచారు. నేర మేమిటోమాత్రం తెలియలేదు. వారుప్రయాణం చేస్తూవున్నరైలు బొంబాయిమెయిలు "ఇరదత్తుగంజి" అనే చిన్నస్టేషనులో ఆగింది. సాధారణంగా మెయిలుబళ్లు ఆస్టేషనులో ఆగేఅలవాటు లేదు.

అక్కడ రైలు ఆగీఆగడంతోనే పోలీసుఅధికార్లు జవహరులాల్ ప్రయాణంచేస్తూవున్న పెట్టెలోనికి యెక్కారు. నెహ్రూను, ఆపెట్టెలోనేవున్న ఆయనమిత్రుడిని అరెస్టుచేశామన్నారు. స్టేషను కాంపౌండులోనే అన్నివైపులా మూయబడివున్న పోలీసువ్యాన్ సిద్ధంగావుంది. పోలీసులు వారిద్దరినీ వెంటనే దింపి ఆవ్యాన్ లో యెక్కించి సైనికమందిరానికి తీసుకువెళ్ళారు. ఈవిధంగా యీవూరూ పేరూ లేని చిన్నస్టేషనుసమీపానవున్న సైనికశిబిరంలో జవహరులాలు, ఆయన మిత్రుడు బంధింపబడ్డ మరిరెండురోజులకి లండన్ నుంచి గాంధీగారు యెక్కివచ్చిన స్టీమరు బొంబాయిరేవుకు చేరింది. గాంధీగారు ఓడ దిగగానే జవహర్ ప్రభృతుల అరెస్టుల సమాచారాలన్నీ తెలిసికొని గాంధీగారు చాలా విచారించారు.

తాను వైస్రాయివిల్లింగ్టన్ ప్రభువును కలుసుకొని మాట్లాడవలసిన అగత్యంవుంది గనుక తను నేరుగా అక్కడకి వెళ్ళడానికి

అనుమతియివ్వవలసినదని బొంబాయిప్రభుత్వానికి వ్రాశారు గాంధీ గారు. ఈమధ్యజరిగిన విషయాలనిగురించీ, దేశంలోజరిగిన అరెస్టు లని గురించి ఆయనతో ప్రస్తావించకుండావుంటే అల్లాగని యిక్కడ మాకు వ్రాసియిస్తే అనుమతియిస్తామన్నారు బొంబాయిప్రభువులు. అల్లాజవాబు పంపించారు. దాన్నిబట్టిచూస్తే జాతీయోద్యమాన్ని పూర్తిగా అణిచివేయాలని ప్రభుత్వం సంకల్పించిందనీ, ఆచరణలో కూడా పెట్టేశిందని పూర్తిగా గ్రహించారు గాంధీగారు.

రౌండుటేబిలుసభలో కాంగ్రెస్ చర్చలు విఫలమయ్యాయి అని అంతా తెలుసుకొన్నారు గాంధీజీ రావడంతోటే దాన్నిగురించి జాతీయవాదు లెవరూ అంతగా ఆశ్చర్యపడలేదు. అది అంతా వీరు ముందుగా అనుకొన్నసంగతులే. అందుచేత కొత్తఏమీ లేదు. అంతట గాంధీజీ ప్రభుత్వాన్ని శాంతిమార్గాన అన్నివిధాలా యెది రించాలని నిశ్చయించుకొన్నారు. వెంటనే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ యేర్పాటుచేశారు. అందులో మొత్తంగా దేశమంతటా వొక్క మాటుగా సహాయనిరాకరణోద్యమాన్ని సాగించాలని అంతాతీర్మా నించారు. వెంటనే గాంధీగారు వైస్రాయిగారికి వొకటెలిగ్రాముకు కూడా పంపేశారు తామంతా మళ్లీ సహాయనిరాకరణోద్యమం సాగించ సమకట్టామని. ఆటెలిగ్రాం చూచీచూడ్డంతోటే వైస్రాయి గారికి పిచ్చెత్తిపోయింది నిప్పులుతొక్కిన కోతిలా గంతులువేశాడు వెంటనే గాంధీని అరస్టుచేయవలసిందని ఆదేశించాడు తాబేదార్లకి. ఎక్కడజాతీయోద్యమం తలయెత్తినా వెంటనే అణచేయండని పోలీ సులకి అధికారాలుయిచ్చేశాడు. నిర్దాక్షిణ్యంగా చావబాదండని అన్నిరాష్ట్రప్రభుత్వాలకీ తాఖీదులు పంపేశాడు.

అంతే 1932వ. సంవత్సరం జనవరి 4వ తేదీన గాంధీగారినీ ఆయనతోబాటు వల్లభాయిపటేలుగారినీ కూడా అరెస్టుచేసి తీసుకు

పోయారు. రాజులుతలిస్తే దెబ్బలకికొదవా? ఆనాడే జవహర్ లాలు గారి కేసువిచారణ. రెండేళ్ళు కఠినవరకం. 5వందలరూపాయలు జుల్మానా. జుల్మానా చెల్లించకపోతే మరిఆరు నెలలుశిక్ష, అనిన్నీ, ఆయనతోనే అరెస్టయిన ఆయన మిత్రుడికి ఆరు నెలలుమాత్ర మేకఠిన శిక్ష, 150రూపాయలు జరిమానా విధించారు. అప్పుడు జవహరు లాలు మిత్రుడు జిల్లా మేజస్ట్రేటుగారిని యిల్లాఅడిగాడు. ఆయనా నేనూ వొకేసమయంలో వొకేనేరం చేశాముగదా! ఆయనకి అంత యెక్కువశిక్ష జరిమానాలూ నాకయింతతక్కువశిక్ష జరిమానాలూ వేసిన న్యాయమెల్లాంటిది? అని అంటే వారుచెప్పిన సమాధానం మీరిద్దరూ వొకేసమయంలో వొకేనేరంచేసినా, ఒకేపోలీసులు వొక్కమారే అరెస్టులుచేసినా ఒకేఅధికారి విచారణచేసినా శిక్ష అనేది వ్యక్తినిబట్టి ఆధారపడి వుంటుంది దానిని మీరు అడగ కూడదు. మేం చెప్పనూకూడదు. వెళ్ళండి అనుభవించండి అని పంపేశాడు.

ఆ 1932 జనవరి4 యెంతపాడురోజో! ఆవేళ దేశమంతటా యెన్నోవ్యతిరేకప్రదర్శనలు జరిగాయి. యెన్నోలాఠీలు విరిగిపో యాయి. ఎందరోబంధింపబడ్డారు. ప్రభుత్వం కాంగ్రెసును నిషే ధించింది. అంతేగాకుండా దానితో అనుబంధాలున్న సంస్థలనీ, ఆద రణచూపే సంస్థలనీ అన్నింటినీ నిషేధించింది.

కమలానెహ్రూ యీమారు నిరాకరణోద్యమంలో పాల్గొన లేక పోయినందుకు ఎంతగానో విచారించింది. కాని ఆలోటు జవ హరులాలుగారి తల్లీ, కుమార్తె లిద్దరూ భర్తీచేశారు. చాలా గొప్పగా వుద్యమంలో పనిచేసి జనానికి గొప్పగా చైతన్యం కలి గించారు. ప్రభుత్వం వారినికూడా విడిచిపెట్టలేదు. లాఠీచార్జీలుచేసి అరెస్టులుచేశారు. ఒక్కొక్కసంవత్సరము జెయిలు శిక్షలు విధిం చారు.

నైనీజెయిలుకు పత్రికలన్నింటినీ రానిచ్చేవారుకారు. జాతీయోద్యమవిశేషాలు ప్రకటించని పత్రిక లేమైనావుంటే వాటిని మాత్రం జెయిలర్లీ కాలక్షేపంకోసం రానిచ్చేవారు. ఖైదీలకు వారి బంధుమిత్రులువ్రాశే వుత్తరాలనికూడా సెన్సార్ చేయకుండా ఖైదీల కందనిచ్చేవారుకారు. ఇంతగా ప్రభుత్వం జాగ్రత్తపడ్డాకూడా జవహర్‌లాలు బయటివిశేషాలన్నీ ఎల్లాగో వొకలాగ తెలుసుకొనేవారు. జెయిల్లోవుండీ కూడా నెహ్రూ యెన్నోవిషయాలు ఆలోచించేవారు. ఎన్నింటికో తనబుర్రలో పథకాలు వేసుకొనివుండేవారు. ఆయన విచారమెప్పుడూ ఈవుద్యమానికి అంతమెప్పుడు? రాను రానుయిదియింకా యేవిధంగా పరిణమిస్తుంది? ప్రజలలో యీనాడున్నచైతన్యోత్సాహాలు ఎన్నాళ్ళుంటాయి? ఇన్ని విధాలుగా ప్రభుత్వం బాధిస్తూవుంటె ప్రజలు ఎన్నాళ్ళు సహించుకొని ప్రభుత్వాన్ని ప్రతిఘటించగలుగుతారు? ఇందుకు కర్తవ్యం ఏమిటి?అన్నదే ఆలోచన. ఆయాలోచనలతోనే ఆయన బుర్ర కాకెక్కిపోతోంది.

ఇది యిల్లావుంటే ప్రభుత్వం యింకోగొప్ప యెత్తుయెత్తింది. తమ ఆశ్రితులు కొందరికి మంత్రిపదవులు బహూకరించింది. ఆమంత్రులకి ఆఫీసుల్లో పనిఏమీలేదు. వారెంతసేపు దేశంలో నాల్గుమూలలా తిరిగి ప్రభుత్వం తరఫున ప్రాపగాండా చేయడమే పని. అల్లాంటివారిని మంత్రులనడం కంటె "ఏజెంటు" లంటే సరిపోయివుండేది. వారెంతసేపు ప్రజలలో మీటింగులుపెట్టి "బ్రిటిష్ ప్రభువులు చాలా మంచివారు. కాంగ్రెసువాళ్ళు ఏవేవో గొంతెమ్మకోర్కెలు కోరుతున్నారేగాని యేమీ లాభంలేదు. ఎంతచచ్చినా వారి ఆశలు అడియాశలే. వారి సామ్రాజ్యంలో యెక్కడా సూర్యుడస్తమించడం లేదు. వారి యేలుబడిలో దేశాలన్నీ సుభిక్షంగా వున్నాయి. హాయిగా గుండెలమీద చెయివేసుకొని నిద్రబోతున్నారు. మన

దేశానికే పట్టింది యీ దరిద్రం యీ కాంగ్రెసువాళ్ళమూలంగా. ఇప్పుడైనా మీరు వెర్రి మొర్రి అపోహలు పడక, కాంగ్రెసు వాళ్ళమాటలు నమ్మక హాయిగా బ్రిటిషువారి చల్లని సామ్రాజ్యంలో వుండే సుఖపడండి '' అంటూ దీర్ఘోపన్యాసాలివ్వడమే కార్యక్రమం. జమీందార్ల వద్ద సన్మానాలందుకోవడమే పని జేబులు నింపుకోవడమే వృత్తి ఈవిధంగా ప్రభుత్వంవారి కృశితులు వర్తించేవారు. అంతేగాకుండా కొన్ని పత్రికలను ప్రభుత్వం పోషించేది. ఆపత్రికలలో యెంతసేపూ కాంగ్రెసును దుయ్యబట్టడమూ, బ్రిటిష్ ప్రభువులను స్తోత్రాలు చెయ్యడమూ, ప్రచురిస్తూ వుండేవారు. ఆ పత్రికాసంపాదకులకు కావలసిందల్లా డబ్బే. అందుకని ప్రభుత్వాన్ని మెచ్చుకోవడం దేశనాయకులను దూషించడం జరిగించేవారు.

ఒకవేళ ఏ పత్రికాధిపతైనా ప్రభుత్వ వ్యతిరేకప్రచురణ యేమైనా చేశాడా అంటే మర్నాడే వాడిపత్రిక బందు. వేలకి వేలు డిపాజిట్టులు కట్టి యింకెప్పుడూ అల్లాంటి అపరాధం యెన్నడూ చెయ్యనని లెంపలు కూడా వాయించుకోవాలి. ఇంత రచ్చ వారికెందుకు? ప్రభుత్వానుసారంగానే పోతే యిహమూ పరమూ కూడా దక్కుతుందని వారూ అందుకు పాల్పడ్డారు. పైగా యింకో షరతు కూడాను. జాతీయనాయకు లెవరు ఏం వ్రాసి పంపినా ప్రకటించకూడదు.

మరో రకం సిబ్బందిని తయారుచేసింది ప్రభుత్వం. అది సి. ఐ. డి. ట్రూప్ (గూఢచారిబృందం). వీరిపని మరీ హాయి. ప్రభుత్వంయిచ్చే జీతా లందుకోవడం, మస్తుగా తినడం, మతిమాలిన వాళ్ళలాగ తిరగడమూను. ఎక్కడ యేమేం విశేషాలు జరుగుతున్నాయో అన్నీ డైరీలు వ్రాసుకొని ప్రభుత్వానికి అందజేయడం. ఎక్కడైనా యెవరైనా ప్రభుత్వాన్ని యెదిరించే సన్నాహాలు

చేస్తున్నాడని తెలిస్తేచాలు. అవి ఆ చిత్రగుప్తుల చిట్టాలలో యెక్కి-పోయేవి. వాటికి ప్రభుత్వం అవార్డులు బహుమతులు. కాస్త మంచి కేసైతే మడిమాన్యాలుకూడా బహూకరింపబడేవి. రోజూ వీరికి కేసులెక్కడ నొరుకుతాయి? అల్లాంటప్పుడు ఆ సి. ఐ. డీ గాళ్ళు యింత వున్నవాడినీ, తనకయిష్టమైనవాడినీ యెవడినో వొకణ్ణిచూచి వాడిమీద కేసుబనాయించెయ్యటం, లేనిపోని నేరంవొకటి, దానికి తగిన హంగుదార్లు (సాక్షులు) కూడా వుండేవారు వాళ్ళచేతుల్లో. దానితో ఏపాపం యెరగని ఆ యాసామీని పట్టుకొని ప్రభుత్వం వాడినెత్తి కొట్టడం, వీడినెత్తిని పెట్టడమూను. ప్రభుత్వానికేమి! కొన్నసొమ్ము కొల్లబోతుందా! ఆరోజుల్లో ప్రజలకి "ఆఁ" అంటే అపరాధం, "ఊఁ"అంటే ఉపరాధం, "నారాయణ" అంటే బూతుమాటా అయిపోయింది. అట్టుడికినట్టుడికిపోతోంది భారతదేశమంతా బీద ప్రజలకి, అందులోనూ నీతి నిజాయతీలున్నవాళ్ళకి దినమొక యుగంగా గడుస్తోంది. "యిల్లాగ మన మొన్నాళ్ళు బ్రతకాలో" అనుకొనేవారు.

సంయుక్తరాష్ట్ర వ్యవసాయకుల కష్టాలు

జవహరులాలు కాంగ్రెసు కార్యదర్శులలో నొకడున్నూ వర్కింగుకమిటీసభ్యుడూ కూడా అవడముచేత ఆయనకి అఖిలభారత రాజకీయాలతో సంబంధముండేది. ఒక్కొక్కప్పుడు ఆయన వాటిని తప్పించుకొనికూడా తిరగవలసివచ్చేది. కార్యభారాలూ, బాధ్యతలు యెక్కువౌతూన్నకొద్దీ వర్కింగుకమిటీమీటింగులు చాలా దీర్ఘముటౌతూ వుండేవి. ఒక్కొక్కప్పుడవి పదిహేనేసి దినాలుకూడా వరసగా జరపవలసివచ్చేది. ప్రతీవిషయాన్నిగురించి తర్కమీమాంసులలోకి దిగడానికి వీలుయిచ్చేదికాదు. నిర్మాణ కార్యాలని వెంటవెంటనే ఆలోచించి ప్యాస్ చేయవలసివచ్చేది.

ఏవి యెన్నివున్నా జవహరుగారికి ప్రధానకార్యమంతా యు. పి. లో వుంది. ఆ రాష్ట్రంలో నూటయాభైమంది కాంగ్రెస్ కమిటీసభ్యులుండేవారు. వారంతా రెండేసి మూడేసి మాసాల కొకమాటు కలుసుకొంటూ వుండేవారు. దాని కార్యనిర్వాహక వర్గమువారు తరుచు వ్యవసాయశాఖను చూచేవారు. 1931 వ సంవత్సరం జూలై తర్వాతనుంచి యీ కార్యనిర్వాహకవర్గము ప్రత్యేకవ్యవసాయక కమిటీని యేర్పాటుచేశారు. అందులో చాల మంది జమీందారులు. వారు కార్యనిర్వాహకవర్గంతోటీ వ్యవసాయ కమిటీతోటీ కూడా మొదటినుంచి తుదవరకూ సంబంధంకలిగి వుండే వారు. వారి నిర్ణయంతోనే అన్నిచర్యలూ జరపబడేవి. "సద్దక్ అహ్మద్ షెర్వానీ 1932 వ సంవత్సరం ఆరాష్ట్రకమిటీకి అధ్యక్షుడు. ఆయన వొక పేరుపొందిన జమీందారీ కుటుంబీకుడు. సామాన్య కార్యదర్శులైన ప్రకాష్‌గారూ కార్యనిర్వాహకవర్గంలోని ముఖ్యులైన సభ్యులూ కూడా జమీందారులే. మిగిలినవారందరు వృత్తులలో వున్న మధ్యతరగతివారు. యు. పి. కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గంలో రైతులుగాని సేద్యగాండ్రుగాని యెవ్వరూ లేరు. జిల్లా కమిటీలలో మాత్రము వున్నారు. ఈ రైతులూ సేద్యగాండ్రు రాష్ట్ర కాంగ్రెస్ కార్యనిర్వాహకవర్గం యెన్నికలలో జమీందారులతో పోటీచేసి పైకిరాలేకపోయేవారు. జమీందార్లు నచ్చేవారు. కాగా ఆలోచిస్తే వారంతా నిజమైన అతివాదులుకారు. ఆస్తిలాభపరులు. వ్యవసాయసంఘంలో చూస్తే వారంతకంటె కారు.

జవహరులాలుగారొక్కరే ఉభయస్థానాలలోను అసహాయ సభ్యుడు. ఆయనకైనా అంతకంటే స్థానంలేదు. అయినాకూడా జవహరు రెండింటిలోనూ సలహాలూ సంప్రదింపులు యెక్కువ శ్రద్ధగా చేస్తూవుండేవారు. కాని యేవిధంగాను నాయకత్వంలేదు.

అంతా సమిష్టిగానూ, సంఘపరంగానూ కలిసి పనిచేస్తూవుండేవారు. ప్రాధాన్యత అంతా సంఘానిదే ఏ వ్యక్తికీ కూడా లేదు. ప్రతీ సంవత్సరము దాని అధ్యక్షుడే తాత్కాలిక ప్రధానిగా కూడా పని చేసేవాడు. అతడే వారందరికి ప్రతినిధి. అంతేగాని ఆయనకికూడా ప్రత్యేకాధికారాలేమీలేవు. జవహరులాలు అల్లాబాదుజిల్లా కాంగ్రెస్ సభ్యుడిగా కూడా పనిచేశారు ఆకమిటీకి అధ్యక్షుడైన పురుషోత్తమదాసు టాండన్ నాయకత్వం వహించి దాన్ని చాలా అభివృద్ధిలోకి తెచ్చారు. 1930 లో పన్నుల నిరాకరణోద్యమంతో ఆయన నాయకత్వం ప్రారంభించింది. వ్యవసాయధరలు పడిపోవడంవల్ల అలహాబాదుజిల్లాకి యెక్కువ నష్టంగల్గింది. అయోధ్యలో తాలూకుదారీ జిల్లాలపని మరింత అధ్వాన్నమైపోయింది. అలహాబాదు జిల్లాలో మంచి యేర్పాట్లు, రాజకీయ చైతన్యమూ బాగా వుండేది. అందుకు కారణం యేమిటంటే రాజకీయకృషికంతకీ అలహాబాదు నడిబొడ్డు (కేంద్రం) అవడంచేతనున్నూ ముఖ్యసేవకులంతా దాని చుట్టుపట్ల గ్రామాలకి తరుచుగా వెళ్ళి పనిచేస్తూ వుండడంచేతి నున్నూ.

1931 వ సం॥ మార్చిలో గాంధీయిర్విన్ వొడంబడిక అయిన వెంటనే జవహర్ మొదలైనవారంతా గ్రామసీమలకి వెళ్ళి శాసనోల్లంఘనమూ పన్నులనిరాకరణోద్యమమూ ఆగిపోయాయని ప్రచారాలు చేసివచ్చారు. రాజకీయంగా ఏయభ్యంతరమూ లేదు కనక పన్నులు వెంటనే యిచ్చివేయవచ్చునని వారందరికీ సలహాలు యిచ్చి వచ్చారు. కాని "ధరలు విపరీతంగా పడిపోవడంచేత యెక్కువ రిమిషనులు మీకు రావలసివున్నాయి, వాటికోసం మీరు మేమూ కలిసి పని చేద్దాము లెండి" అని మాత్రం సూచించి వచ్చారు. మామూలు రోజులలో రైతు చెల్లించలేనంత పన్నులభారం వుంటూ

వుంటే ధరలు పడిపోయినప్పుడిక చెప్పాలా? జవహరులాలుగారు రైతుప్రతినిధులతో సభలలో సాధారణంగా నూటికి 50 వంతు లున్నా కొన్ని ప్రత్యేక సందర్భాలలో అంతకంటె యెక్కువగా కూడానూ రిమిషనులు యివ్వవలసి వుంటుందని తాత్కాలికంగా సూచించి వచ్చారు.

వ్యవసాయ సమస్యలని శాసనోల్లంఘనోద్యమంతో ముడిపెట్ట గూడదు. దానివల్ల జాతికంతకీ అది ముప్పు తెస్తోంది. వ్యవసాయ దారు పన్ను చెల్లించకపోతే కూడా అదీ కాంగ్రెస్ వారి నేరంగా ప్రభుత్వం లెక్కవేస్తోంది. అందుచేత వ్యవసాయ సమస్యని కాంగ్రెసుతో వేరుచేయడానికి ప్రయత్నించారు. 1931 లో దాన్ని అల్లా చేసి వ్యవసాయసమస్యని ప్రత్యేకంగా ఆర్థిక దృష్టితో ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ రెండు సమస్యలకీ చాలా దగ్గర సంబంధం వుండడంచేత యీ వేరుచేయడం చాలా కష్టమౌతూ వుండేది. అంతే గాకుండా గతంలో యివి రెండూ కలిసి పనిచేయడమువల్లా కాంగ్రెస్ మొత్తానికి రైతుసభ్యులే అధిక బలగమూ బలమూ కూడా అవడంచేతనూ ఎల్లా విడదీద్దామన్నా కలగాపులగం కావడం తప్పలేదు. అందుచేత జవహరుగారు కొంతకాలం వొక విధమైన రైతుసంఘంగా పనిచేయాలని యత్నించారు. కాని ఆయన్ని రాజకీయవాసనలు విడవడంలేదు విడవనూ లేకపోతున్నారు కూడాను. ప్రభుత్వంకూడా ప్రతీదాన్నీ రాజకీయంగానే చూడ్డం ఆరంభించింది. అందుచేత కాంగ్రెస్ వారు ముందు ఆచరించబోయే శాసనోల్లంఘనంకూడా ఆర్థిక వ్యవహారాలతో కలిసిపోవడం తప్పదనిపించింది.

ఈయాటంకాలు వేటినీ లక్ష్యంచేయకుండా వ్యవసాయసమస్యలకి రాజకీయపోరాటాలతో సంబంధంలేదని ప్రభుత్వానికి నిరూపించ

గలిగి వుండుకు ఢిల్లీసంధి పూర్తిగా అమలుజరిపితే. అందుచేత ఈ వివరం ప్రభుత్వానికి ప్రజలకీకూడా విడదీసి చెప్పాలని జవహరుగారు ఆలోచించారు. ఢిల్లీసంధి జరిగేటప్పుడు తాను వొకవేళ రౌండు టేబిలు సమావేశానికి వెళ్ళినా కూడా యిక్కడ శాసనోల్లంఘన లేవి జరగకుండా చూచే పూచీ తనదేనని శ్రీ.గాంధీగారు యిర్విన్ ప్రభువుకు వాగ్దానం చేశారు కాబోలు. తాను లండనుకు వెడితే కాన్ఫరెన్సుకు అన్నియవకాశాలూ యివ్వాలనిన్నీ, దాని పర్యవసాన మేమైందో తాను తిరిగివచ్చి చెప్పేవరకు దేశంలో యెవ్వరూ యే అల్లరులూ చేయకుండగా జాగ్రత్తగా చూడవలసినదని చెప్పి మరీ వెళ్ళారు. అప్పుడు కూడా ప్రభుత్వంతో దేశంలో వచ్చే ఆర్థికపోరా టాలకి తాను పూచీపడజాలనని చెప్పే వున్నారట. యు. పి. వ్యవ సాయక సమస్య స్పష్టంగా అద్దంలో మొగంలా కనబడుతూనేవుంది. నిజానికి అవొక్కటేగాదు యావద్భారతరైతుల కష్టాలు అల్లానే వున్నాయి. తాను లండను ప్రయాణమయ్యే ముందు సిమ్లాచర్చ లలో వైస్రాయిగారికి యీ విషయాన్ని తిరిగి జ్ఞాపకంచేసి చెప్పారట గాంధీ. అందుచేతనే ఆయన స్టీమరు యెక్కేటప్పుడు కూడా రౌండు టేబిలుసభకి, రాజకీయ సమస్యలకి బేటీరాకుండా ఆర్థికపోరాటంలో రైతాంగము హక్కులను కాపాడవలసిన తప్పనిసరి కాంగ్రెసుకు కలగవచ్చునని ఆయన స్పష్టంగా చెప్పారు. పనిగట్టుకొని అల్లాంటి పోరాటంలో దిగమని చెప్పలేదు సాధ్యమైనంతవరకు తప్పించుకొని తిరగడమే మంచిదన్నారు, కాని తప్పనిసరి అయితే మాత్రం వెంటనే ఆదుకోవలసింది అప్పుడు వెనుకాడవద్దు అని చెప్పివెళ్లారు. ఢిల్లీసంధి దీన్ని బాధించదని అన్నారు కూడా.

యు. పి. కాంగ్రెస్ రాష్ట్రకమిటీవారుగాని దాని నాయకులు గాని తిగిరి పన్నుల నిరాకరణాన్ని ప్రారంభించి ఢిల్లీసంధిని భంగపర్చ

చారనేది అపవాదు కాని నిజమెంతమాత్రమూ కాదు. ఈ యప వాదు వేసినవా రెవరో దానికి యెల్లా సమాధానం చెప్పకోవాలో తెలిసినవారంతా ఆసమయాన జెయిళ్ళలో వుండడముచేతనున్నూ వార్తాపత్రికలకి వాగ్బంధనమైన కారణంచేతనూ ముద్రణాలయాల కాళ్లు చేతులు కట్టేసిన కారణంచేతనూ ఇప్పుడు దానికి సమాధానం ఎవరూ చెప్పలేరు. ప్రభుత్వం యీ బందోబస్తులన్నీ చేసుకొనే యీ నిందలు పారేయించింది కాంగ్రెస్ నెత్తిమీద. 1931 లో యు. పి. కమిటీవారెప్పుడూ పన్నుల నిరాకరణోద్యమం సాగించ లేదు. శాసనోల్లంఘనంతో సంబంధంలేకుండా ఆర్థికప్రయోజనాల కోసం వొకవేళ యెవరైనా సాగించినా అది ఢిల్లీసంధిని వ్యతిరేకిం చుట కానేరదు. యుక్తాయుక్తాలు యెవరికి కావాలి? ఆర్థిక కారణా లంటే కూటికి చాలదని యేడుస్తూ ఫ్యాక్టరీ కూలీలు యసమ్మెచేస్తే యెల్లాంటిదో రైతులు పన్నులిచ్చుకోలేమని సమ్మెచేయడంమాత్రం అల్లాంటిదికాదా? అసలే పన్నులు బరువై యిచ్చుకోలేకుండా వున్నా మనివాళ్ళు యేడుస్తూవుంటే "మూలిగేనక్కమీద తాటికాయపడ్డట్టు" యీ ధరలు పడిపోవడంకూడా యేమిటీ అందుకు రైతులు పన్నుల నిరాకరణమని సమ్మెచేస్తే దానికి కాంగ్రెస్‌వారు బాధ్యులా? అది రాజకీయ మెల్లాగవుతుంది?

చాలసంవత్సరాలనుండి వ్యవసాయధరలు హెచ్చ నారంభిం చాయి. ప్రపంచవర్తకరంగంలో సంబంధంవున్న మన భారతదేశం కూడా దీనివల్ల కొంత లాభం పొందింది. ప్రపంచమంతటా పరిశ్రమాభివృద్ధికీ, వ్యవసాయాభివృద్ధికీ చాలాచాలా తేడాలుండ డముచేత ప్రతీచోట వ్యవసాయికధరలు పెంచారు. మనదేశంలో కూడా యీధరలు పెరగడంతోటే గవర్నమెంటువారు రివెన్యూ పెంచారు, జమీందారులు పన్నులూపెంచారు. అల్లాగైనప్పుడు

చెమటోడ్చి పండించిన రైతుకి ఆ ధరల పెరుగుదలవల్ల యేమిలాభం కల్గింది? మొత్తంమీద రైతు బతుకు మామూలుగానేవుంది. రివెన్యూకంటె జమీందారు కియ్యవలసిన పన్ను యెక్కువ. 20వ శతాబ్దం మొదటి 30 సంవత్సరాలలోనూ వుండేపన్నుకంటే తర్వాత 30 సంవత్సరాలలోను అయిదురెట్లెక్కువై పోయింది.

దానివల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది, జమీందారుకూ ఆదాయం పెరిగింది. రైతుమాత్రం మునపటిలాగే వున్నాడు ఆకలితో బాధపడుతూ ఇంకాధరలుపడిపోయిన వోట్లల్లో అంటే అక్కడక్కడ సంభవించే అతివృష్టి, అనావృష్టి, వరదలు, మిడతలదండు, వడగళ్లూ మొదలైనవి కలిగిన వోట్లలో రివెన్యూ, జమీందారీపన్నులు యథా ప్రకారంగానే వుండేవి గవర్నమెంటు యేస్వల్పశాతమో రిమిషను యిచ్చినా అది ఆపంటకే వర్తించేది. రైతుకు వచ్చిన నష్టం మాత్రం ఆయిదేళ్లకి సరిపడావుండేది. ఇంక అల్లాంటప్పుడు రైతు పుస్తెపూసా పట్టుకొని వడ్డీవ్యాపారస్తునిదగ్గరకి వెళ్లకతప్పేదికాదు.

అందుచేత వ్యవసాయకపు తరగతులవారందరూ భూఖామందులకీ భారీగా స్వంతవ్యవసాయాలు చేసే పెద్దరైతులకీ వడ్డీవ్యాపారస్తులకీ బానిసలై పోవలసివచ్చేది. పూర్వకాలపు గ్రామఆర్థికాలలో వడ్డీవ్యాపారస్తులు తామవిధ్యుక్తధర్మాలనిమాత్రం తు.చ తప్పకుండగా పాలించేవారు. ఆనధర్మమంటే వడ్డీకి వడ్డీలు కట్టడాలూ, వాయిదా దాటితే మర్నాడే దావాలు చేయడాలూ, తాకట్టుసరుకులైతే భుక్తంచేసేసుకోవడాలూనూ వీరికేకాకుండా చిన్నచిన్నభూఖామందులు, స్వంతపొలాలు వ్యవసాయం చేసుకొని జీవించేచిన్నరైతులు కవులుదార్లూకూడాయీబానిసత్వాలు పొందవలసినవారయ్యేవారు. ప్రభుత్వచట్టాలుకూడా వడ్డీవ్యాపారస్తులకే అనుకూలంగా వుండేవి. నోటో తణాఖాదస్తావేజో అయితేచాలు వెంటనేడిక్రీయిచ్చేసేవారు.

అందులో వ్యాపారస్తుడు ఫాయిదా కేటువంత చేసినా ప్రశ్నకు తావే నిమిత్తంలేదు. వెంటనే డిక్రీ, జప్తూ, వారంటూ వేలం ఆ ఋణగ్రస్థుడి ఆస్థి ఋణగ్రాతే పాడుకొని రైతును పొమ్మనటం ఒకదశాబ్దాలునడిచే టప్పటికల్లా ఆవడ్డీవ్యాపారస్తుడు పెద్ద జమీందారు అయిపోవడ మున్నూ యీరైతులు దున్నుకోడానికి పొలాల్లేక ఆ ప్రొప్రైటరుకు బానిసయై వాడిపొల మేపండించి వాడికే పోసి వస్తూవుండడమూ వట్టిచేతులతో.

భూమిపన్ను పద్ధతి యెంతన్యాయంగావుందో తెలిసికోడానికీ యొక్క నిదర్శనమే చాలు. ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు సేద్యం చేసుకొని జీవించేవాళ్ళు వాళ్ళకి యీస్వల్పమాత్రం భూములు తప్ప యితరాదాయాలేమీ వుండవు. ఎన్నాళ్లుచూసినా వాళ్ళ బ్రతుకులు అజాగళస్థనాలే. ఆకలిమంటలతో చావవలసిందే. కనికరించే దెవరు? ప్రభుత్వంవారు నియమించిన రాష్ట్ర బ్యాంకింగ్ యెంక్వైరీ కమిటీవారు 1929_1930 లో (బర్మాతోసహా) వ్యవసాయక ఋణం 360 కోట్లని అంచనావేశారు. అందులో జమీందారులయొక్క స్వంతవ్యవసాయ దారులయొక్క కవులుదారులయొక్క ఋణాలుకూడా కలిసి వున్నాయి. కాని ముఖ్యంగా వ్యవసాయదారుల ఋణము యదార్థంగా చూస్తే ప్రభుత్వంవారి కరన్సీ పద్ధతిని మరింత యెక్కువ చేసింది. అదిఋణదాతలకే సహాయకారి అయింది. ఆసంగతిని భారతీయులంతా యెంతగా ప్రతిఘటించినా రూపాయకి 16 పెన్నీలుగాక 18 పెన్నులులో విదేశీమారకం స్థిరపరచబడడంతో వ్యవసాయిక ఋణం నూటికి $12\frac{1}{2}$ వొప్పున అంటే మరి 107 కోట్లుదాకా హెచ్చింది. ప్రపంచయుద్ధాలు పూర్తయినతర్వాత ధరలు మళ్ళీ క్రమక్రమంగా దిగజారనారంభించాయి. దాంతో వ్యవసాదారుల పరిస్థితులు మళ్ళీ అధ్వాన్నం కాసాగాయి. దానికితోడు గోరుచుట్టు

మీద గోకలిపోటులాగ 1939 లో ఆర్థిక దురవస్థ మళ్లీ ప్రాప్తించింది.

యు. పి. 1931 వ సం॥ములో ధర లెల్లావున్నాయో పన్నులెల్లాగున్నాయో అల్లాగే ఆరెంటినీ నిలబెట్టవలసిందని జవహరు ప్రభృతులు ప్రభుత్వాన్ని కోరారు. ధరలుమాత్రం 1901వ సం॥ము మాదిరిగా వున్నాయి. పన్నులుమాత్రం అంతకంటె అయిదారు రెట్లుపెరిగివున్నాయి. ఆపద్ధతిలో రైతుకి ఏమి మిగులుతుంది? అంతేగాకుండా కవులుదార్లు తానుపుచ్చుకొన్న భూమి చిల్లర రైతులకి వ్యవసాయం చేసుకోడానికి తను కొంతలాభం పుచ్చుకొంటూ తిరిగీ చిల్లర కౌళ్ళకి యిచ్చేవాడు. అందుచేత జవహరుగారు చెప్పినసలహా యేమిటంటే వ్యవసాయం చేసుకొనే రైతుకు వ్యవసాయపు పెట్టుబడిన్నీ వాని కుటుంబాని కయ్యే ఖర్చున్నూ పండిన పంటమీద తీసివేసి మిగిలిన ఫలసాయంమీద ప్రభుత్వం పన్ను వేయవలసిందని చెప్పారు ఈపరీక్ష ప్రకారం లెక్కవేస్తే హిందూదేశంలో సాగుబడిలోవున్న భూమి పరిమితిన్నీ దాన్ని సేద్యంచేసే రైతుల కుటుంబం జనాభానున్నూ లెక్కవేస్తే ఎంత కనీసపు కుటుంబవ్యయం కట్టినా పండిన పంట వాళ్ళకే చాలిందికాదు. అందుచేత ఆపద్ధతి వృథాఅయిపోయింది.

యు. పి. కాంగ్రెస్ కమిటీవారు భూమి దున్నుతూవున్న రైతుకు నూటికి 50 పాళ్లు చొ॥నను యింకా దుస్థితిలోనున్నవారికి అంతకంటే యెక్కువగానూ పన్నులు రిమిషన్ యిప్పించవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు. అప్పటిలో యు. పి. గవర్నరు సర్. మాల్కాం హైలీగారికిన్నీ గాంధీజిగారికిన్నీ ఆ చర్చలలో యేకీభావం కుదరకపోవడంచేత గాంధీ గవర్నరుగారితో మాట్లాడటానికి యు. పి. లోని జమీందారులను పంపించారు. ఏనోఖాక అంకె

సూచించి. అప్పుడు గవర్నరుగారు జమీందారులు వెళ్ళి అడిగితే గాంధీసూచించిన అంకె కంటె కొంచె మెక్కువగానే రిమిషను శాంక్షను చేశారు.

రాష్ట్రప్రభుత్వం పరిస్థితి చాలా యిరుకుసందులో పడింది. ఎంచేతనంటే ప్రభుత్వానికి రివెన్యూయే చాలా ముఖ్యమైన రాబడి. అది లేకపోతే లేక చాలా తక్కువగావస్తే ప్రభుత్వం దివాలా తీసేస్తుంది. ప్రస్తుతంలో పన్నులనిరాకరణమూ రైతుల తిరుగుబాటూ చాలా ఘోరంగా కనిపిస్తున్నాయి. సాధ్యమైనంతవరకూ రైతులకే రిమీషను లిచ్చి వారిమంచితనం సంపాదించుకోంటేనే కాని ప్రభుత్వం నడిచే దారిలేదు. అల్లా చేద్దామా అంటే ఎందుకూపనికిరాని యీ జమీందారులు అడ్డువస్తున్నారు మనమిచ్చిన రిమిషనుకాస్తా జమీందారుకొట్టేసి రైతులకి వట్టిచేతులు చూపి వాళ్ళని నానా బాధలు పెడతాడు. మన మేమో రిమిషను యివ్వడంలేదని రైతులనుకొని మనమీద తిరగబడతారు. మధ్యని ప్రభుత్వానికి నక్కచావొచ్చింది. ఎల్లాగా అని ఆలోచించి తుదకి "రైతుల మంచే మనకి కావాలికనుక ఏరైతు యెంత కట్టగలిగితే అంతవొప్పునే కట్టండి యీ గడ్డురోజులు దాటేవరకూ" అని అర్డరిచ్చారు. తమ స్థితినిబట్టి మొదటనుంచీ ప్రభుత్వాన్ని అంటిపెట్టుకొనివున్న ఆ కొద్దిపాటీ జమీందారులనీ పొమ్మనలేక పూర్తిగా వాళ్ళని చెందనాడుకొన్నా ముప్పే. వాళ్లుపోయి జాతీయవాదులతో యేకమైపోతారు ఇల్లా ఆలోచించి యిక తప్పదురా దేవుడా అని జమీందారులకి కూడా కొంత రిమిషను యిచ్చారు. కాని అది మొట్టమొదట అర్థంచేసుకోవడానికే చాలా తికమకలుగా నుండెను. మొత్తానికి ప్రభుత్వం సేద్యగానికి యివ్వదలచిన రిమిషను జమీందారుకు సగమూ దున్నినవానికి సగమూ చేయడంచేత యెవరికీ తృప్తి కలగ

లేదు. అయినా ఆ యిచ్చిన స్వల్పరిమిషనైనా అర్థసంవత్సరానికీ, జమీందార్లు ఆ రిమిషను కాస్తా పాతబకాయికింద జమకట్టుకొన్నారు. అది మొదటినుంచీ వాళ్ళ ఆచారం. అందువల్ల రైతు యెప్పుడూ బకాయితోనే వుంటాడు దీనివల్ల రైతుకి యేమీ కలిసివచ్చింది లేదు అంతా వృథాప్రయాస. ఈ పరిస్థితి యేమీ చక్కబడక పోవటముచేత రాష్ట్రీకాంగ్రెసుకు అసాధారణకష్టం ప్రాప్తించింది. రైతు చెల్లించగల్గినా లేకపోయినా కాంగ్రెసువారు చెల్లించమనే చెప్పాలి. వారు చెల్లించలేరని యెరిగివుండికూడా అల్లా చెప్పితే "ఇదేనా మీరుచేసే నిర్వాహకం?" అని మొగంమీద అడిగేస్తారు. "ఇవ్వవద్దు" అని చెప్పితే "అదిగో మరల పన్నుల నిరాకరణం బోధిస్తున్నారు కనక వాళ్ళని జెయిళ్లలోకి తోసెయ్యండి." అంటారు ప్రభుత్వంవారు. అందుచేత కాంగ్రెసువారు రైతులతో "మీరు చెల్లించగలిగినంతా చెల్లించండి మిగతాదాని విషయమై మేము వెళ్ళి ప్రభుత్వంతో పోరాడుతాము" అని చెప్పి తప్పించుకు తిరగ వలసి వచ్చేది.

క్రమంగా పన్నులు నిర్బంధంచేసి వసూళ్ళుచేయడం ప్రారంభించారు ప్రభుత్వమూ జమిందారులున్నూ. అనేకమంది వ్యవసాయదారులని భూములనుంచి తొలగించడాలూ వాళ్ళ పశుగణాలనీ వ్యవసాయపరికరాలనీ వాళ్ళచిత్తంవచ్చినట్లు జప్తులూ వేలాలూ వేయనారంభించారు జమీందార్ల యేజెంట్లు చేసేదుండగాలకీ దౌర్జన్యాలకీ పరిమితమే లేదు. పన్నులు యివ్వనివాళ్ళని పట్టుకొని రచ్చసావిళ్ళదగ్గర చెట్లకి కట్టేశి చావా చితకా బాది బాధించేవారు. చాలామంది వాళ్ళఘాటీలకి ఆగలేక కొద్దో గొప్పో పన్నులు జమకట్టేశారు. మరికొందరు యింకాయెక్కువభాగం చెల్లించగలిగివున్నా మిగతా రైతులతో తగువులు వస్తాయని యెక్కువ కట్టడం మానే

శారు. కొందరు సుతరామూ కట్టలేకపోయేవారు. కట్టిన వాళ్ళ సొమ్మంతా పాత బాకీలలో జమకట్టబడుతూ వుండటంచేత కట్టిన వాళ్ళనీ అసలు కట్టనివాళ్ళని కూడా ఈ యేజెంట్లు సమానంగానే బాధిస్తూవుండేవారు. సారం ఆలోచిస్తే అసలు కట్టనివాళ్ళ పనే కొంత మేలనిపించేది. ఎందుచేతనంటే దూడా దుడికనో పుస్తె పూసలనో అమ్ముకోవడం కైగా దెబ్బలుతినడం కూడా తప్పేదికాదు వాళ్ళకి. అసలే మొండికెత్తినవాళ్ళకా యాస్తైనా మిగిలి వుండేవి.

బోసినోటివాడికి సెనగలు తినడం నేర్పినట్లు అమాయకులైన రైతులో కొన్ని లేవగొట్టి పుసిగొల్పి పన్నులనిరాకరణం అంటూ నేర్పిపెట్టినవారు మొదట జవహరులాలూ కాంగ్రెసునే కనక దాని వల్ల వచ్చిన ఫలితమంతా అనుభవిస్తూ నిత్యమూ "జవహరుగారి వద్దకూ కాంగ్రెసు ఆఫీసువద్దకూ వెళ్ళి వీపులమీది వాతలు చూపించి యేడుస్తూ "మాగతులింక యింతేనా, లేక యేదైనా మార్గం చూపిస్తారా?" అంటూ వేలకువేలుగావచ్చి మొర్రలు పెట్టుకొనేవారు. కొందరు తిన్నగా జవహరుగారివద్దకే వెళ్ళి యీమాటలే అడుగుతూ వుంటే జవహరుగారికి వాళ్ళని చూసేసరిక కళ్ళుతిరిగిపోయి గుండె నీరై పోయి ఏమి చెప్పడానికి నోరురాక కొయ్యబొమ్మలా చూస్తూ నుంచోవలసివచ్చేది. ఒక్కొక్కప్పుడు వీళ్ళు యెవళ్ళకీ కనబడకుండా కొన్నాళ్ళపాటు యెక్కడకైనా పారిపోయి దాగుందామా అనిపించేది పాపం! అంతకంటే ఆయనమాత్రం యేమిచేయగలడు. పరిస్థితులన్నీ అల్లా అడ్డం తిరిగినప్పుడు.

దెబ్బలుతగిలినవాళ్ళని చూచి జాలిపడి వెంటనే ఆస్పత్రులలో చేర్పించి చికిత్సలుచేయిస్తూ యు. పి. కాంగ్రెస్ కమిటీ యు. పి. ప్రభుత్వానికి పెద్దపెద్ద ఘాటైన వుత్తరాలు వ్రాసి గోవిందవల్లభపంతు గారిని నైనిటాలులోవున్న రాష్ట్రగవర్నరుగారివద్దకు పంపింది. అంతే

గాకుండా రాష్ట్రీకాంగ్రెసు అధ్యక్షులు షెర్వానీగారు కూడా అప్పు డప్పుడు లేఖలు వ్రాస్తూ వుండేవారు. జవహరుగారుకూడా అల్లాగే స్వయంగా వుత్తరాలు వ్రాస్తూవుండేవారు. ఇష్టంలేని సమాధానానికి మాట్లాడకపోవడమే మందు. ఒక్కదానికైనా ఆ గవర్నరుగారు సమాధానాలు రాస్తేగా!!

ఇంతలో దేశమంతా తొలకరించింది. ఇప్పుడు మరొక్క విషమసంధి వచ్చికూర్చుంది. తొలకరిలో చేలన్నీ దున్నుకొని చల్లికలు చల్లుకోవాలి. అది ఋతుధర్మం. నిన్నటిదాకా తాము మందమశాకత్తులు చేసుకొన్న చేలల్లోంచి జమీందారులైతేయేమి ప్రభుత్వం అయితేనేమి ఆవలకి కొట్టేసింది. ఇప్పుడాచేలన్ని బీళ్ళై ఆవిధంగా వుండవలసిందేనా? లేక తాను బాగుచేసుకొన్న చేను మరొకడు ఆక్రమించి సేద్యంచేసుకోవడమేనా? అల్లా జరుగుతూ వుంటె చూస్తూ యేవ్యవసాయదారుడైనా సహించగలుగుతాడా? "ఇప్పుడేమిచెయ్యమంటారు?" అని జవహరుగారినీ సలహాలడగ వచ్చారు. న్యాయసాంప్రదాయమైన తంతులతో భూములను లాక్కు న్నారు. అంటే ఆతంతులు మాత్రం నడిపారు. కోర్టులో డిక్రీలూ జరిగాయి. కాని ఆచేలని వారు వచ్చి మరెవ్వరికీ వప్పగింతలు పెట్ట లేదు. అందుచేత "మా మా చేలల్లో మేము మామూలుగా ప్రవే శించి సేద్యాలు చేసుకోవచ్చునా? కూడదా!" అన్నదే వారి మీ మాంస. దానికి లా అంతా చదివి బారిష్టరీచేసిన జవహరు యెల్లాగ చేసుకోవచ్చునని చెప్పుతాడు దానిమీద ఆయన వొక్కటే సలహా చెప్పాడు. తప్పో వొప్పో మీయంతట మీరు యేమిచేసుకొన్నా దాన్ని సమర్థించుకోవడానికి మేము ప్రయత్నాలు చేయగలుగు తాము కాని "మీరు యీతప్పు చేయండి!" అని న్యాయం తెలిసిన వారెవ్వరూ అల్లాంటి సలహాలు చెప్పరు. "ఆత్మబుద్ధీ సుఖంచైవా"

మీరు తోచినట్లు మీరు చేసుకోండి. ఆపయిని మేము పశుగిలపాట్లు పడతాం. అంతేగాని మేము చెయ్యమన్నామని మీరు చెయ్యవద్దు, అది మీ యిష్టంప్రకారం చేసుకోండి'' అని ఖండితంగా చెప్పే శారు.

ఆసంవత్సరం వేసవికాలంలో గాంధీగారితో కలిసి జవహరు గారు సిమ్లా వెళ్ళినప్పుడు అక్కడ వొక వున్నతోద్యోగితో రైతుల దురవస్థను గురించి మాట్లాడుతూ ''వారు నన్ను సలహా చెప్పమని వచ్చారు, అల్లాంటి పరిస్థితిలో మిమ్మల్నే వాళ్లు అడిగితే యేమని సలహా చెప్పివుండురు?'' అని అడిగారట. అంగుమీద ఆయన ఆలోచించి, ఆలోచించి ''ఇల్లాంటివాట్లకి నన్ను సలహా అడగకండి'' అని చెబుతానన్నారు. భూమినుండి వెళ్ళగొట్టబడ్డవాడిని ఆయనైనా స్పష్టంగా దున్నకూడదురా! అని చెప్పలేకపోయాడు. ప్రాణంలేని అంకెలతో ఆటలాడుతూ కాగితాలమీద ఆర్డర్లువేయడమంటే వాళ్ళకి సులువైనపని కాని, మానవుల్లోకి వెళ్ళి వాళ్ళ కష్టనిష్ఠూరాలు చూచి తగినట్లు ఆర్డర్లువేయడం నైనిటాలులో కూర్చున్న వుద్యోగస్థులకి యేమి తెలుసును?

అందుమీద ఆ పెద్దవుద్యోగస్తులు జవహరుగారికి ''మీరు రైతులలోకి వెళ్ళి పన్నులు పూర్తిగా చెల్లించెయ్యండి. లేదా యివ్వగలిగినంతయైనా యివ్వండి'' అని అన్నారు. ఇదంతా సిమ్లాలో వుండి జవహరుగారికి పురమాయించారు, ఆయన అక్కడనుంచి వచ్చి రైతులోకంలోకి వెళ్ళి ఆయధికారిగారు చెప్పిన హితబోధ అంతా చెప్పి పైగా హారిస్వంతి సలహాగా ''మీరు యెల్లని వ్యవసాయపరికరాలని అమ్మకండి కొత్తఋణాలు చెయ్యకండి'' అని కూడా హితబోధ చేశారు. అల్లాఅమ్ముకొన్నవాళ్లూ కొత్తఋణాలు చేసుకొన్నవాళ్లూ పడ్డ అవస్థలన్నీ జవహరు పూర్తిగా చూచారు.

1931 వ సం॥ వేసవికాలంలో కాంగ్రెస్ నాయకు లందరికీ చాలా భయంగావుంది. భారతీయ వ్యవసాయదారుకు కష్టాలు సహించడం పరిపాటి. ఎందుచేతనంటే అతను తన తండ్రి తాతలనుంచి తరతరాలుగా వస్తూవున్న కష్టాలనే కాస్త కూస్త హెచ్చు తగ్గులతో యెప్పుడూ అనుభవిస్తూన్నాడు. ఇప్పు డదేమీ వింతగాదు కష్టముగాదు. అతని కెప్పుడూ వరదలో జాడ్యాలో కరువులో కాటకాలో ఎదురౌతూనేవుంటాయి అతడు వాటిని భరించ గలిగినన్నాళ్ళు భరించడమూ లేనినాడు చావడమూ అంతే తెలుసు. కరువురోజుల్లో వరసగా కొన్ని దినాలైనా కుటుంబసైతంగా పస్తులుంటూనే వుంటాడు గాని దేహీ అని యాచించడు "ఈవేళ తిండి" లేదని యెవరితోనూ చెప్పుకోనైనా చెప్పుకోడు. అది జాతి సంప్రదాయాన్ని బట్టి కుటుంబ సంప్రదాయాన్నిబట్టి వస్తుంది.

కాని 1931 లో సంభవించిన దుర్దశలు అసాధారణమైనవిన్ని దుర్భరమైనవిన్నీ. అవి ప్రకృతి సిద్ధంగా వచ్చినవని కాపు నోరుమూసుకొని వూరుకోడానికి. అతడు వాటిని ఎదిరించడానికే నిర్ణయించుకొన్నాడు. కాంగ్రెసువారి ధర్మమా అని అందులోనూ విశేషించి జవహరులాలుగారి ధర్మమా అనిన్నీ రైతులకి ఐకమత్యం వొకటి కలగజేశారు. ఇల్లాంటి కష్టాలు వచ్చినప్పుడు ఏగ్రామాని కాగ్రామం, ఏఫిర్కా కాఫిర్కా, యేజిల్లా కాజిల్లా సభలు చేసుకోవడమూ వారంతాకలిసి వొక నిర్ణయానికి వచ్చి ఆనిర్ణయాలు రాష్ట్రందాకాపోయి అక్కడి రైతునాయకులంతా ఏమి తీర్మానం చేస్తే అల్లా జరుపుకోవడమూ జరుపదలచారు. అత్యావసరపరిస్థితిలోనైనా కనీసం గ్రామసంఘు తీర్మానప్రకారమైన నడచుకోవాలి.

ఈసంఘాలతో కాంగ్రెసుకు కూడా సంబంధం వుండడము చేత కొంతవరకు వారికష్టసుఖాలకి కాంగ్రెసుకుకూడా బాధ్యతవుంది.

కాంగ్రెసు సహాయమే లేకపోతే రైతుల పరిస్థితులు మరింత అధ్వాన్నంగా వుండవలసివచ్చేది. వారి సలహాసహాయాల ఫలితంగా ప్రభుత్వంతో పోరాటాలు సాగించడము వల్లనే రైతులకి యెక్కువగా రిమిషనులు లభించాయి. కాని వారిపైన ప్రభుత్వం చూపే దారుణ చర్యలూ సాధారణమైనవికావు. వారి నిర్బంధాలు, సిపాయిలు కొట్టడాలూ కూడా అసాధారణమైనవే అయినా అవన్నీ తరుచు ప్రతీ జమీందారీరైతూ అనుభవించేవే. అందులో క్రొత్తవేమీ లేవు సిగ్గుపడడానికి.

వేసవి క్రమంగా ముదిరింది. గ్రీష్మం భీష్మం అయింది. పన్నులవసూళ్లయత్నాలు సన్నగిల్లుతున్నాయి. నిర్బంధ విధానాలూ కాస్తకాస్త సడలింప బడుతున్నాయి. కాని భూములనుంచి తొలగించిన రైతుల సమస్యేయింకా యేమీ తేలలేదు. ఇప్పట్లో కాంగ్రెస్ వారికేమిసదుపాయం చెయ్యగలదు? ఎవరిభూమి వారికిప్పించివెయ్యవలసిందని భారతప్రభుత్వానికి గాని రాష్ట్రప్రభుత్వానికిగాని వ్రాస్తే "స్థానిక ప్రభుత్వంతో సంప్రదించండి" అనిమాత్రమే సమాధానం వస్తుంది. స్థానికప్రభుత్వంతో మాట్లాడితే "పైకిరాసాం సమాధానం రానివ్వండి" అంటారేగాని యిందులో యెవ్వరూ యిదమిద్ధమని తేల్చరు.

రైతులని తొలగించిన భూములు ఖాళీగానే వుండిపోయాయి. ప్రభుత్వఅధికారులువచ్చి యితరరైతులెవ్వరినీ వాటిని మార్చలేదు. అందుచేత భవిష్యత్కర్తవ్య మేమిటనే శంక రైతులతోబాటు కాంగ్రెసువారికి కలిగింది. ఇదివరలో యిచ్చిన రిమిషన్లుకూడా గతబుతువుకు మాత్రమే చెందాయి. భవిష్యత్తులోవుల మాట యెల్లాగ? అక్టోబరు నెలనుంచే పన్నులు వసూళ్లు ప్రారంభిస్తారు. అంతకిముందుగానే యేదో తేల్చుకోకపోతే మళ్లీ యీ భీషణచక్రమే

తిరగవలసివుంటుందేమో. అందుకని రైతులు కాంగ్రెసూ ప్రభుత్వాన్నే వూదరగొట్టగా రాష్ట్రప్రభుత్వం వొకకమిటీని నిర్ణయించి ఈ విషయాలన్నీ సమగ్రంగా ఆలోచించమంది.

ఆకమిటీలో ప్రభుత్వాధికారులుకొందరు స్థానిక శాసనసభ్యులు కొందరు, జమీందార్లు కొందరూ మెంబర్లు. మచ్చుకి వొక్క వ్యవసాయదారుడుకూడా లేడు. వున్నాసభ్యులంతా రైతురక్త మాంసాలు పంచుకు తినేవాళ్లేగాని జాలిపడేవా డొక్కడూ లేడు. ఆకమిటీవాళ్లు తమకు తోచినట్లుగా అన్నినిర్ణయాలూ చేసుకోవటం పూర్తయ్యాక మరేమనుకొన్నారో రైతులతరఫునవచ్చి ఆకమిటీలో కూర్చోవలసిందని గోవిందవల్లభపంతు గారిని ఆహ్వానించారు. ''ముఖ్యమైనతీర్మానాలన్నీ అయిపోయాక నేనెందుకు?''అని ఆయన ఆకమిటీలో చేరడానికి నిరాకరించాడు.

అప్పుడు యు. పి. రాష్ట్రీ కాంగ్రెసు వారంతా ఆలోచించి తామూ వొకకమిటీని యేర్పాటుచేసి ''ఇదివరలో యిప్పుడు నడుస్తూవున్న వ్యవసాయిక లెక్కలన్నీ తయారుచేసి ఆపైని వాటినన్నింటిని పురస్కరించుకొని ప్రభుత్వానికి పంపేనిమిత్తం వొక నివేదికని తయారుచేయమన్నారు. యు పి. లోని వ్యవసాయక పరిస్థితులన్నింటినీ గురించి మంచి పరిశోధనాపూర్వకమైన సుదీర్ఘ నివేదిక నొకటి తయారుచేశారు.'' అందులో పంటలధరలు పడిపోవడంవల్ల బాపతువారీగా ఎక్కడెక్కడ యెంతెంతనష్టం వచ్చిందో, మొత్తంమీద యెంతశాతం నష్టం వచ్చిందో సవిమర్శకంగా చూపబడ్డాయి. వారిసిఫారసులు చాలావిస్తారంగా వున్నాయి. అచ్చువేయించి పుస్తకరూపంగా తయారుచేసిన ఆ నివేదికలో గోవిందవల్లభపంతు, రఫీఅహ్మాద్ కిద్వాయి, వెంకటేశనారాయణ తివారీగార్లు ముగ్గురూ సంతకాలుచేశారు.

యు. పి. రాష్ట్రీకాంగ్రెసూ, గవర్నమెంటూ యీ నివేదికలు తయారుచేయడానికి ముందే గాంధీగారు రౌండుటేబిలుసభకు లండను వెళ్లారు యు. పి రాష్ట్రీవ్యవసాయస్థితిని గురించే ఆయన సందేహస్తూ వెళ్లారు "వెళ్లనా? మాననా?" అనుకొంటూ చివరకి విధిబలీయమైంది. వెళ్ళకతప్పింది కాదు. ఆయన వెళ్ళకుండా వుండిన ట్లైతే ఆక్లిష్టపరిస్థితుల్లో యు. పి. లోనే వుండి ఎప్పటికప్పుడు తగిన సలహాలిచ్చి యింతటిదారుణ చర్యలు జరగకుండా చూచేవాడు. సిమ్లాలో గవర్నరుగారితోకూడా చివర యు. పి. ని గురించే ఆయన మాటలాడారు. గాంధీజీ లండను వెళ్ళిన తర్వాత యెప్పటిపరిస్థితు లప్పుడు జవహరులాలుగారు మామూలు టపాలోనూ, విమానం టపాలోనూకూడా వుత్తరాలలో వివరంగా వ్రాసిపంపుతూవచ్చారు. రెండు నెలలపాటు ఆవిధంగా వారానికొకమాటు విధిగా పంపేవారు. ఆయన లండనులో మూడుమాసములకంటె యెక్కువ కాలం వుండనని చెప్పడంచేతను, ఆయన యిక్కడికి చేరేలోపున మరేమీ విషమ పరిస్థితు లేర్పడవనిన్నీ అనుకొని తర్వాత వ్రాస్తే ఆయనకి అందవనిన్నీ వూహించి వ్రాయడం మానివేశారు.

అక్కడ రౌండుటేబిలు సభలు నింపాదిగా నింపాదిగా జరుపుతూ చాలకాలం కాలయాపన చేయడంవల్ల గాంధీగారు వెంటనే తిరిగివచ్చుటకు పడింది కాదు. ఇంతలో యిక్కడ యు. పి. పరిస్థితులు ముంచుకు వచ్చాయి. తదుపరి జవహరుగారు యివన్నీ విశదీకరిస్తూ గాంధీగారికొక పెద్ద తంతివార్తను పంపారు. అందులో చిట్టచివర తమచేతులు బంధింపబడ్డవనికూడా తెలియజేశారు. దానికి గాంధీగారు "ఈవిషయంలో నేను లండనులోవుండి మీకేమీ సాయము చేయజాలను. మీబుద్ధికి తోచినట్లుగా మీరే యోచించు కొని ముందుకు సాగండి" అని తిరుగుతంతి పంపారు.

రాష్ట్రీ కాంగ్రెసువారూ, కార్యనిర్వాహక వర్గంవారూ కూడా దేశపరిస్థితులు యెప్పటికప్పుడు జవహరుగారికి తెలుపుతూ వుండేవారు. వాటన్నింటికి యదార్థమైన సంగతులను జవహరుగారు వారికి విశదీకరిస్తూ చేయవలసిన పద్ధతులసైతంగా తిరిగి సమాధానాలు వ్రాస్తూవుండేవారు. దినదినమూపరిస్థితులు విషమిస్తూ వుండడంచేత కమిటీవారు రాష్ట్రాధ్యక్షుడు షెర్వానీగారితోను, అలహాబాదు జిల్లా అధ్యక్షుడు పురుషోత్తమదాసు టాండన్ గారితోనూ కూడా సలహాలు చేస్తూవుండేవారు. ఇంతలో ప్రభుత్వ వ్యావసాయిక కమిటీ తయారుచేసిన నివేదికలోని కొన్ని శిఫారసులను గ్రామాలకు జారీచేశారు. అవి అస్పష్టంగావుండి చాలామట్టుకు స్థానికాధికారుల యిష్టాయిష్టాలకి విడిచిపెట్టబడ్డాయి. మొత్తంమీద గతబుతువులో యిచ్చినదానికంటె యెక్కువగానే ఈబుతువులో యెక్కువ రిమిషనునే యిచ్చారు. కాని అదికూడా రైతుతట్టుకో గలిగేటట్టు లేదు. అందుచేత జవహరుగారు ఆ శిఫారసుల వెనుకనున్న దండన షరతులనిబట్టి వాటిని అమలుపర్చడానికి వీలు లేదని అభ్యంతరం పెట్టారు.

ప్రభుత్వంచేసిన శిఫారసు ముందు జరగబోయే కాల వ్యత్యాసాలకే వర్తించేలాగున్నది కాని వెనకటి బకాయిలమాట యెత్తుకోనేలేదు అల్లాంటప్పుడు కాంగ్రెస నాయకులుగాని వ్యవసాయ సంఘంవారుగాని వ్యవసాయదారులకి యేమని చెప్పాలి? బకాయీ లున్నా రిమిషను తీసివేయగా నిల్చివున్న ప్రస్తుత డిమాండునా పూర్తిగా చెల్లించమనా? అల్లాకాకపోతే యిప్పుడు వాళ్ళు యెంతయిచ్చినా పాతబాకీక్రిందే జమకట్టుకొంటున్నారే జమీందారులు. అందుచేత ప్రస్తుతపన్ను యివ్వనట్లుగానే చూపబడుతోందే ఇంక ఆరైతు యిప్పుడు యెంతకట్టి భూమిలో ప్రవేశించాలి.

పాతాకొత్తా యేకంగా కట్టేసి అప్పాకు మీంచేల్లోకి వెళ్ళండి అని
కాంగ్రెసువారు చెప్పగలరా? కట్టగల్గితే అంతా వొక్కసారిగా
కట్టండి లేకుంటే అసలే మానెయ్యండి, అంతేగాని రెండింటికీ
కూడా చెడకండి అని చెప్పవచ్చునా? నిజానికి యిదే సరైన
సలహా ముందుసాలుకు పెట్టుబడికైనా వుంటుంది. సగంసగంకట్టితే
సొమ్మూపోయి దుమ్మూపట్టిందన్న సామెతలాగవుతుంది. అందుచేత
వారు యెటూ చెప్పడం మానేశారు.

కాంగ్రెస్ అభ్యర్థనమీద రైతులకి రిమిషనుయిస్తే ఆప్ర
తిష్ఠ కాంగ్రెస్ వారికి దక్కి వ్యవసాయదారులంతా వారిని మెచ్చు
కొని వారినే పట్టుకు వ్రేలాడుతూవుంటారు. ఎంత రిమిషనుయిచ్చినా
ప్రభుత్వానికి యేమీ ఘనత వుండదు. రిమిషనుయిచ్చి రివెన్యూ
నష్టంపడేది ప్రభుత్వమూ, ఆరిమిషన్ వల్ల లబ్ధిపొందేవాళ్ళు వ్యవ
సాయదారులూ అయితే నడుమ వీరికెందుకు యీఘనత? అని
ప్రభుత్వం వుద్దేశించింది. నేరుగా వ్యవసాయదారులే మనల్ని కోరితే
వారికే యీలాభం చూపించితే రైతుపక్షమంతా ప్రభుత్వానికి
కృతజ్ఞులై మనం చెప్పినట్లే నడుస్తారు. ఆరీత్యా కాంగ్రెస్ పడిపో
తుంది. కనుక అల్లా చెయ్యాలి. కాంగ్రెసును నిర్మూలం చెయ్యాలి
అని ప్రభుత్వం పట్టుబట్టింది.

ప్రభుత్వం కాంగ్రెస్ మీద తీవ్రంగా విజృంభించదలచుకొంది
అనే సంగతి ముందు వదంతులు పుట్టాయి. అందులో వివరాలు
కూడా కొన్ని బయలుపడ్డాయి. కొద్దిరోజులకే ఆ వదంతులు యదా
ర్థంగా మంటలుక్రక్కుతూ కాంగ్రెస్ వారిమీదకి వచ్చేసింది. ఆ జ్వా
లలు ముందుగా యు.పి. రాష్ట్రానికీ, సరిహద్దురాష్ట్రానికీ, బెంగాల్
రాష్ట్రానికి ప్రజ్వలించాయి. క్రొత్తఆర్డినెన్సులు తొట్లుతొట్లుగా
వచ్చిపడిపోవ నారంభించాయి.

ప్రభుత్వంవారు యిదివరలోనే నిశ్చయించుకొన్నారట అల్లాచేద్దామని. కాని లండన్ రౌండు టేబిలు తుదినిర్ణయంకోసం యిన్నాళ్ళూ కనిపెట్టి చూచారట రౌండు టేబిలుసభలు చాలా కాలం పొడిగింపబడడముచేత వారి తుదినిర్ణయం త్వరలో తేలలేదు. అన్నాళ్ళవరకు ప్రభుత్వం కాంగ్రెసును జోకొట్టుతూ వూరుకుంది. ఇప్పుడది తేలిపోయిందికనక బుట్టలోపాములాగ వొక్కమాటుగా బుస్సున లేచింది. భారత ప్రభుత్వమున్నూ లండనులోని బ్రిటిషు ప్రభుత్వమూ యేకమైతే యింక ఆపగలవారెవ్వరు? అగ్నిదేవుడికి వాయుదేవుడు తోడైనట్టు అయింది పోగా యింక కాంగ్రెసువారు చేతనైతే తప్పించుకోడానికీ లేకపోతే ఆహూతిఅయిపోనడానికి సిద్ధపడాలి ఈసందర్భాలన్నీ చూస్తే జవహరులాలుగారికి యిదంతా వొక విషాదాంత నాటకంలాతోచింది. తుదిఘడియల్లోనైనా గాంధీజీ పరమేశ్వరుడులా ప్రత్యక్షమై యిరుపక్షాలని శాంతించండి శాంతించండి అనకపోతాడా అని పుట్టెడాశపెట్టుకొన్నారు. వ్యక్తిగతంగానో సమిష్టిగానో రాబోయే యుద్ధాలలో తలపడకతప్పదు అనుకున్నాడు జవహరులాల్.

ప్రభుత్వం యు. పి లో ఇంకో అడుగు ముందుకు వేసింది. దానివల్ల గ్రామాల్లో అలజడి యెక్కువైంది. అదేమిటంటే, రైతులకి రిమిషను చీటీలు పంచిపెట్టించి మిగతా పన్ను "ఆ పాతబకాయిలసైతంగా వొక నెలరోజుల్లో ప్రభుత్వానికి చెల్లించకపోతే యిచ్చిన రిమిషను రద్దుచేయడమేకాకుండా బాకీ యావత్తూ చరస్థిరయావకమైన యావదాస్తులు జప్తుచేసి రాబట్టుకొని రైతులని భూములనుంచి తొలగించివేయడమవుతుంది" అని ఇదివరకు పన్నులు సాధారణముగా మూడేసివాయిదాలుగా క్రమంగా మూడుమాసాల్లో వసూళ్లు చేసే ఆచారంవుంది. ఇప్పుడా, అవకాశాలన్నీ తీసేసి ఘోరాతి

ఘోరంగా వొక్కమారుగా చెల్లించమంటే ప్రజలంతా అల్లకల్లక పడిపోసాగారు ఇదంతా చూస్తే ప్రభుత్వానికి శాంతియుత సమాధానాలు యేమీ లేనట్టూ కలహానికే సిద్ధపడేటట్టూ కనిపించింది.

ఇప్పుడు వ్యవసాయదారు లేమి చేయాలి? కాంగ్రెసు వా రేమి చేయాలి? కాంగ్రెసు వెంటనే వొక నిశ్చయానికి వచ్చి రైతులందరినీ ఆవిధంగా నడుచుకోండని చెప్పవలసిన బాధ్యత కలిగివుంది. గాంధీగారు వచ్చేదాకా యీ వ్యవహారం ఆగేటట్టులేదు. చాల మంది రైతులు అంటే నూటికి ముప్పాతికమందిదాకా అల్లా వొక్క మాసంలో బాకీ శీదాకు చెల్లించలేరని కాంగ్రెసుకు తెలుసును. కాంగ్రెసు పనీ రైతులపనీ కూడా యిప్పుడు కుడితిలోపడ్డ యెలక మాదిరిగా వుంది. వ్యవసాయదారులు "మాకేందారి?" అని వొత్తిడి చేస్తున్నారు అలహాబాదు జిల్లా కాంగ్రెస్ వారు పోరాటం యెల్లాగూ తప్పదన్నారు. అఖిలభారత కాంగ్రెసుయొక్క, కాంగ్రెస్ కార్య నిర్వాహకవర్గం యొక్క ఆమోదం లేందే ఏమిచెప్పడానికీ జిల్లా కాంగ్రెసుకూ రాష్ట్రకాంగ్రెసుకూ కూడా నోళ్లాడ్డంలేదు. అందుచేత యీ విషయం కాంగ్రెసు వర్కింగు కమిటీమీద పడవేశారు. షెర్వానీ, టాండన్ గార్లిద్దరూ జిల్లాతరపునా రాష్ట్రంతరపునా యీ సమస్యని అక్కడ ప్రవేశపెట్టారు.

జవహరుగారి యెదటనున్నది మొదట తమజిల్లా సమస్య. అది కేవలం ఆర్థికానికే సంబంధించింది. అయినా యిప్పటి రాజకీయ పరిస్థితులని పుచ్చుకొని ప్రభుత్వం దానికి యెన్ని వెర్రిరూపాలు చూపించినా చూపించవచ్చు జరుగుతూవున్న రాయబారాలు పూర్తయ్యేవరకూ మంచిషరతులు ప్రభుత్వం యిచ్చేవరకు వ్యవసాయదారులు పన్నులు చెల్లించకుండా ఆపండి అని సలహా చెప్పగలరా? అందుకు అధమం అలహాబాదుజిల్లా కాంగ్రెస్ కమిటీయైనా

తన ఆమోదం తెలపాలికదా? గాంధీగారు తిరిగివచ్చేదాకా ప్రభుత్వంతో యేవిధమైన పోరాటాలు పెట్టుకోకూడదను కొన్నారు. జిల్లాకమిటీ రాజకీయంగా యెంత అభివృద్ధిపొందివున్నా, ఆర్థికంగా అన్నిటికంటె చాలా వెనకబడివుంది. అయితే యీ జిల్లాలో వచ్చిన విషమసమస్య యేమిటంటే యీ రివిషన్ గొడవలలో జమీందార్లను విడదీసి కేవలం వ్యవసాయదారులకే చెందేలాగ చెయ్యాలి. రాష్ట్రకమిటీలోనూ, వర్కింగు కమిటీలోనూ కూడా జమీందార్లే యెక్కువ. వారల్లా జరగనిస్తారా?

జవహరులాలుగారు సామ్యవాది. సాంఘికవిషయాలలో సలహా యివ్వడానికి ఆయన యిష్టపడడని అంతా అనుకొన్నారు. వారికెంత యిష్టంలేకపోయినప్పటికి యు. పి. రాష్ట్రంలోని వ్యవసాయదారుల పరిస్థితులనిబట్టి మితవాదతత్వంగలవారూ, కుడిపక్షం వారూకూడా యీ తరుణంలో కార్యరంగంలోకి లాగబడ్డారు. యు. పి. రాష్ట్రంనుంచి షెర్వాని మొదలైనవారు వర్కింగు కమిటీకి తప్పకుండా హాజరైతేనేగాని వీలులేదని జవహరులాలుగారు పట్టుబట్టారు. ఎందుచేతనంటే ఆయన పరమశాంతి స్వభావిన్నీ యు. పి. రాష్ట్రాధ్యక్షుడున్నూ కూడాను. రాజకీయాలలోనూ, సాంఘిక విషయాలలోనూ కూడా ఆయన స్వతసిద్ధంగా కుడిపక్షంవాడు. ఆసంవత్సరారంభంలో వచ్చిన, యు. పి. కాంగ్రెసుకమిటీ పూనుకొన్న వ్యవసాయ నీతిపట్ల యిష్టంలేనట్టే నటించాడు. తానే ఆకమిటీ అధ్యక్షుడై ఆ భారం తానే వహించవలసి వచ్చినప్పుడు. అంతకంటే యెక్కువగా యేమీ చేయలేకపోయాడు. అందుచేత వర్కింగు కమిటీలో జవహరుగారు వాదించడముకంటే షెర్వానీగారు వాదించడంవల్లనే ఎక్కువ లాభించింది. ఆయన జంకుతూ జంకుతూ, కాదనడానికి వీలులేదని అనుకొంటు యిల్లాతీర్మానించాడు, "ప్రాంతం

హారైనా రివెన్యూశిస్తులను చెల్లించక పోవచ్చుననిన్నీ యు. పి. రాష్ట్రపరిస్థితి మెరుగుపడేదాకా ఎవరూకూడా పన్నులు చెల్లించకుండా నిల్పుచేయవలసినదనిన్నీ, యు పి వ్యవసాయదారులు కాంగ్రెస్ ద్వారాగాక వీలైనట్లయితే స్వయంగా రాష్ట్రప్రభుత్వంతో రాయబారాలు నడుపుకోవచ్చుననిన్నీ అంతవరకూ వారు సామ్యంగానే ప్రభుత్వంతో వ్యవహరించవచ్చుననిన్నీ తీర్మానం ఆమోదించారు.

ఆవిధంగా కొంతకాలము రాయబారాలు జరిగాయి. కాని యేమీ ఫలించలేదు. అలహాబాదుజిల్లాను మట్టుకు ప్రభుత్వం కొంతేము అనుకూలంగా అంకెలని మార్చిందని అనుకొంటున్నానని జవహరు గారు చెప్పారు. యిదివరకటిపరిస్థితులలో నైతే సమాధానం కలిగి వుండేది. కనీసం బహిరంగపోరాటమైనా తప్పివుండేది. పరిస్థితులు నానాటికి అసాధారణంగా మారిపోయాయి. ప్రభుత్వంవారూ కాంగ్రెసువారూ పోరాటానికిగా కొట్టుకోవలసివచ్చేలా కనబడు తోంది అటుప్రభుత్వమూ యిటుకాంగ్రెసూ యెత్తుపై యెత్తులుగా వొకరికొకరు తీసిపోకుండా తీసుకొనేచర్యలూ ప్రతిచర్యలూ చూస్తే యిద్దరు తలపడడానికి మంచి సమయం కోసం నిరీక్షిస్తున్నట్లు కనిపిస్తోంది.

ఈసమరానికి ప్రభుత్వం చేసే సన్నాహాలన్నీ పరమరహస్యంగా జరిగిపోతున్నాయి. కాని కాంగ్రెస్సుకు రహస్యమనేది లేదుగా. వారేమిచెప్పినా నడివీధిసభలో బాకాలూదుతూన్నట్లుపన్యాసాలమూలంగానే గదా చెప్పవలసినది. కాంగ్రెసుకు ప్రజాసామాన్యంతో సమాలోచనలు రహస్యంగా యెల్లా జరుగుతాయి. అందులో జవహరుగారు వుపన్యసించారంటే వురిమినట్టే కదా వుంటుంది. మన స్వతంత్రపోరాటం యింకా ముగియలేదనిన్నీ, యింకా ముందున్నదే

అగ్నిగుండమనిన్నీ, అగుండాన్ని అచిరకాలంలోనే మనమంతా త్రొక్కి ప్రభుత్వపరీక్షలకి ఆగి మనసత్యాన్నీ, శీలాన్నీ నిరూపించుకోవలసిన గడియలు వస్తున్నాయి. అంతా అందుకు నడుములు బిగించి సిద్ధంగా వుండండి'' అని బహిరంగోపన్యాసా లిస్తూనేవుంటారు. కనుక వారికి గోప్యం లేదు.

ఆ కారణాలచేతనే జవహరుగారు ఎప్పుడూ కయ్యానికి కాలు దువ్వుతూ వుంటారని పేరుపడిపోయారు ప్రభుత్వంలో. నిజానికి జవహరులాలుగారికీ వారితో సమాన రాజకీయవేత్తలకీ కూడా ప్రభుత్వాన్ని యెదుర్కోవడం యెంతమాత్రమూ సమ్మతిలేదు ఏవిధంచేతనైనా పోరాటం తప్పిపోవాలనే వారెప్పుడూ ఆశిస్తూవుండేవారు. పడకకుర్చీలలో పడుకొని వార్తాపత్రికలు చదువుకొనేవారిదృష్టి అంతా గాంధీగారిమీద ఆధారపడివుంది ఇల్లావుండగా వుండగా పరిస్థితులు బంగాళంలోను సరిహద్దురాష్ట్రంలోనూ, యు. పి. లోనూ కూడా నానాటికి పాకం ముదిరిపోతూవున్నాయి, విషమావస్థ ప్రాప్తించిందని నవంబరు నెలలో అందరికీ తెలిసింది.

యు. పి. రాష్ట్రకాంగ్రెస్ కమిటీ పరిస్థితి యేక్షణాని కెల్లా మారుతుందో అని పోరాటంవస్తే చేసుకోవలసిన స్థానికజాగ్రత్తలన్నీ ముందుగానే చేసుకొంటున్నారు. అలహాబాదు జిల్లాకాంగ్రెసు కమిటీ రైతుకాన్ఫరెన్సును జరిపి మంచిషరతులు ప్రభుత్వం జారీ చేయకపోతే రైతుల పన్నుల నిరాకరణోద్యమం పైకితీయవలసి వస్తుందని వినయపూర్వకంగా తీర్మానం వ్రాసిపంపారు అది రాష్ట్ర ప్రభుత్వ కోపాగ్నికి ఆజ్యధారైంది.

తర్వాత రైతులంతా అలహాబాదులో మరొక కాన్ఫరెన్సు చేసి రాయబారాలూ, షరతులూ కుదిరేవరకు రైతులెవ్వరూ పన్ను లీయబోవడములేదని తీర్మానించి, అప్పుడైనా మీరిచ్చే షరతులు

వ్యవసాయదారుకు సరసమైన పన్ను అయితేనే చెల్లిస్తాముగాని లేకపోతే వొక్క-గుడ్డిగవ్వకూడా చెల్లించేదిలేద''ని ఖండితంగా వ్రాసి పంపారు. ప్రభుత్వంవారు అనుమమినుమూ చెప్పకుండా కూర్చున్నా కాంగ్రెసువారుమాత్రం సమరస సమాధానంకోసం యత్నిస్తూనే వున్నారు. అలహాబాదు రైతుకాన్ఫరెన్సు తీర్మానం ప్రభుత్వానికీ జమీందారులకీ సమానంగా వర్తించేలాగే వుంది. వ్యవసాయదారులకు కూడా సమంగానే వర్తిస్తోన్నది ఫలితంలోమాత్రం అది రైతుల యావన్మందికిన్నీ, చిన్నజమీందారులకి చెందేలా వుంది.

1931 సం॥ డిశెంబరు ప్రారంభానికి యు.పి. పరిస్థితులీవిధంగా వుంటే బంగాళా, సరిహద్దురాష్ట్రాల పరిస్థితులింతకంటె క్షోభించి రాగానపడ్డాయి. బంగాళంలో వీటినన్నింటిని సర్వసంహారంచేసే క్రొత్త ఆర్డినెన్సులు జారీచేయబడ్డాయి. ఇవన్నీ సమరచిహ్నాలే. కాని యెక్కడా శాంతిసూచనలు లేవు. అప్పుడు కాంగ్రెస్ నాయకులకు, అందులో ముఖ్యంగా జవహరుగారికి ఆందోళన యెక్కువైంది. ''గాంధీగారు యింకా రాలేదు. పోరాటం ప్రారంభం అయ్యేలోపున వస్తారా? లేకపోతే ముఖ్యనాయకులంతా ఖైదుల్లో బంధింపబడ్డాక వస్తారా? ఆయన బయలుదేరినట్టూ డిశెంబరాంతం నాటికి స్వదేశానికి చేరవచ్చుననీ తెలిసింది. అంతవరకూ పోరాటం ప్రారంభంకాకుండా వుంటే బాగుండును అని క్షణక్షణ ప్రతీక్షణమానులై మనస్వాస్థ్యాలు తప్పివున్నారు. ఇల్లాంటి పరిస్థితిలో కాంగ్రెసువారుండగా మంచిముహూర్తం చూచుకొని బ్రిటిషుప్రభుత్వమే యుద్ధం ప్రారంభించింది.

జవహర్‌లాల్ జెయిళ్ళ నివాసం

1931 డిశంబరు 26 వ తేదీని జవహరులాలుగారినీ ఆయన మిత్రుడు షెర్వానీగారినీ యెరెస్టుచేసి నైనీజెయిల్లో విచారణచేయ

కుండగా 6 మాసాలు వుంచారు. ఆ తర్వాత జవహరుకు 18 మాసాలూ 500 రూపాయలూ జరిమానా విధించి డబ్బు చెల్లించక పోతే అందుకుగాను మరొక 6 మాసాలు, కఠినశిక్షయున్నూ ఆయన స్నేహితుడికిఅదే నేరంచేసినా 6మాసాలుకఠినశిక్షా 150 రూ॥లు జరిమానాయున్నూ విధించారుఇద్దరినీ నైనీ జెయిలునుంచి బెరిల్లీ జెయిలుకు మార్చారు. నైనీఅలహాబాదుకు సమీపంలో వుండుట చేతనూ, తరుచు బంధువులూ మిత్రులూచూడడానికి వస్తూవుండడముచేతను దూరంగా పంపించారు. జవహరుగారు నైనిజెయిల్లో వుంటూవుండగానే ఆయన తల్లిగారినీఇద్దరి చెల్లెండ్రను భార్యనూకూడాజెయిల్లోపెట్టారు. పికిటింగులు చేశారనేనేరాలమీదవొక్కొక్కరికీ ఆరేసిమాసాలు శిక్ష వేశారు. కమలా నెహ్రూ క్షయవ్యాధిచే యెక్కువ బాధపడుతూ వుండడంచేత ఆమెను కొద్దిరోజులలోనే శిక్ష రద్దుచేసి విడిచిపెట్టేశారు. తర్వాత ఆరునెలలకి తల్లీ చెల్లెళ్ళ శిక్షలు పూర్తయ్యాక వారు నైనీజెయిల్లో జవహరులాల్ గారిని చూడటానికి వస్తే ఆ ముగ్గురినీ జెయిలుపోలీసులు కొట్టి తిట్టి అవమానించి జెయిలావలికి సాగనంపారు, జవహరుగారి ఎదుటే. ఈయవమానం చూచి ఆయన భరించలేకపోయాడు. కాని యేమిచేయగలరు? ''కళ్ళయెదట తల్లినీ చెల్లెళ్ళనీ అల్లా అవమానిస్తే యేమీ చేయలేని నిర్వ్యోజకుడిని అయిపోయానుగదా అని చాలా బెంగపెట్టుకొన్నారు.

బెరిల్లీ జెయిల్లో నాల్గుమాసా లుండేసరికి జవహరుగారి ఆరోగ్యం పూర్తిగా పాడయిపోయింది నిత్యమూ మధ్యాహ్నజ్వరము కూడా తగులుతూ వుండేది. అది వేడిప్రదేశము పైగా వేసవి ముదురుతోంది. ఆ వేడి జవహరుగారు తట్టుకోలేకపోయారు. అదిచూచి జెయిలు అధికారులు ఆయనను డేరాడూను జెయిలుకు మార్చారు. డేరాడూన్ హిమాలయపర్వత పాదాలవద్ద వుంది.

అందుచేత అక్కడ చల్లగా వుండేది. ఆ జెయిల్లో ఆయన తన శిక్షా శేషం సంవత్సరిమున్నర గడపవలసి వచ్చింది అప్పుడప్పుడు బంధు దర్శనాలు సెన్సార్ చేసిన వుత్తరాలు వార్తాపత్రికలు మాత్రమే ఆయన కాలక్షేపానికి సాధనసామగ్రి. వాటికి తోడు ఆయన గ్రంథ కాలక్షేపం, జెయిలుసోదరులతో కాలక్షేపమూ యిల్లా సరిపోయేది ఆయన నిత్యకృత్యం. అత్యున్నతమైన ఆ జెయిలు ఆవరణ వెనక జనుల సందడితప్ప ఆవల యేముందో యేమిజరుగుతూవుందో మాత్రం ఏమీ తెలియదు.

జనహరుగారిని వెనుకటిసారు విడిచిపెట్టినపుడు స్వంతవ్యాపారాలతోను రాజకీయాలతోనూ సతమతమౌతూవుండేవారు. అయిదు మాసాలు ఆవిధంగా జెయిలు వెలుపల స్వేచ్ఛావాయువులు పీల్చుకొన్నారు కాని తిరిగీ జెయిలువాసం తప్పిందికాదు. ఇది వొకవేళ ఇప్పుడయిపోయినా మళ్ళీ జెయిలుకు రారనే నమ్మకమేమిటి? ఎప్పటికైనా స్వరాజ్యం సిద్ధించడమో, లేక జాతీయసమరయోధుల జీవితాలంతరించడమో జరిగినప్పడే యీ జెయిళ్ళక స్వస్తిచెప్పడము. ఈ జెయిళ్ళ కాపురాలలో బయటిసంగతు లేమీ తెలియవు. తెలుసుకోవడానికీ వీలు లేదు.

తను యింటిపన్ను కట్టడంలేదని ఆనందభవనాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నదని తెలిసి ఆశ్చర్యమైంది. తన తండ్రిగారు దాన్ని కాంగ్రెస్ కు వ్రాసియిచ్చేసినా ఆయన బ్రతికున్నంత కాలము వారే కట్టుతూ వుండేవారు. ఆయన కాలం చేశాకకూడా జవహరుగారు వొక సంవత్సరంమాత్రం కట్టినట్టు జ్ఞాపకం. తరువాత సంవత్సరం ప్రభుత్వంవారు దాన్ని దౌర్జన్యంగా స్వాధీనముచేసుకోవడమూ, అందులోవున్న కాంగ్రెస్ ఆఫీసంతా ధ్వంసంచేయ

డమూ మూలంగా కట్టవలసిన అవసరం రాలేదు. గాంధీ యిర్విన్ సంధి అవగానె వెంటనే ఆనందభవనాన్ని తిరిగీ జవహరుగారికి స్వాధీన పరిచారుగాని ఆ సంవత్సరం పన్నుల రోజులలోనే పన్నుల నిరాకరణోద్యమం రావడముచ్చా, దానికి తానే కథానాయకుడై వుండడమూ మూలంగా స్వబుద్ధితోనే యీమారు పన్ను చెల్లించలేదు. అప్పటినుంచీ యిప్పటివరకూ చెల్లించడమే లేదు. ఇప్పుడు వైస్రాయిగారు తనమీదనున్న ఆగ్రహావేశాలని ఆనందభవనంమీద చూపించడానికి మునుదుగా ఆనందభవనాన్ని స్వాధీనం చేసుకొన్నారట.

1932, 1933 సంవత్సరాలలో జరిగిన జాతీయ సమరమువెల్లా జరిగిందో జవహరుగారిక యేమీ తెలియదు. తాను అంతకు వెనక చరిత్ర మాత్రమే తనకు పూర్తిగా తెలియును. అప్పటియనేక అల్పవిషయాలుకూడా తెలుసును. మొదటి 4 మాసాలూ శాసనోల్లంఘనము జోరుగా పనిచేసింది. తర్వాత క్రమక్రమంగా తగ్గుదల చూపి, మళ్ళీ హెచ్చి, తుదకి క్షీణించిపోయింది. ఏవుద్యమమూ ఆది మధ్యాంతాలు వొకేవిధమైన తీవ్రంతో చాలకాలం సాగదు. ఆదిలో కంటె క్రమక్రమంగా పెరగనైనా పెరగాలి, తరగనైనా తరగాలి. తక్కువస్థాయిలో మాత్రమే చాలకాలం నిలుస్తుంది. అఖిలభారత కాంగ్రెస్ సంఘాన్ని ప్రభుత్వం అక్రమసంఘమని ప్రకటించబడినప్పటికీ అది జయప్రదంగా సాగుతూనేవుంది. తన రాష్ట్ర కార్యకర్తలతో సంబంధంకల్గివుండి ఆజ్ఞలు పంపుతూ, నివేదిక లందుకొంటూ, మధ్య మధ్య ధనసహాయంకూడా చేస్తూనే వుంది.

రాష్ట్రసంస్థలు కూడా యించుమించు యీ మాదిరిగానే పనిచేశాయి. యు. పి. రాష్ట్రకాంగ్రెసుసంగతి జవహరుగారు విడుదలయ్యాక సేకరించి యిందులో పొందుపరిచారట. 1932 వ సం॥ రములో అది సక్రమంగానే పనిచేసింది. గాంధీగారి సలహాచొప్పున

ఆనాటి కాంగ్రెస్ అధ్యక్షుల వారిచేత శాసనోల్లంఘునాన్ని నిల్పివేయ బడేవరకూ, అంటే 1933 వ సం॥ జూను నెలవరకూ పనిచేసింది. ఆరోజుల్లో జిల్లాసంఘాలకి తరుచుగా సందేశా లివ్వబడుతూవుండేవి. అచ్చుకరపత్రాలు, సైక్లోస్టైల్డు పత్రాలు సక్రమంగా ప్రకటింప బడుతూవుండేవి. జిల్లాకార్యక్రమాలు అప్పుడప్పుడు తనిఖీలుకూడా చేయబడుతూ వుండేవి. జాతీయ సేవకులకి భత్యాలుకూడా యిస్తూ వుండేవారు. ఇవన్నీ చాలా గోప్యంగామాత్రమే జరిగేవి. రాష్ట్రీ కమిటీ కార్యదర్శి నిర్భంధింపబడేవరకూ తనపని తాను అప్రమత్త తతో నెరవేర్చి తనస్థానమందు మరొకర్ని నియమించి మరీ ఆయన జేయిలుకు వెళ్లారు

1930, 1932 సం॥ వరకూ, కాంగ్రెసు తన సమాచారాలని రహస్యంగానే నడపింది. మధ్యలో చిన్న చిన్న చిక్కులువచ్చినా మొత్తంమీద యీపని జయప్రథంగా సాగించగలిగింది. 1933వ సం॥ జూలైలో గాంధీగారు కాంగ్రెసుకు రహస్యవ్యాపారాలేవీ పనికిరావని శాసించడంతో, ఆపద్ధతి మానెయ్యవలసివచ్చింది.

యు పి. తో సంబంధంలేకుండా గుజరాతు కర్ణాటకులలో కొన్నాళ్ళు వ్యవసాయపన్నుల నిరాకరణోద్యమం తీవ్రంగాజరిగింది. ఆరాష్ట్రాల భూకామందులూ, వ్యవసాయదారులుకూడ, ప్రభుత్వా నికి పన్నుకట్ట నిరాకరించారు. అందుచేతవారు చాల యిడుమలు పడవలసివచ్చింది. భూములు లాగుకోవడంవల్ల నిరాధారులై అల్లా డుతూవుంటే వారికి స్వల్పంగా ద్రవ్యసహాయం చేయడానికి. కాంగ్రెసు ప్రయత్నిస్తే, యు. పి. వారికి అసూయకల్గింది.

యు పి. లో రైతులకంటె భూఖామందులూ, జమిందారులు యెక్కువ. కాని, గుజరాతు కర్ణాటకాలల్లో జమిందారు లతిస్వల్పం

మందిమాత్రమే వున్నారు. ఎక్కువ మంది వ్యవసాయదారులూ, భూస్వాములూ వుండేవారు. అందుచేత ఆ బాధితులకు సాయం చేయడానికి అసాధ్యమైంది. కొందరికి చేసి, కొందరికి మానేస్తే ద్వేష భావాలు కల్గుతాయి. ఆ రెండు రాష్ట్రాలలోనూ రైతులందరకీ సాయాలు చేయడం మానేసి, జెయిళ్ళకి వెళ్ళినవారి కుటుంబాలకి మాత్రం నెలవారీగా కొంచెం కొంచెము ముట్టజెప్పేవారు. అందుకు ఆ రెండు రాష్ట్రాల ప్రజలుకూడా యెంతో సహనం చూపించారు అది చాలా శ్లాఘనీయం. వారిసహాయార్థమని యితర రాష్ట్రాలలో, యిచ్చేవారి యిష్టాన్నిబట్టి చందాలు పోగుచేయవలసి వచ్చింది.

ఆదినుండి యు. పి. రాష్ట్రకమిటీవారు తమ జీతగాండ్రికి స్వల్పవేతనా లిస్తూనేవుంది. జెయిళ్ళకేగినవారి కుటుంబాలకి పోషణ నిమిత్తం కొంత నెలవారీగా యిచ్చేవారు. వారి బడ్జట్టులో యీ విధమైన వ్యయమే పెద్ద మొత్తం. ఇంకా కరపత్రాలకి నోటీసులకి అచ్చు ఖర్చులుకూడా యెక్కువగానే వుండేవి. ఇంకా ప్రయాణం ఖర్చులు సరేసరి. ఇంకో ముఖ్య విషయ మేమిటంటే పేద జిల్లాలకి కొన్ని గ్రాంటులు కూడా యివ్వబడేవి. ప్రభుత్వంతో తీవ్రపోరాటం జరిగే రోజుల్లో ఈఖర్చులూ ఇంకా యితర ఖర్చులూ కూడా చాలా విశేషంగానే వుండేవి. 1932 జనవరి లగాయతు 1933 వ ఆగస్టు వరకూ ఆ 20 నెలల్లోనూ 63000 రూపాయలు అంటే నెఒకి 3140 రూపాయల చొప్పున ఖర్చుపెట్టారు.

క్రమంగా దేశంలో శాసనోల్లంఘనోద్యమం క్షీణించింది. అంటే జనబాహుళ్యంలో పట్టుదల సడలిపోయింది. ప్రభుత్వం వారి నిర్బంధాలవల్ల, అయినా అది జాతీయవాదులలోనున్నూ అక్కడక్కడ ప్రజలలోను కూడా యింకా సాగుతూనే వుంది. ఇల్లా

వుంటూవుండగా 1932 సెప్టెంబరు నెలలో హరిజనోద్ధరణ కోసం గాంధీగారు ఉపవాసానికి పట్టడంతో వారూ మరికొంతమందీ శాసనో ల్లంఘనాన్ని పూర్తిగా విరమించారు. 1933 మేలో అది పూర్తిగా నిలిపి వేయబడింది. అప్పటినుంచే హరిజనోద్ధరణ, అంటరానితన సమస్యా లన్నీ ప్రధానాలైపోయాయి.

"శాసనోల్లంఘనోద్యమం పూర్తిగా ఆపివేయబడిందనే వార్త జవహరులాలుగారికి తెలిసేటప్పటికి ఆయన చాలా విషాదభరితుడై పోయారు. అది ఇప్పటికి ఆగిపోయినా గొప్ప విజయాన్ని సాధించి పెట్టిందనే తృప్తి ఆయన హృదయానికి పోలేదు. జనసామాన్యంలో అణచిపెట్టలేనంత వుద్రేకం కలిగిందంటే అది తప్పకుండా గొప్ప ఫలితాన్నిచ్చే తీరుతుంది. ఆ నమ్మకం జవహరుగారికి ముందటి నుంచీ వుంది అయినా దానిమీదే ఆధారపడి వుండటానికి వల్లేదని అన్నారు ఆయన. జవహరుగారి దృష్టి యెప్పుడూ మధ్యమధ్య పడుతూ లేస్తూవున్నా అనుకొన్నపని నెరవేరేదాకా యెన్నాళ్ళయినా పోరాడుతూ వుండాలనే వుండేది. అల్లాచేస్తే ప్రజలకు మంచి శిక్షణ, లక్ష్యమూ సమిష్టికార్యాచరణమూ బాగా అలవడతాయనివుద్దేశం. 1932 ప్రారంభంలో ఏదో వొక విధమైన విజయం పైపైమెట్టుకైనా కలిగిపోతుందేమో సంపూర్ణస్వరాజ్యం కాకుండాను అని భయపడుతూవుండేవారట. అల్లా కుదరకపోవడంకూడా వొక శుభసూచకమే అని ఆయన అనుకొన్నారు. నిజంగా అల్లా యేదో ఫక్కీని రాజీయే కుదిరివుంటే ప్రభుత్వంవారు సమయానుకూల వర్తనులను కాంగ్రెస్ వారిమీద, లేక భారతజాతిమీదా యెక్కిస్తేవాళ్లు మన పైయధికారులై, వొడుపు దొరికిందంటే అంతా కాజేయటానికే పొంచి కూర్చుని వుందురు. 1931 నాటి పరిస్థితులు మనకళ్ళకి అద్దం కట్టినట్లు కనిపించనే కనిపించాయి. ఏలోటుపాటూ లేకుండా నిష్క-

ల్యమంగా భారతజాతికంతకీ లాభంకలుగుతుందని తోచినప్పుడే మనం పోరాటం మానాలి. కాని కాస్తకీ కూస్తకీ ఆశపడి మొత్తానికి భంగం తెచ్చుకోకూడదు. ఇంకో, విషయమేమిటంటే ''మనకి'' యెల్లాంటి ప్రభుత్వపద్ధతులుకావాలో, యెల్లాంటి యెల్లాంటి సాంఘికపద్ధతులు కావాలో యింతవరకు నిర్దిష్టమైన భావా లేమీ లేవు ఊరికే మాకు సంపూర్ణస్వరాజ్యం కావాలన్న'' మాట వొక టేగాని కాంగ్రెసు వారిలో కూడా చాలామంది మనకి స్వరాజ్యం అంటే ఇప్పుడున్న పరిపాలనా విధానాన్ని ఎంతగా ఏవిధంగా మార్చాలో అన్న ఆలోచనే లేదు. ఊరికే యిప్పుడున్న పద్ధతిగా పరిపాలించుకోవడమే. ఆవిజాతీయులని తీసివేసి వారిస్థానే స్వజాతీయులని వేసుకోవడమే అనుకొంటున్నారు.

ఇంక శుద్ధప్రభుత్వపక్షపాతు లున్నారంటు వారిమతం యెప్పుడూ ప్రభుత్వానికి పాదాలొత్తుతూ వుండడమే ఇంకా లిబరలు పక్షంవారూ రెస్పాన్సిస్టులూ కూడా పూర్తిగా ప్రభుత్వాలచర్యలనే ఆమోదిస్తారు. వాళ్ళు అప్పుడప్పుడు వట్టిహంగామాకోసం చేసే విమర్శనలన్నీ ఎందుకూ కొరగానివి.

పాశ్చాత్యదేశాలలోనైతే పౌరులహక్కులని సమర్థించే పటిష్ఠమైన ప్రజాభిప్రాయంవుంది. వాటికి యేమాత్రం భంగంకల్గినా తక్షణమే యెదిరించి ఆందోళన లేవదీస్తారు. ఆ దేశాలలో ప్రజలందరికీ వాక్స్వాతంత్ర్యమూ, పత్రికాస్వాతంత్ర్యమూ, సభలలో యేకివేయడమూ, సంస్థలలో విమర్శించడమూ, ముద్రణాలయాలలో కరపత్రాలు వేశి దేశమంతటా చాటడమూ, ప్రజలంతా యేకమై సమ్మెలూ, హర్తాళ్లూ నిరసనలూ జరపడమూచేస్తూ వుంటారు. వారెల్లప్పుడూ హక్కులకొరకు ఆందోళనలు చేస్తూ, వాటిని భంగపరచే ప్రభుత్వం స్వభావాన్ని అరికట్టడానికి సంసిద్ధులై వుంటారు. భారతదేశంలోని లిబరలుపక్షంవారికీ బ్రిటిషుదీవులలో

లిబరలుపక్షంవారికి మొక్కటే సామ్యంగాని అంతా వ్యత్యాసమే. హస్తిమశకాంతరం భేదివుంది, సంప్రదాయాలలోనూ, ఆశయాల లోనూ కూడాను. మేమూ వారిలాగే ఆచరిస్తూ వున్నా మంటారు. నట్టికల్లా, ఆనాపస్థ్యముస్కా ప్రసారాన్ని జారీ వేసిన ఆర్డినెన్సులు వారినిమాత్రం బాధించలేదూ! కాని చేతగాని దద్దమ్మలై శూరత్వాలు లేక అనుభవిస్తూ కూర్చున్నారు. వోల్టేర్ మహాశయుడు అన్నట్టుగా మీరు చెప్పేదానితో నేనేకీభవించను కాని నాకంఠంలో ప్రాణం వున్నంతవరకు మీహక్కులని కాపాడతాను అన్నట్లుగా వుంటుంది. మనలిబరలువారి ప్రకారము. యదార్థానికి ఆలోచిస్తే ఇంగ్లాండులిబరలు గవర్నమెంటేరియనులూ, రెస్పాన్సివిస్టులూ, నామకరణభేదాలతో వుండే ఏరికిసంఘాలు. అందుచేతనే ఆయాపేర్లుపెట్టుకొని ప్రభుత్వాన దాగివున్నారు.

అందుకని వారిని దూషించనుకాను. పుట్టినవారందరూ వొకేతీరు ధైర్యస్థైర్యాలతో వుండరు. అది ప్రకృతిలక్షణం. వీరెప్పుడూ ప్రజాస్వామికాలని స్వేచ్ఛని కాపాడుటకోసం నిల్చినవారుకారు. ఒకప్పుడు మాంచెస్టరు గార్డియనుపత్రికా కరెస్పాండెంటు యిల్లా వ్రాశాడు "సర్వంకంఠశాస్త్రోక్తంగా ప్రయోగింపబడుతూవుంది" అల్లాంటి విజయసూచకాలైన వ్రాతలు చదువుకొనిమాత్రమే వారు సంతోషపడుతూ వుండేవారు. బ్రిటిషు ప్రభుత్వం రాజద్రోహపుబిల్లు ఒకదానిని శాసనం చేయడానికి ప్రయత్నించింది. తక్షణమే దానిమీద బ్రహ్మాండమైన విమర్శలు అవి ముఖ్యంగా లిబరలు పార్టీనుంచే బయలుదేరినంక యెక్కువిబిల్లు అక్కడే అణిగిపోయింది ఆబిల్లు ఆమోదింపబడితే వాక్స్వాతంత్ర్యాన్ని అరికట్టుతుంది. వెంటనే సెర్చివారంటులు బయలుదేరి ప్రజాసంక్షోభం కలుగుతుందని వాళ్ళు శంకామీద దెబ్బకొట్టి

యేకిపారేశారు. అది లిబరలుపార్టీ అంటే! అంతేకాని అటుతిరిగి "రామాస్వర్థీ" ఇటుతిరిగి "రావణాస్వర్థీ" అనేలాగ పుంపకూడదు

మనదేశంలో ప్రభుత్వంవారు చేసే చట్టాలు యింగ్లాండులోని రాజద్రోహపుబిల్లుకు వెయ్యిరెట్లు దారుణంగా వుంటాయి. ఇంగ్లాండులో చిన్న నలుసునైనా యిముడ్చుకోలేని ప్రభువులు భారతదేశంలో యేనుగులని కూడా యెల్లా మ్రింగుతున్నారో తనకర్థం కావడంలేదని జవహరుగారన్నారు. ఈలోకంలోని తమ స్వలాభాలనిమిత్తం అందు కనుగుణ్యంగా తమ చిత్తవృత్తులను ఎల్లమార్చుకోగల్గుతున్నారోఅని ఆయన ఆశ్చర్యపడుతూ వుంటారట. వారి సామ్రాజ్యానికనుకూలించే ప్రతీదౌర్జన్యక్రియలోనూకూడా వారికి న్యాయాలూ, సుగుణాలూ కూడా కనిపిస్తూవుంటాయి. అల్లా చూపించగల్గేవారి విజ్ఞానాని కెంతైనా సంతోషపడవచ్చు. జర్మనిలో హిట్లరుమహాశయుడిని, ప్రజలుస్వేచ్ఛని ప్రజాస్వామికాన్ని అరికట్టే శాడనే ఆధ్యాత్మికాగ్రహంతోనేకదా ఖండించేశారు. ముస్సోలిని మహాశయుడు కూడా ఆకారణంచేతనేకదా వధింపబడ్డాడు. అల్లాంటి ఆశయంతోనే భారతీయులు దౌర్జన్యరహితంగా మాకు సంపూర్ణ స్వాతంత్ర్యం యివ్వమని కోరితే యీ బ్రిటిషుమహాశయులకి మన మీదను అంత ఆగ్రహమెందుకు ?

ఇక్కడ హిందూదేశాన్నంతనీ దావానలంనాల్గుమూలలనుంచీ దగ్ధంచేస్తూ ముట్టడించుకు వస్తూవుంటే ఆడవాళ్లూ, మగవాళ్లూ, పిల్లలూ ముదుకలూ ఆయగ్గిలో బుగ్గైపోతూవుంటే, ఇక్కడి కెన్నో వేలమైళ్లదూరాన వున్న లండన్ మహానగరంలో హిందూదేశపరిపాలనకి చట్టాలు నిర్మించడానికి కొందరు దేవతలు సమకూడారు. 1932వ.సం॥ము మూడో రౌండుటేబిలు సమావేశం, కమిటీసభ్యులు సభలు చేస్తున్నారు.

మన దేశం అసెంబ్లీలో చాలమంది సభ్యులు ఈమూడో రౌండు టేబిలుసమావేశంలో సభ్యత్వాం కావాలని తాపత్రయాలు పడుతున్నారు. ప్రజాధర్మనిర్వహణమూతోమలాడెన్ గా త్రానందమూ కూడా కలిసివస్తాయని వ్రయూతి ఆగ్రాగుతున్నారు. ఎల్లాగైతేనేమి? భారతప్రజల ఖర్చుల మీద ముగ్గురొక రెండా వెళ్లింది. మళ్లీ 1933లో భారతీయ అస్సెసరులతోటి యాయింటుకమిటీ వొకటి బయలుదేరింది. వారందరికీ "పొరుగింటి జూపనా నాపెద్ద-చెయ్యి" అన్నట్టుగా బ్రిటిషుప్రభుత్వాం భారతీయులసొమ్ముగ వారిందరికి వుదారంగా వంచిపెట్టింది. కొందరికి ఈ వారిఖర్చులు చాలకుంటే వారడిగినంతా యిచ్చి పంపనది ప్రభుత్వాం "కొన్న సొమ్ము కొల్లబోతోందా" అని. భారతీయప్రజాపుద్యమాలకి జడిసి మూలమూలల మణగిన స్వప్రయోజనతత్పరులంతా బ్రిటిషు సామ్రాజ్యాధిపత్యంక్రింద లండను వెళ్లారంటే ఆశ్చర్యం లేదు.

దేశమాత చావుబ్రతుకుల్లో వుంటే అందుకు మహాసంకుల యుద్ధం జరుగుతూ వుంటే యే నిజమైన భారతీయుడైనా యిల్లా చేస్తాడా? అది తనజాతిని, లేక తనతల్లిని రొమ్ముమీద కైజారుతో పొడిచినట్లుగా వుండదా? ఈచర్యవల్ల ఒకవిషయం మాత్రం స్పష్టంగా తేలిపోయింది. నిజంగా భారతీయాభివృద్ధిని కోరేవారెవరో, కోరని వారెవరోను.

పెద్దపెద్దల మనిపించుకొంటూన్న యీరాజకీయప్రముఖులకు, యదార్థమంతా వొక్క-చోట మూర్తీభవించినట్లు కనబడుతోంది వారుచెప్పేది యెంతసేపూ బ్రిటిషుసామ్రాజ్యశక్తిని యెవ్వరూ యెదిరించలేరు. అల్లాచేయబోవడము తగిరు కొండను దాకిపోవడంలాగే వుంటుంది కనక మనకి యిష్టమైనా కష్టమైనా అంగీకరించక తప్పదు. అతకంటే మనం చేయగలిగిందేమిన్నీలేదు. అనే వారి సమా

ధానం. అసలు భారతసమస్యని పరిష్కరించడముకు చేయబోయే చట్టనిర్మాణము ప్రజామోదం పొందనిదే యెన్నటికీ తుదనెగ్గదన్న సంగతి వీరికి తట్టదో, అసలు తెలియనే తెలియదో అనిఅనుకోవాలి. స్పెండరు అనే దొరగారు మనకాలపు "సంక్షిప్తచరిత్ర" అనే గ్రంథంలో చట్టసంబంధమైన విషమస్థితిని ఎల్లా అంత మొందించాలో 1910లో ఐరిషు జాయింటు కాన్ఫరెన్సుయొక్క విఫలతను గూర్చి వివరంగా వ్రాసియున్నారు. దేశము విషమస్థితిలో నుంటూన్నప్పుడు చట్టాన్ని నిర్మించడానికి ప్రయత్నించే రాజకీయనాయకదురంధరులని చూస్తూ వుంటే తగులబడిపోతూవున్న కొంపని భీమాచేయించబోవుతున్నట్లుంటుంది. అని ఆయన చెప్పారు. 1932,1933లలో హిందూదేశంలో చెలరేగిన ప్రభుత్వంవారి అలజడి చూస్తే1910లో ఐర్లండులో చెలరేగినదానికంటే చాలారెట్లు యెక్కువయున్నా ఘోరమూ కూడానున్నా. ఆ దావానల జ్వాలలు ఆరిపోయినా భారతీయుల స్వేచ్ఛకోసమై చేసే ఆందోళన రూపంలోఅది చల్లారడం కష్టమే.

భారతప్రభుత్వంవారి దౌర్జన్యతత్వం తారామండలందాకా పెరిగిపోయింది ఆంగ్లేయులు మనదేశాన్ని యెప్పుడూ పోలీసు చర్యలతోటే పాలిస్తూ రావడంచేత అదివారి అలవాటై పోయింది ఈనాగరకలోకంలోకూడా అధికారంచెలాయించాలనే ప్రభుత్వాల దృష్టి యెప్పుడూ సైనికదృష్టే సైనికబలంతో దేశాలు జయించాలనేదృష్టి ఆంగ్లేయులకు యెప్పుడూవుంది. ప్రస్తుతప్రభుత్వవిధానాన్ని పోటీచేస్తూవుండడముచేతనే యీమానసికదృష్టి వారి కేర్పడింది. బెంగాలులోనూ యింకా యితరచోట్ల అప్పుడప్పుడు జరిగే టెర్రరిస్టుల చర్యలు వీరి దమనసిద్ధాంతానికి దోహదకారులయ్యారు. ఆ మూలంగా బ్రిటిషువారు చేసే దౌర్జన్యాలు కూడా హెచ్చెక్క

ప్పుడు న్యాయంగానే కనిపిస్తూ వున్నాయి. గకరకాలైన ఆర్డి నెన్సులు ప్రభుత్వానికీ, వారి కార్యనిర్వాహకులకున్నూ, పోలీసువారికెన్ని కూడా మొక్కడ లేని అధికారాలు చెలాయించడానికి కారణాల య్యాయి. అందుచేత భారతదేశం పోలీసురాజ్యం అయిపోయింది. అదికూడదని చెప్పేవారెవ్వరూ లేరు.

కొంచె మించులో భారత రాష్ట్రాలన్నీకూడా యీభయం కర నిర్బంధాగ్నికీలలకి దహింపబడుతూనే వున్నాయి. అందులోనూ సరిహద్దురాష్ట్రమూ, వంగరాష్ట్రము మొక్కువగా బాధింపబడు తూన్నాయి. సరిహద్దురాష్ట్రం యెప్పుడూ సైనిక ప్రాంతంగానే వుండి, అర్ధసైనిక రెగ్యులేషనుల క్రింద పాలింపబడుతూ వుంది. రాజకీయంగా అలావుండడం ఆప్రాంతానికి ముఖ్యావసర మే ఆ రాష్ట్రంలోని రెడ్డుషర్టులవారు ప్రభుత్వాన్ని పూర్తిగా తారుమారు చేసేశారు. రాష్ట్రాన్ని శాంతిబర చేందుకు, తిరుగుబాటుదారులను అడచివెయ్యడానికి అక్కడ సైనికదళాలు మొక్కువగా వినియోగింప బడేవి. భారతదేశం సర్వత్రాకూడా గ్రామాలలో, ముఖ్యంగా బంగాళంలో అప్పుడప్పుడు పట్టణాలలోనూ సాముదాయక జుల్మా నాలు వెయ్యడం సామాన్యమైపోయింది. శిక్షించడము కోసము పోలీసులని కాపాలా పెట్టుతూవుండేవారు. ఇల్లాంటి సందర్భాలలో ఎక్కడైనా కొంచెము గొడవజరిగితే పెద్దఅధికార్లు దగ్గర లేకపోతే యీ పోలీసులు స్వతంత్రించి చేసే దౌర్జన్యాలు మితిమీరివుండేవి. అదంతా "లా" ప్రభుత్వంవారి ఆర్డరులని బుకాయిస్తూచేసిన దౌర్జన్యా లెన్నో లెక్కలేనన్ని వున్నాయి. వంగదేశంలో ఆవిధంగా కొన్ని చోట్ల పోలీసులూ, సైనికులూ జరిపిన చర్యలు అసాధారణమైనవి. బ్రిటిషు ప్రభువులు "బెంగాలీ" అనేసరికల్లా గర్భశత్రువుగా చూచే వారు, 12 సంవత్సరాలు మొదలు 25 యేళ్ళవరకూ వయస్సుగల

బాలబాలికలందరు తమ చెహరాలను తెలిపే కార్డులను యెప్పుడూ దగ్గర నుంచుకోవాలి. బయటికి యెక్కడికి వెళ్ళకూడదు. వారు దుస్తులు ధరించడంలో కూడా కొన్ని యేర్పాటులున్నాయి. బడికి వెళ్ళడానికి కొన్ని నియమాలున్నాయి. అల్లా నడుచుకోకపోతే పాఠశాలలనే మూసేశారు. ఎవరూ సైకిళ్ళెక్కకూడదు వారెక్కడికైనా వెళ్ళవలసివుంటే పోలీసు అధికార్లకు చెప్పి వెళ్ళాలి. తిరిగి వస్తూనే పోలీసులకి చెప్పి నురీయింటికి వెళ్ళాలి రాత్రిచట్టంవేరు పగటిచట్టం వేరు, సాయంకాలం చట్టంవేరు. సైన్యాలని నడపడము. ప్యూనిటివ్ పోలీసులు, జుల్మానాలూ యింకా ఇంకా అనేక నియమాలు ప్రవేశపెట్టబడ్డాయి పెద్దపెద్ద ప్రాంతాలన్నీ యెప్పుడూ ముట్టడిలోనున్నట్టే వుండేవి

ఇవన్నీ పరిపాలనా అవసరాలా? కాకపోతే పెద్ద పెద్ద ప్రాంతాల్లోవున్న వాళ్ళనందర్నీ నానాబాధలూ పెట్టి, అవమానాలూ పెట్టి, పెద్దనష్టాలూ కలిగించినందుకు ఆ ప్రభుత్వాన్ని యేమనాలి? అది అవసరమైతే ప్రజలందరూ చేసే నేరాలేమిటి? ఇదంతా వారి అసమర్థత, దమనపద్ధతీ కాదా? ఇల్లాంటి దౌర్జన్యాలు జెయిళ్ళలో కూడా ప్రవేశపెట్టారు. నేరస్థులందరినీ తరగతులుగా విభజించడం వొక అన్యాయం. అందువల్ల క్రిందితరగతులలో నుంచబడ్డ వారిపై జెయిలు అధికార్లు చూపే నిరసనకే, శిక్షావిధానానికీ పైతరగతులవారికి చాలా బాధగా వుండేది అందులోనూ డబ్బున్నవారినొకవిధంగానూ, దరిద్రుణ్ణి యింకోలాగా చూస్తూవుండేవారు అభిమానం అనేది స్త్రీలలోనూ పురుషులలోనూ భాగ్యవంతులలోనూ గర్భదరిద్రులలోనూ కూడా వుండేవారికి వుంటుంది.

మామూలు ఖయిదీల స్థితికంటే రాజకీయ ఖైదీల స్థితిని యింకా నికృష్టంచేయాలని ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా తలపెట్టినట్లు

కనిపించింది. జెయిళ్ళ సూపరింటెండెంటుజనరలుగా రాకరు "శాసనో ల్లంఘనోద్యమఫలిత మేమిటో పూర్తిగా అర్థంచేసుకొనేలాగ అతి క్రూరంగా బాధించండి" అని రహస్యంగా వుత్తరువులు చేసినట్లు తెలిసింది, అన్ని జెయిళ్లకన్నూ. రాజకీయ ఖైదీలకి ఆనాటినుంచి కొరడా దెబ్బలు కొట్టడము కూడా ప్రారంభించారు 1932 వ ఏప్రిలు 27 వ తేదీని భారత దేశ సహాయకార్యదర్శి కామన్సుసభలో ప్రసంగిస్తూ "1933 వ సం॥లో శాసనోల్లంఘన నేరస్తులు 500 మందిని కొరడా దెబ్బలు కొట్టినట్టున్నూ, జెయిళ్ళ సూపరింటెండెంటు జనరలు ఆవిధంగా చేయమని ఆర్డరిచ్చినట్టూ మన సర్ సామ్యూల్ హోరుగారు యెరుగుదురు" అని చెప్పారు జెయిల్ నియమాలని ధిక్కరించి కొరడా దెబ్బలు తిన్నవారి సంఖ్య యీ 500 లలోనూ వుందో లేదో తెలియదు. 1932 లో జవహరుగారు జెయిల్లో వున్నప్పుడు కొరడా దెబ్బలు తరుచు ఆయనకు వినబడుతూనే వుండేవట. 1930 వ సం॥ములోనే జవహరులాల్ మొదలైన యింకా కొందరూ యీ కొరడా దెబ్బల శిక్షను నిరసిస్తూ మూడురోజులు నిరాహార దీక్ష జరిపారు పేపరులో యీ వ్యాసం చదివేటప్పటికి జవహరులాలుగారికి ఆ వెనుకటి చర్యంతా స్ఫురణకివచ్చింది. అప్పుడు ప్రభుత్వం వారి పశువర్తనకు చాల నిర్విణ్ణులైపోయారు. ఆయన హృదయంలో చాలా వ్యథగలిగింది. కాని మళ్ళ నిరసన వ్రతాన్ని చెయ్యాలని అప్పుడాయనకు తట్టలేదుట.

అప్పటి పరిస్థితిని బట్టి ఆయన అప్పుడు అసహాయుడను అయిపోయానని అనుకొన్నారు. కాలం గడిచినకొద్దీ పడ్డా కష్టపరంపరలని బట్టి మనస్సు రాయైపోతుంది. అప్పుడది ఎంతటి పశుత్వాన్నైనా సహిస్తుంది. చెడ్డపని ప్రపంచంలో కొన్నాళ్లు నిలవయుండిపోతే ప్రజలు దాని కలవాటు పడిపోతారు. జెయిళ్ళలో మగవాళ్ళకి

అతికష్టమైన పనియంత్రాలు, నూనెగానుగలు మొదలైనవానిని నడప వలసి యుండేది. ఆపనులు చేయలేక నైనా ఆఖయిదీలు బుద్ధి తెచ్చుకొని సుమార్గానికోరి, విడుదలైన తర్వాత గౌరవంగా మంచి ప్రవర్తనతో బ్రతుకుతారని ప్రభుత్వోద్దేశము. అది నిజంకాదు. కొన్నాళ్ళశిక్ష నిత్యమూ చేయటంచేత వారిశరీరాలు అందుకు అలవాటు పడిపోయి అదొక పెద్ద శిక్షగా వారు భావించరు. మళ్ళీ నేరం చెయ్యడానికిన్నీ వెనకదీయరు. జెయిలు అధికారులుమాత్రం అదొక గొప్ప విజయాన్ని సాధించినట్లు మాత్రం భావించారు. ఇల్లాంటి శిక్షలు అవమానాలని లెక్క చేయకుండగా నిర్బంధాలని పాటించడానికి తిరస్కరించిన బాలురకీ యువకులకీ విధించేవారు సహజంగా వారంతా చాలా తెలివితేటలూగా చురుకుదనమూ వుత్సాహమూ వున్నవాళ్ళు. వారి ఆత్మగౌరవమూ, తెలివితేటలూ యీ అంతం లేని జెయిలు వాసంలో యిల్లాంటి బంకపనులతో నశించి పోయాయి. మెదళ్ళు మొద్దుబారిపోతాయి ఇదే యింగ్లాండులోనైతే యీ యీడు వారినందరినీ బహిరంగ పాఠశాలలకీ విశ్వవిద్యాలయాలకీ పంపి మంచి చదువు నేర్పించి మంచి విజ్ఞానవేత్తలను చేసి, సత్పౌరులుగా తయారుచేస్తారు. మన భారతదేశంలో వారి యౌవనాలూ, ఆదర్శాలూ, అభిమానాలూ అన్నీ యీసంకెళ్ళతో యేకాంతవాసంతో బయటి ప్రపంచ మెలాంటిదో తెలియకుండగా యీ జెయిలే సర్వప్రపంచము, జీవితమూ అనిపించి నిత్యకొరడా దెబ్బలతో పరిపాలై నాశనమై పోతున్నారు.

జయిళ్ళలో ఆడవారి పరిస్థితి మరీ అధ్వానంగా వుంది. అదంతా చూస్తే యెల్లాంటివాళ్ళకీ బాధకలగకపోదు. ఈఆడ ఖయిదీలందరూ మధ్యతరగతిలోంచి వచ్చినవారు. వారు తమ యిళ్ళలో పురుషులచేత యేర్పరచబడ్డ కట్టుబాట్లన్నింటికి కట్టుబడి

కాపురాలు చేసుకొంటూ వుండే గౌరవనీయమైన [illegible] చెందినవారు. ప్రస్తుతము "స్వారాజ్యము" అంటే వారికి రెండు విధాలుగా అర్థమై వుబలాటం పడుతూ వుండేవారు. మొదటిది స్త్రీలూ, పురుషులూ అంతా వాంఛించే స్వారాజ్యమున్నూ, రెండవది స్వారాజ్యం వస్తే ఇప్పటి నాగరిక తాపద్ధతుల్లో యింటిలోనూ వెలుపలా కూడా ఆడవారికి కూడా పురుషులలాగే సమానంగా స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు లభిస్తాయి అనిన్నీ, పాపం మన దేశపు స్త్రీలు రెండు విధాలైన బానిసత్వాలు అనుభవిస్తున్నారు. మొదటి స్వాతంత్ర్యం బాహాటంగా పైకి చెప్పుకుంటున్నా, లోలోపల వారి ఆత్మలో రెండవ స్వాతంత్ర్యేచ్ఛ కూడా నిబిడీకృతమై వుంది. ఆ కారణము చేతనే వారు కూడా నడుములు బిగించి రాజకీయ రంగాలలోకి దూకారు. వారిలో చాలమంది బాగా చదువుకొన్న వారూ మంచియౌవనంలో వున్నవారూ కూడా వున్నారు.

ఒకప్పుడు జవహరులాలుగారు వుంచబడిన జెయిలుగది ప్రక్కనే రాజకీయ స్త్రీ ఖయిదీల నుంచిన గదివున్నది. అందులో వొకామెను జవహరుగారు బాగా యెరుగుదురట. ఒకానొకప్పుడామెను అతిథిగా కూడా వెళ్ళారట తాము. వారిని కాపలాలు కాచే స్త్రీ వార్డర్లు ఆ గౌరవనీయురాలైన యిల్లాలిని యెంత నికృష్టంగా నీచంగా దూషిస్తోందో వింటే యే పురుషుడూ వినలేడు. ఆమె భర్తగాని సోదరుడుగాని ఆ దూషణవింటే తర్వాత యేమి నుంచి యెటువచ్చినా ముందా దుష్టస్త్రీ వార్డరును ఖూనీచేసి మరీ విడిచిపెట్టును. పాప మా సాధ్వీమతల్లి కిమ్మనలేదు సిగ్గుపడి దానితో సమాధానమైనా చెప్పకుండా తనలో తాను కుమిలికుమిలి యేడ్చింది. రాజకీయఖైదీలను ఆదరించేపద్ధతి 1930 లో చూపబడినదానికంటే 1932 – 1933 లో చాలా హైన్యంగా వుంది. అది కేవలము

జెయిలు సూపర్నెంటుగారి అభిమతాన్ని బట్టి వచ్చిన తేడా కాదు. ప్రత్యేకంగా ప్రభుత్వంవా రేర్పరచిన చట్టనియమావళే. అదల్లా వుండగా యు. పి. రాష్ట్రజెయిలు శాఖకి దయారసమన్న పేరు గూడా వినరానిది అని పేరుమోసింది. ఈసందర్భంలో వొకతావు నుంచి వొకయదార్థమైన సమాచారం తెలిసిందట జవహరుగారికి. నొక గొప్పఅధికారి జెయిలును సందర్శించి జెయిలువిజిటర్సు బుక్కులో "ఆజెయిలరు" "చాలా దయగలిగిన పాలనాసమర్థుడు" అని రిమార్కు వ్రాశాడట పాపం! ఆజెయిలరు "దయ" అన్న మాట తీసివెయ్యండి బాబూ అది నాకొంపదీస్తుంది "అని కాళ్లా వేళ్లాపడి బ్రతిమాలుకున్నాడు. ఆసందర్శకుడు ఏదో సమర్థించి చెప్పి ఆమాటని అల్లాగే వుంచాడట. ఆసందర్శకుడు ప్రభుత్వానికి చాలా ప్రియమైనవాడు అందుచేత ఆనివేదిక ఆ జెయిలరుపై యధికారులు చూచి తక్షణమే పాపం ఆజెయిలరిని యెక్కడో మారుమూల విసిరేశారట "దయ" అన్న శబ్దానికి యు పి. రాష్ట్రంలో అంత విలువవుంది.

భయంకరుడూ, యెట్టిఘోరానికైనా జంకనివాడూ జెయిలర్ల యితే వాళ్ళకి యెన్నో ప్రమోషనులు, బిరుదులు వస్తాయి. అన్యాయంగా పరులద్రవ్యం అపహరించడమూ జెయిల్లోసర్వ సామాన్యమే. అల్లాచేయలేనివాడు దౌర్భాగ్యుడూ యెందుకూ పనికిరానివాడుగాను లెక్క. జవహరులాలుగారి దగ్గర ఆయన స్నేహితులదగ్గరా మట్టుకుమాత్రం అల్లాంటి పనులేమీ చేయలేదు. కాని మేము జెయిల్‌రూల్సు స్ట్రిక్టుగా నడుపుతున్నాము. అని చెప్పుకొనే వాళ్ళే నిజమైన దుర్మార్గులు.

జవహరుగారు పుణ్యమేమిటోగాని ఆయనని జెయిళ్ళలోనూ బయటాకూడా అంతా గౌరవమర్యాదలతోటే చూచేవారట.

కాని జెయిల్లో ఒకప్పుడు జరిగిన సంఘటన మాత్రం ఆయనకీ ఆయన బంధువులకూ కూడా చాలా బాధకలిగించిందట. జవహరుగారి తల్లీ, యిందిరా, కమలానెహ్రూ ఒకప్పుడు రంజిత్ పండితును (జవహరుగారి బావమరిది) అలహాబాదు జైల్లో వుండగా ఆయన్ని చూడడానికి వెళితే జెయిలధికారులు వారిని చాలా అగౌరవ పరచి అవతలకిగెంటివేశారట, ఏమి తప్పూ చేయకపోయినప్పటికిన్ని. ఆవార్త జవహరుగారికి తెలిసి చాలా ఆశ్చర్యపడిపోయారట. అందుచేత ఆయన డేరాడూను జెయిల్లో వున్నప్పుడు ఏడునెలల వరకూ తనను బంధువులుగానీ మిత్రులుగానీ చూడడానికి రావద్దు అని వుత్తరాలు వ్రాశేశారట

జెయిలులో వుండగా గ్రహించిన భావాలు

గోవిందవల్లభపంతుగారిని జవహరులాలుగారిని బెరిల్లీ జెయిలు నుంచి డేరాడూను జెయిలుకు మార్చేసందర్భంలో వొకనాటి అర్ధరాత్రివేళ 50 మైళ్ళదూరానవున్న వొక మామూలు స్టేషనుకి వొక కారులో యెక్కించి తీసుకువెళ్లారు అప్పూళ్లోనున్న స్టేషనులో రైలు యెక్కించకుండాను. కాని ఏకాంతవాసంలో మగ్గిపోతున్న వారికి ఆయర్ధరాత్రి ప్రయాణమైనాసరే గాని చాలా "హాయి" అనిపించింది. వారు బెరిల్లీజైయిలును విడిచిపెట్టే సమయంలో ఆ జెయిలు సూపరింటెండెంటు అయిన వొక ఆంగ్లేయుడు జవహరు గారు మోటారులోకాలు పెట్టబోయే సమయంలో కాగితాలతో వున్న యెన్నోజర్మను మాగజైనులు కట్టగట్టి తెచ్చి ఆయనకిచ్చారు. కొంచెం బిడియపడుతూ ఆదొరగారిని అంతక్రితం యెన్నడూ జవహరు గారు చూచిగాని కలిసిమాట్లాడిగాని వుండలేదు. ఆతర్వాత కూడా యెప్పుడూ ఆయనని కలుసుకొని వుండలేదు. శుద్ధ అపరిచ

యుం. ఆయన పేరేమో వూరేమో కూడా జవహరు ఎరుగరట. "మీకోసం ఏటిని కొని తెచ్చాను." అని మాత్రం అన్నాడు. ఆ సమయంలో ఆయన చూపిన విధేయత దయార్ద్రహృదయమూ తలచుకుని జవహరు మరచిపోలేదు. కృతజ్ఞతతో ఆ కట్ట నందుకొన్నాడు జవహరులాలు.

ఆ యర్ధరాత్రి ప్రయాణంలో జవహరులాల్ మనస్సు పరిపరివిధాలఆలోచనలలోనికిదారితీసింది. ఆంగ్లేయులకీ భారతీయులకీ, పాలకులకీపాలితులకీఅధికారులకీసేవకులకీఆజ్ఞలనుశిరసావహించడంలో వున్న సంబంధవ్యత్యాసాలని గురించి. ఈయిరు తెగల వారిమధ్యఎంతో అంతరువు వుంది. వీరిద్దరిమధ్యా యెంతో. విశ్వాసహీనత, నిర్దాక్షిణ్యమూ, యీరెంటినీ మించినఅజ్ఞానమూ యెక్కువగావున్నాయి. అందుచేతనే వారొండుగులను చూచి భయపడుతూ వుంటారు. ఒకరి దగ్గరవొకరుజాగ్రత్తగామసులుకొంటూవుంటారు వొకరికొకరుకంటకులుగానూ, ప్రేమరహితులుగాను కనబడుతూవుంటారు. ఏటిమరుగున ఔచిత్యమూ దయ అనేవి వున్నాయని వారెరుగనే యెరుగరు, తగినంత లంచాలు యిచ్చేవారికి వుద్యోగాలివ్వడములోనూ, ఎదటివార డబ్బు అన్యాయంగా తినేసేవారికే చాలామంచివారుగా కనిపిస్తూవుంటారు. స్వల్పలంచాలకిమాత్రం చేజాచరు.

అలాంటి స్వభావాలు వారికుండబట్టే భారతీయులతీరూఅంతే అని వారనుకొంటూ వుంటారు భారతీయులుమాత్రం యింగ్లీషువాడిని "వొకవుద్యోగి"అనేటూస్తూ ... ప్రబోధనరీత్యాతనంతట తానేపనినైనా చేసేటప్పుడుగాని ఎందుకోనో వొకవుద్యోగిగా పనిచేసేటప్పుడుగాని వుండే మనఃప్రవృత్తులకి మధ్య చాలా దూరం వుంటుంది. ఆంగ్లేయులెంత దయాగుణ సంపత్తి గలవారైనా "తయార్" అని పై అధికారి ఆర్డరిచ్చేసరికల్లా. సైనికుడు "ధాం"

అని పేల్చేసివూరు కుంటాడు. యంత్రానికి మీటనొక్కితే పేలి పోయినట్టు. ఆవుద్యోగానికి వారలు యంత్రాల వంటివారే. తన సహజ ప్రేమతత్వమూ, న్యాయాన్యాయ విచక్షణా యేమైపో తాయో! అప్పుడు వారిలో మానవత్వమే వుండదు. ఒలింగపోలీసు కూడా తన అధికారి ఆజ్ఞకు బద్ధుడై నిరపరాధుల మీద కూడా తన ముసలాయుధాన్ని (లాఠీని) ప్రయోగిస్తాడు. లేకపోతే, కాల్చే స్తాడు. అదితన వుద్యోగ ధర్మమంటాడు.

ఎన్నో పర్యాయాలు జెయిలు వాసం అనుభవించినా జవ హరు లాలుగారికి జెయిలు శారీరక మానసిక నిర్బంధంగానే తోచి, కడు దుర్భరంగానే వుండేది. ఏదోవాక సీసాలోపెట్టి గట్టిగా బిరడా బిగించినట్లు. జెయిలు ప్రపంచంలోనివాసీయులె కార్కశ్యమైనదన్న, నీచాతి నీచమైనదన్న, అసత్యాల కాలవాలమైనదన్న, ఆక్రమ సముపార్జనా పరతంత్రమైనదన్న, అని చెప్పడంలో. అన్యాయమేమీ లేదు. ఆ జెయిలర్లు ఖైదీలని తిట్టేను వ్యాఖలు నోటనుంచ వినరానివి. ఖైదీ యేమాత్రం అభిమాన వంతుడైనా. ‘‘నాశనమైనా నష్టే సంయం వీరిచేత తిట్లు పడేదానికంటె’’ అనిత్యాయమూ వుద్రేకంతో కు వుంటాడు. అత్యల్పదోషాన్ని కూడా మహాఘోరంగా ప్రకటిస్తారు మనంచేస్తే, వారుచేసినమహాఘోరాలుకూడా మంచి పనులుగానే మార్చి చెప్పుతారు. అందుచేత జెయిలులో వుండవారికి యెంతో మనో వ్యాకులం కల్గుతుంది. బాహ్యప్రపంచంలో నున్న మానవుని కార్య నిమగ్నత యెప్పుడూ అనందంగానే వుంటుంది. అది వాని శారీరక మానసిక వ్యగ్రతలో తన్మయత్వాన్ని కల్గించి, అనందాన్నే కూర్చుతుంది. కాని, జెయిలులో నిత్యమూ యిచ్చిన పనులు చేస్తూన్న పనులవల్ల యెంతమాత్రమూ సుఖము కలుగదు. ఆ పనులు ఆ వ్యక్తి బలాత్కారం చేతనేగాని, ఐచ్ఛికంగా చేసేవి కాకపోవడం చేత. మనోవ్యాకులత వుంటుంది.

జెయిల్లో చేయవలసిన నిత్యకృత్యాలకి జవహరు బాగా అలవాటుపడ్డారట. ఆయన తనపనులన్నింటికీ ఒక కాలనిర్ణయపట్టిక తయారుచేసుకొని ఆప్రకారంగా నిద్రలేచి మళ్లీ పరుండేవరకూ తనపనులన్నీ ఆవిధగా జరుపుకుంటూవుండేవాడు నిద్రలేస్తూనే మలవిసర్జనకి వెళ్లిరావడము, ముఖప్రక్షాళనము జెయిలుదొడ్డిలో పూలమొక్కలకీ కాయలమొక్కలకీ పాదులు త్రవ్వడమూ నీళ్లు పోయడమూ, ఇంకా చెయ్యాలనిపుంటే ఆవరణచుట్టూ పరుగెత్తడమూను. తర్వాత సఫాయి(అంటే గది తుడుపు)స్నానం ఈస్నానానికి ముందు తనక్షురకర్మ తానే చేసుకోవడమూ ఆతర్వాత నాస్తా అంటే వాళ్లిచ్చే కాఫీయో టీయో లేకపోతే అంబలోగంజో పుచ్చు కోవడమూ పిమ్మట గ్రంథకాలక్షేపమూ, దానితో పాటే వ్రాసు కొంటూ వుండడము, మధ్యాహ్నం భోజనం, విశ్రాంతి, మళ్లీ గ్రంథపఠనం. వ్రాత, తోడిఖైదీలతో యిష్టాగోష్టి, సాయంకాలం తిరిగితోటపని, స్నానము, భోజనము, యిష్టాగోష్టి, పరుండడము. ఇదీ కార్యక్రమం. తరుచు గ్రంథకాలక్షేప సమయంలోనూ రాత్రులు నిద్రపట్టనప్పుడూ మానసికపరిశ్రమ. ఈవిధంగా తనలోతానుగా యేర్పాటు చేసుకొన్న పట్టికప్రకారంగా దేహమానసిక పరిశ్రమలు చేసుకొంటూ ఏదో వొకవిధంగా దినములు గడుపుకొంటూ వుండేవారు.

ఈమాదిరిగా దినాలు, వారాలు, నెలలూ జరిగిపోతూ వుండేవి. ఒక్కొక్కప్పుడు బయటివార్తలుకొన్ని యిష్టమైనవో కష్ట మైనవో చెవిని పడితే వొక్కొక మాసము గడవడము కూడ చాల కష్టమనిపించేది. ఎన్నాళ్లకీ గడిచినట్లుండేది కాదు. ఒక్కొక్క ప్పుడు తనలో తనకే చాలా విసుగుదల శ్రమకూడా తోచేవి. అల్లాంటప్పుడు ఏపని చేయబోయినా, యెవరితో మాట్లాడబోయినా

యోచు ఆలోచించబోయినా చాలా చిరాకుగానూ [illegible] వుండేది. శరీరశక్తి దిలబడింది. జైలువార్డర్లు అసభ్యంగానూ [illegible] బాధాకరంగా ప్రవర్తించినప్పుడూ వ్యతిరేకంగానూ [illegible] వచ్చిన [illegible] బాధాకరంగా వుండేవి. కొన్ని సమయాలలో బయటనున్న ప్రజలు సత్యాగ్రహులు [illegible] చేశారు కానీ [illegible] అనవసరంగా చేసినట్లు [illegible] కోపం వస్తూవచ్చేది. పరమబ్రిటిషు ప్రభుత్వాధికారులు, [illegible] ఆగ్రహావేశాలు పుట్టుకువచ్చేవి. ఆయన [illegible] జైలుఫలితంవల్ల కలిగే మానాభావ [illegible] అనేకాలు [illegible] కలిగించేవి. మళ్ళీ కొద్ది సేపటికో, కొద్దిరోజులకో ఆవ్యతిరేకాలు [illegible] శాంతించి మళ్ళీ స్వస్థత పొందుతూ వుండేవాడు.

జవహరుగారికి [illegible] వచ్చిన్నాయని బంధువుల వద్దనుంచో స్నేహితులవద్దనుంచో ఉత్తరాలువస్తే వారు [illegible] విశేషమైన [illegible] వచ్చు. మాట్లాడి చెప్పితే మళ్ళీ మామూలు [illegible] వచ్చేది. [illegible] బంధుమిత్రులన [illegible] సమయాల్లో జైలు [illegible] కాయిదాలు [illegible] వారు. కాయితం కలం చేతబట్టుకొని [illegible] సమయాలలో జైలు ఆఫీసరులు మొదలు [illegible] సి. ఐ. డి. [illegible] వారు. ఈ [illegible] లకి చాలా బాధపడేవాడు. [illegible] బంధు మిత్రులతో చెప్పకొ [illegible] కదా ఈ జైలుల్లో" అని. [illegible] వచ్చిన [illegible] తల్లిని, భార్యని అవమానించి [illegible] జ్ఞాపకం వస్తే మనస్సు బాధగా వుంటూండేది. అందుచేతనే [illegible] ఏకాంతంలలవరకూ మౌనవ్రతాన్ని [illegible] సమ్మతించలేదు. [illegible] కూడా ఆయనకి చాలా విచారంగా వుంటూండేవి.

జవహరుగారు తిరిగి బంధుదర్శనానికి సమ్మతించినతర్వాత ఆయన బంధువులు ఆయన్ని చూడడానికి వచ్చినప్పుడు ఆయన పొందిన ఆనందం అంతా ఇంతా కాదు. ఆయన చెల్లెలుగారి పిన్న బిడ్డలుకూడా ఆయన్ని చూడడానికి వెళ్లారు ఆమె కడసారపు బిడ్డ జవహరుగారి భుజాలమీదకి యెక్కబోతూవుంటే ఆస్పర్శసుఖము ఆయనకి యెంతో ఆనందాన్నిచ్చిందట అప్పుడాయనకూడా వుద్రేకాన్ని ఆపుకోలేకపోయారు తన్ను చూడడానికి చుట్టాలని రావద్దన్న రోజుల్లో వారిదగ్గరనుంచి వుత్తరం వస్తే అదే బంధుదర్శనమనుకొని చాలా ఆనందం అనుభవించేవారు అందులో ఆయనికి సంతోషమైన వార్త యేమైనా వుంటే యిక చెప్పవలసినదేముంది! ఆనందంలో చాలాసేపు ఆ వుత్తరముతో గడుపుకొనేవాడు, చంటిపిల్లవాడులాగ తాననుకొన్న రోజుకి యింటిదగ్గరనుంచి వుత్తరం రాకపోతే ఎంతో బాధపడుతూ వుండేవాడు ఆలస్యంగా వస్తే దాన్ని విప్పటానికే చాలా బాధపడేవాడు, అందులో ఏమి అప్రియం వుంటుందోనని వుత్తరాలు వ్రాయటమన్నా, వుత్తరాలు అందుకోవటమన్నా ఆయన మనశ్శాంతికి కొంచెం భంగకరంగావుండేవి. అవిమనస్సాక్షిని చెదరగొట్టి భావోద్రేకాలని రేగగొట్టి రెండుమూడురోజులదాకా మళ్లీ మనస్సు కుదుటబడేదికాదు

జవహరులాలుగారు నైనీ, బెరిల్లీ జెయిళ్లలో వుండేటప్పుడు ఆయనగదిలో చాలామంది సహచరులుండేవారుట. డేరాడూనుకు మారాక గోవిందవల్లభపంతులుగారునూ, కున్వరఆనందసింగుగారూ, తానుముగ్గురేవుండేవారు. మరిరెండుమాసాలకే గోవిందవల్లభపంతులు గారిశిక్ష పూర్తికావడంతో ఆయనవిడుదలై వెళ్లిపోయిరి. కొన్నాళ్లవరకు వారిగదిలో యిద్దరేఅయ్యారు తరువాత మరి యిద్దరు క్రొత్త వారిని తీసుకవచ్చి ఆగదిలో ప్రవేశపెట్టారు. 1933వ. సం॥ జనవరి

మొదట్లో జవహరుగారి స్నేహితులంతా విడిచిపెట్టబడకముందే
కొన్నాళ్లదాకా ఒంటరిగాడైపోయాక 1933వ సం.ము ఆగస్టునెలా
ఖరున జవహరుగారు జెయిలునుంచి విడుదల కాబడ్డారు. ఆరోసారము
అదేరాగాను జెయిల్లో ఒంటరిజీవితాన్ని గడిపారు అప్పుడప్పుడు
వచ్చి తనతో ఒకొద్దిసేపు మాట్లాడి వెళ్ళిపోయే జెయిలు అధికారులు
తప్ప రోజుమొత్తంలో మరెవ్వరూ కనిపించేవారే కారు. జెయిలు
అంటే "ఏకాంతవాసము" అనే అర్థం లేదు కాని ఈసారి జవహరుగా
రికిమాత్రము జరిగే పనిఅంతే. అందుచేత ఒక రకంగా ఆయనకి మోక్షాన
సుఖాన్ని కలిగించేది. అందుచేతనే ఆయన తన అనుభవాలను అప్పు
డప్పుడు వచ్చి చూచిపోతూ వుండేమని పత్రికలు వ్రాశారు అదృ
ష్టవశాత్తూ వారుఅప్పుడు వస్తూవుండేవారు కాని ఆయనకి కొంచము
ప్రొద్దుపోతూ వుండేది. ఎవ్వరూ కనబడనివాళ్లు ఆయనకి మాత్రపోయి
నట్లు వుండేది.

ఇల్లావుండగా జవహరుగారికి ఆయన కాలక్షేప కోసం
వెలుపలనుంచి పుష్పాలని పటాలని తెప్పించుకోవాలని వుంటే
తెప్పించుకోవచ్చునని అధికారులు అనుమతినిచ్చారు. పుష్పా
లన్నా పటాలన్నాకూడ ఆయనకు చాలా ప్రీతి సాధారణంగా అధికా
రులు పుష్పాలనీ పటాలనీ జెయిళ్లలోనికి రానీయరు. ఆదివరలో అనేక
సార్లు ఇల్లా ఆయన ప్రయత్నిస్తే జెయిలు వారు అభ్యంతరాలు
చెప్పారు ఆయన ప్రకృతిగదిలో వుండేమో కాకున్న తనకు మల్లేనే
అలంకారపు సామాగ్రి తనగదిలో చక్కగా అమర్చుకొంటే జెయిలు
అధికార్లు చూచి పోయేవారు. ఇంకా ఆయన అలంకరించుకొన్న
సామాగ్రి యేమిటంటేను. పల్లెటూరి పటాలని తెప్పించుకొన్న పల్లెపాటి
... గ్రీక్, టుస్కేనియను ... అద్దమున్నా
... చిన్న చిన్న వస్తువులు ... నెంచుకున్నారు.

అలాటప్పుడు తనను తెచ్చుకోవచ్చునని పర్మిషనుయిస్తే జవహరు గారికి చాలాఆనంద మేలుయుంది. జీవితావసరాలైనచిన్న చిన్న వస్తువులను కూడా జెయిలు వారు శ్రద్ధగా పరిశీలిస్తారు. అక్కడ వారి కుండేవే అతిస్వల్పాలు. ఒకటి అయిపోతే దానికి బదులుగా యింకొకటి తెచ్చుకోవడము కూడా జెయిల్లో తేలికైనపని కాదు. జెయిలు వెలుపలనుంచే మనము రోటమీద పారవేసే అత్యల్ప వస్తువులని కూడా ఖైదీలు, ఏమీతోచక యెంతో శ్రద్ధగా తెచ్చుకొని వారి గదుల్లో దాచుకొంటారు. ఏదో తనకి ఆస్తి అనేది ఏదైనావుండాలనే ఆశ లోకంలో ప్రతీమానవుడికి సహజంగా వుంటుంది.

ఒక్కొక్కపుడు శరీరం సుఖమును కోరుతుంది. అందుకోసము తన పరిసరము హాయిగా వుండేలా చేసుకోవాలని కూడా అనుకొంటూవుంటారు మానవులు. కొన్ని సమయాల్లో స్నేహితులతో సంతోషంగా కాలక్షేపం చేయాలనుకుంటాడు. తనతో ఆడుకోడానికి చంటిపిల్లలున్నా బాగుండుననిపిస్తూవుంటుంది. వాటికోసము వాని మనసూరికే ఆవేదన పడుతూవుంటుంది. ఏదైనా వొక పటమో లేక వార్తాపత్రికలలోని యొకమంచి వ్యాసమో లేక సమాచారమో యానాసంలోవుండేవారికి కళ్ళకి కట్టినట్టు జ్ఞాపకానికి వస్తూవుంటాయి. అందుచేత వెంటనేవారికి యింటిమీద ధ్యాహ్నాం పడుతుంది. కాని అవేమీ లభ్యమయ్యేవికావని తెలిసి మళ్ళీ కృంగిపోతూవుంటారు.

జవహరుగారు జెయిల్లోవున్నా కూడా కొంచెంసేపు సూత్రయజ్ఞం నిత్యముచేస్తూవుండేవారు. అది ఆయనికి కొంతసేపు హాయినిచ్చే సుఖపరిశ్రమగా వుండేది. ఆసమయాన మానసిక పరిశ్రమకి కొంచెంవిశ్రాంతి కలుగుతూవుండేది. కాని నిత్యము ఆయనకి వ్రాత, చదువు ఆయనకి ముఖ్యమైన పని. ఈనిర్బంధాల్లో తనిఖీలు యెక్కువగా వుండడముచేత జవహరుగారికి కావలసిన గ్రంథాలు లభించేవి

కావు. తనిఖీదార్లు మెచ్చుకున్నప్పటికీ సిద్ధంగా వుండేవారు. ఒకప్పుడు స్పెంజరుగారు వ్రాసిన "పాశ్చాత్యుల పతనము" అను గ్రంథాన్ని తెప్పించుకొంటే దాని పీఠిక వొకటి కొంచెం రాజద్రోహా కరంగావున్నదని చెప్పి జవహరుగారిని చదువుకోనిచ్చారుకారు. సాధారణంగా ఆయనకు అనేక పుస్తకాలు పత్రికలూ ఇవ్వబడేవి వుండడముచేత ఆయన గ్రంథాలే మొదలా విద్యార్థులు అల్లాంటివి చేయకూడదు. వారు ఆ సమయంలో ప్రత్యేకాధికారాలు చూపిస్తూ వున్నారు. అల్లాచేయటంకూడా వొక నాటకం.

జవహరులాలుగారి స్నేహితులు అందులో చాలామంది "ఏ" తరగతివారు. వారిలో చాలామంది ప్రపంచ ప్రస్తుత పరిస్థితు లని తెలిపేపుస్తకాలేవి ఇచ్చేవారు కారు జైలు అధికారులు. బ్రిటిష్ ప్రభుత్వంవారి చర్యలనూ దోపిడీలనూ తెలియజేసే ఆధారాలు తెలిపే కరపత్రంలాంటి వాటినికూడా జైల్లో ఖయిదీల కివ్వడానికి నిరాకరించారు. మతసంబంధమైన పుస్తకాలుగాని సాధారణ నవల లనుగాని ఇవ్వడానికి ప్రభుత్వానికి ఏమీ అభ్యంతరం పెట్టరు. సంతోషంగా ఇస్తుంది. బ్రిటిషువారికి "మతము" అంటే చాలా ప్రియమైనది అది బ్రిటిషువారి పక్షాన మన్నన విద్యావంతంకాదా?

హిందూదేశంలో మానవుల సాధారణ స్వాతంత్ర్యములనే అణచివేస్తూవుంటే ఇంక ఖయిదీల హక్కులను గూర్చి మాట్లాడ డానికి విలువవుంటుందా? అయినప్పటికీ యీ విషయం కూడా ఆలోచ నీయమే. కోర్టువారిచేత శిక్షింపబడినంత మాత్రంచేత ఖైదీ యొక్క మానసిక స్వాతంత్ర్యాన్నికూడా హరించివేయాలనే న్యాయం యొక్క దైనా వుందా? వారి కోరికలు యెవ్వరూ గుర్తించకున్నారు. వారు మనస్సులలో కూడా తమయిష్టానుసారంగా ఆలోచించు కోవడము కూడా తప్పేనా? ఇల్లాంటి ప్రశ్నలడిగితే జైలు అధి

కార్లు సిద్ధాంతిపోతారు. ఎందుచేతనంటే క్రొత్తవిషయాలకి అను వయ్యే ఆలోచనలు చేయడము వారి శక్తికి మించిన పని. పుస్త కాలు తనిఖీ చేయడం ఎప్పుడూ తగనిపనే అని జవహరుగారి స్వాహా అది తెలివి తక్కువగాను, పక్షపాతంగానూ కనిపిస్తుం దన్నారు. భారతదేశంలో అల్లాచేయడమువల్లనే మనకి అధునాతన సాహిత్యమూ దేశపురోభివృద్ధి మాగ జైనులు (మాసపత్రికలు) లేకుండా పోయాయి మన దేశంలో నిషేధింపబడిన పుస్తకాలన్నవి యెన్నోవున్నాయి. వాటి సంఖ్య దినదినమూ పెరిగిపోతూనే వుంది. వీటికి సాయం ఖైదీపుస్తకాలని తనిఖీలు చేయడంవల్ల రేపు అతడు విముక్తుడై బయటికి వెళ్లినప్పుడు కూడా ఆపుస్తకాలను, లేక వార్తా పత్రికలనూ చదువుకోడానికి వీలేవుండదు.

వెనక న్యూయార్కులోవుండే సింగు సింగు జెయిల్లో కొన్ని కమ్యూనిస్టు పత్రికలని నిషేధించారు. అప్పుడు యిలాంటి చర్చే వచ్చింది ఆరోజుల్లో అమెరికాలోని పాలకజాతులలో కమ్యూనిస్టుల మీద వ్యతిరేకం చాలా యెక్కువగావుండేది. అయినాసరే జెయిల్లో వుండే ఖైదీలు తమకు కావాలన్న పుస్తకాన్ని తీసుకొని చదువుకో డానికి యే మాత్రమూ అభ్యంతరము వుండేదికాదు. అవి కమ్యూనిస్టు వార్తాపత్రికలైనాసరే మేగజైనులైనాసరే. జెయిలు అధికారులు అందుకు యెంతమాత్రమూ అభ్యంతరము పెట్టేవారుకారు. కార్టూ నులు మాత్రము పనికిరావు అనేవారు, జెయిలు వార్డుని ప్రద్రేక పరుస్తాయని చెప్పి.

చాలామంది ఖైదీలకి వార్తాపత్రికలూ వ్రాతసౌకర్యాలు కలిగించకపోవడమున్నూ పైగా మానవునికి మానసికస్వాతంత్ర్యము వుండాలని చెప్పడమున్నూ చూస్తే చాలా శోచనీయమైన పని. సరిగా ఆలోచించి చూస్తే యిది పరిపూర్ణ నిరాకరణమంటే చెల్లు

[illegible] కేవల [illegible] మూర్ఖులౌతారు. [illegible] స్థాయు, యింకా [illegible] దేశంలో [illegible] ఫ్యాక్టరీ [illegible] మాత్రమే [illegible] సౌకర్యాలు [illegible] స్తాయి. [illegible] చదువు[illegible] [illegible] ఒకవేళ యేదైనా యిచ్చి [illegible] పత్రికే అవుతుంది కాని [illegible] వాటివల్ల [illegible] కలిగే లాభము యేమీ ఉండదు ఇంక 'బి. సి' తరగతులవారికి ఆ దిన పత్రికలనే చదువుకోనిస్తారేకాని వ్రాసుకోవడానికి [illegible] యిస్తారు. ఒక్కొక్కప్పుడు "ఏ" తరగతివారికన్న ముందు యిచ్చి [illegible] యిచ్చి కొద్దిరోజులలో యివ్వడము మానివేస్తారు. [illegible] "సి" తరగతి ఖైదీకి యీ సౌకర్యాలు కలిగించబడుతున్నాయంటే అది యెంతమాత్రము [illegible]రాదు. [illegible] వేయింటి [illegible] [illegible] యితర నాగరిక దేశాల్లో "సి" తరగతి వారికి యిస్తున్న వాటితో పోలిస్తే కూడా చాలా తక్కువ.

వెయిమందిలో కూడా [illegible] [illegible] 999 మందికి [illegible] వారు [illegible] పుస్తకాల [illegible] యిస్తారు కాని వాటివల్లకూడా వారు ఏలాభమూ [illegible] [illegible] మతులుంటాయి [illegible] చదివిన పుస్తకాలలోనుంచి [illegible] వర్తమానాలు తీసుకోకూడదు. [illegible] ఖైదీ [illegible] చాలా ప్రమాదమే. [illegible] ఖైదీల [illegible] పరచడం చాలా ఆశ్చర్యము ఈ క్రియ [illegible] యదార్థ భావాన్ని తెలియజేస్తూనేవుంది. అసలు ఖైదీమనస్సును [illegible] మంచి [illegible]గలవాడిగా తయారుచేయడానికి ముందుగా [illegible] అర్థ [illegible] వాని మనఃప్రవృత్తిని [illegible]. తరువాత వాసిక [illegible] [illegible] చేసి యోగ్యమైన నాగరికునిగా తయారుచేసి [illegible]ట్టైతే, కాలక్రమాన్ని ఖైదీల సంఖ్య తగ్గుతుంది. వారు చదువురాని

వాడైతే ఆ వయస్సుమీరనివారికి చదువుచెప్పించాలి. వాడికి యిష్ట
మైన వృత్తివిద్యనేదైనా నేర్పాలి. జైలునుంచి విడిచిపెట్టబడ్డాక
ఆవృత్తి సాగించికొంటూ ఋజుమార్గాన్ని బ్రతకమని చెప్పాలి.
భారతదేశంలో జెయిలు అధికారులకి యీ దృష్టి వున్నట్టే లేదు.
యు. పి. రాష్ట్రంలో నిజంగా యిలాంటివి యేవీ లేవు.

జెయిలులోనుండే పిల్లలకి చదువు వ్రాత నేర్పడానికి యీమధ్య
నుంచే కొన్ని ప్రయత్నాలు చేస్తున్నారు కాని వాటివల్ల కూడా
యేమీ లాభం లేదు. ఆయా విద్యాబోధకులు అందులోనివారు శుద్ధ
శుంఠలు. వారికే రాని చదువు, రాత, వృత్తిపనులు యెదటివాళ్ళ
కేమి నేర్పగలరు? పైగా వారు "ఖైదీలకి చదువంటే కిట్టదంటు
న్నారు" అని చెబుతారు. చాలమంది ఖైదీబాలురు పెద్దలూకూడా
తరుచు జవహరులాలుగారి దగ్గరకు వచ్చే వారట. ఆ పిల్లలకి చదువు
కోవడము. వ్రాసుకోవడమూ నేర్చుకోవడమంటే చాలా యిష్టమని అనేకపర్యా
యములు ఆయనతో చెప్పారు అంతేగాదు వాళ్ళంతా చాలావుత్సా
హంతోటి చురుకుదనంతోటి కనిపించారట జవహరు దగ్గరికి వచ్చిన
వారికి ఆయన సంతోషంతో చదువు నేర్పేవారట. ఆపిల్లలు పనిపాటుల్లో
కూడా చాలా కష్టపడి పనిచేసేవాళ్ళేగాని బద్ధకస్థులు కూడా కారట
ఒక్కొక్కప్పుడు జవహరుగారు అర్ధరాత్రివేళ యితరఖైదీలవార్డు
వైపులకి పరస్పరంగా వెళ్ళిచూస్తే ఆపిల్లలు తమ గదులలోని గుడ్డి
దీపాలవద్ద కూర్చుని చదువుకొంటూ వ్రాసుకొంటూ వుండేవారట.
అల్లాంటివాళ్ళని చూస్తే ప్రభుత్వం భారతీయులని యెల్లా నాశనం
చేయాలని చూస్తోందో అర్థమవుతుంది.

జవహరులాలుగారు తరుచు ఆయన పుస్తకాలలోనే నిమ
గ్నుడైయుండేవారు. ఎప్పుడు కఠినమైన పుస్తకాలనే చదవాలని
వుండేదట తనకి. నవలలు చదవడమంటే అంత యిష్టంగా వుండేవి
కాదట. నవలలు చదివితే బుద్ధిమాంద్యం వస్తుందని ఆయన

ప్రదేశం. ఎక్కువసేపు చదువ్వటంవల్ల విసుగనిస్తే కాగితమూ కలమూ పుచ్చుకొని వ్రాయడానికి కూర్చునేవారు. జవహరులాలు తన కుమార్తె యిందిరకు వ్రాసిన లేఖలు అక్కడ [illegible] కారాగారాల [illegible] కాలంలోనూ [illegible] మనకు [illegible] కారాగారాలలోను ఆయన ప్రపంచముయొక్క [illegible] కాలాన్ని [illegible] మునిగి తేలుతూ తాను [illegible] విస్తృతమైన [illegible] గడపగలిగారట.

పూర్వకాలపు యాత్రికులు "[illegible], మార్కోపోలో, ఇబన్ బటూటా" మొదలైనవారు వ్రాసిన గ్రంథాలున్నా. ప్రస్తుతకాలపు "స్వెన్ హెడిన్, [illegible]" మొదలైన వారు వ్రాసిన గ్రంథాలున్నా [illegible] వారు. ఎన్నో బొమ్మలపుస్తకాలు, [illegible] ముఖ్యమైన పర్వతాలు, మంచు [illegible] మొదలైనవి [illegible] అవన్నీ ఆయనకు [illegible] కలిగి [illegible]. "ఏంచేశ?" అనే సంకుచితమైన [illegible] వుండేవాళ్ళకీ మొన్న సేపు విశాల ప్రదేశాలన్నా, పర్వతాలన్నా, మహా సముద్రాలన్నా [illegible] మనస్సు [illegible] ప్రసరింపిస్తూ [illegible]. జవహరుగారివద్ద [illegible] ఉండే మైన బొమ్మల పుస్తకాలుండేవి. [illegible] ఫారన్‌హీటు 1150 ఉండే మంచి దేశ వేసవిలో ఆ చిత్రాలు తీసి అందులోని మంచుదిబ్బలపై పు [illegible] ప్రదేశాల్లో విహరిస్తూన్నట్టు [illegible] అనుభవించేవారు. ఆయనవద్ద ప్రపంచదేశాల పటాలున్నపుస్తకం ఒకటుండేది. అది తిరగవేసుకొంటూ ఆయా దేశాలలో తానిదివరకు తిరిగిన

స్థలాలు, నగరాలు, అప్పుడు అక్కడ తాను అనుభవించిన అను భూతులూ అన్ని స్ఫురణకి తెచ్చుకొంటూ. మళ్ళీ వాటిని యెప్పు డైనా దర్శించే భాగ్యంకలుగుతుందా అని వూటలూరుతూ వుండే వాడు ఆ మైకంతో పరుండి నిద్దట్లో వాటినిగురించిన మధురస్వప్నాలు పొందుతూ వుండేవాడు. ఇంతట్లో మెలుకువ వచ్చేది. అదంతా కలయేగదా! "కలకల్లే" అనుకొని వొక దీర్ఘనిశ్వాసం విడిచి వుసూరుమంటూ తన నిత్యకృత్యాలలో పడి మునుగుతూ తేలుతూ వుండేవారు.

జెయిలు జంతువులు

డేరాడూను జెయిల్లో జవహరులాలు పద్నాలుగు నెలలు గడిపిన తర్వాత తన శిక్షాకాలంలో అతిక్రమించి ఆరోజుకారోజు విడుదల రోజు సమీపిస్తూన్నదిగదాయని వుత్సాహం తెచ్చుకొంటూ వుండే వాడు. సంవత్సరాధిక పరిచయమైన ఆజెయిల్లో ప్రతీ యంగుళం మేరాకూడా ఆయనకి బాగా జ్ఞప్తిలోవున్నాయి. వెల్ల వేసినగోడలు చిరుగుంటలు పడ్డనేలా, చెదలుపట్టిన దూలాలు వాసాలూ సూర్య చంద్రాదులని కట్టివేసిన పైకప్పూ, ఆదూలాలకిపట్టిన కందిరీగలు, అక్కడక్కడ అవిపెట్టిన లక్క గూళ్ళూ, దూలాల వెనుకదాగివుండి చీకటిపడగానే పైకివచ్చి గోడలమీద ప్రాకుతూ యీగలనీ చిన్న చిన్న పురుగులను పట్టుకుతినే బల్లులూ యివన్నీ ఆయనకి సహచరు లుగా వుండేవి. ఒకమారొక కందిరీగ తనను కుట్టితే ఆయన దాన్ని చేరుమాలుతో విసిరికొట్టుతూ చంపడానికి ప్రయత్నిస్తే యింకా వందలూ వేలూగా యెన్నో కందిరీగలు ఆయనచుట్టూ "ఝుంయ్" మని పెద్ద రొదచేస్తూ యుద్ధానికివస్తే ఆజాతి నంతనీకూడా నాశనం చేయాలన్నంత ఆగ్రహం వచ్చి ఆయన తన రుమాలుతో సాధకం

తిప్పుతూవుండగా [illegible], తన యీగలన్నీ చెయ్యగలిగినంతమట్టుకూ
నేలను వేసి కొట్టబడుతూ, కొంతసేపటికి క్రిందపడ్డవి. మూర్ఛలు దేరి
తిరిగీ యుద్ధానికి సిద్ధమయ్యేవి. ఈవిధంగా చాలాసేపు పోరాటం
జరిగాక కందిరీగలన్నీ యేమనుకున్నాయో మెల్లగా తనపై విజృం
భించడం మానేసి యుద్ధవిరమణ చేశాయి. మరికొంత సేపటికన్నీ
అదృశ్యమయ్యాయి. నాటి మొదలు ఆ కందిరీగలు ఎగురుతూ
యీవలావలకు వస్తూపోతూవున్నా జవహరుగారిజోలికి వచ్చేవి
కావట. ఈవిధంగా కందిరీగలు ఆయనా రాజీపడ్డారట. ఇంక
ఆయనకి నిత్యమూ, యీగలతోనూ, దోమలతోను, నల్లులతోనూ
వచ్చే యుద్ధాలు చెప్పనే అక్కరలేదు.

ఖైదీలందరితోపాటూ జవహరుగూడా జయిలుగిడ్డ గోడలు
దాటి నిత్యమూ వొక వుడుగజాలదూరం విహరింపనిచ్చేవారు,
ఆ జెయిలు ఆవరణలో. అప్పుడే వారు ఆకాశాన్ని ఎంతో యెత్తుగా
కనిపించే హిమాలయపర్వత మంచుశిఖరాలు కనబడుతూవుండేవట.
ఆజెయిలు ఆవరణలో పెంచిన పూలచెట్లమీద వాలి ఝుంకారాలు
చేసే తేనెటీగలు, తుమ్మెదలు చూడడానికి యెంతో ఆనందాన్నిచ్చే
వట. ఆ జెయిల్లోవుండే క్రిమికీటకాదులతో కూడా కొంతసేపు ఆయన
యేమీ తోచకపోతే కాలక్షేపాలు చేస్తూవుండేవారు. ఆవొడ్డిలో
కొన్ని పెద్దపెద్ద చెట్లువుండేవట. వాటిమీద యెన్నో వుడతలు కాపురా
లుండేవట. జవహరుగారు వొకప్పుడు యేమీ తోచక తన గది
గుమ్మంలో వొక్కడూ కదలకుండా మెదలకుండా కూర్చుంటే ఒక
వుడుత తనను "కదలగలమనిషి" అని అనుకోనక యేదో వొక చెట్టో
పుట్టో అనుకొని తన పాదాలమీదనుంచి మోకాలిదాకా యెక్కి
తన మొగంలోకి చేరచూచిందట మరి అప్పుడేది యేమి గ్రహిం
చిందో భ్రమసి వొక పుడాము వేసి పారిపోయిందట.

జవహరుగారు నైనీజెయిల్లో వున్నప్పుడు అక్కడి పాతగోడల కన్నాలలో యెన్నో రామచిలుకలుండేవట. అవన్నీ తెగలు తెగలుగా వుండేవి. అవి వొకదానినొకటి అనగా ఆడుచిలుకను మగచిలుక ఆశ్రయించడము, ప్రణయకలాపాలూ చూడడానికి యెంతో ముచ్చటగావుండేవట. ఎదబట్టిన ఆడుచిలకదగ్గరకు సాధారణంగా రెండు మూడు మగచిలుకలు ఆశ్రయించడానికి వస్తే ఆ రెండు మూడూ వొకదానితో నొకటి పోట్లాడుకొనేవట. అన్నింటిని గెల్చిన మగచిలకతోటే ఆ యాడచిలుక క్రీడించేది. డేరాడూను జెయిల్లో పక్షిజాతులు యెక్కువగా వుండేవి. ఉదయాస్తమానాలప్పుడు వాటి కలకలాలు, కిలకిలలు, కూజితాలు, కేకలు, కోయిలల గానాలు ఎంతో వినసొంపుగా వుండేవి. వర్షాకాలంలో తీతువుపిట్టలు యెక్కువగావచ్చేవట వాటికి రాత్రింబవళ్ళూ, యెండ వానలూ యేమీ లేవు. అప్పుడూ యిప్పుడూ అనకుండా యెప్పుడూ వొకేతీరుగా కూసుకొంటూపోతాయి. అందుచేతనే వాటిని "తీతువు" అని పేరుపెట్టారేమో అనిపించేదట ఆ పక్షులని చూడాలని ఆయన యెన్నడూ అనుకొనేవాడు కాడు. గ్రద్దలూ, గరుడపక్షులూ వియత్పథాన్ని యెంతో యెత్తుమీదనుంచి వొయ్యారంగా యెగురుతూ వుంటే యెంతోసేపు వాటిని పరీక్షగా చూచేవారు. అంతయెత్తు నుండి వొక్కొక్కమాటు అవి రివ్వున క్రిందకు దిగడం చూస్తూంటే యెంతో అందంగావుండేది. మన విమానాలు స్ఫురణకు వచ్చేవి. ఇంకా యెన్నోరకాల అడవి పక్షులుకూడా మందలుమందలుగా ఆకాశాన యెగిరిపోతూవుంటే అల్లా – చూస్తూ వుండిపోయేవారు. వాటినే మనవాళ్ళు తీర్థపు పక్షులంటారు

బెరెల్లీ జెయిలోవుండేటప్పుడు అక్కడ కోతులమూక యెక్కువగా వుండేది. అవి చేశే చిలిపిపనులకి హద్దేవుండదు. ఒకప్పుడు

వొక చిన్నకోతిపిల్ల జవహరుగారి గదిలోకి వచ్చిందట యెల్లాగో
కాని మళ్ళీ అది తన తల్లిని కలుసుకోలేకపోయింది. అంత యెత్తు
గోడ యెక్కలేకపోయింది. అప్పుడు జెయిలు వార్డరున్నూ కొందరు
ఖయిదీ వోవరుసీయర్లున్నూ దాన్నిపట్టుకొని మెడకొక త్రాడుకట్టి
పట్టుకొన్నారు. ఇంతలో దాని తల్లిదండ్రులైన కోతులు యీకథ
నంతా చూచాయి. అందులో తండ్రికోతి అమాంతంగా వాళ్ళ
మీదకురికి ఆపిల్ల చుట్టూ మూగిన మూక నెదుర్కొని చాలా
ధైర్యంగా పోరాడింది, పెద్ద కోపం తెచ్చుకొని అప్పుడు వార్డర్లూ,
ఖైదీ వోవరుసీర్లూ లాఠీలు, కర్రలు పుచ్చుకొని దానిమీదికి యుద్ధా
నికి వచ్చారు. అప్పుడాకోతి చూపిన అసాధారణ ధైర్యం చెప్పడానికి
వీలులేనిది. అది పళ్ళు పైకిపెట్టి గర్జిస్తూ వాళ్ళమీదికురికి కరవ
బోతూ వొక్కనిమిషంలో అందరిని చెల్లాచెదరుచేసేసింది. తన
పిల్లకి కట్టిన తాడు కొరికిపారేసేలోపుగా తల్లికోతికూడా క్రిందకురికి
పిల్ల దానికడుపును గట్టిగా పట్టుకోగా రెండుకోతులూ పిల్లతోసైతంగా
గోడమీదకి లంఘించి పారిపోయాయి. తల్లిదండ్రులకి తమ బిడ్డల
మీద పెట్టిన ప్రేమ కదొక తార్కాణం.

జవహరుగారున్నది మూరుమూల పాతకొంప. శిథిలావస్థకి
చేరుతూవున్నట్టిదీ కావడంచేత ఆగదినిండా తేళ్ళు యెక్కువ. పాపం
ఆయన్ని వొక్క తేలూ కుట్టలేదుగాని, నిత్యము తేళ్ళవేట తప్పేది
కాదు. సాధారణంగా వానాకాలం వీటి దండయాత్ర లెక్కువగా
వుండేవట. జవహరుగారొకనాడొక నల్లతేలును పట్టుకొని దాని
నొక సీసాలోవేసి చిన్నచిన్న యీగలని చంపి దానికాహారంగా
పెట్టేవారట. కొద్దిరోజులుపోయాక దాన్ని వెలుపలకితీసి దాని తోక
కొక దారంకట్టి గోడకి వ్రేలాడగట్టారు. ఒకరాత్రి యెల్లా ఆదారం
తెంపుకుపోయిందో యెంత వెదకినా మరి కనబడలేదు.

జవహరుగారి గదిలో అప్పుడప్పుడు రెండు మూడు పాములు కూడా కనిపించాయి. ఒకమాటు వచ్చినపాము సంగతి జెయిల్లో అందరికీ తెలిసిపోయింది. ఆ మర్నాటి వార్తాపత్రికలో "జవహరులాలు జెయిలు గదిలో పాము" అని పెద్ద శీర్షిక వొకటి ప్రకటించబడింది ప్రపంచపు గొడవలకి దూరంగావుండే ఖైదీలకా పత్రికా ప్రకటనలాంటివే అప్పుడప్పుడు కాలక్షేపానికి పనికి వచ్చేవి. పామంటే అసహ్యంగాని భయంగాని జవహరుగారికి లేదు. అది విషజంతువు కనుక దాని కాటును తప్పించుకొంటూ మసలుకొంటూరేగాని ప్రత్యేకంగా పాముమీద కసిబట్టి దాన్ని చంపాలని ఆయన యత్నించరట. కాని పురికొస అనే చిన్న క్రిమిరూప జంతువంటే ఆయనకి అసహ్యమేకాదు, కోపంకూడా దాన్ని వెంటనే చంపేస్తారు. ఒకప్పుడాయన పరుపుమీద పడుకొంటే ఎల్లావచ్చి పాకుతోందో ఆయన కాలుమీద గులగులలాడిందట. తక్షణం ప్రక్కనే వున్న టార్చిలైటువేసి చూచుకొంటే అది పురికొస! అమాంతంగా ఆయన యెగిరి ఆవలి గోడమీద పడ్డారట. అదంటే అంత భయం కూడాను. దాని విషానికి విరుగుడు లేదని ప్రతీతి.

డేరాడూనులో వొకప్పుడొక ఆటవికుడు వొక వుడుమును కర్రకి చుట్టబెట్టి కట్టి పట్టుకపోతున్నాడు. ఆ సమయాన జవహరు జెయిలు గేటువద్ద నిల్చుని జెయిలరుతో ఏదో మాట్లాడుతున్నారు. బల్లిని, మొసలినిపోలి ఒళ్ళినిండా పొలుసులూ కాళ్ళకు పంజాలూ వుండి రెండడుగుల పొడవున్న ఆ జంతువును ఆయన యెన్నడూ అదివరకు చూచియుండలేదు ఆమనిషిని జవహరు "అదేమి జంతువు?" అని అడిగితే వాడు "బో" అని చెప్పాడు. "దానినేమిచేసుకొంటావు?" అని జవహరు మళ్ళీ అడిగితే వాడు "బజ్జ" అని సమాధానం చెప్పాడు దాన్నే మనము "వుడుము" అంటాము. దాని తోలుతో

కంజరీ లేక కంజీరా అనబడే వాద్యవిశేషానికి మూతవేస్తారు. అని తర్వాత ఆయన తెలుసుకొని ఆశ్చర్యపడ్డారు.

దీర్ఘకాలపు శిక్షలనుభవించే ఖైదీలకు ఏదో ఆనందమూ వుండాలి. అందుచేత వారు, కుక్కలతో పిల్లులతో ముంగిసలతో, వృక్షతలనో పెంచుకొంటూ కొంచెంసేపు వాటితో ఉల్లాసంగా ప్రొద్దు పుచ్చుకొంటూ వుంటారు ఆయనకానన్నైనా ఖైదీ సోదరుల్లకి మాత్రమే వుంటుంది. కాని సామాన్యఖైదీకి అనుకూలంగా వుండదు జైళ్ళలో సాధారణంగా కుక్కలను పెంచనివ్వరు కాని కొంతసేపు జవహరుగారికి ఒకకుక్క మచ్చికయైనది. ఒకనాడు జైలు అధికారిగారిది ఆయన బదిలీఅయి వెళ్ళిపోతూవుండి ఆయనదాన్ని అక్కడే విడిచిపెట్టి పోయారు. అందుచేత పాపం దాని కోసం విచారిస్తూ అనాథయైపోయి లేక జైలులతో తిరుగుతూ వార్డర్లూ, ఖైదీలు పారవేసే కొట్టముక్కలు దొరుకుతాయని అక్కడే గూముల క్రింద పడుకొంటూ వుండేది. సాధారణంగా దానికి కడుపు నిండిన ఆహారం దొరికేది కాదు.

జవహరుగారి ప్రధాన జైలు వెలుపలనుండే వారికొట్లలో నుండటముచేత అది తిండివేళకు ఆయన దగ్గరకు వచ్చేది. ఆయన తప్పకుండా దానికి తిండిపెడుతూ వుండేవారు. అది ఆడకుక్క. కొన్నాళ్ళకు ఆ గూముక్రిందనే అది పిల్లలని పెట్టింది. అందులో మూడు పిల్లలను ఎవరెవరో తీసుకుపోయారు. ఇంకా మూడు పిల్లలూ అదీ వుండేవి. వాటి అన్నిటికీకూడా ఆయన నిత్యమూ భోజనం పెట్టి పెంచేవారు. కొద్దిరోజులకా పిల్లలలో ఒకదానికి చాలా జబ్బు చేసింది. అప్పుడది వెర్రికోపంతో కొట్టుకుంటూ వుండేది. దానితో జవహరుగారు చాలాబాధపడ్డారు. రాత్రింబవళ్ళు దానికి శ్రద్ధతో వుపచారాలు చేశేవారు. రాత్రిపది పన్నెండు

స్వార్లైనా దానిని తీసి చూచుకొంటూ వుండేవారు. కొన్నాళ్ళకది జబ్బు కుదిరి బ్రతికి బాగుంది. అదంతా తన చికిత్స మూలంగానే కదా అని ఆయన చాలా తృప్తి పొందారు.

మరొకప్పుడొక పిల్లిపిల్లతో చెలిమి తటస్థించింది. అది కూడా యీలాగే వొక అధికారి తెచ్చి పెంచుతూవుండేవాడు. ఆయనకూడా ట్రాన్సఫరు అయినప్పుడు దాన్ని కూడా తీసుకుపోయాడు. అందుచేత ఆపిల్లిపిల్ల యెడబాటు కొంతకాలం జవహరును బాధించిందట. జెయిళ్ళలో వున్నప్పుడు జవహరుగారికి జంతువులను పెంచడమంటే చాలా ప్రీతిగా వుండేది. సాధారణంగా ఆయన కుక్కలనే పెంచేవారు. కుక్క యొక్క విశ్వాసానికీ సావాసానికి ఆయన యెంతో ముగ్ధులయ్యేవారు. కుక్కలుండే విశ్వాసానికి తమకృతజ్ఞత తెల్పుకొంటూ వుండేవారు.

సాధారణంగా హిందువులు యిళ్ళల్లో జంతువులను పెంచడానికి యిష్టపడరు అనిన్నీ, భూతదయ వుండాలని వారి వేదాంతాలు యెంతగా ఘోషిస్తూవున్నా, జంతువులను పెంచేవిషయంలో వారతి నిర్లక్ష్యంగా వుంటారనిన్నీ ఒకవేళ దేన్నైనా పెంచినా దాని యెడల చాలా క్రూరంగా వుంటారనిన్నీ హిందూసంఘమంతా ఘనంగా చూచే గోవు నందుకూడా వారు సరైన ప్రేమ చూపడము లేదనిన్నీ, వాట్నైతే పూజిస్తారు కాని దయచూపించరనిన్నీ అన్నారు. అనేక దేశస్థులు అనేకవిధాలైన జంతువులను పవిత్రంగా చూచుకొంటూ పూజిస్తూ వుంటారని వారన్నారు. అదే వారి జాతికొక చిహ్నం. అమెరికా సంయుక్త రాష్ట్రాలవారున్నూ, జర్మనీవారున్నూ గరుత్మంతుని పూజిస్తారు. ఇంగ్లండువారు సింహాన్నీ వేటకుక్కనీ పూజిస్తారు. ఫ్రెంచివారికి కోడిపుంజుగుర్తు. పాతరష్యాకు యెలుగుబంటిగుర్తు. ఇవన్నీ ధూర్త జంతువులే అయినా ఈ యభిమాన మృగాలు వారి జాతీయశీలాన్ని యెంతవరకు పవిత్రంచేస్తాయో మాత్రం ఆయనకి తెలియలేదట.

పైన చెప్పిన జంతువులన్నీ కజ్జాకి కాలుదువ్వేవే. మృగాలని వేటాడి తినేవే. ఈ పాశ్చాత్యులనిబట్టి నూత్తేవాటిని ఆదర్శంగా పెట్టుకొని పెరిగే ఆయా దేశాల మానవులు తమయొక్క పూర్వీకంగా ఆయా జంతువులలోని గుణాల నవలంభించి ఘాతుకత్వాన్ని చూపడంలోనూ, సింహగర్జనలు చేయడంలోనూ, బలహీనులైన వాళ్ళని కొట్టుకుతినడంలోనూ, ఆశ్చర్యమేముంది? మన భారతీయులు మాత్రం శాంతమైన గోవును ఆదర్శంగా పెట్టుకొని పూర్వస్మా దౌర్జన్య లేకుండా బ్రతుకుతూవుంటారు అంటే ఆశ్చర్యమేముంది? ఎంచేతనంటే గోవువారి అభిమాన జంతువు.

బయటి పోరాటము

గాంధీజీతోసహా జవహరులాలువంటి ముఖ్య నాయకులంతా జెయిళ్ళలో బంధింపబడివున్నా కాంగ్రెసువారి స్వరాజ్యపోరాటం బయట మామూలుగా సాగుతూనేవుంది. విజయమనేది యింకా చాలాదూరంలోవున్నా ధైర్యసాహసాలు పెరుగైన స్త్రీ పురుషులు ఎంతకాలంనుంచో వేళ్ళు పాతుకపోవున్న బ్రిటిషువారి పరిపాలనాధికారమనే మహావృక్షాన్ని కూకటివేళ్ళతోసహా శాంతియుతంగా పెరికివేయడానికి వారిశక్త్యనుసారంగా పట్టుపట్టుతూనేవున్నారు, ఆయాసం వస్తే మధ్యమధ్య కొంతకొంత విశ్రాంతులు తీసుకొంటూ వుండాను. ఎవరెరిపితేనంగా నిర్బంధవిధానాలు దినదినాభివృద్ధి పొందుతూవున్నా అసలు బ్రిటిషుప్రభుత్వం భారతదేశంలో యే పునాదులమీద నిర్మించబడిందో ప్రజలు గ్రహించకపోలేదు. దాన్ని పునాదుల సైతంగా లాగివేసేదాకా వారూ విరమించదలచుకో లేదు. ఈసందర్భంలో ఎల్లాంటి మోసమూ జరుగకుండావున్నందుకు జవహరులాలుగారికి విశేషముగా తృప్తికలుగానేవుంది. తుపాకులు, సన్నీలు నిజవంతాలైనాయి. వెనకటికొక మహాయోధుడన్నాడట.

"మీరు మా శక్తులను మీ చిత్తానుసారముగా వుపయోగిస్తున్నారు. ఏమిచేసినా సరేగాని హానిమీదమాత్రం కూర్చోడానికి ప్రయత్నించకండి" అని సమశత్రువుతో మేము మా యాత్మలని నమ్ముకొని బుద్ధిశుద్ధికి కళంకం రాకుండా యీవిధంగానైనా పాలింపబడుతున్నామిదే మాకానందమేనని జవహరుగారన్నారు. జైళ్ళలో మమ్మల్ని బాధించడంచేత భౌతికంగా మేము అసహాయులమే కాని మేమెక్కడనున్నా మానసికముగా మా సమరము మేము సాధిస్తూనేవున్నామని ఆయన అన్నారు. యదార్థముకూడా అంతే. వారు జైళ్లలోనుండికూడా వారియుద్యమాన్ని సేవిస్తూనే వున్నారు. ఏ ప్రభుత్వమూ మనస్సును అరికట్టలేదుకదా బయటనున్న వారికంటె బందీలోనున్నవారే మహద్ఘడియలూ ఆయాలోచనలలోనే నిమగ్నులై యుంటారు. అల్లాకానినాడు వారంతా కల్తీసరుకే. దుర్బలత్వంచేత తమ్మురక్షించుకొనుటకని భావిభారత సౌభాగ్యాన్ని నాశనంచేయడానికి సాహసించడముకంటె మహాఘోర మింకొకటుంటుందా? మానవునిశక్తిసంపదలు, బలము పరిమితమాత్రములన్న సంగతి సత్యము. ఈస్వాతంత్ర్య సమరంలో యెందరో చనిపోయారు. మరియెందరో గాయాలుపడి వికలాంగులూ అయ్యారు. చాలామంది దానివేడి భరించలేక వెనక్కి తగ్గారు. ఇంకాచాలామంది యీయుద్యమానికే ద్రోహంకూడా తలపెట్టారు. ఎవరెన్ని విధాల అవాంతరాలు తెచ్చిపెట్టినా కాంగ్రెస్ వుద్యమము మాత్రం ముందుకుసాగుతూనేవుంది. కాని యెక్కడా స్తంభించిపోలేదు. క్షీణించిపోలేదు, నశించిపోలేదు. అందుకు దాని ఆదర్శాలు కళంకరహితాలు కావడమే కారణం. అందుకనే దానివుత్సాహశక్తి నానాటికి బలిష్ఠమౌతోంది కాని అపజయం పొందడములేదు. అల్లాయెన్నటికీ కూడా జరగదు.

కాంగ్రెస్ సూత్రాలను, సిద్ధాంతాలను విడిచిపెట్టడము వల్లనున్నూ దీనిహక్కులను జారవిడుచుకోవడము వల్లనున్నూ, అవమానానికి అమర్యాదకీ లొంగిపోవడంవల్లనున్నూ కలిగే గాయాలు శాత్రవులవల్ల కలిగే గాయాలకంటె చాలా గాఢమైనవి. వాటిని నయంచేసే ఆస్పత్రులీలోకంలో లేనేలేవు. జవహరుగారికి తమదుర్బలత్వంపట్లను, తప్పుత్రోవను బడిపోతున్న ప్రపంచము పట్లనూ కొంతవిరక్తి అప్పుడప్పుడు కలుగుతూ వచ్చినా తామిదివరకు సాధించినవాటిని తలచుకొంటూ గర్వమూ ప్రోత్సాహమూ కూడా పెల్లుబికేవట! అందుకు గాంధీయసమర యోధులైన ప్రజలు మహావీరులై పోరాటం సాగిస్తూవుంటే "మనం" కూడా అందుకోని సభ్యులమేకదా అని ఉత్సాహం గట్టుపొట్లుకొంటూవచ్చేదనిన్నీ, అది వీరుల యుత్తమలక్షణమనిన్నీ జవహరుగారన్నారు.

శాసనధిక్కారం జరిపేరోజుల్లో ఒకసారు ఢిల్లీలోను మరోమారు కలకత్తాలోను బహిరంగసభలు జరుపడానికి కాంగ్రెస్ వారు ప్రయత్నించారు. ఎప్పుడూకూడా అక్రమసంస్థ నిరభ్యంతరముగాను చల్లగానూ కలుసుకోలేదన్న సంగతి అందులో స్పష్టంగా తేలిపోతూనేవుంది. అల్లాంటి ప్రయత్నాలు పోలీసులతో పేచీలకు తెచ్చిపెట్టాయి. ఆసభలని రక్షకభటులు లాఠీచార్జీలు చేసి జనాన్ని చెల్లాచెదురు చేశేశారట. అందులో చాలామంది గాయపడ్డారు కూడాను. అది "అక్రమసంస్థ" అయితే భారతదేశం నాలుగు వైపులనుంచి వేలాది ప్రతినిధులు యెల్లావచ్చారో తెలియదు. ఈరెండుసభలకీ కూడా యు. పి. రాష్ట్రంనుంచి మనుషులు హెచ్చుగా వచ్చి అందులో ప్రధానపాత్రలు వహించారని జవహరులాలుగారు విని చాలాసంతోషపడ్డారు. 1933 వ. సం॥ మార్చి నెలాఖరున జవహరులాలుగారి తల్లి స్వరూపరాణీగారు కూడా కలకత్తా సభకి

వెళ్లాలని పట్టుబట్టి వెళుతూవుంటే మధ్యదారిలో మదన మోహన మాలవ్యా గారూ మొదలైనవారితో సహా ఆమె నిర్బంధింపబడి అసన్‌సోలు జైల్లో కొన్నాళ్ళుంచ బడ్డారట. ఎంతో దుర్బలంగా వుండికూడా, ఆమె అత్యుత్సాహంతో అల్లాసాహసించారని తెలిసి జవహరుగారు చాలా సంతృప్తిపడ్డారు. జైలంటే ఆమెకి తృణ ప్రాయమైంది. ఇదివరకే ఆమె అంతకంటే వేడియైన అగ్నిపరీక్షలను తట్టుకోగలిగారు.

ఆతల్లి, యేకైకపుత్రుడున్నూ, కుమార్తె లిద్దరున్నూ ఆమెకు యిష్టమైన యెందరో ప్రజలూ నిర్బంధకాలిక శిక్షలనే అనుభవిస్తూ వుంటే ఆమెనిర్మానుష్యమైన యింటిలో ఒక్కర్తెయు యుండడం ఆమెకు చాలా బాధకలిగించిందట. స్వరాజ్యోద్యమము అంతజోరుగా సాగకపోయినా సౌమ్యంగా సాగుతూనేఉంది. ఆరోజులలో జవహరు గారి వూహలు యెంతసేపూ విదేశాలమీదకి పరుగులువేస్తూ వున్నాయట. ఆజైల్లోవుండే ఆయనకి వీలైనంతవరకు ఆర్థిక మాంద్యంతో బాధలుపడుతూవున్న ప్రపంచదుర్గతిని చూస్తూ అందుకు నివారణోపాయ మేమిటా? అని ఆలోచిస్తూనే వుండేవారట. అందుకు సంబంధించిన పుస్తకాలు ఆయనకు లభ్యమైనంతవరకూ తెగచదివే శేవారట. చదవగాచదవగా యింకా ఆవిషయంమీద ఆయనకి వుత్సాహశక్తి యెక్కువగా వచ్చిందట. తనసమస్యలూ తన పోరాటాలూ పడుతూన్న భారతదేశంకూడా జాతీయంగానే కాక అంతర్జాతీయంగానూ, ఆర్థికంగానూ, రాజకీయంగాను యావత్ప్రపంచ దేశాలలోనూ తానూ వొకటైనందుకు ఆయన యెంతో సంతోషపడ్డారు. అల్లాంటిపోరాటం జరుగుతూవుంటే ఆయన హృదయంలో కమ్యూనిస్టు సిద్ధాంతంకూడా ప్రవేశించింది.

అంతకు చాలాకాలము పూర్వమే జవహర్‌లాలుగారిని సామ్యవాదసిద్ధాంతము (కమ్యూనిస్టు సిద్ధాంతము) ఆకర్షించే వున్నాయి. రష్యాఅంటే ఆయనకి అభిమాన మెక్కువ. అయినప్పటికీ సోవియట్ రష్యాలో నున్న అనేకవిషయాలు, అనగా వ్యతిరేకాభిప్రాయాలుగల వారిని నిర్దాక్షిణ్యంగా అణచివేయడము, దేశాన్నంతటినీ సైన్యమయం చేయడము, అనేకమైన గొలుసులు నిర్వహించడానికి చేయబడే అక్కడి నూలిన కార్యక్రియలు మొదలైనవంటే మొదటనుంచీ ఆయనకి కిట్టవు కాని స్వేచ్ఛజీవాల ప్రపంచములో దౌర్జన్యాలకీ నిర్బంధాలకీ చోటేమిటి? దౌర్జన్యమే ధనార్జనకి మూలము. క్రమంగా కొన్నాళ్ళకు గాని అది దానికి పునాదియని జవహరుగారు గ్రహించలేదు దౌర్జన్య లేనిదే ధనం అక్కడికాలం నిల్వలేదు. ఆకలిచిచ్చు బాధ ప్రజాసామాన్యాన్ని పీక్కుతింటూండేటప్పుడు రాజకీయ స్వాతంత్ర్యముప్పుంటేమాత్రం యేమిప్రయోజనం?

రెండు వోట్లనూ దౌర్జన్యము సమానంగానే కనిపిస్తోంది. ఆశయాలకి అది స్వతసిద్ధంగా వ్యాపి తీరవలసి వస్తోంది. రష్యావారి దౌర్జన్యం పెద్దదేఅయినా దాన్ని వారు పరస్పర సహకారం కోసమున్నూ, ఆదర్శాల కోసమున్నూ చేయబడే వొక్క చక్కని క్రమము. అంతేగాకుండా జనసామాన్యానికి నిజమైన స్వేచ్ఛని కలిగించడానికిన్నీ జరుపబడుతూవుంది. రష్యా యెన్ని తప్పులు చేసినా లెక్కించరానన్ని కష్టాలవి అనుభవించి యీక్రొత్త క్రమమువైపు అనేక అడుగులను ముందుకు వేసింది. మిగిలిన యూరపు ప్రపంచమూ ఆర్థికమాంద్యంవల్ల సతమతమౌతూ అనేకమైన యిక్కట్లకి గురి అవుతున్నారు. [illegible] వారి [illegible] అభివృద్ధి వెనక్కి పోతోంది. కాని రష్యాలో మాత్రం యీబాధ వారికి లేనేలేదు. ఆ దేశస్థులు మనకళ్ళయెదుటనే వొక్క సౌభాగ్యవంతమైన నవ్య

ప్రపంచాన్ని సృష్టించుకొంటూ ముందుకు సాగుతున్నారు. వారెప్పుడూ లెనిన్ మహాశయుని స్మరించుకొంటూ భావిపురోభివృద్ధికోసమే మెరుగైన కార్యక్రమాలని ఆలోచిస్తూ వుంటారు.

ఇతర దేశాలు ఇంగ్లాండు కాక నిర్వీర్యమైపోయిన పూర్వకాలపు కార్యక్రమాలు అనగా నిరర్థకాలూ, నిష్ప్రయోజనకరాలు అయిన పాత సంస్థలని పునరుద్ధరించుకోవాలని తమ యావచ్ఛక్తులూ ధారపోస్తూవుంటారు. స్వల్పకాలము క్రిందటనే మధ్యాసియా సోవియటు ప్రభుత్వం క్రిందకు చేరి పొందిన గొప్ప గొప్ప అభివృద్ధులు చూస్తే జవహరులాలుగారికి చాలా ఆశ్చర్యం వేసింది. అందుచేతనే ఆయన పూర్తిగా రష్యాని మెచ్చుకొన్నారు. అంధకార బంధురము, విషాదపూరితము అయిన యీ ప్రపంచంలో సోవియటువొకటే ఆదర్శమైనటువంటి సుఖసంతోషాలతో దివ్యకాంతులు విరజిమ్ముతోంది.

సోవియట్ రష్యా విజయంపొందినా పొందలేక పోయినా కమ్యూనిస్టు సిద్ధాంతాని కది కళంకము కాదు జాతీయాంతర్జాతీయ కారణాలచేత రష్యా వారెన్ని తప్పిదాలు చేసినప్పటికిన్నీ, ఎన్నో ప్రయత్నాలలో వారువిఫలాలు పొందినప్పటికిన్నీ లోకమంతా వారిని గర్హించినప్పటికిన్నీ వారి సిద్ధాంతాలు దేశపురోభివృద్ధికి వూహించలేనంత అభివృద్ధిని కలిగించా యన్నది నిర్వివాదాంశము. అయితే రష్యాలో కమ్యూనిజంవల్ల దేశాభివృద్ధి కలిగిందికదా యని మనమందరమూ కూడా యిప్పుడు గుడ్డిగా దాన్ని అనుకరించబోవడము మూర్ఖత్వమనిపించుకొంటుంది. ఎంచేతనంటే దాన్ని వర్తింపజేసే విధానము ఆయాదేశాల పరిస్థితులని బట్టి అందరకూ నప్పదు. భారతదేశంగాని మరే యితరదేశంగాని బోల్షివిక్కుల విజయాలని బట్టిన్నీ, వారు తప్పని సరిగా చేసిన తప్పులని బట్టిన్నీ

మనము సద్భావంతో ఆలోచించుకొంటే నొకగుణపాఠం నేర్చుకోవచ్చును.

తమ దేశానికిచుట్టూవున్న వారంతా తమకి శత్రుకోటి కావడము చేత వారివల్ల యేమిటావో ప్రతిఘటించాల్సిన వాళ్ళు అతివేగంగా అభివృద్ధి జరుపు కోవలసివచ్చింది, ఆవిషయంలో వాళ్ళు కృతకృత్యులైతే. అత్యాల్ప కాలంలో చాలా ముఖ్యంగా అభివృద్ధి చెంది బాగాబలపడ్డారు. వారుదాన్ని నింపాదిగా నింపాదిగా అంచెల వారీగా అమలు పరచు కొంటే గ్రామప్రాంతాల వారికి ఆ కష్టాలు కలగకుండా పోయేవి. నింపాదిగా జరుపుకొంటే వచ్చే కష్టాలెన్నో మరి? అప్పుడింత అభివృద్ధి పొందలేకపోయే వుండుకదా. అప్పుడెన్నో అపహాస్యాలపాలు కూడా కావలసివచ్చి వుండును?

భారత దేశంలో కూడా నొకదానితో నొకటి సంబంధాలన్నీ భూసమస్య, పారిశ్రామిక సమస్య యింకాయిల్లాంటి కొన్ని సమస్యలు ముఖ్యంగా విప్లవమూర్గాన్నే సాధించబడగలవు. లాయిడ్ జార్జిగారు "యుద్ధస్మరణమను" తమగ్రంథంలో వ్రాశినట్లు "అగాధాన్ని రెండుదాటుల్లో దాటేస్తాం" అని అనుకోవడము కంటే తెలివితక్కువ యేదిన్నీ వుండబోదు రష్యా మాటలుంచి "మార్క్సు సిద్ధాంతము, వేదాంతము" అనుగ్రంథాన్ని చదవడంవల్ల జవహారు గారికి అనేకవిషయాలలో అయోమయంగావున్న సందేహాలన్నీ పూర్తిగా విడిపోయాయి. చరిత్రలో ఆయనకొక క్రొత్త అర్థాన్ని స్ఫురింపజేసింది దానిమీద మార్క్సువ్యాఖ్యానం దానిమీద నొక అద్భుతకాంతినిప్రజ్వలించింది. అది అంతానొక ప్రయోజనాన్ని దాన్ని సాధించే మార్గాన్ని సుస్పష్టంజేసింది. దాంట్లో గాంచిన వర్తమానాలలో యెంతో నాశనమూ, దుఃఖమూ యెక్కువగా కలుగుతూ వున్నా, భవిష్యత్తులో మట్టుకు చాలాలాభదాయకంగా వుండేటట్లు కనిపిస్తూ

వుంది. మార్క్సుసిద్ధాంతము శాస్త్రీయసృష్టికిన్నీ, నిరంకుశాభిప్రాయా నికిన్నీ మూ[illegible] కట్టుబడివుండాలనే తప్పనిసరి యెంతమా త్రమూ లేదు. ఆ కారణంచేతనే [illegible] జవహరు లాలుగారికి మార్క్సు సిద్ధాంతము బాగా నచ్చింది.

రష్యాలోనున్నా యితర దేశాలలోనున్నా కూడా అను లులోనున్న కమ్యూనిస్టు పక్షవాదులు ప్రవేశపెట్టిన వెన్నో మార్పులున్నాయి. ఎన్నో అభిప్రాయ భేదాలున్నూ వున్నాయి. నిరంకుశత్వాలున్నూ వున్నాయి. అంతేగాకుండా అందుకు వ్యతిరేకాభి ప్రాయాలు కలవారిపట్ల [illegible] బహిష్కారమున్నూ యదార్థమే. సోవియట్ దేశంలో యీ విధానంవల్ల అత్యద్భుతంగా అభివృద్ధిని కలిగిస్తూవుండేటప్పుడు దాన్ని వ్యతిరేకించినవారందరివల్లా యెప్పటి కైనా గొప్ప ముప్పు కలుగవచ్చుననే అభిప్రాయంతోటే వారల్లా చేసి వున్నారు. అది గర్హించడానికి కారణభూతమౌతోంది.

ప్రపంచాన్నంతనీ ముంచివేసిన ఆర్థికమాంద్యానికి సరియైన కారణాలు వివరించి చెప్పిన దొక్క మార్క్సు సిద్ధాంతమే కని పించింది. మిగిలిన గ్రంథాలన్నీ అయోమయాలూ అధ్వాన్నాలూను. మార్క్సు వొక్కటే సరియైన నిర్ణయం చెప్పింది. జవహరు గారికి ఆనమ్మకం బలమైనకొద్దీ ఆయనలో క్రొత్తభావాలు పుట్టి పెరగనారంభించాయి. దానితోటి కాంగ్రెసువారు ప్రారంభించిన శాసనోల్లంఘనం జయప్రదంగా కొనసాగి లేదన్న విచారము ఆయ నలో తగ్గనారంభించింది. యావత్ప్రపంచము త్వరలో ఆర్థికమాం ద్యాన్ని పోగొట్టుకొని గమ్యస్థానం చేరుకోవాలనీ తహతహపడు తోంది. అందుకై యుద్ధాలు చేస్తే అపారమైన నష్టాలకి గురికావలసి వస్తుందనే భయమున్నూ అందరినీ ఆవరించింది.

అల్లాంటి పరిస్థితిలో భారతజాతీయస్వాతంత్ర్య సమరం చాలా వేగంగా ముందుకు పోతోంది. ఆపుదల యిక్కడ ఎక్కడా లేదు. అది యెక్కడికో మహాప్రస్థానంలోకి పోతోంది. దానికి యీ నిర్బంధాలనేవి వొక మకాము (మజిలీ) గా తోచి మన ప్రజలందరినీ "ముందురాబోయే మహాసంగ్రామంలో ఎప్పుడు దూకుదామా" అని వుద్రేకాన్ని కలిగిస్తోంది అందరూ నవీన భావాలకై కొత్తాలోచనల్లో నిమగ్నులై వున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ సభ్యుల్లో బలహీనమనస్కులంతా తప్పుకున్నారు. ఇక నున్నవారందరూ పటిష్ఠులే వీరందరికీ బలమూ, శక్తి, సహనము, అన్నీ పుష్కలంగా వున్నాయి ఇప్పుడున్నవారందరూ ప్రసన్నహృదయులై యే వున్నారు అని జవహరులాలుగారు ఆలోచిస్తూన్నారు

అందుచేత ఆయన రష్యా, జర్మనీ, ఇంగ్లాండు, అమెరికా, జపాను, చైనా, ఫ్రాన్సు, స్పెయిను, ఇటలీ, మధ్యయూరపులలో జరిగే చరిత్రను గురించి అతిజాగ్రత్తగా చదివి, ప్రస్తుత పరిస్థితుల్లో వాటి ఫలితాలు యెల్లాయెల్లా జరిగాయో జరుగుతున్నాయో అని నిశితంగా వూహించ నారంభించారు. మధ్యమధ్య వాటికి సంభవించిన విషమపరిస్థితులకి కారణాలను అర్థం చేసుకొంటున్నారు. ఆయా దేశస్థులు తమకి సంభవించిన సంక్షోభాన్ని తట్టుకోగలగడానికి చేసిన ప్రయత్నాలని వేరువేరుగానూ విపులంగానూ యెక్కువ పరిశీలనగా పరీక్షించి అర్థంచేసుకో మొదలుపెట్టారు వారందరూ ఆర్థిక రాజకీయ దుస్థితులను యెదుర్కోవడానికని యుద్ధాలు చేయబోవడం, ఆయుద్ధాలకని ఆయుధాలు గాని కా యితర యుద్ధపరికరాలు సమకూర్చుకోవడమూ చూస్తే జవహరుగారికి మన దేశంలో జరిగే జాతిమతవిభేదాలు వాటిని యెదుర్కొనడానికి మనవాళ్లు జరిపే కొట్లాటలు జ్ఞాపకం వచ్చేవట. ఆర్థిక దుస్థితిపోవాలీ అంటె

యుద్ధప్రయత్నాలూ, వాటి పరికరాల నిర్మాణాలు తగ్గించుకొంటే వారికి ఆర్థిక నష్టం ఏర్పడదు. మనలోమనం జాతిమత వైషమ్యాలు తగ్గించే ప్రయత్నాలు మానుకొంటె మనకి ఆర్థిక దుస్థితివల్ల వచ్చే బాధావ్యాధులు అని ఆయన ఆలోచించారు. ఎన్నివిధాల యెంతగా ప్రబోధించినా మనవారు యీ సమస్యను పరిష్కరించడానికి ఐక మత్యం సాధించలేకపోతున్నారు.

యుద్ధాలు ప్రపంచాన్ని నాశనం చేస్తాయి అని అందరికీ తెలిసిన సంగతే అయినప్పటికీ రష్యాగాని, అమెరికాల రాజకీయ దురంధరులంతా యీ సమన్వయానికి రాలేకపోతున్నారు. దీన్ని సరిదిద్దడానికి పెద్దలుకూడా సరైన న్యాయమార్గాన్ని నడవలేక పోతున్నారు. ప్రపంచదుఃఖాలని, పోరాటాలనీ యెల్లామాన్ప వచ్చునా అనే ఆలోచనలోపడి జవహరులాలుగారు కొన్నాళ్లు ఆయన స్వకష్టాలని, జాతీయకష్టాలనీకూడా విస్మరించారట. ప్రపంచమంతా యిలాంటి విప్లవాలతో కొట్టుమిట్టాడుతూవుండే కాలంలోనే తానూ జన్మించి అందులో వొక పాత్రధారియై నటిస్తూ న్నందుకు యెంతో ఉత్సాహాన్ని కలిగివుండేవారట.

మున్ముందు రాబోయే గొప్ప మార్పులలో ప్రపంచములో నొక స్వల్పభాగమైన భారతదేశంలో తాను కూడ నొక కొంత ఫలితాన్ని పొందవలసి యుంటుందని ఆయన భావించారు. రాబోయే పోరాటా లలో ఒకప్పుడు వాటి దౌర్జన్యాలకి గురియై కృంగిపోవలసి వస్తుం దేమోననికూడా ఆయన అనుకున్నారు. భారతీయులు ప్రస్తుతపరి స్థితిలో అధఃపతితులై దారిద్ర్యానికీ బానిస జీవితానికీ అలవాటుపడ్డ వారవడంచేత వారిలోనే తానూ పుట్టి ఆ బాధనూ దారిద్ర్యాన్ని క్రూరత్వాన్ని తట్టుకోలేనేమో అనుకోవడం శోచనీయం, యెంత విద్యాధికుడైననూ, స్త్రీయైనా పురుషుడైనా భారతీయుడై కష్ట

నిష్ఠూరాలకి వెరువకూడదు అని అనుకున్నారు. మరికొందరు మౌనముద్రలు ధరించి కూర్చుంటూ యీ దేశంలో పని నిరాయి తీలను విడిచిపెట్టి కొందరు నీచపు పనులకు, మోసాలకూ వెనుదీయకుండా చేసి పైగా బోకరించడము కూడా అలవాటు చేసుకొన్నారు. అని అనేకమంది అన్నారు. "బొంకనేర్చితేనే గాని రాణింపనెవ్వరా" దన్నట్లు.

వెంటనే ఆయనకి హిట్లరు విజయమూ, ఫ్రాన్స్ కుప్రరు జ్ఞప్తికివచ్చి గుండె గుభిల్లుమంది. మళ్లీ "ఎంతగా ఎదిరి ఎన్నాళ్లు నిల్చింది? అత్యల్పకాలమేగదా" అని సమాధానపరచుకున్నారు. తనలోతనే. మానవప్రయత్నము వృథా అయిపోతుందేమోనని అనుమానించారు అయినా మహాయంత్రము దాని యంతట నది నిరంతరంగ తిరుగుతూవుంటే, అందులో ఒక చిన్న మేకు "నేను తిరుగను" అని జారిపోతేమాత్రము దానికొక లెక్కయా? వెంటనే దాని స్థానంలో మరోదాన్ని బిగించి వేస్తారు. అలాగే మహాకాలప్రవాహానికి ఎవడో ఒకడు ఎదురు తిరిగితేమాత్రం ఏమవుతుంది? అని అనుకున్నారు.

ఏది ఎల్లాగైనా జీవితానికి సంబంధించిన కమ్యూనిస్టు సిద్ధాంతము జవహరుగారికి ఆశనీ సుఖాన్నీ యిచ్చింది దాన్ని మన దేశంలో ఎల్లా ప్రవేశపెట్టాలి? అని పరిపరి విధాల ఆలోచించసాగారు. రాజకీయ స్వాతంత్ర్యమే యింకా సాధించబడలేదు. కాంగ్రెసు నాయకుల దృష్టియింకా జాతీయ తత్వంమీదనే వుండిపోయింది అదీయిదీకూడా ఒకే కాలంలోనే సాధించగలమా? ఒకటొకదాని. తరువాత మరొకటిగానా? అన్నది ప్రశ్న. మన దేశంలో జరుగుతూ వున్న విషయాలు కూడా సాంఘిక సమస్యనే బలవంతంగా ముందుకు తీసుకు వస్తున్నాయి. మరి రాజకీయ స్వాతంత్ర్యాన్ని దానినుంచి

వేరు చేయగల మెల్లాగ? అసాధ్యము. అందుచేత యేవిధినైనా స్వాతంత్ర్యసాధనాంతరాన్నే కమ్యూ నిజాన్ని గురించి పునరాలోచించాలికాని ప్రస్థుతాని కప్రస్తుతం.

మన దేశంలో బ్రిటిషు ప్రభుత్వంవారి తత్వం మనసాంఘికాభివృద్ధిని యెల్లాగైనా భంగపరచాలనే. అందుకు తగినట్లు మనవారిలోకూడా అనేక తెగలవారు మన స్వాతంత్ర్యమును భంగపరచేవుద్దేశంతో బ్రిటిషుప్రభుత్వం ప్రక్కకే చేరి వున్నారు. మాట్లాడితే కుల తత్వాలు గెచ్చుగొడతారు. అదిసహజమే. జవహరులాలుగారికి మట్టుకు మన దేశంలోని వర్గాలు, తరగతులు, అన్నీ స్పష్టంగా తేలిపోవడమే మంచిదని వుంది, కాని అందుకు అందరూ సమ్మతిస్తారా? కొన్ని పెద్ద పట్టణాలలో చాలామంది సనాతన కమ్యూనిస్టులున్నారు. వారుమన జాతీయోద్యమానికి వ్యతిరేకులు. మంచి కట్టుబాటులతో యేర్పడిన లేబరు పార్టీకూడా దృఢంలేని సామ్యవాదంగానే వుండిపోయింది. అందుచేతనే అవి భిన్నాభిన్నాలై ఆర్థికమాంద్యంతో అలమట పడి పోతున్నాయి.

గొప్ప గొప్ప విద్యాధికులలోనూ, ప్రభుత్వాధికారులలో మంచి వివేక జ్ఞానమున్నవారూ కూడా పూర్తిగా కమ్యూనిజం యెలాంటిదో, పూర్తిగా సామ్య వాద మేలాంటిదో అర్థంచేసుకోలేకుండా వున్నారు. ప్రజాస్వామిక తత్వాన్ని బోధించే బ్రెన్ గ్రంథాలూ, మోర్లే, కీత్, మెజినిగ్రంథాలూ చదువుతూ వుండే కాంగ్రెస యువతీ యువకులకూ లభించినప్పుడెల్ల సామ్య వాద సిద్ధాంతాన్ని గురించీ, కమ్యూనిజాన్ని గురించీ, రష్యానుగురించీ యిప్పుడిప్పుడే చదవనారంభించారు. అరక్నపి చదువు వారి అకటా వికటపు ప్రశ్నలకి మనం కాదుగదా ఆబ్రహ్మదేవుడు కూడా సమాధానం చెప్పలేడు.

ఇంక మీరట్ కుట్ర కేసు ప్రజాహృదయాల్లో నూతన భావాలు పుట్టించసాగాయి. ప్రపంచాన్ని ఆవరించిన విషమావస్థ వారిదృష్టికి అగ్గుతగులుతూవుంది. ప్రతీచోటా నూతనపరిశోధనలు బయలు దేరాయి. ప్రస్తుత పరిస్థితులను ప్రశ్నించడము, సవాలు చెయ్య డము, విమర్శించడము ప్రారంభమయ్యాయి. మనస్సుల్లో వారికి కూడా యదార్థపరిణామం గోచరిస్తూవున్నా. ఆత్మవిశ్వాసహీనుల కవి పట్టుటలేదు. కొందరు ఫాసిస్టుపద్ధతులని మెచ్చుకొంటున్నారు. నిర్దుష్టమైన నిర్వచనముగల లక్ష్యము వొక్కరికిని లేకుండావుంది. అందరికీకూడా జాతీయతే ముఖ్యమైన భావంగావుంది. అందుచేత జవహరుగారుకూడా రాజకీయ స్వాతంత్ర్యము సాధింపబడేదాకా జాతీయతనే ప్రధానశక్తిగా చూచుకోనక తప్పదని అనుకొన్నారు. అందుచేతనే భారతదేశంలో కాంగ్రెస్ అన్నిటికంటె ముందంజవేసిన సంస్థ అని అనుకోవలసివచ్చింది. నేటికికూడ అది అచంచలమై అలా గుననే నిల్చివుంది. అది మహాప్రతిష్ఠమైయున్నదికూడాను. గాంధీజీ నాయకత్వంక్రింద అది అప్పటిక 13 యేళ్ళనుంచి ప్రజలలో ఉన్నత మైన ప్రబోధాన్ని పొందుతూవుంది.

దాని లక్ష్యం స్పష్టంగాలేక భూర్జువాలక్ష్యంగానే వున్నప్పటికీ అదియొక ప్రయోజనాన్ని విప్లవరూపంతో సాధిస్తూనేవుంది. దాని వుపయోగమింకా తీరిపోలేదు. ఎప్పటికైనా యీ జాతీయదృష్టి సాంఘికదృష్టిగా మారేవరకూ అది అల్లా వుండనేవుంటుంది. కనక మన భావిపురోభివృద్ధి అంతా దానిమీదనే ఆధారపడివుంది. కనక యిప్పుడు తాను కాంగ్రెసును విడిచిపెట్టడము అంటె తన జాతీయంతనీ నడిపేప్రధానశక్తినుండి విడిపోవడంలాగే కనిపించింది జవహరుగారికి. అల్లాచేయడంలో తమ చేతిలోవుండే దివ్యాయుధాన్ని వ్యర్థంచేసు కొన్నట్లై అవుతుంది. తన శక్తినంతనూ బూడిదపాలు చేసుకొన్న ట్లవుతుంది. అది నిష్ప్రయోజనంకదా?

అయితే కాంగ్రెసు యిప్పటి నిర్మాణాన్నిబట్టి ఆలోచిస్తే యెప్పటికైనా నిశ్చయమైన ప్రయోజనకరమైన సాంఘిక పరిష్కారాన్ని అవలంబిస్తుందా? కనిముందుకు ఆ సమస్యని తీసుకువస్తే తక్షణమే కాంగ్రెసు రెండు ముక్కలు చీలికలై పోకమానదు. అల్లా కాకపోతే చాలమంది ముఖ్యులు దానినుంచి విడిచిపోతారు. సారాంశాలు సుస్పష్టంగాను బహిరంగ క్రమబద్ధమైన వర్గమొకటి స్థాపించబడి సాంఘిక విధానంకోసము నిలబెట్టబడ్తే అల్లా చీలికైనా మనం సమ్మతించవచ్చును. సాంఘిక విధానాన్ని ఆహ్వానించనూవచ్చును. అంతేగాని ముందుగానే మనము తొందరపడి సాంఘికవివాదాన్ని లేవదీస్తిమా "ఉభయభ్రష్టత్వమూ ఉపరిసన్యాసమూ" అన్నట్లవుతుంది.

కాని యిప్పట్లో "కాంగ్రెసు" అంటే "గాంధీ." "గాంధీ" అంటే "కాంగ్రెస్." వారిద్దరికీ అంత అవినాభావపరిస్థితిలో వుంది. ఆయన వాక్కు-వ్యాపక సమ్మోహనాశక్తి అద్భుతంగా వెనకబడి వుంటారు భావించేవాళ్లో. ఆకారణంలో మట్టుకు ఆయన యీ క్రొత్తయుగంలో సాటిలేని విప్లవకారుడుగా వుంటారు. ఆకారణం మాత్రం యెవ్వరి పు హాక ఉండదు. అందుచేత ఆయనని మామూలుప్రమాణాలనిబట్టి విమర్శించడము అసాధ్యము. సాధారణతార్కికసూత్రాలు ఆయనికి పట్టవు. ఆయన స్వాభావికంగా విప్లవకారుడు, భారతరాజకీయ స్వాతంత్ర్యసంపాదనకు బద్ధకంకణుడుగా అనేకము చేసిన కార్యాం సాధించేవరకూ పట్టువదలని విప్లవపాత్రను వహించితీరుతారు. ఉండుండి వాక్కు-మాటలుగా అత్యద్భుతంగా ఆయన ప్రజాశక్తులన్నింటినీ వుద్రేకింపజేస్తాడు. అందుచేత ఆ గీలమీద ఆయనకూడా క్రమంగా సాంఘిక పరమావధివైపు సాగిపోతాడని జవహరుగా రూహించారు.

హిందూదేశంలోనూ, వెలుపలానూ గల శుద్ధకమ్యూనిస్టులు చాలకాలంనుంచి గాంధీగారిని, కాంగ్రెసునూ [illegible] చాలా తీవ్రంగా [illegible]నారంభించారు. కాంగ్రెస్ నాయకులకికూడా వారు చాలా నిర్వోద్దేశాల నాపాదించారు. కాంగ్రెస్ లక్ష్యాన్నిగురించిన సిద్ధాంతసంబంధ విమర్శనలు చాలమట్టుకు సమర్థనంతాలుగానే వున్నాయి. అవిశక్తివంతాలూ, విషయబద్ధాలూ కూడా కావు. తరువాత బయలుదేరిన సంఘటనలు కొంతవరకు వాటిలోని సత్యాన్ని న్యాయాన్ని ఋజువుచేశాయి. సామాన్య భారతరాజకీయ పరిస్థితులని వేర్వేరుగా పరీక్షించి చూస్తే మొదటి కమ్యూనిస్టు విమర్శలు కొన్ని అతురాలా యదార్థములే అయ్యాయి. కాని, వారు తమ సామాన్య సూత్రాలని విడిచిపెట్టి వివరాలలోకి దిగేటప్పటికల్లా తప్పులో కాలేశారు. సంఖ్యలోను, పలుకుబడిలోనూ భారతకమ్యూనిస్టులు చాలా దుర్బలులవడానికి కారణమేమంటే వారు కమ్యూనిజాన్ని గురించిన శాస్త్రజ్ఞానాన్ని వెదజల్లి ప్రజాహృదయాలను చూరగొనడానికి బదులుగా ఎంతసేపూ కాంగ్రెస్ వారిని దూషించడాలలోనే తమ శక్తి నంతనీ వినియోగించారు. అందుచేత [illegible] తిరిగి వారి పీకలు పట్టుకుంది. కమ్యూనిస్టుల్లో చాలమంది లేబర్ నాయకులై, వాళ్ళ వద్ద [illegible] కొన్ని నినాదాలుచేస్తే సరిపోయిందని వారిని తమవైపు త్రిప్పుకోడానికి కాని విద్యార్థిసంఘాలకు [illegible]? ఇప్పుడు భారతదేశంలో [illegible] విద్యార్థి[illegible] అన్ని విప్లవాలకీ కారణాలు [illegible] తెలియును. [illegible] శుద్ధ కమ్యూనిస్టుల ప్రకటనలు [illegible] చాలమంది విద్యార్థులలసి కమ్యూనిజం [illegible] అది [illegible] చేతిలో స్వర్గం చూపించేలాంటిది మాత్రంకాదు. [illegible] తేడా వుంది.

ప్రభుత్వంపైన దాడిచేసి భారత పెట్టుబడిదారులకీ, జమీందారులకీ, పారిశ్రామికులకీ, వర్తకులకీ వారి వారికి కావలసిన హక్కులను సంపాదించిపెట్టడమే కాంగ్రెస్ వారి లక్ష్యమని యీ కమ్యూనిస్టుల అభిప్రాయము. "కాంగ్రెసు వ్యవసాయదారుల యొక్కయు, మధ్యమతరగతిలోని క్రిందితరహా ప్రజలయొక్కయు, పారిశ్రామిక పనివాండ్రయొక్కయు రాజకీయ ఆర్థిక అసంతృప్తిని బొంబాయి, అహమదాబాదు, కలకత్తాలలోని యంత్ర యజమానుల యొక్కయు, లక్షాధికారులయొక్కయు రథములకు కట్టివేయ జూచును. "భారతదేశ పెట్టుబడిదారులు తెరచాటున కూర్చుని ప్రజోద్యమాన్ని ప్రారంభించవలసిందని కాంగ్రెస్ వర్కింగు కమిటీ వారిని ఆదేశిస్తారు. తర్వాత అది చాలా పెద్దదై వుపద్రవకరమైనప్పుడు దాన్ని ఆపివేయవలసిందనో లేక పెడదారిని పట్టించమనో ఆజ్ఞాపిస్తూవుంటారు. అంతేగాని బ్రిటిషువారు వెళ్ళిపోవాలని కాంగ్రెసు వారు నిజంగా కోరరు. ఎంచేతనంటే ఆకలితో మలమలమాడుతూ వుండే ప్రజలని నిరోధించడానికిన్నీ, కొల్లగొట్టించడానికిన్నీ వారి యగత్స్యమోంశో వుంది. భారతదేశ మధ్యతరగతులవారు తమంతట తామే పని చేయుటకసమర్థులమని భావించి బ్రిటిషువారి సాయమున యీ పనులన్నీ సాధిస్తారు." అనిన్నీ యిత్యాదిగా తప్పుడు ప్రచారాలు సాగించి అన్నెము పున్నెము యెరగని యీ పామరజనాన్ని నమ్మించి వారందరినీ దుండగులుగాను, దౌర్జన్యపరులుగానూ తయారు చేశారు.

సమర్థులైన కమ్యూనిస్టులుకూడా అల్లాంటి దుష్ప్రచారాలని విశ్వసించారు. అల్లావిశ్వసించడము చేతనే మన దేశంలో కమ్యూనిస్టులు యెక్కువ అపజయాన్ని పొందారు. భారత జాతీయోద్యమాన్ని అయిరోపాలోని లేబరు ప్రమాణాన్నిబట్టి విమర్శించడము

చేతనే వారికీ దుష్ఫలితాలు కలిగాయి. లేబరునాయకులు తరుచు లేబరు ఉద్యమానికి ద్రోహాలు కలిగిస్తూ ప్రభుత్వము వారికి అనుభవము కనుకనే ఆ పార్టీ శాస్త్రాన్ని భారతదేశానికీ అంటగట్టారు. భారత జాతీయోద్యమము లేబరు ఉద్యమమున్నూ, పేదలయుద్యమమున్నూ కాదని స్పష్టంగా తెలుస్తూనేవుంది. అదిబూర్జువా యుద్యమమని దానిపేరువల్లనే సుస్పష్టమౌతున్నది. ఇంతవరకూ దానిలక్ష్యము రాజకీయ స్వాతంత్ర్యమొక్కటేగాని సాంఘిక క్రమాన్ని మార్చడము మాత్రము యెంతమాత్రముకూ కానేకాదు. అదొక గొప్ప లక్ష్యము కాదనిన్నీ, అంతమాత్రముచేతనే చాలదనిన్నీ, జాతీయ తత్వాన్నే విమర్శించినా విమర్శింపవచ్చును ప్రస్తుతకాలానికది పనికి రాదన్నా అనవచ్చును. కాని కాంగ్రెసు మూలసూత్రాలని అంగీకరిస్తూ భూమి పద్ధతినిన్నీ పెట్టుబడిదారుల పద్ధతినిన్నీ కూలద్రోయడానికి యత్నించడమున్నూ, కాంగ్రెసు నాయకులు ప్రజలను మోసగిస్తున్నారనిన్ని దుష్ప్రచారాలు చేయడము ఎంతైనా సాహస కృత్యము. ఆవిధంగా చేస్తామని వారెన్నడూ యెవ్వరితోనూ కూడా చెప్పియుండలేదు. కాంగ్రెస్ వారిలో కొందరు భూమిపద్ధతినిన్నీ పెట్టుబడి పద్ధతినిన్నీ మార్చవలసి వుంటుందని కోరుతున్నారు. అంతేగానివారు కాంగ్రెస్ అనేపేరుతో మాత్రం యెన్నడూ ఆవిధంగా పోట్లాడజాలరు.

జాతీయోద్యమము ఠీవిగా వ్యాపించాక అందులో కాంగ్రెస్ వారు విదేశీవస్తు బహిష్కారాన్ని, స్వదేశీవస్తు ప్రోత్సాహాన్ని బాగా ప్రబోధించిన కారణంచేత మనదేశంలోని పెద్దపెట్టుబడిదారులు యెక్కువ బాగుపడ్డారు. శాసనోల్లంఘనం ప్రారంభించాక ప్రజలలో పట్టువలయెక్కువై భారతీయపెట్టుబడిదారులు ఇంకా యెక్కువ లాభాలు పొందారు. విదేశీవస్తు వ్యాపారస్తులు బాగా

నష్టి పడ్డారు. అయినప్పటికిన్ని మితవాదులు, ప్రభుత్వ పక్షీయులు, ప్రభుత్వోద్యోగులూ, యే వాదులు కాని వారుమట్టుకు యింకా విదేశీ వస్త్రాల వాడకం మానలేదు. అందుచేత బొంబాయి మిల్లు పరిశ్రమ యజమానుల తో యేకమై వొకసంఘంగా యేర్పడి ''లాంకషైరు'' తో ఒక ఒడంబడిక చేసుకొనడానికిసాహసించారు. అలాంటి అపకారము కాంగ్రెస్ దృష్ట్యానున్నా, అంతకంటేను జాతీయోద్యమం దృష్ట్యానున్నా కూడా పరమద్రోహము. లాంకషైరు వాళ్ళు కూడా ఆమాటనే ప్రకటించారు. ఈ బొంబాయి మిల్లు యజమానుల ప్రతినిధి అసెంబ్లీలో మెంబరుగారు కూడాను. జవహరుగారు వగైరాలంతా జెయిళ్ళనున్నప్పుడు ఆ బొంబాయి ప్రతినిధి మహాశయుడు కాంగ్రెసును, అతివాదులను ఆయన యిష్టము వచ్చినట్లల్లా తూర్పార బట్టాడు, ఎదురు సమాధానం యివ్వగలవారెవ్వరూ లేరు గనుక.

కాంగ్రెసు జాతీయ దృష్ట్యాచూస్తే గత కొన్ని సంవత్సరాల నుండీ భారతదేశంలో పెట్టుబడిదార్లు హద్దూ పద్దూ లేకుండా అవినీతిగా ప్రవర్తించారు. అప్పటికప్పుడు ఒటావావల్ల కొన్ని చిన్నవర్గాలకు లాభాలు కల్గితే కలిగివుండవచ్చును గాని అది భారతదేశ పరిశ్రమలకు మొత్తంమీద చాలా హానికలిగించింది. అందుచేత ఆపరిశ్రమదారులు బ్రిటీషువారివద్ద పెట్టుబడులు తెచ్చుకొని వారికి బానిసలు కావలసిన గతిపట్టింది. అందువలన నష్టము ప్రజలు భరించవలసి వచ్చింది. కాంగ్రెసువారి పోరాటం చాలా జరుగుతూ వుండగా నున్నా వేలకొలది జెయిళ్ళలో నిర్బంధములలో [illegible]నున్నా సమయం కనిపెట్టి యీరాయిబారాలు నడిపబడ్డాయి.

వలసదేశాల వారందరూ యింగ్లండువారి కఠినమైన షరతులకు లోబడేవున్నారు. హిందూదేశం మాత్రమే కొన్ని యేళ్ళనుండి

వాళ్ళకి తగిన గుణపాఠం చెప్పింది. ఇంక మన దేశాన్నుంచి ధనం దోచుకుపోయే ముఖ్యమార్గాలు అరికట్టబడడంచేత ప్రభుత్వం వెండి బంగారాలవర్తకం అనేకొత్తమార్గం కనిపెట్టి ప్రవేశపెట్టారు. దానితో అమాయకప్రజలు తమదగ్గరనుండు వెండిబంగారాలన్ని కొంచెం లాభంవస్తోవుంది కదాయని అమ్మేశారు. అదంతా బ్రిటిషు వారు పోగుచేసుకొని యింగ్లాండుకు రవాణాచేసి మనదేశానికియెన్నటికీ తీరలేనంతగా నష్టం కలిగించారు.

పెద్దపెద్ద జమీందారులున్నూ తాలూకాదారులున్నూ కూడా రౌండుటేబిలు కాన్ఫరెన్సులో కాంగ్రెసుకు పూర్తిగా యెదురు తిరిగారు. శాసనోల్లంఘనాన్ని ప్రవేశపెట్టినప్పుడుకూడా వారు ప్రభుత్వ పక్షాన్నే వున్నట్టు బహిరంగంగా ప్రకటించారు. వారినాయకత్వంలోనే బ్రిటిషువారు అనేకరాష్ట్రాలలో ఆర్డినెన్సులనీ నిర్బంధశాసనాలనీ చేసి అమలు జరప గలిగారు. యు. పి. రాష్ట్రములోని అధికసంఖ్యాకులైన జమీందారు సభ్యులలో యెక్కువమంది శాసనోల్లంఘన ఖైదీల విడుదల విషయంలో వ్యతిరేకంగా వోటుచేశారు.

1921 లోను 1930లోను ప్రజలస్ఫూర్తి యెక్కువకావడం వల్ల గాంధీగారు వుద్యమాన్ని తీవ్రముచేశారనడం చాలాపొరబాటు. దానంతట అదే ఆసంవత్సరాలలో ప్రజానీకంలో గొప్ప సంచలనం కలిగింది. కాని ఆరెండుసార్లూ ప్రజోద్రేకాన్ని పురస్కరించుకొని ఆయనకూడా నడకని జోరుచేశారు. 1921లో ఆయనొక్కడే వుద్యమాన్ని నడిపించారని చెప్పవచ్చు. ఆయనే దాన్ని అసహాయోద్యమంలోకి దింపారు 1930లో మట్టుకు ఆయన ప్రజావాహిని వేగానికి యేమాత్రమూ అడ్డు చెప్పకుండాగా దాని యిష్టమువచ్చినట్లల్లా పోనిచ్చారు. అందుచేతనది తీవ్రప్రత్యక్షకార్య సాధనమై పోయింది. నిజపరిస్థితులు తెలుసుకోకుండగా యెవరనీ విమర్శించ

గూడను. ఆ తెలివితేటలు మరొకరికుండబోదు. జనబాహుళ్యానికా ప్రాతలే నిజమనిపించి వారందరిని తప్పుదారికి త్రిప్పివేస్తాయి. గాంధీగారే కనక సత్యాగ్రహకాలాన, నిజాయితీని అతిక్రమించినట్లయితే కాంగ్రెస్ ఉద్యమానికే ఎనలేని నష్టం కలిగించినవాడై పోతాడు. కోట్లాది భారతీయుల కాయన సత్యదేవత అధినేత. ఆయన మతము ఏమాత్రం గ్రహించగలవాడైనా ఆయన న్యాయముకోసం యెంత తాపత్రయం పడుతున్నాడో తెలుసుకోగల్గుతాడు.

భారతీయ కమ్యూనిస్టులు పెద్దపెద్దపట్నాలలోని పారిశ్రామిక పనివాళ్ళతోమాత్రమే సంబంధం కలిగివున్నారు. బయటి ప్రపంచము వారికేమాత్రమూ తెలియదు. పల్లెటూళ్ళతో వారికెల్లాంటి సంబంధమూ లేదు. పారిశ్రామిక కార్మికులని కర్షకులపిమ్మట నే చూడాలిగాని ముందు కాగూడదు. భారతదేశములోనున్న సమస్య అంతా వ్యవసాయదారులదే. కాంగ్రెస్ సేవకులు పల్లెలనిండా నిండి వున్నారు. సాధారణవ్యవహారాల్లో కాంగ్రెస్ అంటే గొప్పవ్యవసాయక సమస్య అనే అర్థం. వారిఅత్యవసరకోర్కెలు తీరినతర్వాతనే అక్కడక్కడ వ్యవసాయదార్లు విప్లవకారులవుతూ వుంటారు. ముందుముందెప్పుడో పట్నాలకీ, పల్లెలకీనిన్నీ పారిశ్రామిక కార్మికులకీ కర్షకులకీనిన్నీ కూడా ప్రధానసమస్యగా పరిణమించి విజృంభించగలదు అంతేగాని ముందే పట్నాలతోను కార్మికులతోనూ సేవ చేయడం చాలాపొరపాటు.

జవహరులాలుగారికి అనేకమంది కాంగ్రెస్ నాయకులతోనూ, సేవకులతోనూ, కూడా సన్నిహితముండేదట. అంతకంటే యోగ్యులైన స్త్రీ పురుషులనేకమందితో కూడా పరిచయంవుండేది. అయినా ఆయన వారినభిలషించలేదట. అనేకమైన ముఖ్యాంశాలను గురించి వారికీ తనకూ భేదాభిప్రాయాలు కలిగేవట. జవహరుగారికి

స్పష్టంగా కనిపించే అర్థంకూడా వారికేమో అయోమయంగా వుందని ఆయనతో వాదించేవారట. అందుచేత ఆయనకి చాలా చిరాకు వచ్చేదట. అంత తేలికైన అర్థాన్నే వారు గ్రహించలేక పోవడానికి వారేమీ అంత తెలివితక్కువవారుకూడా కారుట. అయినా వారూ తామూ కూడా అనేక లక్ష్యాలమధ్య యోచిస్తూవుండటమే యిందుకు కారణమైయుండవచ్చునని ఆయనఅన్నారు. అల్లాంటి హద్దులను అకస్మాత్తుగా దాటడము ఆయనకి చాలా కష్టమనిపించేది. అన్నిజీవితానికి సంబంధించినవే. అనేకమైన సిద్ధాంతాలు, ఆధ్యాత్మికాలూను. వాటిని క్రమేణా మనమే అప్రయత్నంగా పరిణామం పొంది దాటగలుగుతాము. అందుచేత యితరుల పక్షాలని నిందించడము చాలా పొరబాటున్నూ లాభంలేని పనిన్నీ.

"సామ్యవాదము" అంటే జీవితాన్ని, దానికిసంబంధించిన అనేకసమస్యల్ని వొక విధమైన మానసికదృష్టితో చూడడము అనే అర్థము. అది వట్టి తర్కముకాదు. అనేకంగా యెక్కువైనదే సంప్రదాయాలమీద నున్నూ. శిక్షణపోషణలమీదనున్నూ. భూతవర్తమాన పరిసరఅదృశ్య ప్రభావాలమీదనున్నూ, వాటిమీద ఆధారపడివుండే యితర దృక్పథాలమీదనున్నూ కూడా ఆధారపడి వుంటుంది. కష్టజీవితాన్ని బోధించేకొత్త మార్గాలలో అది మనలని నడిపిస్తూవుంటుంది. తుట్టతుదకది మనమూహించని యేదో మరొక కఠినమార్గాన్ని నడిపిస్తుంది. అదిచాలా కష్టమైనపనే. అయినా ఆ విధానంలో మనసహాయంకూడా కొంత కలిసివుండవచ్చు." అని యీవిధంగా ఆరోజుల్లోకూడాను జవహర్లాలుగారు యెంతోచక తనలోతనే యీవిధంగా తనఆత్మతో పోరాటం సాగించేవారు నిత్యమూను.

మతమంటే యేమిటి?

1932 వ సం॥ సెప్టెంబరు నెల రెండవవారంలో జవహరు లాల్‌గారు నాశకలో నున్న అకస్మాత్తుగా "గాంధీజీ ఆమరణవుపవాసదీక్ష" పట్టారని విన్నారు. అంతవరకు యేదో వొక విధంగా దినాలు ప్రశాంతంగానే గడుపుతూ వచ్చారు జవహరుగారా జెయిల్లో. కాని యిలా ఆకస్మికంగా యీ వార్త చెవిని పడేసరికల్లా ఆయన కొంత సేపు [illegible]పోయారు. కొంతసేపటికి తేరుకొని వెర్రివాలకంగా మాట్లాడ ప్రారంభించారు. కళ్ళవెంబడి సంతతధారగా కన్నీరు గార్చారు. ఏడ్చారు కూడా మరికొంతసేపు. తరవాత పిచ్చివేలా పన, తర్వాత చిరాకు పరాకూ యిత్యాదిగా యెన్నో పరిణామాలు పొందారు. ఆయన సతీమణి అకాలమరణం పొందినప్పుడుగాని, తండ్రిగారు పరమపదించినప్పుడుగాని, మరి యే యప్రియం జరిగినప్పుడుగాని అంత దుఃఖం ఆయన పొందలేదు. తుదకి ఏపని చేయబోయినా చిరాకుమాత్రం కొద్దిరోజులు ఆయన మెదడును విడువలేదు. పిమ్మట మెల్లగా [illegible], మరికొన్నాళ్ళకా మౌనంలోనే తనలో తానే తర్క-వితర్కాలు పడనారంభించారు.

గాంధీజీ యీ వుపవాసవ్రతము యెందుకు ప్రారంభించారు? అందులో అమరణాంతమా? ఇంతకంటే ఘోరమింకొకటుంటుందా? ఇది యెల్లా పరిణమిస్తుందో? దీనివల్ల ఫలిత మేమిటి? చచ్చి సాధించేది యేమిటి? అని వివిధ ప్రశ్నపరంపరలు ఆయన బుర్రను వేడెక్కించేస్తున్నాయి. అయినా ఆయన వొక్కొక్క-దానికే తనలో తానే సమాధానాలు వూహించుకుంటున్నారు. సొమ్మసిలిపోతున్నారు. తిరిగి లేస్తున్నారు, మళ్ళీ ఆలోచిస్తున్నారు. మళ్ళీ పడుతూ లేస్తూ. ఆలోచనమాత్రం దాన్ని గురించే ఎంత యోచించినా తెగదు, ముడిపడదు. కాని అనుకోవడం మానగలడా,

బ్రిటిషు ప్రధానమంత్రి రామ్సేమాక్డొనాల్డుగారు వొక కొత్త, యెత్తుయెత్తి షెడ్యూల్డు తెగలవారినందరిని తమనైపు త్రిప్పుకోవడానికని దానికి "కమ్యూనల్ అవార్డు" అని పేరుపెట్టారు. అంటే షెడ్యూల్డు తెగలవారికి అసెంబ్లీలో ప్రత్యేకంగా వొక నియోజక వర్గాన్ని యిచ్చారు. అల్లాచేస్తే యిదివరకే క్రైస్తవమతాన్ని స్వీకరించి ఆచరిస్తూవున్న ఆ తెగలవారందరితో మేమే వుద్ధరించి వర్తిస్తున్నా భారతీయులేమో అణగద్రొక్కుతూ వున్నట్లూ వారు షెడ్యూల్డు జాతులువారు భావించి భారత జాతీయతని వ్యతిరేకించి ప్రభుత్వపక్షాన్ని బలపరుస్తారనిన్నీ ఊహించి.

"నువ్వో" అంటే నోకలిపోటని అర్థం తెలియనివా రుంటారా? అందులోనూ ఆవలిస్తే పేగులు లెక్కపెట్టే గాంధీజీకా దాని అంతర్యం తెలియకపోవడానికి? ఆయన యిదివరకే హిందువు లందరినీ "అంటరానితనం" నిర్మూలించాలనిన్నీ, అవర్ణ సవర్ణ భేదం లేకుండా అంతా ఐకమత్యంగా ఐక్యకంఠంతో స్వాతంత్ర్యాన్ని కోరితే తక్షణమే అది చేకూరుతుంది అని బోధిస్తూ హరిజనులను ఆయన ఆదరిస్తూ, మనచే ఆదరింపజేస్తూ వారికీ మనకీ మధ్య భేదభావాలు తొలగిపోయి మైత్రి కలుగుతూ కలుగుతూవుండే సందిగ్ధసమయంలో రామ్సేమాక్డొనాల్డు గారు చేసిన పన్నాగాన్ని నిరశిస్తూ "మాలో మరింత వైషమ్యాలు పుట్టించి యిల్లావ్యక్తీకరణ చేయడం భావ్యంకా"దని నిరశిస్తూ బ్రిటిషు ప్రధానికి లేఖలు వ్రాస్తే వారు బుద్ధిపూర్వకంగా చేసినపనే కనుక వారు దాన్ని (ఆ కమ్యూనల్ అవార్డును) ఉపసంహరించకపోగా గాంధీజీయిప్పుడు "ఆమరణోపవాస దీక్ష" పట్టారు. దానితో ప్రజలందరూ గగ్గోలుపడిపోతున్నారు బయట జైల్లో జవహరుగారు పరిపరి విధాల తహతహలాడిపోతూ యిల్లా అనుకొంటున్నారు తమలో,

"ప్రజలనందరినీ హింసలగొట్టడానికి ఆయనవద్ద యెంతశక్తి వుంది? ఇప్పుడు ఆమరణోపవాసదీక్ష పట్టినందు వల్ల కొంతలో తానే సేపు తేలిపోవాలని ఆయన ఉద్దేశమై యున్నది. తీరా యిది యెటుగోని యెటువస్తుందో? ఇప్పుడు నన్ను ఏ కారాగారంలో ముంచి వేశారే? ఏం చేయ్యను? ఏమీ తోచనా తెన్నూ కనుపించదే? ఈ దుష్ఫలితం విషమించిపోతే ఎటువంటి ఫలితాలు లాలోచిస్తూవుంటే నా గుండె జేజారైపోతోందే? సంకల్పము కృంగిపోతోందే? ఎంత సాహసం చేశావు తుదకు? ఆయనను యీ లోకంలో మళ్లీ చూచు కొనే యోగం లేదా నాకు? ఏనాడు క్రితమెప్పుడో ఆయన యింగ్లండు వెళ్ళేటప్పుడు చూచిన చూపే కడసారమా? ఎంతస్వల్ప సమస్యకి యెంత త్యాగం చేస్తున్నారు? ఆత్మబలిదానమేనా? ఇందులో ఆయన అంతరించిపోతే యిక స్వాతంత్ర్యోద్యమం గతియేమి కావాలి? తాత్కాలికముగానైనా ప్రధాన సమస్యలన్నీ అణగంటిపోవా?

బాపూజీచర్య చూస్తే చాలా వింతగా తోస్తుంది. కమ్యూనల్ అవార్డు ప్రభుత్వం తయారుచేస్తున్న సంగతి తెలియగానే దాన్ని అభ్యంతరం పెట్టక పూర్తిగా తయారుచేసి ప్రకటించిన తర్వాత తాను యీవిధంగా నిరసన చూపెట్టితే లోకం మేమనుకొంటుంది. ముందు కొంతవరకూ తానుకూడా ఆమోదించినట్లున్నా తుదకందులో తన కసమ్మతమైనవిషయాలుండటంచేత నిరసన చేసినట్లున్నా అర్థంకాదా? ఈ నిరాహారదీక్ష అసహాయోద్యమంతోటిగాని, శాసనోల్లంఘనం తోటిగాని సమన్వయమౌతుందా? మొదటినుంచి బ్రహ్మాండమైన త్యాగాలతోటిన్నీ ధైర్యసాహస కృత్యాలతోటిన్నీ యింత వరకూ తీసుకువచ్చిన యీ వుద్యమమంతా యిప్పుడు గంగపాలు కావలసిన దేనా? ఇంతవింతలైన మహానాయకులంతా యింక శోకము చుకుపోవలసిన దేనా? ఒక రాజకీయ సమస్యని హేతువిరుద్ధమైన మత

విషయికముగా చూడడం అసందర్భము కాదా? ఆయన మాటిమాటి కినీ భగవంతుడంటూ భగవదేచ్ఛ అంటూ అనడము చూస్తే నాకు చాలచిరాకుగా నేవగింపుగానవచ్చింది. అల్లాంటి పిచ్చినమ్మకాలున్న మనుష్యులు చేసేపనులిల్లాగే భగ్నమైపోతూవుంటాయి తుట్టతుదకి'' అని అనేకవిధాల తనలోనే తర్కవితర్కాలు పడ్డారు జవహరు లాలు.

కష్టించి మేలెంచమన్నట్టు వొకవేళగాంధీజీ యీదీక్షలో నిర్యాణంపొందినట్టయితే భారతదేశం గతియెల్లాగుంటుంది? దాని రాజకీయాలగతియేమిటి? ఇదంతా చూస్తే భవిష్యత్తు దుఃఖమ యంగా పరిణమించేటట్టున్నా అంతా శూన్యంగావుండేటట్టున్నా నామనోదృష్టికిగోచరించి, నాగంభీరహృదయమంతా కల్లోలితమౌ తోంది. చూడగా చూడగా నా మనస్సుకి నిరాశగోచరించి నా బుద్ధిని వికలముచేస్తోంది. వొకప్పుడెంతో ప్రేమాస్పదుడైన నాపితృ తుల్యుడుగాంధీజీ యందునాకప్పుడు మహాక్రోధము జ్వలితమైనాహృద యాన్ని దహించేస్తూవుంది. ఏమి చేయుటకు నంతాయు వధ్యాన్న ముగా కనిపిస్తోంది,'' అంటూ చాలాకోపోద్రేకముతో తన చిత్తాను సారంగా తలపోశాడు జవహరులాలుగారు.

తరువాత నాలుగు మూడు రోజులకి ఆయన మనస్సు శాంతిం చింది. ఉద్రేకాలన్నీ వాటంతటవే అణిగిపోయాయి. అప్పుడు ప్రశాం తంగా మళ్లీగాంధీజీ పూనిన దీక్షనుగురించి పునరాలోచన సాగించాడు. పరిణామాలు యిదివరకనుకొన్నట్లు తోచలేదు. అన్నీ సత్ఫలితాల నిచ్చేటట్టే ద్యోతకమయ్యాయి. ఆమహానుభావుని హృదయం తెలుసుకోడానికి ఎంతవాళ్లంగాడా శక్యంకాదు, మంచి అదనుచూచి వొక్కొక్క అద్భుతచర్యను ప్రారంభిస్తారు. ఆయన వొక యింద్రజాలికుని వంటివాడు. ఇప్పుడు ఉపవాసదీక్ష

ఒప్పందమా [illegible]? మెక్డొనాల్డ్ అవార్డు రద్దు నిమిత్తమా? అంటే ఉభయ కారకమూ అని చెప్పవచ్చు. భారత జాతీయ పిత [illegible] మహాత్ముని స్వాతంత్ర్య సమరపు సారథ్యము భారత జాతిలోని హరిజనులను ప్రత్యేకం వారు ఎంచి మాపి తమనంకనులా [illegible] గా ప్రత్యేకోవలసిందేనా? "మీరు అంటరాని [illegible] వారు మరికొంత మైపోతారు, కన్నతల్లి మాంది దూరమైపోయినట్టు. ఇక స్వరాజ్యమెన్నటికైనా వస్తుందని అనుకోడానికైనా [illegible] వుందా?

మా యిప్పటి అంటరాని త్యాగపురుషులు జాత్యుద్ధరణకోసం. "హరిజనులని మనలో కలుపుకోండి" అని పాంచ జన్యాన్ని పూరిస్తూ వుంటే వింటుంటే నిజంగా భారతీయుడేకాడు. [illegible] ప్రమాదాయం. హరిజనులని మనతో సమానంగా [illegible] వాళ్ళు మాకు ప్రత్యేకనియోజకవర్గాన్ని [illegible] దేశమంతటినుంచి విడదీద్దామనే దుర్బుద్ధితో ప్రభుత్వం [illegible] "మాకక్కర లేదు. మామంచి చెడ్డలు మాలోనే [illegible] "అని వాళ్ళు ముఖం మీద గుద్ది చెప్పినప్పుడు మెక్డొనాల్డ్ అవార్డు రద్దు కాక యేమౌతుంది. అనిలోలోపల [illegible] పన్నిన మెత్తు. ఒకవేళ వాళ్ళూ పిల్లా కూడా మొండికేస్తే [illegible], నిరాహారదీక్షతో బాపు ఆత్మబలిదానమైపోతే అదే గాంధులా పేలి యావల్లో కాస్త గగ్గోలెత్తించి వేయదూ? ఎల్లాగైనా విజయమే "అస్సైనాగో దానమే యిస్సైనాగో దానమే" అన్నట్టు. అని ఆయన అద్భుతశక్తికి అబ్బురపడ్డాడు నెహ్రూజీ.

ఇల్లామరి నాలుగైదు రోజులు గడచి పోయే సరికల్లా దేశమంతటా అద్భుతమైన ప్రబోధం గలిగినట్లూ, హిందూసంఘంలో

గొప్ప సంచలనంబయలుదేరి అంగాంగాలను ఒక నవ యుత్సాహం పెల్లుబుకివచ్చినట్లు సమాచారాలు తెలిశాయి నెహ్రూకి. ఇంక అస్పృశ్యత అంతరించి పోతోంది అని గ్రహించాడు. "ఎక్కడో ఎరవాడ జెయిల్లో వున్న ఒక బక్క ముసలాయన పేల్చిన "బాంబు" ఎంత అవరించేసింది దేశాన్ని!" అని అనుకున్నాడు. ప్రజాహృదాయాన్ని కదలించే తీగలు ఎక్కడ వున్నాయో ఎలా నొక్కాలో ఆయనకి తెలిసినట్లుగా ఇంకెవరికి తెలియదనుకొన్నాడు. ఆయన చాతుర్యానికి మెచ్చుకొన్నాడు.

ఇంతలో మరి రెండు మూడు రోజుల్లో గాంధీ దగ్గరనుంచి నెహ్రూకి ఒక తంతి వచ్చింది. ఆయన్ని విడిచి పెట్టిన యిన్నాళ్లకీ యిదే ఆయన వద్దనుంచి వచ్చిన సందేశం. అందులో యీ క్రింది విధంగా వుంది.

" ఈ అన్నీ సంక్షోభదినాలలోనూ నీవు నా మనస్సులో ఎదురుగానే కనిపిస్తున్నావు నీయభిప్రాయం తెలిసి కోవాలని ఆత్రపడుతున్నాను. నీఅభిప్రాయమను నాకెంత అమూల్యమోనీకే తెలుసును. ఇందుకమలారినీ, స్వరూప బిడ్డలు నాచెంతను ఆనందంగావుంది. ఆమె పోరాటలు పెంచుతోంది. నేను చాలా ఆరోగ్యంగావున్నను. తిరిగితంతి ద్వారా జవాబుయివ్వాలి – ప్రేమ."

అదిచూచుకొని ఆనంద బాష్పాలు చిందించుకొని కన్నీళ్లు తుడుచు కొన్నాడు నెహ్రూ. "ఆహా! ఆమహానుభావుడు ఉపవాసాల్లో పడివున్నా నామీదమాత్రం, నా చెల్లెళ్ళ వాళ్ళ పిల్లలు ఆయన విషయంలో వచ్చిన సంగతీ, యిందిర పోరాటలు చేస్తున్న సంగతిలాంటి స్వల్ప విషయాల్లోకూడా ఆయనకున్న శ్రద్ధ కచ్చితంగా వుంది. అది వారి స్వభావవిశేషమను కొన్నాడు. ఏమన్నాడే ప్రత్యేక నియోజక వర్గం విషయమైనా ఒక ప్రత్యేక వొడంబడిక జరిగినట్లు కూడా

తెలిసి "గ్రీకు శ్రుడా!" అనుకొన్నాను. తిరిగి గాంధీజీకి తంతి ద్వారా ప్రత్యుత్తరమివ్వడానికి జైలు అధికారి సమ్మతించడంచేత ఆయనకు యీక్రింది విధంగా వ్రాశారు.

మీరు పంపించిన తంతిని, పూనా ఒడంబడిక కుదిరిందన్న సంగతిన్నీ నాకు చేరి నేను చాలా ఆనందించాను. అవి నాకు మనశ్శాంతినిచ్చాయి. మీరు ఉపవాసదీక్ష పట్టారని తెలిసినప్పుడు మాత్రం చాలా గాబరా పడిపోయాను. మనస్సంక్షోభమే కాకుండా మనోవైకల్యం కూడా కల్గించింది. కాని చివరకి ఉత్సాహాన్ని కలిగించాయి, నామనస్సున్నూ శాంతించింది. అణగద్రొక్కబడి పీడింపబడేవారి కోసం యెంత త్యాగం చేసినా చేయవలసినదే అని నాకిప్పుడు బోధపడింది. అత్యధమస్థితిలో నున్నవారి స్వాతంత్ర్యాన్ని బట్టే దేశస్వాతంత్ర్యాన్ని చూచుకోవాలి. అయిన మన స్వాతంత్ర్య లక్ష్యం యితర సమస్యల వల్ల మరుగు పడిపోకుండా చూచుకోవాలి. మతదృష్టిలోనుంచి నేను విమర్శించే శక్తిగల వాడను కాను. ఇతరులు మీ పద్ధతులని కొల్లగొట్టుతారేమోనని భయపడుతున్నాను. మీవంటి మైంద్రజాలకునికి సలహా చెప్పగల పాటివాడను కాను.— ప్రేమ". అని వ్రాసి పంపారు.

పూనాలో సమావేశమైన వారందరూ ఒడంబడిక మీద సంతకాలు చేశారు. రామ్సే మెక్డొనాల్డు దానిని ఆమోదించి ఆయన చేసిన వెనుకటి అవార్డును ఆ ఒడంబడిక ప్రకారం మార్పు చేశారు. దానితో గాంధీజీ వుపవాస దీక్ష విరమింపబడింది. అట్లాంటి ఒడంబడికలూ అగ్రిమెంటులూ అంటే జవహరుకు చాలా చిరాకు. కాని పూనా ఒడంబడిక మాత్రం ఆయనకు బాగా నచ్చింది.

ఉద్రేకాలు చల్లారాయి. జెయిలు కృత్యాలు యథాప్రకారం జరిగిపోతున్నాయి. హరిజనోద్యమాన్ని గురించిన్నీ, జెయిల్లోనుండి

గాంధీ నడిపే చర్యలని గురించిన్నీ ఎప్పటి వార్తలప్పుడే అందుతు న్నాయి. అయినా అవి జవహరు కంతగా రుచించ లేదట. అస్పృ శ్యతనంత మొండస్తూ, దురదృష్ట వంతులైన నిమ్న జాతుల మాట తలపెట్టక పోవడం శోచనీయ మనిపించింది. దాన్ని గురించి మళ్లీ దేశంలో అలజడి చెలరేగింది. అదీ వొకందుకు మంచిదే. అది వాడం బడికవల్ల గాకపోయినా ప్రజల సంగ్రామోత్సాహం చేతనే బయలు దేరింది. అదీముఖ్యావసర మే కానిదానివల్ల శాసనోల్లంఘునానికి దెబ్బ తగులుతోంది దేశదృష్టి అంతా యితర సమస్యల మీదకి మళ్లింది. కాంగ్రెస్ వర్కరు లంతా హరిజనోద్ధరణకు పూనుకొ న్నారు. వారంతా యేగందరగోళమూ రాని శాంతమైన యీ పనిలో ప్రవేశించాలని వుత్సాహ పడ్డారు. జీవుడు సుఖాన్ని కోరడం సహజం. ఎప్పుడూ యిల్లూ వాకిలీ, ఆలీబిడ్డలూ లేకుండా తీవ్ర బాధలు పడుతూ వుండడమూ కష్టమే కాని యిల్లాంటి యితర సమస్యల పరిష్కారానికే అంతా పనిచేస్తూవుంటే ప్రధానసమస్యకి భంగంవస్తుందేమోనన్న భయం నెహ్రూకి. అయినాయింకా అక్కడక్కడ శాసనోల్లంఘునం జరుగుతూనేవుంది 1933 మార్చి ఏప్రియ లులలో కలకత్తా కాంగ్రెస్ లాంటి మహాజనసముద్రంతో కూడిన వుత్సవాలు జరుగుతూనేవున్నాయి. గాంధీజీ యెరవాడ జెయిల్లో వున్నారు. అయినా నాయకులని కలుసుకోడానిక్, హరిజనోద్ధారణ సందేశాలివ్వడానికీ ప్రభుత్వం ఆయనకి సౌకర్యాలు కలిగించింది. అందుచేత ఆయన యేమీబాధ పడడం లేదు. కాని యివన్నీ జవహరును నిరుత్సాహ పరుపసాగాయి.

అటుపిమ్మట 1933 వ సం॥ మేనెల మొదటివారంలో గాంధీ గారు మళ్లీ యిరవై యొక్కరోజుల ఉపవాసదీక్షని మొదలుపెట్టారు. ఈసంగతి విన్నప్పుడుకూడా జవహరుగారు కొంచెం వ్యధ చెందారు

కాని [illegible] ఇది ఆయనను యేదో వొక [illegible] భావించారు. ఈ ప్రతిజ్ఞనికూడా ప్రారంభించే ముందు [illegible] ప్రకటించగానే ఆయన మిత్రులు కొందరు మాన [illegible] కాని అల్లా వ్రాయడం జవహరుకు నచ్చ [illegible] ఒండా యెదుకు దిగుతారని. అప్పుడు [illegible] ముఖుగా తనే వ్యతిరేకము చెప్పియుంకునట. మరి [illegible] ఆగితే తనకి కోపమెందుకో? గాంధీగారి [illegible] జవహరుకు ప్రియమైన అమూల్యాం. ఆయన వుద్దేశానికి వ్యతిరేక [illegible] మహాపరాధంగా భావించారు. అది యెల్లాంటి [illegible] గాంధీ యేకవింశతి దినోపవాసదీక్ష ప్రారంభించినప్పుడు ఆయన వ్యక్తిగతవిషయము కనుక దానికెవరూ అభ్యంతరం చెప్పరాదని తోచింది.

ఈ యుపవాస ప్రారంభానికి కొద్దిదినాలు ముందు గాంధీగారు [illegible] జాబు వ్రాశారట అందుకు యేమి జవాబు వ్రాయాలో శ్రేయముగా తెలియక తబ్బిబ్బుపోయి కొంత సేపటికి [illegible] సమాధానమిచ్చారట.

"మీ జాబు చేరింది. నా గ్రహింపుకందని విషయాన్ని గురించి నేనేమీ చెప్పలేను. నాకు [illegible] దేశంలో మీరొక్కరే మార్గదర్శ [illegible] అక్కడక్కడ [illegible] నడుస్తూన్నట్టు మీ యాదేశాన్ననుసరించి [illegible] యత్నిస్తున్నాను. అయినా అక్కడక్కడ [illegible] కొన్నాళ్లు [illegible]. పర్యవసానా లెల్లా జరిగినా నేను మీ [illegible] ప్రేమతో [illegible] నా మనసు-నా ప్రేమ యెప్పుడూ మీ మీదనే వుంటుంది.

గాంధీగారు చేసే చర్యలు మీద తనకయిష్టమున్నా, ఆయన మనసుకు కష్టం కలిగించకూడదనిన్నీ కూడా వుంటాయి జవహరు మన

స్సులో. ఈ రెండు విరుద్ధభావాల మధ్య జవహరు సతమతమౌతూ వుంటారు. గాంధీగారికి ప్రోత్సాహపూర్వకమైన సమాధానం పంప లేకపోయానని చింతించారు. గాంధీకి యిప్పుడొక అగ్నిపరీక్షకి సంసిద్ధులైవున్నారు. అందుకు ఆయనకి ప్రోత్సాహ వచనాలు చెప్పాలి కాని పిరికిమాటలు చెప్పకూడదు. నూతపులకది స్వల్పవిషయం గానే కనిపించినా దాన్ని లోకప్పుడాయన గొప్పతోపంగా భావించవచ్చు. యిరవైయొక్క దినాలుపవసించి బ్రతకగలిగె దాని కాయన శక్తి యావత్తూ వినియోగించాలి. అందులో ఆయన నిగ్రహించగలిగినా లేక నిర్యాణమే పొందినా రెంటికి మనము సమ్మతించే వుండాలి ధైర్యంగా. కనుక మనసుపట్టలేక జవహరుగారు గాంధీకి మరొక తంతిపంపారు, ఈవిధంగా వ్రాశి.

"మీరిప్పుడొక భయంకరమైన సాహసాన్ని ప్రారంభిస్తూన్నారు. అందుచేత నా ప్రేమాభినందనాలను మీకు పంపుతూన్నాను. ఫలితమేమైనా మీరు వెరువవద్దు జయము మన దేనని నేను [illegible] శుద్ధిగా భావిస్తున్నానని [illegible]."

ఆయన ఉపవాసదీక్షలో జయం పొందారు. దాన్ని ప్రారంభించిననాడే ప్రభుత్వం [illegible] యిలనుంచి ఆయన్ని విడిచిపెట్టింది. గాంధీగారి సలహామీద శాసనోల్లంఘనోద్యమం [illegible] [illegible] తాత్కాలికం నిలిపివేయబడ్డది. ఉపవాస [illegible] [illegible] మైన గొప్ప ప్రబోధం దేశమం[illegible] [illegible]. [illegible] రాజకీయపు శక్తుల్లో వొకటిగా [illegible] [illegible] జవహరుకు సందేహం ఆశ్చర్యంకూడా కలి[illegible] [illegible] [illegible] తానుకూడా [illegible] డైన గాంధీవైపు భక్తివిశ్వా[illegible] [illegible] చూపింది. ఆయన కూడా ఒకదానివెంబడి [illegible] [illegible] [illegible]లు చేసి [illegible]స్వప్రకృతి నిపారించి, స్వరాజ్యాన్ని సంపాదిస్తానని [illegible] విశ్వాసంతో వున్నారు

జనులంతాను. నాయకులు, వర్కరులు, ప్రజలూకూడా నిమ్మకు నీరోత్తినట్టూరుకొన్నారు, ఎక్కడివారక్కడే. గాంధీజీకూడా మెదిపి హెచ్చరించనూలేదు. ఆయన యెంతసేపు "త్యాగం, పవిత్రత" అనే పదేపదే వాడుతున్నారు. గాంధీయెడల నెహ్రూకి యెంత ప్రేమవున్నా, మానసికంగామాత్రం ఆయనకి దవుదవ్వులకి పోతూన్నట్టు భావిస్తూన్నారు జవహరు. రాజకీయ కార్యకలాపాల్లో గాంధీజీ యెన్నోసార్లు తన ఆత్మప్రబోధమార్గాన్నే నడచిపోతున్నాడు. కార్యాచరణముగు ఆయనకు అద్భుతశక్తివుంది. ఒక జాతికి శిక్షణ నివ్వడానికి విశ్వాస మొక్కటే సరియైనదా? దానివల్ల మొదట మంచి ఫలితమిచ్చినట్లు కనిపించినా, తుదికెల్లా పరిణమిస్తుందో?" అని జవహరుకు సందేహం.

స్వార్జత్వం మీదా, సంఘర్షణ మీదా నిర్మించిన సాంఘిక క్రమాన్ని ఆయన (గాంధీజీ) యెల్లా అంగీకరిస్తాడో జవహరుగారికి అనూహ్యంగావుండి తనలో సంఘర్షణ బయలుదేరింది. ఒకదానికొకటి విరుద్ధాలైన రెండు ధర్మాలాయన్ని వేధిస్తున్నాయి. తనకి జైలు శిక్ష పూర్తికానక్షణంలోనే తన్నెన్నో కష్టాలెదురొక్కంటా యని ఆయన నిశ్చయించుకొన్నారు. ఆయన తను యిల్లూ వాకిలి ఆలుబిడ్డలూ లేనివానివలె యేకాకి అయిపోతానని అనుకొన్నారు. ఇంతకాలమూ తాను సేవించిన భారతదేశమిప్పుడొక వింత దేశముగా కనిపిస్తోందాయనకి. తన దేశస్థులేమనుకొంటున్నారో గ్రహించలేక పోతున్నారు. తనకూ తన సన్నిహితులకు మధ్యనొక అగోచరమైన గట్టిగోడ అడ్డువున్నట్టు తోచింది. దానినెల్లా దాటాలో బోధపడక నున్నా, శక్తిచాలకనున్నా తనలో తనే కృంగిపోతున్నారు. భారతీయులంతా ఎక్కడో పురాణయుగంలో వున్నట్టు గోచరించింది. ఆధునిక ప్రపంచానికీ వారికీ కొన్నివేల సంవత్సరాల దూరమున్నట్టుంది.

నశించేదివొకటిన్నీ, అందులో జన్మించడానికి మానవమాత్రుడికి శక్తిచాలనిది మంొకటిన్నీ అయిన యీ రెండు లోకాలలోను అనుమానిస్తూ తాను తలదాచుకోడానికెక్కడా తావు లేదనుకొంటున్నాడాయన. అన్ని దేశాలకంటె హిందూదేశం యెక్కువ మత ప్రశస్థికలది. హిందువులు, సిక్కులు, ముసల్మానులు యింకా యెన్నో మతాలవారూ తమతమ మత నమ్మకాలకి గర్వాలు పొందుతూ సమయాలువస్తే బుర్రలు పగలగొట్టుకుంటున్నారు, తమ తమ మతసత్యాలని ఋజువుచేసుకోడానికి. ఇల్లాగే అక్కడక్కడ యితర దేశాల్లోకూడా చేసే మతప్రదర్శనాలు చూస్తే తనకి చాలా భయమేవేసిందట. ''మతము'' అంటే జవహరుకు యెంతమాత్రమూ కిట్టనిమాట. ఆయన దాన్ని పూర్తిగా బహిష్కరించారు. అది వొక గుడ్డినమ్మకమంటారు. మతాన్ని పట్టుకు ప్రాకులాడేవాళ్లు యెప్పుడూ వెనుకముఖము, పిడివాదము, మొండిపట్టు, పిచ్చినమ్మకం, యితరులని పీడించటము, స్వార్థప్రయోజనాలని కాపాడుకోవడమూ చేస్తూవుంటారు. అయినప్పటికీ అందులో వీటన్నింటికీ భిన్నమైనదిన్నీ, మానవుని ఆంతరంగికమైన ఆక్రోశాన్ని తీర్చేదిన్నీ మరొక యద్భుత శక్తి యేదో వుందని ఆయనకి తెలుసునట! అంతేకాదు. అది అసంఖ్యాకమైన దుఃఖాలని పోకార్చి శాంతిని, శాశ్వతసుఖాన్ని యిస్తుందనిన్నీ ఆయనకి తెలుసునట! అది సమగ్రంగా తెలుసుకొని త్రికరణశుద్ధిగా ఆచరించేవారికే మతంకాని ఏదో వొక మతంలో పుట్టాం ఒక జాతిలో జన్మించాం అంటూ ఏమీ తెలుసుకొనకుండా ''నామతం గొప్పది. వాళ్ళమతాలు చెడ్డవి.'' అంటూ పిచ్చినమ్మకాలతో కుతర్కాలు చేశేవాళ్ళకే మతమైతేనేమి? అసలు మతమెందుకు? అదేమిటో తెలియదు, తెలిసికొనే శక్తీలేదు, ''నాది గొప్పది, నాది గొప్పది. అంటే, ఏది నాదన్నది? ఆ తెలియనితవమే

గాక, అందుకే మత ప్రసక్తులు పెడిచిపెట్టండన్నారు జవహరుగారు. ఆయన యింకా యిల్లాగన్నారు. "అశాంతి" అనే సముద్రకెరటాల దెబ్బలనుండి తప్పించుకోడానికి ఆ సముద్రంలో మునగడమే వుపాయమా? అల్లా ఎంతసేపుంటాము? ఉక్కిరిబిక్కిరై చావక లేక త్వరగా పొడ్డెక్కడం వుపాయమా? మహాత్ములైన కొందరివిషయంలో మాత్రం అది నిశ్చయంగా వీటి అన్నింటికీ అతీతమైనదే.

బలవంతమైన కట్టుబాట్లతో కూడుకొన్న యేమతమైనా, పూర్వం యెల్లాగుండినా, ప్రస్తుతకాలంలో మట్టుకు వొకమృతకళేబరంవంటిదే? జి. కె. చెస్టరు అనే మహాశయుడు చెప్పినట్లు. దీనిలోని ఆత్మపదార్థం పూర్తిగామాయమై పోయింది. దానికి కేవలం భిన్నరూపమైన మరొక యితరపదార్థంతో నది నిండింప బడడంచేత దాని ఆకారం మాత్రం మిగిలింది. ఒకవేళ అందులో విలువగల దేమైనా కొంత మిగిలివున్నా యితర విషపదార్థాలతో కప్పబడివుంది. మన ప్రాచ్యమతాలకిన్నీ, పాశ్చాత్యమతాలకీకూడా ప్రస్తుతకాలంలో యిల్లాంటిదుస్థితే పట్టినట్లు కనిపిస్తోంది. నిజమైన అర్థంచెబితే యింగ్లీషువారి చర్చిమతమే యేకోశాన్ని చూచినా మతమే కాదది, అదే యిందుకొక నిదర్శనం. ఆచర్చిమతాల్లోకల్లా యెక్కో నిబంధనలతో కూడివున్న ప్రొటెస్టెంటు మతముకూడా అంతేకాని యింగ్లండుచర్చి పురాతన కాలంనుంచీ కూడా రాజకీయ శాఖ కావడముచేత బహుశా అది కొంత ముందుకు వెళ్ళిందే కాని అది 'మత' మన డానికి వీల్లేదు.

ఇంగ్లండు చర్చిభక్తులు చాలామంది నిస్సందేహంగా పరమోత్తమమైన శీలంగలవారు మాత్రమగుదురు. కాని ఆచర్చి బ్రిటిషుసామ్రాజ్య ప్రయోజనాలని అద్భుతంగా సేవిస్తోంది. అది సామ్రాజ్యతత్వానికీ, పెట్టుబడిదారీ తత్వానికీ, నైతికానికీ, క్రైస్తవ

మతసంప్రదాయాలకీ రక్షణనిస్తోంది. అది ఇంకా ఆసియా, ఆఫ్రికాల లోని బ్రిటిష్‌దోపిడీ నీతిని అత్యుత్తమమైన ప్రమాణములద్వారా సమర్థిస్తోంది. బ్రిటిషువారెప్పుడూ న్యాయంగానే వుంటున్నారని అసాధారణమైనదిన్నీ, అసూయపడదగినదిన్నీ అయిన భావాలని ఎదటివారికి కలిగింపజేస్తూవుంటుంది. ఎక్కువ సుఖకరమైన యీ పవిత్రభావాన్ని చర్చియే పుట్టించిందో లేక బ్రిటిషుసామ్రాజ్యమే చర్చికి అంటగట్టిందో చెప్పడం చాలాకష్టం.

యూరపు అమెరికాలలోని యింతకంటె తక్కువ అదృష్టవంతమైన దేశాలవారు తరుచు యింగ్లీషువారిని "మోసగాళ్లు" అని నిందిస్తూవుంటారు. "నమ్మించి స్వామిద్రోహం చేశేవాళ్లు" అని యింగ్లీషువారిని వాళ్లు తరుచు దెప్పిపొడుస్తూవుంటారు కాని యీనింద యింగ్లీషువారి విజయపరంపరచూచి సహించలేకనే పుట్టించివుంటారు. యదార్థానికి యేయితరసామ్రాజ్యమూ కూడా యింగ్లాండుమీద రాళ్ళురువ్వలేదు. అందుకు దానిచరిత్రకూడా అందుకుతగినదే. బుద్ధిపూర్వకంగా మోసంచేసే యేయితర దేశానికీ కూడా యింగ్లీషువారికున్నంత శక్తిసామర్థ్యాలు లేవు. అందులో, వారి మతముద్ర' వారి స్వప్రయోజనాలకి సంబంధించిన తావుల్లో చక్కని న్యాయన్ని నిరూపించి సాయంచేస్తూవుంటుంది. ఇతరప్రజలు జాతులు, వారికంటే యెక్కువగా ప్రదర్శించలేరు. తమకి లాభించిన దానినల్లా లోకపుణ్యకార్యంగా ఎదుటివారికి చెప్పగల సామర్థ్యం మరెవరికినీ లేదు. సాధారణంగా అందరికి ఎదుటివారి దోషాలు స్వల్పాలైనా కనిపిస్తూవుంటాయి. తమదోషాలెంతెంతలైనా కనిపించవు కాని బ్రిటిషువారీవిద్యలో అందరినీ మించారు.

ప్రొటెస్టెంటుమతము ఆధునిక పద్ధతులకి సరిపడివుండేలాగున ప్రయత్నించింది. అదిరెండులోకాల్లోనూ యింద్రభోగాల ననుభ

వించాలని కోరింది. ఈ భౌతిక ప్రపంచానికి సంబంధించినంతమట్టుకు ఆ కోర్కెని సాధించింది. కాని అది మతవిషయికములో మట్టుకు యెన్నో నిబంధనలలో కూడి యిహపరాల రెంటికీ చెడింది. క్రైస్తవ ప్రొటెస్టెంటు మతము క్రమముగా నిర్హేతుకమైన ఉద్రేకాలకి లోనయి పెద్దవర్తకం అయిపోయింది. అనాదినుంచీ పాతమార్గాన్నే అంటిపెట్టుకొనివుండడంచేత రోమన్ కేథలిక్కు మతానికిమాత్రం యీదుర్గతి పట్టలేదు. అందుచేతనే అది యింకా అభివృద్ధి పొందుతూనే వుంది. పడమటిదేశాల్లోకల్లా అదొక్కటే చైతన్యవంతమైన మతము. ఒక్కరోమన్ కేథలిక్కు స్నేహితుడు జవహరుగారు జెయిల్లోవుండగా 'కెథాలిసిజము'ను గురించి ననేకపుస్తకాలనీ పోపుగారి వుత్తరాలనీ పంపించారట. ఆయన వాటినన్నింటిని చదువుకొని ఆ మతంమీద అనేకమందికి యభిమానం యెందుకు కలిగిందో గ్రహించారు.

ఇస్లాంమతంకూడా హిందూమతంలాగే మానసిక సంఘర్షణాలు లేకుండా ఒక క్షేమకరమైన ఆశయాన్నిచ్చింది. ఈ జీవితంలోని దోషాలన్నింటినీ కూడకట్టగలిగిన భవిష్యజ్జీవితాన్ని క్షేమంచేసి పెట్టుతుంది. ఈ విధంగా తలదాచుకోడానికి ప్రయత్నించడం అసంభవంగా తోచింది జవహరుగారికి. తుపానులతోను ఉత్తుంగ తరంగాలతోనూ నిండివుండే మహాసముద్రమే ఆయనకి యిష్టమైంది. చచ్చాక జరిగేవిషయాలంటే ఆయనకెంతమాత్రమూ సహించవు. ఈ జీవితంలో పడేకష్టసుఖాలే ఆయన మనస్సుకి ఆకర్షణీయంగా వుంటాయి. నీతివంతమైన దేదైనాసరే జవహరుగారిని ఆకర్షిస్తుంది. ఆయనకి కావలసినవల్లా మనజీవిత విధానమున్నూ, మనమనుసరింప వలసిన పద్ధతులున్నూ మాత్రమే. జీవితాన్ని తిరస్కరించడము అంటేదాన్ని అర్థంచేసుకోడం అని భావంకాదు. జీవితాన్ని స్వీకరిం

చాలి. దానికికలిగే చిక్కులను తొలగించుకొని సుఖవంతము చేసుకోవాలి. కాని మతదృష్టితో యీప్రపంచానికీ నాకూ యేమీ సంబంధం లేదని ముక్కుమూసుకు కూర్చోకూడదు. అల్లా చెయ్యడం నిర్దుష్టభావాలకి శత్రువులాగ కనిపిస్తుందిట ఆయనకి. "ఏంచేత" అంటే, అవి స్థిరమైనవి. మార్చకూడని సిద్ధాంతాలు. నిరభ్యంతరంగా ధర్మపన్నాలని అంగీకరించే పునాదులమీద నిర్మింపబడి వుండడమే కాకుండా ఉద్రేకాన్ని, రాగాన్ని, ద్వేషాన్నికూడా అంగీకరిస్తాయి. ఆత్మకిసంబంధించిన వేదాంతాలంటే అయనవూహకి చాలామైళ్ళదూరం పూర్వమెప్పుడో వూహించిన భావాలకిన్నీ సత్యానికిన్నీ సరిపోకపోవచ్చును అనే భయంతో యిప్పుడు బుద్ధిపూర్వకంగానో యేమరుపాటుననో యదార్థముపట్ల కండ్లుమూసుకోవచ్చును. అది సంకుచితమైనది. ఇతరభావాలనిన్నీ యితరఅభిప్రాయాలనిన్నీ యెంతమాత్రమున్నూ అంగీకరించదు. అది తన ఉనికిపట్టు దాటకుండా అహంకారంతోనిండి వుంటుంది. స్వార్థపరులచేతను వాటంగా దొరికితే గుటకాయస్వాహా అని కనిపెట్టుకొనివుండే వాళ్ళచేతనూ, దోచుకుపోబడుతుంది.

మతనిరతులలో పరమోత్తమమైన నైతిక, ఆధ్యాత్మిక నిజాయితీ లున్నవారు లేనేలేరని చెప్పడంలేదు జవహరు. అల్లాంటి పూజ్యులు యేకాలంలోనూ వున్నారు, అని ఆయనకూడా నమ్ముతున్నారు. అటువంటివారి నీతి, ఆధ్యాత్మిక చింత వారి స్వార్థానికిన్నీ పరలోక ప్రయోజనాలకీగాని యిహలోక సంబంధమైనదిన్నీ, జాతినభివృద్ధికి తెచ్చేదిన్నీ యెంతమాత్రమున్నూ కానేకాదు. తాను ఆచరించి తానుతరించుతాను అని వొక మహోన్నాదంగానే ఆయనకు తోచింది. అంతేగాకుండా కొన్నిసందర్భాలలో జాత్యభివృద్ధికి అది అభివృద్ధి కారకంగాకూడా వుంటుందని చెప్పారు. మతమనేదిసంఘా

నికి అతీతమైన భగవంతుడినో లేక పరబ్రహ్మాన్నో చూచి అందులో ఐక్యం పొందటమనే స్వార్థపరమైన ప్రయత్నము మాత్రమేనని ఆయన వుద్దేశము. మతాభిలాషికి తన మోక్షాపేక్ష వొక్కటే గాని సంఘశ్రేయస్సు యెంత మాత్రమూ అక్కరలేదు. యోగియైనవాడు నిస్వార్థమని చెప్తూ స్వార్థానికే తగులుకొంటున్నాడు. వాడికి నైతిక ప్రమాణాలకి సంఘావసరాలతో నిమిత్తంలేదు. మతమనేది పాపము పుణ్యమూ అనే గొప్ప మానసిక సిద్ధాంతాలమీద నిర్మింపబడింది. నిర్బంధాలతో కూడివున్న యే మతమైన స్వప్రయోజనానికే వుపయోగిస్తుంది. కనుక మతమనేది తప్పకుండగా సంఘ సంస్కారాన్ని అభివృద్ధిని అభ్యంతరపరచే వొకశక్తి మాత్రమే. సంఘాన్ని సంస్కరిస్తే మతంభ్రష్టమైందంటారు.

మొదటినోజులలో క్రైస్తవచర్చి తమసాంఘికశక్తిని చక్కబరచుకొనడానికి బానిసలకు సహాయపడలేదు అనేసంగతి అందరికీ తెలిసిందే. ఆర్థికపరిస్థితులు పూర్తిగా చెడిపోవడంవల్ల అయిరోపా దేశం మధ్యయుగంలో తమస్వజాతి ప్రజలు చాలమంది సామంతులకి అమ్ముడుపోయి బానిసలైపోయారు. వారిని యజమానులెంత హైన్యంగా చూచేవారో చరిత్రలు చెప్తూనే వున్నాయి. రెండు వందల సంవత్సరాల క్రితము అలాంటిబానిసలయందు చర్చికి యెల్లాంటి దృష్టివుండేదో లండను ఆర్చిబిషప్పు అమెరికా దక్షిణ కోలనీలోని బానిసల యజమానులకి 1727లో వ్రాసినవొక వుత్తరాన్ని చూస్తే స్పష్టమౌతుంది.

"క్రైస్తవమతము" అంటే జీసస్సు చెప్పిన బోధలని అంగీకరించుట. ఆబోధన యే ధర్మాలోగాని, యే యాస్థిలోగాని నాగరికతకు సంబంధించి యేమార్పునూ చేయలేక పోయింది. కాని ఆ మతము అన్ని విషయాలలోనూ వస్థితిలో వున్న వారిని ఆస్థితిలో నేవుంచి

వేసింది. క్రైస్తవమతము పాపబంధనాల నుండిన్నీ, సైతాను నుండిన్నీ, మానవులలోభ, మోహ, మత్సరాలనుండిన్నీ విముక్తిని చెప్పుతుంది. కాని వారి బాహ్యాపరిస్థితుల విషయమై ఏకోక్యమూ కలుగజేసుకోలేదు. వారిపరిస్థితులు అదివరకు యెల్లాంటి వైనప్పటికి, బానిసత్వ విషయములోగాని, స్వాతంత్ర్యం విషయంలోగాని యే మార్పును చెప్పలేదు. మంత్రోదకము పుచ్చుకొంటే క్రైస్తవు డయిపోయాడు. అంతేగాని వాని సాంఘికాభివృద్ధి విషయమై యెల్లాంటి వారివిషయంలోనూ యేమీ బైబిలులో వ్రాయలేదుఅని బిషపు వ్రాశారు.

నిబంధనలతో కూడిన యేమతమైనా యిప్పుడు కూడా నిజం చెప్పాలంటే ఆవిషయమై యేమీ చెప్పదు. అది అలాగేవుంటుంది. ఒకే శబ్దానికి వొకే జ్ఞానాన్ని (అర్థాన్ని) స్ఫురింపజేసే పదాలు ప్రతీ భాషలోనూ చాలా తక్కువ. అందులోనూ రెలిజియన్ (మతము) అనే శబ్దాన్ని ఉచ్చరించే సరికల్లా యెన్నో భావాలు పుట్టుకొస్తాయి. ఈమాటని వినేసరికల్లా యే యిద్దరి మనుష్యులకీ కూడా ఏకాభిప్రాయంతోచదు. ఆయర్థంలోవారికి అనేక విధాలైన భావాలు జ్ఞాపకానికి వస్తాయి. పూజలు, పునస్కారాలు, కర్మకాండ, వేదాలు, పవిత్రగ్రంథాలు, నీతులు, సిద్ధాంతాలు, భక్తి, ప్రేమ, భయము, ద్వేషము, త్యాగము, సన్యాసము, ఉపవాసము, విందులు, ప్రార్థనలు ప్రాచీన చరిత్ర, వివాహము, మృత్యువు, నరము, కొట్లాటలు, బుర్రలు బ్రద్దలు కొట్టుకోవడాలు మొదలైన వెన్నో స్ఫురిస్తాయి. ఇన్నివిధాలైన అర్థమూ ఆ "మతము" అనే మూడకురాలలోనూ యిమిడి పెద్దగందరగోళంగా గోచరిస్తుంది మొత్తాన్ని పరిశీలిస్తే. అన్ని భావాలలోనూ వుద్రేకం యిమిడే వుంటుంది. తుదకి "మతము" మనశ్శాంతి నేమాత్రము యివ్వకపోగా గందరగోళమే యెక్కువగా

యిస్తోంది. ఇంకా దాని కనేకమైన విరుద్ధాలుకూడా తీయబడి అంతూ పొంతు లేని వితండవాదనకి, చర్చలకీ కూడా అవకాశ మిస్తుంది. మనం "మతము" అనేమాటని ప్రచ్ఛరించడం మానేస్తే అంతకంటె స్వల్పార్థాన్ని యిచ్చే వేదాంతము, ఆధ్యాత్మికములు, నీతులు, మనశ్శాస్త్రము ధర్మము, పూజాపునస్కారాలు, దివ్య శాస్త్రము అని వాడుకొంటూవుంటె మతకలహాలు పోతాయి. ఈ శబ్దాలు అస్పష్టమైనవైనప్పటికీ "మత" శబ్దాని కున్నంతవ్యాప్తిఉద్రే కాలు చాలాతక్కువ. ఆ మతోద్రేకాలని అణచివేయడమే మనకి గల్గే గొప్పలాభం.

కనుక "మతము" అంటే ఏమిటి? అది వ్యక్తియొక్క ఆంత రంగికాభివృద్ధి. శ్రేయస్కరమని తలపబడిన మార్గాన వాని బుద్ధిని వికసింపజేయుట అని అర్థమిస్తోంది. ఆమార్గాలను గురించి మళ్ళీ "మా మార్గము మంచిదంటే, మా మార్గము మంచి" దని మెన్నో తర్కవితర్కాలకి తావిస్తుంది. కాని జవహరుగారి యుద్దేశంప్రకారం మతమంటే ఆంతరంగిక సంస్కారమని తేలింది. అది వాంఛితమే. ముందు అంతరంగము పరివర్తన చెందితే దాని వెనుక బాహ్య పరివర్తనమూ కలుగుతుంది. ఆంతరంగికాభివృద్ధి ఫలితమే బాహ్య పరివర్తనకు మార్గము. ఈ ఆంతరంగికాభివృద్ధి బాహ్యపరిసరాలని అత్యంతము చక్కబరుస్తుంది. అది నిస్సందేహమే. అయినా బాహ్య పరిసరము కూడ ఆంతరంగికాభివృద్ధికి దోహదకారి యౌతుంది అవి వొకదాని కొకటి అవినాభావసంబంధాన్ని కలిగివున్నాయి.

పాశ్చాత్యఖండాల్లో ఆధునిక పారిశ్రామికాభివృద్ధి అనే బాహ్యాభివృద్ధి ఆంతరంగికాభివృద్ధిని అధఃపాతాళం చేసేసింది. భార తీయులు పారిశ్రామికాభివృద్ధిలో చాలా వెనుకబడి వున్నారు. బాహ్యాభివృద్ధి కూడా చాలకొలటగనేవుంది, కనుక భారతీయుల

ఆంతరంగికాభివృద్ధి చాల ఘనమైనదని చెప్పుకోవడము పిచ్చిభ్రాంతి. అది మనలను ఓదార్చుకోవడానికే పనికివస్తుంది. మనము కూడా గొప్పవారమేనని చెప్పుకోడానికి ప్రయత్నిస్తున్నాము. కొందరుపరిస్థితు లని, పరిసరాలనిమించిగొప్ప ఆంతరంగికాభివృద్ధులుపొందుతున్నారు. కాని సంఘానికీ జాతికీ వారికా యాంతరంగికాభివృద్ధి కలుగకపూర్వమే కొంత బాహ్యాభివృద్ధిని పొందివుండాలి. ఆర్థిక దుస్థితులకి దాసుడై జీవితసంరంభాలతో తట్టుముట్టాడేవాడెప్పుడూ ఉత్తమ ఆంతరంగికాభి వృద్ధిని పొందలేడు. అల్లాంటివారు కూడా అక్కడక్కడవున్నారు. ఆర్థికంగానూ, రాజకీయంగానూ యితరులకి బానిసయైపోయినవా డెన్నటికీ ఆంతరంగికాభివృద్ధిని పొందలేడు ఆంతరంగికాభివృద్ధికి బాహ్యాస్వేచ్ఛ, అనుకూల పరిసరాలూ అవసరము. బాహ్యాస్వేచ్ఛని సంపాదించడానికి ఆంతరంగికాభివృద్ధికావాలి. కనుక దాన్ని ఆటంక పరచే పరిసరాలని మార్పుచేయడానికి మనమవలంభించే మార్గాలు మన అసలు లక్ష్యానికి అభ్యంతరాలు కాగూడదు.

"మనలక్ష్యానికికంటె మనమవలంభించే మార్గానికే యెక్కువ ప్రాముఖ్యాన్నియ్యాలి" అని గాంధీజీ చేప్పేవారు. అప్పుడు ఆయన మనస్సులో యీ భావమే వుండేదేమోనని జవహరు భావించారు. కాని ఆసాధనమాత్రం మనలక్ష్యానికి మనలని తీసుకు పోయేదిగా వుండాలి. లేకపోతే అదివృథాప్రయాసమే. అది మరింతగా మనల్ని బాహ్యాభ్యంతరాలలో అధోలోకానికి తీసుకు పోతుంది. కనుక మత మనేది లేకుండగా యేమానవుడూజీవించలేడు" అనిగాంధీజీవొకచోట వ్రాశారు. సమయోచితసందర్భాలలోకొందరు మతముతో తమకేమీ సంబధము లేదని చెప్పేవారు కూడా కొందరు లేకపోలేదు. ఆమాట యెల్లాగుంటుందంటే. "నాకుముక్కుతో నిమిత్తంలేదు. కాని నేను గాలిని పీల్చుతున్నాను" అన్నట్లుంటుంది. గాంధీజీయే మకరొచోట

"సత్యమునందు నాకున్న భక్తియే నన్ను రాజకీయ రంగంలోకి దింపింది" అని అన్నారు. "మతానికి రాజకీయాలతో యెట్లాంటి సంబంధమూ లేదని చెప్పేవారికి నిజంగా "మతము" అన్న మాటకు అర్థమే తెలియదని నా అభిప్రాయము అన్నారు. మతాన్ని రాజకీయాలనుండిన్నీ జీవితాన్నుండిన్నీ విడదీయ దలచినవారు "మతము" అనే మాటకి గాంధీజీ చెప్పే అర్థంకాక బహుశః మరొక అర్థం చెబుతారేమోనని జవహరుగారి అభిప్రాయం. గాంధీజీ మతమన్న శబ్దానికి, మతమును విమర్శించే వారు చెప్పే అర్థానికి భిన్నమైన ఏదో అర్థంలో అనివుంటారేమో. అది నైతిక భావంలో అన్నింటి కంటే యెక్కువగా వుపయోగిస్తున్నట్లు కనిపిస్తోంది. ఒకేపదాన్ని అనేక అర్థాలలో వుపయోగిస్తూవుంటే వచ్చే అనర్థం పేర్కొని సమన్వయం చేసుకోవడం చాలా కష్టమవుతుంది.

"మతము" అన్న పదానికి 'జాన్ డ్యూయీ' పండితుడు క్రొత్తగా మరొక నిర్వచనాన్ని చేశాడు. ఆయన నిర్వచనం ప్రకారం చూస్తే "అనేక విఘాతాలున్నా లేక జీవితవిషయాలలో తన మనోభీష్టమైన సిద్ధాంతానికిన్నీ" మతము "అనవచ్చు." లేకపోతే ఒక ఆదర్శపూర్వకమైన లక్ష్యసాధనకి వచ్చే యెన్ని ఆటంకాలనైనా, యెంతకష్టనష్టాలకైనా లక్ష్యంచేయకుండా చేసే యేపనినైనా మతమే అనవచ్చు. మతశబ్దానికిదే నిజమైన అర్థమైతే దీనివల్ల యెవరికీ యేఅభ్యంతరమూ వుండదు.

'రోమాంరోలా' కూడా ఎన్నో కష్టతరమైన కట్టుబాట్లతో కూడిన సనాతన మతస్థులకికూడా భీతికలిగించే విశేషార్థాన్నే చెప్పాడు. అతడు తాను వ్రాసిన రామకృష్ణుని జీవితచరిత్రలో యీ క్రిందివిధముగా వ్రాశాడు,

"ఎలాంటి మతవిశ్వాసానికీ కట్టుబడని పెద్దలు, కట్టుబడుట లేదని అనుకొనేవారు, దాన్ని సామ్యవాదము, కమ్యూనిజము, భూతదయాళుత్వము, జాతీయత, సురకి హేతువాదము అని అంటారు ఒక భావము యొక్క మూలాన్ని నిశ్చయించేది దాని గుణమేగాని లక్ష్యంకాదు. ఆభావం పాతంలోంచి బయలుదేరుతోందా? లేదా? అనేది దానిగుణాన్నిబట్టి నిర్ణయింపవలసిందేకాని లక్ష్యాన్నిబట్టి నిర్ణయించరాదు. అది నిర్భయంగా సత్యాన్వేషణకి యెట్టికష్టాలనైనా యెదురుకొని యేకైకనిష్ఠతో యెట్టిత్యాగానికైనా సంసిద్ధతను జూపినచో నేనుదాన్ని మతసంబంధమైనదని అంటాను ఏలన అది ప్రస్తుతసాంఘిక జీవితముకంటే సమగ్రమానవలోక సూత్రకి కంటే ఉత్తమమైనదే. పురుషార్థలక్ష్యమును, విశ్వాసమునూ ఇస్తోంది. నిరీశ్వరవాదంకూడా సత్యాన్వేషణ తత్పరతగల తీవ్ర ప్రకృతులనుంచి బయలుదేరునప్పుడు మతసంబంధమైన "ఆత్మ" యొక్క మహాసైన్య ప్రస్థానంలోనే చేరుతోంది" అని.

రోమాన్‌రోలా నిబంధనలను నిర్వహించజాలని జవహరుగారు చెప్పారు. కాని యీపద్ధతులమీద ఆమహాసైన్యము యొక్క విధేయతగల సైనికుడిలాగ వుండడానికి మాత్రము తాము సంసిద్ధులమేనని జవహరుజీ చెప్పారు.

బ్రిటిషువారి ద్వంద్వనీతి పాలన

ఎరవాడజెయిలునుండిన్నీ బయటనుంచిన్నీ కూడా గాంధీగారి ఆదేశానుసారంగా హరిజనోద్యమం జోరుగా నడిపింపబడుతూవుంది. దేవాలయ ప్రవేశాలకి వుంచుకొన్న అభ్యంతరాలని తప్పించాలని గొప్ప ఆందోళన బయలుదేరింది. అందునిమిత్తమై అసెంబ్లీలో వొక బిల్లుకూడా ప్రవేశపెట్టబడింది. ప్రఖ్యాతుడైన కాంగ్రెస్‌నాయకు

డో కాయన ఢిల్లీ నగరంలో అసెంబ్లీసభ్యులందరి యిళ్ళకీ తిరిగి వారిని దర్శించి యీ దేవాలయ బిల్లుమెజారిటీ సంపాదించడంకోసం ఓట్లు యాచిస్తూ అద్భుతంగా పనిచేశాడు. గాంధీగారు కూడా ఆయన ద్వారా అసెంబ్లీసభ్యులకి వొకవార్తను పంపారు. అప్పటిదాకా శాసనోల్లంఘనమూ జరుగుతూనేవుంది. ప్రజలు జెయిళ్ళకి వెళుతూనే వున్నారు.

కాంగ్రెస్ అసెంబ్లీని బహిష్కరించింది. కాంగ్రెస్ నాయకులంతా తమతమ సభ్యత్వాలకి రాజీనామాలిచ్చి వచ్చేశారు. మిగిలినవారున్నూ వీరిస్థానాలని పూర్తిచేసినవారున్నూ యేకమై యీ సందిగ్ధావస్థలో కాంగ్రెసు నెదిరిస్తూ ప్రభుత్వాన్ని బలపరుస్తున్నారు. తమప్రతాపాలు ప్రకటించుకొంటున్నారు. అందులో చాలామంది ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సులని శాశ్వతచట్టాలు చెయ్యమని ప్రభుత్వాన్ని పురికొల్పుతున్నారు. వారంతా ఒటావా సంధిని దిగతొక్కారు. వారు ఢిల్లీలోను, సిమ్లాలోను, లండన్‌లోనూకూడా బ్రిటిషుఅధికారులతో కలిసి సహపంక్తి భోజనాలు, విందులూ కుడుస్తూ వారిదయ సంపాదించుకోవాలని తపనపడున్నారు. వారూవీరూ యేకమై భారతదేశంలో ''ద్వంద్వనీతి'' పరిపాలనకి యావచ్ఛక్తులూ ధారపోస్తున్నారు.

అలాంటిపరిస్థితులలో గాంధీజీ చూపిన ప్రాధేయత చూస్తే జవహరుగారికే చాలాఆశ్చర్యం వేసింది. అప్పటికి కొన్నివారాల క్రితందాకా తాత్కాలికాధ్యక్షుడుగా పనిచేసిన రాజగోపాలాచారిగారుకూడా యిందువిషయమై భగీరథప్రయత్నాలు చేశారు. అందువల్ల శాసనోల్లంఘనం దెబ్బతింది. అందుకుజరిగిన నైతికపతనం జవహరుగారికి చాలాబాధ కలిగించింది. గాంధీజీ అయినాసరేగాని అలాంటిచర్యకి ప్రోత్సాహమిచ్చారంటే జవహరు దృష్టికి అవినీతి

గానే కనిపించింది. పైగా ఆశాసనోల్లంఘన చేసి జెయిళ్ళకి వెళ్ళి బాధలనుభవిస్తూ వున్న వారియెడల నమ్మించి స్వామిద్రోహం చేసినట్టుగా కూడాతోచింది. గాంధీజీ దాన్నింకోలాగ సమర్థిస్తారని కూడా అనుకోకనూ పోలేదు.

దేవాలయ ప్రవేశబిల్లు సందర్భంలో ప్రభుత్వ ఆంతర్యం వెల్లడై పోయింది. దాన్ని ప్రోత్సహించినవారి కెన్నో యిక్కట్లు కలిగించింది, ఆబిల్లుకి లెక్క లేనన్ని వాయిదాలు వేసింది. దానికి మెజారిటీ రాకుండావుండే ప్రయత్నాలెన్నో చేసింది, తుదకి బిల్లునే చంపేసింది. భారతదేశీయుల సంఘసంస్కారాలన్నింటి పట్లా కూడా అల్లాగే ప్రవర్తించింది. 'క్వీన్సు మేగ్న కార్టా' ప్రకారం మతంతో జోక్యం కలుగ జేసుకోము అనేవంకతో మన సాంఘికాభివృద్ధిని నిరోధించింది, అదృష్టవశాత్తూ యెల్లాగో శారదా బిల్లును మాత్రం చట్టం చేసింది. అంతేగాని దాన్ని అమలుపరచడానికి మాత్రం యేచర్యా తీసుకోలేదు. ఇంక ఆచట్టాన్ని పాటించేవారెవరు? అంతట నుంచి కొన్నాళ్ళు దాకా శిశువివాహాలు మునుపటి కంటే జోరై పోయాయి. అల్లాంటి వారిని శిక్షించేందుకు యేబందోబస్తులూ లేవు. వారు తలచుకొన్న వారిని శిక్షించడానికి అర్ధరాత్రికి అర్ధరాత్రే ఆర్డినెన్సులెన్నో పుట్టించే ప్రభువులకి యీ విషయంతో ఎందుకుచేత నైనందికాదో శారదాబిల్లు అమలు జరపడానికి ముందు ఆరు మాసాల గడువెందుకుపెట్టాలి? ఈలోపున మీ పనులన్నీ పూర్తి చేసేసుకోండి అని చెప్పినట్టుకాదా? అందుచేత యిది నామకార్థంబిల్లు అని ప్రజలంతా గ్రహించేశారు. అందుచేత ఎవరి ఆట వారే ఆడేశారు.

నిజంగా చూడబోతే "శారదాబిల్లుట. చిన్నపిల్లలకి పెళ్ళిళ్ళు చేయకూడదుట" అని చెప్పుకోడమేకాని ఆబిల్లు వివరాలు యెవరికీ తెలియవు. పురోహితులకి మొదలే తెలియదు. భారతదేశంలో

సాంఘిక దోషాలని అరికట్టక పోవడం వారియందు పక్షపాతబుద్ధి చేతకాదు. వారుమన దేశాన్ని పాలించడానికిగాని దాన్ని కొల్లగొట్టు కోవడానికిగాని వారికేమీ అడ్డురావు. ఇంక జాతిపురోభివృద్ధి గొడవ వారికెందుకు? సాంఘిక సంస్కరణలు చేయబోతే ప్రజలందరికీ యెప్పుడూ యెక్కడా యిష్టంకాదు కానివాళ్ళ వల్ల కలిగే ఉపద్ర వాలు యెప్పుడూ వుంటాయి కనకనే ప్రభుత్వరక్షణ కావాలి,” రాజకీయరంగాల్లో ప్రజల కోపతాపాలని యెదుర్కోడానికి కావలసి నంతపని మనకి వుండనేవుంది, దీన్ని కూడా మనమెందుకు నెత్తిని పెట్టుకోవాలీ “అని తూష్ణీభావం”. సంఘసంస్కారాలపట్ల ప్రభుత్వ దృష్టియిప్పటికీ అస్పష్టంగా నేవుంది. ప్రభుత్వంవారు యీసాంఘిక దోషకారులకి పైకి కనిపించని రక్షణనెంతో యిస్తున్నారు. భారత దేశ పురోభివృద్ధి భంగకారులైన వారితో సన్నిహితసంబంధాలుండి వుండడము చేసినే ప్రశస్త్యం యిల్లాతయారైంది, వారి నిరంకుశ పరి పాలనపై జాతీయవాదుల ఆటంకాలు యెక్కువైనకొద్దీ బ్రిటిషుప్రభు త్వంవారు కూడా భారతీయులలో నుంచి కొత్త స్నేహితులను కలుపు కోవలసిన అగత్యమూ యెక్కువ కాసాగింది.

భారతీయులలో వుండే కులతత్వవాదులని, మితవాదులనీ, జ్ఞానసంస్కారాలు మాకక్కర లేదనే వారిని దగ్గరకి చేరదీసుకొని జాతీయ వాదులమీదికి వుసి కొల్పుతూ తానేమీ యెరుగనట్లు నటిస్తోంది. అందులో ముఖ్యంగా ముస్లిములు ఆర్థిక, రాజకీయ సాంఘికము లన్నింటిలోనూ కూడ హిందువులకు వ్యతిరేకులై యెది రించనారంభించారు. వీరికి యెదర పోటీగా హిందూమహాసభ ఢీకొంటూ వుండేది. వీరందరినీ మించిన ఘనాపాటీలింకొక శాఖవా రున్నారు. వారు “సనాతనిస్టులు.” వారెంత సేపు హైందవ పూర్వాచా రాలకి యెంతమాత్రము జేటీరాకూడదని సంఘ సంస్కారాలన్నింటికీ

యెదురు చుక్కలైనారు. వీరందరూ కూడా బ్రిటిషు ప్రభువులయందు గొప్ప రాజభక్తి చూపిస్తూవున్నవాళ్లే.

ఇదియిల్లావుంటూవుండగా బ్రిటిష విమర్శకులు, విదేశవిమర్శకులు కూడా "శారదా చట్టాన్ని ప్రచారానికి చెప్పి అమలు పరచడానికి ప్రభుత్వం పూనుకోకపోతే యింకా వుండే కాంగ్రెస్ వారు గాని, యితర అనధికార సంస్థలుగాని దానికి యెందుకు పూనుకోలేదు?" అని విమర్శలు సాగింపసాగారు. మన దేశపరిస్థితి వారి కేమి తెలుసును? కాంగ్రెసు 15 సంవత్సరాలనుంచి స్వరాజ్యం కోసం బ్రిటిషు వారితో పోరాటం పెట్టుకొని అందులో మునిగి తేలుతూవుంటే పూపిరి సల్పకుండాను, యితర అనధికారిసంస్థలకు నిజమైన బలంగాని, ప్రజలలో గొప్ప పలుకుబడిగాని యేమీ లేవు. ఇంక ఆదర్శాలకి, నైతిక బలానికి ప్రజలలో పలుకుబడికీ పేరు ప్రఖ్యాతులున్న, స్త్రీ పురుషులందరు కాంగ్రెసు సంస్థలో చేరి రాజకీయ కారాగారాల్లో మగ్గుతున్నారు ఇంక మిగిలినవారంతా దానికవ్యతిరేకులు ప్రభుత్వ పక్షపాతులుగదా. ఇక యెల్లాసాగుతుంటె శారదాచట్టాన్ని ప్రచారం చేయడానికి? అదిన్నీగాకుండా ప్రజాహితకార్యాన్ని యెవరు చేపట్టినా వెంటనే వచ్చి పడిపోతాయిగదా ఆర్డినెన్సులు? "రాజు తలిస్తే దెబ్బలకి కొదవా?" అన్నట్టు.

మంత్రులకి కొన్ని శాఖలు కేటాయించి వప్పగించబడి నప్పటికిన్నీ ప్రస్తుతపరిస్థితులలో మనకివారు సాంఘికాభివృద్ధి విషయంలో మనకేలాంటి సహాయమూ చేయరు ప్రభుత్వపద్ధతి యెప్పుడూ కన్సర్వేటివులకెప్పుడూ సహాయకారిగానే వుంటుంది. బ్రిటిషు ప్రభుత్వం వారేనాటినుండో మనస్వతంత్రశక్తిని చంపేసి "విస్సన్న చెప్పిందే వేద" మన్నట్లు మనల్ని నిరంకుశంగాను, మనకురక్షకులుగాను పరిపాలిస్తూ వున్నారు. అధికారేతరులెంత గొప్ప

ప్రయత్నాన్ని సాగించినా ప్రభుత్వం దాన్ని ఆమోదించదు. సరిగదా దానికేదో కొన్ని గూఢార్థాలు కూడా తీస్తుంది. హరిజనోద్యమానికి ప్రభుత్వంతో అన్ని జాగ్రత్తలూ ముందే తీసుకొన్నప్పటికీ అప్పుడప్పుడు వారు యేవో కొన్ని లేనిపోని సంఘర్షణలు లేవదీస్తూనే వున్నారు. ఆ ఘనత కాంగ్రెసుకి యెందుకు దక్కనివ్వాలి అని. మచ్చుకి, ఒకసబ్బుబిళ్ళని కూడా మనం "కాంగ్రెస్ సబ్బు" అన్నామంటే ప్రభుత్వం దాన్ని ప్రొహిబిటెడ్ జాబితాలో జేర్చేస్తుంది. కాని ప్రభుత్వం తలచుకొంటే సంఘసంస్కార మెంతోపని కానేకాదు. కాని విదేశపరిపాలకులకి మన సంఘం తెలివితేటలతో అభివృద్ధి చెందడం యెప్పుడూ యిష్టపడదు గదా! అదియెప్పటికైనా వారి నిరంకుశత్వానికి అడ్డంతగులుతుందని భయం. మనం మూర్ఖులంగానేవుంటే వారుచల్లే మత్తుమందుకి కళ్ళు మూతలు పడిపోయివుంటే మనయిల్లూ వాకిలీ శుభ్రంగా దోచుకు పోవచ్చు.

జెయిల్లోవుండగా ఇలా శారదాచట్టమూ, హరిజనోద్యమము సంఘసంస్కారమంటూ యిప్పుడు వచ్చిపడి మన శాసనోల్లంఘనాన్ని కభ్యంతరము వచ్చాయని జవహరులాలుగారు మనస్సులో చాలా మథనపడేవారు. ఒక్కొక్కప్పుడు కోపముకూడా వచ్చేది. 1933 మే మొదటివారంలో శాసనోల్లంఘనాన్ని ఆరువారాలపాటు విరమించబడింది. ఆమాటవినేసరికే జవహరుగారికిచాలా కోపంవచ్చింది. దీనితో మొత్తానికే యింక ఆపివేయబడుతుందేమో ననుకొన్నారు. జాతీయపోరాటాన్ని యిల్లా మధ్యమధ్య ఆపివేస్తూవుంటే ప్రజల్లో చైతన్యం చల్లారిపోతుందనిన్నీ నడిపించే మహానాయకులకే ఆరిపోతూన్న నిప్పును మళ్ళీరాజవేసి మంటచేయడం చచ్చినంతపని అవుతుందనిన్నీ, దాంతో వారూ వేగలేక ఉద్యమంలోంచే

తప్పుకొంటే బాగుండదని వారూ భావిస్తారనిన్నీ అనుకొన్నారు. కొందరు గౌరవనీయులైన తాత్కాలికాధ్యక్షులు ఇట్లాగే భావించి నట్లనేక సూచనలు జవహరుగారికి కనిపించాయట. కార్యకర్తలలోనూ, నాయకులలోనూ కూడా క్రమంగా నిరుత్సాహాలు సన్నిహితమైపోయి కాంగ్రెసు అక్రమ సంస్థగానే చెక్కవేసుకుంటూ పోతున్నది.

ఇట్లాంటిపరిస్థితిలో గాంధీ ఇరువదియొక్క దినాలుపవాస దీక్ష పట్టడమూ, జెయిలునుంచి విడుదలకావడమూ జరిగాయి. ఉపవాసాలు శాసనోల్లంఘనాన్ని నిలుపుచేయడానికి సంభవించాయి. ఇరువది యొక్క దినాలూ పూర్తియైనాక ఉపవాసానికి విరమించి క్రమంగా కోలుకోవడానికి మరోనెలన్నర రోజులు పట్టాయి. ఆ కారణంచేత గాంధీజీ 1933 జూను నెలనుండి శాసనోల్లంఘనాన్ని మూడువారాలు పొడిగించారు. ప్రభుత్వ దమనకాండ యథాతథంగానే వుంది. వంగరాష్ట్రంలో విప్లవకార్యాచరణలకు శిక్షింపబడ్డ రాజకీయ ఖైదీలని యావజ్జీవ ద్వీపాంతరవాసశిక్షలు విధింపబడ్డ ఖైదీలని పంపించే అండమాను దీవులకు పంపేశారు. అక్కడ జెయిలు అధికార్లు వారికి అన్నపానాలు సరిగా అందించక పోయిన కారణంచేత వారు నిరసనగా నిరశనవ్రతాలు ప్రారంభించారు. ప్రభుత్వాన్ని నిరసిస్తూ అండమానులో ముగ్గురు ఆమరణ నిరశనవ్రతం పట్టి ఆత్మబలిదానాలు కూడా చేశారు. ఇంకా ఎందరో చావుకు సిద్ధమై యున్నారు

అండమానులో జరిగే యీ దుర్మార్గాన్ని నిరసిస్తూ భారత దేశంలో సభలుజరిపి ప్రసంగించి వారిపట్ల సానుభూతి చూపినవారిని కఠినంగా శిక్షించింది. ఖైదీలు జెయిల్లో బాధపడుతూ నిరాహారులై నిరశనదీక్ష అనేకమంది కారాగృహంలో ఆహుతియైపోతుంటే ఈ భారతీయులు నోరెత్తి చెప్పుకోడానికి కూడా లేకపోతే యింక ఈ పరిపాల నేమనాలి?

కొన్ని నెలలు [illegible] నవంబరు- 1923 వ సెప్టెంబరులో జవహరు విడుదలై [illegible] గడిచి [illegible] రవీంద్రనాథటాగూరుగారు, సి. యఫ్. ఆండ్రూస్ గారు మొదలైన ప్రసిద్ధ పురుషులందరూ సంతకాలుచేసి ప్రభుత్వానికొక మహజరు అర్జీని పంపుకొన్నారు. ‘‘అండమాను దీవులలోను ఉన్న ఖైదీలను భారతదేశంలో చూడవలసిందనిన్నీ’’ వారిని భారతదేశంలోని ముఖ్యకేంద్రాలకు రప్పించవలసిందనిన్నీ కోరుతూను. ఈఅర్జీవారు తెలపడానికి కాంగ్రెసుకు ఏమీ సంబంధమూ లేదు. అయినా సరే భారతప్రభుత్వం వారు మొత్తం యీఅర్జీవిషయాలమీద తనతీవ్ర అసమ్మతిని తెలుపుతూ ఆ సంతకందారులందరినీ కఠినంగా విమర్శించి కష్టపెట్టారు. తరువాత అల్లా సానుభూతి వెలుబుచ్చినవారి నందరినీ వంగదేశంలో కఠినంగా శిక్షించారట కూడా.

శాసనోల్లంఘనము రెండవ వాయిదాకూడా పూర్తి అయ్యాక పూనాలో కాంగ్రెసువారొక ముఖ్యగోష్ఠి మీటింగు పెట్టినారట. రెండు మూడు వందల మంది కాంగ్రెసు సభ్యులు నాయకులు మెంబర్లు హాజరయ్యారట. అందులో [illegible] సమిష్టి శాసనోల్లంఘనాన్ని శాశ్వతంగా విరమించవలసిందనిన్నీ, వ్యక్తిగతంగా కావాలంటే చేసుకోవచ్చుననిన్నీ, అందుకు కాంగ్రెసు బాధ్యతయేమిన్నీ లేదనిన్నీ, కాంగ్రెసులో యికముందు రహస్యపద్ధతులేవీ వుండకూడదనిన్నీ చెప్పారట. అప్పటికింకా జవహరుగారు డేరాడూన్ జెయిల్లోనే వున్నారు. ఈవార్త తెలిసి ఆయనచాలా బాధపడ్డారు. సమిష్టి శాసనోల్లంఘన విరమణ [illegible]. శాసనోల్లంఘనాన్ని పూర్తిగా విరమించామన్నా వాక్యం [illegible]. ఇంక కాంగ్రెసుకు దానితో యేమీ బాధ్యత లేకపోతే వ్యక్తిగతంగా శాసనోల్లంఘన చేసి యెవడుకోరివితో తలగోకు కొంటాడు? ఇంక అదీవృత్తదే, యింక కాంగ్రెసుకురహస్య మనేది వుండకూడదట. అది యిప్పుడంతగా అవసరం లేకపోయివుండ

వచ్చును కాని కొన్నాళ్ళకు సంకీర్తపాలాలు కూడా కాంగ్రెసువృత్తర
ప్రత్యుత్తరాలని బంకు చేసినట్లల్లో యూనిహాస్య సమాచారశాఖ
నల్లకేకరా వృత్తిర ప్రత్యుత్తరాలు నిరుపుతే! ఇప్పుడు దాన్నికూడా
పూర్తిగామెత్తి వేయడమూ కాంగ్రెసుకు క్షేమంగాదని జవహరు
గారికి తోచింది. కాని వ్యక్తిగతంగా ఆయనేమీ దేవికి అభ్యంత
రాలు చెప్పలేదట.

పూనాయిష్టా గోష్ఠి సభలో ప్రస్తుత పరిస్థితులని గురించి
కాని, కాంగ్రెస్ నాయకులు యికముందు చేయవలసిన కార్య
క్రమాలని గురించికాని యేవిధమైన ప్రసక్తికూడా రానేలేదట. అది
జవహరుకు ఆశ్చర్యమూ విచారమూకూడా కలిగించింది. రెండు
దీర్ఘసంవత్సరాల భయంకర పోరాటాలు, నిర్బంధాలూ జరిగిన
అనంతరాని కాంగ్రెస్ నాయకులంతా ఒక్క చోటచేరారు. ఈలోపుగా
హిందూదేశంలోనూ, బయిటి ప్రపంచంలోనూ కూడా అనేక
మైన సంగతులు జరిగాయి. బ్రిటిష ప్రభుత్వంవారి చట్టసంస్కార
సూచనలుగల "శ్వేతపత్రము (White Paper) ప్రకటింప బడింది. ఆ సమ
యంలో జవహరాదులు కారాగ్రహాలు పట్టవలసి వచ్చింది. రెండవ
పక్షంవారు ప్రభుత్వాన్ని బలపరుస్తూ, అసలువిషయాలు కప్పి
పెట్టుతూ విరామంలేకండా నిరంతర ప్రచారాలు సాగించారు.
అందులోవారు "కాంగ్రెసు యింక స్వాతంత్ర్యలక్ష్యాన్ని వదులు
కొంది అనిన్ని అందుకు నిదర్శనం పూనాయిష్టా గోష్ఠి సభ యేనన్నీ
మరి మరీ వుద్ఘాటించేవారు ఇంగ్లండు రాజ్యాలలోనే "ప్రభుత్వంతో
సంధి" అనే ప్రచారంకూడా ఒకటి లేవదీశారు. అప్పుడు గాంధీ
గారు తమరెందుకూరు సందేశం ఇప్పించవలసిందని తంతి
పంపితే వైస్రాయిగారు "వీల్లేదు" అని సమాధానంపంపారట.

ఆ తర్వాత గాంధీగారు నవ్వు "గౌరవమైన సంధి"ని గురించి కొంత పరిహసిస్తూ మాట్లాడేవారు.

అలాంటి పరిస్థితుల్లో "గౌరవమైనసంధి" అనడానికి అవకాశం ఏమొచ్చింది. ఒకవైపు విజయోత్సాహంతో ప్రభుత్వం కాంగ్రెస్‌ను అణగదొక్కి వేయాలని సర్వప్రయత్నాలు చేస్తూవుంటే, మరొకవైపు అండమానుల్లో భారతీయ ఖైదీలు ఉపవాసాలుచేసి బలవంతంగా చస్తూవుంటే, గౌరవమైన సంధికి శాంతియెక్కడనుండి వచ్చింది గాంధీగారూ ఆయనకి? అని అరికాలు మంట నెత్తికెక్కింది జవహర్‌కి. భారతంలో ధర్మరాజు మళ్ళెంతసేపూ "శాంతి శాంతి" అంటూనున్నా "సంధిసంధి" అంటూనున్నా పట్టుకు వేలాడేవాడు గాంధీ. "అది ఆయన స్వభావం!" అని వూరుకొన్నాడు జవహర్.

సంభాషణలు వేరుగా జరుగుతున్నాయి. పబ్లిక్ చర్యల నణచివేయడానికి ప్రత్యేక శాసనాలెన్నో అమల్లోకి వస్తూనే వున్నాయి. 1933 ఫిబ్రవరిలో జవహర్ తండ్రిగారి సంవత్సరీకం నాడే ఆయన స్మారకార్థం ఏ కార్యం జరపటానికి వీలులేదన్నారు. అది మొదటి సారిమూ కాంగ్రెసు నిర్వహించింది కానేకాదు. మత విషయమైనది. దానికే తేజబహదూరు సప్రూలవంటి మితవాదులు ఆక్షేపణ వహించ నిర్ణయించారు. ఆసమయంలోనే ముందు రాబోయే ప్రభుత్వ పాలనల సూచనలున్నట్లుగా జవహరుగారికొక శ్వేత పత్రాన్ని బహూకరించింది ప్రభుత్వం.

శ్వే త ప త్రం

శ్వేత పత్రమంటే ఒక విధమైన ఫెడరల్ పరిపాలనా విధాన పత్రము సూచన ప్రాయంగా. అది పూర్తిగా చదువు

కొన్న ప్రతీవానికి [illegible] విశ్వాసము రాకపోదు మన భారతదేశా న్నంతనీ జాజ్వల్య మానమైన భారతప్రభుత్వంగా మార్చు చెంది స్తారట. ఎల్లాగ? అంటే అన్నివిధాలైన స్థానాలనీ ఇంగ్లీష్ ప్రతినిధులకే యెక్కువ అధికారాలుంటాయి. ఆ సంస్థానీయులు కానివాగెవరూ అందులో సంబంధమేమీ కల్పించుకోరాదు. అల్లాగెవరైనా చేస్తే సహింప బడదు. అంటే శిక్షిస్తారన్నమాట. అల్లా అంటే శుద్ధ నిరంకుశత్వానికీ దానికీ తేడా యేముంది? పైగా పైన సామ్రాజ్య బంధాలు. అప్పుడు సంకెళ్లా అన్నీ లండను నగరానికీ మనకీ లంకె. పైగా రిజర్వుబ్యాంకు ద్వారా యింగ్లాండు బ్యాంకి మన కరెన్సీ విధానాన్ని, ద్రవ్య విధానాన్ని తన గుప్పిట్లో పెట్టుకుంటుందిట. ఇంకా యినివరలో మనదేశవాసులకేమి హక్కులు న్నాయో అవన్నీ అల్లాగే వుంచబడుతూ యింకా కొన్ని కొత్త హక్కులని కూడా మనకి యిస్తారట. అంతే గాకుండా యీ సమస్త హక్కులని కాపాడే నిమిత్తము మన ఆచారాలన్నీ వాటికి హామీ యివ్వాలట. యింకా సామ్రాజ్య సంబంధాలన్నీ మామూలుగానే సాగుతూనే వుంటాయట. వాటికి తోడుగా మనకి కొన్ని స్వపరిపాల నాధికారాలనికూడా మితంగాయిస్తారట మనకేంద్రకీ రాష్ట్రస్వపరి పాలన యిస్తారట. కాని మన అందరి మీదా వాటిచే నియమింపబడ్డ గవర్నరుగారొకరుంటారు అధికారాలు చలాయిస్తూ వుంటారట. ఆయన ఆజ్ఞకు యేమీ అడ్డువుండదు. ఆయనపై యజమాని [illegible] రాజుగారు భారత దేశం మొత్తానికి ఆయనదే అధికారం. ఈ రాష్ట్రగవర్నరుల తో ఆయన ఆజ్ఞకి లోబడి పరిపాలిస్తూ వుండాలి. నైజాము రాజు సంస్థానాలు లండను నౌకరగాకే. గవర్నరూ అంతే. కాకపోయినా బ్రిటిషువారి దత్తపుత్రులు అయివుంటారట. నైజాముగారు తనయిష్టానుసారం యేమి చేసినా చేయవచ్చు. అంటే సర్వాధికారి. ఆయనకి రాష్ట్రీ

గవర్నరులని శాసించడానికసే అధికారముంటుందట. ఇదీ శ్వేతపత్ర సూచనలు.

కాంగ్రెసు యొక్క ప్రభుత్వ నిర్మాణములో గ్రామీణజాతివారి నైపుణ్యాన్నంతా వినియోగించి తయారుచేశారు. దీన్ని చూస్తే నిజంగా హిట్లరు, ముస్సోలినీ కూడా సిగ్గుపడి బుర్రలు వంచుకోవలసిందే. అంతటి డిక్టేటర్లు కూడా మన వైస్రాయి గారి దగ్గర మళ్లీ వాళ్ళ మూలాల దగ్గర నుంచి నేర్చుకోవలసిందే రాజ్యాంగ చట్టనిర్మాణంలో!

ఇందులో సరిగా చూస్తే భారతదేశం కరచరణాలు రెండూ బంధించిన చట్టాలని తయారుచేసి యింకా అవిచాలక "ప్రత్యేక బాధ్యతలు, రక్షణలు" అంటూ మరికొన్ని నిర్బంధాలని కూడా వానికి చేర్చారు. ఇంక దాంతో మనదేశం కాళ్ళు మెదల లేకుండా వాళ్ళ మూలాల పడివుంటుంది. పైగా యిల్లాంటి వరాలన్నీ మనకి ప్రసాదించినందుకు మనమింకా మోయలేని సుంకాన్ని కూడా చెల్లించుకోవాలట, ఆ సుంకము మొదటి సారికి ఏకమొత్తంగా కొన్ని కోట్లున్నూ, అంతటి నుంచిసాలీనా కొంత తగ్గింపు మొత్తంగానూ చెల్లించుకొంటూ వుండాలట. అల్లా వారు విధించినంత ద్రవ్యాన్ని చెల్లించని పక్షంలో మనకి స్వరాజ్యమూ లేదు రక్షణా లేదు. అసలే భారతదేశం దారిద్ర్యంతో బాధపడుతూవుంటే యీకోట్లన్నీ యెక్కడనుంచి తెచ్చియివ్వాలను? [illegible] చూస్తే మా ఋణఫణాలెల్లాగా నిపాదిగా తీర్చుకుందామనే గదా భారతీయులంతా స్వరాజ్యమో! అంటూ ఘోషించేది!

భారతదేశానికి యివన్నీ యిచ్చిన పరమాత్ములాన్న వారు మనమీద వుండే దయ కొద్దీ ప్రసాదించారట. మన మితవాదులు మొదలగు మహాశయులు వారిని గొప్పగా స్తోత్రపాఠాలు చేయ మొదలెట్టారు.

ఎక్కడా ఏ సామ్రాజ్యమూ కూడా తన క్రింద దేశాలకి బుద్ధిపూర్వకంగా సుఖసుభిక్షాల స్వరాజ్యం కానుకగా ఇచ్చి వుండలేదు. ఇప్పుడు బ్రిటిషు ప్రభువులు మాత్రం ఏమెల్లాయిస్తారు? స్వాతంత్ర్య ప్రదాతల ఔదార్యానికి అర్ఘ్యపాద్యాలు చెప్పినవారికూడా ఇంగ్లాండులో గొప్పగా చర్చలు కూడా జరిగాయి. మహాత్ములూ యిండియానుంచి ఇంగ్లండూ, ఇంగ్లండునుంచి ఇండియా విసుగూ విరామాలు లేకుండా తిరిగి తిరిగి ఎన్నోసార్లు రౌండుటేబులు సమావేశాలకి హాజరై మానగోడు వెళ్ళబోసుకొన్నారు కూడా. అనేక కమిటీల సిఫార్సులనన్నీ కలిపిన ఫలితము తుది నిర్ణయంగా రూపొందింది.

ఇంగ్లాండు వెళ్ళవలసిన అగత్యాలు ఇంతటితో తీరిపోలేదు. ఈ శ్వేతపత్రం మంచి చెడ్డలను విమర్శ చేయడానికి [illegible] జాయింటు సెలెక్టు కమిటీ, రెండోది బ్రిటిషు పార్లమెంటులో. అందులో సాక్ష్యాలివ్వడానికి భారత దేశాన్నుంచి [illegible] చాలామంది అస్సెసర్లుగా వెళ్ళారు. ఇక్కడ ఇంకా అనేక ఇతర కమిటీలు కూడా సమావేశాలవుతూ వుంటాయి. ప్రభుత్వ ఖర్చులమీదనో ఇతర సంస్థల ఖర్చులమీదనో లండను వెళ్ళి దాని వైభవం చూడాలనే ఉత్సాహాలతో వారంతా లండను కమిటీలలో ఏదో ఒకదాంట్లో సభ్యత్వ సంపాదించుకోవాలని పెద్ద పెద్దలు యిక్కడే చాలా మంది కలహాలు పడుతూవుంటారు. మహాదేశ భక్తులులాగ, త్యాగపురుషులులాగు [illegible] సమరవీరుల్లాగ నటిస్తూ బ్రిటిషు సామ్రాజ్య వాదులకి [illegible] సంపాదించుకొని రొమ్ములు విరుచుకొని ప్రగల్భాలు కొట్టుకుంటూ బయలుదేరుతారు. శ్వేతపత్రంలోని [illegible] చట్టాలకి [illegible] సమర్థనకి, [illegible] ప్రమాణాలకి కూడా ఒకకొంత [illegible] చెప్తారు. లండను కష్టసుఖాలన్నీ అనుభవించివద్దామని.

[illegible] వాక్చాతుర్యాలచేతను, ఎదటివారిని ఒప్పించగల [illegible] పాషాణ శాసనాలను కరిగించి మృదుత్వాన్ని [illegible] కంకణాలు కట్టుకొన్నారు వీరంతా. ఈ ప్రతాపాలన్నీ [illegible]రే చెబుతారు కాని వారి అంతర్యాల్లో వారూ [illegible]. [illegible] కాదు యినపగుగ్గిళ్లని. పాప మా[illegible] తా యిక్కడ మనతో చెప్పినట్టుగానే అక్కడికి వెళ్ళి సకల[illegible]లు పడ్డారు. అయితే వారి ఘోష వినేవారెవ్వరు, అక్కడ? అయినా వారి శక్తిలోపం లేకుండా చెప్పగలిగినంతా చెప్పారు. అందులో [illegible] రెస్పాన్సివిస్టు నాయకుడు మిగిలిన వారంతా అక్కడికి [illegible] మాట వినకపోయినా వారి వెంట [illegible] పడేపడే [illegible]స్తూ, వారిళ్లల్లో విందులు సేవిస్తూ త్రిప్పి వేసుకు [illegible] తామెలాంటి మార్పులని కోరుతున్నారో వారిమనస్సులకి [illegible] కపు పట్టు. తుదకి వారికీ వీరికీ [illegible] చేసి చేయనట్టు జరిపించుకొని, [illegible] పుచిప్పల్లా [illegible] చూస్తూ [illegible] రకాయ [illegible], శక్తి [illegible]డాను.

లండను నగరంలో లిబరలు పత్రికవారు శ్వేతపత్రాన్ని సుత [illegible] పనికి రాదన్నారు. ఇక్కడ మన దేశంలో ప్రభుత్వంవారు [illegible] కూడా వారు [illegible]చారు, [illegible] కాంగ్రెసు వారు చేసేపనుల [illegible] [illegible]వారు. అప్పుడప్పుడు కొందరు కాంగ్రెస్ ప్రధాననాయకులని జైలులోనుండి విడుదల చేయ వలసిందని కూడా [illegible] సూచిస్తూవుండేవారు. [illegible] [illegible] వారి [illegible] సూత్రమే చెప్పేవారు కొన్నాళ్లకి [illegible] లిబరలు [illegible], [illegible]కూడా "యింక ప్ర[illegible] కేవిధంగా[illegible] కనక [illegible] ఫలానా వారిని [illegible] విడిచిపెట్టవలసిం"దని కూడా చెప్పారు ఇంకావారు

"యింకముందు వారు న్యాయంగా నడుచుకోకపోతే అప్పుడే పట్టుకొని తగినట్లు శిక్షింపవచ్చును" అని కూడా చెప్పారు. ఇంగ్లండులోని కొందరు ప్రఖ్యాతవ్యక్తులు కూడా "కాంగ్రెస్ వర్కింగు కమిటీ సభ్యుల నందరినీ విడిచి పెట్టవలెనని సానుభూతితో చెప్తూ వుండేవారు. అంతేకాదు వాదించేవారు కూడాను. "మాఅందరి యందు అంత అవ్యాజప్రేమ జూపించిన వారందరి యెడల అప్పటికింకా జెయిళ్లలోనున్న మేమందరమూ కూడా కృతజ్ఞులమై వుండక తప్పదు" అని జవహరులాలు అన్నారు. ఇంకా "సహృదయ హృదయులు మాసంపూర్ణ వాంఛితమైన స్వరాజ్యాన్ని కూడా దయచేస్తే యెంతో బాగుండు" ననుకొనేవారట, జవహరు. వార్లంతా పూటికి నూరు పాళ్లూ బ్రిటిషు వారు అందు చేత వారికీ మనకూ మధ్య [illegible] అగాధం అడ్డు.

మనదేశంలో ప్రభుత్వం జరిపే నానా చర్యలని వారు గర్హిస్తూనే వుండేవారు. ప్రభుత్వం లాంఛనంలోని లిబరలు పక్షీయులకే వున్నట్లయితే మనకీ పాటికి స్వరాజ్యం వచ్చేసేవు- ఉదా కన్సర్వేటివు ప్రభుత్వం కావడంవల్ల వారంతెకంటె యేమీ చేయలేరు. ప్రస్తుతము వారికి ఏవిధంగానూ శక్తి చాలదు, అయినా వారిలో కూడా కొందరు పలుకు బడిగల గౌరవనీయులు లేకపోలేదు. ఈనాయకులున్నా లిబరలు రెస్పాన్సివిస్టు సంఘాలున్నా కలిసి ప్రభుత్వా కష్టములలో చిక్కు కొన్నప్పుడు ప్రభుత్వ నీతికి తమ నైతిక బలాన్నిచ్చి అపార సేవచేశారు. శ్వేతపత్రము చాల చెడ్డదని లిబరలు నాయకులంతా చెప్పారు.

1933 వ ఏప్రిల్ లో కలకత్తా లిబరల్ ఫెడరేషను సభలో లిబరల్ నాయకాగ్రేసరుడైన శ్రీనివాసశాస్త్రిగారు శ్వేతపత్రి చట్టాన్ని అమలు పెట్టాలని వాదించారు. అది యెంత హానికరంగా

వున్నాను "చేతికి వచ్చిన దాన్ని జారవిడుచుకోవడం తెలివి తక్కు-వతనమనిన్నీ, ఇచ్చిన దాన్ని పుచ్చుకొని అమలులో పెట్టుకొని సాధక బాధకాలని తర్వాత విచారించుకోవచ్చు" ననీ ఆయన చెప్పారు. అంతకంటే శక్తిలేనప్పుడు నోరు మూసుకొని వూరుకోడం ధర్మమన్నారు. అంతేగాకుండా "మనకి జ్ఞానము, అనుభవము, మితము, ఒప్పించగలశక్తి, పలుకుబడి, నిజమైన సామర్థ్యమూ వుంటే ప్రభుత్వాన్ని యెదిరించడానికిదేమంచి తరుణము, లేనినాడు మాటాడక వూరుకోడం మంచిది." అని చెప్పితే కలకత్తాలోని స్టేట్సుమన్ పత్రిక ఆయన వుపన్యాసాన్ని "ప్రకాశమానమైన శబ్దజాలము" అని వ్యాఖ్యానించింది.

శాస్త్రిగారికి మృదుమధురగంభీర శబ్దజాలాన్ని వాడడం బాగా అలవాటు. అందుచేతనే ఆయన మహావక్త అనిపించుకొన్నాడు. ఒళ్ళు తెలియని వుత్సాహంతో ఆయన ఏవిధంగా వుపన్యసిస్తూవుంటే శ్రోతలు సాంద్రముగ్ధులై గ్రుడ్లప్పగించి చూస్తూవుంటారు. అందులోని భావమేమిటో వూహించరు. ఆ శ్రావ్యశబ్దవాహినిలో బడి మునిగి కొట్టుకుపోతూ వుంటారు. ఒక్కొక్కప్పుడు ఆయనా వేశంలో తానేమి చెప్పుతున్నాడో తనకూ తెలియదు. శాస్త్రిగారి వుపన్యాసంలో మూలసూత్రాలమాట యేలావున్నా రెండువిషయాలు మాత్రం గమనించక తప్పదు. (1) బ్రిటిషు ప్రభువులు మనకేమి చేసినా "ఆదీమన మేలునకే" అని తలవొగ్గక తప్పదనడమున్నూ (2) మనమీహద్దుమీరి నడవగూడదనిన్నీ శాస్త్రిగారి సలహాప్రకారం నడిచినట్లైతే భారత దేశం యెప్పటికి యిల్లావుండవలసిందే "స్థిరోభవ వరదోభవ!" అంటూను.

శ్వేతపత్రం చట్టము మంచిది కానిమాట వాస్తవమే అయినా మనం అసమర్థులం కనుక దానికి దాసులు కావలసిందే అంటాడు,

ముకలని. అవినిజంగా చట్టాలైతే ఆచరించడానికి తానుసిద్ధంగా వున్నాడా? అల్లా చెప్పితేకొంత బాగుండును. బ్రిటిషువారి చెప్పు చేతలలో మనిషికనక ఒకవేళ తాను సంసిద్ధుడనే అని అన్నప్పటికీ ఒక దేశంయొక్క, ఒక జాతియొక్క భవిష్యత్తుని అరికట్టడానికి మనమెవరము? తానెవ్వరు? ఎవడైనా భవిష్యత్తులో కూడా (సూర్యచంద్రాదులున్నంత కాలమూ) ఈశాసనానికి మనభారతీయు లెవ్వరూకూడా వ్యతిరేకంగా నడవకూడదు అంటే 40 కోట్ల జనాభాని గురించి యెవ్వరు హామీయివ్వగలరు? అలా టిషరతోసి యేనైతిక రాజకీయప్రమాణాలుగాని పాలకులయాజ్ఞలకి తలవొగ్గు తామని అంగీకరించగలరా? ఇంతకీ దేశాభివృద్ధికి మైనరు వాటిని వొప్పుకోవచ్చు. దేశంయెప్పుడూ మైనరుఆస్తిలాంటిది. దాన్ని అభివృద్ధిచేయడానికి మేజరైన జాతీయనాయకులకి అధికారం వుంటుంది. కాని దాన్ని దుర్వ్యయంచేయడానికిన్నీ, అన్యాక్రాంతం చేయడానికిన్నీ వుంటుందా? ఆమహామేధావి యీమాత్రం ఆలో చించుకోలేమనుకొన్నారు కాబోలు.

శాస్త్రిగారి పాతవుపన్యాసాన్ని గురించి జవహరుగారు యింతవరకు యెందుకు వ్యాఖ్యానించారంటే ఆవుపన్యాసంలోని ఘనతగాని, లిబరలుఫెడరేషను ఘనతగాని కారణంకాదు. లిబరలు పార్టీనాయకుల మనఃప్రవృత్తులు యెల్లావుంటాయో తెలియబరచ డానికే వారెంతసమష్ఠులున్నా గౌరవనీయులు అయినా బ్రిటిషువారి చంకలోబిడ్డలు. 1936 జూనులో కూడా ఆయన మరొకవుపన్యాసం చెప్పుతూ 1927 వరకూ తానుభారతసేవక సంఘానికి ధ్యక్షుడుగా వుంటూ ఆసమయంలో బ్రిటిషువారి పరిపాలన హఠాత్తుగా పడిపోయి, భారతదేశానికి మహోపద్రవం కలుగబోతూవుంటే తాను అమాంతంగావురికి ఆవుపద్రవాన్ని యెదుర్కొని రక్షించానని

చెప్పారు. "పిరికిపిట్ట వసుధాతలంలో కాళ్ళుపైకి పెట్టి వెలకిలాపడుకో వడం ఆకాశంపైనుంచి ప్రపంచంమీద పడిపోకుండా ఆపడానికంటుం దట?" అన్నావుంది శాస్త్రిగారి ప్రగల్భం. ఇంకా యేమన్నారంటే "బ్రిటిషువారికి సహనం మొత్తో యెక్కువ. సహనం ముందు పుట్టింది బ్రిటిషువారు తర్వాత పుట్టారు. అందుచేతనే మనభారతీయులు వారి శాంతాన్ని యెన్నివిధాల భంగపరచాలని, యెన్ని దౌర్జన్యాలు చేసినా, చేస్తూన్నా వాటినన్నింటిని యెంతో ఓర్పుతో సహిస్తున్నారు." అని చెప్పారు. అదినిజమే అయితే అభినందనీయమే! సత్యమేనా? బ్రిటిషువారి సహనం జలియన్ వాలాబాగ్ హత్యల రూపంలో మనమంతా కళ్ళారా చూస్తూన్నదేకదా! పాపం! వారు సహనశక్తిగలవారూ, మనం కేవలం పశుప్రాయులమూ శ్రీశాస్త్రి గారి దృష్టిలో. అయితే ఆశాస్త్రిగారూ భారతీయుడేకదా మనతోపాటు ఆయనకూడానా? పశుత్వం! యదార్థం చెప్పాలంటే జాతీయదృష్టిలో భారతప్రభుత్వానికి సంపూర్ణాధికారాలివ్వించాలని శాస్త్రిగారి తపన. మన పుత్రాలు పిల్లపిల్లతరంతరంకూడా బ్రిటిషు వారి దయధర్మబిచ్చంతో వుండాలన్నమాట. భారతీయులు సామర్థ్యం కలవారో లేనివారో అప్పుడే శాస్త్రిగారేమి చెప్పుతారో వినాలి." అన్నారు జవహరుగారు.

స్టేట్సుమన్ పత్రికలో యీవ్యాసం చదివేసరికి బ్రిటను భారతదేశాలకు సంబంధించిన శాస్త్రిగారి వుద్దేశం "డైహార్డు" అనగా బ్రిటిషు కన్సర్వేటివుల దృష్టితో యెంత సమానంగా వుందో తెలిసిపోతుంది. లోపలి వైనాల్లో కొన్ని భేదాలున్నా ప్రధానలక్ష్యం మాత్రం యేమీ తేడాలేదు. విన్‌స్టన్ చర్చిలు దొరగారుకూడా సరిగ్గా యిల్లాగే చెప్పివుంగురు. శాస్త్రిగారు వామపక్షానికి చెందిన లిబరల్ పార్టీ నాయకుల్లో మిక్కిలి చాకచక్యంగలవారు. శాస్త్రి

గారి చరిత్ర కాభి ప్రాయాలు. ప్రాపంచిక వ్యవహార భావాలు జవ
హరు గారికి యెంతమాత్రము నచ్చలేదు. ఆయన భావాలు ఆంగ్లే
యులకేగాని ఇతరులెవ్వరికీ కూడా నచ్చవనే జవహరుగారి
నమ్మకం. విశాల భావాలున్న యాంగ్లేయునికి కూడా సమ్మతి కావని
అన్నారు. శాస్త్రిగారు ప్రవచనాన్ని. భారతదేశాన్ని కూడా ఆంగ్లే
యుల కష్టార్జితాన్ని చూస్తున్నారు.

అప్పటికి రొమ్ముకొట్టుకొని తన దేశంలో నిత్యమూ జరుగుతూ
వుండే అసాధారణ చర్యలన్నింటిని కన్నులారా చూస్తూకూడా నిర్ల
క్ష్యంగా మాట్లాడుతున్నాడంటే యేమనుకోవాలో తెలియ
దన్నారు. ఆయన రష్యా, జర్మని, ఇటలీలని ఉదాహరణగా చెప్పు
తాడేగాని తన దేశంలో స్వాతంత్ర్యాలేమయ్యాయో, అవన్ని
యెందుకు అణగద్రొక్కబడ్డాయో చెప్పడు. సమాచారాలు ప్రక
టింపబడకుండా పత్రికలని అరికట్టడంచేత సరిహద్దు రాష్ట్రంలోనూ,
బంగాళంలోనూ జరిగిన రాక్షస కృత్యాలేవీ ఆయనకి తెలియక
పోవచ్చును. కాని తన మాతృదేశం పరాధీన బాధలున్నా,
వాటిని నివారించుకోవడానికి ప్రజలు ప్రయత్నాలతో పడుతూ వున్న
కలహం కూడా యెరుగడా? అన్ని ప్రాంతాలలోనూ అమలుపరచ
బడ్డ పోలీసుచర్యలూ, సైనిక చర్యలూ కూడా తెలియవంటే యెవ
రైనా నమ్ముతారా? ఆర్డినెన్సులు, కారాగారాల్లో కూడా జరిగిన
నిరశన వ్రతాల మాటకూడా వినలేదా? ఆయన ఆంగ్ల దేశాన్ని
ఏ స్వాతంత్ర్యం కోసం పొగడుతున్నాడో ఆ స్వాతంత్ర్యాలన్ని
ఆ యాంగ్లేయుల చేతనే అపహరింపబడ్డాయి అన్న సంగతి కూడా
గుర్తు లేదు కాబోలు.

శాస్త్రిగారు కాంగ్రెసును వొప్పుకొన్నా వొప్పుకోకపోయినా
దాన్ని విమర్శించడాని కాయనకీ అధికారం వుంది. కాని మాతృ

దేశపు స్త్రీపురుషులంతా సమధిక ధైర్యసాహసాలతో స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నా, ఆత్మార్పణలుకూడా కళ్ళారాచూచిన గ్రహణశక్తి గల్గినతాను వారివిషయమై వొక్క-కన్నీటిచుక్క-నైన విడవగల్గెనా? వొక్క-నిశ్వాసాన్నైనా విడువ గలిగాడా? మన పాలకులు భారతీయుల హృదయాలని పైశాచికంగా గొడ్డళ్ళతో నరికాచి నప్పుడైనా తనహృదయం రవంతైనా ద్రవించిందా? లక్ష లాది జనులు సామ్రాజ్య ఘోరరాక్షసికి బలైపోతూంటే తనకినవ్వు లాటగా కనిపించిందా? అల్లాంటి బ్రిటిషు ప్రభువులు తనకి సహన పరులుగాను, శ్రేయోదాయకులుగాను కనిపించారా? ఎంతసమంజస మైన నృగు మధుర వాక్కు-లో!

1930-లో జరిగిన సంఘటనల గురించి వెరియర్ ఎల్విన్ అనే ఒక ఆంగ్లేయ మహోన్నత నాయకుడు ఇల్లా శ్లాఘించాడు "ఒక జాతి అంతాకూడా తనమానసిక దాస్యమనే సంకెళ్ళను త్రెంచి వేసుకొని ఆత్మగౌరవమనే ప్రస్థానాన్ని సాధించడానికి తెగించ డము మహోద్భుత విషయము. సత్యాగ్రహ పోరాటంలో అసంఖ్యాక కాంగ్రెస్ వాలంటీయర్లు చూపెట్టిన అద్భుత శిక్షణమునూ, రాష్ట్రీ యవర్ణసభలలో నొకడు ఉదార ధృవపత్రానిచ్చిన శిక్షణము-శ్లాఘనీ యాలు." అల్లాంటి విదేశీయుడు ప్రత్యర్థిక జాతికిచెందిన వాడికైనా హృదయం ద్రవించిందిగాని శాస్త్రిగారికేమీ చీమైనా కుట్టలేదు. అదెలాంటివజ్ర హృదయమో!

లిబరలునాయకులుతమజాతికిన్నీ, ఆధునిక భావాలకీదూరస్థులై పోయారు. వారుచదివిమూలపార వేసిన పుస్తకాలలో భారత దేశమూ లేదు, భారతీయులూ లేరు. తామెక్కడివారో తమ రేయెరగరు. వారికాదృష్టి అసలే అనడం లేదు. ప్రభుత్వాదరణమనే దుర్మాంసాలు పెరిగి వారెంతసేపు ఆత్మస్తుతి, పరనిందమాత్రమే నేర్చుకొన్నారు.

గారి చరిత్రకాభిప్రాయాలు. ప్రాపంచిక వ్యవహార భావాలు జవహరు గారికి యెంతమాత్రము నచ్చలేదు. ఆయన భావాలు ఆంగ్లేయులకేగాని ఇతరులెవ్వరికీ కూడా నచ్చవనే జవహరుగారి నమ్మకం. విశాల భావాలున్న యాంగ్లేయుడికి కూడా సమ్మతి కావని అన్నారు. శాస్త్రిగారు ప్రపంచాన్ని. భారతదేశాన్ని కూడా ఆంగ్లేయుల కళ్ళద్దాలలోనించి చూస్తుంటారు.

అప్పటికి రోజుల్లాగానే తన దేశంలో నిత్యమూ జరుగుతూ వుండే అసాధారణ చర్యలన్నింటిని శాస్త్రిగారు నిర్లక్ష్యంగా చూస్తున్నారు అంటే యేమనుకోవాలో తెలియదన్నారు. ఆయన రష్యా, జర్మని, ఇటలీలని ఉదాహరణగా చెప్పుతాడేగాని తన దేశంలో స్వాతంత్ర్యలేమున్నాయో, అవన్ని యెందుకు అణగద్రొక్కబడ్డాయో చెప్పడు. సమాచారాలు ప్రకటింప బడకుండా పత్రికలని అరికట్టడం చేత సరిహద్దు రాష్ట్రంలోనూ, బంగాళంలోనూ జరిగిన రాక్షస కృత్యాలేవి ఆయనకి తెలియక పోవచ్చును. కాని తన స్వంత దేశం పరాధీన బాధలున్నా, వాటిని నివారించుకోవడానికి ప్రజలు ప్రయత్నాలతో పడుతూవున్న కలహం కూడా యెరుగడా? అన్ని ప్రాంతాలలోనూ అమలుపరచబడ్డ పోలీసుచర్యలూ, సైనిక చర్యలూ కూడా తెలియవంటే యెవరైనా నమ్ముతారా? ఆర్డినెన్సులు, కారాగారాల్లో కూడా జరిగిన నిరశన వ్రతాల మాటైనా వినలేదా? ఆయన ఆంగ్లదేశాన్ని ఏ స్వాతంత్ర్యం కోసం పొగడుతున్నాడో ఆ స్వాతంత్ర్యాలన్ని ఆ యాంగ్లేయుల చేతనే అపహరింప బడ్డాయి అన్నసంగతి కూడా గుర్తులేదు కాబోలు.

శాస్త్రిగారు కాంగ్రెసును వొప్పుకొన్నా వొప్పుకోకపోయినా దాన్ని విమర్శించడాని కాయనకీ అధికారం వుంది. కాని మాత్ర

ఇంకా చెప్పాలి? నిజమైనవైఖరి ఏదనో? లిబరలునాలు పార్టీవారి పరిస్థితి నిజంగా ఆలోచిస్తే చుక్కానిలేని ఓడవంటిది. సముద్రంలో గాలి ఎల్లావిచితే అల్లాకొట్టుకపోవలసినవారే. తుఫానుపట్టిందిరా అంటే యింక చెప్పనే అక్కరలేదు. వారికియేమీ ఆదర్శాలూలేవు నైతిక ప్రమాణాలూలేవు. వారికెప్పుడు మానసిక వికాసంలేకుండా ప్రభుత్వాన్ని పొగుడుకొంటూవారిని పట్టుకు వేల్లాడవలసినవారే. వారువట్టిపిరికిగుంపు(గోతులు) చీమచిటుక్కు మందంటే ఉలిక్కిపడుతూ బెదురుగాపులతో నాలుగువైపులా "యెవరువస్తున్నారా?" అని చూచుకొంటూ అర్థరాత్రికటికచీకట్లో నిర్జనప్రదేశంలో ఒంటరిగా ప్రయాణంచేసే ఆడుదానిలాగవుంటుంది వారిబ్రతుకు. వారు దైహికమానసికాలుగా పూర్తిగా దుర్బలులు. కాళ్ళుతడబడుతూ, జంకుతూ, ముందుకుపోలేక, వెనక్కివెళ్ళలేక ఎప్పుడు దీర్ఘాలోచనతో, నిలువెల్లా సందేహాలతో ఒకగమ్యంలేకుండా పోతూవుంటారు. వారు భారతీయరాజకీయ రంగాల్లో షేక్స్పియరు హేమ్లెట్టులాంటివారు.

లిబరలువారి వారపత్రిక "సర్వెంట్సు ఆఫ్ యిండియా" శాసనోల్లంఘనం చివరిరోజుల్లో ఆపత్రిక "కాంగ్రెసువాళ్ళు జెయిళ్ళకి వెళ్ళేదాకా కుప్పిగంతులుచేస్తారు. తీరావెళ్ళినదగ్గరనుంచి "జెయిలు తప్పించి బయటకతీసువెళ్ళేధర్మాత్ములెవ్వరా?" అంటూ తహతహలాడిపోతూవుంటారు. ఆమాత్రందానికి యీచేతగాని సిరావేశాలెందుకు? అని నిందించిందట. అంతేగాకుండా, "కాంగ్రెసువాళ్ళనీతి అంతే!" అనికూడా అందిట. "ఆర్డనెన్సులని, యితర శాసనాలని ధిక్కరించడమే కాంగ్రెసునీతి" అని అచ్చాకొంతవరకు యదార్థముందును.

రాజకీయ దౌర్జన్యులని పేరుపెట్టి యింతమంది కాంగ్రెసువారిని జెయిళ్ళకి పంపి జెయిళ్ళలో నిర్బంధించడంలో కూడా ప్రభుత్వానికి చాలాకష్టతరమైన సమస్యగానే యేర్పడింది. ఇంతమందికి వసతి, తిండి, బట్టా వగైరా ఎక్కడనుండి తెచ్చిపెట్టగలదు? అదీవారికొక కొత్త పరీక్షగానే తయారైంది. పైగా ఇది ప్రభుత్వం పునాదులనే కదిలించివేస్తున్నది. భయము వేసింది వారికి. అదివారి పరిపాలనా విధానాన్ని బలపరచడానికి సారె వెల్లడిచేసుకొంటూ వచ్చినట్లు కనబడింది. వారియునప తప్పుల్ని దాచుకోడానికి ముఖమల్ కప్పడానికి ప్రయత్నిస్తున్నారు. ఎన్నోకష్టాలు పెట్టినా సహించుకొంటూ తాము తప్పనిసరిగా అనుకొని ప్రజలతో వేగడంకంటే ప్రభుత్వానికి యెక్కువ ఆగ్రహం తెప్పించేది యింకొకటి వుండబోదు. కనుక అప్పుడప్పుడు ఈ నిర్బంధవిధానాన్ని కారాగారాన్ని కూడా ధిక్కరించారు. అది ప్రజలకు కొత్తమేలు చేస్తున్నది. దానివల్ల ప్రజలకియెక్కువ బలముకలుగుతోంది, ప్రభుత్వానికి నష్టమూ చేస్తుంది.

నీతియొక్క విలువ చాలాముఖ్యమైనది. "స్త్రీపురుషులు అన్యాయంగా కారాగారాల్లో పెట్టే ప్రభుత్వ రాజ్యాల్లో ప్రజలకి జెయిలే మంచి నివాసము." అని థోరో ఒకప్పుడు చెప్పాడు. ఆమాట బిబరిలు సాధువులకు ముక్కాలలా వారికి కష్టంగావుంటే వుండవచ్చు. ఆ సన్నాళ్ళు ఘాటుకే కేటూ బంధం లేకపోయినా కాంగ్రెసువారు యెన్నిసార్లైనా అనేకసార్లు జెయిళ్ళలోనే వుండిపోవలసివస్తోంది. ప్రభుత్వమొక్క దౌర్జన్యాన్ని, హింసాపద్ధతి యెప్పుడూ మమ్మల్ని అణచివేయదు. మమ్మల్ని భయపెట్టడానికి, ప్రజలని దోచుకోడానికి, సహాయపడే ప్రభుత్వంలో కూడా నైతికజీవితము లభించేందుకు నాకు అవకాశాలు దొరుకుతున్నాయి? అని జవహరుగారూ, సహచరులూ తరుచు అనుకొనేవారట. ఔను! ఆమాట నిజమే!

''కాంగ్రెసువాళ్ళు'' అంటే కేసరినిచూచినట్లు చూస్తూ, పోలీసులచే ఎల్లప్పుడూ పరీక్షింపబడుతూ వానిమాటలు పొర్టుహోండు వ్రాసుకొని అందులో రాజద్రోహమేమైనావుందేమోనని తనిఖీలుచేయబడుతూ వారిచ్చే ఉత్తర ప్రత్యుత్తరాలన్ని విప్పి చదువుతూ, సర్వాంతర్యామిలాగ ప్రత్యక్షమై వారు ఎప్పుడూ వాడివెన్నంటి తిరుగుతూ ''వీణ్ణియెల్లాగరా అరెస్టుచేయడము'' అని నిత్యము కనిపెట్టి చూస్తూవుంటూవుంటే యిల్లా బ్రతికేవాళ్ళు జెయిలు వెలుపలనుంటే సుఖమేముంది? మేమెప్పుడూ కోరని ప్రభుత్వాధికారానికి శిరసొగ్గవలసిందేకదా! విజ్ఞాన సాధనావకాశాలు సుతలామూ లేక మాలోనున్న సత్యాన్ని దూరంచేసుకొని, వారుచెప్పే నీచకృత్యాలకి దోయిలొగ్గుతూ నిస్సహాయులమై పడి వుండవలసినదేకదా! లేదా వారినెదిరించి తిరిగి వారు విధించే శిక్షలనుభవించవలసిందే. కనక రెండవదౌర్భాగ్య జీవితంకంటె జెయిలుజీవితమే మేలు. అని శ్రీజవహరుగారు చెప్పారు.

దీర్ఘ శిక్ష పూర్తి అయింది

జవహరులాలుగారి రెండేళ్ల శిక్ష పూర్తికావస్తోంది. ఆయన శిక్ష రెండు సంవత్సరాలలోనూ ఆయన సత్ప్రవర్తనకి మూడు మాసాలు రిమిషను యిచ్చారు. అందుచేత 21మాసాలతో శిక్షపూర్తౌతోంది. తనను విడుదల చేస్తారు అని తెలిసినప్పటినుంచి ఆయనలోని మానసిక మాంద్యం అంతరించి దానిస్థానంలో ''నేను విడుదలైతే యేమి చేయాలి?'' అనే వివిధభావోద్రేకాలు రేగనారంభించాయి. ఈ రీత్యామనశ్శాంతి కొంత పోయింది. ఆప్రశ్నకి సమాధానాలు అన్నీ ఒక కొలిక్కి రాక ఆయన ఆనందాన్ని కాస్తా కాజేస్తున్నాయి. కాని ఆభావాలు యెంతోకాలం తనలో నిలువవని తనకు తెలుసు. ఎంతకాలంనుంచో అణచి పెట్టబడ్డ ఆయన ఉత్సాహశక్తి

బోయిలరులో స్టీములాగా పైకి తన్నేస్తోంది. ఎప్పుడు బయటికి పోదామా అని తొందరపడి పోతున్నారు.

ఇల్లాగుండగా 1933 జూలై నెలాఖరున "సేనుగుప్తా చనిపోయాడు" అనే విషాదవార్త పిడుగులాగ వచ్చి ఆయన చెవిలో పడింది. ఆయన, జవహరుగారూ చాలా కాలం కలిసి కాంగ్రెస్ వర్కింగ్ కమిటిలో పని చేశారు. అంతేగాకుండా వారి చిన్నతనాల్లో కేంబ్రిడ్జి చదువుల్లోనే కలుసుకొన్నప్పటినుండి స్నేహితులుగానే వుండేవారు. జవహరు అక్కడ ప్రవేశించే సరికే సేనుగుప్తా పట్టభద్రుడయ్యాడు.

సేనుగుప్త యిప్పుడు డిటెన్షనులో వుండి చనిపోయారట. 1932 సంవత్సరారంభంలో సేను యూరపు నుండి తిరిగి రాగానే రాజకీయ ఖైదీగా యరెస్టు చేయబడ్డాడు. అప్పటినుంచి కూడా ఖైదీగాగాక డిటెన్యూగానేవుంచిపోయారు. జెయిలులోనే ఆయన ఆరోగ్యం చెడింది. ప్రభుత్వం అనేక సౌకర్యాలు కలిగించింది కాని నిష్ప్రయోజనమయ్యాయి. కలకత్తాలో ఆయన అంత్యక్రియల సందర్భములో బ్రహ్మాండమైన ఉత్సవం జరిపారు. గౌరవించారు. చిరకాలనిర్బంధనచే బాధపడుతూవున్న వంగమాత ఆత్మ యీమహస్సంఘటనతో దురపించి పోతోంది.

సేనుగుప్తలాగే సంవత్సరాల తరబడి డిటెన్షనులోవుండడము చేత సుభాష్ చంద్రబోసు కూడా ఆరోగ్యం చెడి చికిత్సకోసం యూరపు వెళ్లడానికి సమ్మతింపబడ్డాడు. కాంగ్రెస్ ప్రముఖుడని బిరుదు పొందిన విఠల్ భాయి పటేలు కూడా రోగంతో మంచం తీసుకొంటూ యూరోపాలోనేవున్నారు. వీరిద్దరు జెయిలు వెలుపలి శరీరకష్టాలకన్న, జెయిల్లో వుంటు అక్కడి కష్టాలు తట్టుకోలేక చనిపోయినవారే. ఇంకా యెంతమందినో యీ జెయిళ్ళు బలిపుచ్చుకోదలచారో

యెందరు [illegible] మనిషి శ్రమజీవులు [illegible]నాశనమైపోయారో, యింకాయెంతమంది పిచ్చివాళ్ళు [illegible] గాలేదో చెప్పలేము.

దేనిని [illegible] యీదేవిధంగా పైకి కనబడకుండా లోలోపల ననుభవించే యీ [illegible]ములుగాక యిప్పుడు సేనుగుప్త మరణం వల్ల జవహరుగారి కళ్ళకు కట్టినట్టు సుస్పష్టమైంది. ఈభావనవల్ల ఆయనకి కొంచెం నిరాశ. నిస్పృహకూడా పుట్టాయి. "ఈపాట్లన్ని యెందుకోసము? ఏమహాపని సంపాదిద్దామని?" అని జవహరు అనుకొన్నారు. ఆయన [illegible] కృషివల్ల కలిగిన ఒత్తిడివల్లనూ, అక్రమమైన [illegible] కాలవల్లనూ కలిగే శ్రమలన్నీ తట్టుకొంటూ ఆరోగ్యం [illegible] చెడకుండా యింత వరకూ రాగలిగారు. బహుశః అదితన [illegible] ద్వారా లభించిన పిండశక్తివల్లనూ, చిన్ననాటినుండి ఆయన విడువకుండా చేస్తూవున్న శరీర వ్యాయామము చేతనూ లభించిన బలమని అనుకొన్నారు. ఎవ్వరైన జబ్బుగా వున్నారన్నా, బలహీనంగా వున్నారన్నా, వూబకాయులుగా వున్నారన్నా అల్లాంటివారిని చూడడానికి జవహరుగారికి అసహ్యంగా వుండేదట. ఆయన యెప్పుడూ వ్యాయామంచేస్తూ, మంచి గాలిపీలుస్తూ, తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకొంటూవుంటే రోగాలు వారిదరికిరావని ఆయనఅన్నారు. అల్లానడుచుకొనే తాము ఆరోగ్యవంతులుగా వున్నారట. మనదేశంలో మధ్యతరగతి ప్రజలకి వచ్చేరోగాలిన్నీ తిండిపోతు[illegible]వల్లనే, తొందరపాళ్ళు వస్తూవుంటాయని ఆయన అన్నారు. తల్లులు అవివేకంచేత బిడ్డలుబాగాబలంగావుంటారనుకొని వారికి తరుచుగా చిరుతిళ్లు యెక్కువగా పెట్టివారిని శాశ్వత అజీర్ణరోగులనుగా తయారు చేస్తూవుంటారు. పైగావాళ్ళకి దుస్తుల మీద దుస్తులుతొడిగి యెక్కువ గుడ్డలతోకప్పి వుంచుతారు. అందుచేతవారికి సరియైనగాలిన్నీ సూర్యరశ్మిన్నీ శరీరాలకి తగులక పాలి

పోయి వుంటారు. [illegible] మిశ్రమాంది [illegible] పూర్వులకంటె [illegible] లభ్యమైన [illegible] చేసినాన్ని [illegible] అరిగి [illegible] నాగరికత సౌకుమార్యమూ [illegible] హాయులుగానే వుంచేసారు.

[illegible] తులాలు [illegible] చేసిన [illegible] జీర్ణము చేసుకోవాలి [illegible] సీమాలని [illegible] కాశ్మీర బ్రాహ్మణుల [illegible] 192[illegible] సం॥ [illegible] ఆయన [illegible] వారు. కానీ [illegible] స్వదేశం [illegible] పూర్తిగా విసర్జించేశారట. [illegible] మీద యిష్టంతప్పిపోయింది.

ఒకసారి జెయిలు [illegible] గారికి నిత్యమూ జ్వరం తగులుతూవుండేదట. అప్పుడు [illegible] ఎరకూతాను [illegible] ఆరోగ్యవంతు [illegible] అప్పుడా జ్వరం తగులుతూవుండడంతో ఆగర్వ పరిహారమైపోయి

సంముకా. [illegible]రోగాని అజ్ఞానలక్షణముగానీ కాదుట, అదివరకెప్పుడూ వుత్సాహంతోనూ, బలంగానూ, చురుకుదనంగానూ వుండేవాడల్లా ఆజ్ఞానంలో ఆసనాలన్నీ వ్యతిరేకాలై ఏదోవికారరూప మొకటి తనమొకుట ప్రత్యక్షమౌతూవున్నట్లు తోచేదట, ఆయనకి. దానితో చెప్పలేని భయమేకో ఆవహించేదట. అంతమాత్రంచేత "చచ్చిపోతానేమో" అనేటంత ధైర్యం మేమీ కలగలేదటగాని శారీరకమానసిక పరిశ్రమ అణిగిపోయిందట.

కృత్యాద్యవస్థమీద యెల్లాగైతేనేమి ఆవ్యాధినుంచివిముక్తులై అయన తనశరీరాన్ని మనస్సునీ స్వాధీనంలోకి తెచ్చుకోగలిగారు. ఆవ్యాధిఅంతా శీతకాలంలో చాలాసేపు యెండలో నిత్యమూ కూర్చుంటూవుండడంచేత నయమైందట. (దాన్నే ప్రకృతివైద్యులు సూర్యస్నానమంటారు.) ఆయనతోడివారంతా కోట్లు రగ్గులూ కప్పుకొనిన్నీ "వృహూహూ" అని వణుకుతూవుంటే జవహరు యేమీ తొడుగుకోకుండా యెండలో కూర్చునికులాసాగా కాగుతూవుండేవారట. శీతకాలంలో అల్లాచేయడానికి ఉత్తర హిందూస్థానంలోనే అనుకూలంగా వుంటుందట. దక్షిణహిందూస్థానంలో నైతే ఆయెండవేడి భరించడం చాలాకష్టము అని జవహరుజీ అన్నారు.

జవహరుగారు చేసేవ్యాయామాలలోకల్లా "శీర్షాసనం" వేయడం ఆయనకిచాలా ఆనందంగా వుండేదట. శరీరానికదిచాలా మంచి ఆరోగ్యాన్నిస్తుందని ఆయనఅనుభవంమీద చెప్పినమాట. నిత్యమూ శీర్షాసనందినానానికొక అరగంటసేపైనా వేస్తూవుంటే జీవితచాపల్యాలు చాలావరకు తగ్గిపోతాయనిన్నీ, మానవుడిలో సహనశక్తిచాలా వృద్ధిపొందుతుందనిన్నీ కూడా అన్నారు. తాను ఆరోగ్యంగానేవున్నానని అనుకోడం (అనుమానంలేకుండా) వల్ల ఆయనకి ఆత్మశక్తి యెక్కువై వుత్సాహాన్ని యిస్తూవుండేది

(ఆత్మశక్తివల్ల రోగాలుకూడా నిరోధింపబడతాయి.) ఆయాత్మ శక్తిన్నీ, ఆ ఉత్సాహమున్నూ జవహరుగారిని జెయిల్లోనూ, వెలుపలా కూడా కలిగేపరిస్థితుల మార్పులలో చాలా కాపాడాయి. పరిస్థితుల మార్పులు తనను పడగొట్టేటట్టు కనిపించినా కొలది కాలంలోనే వాటినుంచి తేరుకోగలిగేవారు. ఆయన అన్నింటా ఉచితానుచితము నెరిగినవాడున్నూ, మితముగానుండేవాడున్నూ అవడంచేతనే తుదకి తలనొప్పికూడా యెరగని ఆరోగ్యవంతుడుగా నుండేవారు. నిద్ర పట్టకపోవడమెలాంటిదో ఆయనికి తెలియదట. చదువుతోనూ, వ్రాతలోను గుడ్డివెలుతురులో పనిచేయవలసి వచ్చినప్పటికిన్నీ కంటిజబ్బులన్నవి కూడా యెన్నడూ ఆయనదరికి వెళ్ళలేదు. వారి ప్రత్యేక నేత్రవైద్యుడు ఒకప్పుడు తనను ఒకటిరెండు సంవత్సరాలలో కళ్ళజోడు వుపయోగించవలసి వస్తుందేమో అని అన్నారటగాని ఆపరిస్థితి జవహరుగారికెన్నడూ తటస్థించనేలేదు. అదిచూచి ఆనేత్రవైద్యుడు చాలాఆశ్చర్యపడ్డాడు. తనజోస్యం తప్పిపోయినందుకు.

జెయిలునుండి జవహరుగారి విడుదల సమీపించిన దినాల్లో నూతనమైన "వ్యక్తిసత్యాగ్రహం" అనేది ప్రారంభం కాబోతోంది. గాంధీజీయేదానికి మార్గదర్శకుడుగా వుండుటకు నిశ్చయమైంది. ఆయన ప్రభుత్వానికి పూర్తియైన నోటీసులిచ్చి, గుజరాతువెళ్ళి అక్కడివ్యవసాయదారులకి ఈశాసనోల్లంఘన విధానాన్ని బోధించడానికి ఆగస్టు ఒకటవతేదీనే బయలుదేరాడు. కాని ప్రభుత్వంవారు ఆయన్ని వెంటనే అరెస్టుచేసి ఒకసంవత్సరం శిక్ష విధించి ఎరవాడ జెయిల్లో మామూలుగదిలో ప్రవేశపెట్టారు. ఇల్లాజరిగినందుకు జవహరుగారికి సంతోషమే కలిగిందట. కాని దాని వెనుకనే మరొక్కొత్త చిక్కు కూడా వచ్చింది. అదేమనగా ఇదివరకు

గాంధీగారిని జెయిల్లోవుంచినప్పుడు ఆయన హరిజనోద్యమాన్ని జెయిల్లోనుండే నడుపుకోవడానికి ప్రభుత్వం అనుమతించింది. ఈమారుకూడా అలాగే జరుపుకోనీయవలసిందని ఆయన ప్రభుత్వాన్ని కోరితే నిరాకరించిందట. అందుచేత గాంధీజి తిరిగీ ఉపవాసదీక్ష పట్టారని అకస్మాత్తుగా తెలిసింది జవహరుగారికి. అది యీమారు ఆయనకి ఆందోళన కేమీ కలిగించక మామూలు స్వల్పవిషయంగానే కనిపించినప్పటికీన్నీ, ప్రభుత్వంతో ఆయన వేసిన వాదము యుక్తమే ఐనప్పటికిన్నీ కూడా ఆయన చీటికి మాటికీ ఉపవాసదీక్ష అని అనడంలో గాంధీగారి ఉద్దేశం యేమిటో తెలిసికోడానికి జవహరుగారికి సాధ్యమైంది కాదట. అందుచేత యేమీ చెప్పక నెలనెలలోగా చూస్తూవూరుకొన్నారట

మహాత్ముని శరీరం చాలా శిథిలమైన కారణాన్ని యెల్లప్పుడూ లోకే విధంగా స్వల్పంగా వెళ్ళుతూ నాలుగు వారాలపాటు ఉపవాసాలు నడిచేసరికల్లా ఆయన ఆరోగ్యం పూర్తిగా చెడిపోయింది. ప్రభుత్వం ఆయన్ని ఆస్పత్రికి పంపేశారు. కాని ఆయన అందులోకూడా ఖైదీగానే యెన్నబడుతూవున్నారు. ఉత్తరాల్లోకూడా ఆయనని హరిజనోద్ధరణ కలాపాలేమీ జరపడానికి వీల్లేదన్నారు.

ఈపర్యాయం గాంధీజీకి బతికించాలనే కోరిక లేకపోవడంచేత నానాటికీ కుంగిపోతున్నారు. చివరికాలం సమీపిస్తోందేమో అనిపించింది అందరికీకూడా. ఆయన సెలవుతీసుకొన్నారు. ఆయన వద్దనున్న స్వంతసామానులన్నీ పంచిపెట్టేశారు. తనని చూసుకొన్నవారికల్లా కొన్ని ఆస్పత్రి నర్సులకి యిచ్చివేశారు. ఆయన ప్రభుత్వం చేతుల్లో చనిపోవడం యిష్టంలేక వారు గాంధీని అమాంతమే విడిచిపెట్టేశారు. ఆయన్ని రక్షించడానికదే అమూల్యమైన తరుణం. ఒకపూట వుపేక్షచేస్తే ఆయన చనిపోకమానడు. ఆయనని రక్షించినయశము

సి యఫ్. ఆండ్రూసును చెందుగాక. గాంధీగారు రావద్దంటూన్నా తంత్రీ సుప్లీన్ మీాద అమూలింగానచ్చి సమయానికి చూసున్నాడు. ఆ ప్రియసురాక మహాత్ముని మనశ్శాంతికి శాంతిగానుగూంది.

1933 ఆగస్టు 23 వ తేదీని జవహారుగారిని డేరాడూన్ జయిలునుంచి మార్చివేశారు, నైనీ జయిలుకు. 18 మాసాలు యిన్ని జయిళ్ళకు మార్చి ఆఖరుగోజులకి మొదట జేర్చుకొన్న నైనీ జయిలుకు తీసుకునచ్చారు. అక్కడకొచ్చేటప్పుడిగా జవహారుగారి తల్లిగారికి చాలాజబ్బుగానున్నట్లున్నూ, ఆమెను ఆస్పత్రిలో జేర్పించినట్లూకూడా తెలిసింది. ఆమెపరిస్థితి మొతమాత్రమూ బాగుచేసి కారణంచేత జవహారును 1933 ఆగస్టు 30 వ తేదీని విడుదలచేశారు. అసలుమరి 13 రోజులకి మెల్లాగాపూర్తి యూను. అత్యవసర పరిస్థితిని గ్రహించి ప్రభుత్వం ఆయనకి యీా 13 రోజులూ మినహాయిచ్చారు.

జవహారు గాంధీని దర్శించుట

నిజానికి లోటలోనే జవహారుగారు లక్నౌ వెళ్ళి తల్లిగారిని కలుసుకొన్నారు. అక్కడకొన్నాళ్ళుండిపోయారు. జైయిల్లో చాల కాలముండిరానటంచేత యీా బయటప్రపంచమంతా ఆయనక కొత్తగా కనిపించింది. తనలో యేమిమార్పు వచ్చిందో తెలుసుకోలేక పోయారుగాని, ఇదివరకు తామెరిగివున్న పిన్నలంతా పెద్దలైనట్లూ పెద్దలంతా వృద్ధులైనట్లు, నృద్ధుల్లో కొందరు గతించినట్లూ యీాప్రపంచమంతా యెక్కడికో మారిపోతూవున్నట్లని పించింది అయనకి. ఈలోపున యెన్నో సంస్థలు, వ్యాపారాలు వెళ్ళిపోవి, పెరంటాలు, క్షేమలు, ద్వేషాలు, స్పర్ధలు, ప్రేమలు, పిశాచాలు, వాదాలు యెన్నెన్నో అల్పలు వినబడినా... అంతా యేదో కొత్తలోకం అగపడింది. మిత్రాలుమనగా పోతూ వున్నట్లని పించింది, గాలిలో మేఘాలలాగ. అవన్నీచూస్తూవుంటే జవహారు

గారికేమీ తృప్తిగా లేదు. తానుకూడా ఆపరిసరాలకి తనజీవితాన్ని సరిపెట్టుకొని మళ్ళీఅందరితోనూ "చిలోపాలో" మంటూ ఆనందించగలడు. కాని ఆయనకి అలాంటిఅభిలాష యేమీ లేదు. తననిజనివాసం జెయిలైనట్లున్నూ, యిప్పుడేగో వినోదార్థం యిటు వచ్చినట్టున్నూ, వెంటనే తిరిగీ తనస్థానానికి వెళ్ళవలసియునట్టున్నూ తోచింది. అందుచేత యిక్కడివారికష్టసుఖాలకి తానేమీ భేద మోదాలు పొందలేదు, నిస్సంగులాగ.

ఆసమయానికి భారత దేశమంతా "నిమ్మకినీరోసినట్టుంది. యెక్కడా యేగొడవలూ లేవు. అన్నీ అణచిపెట్టబడ్డాయి. ప్రజలందరూ ప్రభుత్వానికి వశులైపోయారు, ఆబోతులన్నింటికీ ముక్కుతాళ్లు పోసి గంగిరెద్దులని చేసినట్టు ప్రభుత్వం మెదిలినవాడికల్లా ఆర్డినెన్సులు ప్యాసుచేసి బంధించేసివేశారు. కొద్దికొద్దిగా అక్కడక్కడ ఏవోకొన్ని అరెస్టులు జరుగుతూవున్నప్పటికీ లెక్కలేదు. భారత దేశమంతా మౌనవ్రతము పట్టినట్టుంది. అందులో అర్థం తెలిసికోలేక అదంతా"మాప్రతాపం"అనుకొంటున్నారు, అధికారులు. కష్టతరమైజెయిలుజీవితాన్నిగడిపివచ్చిననాయకులకి విశ్రాంతికోసమనికొన్నాళ్ళపాటు వుద్యమాలు విరమింపబడ్డాయన్నసంగతి వారికేమి తెలియును? ప్రభుత్వానికి నిర్బంధ మంత్రమొక్కటే తెలుసు. వారిదెంతసేపూ పోలీసుప్రభుత్వం పోలీసులేనిదే ప్రభుత్వం వీధిమొగమే చూడలేదు గదా! ప్రేమపూరితరాజ్యమైతే పోలీసులతోపని లేదు. బలవంతంగా నెత్తికొట్టి పాలించుతున్నవారికి అంతా భయాస్పదమే. పాలిస్తున్నామనే వంకతో దోచుకుపోయేవారికి లోపల అంతా భయమే! దేశమంతటా గూఢచారులనీ సి. ఐ డీలనీ వార్తాహరులనీ, పోలీసులనీ, సైన్యాలనీ పెట్టుకొని నైతికహీనంగా ప్రవర్తించేవారికి భయముకాక యేముంది?



మహాత్మా గాంధి - నెహ్రూ.

గ్రామాల్లో జరిగే స్వల్ప రాజకీయ విషయాన్ని కూడా పోలీసు చర్యలతో అణచి వేయసాగారు. "కాంగ్రెసు వారు" అని తెలిస్తే, వాడికి యే ప్రభుత్వ సంస్థలలోనూ స్థానం యివ్వడానికి వీలు లేదని శాసించింది ప్రభుత్వం. అందుచేత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కాంగ్రెస్ వాళ్ళకి 'తుదకి మునిసిపాలిటీలో బిల్లు కలెక్టరు వుద్యోగం కూడా యివ్వకుండా తరమివేశాయి. పాపం! ఆగోజుల్లో వారికి కక్కడా పచ్చి మంచినీళ్లు కూడా కరువయ్యాయి, "కాంగ్రెస్" అనే పాపం చేసిన కారణాన. జిల్లా బోర్డుల్లో, తాలూకా బోర్డుల్లో, తుదకి ప్రైవేటు మేనేజిమెంట్లలో కూడా వొక ఉపాధ్యాయ వుద్యోగం కూడా ఇచ్చేవారు కారు. అవి వారికి మర్జినాలు. అల్లా యిచ్చినట్ల యితే ఆ మేనేజరుగా ప్రభుత్వం గ్రాంటు యిచ్చేది కాదు కాంగ్రెస్ వారు అంటే రాజద్రోహిగా చూచేవారు. ఆవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలన్నీ శాసనాలు చేశాయి.

నాజీలు కూడా "భారత దేశంలో బ్రిటిషు వారు ప్రజలమీద జరిపే అత్యాచారాలకంటె మేమేమీ యెక్కువ చేయడము లే"దని పించే దాకా పెరిగి పోయింది యిక్కడ నిరంకుశ పరిపాలన. వారిని వీరూ, వీరని వారూ ఉదాహరించుకోడానికి సరిపోయింది. మనము జర్మనులమైనా, ఆంగ్లేయులమైనా, భారతీయులమైనా మన నాగరికత అనే కవచం చాలా పలుచనైనది. రాగద్వేషాలు రేగనంత సేపున్నూ శరీరాలన్ని రక్షిస్తాయి, రేగాయిరా అంటే దానంతటనదే పేలిపోయి మనయదార్థ శరీరాలని బహిర్గతం చేస్తాయి, పులితోలు కప్పుకున్న గాడిదనులాగ. ప్రపంచయుద్ధం మానవుల్లో కాస్తంతనీ పశుత్వం ఆవహించింది. దాని పర్యవసానంగా యుద్ధాలు చల్లారి పోయిన తర్వాత కూడా చాలా కాలందాకా జర్మని వాళ్లకి ఆహారధాన్యాలేవీ సప్లై చేయకూడదని అంతా మానేశారు, చాలా

వేళ్లదాకా. ఏ జాతికీ అలాగే పరిణమిస్తుంది. 1857 –1858ల నాటి సంఘటనలని మనమింకా మరిచిపోలేదు. మన బ్రతుకులకి ప్రమాదాలు లేవు మనకిప్పుడు? ఇంక శుభా శుభవిచారణ చేయబుద్ధి పుడుతుందా? మనల్ని బాధిస్తే, వారిని పూజిస్తామా? అది ప్రకృతి లక్షణం. కృతఘ్న నేరస్తులా? అవినీతిపరులా? అనడానికి తావుండదు.

జవహర్‌లాల్‌గారు జైల్లో వుండేటప్పుడు హాయిగా కూర్చుని తమ ప్రభుత్వాధిపతుల వుపన్యాసాలనీ, అసెంబ్లీలోనూ, కౌన్సిళ్లలోనూ వాటి సమాధానాలనీ, ప్రభుత్వ వ్యాఖ్యానాలని, చదువుతోంటూ వుండేవారు. ఆ చదువల్ల ఆయనలో కొన్ని మార్పులు వచ్చినట్లు ఆయనే భావించుకొన్నారు కొన్నాళ్లకి మార్పు ప్రస్ఫుటమైంది. వారి వుపన్యాసాల వల్లనే అధికారం చెలాయిస్తూవున్నట్లు చాలాభయం కలిగినట్లుగా వుంది. ఇది గొప్పసైనికాధికారి సాహసప్రతాపాలని చేర్చిఆజ్ఞలుగా వుంది. 1933 వ. సం॥ నవంబరు డిసెంబరుల్లో మిస్టరుపూరు సివిజను కమీషను రు చెప్పిన యుపన్యాసం చూస్తే ఆపద్ధతి స్పష్టంగా తెలుస్తుంది. ఓడిపోయినవారంతా దుఃఖ భాగులని ఆయన వుద్దేశము. అందుచేతనే వాళ్లంతా ఆరోజుల్లో అధికారాలు లేనివాళ్లే యూరోపియనులు అయితేనేం. వారి మాటలలోను క్రియలలోనూ కూడా శుద్ధఫాసిష్టు స్వభావాన్ని చలాయించేవారు. సింధురాష్ట్రంలో కొందరు దొంగలని పకడ్బందీగా వురిదీశేవారు. ఎవరైనా "ఇదేమి అన్యాయం" అంటే "అక్కడ నేరాలు జరిగి పోతున్నాయి కనుక ప్రజలందరికీ కూడా బుద్ధివచ్చేటందుకు వాళ్లని బహిరంగంగా వురిదీస్తున్నాము" అని సమాధానము చెప్పేవారు. ఈ భయంకర ఘాతుక చర్యనిచూడడరమ్మని ప్రజలందరినీకూడా ఆహ్వానించేవారు, ఊరూరా టముకులు వేయించి.

అందుచేత జవహరుగారు జెయిలు విడిచివస్తూనే భారత దేశ ఆర్థిక, రాజకీయ పరిస్థితులని పరీక్షించారు. ఎక్కడ చూచినా చాలా నిరుత్సాహంగా వున్నాయి. ఆయన తోటివారంతా యింకా విడుదల కాలేదు. ఆర్డినెన్సులన్నీ అమలులో వున్నాయి. బంధించే వాళ్లని బంధిస్తూనేవున్నారు. కొట్టేవాళ్లని కొడుతూనేవున్నారు. అచ్చాఫీసుల మూతులు బిగించేవుంచారు. కాంగ్రెసునాయకుల ఉత్తరప్రత్యుత్త రాలు తణిఖీలు చేయకుండా బట్వాడాలు చేయడంలేదు. కొన్ని వుత్తరాలని తారుమార్లు చేయడమూ, కొన్నింటిని మాయంచెయ్యడము, కొన్నింటిని ఆలస్యంగా పంపడమూ అలాంటి అల్లరి పనులన్నీ యథావిధిగా జరుగుతూనేవున్నాయి. అల్లాచేసినందుకు ఒకప్పుడు జవహరుగారి మిత్రుడు "రఫీ అహ్మద్ కిద్వాయీ" కి చాలాకోపమువచ్చింది. అల్లాచేయడమువల్ల ఆయన ఏర్పాటుల్లో చాలాపర్యాయాలు నష్టాలు సంభవించాయిట. అందుచేత "తనవుద్యోగాన్ని మరికొంతజాగ్రత్తగా చేయవలసిం దని ఆ తణిఖీ దారులకు వ్రాద్దామనుకొన్నాడు. మరి ఆ తణిఖీ దారెవరో యెల్లా తెలుస్తుంది? ఆ వుద్యోగి పబ్లిక్కు వుద్యోగికాడు సి.ఐ.డి. అని తెలిసి చివరకి విసుగెత్తి రఫీ అహ్మద్ యీవిషయాన్నిగూర్చి తణిఖీదారు కొరకు కాగితంవ్రాసి కవరులో పెట్టిదాని మీద యడ్రసు తన దే వ్రాశాడు, "రఫీఅహ్మద్ కిద్వాయిగారికి" అనివ్రాస్తే తణిఖీదారు కవరుఎల్లాగ విప్పిచూస్తాడు కదా, అల్లాచూచినప్పుడైనా తనకోర్కె చేసుకోకపోతాడా? ఆతర్వాతనుండైనా తనకి వచ్చేవుత్తరాలు చురుకుగా బట్వాడాచేయిస్తాడేమోనని ఆశించి. ఆశించిన ఫలితము ఫలించిందిట, ఆ పాటునే.

మళ్ళీజెయిలుకు వెళ్ళాలనేకోరిక జవహరుగారికైతే లేదు కాని, ఏమో యేసమయాన్నైనా అదివచ్చి పడవచ్చుననే భయం మాత్రం ఆయన్ని విడిచిపెట్టలేదు. "ఇంకజెయిలుకు వెళ్ళకుండా

వుండాలి''అని అనుకుంటే ''ఇక రాజకీయాలు విడిచిపెట్టాలి'' అన్న మాట. ఎవ్వరైన తనపై నధికారిగావుండి '' ఈపనిచేయి! ఇది మానెయ్యి!'' అని ఆదేశించినా అల్లా వొడబడేఘటంకాదు జవహరు. భారతీయుల నందరినీ లొంగదీసి అణచిపెట్టాలని ప్రభుత్వం ఘట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఆబంధనాలన్నీ తెగ్గోసిఅందరకీస్వేచ్ఛనిప్పించాలి అని జవహరుకు అభిలాషవుంది. అయితే యింతపెద్దరంగంలో తానొక్కడూ యెల్లా చెలగగలడు? అందుకు చేతవ్వూహ ''ముందుకు వురుకు!'' అంటోంది. భయం ''వెనక్కితగ్గు!'' అంటోంది అసహాయుడు కావడంచేత.

బయటి పరిస్థితులల్లా వుండగా తానువీధులో అడుగుపెట్టే లోపుగా పూర్తిచేసుకోవలసి అత్యావసర కార్యాలెన్నో వున్నాయి. తనతల్లిగారికి తగినచికిత్స కోసం కొన్నియేర్పాట్లు చేయవలసి వున్నారు. ఆమెచురుకుగా కోలుకోవడంలేదు. ఇల్లాగైతేఆమెయింకో సంవత్సరంపాటు మంచంమీదనే వుండవలసి వచ్చేటట్లుంది. రెండవది తానుగాంధీని కలుసుకొని రెండేళ్ళయింది. అయన వుపవాస దీక్ష విరమించి మృత్యువాతనుండి యెల్లాగో బయటపడినా యింకా బాగాకోలుకోలేదని తెలుస్తోంది. అందు చేత సాధ్యమైనంతత్వరలో వెళ్ళి ఆయన్ని కలుసుకోవాలి. మూడవది, తాను జెయిలునుంచి వచ్చిన తర్వాత తనరాష్ట్రంలోని తనసహచరులను కలుసుకొని మంచీ చెడ్డా మాట్లాడుకోవలసినవెన్నో వున్నాయి. అందులో ప్రస్తుత భారతదేశ రాజకీయ పరిస్థితులని గురించేకాక ప్రపంచ పరిస్థితులని గురించికూడా తనమనోగతాలు వారితో చెప్పి చర్చించుకోవాలి.

ఇప్పటి పరిస్థితులన్నీచూస్తే మొత్తం ప్రపంచానికే వొక రాజకీయ ఆర్థిక ప్రళయం పట్టేటట్టు కనిపిస్తోంది. అల్లాంటి సంద

ర్యాలలో తన ప్రోగ్రాములు తయారుచేసుకోవడంలో తీసుకోవలసిన యెన్నో జాగ్రత్తలున్నాయి. అవన్నీ వారికి చెప్పాలి. నాలుగోది, తన తండ్రిగారు చనిపోయి నప్పటినుంచి యిప్పటిదాకా తనయింటి గొడవలు యేమీ యింతవరకూ చూచుకోనేలేదు. ఆయన కాగితాలనీ, దస్తావేజులనీ పరీక్షించుకోలేదు, తమఇంటి ఖర్చులనైతే చాల వరకు తగ్గించుకొన్నారు కాని అవియింకా దుర్భరంగానే వున్నాయి. ఆయన తాము ఆనంద భవనంలో కాపురమున్నంతకాలము తగ్గించుకోడానికి వీలులేనివి కొన్నివున్నాయి అనిఅనుకొన్నారు. భరించలేక మోటారుకారును తీసివేసారు. ఒకవేళ భరించినా ఏ సమయాన్నైనాదాన్ని ప్రభుత్వంవారు జప్తుచేస్తారేమోనని భయం కూడా వుంది. వీటిఅన్నింటిని మించిన వొకచిత్రంవుంది. అదేమిటంటే వారిఖర్చులు భరించే స్థితిలోవారు లేకంటే తమకి ద్రవ్యసహాయాలు చేయవలసినదని నిత్యమూ యెన్నోవుత్తరాలు వస్తూవుంటాయి. ఆవుత్తరాల కట్టలనిచూచి జవహరుగారు ఆశ్చర్యమూ, విచారముకూడా పొందేవారు. వుత్తరాల తణిఖీవుద్యోగులు యీ వుత్తరాలని మట్టుకు జాలంచెయ్యకుండా వెంటనేబట్వాడాచేయించేవారట! జవహరులాలుగారు అంతులేని ధనవంతులని లోకంలో వొక వదంతి వుండడంచేత. అయిదోవిషయము వీటి అన్నింటికంటే ముఖ్యమైంది. జవహరుగారి రెండవ చెల్లెలు కృష్ణకుమారి కింకా వివాహంచేయలేదు, ఆమెకి వయస్సువచ్చి చాలాకాలమైనప్పటికిన్నీ, యెప్పుడో యే వేళనో పోలీసుకికరులు పట్టుకొని జెయిలుకు తీసుకువెళ్ళే లోపునే ఆ చెల్లెలు వివాహం చేసెయ్యాలి. కృష్ణకుమారికూడా తనయేడాది జెయిలుశిక్షనీ పూర్తిచేసుకొని కొన్ని మాసాల క్రిందటనే యిల్లుచేరుకొన్నది.

జవహరుగారు తమతల్లిగారి ఆరోగ్యాన్ని చూచుకొని గాంధీజీని దర్శించడానికి పూనా వెళ్ళారు. తిరిగీ ఆయనదర్శనము చేసికోగలిగినందుకు చాలాఆనందించారు. గాంధీజీయింకా నీరసంగా వున్నప్పటికి మెరుగుగా తేలుకొంటూన్నారు. గాంధీతో ఆయన సుదీర్ఘ సంభాషణ వివిధవిషయాలనుగూర్చి జరిపారు. జీవితాన్ని గురించి, రాజకీయాలనిగురించీ, ఆర్థికసమస్యనిగురించీ, వారిరువురి వుద్దేశాలలోనూ చాలాభేదాభిప్రాయాలు కలిగాయి. జవహరుగారి అభిప్రాయాన్ని గాంధీజీచాలా శ్రమపడితేనేగాని అవగాహన చేసుకోలేకపోయారు ఎల్లాగో అతికష్టంమీదనైనా ఆయనఅర్థంచేసుకొని సమ్మతించినందుకు కెన్నో ధన్యవాదాలర్పించారు నెహ్రూజీ. వారిరువురిమధ్యనూ నడిచిన ఉత్తరప్రత్యుత్తరాల భావాలు చాల సందిగ్ధాలై కొంతాలోచనచేస్తేగాని అవగాహనకాలేదు దానిభాష అస్పష్టంగావుంది. అయినా సాధారణంగా తాత్పర్యం సుస్పష్టంగానే వ్యక్తమౌతూవుంది. ఉత్తరాలలో వొకదాంట్లోగాంధీ "సుస్థాపిత స్వప్రయోజనాల నూడబెరుకవలెను" అని చేసినప్రకటనచాలా గంభీరంగావుండి జవహరుకు సంతోషాన్నికలిగించింది. ఆయనమనః ప్రవృత్తిలోమార్పులుకొన్ని మార్దవమైనమర్యాదతో బలవంతంగా జరిగినట్లు జవహరు భావించారు. మారుమెలిసిద్ధాంతాలంటే గాంధీకి నచ్చవు. అయిన సత్యమనేతర్కమున్నూ, ముఖ్యమైన సాంఘిక సంస్కరణలు అవసరములేదని గాంధీవొప్పకొనేలాగ చేయగలిగారు జవహరు. వెర్రీయర్ మెల్విన్ మహాశయుడు గాంధీని మధ్యయుగపు క్యాథలిక్కుఋషి "అన్నాడు వెనకవొకమారు. ఆనుడిసత్యమే అనిపించిందాయనలో, అయినా భారతీయ కర్షకహృదయాలని చక్కగాఅర్థంచేసుకోగల సామర్థ్యంఆయనకి బాగావుంది. ఇన్ని చెప్పినా పరిస్థితులు విషమించినప్పుడు ఆయనయెల్లావురుకుతారో

యెవ్వరికీ తెలియదు. ఆయన యెల్లప్పటికైనా తమవైపు బలముగానే వుంటుందని జవహర్‌లాల్ నమ్మకంతో అన్నారు. ఒకవేళ ఆయన తప్పుదారినే యెంచుకొన్నప్పటికీ [illegible] వుంటుంది. ఎలాగైనా గాంధీజీతో కలిసి పనిచేయడమే మంచిదని ఆయన అన్నారు. పరిస్థితిని బట్టి [illegible] తెలుసుకోవలెను అని ఆయన అనుకొన్నారు.

“ఇప్పటికే [illegible] వలసినంత [illegible]. వారంతా యిప్పుడు [illegible] మగ్గుతున్నారు. కాంగ్రెసు యింకా శాసనోల్లంఘనాన్ని [illegible] చేయవలసివుంది. మామూలుగా వారి పనులువారు జరుపుకుంటూ ప్రజలలో సామ్యవాద భావాలు వ్యాపింప చేయాలి. అల్లాచేసి [illegible] వెల్లడిచేయవలసిన సమయం వచ్చినప్పుడు [illegible] సంసిద్ధులమై యే వుంటాము అని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వంచేత కాంగ్రెసు అక్రమ సంస్థగా యెంచబడింది. అందుచేత దాన్ని పూర్తిగా [illegible] చేయాలని సర్వవిధాలా ప్రయత్నిస్తోంది. ముందు దానిని కాపాడుకోవలసివుంది.” అని అన్నారు నెహ్రూ.

ప్రస్తుతం గాంధీ యేమి చేయాలి? అన్నది సందిగ్ధావస్థలో పడింది. మళ్ళీ జెయిలుకు వెళ్ళాలనా? వెళితే హరిజనోద్ధరణ మాట యేలాగ? జయిల్లోవుండి చేసుకోనిస్తారా? యివ్వకపోతే మళ్ళీ ఉపవాసాలు అంటారు. ఈ పర్యాయం చేయవలసివస్తే “ఆమరణాంతనిరాహారవ్రతం” సాగిస్తానంటున్నాడు గాంధీ. ఇదంతా చేసుకుంటూ మళ్ళీ మళ్ళీ చేస్తూ వుండవలెనా? ఇంకో ఆలోచన యేమిటంటే హరిజనోద్యమాన్ని సాగించుకొంటూవుండడం [illegible]. ముఖ్యముఖ్య కాంగ్రెస్ [illegible]లకి తగినసలహాలిస్తూవుండడము. [illegible]. అది కొన్నాళ్ళపాటు కాంగ్రెసును [illegible] పూర్తిగా [illegible] చేతుల్లో పెట్టేయటమున్నా.

ఇవన్నీ గాంధీతోసైతంగా అక్కడవున్న పెద్దలంతా కలిసి ఆలోచించారు ఏది అనుసరించేయమా? అని. జైలుకు వెళ్ళడమూ, ఆ కాలంలోను డీ హరిజనోద్యమం నడుపడం వట్టికల్ల. ప్రభుత్వం అనుమతివ్వదు. ఈయన ప్రాయోపవేశం మానడు. తుదకి మరణం తప్పదు. అందుచేత అందుకు జనహారుగారుగాని యితరసభ్యులుగాని ఒప్పుకూ సమ్మతించలేదు అసలే ప్రభుత్వం కాంగ్రెసును "అక్రమ సంస్థ" అని టాంటాం చేసి అంగీకరించి గాంధీకూడా తప్పుకుంటే యింక కాంగ్రెసు ఉప్పల్లుగకికూడా మారకుండాపోతుంది. ఇంక దానిపాట్లు కుక్కలకికూడా పట్టవు. అందుచేత మూడవపద్ధతి యోగ్యంకాదు. ఒకటియె గొప్ప రెండవపద్ధతే కొంచెం బాగుంది. ఇదికూడా అందరికీ సమ్మతించలేదు. ఎందుచేతనంటే, ఇంకా కాస్తోకూస్తో కొనవూపిరితో వుండనుకొంటున్నా శాసనోల్లంఘనోద్యమం కాస్తా కడతేరుతుంది. కాంగ్రెసుకీ, శాసనోల్లంఘనానికి ముఖ్యనాయకుడైన గాంధీజీయే తప్పుకుంటే యింక వుత్సాహవంతులైన వర్కరులుంటేమాత్రం వారికేమి తెలుస్తుంది? దారిచూపేదెవ్వరు?

తుదకి గాంధీ ఇల్లాచేయాలి అని ఆదేశించారు. "తాను శాసనోల్లంఘనాన్ని విరమింపబోననిన్నీ, జనహారుగారు దేశంలోకి వెళ్లి ప్రజాదృష్టిని సామ్యవాద సిద్ధాంతాల వైపుకు త్రిప్పాలనిన్నీ, ఈలోపుగా తాను మెల్లమెల్లగా శాసనోల్లంఘనాన్ని నడుపుతూ వుంటాననిన్నీ అన్నారు. ఆపద్ధతికి అందరు సమ్మతించారు. ఇంక గాంధీజీ వద్ద శెలవు పుచ్చుకొని నెహ్రూజీ యింటికిబయలుదేరారు.

జనహారుగారు యింటికి తిరిగి వెళ్ళేటప్పుడు బొంబాయివచ్చి, అక్కడ కొన్నిరోజులున్నారు. అప్పుడక్కడ ఆయన ఉదయశంకరుని నృత్యకళని చూచి బ్రహ్మానంద పడ్డారు. నాటకాలు మొదలైన లలితకళలు యిదివరికే యెన్నోచూచారు. అవన్నీ ఆయనకి

క్రొత్తగా స్వేచ్ఛవచ్చిన రోజుల్లో తరుచు చూస్తూవుండేవారు. టాకీ సినిమా మాత్రం వొక్కమారే చూడడం తటస్థించిందట. కాని సుప్రసిద్ధులైన సినీమాతారల పేర్లుమాత్రం అందరివీ తెలుసునట, నాటక ప్రదర్శనాలుకూడా కేంబ్రిడ్జి లండను చదువుల తర్వాత చూచినవీ చాలాతక్కువే అన్నారు. విదేశీనాటక గ్రంథాలని చదవడం కూడా క్రమంగా ఆయనకి యెచగింపుగా నుండేదట. కాగా ఆయనవున్న ఉత్తర హిందూస్థానంలో ఉత్తమనాటక కళామందిరాలసలే లేవట. వంగ, గుజరాతీ, మహారాష్ట్రాలు నాటకకళలో మంచి అభివృద్ధి చెందాయని వినేవారట. హిందూస్థాని నాటకరంగం యేమీ సంస్కారాలు లేకుండా కళాహీనంగా వుండేదట. మొత్తం మీద హిందూదేశంలో మూకీ సినిమా ఫిల్ములలో కూడా కళాపోషణ యెంతమాత్రమూ లేదనే చెప్పాలని ఆయన అన్నారు. అవన్నీ భారతదేశ చరిత్రకీ పురాణాల[illegible] సం[illegible]తంతో కూడి పూర్వకాలపు పద్ధతినే యింకా నడుస్తున్నాయి అనిఅన్నారు. అలాంటివి నాగరకులకి మనస్కరించవు అన్నారు. ఇంకా [illegible] నాటకాలలోను, బొబ్బిలికథలలోను (బుర్రకథలలోను) కొం[illegible]నృత్యకళ వుంటుంది. నిజంగా యీకళలో వంగ, గుజరాతు, ద[illegible]ములలో జానపదులుకూడా యెంత నృత్యకళా విద్యా సు[illegible]స్తే చాలా ఆశ్చర్యం వేస్తుంది అని అన్నారు. నాటకాలలో హిందూస్థానీ[illegible] వాయించ[illegible]ము అంటే జవహరుగారికి చాలా [illegible] అన్నారు. స్వాతంత్ర్యమే కనక సిద్ధిస్తే తాము [illegible] హిందూస్థానీను నిషేధించాలన్నంత కోపం వచ్చేదట. మనదేశంలో [illegible] [illegible]కాదాస్తూకూడా దాన్ని మొదుకు [illegible]మిస్తున్నారో అర్థం కాలేదట. కొద్దికాలం క్రిందటనే [illegible] వారు కళాప్రబోధాన్ని చేయడం కొత్తగాప్రారంభించారట. అటువంటివాటికి నిర్బంధా

లంకో కళ శిల్ప కళ యొక్కాని పూర్తి అభివృద్ధి చెందడము దుర్ఘట
మనుకున్నా, కలుగు మనస్సు శాసించేదన్న మాత్రమే కాగలుగు
సిద్ధాంతాలన్నీ చెప్తారు.

మన జాతీయోద్యమాన్ని ప్రభుత్వాన్నైనా అణచివేయాలి,
ప్రభుత్వమైనా దాన్ని అణచివేయాలి కాని యిల్లా క్రిందా
మీదా పడుతుంటే ప్రజలు హింసపడ్తున్నారు మన దేశీయ కళలకి అభివృద్ధనేది
ఉండదు. ఇంతకంటె గత్యంతరము లేదు. ప్రభుత్వం యెన్నడూ
మన జాతీయోద్యమాన్ని సక్రమ సంస్థగా యెంచదు. ఒకవేళ శాస
నోల్లంఘనం కనిపించకపోయినా జాతీయోద్యమం మాత్రం వెనక్కి తిర
గదు. శాసనోల్లంఘనం సాగించడమువల్ల కలిగే ప్రయోజన మేమి
టంటే ప్రజలు అనవసర మార్గాలకి పోకుండా, నూతన భావాలని
ఆలోచించుకొనే పోరాట సమయాల్లో వాటినాచరణలో పెట్టడా
నికైనా వీలౌతుంది. పోరాటాన్నే విరమించేస్తే యింక మన
మాతృ ప్రభుత్వంతో రాజీ పడకుండా చట్టబద్ధమైన శాసన సభల
లోని కార్యకలాపాలలో నిమగ్నం కావాలి.

అది అంత తేలిక పని కాదు. జవహరుగారు తమతోడి పని
వాండ్ర మనస్సులో మాటలని కనిపెట్టారు. గత్యాగత్యా ఆయన వాటిని
యెదుర్కోవలసిన పని వస్తుంది. ఏమీ చేసే పని లేక సామ్యవాద
సిద్ధాంతమంటూ కొత్త సమస్యలని కల్పించుకు వచ్చారు. కాని
సామ్యమూ లేదు వాదమూ లేదు. సామ్యవాదమంటే అంత పైపైన
గాని లేదు. అని వర్కర్లనీ, ప్రజలనీకూడా నిరుత్సాహపరిచే
జనం కొందరున్నారు. వాళ్ళేమీ చేయలేరు. ఒకరు చేస్తూంటే
చూడలేరు. వారు చేసేవన్నీ దేశాభివృద్ధి భంగ కార్యాలే. వారు
"గాంధీయిని" పచ్చి రియాక్షనరీ అని హేళనగా విమర్శించారు. అందులో
తర్కాలకి లోటు లేదన్న వాదనల్ని కల్పించారు. వాళ్ళకేమైనా

ప్రారాపేరా? ఈ [illegible] భావాలు [illegible] తీసుకొన్న వాడూ, గ్రహించినవాడూ, వ్యవసాయక [illegible] దేశవిస్తృత [illegible] అయిన ఆగాంధీజీ [illegible] దేశాన్ని [illegible] ఖ్యాతి ఆచంద్ర తారార్కం [illegible] వ్యాపకేమి తెలుసును? ఆయన క్రొత్తగా లేపిన [illegible] పూర్వ కాలం నుంచి వస్తూవున్న ఆచారాలు [illegible] కూడా మతాన్ని [illegible] చేశాడు. సనాతను లంతా ఆయననిగాడ [illegible] మొగులు [illegible] ఆయన తన అద్భుతశక్తిచేత వాటిని దరలి మెల్లిగా శాంతింప చేశారు. గాంధీజీ గొప్పతనమంతా అందులోనే వుంది. [illegible] దేశ [illegible] మీదికి వచ్చినా ఆయన [illegible] వచనాలతో సమ్మోహన పరచి వశీకరం చేసుకొంటారు [illegible] దేశాన్ని [illegible] వుద్యమం పేరుతో ప్రబోధపరుస్తూ వుంటారు. మహాత్మాగాంధి సిద్ధాంతాల లాగ. [illegible] దరిని [illegible] వుంటారు. [illegible] మోక్షానికి [illegible] [illegible] మన [illegible] స్వాతంత్ర్య [illegible] త్యాధికారాలు సంపాదించ టము మార్గమనుకొంటాను. [illegible] నాయకుడ్ని. ఆర్థిక ధర్మాలన్నీ [illegible] రావాలి. ఏవుద్యమాన్ని క్రొత్తగా [illegible] ప్రయత్నం [illegible] చేస్తూ [illegible] విమర్శ చేస్తూ, [illegible] అప్పుడు [illegible] చెప్పుతూ తెలుపు. [illegible] దేశంలోని [illegible] [illegible] పట్టు [illegible] చిన [illegible] మార్గ [illegible] మార్గాన్ని [illegible] పుంది. [illegible] అపహాస్యాస్పదంగా జరుగుతూ వుంటుంది.

గాంధీజీ, వారెవరో అన్నట్లు రియాక్షనరీ అయినాసరే, శుద్ధ విప్లవకారులైతే అయినాసరే ఆయన తనప్రభావంచేత భారతదేశాన్నంతటి సంస్కరించేశాడు, చేస్తున్నాడు. చేయగలడు. భారతసమస్యని మొత్తానికి ప్రపంచసమస్యగానే చేశేశాడు. ఆయనయేదిచేసినా దాక్షిణ్యరాహిత్యంగాను సహాయనిరాకరణంగాను, వుద్రేకపూరితంగానూ చేస్తారు. ఆపద్ధతేమనదేశానికి అనుకూలమైన చికిత్సావిధానమని ఆయనగ్రహించారు, సువిమర్శకులకీ, కువిమర్శకులకీ అవకాశాలు కల్పిస్తూవుండడము వాటిపర్యవసానాలు తేలేవరకూ ముందుకు పోలేకపోతూవుండడమూ, ఆకారణాలచేత ప్రజలలో ఆయనమీద విశ్వాసాభిమానాలు మధ్యమధ్య దెబ్బతింటూవుండడమూ జవహరులాలుగారికి యెంతమాత్రమూ నచ్చలేదు. "లక్ష్యాలనీ, పద్ధతులనీ, సహేతుకముగా ముందే మనము పరిశీలించుకొని, కార్యకర్తలకి ముందుగానే తగినశిక్షణలిచ్చి పనిప్రారంభిస్తే విమర్శకులను లెక్కచేయనక్కరలేకుండా చకచకా ముందుకుపోవచ్చును. అందువల్ల కాలము యెంతో కలిసివచ్చియుండేది" అని జవహరుగారివుద్దేశం. "విమర్శకులకి తావిచ్చి, వారిసలహాలు మంచివి మనంస్వీకరిస్తూ జాప్యంగానడుచుకొంటూ వెళుతూవుంటే, మనంప్రవేశపెట్టిన వుద్యమాలు విఫలమైనట్లైయితే అపద్ధతిలో యేదోలోపమున్నట్లేకదా! అందుచేత సామ్యవాదులట్టివానికి పాల్పడినట్లయితే ప్రజలందరూ ఆనిర్మాణకర్తని గర్హిస్తారుకదా! అదియెంతమాత్రమూ శ్రేయోదాయకంకాదు" అనిజవహరులాలుగారి అభిప్రాయము.

మనదేశంలో "సామ్యవాదులము" అనిచెప్పుకొనేవారంతా కమ్యూనిస్టులు. అందులోను సమగ్రసిద్ధాంతాలని తెలుసుకొన్నవారున్నూ కారు. వారిసాహిత్యమంతా బొంబాయిలోని పారిశ్రామిక కూలీలకి సంబంధించినదిన్నీ, పట్టిపేదవాళ్ళకి సంబంధించినదిన్నీ

మాత్రమే. భారతదేశం అంటే అంతా వారే కాదా? హిందూ దేశం చాలాభాగము వ్యవసాయదేశము. అందుచేత కేవలము ఫ్యాక్టరీ కూలీల పరిస్థితులని పరిష్కరించినంత మాత్రాన దేశం మొత్తం బాగుపడదు. అందులో వ్యవసాయదారులనుకూడా దృష్టిలోనుంచుకోవాలి. అంతేగాక యింకాచిన్నపెద్ద వుద్యోగస్థులు వర్తకులు, చిన్నపెద్ద భూకామందులు మొదలైనవారిసమస్యలన్నికూడా కలిసి వచ్చేలాగ చూడాలి. అందుచేత జాతీయత, గ్రామస్థుల ఆర్థిక విషయాలు ప్రధానం. పాశ్చాత్యసామ్యవాదంవంటిది కాదు యిది. దానికీదీనికీపోలికే లేదు. యుద్ధానికిముందుండే రష్యాపరిస్థితులు చాలవరకు మనదేశపరిస్థితులని పోలివుంటాయి. అక్కడ సాధారణములు, అసామాన్యాలు అయినసంభవాలెన్నో సంభవించాయి. ఇక్కడకూడా అవే రావచ్చుననుకోవడం తెలివితక్కువతనం. దేశకాలపరిస్థితులంతటా వొకేలాగుండవు. నిజపరిస్థితులని చక్కగా ఆలోచించకుండా అక్కడలాగే యిక్కడా హత్యాకాండలు జరిపితే దేశం దెబ్బతినేస్తుంది. కేవలముగ్రుడ్డిగా మనకమ్యూనిస్టులు అనుకొనేసామ్యసిద్ధాంతాలని అమలుజరిప యత్నించటం సామ్యవాద సిద్ధాంతానికి అపచారం చేసినట్లవుతుంది.

జీవితసమస్యలని పరిష్కరించటము తేలికైనపనికాదు. ముందుయెప్పుడో రాగల సౌఖ్యాలనిగురించి వూహించుకుంటూ ప్రస్తుత కష్టములను పరిష్కరించకుండావుంటే అది దేశానికి మోసం చేసినట్లే అవుతుందని శ్రీనెహ్రూగారు అన్నారు. సమాజవాదాశయాలుగలవారు కూడా అనేకవిషయాల్లో భేదాభిప్రాయాలను కలిగివున్నారు. సామ్యవాదసిద్ధాంతంలో తన తెలివితక్కువతనాన్ని ఏవేవో పెద్దపెద్ద మాటలను వుపయోగించి కప్పిపుచ్చేవాడు, ఎప్పటికైనా దొరికి పోతాడు,

''బొంబాయి మహానగరము. అక్కడ అనేక తరహాలకీ, శాఖలకు, సిద్ధాంతాలకు, కష్టసుఖాల కందా సంబాధించిన జనులుంటారు. అందులో గొప్ప ఐశ్వర్యవంతులు సంపాదించిన కొందరు వింత పురుషులున్నారట. ఆయన అన్ని ప్రకృతుల వారికి కూడా పెద్దగా వుండాలని కోరాడట వున్నాడు. రాజకీయ, సాంఘిక, ఆర్థిక, మతవిషయాల న్నింటిలోను తానే పెద్ద కావాలంటాడు. ఆయన పారిశ్రామిక కూలీలనాయకుడై సామ్యవాది అంటాడు. రాజకీయాల్లో ప్రవేశించి ప్రజా ప్రభుత్వవాది అంటాడు. హిందూ సభలో సభ్యుడుగా చేరి సనాతన మత సాంఘిక ధర్మాలన్నీ కాపాడుతానంటాడు. పైగా శాసనసభలను హిందూ-కరించటానికి పూనుకొని గట్టికృషి చేస్తూ వున్నాడు. ఎలెక్షనులు వస్తే నేను సనాతన అభ్యర్థిని, అంటాడు. కన్నాటిప చర్చలకు సామ్యము ముగిసి అంతా తో తృప్తి తీరక పైగా గాంధీని కాంగ్రెసునూ విమర్శిస్తూ ఆయనను ''రియాక్షనరీ'' అని నిందించ నారంభించాడు. ఇంకా నాలుగు మది కొందరిని కూడగట్టుకొని కాంగ్రెసులో ''ప్రజాస్వామికపక్షము'' అంటూ వొకటి లేవదీశాడు. ఇల్లాంటి వ్యక్తికి ఏదైనా కొంత స్థిరమైన బుద్ధివుందా? పిచ్చివాడికి ఆయనకీ తేడా యేమున్నది? ఆయన మాటకువిలువయేమున్నది? ఈ పిచ్చివాడు క్రొత్తప్రదేశాలు జయించి రావాలి తన వాక్చాతుర్యంవల్ల అవి లేబరుపార్టీకి నాయకుడై లేబరు ప్రతినిధిగా లండనులో జరుగబోయే ప్రపంచ లేబరు కాన్ఫరెన్సుకు సిద్ధమయ్యాడు. ఆయన ఆశయమల్లా కొద్దిగా, సకలరంగ చండ మార్తాండు'' అనిపించుకొని భవిష్యత్తులో రాబోయే ప్రజాప్రభుత్వంలో కేంద్రమంత్రిత్వానికి సమర్థించు సంపాదించు కోవాలనే,'' అని జవహరుగారు చెప్పారు.

లిబరలు పార్టీచూపు

పూనాలో గాంధీగారూ, జవహరులాలుగారు ''భారతసేవక సంఘు'' భవనానికి వెళ్లారు. అప్పుడు ఆ సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస శాస్త్రిగారు గాని, అసాధారణసామర్థ్యాలుగల సభ్యులు పండిత హృదయ నాథ కుంజ్రూగారు గాని అక్కడలేరు. చిరసభ్యులు మాత్రం కొందరున్నారు. వారంతా గాంధీగారిని [illegible] ఎవరికి తోచిన ప్రశ్నలువారు కురిపించారు. అందులో వొక్కటీ గట్టిప్రశ్న కానేకాదు. అన్నీ చొప్పదంటు ప్రశ్నలే. అయినప్పటికీ ఆయన వాటన్నిటికీ విసుగులేకుండా సమాధానాలు చెప్పారు.

నిజంగా ఆప్రశ్నలు వింటూంటే జవహరుగారికి తలకాయ నొప్పివచ్చిందట. ఒకటీ రసవత్తైనది లేదు. అన్నీ అత్యల్ప విషయాలని. గురించే అప్పుడు జవహరుగారికి యీపార్టీవాళ్లు ఆలోచించ గలిగింది యింతేకాబోలు అనిపించిందట. మన సోదరజనులు తమ మాతృదేశ స్వాతంత్ర్యానికి మహాసంగ్రామం చేస్తూవుంటే సమయంలో ప్రభుత్వంవారు వందలాది వర్కర్ సంస్థలను అక్రమ సంస్థలని ఆంక్షలు జరుపుతూవుంటే కోసంలో గాంధీ అంతరించేవారిని, ''మీరారు వైస్రాయిగారిని దర్శన మిప్పించమని కోరారటని నిజమేనా? ఆయన యివ్వడాని నిరాకరించారట నిజమేనా? లాంటివా? అడిగేము.

అడగగల శక్తి తెలుసుకోవాలని ఆసక్తి వున్నవుంటే వ్యవసాయక సుస్థితిని గురించి, నిరుద్యోగ సమస్యను గురించి, ఆర్థిక సుస్థితిని గురించి, యింకా యిల్లాంటివాటిని గురించీలు, ఎట్లాంటిగావున్నాయో తెలుసు కోవలసినవిన్ని. వాటికితగిన నివారణోపాయాలు గ్రహించి దేశాన్ని బాగుచేయవలసినవిన్ని. అయితే అంతవరకూ వారిదృష్టి వెళ్లదు

గదా! వారెంతసేపు పడకకుర్చీలో సుఖంగా కూర్చుని యిలాంటి వూకదంపు ప్రశ్నలు వేసుకుంటూ, అందులోనే ఆత్మస్తుతులూ, పరనిందలూ, నెకవెకలూ, బెకబెకలూ చేసుకుంటూ కడుపులో నీళ్లు కదలకుండా కాలక్షేపాలు చేస్తూవుంటారు. ఎవరైనా యేదైనా చేస్తే మట్టుకు దాన్ని తమశక్తి సామర్థ్యాలన్నీ వినియోగించి యీకకి యీక, తోకకి తోక పట్టుకొని లాగి విమర్శంచేస్తూ వుంటారు. పోనీ అందుల్లోనైనా మంచిసలహాలు యేవైనా సుహృద్భావంతో చెబుతారా అంటే అదీసున్నే.

వారు నట్టి పిరికిబంట్రోతులు. ఏదైనా వొకవుద్యమాన్ని నడుపుతేప్రభుత్వానికి ఆగ్రహం వచ్చియేమి బాధలుపెడతాడో అనిగోడమీదపిల్లివాటంగా వుండడమూ, సమయంవస్తే ప్రభుత్వపక్షం చేరడమున్నూ వారిపని. వారికి రవ్వంతైనా విశాలదృష్టీ, రాచకీయ, ఆర్థిక సిద్ధాంతాలు యేమావున్నట్లుతోచదు. వారిదంతా వింతమనఃప్రవృత్తి. అసలు లిబరలు "అంటే ఉదారుడు"అని అర్థము యదార్థంగా చూస్తే భారతీయ లిబరలులలో ఆ వ్యుత్పత్తికి అర్హులైన వారొక్కరు కూడా లేరు. ఇతర దేశాల్లో లిబరలు పార్టీవుందంటే వారికి ఆర్థిక నీతి, స్వేచ్ఛావాణిజ్యము, వ్యక్తిస్వాతంత్రము, పౌరసత్యహక్కులు అనేఆశయాలెన్నోవున్నాయి. ఇంగ్లాండులో మాత్రము యిది కేవలము ఆర్థికప్రాతిపదికలమీదనే నిర్మింపబడివుంది. వారు వర్తకంలో స్వాతంత్ర్యము కావాలనీ, రాజుయొక్క గుత్తపద్ధతి నుండిన్నీ, నిరంకుశ సుంకాలనుండీ విముక్తులు పొందడానికిన్నీ వారు నడిపేకృషి అపారంగావుంది. ఇక్కడ మనవాళ్లకి మాత్రము అల్లాటివేవీ బుర్రకెక్కవు. మనవాళ్లకెంతసేపూ రక్షణకావాలి. నిరంకుశ ప్రభుత్వాలూన్నూ, అర్థ ఫ్యూడల్ ప్రభుత్వాలూ ప్రజాస్వామిక ప్రాతిపదికలు సైతంలేని భారతసంస్థానాలతోట్టి

మాత్రం యెక్కువ సంబంధం కావాలి. పాశ్చాత్య లిబరలు పార్టీలకీ మనవాటికీ పోలికే లేదు. భారతీయ లిబరలు పార్టీ అంటే నిజంగా చూస్తే ఏపార్టీ కూడా కాదు. వాళ్లకి యే సిద్ధాంతాలూ లేనివట్టిపో మరిపోతులు ఎదుటవాళ్లని దుమ్మెత్తిపొయ్యడం తప్పితే మరోపనే లేదు. వాళ్లల్లో వాళ్ళకి కూడా పూర్తిగాపడదు. ఏదైనా ప్రమాదం రాబోతూవుంది "అని తోస్తే" ఎవరిప్రక్కకి చేరుదమా? అన్నది వొక్కటే వారి ఆలోచన. "అతి" అంటే వారి కేదైనాహడలే! ఎంతసేపూ "మితం"అంటారు. ఒకవిధంగా వీరు పూర్వపు మిత వాదుల శాఖకి చెందుతారేమోఅనిపిస్తుంది. వారిలోవారే "మేము మితంగావుంటాము, పవిత్రంగావుంటాము, అందరికీ మంచితనంగా వుంటాము" అని అనుకొంటారు. అందులో వొక్కటీకూడా నిజము కాదు, వారు యూరపులో లిబరలు పెట్టుబడిదారులై పూర్తిగా నష్టంపొందారు. మనంఅల్లాంటివాటి కోసంకష్టంచేసుకోకూడదు. అని అనుకొంటారు. సామ్యవాదము స్వార్థపరులమీదకి దండయాత్రకి వెడుతుంది. కనుక అక్కర్లేదే అంటారు.

అల్పవిషయాలని గురించి ఎక్కువగా విమర్శించి తమప్రతా పాలు తామేపొగుడుకొంటూ వుంటారు, పెళపెళానవ్వుకొంటూను. కాబట్టి వారెందులోనూ శ్రమపడనూలేరు. జయంపొందా లేరు. "మితి" అంటే అది స్వల్పమాత్రమేకనుక ఎందులోనూ ఘనత లేదు. కనక ప్రఖ్యాతీ లేదు. వారిచూపులుమందం, మాటలువిరసము, వ్రాతలు నిర్వీర్యములున్నా? రసం లేనివట్టిపిప్పి. లిబరలులలోకల్లా సర్. తేజబహదూరు సప్రూఒక్కడే అతిసమర్థుడు, ఆయనలో మాత్రం పైన చెప్పిన అవలక్షణాలేమీ లేవు. పైగామంచి సరసమైనవాడు. మాటాడితే హాస్యరసం చిప్పలుకూవుంటుంది,

లిబరలు ప్రఖ్యాతవార్తాపత్రిక "లీడరు" గతసంవత్సరము ఆ పత్రిక "లిబరలు చాలా అసామాన్యులు, ప్రపంచాని కేహాని తల

పెట్టరు. వారు సామాన్యులకు, నిత్యమూ కనిపించేవారికీ యెక్కువ ప్రాధాన్యత నిస్తారు "ఇంగ్లాండు నాటకంలోనే యదార్థజీవితాన్ని గొప్పగా చెప్పినట్టు చేసికేసి చూపిస్తారు.

మన లిబరలు పార్టీవారితత్వం ఉత్సాహావేశం చల్లారిపోయిన ముసలివాళ్ళతత్వం. ఇది నేటి నెహ్రూలు పొంగుతూవుంటే పక్కమువాళ్ళకి ఉల్లాస మిస్తాయి. భారతదేశం మహాపురాతనమైన దగుటచేత ఒకొక్కప్పుడు ముగిర్చాన శ్రమతోనూ, నైరాశ్యంతోనూ క్రుంగిపోతూ వుండవలసిన వాళ్ళుపుడతారు, మరొకప్పుడు మహామేధావులు, ప్రతాపశాలురు, ధైర్యవంతులూ పుడతారు. ప్రస్తుతం మన భారతాంబగర్భాన చక్కిలిచుకుకైన వాళ్ళు, విప్లవశక్తులుగలవాళ్ళూ దేశాన్నేకాదు యావత్ప్రపంచాన్ని వుర్రూతలూగించగలవాళ్ళూ పుట్టారు. వర్షంలో గొల్లులాగ పుట్టిన మన లిబరలులని వైతకు సారాన్వేషిస్తే యోజనాలదూరాన పడతారు. వారు కార్యవాదులతో వాదాలు చేసేకంటే సోషలిస్టులతోనో, సంపన్నులతోనో, భూస్వాములతోనో వాదం వేసుకోవడం మేలు.

వెనక శ్రై బహోస్ట అనేవారంగారు "ప్రతీతంత్రం తనబిడ్డకి చెందతగినవాటే పట్టించాలని ప్రయత్నిస్తారు. అవి తనకొరకు యువకు డయ్యేసరికి పాతవైపోతాయి. అప్పుడాబిడ్డ కాలానుకూలమైన కొత్తపంథాలు తొక్కడానికి ఆలోచనాశక్తి చాలక తండ్రి మార్గాన్నే నెన్నుకుంటాడు. దేశంపాతపద్ధతులలోనే నిల్చి అభివృద్ధి పొందలేకపోతుంది." అన్నారు. అల్లాగే యీ లిబరలులు తండ్రుల అడుగుజాడలలో నడిచిపోతూ లేకుండా పోగాలని చూస్తారు. వీరివల్ల దేశం యథాస్థితమైన దౌర్భాగ్యస్థితిలోనే వుండిపోతుంది. కాని ఒక్కఅడుగైనా ముందుకు వేయలేదు.

లోకంలో ప్రజలు అనేక ప్రయోజనాలు సాధించాలని కొద్ది, గొప్పస్థాయిలలో ప్రయత్నిస్తారు. కొద్దిగా ప్రయత్నిస్తే "మితవాద" గొప్పగా ప్రయత్నిస్తే "అతివాద" అతివాద కాకుండా యేకార్యమూ కార్యకారికానేకాదు. "అతివాదమూ నక్కు, మితవాదమూ నక్కు" అనుకొంటే వేదాంతిజ్ఞపక్షం మేలు, లిబరలు ఇద్యోకటి.

డొమినియను ప్రభుత్వము స్వాతంత్రము

పదిహేనుసంవత్సరాల క్రితంనుంచి కాంగ్రెసుతత్వాన్ని నిర్ణయించినవారు చాలమంది మధ్యతరగతివారే. అప్పుడు కాంగ్రెసువారు, లిబరలువారూ మధ్యతరగతినుండి యేర్పడి సమానంగానే అభివృద్ధిపొందారు. వారి ఆశయాలు స్నేహభావము గాగానేవుండేది. క్రమంగా అందులోని మెంబర్ల మానసిక తత్వాలని బట్టి క్రమక్రమంగా వ్యత్యాసాలు యేర్పడ్డాయి. అందులో లిబరలు వారు ప్రభుత్వాన్ని, ధనికులని, మధ్యతరగతిలోని పైతరహావారిని ఆకర్షించారు, కాంగ్రెసువారు మధ్యతరగతిలోని క్రిందితరహావారిని ఆకర్షించారు. కాని ఆశయాలింకా భేదించలేదు. కాంగ్రెసువారికి వర్తకులయొక్క తక్కువవృత్తులు చేసుకొనేవారియొక్క నిరుద్యోగులైన విద్యావంతులయొక్క బలము హెచ్చుగావుండేది. అప్పుడువారికి సంఘంలో గౌరవాధిక్యత తగ్గిపోయింది. అందుచేత వారు కార్య శూరత్వం చూపించలేక వాక్స్వరత్వానికి దిగారు. అందువల్ల భయపడి వారిలో మితవాదులు క్రమంగా తగ్గిపోనారంభించారు. అయినా వారిలో చిన్నభూస్వాములసంఖ్య యెక్కువగానున్నా వారిలోవున్న పైతరహా మధ్యతరగతివారికి ప్రాతినిధ్యం యెక్కువగా వుండేది. అందుచేత జయంమాటయెలావున్నా ఒకవిధమైన ముమ్మరస్తమైన సంజాతీయపోరాటాన్ని సాగించేవారు. అవిషయంలోనే వారిలో

అతివాదికి మితవాదిక భేదాభిప్రాయాలు కలిగాయి క్రమంగా కాంగ్రెసులో మధ్యతరగతి క్రిందితరహావారితో బాటు వ్యవసాయి కులుకూడా చేరారు.

నానాటికీ కాంగ్రెసు గ్రామప్రజలపక్షాన పనిచేయనారంభించింది. ఆకారణంచేత లిబరలులకీ కాంగ్రెసువారికీ ఆశయం జాతీయాభివృద్ధియే యైనా చాలా భేదాలు కలిగాయి. కార్యసాధన విధానాలలో అటి వారివారిలోని పైతరహా క్రింద తరహాలనిబట్టి వచ్చింది. లిబరలు పక్షంలో చాలాసంతోషంగా వుండగలవారు కాంగ్రెసులో చిట్టచివరివరకూ వుంటూనేవచ్చారు.

కాలక్రమంగా ప్రజానాగరికత కొంత పెంచుతున్నా మని మధ్యమతరగతి పైతరహావారున్నూ యింకాకొందరు క్రిందితరహా వారూకూడా ఆంగ్లేయకుటుంబాల నాశ్రయించి వారిచేతిక్రింద వుద్యోగాలు, వారియిళ్ళలో నౌకరీలు వగైరాపనులు నీచములని భావించక యింగ్లీషువారిదయ సంపాదించుకొని క్రమంగా పైపదవులకు వెళ్ళి తుదకవారిస్థానాల్లో తాము ప్రవేశించాలనీ తాపత్రయాలు పడుతూవున్నారు. అవేఘనమైనవని భావిస్తున్నారు. వారియిళ్ళ నాగరికతలు, పడికట్లు అలవాట్లు అన్నీ అలవర్చుకొంటున్నారు, వారి మెప్పులు పొందడానికి. వారివ్యూహం కొంతకాలము అల్లాసాగించి వారిపదవులు తాముపొందితే అదేస్వరాజ్యం, అంతకంటె యేమి కావాలి? అని. ఈగవర్నర్ జనరలు పదవులలోను, గవర్నరులు, కలెక్టరులు మొదలైన యిదివరలో తెల్లగారులు నిర్వహించే పదవులన్నీ మనవల్లవారే ఆక్రమిస్తే స్వరాజ్యామనకి యిచ్చివేసినట్టే కదా! అంతమాత్రానికి వారితో చర్చలుపడి వైరంవహిస్తే యెప్పటికైనావారు "ఇదిగోయిదండి! మీదేశంమీరుపాలించు కోండి! అని యిస్తారా? యిస్తేమట్టుకు వొక్కమాటుగా ఆశాఖ

లన్నీ నిర్వహించే పద్ధతిమాత్రం మనకెల్లా తెలుస్తుంది, అని తృప్తిపడి దాస్యజీవనాన్ని కోరి ప్రవేశిస్తున్నారు. ఆయాశయాలైన ఎవరిస్వార్థంకోసంవారు తంటాలుపడడమేగాని జాతీయాభిమానం యెంతమాత్రమూ లేదు.

వారిదృష్టి యీసామ్రాజ్యం ఆచంద్రతారార్కమూవుండి పోయేదే అనిన్నీ మనభాగ్యాలన్నీ బ్రిటిషువారి అనురాగంమీదనే ఆధారపడివుందని వుంటోంది. దానిఅంతరార్థం బాగాఆలోచిస్తే బ్రిటిషువారి అధికారాన్ని జాగ్రత్తగామనం వారితరఫున కొనసాగించడము అనివారు తెలుసుకోవడములేదు. కాంగ్రెసువారిదృష్టి అల్లాంటిదికాదు. మనజాతిపరిపాలన పూర్తిగా మనయిష్టానుసారము నడుపుకోనేలాగ, క్రొత్తపరిపాలనా విధానాలని మనఅభివృద్ధి దృష్ట్యానిర్మించుకోవాలి. ఇప్పటిపరిపాలనాపద్ధతు లెంతమాత్రమూ పనికిరావు. పైనచెప్పినవారిదృష్టి డొమినియను పరిపాలనాపద్ధతి. కాంగ్రెసుది మనజాతీయాభివృద్ధికి సరిపడేటట్లు మనమేనిర్మించుకున్న సర్వతంత్రస్వతంత్రులమై పాలించుకోవడము. ఇదీ యీరెంటిలోను వుంచుకొన్న భేదాభిప్రాయములు.

అయితే యింగ్లీషు వారితో విరోధం వహించమని దాని వుద్దేశంకాదు, సంబంధాలు తెగతెంపులు చేసుకోమనీ, దానివుద్దేశము కాదు. చిరకాల భుక్తంగా అనుభవిస్తూవున్న మన దేశాన్ని విడిచిపెట్టి పొమ్మంటే వారికి మనతో వైరంకాక స్నేహమెల్లా వుంటుంది. అయితే మాదేశం మాకు యివ్వవలసినది అనికోరడం మనకేం తప్పుకాదు. అందు చేతనేవారు మన్ని అమానుషమైన బాధలు పెట్టారు. యింకా పెట్టుతూ వున్నారు, యింకముందు కూడా పెడతారుకాని మానరు. మనము మన దేశాభివృద్ధికీ జాతీయాభివృద్ధికీ ఆశించి విశాల ధర్మాన్ని కోరిపోరాడు తున్నాము.

కనుక వాళ్ళని శత్రువులని యెంచడానికి వీలు లేదు. మనము పదిహేను సంవత్సరాల నుండి గాంధీ నాయకత్వం క్రింద శాంతము, అహింస, సహనము అలవాటు పడివున్నాము కనుక వారు పెట్టే కష్టాలు సహించుకొంటున్నాము కాని మరొక దేశమైతే తర్వాతి పర్యవసానాలు యెల్లామారినా దౌర్జన్యాలు చెలరేగ వలసిందే. నెత్తురు యేరులు ప్రవహించ వలసిందే. ఇల్లాంటి జెయిళ్ళలో యేళ్ళతరబడి ఎంతెంత బాధలు అనుభవిస్తూ వున్నామో ఆమహోన్నతులకి అవగింజంతైనా తెలుస్తోందా? అనేక సందర్భాలలో జవహరు లాలుగారికి కూడా యింగ్లీషు ప్రభువులు పెట్టేబాధలకి క్రోధరోషాలు పైకి పొంగివస్తూ వుండేవట. అయినా వాటినన్నింటినీ గాంధీ బోధ చేత ఆయనలో ఆయన అణచివేసుకొనేవారట. ఇంత చేసినా జవహరుగారికి యింగ్లాండు యెడకాని, యింగ్లీషువారి యందుకాని ద్వేషభావం లేదు. తాను యీనాడు యింతటి రాజనీతి కోవిదుడు కావడానికి ఆ యింగ్లాండులో యింగ్లీషువారు చెప్పిన జ్ఞానమేకదా కారణము. ఆయన వారి సామ్రాజ్యతత్వాన్ని అసహ్యించుకొన్నారు. ఆ తత్వాన్ని మనపై రుద్దడమున్నూ సహించరు. మన దేశాన్ని సర్వవిధాలా కొల్లగొట్టి శోషణమున్నూ భారతీయుల నందరిని నిర్వీర్యులనుగా తయారు చేయడమున్నూ అంగీకరించరు. అయినా ఆవిధంగా మనల్ని చేయడములో ఆంగ్లజాతి అంతా శాస్యులా? వారందర్ని గర్హిస్తే అది మన మూర్ఖత్వమే అవుతుంది.

''వారి అధికార పూర్వక నిరంకుశ పరిపాలనకి యెదురు తిరుగుతాము. ఆవిషయములో మట్టుకు వారితో రాజీ యెంత మాత్రమూ పడము, వారితోనూ, వారి దేశంతోనూ మనకు యెన్ని విషయాల సంబంధాలు వున్నప్పటికీ మా దేశపు మలయమారుతాన్ని మమ్ము స్వేచ్ఛగా పీల్చుకోనియ్యాలి. మాజాత్యభివృద్ధిని

మమ్మల్ని చేసుకోనియ్యాలి. మా దేశ సౌభాగ్యాన్ని పూర్తిగా మమ్మల్ని అనుభవించ నియ్యాలి' అని జవహరుగారు చెప్పారు.

మా ఆశయాలని ఉపేక్షిస్తూ, మా అభివృద్ధిని నాశనంచేసేందుకు వారు పెద్దపులులలాగ మనమీదకి దూకితే మన సహకారము వారికెన్నటికి లభించదు. ఆవిధంగా వచ్చే వ్యాఘ్రాన్ని కూడా జయించగల శక్తి మనలో లేకపోలేదు. మా మాంత్రికశక్తి వల్ల దాని సహజక్రౌర్యాన్ని శాంతింపజేసి వశ్యము చేసుకోగల సామర్థ్యము మనకున్నది'' అని శ్రీ జవహరు చెప్పారు. భారతీయుల స్వాతంత్ర్యాభిలాష, బ్రిటిషువారి సామ్రాజ్యతత్వానికి ఉత్తర దక్షిణ ధృవాలు. ఈ వైరుధ్యం వారి [illegible]మాటలకిన్ని, సైనికశాసనానికిన్ని పోయేదికాదు. ఎప్పటికైనా బ్రిటిషువారు తమ సామ్రాజ్యతత్వానికి మంగళం పాడుకొని మన దేశాన్ని మనకు సప్పగించినప్పుడే హిందువులకీ బ్రిటిషువారికీ పరస్పర సహకార పరిస్థితులు యేర్పడుతాయి. లేకపోతే అగ్నిప్రమాదమే కాగలదు'' అని జవహరుజీ అభిప్రాయము.

పూర్తిగా జాతీయ స్వాతంత్ర్యాన్ని కోరినవారైనా అతి విశాలమైన అంతర్జాతీయతని కూడా కోరుతారు. సామ్యవాదులకి జాతీయత అను ప్రసక్తియే అక్కరలేదు. కాంగ్రెస్సులో మట్టుకు అగ్రశ్రేణి వారందరూ ఆరితేరిన అంతర్జాతీయవాదులు. ప్రపంచముతో నిమిత్తము లేదనే సంకుచిత భారతీయులు అనవసరము. అన్ని దేశాలలాగే నిజమైన అంతర్జాతీయ సంఘము కోరితే మేము కూడా మా స్వాతంత్ర్యంలో కొన్ని [illegible] చాలు అందుకిష్టమై వెచ్చించ డానికి మేము సిద్ధముగానే వున్నాం'' అని నెహ్రూగారు అన్నారు. ఎంత గొప్ప సామ్రాజ్యమైనప్పటికీ అంతర్జాతీయంగా లేనిదే శాంతి[illegible]ననుభవించలేదు.

అనేక సామ్రాజ్యాలు తమ నిరంకుశత్వము వల్లనూ ఆర్థిక స్థోమత వల్లను యితర ప్రపంచ దేశాలతో సంబంధాలు లేకుండా చేస్తున్నాయి కాని వాటిగతులు యెలానవుతున్నాయో మనకంద రికీ తెలుస్తూనేవుంది. ఆదేశాలు ప్రస్తుతము ఆర్థికదుస్థితికి క్రమంగా దిగజారుతున్నాయి. అందుకు కారణము బాహ్య ప్రపంచ ముతో సంబంధము లేకపోవడమే. ఒటావా మొదలైన తీర్మానాల ద్వారా మనకి యితర దేశాలతో సంబంధము తీసి పారవేశారు, బ్రిటిషువారు. అందుచేత మనమునూటికి నూరుపాళ్లూ బ్రిటిషుపరిశ్ర మలమీదనే ఆధారపడ వలసి వచ్చింది. అంతేకాకుండా యింకా అనేక విషయాలలో మనము యితర దేశీయులకి వైరులము కావ లసి వస్తోంది. అందుచేత కొలోనియలు ప్రభుత్వముప్పుడూ ఒంటెత్తు జవితాన్ని అనుభవింప వలసివస్తూవుంది.

యావత్ప్రపంచ దేశాలన్నిన్నీ అందులోనూ ముఖ్యంగా మన భారత దేశాన్ని మన లిబరలు సోదరులు బ్రిటిషువారి యుద్దేశాను సారంగా నేపాటిస్తున్నారు. కాంగ్రెసు ఆదృష్టిపొరబాటని కాంగ్రెస్ యెన్నివిధాల చెప్తూవున్నా గ్రహించ డానికైనా యత్నించడము లేదు. పైగా స్వాతంత్ర్యాభిలాష సంకుచిత దృష్టి అనిన్నీ డొమిని యను ప్రభుత్వ పద్ధతే విశాలదృష్టి అనిన్నీ బ్రిటిషువారుపాతపాటనే పాడుతూ వున్నారు. "అంతర్జాతీయ" అంటేవారు "వైటుహాలు" అంటారు, యితర దేశాల విషయాలు సుతలామున్నూ తెలియక. ఆ తెలియక పోవడానికి మనలిబరలు సోదరులకి యితర దేశాలభాషలు రాకపోవడము కూడా వొక కారణము. వాటిని తెలిసికోవాలని జిజ్ఞాసకూడా వుండదు. మన దేశంలో యెలాంటి ప్రత్యక్ష చర్యలు గాని, తీవ్రవాదకయోాలుగాని ససేమిరా పనికిరావంటారు. వారిలో కొందరు నాయకులు పాశ్చాత్య దేశాలలోని డిక్టేటరులను మనసారా

ప్రేమిస్తారు. మనము కోరుకొనే స్వాతంత్ర్యానికి ఏమని పేరు పెట్టు కొన్నప్పటికిన్ని కొత్తప్రభుత్వాన్ని వాంఛిస్తున్నామా? లేక క్రొత్త పాలక వర్గాన్ని వాంఛిస్తున్నామా? లిబరలులు క్రొత్తపాలకవర్గము యేర్పడితే అదే స్వాతంత్ర్యం అంటారు. అదియైనా నిదానిగా అంచెలవారిగా సంపాదించాలి అంటారు. వారుమాటమాటికీ "కామి నియను" అంటూ వుంటారు పైగా కేంద్ర పరిపాలనలో బాధ్యతలు కొన్నివస్తే చాలదా? అంటారు ఆవిమెన్నాళ్ళ శాశ్వతము? "అధి కారము, స్వాతంత్ర్యము, స్వేచ్ఛ, మోక్షము" అనేమాటలనైనా వారు ఉచ్చరించడానికైనా యిచ్చగించరు. అలాంటి వి అతిఉపద్రవ కరంగా తోపిస్తాయటవారికి. అందరికీ చప్పగావుండే లాయరు భాష వారికిష్టము. విశ్వాసము కోసమని, స్వాతంత్ర్యము కోసమని యెన్నో వర్గాలవారు యెదురొడ్డి ప్రాణాలర్పించారు. కేంద్రంలోని బాధ్యతా సంపాదించడానికే మనధ్యేయమైతే వర్గాలలో వారెవరైనా ఒక్కపూట తిండైనా త్యాగము చేసివుందురా? అని శ్రీజవహరు లాలు గారన్నారు.

మనము సత్ప్రవర్తన గలిగి బ్రిటిషువారికి అనుకూలమైన పనులు చేస్తూవుంటే నిదానిగా యెప్పుడో వారికి దయవచ్చినప్పుడు కేంద్రాధికారాన్ని మనకి వప్పగిస్తారట! అంతవరకూ వారికి బుజ్జ గిస్తూ వుండాలట! అంటేమన మనలో చేతనే మనకి యివ్వలేదన్న [illegible] యలులు చిత్రంగా [illegible] మెల్లగా పాలకజాతులకు నొప్పి [illegible] కోవాలి" అన్న విషయాన్ని గురించి [illegible] "[illegible]" అను యింగ్లీషు రచయిత [illegible] "ఉల్లి పాయనైతే పొరలు పొరలుగా వొలుచుకొని తినవచ్చును. కాని

చెప్పబడిన నైనచే ఇష్టంచేయము గదా? మా దేశాని మనపారలనివాలుచు కొన్నాని చేస్తున్న" అని ప్రకటించారు. ఆ మాటలు మన హిందూ దేశము పట్ల [illegible] వ్యక్తమౌతుంది.

భారతదేశము మునుపు, యిప్పుడు

ఏ దేశమైనా యితరులు తనను పాలించడానికి యిష్టపడకపోవడము సమంజసమే. అయితే మన దేశీయులు పంధొమ్మిదో శతాబ్దాంతముదాకా కూడా యిష్టంగానో అయిష్టంగానో, తెలిసో తెలియకో బ్రిటిషువారి పరిపాలనని సమ్మతించారు. ఈ సామ్రాజ్యపరిపాలనా విధానాన్ని దాన్ని సైలక్షణాలను బట్టి ఎవరితోచినట్టు వారు సూచాయగా విమర్శిస్తూవుండేవారు. పాఠశాలలలోనూ, కళాశాలలలోనున్నూ కూడా మనవారికబోధించే చరిత్ర, అర్థశాస్త్రము, యింకా యితరాలుకూడా పూర్తిగా బ్రిటిషుసామ్రాజ్య దృష్టితోనే యింగ్లీషువారు వ్రాసి మనకు బోధించేవారు. ఆ గ్రంధాలలో మన భారతీయుల తెలివితక్కువతనాలు, తమ ఉదారభావాలు గొప్పగా వ్రాయబడివున్నాయి. ఆ తప్పు వ్రాతలని మనవారు తెలియక సమ్మతించారు. అంతకపూర్వం మనకు దేశచరిత్రలంటూ యేవీ లేకపోవడముచేత. ఇప్పటిదాకాకూడా మనవాళ్లెవరైనా నిజచరిత్ర తెలిసి అది తప్పంటే కూడా మనవాళ్లే యెదిరించేవారు, మొదటనుంచీ ఆ వ్రాతలే అందరి బుర్రలకెక్కి వుండడముచేతనున్నూ, అంతకంటే యితర వివరాలు తెలియకపోవడముచేతనున్నూకూడా. మనవారికి యెంతసేపూ మతసంబంధమైన జ్ఞానమేకాని యితరదృష్టికూడా వుండేదేకాదు. వేదాంతాలలో మనకున్న ఘనతని మాత్రమే వుద్ఘాటించుకోవడము వొక్కటే బాగాతెలుసు. పాశ్చాత్యులకుండే వేషభాషలూ ఆడంబరాలూ మనకేమింలేకపోయినా ఆత్మతత్వజ్ఞానములో మనకు సాటి

యెక్కుడా లేరని కూడా మనవారికి కొంత [illegible] గర్వముగా వుండేది.

నాటినుంచి నేటివరకు [illegible] పరిస్థితులను గురించి బ్రిటిష్ వారిచ్చిన స్టేటుమెంటును ఒప్పుకోవడం మనం మానడం ప్రారంభించాము. ఇంకా కొంతకాలం మనవాళ్ళు బ్రిటిష్ తత్త్వాన్ని మెచ్చుకొంటూనే వున్నారు. [illegible] వారి ప్రభావమని [illegible] మన తెలివితక్కువ అని చెప్పేవారు. ఇప్పుడు బ్రిటిషువారి పరిపాలనను గురించి బయలుదేరిన విమర్శగ్రంథాలు క్రమంగా వారి రాజకీయ ఆర్థిక తత్త్వాలని సమూలంగా కదిలివేశాయి. దాదాభాయి నౌరోజీ వ్రాసిన "దారిద్ర్యము భారతదేశములో [illegible] బ్రిటిష్ [illegible] పరిపాలన", "రమేశచంద్రదత్తు, విలియం డిగ్బీలు వ్రాసిన పుస్తకాలు, మన జాతీయభావాలలో గొప్ప మార్పు తెచ్చాయి. ప్రాచీన భారత చరిత్రలో మరికొన్ని పరిశోధనలు [illegible] విజ్ఞానకాలని పైకి లేవనెత్తాయి. వారికి మనవారు [illegible] వచ్చారు. హిందూదేశంలోని బ్రిటిష్ మహాయుగ చరిత్ర వారు వ్రాసుకొన్నదాని కంటె వ్యత్యాసముగానున్నట్లు కూడా తెలుసుకొన్నాము.

ఆంగ్లేయులు చెప్పే చారిత్రక, ఆర్థిక పరిపాలనా [illegible] బూటకాలని [illegible] మనవారు చెప్పసాగారు, గత వందసంవత్సరాలలో మన భారత జాతీయ తాత్త్వికధానము [illegible]గానుండినది. [illegible] మనవారు బ్రిటిషువారికి [illegible] చేయుటయములో [illegible] కాని [illegible] ఆయా [illegible] లోకాలు [illegible] మనవారు [illegible]. గత శతాబ్దంలో ఆంగ్లేయులు [illegible], [illegible] కారాల తోటూ విజృంభిస్తూ ప్రపంచానికంతా నిరంకుశులై యుండేవారు.

అనేకస్థిర కాలా పాలించటములో వారికి తమ నిరంకుశత్వాలలో అధి కారగర్వప్రవృత్తుల కొన్ని అవగుణాలకికూడా వారు దాసులయ్యారు నూటయేభైయైదు సంవత్సరాల వారి పరిపాలనా కాలంలో మన దేశము చాలా గొప్పస్థితికి రాగలుగుటకు తాము కారణముకాదా అని చాలగొప్పలు చెప్పుకొంటున్నారు అనేక దేశాలవారు అను కొంటున్నట్లే తాము భగవంతుని జ్యేష్ఠ సంతతివారమనిన్నీ వారు దేశమే భూలోకస్వర్గసీమఅనిన్నీ అనుకొనేవారు వారి ఘనత తెలిసి తెలిసికొని సందేహించకుండా వున్నంతకాలము వారుదయామయులు, వినయ విధేయతలుగలవారుగాను కనిపిస్తారు. వారిని వ్యతిరేకించడ మంటే కేవలము భగవంతుడిని యెదిరించినట్లే.

వారిదృష్టియితర ప్రపంచాన్నిగురించి కూడా యిల్లాగే వున్నట్టయితే మన దేశములో దాని ప్రభావం మరింత హెచ్చుగా ప్రకాశించేది. బ్రిటిషువారు మన దేశాన్ని చూచేచూపులో యేదో మెస్మరిజము వుండేవుంటుంది. తాము చెప్పేదే న్యాయంగానేవుంటూం టామని చెప్పేధర్మపన్నాలు, మేము కాగా యింత దేశాన్ని శ్రమకోర్చి న్యాయంగా పరిపాలిస్తూ వున్నామని చెప్పే బడాయిమాటలు, తమ జాతీయ సామ్రాజ్య విధానముమీద నమ్మకము, తమ్ము శంకించియెదిరిం చిన పాపాత్ములమీద చూపే క్రోధద్వేషాలు చాలా ఆశ్చర్యంగా వుంటాయి. పాపాత్ములనుశిక్షించిన ''ఇంక్విజిటరులలాగ మన మేమీకోర కుండగానేవారు మనలనుద్ధరింపబూను కొన్నారట! అల్లాగనిచెపుతూ యీపాపరక్షణపుణ్యవర్తకములోకూడా వారుకోరకుండగానే గొప్ప లాభాన్ని పొందారు. సామ్రాజ్యవిధానాలకి సరిపోయేలాగ మన దేశ పరిపాలనసాగించడానికి బ్రిటిషువారి శిక్షణప్రకారం నడుచుకోడానికి కొందరిని (మన దేశస్థులని) తయారుచేయడమే భారతాభివృద్ధిఅని వారంటున్నారు. ఆంగ్లేయుల తత్వాన్ని లక్ష్యాలని యెంత యెక్కువగా అభిమానించి ఆచరిస్తే అంత యెక్కువగా మనము

స్వపరిపాలన చేసుకోడానికి తగియుంటామట. మనస్వతంత్రాన్ని వారికోర్కెల ప్రకారం నడుపుకొంటామని నమ్మకగలిగేలా చెప్పి, ఆచరించి, హామీయిస్తే తక్షణమే స్వాతంత్రము [illegible]స్తారట. ఇదీ వారుచెప్పే విధానం.

ఆంగ్లేయులు మనదేశాన్ని పాలించిన చరిత్రవిధానంలో వారికీమనకీ అభిప్రాయభేదాలు కలిగాయి. మనప్రభుత్వ ఉన్నతోద్యోగులుకూడా భారతదేశ కార్యనిర్వాహకులనైతంగా అందమూ సత్యదూరాలైనకథలు కల్పించి [illegible] చేయడం చాలా వింతగావుంది. యదార్థం తెలుసుకోవాలంటే యింగ్లాండులో [illegible] మందిఅధికారులోతప్ప మిగతాప్రజలు తమసామ్రాజ్యంలో హిందూదేశమనేదొకటికూడా వున్నదన్నమాటకూడా ఎరుగరు. వారి దేశస్థులుసాధారణవిషయాలే పట్టించుకోరంటేయింక భారత దేశంమాట వేరేచెప్పవలసినపనేముంది ? అల్లాంటప్పుడువారికి భారతీయుల మన స్తత్వాలుయెల్లా తెలుస్తాయి. అల్లా తెలియకుండాచేయాలనేవారి ప్రభుత్వంవారికళ్ళుమూసింది. ఎందుకంటే హిందూదేశంఅంటే దాని అయిశ్వర్యంఅంతా పిండుకొందామనేగాని దాన్నికూడా తమదేశం లాగ, కనీసం యితర దేశాలలాగనైనా అభివృద్ధికితెద్దామనే బుద్ధి వుంటేగా! అందుచేతవారు మన దేశాన్ని సరిగాగ్రాహించలేక పోతున్నారు. ఆ యవమానంచేత [illegible] యిప్పుడు భారతాంబ అనంతనేత్రాలతో [illegible]. [illegible]కైనా వారిచేత కళ్లు తెరిపించి తీరుతుంది.

ఎంతమర్మరగ్నదారిద్ర్యంతో [illegible] భారతమాతలోగొప్ప ఔదార్యము, ఉత్కృష్టతవున్నాయి. ప్రాచీన సంప్రదాయాలున్నా, [illegible] ఆమెనెంతగా బాధించుతూవున్నా ఆమె [illegible] వింతశోభతో కలకలలాడు

తూనే వుంటుంది. ఆమె యెంతగా శారీరకంగానూ, ఆంతరంగికంగానూ శిథిలమైయున్నా ఆమెలో ఆత్మాభిమానం వుంది. అది అనాదికాలం. యుగయుగాలను చిరస్థాయిగా వుంది. వచ్చేకాలకి అనేక దేశాలనుంచి వచ్చిన అనేక జాతులని తన ఇళ్ళల్లో సమానంగా స్వాగతమిచ్చింది. కాలానుసారంగా మహదైశ్వర్యాన్నీ అనుభవించింది. దుర్భర దారిద్ర్యాన్నీ అనుభవించింది. ఎన్నో అవమానాలని, ఘోర దుఃఖాలనికూడా సహించింది. ఈ సుగుణాగుణాలన్నీ ఆమెకి జన్మతఃవచ్చిన వేకాని, ఎరువు సొమ్ములు కావు. తన విజ్ఞానాది విశేషాలని దేశ దేశాలకి పంచిపెట్టింది. తూగుటుయ్యాలవలె అమె మహోన్నతికీ తేలగలదు, అధోప్రదేశానికీ దిగగలదు. తన భావనాశక్తిచేత స్వర్గనరకాలని కల్పించి చూపి మంచిచెడ్డలు తెలుసుకొన్న వివేకవంతురాలు.

దుఃఖప్రదములైన మూఢవిశ్వాసాలూ, దురాచారాలు ముసిరి ఆమెను ఇప్పుడు కాలద్రోసినా, మహా ఆత్మజ్ఞాన సంపన్నులైన తన ముద్దుబిడ్డలు పలికిన ఉపనిషత్తుల నామె మరచిపోలేదు. ఆమెబిడ్డలు నిర్విరామ కృషిచేస్తూ పరిశోధనలు సాగిస్తూనేవున్నారు. ఈ అంధవిశ్వాసాలని పట్టుకొని వాళ్ళు వేలాడటంలేదు. దేవప్రతిమా విగ్రహారాధనతోనూ నిత్యకర్మానుష్ఠానాలతోనూ వారు తీర చాలునని తృప్తిపడి కూర్చుండుటలేదు. ఆత్మలాభాపేక్షతో వ్యక్తిగత శాంతిని వారపేక్షించలేదు. విశ్వశ్రేయస్సునే వాంఛించారు. స్వర్గసౌఖ్యాలనీ కోరలేదు. వారెంతసేపూ తేజస్సునూ, జ్ఞానాన్నీ కోరారు. "అసత్తునుండి సత్తునకు, అంధకారమునుండి వెలుతురుకు, మరణము నుండి అమరత్వమునకు నన్ను తీసుకొని పొమ్ము" అనేవారు నిత్య గాయత్రీ జపముచేయు చున్నారు.

రాజకీయ వ్యవహారాలలో అప్పుడప్పుడు వికలప్రాయయి అవుతూన్నప్పటికీ భారతాంబ తన పిత్రార్జితమైన ఆత్మవిజ్ఞానాన్ని రక్షించు

కొంటూనే వుంది. ఆమె భిన్నత్వంలో యేకత్వాన్ని, యేకత్వంలో భిన్నత్వాన్నీ కూడా చూడగలదు. మంచి చెడ్డలు అందరికీ వున్నట్లే మనకీ వున్నాయి. కాని పాశ్చాత్యులు తమ యోగ్యతచేత మనమంచిని అడుగద్రొక్కి చెడ్డని వ్యాప్తి చేసినందున ఇప్పుడు మనందాని కోసము వెదకవలసి వచ్చింది.

ఇటలీ దేశానికీ మన దేశానికి కొంత సామ్యముంది. రెండూ కూడా వేలసంవత్సరాల పూర్వంనుంచి విశేష విజ్ఞాన సంప్రదాయాలు సంపాదించుకొన్నాయి. భారత దేశంతో పోల్చి చెప్ప వలసివస్తే యిటలీ మనకంటే తర్వాతదనే కూడా చెప్పాలి. ఈ రెండూ బహు ప్రాచీన దేశాలు. అందులో మన దేశం చాలా విస్తృతమైనది కూడాను. రాజకీయాలలో రెండూ భిన్నాభిన్నాలై పోయాయి. కాని మనకి వలె ఇటాలియనులు తమ జాతీయతని మరచిపోయి యుండలేదు. వారి దేశం యెన్ని భిన్నాలైనా సమయం వస్తే అంతా వొక్కటే జాతివాళ్ళమని అభిమానించుకొని యేకమౌతూ వున్నారు. ఈ యేకత్వానికి ''రోము'' నగరం కేంద్ర పీఠము. దాన్ని రాజధానిగా యిటలీవారు తమ దేశాన్నంతనీ పాలించేవారు. అందుచేత అది మూలమూ, పవిత్రమూ, చిహ్నముగా విరాజిల్లింది. తద్వారాగానే మనకి ''వారణాసి'' అల్లాగే చూపబడుతూ వుంది. అది వొక్క హిందూ దేశానికే కాకుండా ఆసియా తూర్పు భాగాలన్నింటికి కూడా ''ప్రాచ్య అమరనగర'' మని పేరుపొందింది. అయినప్పటికీ ''రోము'' పట్టణం లాగ యేకైక కేంద్రంకాలేదు, సరేగదా. మన దేశంలో అల్లాంటి నిశిష్టత యే నగరానికీ కూడా పట్టలేదు. మన కాశీ నగరం హిందూ సామ్రాజ్యానికిగాని, సంస్కారానికిగాని యెన్నడూ ప్రాముఖ్యత వహించలేదు. కాని యిక్కడవుండే విద్యాపీఠముమున్నా, విశ్వేశ్వరాలయముమున్నా, గంగాప్రవాహమున్నా దాని ఘనతని నిలుపుకొంటూ

వచ్చాయి. "హైందవ విజ్ఞానము" అంటే అది కేవలము ఒకే ప్రదేశాన్నుంచి ప్రసారితం కాలేదు. యావద్భారత భూమికూడావిజ్ఞాన సస్యశ్యామలంగానే ప్రకాశించింది. ఆసేతు శీతాచల పర్యంతమున్నూ, హిమవత్పర్వతములోని అమరనాథ, బదరీనాథలవరకూ ద్వారావతి మొదలు జగన్నాథంవరకూ ఒకే భావలహరి ప్రవహించింది. అందులకే శ్రీశంకరభగవత్పాదాచార్యులు ఆ స్థానాలలో పీఠాలు స్థాపించారు. మొత్తం భారతగడ్డ మీద యెక్కడయే నవ్య భావము ప్రస్ఫుటించినా దానిధ్వని దేశమంతటా వ్యాపించేది.

పడమటి అయిరోపా దేశాలన్నింటికీ యిటలీమత, వైజ్ఞానిక విశేషాలని వ్యాపింపజేసినట్లే, హిందూదేశము ఆసియాలోని తూర్పుదేశాలన్నింటికి మత, విజ్ఞానాలని రవాణాచేసింది. ఇటలీనేడు పతనమైపోయినా దాని జీవితాదర్శాలు యిప్పటికీ యావదైరోపా హృదయనాళాలలోనూ ప్రవహిస్తూనేవుంది. మెటర్నిక్ అనునాయన చెప్పినట్లు యిటలీయున్నూ, భారతదేశమున్నూ కూడా ప్రత్యేక ఖండాలుగానే ఒప్పుతున్నాయి, భౌగోళికంగా చూస్తే. తర్వాత 19వ శతాబ్దంలో ఆంగ్లేయులు మనదేశాన్ని "ఆస్ట్రియా" దేశంతో పోల్చారు. అదిఆశ్చర్యకరమైన విషయం. బహుశా ఆనాటికింకా ఆస్ట్రియా పొగరుతోనూ, గొప్పతనంతోనూ వీర్రవీగుతూవుండడమే కారణమై యుండవచ్చు.

తర్వాత జవహరులాలుగారు యింకొకగొప్ప విశేషాన్ని అనగా మనపెద్దల తెలివితక్కువతనాన్ని వెల్లడించారు. అదేమిటంటే "మనపూర్వులు మట్టితోకూడిన మనదేశానికి ఒక స్త్రీరూపకాన్ని ప్రసాదించారు. అదిచాలా విచిత్రం "భారతమాత" అని ఆమెకి పేరుపెట్టారు. ఆమె అత్యంతసౌందర్యరాశి,లావణ్యవతి, (వయోవృద్ధ అయినప్పటికిన్నీ), ఆ సుదతి విచారభరిత నేత్రాలతోటి, అసహాయు

రాలై, విదేశీయులచేత అత్యంత క్రూరంగా చూడబడుతూ తనను రక్షించమని తనబిడ్డలతో చెప్పుకొని యేడుస్తోంది. "అనియెంతో ప్రచారంచేస్తే భారతీయులంతా వుద్రేకపరులై కార్యోత్సాహులై వీరావేశాలతో నిప్పులగుండాలు త్రొక్కేస్తున్నారు. ఇదియెంత బుద్ధిహీనమైనరూపకల్పన! నిజంగాచూస్తే యిదియెంత అభావంగా వుందో చూడండి. భారతమాత ప్రకృతిసిద్ధంగా సౌందర్యవతే అందాము. వయోవృద్ధయైనా నిత్యలావణ్యవంతురాలే అన్నా వొప్పుకొందాము. ఆమె పారతంత్ర్యంలో పడిపోయి నలిగిపోతూ వుంటే, ఆమెబిడ్డలు కూడుగుడ్డలకి కరువై డొక్క ప్రేగులతోటిన్నీ బిక్క మొగాలతోటిన్నీ అలమటిస్తూ, యింత మట్టిపిసుకకొని జీవించే వాళ్ళు కూలినాలిచేసుకొని బ్రతుకుతూవున్నవాళ్ళూ అయితే వాళ్ళతల్లికి నిత్యసౌందర్యమూ లావణ్యమూ యెలావుంటాయి? అట్లాంటిభరతమాతకి ఆసర్వాంగశోభితమైన ఆకారం సృష్టించడం తప్పుకాదా?

కూడుగుడ్డలు లేక, నడుములువంగిపోయి పొలాలలోనూ, మిల్లులలోనూ కూలినాలిచేసుకొనే బిడ్డలతల్లి యీమెఅంటే వొప్పుతుందా? యుగయుగాలనుంచి ప్రజలని నలిపి వారిని కొల్లగొని వారిమీద క్రూరమైన అస్పృశ్యతాది దురాచారాల నెన్నింటినో అనుభవిస్తూవున్న బిడ్డలతల్లి యీమెఅంటే నచ్చుతుందా? మనం మనవూహాకితోచిన సృష్టితో బొమ్మఅందంగా వ్రాశాముగదా అని సంతోషపడుతూ యదార్థానికి యెంత మోసంచేశామో వొక్కరైనా గ్రహించారా? అనిచెప్పారు శ్రీజవహరులాల్.

భారతదేశంలో అనేక తరగతులవారూ, మతాలవారూ ఒండొరులతో పోట్లాడుకొంటూవున్నా భారతదేశంలో వీరందరినీ యేకంచేసిన దేశో మహత్తర శక్తివుంది. దానిబలము, పంతమూ

దేన్నైనా సులభంగా సంపాదించగలదు. ఆశక్తికి కారణమేమిటి? మనం కేవలం మూఢ భక్తితో ఆచరించే సంప్రదాయాచారాలవల్ల నయ్యేపనియా? అదేదో అనిర్వాచ్యమైన గుణసూత్రము. ఆశక్తియీ బాహ్యాచారాలన్నీ కలసి జయించింది. తనను ఎదిరించవచ్చిన యితరశక్తుల నన్నింటిని సమ్మోహనాస్త్రం వేసి వశీకరణ చేసుకొంది. అయినప్పటికీ రాజకీయ స్వాతంత్ర్యాన్ని రక్షించుకోలేకపోయింది. రాజకీయంగా వాటిని ఐక్యం చేయలేకపోయింది. ఈ రెండు ప్రాముఖ్యాలని నిర్లక్ష్యంగా వదిలివేసింది. అందుకే మన కాంగ్రెసువారంతా బాధపడుతున్నది.

పూర్వకాలపు భారతీయుల లక్ష్యమేమిటో? రాజకీయ, సైనికనిజయాలేమిటో మనవారుకొంచెమైనా ఆలోచించడము లేదు, పూర్వచరిత్రలు చదివి, మనభారతీయులు అనాదినుంచీ ధనాన్ని, ధనసంపాద్యవృత్తులను అపహాస్యంగా చూచారు. ఎంతసేపు చెప్పినా "ధనాన్ని సంఘానికి దానధర్మాలుగా ఖర్చుపెట్టినవారికే ఘనత వుందని మనపెదలు చెప్పుతూనచ్చారు.

మన పూర్వుల విజ్ఞానమంతా ఆధ్యాత్మికపరమై ఘనతవహించి అనేకవిదేశీయ కీర్తిశాలుల దండయాత్రలని యెల్లాగోతట్టుకోగలిగింది. కాని మనభారతదేశ బాహ్యసౌభాగ్యాన్ని రక్షించుకోలేకపోయింది, ఇప్పుడు అందుచేతమనము బాహ్యసంబంధమైన విదేశవిజ్ఞానాన్ని యెదిరించవలసివచ్చింది. పాశ్చాత్యవిజ్ఞానము స్వర్గమోక్షాలమాట అటువుంచి ప్రస్తుతం అన్నార్తులైనవారి కంత అన్నంపెట్టుతోంది. ఇప్పుడుమనము మనవిజ్ఞానంతో విదేశీయులని యెదిరిస్తూవుంటే మనమీద సామ్యవాద సూత్రాలనన్నీ, పాపతిసూత్రాలనన్నీ చెప్పబడే అస్త్రాలని ప్రయోగించారు. ఇవిమన ప్రాచీన బ్రాహ్మణసేవాలక్ష్యాలవంటివే? వీటియాచరణవల్ల మనలోని వివిధమతాలూ,

తరగతులూ, రద్దు అవుతాయి. అప్పుడు మన భారతదేశం కలకల లాడుతూ "భారతమాతా రూప చిత్రానికి సరిపోతుంది. ప్రస్తుత పరిస్థితులకిమాత్రం యింతమాత్రమూ పోల్చగు అని జవహరుగారు చెప్పారు.

బ్రిటిషువారి పరిపాలన

భారతదేశాన్ని బ్రిటిషువారు పరిపాలించిన విధానము బహు చిత్రమైనది. దీని ఆంతర్యం తెలిసికోలేక అనేకమందిమనవాళ్ళింకా దాన్నిపట్టుకొనే ప్రాకులాడాలని చూస్తున్నారు. ఆరహస్యం సామాన్య దృష్టులకి గోచరించదు. అదిఅంతా సవతితల్లి ప్రేమలాంటిదిన్నీ, వంటపూటివాడి ఆదరణ లాంటిదిన్నీ. ఆంగ్లేయులు మన దేశంలో మనం అనేకశతాబ్దాలుగా యెరగని లోకవృత్తాంతరమైన ప్రభుత్వాన్ని నిర్మించారు. అంతా శాసన నిర్మితము. బ్రిటిషువారి పార్లమెంటరీ ప్రభుత్వాన్నిన్నీ, వ్యక్తిస్వేచ్ఛని తెచ్చిపెట్టారు. భారతదేశానికంతటికీ ఒకే ప్రభుత్వంగా చెయ్యడంలో మనకందరికీ రాజకీయ ఐక్యత కలిగింది. నిజంగా ఆలోచిస్తే చట్టపరిపాలన మాటైతే సత్యమేకాని వ్యక్తిస్వేచ్ఛ అనేది కలికానికికూడా కనిపించదు. అంతా బ్రిటిషువారి చట్టాలకి బద్ధులై మెదలడానికే లేకుండా బంధిస్తే వ్యక్తికి స్వేచ్ఛఅనేది యెక్కడుంది? నిజంగాఅది కాళ్ళూ చేతులు నోరూకూడా బంధించి ఒకమూల పారవేసినట్లే కదా!

"ముసల్మానుల పరిపాలనలో మనదేశం సర్వవిధాలా ధ్వంసమై, మనవిద్యాపీఠాలూ, విజ్ఞానాలూ, వృత్తులూ అన్నీనాశనమైపోయాయి. మనభారతీయులు వట్టిఅడవిమనుష్యులలాగతయారై యుండేరోజుల్లో బ్రిటిషుమహాశయులు వచ్చి మనకి పాఠశాలలు,

కాలేజీలు, ఇంగ్లీషు చదువులు, శాస్త్రవిజ్ఞానాన్ని ప్రసాదించి మనకి గొప్ప తెలివితేటలు కలిగేలాగ చేశారుకదా? అంటారు మనవారు చాలామంది. అవిజరిగినమాట సత్యమేకాని అందులో సత్యాన్ని వారవగాహన చేసుకోలేము. వారు మనకి వారిచదువులు నేర్పి వారి దేశం గొప్పతనాన్ని, వారి తెలివితేటలనీ మనము మెచ్చుకోగలం దులకు మనకోసం ప్రత్యేకం ఆయాగ్రంథాలన్నీ తయారు చేయించి అవేమనకి నేర్పి మనల్ని వశంచేసుకొని వారుచెప్పే దానికల్లా గంగిరెద్దులలాగ బుర్రలూపంచు కొందామని అల్లాచేశారు. అచదువులే, ఆశాస్త్రాలే, ఆచరిత్రలే మనకిచెప్పేవి వేరున్నా, వారిదేశంలో వారిబిడ్డలకి నేర్పుకొనేవి వేరున్నూ అయివున్నాయి. మనవి సత్యదూరాలైన చదువులు. అవీ, ఇవీ చదివినవారికిగాని యీ వ్యత్యాసం తెలియదు వారిమెరమెచ్చులు విని నిజములే అనుకొని అమాయికులమైన మనం వారి వలలోపడిపోయాము. వారు "కా" అంటే "కా" అంటాము. కాదుఅదే "కీ" అంటే "కీ" అంటాము. మనకేమి తెలుసును యీ మోసం?

ఇంకా "వారి నాగరికత చాలాగొప్పది! వారు భూలోక స్వర్గాన్ని అనుభవిస్తున్నారు. మనం వారితో యిష్టంగా మసులుకొంటే మనల్నికూడా వారిలాగే తయారుచేస్తారు, ఆ భూలోకస్వర్గాన్ని అనుభవింపనిస్తారు" అని కొందరి అమాయకపు టూహ. వారి నాగరికత ఫ్రెంచివారి కంటేగాని, జర్మనీ వారికంటేగాని, అమెరికావారి కంటేగాని యెంతమాత్రమూ యెక్కువకాదు. బాగా తక్కువ అని కూడా చెప్పాలి. "వారిదేశంలో వారు యెన్నివిధాల మతకలహాల తోటి, రాజకీయ కల్లోలాలతోటీ ప్రజలు సుఖానికిదూరమైపోయి బాధలుపడుతున్నారో అక్కడ కొన్నాళ్లు నివసిస్తూ ఆయాప్రాంతాలన్నీ పర్యటిస్తే తెలుస్తాయి. ఈదర్పాలూ, డాబులూ మనకిచూపి

మనల్ని వారిమతంలో కలుమనఅందరినీ కలుపుకొని వారి మెజారిటీ యెక్కువచేసుకొని వారి చెప్పుచేతల్లో నడుపుకొంటూ మనల్ని వారి తోటి సంబంధ బాంధవ్యాల మూలంగానూ, వారు ప్రసాదించిన గొప్పగొప్ప వుద్యోగాల భ్రమలతో మనకండ్లుకప్పి, మన నోళ్లు కట్టేసి మన అయిశ్వర్యాన్ని ఆవంకని, యీవంకని, గుంజుకుపోవడానికి వేసినయెత్తులే కాని మనల్ని నిజమైన నాగరికులని చేద్దామని కాదు. వారు స్వర్గవాసులుగా కారు. వారిమతంలోవున్నది, మన మతంలో లేనిదీ యేధర్మమూ లేదు. ఇంతకీ మన దేశానికి కావలసినది మతం కాదు. విజ్ఞానం! మతంపేరుమీదుగా ఎన్నోమిషనరీలు మన దేశం డబ్బును పట్టుకుపోతున్నారు. మత వ్యాపకంకూడా ఒక వర్తకవ్యాపారంగా నడుపుతున్నారు, మనల్ని అమాయకులనిచేసి. మనవారు వారి వేషభాషలకి, డాబుడెప్పాలకీ వశులైపోయారు చాలమంది. చివరికి మనతో తిరిగీ చెప్పకోకుండా వారిలోవారే చాలా బాధలు పడుతున్నారు.

మన భారతీయులలో చాలామంది వప్పే బ్రిటిషు పరిపాలన వల్ల లాభాలు చెప్పతూ మనకి రైళ్లు, తపాలాలు, టెలిగ్రాములు, ఇంకా యెన్నెన్నో పారిశ్రామిక యంత్రాలు బస్సులు, విమానాలు యీ మొదలైన మనపూర్వులుకూడా యెన్నడూ కని విని యెరగని సదుపాయాలు యెన్నోమనకి తెచ్చిపెట్టారు. అదంతా వారి సౌజన్యత కాదా అంటూ వాదిస్తారు. ఈ సదుపాయాలన్నీ మనకి బ్రిటిషు మహాశయులు తెచ్చి సమకూర్చినమాట సత్యమే. కాని దాంట్లో వొకవిశేషముంది. అది తెలిసికొంటే మన మెంతపొరపాటుగా భావిస్తున్నామో తెలిసిపోతుంది. పంధొమ్మిదవ శతాబ్దము యంత్రపారిశ్రామిక యుగము అనిన్నీ మొదట యింగ్లాండులోనే పుట్టలేదు. ఒక్కొక్క దేశంలో వొక్కొక్క యంత్రము కనుక్కోబడి ప్రపంచ

ముందుగా వ్యాపించాయి. అప్పుడు యింగ్లీషువారుకూడా యితర దేశీయులనుండి ఆ శాస్త్రము నేర్చుకొని తమ యంత్రాలయాలలో తయారుచేసుకొన్నారు. వాటిని ప్రజాసౌకర్యంకోసం వినియోగించి కోట్లకి కోట్లు ధనమార్జించారు. "అన్ని దేశాలవారూకూడా అంతే, అలాంటి యంత్రాలని మన దేశానికి బ్రిటిషువారు తేకపోతే మరొక దేశీయులైనా తెచ్చి వాటితో వ్యాపారం నడిపి ధనరాసులు కొల్లగొట్టుకపోయేదే. అందుకనే ఆ వ్యాపారాన్ని మన దేశంలోపర దేశీయులకి బదులు ఆంగ్లేయులే సాగించారు. అది మనలని బాగుచేద్దామనే వుద్దేశంతో కాదు. అల్లాగ అయితే అల్లాటి యంత్రనిర్మాణశాల నేడైనా మన దేశంలో పెట్టారేమోచూశారండి! పెడితే ఆవిద్యను మనం నేర్చుకపోతామని, దురుద్దేశం. కడకి గడియారం లగాయితు రేడియోవరకూ అన్నీ వారి దేశంలోనే తయారుచేసి మన దేశంలో కావలెనన్న వారికల్లా హెచ్చు ఖరీదులుకట్టి మనకి అమ్మారు.

ఇంకా మన దేశీయులకి ఐ. సి. యస్ చదువులు లండనులో యేర్పాటుచేసి మనవారివద్ద వేలకివేలు జీతాలు పుచ్చుకొని ప్యాస్ చేసి పంపామంటున్నారు. అంతేగాకుండా ఎ. సి. యస్. ప్యాసైతే రాజ యవిద్య పూర్తయిందంటున్నారు. వారికానాలుగేళ్ళల్లోనూ నేర్పించినదల్లా యింగ్లీషుసాహిత్యమూ, బ్రిటనులో వారిపరిపాలనా పద్ధతీ, ఇండియాలోవారువచ్చి పోలీసుపరిపాలన చక్కగా జరిపించడమూ, బ్రిటిషుసామ్రాజ్యాన్ని సుస్థిరంచేయడానికి వారిశరీరాలు ధారపోయించడము, బ్రిటిషువారి నాగరికతనీ వారు మన దేశాన్ని త్యాగబుద్ధితో పాలించుతున్నారని మనభారతీయులకి పెద్దపెద్ద వుపన్యాసాలిప్పించడమూ తప్పితే యింకేమీలేదు. కాకపోతే వారితోకలిసి భోజనాలు చెయ్యడం, వారిపెద్దలకి గొప్పగొప్పవిందులు టీపార్టీలుచేయడమూ కూడాను. ఇంకాయిష్టపడేవాళ్ళకి దొరసానులని అంటగట్టడమున్నూ.

[illegible]కాని ఇంగ్లాండు దేశ పరిస్థితులు, [illegible] పరిస్థితులు, వారిపూర్వచరిత్ర, మనపూర్వచరిత్ర [illegible] చెందినది, మన దేశం [illegible] ఎల్లా చేయాలి. ప్రపంచంలో [illegible] పరిస్థితి ఎల్లా [illegible]? మన [illegible] పోవాలంటే ఏమిచేయాలి? [illegible] ఆవిషయాలు వారికే తెలియవు. [illegible] నిమిత్తం [illegible]. ఎంతసేపూ బీదప్రజలని [illegible]? [illegible] మెల్లామెల్లగా [illegible] ఎట్లా [illegible]? అనే [illegible] వారు నూరిపోసి పట్టాలిచ్చి [illegible]. [illegible] వారి [illegible] సమేకాని [illegible] మున్నూకాదు. ఈ ఆ [illegible] మనవారు బ్రిటిషుపరిపాలనంకంటె రాజుల [illegible] న్నారు. నిజానికివారు [illegible] ముస్నూ, అంతా ఆస్తులాభం [illegible] చెప్ప మరేమీలేదు.

భూకంపము

కొన్నాళ్లు జవహరులాలుగారు [illegible] "[illegible] నిర్వర్తించాలా?" అని [illegible] నారంభించారు [illegible] [illegible] [illegible] లు [illegible] పెట్టినా కాని ప్రథమాధ్యాయమైన [illegible] కార్య

కర్తలను అనవసరంగా చిక్కులపాలు చేసినవాడనౌతానేమో యన్న భయము. అందువల్ల అన్నిపనులు స్తంభించిపోయాయి.

ఇంకా రెండు మూడు వ్యవహారాలెన్నో సవరించుకోవలసినవి వున్నాయి. అందులో ముఖ్యంగా తనకుటుంబ ఆదాయం తగ్గుతోంది. తల్లి చాలకాలంనుంచి ఖాయిలాతో తీసుకొంటూవుంది. పైగా ఆమె వృద్ధురాలు. ఆమెక్కడ కొంచెం సుస్తీవుగా వుంటున్నట్టు కనిపించినా ఆమె సౌకర్యాలకై యెంతో ధనం కావలసి వుంది. అటువంటి ముసలి తల్లిని ఆమె చివరిదశలో యిబ్బందులు కలిగించ కూడదని నిశ్చయించుకున్నారు. ప్రస్తుతం యేదో విధంగా లోటుపాట్లు లేకుండా బండి దొర్లుతూ పోతూవున్నా తాను ఏ జెయిల్లోనో వుంటే అప్పుడు వారిగతి యేమికావాలి? "కనుక తగినంత ధనం యింట్లోవుంచి జెయిలుకు సిద్ధపడాలి" అనుకొన్నారు. దానికై ఆయన భార్యనగలు అమ్మేద్దామా అనుకొన్నారు. అందుకామె సమ్మతించలేదు. అవన్నీ పదేళ్లబట్టి బ్యాంకులో దాచబడి వున్నాయేకాని ఒక్కనాడు సంతోషంగా ధరించి చూసుకోలేదు. అయినావాటిని ఆమె తన కుమార్తెకు యివ్వదలచుకొంటానని పట్టుదలతో వుంది. ఇంకపోగా కొన్ని వెండి సామానులు ఇత్తడి సామానులు వున్నాయి. వాటిని అమ్మేసి సొమ్ము చేద్దామని నిశ్చయించుకొని ఆవిధంగా కానిచ్చారు.

తరువాత ముఖ్యంగా చూడవలసినది తన కుమార్తె యిందిర చదువు విషయమై ఐరోపా పంపించాలని వుబలాట పడేవారు. కాని ప్రస్తుత పరిస్థితిలో అందుకు తనతల్లిగారు ముసలిదై వ్యాధిగ్రస్తురాలై యుండటంగానున్నా తనభార్య కమల ఆరోగ్యం పూర్తిగా చెడిపోయి నానాటికి క్షీణిస్తూ వుండటము చేతనూ ఏ సమయానికి యేది యెల్లా పరిణమిస్తుందో అనుమానాన్ని తనబిడ్డ పరదేశాల్లో వుంటే

తల్లి బెంగ పెట్టుకొని క్రోలుకోలేక పోతుందేమో నని భయ
పడ్డారు. వీటి అన్నింటి కంటె ముందు తన భార్య కమలానెహ్రూకు
చికిత్సకై త్వరపడవలసి వచ్చింది. ఆమెనితాను దగ్గరవుంటేగానే
డాక్టరులచే పరీక్ష చేయించి తగిన చోట యెక్కడో ప్రవేశపెట్టితే
తాను జెయిలుకు వెళ్లినా వైద్యాభ్యంతరం లేకుండా సాగిపోతూ
వుంటుందని నిశ్చయించుకొన్నారు.

ఆమెని పరీక్ష చేయించడానికి యీసారు కలకత్తా తీసుకు
వెడితే బాగుంటుందనిన్నీ, అప్పుడు బెంగాలులోని స్నేహితుల నంద
రిని ఒకమాటు చూచిరావచ్చునని నిర్ణయించుకొన్నారు. బెంగాలు
ప్రజలు తనయందు యెంతో భక్తి విశ్వాసాలు గలవారు. వారు
మంచి ధైర్య సాహసాలతో యిగవరకు పనిచేశారు. అయినా వారి
కష్టాలకి తాను యేమాత్రము సాయపడలేక పోయారు. ఇప్పుడు
భార్య చికిత్సఅనే నెపంతోనైనా వెళ్ళి వారందరిని చూచి, తన
అసమర్థతకి క్షమార్పణలు చెప్పుకోవచ్చునని కూడా ఆశపడినందుకు
కలకత్తా 1934 సం జనవరి 15 వ తేదీని వెళ్లడానికని నిశ్చయము
చేసివేసుకొన్నారు. ఈలోపుగా కాంగ్రెస్ నాయకులంతా వచ్చి
ఆసంవత్సరము స్వాతంత్ర్యోత్సవాన్ని యేవిధంగా జరుపవలసినది.
సలహానడుగ వచ్చారు. కొంతసేపు వారూ, జవహర్లాలు గారు
ఆలోచనలు చేసి తుదకి ఏదో వొక విధంగా [illegible] కూడా
కద్దు లేదనిపిస్తే బాగుం [illegible] తీర్మానించు [illegible] [illegible]లకి
నోటీసులు పంపించారు. [illegible] ప్రదర్శనలు [illegible], [illegible]లా
చేస్తే ప్రభుత్వంవారు [illegible] అరెస్టులు చేస్తారు.
ఇప్పటికే కాంగ్రెస్ [illegible]లు చాలమంది జెయిళ్లలోనే వున్నారు.
కాబట్టి తేలికగా చేసు [illegible] అందరికీ చెప్పారు. ఈసర్వా

[illegible] లోను [illegible] గాలులో [illegible]స్తు కాబట్టి తామేమోసనికూడా [illegible].

[illegible] జనవరి 15వ తేదీ మధ్యాహ్నము రమారమి [illegible] ప్రా[illegible]లో జవహరుగారు వారియింటివసారాలో [illegible] ప్రసంగిస్తున్నారు. క్రొత్తసంవత్సరపు [illegible] ప్రా[illegible]యి. ఆసమయమున నందలాదిజనులు జవహరు గారి [illegible] వచ్చారు. వారి[illegible]మధ్యను నిల్చుని మాట్లాడుతూ వున్న [illegible] నిలబడలేక ముందుకుతూలిపోయి యెదురుగా వున్న [illegible] కౌగిలించుకొన్నారు. [illegible] యింటితలుపులన్నీ [illegible] ప్రా[illegible]చాయి. ఇంటిపై కప్పులమీదనుంచి [illegible] పడసాగింది. ఇంటికప్పులుపూగిపోయి దబదబా పెంకులు [illegible] రాలాయి.

అట్లా [illegible]భూ[illegible]ంపాన్ని యెప్పుడుచూచివుండక పోవడముచేత జవహరుగారు మొదలు వాలా భయపడ్డారు. అదిభూకంపమని తెలుసుకొని, ఆక్రొత్తఅనుభవానికి వింతపడుతూ భూకంపాలని గురించి [illegible] గ్రం[illegible]లలో చదివిన సంగతులన్నీ వ్యవసాయదారు లతో వినోదంగా ముచ్చటించారు.

అప్పుడు జవహరుగారి పెత్తల్లిముసలిపండువచ్చి తక్షణమే [illegible]లోనుండి ఆరుబయటికి కెక్కడికైనా పారిపొమ్మని [illegible] టారు. ఆయన కామాటలు చాలా ఆశ్చర్యంవేశాయి. [illegible] కేకిలకేమో ఆయనలక్ష్యపెట్టలేదు. ఎందుచేతనంటే యింట్లో తల్లిగారు మంచంపట్టి కదలలేనిస్థితిలోవుండగా, అంతకంటే [illegible] ఆమెయుండగా, నాటిరాత్రి కలకత్తాప్రయాణానికన్నీ సర్దు[illegible] ఆయనభార్యవుండగా, యింకాతనకుమార్తె వుండగా విరందరినివిడిచి తానొక్కడూ తనప్రాణం రక్షించుకోవడానికని

యొక్క డిక్కోపారిపోవడమా! అసందర్భం! అల్లా చేయదలచుకొననూ లేదు. ఆ భూకంపంవల్ల అంత ప్రమాదం వస్తుందని కూడా ఆయన అనుకోనూ లేదు. అల్లాంటి ప్రమాదమే తటస్థించేటట్లైతే ఎక్కడున్నా తప్పదు. అందుచేత ఆ విషయమై ఆయన నిర్లక్ష్యమూ చేశారు. ప్రమాదము రాలేదు. ఆ కంపం యొక్క ప్రకంపనలు మూడు నిమిషాలు మాత్రం వచ్చి ఆగిపోయాయి. ఆ మూడు నిమిషాల్లోనే కొన్ని కోట్ల, అవి లక్షలాది జనాన్ని, వందలాది చతురపు మైళ్ళ ప్రదేశాన్ని ఎల్లా నాశనం చేసిందో వారికప్పుడు తెలియలేదు. ఆ సాయంకాలమే శ్రీ నెహ్రూ దంపతులు, వారి కుమార్తె కలకత్తాకు బయలుదేరారు. ఆ భూకంపం యొక్క భయంకర స్వరూపాన్ని వారికి కళ్లారా చూపించడానికేమో నన్నట్టుగా రైలు ఆ రాత్రి వారిని భూకంప ప్రాంత ప్రదేశానికి సమీపంలో దక్షిణ దిశగా తీసుకుపోయింది.

నెహ్రూ కలకత్తా ప్రయాణం

ఆమరునాడు ఉదయం, వారు కలకత్తాలో దిగారు. కాని భూకంపాన్ని గురించిన సమాచారాలేవీ అక్కడ వారికి వినిపించనూ లేదు, తెలుసుకోడానికి తగినంతగా సావకాశమూ వారికి లేకపోయింది. కలకత్తాలో వారు అనేక గొప్ప గొప్ప డాక్టరుల వద్దకు వెళ్ళడమూ, కమలని పరీక్షింప జేయడమూ, వారి వారి సలహాలన్నీ వినడమూ, ఈవలకి వచ్చి వారి వారి మంచి చెడ్డలను నిర్ణయించుకోవడమూ తోనే ఆ రోజంతా గడిచిపోయింది. ఆఖరుకు ఒక డాక్టరు గారి సలహాననుసరించి అక్కడ చికిత్సను ప్రారంభించారు. ఆ డాక్టరుగారు ఇంజక్షను చేసి మందులు వ్రాసి యిచ్చి మరి రెండు మాసాల అనంతరము కమలా నెహ్రూను తీసుకువచ్చి చూపించాలని చెప్పారు.

ఆ రోజున శ్రీ నెహ్రూగారు చాలకాలమై చూచుకోన్న తమవారి స్నేహితులను, కాంగ్రెస్ సహోద్యోగులను కలుసుకోండా మరే సమూహాలలో ఆగిపోయారు. మరునాడు భూకంపం విశేషాలు మెల్లమెల్లగా తెలిశాయి. బీహారులో దానివల్ల చాలానష్టం సంభవించిందని చెప్పుకొంటున్నారు. మూడవనాడు కలకత్తా పత్రికలలో ఆ భూకంపం యొక్క ప్రళయ తాండవాలు మెల్లగా వర్ణించబడుతూ వచ్చాయి. నాలుగురోజులకల్లా దానిభీకర భయంకర కరాళ స్వరూపమూ, బీహారు రాష్ట్రంలో అది వికటాట్టహాసంతో చేసిన ప్రళయతాండవమూ, లక్షలాదిజనులని బలి వేసుకుపోవడమూ పూర్తిగా చిత్రించబడ్డాయి, చదివినవారి గుండెలు బేజారెత్తిపోయేలాగ. ఇక చూచినవాళ్ళకెల్లావుండేదో?

కలకత్తాలోనున్నన్నాళ్లూ ఆయన మనస్సు బరువెక్కిపోయి చాలాబాధపడింది. ఏపనిచేద్దామన్నా ప్రజలంత సుముఖులుగా వున్నట్లు కనిపించలేదు ఆయనకి. మళ్లీ కష్టాలు తిరుగబడివస్తాయనే భయంతోటి. పాపం! కలకత్తావారు అంటే బెంగాలురాష్ట్రంవారు యిదివరకే చాలాబాధలుపడ్డారు. అక్కడ వార్తాపత్రికలుకూడా ప్రభుత్వచట్టాలకి లోబడి (బహుః) అసిధారావ్రతంగా పనిచేస్తూ వున్నాయి అన్నిచోట్లనూలాగే అక్కడకూడా జనులు ముందు కర్తవ్యాలనిగురించి భయంతోటి, సందేహాలతోటి ఊగిసలాడిపోతున్నారు. ప్రభుత్వంవారి చర్యలు తలచుకొంటే వారికి చాలాభయం సహజంగావుంది. అంతేకాకుండా భవిష్యత్కార్యక్రమ నిర్వహణ వల్ల జయమూ సందేహంగానేవుంది.

ఆ విషయాన్ని అల్లావిరమించి యింక ప్రభుత్వదృష్టినంతా కేంద్రీకరించిన విప్లవోద్యమాన్నిగురించి జవహరుగారిని యెక్కువగా ఆకర్షించింది. కాని, దాన్నిగురించి యెక్కువ విశదంగా తెలుసుకోవ

డానికి తగినంతటి అవకాశంకూడా ఆయనకి చిక్కలేదు. ఆయనకి తెలిసినంతవరకు టెర్రరిజంలో రాజకీయ ప్రాధాన్యత యేమిలేదని చెప్పారు. అందులోని పాలిసభ్యులకే చాలామందికి దాని యందలి విశ్వాసము పూర్తిగాపోయింది. అక్కడక్కడ జరిగిన టెర్రరిస్టు చర్యలవల్ల ప్రభుత్వం తీసుకున్న చర్యలఫలితంగా (అవిఅపరాధులని, నిరపరాధులని, సమానంగా శాధింపబడుటవల్ల) కొన్ని జగడాలక్కడక్కడ జరుగుతూవచ్చాయి. నిజమైన టెర్రరిస్టులెవరో కాని వారెవరో నిశ్చయంగా తెలుసుకోవడము చాలాకష్టమై ప్రభుత్వం అందరినీ సమానంగా శిక్షించింది. టెర్రరిస్టులసంఘం విరుద్ధకార్యాలు చేస్తూ వుంటే ప్రభుత్వం శిక్షించడము ధర్మమే. ఏ ప్రభుత్వమైనా అంతకంటె యెక్కువగా యేమీచేయలేదు, దేశశాంతిభద్రతలు కాపాడడానికి. దౌర్జన్యము-విప్లవము రెండిని కావించేవారే టెర్రరిస్టులనబడుదురు.

రహస్యకార్యాలలోవుండే మోజుచేత విప్లవయువతీయువకులు ఆకర్షింపబడుతున్నారని జవహరుగారి నమ్మకము. సాహసంతో రహస్యకార్యాలుచేయడము యువకులకు చాలా ఇష్టంగావుంటుంది, టెర్రరిస్టుచర్యలు నెహ్రూకికూడా యెంతమాత్రమూ నచ్చినవి కావు.

జవహరులాలుగారు కలకత్తాలోవున్న మూడున్నరరోజుల లోనూ మూడు బహిరంగోపన్యాసాలు మాత్రమే యిచ్చారు. వాటిలో ముందుగా టెర్రరిస్టుల నడ్తలనుగురించివారాలోచించేవి దారుణకృత్యాలేగాని జాతీయోద్ధరణకిగాని స్వాతంత్ర్యానికిగాని గడ్డిపరకంతకూడా పనికిరావనిన్నీ, వారంతా దుండగులు, హంతకులు అనిన్నీ, వారుచేసేపనులవల్ల మన కాంగ్రెసుకికూడా దెబ్బతగులు తూవున్నదనిన్నీ వారినిగురించి చాలచోట్ల నిరపరాధులు కూడా శిక్షింపబడుతున్నారనిన్నీ, ప్రభుత్వంసాధ్యమైనంతత్వరలో వారినణచివేయుట దేశానికి క్షేమకరమనిన్నీ, అందుకు ప్రభుత్వమువారు

అన్ని విషయాలు చెప్పి ఆ పెద్దమనుషులు లేఖలు వ్రాశారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తూవున్న విధానాలను ఖండిస్తూ, అక్కడక్కడ వారుచేసిన దారుణ సైనిక చర్యలని" నిరసిస్తూ చాలా ఆవేశముతో ప్రసంగించారు. అందుచేత ఆ మాటలు అన్యాయంగా, తర్వాత ఆయన మళ్లీబంధింపబడ్డానికి కారణమైనాయి.

ఇందిర శాంతినికేతన విద్యాభ్యాసం

జవహర్లాల్ విశ్వకవి రవీంద్రనాథ టాగూరుగారిని దర్శించే నిమిత్తం శాంతినికేతనానికి వెళ్లారు. తమ అర్ధాంగితో ఆసక్తిముతో మెట్రిక్యులేషను ప్యాసైకాబోతూవున్న ఇందిరను యూరపులో చదివించాలని అయినా దేశంగాని ప్రస్తుతపరిస్థితిని పురస్కరించుకొని అక్కడ ఏ పబ్లిక్ స్కూలులోగాని, మనదేశంలోని కాలేజీలో చేర్చిగాని ఆ చదువునుగాని చదివించాలనిలేదు. ఆమె మనస్సుకు చక్కని వికాసాన్ని కలిగించే పాఠశాలలో చదివించాలని, అందుకుశాంతినికేతనమే అనుకూలముగా వుంటుందనిన్ని భావించి, అనన్ని చూపించడానికి యిందిరనికూడా తమతో తీసుకవెళ్లారు. జవహర్లాలుగారు శాంతినికేతనానికి యిదివరలో రెండుపర్యాయములు వెళ్లి శ్రీవిశ్వకవిగారిని దర్శించినప్పటికీ యిప్పటి ఆయనను చూడాలనేయందలి ఆశతీరలేదు. కమలాయిందిరలతో యిది ప్రథమపర్యాయము.

అక్కడనుండి బయలుదేరి, శ్రీబాబూ రాజేంద్ర ప్రసాదుగారిని దర్శించుటకున్నూ భూకంప బాధితులను గురించి మాట్లాడుటకున్నూ పాట్నా వెళ్ళారు. ఆయన జైలునుండి కొద్దిదినముల క్రిందటనే విడుదలబడ్డారు. జనధికారం నివారణ కార్యానికి నాయకత్వం వహించారు. జవహరుగారు పంపించిన టెలిగ్రాములేవీ రాజేంద్ర ప్రసాదుగారికి అప్పటికింకా అందక పోవుటచేత త్వరగా రాక

ఆయనకి ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆ హిందూ జవహరులాలుగారు బసవుండదలచిన ఆనందభవనమనే గారి ఇల్లు కూడా యీ భూకంపానికి నాశనమై పోయింది. అందుచేత వారందరూ తాముకూడా ఆరుబయటనే నివసించ వలసివచ్చింది.

మరుసటి దినము జవహరుగారు భూకంప బాధిత ప్రదేశాలలో నొకటైన ముజఫర్‌పురం వెళ్ళిచూచారు. భూకంపం కలిగి ఆనాటికి పదునాల్గు రోజులైంది. అప్పటికింకా కొన్ని రాజకీయ నాయకులు కంపానికి పడ్డ కొంపలగోడ చెత్తాచెదారమూ తీసి వాటిక్రింద కప్పబడివున్న శవాలనీ బయటికి తీయనే లేదు. అక్కడక్కడ కొన్ని చోట్ల శ్రాధ్ధు చేస్తూవుంటే దానిక్రింద పడి చచ్చిపోయిన పీనుగులు కొన్ని బయట పడుతూవున్నాయి. అవి అందులోవున్న భంగిమలు చూస్తూవుంటే వాళ్ళు నేలమీద పడిపోయి తమమీద పడుతూవున్న గోడలనీ, దూలలనీ, యిళ్ళకప్పులనీ చేతులతో ఆపుకోడానికి ప్రయత్నిస్తున్నట్టుగా వున్నాయి. వెంటనే ఆమరునాడే మారాజవరాలలో తీస్తే అందులో కొందరు క్షతగాత్రులైనప్పటికీ బ్రతుక గలుగుదురేమో ననిపించింది. ఆ శవాలనీ, చూస్తే చాలా భయానకమై గుండె బేజారెత్తిపోతోంది. ఆదృశ్యాలు కన్నకట్టి నట్టుగావుండి నిద్దరలోకూడా మరుపుకురాకుండావున్నాయి. భూమి కంపిస్తూవుండే ఆపదలోచిక్కుకొనో, చిక్కుకోకుండానో తప్పించుకొని బ్రతికిపోయినవారు హడలి పోవడంచేత అప్పటికింకా నోటమాట రాకుండా వున్నారు.

ఇంక అక్కడ వుండకుండా తక్షణం బయలుదేరి జవహరు గారు కుటుంబసైతంగా తిన్నగా అలహాబాదు చేరుకొన్నారు. వెంటనే ఆయన తనతోడి కాంగ్రెస్ నాయకులనూ, వర్కరులనూ పిలిచి బీహారు భూకంప పరిస్థితి వివరించి అక్కడి బాధితులకి అన్న వస్త్రాలకి, గ్రామాల బాగుకీ సాయపడడానికి ప్రజలలోకి వెళ్ళిధనం

చందాలు (విరాళాలు) వసూలు చేయమని చెప్పి ఆయనకూడా ఆ కృషిలో మునిగివున్నారు. అప్పుడు కొందరు కాంగ్రెస్ నాయకులు "యిల్లాంటి పరిస్థితిలో యీసంవత్సరానికి స్వాతంత్ర్య దినోత్సవం ఆపివేస్తే బాగుంటుందేమో" ననిసలహా నడుగవచ్చారు. అందు కాయన "అదిమంచి పనికాదు. దేనిదారి దానిదే. ఏస్వల్పంలో నైనాసరే మన కార్యక్రమాలు మామూలుగాజరుపడమేమంచిది" అని సలహాలిచ్చి పంపించారు. జనవరి26వ తేదీని అలహాబాదు జిల్లాలో అన్నిపట్టణాలలోనూ స్వాతంత్ర్య దినోత్సవ సభలు విజయవంతంగా జరిగాయి. అక్కడక్కడ కొద్దిగా పోలీసువారి ఆటంకాలు అరెస్టులు జరిగినా లెక్కలోనివి కావు.

జవహరుగారు బీహారునుంచి తిరిగివస్తూనే అక్కడి భూకంపాన్ని గురించి వొకస్టేటుమెంటు తయారుచేసి సత్వరం ద్రవ్య సహాయంచేస్తూ పారిశుధ్య కార్యక్రమంలో ఆగుకోవలసి వున్నదని పత్రికలకి పంపించారు. ఆస్టేటుమెంటులో మొదటిరోజులలో వెంటనే ప్రభుత్వం ఆనుకోలేదని విమర్శించారు. తర్వాతకూడా పారిశుధ్య కార్యక్రమాలు మందకొడిగానే జరుగుతూ వున్నాయని తాము చూచి నప్పటున్న పరిస్థితి ప్రకారం వ్రాశేశారు. అది కేవలం ఉద్యోగస్థులను విమర్శించే వుద్దేశం కాకపోయినా వ్రాయకుండా వుండలేక పోయారు. తీరాపంపేశాక కొంత పశ్చాత్తాపం కూడా పడ్డారు. అల్లాం పీనుగుపెంటలని తీయించి బాగుచేయించడం తేలిక పనికాదు. ఎంత గుండెనిబ్బరమున్నవాళ్ళకీ అదొక పరీక్షా సమయమే. కేవలం రణరంగాల్లో చచ్చినవాళ్లైనా, దెబ్బలుతగిలిన వాళ్లైనా పైపైనేవుంటారు. వెంటనే మర్నాడు తీసిపారవేస్తారు వాళ్ళని. ఇది అల్లాంటిదికాదు. రోజులతరబడి గృహశిధిలాల క్రింద బడిచచ్చి, కుళ్ళి, కంపెత్తి పోతూవుంటే బయటికి తీయడం అసాధా

రణ సాహసకార్య మనకశప్పదు. కాలుజారితే తీసుకోగలం. కాని నోరుజారితే తీసుకోలేము. తర్వాత మొత్తగా విచారిస్తే మాత్రం యేమిలాభం!

భూకంపం జరిగిపోయిన తక్షణమే బీహారు ప్రభుత్వం వారు వచ్చి చెత్తనుతీయించితే చాలమంది ప్రాణాలు దక్కివుండేవి, "మాంఘీరు అనే పట్టణమొకదానిలోనే వేలవేలు జనం మరణించారు. మూడు వారాలైనా కూడా ఆ చెత్త జోలికి పోయినవారే లేరు. అప్పటికి సమీపంలోనే (మూస)జమీల్పూరులో వేలకొద్దీ రైల్వే పనివాండ్రున్నారు, ప్రభుత్వం తలచుకొంటే వారందరూ వచ్చి సాయపడరా? ఈప్రమాదంజరిగిన తక్షణమే వారిని తీసుకువచ్చి బాగుచేయించడం ప్రారంభిస్తే ఎంతోమంది ప్రాణాలు దక్కివుండును. భూకంపంలో చిక్కుకొని పండ్రెండు దినాల తర్వాత తీస్తే అప్పుడుకూడా కొందరు ప్రాణాలతోవుండి బ్రతుకగలిగారు ఆస్తి జాగ్రత్తపెట్టడానికున్న తొందర ప్రాణాలు రక్షించడానికి వుండవద్దా ప్రభుత్వానికి? ఆస్తి కోసం మాత్రం తక్షణ చర్యలు తీసుకొన్నారు. ఇంకాఆప్రాంతాలలో వున్న మునిసిపాలిటీలూ యీ పనిలో జోక్యం కలిగించుకోకపోవడం శోచనీయం కాదా ?

ఏది ఎల్లాజరిగినా జనహరుగారు వ్రాసిన విమర్శనతప్పుకాదని చాలమంది సమర్థించారు. ఈ విమర్శ ప్రకటించినతోడనే బీహారుప్రభుత్వం కన్నుదెరచి యెక్కువ శ్రద్ధాభక్తులతోనే పనిచేసినట్టు తర్వాత జవహరుగారికి తెలిసింది. జనహరుగారి విమర్శ పార్లమెంటు వారు నిరాకరించారు. కాని బీహారు ప్రభుత్వోద్యోగులలో కొద్దిమందికి ధృవపత్రాలిచ్చారు. తరువాత భూకంప నివారణకోసం కొంతశ్రమపడ్డారు, అప్పటిభారతప్రభుత్వంలో ప్రభుత్వచర్యలని విమర్శిస్తే ఒక నేరం. అదిరాజద్రోహంగా యెంచబడుతుంది. ఒకవేళ వారిని విమ

ర్శించిన, ''నిరంకుశ ప్రభుత్వమునన్ను నిరంకుశ పరిపాలకు''లనీ అన్నా అవి వారి సామ్రాజ్యానికయినా విశేషణాలుగా తీసుకొంటారు కాని ''అసమర్థు'' లని మాత్రం అనరాదు. అంటే తప్పదు తక్షణం జైలు. అని కాని వస్తుంటే, కఠినహృదయులన్నా, నిరంకుశ మనస్కులన్నా, అధికారులు వారికొక విధమైన పొగడ్తలే.

ఇదియిల్లావుండగా అల్లాహాబాదులోని భూకంప సహాయసంఘం వారు జవహరుగారిని తక్షణం భూకంపానికి గురియైన ప్రదేశాలన్నీ చూచి అక్కడ కలిగిన నష్టమెంతో బాధితులకి జరిగే సహాయసంపదలేమిటో, వివరంగా ఒక నివేదిక తయారుచేసి పంపించవలసినదని కోరారు. అనిన గానే పండిట్ నెహ్రూ నాశన దేవత విలయతాండవం చేసిన చోట్లన్నీ పరిశీలించుటలు, ఆహారాలుమాని అహోరాత్రులు తిరిగి సంగతులన్నీ వివరంగా తెలుసుకొన్నారు.

నేలన్నీ ఎక్కడికక్కడ వంకరటింకరలుగా పెద్దపెద్ద బీటలు తీసిపోయి బల్లపెళ్లలుగాని కొంతమాత్రము వీలులేకుండా బద్ధలై పోయాయి. నదులమీదా కాలువలమీదా నిర్మించినవంతెనలన్నీ కూలి యాయి. ఎక్కడచూచినా మేడలుమిద్దెలు పెంకుటిండ్లు, తాటి యాకుల యిండ్లూ గుడిసెలూ అన్నీ కూలిపోయాయి. రోడ్లమీద, యితర ప్రదేశాలమీదా పగిలిన ఆ పెద్దబీటలనుంచి పాతాళగంగ పైకు బికి యిసుకని పైకిత్తన్నివేసి జనాన్నీ, పశువులనీకూడా పెద్దవరదకి కొట్టుకుపోయినట్లు కొట్టుకుపోయింది, పట్టణాలకంటే ఉత్తర బీహారులోని మైదానాలు యెక్కువగా నాశనమైపోయాయి. ఆప్రాంతంలో పెద్దపెద్ద అఘాతాలలాంటి బీటలు చాలా వెడల్పుగలవే వేలాదిగావున్నాయి. ఇంక చిన్నచిన్న బీటలు అసంఖ్యాకాలు వల అల్లుకుపోయినట్లున్నాయి. అవన్నీకూడా జలమయమై మైళ్లకొలదీ ప్రదేశం యిసుక మేటలు వేశాయి. బీహారురాష్ట్రంలో ''ఆరామ్యం'' వంటి

దని ప్రసిద్ధిచెందిన మైదానప్రదేశం గతి యిల్లా మారిపోయింది, వట్టి యిసుక యెడారిలాగ. ఆప్రదేశాలన్నీ తిరుగాడుతున్నంతవరకూ మోటారులమీద, లేనిచోట కాలినడకలను వెళ్ళి నెర్రెలు పడిపోయిన తావులలో ఏవో చిన్నచిన్న పడవలమీద ఆవలకి దాటుతూ వెళ్ళి చూచిన విశేషాలన్నీ జాగ్రత్తగా వ్రాసుకొంటూ పదిరోజులు రాత్రింబవళ్లు తిండితిప్పలెరుగకుండా పనిచేశారు. ఈ విధంగా నాశనమైనప్రాంతాలన్నీ ప్రభుత్వంవారు విమానాలమీద పర్యటించి పరిశీలించి ఆ ప్రదేశమంతా ఉత్తరఫ్రాన్సులో యుద్ధకాలంలో జరిగిన రణరంగాలలాగ వున్నాయని వర్ణించిచెప్పారు.

ఎవరుయెల్లా చెప్పినప్పటికీ దాన్ని అనుభవించిన వాళ్ళపరిస్థితి చాలాభయంకరమైనది. ఆభూకంపం ప్రారంభంలో మొదట ప్రక్కకి వూపింది. ఆవూపుతో నిలుచున్నవాళ్ళంతా కూలిపోయారు. తర్వాత పైకీక్రిందకీ వూపేసింది. దానితో కొంపలుగోడలు సమస్తమూ ఎగిరిపడి నేలకూలాయి. తర్వాత ఒక్కసారిగా పెద్దవిస్ఫోటనాలు బయలుదేరితే కలిగే ఘోరంతా రణగొణధ్వని బయలుదేరింది, మధ్య మధ్య పిరంగులు ప్రేలినంతటి చప్పుళ్లతో, ఎన్నోకోట్ల భూరంధ్రాలలోనుంచి 10 లేక 12 అడుగుల యెత్తువరకూ నీరు పాతాళగంగపైకి చిమ్మినట్లు చిమ్మింది. ఈ ప్రళయమంతా మూడున్నర నిముషాలకంటే యెక్కువసేపు జరగలేదు. తర్వాత దానంతటఅదే మెల్లమెల్లగా తగ్గిపోయింది. ఆమూడున్నర నిమిషాలప్రళయమే దేశాన్ని యింతనాశనం చేస్తే యుగాంతపురాణాలలో చెప్పినట్లు రోజులతరబడిని నెలలతరబడిని జరిగితే యిక లోకంలో మొక్కైనా కనిపిస్తుందా ఆజలార్ణవంలో?

ఈసంఘటనకళ్లారాచూచినవాళ్ళు మహాప్రళయమేదో పుట్టింది దీనితో ప్రపంచం అంతరించిపోతోందని హడలిపోయారు. వెళవెళ

మొత్తంగా కొండలూ గోడలూ కూలిపోవడము, భూమిలోనుంచి నీరు పైకి తన్నివేయడము, ఆకాశమంతా గాలిదుమారంతో కన్నుమిన్ను కానరాకుండా చేయడము మొదలైనవన్నీకూడా మహాప్రళయ లక్షణాలు కావా? కొద్దిగ జాలదూరంలో వున్నదికూడా ఏమీ కనబడలేదు. పల్లెలలోనైతే అంతయెక్కువదుమ్ము లేదట. చాలాదూరం కనిపించిందట. కాని అలాంటిసమయంలో స్థిమితంగా చూస్తూ గుర్తుంచుకునేవారెవరు? జనమంతా నేలమీదపడిపోయారు. వారిమీద నుంచి దేనిపట్టుకుండా వుంటే హాపిగిపోయి గాలిలో పుల్లాకుల లాగ దొర్లిపోతున్నారు. ఏమైనాపడితే చావనేచచ్చారు. ఇంక పరీక్షించి చూచేదెవరు.

ఒకానొక చోట ఈవిపత్తు సంభవించిన పదిరోజులకి భూమిలో కప్పబడిపోయి యింకాబ్రతికివున్న పంద్రెండేళ్ళపిల్లవాడిని పైకితీశారు. పైకితీసేసరికి వాడు ధ్వంసమైపోయినదంతా చూచి ఆశ్చర్య పడిపోయాడు. వాడుగాలికి భూమిమీదపడిపోగానే వాడిమీదపడ్డ గోడగస్తా వాడికంతేయెత్తుగానున్న మరోదానినానుకొని ఏటవాలుగా వుండి వాడికేదెబ్బ తగలకుండా రక్షించింది. కానివాడుమాత్రం హడలిపోయాడు. పైకివద్దామంటే దారిలేదు. బెడ్డాబెడ్డాసందుల్లోంచి వచ్చేగాలివాడికి సరిపోయింది జీవంతోవుండడానికి. ముజఫర్ పూర్‌లో వందలకొద్దీజనం వచ్చిపోతూవుండే సమయంలో ఒకామెకి ఆడపిల్లపుట్టింది ఆమెభర్తా, ఆమె, ఆబిడ్డాసురక్షితంగానే వున్నారు. కానివారికేమిచేయడానికి తోచకుండా దిక్కూ-మొక్కూ లేకుండా ఒకకూలిపోయిన కొంపలో చిక్కుపడివున్నారు. చెత్తతీసి తప్పించాక వారీవలకివచ్చారు. భూకంపసమయంలో పుట్టిందికనుక ఆబిడ్డకి ''కంపా దేవి'' అని పేరుపెట్టుకున్నారు.

జవహరులాలుగారు అన్నిపట్టణాలూ, పల్లెలూ చూచుకొంటూ చిట్టచివరగా మాంఘీరుచేరారు. అక్కడనుంచి చాలా దూరం చూచుకొంటూ పోయిపోయి నేపాళదేశసరిహద్దుదాకా కూడా వెళ్లారు. ఎక్కడకివెళ్లినా, ఏవేవిచూచినా, అన్నీ గుండెలు బ్రద్దలయ్యే భయంకర దృశ్యాలే. పాడుపడ్డప్రదేశాలు, ధ్వంసమైన పట్నాలు చూస్తే "యెంతటిమహాపట్నానికైనా ఈగతి పట్టిందా" అని వైరాగ్యాన్ని బోధించడానికి ఉపమానంగా అనిపించింది. అక్కడ చూచినంత బీభత్సాన్ని మరెక్కడా చూడలేము. ఆదృశ్యాలు మరచిపోదామన్నా మరుపువచ్చుట లేదు.

ఇంకొక్క ముఖ్యవిషయం యిందులో గమనింపవలసివుంది. అంతటి మహాప్రళయం సంభవించి నప్పటికూడా, బ్రతికి బాగున్నవాళ్లైనా, తమకొంపల లోని చెత్త చెదారాలని కూడా తాము బాగుచేసుకోవడము లేదు. ఎవరి సహాయాన్నో అర్థిస్తున్నారంటే అది చాలా విచారకరం! ఇందులో మధ్యమ తరగతి జనులు ముఖ్యంగా నిందార్హులు. ఇంకోవిషయం, పైనుంచి వచ్చిన సేవక సంఘాలవారు వచ్చి అటూయిటూ తిరుగుతూ, వాళ్లనీ వీళ్ళని అధారటీలు చేస్తూ పెత్తందారీ తనాలు చేస్తున్నారు. అదేసేవ అనుకున్నారు కాబోలు వారిమతానికి. ఇల్లా వొళ్లుదాచుకొన్న వాళ్ళెందరో వున్నారు.

బీహారులోని యితర ప్రాంతాలనుంచి చాలా సేవక సంఘాలు వచ్చాయి. వారంతా చాలా శ్రమపడి పనిచేశారు, అత్యుద్భుతంగా. పసుచువార్లైన ఆస్త్రీ పురుష సంఘాల సేవాతత్వం మెచ్చదగింది. వారిలో మంచి సహకారముంది. గుట్టలు మిట్టలుగా పడివున్న ఆనానా చెత్తనీ అసహ్యించుకోకుండా శుభ్రపరుస్తూ వున్న వారి యుద్యమానికి జవహరులాలుగారు కొంత ప్రోత్సాహమివ్వాలని

ప్రయత్నించి చేశారు. అలా చేసిన ఈ సభ్యుల ఆపనులు చాలా జయ
ప్రదంగా జరిగాయి. జవహర్‌లాలు వంటి మహానాయకులు కూడా
స్వాతంత్ర్యానంతరం కూడా ఎంతో భక్తిగా కొంత శ్రమదానాన్ని
చేశారు. రాష్ట్రమంతటా పేట్లలు, పారలూ, గడ్డపారలూ
పుచ్చుకొని ఈ మట్టిపని పరిశుభ్రం చేసి మిగిలినవారికి కూడా ఆదర్శుల
య్యారు. అనేకంగా [illegible] ఒక మ్యూచువాలిక జనవారు
గా [illegible] చేయబడింది. ఆ ఉద్యమంతోనే ఆయన మహాంధ్రులు విడిచి
[illegible] పని చేశారు.

[illegible] సంస్కారి సంఘాలన్నిటిలోకి కేంద్ర రిలీఫ్ కమిటీ
అది ముఖ్యమైనది. దానికి శ్రీ రాజేంద్ర ప్రసాదు నాయకుడు. అది
కాంగ్రెసు సంస్థ కాదు. అయినా అందులో కూడా చాలమంది కాంగ్రెసు
వారు కలిసి పని చేస్తూ వుండేవారు, మిగతా రాష్ట్రాలకే, యు.పి. రాష్ట్రా
నికి [illegible]. ఆ రాష్ట్రమంతా వ్యవసాయదార్లు. వారే
కాంగ్రెసు సంబంధీయులు. బాబూ రాజేంద్రప్రసాదు గారు అక్కడ
వారికి కాంగ్రెసు నాయకులు ఉన్నా అఖిలభారతసంస్థ నాయకుడు
కూడానూ. అందులోని మెంబర్లంతా వ్యవసాయదారులై అఖిల
భారత సంస్థలోనూ, కాంగ్రెసు కార్బన్లే అఖిల భారత కాంగ్రెస్
మెంబర్లుగానూ కూడా [illegible] వున్నారు. వారి పద్ధతంతా
''ఇది శాస్త్రం. ఇది శాస్త్రం'' [illegible]. వారు కష్టించి పని చేయ
గలరు, గట్టి మాట్లాడేవారి [illegible] గుజరాత్ రాష్ట్రంలో
కూడా అంతా వ్యవసాయకులే. ఈ బీహారు సభ్యులు రాజన్ బాబు
శిక్షను పొంది బహు శాంతమూర్తులుగా, సహనం గలవారుగానూ
తయారయారు. వీరంతా శాసనోల్లంఘన సమయాల్లో కూడా అద్భు
తంగా పని చేశారు.

అందుచేత [illegible] కమి [illegible] బీహారులో [illegible] లందర్నీ ఉపయోగించుకొన్నారు. ఇంకెవరైనా యిల్లాంటి ధ్వంసమైన ప్రదేశాలు శుభ్రంచేయడాలు [illegible] చేయగలరా? వారందరికీ రాజేంద్రప్రసాద్ గారు నాయకులు. ఆయన [illegible]. [illegible] ఆయనలో పరీక్షించి చూస్తే చాలా సద్గుణాలు గోచరిస్తాయి. అంత ఆరోగ్యవంతుడు కాకపోయినా ఆయన 24 గంటలూ శ్రమించి పనిచేయగలవారు. ఆయన [illegible] దానికి యెవ్వరికీ తరముకాదు. భారత స్వాతంత్ర్య విషయమై ఆయన భక్తి విశ్వాసాలు అనుపమానాలు. ఆయన బీహారురాష్ట్రానికి, అంతేకాదు భారతదేశానికే నాయకుడు. ఆయన యందలి భక్తి విశ్వాసాల వల్లనే [illegible] సహాయం [illegible] లభించింది. ఆయన సర్వతోముఖ ప్రజ్ఞ [illegible] అందరూ అన్నింటికీ ఆయననే సలహాలడుగుతూ వుంటారు, ఓపిగ్గా [illegible] చెప్పుతారని శ్రీ జవహరు గారు చెప్పారు.

పాట్నాలో ఆఖరురోజున జవహర్‌జీ రాత్రి చాలా ప్రొద్దుపోయే వరకు వివిధ రాష్ట్రాలనుంచివచ్చిన చాలామంది స్నేహితులతో ప్రసంగించుతూ వుండిపోయారు. వారిలో [illegible] యు. పి. నుంచి వచ్చారు. అంతా ముస్లిములే. వారందరితోటీ కలసి భూకంప ఉపశమన కార్యము తాము యెంతవరకు చేయగలరో చర్చించారు. కాని అవి పూర్తిగా తేలలేదు. ఆ ఉపశమన కార్యమంతా [illegible]లో [illegible] ఉన్నాయి. రాజకీయాలువిడిచిపెట్టి రిలీఫ్ కార్యంలో తానుపనిచేయడము జవహరుగారికి యెంతమాత్రమూ నచ్చలేదు. రిలీఫ్ పని చేయడానికి చాలమంది వున్నారు. అందుచేత తాను రాజకీయంలో

దానికి సాహసకార్యమేదైనా చేయవలెనని అనుకొన్నారు. ఆమరుసటి నాటి ఉదయాన్నే బయలుదేరారు అలహాబాదుకు.

జవహరులాలుగారు తమ సంచార కార్యక్రమము ముగించుకొని, సెప్టెంబరు 11వ తేదీ నాటికి అలహాబాదు చేరుకొన్నారు. కాని ఆయన బాగా అలసిపోయి భయంవేసేలాగ వికారరూపంతో వున్నారు. ఆయన్ని చూచిన వారంతా "ఇంతగా నలిగి పోయాడేమా" అని చాలా ఆశ్చర్యపడ్డారు. ఆనాడే ఆయన తమ పదిరోజుల రిలీఫ్ పన్నును గురించి అలహాబాదు కమిటీవారికి పంపించవలసిన రిపోర్టును వ్రాయటము మొదలుపెట్టారు. కాని కొంచెము సేపు వ్రాశిన తర్వాత నిద్ర ముంచుకొని రాగా పడుకున్నారు. ఆ పట్టుపట్టు సరిగా పంద్రెండు గంటలకాలము ఒళ్ళెరగకుండా గాఢనిద్రపోయారు.

మరునాడు ఉదయం బాగా ప్రొద్దెక్కిన తర్వాత లేచి కాలకృత్యములు తీర్చుకొని శ్రీమతి కమలా నెహ్రూ తెచ్చి యిచ్చిన తేనీరు ఫలహారమును పూర్తిచేశారు. అప్పుడే శ్రీ పురుషోత్తమదాసుటాండన్ గారు వచ్చి జవహరుతో ఏదో మాటాడుతున్నారు. ఇంతలోనే ఒక మోటారు వేగంతో వచ్చి వారి గేటుముందు ఆగింది. వెంటనే అందులోంచి ఒక పోలీసు ఆఫీసరు చటాలున క్రిందకు వురికి జవహరుగారి దగ్గరకు చకచకా వస్తూంటే ఆయన్ని చూచి తమకు జెయిలు ఆహ్వానపత్రిక తెస్తున్నారు కాబోలునని సరిగా గ్రహించారు. ఆ ఆఫీసరును చూస్తూనే చిరునవ్వుతో "నేనుయిందుకు చాలా రోజులనుంచి యెదురు చూస్తూనే వున్నాను. ఎంచేతో ఆలస్యం చేశారు" అని పరిహాసంగా అన్నారు. అప్పుడాయన "వారంటు కలకత్తానుంచి రావటము ఆలస్యమైనదండి. క్షమించండి." అని అన్నారు. సరిగా లెక్క చూస్తే జవహరుగారు జెయిలునుంచి విడుదలై అయిదుమాసాల పదమూడు దినములైందట. ఈసంగతి తెలుసుకొని ఆయిన తల్లిగారు, భార్య, సోదరీలు చాలా బాధపడ్డారు.

ఆలీపూరు జెయిలు

ఆ రాత్రికిరాత్రే జవహరును [illegible]న్నగా కలకత్తా తీసుకొనివెళ్లి అక్కడిలాల్‌బజారు పోలీసుస్టేషనులో వుంచారు. అందులో వుత్తర హిందూదేశములోని అన్నిస్టేషనులలోకంటె యెక్కువమంది యూరపియను లున్నారు. అక్కడి సార్జంటులు, ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబిల్సు అందరూ బీహారు రాష్ట్రంవారు గానో, యు. పి. రాష్ట్రం వారుగానో కనిపించారు జవహరులాలుకు. జవహరుగారిని జెయిలునుండి కోర్టుకు, కోర్టునుండి జెయిలుకూ లారీలో తీసుకవెళ్లేటప్పుడు ఆయనతోకూడా చాలామంది పోలీసు లుండేవారు. వారంతాకూడా జవహరుగారి యందు చాలా సానుభూతిగావున్నట్లు కనిపించారట. అప్పుడప్పుడు తనను చూచి వారు కంట తడికూడా పెట్టుకొనేవారట.

మొట్టమొదట ఆయనని ప్రెసిడెన్సీ జెయిల్లో వుంచారు. అక్కడనుండే మేజిస్ట్రేటు కోర్టుకు తీసుకువెళుతూ వుండేవారు. ఇది ఆయనకొకక్రొత్త అనుభూతి. అక్కడి కోర్టుగది, భవనము అన్నీ వొక కోటలాగున వున్నాయి. కొంతమంది మాత్రమే పత్రికా విలేఖరులు, నిత్యమూవచ్చే ప్లీడర్లూ తప్ప మరెవ్వరూ లోపలకు వచ్చేవారుకారు. పోలీసు బందోబస్తుమాత్రం యెక్కువగా వుండేది. అది అక్కడి మామూలు కట్టుబాటు. జవహరుగారు కోర్టుగదికి వెళ్లడానికి చాలా దూరం వెళ్లవలసివచ్చేది. ఆ దారికి రెండు ప్రక్కలనూ, నెత్తిమీద కూడా యినుప చిక్కము అల్లబడివున్నది. అది అంతా చూస్తే ఒకపెద్ద [illegible] కనిపించిందట. నేరస్థులను [illegible], మేజిస్ట్రేటుగారు కూర్చుండే [illegible] వుంది. [illegible] గదిలో పోలీసులున్నా [illegible] మూసివుంచారు.

ఇదివరకటి పర్యాయాలలో జవహరుగారిని జెయిలు ఆవరణ లోనే విచారించేవారు. బంధుమిత్రులు స్నేహితులున్నకూడా దగ్గర

[illegible] నిచ్చేవారు. [illegible] కనిపించేది. పోలీసు [illegible] వాళ్ళ [illegible]వారు. ఇక్కడంతా నాటికి తంత్రాలు. ఇక్కడ [illegible] యిల్లు మూకని చూస్తే చాలా [illegible] కనిపించేది. ఇక్కడి పోలీసులు లాయిల్లాకుండా కోరచూపులతో [illegible] కనిపించారు. అంతా మందిలో కూడా జవహరుగారికీ చాలా పని చేయుచుండి [illegible] నిలుచున్నట్టే నిలుచుంచి మాయమయ్యాడు.

విచారణ ప్రారంభించేదాకా జవహరుగారిని బయటి వరండాలో కూర్చుండ పెట్టారు. కానిఅక్కడ యేమితోచక పోవడమే కాకుండా ఒంటరిగా నున్నట్లైనట్లు, దిగులుగానువుండి గుండెదడదడా కొట్టుకొన నారంభించింది. ఇదివరకటిసల మనశ్శాంతి లేదు. ఇదివర కాసిమార్లు విచారణలో వెళ్ళిన వెనకే అల్లావుండేది యింక క్రొత్తవాళ్ళ కెల్లా వుంటుందోనని యనుకొన్నారు. జవహరు గారికి డాకులోనిలోకి పెట్టాక, కొంతమనస్థైర్యం కలిగిందట. ఆ విచారణలో జవహరుగారేమీ వాదించుకోలేదు. చివరికి ఆయనకు రెండేళ్ళ జెయిలుశిక్ష వేశామని మేజస్ట్రేటుగారు చెప్పారు. "తామ యాజ్ఞ శిరసావహించా" మనివొక్కమాట చెప్పి వూరుకొన్నారు. [illegible] ఆయనకి ఏడవ పర్యాయం జెయిలువాసం. ఆనాడు ఫిబ్రవరి15వ తేది. 16నుండి శిక్ష ప్రారంభము.

జెయిలునుంచి విడుదలయై యిప్పటికిసరిగా [illegible] నెలలు. ఈకాలంలో జవహరుగారు ముఖ్యంగా చేసుకోవలసిన పనులన్నీ చక్కబెట్టుకొన్నారు. కొన్ని ఆవసరమైన పనులుకూడా నిర్వర్తించుకొన్నారు. ఆయన మాతృదేవి ఆరోగ్యవంతురాలౌతున్నారు. [illegible] కృష్ణకి పెళ్ళిచేసేసారు. కుమార్తె చదువువిషయం అంతా [illegible] చేశారు. గృహచ్ఛిద్రాలు వదల్చుకొన్నారు. ఆర్థిక [illegible] తీర్చుకొన్నారు. ఇదివరకు తండ్రిగారు కాలంచేసి

నప్పటినుంచి అశ్రద్ధగా విడిచిపెట్టిన స్వంత వ్యవహారాలను సరి చేసుకున్నారు. ఇంకా యిన్ని అస్తవ్యస్త కార్యకలాపాల్లో మునిగిన వాడవడమూ [illegible] ప్రజాహిత కార్యాలలోకి దిగలేకు, తానూ దిగ లేకపోయారు. ఇంకా మొదటినుంచి కమలా నెహ్రూ ఆరోగ్యం విషయం బొత్తిగా దిగజడిపోయింది. జవహరుగారు దగ్గర వున్నంతకాలమూ ఆవిడ వైద్యం చేయించుకోవడానికి సమ్మతించదు. తన భర్త [illegible] తన కేసులో అంతిమ ముఖాలు కానవచ్చారు. ఒకిక [illegible] జవహరు గారి కేమికావలసినా అప్పుడు [illegible] చేడిపెట్టి [illegible] సముపాయించు కొంది. ఆయన యింటివద్ద వుంటే ఒక్కక్షణం కూడా విడిచిపెట్టి వుండదు. అందుచేత యిప్పుడాయన మళ్ళీ ప్రవాసానికి వెళ్ళారు. [illegible] తప్పకుండా చికిత్స చేయించుకొంటుందని జవహరు తలచారు.

పోగా, జవహరుగారు కాంగ్రెస్సును దృఢపరచడానికి [illegible] గొప్ప పనిచేయనేచేశారు. కాంగ్రెస్సును సాంఘికంగానూ ఆర్థికం గానూ పనిచేయ సలహాలిచ్చేవచ్చారు. గాంధీ [illegible] సలిపిన పూనా కరెస్పాండెన్సు పత్రికావ్యాసాలద్వారా కొంతవరకూ సార్థకమైంది. [illegible]లసమస్యని గురించి వ్రాసిన వ్యాసాలు కూడా కొంతవరకూ కార్య కారులయాయి. గాంధీజీని యితర స్నేహితులతోనూ కలిసి సమా లోచనలుచేసి భవిష్యత్కార్య క్రమాలనుగురించి దృఢమనస్సు [illegible] నేర్పరిచగలిగారు. [illegible] [illegible] సూత్రప్రాయంగా వ్యాసాలక్షేపం [illegible]. [illegible] ఆయన [illegible]లో తాను కొంతతృప్తి పొందారు. ఇంకొక్క పనిమాత్రం చేయలేక పోయారు. [illegible] విచారమొకటి [illegible]. [illegible] [illegible] గ్రామసీమల్లో వున్న ప్రజలు [illegible] కాంగ్రెసు ఆఫీసు [illegible] [illegible] [illegible] కార్యక్రమాలను [illegible] [illegible] [illegible] [illegible] వున్నవాళ్ళున్నారు. అందుచేత ఆ యా గ్రామాలకి వెళ్ళి

వారి వాళ్ళకి కొంత ధైర్యాలు చెప్పి రావలసిన బాధ్యత కొంత ఆయ
నకువుంది. ఆపని చేయకపోవడము కేవలమూ వారియెడల అపచా
రం చేసినట్లుగా వుందని జవహరుగారు చాలా బాధపడ్డారు.

తర్వాత శిక్షవిధించడం అయినతర్వాత జవహరుగారిని
ప్రెసిడెన్సీ జెయిలునుంచి అలీపూరుజెయిలుకు మార్చారు. అక్కడ
ఆయనని పదిఅడుగుల పొడవు తొమ్మిదిఅడుగుల వెడల్పువున్న వొక
ప్రత్యేకపుగదిలో వుంచారు. ఆగదికి ఒకవరండాయున్నూ దాన్ని
చేరి చిన్నదొడ్డిన్నీ వున్నవి. ఆదొడ్డిగోడ పదడుగులయెత్తువుంది.
ఆగోడకావలవుండే చిన్నచిన్నయిళ్ళు కనిపిస్తూవుండేవి. ఆయనవుండే
గదికిన్నీ, దొడ్డికిన్నీ మధ్యగా రెండు పెద్దపొగగొట్టములు ఎల్లపుడూ
పొగలుచిమ్మి మేఘాలుకల్పిస్తూవుండేది. అది జెయిలర్ల వంటశాల
అని ఆయన భావించారు. అందులోనుంచి వచ్చేపొగ వొక్కొక్క
ప్పుడు యీయనగదిలో ప్రవేశించి చాలావుక్కిరిబిక్కిరిచేస్తూ
వుండేది. ఆయనగది వెలుపటి దొడ్డిఅంతా చప్టాచేయబడి యెక్కడా
వొక్క పచ్చని మొక్కకూడాలేదు. ఆగదిలోవుండడము జవహరు
గారికి యెంతమాత్రమూ సంతోషంగావుండేదికాదు. ఎక్కడో
జెయిలు వెలుపల వొకమహావృక్షము మాత్రం కనిపించేది. దాని
మీదవొకగ్రద్ద గూడుకట్టుకొనివుండి పిల్లలనుచేసింది. అవి అనాటి
కానాటికి మెల్లగాయెదుగుతూ రెక్కలువచ్చాక తల్లినిచూచి
తమధర్మాన్ని తామూ ఆచరించడం మొదలుపెట్టినవి. ఎగరడమూ,
ఆహారం సంపాదించుకోవడము మొదలైనవి. ఒక్కొక్కప్పుడవి
తటాలున వచ్చి ఏ జెయిలరు చేతిలోనుంచో ఏ రొట్టెముక్కనో
తన్నుకుపోతూవుండేవి. ఆ దృశ్యంచూడడానికి ఆనందంగా వుండేది.

ప్రొద్దుగూకినది లగాయతు పొద్దుపొడిచేదాకా ఖైదీలనందరిని
వారివారిగదులలోనుంచి తాళాలువేశేశేవారు. పైగారాత్రి అస్త

మానమూ గంటకోమారు ఆఫీసర్లు లాంతర్లతో సైతంగా వచ్చి అందర్నీ లెక్కలు చూచుకుపోతూ వుండేవారు. వారు పెద్దపెద్ద అడుగుల చప్పుళ్ళు, బొబ్బలుగా పెట్టుకొంటూగా వచ్చి, పట్టీపట్టని నిద్రనికాస్తా భంగంచేసిపోతూ వుండేవారు. రాత్రిళ్ళొమ్మిది పది గంటలదాకామాత్రం వూళ్లోవాళ్ళ రేడియోపాటలు గ్రామఫోనుల పాటలుమాత్రం శ్రావ్యంగా వినిపిస్తూవుండేవి. తెల్లవారుకల్ల మూడుగంటలదగ్గరనుంచి పెద్దపెద్దఅరపులు, బొబ్బలు. గద్రూ గుర్రులు, రాపిడులు, తోమిన చప్పుళ్ళలాగా వినబడుతూవుండేవి. అవి జెయిలువంటశాలలో గుండిగెలు తప్పేలాలూ తోముతూ తుడుస్తూవుండే సవ్వడులని జవహరుగారు అనుకొనేవారు.

ఆలీపూరు జెయిల్లో ఆఫీసర్లు, సుమాస్త్రాలు, వార్డర్లూ చాలామొక్కువగా వుండేవారు వారిలో చాలామంది యూరపియనులు. ప్రసిడెన్సి జెయిలులోలాగే ఈరెండింటిలోనూ కూడా యిరవై రెండు, యిరవై మూడు వందలమంది సైనిక [illegible] వుండేవారు. ఉద్యోగస్తులుమాత్రం సైనికశిక్షణపొందిన వారు వుండేవారు ఆలీపూరు జెయిలు వార్డరులంతా యూరపియనులున్నూ పింఛను పుచ్చుకొంటున్న భారత సైనికోద్యోగస్థులు. యు. పి. జెయిలుకంటే కలకత్తా జెయిలు ఖర్చు యెక్కువ. అందుకు అది బ్రిటిషుసామ్రాజ్యానికి ముఖ్యమైన భారత నగరమవటయే కారణము. ఇక్కడ అన్నిపనులు [illegible]గా జరుగుతాయి. ఖైదీలదగ్గరకి ఎవ్వరైనా ఉద్యోగస్తుడైనను వచ్చినా ఖైదీలంతా "సర్కార్ ! సలాం" అని పెద్దకేక పెట్టి [illegible]గా నడుమూ శిరమూవంచాలి. జెయిలు సూపరింటెండెంటు వచ్చినప్పుడు తప్పకుండా అనాలి. ఆల్లానో [illegible] వలసిపస్తూవుండేది. ఆయనవస్తూవుంటే ఆయన నెత్తిమీద పట్టిన రాజలాంఛనఛత్రం ఏడడుగులయెత్తున వుండేది.

డేహ్రాడు జెయిలులో మామూలుఖైదీల భోజనాలు వేరుగానున్నా, యు. పి. ఖైదీల భోజనం వేరుగానున్నా వుండేది. అది ఒక మోస్తరుగా జవహరుగారికి సంతోషాన్ని కలిగించింది. యు. పి. వాళ్ళ భోజనాలు చాలా జాగ్రత్తగా తయారుచేయబడివుండేది. శీతాకాలంలో జవహరుగారికి జెయిలులోని కొంచెము అనుకూలమనిపించింది కాని క్రమంగా వేసవిప్రారంభించి యెండలుముదురుతూ వుంటే ఆయనకి అక్కడ చాలా కష్టముతోచింది. నిత్యమూ వ్యాయామంచేయడం జవహరుగారికి యెన్నడూ తప్పనిసరి అలవాటు. ఆచిన్నగదిలో ఆయనకు అందుకు అవకాశాలంగా లేక లేచి గదిలోనే ముందుకువెనక్కీ బోనులో పెద్దపులిలాగ పచారుచేస్తూనున్నా, లేకపోతే శీర్షాసనంవేసుకొంటూనున్నా కాలక్షేపంచేస్తూ వుండేవారు. కొన్నిమాసాలైన తరువాత జవహరుగారికి వ్యాయామంనిమిత్తం జెయిలుగోడచుట్టూ తిరిగేటందుకు పర్మిషనిచ్చారు. దానితో ఆయన కొంతతృప్తి పొందారు. ఇంక కాలక్షేపానికల్లా ఆయనయేదో గ్రంథకాలక్షేపం చేస్తూనూ ప్రభుత్వ అధికార్లుయిచ్చే "మాంచెస్టరుగార్డెన్" పత్రికను చదువుకొంటూనూ వుండటమున్నా. వెలుపలినుంచి యేమీ ఆయనకివార్తలు అందేవికావు. అది ద్వంద్వసంతృప్తిగా వుండేది.

భేదభావాలు

1934వ. సం॥ ము ఏప్రిల్ నెల వచ్చినది. ఎండలు ముదురుతున్నాయి. బయటిప్రపంచవార్తలు జవహరుగారికి సరిగా తెలియటమేలేదు. అప్పుడప్పుడు కర్ణాకర్ణికగా వినిపించినవైనా ఆయనకి శ్రోత్రపేయంగా లేవు. ఒకనాడు జెయిలుసూపరింటెండెంటు గారు, వార్డులుతనిఖీచేస్తూవచ్చి జవహరుగారితో "గాంధీగారు శాసనోల్లంఘనాన్ని విరమించారట!" అంటూ చెప్పారు. ఆమాట

[illegible]సరికి జవహరుగారికి గుండెలుజారిపోయినంతపని అయింది. ఎన్నో యేళ్ళనుంచి గొప్పపట్టుదలతో సాగిస్తూవచ్చిన శాసనోల్లంఘనాన్ని గాంధీజీ ఒక్కమారుగా విరమించడం ఎందుకు తటస్థించిందో పాలుపోలేదు. గాంధీజీ తెలివితక్కువవాడు కాడు. అల్లరిపిల్లరివాడు కాడు. పదహారుపద్దెహేడేళ్ళనుంచీ కాంగ్రెసుసారథ్యం నడుపుకొంటూ వస్తూన్న మహాత్ముడు. ఒకపట్టునుపట్టి విడిచిపెట్టడం ఎందుకు తటస్థించిందో అర్థంకాలేదు. చాలకాలంనుంచి శాసనోల్లంఘనంతో ప్రజలు నానాశ్రమలూపడి అలసిపోయి యున్నారనా? అయితే ఇంతకాలంగా జైళ్ళలో యుండి మగ్గుతూవున్న నాయకుల త్యాగాలన్నీ బూడిదలోపోసిన పన్నీరు కావలసిందేనా? వారందరూ నిర్వీర్యులైపోరా? జరిగిన [illegible]లన్నీ ఆయన యోచించకుండా [illegible]రా? [illegible] మనోభావాలు మన[illegible]సుకోలేము. రేపు చేయవలసిందేమో ఆయనకే తెలియదు. "కాలమే చెబుతుంది ఏంచెయ్యాలో" అనేవాడు ఆయన. అంతేగాక ఈవిధంగా సుస్థిరంగా గాంధీగారి స[illegible]ల[illegible] [illegible]లోనివా[illegible] సామరస్యాలు వున్నవి నిషేధిస్తే చాలా [illegible] తెలపోసు కొన్నారు. ఎంతయిష్టం లేకపోయినా గాంధీగారి ఆజ్ఞలని జవహరు గారు తలదాల్చుతారే కాని ఎదురుతిరుగరు. అందులో యదార్థం గాంధీజీని కలుసుకొని ముఖాముఖిని ప్రస్తావించుకొనేవరకూ మాత్రం జవహరులాలు తాను మాత్రం మథనపడుతూ వున్నారు.

ఇక [illegible]గా గాంధీగారు శాసనోల్లంఘనాన్ని విరమించ [illegible] కాంగ్రెసువా[illegible]లు తిరిగి శాసనసభల్లో ప్రవేశించవ[illegible] [illegible]. [illegible] [illegible] తాను వెనుక [illegible] [illegible] [illegible] మహానాయకుల మనోభావాలు [illegible]గా [illegible] జవహరు. అప్పుడు నాయకులకు వారి [illegible] [illegible] [illegible] మొదట్లో కొంత [illegible] వివరించి చెప్పారు.

తాను. కానియిప్పుడుతాను జెయిల్లో బంధింపబడివున్నారు. ఎంత కాంగ్రెస్ నాయకులైనా ఎంతటిత్యాగనిరతులైనా, సందర్భించినప్పుడు పదవులను ఆశించకుండా వుండరు. తిరిగీవారందరూ యిప్పుడు శాసనసభలలోచేరి "న్యాయబద్ధాలనిన్నీ, చట్టాలనిన్నీ అనుభవిస్తూ వాటిలోని మంచిచెడ్డలను కొంతకాలం అవగాహన చేసుకొంటారు. అప్పటినుంచు ప్రభుత్వసభ్యత్వాలు కూడా సంపాదించి అందులోని అవకతవకలను తెలుసుకొనినట్లైతే ముందుకుమనకు అనుకూలంకూడా కాగలదు. అంటూసంతృప్తి పడ్డారు జవహరుజీ.

గాంధీగారున్నూ తానున్నూ కలిసి జరుపవలసిన రాజకీయ ప్రోగ్రాములలో వారిద్దరికి చాలా భేదాభిప్రాయాలున్నాయి. ఈశాసనోల్లంఘున విరమణమనే వార్తతో వారిద్దరి మధ్య ఎన్నియేళ్ళ నుండియో వేళ్ళు పాతుకపోయిన తన వినయవిధేయతలనే మహావృక్షం వొక్కమారుగా కృంగటి వేళ్లతో సహాకూలిపోయినట్టు బాధపడ్డారు జవహరుజీ. గాంధీగారు చేసిన యీపని తనకియెంతగా తలపగులగొట్టుకొన్నా అర్థంకాలేదు. పైగా సమ్మతమూ కాలేదు ఒక వంకను నిరశనవ్రతాలు, శాసనోల్లంఘునాలు ముమ్మరంగా జరుగుతూ వుంటే ఒక్కమారుగా పట్టువిరమిస్తే "బిగించిలాగుతూ వున్న పగ్గం తెగి ముందుకు బోర్లా పడ్డట్లు"వుతుంది ప్రజలకి. ఇప్పుడీక్రొత్త పంథాయెందుకు త్రొక్కాలో? ఈ పద్ధతివల్ల ప్రజలందరికీ తమపట్ల వుండే భక్తివిశ్వాసాలన్నీ దెబ్బతింటాయి. వారిద్దరి మధ్య ధ్యేయమొకటేనైనా ఆచరణ మార్గాలు ప్రకృతి సిద్ధంగా చాలా భేదించాయి. తన మతానికియెంత అసమ్మతంగా వున్నా "గాంధీగారన్నారు" అంటే జవహరు తలదాల్చవలసిందే!

ఈవిధంగా గాంధీగారి మీద రేగిన ఆగ్రహమంతా మన దేశంలోని మన మతంమీదకి దిగి దాన్నిగురించి యుద్రేకంతో

యెంతగానో విమర్శించుకొన్నారు తనలోతానే. మనలో మత మనేది రాజకీయంగా సామ్యవాదాభివృద్ధికి యెంతో విరోధకంగా నిలుస్తుందో తరిచితరిచి విమర్శించాడు. అస్పృశ్యతా నివారణ, హరిజనోద్ధరణ ఎంతగా కావాలని వాదించుచున్నా గాంధీగారికి కూడా మతంపట్ల, దైవంపట్ల చాలా విశ్వాసమున్నది.

గాంధీజీ భారతీయులకి నిరాడంబరమైన దారిద్ర్య జీవితంగడ పడం అలవాటు కావాలంటారు. రుషులంతా పూర్తిగా సన్యాసులవా లంటారు. కోరికలు చంపుకోవాలి [illegible] ఇంచడానికి తాపత్రయాలు పడకూడదు. అవకాశాలు [illegible]. ఆధ్యా త్మిక విజ్ఞానాన్ని సంపాదించాలి. [illegible] పొందాలి. కోర్కెలు చంపు కోవాలి, బ్రతకడంకోసం మాత్రమే తినాలి. భోగాలు అనుభవించ కూడదు". అంటారు. శరీరానికి ప్రపంచసౌఖ్యాన్ని కూడా ఆశించ కూడదు. సంతానోత్పత్తి [illegible]. [illegible] దేశంలో ప్రేమ అనే మాట విశ్వానికి అంకితం చేయాలికాని, [illegible] తల్లిదండ్రులమీద, భార్యమీద, పిల్లలమీద కాదంటారు. సత్యమైన ఆనం దాన్ని, తృప్తినిపొందాలి అని అంటారుగాంధీజీ.

జవహర్‌లాలుగారి మతము వీటన్నిటికి పూర్తిగా వ్యతిరేకం. దరిద్రబాధ లనుభవించడం అంటే ఆయనకు సుతరామూ కిట్టదు. మానవుడు లోకంలో సన్యాసిగా బ్రతకకూడదు. దరిద్రంలో క్రుంగి పోకూడదు. సంపూర్తిగా విద్యావంతుడై విజ్ఞాన విశేషాలని నేర్చు కొని, ఆధ్యాత్మిక వికాసంతోబాటు, ప్రపంచ దేశాలలో సముద్భవించిన జీవిత పరిమాణాన్ని పెంచుకొని అన్నివిధములా ప్రపంచ నాగరికత నవలంబించి, భార్యాబిడ్డలతోనూ, తల్లిదండ్రులతోనూ కలిసిసుఖ జీవనముచేయాలి. అందుకే అనేక కులమత తత్వాలు విడిచిపెట్టి నిజాయితీలు కలిసి భారతదేశస్థు లంతా వొక్కజాతిగా భావించి

అన్యోన్యంగా బ్రతకాలి. ప్రకృతి సిద్ధంగా వులక కామం అనేది వుద్రేకాన్ని పొందుతూ వుంటుంది. దాన్ని ఐచ్ఛికంగా బలవంతాన ఆపాలి కట్టుబాటువల్లగాని దురభ్యాసాల వల్లగాని పొందకుండా వుంటే ఆరోగ్య [illegible] అవుతుందికాని మనోనిశ్చలత్వ మెంతమాత్రము రాదు. రోగాలకే కారణం. దానివల్ల మోక్షమో స్వర్గమో చచ్చాక లభిస్తుంది అనుకోవడం శుద్ధవ్యర్థ ప్రయాసం. "అంటూ చెప్పి నమ్ముట్టునను తాను చెప్పినను తన కామేచ్ఛని అణచిపెట్టలేదు అని చెప్పారు. 'అయినా ఆ కోరికను సహజ లాలసత్వం వహించి తన వృత్తిని కాని, ధ్యేయాన్ని కాని నిర్లక్ష్యం చేయలేదనికూడా చెప్పారు. కామవాంఛతో మానవుడు వుంటే తన విద్యుక్తధర్మాలని నెరవేర్చుకోడానికదే [illegible]. మానవునిలోని ప్రతాపశక్తిని చంపివేస్తుంది. తన కామేచ్ఛని అనుగ్రహించడం ఎంతమాత్రమూ తప్పుకాదు.'' అని జవహరుగారు చెప్పారు.

లోకంలో మానవుడికి కావలసిన సంస్కారాన్ని విడిచిపెట్టి మనస్సుకు స్థానంలేని అమనస్కంలోకి జనులంతాపోవాలి. అనికోరుకోవడం యొకటి అజ్ఞానం అనిపించింది, జవహరుకు. లోకంలో మానవుడికి కావలసినవి సుఖజీవనము, కీర్తి, విజయాలుకాని అప్రత్యక్షాలూ, ఋజువుచేయబడలేనివి అయిన స్వర్గమోక్షాలుకావు. బ్రతికి వున్నన్నాళ్ళూ తిండికి గుడ్డకిలేక మలమల మాడిచచ్చి చచ్చాక పొందుతాము అనుకొనే నమ్మకమెంత మూర్ఖమైనది? అంతమాత్రానికే అయితే యీజాతీయ పోరాటమంతా యెందుకు? ఈదేశాన్నేకాదు లోకాన్నంతనీకూడా యెవరుయెల్లా పాలించుకొంటే యెవరికి కావాలి? మనస్సుకువుండే ఆలోచనా శక్తినిచంపివేసి దానిఅభివృద్ధిని అడచివేయడం వాంఛనీయమా?

ఈ వాదము మిక్కిలి క్లిష్టమైనది. ఈ రెండు భావాలు ఒకదాని కొకటి పూర్తిగా వ్యతిరేకాలు. గాంధీగారు మొదటినుంచీ వ్యక్తిమోక్షము, పాపము అనే దృష్టులలో వుంటారు. ఈ రెండూ జవహారుగారికి నచ్చవు. అందులో "పాపము" అనే మాటకే అర్థమే లేదంటారు. సంఘము, సాంఘికనిర్మాణము, సుఖజీవనము ముఖ్యంగా మానవునికి కావాలసిన ఆయన ఆశయము. గాంధీగారు లోకాన్ని సంస్కరించటములో ముందంజలైతే వేస్తారు కాని ఇంద్రియాలనీ, ఇంద్రియ భోగాలని అణచివేయాలంటారు. ఇంద్రియాలూ అక్కర లేక ఇంద్రియభోగాలూ అక్కర లేకపోతే యీ తాపత్రయం అంతా వ్యర్థం కదా!

ఆల్మోరా జెయిల్లో ఇల్లాంటి భావాలన్నీ ఆయన మనస్సులో ప్రవేశించి అవి యెంతో బాధించినా ఒక్కొక్కప్పుడు జవహారును చాలా కలవరపెట్టాయి. దీనికంతకీ ఆ రోజులలో ఆయన భార్యకు జబ్బు చేసియున్న [illegible] బాధ కారణమైంది. అదే తాను జైలు వెలుపట నున్నప్పటికిగాని, కనీసం తన గదిలో మరి యొకరిద్దరు వ్యక్తులుకూడా వుండి వున్నప్పుడుకాని అయితే యీ ఆలోచనలు తాత్కాలికాలుగామాత్రం వుండి యితర గోష్ఠులతో మాయమయ్యేవి. ఈవిధంగా ఆ జెయిల్లో యెన్నో దుర్దినాలు గడిపారు. ఆయన యీవిధంగా బాధలు పడుతూవుండే సమయంలో [illegible] అస్వస్థతగా శ్రీమతి కమలానెహ్రూగారు భర్తను [illegible]. దానికి [illegible] ఆరోగ్యోత్సాహాలు [illegible] వచ్చాయి [illegible] మాయమైంది. ఏదియెల్లాజరిగినా దినదినమూ, ఆమె తాపీగా పుస్తకాలు చదువుతూ వున్నారుగదా యని సంతృప్తిపడ్డారు. ఆమె [illegible] మనసులేక [illegible] యెక్కువగా దిగులుపడి జైలుగోడల మధ్యలో బాధపడుతూ భవిష్యత్కార్యాల్లోచనలో

నిముష్నుత్త పరిసరపరిస్థితుల ఆలోచిస్తూ నిత్యమూ విచారంగా వుంటూ వుండటమువల్ల ఆయనకి నిన్నతోయితే బలంచేయక క్రమంగా ఆయన బరువు బాగా తగ్గిపోయింది. అది జెయిలు ఆఫీసర్లు గ్రహించి జవహారులాలని వెంటనే డేరాడూను జెయిలుకు మార్చారు.

మళ్ళీ డేరాడూన్ జెయిలు

డేరాడూన్ జెయిల్లో కల్గిన విశేషములలోనికల్లా తనకు నిత్యమూ దినపత్రిక నిస్తూవుండడమొక్కటీ చెప్పదగ్గ సుగుణము. అక్కడ ఆయనను కొత్తగా బాగుచేయించిన గొడ్లశాలలో వుంచారు. దానికొక చిన్న వరండా, దాన్ని చేర్చి చిన్న గొడ్డి వుండేవి. ఆలీపూరు గదికంటె యిక్కడ కొంచం మెరుగుగావున్నా చెప్పదగ్గ మంచి యేమీ లేదు. అక్కడ జవహారులాలు పద్నాలుగుమాసాలపాటు వాసంచేశారు. ఆయనకచ్చట ఒకచిన్న పర్వతంకూడా కనిపించలేదట. ఇక్కడి ప్రహారీగోడ చాలా యెత్తైనది. ఆయనని జెయిలు గేటుదగ్గర కూడా తిరుగనిచ్చేవారు కారు. ఆ చిన్న పెరటిలోనే ఆయన తన వ్యాయామం చేసుకోవలసి వచ్చింది. ఇంతేగాకుండా యింకాకొన్ని కొత్తనిర్బంధాలుకూడా ఆయనకి కల్పించడమువల్ల చాలా అసౌభాగ్యం కలిగింది. అందుచేత వ్యాయామం చేసుకోవడమే మానివేశారు. ప్రపంచంతో యోగమూ క్షేమమూ సంబంధంలేకుండా యిక్కడున్నంత యేకాకిగా మరెక్కడా ఆయనవుండలేదు. అందుచేత ఆయన శారీరకముగానూ, మానసికంగానూకూడా చాలాకృంగిపోయారు. జెయిలు గోడ వెలుపల పచ్చని క్షేత్రాలు, నవవికసితకోమలకుసుమసౌరభము, రమణీయమైన ప్రకృతిశోభ వున్నాయని ఆయనకు తెలియును. కాని భోగబాహ్యాలైపోయాయి. ఎంతసేపు ఆ యెత్తైన ప్రహారీగోడతప్ప ఆయన కళ్లకేమీ కనిపించక చూచిందేచూస్తూ వుండ

డం చేత నేత్రాలు బరువెక్కిపోయాయి. కొన్నాళ్ళావిధంగా గడిచే సరికి జవహరుగారికి క్రమంగా జైలుగదిలో లేచి నడయాడే శక్తి కూడా లేకుండాపోయింది.

ఈవిధంగా అక్కడ ఆరువారాలు గడిపేసరికి తొలకరించింది. వానలు కురియనారంభించాయి. వాతావరణమంతా మారింది. కొత్త జీవితం ప్రారంభమైంది. జవహరుగారి శరీరం చల్లబడి విశ్రాంతి పొందింది. కాని ఆయన నేత్రాలకీ మనస్సుకీ పూర్తి విశ్రాంతి లేదు. ఎప్పుడైనా ఆయన దృష్టిసమ్మగం గనపత్రాలు శాస్త్రమాత్రం వొక్కమాటు బాహ్యప్రపంచం అంతా ఎంతో నూతనశోభతో మెరిసినట్లగుపించేది. లేత కెంజిగురుచాయలలో అందమైన మహావృక్షాలు, శాఖలచ్ఛాయలో ప్రకాశించే పచ్చనిపొలాలు, ముత్యాల్లాగ చెట్లఆకులనుంచి, జలజలారాలే వర్షబిందువులు ఒక్కొక్కసారి ఆయనని ఆనందంలో తన్మయుడినిచేసేవి. అంతలోనే ద్వారాలు దభాలున మూసివేసేసేవారు. మళ్లీ సూర్యోదయాలు కనిపించేవికావు. అప్పుడప్పుడు టగల్తే ఆకాశదర్శనానికే ఆయన కెంతో ఆనందం కలిగేది. తాను అల్లాచూస్తూన్నట్టు గ్రహిస్తే ఆ జవానులు తలుపులు దభాలున మూసివేస్తూవుండేవారు. ఇదిచూచి ఆయన ఆ అల్లాచూడటమే మానేశారు.

కొన్నాళ్ళకిని మించిన మరొక సమస్య ఆయనని ఎక్కువగా బాధించనారంభించింది. అది కమలగారి ఆరోగ్య విషయం. ఆమె వ్యాధి క్రమక్రమంగా ముదిరిపోయింది. ఆ సంగతి అప్పుడప్పుడు వుత్తరాలద్వారా ఆయనకు తెలిసి కొంచెం ఆయనని ఆ సమస్యకి ఎక్కువగా విచారం చేశారు. ఆయన బయటనున్నప్పుడే తగిన చికిత్స చేయించుకోమనికూడా ప్రయత్నించేవారు. అది యిప్పుడు సాధ్యమైంది. మూడుసంవత్సరాల కిందట యిప్పుడు సాధ్యంగా అఖిలభారత

కాంగ్రెసు సమావేశాన్ని మైళ్ళనుంచి వచ్చే పైసపత్రికలో చదివారు. అందులో దేశపరిస్థితులను గురించి యేమీ చర్చలుజరిగినట్లు లేదు. అది ఆయనకే ఆశ్చర్యం కలిగించింది. ఆ సమావేశంలో గాంధీగారు తను నాయకత్వం భారతీయులకు కావలసినట్లైతే తాను చెప్పినదాని నల్లా అంతా శిరసువహించాలి అని డిక్టేటరులాగ చెప్పారట. అది న్యాయంగానే ప్రస్ఫుటించింది. ఆయన నాయకత్వం యిప్పటికి చాలకాలాన్నుంచి అమలుజరుగుతోంది. పరప్రభుత్వాన్ని చాలవరకు లొంగదీసుకువచ్చారు. యిది నిముషాలమీద గంటలకూడా తేలే వ్యవహారం కాదు. ఆయనమీద మనకందరికీ ప్రేమ విశ్వాసమూ వున్నాయి. ఆయననిమించిన సారథి మనకేది! అందుచేత ఆయన నందినచేపిలిపే పొందనే చేసినా సమ్మతించవలసిందే. పైవిధంగా చెప్పి గాంధీగారు హరిజనోద్యమప్రచారంలో నిమగ్నులైయుండడముచేత సభ పూర్తి అయ్యేవరకూ వుండకుండగా "అఖిల భారతీయ కాంగ్రెసు కమిటీ ఆవిషయంలో సమర్థతగా పరిపూర్తి చేయవలసినదనిన్నీ, సభ సమాప్తరాన వెంటనే వర్కింగుకమిటీకూడా సభాతీర్మానాలని అమలు జరుపవలెననిన్నీ ఆదేశించివెళ్ళిపోయారు.

ఎప్పటివలెకాండా పైపైకే చర్చించుకోవడాల వల్ల కార్యాలు చక్కబడవు. ఆనాటి పాట్నాసభలో నిశ్చయభావాలున్న సభ్యులెవరూ లేరు. అంతావిమర్శనలు సాగించేవారేగాని కార్యనిర్వహణ మార్గాలు సూచించే వారెవరూ లేరు. అందుచేత శాసనోల్లంఘనోద్యమం పూర్తిగా విరమించడానికే తీర్మానించబడింది. కాని ఇక తర్వాత యేమిచేయాలి అనేది యేమీ చెప్పలేదు. దానితో సభ్యులలో సమర్థులైన వాళ్ళల్లో, రెండువర్గాలు యేర్పడ్డాయి. ఒక వర్గంవారు చట్టానికి సమ్మతించే కార్యాలేకాని చేయకూడదనిన్నీ రెండవవర్గము వారు తెలిసీ తెలియని సామ్యవాద పద్ధతి నవలంబించాలనిన్నీ,

సామాన్యులైన, అధిక సంఖ్యాకులైన సభ్యులకి నాగొడవ అక్కర [illegible] గాంధీగారు యెల్లా ఆదేశిస్తే అల్లా చేస్తాం మనకి రాద్ధాంత సిద్ధాంతాలలో పని యేమిటనిన్నీ, ప్రస్తుతపు గాంధీగారి పద్ధతివల్ల మితవాదులకు కాంగ్రెసులోనూ, కమిటీలోనూ కూడా చాలా బలం కలిగింది.

అని యీ విధంగా జవహరులాలుగారు తమలోతామే వితర్కించుకొంటూ తాము కాంగ్రెసులో ప్రవేశించే నాటికి అది దేశ ప్రజలలోను, ప్రభుత్వ లోనూ యెటువంటి భావనతో వుండేది, తాను ప్రవేశించి యేయేవిధాల కాంగ్రెసను నడిపి వారు? క్రమేపి దానిని ప్రజలకీ ప్రభుత్వానికి యెటువంటి భావం యేర్పడింది? అనే [illegible] మొదటినుంచీ జ్ఞాపకం చేసుకొంటూ ఆ డేరాడూన్ జైలులో 1934 వ. స॥ జూన్ నెలలో ప్రారంభించి ఎనిమిది మాసాలకి పూర్తి చేశారు. ఆ గ్రంథానికి "ఆత్మకథ" అని నామకరణం చేశారు. ఆయన చరిత్రని తెలిసికోవాలీ అంటే అంతకంటె విశిష్టమైన ఆధార గ్రంథం మరొకటిలేదు. ఆపుస్తకాన్ని పలువురు విదేశీయులూ, స్వదేశీయులూ కూడా చదివి చాలా ప్రశంసించారు.

ఆసంవత్సరమే జూలై మాసాంతానికి కమలా నెహ్రూ ఆరోగ్యం పూర్తిగా చెడిపోతూ వున్నదని తెలిసి జవహరు చాలా బెంగపెట్టుకొన్నారు. కొన్నాళ్ళకి [illegible] ఆమె ఆరోగ్యం విషమపరిస్థితిలో పడిపోయింది. అని తెలుసుకొంటూ వున్న జవహరుగారికిన్నీ [illegible], [illegible] యెక్కువ [illegible] దినదినమూ ఆయన [illegible] ప్రారంభించింది. అందువలన ప్రభుత్వం వారు జవహరును ఆగస్టు 11 వ తేదీ డేరాడూన్ జైలునుండి అలహాబాదు జైలుకి మార్చారు. అక్కడికి వచ్చాక ఆయన మనస్సు యెంత మాత్రమూ కుదుటపడక

పోసినేవేళ అప్పటి జిల్లామేజస్ట్రేటు జవహరును జెయిలునుంచి తాత్కాలికంగా, ఆయన భార్య ఆరోగ్యాన్ని సరిచేయించుకొన [illegible] [illegible] [illegible]. అప్పటికే ఆయనకి విధించిన శిక్షలో ఆరు మాసాలు పూర్తిఅయినవి.

[illegible]క్షిలో విరామము

[illegible] పూర్తిగా [illegible] తన [illegible] [illegible] పోయిన్నట్లుంది. ఆమెను చూచిన వాళ్లు ఆమె [illegible] చాలా [illegible] మనుకొంటున్నారు. జవహరు [illegible] ఆయనను [illegible] లేదు. అప్పటికే ఆమె వివాహమై [illegible]. జవహరుగారికి ఆమెను చూడ [illegible] కాని పైకి తెలియనియలేదు. ఆమె [illegible] ఆమె వివాహం కథఅంతా మన [illegible]. [illegible] జవహరుకు యిరవైయ్యా [illegible] పూర్తిగా లోకజ్ఞానం తెలియని [illegible].

జవహరు [illegible] [illegible] [illegible] మహిమించు పదిసం వత్సరాల [illegible]. [illegible] వారికువురి మనఃపరి [illegible] వ్యత్యాసం [illegible]. జవహరు ఆధ్యాత్మికంగా [illegible]. [illegible] జ్ఞానంకూడా చాలావిక [illegible]. [illegible] ఆయనలో [illegible], చిలిపిచేష్టలు [illegible] లేదు. [illegible] ప్రవృత్తి. ఆ స్వభావం ఆనందంగా [illegible] [illegible] పెంచు [illegible] అల్లరి పనులు [illegible]. అదే ఆయనకొక విశ్రాంతీ, ఆనందమూను, కాని కమల [illegible] అయినప్పటికి అభిమానరాశి. మనస్సు యింకా

పూర్తిగా వికసించని లేదు. గౌరవము, స్వాభిమానము, అభిమానము, నియమముల్ని ఆమెలో నిరంతరం ప్రతిబింబిస్తూ మర్యాదలు, అపుబిడ్డలు, భక్తి అని ఎవరెవరియందెల్లా విషయ విధేయతలుండాలో అవన్నీ సద్గ్రాహిస్తూ హైందవ కాంత కుండవలసిన సౌజన్యాలతోగా లక్ష్మి కలిగి తనసంప్రదాయకాన్ని నిరూపిస్తూవుండేది. ఆమె మనః పుష్పకోమలదళాలు ఘుమఘుమలాడుతూ మెల్లమెల్లగా వికసిస్తూ వుండేవి. అంతే కాని అసహాయ రూకపు కన్య కాదు.

... అన్యోన్య ప్రేమగల్గి సుఖభోగాలు అనుభవిస్తూ ... సమూలంగా ... రానారుమ ఆయన చిరాకు ... , ఆమె ... వుండేది ... ప్రణయకలహాలు ... వుండేవారు. అప్పుడప్పుడు ... చేసి ... వారాలపాటు ... యేవికావు. ... ధర్మ అభిప్రాయాన్ని ... క్రమంగా ... అర్థం చేసుకోనారంభించింది.

ఇంటి లౌకిక జ్ఞానం ... యిల్లాలు చాలా వెనుకబడి వుండేది. ... వారిరువురి దృష్టులు సమీకరించ ... , భిన్నకోణాలలో ... చేసి. ... వ్యత్యాసాలు ... అప్పుడప్పుడు ... వుండేవారు. ... క్రమక్రమంగా ఒకరి ... అన్యోన్య ప్రేమ ... చేసి ... వుండేవారు ... వేసి ... అనుభవించేవి ఎవరి గౌరవాన్ని నిలబెట్టుకొని ... గట్టిగా ... వారు. అయితే

అందువల్ల వారియిరువురి ప్రేమానురాగాలకి యెంతమాత్రమూ దెబ్బతగిలేదు కాదు. పైగా యీ కాదృశత్వాన్నే కలిగించేది, "పాలయల్క నాటి కాటని" అన్నట్టు ఇద్దరికీ కీచులాటలతో కిందామీందా పడుతూన్నప్పుడు వారి వివాహమైన యిరవై యొక్క మాసాలకల్లా వారిద్దరి ప్రేమఫలము "ఇందిర" జన్మించింది. దానితో వారిద్దరి ఒడిదుడుకులూ అణిగాయి, "ప్రసూతాంతాని యౌవ్వనం" అన్నట్టుగా.

పాపం! కమల గర్భం రాలు, [illegible] యేమిఅపథ్యం చేసిందో యేమిటో జన్మాంతమూ విడువని వ్యాధి అంకురించింది. మన దేశంలో చాలామంది మహిళలు [illegible] అపథ్యాలు చేయటంవల్లనే [illegible] వ్యాధులకులోనై బ్రతికి యున్నన్నినాళ్లు [illegible] తాను చెడటమే కాకుండా కుల [illegible] కుర్రల సంతానాన్ని కని జాతిని బలహీనం చేస్తున్నారు.

కమలా "రాజయక్ష్మ" అంటు క్షయవ్యాధి అంకురించింది. మొదట్లోనే దాన్ని నిర్లక్ష్యం చేసుకోవలసింది. అనేక కారణాలవల్ల ఉపేక్షించారు. ఆ దేసమయంలో జవహరులాలు రాజకీయరంగంలో మునిగి ఊపిరిసల్పకుండా పని చేస్తున్నారు. తన భార్యకి సంభవించిన యీ వ్యాధిసంగతి పూర్తిగా తెలియదో యేమో ఆవిడ చికిత్స విషయమై శ్రద్ధ వహించలేదు. జవహరు వివాహ కాలంనాటికే దేశంలో రాజకీయరంగంలో జాతీయపోరాటాలు చాలా ఉధృతంగా వుండినాయి. హోమ్ రూలు ఉద్యమమూ, వెంట పంజాబు వధలు, సైనిక శాసనాలూ, తర్వాత ఆసహాయోద్యమము యిత్యాదులు చాలా ఉద్రిక్తపరిస్థితులలో నడుస్తూవుండేవి. అందుచేత ఆయన లక్ష్యమంతా వాటివైపు కేంద్రీకరింపబడి వుండడముచేత

ఆ ఝంఝామారుతంలో కొట్టుకొనిపోతూవుండేవాడు. అందుచేత
కమలఆరోగ్యము విషయములో జవహరుడు ఏమాత్రము పట్టించుకో
లేదు. అయినా ఆమెయందు ప్రేమ దినాదినాభివృద్ధి పొందుతూనే వుండేది.
న్యాయనిష్ఠురాలకో తన్నొక్కనొచ్చుటకు తనసహధర్మిణి [illegible]
నున్నదని జ్ఞప్తికివచ్చినప్పుడెల్లా ఆయన తనలో తానే [illegible] ఆనందంలో
మునిగిపోతూవుండేవాడు. తనసర్వస్వాన్నికూడ [illegible]
బాధపడిపోకుండదని త్యాగానికి త్యాగం జవహరుడు ఆమెలో [illegible].

ఇంటికిపట్టే భార్య విడుచనివ్వాలని సతమతమౌతూ వుండే
తానుజైళ్ళలో మగ్గుతూవుండేవాడు. ఆయనతనభార్య ముఖార
విందాన్ని [illegible] లోపలను [illegible] కొని తలపులతే
వెట్టిపుట్టామునిగాలని లోలోపల చింతిస్తూవుండేవాడు. కాల
క్రమేణా కమల [illegible] ఉదాత్తతలయాలని అర్థంచేసుకొని
తాను ఆయనకు సహచారిణి [illegible] ఉద్యమా
లోను విదేశవస్తు బహిష్కారము, మద్యపాననిషేధములను
గురించిన పికెటింగులలోను ప్రవేశించి పట్టుదలతో పనిచేస్తూవున్నట్టు
వినినప్పుడెల్లా ఆయన ఒడలు పులకరించి పొందిన ఆనందానికి
అవధులుండేవికావు. ఆమె లేఖలు నెహ్రూ పాఠకుల
కిచ్చినసందేశవాక్యాలు ప్రతిలేఖలు [illegible]
బ్రహ్మానందపడినాడో చెప్పలేము. [illegible] తననిస్వార్థాన్ని
గుర్తించి [illegible]
వాడు. [illegible] ప్రథమశ్రేణి స్వాతంత్ర్యయోధులలో
గణుతింపబడి వన్నెకెక్కినది. అంతటువంటి వారిద్దరి ఆత్మలూ
ఏకత్వాన్ని పొందుతూవచ్చాయి. తాను జైల్లో నుండినప్పుడు
తనసతిని చూడడానికి ఎప్పుడువస్తుందా అని ఆ యమూల్య

సందర్శనానికి యెదురుచూస్తూ వుండేవాడు. ఆమెతో యెంతసేపు మాట్లాడినా తృప్తి కలిగేదికాదు.

వారు జెయిలు వెలుపల యింటివద్ద కలుసుకొన్నప్పుడల్లా నవ్యశోభాయుతంగానే తోస్తూవుండేది. అవిస్వల్పకాలికాలే అయినా ఎంతో క్రొత్తదనమూ, యెంతోతీపి, యెంతోహాయినిస్తూవుండేవి. అందులోకూడా ఎప్పుడూయిద్దరూ క్రొత్తక్రొత్తసంగతులనేర్చుకొంటూవుండేవారు. ఆ క్రొత్తసంగతులను ప్రారంభించుకోవడాలలో వారిచిలిపిచేష్టలవల్ల చిన్నచిన్నకలహాలుకూడా రేగుతూవుండేవి. అవిమళ్ళీఅంతలంతల్లోనే సమాధానాలుపడుతూ వుండేవి. కమల జవహరుగారితో పద్దెనిమిదిసంవత్సరాలు కాపురంచేసినప్పటికీ యెప్పుడూకొత్తపెళ్ళికూతురులాగే వుంటూవుండేది. కన్యగానే గోచరించేది. మాతృత్వాన్నిపొందినదానిలాగ కనిపించేదికాదు. కాని జవహరుగారుమాత్రము వయఃపరిపాకంకొలదీ రూపంలో మార్పులుచెందుతూ వుండేవారు. వయసుకుదగిన అర్హత, చురుకుదనము, హుందాతనమూ మారుతూవచ్చినా వాటిమాటునుంచి కొన్నికఠినతనపు లక్షణాలుకూడా తొంగిచూస్తూనేవుండేవి.

అయన నెరసినబట్టతల, ముడతలుపడ్డ ముఖము, కండ్ల చుట్టూ శ్యామలవర్ణము నాలుగుసంవత్సరాలబట్టి ఆయనకు కలుగుతూవున్న గృహసంబంధమైన కష్టాలవల్లను, రాజకీయ మానసిక నిరంతరచింతలవల్ల కలిగిన వేడిమివల్లను, అలసటవల్లను కలిగిస్పష్టంగా గోచరించుతూవుండేది. ఎప్పుడైన జవహరుగారు కమలాదేవి సైతంగా యెక్కడకైనా వెళ్ళినప్పుడు వారినిబాగా యెరుగనివారు వారిద్దరినీ తండ్రికూతుళ్ళేమో అనుకొనేవారు. ఇందిరను కమలసోదరియనుకొనేవారు. జవహరుగారి వివాహమై యీనాటికి పదునెనిమిది సంవత్సరాలైనప్పటికీ అందులో ముప్పాతిక

కాలంపైగా ఆయన జెయిళ్ళలోనూ, అవిశ ఆస్పత్రులలోనే నివాసము అయిపోయింది. వారిద్దరు సుఖించినది అల్ప కాలమే. ఆయన యిప్పుడుకూడా జెయిల్లో నేవుండి తాత్కాలికమైన విడుదల మీద వచ్చి కమల ప్రక్కనకూర్చుని గతాన్ని తలచి విచారిస్తూ కొంటూ కంట నీరు పెట్టుకొంటూవుంటే ఆ యిల్లాలు క్షయరోగానికి లొంగిపోయి మృత్యు దేవతతో పోరాడుతూవుంది.

తాను జెయిళ్ళల్లో వుంటూవుంటే కమల తన దేహారోగ్యాన్ని సరిచేసుకోక వుపేక్ష చేసి బుద్ధిపూర్వకంగా యింతవరకు తెచ్చుకొన్నదని ఆమెమీద ఆగ్రహమూ వచ్చింది. అంతాశ్రుతి మించుకు వచ్చాక ఆమెని అంటేమాత్రం ఏమి విని యోగిస్తుంది, తన ఆత్మబంధువు చేయిజారిపోతోందే అన్న విచారమూ ఆయన్ని నోరుమెదప లేని స్థితిలోకి తెచ్చాయి. ఆమె తనభర్త విశాల హృదయంతోటి జాతీయ స్వాతంత్ర్య పోరాటంలో వీరవిహారం చేస్తూవుంటే ఆయనకి అర్ధాంగినై సంకుచిత భావాలతో యింటిదగ్గర హాయిగా సుఖంగా మామూలూ పుచ్చుకొంటూ మక్కుముక్కులా కూర్చోనా? అని ఆ యిల్లాలు తనభర్తని అనుసరించి విధివిరామాలు లేకుండా లేనిసత్తువ తెచ్చుకొని స్వాతంత్ర్య పోరాటంలో తనుచేయ గలిగినంత వరకూ యుద్ధంచేసి చేసి రోగాన్ని నిర్లక్ష్యంచేసి తుదకి తానారోగానికి బలియై పోతూవున్న త్యాగశీలిని ఏమనడానికీ ఆయనకి నోరాడ లేదు. సద్గుణాశయాలు కలిగిన తనసతీమణి సానునయంగా [illegible] కర్తలూ అవసరమైన తరుణంలో ఆమె [illegible] విచారం ఆయనని ముంచివేసింది. అయినా ఆ [illegible] యలని కూడా పైకి కనబడనీకుండా తనలోనే దిగమ్రింగి ఆమెవైపు అనుక్షణము చూచుకొంటూ చేయగలిగిన సపర్యలన్నీ స్వయంగా చేస్తూ ఆమె చెంత నహోరాత్రులు అల్లాగే కూర్చుండేవాడు.

తనసహచరులతోగాని స్నేహితులతోగానీ జాతీయనాయకులతో గాని ఒకపలుకైననాడక మౌనంగా దీర్ఘవిచారంతోన ట్లైవుండేవాడు. ఎంతటిధీరుడికైనా గృహపరిస్థితులు విషమించియున్నప్పుడు ఎటువంటి వారితోనూ మాట్లాడడానికికూడా మనస్కరించదని జవహరు ఆనాడు తెలుసుకొన్నాడు. భార్యక్షేమం చూచుకొనడానికని ప్రభుత్వమిచ్చిన సదవకాశాన్ని అన్యథావినియోగింప దలచుకోలేదు. తనభార్యయొక్క విషమపరిస్థితిని గాంధీజీకి మాత్రం వ్రాశారు. ఆ కష్టపరిస్థితిలో తనధైర్యాన్ని జారవిడిచి కేవలం బీరువులాగ ఆమె యున్నస్థితిని, తానున్నస్థితిని మాత్రమే వ్రాయగలిగారుగాని కర్తవ్యాన్ని గురించి యేమీ వ్రాయలేకపోయారు ఏమివ్రాయడానికీ తోచలేదు కూడాను. తానంతగా బెంబేలు పడుతూ వ్రాసినవ్రాతకు గాంధీజీచాలా బాధపడ్డారని తర్వాత తెలుసుకొన్నారు.

ప్రభుత్వం తన్నేనిముషంలో మళ్ళీజెయిలుకు రమ్మనేపిలుపు పంపుతారో అనే అదురగుండెతోనూ, బెదురుగుండెతోనూ అనుక్షణము ఎదురుచూస్తూ వుండేవారు. ఊళ్ళోని వదంతులుబయలుదేరాయి. "బొంబాయి కాంగ్రెస్సూ, నవంబరులో ఎసెంబ్లీ యెన్నికలూ ఎదటలేకపోతే జవహరుగారిని ఆపరిస్థితులలో ఆయనశిక్షనంతా రద్దుచేసి విడిచిపెట్టి వుండేవా"రనిన్నీ, కమలాదేవి పరిస్థితిని గురించి జవహరుగారు యింక రాజకీయ రంగాన్నుంచి పూర్తిగావిరమిస్తారనీ యిత్యాదిగా యెన్నో బయలుదేరాయి. అవి కమలమ్మగారికికూడా ఎల్లాగో తెలిసింది. ఒకనాడామె చేతితో సంజ్ఞచేసి భర్తను తనముఖంమీద ముఖంపెట్టేలాగచేసి "ప్రభుత్వానికి మీరు లొంగిపోయి క్షమార్పణ కోరుకొంటున్నారట నిజమేనా? అల్లా యెన్నడూ చేయనని నాచేతిలో చేయివెయ్యండి" అనిఅన్నారు. అప్పుడాయన గొంతుక దుఃఖంతోటి ఆనందంతోటి రుద్ధమైపోయింది,

"చేయనులే!" అనికంఠగతమైన దుఃఖముతో గద్గదికస్వనంతో ఆమె చేతిలో చేయివేస్తూ చెప్పారు. ఆగష్టు28వ తేదీని అనగా ఆయన విడుదలైన పదకొండవనాడు అమాంతంగా జవహరుగారి కోసం పోలీసు వ్యాన్ వచ్చింది. ఈమారుతిరిగి నైనీజైలుకు ప్రయాణం. తక్షణమే ఆయన తనభార్యవద్దను తల్లీ చెల్లెంద్రవద్దను శెలవుదీసుకొని మోటారులో యెక్కి పోతూవుండేసమయంలో ఆయనతల్లిగారులోపలనుంచి చేతులుజాపుకొంటూ పరుగుపరుగునయీవలకువస్తూ భోగున ఏడుస్తూ "నాయనా! నాయనా!"అని వాపోయింది. మోటారులో యెక్కి జవహరుఅదృశ్యుడైపోయాడు.

మరల నైనీ జెయిలు

ఈమారు జవహరులాల్జీని నైనీ జెయిలుకు తీసుకొని పోయారు. ఈజెయిలలో ఆయన వెనుక బంధింపబడ్డ ఆరవనెంబరు కొట్టులో కాక వేరేప్రత్యేకమైన పెద్దగదిలో నుంచారు. అది యిదివరకటి దానికంటె కొంచెమును కూలమైనదైనా యిందులోనూ ఆయనకు యెంతమాత్రమూ సుఖముగా లేదు. ఇదివరకు తనగదికి తానొక్కడే వుండేవాడు. ఇప్పుడుమరి యొకవ్యక్తికూడా వున్నాడు. అతడు యింకా ఏవిచారణగాని, శిక్షగాని జరుపబడని ఖయిదీ. ఇల్లాంటి వారితో కలిసివుండడము చాలాప్రమాదమని జనహరునుతోచింది. విసుగువిరామాలు లేకుండా తనను యీవిధంగా "రా!, పో!" అనడాలు యేమీ అర్థంలేనివిగా తోచాయి. తనకు వారువేసేది యావజ్జీవపు శిక్షకాదుగాని, ఆయనను యీవిధంగా "రా! పో!" లుచూస్తే యావజ్జీవఖైదుగానే అర్థమైంది.

పైగా యిదివరకటివలె గాక యీమారు తనభార్య యించుమించు మరణశయ్యపైనున్నట్లు వుంటే "నీభార్య ఆరోగ్యంచూచుకు

రమ్మ" ని పదిరోజులు విడిచిపెట్టడ మేమిటి? ఆమె ఆరోగ్యం ఏమాత్రమూ మెరుగు పడకుండానే పదకొండో నాడు మళ్ళీ తీసుకు వచ్చి బంధించడ మేమిటి? ఆమె ఆరోగ్యాన్ని గూర్చి నిరంతర చింతా భరస్వాంతుడై వుంటూవుండే మానసిక ఆందోళన అనుభవైక వేద్యమేగాని చెప్ప తరమా? అహోరాత్రు లొక్కటే ఆలోచన, ఒక్కటే చింత అనుక్షణమూ యింటి వద్దనుంచి ఎటువంటి మాటవిని పిస్తుందో అన్న ఆందోళన. ఇటువంటి సమయంలో తాను తిరిగి బంధింప బడటంచేత ఎంతగా కుమిలిపోతోందో! ఆరోగ్యం ఏవిధంగా వుంటోందో! బహుశా ఆమెకి అస్ఫురణే వుంటే తప్పకుండా క్రుంగి పోతుంది. సంతతధారగా కన్నీరోడుస్తూ వుంటుంది, ఆరోగ్యం అడుగంటి ఏక్షణానో దుర్వార్త చెవులపడుతుంది. అనుకుంటూ వుంటే ఆయనకి కంటికి కునుకుపట్టడం లేదు.

ఇంటిదగ్గర పరిస్థితులన్నీ సరిగ్గా ఆయన వూహించినట్లేవున్నాయి. అదివరకు కొంచెము నయమనుకొన్న ఆరోగ్యం పూర్తిగా పోయింది. జవహరుగారికి ఆయన యింటి వద్ద పరిస్థితులు దినదినమూ తెలియ బరచేవారు. కొన్నాళ్లకి ఆమె యింకా దుస్థితిలో పడటంచేత యింక తెలియచేయడము మానివేశారు జెయిలు అధికారులు. అందుచేత ఆయనకి ఆందోళన మరీ హెచ్చు అవుతోంది. దినమొక యుగంగా గడుస్తోంది. కంటికి కునుకు రావడమే లేదు, వచ్చినా చెడ్డకలలు, వెర్రికేకలు, ఉలికిపడడాలు, లేచి వెర్రిచూపులు చూడడాలు, అది స్వప్నమని తెలిసిన తర్వాత మళ్ళీ కొంత గుండెదిటవు చేసికొని పరుండడాలు. మళ్ళీడిటో పాపం యేంచేస్తాడు. బంధింపబడ్డాడు. ఒక్కొక్కప్పుడు తనకీ లోకంలో తన భార్యకంటె యేమికావాలి? అనుకొని రాజీనామా యిచ్చి వెళ్ళి ఆమెచెంత వాలుదామా? అనుకోవడమూ, అంతలోనే తెలివి తెచ్చుకొని తాను యింతకాలా

న్నుంచి నిస్వార్థంగా ప్రజాసేవచేసి ధ్యేయం ఒకటికి, ఒకప్పటికల
గలిగి స్వదేశంలోనూ, విదేశాలలోనూ, అఖండ సద్యశము సంపా
దించి, తన దేశమే తనతల్లి తనప్రజలే తన సోదరులు అనుకొని
యింతగా స్వరాజ్యపోరాటం జరుపుతూ, 40కోట్ల ప్రజల విశ్వాసానికి
పాత్రుడై యిప్పుడు తన భార్యచావు బ్రతుకలలో నుందని ఆమె
యందలి ప్రేమ చేత స్వార్థానికి లొంగిపోయి ఇంతటి ఖ్యాతినీ బూడి
దలో పోసిన పన్నీరు చేసెయ్యనా? తనభార్య బ్రతికినా మరణిం
చినా యిందలి ప్రజల విశ్వాసాన్ని పోగొట్టుకొన్నవాడనై పోతానే!
ఇంక బ్రతికినన్నాళ్లు తనను తక్కువకూడా మాననాడదు. పోనీ తాను
వెళ్ళినమాత్రం ఆ పరిస్థితిలో ఆమెని బ్రతికించగలడా? భార్యన్
పోగొట్టుకొని ప్రజాగౌరవాన్ని పోగొట్టుకొని బ్రతుకడం కంటే బల
వంతంగా చావడం మేలు అని యీవిధంగా తలపోసుకొని ఒక
నిశ్చయానికివచ్చి భార్య ఏమైపోయినా సరే ప్రభుత్వానికి
మాత్రం రాసినాను యివ్వను అని అనుకొన్నారు. ప్రభుత్వం
తమకర్తవ్యాన్ని గుర్తించి ఈ సమయంలో విడిచిపెట్టినా మేలే!
పెట్టకపోయినా మేలే ఆ మంచి చెడ్డలు వాళ్లకేగద్యాలి. అని అను
కొని మళ్ళీ మనసును కొంత కుదుట బరచుకొన్నారు. సహజంగా
జవహరు ఎట్టి పరిస్థితిలోనూ గుండె ధైర్యాన్ని చెడగొట్టుకొనేవాడు
కాడు.

ఈవిధంగా ఆయన నైనీ జెయిలుకు వెళ్లి ఒకమాసం గడిచింది.
ఒకనాడు పోలీసు ఆఫీసరొకరువచ్చి జవహరుకి కమలను చూపిం
చడానికి తీసుకువెళ్లారు. అప్పుడాయన జవహరుతో "వారానికి
రెండుసార్లు నీభార్యను చూడకోడానికి వెళ్లవచ్చు" అని చెప్పారు.
అందుకు తనకృతజ్ఞతలు తెలిపాడు జవహరుగారు. కాని అవి మాట
మట్టుకే అనులుజరిపారుకాని క్రియాశూన్యాలు. పాపం! జవహరు

మళ్లీ ఒక నెలరోజులు నిత్యమూ తన్నుఎప్పుడు మళ్లీ తీసుకువెడతారాఅని ప్రతీక్షించి విసిగి, వేసారి, విరక్తి చెందారు. "ఇంక రాజకీయాలతో సంబంధం కలుగచేసుకోనని మాటమాత్రమన్నా జవహరుగారు అంటే ప్రభుత్వం ఆయన శిక్షనంతనీ రద్దుచేసి యింటికి పంపేస్తారట, ఆవిధంగా చేయవలసిందని కొందరు మిత్రుల ద్వారా అల్లారాయబారాలు నడిపారు ప్రభుత్వం. జవహరుగారొక నిశ్చయానికి యిదివరకే వచ్చేరుగా!

ఈవిధంగా సెప్టెంబరు మాసమంతాకూడా గడిచిపోయింది. అక్టోబరు ప్రవేశించింది. మళ్లా ఒకరోజున పోలీసుఆఫీసరు వచ్చి జవహరుగారిని కమలాదేవిని చూచుకోడానికి తీసుకువెళ్లారు. భర్తను చూచుకొని కమల చాలా ఆనందపడింది. ఉత్సాహంగా మాట్లాడాలనుకొంది. కాని అప్పటికే జ్వరంతీవ్రంగావుంది, మాటకూడా లోపలికి పడిపోయింది. అల్లాగవుండే చేతిసంజ్ఞతో ఆయన ముఖాన్ని తనముఖం దగ్గరగా పెట్టించుకొని తన ఊహాలను ఉద్దేశాలను సందేశాలనూ చెప్పింది. మరికొన్ని ఘడియలలోనే జవహరును తిరిగి జయిలుకు తీసుకువెళ్లారు.

తరువాత కమలా నెహ్రూను చికిత్సకోసం" భొవాలీ అనే పట్ణం తీసుకువెళ్లారు. అంతకొకరోజు ముందుగానే జవహరును అక్కడకు తీసుకొనివచ్చారు. ఆనాటి కమల పరిస్థితిని చూచి జవహరు చాలా అధైర్యపడ్డారు. ఇంక మళ్లీ యీజన్మలో ఆమెను చూడనే లేనేమో అని లోలోన చాలా దుఃఖించారు. అయినప్పటికి భర్తగారు యెక్కడ భయంబేలు పడిపోతారోఅని కమల చాలా ఆరోగ్యంగా వున్నట్లు ఉత్సాహంగామాట్లాడారు. కొద్దిగంటల అనంతరం జవహరును ఆల్మోరా తీసుకువెళ్లారు ఆల్మోరా భొవాలీ వెళ్లేమార్గంలోనే వుంది.

ఆల్మోరాజిల్లా జెయిలు కొండశిఖరంమీద వుంది. అందులో జవహరుకు మాంచి విశాలమైన కొట్టులో వుంచారు యాభై యొక్క-అడుగులపొడవు, పదిహేనడుగుల వెడల్పుగలపెద్ద దర్జాయైన హాలుఅది. నేలమాత్రం అక్కడక్కడ చిరుగోతులు పడి కొంత కచ్చాగావుంది. కాని 15కటికీలున్నాయి ఒక దానికీ తలుపులు లేవు. ఇంతహాలుకూఒకటేగుమ్మం. పైకప్పు చాలాపురాతనమైనదవడంచేత పెంకెలూ వాసాలూ చెదలుపట్టి చిటా-పటా - క్రిందరాలుతూ వుంటాయి. ఆ హాలంతటికీ తానొక్కడే ఖైదీఅయినా యింటిపై కప్పులో ఎప్పుడుచూచినా "కిచకిచమంటూ ఎన్నో పిచ్చుకలు గూళ్లుపెట్టకొని కాపురాలు చేస్తూవున్నాయి. వాటిని చూస్తూవుంటే ఆనందంగానే వుండేది. కాని పగలస్తమానము అవినోటకరచుకొని తెచ్చే గడ్డిపరకలూ నార, దూదీ వాటి నోట్లోంచి జారి గదంతా రాలి చిరాకుగా వుంటూవుండేవి.

కిటికీలలో వొక్కదానికి తలుపులులేకపోవడంచేత అహర్నిశ లాగదిలో వాయుదేవుడు స్వేచ్ఛావిహారంచేస్తూ వుండేవాడు. వాన మేఘాలువస్తే వరుణదేవుడుకూడా కరుణించి లోపలప్రవేశించి గదంతా కల్లాపు (కలయంపి) చల్లిపోతూవుండేవాడు. సూర్యభగవానుడుకూడా తనసహస్ర కిరణాలల్లోనూ కొన్నింటిని ఆగదికి పైకప్పు లోంచి ప్రత్యేకం ప్రసాదించుతూవుండేవాడు. ఆకాశంలో ప్రయాణించే మేఘమాలలు గండాలమీద అనంతరూపాలలో నృత్యంచేయ ప్రారంభిస్తే లోచూస్తే కనిపించేటట్లు దర్శనమిచ్చి వెళ్లిపోతూవుండేవి. మొత్తం మీద ఆగది నక్షత్రాలంకారపోవడంచేత ఒకవిధాస్తురంగా. జవహరుగారికి ఆహ్లాదకరంగానే వుండేది ఆయనకు. కనుక భార్యను గురించిన చింత, దిగులూ లేకపోయివుంటే ఆ ప్రకృతి శోభనంతా మనో వుల్లాసంగా ఆస్వాదించేవారు.

ఉదయం 7 గంటలకే ఆయన గది తాళం తీసి సాయంత్రం 5 గంటలకే మళ్లీ బిగిస్తూ వుండేవారు. ఈ లోపున ఆయన తనగదిలోనూ, వరండాలోనూ, దానికి చేరివున్న దొడ్డిలోను యిష్టానుసారంగా తిరుగనిచ్చేవారు. ఆ జెయిలు గోడలపైనుంచి దూరానవుండే ఒక కొండకోన, ఆపైన విశాలమైన నీలాకాశం, దానిలో పయనించే అనంతరూపాలు క్షణక్షణం మార్చుకొంటూ ప్రయాణాణించే మేఘసమూహాలూ అన్నీ ఎంతో సంతోషదాయకంగా వుండేవి, చూడటానికి. కాని, పాపం! అవన్నీ జవహరుగారికి "లంఖణాలలో మునుగుతున్నట్లుగా "అయిపోయాయి, మన స్థిమితం లేక. పాపంతల్లిలాగ ఆ కొండమీదనుంచి వీచే చల్లగాలి ప్రొద్దుగ్రుంకిందంటే మెల్లాగా జోకొట్టి నిద్రపుచ్చేది. అదీలేకపోతే బహుశా ఆయన యీపాటికి పిచ్చివాడై పోవలసిందే ఆ గదిలోను నన్నినాళ్లూ ఆయనకానిద్రే మనశ్శాంతినిచ్చేది. ఎంతసేపటికీ మేలుకోవాలనే అనిపించేది కాదట!

"ఇంటికి యెంత తొందరగా వెళదామా" అని ఆతృత పడుతూవుండేవారు. ఇంతలో బొంబాయి కాంగ్రెసూ, అసెంబ్లీ యెన్నికలూ కూడా అయిపోయాయి. దేశంలో ప్రదేశాలు చల్లబడ్డాయి. ఇంక తనని విడిచిపెట్టేస్తారనే కింవదంతులు పుట్టాయి ఆ శుభలగ్నమెప్పుడువస్తుందా అని నిరీక్షిస్తూ వుండేసమయంలో వినిపించిందొక అపశ్రుతి, అబ్దుల్ గఫ్ఫార్ ఖానును నిర్బంధించారనిన్నీ, మరణశయ్యమీద నున్న తండ్రిగారిని చూడవచ్చిన సుభాసుచంద్రబోసును ఎక్కడికీ యిల్లు కదిలి వెళ్లకూడదనే ఆంక్షలూను. వాటితో ఆయనకు మళ్లీ మనసు విరిగిపోయింది. ఈసమయంలో తనిమీదేమి విరుచుకుపడుతుందో అనిన్నీ, తనను విడిచిపెట్టరేమోననిన్నీ. ప్రభుత్వతత్వాన్ని తలచుకొని చాలా విచారించారు.

ఆల్మోరా జయిల్లో మళ్లీ ఒక మాసం గడిచాక జవహరుగారిని కమలా సందర్శనానికని ఇంకొకసారు తీసుకు వెళ్లారు. అంతట నుంచి మూడేసి వారాలకొక్కొక్కసారు “భోవాలీ” ఆస్పత్రికి వెడుతూవుండేవారు. అప్పటి భారత సెక్రటరీగారైన సర్ సామ్యూయెల్ హోర్ గారు కమలను చూచి రావడానికి వారానికి రెండుమార్లు వెళ్లి వచ్చును అని పదేపదే చెప్పారు. అయినా ఆల్మోరాలోవున్న మూడున్నర మాసాలలోనూ అయిదుసారులు మాత్రమే కమలను చూపించారు పోలీసువారు. అంతమాత్రమైనా చూపించినందుకులకు ప్రభుత్వానికి జవహరుగారు హర్షర్పించారు, కృతజ్ఞతతో ఆ యల్పకాలం సామీప్యములోనూ ఆ భార్యాభర్తల అన్యోన్యప్రేమ తారస్థాయి నందుకొంటూ ఎంతసేపు మాట్లాడుకొన్నా తనివితీరేది కాదు. ఆమెని విడిచిపెట్టి వెళ్లడం యెంతో బాధకరంగా వుండేది. మూడడుగులు ముందుకువేసి తిరిగి వెనక్కి వెళ్లి, మళ్లీ చూసుకొని విధిలేక వెళ్లిపోవారలు. సత్యహరిశ్చంద్ర నాటకంలో, కాలకౌశికుడికి అమ్ముడై ఆయనతో వెళ్లేటప్పుడు వెళ్లలేక, వెళ్లలేక, నాలుగడుగులు ముందుకువెళ్లి వెనక్కి తిరిగిచూచి, అమాంతంగా రెండంగలలో మళ్లీ వెనక్కివచ్చి, భర్తను కౌగిలించుకొని విచారగ్రస్థయైన చంద్రమతిని జ్ఞాపకంచేస్తూ వుండేది, వారి యెడబాటు.

ఆహా! ఆ కీర్తిశేషులైన ముప్పిడిజగ్గరాజుగారి హస్తంలో? చంద్రమతిగా అంత సహజంగా నటించగలరిక? అంతటి ఆంధ్రావని ఆయనకు జోహారులర్పించవలసిందే.

కస్తూరిభాయిగారికి సుస్తీ

గోరుచుట్టుమీద రోకలిపోటన్నట్టు భార్యసంగతి యీ స్థితిగా వుంటూవున్నా పైగా జవహరుతల్లిగారికి గొప్పజబ్బు

చేసిందనీ, పక్షవాతంవచ్చిందనీ, బొంబాయిహాస్పిటలుకు తీసుకు వెళ్లారనీ మహాకదుర్వార్తా! తంతిద్వారా ఈపరిస్థితులలో ఆయన మెల్లావుంటాలో ఆస్థితి వర్ణించగలమా?, అనుభవించినవారికే తెలియాలిగాని పరవారికికూడా అల్లాంటిదురవస్థ పట్టకూడదు. ఆ టెలిగ్రాము జెయిలుసూపర్నెంటుగారిద్వారా వచ్చింది. అందుచేత తల్లిగారికి సమీపంలోవుండేటందుకు ఆయనను బొంబాయిమార్చుతారని అనుకొన్నారు కాని వెంటనే ఆ మహారోగము తిరోగమించడంచేత మార్చలేదు.

ఇంతలో 1935 వ సం॥ ప్రవేశించింది. జనవరికూడా వెళ్ళిపోయింది. ఫెబ్రవరి ప్రవేశించింది వసంతఋతువు ప్రారంభించింది. వసంతఋతువుప్రకృతిని పెండ్లికుమార్తెనులాగ వింతవింతఅలంకరణాలతో ముస్తాబు చేస్తోంది. వసంతుడిపరివారం అందరూ కలకలలాడుతూ, కిలకిలమంటూ పెళ్ళివారిలాగ సందడిచేస్తున్నారు. జవహరుగారికిమాత్రం వేడిహాయినియడంలేదు. విరహులకి చంద్రదర్శనంలాగ, మలయపవనంలాగానున్నా, ఆయన మనస్సు ఎంతసేపూ భోవాలీలోనున్న కమలాదేవిముఖాన్నే చూస్తోంది. దినములు గడచిపోతున్నాయి. వాటి నెంతో భారంతో లెక్కించుకొంటున్నారు. ఈసంవత్సరకాలంలోను జరిగినతన అవస్థలు, మార్పులు ప్రయత్నాలు విఫలాలు, చింతలు బేరీజువేసుకొంటున్నారు. బరువెక్కిన గుండెతోనూ, దీర్ఘమైన నిశ్వాసంతోనున్నా అదియంతా తనయాత్మని పరిశోధించడానికే సర్వేశ్వరునిచే కల్పింపబడ్డాయని సమాధానం చెప్పుకొంటున్నారు.

కమల నిర్యాణం

భోవాలీశానిటోరియంలో కమలానెహ్రూ ఆరోగ్యంఎక్కువగా మెరుగుపడడంలేదని డాక్టర్లుఆమెను జర్మనీశానిటోరియాలకు

పంపించితే గాయాలు [illegible] పంపించాయి [illegible]. ప్రకా[illegible]
1935 మే లో జర్మనీ దేశం నుండి బెహరా రిలీఫు సామగ్రి వారిలోను [illegible]
గొప్ప భూకంపానికి గురైనవానికి పంపించారు. ఈ సమయంలో భారత దేశంలో క్వెట్టాలోనే గొప్ప భూకంపం సంభవించింది. ఇంతకుముందు బీహారు భూకంపాన్ని గురించి వివరాలు తెలపడానికని గాంధీజీకి సాయాలు చేయడానికని జవహరులాలుగారు వెళ్ళి చాలాసదు పాయాలు చేశారు. అంతకంటే కూడా శ్రీ బాబూ రాజేంద్రప్రసాదుగారు ఏమజిల్లానుంచి ఎంతోమంది జనాన్ని కూడా తీసుకొని వెళ్ళి అపారంగా ధనమూ, శ్రమా కూడా దానం చేశారు. కాని, ఈమారు క్వెట్టా భూకంపం సమయానికి జవహరులాలుగారు జైలులో వున్నారు. బయట వున్నా శ్రీ రాజేంద్రప్రసాదుగారికి గాని మరొకరికి గాని గాంధీజీకి గాని ఆ తావులు చూడడానికైనా ప్రభుత్వం పర్మిషను ఇవ్వలేదు. సరిగదా దాన్ని గురించి వివరాలు ప్రకటించిన పాత్రికేయులను కూడా ప్రభుత్వం శిక్షించింది. అంటే వారి హృదయాలు ఎంతటి కఠినాత్వంతో [illegible] నిండినవో తెలుసుకోవచ్చునా [illegible] దే!

బ్రిటిషువారి సామ్రాజ్యమంతా సైనిక ప్రభావంతోను, పోలీసుల ధాటీతోటీ పాలింపబడేది. అసెంబ్లీలలోనూ, నాగరిక ప్రభుత్వంలోనూ, సరిహద్దుల కాపలాలలోను, [illegible] బుల ప్రయోగాలలోనూ, ఒక టుమిటి మాటాడితే అంతా పోలీసు దర్పో, సైనిక దర్పో జరిగేవలసింది. పోలీసువారు కూడా లేనిదే [illegible] వాహ్యాళికి కూడా వెళ్ళలేరు. ప్రయాణంలో [illegible] నిరంతరమూ అనుసరించేతోను, బెదురుకుంటూ [illegible] దినాలకి చాలు సైనికులు, పోలీసులు సేశరక్షణ, ప్రజారక్షణకి ఉయితే ఆసరమే కాని పంకబెదిరించ్యానికి ఒక సామంత్రమా? ఇంతగా పోలీసుల లాఠీ చార్జీలతో ని జీవయే దేశమూ నివాసయోగ్యము కాదు. ఎదుటివాని

యందు దౌర్జన్యమో విరోధమో వున్నప్పుడు పోలీసుచర్య అవసరము కాని మామూలుగా అన్నింటికీ పోలీసు చర్య లేనా? ఆవిధంగా అన్యాయంగా అనవసరంగా పోలీసు చర్యలు నడిపించుతూవుంటే ప్రభుత్వానికి మాత్రం ఏమాత్రం గౌరవమర్యాదలుంటాయి. బ్రిటిషు ప్రభుత్వానికి కావలసినది గౌరవమర్యాదలు కావు. ధనము! ధనాశ పీడించేదానికి [illegible] భయంతప్ప ఇంకేమీ కనిపించదు. ఒకవేళ బ్రిటిషు ప్రభుత్వము [illegible] పోతుగాండ్ర [illegible] ర్యాలు చూపించుకొంటున్నా [illegible] నిర్బంధ శాసనాలు సాధిస్తూనేవుంది. ధనాశాపిశాచి [illegible] లోకమంతా శత్రువులుగానే కనిపిస్తారు. ఈ దేశంలోని బ్రిటిషుప్రభుత్వం ప్రజలతో [illegible] ఎప్పుడూ పోరాడుతూనే వున్నట్టుంటాడు.

క్రీ॥శ॥ 1935 సంవత్సరము సెప్టెంబరు మాసం ప్రవేశించిన [illegible] అకస్మాత్తుగా జవహరులాలు గారిని నిర్బంధముక్తిగా విడుదలచేసి తమ సతీమణికి సేవచేసు కోవడానికని విడిచిపెట్టారు, [illegible] ఆమె ఆరోగ్యం పూర్తిగా [illegible] ప్రభుత్వానికి వ్రాస్తే, ప్రభుత్వం [illegible] తెలియబరచారు, ఆయన్ని బేషరతుగా [illegible] వదిలిపెట్టవలసిన దని. ఆవార్త వినేసరికి జవహరుగారి [illegible] పోయిన [illegible] కానిపాపం! కొలది సేపటిలోనే ఆయన [illegible] గుండె [illegible] చేసుకొని [illegible] విమానంమీద బయలుదేరి [illegible] 9 వ తేదీని జర్మనీలోని బేడెన్ వీలరు [illegible] భార్యను కలుసుకొన్నారు. అప్పటికింకా ఆమె పూర్తిగా [illegible] తెలివిగానే వున్నారు. భర్తగారిని చూచుకొని బ్రహ్మానంద పడ్డారు.

భర్తగారు వచ్చి దగ్గర వుంటూగా ప్రేమను చల్లిస్తూ, ఆయన శుశ్రూష పూర్తిగా రక్షా చేశారు విచారించేగా ఆమె చాలా వుత్సాహం చూపిస్తున్న దినము కొంచెము కొంచెము మెరుగుపడుతూ వుంది. ఆమె జబ్బు క్షయవ్యాధి కావడం చేత అది ఊపిరితిత్తులను పూర్తిగా తిని వేసింది. అందుచేత విశేషంగా మార్పు లేక పోయింది. జవహారు గారు నిత్యమూ ఉదయాస్తమానాలు శానిటోరియానికి వెళ్లి కమలగారి వద్దనే వుంటూ, రామాయణ భాగవతాలు, పురాణాలు, అన్న పానాలు, ఔషధాలు స్వయంగా అందిస్తూ, సంతోషమైన మాటలు చెప్పుతూ ఆమె ప్రక్కనే వుండేవారు. అప్పటికే స్విట్జర్ లాండులో చదువుకొంటూవుండే వారి పుత్రిక ఇందిరను సెలవులు శలవు పెట్టించి తెప్పించి తల్లి వద్ద వుంచేవారు.

మందుల ప్రభావం వల్లనో, భర్త, కుమార్తె యిద్దరు దగ్గర వుండడము వల్లనో కమలాదేవి ఆరోగ్యం విషమపరిస్థితి నుంచి దాటి కొంచెం జీవితాశ కలిగించింది నాలుగు వారాలకూ. ఆ శానిటోరి యంలోనే అదే వ్యాధితో బాధపడుతూ ఇంతగా చనిపోకుండా తిరుగుతూ వుండే ఒక పిల్లవాడుండేవాడు. ఆ బాలుడెప్పుడూ కమలమ్మ గారి గదిలోకి వస్తే వాడి మాటలు, ఆటపాటలు చూచి ఒక విధమైన మాతృప్రేమ పెట్టుకొంది వాడిమీద. ఆనాటినుంచి నిత్యమూ ఆ కుర్రవాడు కమల గదిలోకి వస్తూ ఆమెకు ఆనందాన్నిస్తూ వుండేవాడు. కమల షికారుకు వెళ్ళినప్పుడు కూడా వాడామెని విడిచిపెట్టేవాడు కాడు.

ఒకనాటి రాత్రి ఆ కుర్రవాడు అకస్మాత్తుగా చనిపోయాడు. వాడు మర్నాడు తన వెంట రాలేదు. కారణమడిగింది. ఏదో మిష పెట్టి ఎక్కడికో వెళ్లాడనిన్ని కొన్నాళ్లవరకూ రాడనిన్ని యథార్థాన్ని మరుగుపెట్టి చెప్పారు కమలాదేవికి. కొద్దిరోజులలోనే ఆ కుర్రవాని

మరణవార్త యెల్లా తెలిసిందో కమలమ్మగారి చెవినిబడింది, అంతే! ఆమె ఒక్క దీర్ఘ నిశ్వాసంవిడిచింది. ఆనాటినుంచె ఆమె ఆరోగ్యం దిగజారిపో నారంభించిది.

జవహారులాలుగారు జర్మనీలో వుంటూవుండగానే హిందూ దేశంలో అఖిలభారత కాంగ్రెస్ సభ ఏర్పాటైంది. దానికి యీనూరు జవహారును ప్రెసిడెంటుగా ఎన్నుకొన్నారు. ఆయనకిది రెండవసారి యెన్నిక ఆపదవికి. ఆయన ఏప్రెల్ మాసంలో హిందూ దేశంవచ్చి పదవీ స్వీకరణ చెయ్యాలి. ఈసుభవార్త కమలకు తెలిసింది. జవహారుగారు ఆపదవికి మరొకరిని చూచుకొమ్మని రాజీనామా యిచ్చేస్తానన్నారు. కమల "అల్లావద్దు. వెళ్ళండి" అని ధైర్యం చెప్పింది.

జర్మని శానిటోరియంలో ఆసుగ్రవాని మరణవార్త మూలంగా అమె ఆరోగ్యంనానాటికి క్షీణిస్తూవుండడము వల్ల ఆమెని మరొక తావుకు మారుస్తే బాగుంటుందని ఆలోచించి, ఇంతకంటెకూడా వాతావరణం బాగుంటుందని స్విట్జర్లాండులోని "లౌసాన్" అనే ప్రాల్లోవుండే శానిటోరియానికి మార్చారు. అక్కడ ఆమెకిచాలా ప్రోత్సాహంగానే వుంది.

జవహారుగారిని స్వదేశానికి తిరిగిరమ్మని ఇక్కడనుంచియెన్నో ప్రత్రికలూ, కేబులున్నూ వెళుతూవుండేవి జవహారుగారికి. అటువంటి పరిస్థితిలో వున్నభార్యను విడిచిపెట్టి వెళ్ళడానికి ఆయనకి కాళ్ళాడలేదు. అయినా ఎందుకైనా మంచిదని డాక్టరుగారితో సంప్రదించారు జవహారు. డాక్టరుగారు ఆమెప్రాణానికేమీభంగం లేదనిన్ని సుఖంగా దేశం వెళ్ళి పనులుపూర్తిచేసుకొని రావచ్చుననీ చెప్పారు. ఆమె [illegible], శ్రీమతికమలా నెహ్రూ కూడా వెళ్ళి రావలసినదని ధైర్యం చెప్పడము చేతనూ జవహారుగారు హిందూ దేశంరావ

గానికే నిశ్చయం చేసుకొన్నారు. విమానం టిక్కెట్టు కూడా కొనేసు కొన్నారు. ఇంకేముంది ఆయన విమానానికి ప్రయాణం మర్నాడనగా సాయంత్రం నిశ్చలంగా మొగం వేసింది. కమలా జీవి. గందుమూలుపరాసాలలో చిక్కి సమయం చక్కెట్టుగా చేపచ్చి నేత్రాని మన్ని ఆమెకు ధైర్యం చెప్పారు. ఇంకా నాలుగు రోజుల్లో విమానం యొక్క తారనగా శాస్త్రులుగారు ఆమెను పరీక్షించి జవహర్ గారిని తన ప్రయాణం వాయిదా వేసుకోవలసిందని చెప్పారు.

అంతే యింక జవహర్ ప్రయాణం మానుకొన్నారు. సంతృప్తి దేశానికి కేబులు ద్వారా తెలియ చేశారు. ఆమసతీమణి వుంటూ వుంటూ అనే సందిగ్ధంలో వున్న కానీ ఆరోగ్యయలు దేహం లేదని. మారిపోతున్న రోగలక్షణాలు కనిపించినా మారిపోయినా ఆమె యింక మనసులో లేదు. పరామాటలు కూడా ప్రారంభించారు. అస్త మానమూ ఆ గదిలోకి క్రొత్తమనిషి ఎవరో వచ్చారనిన్ని, తనను రమ్మనమంటున్నారనీ అంటూనావుండేది. ఆమె క్షణం గదిని విడువ కుండగా జవహర్‌గారు వింటూ నేవున్నారు. గదిలోకి క్రొత్తవా రెవ్వరూ రావటమే లేదు. ఆమెమాటల కర్థమేమిటో. అదియింతా ఈలోకానికి ఆలోకానికి సంధి. అంతే 1936వ.సం॥ ఫిబ్రవరి28వ. తారీఖు ఉదయం శ్రీమతి కమలా నెహ్రూ శాశ్వతంగా యీలోకాన్ని విడిచింది. (కానిగ్రంథాలలో ఆమెమరణ సమయానికి జవహర్ లాలుగారు యింకా విమాన ప్రయాణంలోనే వున్నారన్నారు. భారతదేశాన్ని విడిచి ఆమెను జర్మనీ శానిటోరియానికి సాగనంపే టప్పుడు మాటయిచ్చినవే కనిపించినా, మరణసమ యానికి ఆ మకుటేక పోయారనిన్ని, శ్రీమతి కమలాదేవి1936 ఫిబ్రవరి 28వ తేదీ అనిన్ని వ్రాయబడివున్నాయి. సమయానికి మాత్రం యుందిరి, భర్త జవహర్‌లాలుగారు దగ్గరనేవున్నారు ఆమె అంత్య క్రియలు "లౌసాన్" శానిటోరియంలో జరిపి జవహర్‌గారు ఆమె

అస్థికలనూ, చితాభస్మాన్నీ ఒక పాత్రలో భద్రపరచి స్వదేశానికి తీసుకొనివచ్చారు–వానిలో కొన్నింటిని మన దేశానికి వస్తూనేప్రయాగలో గంగా యమునా సరస్వతీనదుల సంగమస్థానమైన త్రివేణీసంగమంలో నిమజ్జనం కావించారు.

తన సతీతిలకమైన కమలను గురించి పలువిధాల తలచుకు తలచుకు వాపోయారు. ఆమె ప్రేమకీ, పాతివ్రత్యానికీ,పత్యనుకూల వర్తనకీ ఎంతగానో స్తుతించారు. ఆమె ఆదర్శ గృహిణి. ఒకప్పుడు కలకత్తావారంటుపైన అరెస్టు అయ్యేసమయానికి ఆ దంపతులు అలహాబాదు ఆనందభవనంలో వున్నారు. కబురు తీసుకువెళ్లడానికి పోలీసువారి కారువచ్చింది. జెయిల్లో ఆయనకు కావలసివచ్చే బట్టలు తీసియిస్తామని ఆమె మేడమీద కెళ్లారు జవహరుకూడా ఆమననుసరించి గదిలోనికి వెళ్లి జైలుకు వెళ్లడానికి ఆమె శెలవునూ ఆశీస్సునూ కోరారు.అప్పుడామె ఆయనను అమాంతగా కౌగలించుకొని చంటిపిల్లలాగ ''ఏడ్చారు''మని వ్రాశారట. అంతకుముందు జవహరుగారు జెయిలుకు 5,6పర్యాయములు వెళ్లినా వెళ్లారు సుఖంగా రానూవచ్చారు. ఆనాడు ఆమె మనస్సులో యేమి అనుమానం వచ్చిందో యేమోగాని, భరించలేక పోయారు. దుఃఖంఆపలేక పోయారు. దానితో ఆయనకుకూడా గుండె ద్రవించిందికళ్లు చెమర్చాయి, గొంతు డగ్గుత్తిక పడింది. ఎల్లాగో మనసాపుకనుక తర్వాత తేరుకొని ఆమెకు ధైర్యంచెప్పి సంతృప్తిపరచి, ఆశీస్సునందుకొని మరీవెళ్లారు. ఆ సంఘటన జవహరుగారు ఎప్పటికీ మరచిపోలేదు. తనతోడిదే లోకమనుకొన్న ఆ పతివ్రత ప్రేమానురాగాలకి ప్రతిఫలంగా ఆమెను సుఖపెట్టలేకపోయానే అని చాలా దుఃఖించారు. ఆమె పేరు శాశ్వతం చేయాలని అనుకొన్నారు. అల్మోరా జెయిల్లో తాను వ్రాసిన ''ఆత్మకథ'' అనే గ్రంధాన్ని ఆమెకు అంకితం చేశారు. ''నన్ను విడిచిపోయిన కమలకు''అని. ఆ గ్రంథాన్ని పెద్దపెద్దలంతాచూచి అటువంటి ఉద్గ్రంధం మన దేశానికే

ఆదర్శం అని శ్లాఘించారు. అనేకమంది ఆంగ్లేయులుకూడా చదివి అద్భుతపడిపోయారు జవహరుగారి రచనాపటిమకు.

మనో వైకల్యం

సతీవియోగ దుఃఖభారంతో జవహరులాలుగారు 1936 వ మార్చి నెలలో స్వదేశానికి చేరుకొన్నారు. కాని ఆయన హృదయం తేరుకోలేదు. తన జీవితాశలన్నీ యెవరిలో నిల్పుకొన్నాడో ఆ సతీమణి, ఆనందమయి, తనను విడిచి ముందుగా పరలోకానికి వెళ్ళిపోయిందని ఆయన మనస్సు నీరసమైపోయింది. ఎక్కడికి వెళ్ళినా శాంతిలేదు. ఎవరెంతగానో నచ్చచెప్పినా [illegible]. కమలాదేవి మృతికి స్వదేశీయులు విదేశీయులుకూడా కష్టంలో [illegible] సాను భూతి, ఓదార్పు వర్తమానాలు వ్రాశారు. వారందరికీ [illegible] కృతజ్ఞతలు ప్రకటించారు. "స్వదేశీయులు, విదేశీయులు [illegible] నాపట్ల [illegible] వ్యక్తిగతంగా [illegible] నా భావాలు ప్రకటించలేకపోయినా [illegible] గుర్తుంచుకుంటాను. వీరందరికీ నా ధన్యవాదాలు" అని మాత్రమే ప్రకటించారు.

జవహరుగారు యూరప్పులో వుండగానే ఆయనను లక్నోలో జరిగిన మహాసభలో అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షునిగా మళ్ళా యేకగ్రీవంగా యెన్నుకొన్నారు. ఆమాట వినడమే తడవుగా ఆయన చాలా కంగారు పడ్డారు. ఇప్పటికింకా కమల [illegible]. అప్పటికి యేకారణాచేతనో, [illegible] సమాధానమిచ్చారు కాని, ఈ [illegible] ఆయనకు మనోవైకల్యం కలిగించింది. [illegible] గానూకూడా ఆయన చాలా అలసి, విసిగిపోయారు [illegible] స్వదేశానికి వస్తూనే తన పరిస్థితిని వివరిస్తూ "[illegible] పసిపిల్లవాడు తల్లివొడిలో పడుకొని [illegible] ఒడిలోకొన్నాళ్లు నిద్రపోయి విశ్రాంతి తీసుకోవాలని [illegible]. అంతేగాని యిప్పట్లో అధ్యక్షపదవిని చక్కబెట్టేటంతటి నాకు శక్తిలేదు

నా దేహంలో నరనరమూ శోషించింది. సొమ్మసిల్లింది అని చెప్పారు. అ.భా.కాం. అధ్యక్షపదవికి జవహరుగారికంటె సమర్థులు లభించక పోవడంవల్ల ఆయన రాజీనామా తిరస్కరించబడి మీటింగు కొద్ది కాలము వాయిదా వేయబడింది.

అంతట సతీవియోగవ్యధని మరవడానికి, అథవా ఉపశమించు కోవడానికని కొంతకాలం కలకత్తాలో విశ్వకవి రవీంద్రనాథ ఠాగూరుగారివద్దనుండాలని శాంతినికేతనానికి వెళ్ళారు. అక్కడ ఆయన చెప్పిన అమూల్యమైన బోధనలు చక్కగావిన్నారు, నచ్చాయి సలహాలన్నీ శిరసావహించారు.

ఎన్నికలలో దిగ్విజయం

అక్కడనుంచి (కలకత్తానుంచి) తిరిగివచ్చి జవహరుల్ మళ్ళీ రాజకీయరంగాన్ని అవలోకించారు. అంతాఅయోమయంగావుంది. జాతీయరంగంలో యె[illegible]ంచినా అంతానిరాశానిస్పృహాలతో చప్పబడిపోయివుంది. గాంధీజీ తన ఆశ్రమంలో ముక్కుమూసుకు తపస్సు చేస్తున్నారు, కాంగ్రెస్ వర్కింగుకమిటీ అధికారాన్నంతని తన గుప్పెట్లోపెట్టుకు కూర్చుంది. ఈవర్గమంటే నెహ్రూజీకి మొప్పుకు తలకాయమంటే. ఇంక దేశంలోని సోషలిస్టు లంతా యేకమై యిదేసమయమనుకొని కాంగ్రెసులో యువకవర్గాన్ని నిర్మించారు. జవహరుగారినికూడా తమతో యేకము కమ్మన్నారు. అదియెంత మాత్రమూ తనకునచ్చకపోవడముచేత అందులోచేరడానికి ఆయన నిరాకరించారు. ఇల్లాంటిసందిగ్ధావస్థలో తాను సోషలిస్టులతో యేకమైతే గాంధీగారుచెప్పకుండా యిరకాటంలో పడతారు, ఆయనకూ తనకూ యెన్ని భేదాభిప్రాయాలున్నా ఆయనను వ్యతిరే కించడము యెన్నడూ జవహరుకు వచ్చదు. గాంధీనాయకత్వములో

[illegible] సంపూర్ణ విశ్వాసముంది. గాంధీ నాయకత్వం లేని పక్షంలో తాను అధ్యక్షపదవికి ఎన్నికయ్యేవాడు కానని కూడా. ఆయన పైకి కాంగ్రెసులో ఏమీ ఐక్యం లేనట్టు నటిస్తూవున్నా అంతర్యంలో అంతా ఆయన సలహాయే. ఆయన సహకారంవల్లనే మిగతా వాళ్ళవల్ల మెప్పించినా ఒక గడ్డిపరక కదలదు. ముడివడదు. ఈ వాస్తవ సత్యాలన్నీ కార్యకర్తలకు తెలిసినవే. అదిన్నిగాక కాంగ్రెస్ సంస్థ ఎంత బలం లేని దైనప్పటికీ స్వరాజ్యం రాదు పోరాటమూ జరగదు. సర్దార్ వల్ల [illegible]. గాంధీ గారి [illegible], [illegible] [illegible] కూడా నెహ్రూగారి భావాలు నచ్చక పోయినా గాంధీగారి మూలంగా వారంతా కూడా సహ[illegible] [illegible]దికాదు. గాంధీగారికి తెలుసు జవహర్‌లాలువంటి సమర్థుడింకొకడు లేడని.

అందుచేతనే అనగా గాంధీగారికి తనమీదగల ప్రేమ చేతనూ, ప్రజానీకానికి తనమీదవున్న విశ్వాసం చేతనూ యీమారు తానుమళ్ళీ కాంగ్రెసును బాగా సమరసన్నద్ధం చేసి బాగా పటిష్ఠ చేయాలని సంకల్పించుకొన్నాడు. అందుకు అ. భా. కాం. సభకి అధ్యక్షులుగా వుంటేనే సాధ్యమవుతుందికాని, పైనుండి మోపిదోర్లు [illegible]నాలాభం లేదని అధ్యక్షత్వం వహించడానికి సమ్మతించారు. లక్నోలో జరిగిన అ. భా. కాం. మహాసభ జరిగిన రోజుల్లో జవహరు గారు స్విట్జర్లాండులో వుండిపోయారు కమలచికిత్సకోసము వెళ్ళి. అయినా యిప్పుడు మళ్ళీ కాంగ్రెసును పటిష్ఠం చేయడానికని చాలా తాపత్రయపడ్డారు. అందుకు గాంధీగారుకూడా సమ్మతించి [illegible] వహించడానికి తన శ్యామ నెహ్రూ ఒక్కడే సమర్థుడని ఆయన [illegible]ను బలపరచారు.

ఇప్పుడు 1935 నాటి భారత ప్రభుత్వ చట్టాన్ని తమ సమస్త శక్తిసామర్థ్యాలూ వినియోగించి ప్రజలందరినీ శాఖలన్నింటనీ

యేకంచేసి తీవ్రంగాయెదిరించి నిలబడడమే తమకర్తవ్యమని నెహ్రూచెప్పారు. ఆమాటని కాంగ్రెస్ యేనాడో చెప్పిందికాని ప్రజలుఒక్కొక్కవుద్యమాన్నినడిపి సకలకష్టాలూపడి అలసిపోయి నప్పుడల్లా కొన్నాళ్ళువిశ్రాంతికోసం విరామాన్నికల్పిస్తూవుంటారు. ఏనోప్రభుత్వంతో పోరాడనక్కరలేని చిన్నచిన్నయుద్యమాలని నడుపుతూ, శాసనధిక్కారాలని నడలిస్తూను. "అల్లానల్లకాదు. నిర్విరామంగా విజయంచేకూరేదాకా యేకథాటీని ఒకఉద్యమాన్ని నడపకపోతే ప్రజలలో చైతన్యమూ, ఉద్రేకము చప్పబడిపోతాయి. మళ్ళీప్రజలలో వుద్రేకాన్ని రేగించాలిఅంటే పునఃప్రయత్నమూ కాలహరణమూ అవుతుందంటారు జనహరు. వీరిద్దరిమధ్య ముఖ్యమైన భేదాభిప్రాయ మిదే.

ప్రభుత్వంవారు కూడా గూఢముగా తమసామ్రాజ్యవాదిఆధిపత్యాన్ని మరింత పటిష్టంచేసి భారతీయులని మరింతగా కొల్లగొట్టాలనిన్నీ ఆలోచనలుగా క్రొత్తబానిసచట్టాన్ని ఏర్పాటుచేసింది. ప్రభుత్వంయొక్క యీక్రొత్తచట్టంవల్ల మనకి రాష్ట్రీయ పరిపాలనాధికారాలు కొన్నిన్నీ కేంద్రంలో ఫెడరల్ శాసనసభ్యత్వాలు కొన్నిన్నీ కలిగించారు. ఇంకొక క్రొత్తయెత్తు దీనివల్ల మనవారికి కేంద్రప్రభుత్వంలో బహుపరిమితమైన అధికారాలు మాత్రమేఆమోదించబడ్డాయి. అవిబాహ్య దృష్టితో చూస్తే మనకిస్వర్గాన్ని అరచేతిలోపెట్టినట్లు గోచరిస్తుంది. సూక్ష్మంగాచూస్తే సవతితల్లిపెట్టు. ఇదిమనజాతీయోద్యమానికి సవాలుగా తయారుచేశారు, వారిబుద్ధికుశలతనంతా వినియోగించి.

ఈక్రొత్తచట్టాన్ని వెంటనే ఊబిలో ఊరత్రొక్కకపోతే మనలోనుంచే మనకి వ్యతిరేకశక్తులు చెలరేగేటట్లు కనిపించింది జవహరుగారికి. అందుచేత ఇటుజాతీయ వ్యవహారలలోనూ,అటు

విదేశ వ్యవహారాలలోనూ కూడా అంతర్జాతీయంగా పనిచేయవలసి వుందని గ్రహించారు. అందుకు భారతదేశానికి సరియైన సారధ్యం వహించవలెనని జవహరు యొక్క ఆకాంక్షగా పేర్కొన్నారు. అందుచేత ఈసంవత్సరం జరిగే ఫైజ్‌పూరు కాంగ్రెస్ మహాసభకు కూడా జవహరుగారే అధ్యక్షులుగా వుండడానికి నిశ్చయింపబడ్డారు. ఈ కారణంవల్ల తమ ఆశయాలను ప్రజలలో బలిష్ఠం చేయడానికిగాను నాలుగుమాసాలలో హిందూదేశంలో నాల్గువేలమైళ్ళ దూరం ప్రయాణంచేసి నిత్యమూ దినానికి పదేసి పదిహేను ప్రసంగాల చొప్పున ఉపన్యాసాలిచ్చుకొంటూ పర్యటించారు, ఎక్కడెక్కడ ఏ ప్రయాణసాధన మనుకూలంగావుంటే అక్కడ ఆ సాధనాలనే ఉపయోగించారు, రైలు, విమానం, బస్సు, జట్కా, ఒంటెద్దుబండి, ఏనుగు, ఒంటె, ఇవేమీ లేకపోతే కాలినడకనుగూడా కొన్నిచోట్ల పయనించవలసి వచ్చేది.

ఒకప్పుడాయన ఆవిధంగా విమానంమీద వెళుతూ వుండగా తమ విమానంలో పెట్రోలు నిండుకోవడంవల్ల మార్గమధ్యంలో గోవాలో వాలవలసి తలంపుగా క్రిందకి దిగవలసివచ్చింది ఆ విమానం. అందులో జవహరులాల్ పండితులున్నారని తెలిసి జనం తండోపతండాలుగా మూగారు ఆయన దర్శనం చేసుకొందామని. జవహరుగారు ప్లాటుఫారంమీద పచారుచేస్తూవుండగా ఒక అమ్మాయి ఒక పూలదండ తెచ్చి ఆయన మెడలో అలంకరించి ఒక ఉత్తరాన్ని ఆయనచేతిలో పెట్టి నమస్కరించింది. జవహరు దానిని చదువుకోబోతూవుండగా పోర్చుగీసు అధికారి ఒకాయన చూసుకొని ఆయనదగ్గరికి వచ్చి దాన్ని చదవడానికి వీల్లేదని గద్దించాడు. అందుకు జవహరు, ఇది నా సొత్తు నేను చదివి తీరుతాను. నాకు చదువవచ్చును. నీ వెవ్వడవు నా సొత్తు హరించడానికి అని దాన్ని సాంతంగా చదువుకొని ముక్కలుముక్కలుగా చింపి పారవేశారు. పైగా ఆయన అ యధికారితో రూక్షంగా

వొక్క శపథ వాక్యం అన్నారు "నేను ఈ గోవారాష్ట్రం స్వతంత్ర మైనతర్వాతనే మళ్లీ వస్తాను." అని. ఆ విధంగా అన్న 27సంవత్స రాలకిగాని గోవా స్వాతంత్ర దేశంకాలేదు. ఆయనకూడాఅంతవరకూ మళ్ళ గోవారాష్ట్రాన్ని త్రొక్కి చూడనూలేదు. ఎంత సిద్ధి సంకల్పుడో! 1963లో గోవా స్వతంత్ర దేశమయ్యాక భారతి ప్రధానమంత్రిగా దాన్ని చూడడానికి వెళ్లారు. కాని అప్పుడు ఆ పోర్చుగీసు అధికారికనిపించలేదు, ఆఅమ్మాయికనిపించలేదు.అయి నప్పటికీ ఆ వెనుకటి సంఘటనని జవహరు మరిచిపోలేదు. తమ ప్రస న్యాసంలో ఆసంగతిని అనేక వేల జనసమూహంలో వుద్ఘాటించారు

ఈ పర్యాయం జవహరుగారు క్రొత్తగా యేర్పరచుకొన్న కార్యవర్గంలో నల్గురు మితవాదులని తగ్గించి వారి స్థానాలలో నలు గురు సోషలిస్టు భావాలు కలవారిని యేర్పాటు చేసుకొన్నారు. మరున్ని 1936 జూలైలో కాంగ్రెస్ నాయకులలో ఆరుగురు రాజీ నామా లిచ్చి తమ సభ్యత్వాలనుండి విరమించారు. ఆ రాజీనామా అర్జీలో వారీక్రిందివిధంగా కారణం వ్రాసుకొన్నారు.

"కాంగ్రెస అధ్యక్షులు కాంగ్రెస్ కార్యవర్గంలోసోషలిజాన్ని గురించి ఎక్కువ ఆప్యాయతతో ప్రచారంచేస్తూ వుండడంవల్లను, అది దేశప్రయోజనాలకి హానికరమనిన్నీ, ప్రస్తుత మన జాతీయస్వా తంత్ర్యసమరానికిఅగ్గుతగులుతుందనిన్నీ,యీనాడుభారతజాతిముందు అధ్యక్షులకి తక్షణకర్తవ్యాలని తోచిన వాటిని ప్రచారం చేస్తే వైఖరి చాల ప్రమాదకరమనిన్నీ అనితోచి మేము మాకంయిష్టం కాని పద్ధతులని ప్రచారాలు చేయలేక కాంగ్రెస సంస్థలోనుండే తప్పుకోవాలని తోచి యీ రాజీనామాపత్రం దాఖలు చేసుకొ న్నాము." అని వ్రాశారు.

గాంధీజీ ఆసంగతి తెలిసుకొని ఇటువంటి క్లిష్టసమయాలలో త్రికరణ శుద్ధిగా కాంగ్రెస్‌వాదులైన ఆ సోదరులు యిందులోంచి

[illegible] ప్ర[illegible] లో వేసిన [illegible]కే మారి వస్తుందని వారిని [illegible]చి [illegible] హింస [illegible] చేసి వారి [illegible]లను ఉపసంహరింప [illegible] నెల్లింగ్ [illegible]శారు. ఈ [illegible]కాల వల్ల జవహరుగారు [illegible] త్వానికి రాజీనామా ఇవ్వ [illegible] పోవాలనుకున్నారు. అప్పుడు [illegible] గాంధీగారు కలుగజేసుకొని "ఇంటిసెట్లు లంకకు వేటాడ్న సామెత [illegible]శదంగా బోధించి రాజీ దాఖలు చేయకుండా ఆపారు. ఈ మారు ఆ మితవాద నాయకులని కూడా తిరిగి నిలిపి అందరి సంతోషమనస్కులుగా చేశారు గాంధీ. నాయకులందరూ కూడా జవహరును [illegible] వారికన్న సాధ్యం కాదని ఋజువు చేసుకున్నారు.

ఫైజుపూరులో కాంగ్రెస్ సభ జరిగినప్పుడు బ్రహ్మాండముగా. దాన్ని జవహరుగారు [illegible] ప్రతిష్ఠా[illegible]. ఆ సభలో జవహరు గారిచ్చే ప్రసంగాలకి లక్షలాది ప్రజలు సమూహాలుగా [illegible] కరతాళధ్వనులు చేస్తుంటే భూనభోంతరాళాలు మారుమ్రోగి పోయాయి. ఆ మహాజన సముద్రాన్ని చూచి, వారి అనంతర [illegible] జవహరు గొప్పగా ఉప్పొంగిపోయారు. ఆయనలో ఏదో మహత్తరమైన అద్భుతశక్తి ప్రవేశించింది. దానితో ఆయన మైమరచి అమృతోపమానమైన వాక్ప్రవాహాన్ని విరజల్లివేశారు. "గాంధీ [illegible] భారత హృదయాన్ని చూరగొన్నవాడు నెహ్రూ ఒక్కడే" అని ప్రజల [illegible] వేవిధాల ప్రశంసించారు.

1935వ సం. చట్టం ప్రకారం అన్ని రాష్ట్రాల శాసనసభల ఎన్నికలలోను కాంగ్రెస్సువారు పోటీచేసి తీరాలని ఫైజుపూర్ కాంగ్రెస్ మహాసభలో తీర్మానించబడింది. అవిశ్రాంతంగా అన్ని రాష్ట్రాలలోను జవహరు ప్రచారం ఘట్టిగా చేశారు. 1937వ జనవరి, ఫిబ్రవరులలో ఎన్నికలు జరిగాయి. అనేక చోట్ల కాంగ్రెస్సుకు అఖండవిజ

యం లభించింది. ఈమారు కాంగ్రెస్ ప్రభుత్వపక్షీయులను దిగ్విజయంగా జయించి మంత్రిపదవులలనెక్కించారు. ఈపర్యాయం దేశ పరిపాలన విషయంలో రాష్ట్రగవర్నరుల ఐక్యం ఏంతమాత్రమూ వుండదని ప్రభుత్వంహామీఇచ్చిన పిదపనే మనవారు మంత్రి పదవులలో ప్రవేశించారు. వెంటనే రాజకీయ ఖైదీలనందరినీ విడుదల చేయించేశారు. కాంగ్రెస్ వారు పోటీచేసిన 1161స్థానాలలోనూ 711స్థానాలని కాంగ్రెస్ గెల్చుకొన్నది. ఎనిమిది రాష్ట్రాలలోని శాసన సభలలో కాంగ్రెస్ మెజారిటీ లభించింది. అదిఅంతా ఒక్క యేకైక వ్యక్తి జవహరులాల్ నెహ్రూ కృషిఫలంగాక మరేమిటి!

కళత్ర వియోగవ్యథ నుండి జవహరు యించుమించుగా తేరుకొంటూవుండేసమయంలో తల్లి స్వరూపరాణిగారికి వ్యాధి తిరుగబెట్టినది. ఈ రెండుసంవత్సరాలకాలము జవహరుగారు ఏదోఒక విధంగా రాజకీయరంగాలలో నిమగ్నులై సతీవియోగ దుఃఖాన్ని మరచిపోవచ్చారు. ఇల్లుపట్టకుండగా యిష్టానుసారంగా దేశంఅంతా తిరిగి జాతీయోద్యమాన్ని పునఃప్రతిష్ఠ నిస్తూవున్నారు.

అంతట కొంతవిశ్రాంతికోసమని1937లో జవహరుగారు బర్మా, మలయా, ఇండోనేషియా దేశాలు పర్యటించారు. ఆయా దేశాలలో వుండే జాతియోద్యమాలు యేవిధంగావున్నాయో పూర్తిగా తెలుసుకొన్నారు. తిరిగివచ్చి మన దేశంలో లూధియానాలో జరిగిన జమీందారీప్రజల మహాసభకు అధ్యక్ష పీఠాన్ని అలంకరించారు వారందరకి తమ అమూల్యమైన సలహాలు యిచ్చారు. బరోడా, తిరువాంకూరు, మైసూరు సంస్థానాలు తప్ప మిగతా అన్ని సంస్థానాల ప్రజలు తిండికీ గుడ్డకికూడా కరవై సంస్థానాధీశుల దుర్భరమైన పన్నులు చెల్లించుకోలేకపడుతూవుండే శ్రమలన్నీ తెలుసుకొన్నారు. వాటి నిర్మూలనకి పాటుపడాలంటే ప్రజలంతా ఒక్కత్రాటిమీద నడుస్తే తాను

పంగలు పాల్గొనకతాను అని వారికి ధైర్యం చెప్పారు. అక్కడినుంచి బరోడా, మైసూరు, తిరువాంకూరు సంస్థానాలు పర్యటించారు. అక్కడి పరిపాలనా విధానాలన్ని తెలుసుకొన్నారు. ఆ మూడు రాష్ట్రాలని సంస్కరించి ఆదర్శ సంస్థానాలుగా తీర్చి దిద్దిన మహానీయులు శ్రీ. మోక్షగుండం విశ్వేశ్వరయ్య, కె.టి.షా మొదలగు బుద్ధిమంతులు. వారిని కలుసుకొని వారితో సంస్థానపరిపాలనా సంస్కరణాలను గురించి పూర్తిగా అన్నివిషయాలూ తెలుసుకొన్నారు. మనభారతదేశానికి పూర్తయిన స్వతంత్ర పరిపాలనవచ్చాక పంచవర్ష ప్రణాళికలు ఏర్పాటుచేసి, శాశ్వత జమీందారీలనుకూడా జాతీయంచేసి అక్కడి ప్రజలనుకూడా స్వాతంత్ర్యపు హక్కులని అనుభవింపచేయాలని అనుకొన్నారు. ఆ యనుభవమే స్వదేశసంస్థానాలని ప్రజాప్రభుత్వంలో విలీనంచేయడానికిన్ని, గ్రామోద్ధారతాన్ని పురోగమింపచేయడానికిన్ని పంచవర్షప్రణాళికలు యేర్పాటు చేయడానికిన్ని చాలాఉపయోగించింది.

ఈపర్యటనలు ముగించుకొని జవహరులాలుగారు అలహాబాదు చేరుకొన్నారు. అప్పటికే ఆయన తల్లిగారు మరణశయ్యమీద జీవన్మరణసమస్యలోవుంది. తాను వుండికూడా తల్లిని సుఖపెట్టలేక పోయానుగదాఅని చాలా విచారించారు. అహర్నిశాదులు తల్లికి అంత్యకాలంలో సకల సపర్యలూ చేశారు. అయినా ఆమెగారి ఆయుర్దాయము సరిపోయింది. సరిగా నామె1938సం॥ జనవరిమాసములోగు యీ భౌతిక కాయాన్ని విడిపెట్టిపరమపదించారు. ఆ మాతృమరణానికి ఆమె సంతానమైన జవహరులాలు పండితుడు, విజయలక్ష్మి పండితురాలు, శ్రీమతి కృష్ణల విచారం చెప్పనలవిగాదు. అందులోనూ జవహరులాలు తనకుటుంబిని అకాలమరణంపొందినా తల్లిని చూపెట్టుకొని యీ రెండుసంవత్సరాలూ గడిపారు. ఇప్పుడు ఆ మాతృదేవతకూడా

అస్తమించు[illegible] సందీపము [illegible]నాటికి! ఇప్పుడు సూచించుచు పూర్తిగా శోకాకులు అయిపోయారు. మనస్సు పూర్తిగా వికలత్వం పొందిపోయింది. తల్లిగారి అంత్యక్రియలుగా అపరక్రియలు పూర్తిచేసుకొన్న తర్వాత జవహరులాలు బరువెక్కిన హృదయంతో వికలత్వం పొందిన మానసముతో పిచ్చివానివలె తిరుగ నారంభించారు. ఎక్కడికేగినా, ఎవరితో మాట్లాడుతున్నా ఆయన కళ్ల యెదుట మాతా కళత్రాల అంతిమ దృశ్యాలు గోచరిస్తూవుండేవి. మృతుల ఆత్మశాంతుల మాటయేమోగాని ముందు, బ్రతికివున్న జవహరుగారి ఆత్మకి శాంతి యెక్కడా కనిపించడము లేదు. ఇల్లు నిర్మానుష్య మైనట్టుభీతాంగంగా కనిపించేది. అప్పుడు యెక్కడికైనా పారిపోదామా అనిపించింది. జవహరుతల్లిగారుకూడా మరణించినందుకు దేశదేశాల ప్రముఖులు, దేశంలోని ప్రముఖులు కూడా వేనవేలు అనునయపత్రికలు పంపారు. అది ఒక ఆధారం. నాగరకతా ప్రపంచంలో వారి వాక్యాలు చదువుకొన్నలేక విన్నంతమాత్రాన మనోవిచారం ఉపశమించదు. ఎవరైన ఆప్తులు కొంతకాలం తమ చెంతకు తీసుకొనికూడా వుంటూ ఓదార్చుతూ ధైర్యవచనాలు చెప్పుతూ దుఃఖము మరచిపోయేలాగ చేస్తే కొన్నాళ్లకది మెల్లమెల్లగా కుదుటబడుతుంది.

సరిగ్గా ఆసమయంలో మన దేశంలో రాజకీయంగా సుభాష్ చంద్రబోసుగారికీ గాంధీగారికీ యేతిమాత్రమూ సామరస్యం కుదర లేదు. ఈసమాచారాలేవీ పట్టించుకొనే పరిస్థితిలో లేడు జవహరు. ఆయన తన విశ్రాంతికోసమని యూరపుదేశాలన్నీ తిరిగవచ్చారు. కాలు గాలినపిల్లిలాగ. పనిలోపని భార్యకాలంచేసిన స్విట్జర్లాండులోని ఆశానిటోరియాన్నికూడా సందర్శించి ఆమెఅంత్యక్రియలు జరిపిన తావునకేగి తనశ్రద్ధాంజలి సమర్పించి వచ్చారు. ఈవిధంగా నానాదేశాలు పర్యటించి 1939లో మళ్ళీ మన దేశం చేరుకొన్నారు.

ఈలోగా గాంధీ సుభాసచంద్రబోసుల మధ్య వైషమ్యాలు పెరిగిపోయాయి. జవహరుగారు వాటిని పొత్తుపరచుదామని సర్వవిధాలా ప్రయత్నించి చూచి విఫలులయ్యారు. సుభాసు ఆసంవత్సరము తనకు వచ్చిన అధ్యక్షపదవిని రాజీనామాయిచ్చి తప్పుకొని తనస్వంతపంథాను స్వరాజ్యం సంపాదించుదామని "ఫార్వర్డుబ్లాకును" ఏర్పాటుచేశారు. సుభాసుచంద్రబోసుగారు రాజీనామా దాఖలుచేసిన అ. భా. కాం. అధ్యక్షస్థానాన్ని శ్రీరాజేంద్ర ప్రసాదుగారికి సమర్పించారు.

తనకన్న తెలివైన మహామేధావి, చురుకైనమనిషివాడైనా అభిమాని తనకుమొదటినుంచి మిత్రుడూ అయిన సుభాసుబోసు తమనుంచి విడిపోవడంతో జవహరులాలుగారికి కొంచెం ఉగ్రత పెరిగిపోయింది. ఇంక తానుకూడా కార్యవర్గాన్నుంచి తప్పుకోవాలని అనుకొంటు న్నారు. కాని గాంధీగారు తనకి ఈశ్వరవేరు. అనగాపాము ఈశ్వరవేరునుచూపిస్తే మౌనంగా వుంటుంది. ఆయన "ససేమిరా!నేనెంత మాత్రమూ తప్పుకోవడానికి వీలులేదు అని బలవంతం చెయ్యడంతో ఏమీ చెప్పలేకవుండిపోయారు. కాని వియోగవ్యథలలోనుంచి బయట బడుతూవున్నమనస్సును యీకలతల వ్యవహారాలు మరింతచీకాకు కలిగించాయి. బుర్రమల్లే చెదిరిపోయింది. సరిగ్గా ఆసమయంలో అప్పటిచైనాప్రభువైన చాంగ్ కై షేకు, ఆయనసతీమణి మదాంచాంగ్ వెంటనే తమదేశానికి ఒకమారుదయచేసి కొన్నాళ్ళు తమతో విశ్రాంతిగా కలసిమెలసి కాలక్షేపం చెయ్యవలసినదిగా ఆహ్వానించారు. ఆవార్తఆయనకుమెంతో సంతోషాన్ని కలిగించింది. వెంటనే అక్కడికి దూకేశారు.

కాంగ్రెస్‌లో సంక్షోభం

జవహరులాల్జీ చైనాలో ఉంటూవున్నరోజులలోనే 1939సం॥ లో ఐరోపాలో రెండవప్రపంచసంగ్రామం చెలరేగింది. ఆ యుద్ధ

జ్వాలలు ఆకాశానంతటినీ ఆహుతిగావించుకొని ఆసియామీదకుకూడా నాలుకలు చాపుతోంది. ఆసంగతివిన్నారు జవహర్. తక్షణం బయలుదేరి స్వదేశం వచ్చేశారు. మన దేశాన్ని మనం రక్షించుకోవాలని అనుకొంటూ. ఆసమయంలో మన దేశంలోముఖ్యంగా రెండుపక్షా లున్నాయి. మొదటిది రాజభక్తులపక్షం, రెండవది స్వరాజ్యపక్ష మూను. ఆరోజులలో యు. పి. లో వుంటుకొన్న ముస్లిమ్‌లీగువారు కాంగ్రెస్‌తో సహకరిస్తామన్నారు. కానివారిఆంతర్యాన్ని గుర్తెరిగిన జవహరుగారుఅందుకు సమ్మతించ లేదు. ఆసంగతి తెలుసుకొన్న జిన్నాగారు చాలా చిన్నబుచ్చుకొన్నారు.

ఆచిన్నకారణక్రమంగా తిరుగుబాటుగా పరిణమించింది. జవహర్‌మీద కత్తిగట్టాడు. "ఇస్లాంమతం జవహరుమూలంగా క్లిష్టపరిస్థితిలోపడిపోయిందని" ఘోషించడం ప్రారంభించాడు. తనమీద లేనిపోని అపవాదులు వేసి దుష్ప్రచారంచేస్తూన్నందుకు జవహరుకు ఆగ్రహంవచ్చింది. ఆయనమరింత చెలరేగనారంభించారు. ముస్లింలీగుయెడల జవహరు ప్రదర్శించిన ప్రతికూలభావాలన్నీ దేశంనలుమూలలా గొప్ప ప్రచారాలుసాగించి జిన్నాగారు గొప్ప పేరుసంపాదించుకొన్నారు. ముందుముందు లీగుకు నాయకత్వం లభిస్తుందనిన్నీ, దానివల్ల గొప్పపదవికి తాను పోవచ్చునని స్వలాభా పేక్షతో, ముస్లిముసమావేశాలు జరిపివారందరికి "మనదేశానికి స్వరాజ్యంవచ్చినా మనకేమీ ప్రాతినిధ్యంవుండబోదనిన్నీ, మైనారిటీ పక్షంగా మనల్నిదిగత్రొక్కేసి వేస్తారనిన్నీ. హిందువులకి స్వమత పక్షపాతంయిప్పుడేగోచరిస్తోందనిన్నీ, "హిందువులే" పెత్తందారీతనం వహిస్తారనిన్నీ. యిత్యాదిగా దుష్ప్రచారాలుచేసి మెల్లగాదాన్ని మతకలహంలోకి దింపాడు. హిందువులకీ మహమ్మదీయులకీ మధ్య గొప్పవైషమ్యాలు లేవదీశాడు.

ఈపరిస్థితి సంతానూచి నెహ్రూ కొంచెం కంగారు పడ్డాడు, ఇది మూంగు ముందుముంకా యెల్లాపరిణమిస్తుందోనని. అందుమీదట జిన్నాతోప్రత్యేకప్రత్యుత్తరాలు జరుపనారంభించాడు. అవిజరుగుతూ వుండగానే కాంగ్రెస్ ప్రభుత్వాలు ముస్లిమానులకు మహాఅన్యాయం చేస్తూవున్నాయని ఆరోపణచేసి పిర్పూర్ నివేదికను ముస్లింలీగు ప్రకటించింది. అది చూచి జవహరుగారువిస్తుపోయారు. ఈలోగా ప్రపంచ రెండవ సంగ్రామం మన దేశానికి సమీపందాకా వచ్చింది. ఒకటి రెండుసార్లు జపానువారి విమానాలు మన దేశంమీద నుంచి కూడా వెళ్లాయి. బ్రిటిషుప్రభుత్వం చాలా ఆందోళనలో పడింది. కాంగ్రెసు వారూ ముస్లిములూ, కూడా పట్టంగా చూస్తూ వూరుకొన్నారు. ఆంగ్లేయులు భారతీయుల సహాయాన్ని అర్థించారు.

రాష్ట్రీయ కాంగ్రెసు మంత్రులు ప్రభుత్వంలో చేరి తమ జాతీయ ధర్మాలని సరిగాపాటించడం లేదు. అది జవహరుకు కొత్తిగా సహించలేదు. రాజ్యాంగ ఫెడరల్ పరిపాలనా విధానానికి వ్యతిరేకంగా జాతీయోద్యమంలో ముందడుగు వేసి నాయకత్వాలు వహించి నడిపించడానికి బదులుగా వారు దర్జాజీవితాలకి మోజుపడి పదవీవ్యామోహ పరులై తమ విద్యుక్తధర్మాలని విస్మరించేశారు. కాంగ్రెసుకు అవమానం కలిగించారు. అది చూచి జవహరుగారు కాంగ్రెస్ మంత్రులను సిశితంగా విమర్శించారు. తల్లిపాలుద్రావి రొమ్ముగుద్దునట్లుగా వారు విప్లవకారులై దేశమాతకు ఘాతకులై పోయారని నిర్మొగమాటంగా చెప్పేశారు "మంత్రులు వచ్చేవారు వస్తూవుంటే పోయేవారుపోతూవుంటారు. వారితో కాంగ్రెస్ రాలేదు. వారితోపోదు. అదియెప్పుడూ పరప్రభుత్వాన్ని యెదిర్చి తనదండయాత్ర సాగిస్తూనే వుంటుంది. అని మన జవహరుగారు ప్రజలందరికీ హితబోధ గావించారు.

1938 ప్రారంభంలో జవహర్‌గారు స్వదేశ రాజకీయాల తికమక లనుండి [illegible] కొంతకాలం [illegible] విదేశాలు తిరిగివద్దామని నిశ్చయించు కొని [illegible] నేను పదికాలాలలో వొక కోవెలనై పోయిన నామనస్సు చాలా చికాకు పొందింది. నాకు విశ్రాంతి అవసరము. [illegible] కనుక నేను విదేశాలకు వెళ్ళిపోతున్నాను, అని వొక వ్యాసము వ్రాసి వెళ్ళిపోయారు. "కాంగ్రెసు తుదకు సామ్రాజ్య రాజకీయ యంత్రంలో భాగమయిపోయింది." అని గాంధీగారాలా చింతిం చారు. 1938 వ సంవత్సరము హరిపురాలో జరిగిన కాంగ్రెసు మహా సభ బోసు సుభాష్ చంద్రబోసును అధ్యక్షులుగా యెన్నుకొన్నారు. 1939 సంవత్సరము త్రిపుర కాంగ్రెసు మహాసభకు అధ్యక్ష పదవికోసం, భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు సుభాస్ చంద్రబోసుకు పోటీచే నారు. ఆ యెన్నికలో బోసుకు 1580 వోట్లున్నూ, పట్టాభిగారికి 1375 వోట్లున్నూ వచ్చాయి. బోసుగారు గెల్చారు. కాని, తీరా అఖిల [illegible] దేశానికి బోసుగారికి తీవ్రమయిన జబ్బుచేయడంచేత ! పడకమీదనుండి లేవలేకపోయారు. ఇంతా ఆశపడిన అధ్యక్ష పీఠం తనకు కాకుండా పోయింది. పట్టాభిగారికిన్నీ లభించలేదు. అప్పటినుంచి [illegible] సంవత్సరంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ గారిని ఆపదవి స్వీక రించవలసినదిగా కాంగ్రెసు సంఘం కోరింది. [illegible] మహాసభ త్రిపురలో యేర్పాటుచేశారు. సభలో బోసుగారి అనుచరులు చాలమంది హంగామా అల్లర్లు చేశారు. ఆసంగతి విదేశాలలోనున్న "జవహార్ లాల్ నెహ్రూ" గారు విన్నారు. "ఈవార్త చాలా విచారకరమైన దిన్నీ, భారాకరమైనదిన్నీ విదేశీయుల అపహాస్యాలకు కారణమైన దిన్నీ అయివుంది, 20 సంవత్సరాలనుంచి ఈకాంగ్రెస సభలు నేను చూచాను గాని యెన్నడూ యింత గొడవలు జరుగలేదు. ఇదిపూర్తిగా దౌర్జన్యకాండ. అంతా పాపిష్టు ప్రవర్తన తప్ప మరేమీకాదు," అని ఖండించారు.

కాంగ్రెసు ప్రతినిధుల సమావేశంలో కూడ గాంధీగారి సలహే మీ విజయం పొందింది. ఆ సభలో తన అనుచరులను ఊరేగింపుగా హుషారు చేసినందుకు బోసుగారిని అంతా నిందించారు. బోసుగారిపార్టీ గార్డస్య్రపరురాలని తీర్మానించబడింది. బోసుగారు ఆ తీర్మానాన్ని వప్పుకొని "తనను హాని చెయ్యాలని కృత్రిమ పథకాలు యిల్లా జరిపినా"డని నెహ్రూపై నిందారోపణ చేశారు. దానికి సమాధానంగా నెహ్రూ "బోసుకీ తనపట్ల సాటిలేని ప్రేమ గౌరవమూ కలవారే కాని, మా యిద్దరి స్వభావాలుమాత్రము వేర్వేరు. జీవితము మొదలను, ఇతర సమస్యల మొదలను మా యిద్దరి దృక్పథాలు విభిన్నాలు" అని వ్రాశారు. జర్మనీలోని నాజీలతోనూ, ఇటలీలో ఫాసిస్టులతోను బోసు గారు వ్యవహరించిన రాజకీయ పద్ధతులు ఏమాత్రము ఆయనకు సమ్మతి కాలేదు.

ఇంతగొడవ తనను గురించి జరిగినందుకు బోసుగారు ఆగ్రహమో అవమానమో చెంది తిరిగి అధ్యక్ష పదవికి రాజీనామాయిచ్చేసారు. ఆ స్థానంలో వెంటనే శ్రీ రాజేంద్ర ప్రసాదుగారు ఎన్నుకోబడ్డారు. మరికొద్దిరోజులలో బోసు తన కాంగ్రెస్ సభ్యత్వానికి కూడా రాజీనామా యిచ్చి తన స్వంతపార్టీలో ఫార్వర్డుగ్రూపును నిర్మించారు. మానసిక సంఘర్షణ కలిగించే యీ గొడవలనుంచి కొన్నాళ్లు దూరంగా వుండాలని సంకల్పించి ఇంట్లోనే కొన్నినాళ్ళపాటు వుండిపోయారు.

సుభాస్ చంద్రబోస్ కథనం

సుభాసు చంద్రబోసు కాంగ్రెసునుండి వెడలిపోయిన 1939లో మే నెలలో "ఫార్వర్డుబ్లాకు" అనుపేరుతో ఒక సంఘాన్ని నెలకొల్పారు. భారతదేశమంతటా సంచారం చేస్తూ ఫార్వర్డుబ్లాకు యొక్క ఆశయాలు ప్రజలలో ప్రబోధిస్తూ ప్రతి చోట ఉపశాఖలు

ఏర్పాటుచేసారు. ఆంధ్రరాష్ట్రంలో నిష్కళంక దేశభక్తురాలూ, నిరంతర ప్రజాసేవకురాలూ, నిష్పక్షపాతియూ అయిన మద్దూరి అన్నపూర్ణయ్యగారు, సుభాస్ బోసును దర్శించి, తానా పార్టీలో చేరి, బోసు బాబును ఆంధ్రావనికి ఆహ్వానించి, రాష్ట్రమంతటా సభలూ సన్మానాలూ జరిపించి, రాష్ట్రంలో, "ఫార్వర్డ్‌బ్లాకును" ఏర్పాటుచేసి-అధ్యక్షులుగావుండి, సక్రమపద్ధతిలో నడిపించి, అన్నపూర్ణయ్యగారిని "ఆంధ్ర నేతాజీ"అంటూ ప్రజలు గౌరవ సూచకంగా పిల్చేవారు. కీర్తిశేషులైన అన్నపూర్ణయ్యగారిని స్మరిస్తూ తమ భక్తి ప్రపత్తులు చూపించుట నేటి ఆంధ్రులకర్తవ్యము.

సుభాసుచంద్రబోసుప్రబోధానికి, భారతీయులలోఅశేషజనాంగం, ఉత్సాహపూరితులై, ఆయనను అనుసరించడం బ్రిటీషు ప్రభుత్వంవారికి గుండెదడ పుట్టింది. అందుచేత ప్రభుత్వం బోసుబాబును ఆయన యింటిలోనే వుంచి బయటకు రానివిధంగా నిర్బంధించింది. 40 దినాలు. ఆ విధంగా నిర్బంధంలోవుండి, గడ్డం పెంచుకొన్నారు. తన పరారీకి ముందే, కలకత్తానుంచి కాబూలుచేరేవరకూ ఎక్కడికక్కడే తగిన యేర్పాట్లు రహస్యంగా చేసుకొని 16-1-1941 తేదీ నాటిరాత్రి 8 గంటలకు, "మౌల్వీ" వేషం ధరించి మోటారు నెక్కి-కలకత్తాకు 40 మైళ్ళ దూరంలోవున్న గోమోజంక్షను స్టేషనుకు వెళ్ళి, పెషావరుకు మెయిలు ట్రెయినులో బయలుదేరారు. 17-1-1941 తేదీ రాత్రి 9 గంటలకు పెషావరు చేరుకొని, మోటారుకారులో గమ్యస్థానానికి చేరారు. అక్కడ రెండురోజులుండి మిత్రులతో నిగూఢంగా గడిపి, 19-1-1941 తేదీని మిత్రులిచ్చిన పఠాను దుస్తులు ధరించి, "జియావుద్దీన్"అనే పేరు పెట్టుకొని, మిత్రుడైన "రహమత్ ఖాన్"తో మోటారులో ప్రయాణంచేసి "గర్హి" అనే గ్రామం చేరుకొన్నారు.

మరునాడు బోసుగారు రహమత్‌ఖానుగారితో (ఈయన అసలు పేరు భగత్ రామ్) కాలినడకను బయలుదేరి, మరుచటి సాయంకాలానికి హిందూ దేశపు సరిహద్దు దాటి, ఆఫ్గనిస్థాన్ సరిహద్దునగల "అడ్డాషరీఫ్" అను దేశములో బసవేసారు. రాత్రి ఆ మసీదులో విశ్రాంతి తీసుకొని, మరునాడు బయలుదేరి ఆ రాత్రి, 9 గంటలకు "లాల్‌పురా" గ్రామం చేరుకొన్నారు. అక్కడ మంచి పలుకుబడిగల "పెద్దఖాను" అనే ఆయన వీరి నాదరించి, ఆఫ్ఘనిస్థానంలో, ప్రజాపక్షముగాని, ప్రభుత్వ పక్షముగాని. వీరి కెటు వంటి యిక్కట్లూ, కలుగకుండా ఒక శిఫార్సుఉత్తరం వ్రాసియిచ్చి పంపించారు.

కాబూల్ ప్రవేశం

సుభాసుబోసు తన మిత్రునితో పయనమై, వెళ్ళి కాబూల్ నదిని దాటి, లారీమీద నానాయాతనలుపడుతూ ప్రయాణంచేసి, "థబ్కాహాక్" గ్రామం చేరుకొన్నారు. అక్కడ కాటసారులను తనిఖీచేసే పుస్తోకీక "పెద్దఖాన్" గారి శిఫార్సు పత్రాన్ని చూపించి ఆజ్ఞపొంది. తిరిగి బయలుదేరారు. లారీమీద. నాటిసాయంకాలం నాలుగంటలకు కాబూలు చేరు కొన్నారు. ఉత్తమచందు, అనే ఆయన బోసుగారియందు భక్తిగల మిత్రుడు. ఆయన పుండే కొట్టు వీరికి తెలియలేదు. రహమత్‌ఖాను అక్కడివారితో, సుభాసు చంద్రునిచూపి "ఈయన మాపెద్దన్నగారు ఈయనకు మూగ, చెవుడువుంది. పాపమీయనకు జబ్బుగా వున్నందున. "సుఖీసాహేబు నకు" యాత్రార్థం తీసుకు వెళుతున్నాను" అని చెప్పేవాడు. కొద్దిరోజులు ఒకసత్రంలోని మేడపైనున్న చిన్నగదిలో మకాం చేసారు. పోలీసు, సి. ఐ. డి వారలకు నచ్చచెప్పుతూ. కొంతడబ్బు వారికిస్తూ కడకు బోసుగారి వేలిగడియారాన్ని కూడా లంచంగా రహమత్

ఖాను, యిచ్చి వారివల్ల ఏ ప్రమాదమూ రాకుండా చేసుకొన్నారు.

విదేశాలు చేరడానికి - కార్యాచరణం

ఉత్తమ చందును కలిసికొనుటకు చాలా ప్రయత్నించారు. చిరునామా తెలియక బాధపడి వారి రోజులకు, రేడియోషాపులో ఉన్నట్లు తెలిసికొన్నారు. [illegible] వచ్చి బోసును కలిసికొన్నాడు. రష్యా, జర్మనీ, ఇటాలియన్ రాయబారులతో పరిచయం కొరకు యత్నించారు. ఇటాలియన్ రాయబారి ''సైనోర్ కరోని'' అను ఆయన సుభాసుచంద్రబోసు కాబూలు చేరినందుకు సంతోషించి, రోమునకు గాని, బెర్లినునకు గాని పంపుటకు పాస్‌పోర్టు తెప్పింతు ననియూ, ఈ గ్రామంలోవున్న జర్మనీ మిత్రుని పేరు ''థామస్''. ఆయనను నేటికి మూడవనాడున వచ్చికలిసి కొండని చెప్పారు. మూడవనాటిన ''సైనోర్ కరోని'' సీలువేసిన కవరు ఒకదానిని ''థామస్'' నకు యివ్వగా, అది ఆయన రహమత్ ఖాన్ ద్వారా బోసునకందించారు. దానిలో ''సుభాస్ చంద్రబోస్ గారూ మీరు ఇటువచ్చిన వెంటనే నేను, బెర్లిన్, రోము, నగరాలకు మీరాకను గూర్చి తెలియజేశాను. వారంతా సంతోషించి, మీకు సహాయం చేయమని నాకాజ్ఞాపించారు. త్వరలో మీకు ప్రయాణ సౌకర్యాలు ఏర్పాటుచేస్తాను'' ఇట్లు ''సైనార్ కరోని'' అనివున్నది. మరునాడు సుభాస్ చంద్రుడు మీ[illegible]బు చేరినందులకు సంతోషం, నా ప్రయాణ సన్నాహాలు కావించుచున్నందులకు ''మీకభివందనాలు. నేనిట్టి చోట వుండడం ప్రమాదకరం. త్వరలో నన్ను పంపించుట క్షేమదాయకం. నాకువర్తమాన మంపిన ''రోము, బెర్లిన్'' నగరాలలోని ప్రముఖులకు నా ప్రణామాలు తెలియజేయండి. ఇట్లు సుభాస్ చంద్రబోస్!'' అని వ్రాసి హెర్ థామస్ ద్వారా కరోనీకి పంపించారు,

సి.ఐ.డి. వారి ప్రమాదము జరుగునని రహమత్ ఖానుగాని, బోసుబాబుగాని, ఎక్కడికి వెళ్ళకుండా ఉత్తమచంద్ ద్వారానే అన్నీ చక్కబెట్టుచుంటున్నారు.

సుభాస్ చంద్రుడు ఏవిధంగా నైనా ప్రయత్నించి రష్యాదేశం చేరవలెనని తలపోశాడు. ఇతర రాజ్యాల మీదప్రేమగాని, విశ్వాసంగాని, అభిమానంగాని ఆయనకు లేదు. జర్మనీతో సంధి చేసుకొన్న రష్యా త్వరలో తనస్నేహసంబంధాలను త్రెంచుకొని, ఇంగ్లండుతో చేరి జర్మనిమీద యుద్ధం చేయగలదనియూ, అతితీవ్రంగా విజృంభించుచున్న జర్మనీ అచిరకాలంలోనే మిగిలిన రాజ్యాల ఆగ్రహానికి గురికాగలదనియూ బోసుబాబు అభిప్రాయపడుచున్ననూ, రష్యాపై తనకెంత అభిమానమున్ననూ వారు తనను తమ దేశాన్ని చేరుట కంగీకరింపకుండుట సిద్ధమైన సత్యమనియూ, అభిమానమున్న రష్యా దూరమగుటయూ, ప్రేమలేని యితర రాజ్యాలు జర్మనీ, యిటలీ దేశాలు ఆహ్వానించుచుండగా, హిందూ దేశంలో తనకై ప్రభుత్వంవారు వెదకుచుండుటయేగాక, పరిసర దేశాలలో కూడ పరిశోధించుటయు తానిప్పుడున్న ఆఫ్ఘన్ రాజ్యంలో తలదాచుకొనుట దుర్ఘటంగావుండుటయూ సుభాసునకు మనఃస్థిమితము లేక, కార్యభారం భగవంతునిపైననే వేశాడు.

కార్యసాధనకు భగవత్సహాయము ఎంత అవసరమో, పురుష ప్రయత్నంకూడా అంతే అవసరమని భావించి, తన నిర్ణీతపరమావధి చేరడానికై ముఖ్యసాధనమగు పురుషప్రయత్నం చేయ సంకల్పించుకొన్నాడు. రహస్యమార్గంద్వారా రష్యాలో ప్రవేశించుటకూ ఆఫ్ఘన్ దేశాన్ని దాటుటకూ ఒకవ్యక్తికి 700 ఆఫ్ఘన్ నాణాలిచ్చుటకై కుదుర్చుకొన్నాడు.

ఇంతలో "సీనోరా కర్నోని" భార్యద్వారా, ఉత్తమచంద్రునకు ఒక ఉత్తరమందింది. దానిని ఉత్తమచందు బోసుగారికిచ్చాడు దానిలో "రోమునుంచి రాయబారులు బయలుదేరారు. వారు వారం రోజులలో అక్కడకువస్తారు. ప్రయాణానుమతి పత్రానికి మీ ఫోటో కావాలి. కావున ఎల్లుండి 11 గంటలకు "దరబ్ మాన్ రోడ్డు" నకుమీరు రావాలి. అక్కడ మీకొరకు ఫలానా నంబరుగల మోటారు కనిపెట్టుకొనివుంటుంది. దానిలో ఒక మనిషి వుంటాడు. మీరేమీ మాట్లాడకుండా కారుయెక్కి వెళ్ళండి. రహస్యస్థలంలో మీ ఫోటో తీసి. వెంటనే మిమ్ము యథాస్థానంలో దింపవేస్తారు. మీ ఫోటో తీసినందుకు ఖర్చుయియనక్కరలేదు. సీనోరా కర్నోని యీ విధంగా వ్రాసి పంపనందుకు బోసుబాబు తనరష్యాప్రయాణాన్ని మానుకొని, అక్ష రాజ్యాలకే వెళ్ళుటకు నిశ్చయించుకొన్నారు. తరువాత, నిర్ణయప్రకారం ఫోటో తీయించుకున్నారు. ప్రయాణానుమతిపత్రం సిద్ధమయింది.

ఫిబ్రవరి 5 వ తేదీని బోసుబాబు, సైనోరా కర్నోనికి, ఒక జాబువ్రాసి ఉత్తమ చంద్రునిద్వారా థామస్ కు పంపించారు. అందులో "మేమీ సత్రంలో వుంటేనే ప్రమాదమని భావించి, నది ఒడ్డునవున్న క్రొత్త మేడలో, పింగాణీలూ రేడియోలూ. అమ్మెడి దుకాణదారుడు ఉత్తమచందు మామిత్రుడు, ఆయనయింటికి మారితిమి. ఇకముందు మాకు పంపే ఉత్తరాలు మామిత్రునిదుకాణానికే పంపించండి. అని తెలియజేసారు. ఈ ఉత్తరాన్ని ఉత్తమ చందు తీసుకొని, హెర్ థామస్ దగ్గరకు వెళ్ళి, తనవిషయంచెప్పి, జాబు యిచ్చి కర్నోనికందించమని చెప్పేడు. ఉత్తమచందు బోసుయింటిలో వుండగా, ఆయింట్లో వేరొక భాగంలో కాపురమున్న వ్యక్తివచ్చి బోసునుచూపించమనికోరాడు. చూచి నిర్విణ్ణుడై వెళ్ళిపోయి, ఆ

సాయంత్రమే తానున్న యింటిని వదలిపెట్టి, భార్యతో తానొక వేరేయింటికి వెళ్ళిపోయాడు. ఆవిషయాన్ని తెలిసికొన్న వెంటనే, సుభాస్ చంద్రుడు ఉత్తమచందునకు నచ్చజెప్పి, రహమత్ ఖాన్ తో ఒక సత్రంలో ప్రవేశించారు. కొన్ని రోజులకు సుభాసు బాబుకు జిగట విరేచనాలు ప్రారంభించాయి. బాధపడుతున్నారు. అదిచూచి ఉత్తమచందుతన యింటికే మరల బసను బోసుబాబు మార్పించాడు.

ది 9-2-41 తేదీని, కరోని భార్య రేడియోషాపు నకువచ్చి ఉత్తమచంద్రునితో తనభర్త సుభాసుబోసునకు చెప్పమన్నమాటలు చెప్పి, ఉత్తరంయిచ్చి వెళ్ళిపోయింది. ఉత్తమచంద్రుయింటికి బోసు వచ్చిన వారంరోజులలో, ఆరోగ్యం చక్కబడింది. కరోనీ భార్య అప్పుడప్పుడు రేడియోషాపునకు వచ్చేది. కరోని యిచ్చిన జాబు నిచ్చేది. ఉత్తమచందు వద్దగల బోసు వ్రాసినజాబులు పట్టుక వెళ్లేది. కరోనిని కలుసుకొని మూడువారాలు దాటింది. యింకాప్రయాణార్హ పత్రంరాలేదు. బోసునకు ఆందోళనగావుంది. ఉత్తమచందునితో, "రష్యాను వెళ్లాలని నాముఖ్యాభిప్రాయం. రష్యారాయబారికి తాను వ్రాసిన ఉత్తరం ఏవిధంగానైనా అందించవలెను" అని చెప్పగా, ఉత్తమచందు అంగీకరించి, ఆఉత్తరం రష్యారాయబారి కందించు కొరకెంతో ప్రయత్నించాడు. కాని, లాభంలేక పోయింది. సుభాసుచంద్రబోసు ప్రయాణసందర్భాన కావలసిన యావత్తుపరిక రాలు సిద్ధంచేసు కొన్నారు.

రెండురోజులకు, "కరోనీ" తనభార్యద్వారా ఉత్తరం పంపించాడు. మీ తాలూకు పరికరాలు ఒక పెట్టెలోబెట్టి దానిని రేడియో షాపులో వుంచండి, మార్చి 16. వ తేదీని మామనిషి వచ్చి, ఆపెట్టెనుకారులో మాభవనానికి చేరుస్తాడు. మీరు 18 వ.

తేదీని బయలుదేరాలి. కావున 17. వ తేదీ రాత్రి 8 గంటలకు మా "న్యూసిటీ"లోగల మా బసకు రావలెను. రాత్రి భోజనం మీ కిక్కడే ఏర్పాటు చేస్తాము" ఉత్తమచందుద్వారా అందిన "కనోస్సి" చీటును బోసుబాబు చదువుకొని ఎంతో సంతోషించారు.

జర్మనీ దేశానికి పయనం

పైన వ్రాసిన ప్రకారం అన్నివిషయాలూ జరిగాయి. 18-3-1941 తేదీ ఉదయం 9 గంటలకు రాయగారులతో సుభాసు బోసు జర్మనీ దేశానికి బయలు దేరారు. ఇద్దరు జర్మనీవారూ, ఒకరు ఇటాలియన్. వారు బోసును తీసుక వెళ్లారు మార్చి 18 తేదీ రాత్రి ఆఫ్ఘన్ దేశంలో "ఫలీకుద్రిమా" అను చోటబసచేసి! మరునాడు రష్యాలో ప్రవేశించి, 20. వ తేదీని మాస్కోకుపోయే రైలు మెక్కి, 27. వ తేదీని మాస్కోకుచేరి, వెంటనే, విమానమెక్కి 28. వ తేదీని బోసుబాబు, బెర్లిను నగరాన్ని చేరుకొన్నారు. జర్మను దేశస్థుడయిన డా॥ డీలరు బోసుబాబును దగ్గరుండి తీసుకు వెళ్లారు.

శ్రీబోసుబాబు జర్మనీ చేరినతరువాత హిట్లరు వద్దనే ఉండేవారు. హిట్లరు బోసుబాబును మిక్కిలిగౌరవిస్తూ "హిజ్ ఎక్స లన్సీ" అనేబిరుద మిచ్చి పిల్చేవాడు. దివ్య భవనమిచ్చి, ఒక రేడియో స్టేషను నెలకొల్పి "అజాద్ రేడియో" అని పేరుపెట్టి దానిని సుభాసు చంద్రుని ఆధీనమందే వుంచాడు. బోసుఆ రేడియో ద్వారా తన అమూల్యోపదేశాలను తెలియజేస్తూ వుండేవారు. కొన్ని మాసాలుజరిగిన తరువాత హిట్లరు బెర్లిను నగరాన్నుంచి "డ్రెస్‌డెన్" అనే పట్టణానికి తననివాసాన్ని మార్చుకొన్నాడు.

ద్వితీయ ప్రపంచ యుద్ధంలో, బ్రిటిషువారి తరుపున జర్మనీతో పోరాడుతూవున్న భారతీయసైనికులు 2700 మందివున్నారు. ఇటలీ, జర్మనీ విమానాలు భారతీయసైనికుల మీద ఒక్కుమ్మడిగా అగ్ని వర్షంకురిపిస్తూ వుండేవి. ఒకనాడు ఆకాశంనుంచి శత్రువులు వదలిన బాంబులనుండి అగ్ని కురియడానికి బదులు సవో కాగితాలు విరజిమ్మబడ్డాయి. ఆచిత్రానికి సైనికులు. ఆతురతజెందుతూ. నేలమీదపడ్డ కాగితాలు ఏరి చదువుకొన్నారు. వానిలో కొన్ని ఇంగ్లీషులోనూ, కొన్ని హిందీలోనూ, కొన్ని ఉర్దూలోనూ, వున్నాయి. చివరను సుభాస్ చంద్రబోసు పేరు పెద్ద అక్షరాలలో వుంది. ఆ కాగితాలలో వున్న విషయం యీ దిగువ విధంగావుంది.

కరపత్రాలు

భారతీయసోదరులారా! నేనుజర్మనీకివచ్చాను. నేనిక్కడకు రావడానికి కారణం వుంది. ఇది భారతీయులైన మీకందరికీ చెప్పాలి. ఇది జర్మనీ, బ్రిటనుకూ, జరిగేయుద్ధముగాని. మనయుద్ధంకాదు. దీనితో మనకేలాంటిజోక్యం లేదు. కాబట్టి దయవుంచి మీరుపోరాడవద్దు.

ఇట్లు

సుభాస్ చంద్రబోసు.

భారతీయసైనికులు, ఈకరపత్రాలను చదువుకొన్నారు వారిలో సంచలనంకల్గింది. యుద్ధమూ, హోరాహోరీగా జరుగుతూ వుంది. ఎవరిమాటవినాలి? ఈ సమస్యతో భారతీయసైనికులు నిద్రలేకుండా కొన్నాళ్ళుగడిపారు. మాతృదేశాభిమానం వారిలో పెల్లుబికింది. భారతవీరధీరనాయకుడైన సుభాస్ చంద్రబోసు. మాటనే వినాలని నిశ్చయించారు 2700 మందిసైనికులు. శత్రువులైనజర్మనీకి వశమయ్యారు. వీరిని "ప్రెన్ జన్" క్యాంపులోవుంచారు. వెంటనే సుభాసుచంద్రబోసు వారిని దర్శించారు.

అజాద్ హిందూఫౌజు నిర్మాణం

1942వ సంవత్సరంలోనే మొట్టమొదటిసారిగా అక్కడనే, సుభాస్ చంద్రబోసు "అజాద్‌హిందూఫౌజు" ను ఏర్పరచి, దానికి "డ్రెస్ డెన్" పట్టణమే రాజధాని అని ప్రకటించారు. అప్పుడే హిందూఫౌజుసేనాని "శాంతారామ్ విష్ణుసామంత్" అనే ప్రముఖుడు బోసుపట్లగల గౌరవంతో "నేతాజీ" అనే బిరుదుతో సత్కరించాడు. ఆతరువాత నేతాజీతో సహాసైనికులందరూ మిలటరీ శిక్షణపొందారు. కొన్నాళ్ళకు నేతాజీ వారందరిని సభదీర్చి యీవిధంగా ఉపన్యసించారు.

"సోదరులారా! మిమ్ములను బలవంతంగా యీదళంలో చేర్చడం నావుద్దేశంకాదు మీమాతృదేశంమీదమీకు ప్రేమా, గౌరవం వుండి మీమీఆత్మలు సమ్మతిస్తేనే యీదళంలోచేరండి. భారతదేశస్వాతంత్ర్యాన్ని సంపాదించుటకు యిదిచక్కని తరుణం. మంచిఅవకాశం, యిప్పుడుమీరు దీనినివదలితేయీలాంటిఅవకాశం కొన్నివందలసంవత్సరాలకు గాని సమకూడదు. జర్మనీవారు మన మిత్రులు. మన ఉభయదేశాల ఉమ్మడిశత్రువు బ్రిటను. కావున జర్మనీవారు మనకిస్తున్న సహాయాన్ని మనం స్వీకరించి అంతిమ సమరానికి మనమందరమూ ఆయత్తంకావలి! అంటూ ఉపన్యసించి కాంగ్రెసుపతాకానికి సరిపోయే త్రివర్ణపతాకంలో రాట్నంతోగాక పెద్దపులికూడావున్న జండా ఎగురవేస్తూ బోసుబాబు యీలా చెప్పేరు. "మనంఏమిచేసినా! ఏవిధంగా ప్రవర్తించినా యీమన జాతీయపతాకంయొక్క ప్రతిష్ఠనూ, గౌరవాన్నీ భగ్నపరచరాదు "జయ్‌హింద్" అనే నివాదంతో ముగించారు. భారతీయసైనికులానందభరితులయ్యారు. జర్మనీసైనికులకు కల్పించే సదుపాయాలే భారతీయసైనికులకు బోసుబాబు కల్పించారు. యూనిఫారాలు

యిగువ్వాచ జాక్టీలపైన "స్వతంత్ర భారతి" అని వ్రాయించారు. జర్మనీ దేశంలో వీరందరికీ పౌరహక్కులిచ్చారు. ఆజాద్ హింద్ నాటక సంఘాన్ని స్థాపించారు ఆజాద్ హింద్ రేడియో స్టేషన్ యేర్పాటయింది. ఆ రేడియో ద్వారా వివిధ భాషల్లోనూ భారత దేశానికి ఉపన్యాసాలు అందిస్తూవుండేవారు

బోసుబాబు విశిష్టలక్షణాలు.

సుభాస్ చంద్రబోసు తెల్లటి షరాయితొడిగి నల్లటి పొడుగాటికోటువేసి, ఒక నల్లరంగుగలమకుట టోపీ ధరించేను, ఆ వేషంలో ఆయన కిరీటంలేని "భారత సార్వభౌముడు" లాగ సైనికులకు సాక్షాత్కరించేవారు. తేజఃపుంజాలు విరజిమ్మే ఆయన దివ్యాననంలో భారత స్వతంత్ర జ్యోతి తాండవిస్తూ వున్నట్లు విలోకిస్తూ సైనికులు మురిసిపోయేవారు. బోసుబాబు స్వరూపంలో పనిలో చూపులో పలుకులో, స్వాతంత్ర్య నాయలు ద్యోతకమౌతూవుండేవి. సైనికులు "నిజంగా ఈయనే మా నేతాజీ!" అంటూ కొలుస్తూ. వారి జీవితాలను అర్పిస్తాం అనిశపథంచేసి, వారి రక్తాన్ని దానంచేస్తామని నిశ్చయించారు. బోసుబాబు వారికి స్వాతంత్ర్యదానం చేస్తానని వాగ్దానమిచ్చారు.

విశిష్టనాయక లక్షణాలతో ఆయన సైనికులకు ఒక తండ్రిగా సోదరుడుగా మిత్రుడుగా మెలుగుతూ వారికి సర్వసౌఖ్యాలు కలిగిస్తూ, మాతృదేశరక్షణకొరకు భగవంతుని ప్రార్థించేవారు. సైనికులు "నేతాజీ!" అని పిలుస్తుంటే, జర్మనీవారు. "హిజ్ ఎక్సలన్సీ, సుభాస్ చంద్రబోస్" అంటూ సంబోధించేవారు

"డ్రెసన్ డెన్"లో నేతాజీకి భవనమున్ననూ. ఆయన ఎక్కువగా బెర్లినులోనే వుంటూ తన రాజధానియైన "డ్రెసన్ డెన్"కు విమానంలో అప్పుడప్పుడూ వస్తూవుండేవారు. నేతాజీకి ఒక కారు

యిచ్చారు. దానిని జర్మనీ డ్రైవరు నడిపేవాడు. కారుమీద "ఆజాద్ హిందూస్థాను పతాకం" వుండేది.

ఒకనాడు సుభాస్ చంద్రబోసు, సైనికులను సమావేశపర్చి "మిత్రులారా! నేను మన దేశాన్నుండి జర్మనీ దేశానికి రావడంలో నాస్వలాభం వుందని మీరనుకోవద్దు అనుకొంటే అదిమహాపొరపాటు సుమా. నేను మహాత్మాగాంధీగారితో అభిప్రాయభేదం పెట్టుకొని, కాంగ్రెసును విడిచిపెట్టి, ఇతర దేశాలలో ప్రతిష్ఠ సంపాదించాలని వచ్చాననుకుంటారా; అదీ పొరపాటే. నేను కష్టపడడానికే యిలా వచ్చాను. బ్రిటీషువారి పాలనంనుండి మన దేశాన్ని విముక్తి చేయుడానికే నేనిలావచ్చాను. నాయుద్ధం విజయమైన తరువాత, మన దేశానికి "స్వాతంత్ర్య భారతిని" పెట్టుకొని, వెళదాము. ఆ కానుకను మన పూజ్య బాపు పాదాలవద్ద సమర్పించుకుందాము". "జయ్ హింద్" అని ఉపన్యసించారు . . జర్మనీవారు. నేతాజీ చిత్రాలూ, ఆజాద్ హిందూఫౌజు చిత్రాలూ, ఫిలింగా తీసారు. ఆఫిలింలో యీనాటి విషయాలున్నాయి "బ్రిటిషువారు, యిండియాను విడిచిపోయిన తర్వాత, ఈ ఫిలుములు చరిత్రాంశాలుగా పేర్కొన బడతాయి" అని జర్మనీ వారనేవారు.

సుభాసుబోసు విశిష్టత

ఒకరోజున నేతాజీ, సైనికులనందరిని, సమావేశపరచి, "నేను ప్రపంచంలోమరోమూల కేగుతున్నాను. మీపనులుజాగ్రత్తగాచేస్తూ వుండండి, రవాణా సౌకర్యాలు లభించిన వెంటనే మిమ్ములనుకూడా తీసుకవెళతాను. అధైర్యపడకండి మన ఆశయం భారతస్వాతంత్ర్యం కావున ఆసాధనకే బయలుదేరుతున్నాను" అని చెప్పి. అందరి సమ్మతిని పొంది, "గులామ్ హైదర్ కెర్నల్ హాసన్ ఆలీ," జపాన్ అధికారి మరొక

జర్మన్ [illegible] నెహ్రూ [illegible] హోటలు [illegible] ప్రెస్ కేం
ను [illegible]. ఒక [illegible] త్రిగ్రామీ [illegible] పలుకరించారు—

నెహ్రూ [illegible] కార్మికులు [illegible] ఘనంగా స్వాగత
[illegible] చెప్పారు "భారతీయులారా, [illegible], అధిక [illegible] గా
గిల భారత దేశంలో పుట్టినా మీరు అదృష్టం. మీరు నెహ్రూను [illegible] మీరు
కలిసి. మీ దేశాన్ని దాస్య [illegible] మీ [illegible] నాకెంతో
ఆనందాన్ని కల్గించింది. నాకన్న [illegible] నెహ్రూ విలువమిన్న [illegible].
నేను 8 [illegible] ముందికే [illegible] ను, [illegible] 40 [illegible] మందికి
[illegible]. నే నాయకుడు [illegible] వస్తున్నారు. [illegible] వారి [illegible]
[illegible] మీరు [illegible] యులైనా [illegible] నైతిక [illegible]
[illegible] నెహ్రూ [illegible] మీ [illegible] గా [illegible] ను
[illegible]. మీ [illegible] మీ [illegible]
అని ఉపన్యసించారు.

"[illegible]" [illegible] "హిందూస్థాన్," లో
[illegible], మహాత్ము [illegible] యులారా, [illegible] ప్రాన్నారు
మీ దేశానికి బయట మీ నెహ్రూ [illegible] యుద్ధము [illegible] కొన్న నల
కోల్పారు. ఇక్కడింత అన్యోన్య మైత్రి [illegible] వారు [illegible]
మాతృదేశంలో ఎందుకలాగ [illegible] నా [illegible]
[illegible] లేను. [illegible] కొరికలు [illegible] వారిను [illegible]
చాత్రి వచ్చింది.

[illegible] న [illegible] నలుల [illegible] పూర్వ [illegible]
[illegible] గా మహాత్ములు "నేను [illegible] వచ్చింది. [illegible]
[illegible] హా [illegible] ను సన్మాన [illegible] మిక్కొన్నను."
[illegible] వాక్యాలు [illegible] వారు కిసిన [illegible]. ఒకనాటి
ఈశాన్య రైసులారా, [illegible] ఒక చిన్నక [illegible] పైని ప్రాణంగా, ప్రయాణిస్తుని

[illegible] గారు. వారితో ఫౌజు మూడు [illegible] సహాయం రాకపోవడంవల్ల [illegible] ఈ సైనికులను బ్రిటీషువారు పట్టుకొని, [illegible] ఎర్రకోటలో వుంచారు. కొన్నాళ్లకు [illegible] ''మూత్రాశ'' చేర్చి తరువాత [illegible] జర్మనీ[illegible] ఏర్పరచిన ''అజాద్ హింద్ ఫౌజు'' గాథ ఈ విధంగా జరిగింది.

సుభాసుచంద్రబోసు జపానులో స్వాగతం

[illegible] జలాంతర్గామిలో జపానునకు [illegible] జలాంతర్గామి [illegible] తేలి పయ[illegible] ప్రారంభించారు. [illegible] బ్రిటీషుయుద్ధనౌకలు [illegible] జలాంతర్గామి త్వరగా [illegible] ఆ ఫిరంగిపేల్పులకు చిక్కకుండా [illegible] దవారాలకు జపానులోని ''టోకియో'' [illegible] బోసు సురక్షితంగా జపాను [illegible] జపాను [illegible] ద్యోగులు [illegible] స్వాగతమిచ్చి [illegible] బోసుగారు జపాను [illegible] విషయాలు [illegible] వర్ణించారు. భారత దేశానికి రాబోయేముప్పును గుర్తించుకొని ఆ ముప్పును తప్పించే ఉపాయములకై [illegible] మార్గాలను అన్వేషిస్తూవున్నారు.

మోహన్‌సింగ్ రాష్ బిహారీబోసుల చర్యలు

[illegible] సమయంలో సుభాస్ చంద్రునకు రాష్ బిహారీ బోసు దర్శనం జరిగింది. ఈ రాష్ బిహారీబోసు, సుభాష్ చంద్రబోసు

లాగే హిందూదేశాన్ని విడిచివచ్చినవాడు. ఈయన "లార్డుహార్డింజి" పై బాంబును ప్రయోగించాడు. ఆ నేరాన్నుంచి తప్పించుకొనడానికై, చైనామీదుగా జపానుకు వచ్చాడు. జపానులో "ఆజాద్ హిందూఫౌజు" ను నిర్మించుటకు సలహాదారుడయ్యాడు. అంతేగాక ప్రాచ్యదేశాలలో "స్వతంత్ర భారత సంఘము" ను స్థాపించి దానికై విరివిగా ప్రచారంచేసి, ఆయాప్రాంతాలలోని భారతీయులకు మాతృదేశభక్తిని రేకెత్తించాడు. అట్టికార్యకర్తను సుభాస్ చంద్రబోసు కలిసికొని హిందూదేశానికి ప్రాప్తించబోయే ముప్పును తప్పించుటకై తగుమార్గాలను ఆలోచిస్తున్నారు.

ఇంతలో మున్ముందు కెప్టెన్ మోహానసింగు నాయకత్వాన మొదటి "ఆజాద్ హిందూ ఫౌజు" జపానువారిచే ఆక్రమింపబడిన ప్రదేశాలలో ఏర్పాటుకావింపబడింది. ఆ ఫౌజు హిందూదేశ రక్షణమునకై ఏర్పాటుచేయబడింది కావున జపానుప్రభుత్వానికి మద్దత్తుగావుండి హిందూదేశాన్ని దోచుకొనుటకు సహాయపడదలచుకోలేదు. ఈఫౌజు లక్ష్యాలనుగూర్చి లెఫ్టినెంటు గాన్ ఈవిధంగా ప్రకటించాడు.

"ఆజాద్ హిందూఫౌజు" ప్రధానలక్ష్యం భారతీయులకొరకే భారతస్వాతంత్ర్యం సాధించడం. అందుచేత ఫౌజును జపానువారికి తోలుబొమ్మగా తయారుచేసే తలంపుఫౌజునిర్మాతలకు ఆదినుంచీ లేదు. ఈఫౌజులక్ష్యాలకి అడ్డుతగిలితే జపానువారితో నైనాసరే యెదురు నిల్చిపోరాడుతాం. ఈప్రకటన జపానుప్రభుత్వానికి ఆగ్రహకారణమయింది. వెంటనే మోహానసింగును 1942 డిసెంబరులో అధికారం నుంచి తొలగించి, బంధించి, చెరసాలలో పెట్టింది.

రాస్ బిహారీబోసుమొదలైన నాయకులఆధ్వర్యాన "స్వతంత్ర భారతసంస్థ" నెలకొల్పబడినప్పటికీ తగినానాయకుడు లేక అది సక్రమంగా పనిచేయక, నిచ్ఛవంలాగ ఉండిపోయింది.

బోస్ సింగపూరులో ఆధిపత్యాలు

జపాను తన దురాశను వెల్లడిస్తూ హిందూదేశాన్ని కొల్ల గొట్టే వివిధ ప్రయత్నాలు చేసింది. అలా 1943 సమయాన సుభాసు బోసు జపాను దేశం చేరుకొన్నారు. ఇదనరిలో జరిగిన విషయాన్ని ఆకళింపు చేసుకొని బాగుగా తనసహచరులతో ఆలోచించి 1943 సం॥ జూలై 2వ. తేదీని శ్రీసుభాస్ చంద్రబోసు సింగపూరునకు వెళ్ళి ''భారతస్వాతంత్ర్య సంఘాధ్యక్ష'' పదవిని స్వీకరించారు.

5-7- 1943సం॥ తారీకున భారతస్వాతంత్ర్యసంఘు పక్షాన రెండవసారి ''అజాద్ హింద్ ఫౌజ్'' నిర్మించారు. 1943 సం॥ తేదీని శ్రీ బోసుబాబు సర్వసైన్యాధ్యక్ష పదవి స్వీకరించారు.

21-10-1943 తేదీని అజాద్ హింద్ స్వతంత్ర భారత ప్రభుత్వం స్థాపింపబడింది. ''జై హింద్'' వీరినమస్కారం ''ఢిల్లీ చలో'' వీరియుద్ధాశయం-మహాసభలో సుభాసుచంద్రబోసు ఆశయాలను విని, ఒకముస్లిం కోటీశ్వరుడు కోటి రూపాయలు విలువగల తనఆస్తి నంతా, ఈ ప్రభుత్వానికిచ్చాడు. బోసు మెడలో వేసిన పూలదండ పాటబెట్టగా ఒకరు ఒకలక్షలంటె, మరొకరు రెండులక్షలని పాడగా మరొకరు యేడులక్షలకు పాడగా మరోకోటీశ్వరుడు కోటి రూపాయలు విలువగల తన ఆస్తినంతా యిచ్చివేసి, నేతాజిమెడ లోని పూలమాలతీసుకొన్నాడు-భారతవీరనారీమణులను గూర్చియు, ఝాన్సిలక్ష్మిబాయిని గూర్చియు, సుభాసుబోసు ప్రసంగించగా ఆప్రసంగానికి ముగ్ధులై అనేకమందిస్త్రీలు, తమ ఆభరణాలు సమర్పించారు. మొత్తము రూ॥8,5,000000లు ఈ ఎనిమిదిన్నరకోట్ల రూపాయలతో ''అజాద్ బ్యాంకు'' స్థాపించారు. నేతాజీ ఫౌజునకు కావలసిన మందుగుండు సామానులకై సుబోస్ చంద్రబోస్

బంగారంతో తులతూగి తక్షణమంతా జపానుదేశానికిపంపి, బ్రిటిషు ప్రభుత్వంపై యుద్ధానికికావలసిన యుద్ధసామగ్రిని సమకూర్చారు. సుభాసుబాబు అధికారానికి లోబడివుంటున్నట్లై అండమాను, నికోబారు దీవులు, జపానువారిచ్చివేశారు. జపానుప్రభుత్వంవారి వల్ల సుభాష్ చంద్రబోస్ అధికారాన్ని జర్మని, జపానూ, ఇటలీ, థాయిలాండు, ఫిలిప్పైన్సు, క్రోషియా, మంచూరియా, బర్మా, ప్రభుత్వాలు అంగీకరించాయి. మిత్రరాజ్యాల పక్షాన రాయబారులను పంపాయి. భారత స్వాతంత్ర్య సంఘము యొక్క "రాజభాష హిందూస్తానీ," లిపి "రోమనులిపి" రవీంద్రునిగీతము "జాతీయగీతము" నమస్కారము "జైహింద్" యుద్ధాశయము "ఢిల్లీ చలో" ప్రభుత్వంపేరు "ఆజాద్ హింద్ స్వాతంత్ర భారత ప్రభుత్వము" శ్రీసుభాసుచంద్రబోసు ప్రభుత్వాన్ని స్థాపించి, ప్రథమంగా యీవిధమైన ప్రకటనచేశారు.

నేతాజీ ప్రకటన

జైహింద్

తాత్కాలిక ఆజాద్ హింద్ ప్రభుత్వ ప్రకటన

హైందవ ప్రజలు 1757 సంవత్సరాన వంగరాష్ట్రంలో. బ్రిటీషువారిచేత ఓడిపోయినవారై తరువాత ఒకశతాబ్దం ఎడతెగని పోరాటాలు సల్పారు. ఈకాలంలోని చరిత్రసాటిలేని త్యాగ పరాక్రమాలతో స్వర్ణాక్షరమై అలరారింది. ఆ చరిత్రకారులు బెంగాలు సురాజ్ దౌలా వంశీయుడైన మోహనలాల్, హైదరాలీ టిప్పుసుల్తాన్, దాక్షిణాత్యులగు వేలుతంపి అప్పాసాహెబ్, భోన్స్లే పేష్వాబాజీరావు, ఝాన్సీ బీగంరాణులు. పంజాబులో సర్దార్ శ్యామసింగు, ఆటారీవాలా. మరియుఝాన్సీలక్ష్మీబాయి, తాంతియా తోపే. కమ్రాన్ మహారాజ్, కుమార్‌సింగ్ నానా

సాహేబు మొదలగు యీ యోధుల నామములు సువర్ణాక్షరాలతో రచింపబడివున్నాయి. మన దురదృష్టవశాన మన పూర్వీకులు హిందూదేశానికి బ్రిటీషువారు గొప్ప ఆపత్తుగా మొట్టమొదట గుర్తింపలేక పోవడంచేత శత్రువుని ఏకముఖంగా ప్రతిఘటింపలేక పోయారు. ప్రజ లనుకూలసమయాన ప్రోత్సహింపబడి 1857 సంవత్సరమందు బహదుర్‌షాపతాకం క్రింద స్వాతంత్ర్య మానవుల్లాగ తుదిపోరాటం సాగించారు. ఈపోరాట ప్రారంభంలో ఎన్నిపరాక్రమ విజయాలంది నప్పటికీన్నీ, క్రమ క్రమంగా వారలోడిపోయి లొంగి పోవడం సంభవించింది. దురదృష్టవశాననూ సమర్థత కాని నాయకత్వంవల్లనూ, ఈలా జరిగింది. అయినసూ ఝాన్సీరాణి, తాంతియాంతోపి, కున్వార్ సింగ్, నానాసాహేబుల వంటి పరాక్రమశాలురు, జాతీయ స్మృతి పథమందు, మనం పరాక్రమవంత మైన గొప్పత్యాగం చేయడానికి పురికొల్పు ధృవతారల్లాగ శాశ్వతంగా ప్రకాశిస్తూవున్నారు

హైందవప్రజలు 1857 సంవత్సరం తరువాత బ్రిటీషువారిచేత బలవంతంగా నిరాయుధులుగా చేయబడి భయంకరమైన క్రూర కృత్యాలకు గురికాబడి కొంతకాలం లొంగివున్నారు. 1885 సంవత్సరంలో భారతజాతీయ కాంగ్రెసు స్థాపనంచేసి మొదటిగత ప్రపంచ యుద్ధంవరకూ, హైందవ ప్రజలు తమ స్వాతంత్ర్యాన్ని తిరుగ సంపాదించు కొనడానికి, భయావహ కృత్యాలూ, బ్రిటీషువస్తువుల బహిష్కరణం, తుదకు సాయుధ తిరుగుబాటూ , మొదలగు సాధ్యమైన పద్ధతులలో ప్రయత్నించివున్నారు. కాని, ఆ ప్రయత్నాలన్నీ విఫలాలయ్యాయి. తుదకు 1920 సంవత్సరములో బాధపడుతూ క్రొత్తవిధానంకోసంఅంగలారుస్తుండగా. "సహాయ నిరాకరణ,సత్యాగ్రహము" లనే నూతనాయుధాలతో మహాత్మాగాంధీగారు ప్రత్య

షమయ్యారు, అలాగున ఇతర [illegible] ప్రజలు గ్రాహ్యమైన దేశభక్తులై ప్రవర్తించారు. [illegible] ప్రతిపాదించిన [illegible] ప్రవేశించింది. [illegible] త్యాగ మొనర్చి ఆత్మార్పణ చేయడానికి ప్రజలు [illegible]సుచేసుకున్నారు. పట్టణాలలో గ్రామాలలో మారుమూలలు [illegible] కీయసంస్థగా ఏర్పడ్డారు. ఈవిధంగా [illegible] ప్రజలు [illegible] పరిజ్ఞానాన్ని కలిగి వారికి తమ రాజకీయ వ్యక్తిత్వాన్ని [illegible] పాదించుకొని, ఒకే [illegible], [illegible], [illegible], ఇప్పుడు నిలువగలిగారు. 1937 [illegible] మొదలు 1939 సం॥ వరకూ ఎనిమిది రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రివర్గం [illegible] పరిపాలనా [illegible] వ్యవహారాలను తాము [illegible] సమర్థత, సంసిద్ధత వారు రుజువు చేశారు.

ఈవిధంగా ప్రస్తుత ప్రపంచయుద్ధం [illegible] సంగ[illegible] తూర్పు ఆసియాలో వారి మిత్రపక్ష [illegible] యూరపులో తమ మిత్రమండలి [illegible] వారిని దెబ్బతీస్తూవున్నారు [illegible] ప్రజలు [illegible] సామ్రాజ్య[illegible] యందున్న [illegible] ఒక [illegible] నిమగ్నమై [illegible] దనాపూర్ణా[illegible] లక్షలమంది [illegible]

ముందు " ఢిల్లీ చలో " అను నినాదంతో, భారతజాతీయసైనికదళాలు నిల్చివున్నాయి. భారతీయులను బ్రిటిషు కపటప్రవర్తనం నిరాశా పరులుగా చేయడంమూలానను, తిండి లేక మాడ్చుటచేతనూ, దోచు కొనిచంపడంవల్లనూ, హిందూదేశంలోని బ్రిటిషు ప్రభుత్వం హైందవ ప్రజాదరణంనూ పోగొట్టుకొని ప్రస్తుతం అపాయస్థితిలోవుంది. ఈదు ష్టప్రభుత్వ పాలనమును అంతంచేయడానికి, ఒక అగ్గిపుల్ల అవసరం. ఆపుల్లను వెలిగించడం, భారతజాతీయ సైన్యంయొక్క విధియైవున్నది భారతప్రజల సంతోషాన్వితమైన సహాయంతోనూ. సహచర్యులును, అజేయులును, అయిన మిత్రవర్గం బలంతోనూ, భారతస్వాతంత్ర్య సైన్యము, ఓంప్రథమంగా స్వశక్తిపైని ఆధారపడి, తన చరిత్రాత్మ కమైన, దివ్యవిధిని నెరవేర్చగలగనే దృఢనమ్మకంతో వున్నది. ప్రస్తుతంస్వాతంత్ర్యోద్యమం కానున్నది. భారతీయులు తమ తాత్కా లిక ప్రభుత్వాన్ని స్థాపించుకొని ఆ ప్రభుత్వ పతాకచ్ఛాయక్రింద తమ అంతిమసంగ్రామాన్ని జరిగించవలసిన విధివుంది. కాని భారతీయ నాయకులెల్ల కారాగారాలలో బంధింపబడియుండగా, దేశంలోని జనులు పూర్తిగా నిరాయుధులైయుండగా హిందూదేశంలో తాత్కా లిక ప్రభుత్వాన్ని స్థాపించడానికిగాని, ఆ ప్రభుత్వపతాకాన సాయుధ పోరాటం సాగించడంగాని సాధ్యం కాజాలదు. కావున తాత్కాలిక ఆజాద్ హిందూ ప్రభుత్వాన్ని స్థాపించి తనుచే నిర్మించబడిన, హైందవ స్వాతంత్ర్య సైన్యసహాయంతో అంతిమస్వాతంత్ర్యపోరాటం నడిపిం చడానికి హిందూదేశమందలి జనులసహాయం కల్గిన, తూర్పు ఆసియా హైందవస్వాతంత్ర్య సంఘంవారి, కర్తవ్యమై వుంది

తూర్పు ఆసియా భారతస్వాతంత్ర్య సంఘంవారిచే తాత్కా లిక అజాద్ హింద్ ప్రభుత్వం స్థాపింపబడి, మేము మాకుగల సంపూ ర్ణహక్కు బాధ్యతల్ని గుర్తించి మాకర్తవ్యానికి పూనుకొన్నాము.

మన మాతృదేశ స్వతంత్రంకొరకు మేము సాగించేసంగరం కృషి ఫలించడానికి ఆపరమేశ్వరుని ప్రార్థిస్తున్నాము. మాతృదేశ స్వాతంత్ర్య క్షేమం కొరకునూ, ప్రపంచజాతులలో దానిఘనత కొరకునూ, యుద్ధంచేస్తూవున్న మనసోదర సైనికుల్ని, ఆ భగవంతుడనుగ్రహించుగాక అంటూ పరిపరివిధాల ప్రార్థిస్తున్నాము.

భారతదేశాన్నుంచి బ్రిటీషువారినీ, వారిమిత్రులనూ, తరిమి వేయడానికై పోరాటం ప్రారంభించి నడిపించడం తాత్కాలిక ప్రభుత్వానికి విధియైవుంది. ఆ తరువాత భారతప్రజాభిప్రాయానుసారాల నుసరించి, శాశ్వత జాతీయప్రభుత్వాన్ని యేర్పాటుచేయడంకూడా తాత్కాలిక ప్రభుత్వంయొక్క కర్తవ్యం. బ్రిటీషువారినీ, వారి మిత్రులను పారదోలిన తరువాత, భారతదేశమందు శాశ్వత భారత జాతీయప్రభుత్వాన్ని స్థాపించేవరకూ, భారతప్రజల పక్షాన తాత్కాలిక ప్రభుత్వం దేశవ్యవహారాలను చక్కబెడుతుంది. ఈ ప్రభుత్వానికి ప్రతీభారతీయునియొక్క గౌరవపురస్సర మగు భక్తిని వాంఛించే హక్కు కల్గింది. ఈ ప్రభుత్వం భారతీయులందరకీ సమానమగు వ్యక్తిమత స్వాతంత్ర్యంరక్షణానికి హామీయిస్తూవుంది. జాతియొక్క క్షేమాభివృద్ధుల్ని జనులందరూ సమానాభివృద్ధి గాంచడానికిని, గతంలో పరప్రభుత్వంచే పుట్టించి పోషింపబడిన భిన్నాభిప్రాయాలు నశింపచేయడానికీ ఈ ప్రభుత్వం పాటుపడుతుందని వాగ్దానంచేస్తూవుంది.

భగవంతునిపేరుతోడు, భారతప్రజలందరూ ఒకేజాతిగా నిర్మించిన మనపూర్వులపేరుతోడు, త్యాగపరాక్రమ సంప్రదాయానికి ధారవోసిన వీరాగ్రేసరులపేరుతోడు, భారతప్రజలను దాస్యతాశృంఖలాక్రింద చేరండి అంటూ దేశస్వాతంత్ర్యంకొరకు యుద్ధంచేయండని మేముకోరుతూవున్నాము. హిందూదేశంలోని బ్రిటీషువారూ వారిమిత్రులూ, మనకు శత్రువులు. ఆఖరుపోరాటం సాగించడానికే హైందవభూమి

నుంచి ఆశత్రువులను తరిమివేయుటకూ, ఆఖరు హైందవ ప్రజానీకం తిరుగ స్వాతంత్ర్య జాతి అయ్యేవరకూ జయమందు నమ్మకంతోనూ పట్టుదలతోనూ, పరాక్రమంతోనూ పోరాడాలని వారిని కోరుచున్నాము.

అజాద్ హింద్ ప్రభుత్వ స్వరూపం

తాత్కాలిక అజాద్ హింద్ ప్రభుత్వం పత్రాన సంతకాలు చేసినవారు,

(1) సుభాస్ చంద్రబోస్ –
రాష్ట్రపతి, ప్రధానమంత్రి, యుద్ధమంత్రి, విదేశాంగమంత్రి.
(2) కాప్టెన్ – మిసెస్ లక్ష్మి.
(3) కాప్టెన్. యస్. ఎ. అయ్యరు
(4) లెఫ్టినెంట్ కర్నల్. ఎ. సి. ఛటర్జీ (ఆర్థిక శాఖామంత్రి)
(5) ,, అజీజ్ మహమ్మదు
(6) ,, యన్. యస్. భగవత్
(7) ,, జె. కె. భోన్లె
(8) ,, గుల్‌జారాసింగ్
(9) ,, యమ్. జడ్. కయానీ
(10) ,, ఎ. డి. లోకనాథం
(11) ,, ఇషాగ్ ఖాదర్
(12) లెఫ్టినెంట్ కర్నల్. షానవజ్ ఖాన్
(13) ఎ. యమ్. సాహె (కార్యదర్శి)

మంత్రివర్గం

(1) రాస్ బిహారీబోసు
(సుప్రీమ్‌సలహాదారు.)
(2) కరీమ్ గని



సుభాష్ చంద్రబోసు

(3) దేవనాథ్ దాసు

(4) డి. యమ్. ఖాన్

(5) ఎ. యెల్లప్ప

(6) జె. తివి

(7) సర్దార్ ఇషార్ సింగు
(సలహాదారు)

(8) ఎ. యన్. సర్కార్.
(లా మెంబరు)

ఈవిధంగా ప్రకటన చేసిన తరువాత అజాద్ హింద్ ఫౌజుకు సర్వసైన్యాధికారిగా సుభాస్ చంద్రబోసు నియమింపబడ్డారు. వెంటనే బోసుగారు చేసిన ప్రకటన యీ దిగువ రచింపబడింది.

సర్వసైన్యాధ్యక్షుని హోదాతో ప్రకటన

ప్రత్యేకాజ్ఞ

అజాద్ హింద్ ఫౌజు సర్వసైన్యాధికారి

సుభాస్ చంద్రబోస్

భారతదేశ స్వాతంత్ర్యసంఘ క్షేమాభివృద్ధిని కూర్చిన్నీ, అజాద్ హింద్ ఫౌజు యొక్క క్షేమాభివృద్ధిని కూర్చిన్నీ, నేనీ సర్వసైన్యాధిపత్యాన్ని నేను స్వీకరిస్తున్నాను.

హిందూదేశ దాస్య విముక్తి కొరకు పోరాడే సైన్యానికి నాయకునిగా హిందూదేశస్థునికి ప్రపంచంలో వేరొక గౌరవం యింకొకటి లేదు. కాబట్టి ఈలాగున చేయుటం నాకు పరమానందమున్నూ, గౌరవమున్నూ, కలిగిస్తున్నాయి. కాని నేను చేయవలసిన, మహోత్కృష్టములగు రాజకార్యాల భారాన్ని నేను తెలిసికొనివున్నాను. అన్ని వేళలయందున్నూ, ఎలాంటికష్టాలు

వచ్చినమా, నాతోటిభారతీయులకు నావిద్యుక్తధర్మాన్ని నెరవేర్చ డానికై నాకు తగినబలాన్ని ప్రసాదించవలసినదని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

అనేక మతసిద్ధాంతాలకు లోనైన నలుబదికోట్ల భారతీయులకునూ నేను సేవకుడనని భావించుకొంటున్నాను హిందూదేశంలోని భారతీయులు నలుబదికోట్ల జనుల క్షేమాభివృద్ధులు నామూలాన సంరక్షింపబడేటట్లు నేను కృషిచేయస్థిరసంకల్పుడనై వున్నాను. ఇందువలన ప్రతిభారతీయునకూ ధర్మసమ్మతమైన న్యాయంతోటి, పక్షపాతరహితంతోటీ, ఈఅజాద్ హిందూఫౌజు నిర్మింపబడుతుంది. రాబోయే యుద్ధం మాతృదేశాభివృద్ధికిన్నీ స్వరాజ్య సంపాదనమునకిన్నీ, నలభైకోట్ల భారతీయుల సుహృద్భావాన్ని ఆధారంగా చూచుకొని దేశంలో. శాంతిభద్రతల్ని. కాపాడగలిగినఒకదృఢమైన సైన్యాన్ని స్థాపించడానికిన్ని. అజాద్ హిందూఫౌజు చేయుచున్నది. ఇది కొనసాగడానికిగాను, మనమొక సైన్యంగా మారాలి. దీని కొక్కటే ఆశయం. అదిహిందూదేశ స్వాతంత్ర్యాన్నిసంపాదించడం అందుకై చావో- బ్రదుకో తేల్చుకోవడం. మనం సైన్యంలోనికి వస్తే. అజాద్ హింద్ ఫౌజు ఒకనల్లరాతి గోడవలె వుండాలి. మనంముందుకు పోయినచో ఆవిరియంత్రంపై నడపబడే గోలకులాగ, ఇతరులకు ఆప డానికి శక్యంగాకుండా వుండాలి. మనపని తేలికయైనదికాదు. పోరా టించాలా కాలముంటుంది. కష్టంగాకూడా వుంటుంది కాని న్యాయ సమ్మతమై నట్టిన్నీ, సక్రమమైనట్టిన్నీ, మన ఆశయంపై నాకు దృఢ విశ్వాసమున్నది. భూభాగంలోని అయిదవవంతుజనాభాఅయిననలుభై కోట్ల ప్రజలు స్వేచ్ఛగా వుండడానికి అధికారమున్నది. అందు కొరకైవారు సర్వత్యాగాలు చేయనున్నారు. కావున ప్రపంచంలో ఏలాంటిశక్తియునూ, మనజన్మహక్కైనస్వేచ్ఛను సంపాదించు కొనడానికి అడ్డుపెట్టలేదు.

సోదరులారా! ఉద్యోగస్థులారా! సైనికులారా! మీయొక్క అకుంఠిత ధైర్య సాహసాలతో, మీ దేశభక్తితో, అజాద్ హింద్ ఫౌజు హిందూదేశ స్వాతంత్ర్య సంపాదన సాధనకై విలసిల్ల గల్గుతుంది. మనకు చిట్టచివరకు జయంగలభిస్తుంది. నాపై విశ్వాసముంచండి. మన పని యిదివరకే ప్రారంభమయింది.

"ఢిల్లీ ఛలో" అనే నినాదంతో మన జాతీయ త్రివర్ణపతాకం ఢిల్లీలోని వైస్రాయిభవనంపై ఎగురవేసేవరకూ, ఢిల్లీలోని లాల్ ఖిల్లాలో మన సైన్య విన్యాసాలూ, విశ్వాసాలూ, జరుగువరకునూ, మనం కష్టించిపోరాడి విజయమొందవలసిందే "జైహింద్".

జనరల్ హెడ్ క్వార్టర్సు
అజాద్ హింద్ ఫౌజు

ఇట్లు
సుభాస్ చంద్రబోసు

అజాద్ హింద్ ఫౌజుదళాలు

ఈలా ప్రకటించిన ఈ అజాద్ హింద్ ఫౌజులో, అయిదు దళాలున్నాయి-

1.	గాంధీదళం	దళాధిపతి	కర్నల్ ఇనయత్.	సైనికులు	2800
2.	నెహ్రూదళం	,,	గుర్బల్ సింగ్ థిలాన్	,,	3000
3.	అజాద్ దళం	,,	గుల్మాన్ సింగ	,,	2800
4.	సుభాస బోసుదళం	,,	షానవాజ్ ఖాన్	,,	200
5.	ఝాన్సీలక్ష్మిదళం	,,	లక్ష్మి	,,	1200

మలయాలో నాల్గు సైనిక శిక్షణ కేంద్రాలు నెలకొల్పారు. 7000 మంది పటల్లో శిక్షణ పొందారు.

భారతీయులిచ్చిన ధనంతో, ప్రత్యేకంగా ఒక శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి, దానిలో 43 వేలు సైనికోద్యోగులకు శిక్షణయిప్పించారు. ఇందులో సివిలియన్లు 23 వేలమంది. ఇండియన్ ఆర్మీ సైనికులు 20 వేలు

నా . . నెలు ... ..., సైన్య సమీకరణ సందర్భంలో తెలుగుల మంచిని సమకూర్చింది. ప్రభుత్వ కార్యాలయం సింగపూరునుంచి రంగూన్ మార్చారు

బ్రిటిషు వారిపై యుద్ధారంభం

1 4-2-1943 వ. తేదీని ఈ సైన్యం బయలు దేరింది. "ఢిల్లీ చలో" నినాదంతో జైహింద్ అంటూ త్రివర్ణపతాకాన్ని భుజాన పెట్టుకొని నేతాజీ మార్చి 18 వ తేదీని ఇండో బర్మా సరిహద్దుదాటి హిందూదేశంలో ప్రవేశించారు. ఆజాద్ హింద్ పటాలాలూ, జపాను పటాలాలూ కలిసి "ఇంఫాల్" ముట్టడిజరిపి దానిని పట్టుకొని అస్సాంలోనికి, చొచ్చుకపోయి "కోహిమా" ప్రాంత భూభాగాలను ఆక్రమించేసుకొన్నారు. అరకాన్ రంగంలోనూ, చిద్విన్ అడవులలోనూ, ఆజాద్ హిందూఫౌజుదళాలు ప్రత్యేకంగా బ్రిటిషు సైన్యాలతో ఘోరాహోరి పోరాడి తమపౌరుష పరాక్రమాదులను ప్రస్ఫుటంచేశారు. ఈవిధంగా యుద్ధం ఒకసంవత్సరం జరిగింది.

తిరోగమనం

కాలము తానొకరీతిగా నెపుడు నడువదు. యుద్ధము తానొకే రీతిగా ఉభయ పక్షాలకూ నడుగదు. జయాపజయాలు దైవాధీనాలు అనే ఆర్యులసూక్తి యథార్థం. పరవిక్రమంతో విజృంభించి పోరాడు తున్న ఆజాద్ హిందీ ఫౌజుకు తగిన సరఫరాలు లేకనూ, సహాయ సంపత్తులు లేకనూ, నిరంతరం ఎడతెగని వర్షపాతం పడుట చేతనూ, ఆజాద్ హిందూ ఫౌజు కొరవడినా, ఇంఫాలు రంగాలనుండి తిరోగ మించవలసి వచ్చింది.

23-4-1945వ తేదీని జపానువారు రంగూన్ వదలిపోనగా, బర్మాలోని భారతీయుల సంరక్షణార్థం మేజర్ జనరల్ లోకనాథం

నాయకత్వాన 6 వేల సైన్యాన్ని [illegible] శ్రీ సుభాస్ చంద్ర బోసు మిగతావారు [illegible] సహాయం చేశారు, [illegible] ప్రవేశించారు. ఆజాద్ హింద్ ఫౌజ్ ను తీర్చిదిద్దే ప్రయత్నాలలో వున్నారు. ఇంతలో జర్మనీ పడిపోయింది. జపానుమీద అమెరికావారు అటంబాంబు వేశారు. అందుచేత అదిలొంగిపోయింది. సుభాసుబాబు విమానంలో [illegible] దేశానికి వెళ్ళి వచ్చారు. తరువాత "తాయిహకు"లో విమాన ప్రమాదంలో స్వర్గస్థులయ్యారని ప్రకటించారు.

సుభాస్ చంద్రబోస్ ఏమయినట్టు

[illegible] ప్రత్యేక [illegible] ఆరాధించిన భారతీయుల [illegible] సుభాసుబాబు. ఆయన హిమాలయాల్లో దాగి వున్నాడని కొందరూ, మరణించాడని కొందరూ, ఎక్కడో [illegible] నిష్ఠలో వున్నాడని కొందరూ, వాదిస్తున్నారు. నిజం మాత్రం ఎవరికీ తెలియదు.

ఏదిఏమైనా [illegible] భావిస్తున్నట్లు, బోసుబాబు బ్రతికే వుంటే, తిరిగి మాతృదేశానికి రాగలిగితే భారత జాతి [illegible] మూర్తులను ఏకంచేసిన, ఏకమూర్తిగా ఆయనను [illegible] స్వాగతమిచ్చి, పులకాంకితాంగులై, పూజిస్తారు. [illegible] యిదే నివాళి. "జైహింద్"

సంస్థానాలసమస్య, నేషనల్ ప్లాను

భారతదేశంలో మొత్తం 562 స్వదేశ [illegible]. వాటి ప్రభువులు నిరంకుశంగా [illegible] ప్రజల్ని పీడిస్తూ అధిక పన్నులు వసూలుచేస్తూ అనేకవిధాల హింసిస్తూవుండేవారు. ఆ కారణం చేత సంస్థాన ప్రజలు [illegible] ప్రజాప్రభుత్వం కావాలని ఆందోళనలు సాగిస్తూవుండేవారు. ఆ ప్రయత్నాలలో చేరి జనం [illegible]

లాలుగారు వారికి అనేకవిధాల సహకరించారు. సంస్థాన రైతుల బాధ లను గురించి నెహ్రూ యెన్నో వ్యాసాలు వ్రాశి, బహిరంగసభలలో వుపన్యాసాలిచ్చి సంస్థానాధీశుల దుర్నయాలని లోకానికంతకీ వెల్లడి చేశాడు. 1936 వ సంవత్సరములో హిందూదేశంలోని అన్నిసంస్థా నాల జనులుకలసి వొక మహాసభ జరిపారు. దానికి శ్రీ. డాక్టరు. పట్టాభిసీతారామయ్యగారిని అధ్యక్షునిగా యెన్నుకొన్నారు. ఆయన వారందరికీ చక్కని సలహాలిచ్చి, అందరినీ సమైక్యంచేసి అత్యంత చాకచక్యంతో మూడు సంవత్సరాలు యేకగ్రీవంగా నడిపించారు. 1939 లో జరిగిన ఆ యఖిలభారత సంస్థాన ప్రజా మహాసభకి శ్రీజవహార్ లాల్ నెహ్రూ అధ్యక్షత వహించి దక్షతతో నిర్వహించి ఆపిమ్మటను కూడా దాని విషయమై ఎక్కువగాపాటుపడి సంస్థానా ధీశులను కొంతవరకు లొంగుబాటుకు తీసుకువచ్చి ప్రజలకి చాలా వరకు యిబ్బంగులు తొలగించారు.

ఇంకొక్క విషయం. ప్రభుత్వంలో కాంగ్రెస్ మంత్రివర్గాలు యేర్పడ్డ తర్వాత 1938 లో జాతీయ పునర్నిర్మాణ సమస్యలను పరిష్కారము చేయడానికిగాను నెహ్రూజి నేషనల్ ప్లానింగుకమిటీ అను దానిని యేర్పాటు చేశారు. దానికి ఘన ప్రజ్ఞా దురంధరులైన కె.టి. షాగారిని ఆర్థికసమస్యా పరిష్కారానికన్ని, జె.సి. కుమారప్ప గారిని కుటీర పరిశ్రమ సమస్యా పరిష్కానికీ, యింకనూ ఆయాశాఖ లలో గొప్ప ప్రజ్ఞావంతులైన వారినందరిని యేర్చి కార్యవర్గులనుగా నియమించి ఆయాసమస్యల నన్నింటి పరిష్కారానికి తగనప్లానులు తయారు చేయించారు. వారంతాతగిన శ్రద్ధలతో తమతమ విజ్ఞానా లుపయోగించి మంచి నివేదికలు సిద్ధంచేశారు.

ఈసంగతులన్నీ తెలుసుకొని జవహారుగారివల్ల యీావిప్ల వాలన్నీ జరుగుతున్నాయని తెలిసికొని, ఎక్కడో ఆయనయిచ్చిన

ఉపన్యాసం రాజద్రోహకరంగా వుందనే మిషపెట్టి నేషనల్ కమిటీకి అధ్యక్షులైన జవహరుగారిని అరెస్టుచేసి నాలుగు సంవత్సరాలు జెయిలు శిక్షవిధించింది ప్రభుత్వం. అందుచేత ఆకమిటీ చేసిన సూచనలు అమలు జరపడానికిగాని, వాటినిగురించి ఆందోళన జరపడానికిగాని అవకాశం చిక్కనదికాదు. అప్పట్లో జవహరుగారు అరెస్టు కాబడడానికి ముఖ్యంగా మహత్తర కారణం కూడావుంది. అదే ప్రపంచ రెండవ సంగ్రామం.

ప్రపంచ రెండవ మహాసంగ్రామం

నెహ్రూగారి విదేశపర్యటనలో అనగా చైనాలో వున్న సమయంలోనే యూరపుఖండంలో యుద్ధాలు ప్రారంభించాయి. అది ప్రపంచంలో కలిగిన నరుల ఉన్మాద్యానికి ఫలితం. ధనలమాంద్యమైన సంక్షోభాన్ని పెట్టుకోలేక ధనం దోచుకొందామనే దురాశలతో ప్రభుత్వాలు గల్లి ధ్వజాలుపెట్టుకొని దిగ్విజయాలకి ప్రారంభించారు. దేశమంతా బలంవుంటే జయించగలిగారే గాని ధనం స్వాధీనంకాలేదు. అదియెల్లాగాలభ్యంకాదని మారణ హోమాలు ప్రారంభించారు. అందుకోసం శాస్త్రవిజ్ఞాన మహాపండితులంతా వివిధ మారణ యంత్రాలు కనిపెట్టి దేశాలన్నీ భస్మీభూతం చేయడం ప్రారంభించారు. ఈయుద్ధహోత్రం ముందుయూరపులో ఆంగ్లేయులకీ జర్మనులకీ కలిగిన వైషమ్యాల కారణంగా ఆ వుభయ దేశాలలోనూ పుట్టినా మిగతా దేశాలకి కూడా వ్యాపించింది, వారి ప్రభావాల వల్ల. అప్పట్లో జర్మనీని పురస్కరించుకొని ఇటలీ, జపానులు వారి వారి వైపులనుంచి తగులపెట్టుకొంటూ వస్తూవుంటే, ఇంగ్లాండును పురస్కరించుకొని రష్యా అమెరికాలు తమ తమ వైపులనుంచి తగులబెట్టుకొంటూ రావడం ప్రారంభించారు.

ఆనాడు హిట్లరు నాయకత్వాన జర్మనులేగాక, యిటలీ జపానులుకూడా వడుపటికి గొప్పగా విజృంభించి యావత్ప్రపంచాన్నీ దగ్ధపటలం చేశేస్తున్నారు. ఆ యుద్ధజ్వాలలను చల్లార్చు దామని అమెరికా రష్యాలు ఎంతెంతో ప్రయత్నాలు చేశారుగాని ఆర్ప లేకపోతున్నారు. అందులో చిక్కుకొని రష్యా యించుమించు పూర్తిగా నాశనమైపోయింది. ఇంగ్లాండు కూడా దానిలాగే మసి అయిపోతోంది. శతాబ్దాలుగా సామ్రాజ్య భోగా లనుభవించిన ఆంగ్లేయులా మంటలలో ఎలకపిల్లలలా మాడిపోతూ వున్నారు. ఈమిత్రసమ్మేళి వారి యెత్తులేమీ హిట్లరు ప్రతాపం ముందు పనికి వచ్చాయికావు. ఇంగ్లండేకాక యింగ్లీషువారి పరిపాలనలో వున్న దేశాలమీదికి కూడా ఆయుద్ధజ్వాలలు నాల్కలు జాపుకొంటూ వచ్చేస్తోంది. మన దేశంమీదకి కూడా ఆసెగలు తగులనారంభించాయి. ఆనోజులలో యింగ్లీషువారు మేకపోతుగాంభీర్యంతో నిలబడ్డారేగాని ఒక్కరికీ గుండెలు తాళడంలేదు. అదీసమయం ఇప్పుడు జవహరులాలుగారు చైనానుంచి యిండియాకి తహతహ లాడుతూ పరుగెత్తుక వచ్చిన కారణం! నాజీలు దేశాలన్నింటినీ మారణ హోమం చేసేస్తున్నారన్న సంగతి పూర్తిగా తెలుసుకొనిచాలా చింతిచారు. "ఈసామ్రాజ్య కాంక్ష చాలాదారుణమైన దనిన్నీ, ఎవరి మట్టుకు వారు తమ తమ సామ్రాజ్యాలని విస్తరింపజేసు కోవాలన్న దురాశలతో, సామ్రాట్టులూ సామ్రాట్టులూ కొట్టుకోవడం అటు వుంచి, నడుమనున్న అన్నెమూ పున్నెమూ యెరుగని బక్క వాళ్లందరినీ కూడా క్షోభపెట్టేస్తూ వుంటారు, అన్యాయంగా. అతిసున్నితమైన హృదయాలని గొడ్డళ్లతో పగుల గొట్టుతూ వుంటారు. ఐరోపా అంతా కత్తులతో సాములు చేస్తున్నారు. చక్రబాణాలు త్రిప్పేస్తున్నారు. చిచ్చుబుడ్లు వెలిగించేస్తున్నారు. తారాజువ్వలు తారామండ

లాన్ని అందు కొంటూన్నాయి. తాటాకు కొంపలమీదపడి తగల పెట్టేస్తున్నాయి. అంటుకొన్న కొంపలోనే ఆరిపోదుగదా! మొత్తా నికి అంతా పరశురామ ప్రీతి అయిపోతుంది. చివరికి విజేతలకి మిగి లేది! భస్మీపటలమే. అయినాసరే అప్పుడే "మేముజయించాము!" "అని రొమ్ములు గుద్దుకొంటూ ఆనందించేది." అంటూ నెహ్రూ డోలాయమాన చిత్తంతో చలించి పోయారు.

యావత్ప్రపంచమూ అగ్నిజ్వాలలతో యీవిధంగా తగుల బడిపోతూవున్నా మలయా, సింగపూరు, బర్మాలు జపానువారి స్వాధీనమైపోయి మన సరిహద్దులో శత్రుసైన్యాలు సిద్ధంగావున్నా "మీకు స్వతంత్రం యిచ్చేస్తాము. ఎల్లాగో ఈ శత్రువులని తరిమికొట్ట డంలో మాకు తోడుపడండి" అని మాత్రం అనడానికి ప్రాణాలు వొప్పటంలేదు బ్రిటిషుప్రభువులకి.ఇంకావారి 'అడేజాంబడేజాములు" మితిమీరిపోతున్నాయి. అవతలనుంచి జపానువారు రాయబారాలు పంపుతున్నారు మన కాంగ్రెసుకు. "మీరుసై" అంటేచాలుఒక్క క్షణంలో ఈ బ్రిటిషువాళ్ళని యింగ్లండు పట్టించుతాం ఏమంటారు? అని. అందుకుమాత్రం మన జవహరుగారు గాని, గాంధీగారు కాని వొప్పుకోలేదు. కష్టమైనా నష్టమైనా మనకీ యింగ్లీషువారికీ సరిపోతోంది. ఇస్తారా యిస్తారు. లేకపోతే నయాన్నో భయాన్నో, ఎదిరించో బెదిరించో మనమే పుచ్చుకోవాలిగాని "చవటదద్దమ్మల మైనట్లు" మనకి చేతగాక పైవాళ్ళచేత కొట్టించడమేమిటి? అనక మోసపోయి మొత్తుకున్నా! దుగరా పోయి కొంగరా వస్తే? అప్పుడేమిటి చేసేది? ఎవరితోటి చెప్పుకొనేది? "అని ఆలోచించి" మీరూమీరు మీ మీ బలాబలాలేవో చూచుకోండి గాని మమ్మల్ని మాత్రం యిందులోకలపవద్దు. అనివొక్కటే సమాధానం పంపించే సింది మన కాంగ్రెసి, 1940 మార్చిలో బీహారురాష్ట్రంలోని

"రాంఘడ్" అనే గ్రామంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ అధ్యక్షతను జరిగిన కాంగ్రెస్ మహాసభలో తీర్మానించింది.

ఆ మహాసభలోనే యింకా యిల్లా తీర్మానించి వైస్రాయి గారికి పంపించారు. బ్రిటిషువారు భారతీయులకు స్వాతంత్ర్యపు హక్కును ఇప్పుడు అంగీకరించి యుద్ధానంతరమును చి యిచ్చేటట్లు లైతే మా భారతీయులమందరము యిప్పుడే వచ్చి మీతో బాటు శత్రువులని తరిగికొట్టడములో సాయపడతామనిన్నీ, అల్లాగ మీరు సమ్మతించకపోతే యిప్పుడే మేము వ్యక్తిసత్యాగ్రహాన్ని ప్రారంభించి మీతో దౌర్జన్యరహిత స్వాతంత్ర్యపోరాటం ప్రారంభించుకొనున్నామనిన్నీ, వైస్రాయిగారు అందుకు సమ్మతించలేదు. అందుకైని గాంధీగారు స్వయంగా వెళ్ళి వైస్రాయిగారిని కలుసుకొని మాట్లాడితే వారు ఈయుద్ధంలో గెలుచుకొంటామా మా యింగ్లాండుతో శాంతి యుండియూకూడా వుంటుంది. వోడిపోతే వాంతో పాటు యిగి పోతుంది కాని మీకు మేము యిల్లాంటిక్లిష్టపరిస్థితిలో స్వాతంత్ర్యం యివ్వడానికి సమ్మతించామంటే మాకు నామోషీ కాదా? అప్పుడు మేము చేతగానివాళ్ళమని తేలిపోతుంది కాదా? మీరు సాయాలు చేయాలనివుంటే చేయండి లేకపోతే మానండికాని మీ బెదిరింపులకి ఝడిసి స్వరాజ్యం యిస్తామా? అంతకంటే నాహార్డా యింకేముంది. మీయిష్టంవచ్చినట్లు చేసుకోండి. మాకు చేతనైనట్లు మేము చేస్తాము. అని సమాధానము చెప్పారు.

దానితో వ్యక్తిసత్యాగ్రహం వెంటనే ప్రారంభించడానికి నిర్ణయించారు కాంగ్రెసువారు. ఈపర్యాయము దీన్ని వినోబాభావే గారు మొదట ప్రారంభించాలనిన్నీ, ఆ వెనుక జవహరు చేయాలనిన్నీ అంతట యావన్మందీ ఎవరిమట్టుకు వారే చేసుకో వచ్చుననీ నిర్ణయించారు గాంధీగారు. "యుద్ధములో బ్రిటిషువారికి

మన భారతీయులెవ్వరూ, ఏవిధముగానూ సాయాలు చేయకూడదని ప్రోపగాండా చేయడమే యిప్పటి గాంధీ వ్యక్తి సత్యాగ్రహము ముఖ్య పద్ధతి. ఆసంగతి తెలుసుకొన్నారు ప్రభువులు. అంతే మళ్ళీ ఒకొక్కరినే తోలేసి బందీలలో వుంచివెయ్యడమే మనకర్తవ్యం అని నిశ్చయించుకొన్నారు. మొట్టమొదటగా వినోబాభావేగారిని బంధించారు, ఏదో సాకుపెట్టి. ఆతర్వాత ఎప్పుడో జవహరుగారు గోరక్ పూరులో యిచ్చిన వుపన్యాసము రాజద్రోహకరంగా వుందనే కేసుపెట్టి ఆయనను అరెస్టు చేశారు. ఇంకేం యిదే వరుస, ఒకట్లూ, పదులుగా, వందలుగా, వేలుగా, యీలా 23000 మందిని బంధించేశారు.

ఆఖరులోనూ గాంధీగారినీ, సర్దార్ వల్లభాయిపటేలుగారినీ, మౌలానా అబుల్ కలాం అజాద్ గారినీ, యీవిధంగా నామరూపాలున్న నాయకులనీ, ఉపనాయకులనీ. అందరినీ ఏకసంతర్పణగా బంధించారు. జవహరుగారిని కోర్టులో విచారణచేసి నాలుగేళ్లు కఠినశిక్ష వేశారు. అప్పుడు ఆన్యాయమూర్తితో జవహరుగారు సహజచమత్కారంగా సమాధానం చెప్పారు. "అయ్యా, నాకు జెయిలంటే భయంలేదు. అదినాకు క్రొత్తకాదు దానికి నేనూ క్రొత్తగాదు ఇది యిప్పటికి తొమ్మిదోపర్యాయం. నా జీవితంలో సగానికిపైగా కాలాన్ని జెయిళ్లల్లోనే గడిపాను. అయినా యింతకాలంలోనూ సరి అనుకోను. నాకు పగపాటే అరటికి కటికికొట్లల్లో బ్రతికాను. ఇప్పుడు తమరు నాకు విధించిన శిక్షకూడా ఏమంత చెప్పుకోదగ్గంతగానూ లేదు. కాని ధర్మమూర్తులు తమరు ఒక్క సంగతి మాత్రము మరచిపోకండేమ. ఇల్లాంటి విచారణలు, శిక్షలు ఎంతమందికి వెయ్యాలో ఆలోచించుకోండి. ఒకనాయకుడు బంధింపబడితే వాడి వెనకాలే లేస్తాడు మరొకడు, ఆ స్థానంలోకి. ఇల్లా ఎందరోవస్తారు. పోతారు.

ఇది యావద్భారత దేశానికీ సంబంధించిన మహాసమస్య మహాసంస్థానున్నా. నన్నొకడిని బంధించినంతమాత్రాన ఇది ఆగిపోయేది కాదు. ఏలినవారికి విచారించడానికి వోపికా, ప్రభుత్వానికి బంధించేందుకు ఖానాలూ వుండాలిగాని జనానికి యేమిలోటు ? 40 కోట్ల భారతీయులలో. మరిన్ని మేమందరమూ బంధింపబడడానికి కారణమైనది అల్పవిషయముకాదు. నలభై కోట్లమంది భారతీయులకు సంబంధించిన జాతీయసమస్య. మేము శిక్షితులమయ్యేదీ ఆ సమస్యా పరిష్కారానికే. తమరు విచారణచేశేదీ ఆ సమస్యా పరిష్కారానికే అన్నసంగతిమాత్రం జ్ఞాపకంవుంచుకొని న్యాయాన్యాయాలు తీర్మానించాలని మనవిచేస్తున్నాను'' అన్నారట.

ఆ జడ్జీగారు పాపం ఖిన్నుడైపోయాడట ఏమీచెప్పలేక. తుదకి ''నాయనా ! నీమాటల్లోని సత్యాన్ని గ్రహించానుగాని, నేను చేసే విచారణకీ, వేసేశిక్షకీకూడా స్వతంత్రుడను కానుసుమా అని మాత్రము తన తమార్పణ చెప్పుకొన్నాడట. సామ్రాజ్యవాదుల్ని ఆశ్రయించి, వారిప్రాపకాలుకోరేవాళ్ల బ్రతుకులిల్లా వుంటాయి. వాళ్లు ''నీతల్లి పీకకోసుకురా'' అన్నాసరే ''పెళ్లాం కాళ్లు తెగ్గొట్టుకురా'' అన్నాసరే ''అదేమిపని?'' అనడానికేమైనా హక్కు వుంటుందా? అదేకదా బానిసబ్రతుకంటేను. అని అనుకొన్నారు జవహరుగారు. ఆయనకి నాలుగేళ్లు కఠినశిక్ష విధించారా న్యాయమూర్తి. ఆసంగతి విని చర్చిలుగారి వంటివారు కూడా నిశ్చేష్టులైపోయారు, మనబ్రిటిషుప్రభువుల అక్రమచర్యల నాలకించి. ఆయనశిక్షకి నిరసనగా యావద్భారతమూ వూరేగింపులూ నినాదాలు చేశారు.

మనదేశ నాయకులందరినీ అరెస్టులుచేసిన స్వల్పకాలంలోనే జపానువారు పెరల్‌హార్బరు మీద దండయాత్ర చేశారు. ''ఇంక నుంచుకువస్తాం'' దన్ని తెలిసి అమెరికావారుకూడా దిగారు, అప్పుడు

సమరంగంలోకి. ఊరికేవారు దిగడమే కాదు, బ్రిటిషువాళ్లని గట్టిగా చీవాట్లు పెట్టారు "ఇదా సమయం! జాతీయవాదులని రాజద్రోహులని మిషపెట్టి వేలాదిజనాన్ని బంధించడానికి. ఇంతకంటె నీకొంపకి నీవు నిప్పుపెట్టుకోవడం ఇంకోటుంటుందా? ఎవరు చెప్పారు నీకీబుద్ధి! తక్షణం వాళ్లనందరిని విడిచిపెట్టిసహాయం కోరు!" అని చెప్పేసరికి హడలిపోయి మన వైస్రాయి "లిన్ లిత్ గో" ప్రభువుగారు వెంటనే 24గంటలలో విడిచిపెట్టేశారు. రాజకీయ ఖైదీల నందరినిన్నీ, ఏ షరతులు కోరకుండా.

ఇటువంటి విషమపరిస్థితులలో కూడా భారతీయులపట్ల యింత దారుణంగా వ్యవహరించే బ్రిటిషువాళ్లకు ఎందుకు సాయంచెయ్యాలి? అనిగాంధీగారికీ, నెహ్రూగారికీనూ మహా అసహ్యం వేసుకువచ్చింది. తుదకి లిన్ లిత్ గో ప్రభువుగారు గాంధీగారిని కలుసుకొని (తన అవివేకానికి క్షమాపణ చెప్పుకొని) ఈ యుద్ధంలో మన భారతీయులందరిచేతనూ సాయము చేయించమనిన్నీ యుద్ధానంతరం మనమూ మనమూ బ్రతికి బాగుంటే స్వరాజ్యం మాట ఆలోచిద్దాం" అని. పాపం గాంధీగారి హృదయం ద్రవించింది. దీర్ఘంగా ఆలోచించారు. తుదకి ఒక తీర్మానానికి వచ్చారు "ఎల్లాగైనా దుష్ట నాజీల తత్వాలకంటె మిత్రరాజ్యాలు గుడ్డిలో మెల్ల. కొంతలో కొంతనయమనిన్నీ, ఏమాత్రమైనా సత్యమూ, ధర్మమూ, న్యాయమూ, ప్రగతిశీలత్వం మిత్రమండలికేవుంది. నాజీలు శుద్ధకసాయిలు కనుక వీళ్ల పక్షం వహించడమే యెప్పటికైనా, శ్రేయోదాయకమనిన్నీ, అప్పుడు చెప్పేశారు గాంధీగారు. "మాచేతనైనంత చేస్తాము. చేయలేకపోతే ఊరుకొంటాము. కాని వ్యతిరేక ప్రచారాలు మాత్రం చేయము, ఇష్టమున్నవాళ్లని రిక్రూటు చేసుకోండి. లేనివాళ్లని బాధించకండి." అని చెప్పి తర్వాత నింపాదిగా జవహరులాలుకూ నచ్చచెప్పారు. కయ

నికి కూడా మిత్రమండలివారిపై అంతరంగికంగా సానుభూతి చిన్నప్పటి నుంచీ వుండేవుంది. కనుక ఆయనా గాంధీ ఆదేశానికి ఆమోదించారు.

క్రిప్స్ రాయబారం

జపానువారి పురోగమనం చాలా తీవ్రంగావుంది. వారి సైన్యాలు విజృంభించి ఆగ్నేయ దిశగాపోయి ఆగ్నేయ ఆసియా దేశాలైన హాంకాంగు, ఫిలిప్పైను దీవులు, మలయా సింగపూరు దీవులు, థాయిలాండులను స్వాధీనం చేశేసుకొంది. బర్మాని జయించడం కూడా యించుమించు పూర్తి అయిపోయినట్టే. భారత దేశ సరిహద్దులు చేరుకొంటున్నాయి జపాను సైన్యాలు. "మనమూ మనమూ ఏకమయ్యామంటే బ్రిటిషువాళ్ళని నశింప జెయ్యడానికి రెండు క్షణాలుచాలు. ఏమంటారు? అని మనకో రాయబారం పంపారు. జవహరుగారు స్వామిద్రోహానికి వొడిగట్టనన్నారు. ఇస్తే వాళ్ళ చేతుల్లోంచే పుచ్చుకోవాలి. చస్తే వాళ్ళ చేతుల్లోనే చావాలి కాని ఇతరులకి చేజాచడమనేది మా పద్ధతి కాదని స్పష్టంగా చెప్పేశారు "మాది దౌర్జన్యరాహిత్య సిద్ధాంతము. దుర్మార్గానికి సమ్మతించేది కాదు. ద్రోహానికి కొడిగట్టేది అసలే కాదు. అని సమాధానమిచ్చారు. ఇదంతా 1941 లోని కథ.

సరిగా అదే సమయంలో చైనా ప్రభువు "చాంకై షేక్ దంపతీయుక్తంగా మన దేశం వస్తున్నా"మని వర్తమానం పంపారు. భారతీయులంతా వారికి బ్రహ్మాండమైన స్వాగతమిచ్చారు. చాంకై షేక్ దంపతులు బ్రహ్మానందం పడ్డారు. మన కాంగ్రెసువుద్యమాన్ని పూర్తిగా చదివారు. అర్థం చేసుకొన్నారు. సానుభూతి కనబరిచారు. "వెంటనే భారతీయులకి స్వాతంత్ర్యం యిస్తేనే తప్ప మనకి యుద్ధంలో విజయం సాధించడం సాధ్యంకాదని చర్చిలు దొరగారికి

నచ్చ చెప్పవలసిందిగా అమెరికా ప్రెసిడెంటు "రూజ్ వెల్టు" గారికి లేఖ వ్రాసియిక్కడనుంచే పంపించారు. దానితో బ్రిటనులో సంచలనం బయలు దేరింది. ఇచ్చేయండి అనికొందరు, ఇవ్వద్దని కొందరూ, యిద్దాము లే తొందరెందుకని మరికొందరూను.

ఎల్లాగో క్రిందామీదా పడి "సర్ స్టాఫర్డుక్రిప్స్" అనే దొర గారిని 1942 మార్చిలో మనతో సంప్రదించడానికీ, మరొకటులు యేర్పాటు చేయడానికీభారత దేశానికి, రాయబారిగా పంపించారు. ఆయన ఢిల్లీవచ్చి కాంగ్రెస్ మహానాయకులైన గాంధీ నెహ్రూలనూ, ముస్లింలీగు మహానాయకుడైన జిన్నా సాహేబును రావించి సుదీర్ఘంగా సంప్రదింపులు జరిపారు. క్రిప్సుదొరగారు బ్రిటిషువారి ముఖ్యన్యాయవాదులలో వొక్కడున్నూ, తీవ్రమైన కార్మికవాదిన్నీ, విశేషించిమనజవహరుగారికి మిత్రుడున్నూ అయి వున్నారు. అయితేమాత్రం ఆయన తమప్రభుత్వ ఆదేశాల నతిక్రమించి యేమీచేయలేడుగదా! అయినా ముందు యేదోవిధంగా, పరహస్తాలలోంచి, అధికారాన్ని హస్తగతం చేసుకొని ఆ తర్వాత మనలో మనం, ఏదో ఒకవిధంగా సర్దుబాటు చేసుకుంటే సరిపోయేది. కాని మన వైస్రాయిగారు రాజకీయపు టెత్తులు బాగా తెలిసిన వాడవడంచేత, ముస్లింలీగును మనతో కలియకుండా వేసి "మాంది మాకు ముందే విడగొట్టకపోతే, హిందువులుమాకు అన్యాయం చేస్తారని" మొండివాదం ప్రారంభించమని జిన్నాసాహేబుగారికి బోధించాడు. దానితో క్రిప్సురాయబారం విఫలమైపోయింది.

జవహర్‌లాల్ క్రిప్పురాయబారాన్ని విమర్శించుట

గాంధీగారు ఎంతోచాకచక్యంగా ప్రవర్తించారు. కాని లాభంలేకపోయింది క్రిప్సురాయబారంలో జవహర్‌లాల్ నెహ్రూ గారు నిర్మొగమాటంగా యీదిగువ విషయాలు పేర్కొన్నారు.

"భారత దేశస్వాతంత్ర్యమంటే, పరిపాలనలోనున్న బర్మా, మలయా, ఇండోచైనా, డచ్ ఇండీస్, మొదలగు ఇతర ఏషియా జాతులన్నింటి స్వాతంత్ర్యానికి ఇది చిహ్నంగానూ, నాందిగానూ, వుండాలి. ఇరానున్నూ, ఇరాకున్నూ, కూడా పూర్ణ స్వాతంత్ర్యం పొందాలి. ప్రస్తుతం జపాను వశమైయున్నట్టి రాజ్యాలు యిక మీదట మరే వలస దేశపరిపాలన రాజ్యానికీ ఆధీనపరచరాదని స్పష్టంగా గ్రహించాలి." నెహ్రూగారు చెప్పినవిషయాలు వైస్రాయి గార్నీ, క్రిప్సుగార్నీ, కలవరపరచాయి.

క్రిప్సు తన రాయబారాన్ని భగ్నంచేయడమే గాకుండా "ఈరాయబారం గాంధీగారిమూలాన చెడిపోయింది. ఆయన సరైన వ్యక్తికాడు. తనుపట్టిందే పంతమనే భావంకలవాడు" అంటూ గాంధీ గారిమీద నిందవేసిపోయాడు. దానితో జవహర్ లాలునకు వొళ్ళు మండింది. రాజీవైఫల్యానికి, మీ వైస్రాయిగారున్నూ, మీ ప్రధాని చర్చిలుగారి దురాశయున్నూ, మీ బ్రిటిషు సామ్రాజ్య తత్వాల్లో కారణంగాని, గాంధీగారెంత మాత్రమూ కాదు అని పూర్తిగా ఖండిస్తూ ప్రకటించారు. "అసలైన అధికారాలు మీచేతుల్లో పెట్టుకొని, ఏవోయిస్తాం పుచ్చుకోండి" అంటే రాజీయెల్లా కుదురుతుంది అని క్రిప్సురాయబారాన్ని నిశితంగా విమర్శించారు. ఈపద్ధతుల్లో భారతీయులు యుద్ధాల్లో వుత్సాహంతో యెల్లాపని చేస్తారు? అని కూడా తుదివాక్యం ముగించారు.

ప్రారంభ సభా ప్రదేశ ప్రాశస్యం

"క్విట్ ఇండియా" తీర్మానంచేసిన, ప్రదేశంయొక్క పవిత్రత ఏమనగా బొంబాయిలోని "గోవాలియాటాంకు మైదానం"లో దాదాబాయ్ నౌరోజీ అచంచలకృషిచేత, 1885 సంవత్సరంలో, కాంగ్రెసుమహాసభ స్థాపన

ఈ తొలిసభలో ప్రధానవ్యక్తి, శ్రీ. ఏ. ఓ. హ్యూమ్. ఈయనస్కాటిష్ దేశభక్తుడు. సంస్కర్త, ప్రజాసామ్యంపట్ల అచంచలవిశ్వాసంగల వ్యక్తి, 1852 లో, ఆయనఉద్యోగం విరమించుతూ, మావంటివిదేశీయులకు భారతీయులపట్ల ఏలాంటి సానుభూతి వున్నప్పటికిన్నీ, భారతీయులే తమకుతాముగా ఒక సంస్థను ఏర్పాటుచేసుకొని, సిమ్లాలో చల్లగా, హాయిగా, జీవితాలనుగడపే పాలకులకు, భారతీయుల నికృష్ట జీవితాలనూ, కష్ట నష్టాలను, కనీసంకోర్కెలనూ, విన్నవించుకోవాలి. దానివలన కొంతైనా మేలు కల్గుతుంది. అనిసూచించాడు. ఈసూచనఫలితంగా ''ఇండియన్ నేషనల్ యూనియన్ ''అనేసంస్థను స్థాపించారు. మొదటి మహాసభ పూనాలో జరగాలని అనుకొని అప్పుడక్కడ కలరా వుండడంచేత. దానిని బొంబాయికి మార్చారు.''ఇండియన్ నేషనల్ కాంగ్రెసు అనే'' పేరుగా మార్చారు. గోకుల్ దాస్ తేజ్ పాల్ సంస్కృత కళా శాలలో 72 మంది ప్రతినిధులతో 1885 డిశంబరు నెలలో జరిగింది. ఉమేష్ చంద్రబెనర్జీ, అధ్యక్షులుగా వున్నారు ఇదే సమయంలో. కలకత్తాలో సురేంద్రనాథ్ బెనర్జీ, ''భారత జాతీయ మహాసభ'' అనే దానిని జరిపించారు. తరువాత యిది కాంగ్రెసులో విలీన మయింది.

''క్విట్ యిండియా'' తీర్మానం

క్రిప్సు రాయబారం విఫల మవడంతోటే, కాంగ్రెసులోనూ భారతీయులలోనూకూడా, పెద్ద సంచలనం బయలుదేరింది. ఈ దెబ్బతో తాడో పేడో తేలిపోవాలని యీనాన్నాజీ, పట్టు పట్టారు. బొంబాయిలోని గోవాలియాటాంకు మైదానమందే ఎ. ఐ. సి. సి సమావేశం 1942 సం॥ ఆగష్టు 8. వ తేదీని జరిపారు. దానిలో

"క్విట్ యిండియా తీర్మానం" ప్రవేశపెట్టి ఆమోదించారు. అనగా బ్రిటిషుపాలకులారా! హిందూదేశాన్ని ఖాళీచేసి వెళ్ళండి. మీ ప్రభుత్వం మాకక్కర్లేదు. ఇదిమాదేశం. మాదేశాన్ని మేము పాలించుకొంటాము.

మా పరిపాలన మాకు కావలసినట్లు మేమే చేసుకొంటాము. మీరు తక్షణమే మా దేశం విడిచి వెళ్ళకపోతే "అవిగో సరిహద్దులో నేవున్నాయి శత్రుసేనలు! మంచిమాటలతో చెప్పితే మీరెల్లాగా వినేలాగ లేరు. తక్షణం మీ సామానులన్నీ సర్దుకొని వెళ్ళిపోండి." అని అర్థం వస్తుంది 1942 ఆగస్టు 8వ తేదీని ఆమోదించిన యీ సూత్రాన్ని వెంటనే వైస్రాయిగారికి పంపించారు. అందులో "మీరు వెంటనే మా దేశంవిడిచి వెళ్ళిపోండి. అల్లాపోకపోతే మొత్తం దేశమంతా ఒక్కమాటగా ప్రభుత్వంమీదతిరుగుబాటుగా సత్యాగ్రహం చేస్తాము. ఈ తాఖీదు చూచుకొన్న వెంటనేకనుక మాకు సంపూర్ణ స్వాతంత్ర్యం యిచ్చేస్తే యిప్పుడైనా మించిందిలేదు. మీరాక యుద్ధాలలో మాశక్తివంచన లేకుండాసహాయపడతాం. లేకపోతే మీకూ మాకూ రాంరాం" అని వ్రాసిపంపారు.

అది చదువుకొని సామ్రాజ్యవాది లిన్‌లిత్‌గో ప్రభువు. కాలరుద్రుడులాగ వుగ్రుడై పోయాడు, తక్షణం ఆర్డరిచ్చేశాడు పోలీసు శాఖకి. "ఎక్కడ కనిపించిన కాంగ్రెసువాణ్ణి అక్కడనుంచే యేరేసి ఖైదుకొట్లల్లో బంధించెయ్యవలసిందని. చోటు చాలకపోతే యితర నేరస్థులని విడిచిపెట్టేసినాసరే, ముందు వీళ్ళ నొక్కడినీ బయట లేకుండా బంధించెయ్యాం" డన్నాడు.

కాంగ్రెసు నాయకులను అరెస్టు

1942 సం॥ ఆగష్టు 7 తేదీ రాత్రిమహాత్మాగాంధీగారు "క్విట్ యిండియా" తీర్మానాన్ని రచించారు.

అరు జాములు కాకపూర్వమే గాంధీగారినీ, కాంగ్రెసు కార్యనిర్వాహకసభ్యుల్నీ, ప్రభుత్వంవారు బంధించారు. ఈవార్త తెలియగానే దేశమంతటా గొప్ప ప్రజాసంక్షోభం కలిగింది. కాంగ్రెసు నాయకులను ఎక్కడివారి నక్కడనే బంధించారు. బహిరంగ సభల్ని నిషేధించారు. ప్రజలు తీవ్రమైన కోపాలతో చెలరేగి పోయారు.

గాంధీగారినీ, సరోజినీదేవినాయుడునీ పూనాలో ఆగాఖాన్ భవనంలో బంధించారు. జవహర్‌లాల్ నెహ్రూనూ, అబ్దుల్ కలామ్ అజాద్‌నూ, వల్లభాయిపటేలునూ, కృపాలనీనీ, నరేంద్రదేవునీ "అహమదు కోట" జైళ్లలో పెట్టారు. ఎవరినెక్కడ వుంచారో కొంత కాలందాకా యెవరికీ తెలియనీయ లేదు ప్రభుత్వం. నాయకులు అరెస్టు కాబడిన సంగతికూడా కొన్నిరోజులదాకా యెవ్వరికీ తెలియలేదు. నాయకులు కనబడక పోయేసరికల్లా దేశమంతటా పెద్ద అలజడి బయలుదేరింది. మహోప్రళయం పట్టించేశారు, ఆవేశాలతో.

అప్పటికే ముఖ్యంగా బయటనున్న నాయకులంతా అలహాబాదులో ఆలిండియా కాంగ్రెసు మహాసభ జరిపారు. అందులో ప్రతిపాదించిన తీర్మానాలేమిటో ఆమోదించిన వేమిటో అంతగా యెవ్వరూ పట్టించుకోలేదు. కాని సభ అంతా మహాకోపావేశాలతోటే జరిగి దాంతోటే పూర్తయింది. ఇంక ఆమర్నాటి నుంచే ప్రజలు తండోపతండాలుగా చెలరేగుతూ తిరుగుబాటు ప్రారంభించారు, ప్రభుత్వంమీద. కొన్ని మాసాలపాటు యీ సంరంభం భారతదేశ చరిత్రలో యెన్నడూ కనీ వినీ ఎరుగనంత ఉచ్ఛస్థాయిలో అపూర్వమైన పద్ధతుల్లో [illegible] జరిగింది. భారతీయుల శౌర్యాన్ని బ్రిటిషు ప్రభుత్వానికి కొంచెము మచ్చు చూపించారు. ఈ [illegible]లో విజయమో వీరస్వర్గమో సాధించాలని పట్టుబట్టారు. ఎక్కడి పోలీసుస్టేషను లక్కడే లూటీచేయబడ్డాయి.

తగులబెట్టబడ్డాయి. ఎక్కడి రైల్వేస్టేషను లక్కడే ధ్వంసంచేయ బడ్డాయి. ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒక్కమాటుగా భస్మీభూతం కాబడ్డాయి. ఎక్కడ చూచినా అశాంతి పెచ్చుపెరిగి పోయి విలయ తాండవం చేసింది.

కాని ఒక్కరినీ తిట్టాలేదు కొట్టాలేదు. ఇది తమాషా. దానితోటి మనఆంగ్లేయులకి భారతీయుల శక్తిసామర్థ్యాలెలాంటివో సాహసా లెలాంటివో కొంచెము అర్థమయ్యాయి. ఇంతటి శక్తి పరులూ ఎందుచేత దౌర్జన్య రాహిత్యంగా యిన్ని యేళ్ళనుట్టి స్వరాజ్య పోరాటాన్ని నడుపుతున్నారో అది అర్థమైంది. ఇంక యిప్పుడీ దేశాన్ని పాలించడ మెల్లాగ ? స్వరాజ్య మియ్యడమా ? మానడమా ? మానితే ముందింకా యేమి ముంచుకు వస్తుందో అనే ఆందోళనలు బయలుదేరాయి ప్రభుత్వం హృదయాలలో. ఇంక యిక్కడ మనకీ మనప్రభుత్వానికీకూడా భద్రం లేదని గ్రహించారు. అయినా ప్రాణంపోయే దాకా గుప్పెట్లో డబ్బు విడిచిపెట్టడానికి మనసొప్పదుకదా ! ఇంకా చూద్దాం ఏమంత్రాలు ఉపయో గిస్తారో, ఏతంత్రాలుఉపయోగిస్తారో వీళ్ళని మాయలోపడగొట్ట డానికని ప్రూరికే గుంపుచంపులు పడిపోతున్నారు బ్రిటిషువారు, లండనులోనూ యిక్కడా కూడాను. కాని యింకా బింకం వదల డము లేదు.

జవహారులాలుగారు అహమ్మదునగర్ కోట జెయిల్లో 1942 ఆగస్టు నుండి 1945 వరకు మూడేండ్లు జీవితాన్ని గడిపారు. అదే ఆయన అనుభవించిన ఆఖరి జెయిలుశిక్ష. ఈమూడు సంవత్సరాల లోనూ ఆయన ఒంటరిగా లేక తన సహనాయకు లందరితోనూ కూడా కలిసి వుండటం వల్ల కాలగా వుబుసుపోతూ వుండేది. ఆయన తన దినచర్య నంతా ఒక కాలనిర్ణయ పత్రిక తయారు చేసుకొని ఆ

ప్రకారం నడుపుకొంటూ వుండేవారు. నిద్ర లేస్తూనే కాలకృత్యాలు తీర్చుకోవడమూ, వ్యాయామం చేయడమూ, స్నానం చేయడము, కాఫీ పుచ్చుకోవడము నూలు వడకడమూ గ్రంథపఠనమూ, మాధ్యాహ్నిక భోజనము, కొంత విశ్రాంతి, అనంతరము గ్రంథరచన, పునర్గ్రంథపఠనమూ, సహనాయకులతో గోష్టి, సాయంకాల వ్యాయామము, స్నానము సూత్రయజ్ఞము భోజనము, యిష్టాగోష్టి, గ్రంథరచన, శయనము, ఈవిధంగా.

కాని ఒక్క విషయం మాత్రం జవహరుగారిని చాలా బాధించేది. బయటి ప్రపంచము లోనూ, మన దేశము లోనూ కూడా ఏమిజరుగుతూ వుందో యీమాత్రమూ తెలిసేది కాదు. అందుకే ఆయన చాలా బాధపడేవారు. అయినా ఈపర్యాయం తనతో బాటు డాక్టరు పట్టాభి, మౌలానాఅజాద్, ఆచార్య నరేంద్రదేవు, సర్దార్ పటేలు, డాక్టరు రాజేంద్ర ప్రసాదు యిత్యాదు లంతా వుండడము వల్ల వారితో గోష్టి చాలా విజ్ఞానాన్ని పెంపొందించింది ఆయనను. అంతా తలోక రాష్ట్రం వారూ కావడము చేత భారత దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతీ సంపద లెల్లాంటివో అన్నీ తెలుసుకొని జ్ఞానాభివృద్ధి గావించుకొనే వారు. ఈ జెయిలులో నున్నప్పుడే శ్రీజవహరు "డిస్కవరీ ఆఫ్ ఇండియా" అనే గ్రంథాన్ని వ్రాశారు. అనగా ఆగ్రంథాన్నే తెలుగులో "భారత దర్శనం" అని పేరు బెట్టారు. ఆగ్రంథం యించు మించు జెయిల్లోనే పూర్తయిందని చెప్పవచ్చు. పరిపూర్తి మాత్రం ఆయన విడుదలయ్యాక చేశారు. ఈ గ్రంథాన్ని రచించేటప్పుడు జవహరుగారు మన దేశపు పూర్వ గాథలన్నింటిని సమగ్రంగా పరిశీలించి, మరీ వ్రాశారు, అందుచేత అది అత్యుత్తమ కావ్యంగా వెలసింది.

మహాదేవ దేశాయిమరణం

మహాదేవ దేశాయి గాంధీగారి ఆంతరంగిక మిత్రులలో ప్రథముడునూ, ఆంతరంగిక కార్యదర్శియునూ, అయి తన జీవితాన్ని ధన్యం చేసుకొన్న పుణ్యమూర్తి. ఈ మహనీయుడు గాంధీగారితో బాటు అరెస్టు కాబడి, ఆగాఖాన్ భవనంలోనే వుంటూ, ఆ జైలులోనే స్వర్గస్థు డయ్యాడు.

కస్తూరిబాయి కాలధర్మం

మహాత్మా గాంధీగారు లోకమాత కస్తూరిబాయిగారు, పురాణ దంపతుల జీవితాల్ని సాధించిన ధన్యచరిత్రలు. కస్తూరిబాయి అక్షరాలా మహాత్మునికి సహధర్మచారిణియే. ఈయమ్మ బాబూజీ ఆశయాల్ని అవగాహన చేసుకొని, ఆయన అడుగుజాడల్లో నడిచిన "మహానాయ్వీరత్నం" భర్తకష్టాలలో పాలుపంచుకొని నారీధర్మాన్ని నిర్వర్తించిన భారత మహిళాలోకానికి వన్నెకూర్చి "లోకమాత" అనే ప్రశంసల నందుకొన్న పుణ్యశాలి.

ఆ పూజ్యురాలు ఆగాఖాన్ భవనంలో 22-2-1944 సంవత్సరం తేదీని పరమపదించింది. బాబూజీ పంచప్రాణాలలో రెండు ప్రాణాలు ఆగాఖాన్ భవనంలో ఎగిరి పోయాయి. ఈవార్త విని జవహర్‌లాల్ దుఃఖాక్రాంతు లయ్యారు

కస్తూరిబాయి మరణించిన కొన్నాళ్లకు, గాంధీగారికి మలేరియా జ్వరం తగిలింది. ఆయన్ను విడుదల చేయాలని ప్రజలు ఆందోళన చేశారు 6-5-1944 తేదీని గాంధీ గారిని ప్రభుత్వం విడుదల చేసింది.

కొన్నాళ్లు విశ్రాంతి తీసుకొని మహాత్ముడు మరల కార్యరంగంలో ప్రవేశించారు. అప్పటికి అమెరికావారి ధర్మమా అని యిండియాకి యుద్ధప్రమాదం దాటిపోయింది. 1945లో రెండవ ప్రపంచ

సంగ్రామం పూర్తి కావచ్చింది. అందులో యింగ్లీషువారే విజయం పొందారు గాని "గెల్చినవాడు యింటిలోనూ, ఓడిపోయినవాడు వీధిలోనూ ఏడ్చారు" అన్నట్లు జరిగింది. పాపం! యుద్ధకారణంగా యింగ్లాండు బాగా దెబ్బతింది, ఆర్థికంగానూ, స్థానికంగానూ కూడాను. వారి సామ్రాజ్యమంతటా క్షామదేవత విహరించింది. అందులో మన భారతదేశం కూడా వుంది. అందులోను బెంగాలురాష్ట్రం మెన్నడూ కనీవినీ యెరుగనంతటి కాటకానికి గురైంది. ఆ కాటకాన్ని అనుభవిస్తూ ప్రజలూ, నివారించడము యెల్లాగా అని ప్రభుత్వమూ కూడా గడగడలాడిపోయారు.

గాంధీగారిని విడిచిపెట్టేసిన కొన్ని దినాలకి ఆయనకి ప్రాణాపాయం తప్పింది మరికొన్నాళ్లకి స్వస్థులయ్యారు. అప్పుడు ప్రభుత్వం రాజీ నిమిత్తం తమతో సంప్రదించుటకు రమ్మన్నారు గాంధీగారిని. అప్పుడు ఆయన నావాళ్లంతా ఖైదులో వుంటే మీతో రాజీప్రసంగా లేమిటని నిరాకరించారు. దాంతో వెంటనే రాజకీయ బందీలందర్నీ విడుదల చేసింది ప్రభుత్వం. ఆ దేసమయములో యింగ్లాండులో యెన్నికలు జరిగాయి. కార్మికపక్షం గెలిచింది. అక్కడి కార్మిక మహానాయకుడైన "అట్లీ" గారు ప్రధానామాత్యులయ్యారు. ఆయన వెంటనే అప్పటి మన వైస్రాయిగారైన లార్డువేవెల్ దొరగారిని లండను రప్పించుకొని భారతదేశపరిస్థితులను పూర్తిగా తెలిసికొని తక్షణమే భారత దేశానికి స్వరాజ్యం యివ్వకపోతే ప్రమాదం వస్తుందని చెప్పి అందుకు తగిన భాగాభాగ [illegible] యేర్పాటు చేయవలసిందని చెప్పి, ఆయన వెనుక [illegible] మాత్యత్రయాన్ని రాయబారం పంపారు.

"క్విట్ ఇండియా" [illegible] న్నాన్ని ప్రతిపాదించింది నెహ్రూగారే. ఈ ఉద్యమంలో వెయ్యిమంది ప్రాణాలు కోల్పోయారు, 3200మంది గాయపడ్డారు లక్షమంది జైలుకెళ్లారు.

1946 సంవత్సరంలో నెహ్రూ కాంగ్రెసు అధ్యక్షుడుగా గాంధీగారి ఆదేశం మీద ఎన్నుకున్నారు. గవర్నరుజనరల్‌గా, లార్డ్ వేవెల్‌గారున్నారు.

పాకీస్థాన్ వివరణ

1927 సంవత్సరంలో మనదేశానికి సైమన్ కమీషన్ వచ్చినప్పుడు, కాంగ్రెసువారు ఆ కమీషనును బహిష్కరించారు.

మహమ్మదీయులు అనేక సభల్లో, అనేక సంఘాలుగా అనగా! 1 ముస్లింలీగు 2 అఖిల భారత ముస్లిం సభ 3 అఖిలపక్ష మహమ్మదీయ సభ 4 జమియత్ ఉల్ – ఉలేమా 5 ఖిలాఫత్ సంఘము. ఈసంఘాలవారు అనేక కోర్కెలు కోరారు. వీటిలో మహమ్మదాలీ జిన్నాగారి సూచనలే ఎక్కువగావున్నాయి. ఈ కోర్కెలలో బ్రిటిష ప్రభుత్వంవారు జోక్యం కలుగజేసుకొన్నారు.

ది 25-1-1932 తేదీని హిందూదేశ ప్రభుత్వంవారు, తమని గెజట్‌లలో మహమ్మదీయులకు సంపూర్ణ సంప్రదానం ప్రకటించారు దీనినే "కమ్యూనల్ అవార్డు" అంటారు. దీనివలన 1935. సంవత్సరంలో పశ్చిమోత్తర ఎగరనాలు ఒక ప్రత్యేక రాష్ట్రంగానూ, 1936 బొంబాయి రాజధానిలోని సింధుప్రాంతం విడదీసి మరొక ప్రత్యేక రాష్ట్రంగానూ, ఏర్పాటుచేసి గవర్నర్లను నియమించారు.

1931 సంవత్సరంలో, రౌండు టేబిలు సమావేశంలో మహమ్మదీయులు పెక్కుమొరలు పెట్టుకున్నారు. వీటినిన్నీ సైమన్ కమీషన్ వద్ద పెట్టుకున్న మొరలనూ, బ్రిటిషు ప్రభుత్వం చాలవరకు తీర్చింది.

1938-39 సంవత్సరాల మధ్య, నూటికి ఏబదిపాళ్ళు మహమ్మదీయులకు ప్రాతినిధ్యం వుండాలని కోరగా, రాజ

నీతిజ్ఞులైన బ్రిటిషువారు 1889నుండి 1946 వరకూ "చీలించు పాలించు" అనే సూత్రంపై ఆధారపడ్డారు.

పాకిస్థాన్ కావాలనే కోరిక

1929 సంవత్సరంలో కాంగ్రెసువారు భారతదేశానికి, సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని కోరడంచేత, 1940 సంవత్సరంలో మహమ్మదీయులు, తమకు ప్రత్యేక రాజ్యంకావాలనే కోరికకు దిగారు. 1940 సం॥ లో, కేంబ్రిడ్జి యూనివర్సిటీలోని విద్యార్థి, "ఛేదరీ రహమత్ ఆలీ" అను వతడు "ఇప్పుడు కాకపోతే యింకెప్పుడూ లేదు" అనే శీర్షికతో ఒక వ్యాసంవ్రాసి అందులో మహమ్మదీయులకు "పాకిస్థాన్" కావాలిఅంటూ పేర్కొన్నాడు. పాకిస్థాన్ అంటు స్వచ్ఛమైన దేశం అని అర్థం. ఈ పాకిస్థాన్ అనే శబ్దంలో 1 పంజాబ్ 2 ఆఫ్ఘన్‌స్థాన్ 3 కాశ్మీర్ 4 సింధు 5 బెలూచీస్థాన్ – ఈప్రాంతాలీ పదంలో వున్నాయి.

(1) పంజాబ్ (ప) (2) ఆఫ్ఘన్‌స్థాన్ (అ) (3) కాశ్మీర్ (క) (4) సింధు (ఇ) (గి) (5) బెలూచీస్థాన్ (స్థాన్) పాకిస్థాన్ అయింది. అప్పటినుంచే "పాకిస్థాన్" పేరు నిలిచిపోయింది.

పాకిస్థాన్ తీర్మానం

26-3-1940 సం॥ లో లాహోరులో మహమ్మదీయులు సమావేశమై, తమకు పాకిస్థాన్ కావాలని తీర్మానించారు. ఈ తీర్మానంమీద మహమ్మదాలీజిన్నా గంభీరోపన్యాసం ఇచ్చాక, [illegible]యూంఖాన్, సర్ [illegible]ఖాన్‌గారు, అనేకవిధాల హిందువులపట్ల ద్వేషభావాలతో మాట్లాడారు. పాకిస్థాన్ సంపాదనపట్లఎట్టి కష్టాలుసంభవించినా ఏలాంటి త్యాగాలుచేయవలసివచ్చినా మహమ్మదీయులందరూ సిద్ధంగావుండాలని ప్రబోధించారు.

పాకిస్థాన్‌కు వ్యతిరేకులు

హిందూ దేశాన్ని విభజించి పాకిస్థాన్ ఏర్పాటుచేయరాదనే కొందరు మహమ్మదీయప్రముఖులు ప్రచారం చేసారు. అబ్దుల్ ఖయ్యూం అన్సారీ, సయ్యద్ అబ్దుర్ రహమాన్, మహమ్మద్ యూసఫ్ షరీఫ్ వంటి ప్రముఖులు దేశ విభజనను అంగీకరించలేదు. కాంగ్రెసునాయకుడైన మహాత్మాగాంధీగారు దేశవిభజన కంగీకరించక ఎనిమిదికోట్ల మహమ్మదీయులకు వ్యతిరేకంగా స్వరాజ్యం సంపాదించలేరు. కాని, ఈ ఎనిమిదికోట్లమహమ్మదీయులూ యీ దేశస్వాతంత్ర్యానికి వ్యతిరేకులని నేను నమ్మజాలను. మన దేశం దరిద్ర దేశముగుంది. దీనిని రెండుగావిభజించడం అరాచకాన్ని తెచ్చిపెట్టడం వంటిది. దేశాన్ని చీల్చివేయడం అంగీకరింపజాలనిది.

నేను హిందూ, మహమ్మదీయ, సిక్కు తదితర మతస్థులకు ప్రతినిధిగా మాట్లాడుతున్నాను. కావున నేను వారికి చెప్పేది ఏమంటే "నన్ను ముందు చీల్చి, తర్వాత దేశాన్ని చీల్చి విభజించుకోండి" అని గాంధీజీ ప్రబోధించారు.

మత వర్గ విభేదాలు సమసిపోతేనేగాని మానవజాతికి శాంతి సౌభాగ్యాలు లభించవని జవహర్‌లాల్ దేశీయులను హెచ్చరించేవారు. మతాలవారీ విభజన లేకుండా సర్వమత సౌభ్రాత్రతతో అఖండభారతం వర్ధిల్లాలని నెహ్రూ ఆశించేవారు.

గాంధీ, నెహ్రూ గార్ల ఆశయాల ప్రకారమే భారతనాయకులు మత సామరస్యం కొరకు నిరంతరం కృషిచేస్తూవుండేవారు.

నిష్ప్రయోజనం

అయితే ఏలాగైనా మహమ్మదాలీ జిన్నాగారు హిందూ-ముస్లిం సఖ్యత పనికిరాదనిన్నీ ముస్లింలకు "పాకిస్థాన్" ప్రత్యేకంగా నిర్మించాలనిన్నీ తీవ్రంగా ప్రచారం సాగించాడు.

దేశాన్ని ముక్కలుచేయడం మంచిది కాదనిన్నీ, అఖండ భారతంలో ముస్లింలకు సముచిత ప్రాతినిధ్యం యీయబడుతుందనిన్నీ; భారతనాయకులూ, గాంధీగారూ, నెహ్రూగారూ, పదేపదే ప్రతీచోటా నొక్కి చెప్పేవారు. ఎంతమంది యెన్నివిధాల మతసామరస్యంకొరకూ,

అఖండ భారతం కొరకూ, చెప్పినమూ. జిన్నా గారూ, ఆయన అనుయాయులూ ససేమిరా, ఒప్పుకొనేవారుకారు.

సిమ్లా చర్చలు

లండనునుండివస్తూనే వేవెల్‌దొరగారు గాంధీ, నెహ్రూలనున్నూ, జిన్నా లియాకత్ ఆలీఖానులను, అంతేమూడు రాష్ట్రాలలో మంత్రులుగానున్నవారినిన్నీ సిమ్లాలో సమావేశపరచి ఇక ముందు భారతదేశ రాజ్యాంగాన్ని ఎల్లానూచ్చితే మీకందరికీ సమ్మతమో చెప్పమన్నారు. ఆ చర్చలకి వైస్రాయిగారే అధ్యక్షస్థానాన్నలంకరించారు. ఇంకా అప్పటికి జపానుయుద్ధము పూర్తిగా విరమించబడక పోవడముచేత "కేంద్రప్రభుత్వ బాధ్యతనంతా ముఖ్యపక్ష (కాంగ్రెస్) నాయకులే వహించి నమృపూ జపానువారితో యుద్ధాన్ని సహాయపడవలసిందనిన్నీ, శాసనసభవారు ఆమోదించిన యేకార్యక్రమానికీకూడా వైస్రాయి అభ్యంతరము చెప్పకుండా వుండడానికి అయితే మేమంతా సమ్మతిస్తాము" అన్నారు, కాంగ్రెసువారు.

ఆ తర్వాత కేంద్రప్రభుత్వంలో హిందువులకీ ముస్లింలకీ సమానంగా స్థానాలు పంచిపెట్టుతామన్నారు వైస్రాయిగారు. అందుకు వొప్పుకొన్నారు కాంగ్రెస్ వారు. కాని ముస్లిములలో లీగ్గని వొక సంఘమున్నూ, జాతీయముస్లిములనిఒకసంఘమూ వున్నారు. అందులో లీగుకు నాయకుడైన జిన్నాగారు తమ లీగుపక్షానికే స్థానాలన్నీ యివ్వాలి కాని జాతీయముస్లిములకు ఒక్కటికూడా యివ్వడానికి వీలు లేదు అని మొండిపట్టు పట్టుకొని కూర్చున్నారు. అల్లాగే యిస్తే లీగ్గులో చేరని ముస్లిములకి అటు హిందువులలోను స్థానాలు లేవు ఇటు లీగులోనూ లేవు. అల్లాగైతే కుదరదన్నారు జాతీయముస్లిములు. అప్పుడు వైస్రాయిగారు "అలాగైతే కేంద్రానికీ, రాష్ట్రాలకీ కూడా ఎన్నికలుజరుపుతాను. అందులో లీగులోనూ, జాతీయ ముస్లిములలోనూ ఎవరికి మెజారిటీవస్తే వారికే యిస్తాను ముస్లిము స్థానాలు, అని యెన్నికలు జరిపారు. అందులో లీగుకు మెజారిటీ వచ్చినది, అందుచేత ప్రభుత్వస్థానాలన్నీ లీగ్గుకే లభించాయి. ఇంక ముస్లిం

ముస్లిములకు ఏ స్థానమూ లేకపోయింది. ఆవిధంగా జిన్నాగారు తమ 'జాతికే' అన్యాయం చేశారు–ఈ యెన్నికల ఫలితంగా మన భారతం లోని పదకొండు రాష్ట్రాలలోను ఎనిమిది రాష్ట్రాలలో కాంగ్రెసు మెజారిటీ సంపాదించి ప్రభుత్వాన్ని సంపాదించింది అంతేగాకుండా పంజాబులో కాంగ్రెసుసహాయంతోటి అక్కడవుండే యూనియనిస్టు పార్టీ చేత ప్రభుత్వాన్ని యేర్పాటు చేసింది.

ఇంతలో అందుకొన్నారు అట్లీ ప్రధానిగారు పంపించిన అమాత్యత్రయం రాజీకుదిర్చి బ్రిటిషువారితో సామరస్యం చెడకుండా చేయడానికి. ఈ ముఫ్వురిలోనూ ఒకరు లండనులోని భారత దేశ రాజ్యాంగ శాఖామాత్యులైన "లార్డు" ఫెథిక్ లారెన్సుగారు. ఈయనను ముఖ్యనాయకునుగావుండి మిగతా యిద్దరినీ ఆయనకు సలహాసభ్యులుగా యేర్పరచి పంపారు. ఆ యిద్దరిలోను ఒకరు యిది వరలోవచ్చిన సర్. స్టాఫర్డ్ క్రిప్సుదొరగారు. ఈయన లండనులో ప్రభుత్వం తరపున పనిచేసే ముఖ్యన్యాయవాది రెండవవారు "ఎ.వి. అలెగ్జాండర్," అను నాయన. వీరంతా కలిసి సమాలోచనలు సాగించడానికి కూర్చున్నారు. పద్మవ్యూహానికి సైంధవుడడ్డుపడ్డట్టుగా అడుగడుగునా జిన్నాసాహేబు "ఎడ్డెమంటే తెడ్డెమనీ, తెడ్డెమంటే ఎడ్డెమనీ" అస్నుతగులుతూనే వున్నాడు. ఆయన వుద్దేశం హిందువుల ప్రాతినిధ్యంతో (అనగా కాంగ్రెస్ జిన్నా వుద్దేశం) స్వరాజ్యం రానియ్యకూడదని.

కాంగ్రెస్ నాయకులందరి తరుపునా నెహ్రూజీని నియమించారు గాంధీగారు. నెహ్రూ జిన్నా లిద్దరూ వసిష్ఠవిశ్వామిత్రులు అయినప్పటికీ వచ్చిన సదవకాశాన్ని చేజార్చుకోరాదని నెహ్రూజీ యెంతో ఓరిమి పట్టి కార్యక్రమాన్ని యుక్తియుక్తంగా నడుపుకు వస్తున్నారు నెహ్రూ. ఎల్లాగైనా చెడగొట్టాలనియెత్తులు వేస్తున్నాడు జిన్నా. ఆ సందిగ్ధసమయంలో పాపం! వేవెల్ దొరగారు (మన వైస్రాయిగారు) హిందూ ముస్లిముల మధ్య సామరస్యం కుదర్చ

డానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. "నేర్పవచ్చును గానిమాన్ప లేమన్నట్లు" అనాడు ఈ వైస్రాయిగారే బోసి నోటికి శనగలు తినడం నేర్పారు. ఈ వేళ వూరుకోమంటే వూరుకొంటాడా "నీవు చెప్పిన దేకదా నీరజాక్షా" అంటున్నాడు, మొత్తానికి జిన్నా యే నెగ్గాడు కుదురగట్టడ మంత కష్టంగాదు చెడగొట్టడం. జిన్నాగారి ధర్మమాఅని అమాత్యత్రయ రాయబారం విఫలమైపోయింది. ఆముగ్గురు మంత్రులూ తిరిగి వెళ్ళిపోయారు లండను.

తాత్కాలిక ప్రభుత్వం

మంత్రిత్రయ రాయబారం చెడిపోవడముతో దేశమంతటా గొప్ప అలజడి బయల్దేరింది. బొంబాయిలో నౌకాదళం తిరుగుబాటు చేసింది. నావికులందరూ నిరశనవ్రతాలుపట్టారు. కొన్నాళ్ళు ప్రభుత్వం లెక్క చేయలేదు వారిని. కాని అన్యాయంగా నోటూ పదిమందీ యిర వైమంది చచ్చిపోతూవున్నారు కృశించిపోయి. ఆ సమస్యని వెంటనే పరిష్కారం చేసి వారి ప్రాణాలు వెంటనే కాపాడాలని ప్రజలందరూ పెద్ద అలజడి లేవదీశారు. ఇంక ఆసమయంలో వేవెల్ దొరగారికి కాళ్ళకింద నిప్పులు పోసినట్లయింది. వెంటనే లండను నొంటీశారు. అట్లీగారితో ఆలోచించారు. అప్పుడు బ్రిటిష్ ప్రధానమంత్రియైన అట్లీగారు, వెంటనే భారతీయులకు స్వరాజ్యం యిచ్చివేయి అని చెప్పారు. వైస్రాయి తిరిగి హిందూదేశం వచ్చి జవహరులాలు నెహ్రూజీని ప్రధానామాత్యునిగా జేసి కేంద్ర మంత్రివర్గాన్ని యేర్పాటు చేయడానికి సంకల్పించాడు. అసంగతి నెహ్రూగారితో చెప్పారు. ఆయన తక్షణం బొంబాయి వెళ్ళి హిందువులతో లీగుకు సామరహస్యం కుదర్చడానికి శతవిధాల ప్రయత్నించారు జిన్నాతో. ఆయన కొక్కటే మంత్రం తెలుసు. ఎల్లాచెప్పినా "ససేమిరా"

అనడం. దాంతోటి విసుగెత్తి జవహరు వెనక్కి తిరిగివచ్చి తానేఅన్ని పక్షాలవారినీ దృష్టిలో పెట్టుకొని మంత్రివర్గాన్ని నిర్ణయించారు 1946వ అగస్టులో.

ప్రధానామాత్యుడు జవహార్ లాల్ నెహ్రూ, మిగిలిన కాంగ్రెస్ మంత్రులు 1 పటేల్ 2రాజేంద్రప్రసాద్ 3రాజగోపాలాచారి "అసఫలీ 5 జగజ్జీవనరామ్‌గార్లున్నూ, ఇంకొకముగ్గురు స్వతంత్రులున్నూ మరి ముగ్గురు జాతీయ ముస్లిములు వుండేలాగున నిర్ణయించారు. దీనినే "నెహ్రూప్రభుత్వం" అనికూడా అన్నారు. అది 1946వ సం॥ సెప్టెంబరు 2వ తేదీనుండి అధికారంలోకి రాగానే పరిపాలనలో అన్ని రంగాలలోనూ అనేకమైన క్రొత్తసంప్రదాయాలు ప్రారంభమయ్యాయి. ఇదివరలో భారతీయులు కేంద్రప్రభుత్వంలోసభ్యులుగా వుండినప్పటికీ వారందరూ ఉత్సవ విగ్రహాలుగానే వుండిపోయారు పూజాపురస్కారాలు లేకుండా. అంటే వారికి అధికారాలేమీ లేకపోవడముచేత వారిమాటలకు చెలామణీ-యూ లేవు, వారినిపలకరించేవారూ లేరు.

ఇప్పటి సభ్యత్వం అలాంటిదికాదు. అధికారాలతో కూడుకొన్నది. నెహ్రూ కార్యాలయంలో కార్యదర్శులు మొదలగు వారికందరికీ తగిన కార్యక్రమాలు యిచ్చి, సరిగా అందరూ పనిచేస్తూ వున్నదీ లేనిదీ పరిశీలిస్తూ వుండేవారు. కార్యాలయోద్యోగుల యెడల మంత్రులు చూపించే ఆదరణలవల్లనూ అభిమానాలవల్లనూ వారిలోకూడా క్రొత్తచైతన్యంపుట్టి ఉత్సాహంతో అంతాచక్కగా పనిచేసేవారు. అందరి దృష్టులూ జాతీయాభివృద్ధివైపునకే చూస్తూ వుండేవి. కార్యక్రమాలన్నీకూడా సక్రమంగా సాగిపోతూవున్నాయి.

ఎల్లాగైనా నెహ్రూప్రభుత్వాన్ని చెడగొట్టాలన్న దీక్షతో మన జిన్నా తన కేమీ సంబంధం లేకపోయినా యాక్షన్ సంబంధ

మొకటే పెట్టుకొని అనేకవిధాల దుష్ప్రచారాలుచేస్తూ కాంగ్రెస్ మంత్రివర్గంలో వైషమ్యాలు కల్పించడం ప్రారంభించాడు. ఆసంగతి గ్రహించిన వైస్రాయిగారు కొందరుజాతిముస్లిములనుతగ్గించి కొందరు లీగు సభ్యులను మంత్రులుగా చేర్చుకొంటే కొంత లీగువాళ్ళ ఉద్రిక్తత తగ్గుతుందని సలహా చెప్పారు. అదీకొంతసమంజసంగా నేవుందని వూహించి నెహ్రూ స్వతంత్రము ముస్లిములను తగ్గించి అయిదుగురు లీగుమెంబర్లని మంత్రులుగా పెట్టుకొన్నారు. ఈమాటు మరీబాగా వీలుయిచ్చింది జిన్నావర్గానికి నెహ్రూప్రభుత్వంలో కలకలు లేవదీయడానికి. ఇదివరకు లీగువాళ్ళకి లోపల ప్రవేశం లేకపోవడంవల్ల అంత బాగా వీలుకలిగిందికాదు పాడుచేయడానికి. ఈమారు తన లీగు మంత్రులు అయిదుగురికి లోపలకి ప్రవేశంలభించింది. ఈ అయిదుగురూ శల్యసారధ్యాలు ప్రారంభించారు. పైగా తమకై నిర్ణయించిన కార్యం ఒక్కరూ సకాలంలో పూర్తిచేసేవారు కారు. పైగా ఏమన్నా అంటే కజ్జాకి సిద్ధం. ఈ విధంగా బాధపెట్టడము ప్రారంభించారు. అంతేగాకుండా వాళ్ళు నెహ్రూ ప్రధానితనానికే ఎసరు పెట్టడానికి ప్రయత్నించుతున్నారు. అంతేగాకుండా రాజ్యాంగ పరిషత్తులో మేము పాల్గొనమంటూ నిరాకరించారు.

1945–46లలో జనహరులాలుగారు కొంతకాలం కాంగ్రెస్ అధ్యక్షుడుగా కూడా పనిచేసి కాంగ్రెస్ కార్యనిర్మాణాలని చాలా మట్టుకు తగిన ఆచరణలోకి తీసుకురా ప్రయత్నం చేశాడు. 1946వ జూలై 10వ తారీఖున బొంబాయిలో జరిగిన ఆలిండియా కాంగ్రెస్ మహాసభకి నెహ్రూజీ అధ్యక్షుడుగా వుండి దేశమంతటా అందరకు స్పష్టంగా తెలిసేలాగ ఆలిండియా రేడియో ద్వారా తన అధ్యక్షోపన్యాసాన్ని అందరికీ వినిపించాడు. అందులో 1. ప్రజల జీవన ప్రమాణాల్ని బాగా పెంచాలి అనిన్నీ 2. భారతీయులందరూ మత

సామరస్యాన్ని కలిగి వుండాలి అనిన్నీ 3. అస్పృశ్యతను పూర్తిగా నివారించాలనిన్నీ 4. వెనుకబడ్డ జాతులవారిని సముద్ధరించడానికి గట్టిగా ప్రజలూతా కూడా ప్రయత్నించాలనిన్నీ ప్రజల తోడ్పాటుతో ప్రభుత్వంవారు పై వాటి నన్నింటినీ సాధ్యమైనంత త్వరలో నిర్వహించుతుందనీ వాగ్దానం చేశారు.

అయితే ప్రభుత్వంలో లీగు చేరడమువల్ల నెహ్రూగారు చెప్పిన కార్యక్రమాలన్నీ ధ్వంసమయ్యే సూచనలు కనిపించ నారంభించాయి. లీగు సభ్యులతో నిత్యమూ తగాదాలు పుట్టి రేగిపోతున్నాయి. ఎటు చూచినా సంఘర్షణలేమీ యెంతమాత్రము బాగా లేవు. ఒకే ప్రభుత్వంలో రెండు విభిన్న మతప్రభుత్వాలు బయలుదేరేలాగ అందుకు తగిన చిరుగుబాటులు బయలుదేరేలాగా కనిపించింది. అందతా చూస్తే నెహ్రూకు చాలా ఆగ్రహం వచ్చింది. ఆ తర్వాత జరిగిన ఆలిండియా కాంగ్రెస్ మహాసభలో నెహ్రూ చాలా తీవ్రమైన వుద్రేకంతో మాట్లాడారు. అందులో ఆయన సరిగ్గా అన్న మాటలివి – "మన సహనానికీ, ఓపికకీ కూడా ఒక పరిమితి వుంటుంది. అవి దాదాపు సమీపించినట్టే. ఈ పరిస్థితులింకా కొన్నాళ్ళిలాగే కొనసాగేపక్షంలో పెద్దయెత్తున పోరాటం చెలరేగడం తథ్యం."

తాత్కాలిక ప్రభుత్వంలో ఎంతకాలం వుండేదీ చెప్పలేని స్థితిలో వున్నాడాయన. పై విధంగా నెహ్రూ చెప్పినా జిన్నా తన వైఖరి నేమీ మార్చుకోలేదు. పైగా జిన్నా యీ క్రింది విధంగా అన్నాడు :– "అల్పబుద్ధులకు మాత్రమే అల్పవిషయాలు రుచిస్తాంటాయి. కంచరగాడిదను ఏనుగుగా యెవరైనా మార్చగలరా. కంచరగాడిదను చూపించి "ఇది ఏనుగయ్యా" అంటే యెవరైనా నమ్మగలరా!"

ఈ విధంగా ఆరోపణలూ, ప్రత్యారోపణలూ పెచ్చుపెరిగి పోతున్నాయి. పరిస్థితులంతకంతకు విషమింపను వస్తున్నాయి. ఈ పరిస్థితులన్నీ శ్రీ వైస్రాయిగారు బ్రిటిష్ ప్రధానికి వ్రాశారు. ఆయన వీటిని చక్కబరచాలన్న సద్భావంతోటి యిద్దరు కాంగ్రెస్ మెంబర్లను, ఇద్దరు లీగు మెంబర్లనూ, ఒక సిక్కు మెంబరునూ వెంటనే లండను రావలసిందని ఆహ్వానించారు, నెహ్రూ జిన్నాలని. వెంటనే నెహ్రూ రక్షణ శాఖామాత్యులు, బలదేవసింగుతో నున్నూ, జిన్నా ఆర్థిక శాఖామంత్రి లియాఖత్ ఆలీఖాన్ తోనూ లండను వెళ్లి 'అట్లీ' గారిని కలుసుకొన్నారు. నాల్గు దినాలు చర్చలు సాగించారు. ఉభయపక్షాలలోనూ ఒకరి యందొకరికి అనుమానాలు విశేషంగా వున్నాయి. అందుచేత కాంగ్రెసు కూ లీగుకూ యింక పొత్తుకుదిరే అవకాశాలు లేవని అట్లీ చెప్పేశాడు. నెహ్రూ కంటే ముందుగా వెళ్లిన జిన్నా "అట్లీ"తో మాకు ప్రత్యేక రాజ్యం వుంటే మీతో వర్తక వ్యాపారాలు యథాతథంగా నడుపుతామనీ, నెహ్రూను గురించి చెప్పిన అసత్య ప్రచారాలు ఆయన తలకెక్కడము మూలంగా "అట్లీ" కూడాయిందులో సత్యం గ్రహించ లేక పోయాడు.

దే శ వి భ జ న

నెహ్రూ జిన్నాలు లండను నుంచి వెంటనే స్వదేశం వచ్చేశారు. వస్తూనే శ్రీ నెహ్రూ 1946 సం॥ డిసెంబరు 9వ. తారీఖున దేశనాయకు లందరినీ లీగు, జాతీయ ముస్లిములతో సహా అందరినీ పిలిచారు ఐక్యభారత రాజ్యాంగాన్ని, నిర్ణయించుకొందాము రావలసినదని. లీగు సభ్యులు మాత్రం యెవ్వరూ రాలేదు. వారికి ఐక్యభారతం యింతమాత్రము సమ్మతి కాలేదు. అందుచేత ఆమాటే పనికిరాదని లీగువారు ఆసభని బహిష్కరించారు. లక్ష్యాలని

నిర్దేశించే ఒక తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ నెహ్రూఎన్నటికీ మరచి పోకూడని ఒక గొప్పప్రసంగాన్ని చేశారు. అందులో ఆయన చెప్పిన ముఖ్యమైన మాటలు ''ఇదివొక తీర్మానమే అయినప్పటికీ ఇదిచాలా గొప్పవిషయాలతో కూడుకొనివుంది. ఇది కేవలం తీర్మానమేకాదు. మనయావద్భారతీయుల లక్ష్యమూ నని విశ్వసించాలి. ఇదిమన వజ్రసంకల్పం. మనమందరమూ మనజీవితాలని యీలక్ష్యాలకి అంకితము చేద్దాము. రాజ్యాంగనిర్ణయసభని బహిష్కరించడము అనేబుద్ధి మానివెయ్యండి. అందరూవచ్చి యిందులోచేరి ఐక మత్యంగా బ్రతుకుదాము. అని ఆయన ఆఖరిపర్యాయంగా లీగుకు మళ్ళీ విజ్ఞప్తిచేశారు. ఆయనయింకా యిలాగన్నారు. స్వదేశ సంస్థానాధిపతులు తమపాత్రలను తగినట్లుగా నిర్వహించుకోవాలి అని వారిని కోరారు. మరిన్నియిల్లాగన్నారు. ఇప్పుడుమీరు వచ్చినా రాకపోయినా మాతోయేకీభవించినా యేకీభవించకపోయినా మధ్యలో ఆగిపోయేది యేమిన్నీవుండబోదు. ఇంక యింతటినుండి భారతదేశం యెవరిసలహాలనీ ఆశించదు. ఇతరులుమాపై పెత్తనాలు చలాయిస్తేమాత్రం యెప్పటికీ సహించదు. ఇదియింక కొలది కాలంలో సర్వాంసహాధికారాలతో సంపూర్ణ రిపబ్లిక్కు దేశంగా మారు తుంది. ఇప్పుడు రాజ్యాంగసభలో ప్రతినిధులు ఎలాంటినిర్ణయాలతో రాజ్యాంగాన్ని నిర్ణయిస్తే అదే స్వతంత్రభారత రాజ్యాంగవిధానమై పోతుంది. ఇంక దీనికి బ్రిటిషువారి అంగీకారానంగీకారలతో యేమీ నిమిత్తంలేదు. ఇప్పుడు మాతోకలిసిరాని వారెప్పటికీ మానుండి విడిపోయినవారుగానే పరిగణింపబడుతారు. అని బహుతీవ్రముగా చెప్పారు.

ఎన్నివిధాల చెప్పినా లీగుకు తలకెక్కలేదు. జిన్నా మొండిపట్టుపట్టాడు. తూర్పు లెక్కవవున్న రాష్ట్రాలన్నీకలిపి వాటికి

ప్రత్యేక రాజ్యాంగనిర్మాణపరిషత్తు ఏర్పరచి పాకిస్థానం నిర్మించాలని జిన్నాపట్టుదల. అలాగైతేనే నెహ్రూగారితో సమానమైనహోదా తనకూ లభిస్తుంది. లేకపోతే నెహ్రూచేతిక్రింద వుండడం తనకొక గొప్ప పరాభవంగా భావించాడు జిన్నా. మొత్తానికి యెల్లాగైతేమి లీగువారూ బ్రిటిషువారూ యిందుకొప్పుకోవలసి వచ్చింది. పడ్డారు. అందుచేత బ్రిటిషువారు యిల్లాగన్నారు. 1948 జూన్ ఆఖరులోగా మేము మీ దేశాన్ని విడిచిపెట్టి వెళ్ళిపోతాము. కాని ముస్లిములెక్కువగానున్న రాష్ట్రాలన్నీ కలిపి వారికి పాకిస్థానముగాను, హిందువులెక్కువగానున్న రాష్ట్రాలన్నీ కలిపి మీకు భారతదేశంగాను, స్వదేశసంస్థానాలన్నీ పూర్తియైన స్వతంత్ర సంస్థానాలుగాను చేసిమరీ వెళ్ళిపోతాము. అని వుత్తరువులు జారీ చేశారు మనప్రభుత్వానికి. 1947 వ. సం॥ ఫిబ్రవరిలో యీవుత్తరువు చేశారు. ఈవిభజన కాంగ్రెస్ వారికి యెంతమాత్రమూ యిష్టము లేకపోయినా జిన్నా మొండిపట్టువల్లనున్నూ, ఎల్లాగోఒకలాగున ఆనక మనం సర్దుకున్నా సర్దుకోవచ్చును, ముందు యీ బ్రిటిషువారిని మనదేశాన్నుంచి పంపించివెయ్యాలి, యిల్లాగే యింకావుంచితే ఎలుకమీద పిల్లినీ, పిల్లిమీద ఎలుకనీ ఎక్కిస్తూనే వుంటారు. అని శ్రీసర్దారువల్లభాయిపటేలు నెహ్రూగార్ల ఆమోదంతో అంతా సమ్మతించారు.

ఇంతలో నెహ్రూగారికీ ఉపప్రధానిగావున్న సర్దార్ వల్లభాయి పటేలుగారికీ మధ్య పొరపులు రేగాయి. అవి క్రమక్రమంగా శృతిమించి రాగాన పడబోతూవున్నాయి. అందుచేత కొన్ని వారియువురి సిద్ధాంతాలకూ సంబంధించినవిన్నీ ఆపదునుకని పెట్టి గాంధీగారు జోక్యం కలుగజేసుకొని యిద్దరినీ సమాధానపరిచారు తమ వచో నైపుణ్యంవల్ల. ఇవి యిల్లావుంటూవుండగా బైటనున్న ధూమకేతువు

జిన్నా నేమేవో గొడవలు లేవదీసి మన రాజ్యాంగ సమస్యలు పూర్తిగా పరిష్కారం కాకుండా అటకాయిస్తున్నాడు. గ్రూపింగు సమస్యమీద యేదో వొక విధంగా జిన్నాను మంచితనం చేసుకో వాలనుకొన్నారుగాని కాంగ్రెసువారు, జిన్నా యెన్ని చెప్పినా ఐక్య భారతమనే మాటే నా చెవులబడడానికి వీలు లేదంటూ మొండి కెత్తి కూచున్నాడు.

మతకలహాలు

మహమ్మదాలీ జిన్నాగారి ప్రబోధాలకు, కొందరు ముస్లింలు ఆవేశాలు పట్టలేక హింసాకాండకు పూనుకున్నారు. అనేక హత్యలు గావింపబడ్డాయి. ఈ దౌర్జన్య కాండకు అంతూపంతూ లేకుండా వుండడం మహాత్మా గాంధీగారిని కలవర పరచింది. కలకత్తాలో అనేక వేలమంది హిందువులు హత్య గావింపబడ్డారు. నవఖాళీ దురంతాలు చెప్పటకు అలవి గానివిగా వున్నాయి.

హిందూ మహమ్మదీయ సామరస్యాన్ని సాధించాలని గాంధీ గారు ఎంత తాపత్రయం పడుతూవుంటే, అంతకంతకూ హద్దు మీరి పోతున్నాయి మత కలహాలు. మహాదారుణమైన నవఖాళీజిల్లా లో శాంతి నెలకొల్పాలని మహాత్ముడు నిశ్చయించారు. కాలినడకను శాంతియాత్ర సాగించారు. మహాత్ముని ప్రభావమేమో గాని, ఆ క్షణంలోనే అక్కడ శాంతి నెలకొన్నది. ఇతర ప్రదేశాలలో యింకా మత కలహాలు చెలరేగుతూనే వున్నాయి.

అప్పటి వైస్రాయి లార్డ్ మౌంటుబాటన్ దేశవిభజన శ్రేయస్కరమంటూ గాంధీగారికిసూచించాడు. విభజన గాంధీగారి కిష్టం లేదు కాని, అది తప్పనిసరి అయింది. "బ్రిటిషువారు మనల్ని విడిచిపోతే; తక్కిన సమస్యలన్నీ ఏలాగో పరిష్కరించు కోవచ్చు"

అని ఆయన భావించారు. ఇక ఏలాగైన దేశవిభజన తప్పదని, నెహ్రూ, పటేలూ, కృపలానీ. మొదలైన కాంగ్రెసు వారంతా దేశవిభజనకు అంగీకరించారు.

పాకిస్థాన్ విభజన

కాంగ్రెసువారూ, ముస్లింలీగువారూ, దేశవిభజన భారాన్ని అప్పటికి మన వైస్రాయిగా వుంటూవున్న, "మౌంటుబాటన్" గారికి వప్పగించారు. ఆయన కొంతలోకొంత సధర్మశాలి. ఆయన తనకు సహాయంగా అప్పటి మన సేనాధిపతియైన " రాడ్ క్లిఫ్" గారిని తీసుకొని దేశవిభజన కార్యక్రమానికి పూనుకున్నారు.

అస్సాములోని "సిల్ హిట్ జిల్లాను" పంజాబును విభజించి పశ్చిమ పంజాబును, బెంగాలును విభజించి పూర్వ బంగాళమునూ, సింధు, బెలూచీస్థానములునూ, సరిహద్దు రాష్ట్రాన్ని చేర్చి, పాకిస్థాన్ ఏర్పాటు చేసారు. రమారమి రెండు లక్షల తొంభై వేల మైళ్లు గల హిందూభూభాగానికి "పాకీస్థాన్" అనిపేరు వచ్చింది. సుమారు తొమ్మికోట్ల జనాభా యునూ. సుమారు అరువైకోట్ల రాబడియునూ, గల్గిన అయిదు రాష్ట్రాలుగా. పాకిస్థాన్ ఏర్పడింది.

	రాష్ట్రంపేరు	విస్తీర్ణం చ॥మై॥	జనాభా
1	పశ్చిమోత్తర పరగణాలు	13518	2425603
2.	పంజాబు	91919	23551210
3.	సింధు	46378	3887070
4.	బెలూచిస్థాన్	54228	420648
5.	బెంగాలు	82955	50000000
		288998	80283931

హిందూ దేశంలో సర్వత్రా వున్న మహమ్మదీయుల సంఖ్య 66442766


పాకిస్థాన్ లోని మహమ్మదీయుల సంఖ్య 47897301

హిందూ దేశంలోని వివిధ జాతుల సంఖ్య 383643745

వైస్రాయి గారు పాకిస్థానాన్ని లీగువారికీ, మిగతా హిందూ దేశాన్ని కాంగ్రెసు వారికీ, నిర్ణయించి వప్పగించారు. నెహ్రూగారు భారతీయ నాయకులను సమావేశపర్చి, దేశవిభజన అగత్యం. అనియూ అందరికీ నచ్చ జెప్పి, అందరి సమ్మతిని సంపాదించి అందుకు వారినికూడా 15-8-1947 వ తేదీ నాటికి స్వరాజ్య, దినోత్సవంలో పాల్గొన రావలసిందని కోరారు.

స్వ రా జ్య సి ద్ధి

ఆ 1947 సం॥ ఆగస్టు 15 వ తేదీని మౌంటుబాటన్ గారు ఇండియా పాకీస్థాను రాజ్యాలకి డొమినియన్ స్వాతంత్ర్యము (బాధ్యతాయుత స్వపరిపాలనము యిచ్చి ఆనాటి అర్థరాత్రి 12 గంట లపుడు మన ప్రధాని నెహ్రూగారిచే అధికార స్వీకార ప్రమాణము చేయించారు. మనయందెంతో ప్రేమతో మనకొరకు సకల కష్టములూ పడి భారత పాకీస్థానాలను విడదీసి సామరస్యంగా పరిపాలించుకొమ్మని చెప్పి వప్పగించి నందుకు ఆయన యందుండే కృతజ్ఞత కొద్దీ మనవారు ఒక దేశం సంపూర్ణ స్వతంత్ర భారత మయ్యే వరకు ఆ బాటన్ గారినే మనకు గవర్నరు జనరలుగా వుండవలసినదని కోరారు. అందుకు ఆయనకుండా సమ్మతించి వుంటూ మనవారికి రాజ్యాంగ పరిపాలనా విధానాలలో పూర్తిగా తోడ్పడ్డారు.



మౌంట్ బాటన్ - ప్రధాని పదవీ స్వీకారం - నెహ్రూ.

మన గాంధీ నెహ్రూజీల నిరంతర దీక్షా చాకచక్యాల ఫలితంగా లభించిన స్వరాజ్యాన్ని స్వీకరిస్తూ ఆగష్టు 15వ తేది అర్ధరాత్రివేళ శ్రీ పండిత జవహర్‌లాల్ నెహ్రూజీ మనస్వతంత్ర భారత చిహ్నమైన త్రివర్ణ పతాకాన్ని యెగురవేస్తూ యిల్లా చెప్పారు. "రెండు వందల సంవత్సరాలుగా దాస్య శృంఖలాలలో నానా యాతనలు అనుభవించిన మనకన్నతల్లి భారతాంబ, తన ముద్దుబిడ్డలు నూరేళ్ళు బట్టి పోరాడగా పోరాడగా వేలాది తన వీరకుమారులనీ, కుమార్తెలనీ బలి యీయగా యీయగా నేటికి యీ యర్ధరాత్రివేళ తన సంకెలల నుండి విముక్తురాలు కాగలిగింది. ఈ సుదీర్ఘ పోరాటములో ఆత్మబలిదానాలు చేసి అసువులు విడిచిన మన జాతీయ వీరపురుషుల వీరనారుల ఆత్మశాంతులకై మనమందరమూ యీ శుభ సమయాన అశ్రు తర్పణాలు చేయడము మనవిధి. ఇంతటి నుండి మనము స్వతంత్రులము. మనకు మనమే ప్రభువులము. మంత్రులము, ఉద్యోగస్థులము. మనమందరమూ కలిసి మన దేశముకోసం మన పరిపాలన మనమే చేసుకొందాము. మనమందరమూ యింతటినుంచి స్వేచ్ఛావాయువు పీల్చుకొంటామని సంతోషము కలుగుతూ వున్నప్పటికి ఒక విషయము మాత్రము నన్ను నిట్టూర్పు విడిపించు తున్నది. చాలా ఖేద కారణమైనది. మనతో వందలాది సంవత్సరాలుగా మన సోదరులుగా మెలగుతూ వచ్చిన ముస్లిం సోదరులు నేటినుండి మనతో విభాగస్థులై కొంచెము దూరమైనందుకు చాలా విచారము కలిగిస్తోంది. అయినా అన్నదమ్ములు విడిపోతూ వుండడము కూడా ఒక లోకాచారమే. అయినా మనం యినివరలో అనుకొన్న మాటలను ఎప్పుడూ మననం చేసుకొంటూ మన కర్తవ్యాలని మనం త్రికరణశుద్ధితో నిర్వహించాలి. మరియొక మాట. మనకీ స్వతంత్రప్రధానములోనూ సోదర విభాగ కార్య

నిర్వహణలోనూ ఎంతో శమదమాల కోర్చి పంచిపెట్టి అధికారము చేతి కందించిన శ్రీ మౌంటుబాటును దొరగారికిని, మనకూ పాకీస్థానుకు మధ్య సరిహద్దులను యేర్పరచి యిచ్చిన రాడ్‌క్లిప్పు దొరగారికిని మనము సర్వదా కృతజ్ఞత గలిగి వుండాలి. ఈ ఆగస్టు పదిహేనవ తేదీ యింతనుండి మనకందరికీ మహా పర్వదినము. ఇది మహా పవిత్రదినము. కనుక ప్రతీసంవత్సరము యీ తేదీని మనము సంక్రాంతి పెద్దపండుగనా ఉంతటి యుత్సాహంతో జాతీయ జండా యెగురవేసి, మృతవీరులకి శ్రద్ధాంజలు లిచ్చి హాయిగా ఊరేగింపు లతో, ఉత్సవాలతో ఉపన్యాసాలతో విందులతో వేడుకలతో పండుగ చేసుకోవాలి అని మహోత్సాహంతో ప్రసంగించారు. శ్రీ మౌంటుబాటనుగారు జవహారులాలుగారిని స్వతంత్ర భారత ప్రథమప్రధాని స్థానాన్ని అలంకరింప జేసి, అధికార స్వీకార ప్రమాణాన్ని చేయించారు.

మతద్వేష దురంతాలు

మతకలహాలు ప్రతీచోటా జరుగుతూ వున్నాయి. ఈ కలహా లకు సూత్రధారుడు, జిన్నాగారు. హిందువులను లక్షలకులక్షలుగా హత్యలు చేయించాడు. అమృతసరమూ, రావలిపిండి, సియాల్ కోట, జలంధరము, మొదలైన ప్రాంతాలలోనూ, బెంగాలులోనూ ఈకలహాలు చెలరేగి నెత్తుటి వరదలు పారాయి. ముఖ్యంగా పశ్చిమ పంజాబులోని హిందువులూ, సిక్కులూ, తూర్పు బంగాళములోని హిందువులూ, ఆడా మగ భేదంగాని ముసలీముక్కా అన్నా తేడా గాని, లేకుండా, మహమ్మదీయులచేత హత్య గావింపబడ్డారు, ముసల్మానులు వాళ్ళమీద పడి కొంపలుదోచేసారు. వాళ్లు తగల బెట్టేరు. ఆయాప్రాంతాల జనమంతా ప్రాణాలు అరచేతుల్లో పెట్టు కొని. ఆస్తిపాస్తులు వదులుకొని ప్రాణాలు దక్కితే చాలుననుకొని తండతండాలుగా యితర తావులకి పారిపో సాగారు.

నెహ్రూ సామరస్యం

అప్పుడు కొందరు హిందువులు ఉద్రేక పూరితులై ముస్లింలందర్నీ తరిమివేయా లన్నారు. నెహ్రూగారందుల కంగీకరించ లేదు "పాకీస్తానువారు హిందువులపై, అక్రమానికి పూనుకుంటే వారి చర్యల్ని మనం గర్హిస్తాంకాని, మనంమాత్రం అలాంటి పనిచేయ రాదు" అంటూ మనవార్ని మందలించాడు "పాకీస్తాన్, ఇండి యాలు విడిపోవడం శాశ్వతం కాదనిన్నీ, ఎప్పటికైనా కలసిపోవా లనిన్నీ, అది మిత్రత్వంవల్లనే జరుగుతుందనిన్నీ" జవహార్ లాల్ గారి అభిప్రాయం. అందుకే నెహ్రూప్రభుత్వం అందరినీ సమభావంతో చూస్తుంది. పాకీస్థాన్ నుంచి దినదినం వేలకొద్దీ శరణార్థులు వస్తూ వుంటే, వారందరికీ ఆశ్రమ మిచ్చి జీవనభృతి కల్పించింది, నెహ్రూ ప్రభుత్వం.

అసలే దరిద్రావస్థల్లో వున్న మన స్వాతంత్ర్య దేశానికి, మీ బిడ్డలంటూ రక్షణకోసం వచ్చి తల్లి ఒడిలో పడ్డ, ఆ కాంది శీకులను మన భారతజనని తన కడుపులో పెట్టుకొని, ఆదరించింది. ప్రధాని జవహార్ లాల్ గారు స్వయంగా మతకలహాలు జరిగే ప్రదేశాలకివెళ్లి కొట్లాటలూ, హత్యలూ. మాన్పించారు.

కాందిశీకుల ఆదరణ

ప్రధాని నెహ్రూగారు తక్షణం విదేశాలనుంచి ఇరువైలక్షల టన్నుల గోధుమలూ ధాన్యాలూ అప్పుగా తెప్పించి. ఆ కాందిశీకు లందరికీ తక్షణ కర్తవ్యంగా. పంచిపెట్టినారు. కాంది శీకులకు. తిండి. గుడ్డా యిచ్చి, ఆదరించి, నెహ్రూగారు సర్వజన సమతపై తన మమతను ప్రస్ఫుటం చేసారు. మహాత్మా గాంధీగారు, మత సామరస్యం కోసమూ, శాంతి స్థాపన కోసమూ. 1947 ఆగస్టులోనే కలకత్తా వెళ్లి అనేక ప్రాంతాలు కాలినడకను పర్యటించి ప్రజలకు

"మతసామరస్యం, శాంతి" అనే తన అమూల్యోపదేశా లిచ్చారు. అందరి మనస్సులూ సమత్వంగా మారాలని, మహాత్ముడు సెప్టెంబరు నెలలో 4 రోజులు నిరహార దీక్ష పూనారు. ఆయన ఆశయం సిద్ధించింది. ఆ భీభత్సమయంలో ఆయన సాధించిన మహాత్కార్యానికి, ప్రపంచం యావత్తూ, గాంధీ గారికి జోహారు లర్పించింది.

జవహార్ లాల్ ఢిల్లీలో జరిగిన మతకలహాలనుఆయనస్వయంగా పరిశీలించి, పోరాడుతున్న ఇరుపక్షాలమధ్య తిరుగుతూ వాటిని రూపు మాపారు. ప్రజారక్షకుడుగా ప్రశంసింపబడ్డారు పాకీస్థాన్. ప్రధాని లియాకత్ ఆలీఖాను గారితో నెహ్రూగారు మతకలహాలు జరిగిన అనేక ప్రదేశాలు పర్యటించి మతసామరస్యాన్ని బోధించారు.

గాంధీగారి ప్రాయోపవేశం

పాకిస్థాన్ లో హిందువులు హింసింపబడుతూ వున్నందుననూ, పాకిస్థాన్ నుంచి వేలాది ప్రజలు, కాందిశీకులై వస్తూ వున్నందు వల్లనూ, అందుకు ప్రతీకారంగా ఢిల్లీ వంటి ప్రదేశాలలో హిందువులు ఆవేశపూరితు లయ్యారు. గాంధీ మహాత్ముడు, అందులకు కలత జెంది, తిరిగి 13-1-1948 తేదీని ప్రాయోపవేశం ప్రారంభించారు "ఢిల్లీ ముస్లింలను రక్షించడం, హిందూముస్లిం సామరస్యం సంపూర్తిగా సాధించడం" అనేమహాత్ముని లక్ష్యాలు. ఆరు రోజులు గడిచాయి. గాంధీగారి నిరాహార దీక్షలో ఏమి ప్రభావ ముందో, అంతా శాంతించారు. ఆయన నైతిక శక్తి మహాద్భుత మైనది. గాంధీజీకి ప్రజలలో వున్న పలుకు బడి ఆత్మ గత మైనది. మహాత్ముని దీక్ష హిందువుల నే కాక మహమ్మదీయులని కూడా చాలా కలత పెట్టింది. అంతా ఆయనను దర్శించి జోహార్లు చేశారు. క్షమాపణలు చెప్పు కొన్నారు, "ఇంక మాకు జ్ఞానోదయ మైంది. మేమూ మేమూ

యింతటినుంచి అన్యోన్యంగా బ్రతుకుతాము'' అని వాగ్దానాలు చేశారు. వ్రాతమూలకంగా కూడా వ్రాసియిచ్చారు ప్రథమ దేశనాయకులు సంతకాలు చేసి. దాంతో ఆయన శాంతించి సంతృప్తుడై వారిచ్చిన ఫలరసం తీసుకొన్నారు. గాంధీగారి పట్టుదల అంత ఇంత అసాధారణంగా వుంటుంది.

గాంధీజీ హత్య


ఈ సంగతి కొన్ని సంప్రదాయాలలో హిందువులకే కూడా భరించరానిదైంది. గాంధీగారు యెంతసేపూ హిందూముస్లిం సామరస్యంకోసం మేపాటుపడుతూ వుండేవారు. వారు యేమి కోరినా ఏదోవిధంగా మనవారికి నచ్చచెప్పి వార్ల కోరికలు తీర్పించేవారు. ఇల్లా యెంత మేగినా వాళ్ల నైసర్గికం వాళ్లు మానేవారు కారు. దానితో యీ గాంధీ బ్రతికి వున్నన్నాళ్లూ వాళ్లని యిలాగే మోస్తూ వుంటాడు, మన కష్టనష్టాలని పాటించకుండా అని ఆగ్రహోగ్రుడైన మదన్ లాల్ అనే హిందూమహోన్మాది 1948 వ జనవరి 29 వ తేదీని ప్రార్థన సభలో గాంధీగారిమీద వొక నాటుబాంబు విసిరాడు. అది కించెత్తులో తప్పిపోయింది. ఆ మరునాడే గాంధీగారు ప్రార్థనా మందిరానికి వస్తూవుండగా ఆ మహోన్మాదులలో ముఖ్యుడైన "నాథూరాం గాడ్సే" అనే యువకుడు గాంధీకి యెదురుగా వచ్చి నమస్కరించి తనరివాల్వరుతో ఆయనను పేల్చి చంపాడు. ఆ దురంతానికి హిందువులూ ముసల్మానులూ కూడా చాలా దుఃఖించారు.

గాంధీ మరణవార్త విని జవహర్ లాల్ నెహ్రూగారు కొయ్యబారి కొంతసేపు మాట్లాడలేక పోయారు. చంటిపిల్లవాడు తన తండ్రి కోసం యేడ్చినట్లుగా "బాపూ" అని యేడ్చేశారు. ఆయన గాంధీగారి

సమాధి మీద పూలదండ వేస్తూ వలవలా యేడుస్తూ "నేను నా భారతరత్నాన్ని పోగొట్టు కొన్నాను. నేను తగిన అధికారంలో వుండీకూడా మందబుద్ధినై ఆమెకి తగినరక్షణ యివ్వలేకపోయాను." అని తన ఆవేదనని యీ విధంగా వెల్లడించు కొన్నాడు. అందుకే బ్రిటిషువారు పెద్ద పెద్ద వుద్యోగస్థులకి కూడా "బాడీగార్డు" పెట్టు కొంటారు. దానిని నెహ్రూజీ యెన్నోమారులు అపహసించేవారు. ఇప్పుడు దానియగత్య మేమో పూర్తిగా తెలిసి వచ్చింది చేయి కాలాక ఆకులుపట్టుకొన్నట్టు. ఐతే "గాంధీగారు" అంటే విశ్వప్రేమ మూర్తి. మనజాతి పిత. ఆయనపేరు చెప్పేసరికి అందరిలోనూ ప్రేమ, భక్తి పెల్లుబుకుతాయి. అటువంటి ప్రేమావతారుడైన తండ్రినే హత్యచేసే పితృ హంతకులు కూడా భారతమాత గర్భాన పుట్టి వున్నారని నెహ్రూజీ వూహించలేక పోయారు.

స్వతంత్రభారతదేశం రిపబ్లిక్ అవతరణ

1947 ఆగస్టు 15వ తేదీని పండిత జవహార్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ప్రమాణంచేసి పదవి స్వీకరించి మౌంటుబాటన్ గారిని గవర్నర్ జనరలుగా పెట్టుకొని తాను భారతదేశంలోని అన్ని తర గతుల వారికీ ప్రాతనిధ్యాలు కల్పించి మిగతా మంత్రులని యెన్ను కొని మంత్రివర్గాన్ని యేర్పాటు చేసి పరిపాలన ప్రారంభించారు. ఆయన మన స్వతంత్ర భారతదేశానికి మొట్టమొదటి ప్రధానా మాత్యు లయ్యారు. అత్యంత శైశవ ప్రాయంలో వున్న మన స్వతంత్ర రాజ్యలక్ష్మిని జవహరుగారు అతి నేర్పుతో వుపాయంతో క్లిష్టపరిస్థితుల నన్నింటినీ యెదుర్కొని నివారిస్తూ ఎక్కువ సామర్థ్యం తో పరిపాలన సాగించుతూ వచ్చారు. దీని కంతకీ మన నెహ్రూగారి కార్యదీక్షయే ముఖ్య కారణము. ఆయన తన విదేశాంగశాఖను



లాల్‌ఖిల్లాపై జాతీయ పతాకోత్సవము.

గొప్ప నేర్పుతో నిర్వహిస్తూ మన భారత దేశానికీ యితర దేశాలకీ మధ్య యేమీ పొరపులు రాకుండగా పైగా యెక్కువ సానుభూతీ సాహాయ్యమూ చేసేటంతటి సఖ్యం పురి కేలా వ్యవహరించారు. మన వారిలో యెక్కువ ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాల్లో మహా నిపుణులైన వారిని ప్రపంచములో ముఖ్య దేశాలలో రాయబారులను గా నియమించి ఆయా దేశాలతో యెక్కువ సంబంధాలు ఏర్పాటు చేయడానికి వుపక్రమించారు.

ఇంతలో 1948 వ సం॥ములో మౌంటుబాటను గారు మన స్వతంత్ర భారత ప్రథమ గవర్నరుజనరలుగా పేరెన్నిక గన్న మహానుభావుడు తన పదవీ విరమణ చేసి లండను వెళ్లిపోయారు. అనంతరం ఆ స్థానంలో శ్రీ చక్రవర్తుల రాజగోపాలవారిగారిని మన స్వతంత్రభారతికి రెండవ గవర్నరుజనరలుగా నియమించారు. ఈయన మన భారతీయ గవర్నరుజనరులలో ప్రథముడుగానూ, ఆఖరివాడు గానూ కూడా చెప్పుకోవలసి వుంది. ఎందుచేత నంటే 1950 వ సం॥ జనవరి 26 వ తారీఖున మన భారత దేశం సంపూర్ణ స్వతంత్ర దేశముగా పరిగణింప బడింది. అందు చేత మనకి యింక గవర్నరు జనరలుల పరిపాల నావసరము పోయింది. మన దేశాన్ని పూర్తిగా ప్రజా పరిపాలన దేశంగా మార్చారు. కనుక ప్రశిడెంటు ముఖ్య ప్రధాని కేంద్రమంత్రులు, శాసనసభ్యులూ మాత్రమే కావాలి కేంద్రప్రభుత్వానికి. రాష్ట్ర పరిపాలనలకి మాత్రం గవర్నరు ముఖ్య మంత్రి, రాష్ట్రమంత్రులూ ఎసెంబ్లీసభ్యులు (శాసనస భాస భ్యులు) యేర్పాటుచేసి పరిపాలించాలి. అందు చేత శ్రీ జవహారులాలుగారు శ్రీ డాక్టరు రాజేంద్ర ప్రసాదుగారిని భారత ప్రథమరాష్ట్రపతిగా యెన్నుకొన్నారు. ఆయనే మన సర్వతంత్ర స్వతంత్ర భారతానికి

ప్రథమ ప్రశిడెంటుగా ప్రసిద్ధిపొందారు. ఆ కీర్తి ఆయనకు దక్కింది. 1952 లో వయోజన ఓటింగులో జనరల్ ఎన్నికలు జరిగాయి. రాష్ట్రపతి ప్రధాని పదవులు మామూలుగా నే వున్నాయి.

కాశ్మీరు పూర్వాపరాలు

పాకిస్థాన్ గవర్నరు జనరల్ గా వున్న క్వాయిదే ఆజం మహమ్మదాలీ జిన్నా, పాకిస్థాన్ అవతరించిన ఆరు వారలకే అనగా 1947 వ. సం॥ అక్టోబరులో తనదృష్టిని కాశ్మీరుపై కేంద్రీకరించాడు. ఈయన పాకిస్థాన్ సంపాదనకు 1940 నుంచీ 1946 వరకూ ఓపికతోనూ, అతిజాగ్రత్తతోనూ మిక్కిలి ప్రతిభతోనూ వ్యవహారం చేసుకవచ్చి కాశ్మీరును సంపాదించడానికి తొందరపడుటకు మిక్కిలి బలవత్తరమైన కారణాలున్నాయి.

రష్యాదేశం ఎవరి ఆధీనంలో వుంటే, యావత్ ప్రపంచం వారికి పాదాక్రాంతం కావలసిన దే అనే అభిప్రాయం నెపోలియన్ ప్రకటించాడు. ఆ అభిప్రాయన్నే హిట్లరు కూడా మననం చేశాడు. ఈ యిద్దరూ రష్యాను జయించలేక పరాజితు లయ్యారు. అలాగే మధ్యఆసియాలో కాశ్మీరుకూడా అదేస్థానంలో వుంది. దీని విస్తీర్ణం 85 వేల చతురపుమైళ్ళు. దీనికి తూర్పున కమ్యూనిష్టు చైనాకు వలసగా మారిపోయిన టిబెట్టూ, దక్షిణాన భారత దేశము, పాకిస్థానులూ, పడమర పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థానులూ, ఉత్తరాన రష్యా, చైనా దేశాలూ. ఈ అయిదు రాజ్యాలకూ ఆనుకొని వున్నది కాశ్మీరు.

వీటన్నింటి ప్రభావమూ కాశ్మీరుపై అంతో ఇంతో కనిపిస్తూ వున్ననూ కాశ్మీరుకు భారత దేశంతో అత్యంత సన్నిహిత సంబంధం అనాదినుంచీ వుండడంచేత కాశ్మీరీల జీవితంపై భారతీయ సంస్కృతి పూర్తిగా ప్రతిబింబిస్తుంది.

1947 ఆగస్టు 15 తేదీ లోపుగా కాశ్మీరు, భారత పాకిస్థాన్ దేశాలలో దేనిలోనో ఒకదానిలో చేరాలని బ్రిటిషు ప్రభుత్వంవారు తెలియజేసారు. అప్పటికి కాశ్మీరు మహారాజా సర్ హరిసింగ్ వారి క్రింద షేక్ అబ్దుల్లా ప్రధానమంత్రిగా పాలింపబడుతూ వుంది. ఏ దేశంలో కాశ్మీరు చేరాలో నిర్ణయించుకోలేక, మహారాజా బ్రిటిషు ప్రభుత్వం సలహాకోసరం థామస్ కల్యాం సింగ్‌ను లండను పంపించారు. కాశ్మీరు పాకిస్థాన్‌లో చేరాలని బ్రిటిషు రాజకీయ వేత్తలు సలహాయిచ్చారు.

గవర్నరు జనరల్ మౌంట్ బాటెన్ "కాశ్మీరు మహారాజా" నిర్ణయాన్ని కాశ్మీరు ప్రజలే స్థిరపరచవలసింగ్తే అంటూ మరలు పెట్టి సర్ హరిసింగ్ అభ్యర్థనను పాటించాలని పండిట్ నెహ్రూ గారికి సలహా ఇచ్చారు.

సర్ హరిసింగ్‌నూ ఆయన అనుయాయులునూ కాశ్మీరును దేనిలోనూ చేర్చిన ఉభయ దేశాలతోనూ యథాతథపు ఒడంబడిక ద్వారా తమహక్కుల్నీ, హోదాల్నీ, రక్షించుకో గలమని భ్రమ పడ్డారు.

"రామచంద్ర కాక్" పాకిస్థాన్‌లో చేరికను గురించి సంప్రదింపులు జరిపారు. జిన్నా కాశ్మీరు ప్రజలతోగాక, మహా రాజుతోనే వ్యవహారం జరుప నిశ్చయించుకున్నాడు. కాశ్మీరు జనాభాలో ఎక్కువమంది ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా చెప్పినట్లు నడుచుకోవడానికి సిద్ధంగా వున్నారు. షేక్ అబ్దుల్లా గాంధీగారి యందూ జవహర్‌లాల్ యందు భక్తి ప్రపత్తులు గలవారు. మత నామరస్యం కావాలంటూ, ద్విజాతి సిద్ధాంతాన్ని తిరస్కరించా లంటూ ప్రచారం చేస్తూ వున్నాడు యీపరిస్థితులలో.

పాకిస్థాన్ కాశ్మీరుపై దురాక్రమణ

పాకిస్థాన్ గవర్నరుజనరల్ కాశ్మీరు సమస్య శీఘ్రంగా పరిష్కారం కావాలని అభిప్రాయపడి, సర్ హరిసింగ్ యథాతథపు ఒడంబడిక స్థానే పాకిస్థాన్‌లో చేరికపత్రాన్ని సమర్పించాలని పట్టు పట్టాడు. ఎటూ తేల్చుకోలేని మహారాజా ఒకనిర్ణయానికి, వచ్చే లాగ చేయాలని ఆర్థిక దిగ్బంధనం ప్రయోగించాడు. జిన్నాగారి విషయం గమనిస్తూ మహారాజు మూడువారాలు గడిపాడు.

జిన్నాగా రింక లాభంలేదని గ్రహించి 1947 సం॥ అక్టోబరులో కాశ్మీరుపై దండెత్తమని కొండజాతుల వారికీ పాకిస్థాన్ సైనికులకూ ఉత్తర్వు లిచ్చారు. వారికి కాశ్మీరును జయించడానికి అవసరమైన సహాయం చెయ్యాల్సిందని పాకిస్థాన్ సర్వసేనాని ఆజ్ఞాపించాడు. సరిహద్దు దాడులుగా ఆరంభమైన సైనికచర్యలు కాశ్మీరు యుద్ధంగా పరిణమించింది. యిరవై రోజులలో కల్లా పాకిస్థాన్ సేనలు కాశ్మీరు రాజధాని శ్రీనగర్‌కు సుమారు నాల్గు మైళ్ళ సమీపంలోకి చేరుకున్నాయి. ఈదండయాత్రనుంచి మమ్ము రక్షించాల్సిందని 26-10-1947 సంవత్సరం తేదీని కాశ్మీరు మహారాజా భారతప్రభుత్వాన్ని శరణము కోరాడు.

కాశ్మీరు భారతదేశంలో చేరుట

నెహ్రూగారు గాంధీజీతోనూ, తన మంత్రివర్గంతోనూ, ఈ విషయాలన్నీ చెప్పి, కాశ్మీరును భారతదేశంలో చేరేపత్రాలను దాఖలు చేయించుకొని, కాశ్మీరు భారతభూభాగంగా గుర్తించి, వెంటనే కాశ్మీరును కాపాడడానికి; భారతసైన్యాలను విమానాలలో పంపించారు. సైన్యాలను పంపడంలో రెండురోజులు ఆలస్యమయితే

పాకిస్థాన్ సైన్యాలు, కాశ్మీరును కబళించి; దానిని, తూర్పుపంజాబులో కలుపుకొని వుండేవి. కాని, భారత సైనికులు, తమ పరాక్రమ విక్రమాలతో పాకిస్థాన్ సైనికులను త్రిప్పికొట్టారు. భారత వీరుల అవక్ర విక్రమ పరాక్రమాలు పాకిస్థాన్ సైనికులకు భయోత్పాతాన్ని కల్గించాయి.

పాకిస్థాన్ వారినుంచి కాశ్మీరును తప్పించడానికి, నెహ్రూగారు కాశ్మీర్ మహారాజగారికీ, ముఖ్యమంత్రి షేకుఅబ్దుల్లాగారికీ యిచ్చిన వాగ్దానం ప్రకారం మన సైన్యాలు తగిన కట్టుదిట్టంచేసాయి——

కాశ్మీరుసమస్య భద్రతాసంఘం

కాశ్మీరుసమస్య భద్రతాసంఘానికి వెళ్ళింది 1948 లో "పాకిస్థాన్ బ్రతికిబట్ట కట్టాలంటే, కాశ్మీరు కరాచీ అదుపులో వుండాలి" అని జిన్నాగారు ప్రకటించాడు.

"పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ స్వయం సమృద్ధంగా వుండాలంటే; కాశ్మీర్ పాకిస్థాన్ ఆధీనంలో వుండక తప్పదు" అంటూ భద్రతా మండలిలో సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ ప్రకటించాడు. ఈ ప్రకటనలు, బ్రిటిషువారితోసహా పశ్చిమ రాజ్యాలవారి సానుభూతిని సంపాదించాయి. కాశ్మీరు సమస్యా పరిష్కారంలో బ్రిటెన్ అమెరికాలు ప్రత్యేకశ్రద్ధ వహించాయి. వారికియిది చక్కని సైనికస్థావరంగా వుంటుందని భావించారు—మధ్యవర్తి సంఘం 13–8–1948సం॥ తేదీనీ, 1949 జనవరిలోనూ తీర్మానాలు చేసింది. అందులో యుద్ధ విరమణనాడు ఏప్రాంతం ఎవరి ఆధీనంలోనే వుంటే ఆప్రాంతం వారి ఆధీనంలోనే వుండిపోవాలి, జనవాక్య నిర్ధారణ ద్వారా నిర్ణయమయ్యే అప్పటికి భద్రతాసంఘ అధ్యక్షుడుగా వున్న చైనా ప్రతినిధి డాక్టర్ ట్సియాంగ్, భారతప్రభుత్వ ఫిర్యాదును, బాగుగా

పరిశీలించి, కొన్ని ప్రతిపాదనలు చేశారు. భారతప్రభుత్వం ఆప్రతి పాదల్ని ఆమోదించగా, పాకిస్థాన్ నిరాకరించింది. ఆకాశ్మీరు తగాయిదాల్ని, భారతపాకిస్థాన్ తగాదాలుగా విస్తరింప జేయడాని కన్నీ, పాకిస్థాన్ దురాక్రమణను కప్పిపుచ్చడానికిన్నీ, సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ చేసిన ప్రయత్నాలు ఫలించి, ఐక్యరాజ్య సమితి కాశ్మీరుకమీషను ఏర్పడింది ఆకమీషన్ జరిపిన విచారణ ఫలితంగా పాకిస్థాన్ కాశ్మీరుపై దురాక్రమణ చేసిందని ఋజువయింది కాని. పాకిస్థాన్ను తప్పని చెప్పలేదు. దురాక్రమణ దారునకు సహాయం పడరాదని ఆదేశించలేదు. పైగా కాశ్మీరును భారతపాకిస్థానులకు ఏవిధంగా పంచిపెడదామా అనే ఆలోచనలో పాశ్చాత్యరాజ్యాలు పడ్డాయి- సర్ ఓవెన్ డిక్సన్ కాశ్మీరులో పాకిస్థాన్ సేనల ఉనికి అంత ర్జాతీయ ధర్మసూత్రాలకు విరుద్ధమంటూ ప్రకటించాడు "సంస్థాన శాంతిభద్రతలరక్షణకు అవసరమైన సేనను భారత ప్రభుత్వం స్థావరంగా వుండవచ్చుననీ, పాకిస్థాన్ సేనలు ఉపసంహరింపవచ్చు ననీ, కాశ్మీర్ కమీషన్ సూచించింది, సర్ ఓవెన్ డిక్సన్, సంస్థాన విభజనే సమస్యా పరిష్కారానికి ఏకైక మార్గ మన్నాడు." యుద్ధ విరమణ నాడు ఏప్రాంతం ఎవరి ఆధీనంలో వుంటే, ఆ ప్రాంతంవారి ఆధీనంలోనే వుండిపోవాలి. సంస్థాన భవిష్యత్తు జనవాక్య నిర్ధారణ ద్వారా నిర్ణయమవ్వాలి" అంటూ మధ్యవర్తిసంఘం సూచించింది.

డాక్టర్ ఫ్రాంక్ గ్రాహాం కాశ్మీరుసమస్యా విషయంలో, పాకిస్థాన్ మీద అభిమానంతో ప్రవర్తించాడు. కాశ్మీరు ముఖ్య మంత్రి షేక్ అబ్దుల్లా "కాశ్మీరు భారతదేశానికి చెందినదే" అంటూ అనేక పర్యాయాలు ప్రకటించాడు. ఆ ప్రకారంగానే కాశ్మీరు రాజ్యాంగపరిషత్తు తీర్మానించింది. 1948 జనవరి నుంచి యిప్పటి వరకూ బ్రిటిషు, అమెరికా. ప్రభుత్వాలు అనుసరిస్తూ వున్న విధా

నమే కాశ్మీరుసమస్య ఈనాడు భారత-పాకిస్థాన్ దేశాలకు తీవ్రమైన సమస్యగా తయారయింది. రష్యావారు, "కాశ్మీరు భారత దేశంలోని భాగమే" అంటూ నాటినుంచి నేటివరకూ వాదిస్తూనే వున్నారు.

నెహ్రూగారి పూర్వీకులు కాశ్మీరు వారవడం చేత, తరచుగా ఆయన కాశ్మీరు దర్శిస్తూ వుండడం పరిపాటి.

కాశ్మీరునుండి కన్యాకుమారీ అగ్రంవరకూ గల భారత దేశంలో మత సామరస్యమూ, కులవిభేదాలు లేని సౌభ్రాతృత్వమూ, భాషారాష్ట్రాల విభేదాలు పాటించని ఏకజాతి సిద్ధాంతమూ, ఆర్థిక వైశ్యాలు గణించని సోషలిజమూ, శాంతి సద్గుణ ఔదార్యాలూ విలసిల్లాలి" అంటూ పండిట్ జవహార్‌లాలు గారు, నిరంతరమూ కృషిచేసేవారు-మహాత్మాగాంధి గారి సూత్రాలుశిరసావహించి ప్రవర్తించాలంటూ, ప్రబోధిస్తూ, నెహ్రూగారు ఆచరిస్తూ వుండేవారు.

సంస్థానాల విలీనీకరణ

సర్దార్ వల్లభాయి పటేలుగారు, మనోనిబ్బరం గల మనస్తత్వం గల రాజకీయ దురంధరుడు. ఈయనను "ఉక్కు మనిషి" అనే బిరుదము చాలా కాలంక్రింద నుంచీ వుంది.

పండిట్ నెహ్రూ ప్రధానిగా ఏర్పడిన 15-8-1947 తేదీ కేంద్ర ప్రభుత్వంలో సర్దార్ వల్లభాయి పటేలు ఉపప్రధానిగా నియమించబడ్డాడు. ఈయన నవభారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో విశేష కృషి చేసిన మేధావి.

మనకు రాజ్యం వచ్చేసరికి భారత దేశంలో 562 సంస్థానాలున్నాయి -బ్రిటిషువారి ప్రేరేపణ కారణంగా, జాతీయ ప్రభుత్వంలో చేరడానికి వీరు నిరాకరించారు. పటేలుగారు ఆ సంస్థానాధీశులకు

నయాన భయాన నచ్చజెప్పి, అన్నిసంస్థానాలనూ, స్వతంత్ర భారత దేశంలో విలీనం చేశారు. కాని, హైదరాబాదు నవాబుగారు మాత్రం వ్యతిరేకించి, మొండిపట్టు పట్టాడు, తాను కలవనని. అంతేగాకుండా, "రజాకార్లు" అనేదుండగులను రెచ్చగొట్టి తెలంగాణా (నిజాం సంస్థానం)లో వున్న మన హిందువుల నందరినీ దోచుకోవడమూ, స్త్రీలని బలవంతంగా చెరచి మానభంగాలు చేయడమూ, స్త్రీ, పురుష, బాల, వయో వృద్ధులనే శంకలేకుండా అందరినీ హత్యలు చేయడమూ మొదలైన ఘోరదురంత కర్మలు చేయించాడు. ఆ దుండగులకి ఝడిసి తెలంగాణాలో వుండే హిందువులంతా మాన ప్రాణాలు చేతబట్టుకొని కాందిశీకులై పారిపోయి వచ్చి వేలకివేలుగా భారతభూమిలో పడి శరణు జొచ్చారు. వారిని చూచేసరికి అందరికీ హృదయాలు జాలితో ద్రవించిపోయాయి. కొంత కాలము మనప్రధాని నెహ్రూగారు ఓపికపట్టి హైదరాబాదు నవాబుగారికి నిరసన పత్రాలు పంపిస్తూ ఆ దురంతాలని అరికట్టవలసిందని కోరారు. కాని ఆయన తనకు పాకీస్థాన్ సమయంవస్తే తోడవుతుందని ఆశించి మొండి సమాధానాలూ, సాకులూ చెప్పడము ప్రారంభించాడు.

పాకిస్థాన్ మంత్రివర్గంలోని జఫ్రుల్లాఖానూ, నిజాంసంస్థానం లోని రజాకార్ల నాయకుడు కాశింరజ్వీ ప్రధాని లాయక్ ఆలీ, గార్ల చెప్పుడు మాటలు నిజాంనవాబుగారిని పెడదారి పట్టించాయి- సంస్థానంలో దురంతాలు మితిమీరిపోతున్నాయి.

ఇంక సహించలేక మన "ఉక్కుమనిషి "శ్రీ వల్లభాయి పటేలుగారు సంగతిసందర్భాలన్నీ చక్కగా అవగాహన చేసుకొని 1948 సెప్టెంబరు 13 వ తేదీని అతినైపుణ్యంగా నిజాంరాష్ట్రం మీద పోలీసు చర్య శ్రీ చౌదరీ నాయకత్వాన జరిపించి, ఒకేవొక అయిదు దినాల్లో యావత్తునైజాం రాష్ట్రాన్నీ స్వాధీనంచేసుకొన్నారు. రజా

కార్లనీ వాళ్ళ నాయకుడైన ఖాసీం రజ్వీని పట్టుకొని జెయిల్లో బంధించారు. దానితో వాళ్ల పీడవదలింది. ఆ కీర్తి మన ఉక్కుమని షికీ, చౌదరీకీ దక్కింది. ఇది భారత దేశం ఇంకా రిపబ్లిక్కుగా మారకముందే జరిగిన యద్భుత చర్య.

పరిపాలనా సమస్యలు

హిందూపాకిస్థాన్ ఒడంబడికల అనంతరము కేంద్ర మంత్రి వర్గంలో సభ్యులుగా వుంటూవున్న పశ్చిమబంగాళా ప్రతినిధులు శ్రీ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ గారున్నూ శ్రీ కె. సి. నియోగిగారున్నూ తమ మంత్రిపదవులకి రాజీనామాలుయిచ్చి తప్పుకొన్నారు. ఆతర్వాత మరికొన్ని మాసాలకు మన ఉక్కుమనిషి శ్రీ. సర్దారు వల్లభాయి పటేలుగారు కాలగర్భంలో కలిసిపోయారు. అంతటి సమర్థుడైన దేశ నాయకుడిని పోగొట్టుకొన్నందుకు యావద్భారతమూ కంట తడి పెట్టింది. ఇంక కాంగ్రెస్ పార్టీలోకల్లా నెహ్రూజీ యొక్కడే అగ్రనాయకుడుగానిలిచారు. ఆకారణంచేత శ్రీ పురుషోత్తమదాసు టాండన్ గారు తమ కాంగ్రెస్ అధ్యక్షపదవికి 1951 లో రాజీనామా యిచ్చారు. అందుచేత ఆ స్థానాన్నికూడా శ్రీ నెహ్రూయే భరించ వలసివచ్చింది. నెహ్రూగారి సూచన ప్రకారము 1954లో యు. యన్ దేబరుగారు కాంగ్రెస్ అధ్యక్షపదవిని స్వీకరించవలసివచ్చింది. ఆ పట్టుపట్టు ఆయన వరుసగా అయిదుసంవత్సరాలపాటు కాంగ్రెస్ అధ్యక్షులుగావుండి దానికి అమూల్యమైన సేవచేశారు. ఆయన పిమ్మట ఆస్థానాన్ని శ్రీ. నెహ్రూజీ కుమార్తె శ్రీమతి యిందిరాగాంధి స్వీకరించారు.

అసియా మహాసభ

బహుకాలానికి పూర్వం మన భారతీయులు యావత్ప్రపంచానికీ తాము పండించిన విజ్ఞానధనాన్ని కోయిళ్లుతో పంచిపెట్టినవారే అయినా మన దేశాన్ని మహమ్మదీయులు ఆక్రమించి వారి పరిపాలన ప్రారంభించినప్పటినుంచీ మన మనః పరిశ్రమలూ, యితర విద్యా పరిశ్రమలూ కూడా మూలపడిపోయి కొన్నితరాలు గతించేసరికల్లా అన్నీ విస్మృతిలో పడిపోయాయి. ప్రభుత్వాదరణలు లేకపోవడం చేతనున్నూ, నిత్యమూ మతకలహాలతో అతలాకుతలాలై పోతూ వుండడము చేతనున్నూ, కొన్నాళ్లకి మన దేశమంతా విదేశ ప్రభువుల పరిపాలనలోపడి మొత్తానికి మనమందరమూ బానిసజీవితాలు గడుపుతూ వుండవలసిన దుర్గతిసంభవించింది. ఇది రమారమీ యేడెనిమిది వందల సంవత్సరాలనుంచి పట్టిన యేలినాటి శని. ఆ పూర్వపు మన అపూర్వవిజ్ఞాన ప్రజ్ఞానాలన్నీ నామమాత్రాలు మాత్రమేఅయాయి. కథలుగా చెప్పుకోడానికి మాత్రమే పనికి వచ్చాయి. ఇంకా విదేశీయుల దాడులవల్ల మన అమూల్యమైన శాస్త్ర సంచయమంతా నాశనమైనది. పోగా మిగిలినవి విదేశీయులచే అపహరింప బడ్డాయి. ఒకవేళ నూటికి ఒకరు. కాదుగదా కోటికొకరైనా ఆ విజ్ఞానవంతుడెక్కడైనా మిగిలినా చెప్పుకోడానికి లేదు. స్వతంత్రము లేక. అందుచేత ఎక్కడెక్కడో వున్నారు కోటికొకరు నివురు గప్పిన నిప్పుల్లాగ.

నేటికి మన స్వరాజ్యోదయంతో ఆ యేలినాటి శనీ, అష్టమ శనీ కూడా వదలిపోయి యోగకాలం వచ్చింది. భారతజ్యోతి మళ్లీ కలకలలాడుతూ ప్రకాశించడానికి మన జవహరులాలుగారి ఆశయం కూడా యిప్పుడు మళ్లీ మన ఆ సనాతన విజ్ఞాన బీజాలన్నీ ఆధునిక దోహదాలతో విశేషంగా పండించి యావత్ప్రపంచానికీ సంతర్పణ



విశ్వశాంతి కోరు - నెహ్రూ.

చేయాలని ఇతర దేశాలవారు కూడా అదే ఆశిస్తున్నారు. మన భారతావని అసలైన పుట్టినిల్లు. అది శతాబ్దాలుగా భూమిలోకి అణగ ద్రొక్కబడి కాంతి హీనమై పోయింది. గాంధీ నెహ్రూలు కష్టపడి ప్రతిష్ఠించారు. మళ్లీ దాన్ని కాస్త సాధపట్టి ఈసారి వెనుకటికంటె యెక్కువ తళతళలతో ప్రకాశించగలము, లోకానికి కాంతి వెలుగు చూపించగలదు.

ఈ సత్యాన్ని యెరిగిన శ్రీ నెహ్రూజీ 1948 వ సం॥ జనవరి మాసంలో ఆసియా దేశాలవారి నందరి నాహ్వానించి అఖిల ఆసియా మహాసభ అంటూ ఒకటి ఢిల్లీలో జరిపించారు. దానికి 19 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. ఆశియా ఖండీయులు ఇంకా యితర ఖండవాసులు కూడా అనేకమంది వచ్చారు. ఆ సభకి "కవికోకిల" శ్రీమతి సరోజనీ నాయుడు అధ్యక్షత పీఠాన్ని అలంకరించింది. సభ నాలుగురోజులు బ్రహ్మాండంగా జరిగింది. అందులో ఒక రోజున శ్రీ గాంధీగారు లేచి సమప్రేమ సందేశాన్ని అందించారు. ఆసియా ఖండంలోని అన్ని దేశములలోనూ పెంపొంద వలసిన అన్యోన్య మైత్రినిన్నీ, దాన్ని ఆచరణలో పెట్టవలసిన విధానాలనిన్నీ చర్చించుతూ ప్రతినిధులు చాలమంది ప్రసంగించారు. ఈసభ జరిపించడము వల్ల ఇతర దేశీయులకు మనపైన యెంతో గౌరవభావం హెచ్చింది. అదంతా కూడా మన ప్రధాన్ని నెహ్రూగారి సత్తెదల మూలంగా జరిగింది.

లండన్ పర్యటన

హైదరాబాదు భారత దేశంలో ఐక్యం అయిపోయాక నెహ్రూజీ యింగ్లాండు వెళ్లారు. లండనులో జరిగిన కామన్ వెల్తు మహాసభలో ఆయన కూడా పాల్గొన్నారు. "అనతి కాలంలో సంపూర్ణ స్వాతంత్ర భారతము కాబోతూవుంది మా దేశం. ఆ మాటనే మా దేశం కూడా

కామన్ వెల్తులో సభ్యరాలు కాబోతూ వుందని" వారికి మాట యిచ్చారు. అదేసదర్భంలో మన నెహ్రూజీ అప్పటి బ్రిటిష్ ప్రధాని అట్లీతో మన కాశ్మీరును గురించి మాట్లాడారు. అంతట ఇంగ్లండు నుంచి అక్టోబరు నెలలో ఫ్రాన్సు ముఖ్య పట్టణమైన ప్యారిస్‌కు వెళ్లారు. ఆరోజులలో అక్కడ ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సభ జరుగుతూ వుంటే తానుకూడా అందులో పాల్గొన్నారు. ఆ సభలో "భారతదేశము దాని భవిష్యత్తు" అనే విషయం మెత్తుకొని మహా దీర్ఘమైన గంభీరోపన్యాసము యిచ్చారు. అక్కడి వారందరూ మన జవహరుగారికి గొప్ప సన్మానమూ గౌరవమూ చేశారు. ఆపిమ్మట నెహ్రూజీ తిన్నగా మనదేశానికి తిరిగి వచ్చేశారు. ఆ యూరపు పర్యటనలోనే నెహ్రూజీ యింగ్లండులోనున్న ప్రపంచ సుప్రసిద్ధ నాటకకర్త బెర్నార్డుషా గారిని దర్శించి ఆయనతో చాలాసేపు యిష్టాగోష్టి జరిపారు.

మత విద్వేషాలు

నెహ్రూ ప్రధానిపదవి స్వీకరించి నప్పటినుంచీ మన దేశాన్ని సర్వతోముఖాభివృద్ధికి తేవాలని వుద్దేశించి సకల దేశాలూ తిరిగి ఏయే రంగాల్లో అభివృద్ధికి యేయే పద్ధతు లవలంభించారో యితర దేశస్థులు ఆయా విషయాలన్నీ ఆమూలాగ్రంగా తెలుసుకొని వచ్చి మనదేశంలో కూడా ఆయా మార్గాలని అమలు పరచడానికి యెన్నో ప్రణాళికలు నిపుణులైన ప్లానింగు సంఘముల ద్వారా సిద్ధం చేసి ఆచరణలో పెట్టాలని వుద్దేశంతో నిరంతరమూ కృషి చేస్తున్నారు. కాని అందుకు తగిన వాతావరణాన్ని కల్పించకము లేదు యిక్కడ మనవారు.

స్వరాజ్యం ప్రాప్తించి నప్పటినుంచీ మనదేశంలో మత కలహాలు పెచ్చుపెరిగిపోతున్నాయి. ప్రజారాజ్యం అంటే వారి



బెర్నార్డ్‌షా - నెహ్రూ.

యుద్దేశాలలో "ఎవరి మతం ప్రకారం వారికే వుచ్ఛస్థానాలు కావాలనిన్నీ యితర మతస్థులని ధ్వంసం చేయాలనీ" అభిప్రాయాలతో వుద్రేకాలు పొందుతూ వున్నారు. ఏ దేశమైనా అనేక మతాలవారితో నిండి వుంటుంది. అందులోనూ మన హిందూదేశం అన్ని మతాల వారికీ ఆశ్రయ మిచ్చింది అనాది నుంచీని. ఈవేళ పొమ్మని అంటే ఎవరు ఎక్కడికి పోతారు? శతాబ్దాలనుంచియిక్కడ స్థిరపడి పోయిన వారు? దేశాభివృద్ధీ కావాలంటే అన్ని మతాలవారూ సమష్టిగా ప్రభుత్వాజ్ఞలని పాలించుతూ నడచుకొంటూ వుంటేనే మొత్తం దేశమంతా క్రమక్రమంగా అభివృద్ధిలోకి వస్తుంది కాని యీవిధంగా మత ద్వేషాలతో కొట్టుకు చస్తూ వుంటే రాజ్యాంగ విధానం చక్కగా నడిచే దెల్లాగ? అభివృద్ధీ పొందడం యెల్లాగ? ఆ పరిజ్ఞానం యెన్ని విధాల గాంధీగారు చెప్పినా, నెహ్రూగారు చెప్పినా యింకా యితర నాయకు లంతా ఘోషించినా వొక్కరూ చెవి బెట్టరు. అందులో మహొమ్మదీయుల కున్నంత పరమత ద్వేషం యేమతంలోనూ లేదు. మతమంటే వారికి యింక తిండీ గుడ్డా కూడా అక్కర లేదు. మత విషయంలో వారికి తల్లీ బిడ్డా కూడా లేదు. ఎంత ఆత్మస్నేహితుణ్ణైనా సరే హత్యచేసి, తమ మతానికి నిష్కంటకం చేసుకొంటారు.

మహమ్మదీయులు పెక్కు తావుల్లో హిందువులపై బడి దారుణమైన హింసాకాండలు జరుప నారంభించారు. ఒకప్పుడు తాము కూడా విదేశాన్నుంచి వచ్చి యిక్కడ స్థిరపడిపోయిన వారల మేనన్న పరిజ్ఞాన మే లేదు. పైగా పచ్చి కసాయిగుణం! వారి దౌర్జన్యాలు సహించలేక హిందువులు కూడా చెలరేగి ఎక్కడి తురకల నక్కడే తుడిచి పారెయ్యాలని బయలుదేరారు. ఎక్కడ చూచినా హిందువులని తురకలు నరికేస్తూ వుంటే తురకలని హిందువులూ నరికేస్తూన్నారు. మహా ఘోర సంగ్రామాలు బయలుదేరాయి. అందులోనూ

పంజాబులోనూ బెంగాలులోనూ, బీహారులోనూ మరీ యెక్కువ. ఎందుచేతనంటే ఆ రాష్ట్రాలు పాకిస్థానాలకి సరిహద్దులలో వున్నాయి. ఆవిధంగా హత్యలు చేసి నిర్మానుష్యం చేసి ఆ రాష్ట్రాలు ఆక్రమించుదామనే దురుద్దేశం కూడా లేకపోలేదు పాకిస్థానీయులకి. అందుచేతనే వాసు ఎక్కడవున్న తురకలనీ హెచ్చరించేవారు. వాళ్లది తప్పుగాదని మొండివాదన చేశేవారు. పైగా హిందువులే మమ్మల్ని బ్రతకనీయడము లేదని దుష్ప్రచారాలు చేశేవారు. ఇప్పటికీ వారి స్వభావాలు అల్లాగే వున్నాయి. అందుచేతనే యింక వీళ్లతో యీ బాధలు పడలేక మొత్తానికే వారిని తుడిచివేస్తా మన్నారు హిందువులు. ఈవిధమైన కొట్లాటల మూలంగా దేశం నలుతట్టులా నెత్తురు టేర్లు ప్రవహించ సాగాయి.

అప్పుడు నెహ్రూగారు యెంతమాత్రమూ జంకకుండా ఆ ప్రదేశాలకి స్వయంగా వెళ్లి ఎవరికి చెప్పేలాగ వారికి చెప్పి శాంతింపజేశారు. ఆయన హిందువులతో "వారు మనల్ని హింసించుతున్నారని చెప్పి మనం వారిని హింసించకూడదు. వాళ్ళు చేసిన తప్పునే మనమూ చేస్తే యింక మన ఘనత యేమి వుంటుంది. వారు కొట్టితే పడండి. తిడితే, సహించండి. చంపితే చావండి. అంతేగాని మీరు మాత్రం వారికి, యేమీ ప్రతిక్రియ చేయకండి. అది సౌజన్యత అనిపించుకోదు. కాంగ్రెస్ ఆశయము కాదు. ఇదివరలో మనవారిని బ్రిటిషువారు యెంతగా హింసించారు కాదు! అప్పుడు మేము వారిని చంపలేకనే వుండుకొన్నామా? మనది శాంతి తత్వము. మన శాంతమూ సహనమూ అనే ఆయుధాలే వారి హృదయాలని ఒకనాటికి కాకపోతే మరొకనాటికైనా చంపివేస్తాయి. పశ్చాత్తాపానికి వస్తారు. క్షమార్పణ కోరుతారు. ఐకమత్యంతో మసలుకొంటారు." మీరుమాత్రము "అహింసా" ఆయుధాన్ని విడిచిపెట్టవద్దు. అనిఎన్నోవిధాలనచ్చజెప్పి "శాంతినీ" సహనాన్ని ప్రజల్లో పాదు

కొల్పారు. ఇంకా యిల్లా అన్నారు "అసలు పాకిస్థానమూ యిండియా విడిపోవలసినవి కావు. ఇప్పటి మట్టుకు విడిపోయినా అది శాశ్వతంగా వుండిపోదు. ఎప్పటికైనా వారు నచ్చి మళ్లీ మనతో యేకీభవిస్తారు. అది అహింస, శాంతి తత్వాల వల్లనే జరుగుతుంది" అంటూ చెప్పారు నెహ్రూ. అందుకే అందరినీ సమానమైన ప్రేమతోనే చూస్తున్నారు. పాకిస్థానాన్నుంచి నిత్యమూ వేలకివేలుగా కాందిశీకులు వస్తూవుంటే అందరినీ ఆదరిస్తున్నారు. తక్షణ కర్తవ్యంగా ముందు కొన్నినాళ్లు వాళ్లకి తిండీ గుడ్డా యిచ్చి వసతులు యేర్పాటు చేసి నింపాదిగా జీవనభృతికై వృత్తులు చూపించుతున్నారు. ఇల్లాంటి కారణాల వల్లనే మన ఆహారశాఖామాత్యులు వేసే ఆహార పదార్థాల అంచనాలు ఏయేటికాయేడే సరిపోనడములేదు.

కలకత్తాలో నెహ్రూ మతసామరస్య కృషి

అంతకుక్రితం బంగాళంలో, ముఖ్యంగా కలకత్తాలో జరిగిన, మత కలహాలసూ, కొట్లాటలనూ గురించిన సంగతులు తెలుసుకోవడానికని జవహార్‌లాల్ నెహ్రూ 1949 సం॥ జూలైమాసంలో కలకత్తా వెళ్ళి, ఒకపెద్ద మైదానంలో బ్రహ్మాండమైన మహాజనసభ చేసారు జనం లక్షోపలక్షలుగా, ఆయన అమృతవాక్కులను వినాలని వచ్చారు. నెహ్రూగారు ఆ బహిరంగసభలో చరిత్రాత్మకమైన వుపన్యాసమిచ్చారు.

మంచీచెడ్డలు తెలియకుండా నయోజనులు దౌర్జన్యాలు చేశారంటే ఎంతమాత్రం సహించలేము. కమ్యూనిస్టులు ఉపద్రవాలు చేస్తున్నారని షికార్లు చేస్తే చాలదు. వాటని అరికట్టేటందుకు ప్రజలు యెంతగానో తోడ్పడాలి. ప్రజల తోడ్పాటులేనిదే ప్రభుత్వం యేకార్యాన్నీ సాధించలేదు. ప్రభుత్వం చట్టాలుచేస్తేనే

పనులు పూర్తికావు, వాటిని అమలు పరచుకోవలసినవారు ప్రజలు. ప్రజలు చేతులుముడుచుకొని కూర్చుని ప్రభుత్వాన్ని చేయమంటే, ఎంతమంది కమ్యూనిస్టులను ప్రభుత్వం తెలుసుకోగలదు? పట్టుకోగలదు? శిక్షింపగలదు? ప్రజలతోడ్పాటే వుంటే ప్రభుత్వం అన్నీ చేస్తుంది. దేశంలోని సమస్యలన్నింటినీ ప్రభుత్వమే పరిష్కరింపవలసి వచ్చినప్పటికీ, పరిష్కారం ముఖ్యంగా ప్రజలపైనే ఆధారపడి వుంటుంది.

పౌరహక్కులూ, పౌరస్వాతంత్ర్యం అనే నినాదాలుచేసే కమ్యూనిస్టులే, ఆ సూత్రాలను అతిక్రమించి ప్రజలజీవనంలో కల్లోలం, అరాజకం తెచ్చిపెడుతున్నారు, అనిన్నీ కాంగ్రెసులో వైషమ్యాలూ, అవినీతి మొదలైన సమస్యలను గురించి, నెహ్రూగారు చేసిన ప్రసంగం చరిత్రాత్మకమైనది. ఈమహోపన్యాసాన్ని, విని సభవారెంతో సంతోషభరితులయ్యారు.

(ఈ మహోపన్యాసం అనుబంధంలో చూడవలెను.)

జవహర్‌లాల్ నెహ్రూ షష్ఠిపూర్తి

1949వ సంవత్సరం నవంబరునెల 14వ తేదీని శ్రీ పండిత జవహారులాల్ నెహ్రూ షష్టిపూర్త్యుత్సవం దేశమంతటా చాలా బ్రహ్మాండంగా జరిపారు. ఆయనకి చిన్నప్పటినుండీ కూడా పుట్టిన రోజు పండుగ అంటే చాలా ఆనందంగా వుండేది. అందులోనూ ఇది సాధారణ పుట్టినరోజు పండుగ కాదు. ఆనాటితో ఆమహానుభావుడికి 60 యేళ్ళు పూర్తిఅయ్యాయి. ఇప్పుడు ఆయన కేవలం వయస్సుచేతనే కాకుండా కాంగ్రెస్ మహానాయకుడుగాను, భారత స్వాతంత్ర్య మహాయోధుడుగానూ, స్వతంత్ర భారత ప్రధమ ప్రధానిగానూ, వైదేశికరాజ్యాంగ వేత్తగానూ చాలాపెద్దవాడు అయ్యాడు. అందుచేత ఆయన షష్ఠిపూర్త్యుత్సవాన్ని యావద్భారత



రాధాకృష్ణ - నెహ్రూ - ఇందిరాగాంధి.

దేశమూ మహోత్సాహంతో బ్రహ్మాండంగా జరుపుకొంది. అప్పటినుండీ ప్రతీసంవత్సరమూ నవంబరు 14 వ తేదీ బాలల దినంగా యేర్పాటుచేశారు. బాలలంటే ఆయనకు యెక్కువ ప్రీతి.

ఆవుత్సవానికి శ్రీ డాక్టర్. రాజేంద్ర ప్రసాదుగారు మొదలైన పెద్దపెద్ద వారందరితోనూ ఒక సంఘం యేర్పడింది. అంతా జవహారు లాలుగారియందు తమకున్న వివిధోదాత్త భావాలన్నింటితోను కూడిన సుదీర్ఘ వ్యాసాలన్నీకూర్చి "నెహ్రూ అభినందన గ్రంథం" అంటూ పేరుపెట్టి ఆనాడు వొక బ్రహ్మాండాతిబ్రహ్మాండమైన మహాజన సభలో శ్రీ డాక్టర్. రాజేంద్ర ప్రసాదుగారు నెహ్రూకు కానుకగా సమర్పించారు. ఆగ్రంథంలో అనేకమంది దేశీయ, విదేశీయ ప్రముఖు లంతా వ్రాసిన రచనలతో యెన్నో వ్యాసాలున్నాయి. ఆ వ్యాసాలన్నీ ఒక్క భాషలో కాదు. ఎవరి దేశభాషలో వారు వ్రాశారు. అందుచేత అది ఇంగ్లీషు, హిందీ, సంస్కృతము మొదలైన చాలా భాషలలో వుంది.

మరిరెండు మాసాలకల్లా,అంటే 1950వ సం॥రం జనవరి26వ తేదీ నుంచి మన భారతదేశం సంపూర్ణ స్వాతంత్ర్య స్వపరిపాలనాధికారాలతో "రిపబ్లిక్కు" దేశంగా విడిచిపెట్టారు, శ్రీ ఆంగ్లేయ ప్రభువులు. ఆనాటితో మనదేశానికి పూర్తిగా పరపీడ వదలియింది మన యింటికి మనం యజమానుల మయ్యాము ఇనప్పెట్టి తాళంచెవి మనచేతికి వచ్చింది కానీ అందులోకానీయేనావుంటేగా! అయితే యేమిలే! ఈవేళ లేకపోయినా రేపు మనమే సంపాదించుకొంటాం!

ఆనాటి నుండే మన "నవభారత" రాజ్యాంగం అంతా మన చేతికి వచ్చింది. ఆవేళ నుంచి యింక మనదేశానికి "గవర్నరు జనరలు" పదవీ, పరిపాలనా అంతమయాయి. ఆస్థానంలో రిపబ్లిక్కు

అధ్యక్షుణ్ణి నిల్పుకోవాలి. అంతా శ్రీ డాక్టరు రాజేంద్ర ప్రసాద్‌జీని ఏకకంఠంతో ఎన్నుకొన్నారు. ఆ ప్రథమాధ్యక్ష పదవీ ప్రఖ్యాతి ఆయనకే దక్కింది. అది ఆయన "నాకు యింక వొద్దు" అన్నదాకా ఆయన్ని విడువలేదు. ఆ మహానుభావుడు నిష్కళంక నిస్వార్థ నిరామయ, నిర్వికార నిరాగ్రహ పురుషుడు. అందుకనే అది ఆయనను అంతకాలం వరించింది. ఆయనకు తగిన ప్రధానామాత్యుడు నెహ్రూజీయే. వీరిద్దరూ కేవలం కృష్ణార్జునులే. నరనారాయణులే యేమో గతజన్మల్లో. వారిద్దరికీ ఆమైత్రి ఆ సామరస్యం కూడా అల్లాగే కుదిరాయి.

రైతుమహాసభోపన్యాసం

ఆయనకి రైతు లంటే మహా అభిమానం. "అగ్రా పూజో గణాధిపః" అన్నట్టు మానవులకి అన్నింటికంటె ముందు కావలసినది జీవనాధారం. అదే ఆధార చక్రం రాజ్యాంగానికి. దానికి అధిష్ఠాన దేవత గణపతి. కనక ముందు జీవనాధారం బాగు చేసుకొని తర్వాత ఒకటొకటిగా అన్నీ మెరుగు పరచు కోవచ్చు. అందుచేత ఆయన ఒక మహాసభలో ప్రత్యేకం రైతులను గురించి యీవిధంగా వుపన్యసించారు. ఆసభ 1950 వ సం॥రము ఫిబ్రవరిలో న్యూఢిల్లీలో జరిగింది. ఆ వుపన్యాసంలోని విషయాలు రైతులు మాత్రమే గాక ప్రజలంతా కూడా తెలుసుకో తగ్గవి. కనుక ఆవుపన్యాససారం యిక్కడ పొందు పరచు తున్నాను.

"మన భారతదేశం అతి ప్రాచీనమైనదే గాక సహస్రాబ్దాలకి పూర్వం ప్రపంచంలోని నాగరిక దేశాలలో కల్లా ప్రముఖ స్థానాన్ని అలంకరించింది. ఆపిమ్మట వేయి సంవత్సరాలలోను పరదేశీయుల దాడుల వల్లను, విదేశీయుల పరిపాలన వల్లను జాతి మత

భేదాలకి కూడా లోనై నానాటికి పూర్తిగా క్షీణించి 20. వ శతాబ్దము రాబోయే సరికి హిందూ దేశము'' అంటే పూర్తియైన అజ్ఞాన దేశము అని పేరు పొంది పోయింది. అమెరికా, యింగ్లాండు, రష్యా, జర్మనీలవంటి నాగరిక దేశాలలో మనకి ఊరుపేరులుగాని, గౌరవాదరణలుగాని ఏమీ వుండేవికావు.

అల్లాంటి పరిస్థితులలో నుండే యీ మన భారత దేశాన్ని పూజ్య బాపూజీ ధర్మమునను, యింకా యితర మహానాయకుల వల్లను జరుపబడ్డ శాంతియుత స్వాతంత్ర్య పోరాటం కాలంలో మన దేశం యొక్క యదార్థ పరిస్థితి యావత్ప్రపంచము చేత గుర్తింపబడింది. ఇప్పుడు మన దేశం యొక్క సారవంతమైన భూమిని, పుష్కలమైన నదీజలాలని చూచి అన్ని దేశాలవారి దృష్టులు మనవైపే వున్నాయి. ఎందుచేతనంటే యిదివరకటికే మన దేశం బ్రిటిషుసామ్రాజ్యాధికారుల యేలుబడిలో వుండి నిన్న మొన్ననే స్వతంత్రమైంది. ఆ బ్రిటిషువారు మనలని పరిపాలించినంత కాలము మన దేశాన్ని పిండి ధనం లాక్కు పోయారేగాని మనకేవిధమైన విజ్ఞానాలు నేర్పడముగాని, మన దేశానికి కావలసినన్ని ప్రాజక్టులు వగైరాలు నిర్మించి వ్యవసాయాభివృద్ధి కరములైన శాశ్వతపు పనులుచేయంచడముగాని చేయక మనల్ని అన్ని విధాలా భ్రష్టులను చేసి, మనలో మనకి యెన్నో తంపులు పెట్టి దేశాన్ని ముక్కలు చేసి మరీ విడిచిపెట్టి పోయారు. ఇప్పుడు మనకి స్వతంత్ర మంటే వచ్చింది. కాని అన్నిరంగాలలోనూ మనం చాలా వెనుక బడివున్నాము.

మన దేశము పూర్తిగా వ్యవసాయక దేశము. ప్రస్తుత పరిస్థితిలో మనకు తిండి గుడ్డ చాలవు. అవి సరిపడేలా చేసుకోవాలంటే అన్నవస్త్రాలకి కావలసిన పంటలని రైతులు విశేషశ్రమ కోర్చి అధికంగా ఉత్పత్తి చేయాలి. మన దేశం పురోగమింప చేసుకోడానికి

మనమంతా అన్యోన్యంగా వుంటూ విదేశాలతో సహకారం జరుపుకొంటూ శీఘ్రాభ్యుదయాన్ని సాధించాలి. మనకుస్వాతంత్ర్యంవచ్చిందంటే మన భాగోగుల బాధ్యతలు కూడా మన పైనే వున్నాయని తెలుసుకోవాలి. మంచికీ చెడ్డకీ కూడా మనమే కర్తలం. ప్రజలు తమకు కలిగే లోటుపాటులకి ప్రభుత్వాన్ని నిందిస్తే లాభంలేదు. వాటి బాధ్యత ప్రజలకి కూడావుందని మనం గ్రహించుకోవాలి. ప్రజాప్రభుత్వం యొక్క కీలకం యిదే.

అందుకుచేత మనం, మగవాళ్ళూ, ఆడవాళ్ళూ పిల్లా మేక అంతా కలిసి దేశాభివృద్ధి కోసం పాటు పడాలి. ఎవరి లాభాలు వాళ్ళు చూచుకో కూడదు. ''ధనము'' అంటే దాన్ని పూర్తిగా అర్థం చేసుకోవాలి. మనలో చాలామంది ''ధనము'' అంటే రూపాయలు అనిన్నీ, వెండి బంగారాల నిన్నీ అనుకొంటున్నారు. నిజంగా అదికాదు. వ్యవసాయం వల్లనూ, ఫ్యాక్టరీల వల్లనూ చేసే ఉత్పత్తి విశేషాలకే ధనం అనిపేరు. కేవలం రూపాయల వల్లనూ, వెండి బంగారపు నగల వల్లనూ కడుపూ నిండదు, మానమూ రక్షింపబడదు. ఒక్కరూపాయ కూడా లేకపోయినా, కావలసినన్ని ఆహారపదార్థాలూ వస్త్రాలు వుంటే వాడేగొప్ప ధనవంతుడని చెప్పాలి. ఎన్నిరూపాయలున్నా మనకి కావలసిన వస్తువులు అవేకదా.

భారతదేశం అంటే ఊసరక్షేత్రమూకాదు, ఎడారీకాదు, సారవంతమైన మట్టి, కావలసినన్ని జీవనదులూ సకల ఖనిజాలూ వున్న సస్యశ్యామల, వసుంధర, రత్నగర్భానున్నూ, అల్లాంటి దేశంలో ప్రజలకి అన్నవస్త్రాలు లేవంటే చాలా ఆశ్చర్యకరమైన విషయం. మనశక్తి సామర్థ్యాలు మనం తెలుసుకోలేకుండా వున్నాము కాని, మనం యితరదేశస్థులతో యెంతమాత్రమూ తీసిపోము మనలోనూ అన్ని విషయాలలోనూ ప్రత్యేకత వహించిన

నిపుణు లున్నారు. అయితే యిప్పుడు వ్యవసాయానికిగాని, వస్త్రో త్పత్తులకుగాని పూర్వాచారాలు విడిచిపెట్టి ఆధునిక పద్ధతు లవలంభించి శీఘ్రకాలంలో అధికోత్పత్తులు సాధించాలి. అదే యిప్పుడు మన దేశ దారిద్ర్యాన్ని శీఘ్రంగా తరిమికొట్టే విధానం.

మన దేశంలో ప్రతిమనిషికి తినడానికి కడుపు నిండాఅన్నము, కట్టుకోడానికిఒంటినిండాబట్ట,నివసించడానికి సరియైన కొంపవుండాలి. ఇంకా స్త్రీపురుషు లందరకీ చదువు, వైద్యసహాయంవుండాలి,ఇవన్నీ కలిగే వరకు మనం దరిద్రుల మన్నమాటే. పూజ్యులైన గాంధీగారి హితోపదేశాలు అనుసరిస్తే మనకా చిక్కులన్నీ శీఘ్రకాలంలో పటాపంచలైపోతాయి. ముఖ్యంగా తిండి విషయంలో మనము రెండేళ్ళలోనే స్వయం సమృద్ధిని సాధించాలి, అందుకు రైతుసోదరు లందరూ నడుములు బిగించాలి, అధిక శ్రమకోర్చి అధికోత్పత్తి చేయాలి. ప్రభుత్వం వారికి ధాన్య సేకరణలో ఎక్కువ తోడు పడాలి. ఎవరిమట్టుకు వారు మక్కుళ్ళు వేసుకో కూడదు. అధిక లాభాలకి మిల్లర్లకి అమ్మకూడదు. అల్లాచేస్తే మనదరిద్రదేవతగడప దాటదు. ఇంట్లోనే తిష్టవేసుకు కూర్చుంటుంది. అందుకే స్వార్థాలు విడిచి పెట్టాలన్నారు. ప్రభుత్వం శాసనాలు చేసినంత మాత్రాన ప్రజాసహకారాలు లేనిదే పరిస్థితులు చక్కబడవు.

ప్రజలూ ప్రభుత్వమూ అన్యోన్య సహకారాలతో కృషి చేస్తేనే మన అమ్మ కడుపులోని అన్నం తీసుకు తినగలుగుతాము. అప్పుడే ప్రజల జీవనప్రమాణం పెరుగుతుంది. మనలో చాలామంది ''సోషలిజం సోషలిజం'' అంటూ బల్లలు గుద్దేస్తున్నారు. అంత మాత్రాన అది వూడి పడేది కాదు. మన దేశంలో ఎప్పటికైనా మనకి కావలసిన దానికంటే చాలాయెక్కువగా ఉత్పత్తి చేయ గలిగితే సోషలిజం దానంతట అదేవస్తుంది.

భారత పాకిస్థానాల ఒడంబడిక

మనకి స్వతంత్రము యిచ్చి మనదేశాన్ని విడిచిపెట్టి పోయేటప్పుడు బ్రిటిషువారు యీనద్భారతంలోంచి తురకలని విడదీసి పాకిస్థానం యేర్పాటు చేసి వారికి కూడా ప్రత్యేక స్వపరిపాలన యిచ్చి మరీ వెళ్ళారు. అనాదినుంచి కొద్దిగొప్పలలో హిందువులు లేని ముస్లిం గ్రామాలు, ముస్లిములు లేని హిందూ గ్రామాలు లేవు అందుచేత పాకిస్థానంలో కూడా ఊరూరా కొద్దిగానో గొప్పగానో హిందువులూ వున్నారు. భారత దేశంలో ఊరూరా తురకలూ వున్నారు. బోసివాడికి శనగలు తినడం నేర్పినట్లు బ్రిటిషువారు అన్యోన్య స్నేహంగా బ్రతుకుతూ వుండే మనలోని ముస్లిములకి "అల్ప సంఖ్యాకులుగా వున్న మాకు అధిక సంఖ్యాకులైన హిందువులు కేంద్రంలో సమాన స్థానాలిచ్చి సహనంతో చూశారు. కనుక మీరు కూడా మీ పాకిస్థానంలో వుండే హిందువులని అల్లాగే చూచుకొంటూ వుండాలి. మీ మతమన్నా మీరన్నా వాళ్ళకి కిట్టదు." అంటూ విభేదాభిప్రాయాలు కలిగించి తుక్కులో నిప్పుపెట్టి పోయారు. అది మెల్లగా రాజింది మండింది. తగలబెట్టేస్తోంది రెండు రాజ్యాలనిన్నీ. ముస్లిములు పాకిస్థానంలో వుండే హిందువులని నానాబాధలూ పెట్టి మానభంగాలు చేసి దోచుకొని చంపేసి హింసించడం ప్రారంభించారు. వందలూ వేలుగా పాకిస్థానాన్నుంచి హిందువులు తండోపతండాలుగా వచ్చి భారత దేశంలో పడుతున్నారు. కాందిశీకుల మంటూను. అంతేగాకుండా ఏ గొడవా లేకపోయినా సరే భారత దేశంలో వుండే తురకలు మమ్మల్ని హిందువులు బ్రతకనివ్వడం లేదు. అమానుషంగా హింసిస్తున్నారు. మా గతి యేమిటి "అని లేనిపోని అభాండాలు వేసి పాకిస్థానం ప్రభుత్వానికి వ్రాసుకొన్నారు.

దానితో పాకిస్తానం ప్రధాని లియాఖత్ అలీఖాను మనదేశం వచ్చి మనప్రభుత్వంతో, నెహ్రూగారితోనూ, సంప్రతింపులు జరిపి తుదకి 8-4-1950 తేదీని ఒక ఒడంబడిక చేసుకొన్నారు. ఆదే హిందూ పాకిస్థానాల ఒడంబడిక. అందులో షరతులు యేమిటంటే (1) అల్పసంఖ్యాకులకి కూడా అధిక సంఖ్యాకులతో సమానంగా స్వాతంత్ర్యాలూ, రక్షణలు యివ్వగలందులకున్నూ, (2) కేంద్రాల లోనూ రాష్ట్రాలలోనూ వారికి కూడా ప్రత్యేక స్థానాలు యివ్వ గలందులకున్నూ (3) కాందిశీకులై వచ్చిన వారికి వాసగ్రాసాలు యేర్పాటులు చేయవలసినది గానూ, వారి ఆస్థిపాస్తుల విషయమై కొంత గడువుపెట్టి ఆలోపుగా ఎవరి దేశాలకు వారు తిరిగి వెళ్ళిపోతే వారి ఆస్థిపాస్థులను తిరిగి వారికి వశపరచుటకున్నూ, రానియెడల వారియాస్థులకు సరియైన కిమ్మత్తులు కట్టి సొమ్ము వారికి వారున్న దేశాలకి పంపించ గలందులకున్నూ, యిత్యాదిగా వుభయ దేశాల ప్రధానులూ, ఆ వొడంబడికలో సంతకాలు చేసుకొన్నారు. దీన్ని మనప్రభుత్వము వారు పాటించినా పాకిస్థానీయులు మాత్రం దాన్ని యెంత్రమాత్రమూ అసలు జరుపుట లేదు. వారి దౌర్జన్యాలు యథాప్రకారం గానే సాగిస్తున్నారు. అడిగితే తిరిగి లేనిపోని అభాం డాలు మనమీదే వేస్తూవున్నారు. అయినప్పటికీ ఒక్క మేలు మాత్రం కలిగింది, దానివల్ల. ఆదేమిటంటే భారతభూమిలో అల్ప సంఖ్యాకులుగావుంటూ వున్న ముస్లిములు హిందువులవల్ల భయాం దోళనలు పోయిహాయిగా జీవిస్తున్నారు. అందుచేత వుభయ దేశాల మధ్య అప్పట్లో యుద్ధాప్రమాదాలు తొలగి పోయాయి.

నెహ్రూ విదేశాల పర్యటన

జవహర్‌లాల్ నెహ్రూ ఒక్క ఆస్ట్రేలియా తప్ప మిగతా ప్రపంచంలోని ముఖ్య దేశాలన్నీ పర్యటించారు. ఈయన కన్న

పలుకుబడి మరో రాజకీయ నాయకునకు ఎవరికీ లేదు. ఆయా దేశ ప్రభుత్వాలూ, ప్రజలూ బ్రహ్మాండమైన స్వాగతా లిచ్చేవారు.

ముందుగా వ్రాసుకొచ్చి ఉపన్యసించడం ఆయనలో లేదు. అప్పటి కప్పుడు సమయస్ఫూర్తిగా మాట్లాడేవారు. ఎన్నెన్నో విషయాల మీద ధారాళంగా మాట్లాడేవారు. ఎవ్వరు ఎటువంటి ప్రశ్న అడిగిననూ చటాలున జబా బిచ్చేవారు

బ్రిటన్ సందర్శన

లండన్‌లో జరిగే కామన్వెల్తు ప్రధానుల సమావేశాలకు 9-10-48 నుండి 1962 సెప్టెంబరు వరకూ ప్రతీ సమావేశానికీ హాజరయ్యేవారు. ప్రతీదఫా నెహ్రూగారి ఉపన్యాసాలకూ, సలహాలకూ సమావేశమయిన వారంతా ముగ్ధులయ్యే వారు.

జవహర్ లాల్ నెహ్రూ ప్రతిభయందు గల గౌరవంతో, బ్రిటిషు ప్రభుత్వంవారు, ఆయనకు లండన్ పౌరసత్వం ప్రదానం చేసారు. లండన్‌లో రెండవఎలిజబెత్ రాణిపట్టాభిషేకమహోత్సవానికి నెహ్రూగారు వెళ్ళినప్పుడు, బ్రిటీషు పౌరులెంతో ఆనందించి, ఆయనను మిక్కిలి గౌరవించారు.

1964 సం॥ లో కామన్‌వెల్తు ప్రధానుల సమావేశానికి నెహ్రూగారు వస్తే ఆయనకు "ఆర్డర్ ఆఫ్ మెరిట్" అనే గౌరవ బిరుద మీయాలని బ్రిటిషురాణి రెండవ ఎలిజబెత్ గారు తల పోశారు.

అమెరికా సందర్శన

అమెరికా అధ్యక్షుడు, ట్రూమన్‌గారి ఆహ్వానంమీద, నెహ్రూగారు 1949 అక్టోబరు నవంబరు మాసాలలో అమెరికాలో పర్యటించారు. నెహ్రూ అడుగు పెట్టిన ప్రతీచోటా నాయకులూ



బ్రిటన్ కామన్‌వెల్తు ప్రధానుల సమావేశము.



కెనడీ - జాన్సన్ - నెహ్రూ.

ప్రజలూ, ఆయనకు అఖండ సన్మానాలు జరిపించారు. అమెరికాలో పేరుబడిన విశ్వ విద్యాలయాలు నెహ్రూగారికి హృదయపూర్వకంగా ఆహ్వానించి, గౌరవ బిరుదులు సమర్పించారు. అమెరికా ఉభయ శాసనసభలలోనూ జవహర్‌లాల్ యిచ్చిన ఉపన్యాసం, చరిత్రాత్మకమైనది. (దీనిని అనుబంధంలో చూడవలెను)

1959 సం॥ లో ఐసెన్ హోవర్ అమెరికా అధ్యక్షుడుగా వుండగా, నెహ్రూ రెండవసారి, అమెరికా సందర్శించారు. అమెరికన్ ప్రభుత్వమూ ప్రజలూ, బ్రహ్మాండమైన స్వాగత మిచ్చారు. శాంతి యుత విధానాలతో వివాదం పరిష్కారావశ్యకతపై సంయుక్త ప్రకటనను ఐసెన్‌హోవర్, నెహ్రూలు, రూపొందించి ప్రకటించారు.

నెహ్రూ 1960 సంవత్సర సెప్టెంబరు అక్టోబరు నెలలలో యు. ఎన్. జనరల్ అసెంబ్లీ శిఖరాగ్ర సమావేశాలకు భారత ప్రతినిధి వర్గనాయకుడుగా వెళ్లారు. అక్కడ ఆయన యిచ్చిన గంభీరోపన్యాసాలకు సమితిసభ్యులంతా ఆశ్చర్యపడ్డారు. 1-10-60 తేదీని కృశ్చేవ్, ఐసెన్‌హోవర్‌లు "తమ స్నేహసంబంధాలను పునర్జీవింప జేయాలని" త్వరపెడుతూ సమితిసమావేశంలో తీర్మానం ప్రతిపాదించారు. 3-10-60 తేదీని ప్రపంచశాంతి ఆవశ్యకతను ఉద్ఘాటిస్తూ యు. ఎన్. జనరల్ అసెంబ్లీలో ప్రసంగించారు. "శాంతిదూత" అంటూ సమస్తదేశాలవారూ సంబోధించేవారు.

జవహర్‌లాల్ నాల్గవసారి, అమెరికాఅధ్యక్షుడు కెనెడీతో సంప్రదించడానికని 1961 సం॥ములో వెళ్లారు. కెనెడీ, జవహర్‌లాల్ పట్ల అశేష ఆదరాభిమానాలు చూపి, ఘనమైన స్వాగత మిచ్చి సత్కరించాడు కెనెడీ. "ప్రపంచంలో ప్రఖ్యాతినందిన వృద్ధ రాజకీయవేత్తతో సంప్రదించి సంతోషించాను" అని ప్రకటించారు.

రష్యా పర్యటన

రెండుసార్లు రష్యా సందర్శించారు. జవహార్‌లాల్ గారు 1955 స॥ మార్షల్ బుల్గానిన్ రష్యా ప్రధానిగా ఉన్నప్పుడునూ, కృశ్చేవ్ ప్రధానిగా ఉన్నప్పుడునూ వెళ్లారు. రష్యా ప్రజలు ఆహ్వాయంగా ఆహ్వానించారు. "అలీనవిధానసారధిగా" నెహ్రూను రష్యాప్రజలూ, ప్రభుత్వమువారూ గుర్తించి, ప్రపంచంలో ఏరాజకీయ నాయనకూ లభించని బ్రహ్మాండమైన స్వాగతాలిచ్చారు "విశ్వశాంతిదూత" అంటూ పేర్కొనేవారు.

వివిధదేశాల సందర్శన

పారిస్‌లో. యు. యన్. జనరల్ అసెంబ్లీ ప్రత్యేకసమావేశంలో 3-11-1948 తేదీని ప్రపంచసమస్యలమీద రాజకీయ విజ్ఞానపూరిత ప్రసంగం చేయగా ప్రపంచమహామహులెంతో ఆనందించారు.

బాండుంగ్‌లో జరిగిన ఆఫ్రో ఆసియన్ సమావేశాలకు 1955 ఏప్రియల్ నెలలో హాజరయి, పంచశీలను విస్తృతపరచి దశసూత్రాలను నిర్వచించారు. బర్మా, సింహళం, చైనా మొదలైన ఆగ్నేయాశియా రాజ్యాలన్నీ సందర్శించారు.

(పంచశీల అనుబంధంలో చూడుడు)

కెనడా, జర్మనీ, ఇటలీ వంటి ప్రముఖరాజ్యాలవారు నెహ్రూ గారిని ఆహ్వానించి గొప్పగాసన్మానించారు. అలాగే మధ్య ఆశియాలోని అనేక రాజ్యాధిపతులూ ప్రజలూ ఘనస్వాగతసన్మానాలు జరిపించారు. పశ్చిమరాజ్యాల సందర్శనానికి వెళ్లేటప్పుడూ తిరిగి ఇండియాకు వచ్చేటప్పుడూ ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రసిడెంటు



క్రుశ్చేవ్ - నెహ్రూ.

గమాల్ అబ్దుల్ నాజరు స్వయంగా కెయిరో విమానాశ్రయానికి వచ్చి నెహ్రూగార్ని దర్శించేవాడు. నాజర్ వలెనే యుగోస్లావియా ప్రసిడెంటు మార్షల్ టిటో కూడా జవహర్‌లాల్ నందు భక్తిప్రపత్తులు గలవాడు. ఈ యిద్దరూ నెహ్రూగార్ని దర్శించి ప్రపంచరాజకీయాలు చర్చించేవారు వారికి కలిగిన సందేహాలు తీర్చుకొనేవారు.

1960 సంవత్సరంలో సెప్టెంబరు 19వ తేదీనుండి 23వ తేదీ వరకూ పాకిస్థాన్‌లో పర్యటించి, అశేష అదరాభిమానాలు చూరగొన్నారు. 1961 సెప్టెంబరులో బెల్గ్రేడ్‌లో జరిగిన తటస్థరాజ్యాల శిఖరాగ్ర సమావేశంలో నెహ్రూ ప్రముఖపాత్రవహించి సభను జయప్రదంగా జరిపించారు.

నెహ్రూ ఆంధ్రులయందు చూపిన అభిమానం

ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోనుంచి విడిపోయి ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని స్థాపించుకోవాలనే వాంఛ 1912 సంవత్సరములో నిడదవోలులో ఆంధ్ర ఆస్తిక మహాసభలో ఉద్భవించింది. "దేశభక్త" కొండా వెంకటప్పయ్యగారి అశేషకృషి ఫలితంగా 1913 వ. సం॥ బాపట్లలో ప్రథమాంధ్ర మహాసభ జరిగింది. అప్పటినుండి ఆంధ్రనాయకులు ప్రత్యేక రాష్ట్రసంపాదనకై అనేకవిధాల కృషి చేసారు. 1951 సం॥ స్వామీ సీతారాం ప్రయోపవేశం చేసి ఫలితం దక్క-క విరమించుకొన్నారు.

గాంధీజీ అనుచరులలో ఒకరైన పొట్టి శ్రీరాములు గారు 19–10–1952 తేదీని ఆంధ్రరాష్ట్ర సాధనకై ఉపవాసదీక్ష ప్రారంభించారు. అది ప్రాయోపవేశ దీక్షగా 58 దినాలు సాగింది. ఉపవాసానంతరం 15–12–1952 తేదీని శ్రీరాములుగారు పూర్ణాహుతి అయిపోయారు.

19-12-1952 తేదీని నెహ్రూగారు పార్లమెంటులో "నిర్వివాద ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రం స్థాపించడానికి ప్రభుత్వం పూనుకుంటుంది" అని ప్రకటించారు.

ఆంధ్రరాష్ట్ర ప్రదేశ్ అవతరణోత్సవాలు

1-10-1953వ తేదీని తాత్కాలిక రాజధానిగా కర్నూలులో 67 వేల చతురపుమైళ్ళ విస్తీర్ణముగా 2 కోట్ల 12 లక్షలజనాభాగల ఆంధ్రరాష్ట్రావతరణ మహోత్సవానికి జవహర్‌లాల్‌గారే ప్రారంభోత్సవం చేసారు. తరువాత చాలుక్యసీమ, రాయలసీమ, కాకతిసీమ ఈ మూడు ప్రాంతాలూ సమైక్యంచేసి 110250 చదరపుమైళ్లు విస్తీర్ణమూ 32200000 జనాభా గల్గిన "ఆంధ్రప్రదేశ్" గా హైదరాబాదు రాజధానిగా 1-11-1956 తేదీని అవతరించింది. ఆ మహోత్సవానికి నెహ్రూగారు ప్రారంభోత్సవం జరిపించారు. ఆంధ్రుల సంస్కృతిపట్ల ఆయనకుగల ఆదరాభిమానాలు వ్యక్తమయ్యే ప్రసంగం చేసారు. అదివిని ఆంధ్రు లమందానంద భరితులయ్యారు.

ఆంధ్ర పురోభివృద్ధి సంస్థల ప్రారంభోత్సవాలు

విశాఖపట్టణంలో "జలఉష" నౌక జలప్రవేశోత్సవం జరపడానికి భారత ప్రధాని పండిట్ నెహ్రూగారు దయచేశారు. 14-3-1948 సంవత్సరం తేదీ ఉదయం 9 గం. 30 నిమిషాలకు జవహర్‌లాల్‌గారు నౌక జలప్రవేశోత్సవం చేసి, మహోపన్యాసమిచ్చారు.

1955 డిశంబరులో ప్రధానమంత్రి నెహ్రూగారు "నాగార్జున సాగర్" కు శంకుస్థాపన చేశారు. ఆసందర్భంలో ఇచ్చట నాగార్జున సాగర్‌కు శంకుస్థాపన చేయడాన్ని నేను ఒక పవిత్రకార్యంగా

భావిస్తున్నాను. భారత మానవతామందిరానికి ఇది పునాది. దేశ వ్యాప్తంగా మనం నిర్మిస్తున్న నూత్న దేవాలయాలకు ఇది ఒక చిహ్నం. నాగార్జున సాగర్ ఆనకట్టు భారతప్రజలలో అభిలషిస్తున్న భావి అభ్యున్నతికి మాత్రమే చిహ్నం కాదు. గతాన్నికూడా అది విజ్ఞప్తి చేస్తూవుంటుంది.'' అని నెహ్రూ అనేకవిషయాలు ప్రసంగించారు.

పండిట్ జీ గతసంవత్సరం ఆంధ్రరాష్ట్రానికి దయచేసి పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులకు లాంఛనప్రాయంగా శంకుస్థాపన చేశారు. 1957 లోనూ 1959 అక్టోబరులోనూ నెహ్రూగారు మన ఆంధ్రరాష్ట్రం పర్యటించారు. రాజమహేంద్రవరంలో నెహ్రూగారు వచ్చినప్పుడు సభజరిపిన ప్రదేశంలో ''నెహ్రూనగర్'' నిర్మించబడింది – నెహ్రూ గారు ఆంధ్రులయందు ఆదరాభిమానాలు చూపెడుతూ వుండేవారు.

''భారత రత్న బిరుదు''

1954 సంవత్సరంలో భారత ప్రభుత్వం తరపున రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాదు గారిచేత, జవహర్‌లాల్ నెహ్రూగారికి ''భారతరత్న'' అనే ఘనమైన బిరుద మీయబడినది. ఆమహోత్సవానికి లోకసభ, రాజ్యసభసభ్యులూ, కేంద్రమంత్రులూ, విదేశీయ రాయబారులూ, హాజరయినారు. మహోత్సవం జయప్రదంగా జరిగినది.

వీలునామా

21–6–1954 సం॥లో నెహ్రూగారు, వీలూనామా వ్రాశారు. ''భారతప్రజలు నాపైఅమితమైనప్రేమ, వారు నాయందు వాత్సల్యం చూపించారు. నేనేం చేసినా వారిఋణం తీర్చుకోలేను. అయినా

అవ్యాజమైన ప్రేమకు విలువ యెవరు కట్టగలరు? నాతో పనిచేసిన కాంగ్రెసువారికి ఇతర మిత్రులకు నా ధన్యవాదాలు. మేము ఎన్నో బాధలు పంచుకున్నాము. విజయాలు చూశాము.

నా తదనంతరం నాకు శ్రాద్ధకర్మలు చేయనక్కర లేదు. వాటిమీద నాకు నమ్మకం లేదు. నమ్మకం లేనిపనులు చేయడం నాకు అయిష్టం.

నేను మరణిస్తే న్యాయానికి దహనసంస్కారాలు జరగాలి. ఒక వేళ విదేశాలలో మరణిస్తే మరణించిన చోటనే అంత్యక్రియలు జరిపి నా అస్థికలను అలహాబాదుకు పంపించాలి. అస్థికలలో కొంత భాగాన్ని గంగానదిలో కలపాలి, నా అస్థికలను కొద్దిగా కూడా మిగల్చకూడదు. గంగానదిలో కలపమంటే, పాతనమ్మకాలతో నేను కోరడం. నా చిన్నతనమంతా గంగా యమునానదుల ఒడ్డున గడిచింది.

నా తల్లి అస్థికలూ, నా భార్య అస్థికలూ, భద్రపరిచి వుంచాను. వాటితో నా అస్థికలూ కలిపి, త్రివేణీసంగమంలో కలపాలి. ఆ నదులలో నా జీవితానికి అవినాభావ సంబంధముంది. భారత దేశంలో ఎన్నో మార్పులొచ్చాయి. కాని గంగానది నిశ్చలంగా అక్కడనే వుంది. గతాన్ని ప్రస్తుతాన్ని గంగానది గుర్తు చేస్తుంది.

నా చితాభస్మాన్ని విమానాలలో తీసుకువెళ్ళి భారత పంట పొలాలలో కలిసిపోయేటట్టుగా వెదజల్లాలి. ఇదే నా కోరిక''

వీలూనామాలో ఆయన అస్థికిసంబంధించిన విషయాలు కొన్ని వున్నాయి. ఆస్తినంతా కుమార్తె ఇందిరాగాంధీగారి కిచ్చేశారు.

నెహ్రూగారి రాజకీయ వారసులెవరు

మహాత్మాగాంధీగారు భారతస్వాతంత్ర్య సమరాన్ని నడిపించిన నియంత లాంటివారు. అందుచేతనే ఆయన మనోనిబ్బరంతో

తనకు రాజకీయ వారసునిగా, జవహర్ లాల్ నెహ్రూగార్ని నిర్ణయించు కొన్నారు.

మహాత్ముని వారసునిగా, ప్రభుత్వానికీ దేశానికీ నాయకత్వం వహించిన జవాహరులాల్ గారు భారతీయులలో ప్రజాస్వామ్య భావాలను నెలకొల్పారు. అనేకసంవత్సరాలుగా బ్రిటన్ మొదలైన దేశాలలో ప్రజాస్వామ్యం సాధించలేకపోతే, నెహ్రూగారు తన అశేష కృషివల్ల బహుకొద్దికాలంలోనే సాధించారు. ప్రజా విశ్వాసాన్ని చూరగొన్నారు. అందుచేతనే తన వారసుని తానే నిర్ణయించడం ప్రజాసామ్యానికి విరుద్ధం అని తలపోశారు. అన్ని దేశాలవారూ "మీకు రాజకీయ వారసుడు ఎవరు? అంటూ ఎన్నో దఫాలు ప్రశ్నించేవారు. "నల భైకోట్లభారతీయులు ఎవరిని యెన్నుకుంటారో" అంటూ నెహ్రూగారు జవాబిచ్చేవారు.

అయినను, తన వారసుని విషయమై నెహ్రూ ఆలోచిస్తూనే వుండేవారు. సోషలిస్టు ప్రజాస్వామ్యపద్ధతిని నెహ్రూగారికి అభిమానమైనది. కావుననే కాంగ్రెసులోనుంచి విడిపోయిన సోషలిస్టులకు తిరిగి కాంగ్రెసులో చేరవలసిందనిన్నీ, జయప్రకాష్ నారాయణ్ ను మంత్రివర్గంలో చేరవలసిందనిన్నీ అనేక పర్యాయాలు ఆహ్వానించారు జవహర్ లాల్ గారు. కాని, జయప్రకాష్ నారాయణ్ నెహ్రూ ఆహ్వానాన్ని అంగీకరించ లేదు. అంగీకరిస్తే ఆయనే నెహ్రూ తర్వాత భారత ప్రధాని కాదగ్గవాడు.

తదుపరి నెహ్రూగారు వి. కె. కృష్ణమీనన్ మీద దృష్టి మళ్ళించారు కాని, మీనన్ పాశ్చాత్యులయందు విద్వేషభావమూ రక్షణమంత్రిగా వుండి చైనావారు చేసిన దాడిలో మనసైనిక వ్యవస్థను చక్కచేయలేని చర్యలూ, కృష్ణమీనన్ మంత్రివర్గమునుంచి తప్పుకోవలసిన పరిస్థితిని కల్గించాయి. నెహ్రూగారందులకు చాలా బాధపడ్డారు. తన వారసునికోరకు అన్వేషించారు. టి టి. కృష్ణమాచారి గోచరించాడు, ఆర్థికమంత్రిగా నియమించారు.

కృష్ణమాచారి నెహ్రూగారి ఆదర్శాలను అవలీలగా అర్థంచేసుకొని, అమలు జరపగలదిట్ట తీవ్రసోషలిష్టు భావాలు గలవాడు. ఆయన మంత్రాంగం దేశంలోని పెట్టుబడిదారులకు పెద్దఆటంకంగా వుండేది. ముంద్రా వ్యవహారములో కృష్ణమాచారి, తన ఆర్థికమంత్రి పదవికిరాజీనామా చేసారు. అటుతరువాత మురార్జీదేశాయిపైకి నెహ్రూగారి దృష్టి ప్రసరించింది. ఆర్థికమంత్రిగా దేశాయిని నియమించారు కాని దేశాయియొక్క మితవాద విధానాలు జవహర్ లాల్ గారికి నచ్చలేదు. కామరాజ్ నాడార్ పథకంక్రింద దేశాయి తన మంత్రిపదవికి రాజీనామ చేయడం తిరికి టి. టి. కృష్ణమాచారినే ఆర్థికమంత్రిగా నియమించడం జరిగించారు నెహ్రూగారు.

అసలు వారసురాలైన, యిందిరాగాంధీ రాజకీయంగా వారసురాలు కాదగ్గ ప్రతిభకలదే. అయినను నెహ్రూగారి దృష్టిలో చిన్నవయస్కురాలని తోచవచ్చు, సోషలిష్టు ఆశయాలుగల ప్రముఖులలో ప్రముఖుడు, అశోక్ మెహతాపై నెహ్రూగారి దృష్టి మళ్ళింది. మెహతాను ఒప్పించి, మిక్కిలికీలకమైన ప్రణాళికా సంఘానికి ఉపాధ్యక్షుడుగా యేర్పరచారు. కొంతకాలం జరిగితే మెహతా నెహ్రూగారికి రాజకీయవారసుడు అయివుండును.

నెహ్రూగారి రాజకీయ వారసుడు లాల్ బహదూర్ శాస్త్రి

కామరాజ్ పథకంక్రింద రాజీనామాచేసిన లాల్ బహదూర్ శాస్త్రిగారు నెహ్రూగారి తలంపులోకి వచ్చారు. వెంటనే శాస్త్రిగారిని తిరిగి మంత్రివర్గంలో చేరమనికోరారు. పోర్టుఫోలియోలేని మంత్రిగా నియమించబడిన శాస్త్రిగారు "నన్ను ఏమిపనులు చేయమంటారు?" అని జవహర్ లాల్ గార్ని అడిగారు. "నా పనులన్నీ మీరేచూడండి" అని నెహ్రూగారన్నారు. ఇది పరిశీలిస్తే నెహ్రూగారు బయటికి

చెప్పినా చెప్పకపోయినా తన వారసునిగా లాల్ బహదూర్ శాస్త్రి గారినే నిర్ణయించినట్లయింది. గాంధీగారి ఆదర్శాలను విడువకుండా తన వ్యక్తిత్వాన్ని నిలుపుకున్నారు. నెహ్రూగారు అదేపద్ధతిని అనుసరించి నెహ్రూకు నిజమైన వారసుణ్ణి అనిపించు కొన్నారు శాస్త్రిగారు.

జవహర్‌లాల్ విశిష్టత

జవహర్‌లాల్ గారు ప్రతీరోజూ వ్యాయామము చేసేవారు, శీర్షాసనం వేసేవారు. అందుచేత ఆయన శరీరం దారుఢ్యంగా వుండేది. యువకులకులేని వుత్సాహాన్నికూడా ప్రదర్శించేవారు. ప్రతీ రోజూ పద్దెనిమిది గంటలు పనిచేస్తూ, ఆరుగంటలు మాత్రమే విశ్రాంతి తీసుకునేవారు.

ప్రపంచంలోని ముఖ్యదేశాలన్నీ సందర్శించారు. వివిధరకాల వాతావరణాలలో ప్రయాణాలు చేసారు. ఏప్రాంతానికి వెడితే ఆప్రాంతపువడికట్లతో సరిపడే వేషభాషలతో ప్రవర్తించేవారు.ఆయా ప్రాంతాల ఆహారాన్ని భుజించేవారు. ప్రపంచ దేశాలన్నిటిలోనూ, నెహ్రూ గారియం దభిమానం కలవారూ, మిత్రులూ కూడా వున్నారు. ప్రతీచోటా ప్రజలు ఆయన యం దాదరాభిమానాలు చూపేవారు. నెహ్రూగార్ని ఎవరేది ప్రశ్నించినమా, ఏదిసలహా కోరినమా, వెంటనే జవా బిచ్చేవారు. చిరుకోపమున్ననూ వెంటనే శాంతించి, చాకచక్యంగా ప్రవర్తించే ధీర గుణశాలి. నిజాయితీ, నిరంతరకృషి, చిత్తశుద్ధి, సర్వమతసహనమూ, సాహసౌదార్యాలూ, నెహ్రూగారికి భూషణాలుగా విరాజిల్లాయి.

భారతదేశ పురోభివృద్ధి పథకాలు

జవహర్‌లాల్ నెహ్రూ ఎన్నాళ్ళమట్టో కలలు కంటూవున్న భారతదేశ పురోభివృద్ధి పథకాలన్నీ, ప్రారంభించారు. ఒక్కొక్క

రంగానికి, వేర్వేరు కమిటీలు యేర్పాటు చేసి, అందు నిపుణులైన వారి నందరినీ చేర్చి, వారిచేత ప్రణాళికలు తయారు చేయించి, వాటి నన్నిటినీ తాను స్వయంగాపరిశీలిస్తూ "మహోత్సవంతో దేశం నలుతట్టులా పర్యటిస్తూ" పెద్దపెద్ద సభలు యేర్పాటు చేయించి, ప్రజలకు, అనేక విషయాలు బోధించేవారు. ప్రజలు నడుచుకోవలసిన పద్ధతులూ, ప్రభుత్వానికి ప్రజలిచ్చే తోడ్పాటు విధానాలు, విడమర్చి ప్రజారంజకంగా ప్రసంగించేవారు. అందుచేత ప్రజలే నెహ్రూ. నెహ్రూయే ప్రజలు. అనే విశ్వాసం, ప్రపంచ మంతటనూ వ్యాపించింది.

భారత ఉజ్జ్వల భవిష్యత్తుకై ప్రణాళికలు

మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన వెంటనే, జవహర్ లాల్ ఆలోచించారు తనలోతాను, "ఇంతటినుంచి భారతదేశాన్ని సర్వ విధాలా అభివృద్ధికి తేవలసిన బారమంతా మనమీద పడింది. ముందు కర్తవ్య మేమిటి ? అన్నిరంగాల అభివృద్ధులు కోసమూ ప్లానింగు కమిటీలను యేర్పాటు చేయడము ప్రథమ కర్తవ్యము. రెండవది ఆప్లానుల ప్రకారము అభివృద్ధి కార్యక్రమాలని నడిపించడమునూమరి నడిపించడానికి తగిన ద్రవ్యము మన కేది ? రివెన్యూ మొదలైన వాటివల్లవచ్చేది సాలీనా బడ్జట్టులకు చాలదు ఎన్నో రెట్లు తక్కువ వస్తుంది. పోనీ ప్రజలనుంచి అప్పులుగా సేకరించితేనో ? అదియెంతలభిస్తుందో! అదీ చాలకపోతే చేయవలసిన దేమిటీ ? ఇంకా పన్నులని యెక్కువ చేస్తేనో ? అదికొంత సహాయకారి కావచ్చు. కాని మరి అదీ చాలకపోతే యేమిటి గత్యంతరము ? మొత్తానికి విదేశాల నుంచి అప్పులుగానో విరాళాలగానో కొంత తెచ్చుకోవలసివుంటుంది. అందుచేత ఇప్పుడే మనం బయలుదేరి పెద్దలిన్నీ నిలవలిన్నీ అయిన అమెరికా, బ్రిటను, రష్యాలు ఒకమాటుపర్యటించి వద్దాము. అప్పు

గానో విరాళంగానో డబ్బు యిచ్చినప్పుడుగాని వారివారి హృదయాలు వెల్లడికావు. ఇదివరకు మనము స్నేహారీత్యా వెళ్లాము. స్నేహంగా గౌరవ మర్యాదలు జరిపారు. రేపు మన దేశం వస్తారు. మనమూ అల్లాగే గౌరవిస్తాము అందులో యేముంది? "ఇందరమ్మా అంటే అందదమ్మా." "ఇచ్చి పుచ్చుకోవడాలున్నప్పుడు గాని ఉదార హృదయాలేవో విచార హృదయాలేవో తేలవు." కనుక విదేశ పర్యటన అనివార్యము. అయితే ఇప్పుడు వెళ్లి వెళ్లడముతోనే "అప్పుకోసంవచ్చాను"అంటే అభాసుగా వుంటుంది. కనుక ఒకమాటు సరదాగా చూడడానికి వెళ్లినట్లుంది, వెళ్లి మంచిచెడ్డలు మాట్లాడు కొంటూన్న సందర్భాలలో వాళ్ల వాళ్ల ప్రసంగాలనుబట్టి ఆంతర్యాలు అర్థంచేసుకొని, తిరిగివచ్చి మనప్లాన్ ప్రకారం పంచవర్ష ప్రణాళిక నిర్ణయించి ఆ అయిదు సంవత్సరాల కార్యక్రమాలు పూర్తి కావలసిన డబ్బు నిర్ణయించుకొని, వాటిని మన దేశంలో మనం ఎన్నివిధాలుగా యెంతెంత తట్టుకోగలమో తేల్చుకొని ఇంకా తేలిన లోటు బడ్జటు కోసం విదేశాలనుంచి అప్పులు కోరుదాము, రైతుకు వ్యవసాయపు పెట్టుబడిలాగ. ఇప్పుడు మనం మన దేశం మీద సర్వాధికారాలూ వున్నవాళ్లముకాని కౌలుదార్లము కాదుగదా" అంటూ ఆలోచించి ముందుగా యింగ్లాండు, అక్కడ నుంచి ఫ్రాన్సు, జర్మనీ, రష్యాలు తిరిగి వెనక్కి వచ్చితిన్నగా అమెరికా మొదలైన దేశాలన్నీ, స్నేహపర్యటన చేసి వచ్చారుఅక్కడక్కడ తన వాక్చాతుర్యంప్రతిభ, తెలిసేలాగ గంభీరోపన్యాసాలిస్తూ, ఆ యా దేశాల ప్రతినిధులకీ, ప్రధానులకీ, అతిథులుగా వుంటూ, యిష్టా గోష్ఠి కలాపాలలో మన దేశం పరిస్థితి, కావలసిన అభివృద్ధులూ, వాటికయ్యే ఖర్చులు మొదలైన విషయాలని గురించిముచ్చటిస్తూ, "మీరంతా కూడా తలో చెయ్యి వేస్తేనేగాని ఎత్తుపడిపోయిన మాగొడ్డు లేవలేదు

అంటూ అంటే వారు కూడా "అయ్యో దానికేమి మీవల్ల మాకు మళ్ళీ రాదన్న భయమా? ఎంతకావాలో వ్రాయండి, కాకిచేత కబురుపంపితే పంపించుతాము" అని సానుభూతి వాగ్దానాలు పుచ్చుకొని తిరిగీ మన దేశం చేరుకొన్నారు.

అక్కడనుంచి వస్తూనే మనప్లానింగు కమిటీవారు సిద్ధపరచిన అభివృద్ధి పధకాలన్నీ పరిశీలించారు. ప్రధమపంచవర్ష ప్రణాళికలో చేయవలసిన కార్యక్రమాలకి నిపుణులందరినీ కూర్చుండబెట్టి కావలసిన ధనం అంచనా వేయించారు. ఇంక ఆద్రవ్య సేకరణ కోసం ఆర్థికశాఖామాత్యుల సైతంగా యింకా గొప్పగొప్ప రాజ్యాంగ నిపుణులతో కూర్చుని దీర్ఘాలోచనలు జరిపారు. తుదకి తేలిన మొత్తాలు యింకా యెంత తక్కువో తేల్పించి ఆద్రవ్యం కోసం అమెరికావారికీ, బ్రిటిషు కామన్‌వెల్తు వారికీ, అంతర్జాతీయ బ్యాంకుకీ వ్రాశి తెప్పించారు"

(మూడుప్రణాళికలూ అనుబంధంలో చూడవలెను)

జవహర్‌లాల్ పరిపాలన

15-8-1947 తేదీని మనకు స్వరాజ్యం సిద్ధించింది. అప్పుడు రాజ్యాంగ పరిషత్తు మౌంటుబాటన్‌ను, గవర్నరుజనరల్‌గానూ పండిత జవహర్‌లాల్ నెహ్రూ గార్ని ప్రధానామాత్యుడుగానూ ఎన్నుకున్నారు. స్వతంత్ర భారత ప్రధమ ప్రధాని కాగలిగారు, మన నెహ్రూ గారు.

ఆయన ప్రధాన మంత్రిగా వున్ననూ, 17-7-15 రోజులూ ఎన్నో సమస్య లుదయించాయి.

తటస్థ విదేశాంగ విధానాన్ని రూపొందించగా, విదేశాల లోనూ స్వదేశంలోనూ, ఎన్నో విమర్శనలు వచ్చాయి. కాని,

ఆవిధానం వల్ల ప్రపంచంలో శాంతి ప్రయత్నం చేయడానికి అవకాశం దొరికింది. నెహ్రూగారి విదేశాంగ విధానాలే సరియైన వని కాలం రుజువు చేసింది. శాంతిదూత, "ఆసియా ఖండపు ఆశా జ్యోతి విశ్వవిఖ్యాతి" గాంచిన రాజకీయ వేత్త అంటూ ప్రపంచ మేధావుల ప్రశంస లందుకొన్న ప్రధాని నెహ్రూధన్యజీవి.

దేశం అభివృద్ధి చెంది స్వశక్తి మీద నిలబడాలని నెహ్రూ గారి ఆశయం. అందుల కెంతో ఆయన శ్రమించారు, భారీ పరిశ్రమల నెన్నింటినో స్థాపింప జేసారు. మరో వైపు చిన్న పరిశ్రమలు వృద్ధి చెందడానికి తగిన ప్రోత్సాహ మిచ్చారు. ప్రభుత్వ సహాయం లభింప జేసారు. భారీ పరిశ్రమలు ప్రభుత్వం అదుపులో వుండేవి. అణు పరిశోధనలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని, ఆశాఖకు ఆయనే అధ్యక్షుడుగా వుంటూ అణుశక్తి శాంతియుతంగా ప్రజా క్షేమానికే వినియోగించే పద్ధతులను ఆయన ఎన్నింటినో రూపొందించారు. దేశాభివృద్ధికి ప్లానింగు కమీషనును ఏర్పరచి ఆయన దానికి అధ్యక్షుడుగా వుండి, ప్రథమ, ద్వితీయ తృతీయ ప్రణాలికలను రూపొందించి విదేశాల ధన సహాయంతో వాటిని నిర్వహింప జేశారు. యువకులకు లేని వుత్సాహంతో ప్రతీరోజు 18 గంటలు పనిచేస్తూ అన్ని డిపార్టుమెంటుల తీరుతెన్నులను గమనిస్తూ వుండే వారు. తన విదేశాంగ శాఖను చాకచక్యంతో నిర్వహిస్తూ, ఇతర దేశాల స్నేహాన్ని సంపాదించి, ప్రవీణు లైనవారిని ముఖ్య దేశాలలో రాయబారులుగా నియమించి విదేశాలతో మన కెక్కువ సంబంధం ఏర్పరచారు.

ప్రధాన మంత్రిగా చూపిన ప్రతిభా విశేషాలు

శ్రీ నెహ్రూజీ ప్రధానమంత్రిగా ప్రమాణం స్వీకరించింది మొదలు ఆయన జీవితాంతమూ భారత దేశోద్ధరణకీ, జాతీయాభి

వృద్ధికీ, శాంతి స్థాపనకీ ఆయన పడిన శ్రమ అమానుషం. ఎప్పుడు చూచినా నిర్విరామంగా ఏదో ఆలోచించడమో ఏదో వ్రాయడమో ఏదో చదవడమో, ఏవేవో సమాలోచనలు జరపడమో అంతేగాని యెంతమాత్రమూ విశ్రాంతిని కోరడమనేది లేనే లేదు. ఎంత లేదన్నా దినానికి 19 గంటలసేపు పనిచేస్తూ వుండడమే. ఎప్పుడు లేచేవాడో ఎప్పుడు భోజనం చేశేవాడో, ఎప్పుడు శయనించేవాడో ఎవరికీ తెలియదు. ఆయన శరీరం కూడా అందుకు అనువైంది. మంచి దృఢకాయుడు, ఆరోగ్యశాలి, ఆయన పుట్టి బుద్ధెరిగాక రెండు మార్లు మాత్రమే జబ్బు పడ్డారట. 1923 లో ఆయనకు టైఫాయిడు వచ్చింది. తర్వాత మరొక్కప్పు డెపుడో ప్లూరసీ వచ్చింది. అంతేగాని మళ్లీ ఆయన యెన్నడూ జ్వరమన జీర లేదు. నిద్ర పట్టక పోవడమూ, బద్ధకము తీరకుండా వుండడమూ ఆయన యెరుగనే యెరుగడు.

ఆయన ఆఫీసులో ఎప్పుడూ ఫైళ్లు నిలవవుండడమనేది కలలోని వార్త. ఎప్పటి వప్పుడు సంతకాలై వెళ్ళిపోవలసిన దే. తీర్చి దిద్దిన కొటేరు లాంటి ముక్కూ, ప్రకాశవంతమై మిలమిల మెరిసే కళ్లూ, ఎప్పుడు చూచినా చిరునవ్వు చిందు లాడే మొగమూ, మంచి కదలికైన శరీరము, ఎప్పుడుచూచినా చురుకుతనంతో చకచక లాడుతూ వుండేవాడు, ఆయన. యింక ఉపన్యాస వేదిక మీద కెక్కేడురా అంటే సింహం పిల్ల! జనాన్ని చూచిన కొద్దీ ఆయనకు వాళ్ళు పరవశమెత్తి పోయేది ఉత్సాహం వుప్పెనలా పొంగిపోయేది. ఆసమయంలో ప్రజలు తనమీద చూపించే ఆదరాభిమానాలు గొప్ప బలవర్ధక ఆనవాలుగా పనిచేశేవి, ఎంతసేపు వుపన్యసించినా గంగా లహరి గదా!

ఆయన ఎప్పుడు ఎవరితో వుపన్యసించినా, శాంతిప్రియత్వాన్ని గురించి, దేశాభ్యుదయాన్ని గురించి జాతి మత విచక్షణలు విడిచిపెట్టి అందరినీ అన్యోన్య సౌభ్రాత్రంతో మెలగమని, అవినీతిని విడిచిపెట్టి నిజాయతీగా బ్రతగ వలసిందనీ బహు ఉదాత్తంగా చెప్పేవాడు. ఏ యెన్నికల సందర్భాలలోనైనా ప్రచారానికై పర్యటించాడురా అంటే యింక రాత్రీలేదు పగలూలేదు. ఎండాలేదు కొండాలేదు. "అన్ని వేల జనం నాకోసం యెదురు చూస్తూ వుంటే నాసౌఖ్యం చూచుకొంటూ కూర్చుంటానా? పదండి పదండి" అని రైలైనా సరే, బస్సైనా సరే, జట్కా అయినా సరే, రెండెడ్ల బండి అయినా సరే, ఇంక అవేవీ లేకపోతే కాలినడకనైనా సరే అన్న సమయానికి వెళ్ళి పడవలసినదే! అంతక్రమ శిక్షణగావుండేది ఆయన రాక. మరియింక వేదిక దిగడానికి మాత్రం ఆ సీమా లేమీ లేవు. ఆయనకు సంతృప్తి కలిగే దాకా వుపన్యసించడమే ఇంకొక్క విషయము. ఆయన వుపన్యాసానికి ముందు సిద్ధపడడ మనేది లేనే లేదు. అంతా ఆశుధారే, అప్పటి కప్పుడే పొర్లిపొర్లి వచ్చే శైలి భావ తరంగాలు, ఇంక సభలో హర్షధ్వానాలు వినిపిస్తే రౌతు ఈలవేస్తే గుర్రం గెలప్పు తీసినట్టే. ఆ ఆవేశం, ఆవేగం, ఆ భావ గంభీరం అన్నీ ఆయననే వరించాయి. అందుచేతనే ఆయన అవతార పురుషు డనుకోవడము.

1961 లో రెండవ ప్రణాళికా కాలంలో అన్ని రంగాల లోనూ చాలా అభివృద్ధి చూపించారు. ఉత్పత్తులూ అధికం చేయించారు. ఎన్నో వుద్యోగాలూ పెంచారు. అయినా 1958 లో వచ్చిన విదేశా ద్రవ్యమారకం కొరత కారణంగా ప్రణాళికాంత్యకాలంలో మట్టుకు కొంచెం దెబ్బతింది. అనుకొన్నంత దూరం వెళ్ళలేక పోయింది. ఆ చివరి కాలంలో దేశము కొన్ని తీవ్రమైన చిక్కులని

ఎదురుకోవలసి వచ్చింది. అందుచేత సామాజికాభివృద్ధి బాగా నష్టపడవలసి వచ్చింది.

జవహరులాల్జీకి వైదేశిక రాజ్యాంగ విధానాలమీద యెక్కువ ప్రీతి కనుక అవకాశం లభించి నప్పుడల్లా తాను విదేశాలకి వెళ్ళి వాళ్ళ రాజ్యాంగ విధానాలు, సమస్యా పరిష్కారాలుసంస్కృతులు తెలిసికోడాలు, అవసరమైతే మన విజ్ఞాన విశేషాలు కూడా వారికి వినిపించడాలూ చాలా యిష్టము. విదేశాలన్నీ యించుమించుగా ఆయన పర్యటించినవే. అంతేగాకుండగా విదేశీయ ప్రముఖులను కూడా ఆయన ఆహ్వానించి మన మంచిచెడ్డ లన్నీ చూపించి వారి సత్సలహాలు తీసుకోవడము కూడా ఆయనకు చాలా యిష్టము. జవహరుగారు నాలుగు పర్యాయములు అమెరికా వెళ్ళివచ్చారు. మొదటిసారి 1949 లో ట్రూమన్ గారి అధ్యక్షత కాలంలోను రెండవసారి 1956 లో ఐసన్ హోవరుగారి అధ్యక్షతలోను, 1960 లో మూడవసారి ఐక్యరాజ్య సమితిలో వుపన్యసించడానికి, నాల్గవసారి 1961 లో కెనడీగారి అధ్యక్షతా కాలంలో ఆయనతో ఏవో సంప్రదించడానికిన్నీ, వెళ్ళినప్పుడల్లా అమెరికా వాసులు నెహ్రూగారికి బ్రహ్మాండమైన హృదయపూర్వక స్వాగతాలు జరిపారు. రష్యా రెండుసార్లు సందర్శించి వచ్చారు. మొదట 1955 లో మార్షల్ బుల్గానిన్ గారి ప్రధానిత్వంలోను రెండవమారు శ్రీ కృశ్చేవ్ గారి ప్రధానిత్వంలోనున్నూ. అక్కడి ప్రజలు కూడా జవహరుగారికి అప్యాయంతో బ్రహ్మాండాతిబ్రహ్మాండమైన ఘనస్వాగతాలు యిచ్చారు.

1951న శ్రీ నెహ్రూ జెనీవా, లండను, ప్యారిస్, కెయిరో మొదలైన దేశాలు పర్యటించి వచ్చారు. 1952 లో రాజ్ వెల్టుగారిసతీమణి మన దేశం చూడడానికి వస్తే మనమూ ఆమెకు బ్రహ్మాండ

మైన స్వాగతం యిచ్చాము అల్లాగే 1954 లో చైనా అధినేత చౌఎన్‌లై మనదేశం రాగా ఆయనకీ బ్రహ్మాండమైన స్వాగతం యిచ్చాము, 1955 లో కామన్‌వెల్తు ప్రధానమంత్రుల సమావేశానికి మన నెహ్రూగారు లండన్ వెళ్ళారు. అక్కడి ప్రజలు కూడా శ్రీ నెహ్రూకు ఘనస్వాగతం యిచ్చారు. తిరిగీ 1956 లో శ్రీ నెహ్రూ సోవియట్ రష్యా పర్యటించి వచ్చారు. 1958 లో శ్రీ నెహ్రూ రాజ్యాంగ వ్యవహారాల నిమిత్తం మళ్ళీ విదేశ యాత్ర సేవించి వచ్చారు.

జవహరులాల్ నెహ్రూ ఎంత క్లిష్టమైన సమస్యనైనా శాంతి యుతంగా పరిష్కరించడానికే దీక్ష పట్టేవారు. ఆవిధంగానే ఆయన తన మధ్యవర్తిత్వంవల్ల కొరియా, వియత్నాం దేశాల సమస్యలు పరిష్కరించి వుభయులచేత మెప్పు పొందారు.

అనేక విషయాలలో గాంధీగారికి తనకు అనేక అభిప్రాయ భేదాలు వున్నప్పటికీ గాంధీగారిని తండ్రిగారి తర్వాత తండ్రిగా చూచుకొన్నారు. తనకు యిష్టం వున్నా లేకపోయినా ఆయన చెప్పి నట్లల్లా నడచు కొన్నారు. తుదకి "జవహరు గాంధీగారి నోటిలోంచి ఊడి పడ్డాడురా" అనుకొనేవారు ప్రజలు. అందుచేతనే ఆయన మహా రాజకీయ వేత్తయై గొప్ప ప్రతిభ సంపాదంచారు, స్వదేశ వ్యవహారాల లోనూ, విదేశ వ్యవహారాల లోనూ కూడా. ఆ కారణం చేతనే ప్రజలంతా జవహరు అంతటి వాడు "న భూతో న భవిష్యతి" అనుకొన్నారు కొందరు చనువైనవారు ' అయ్యా ! తమ తర్వాత మాకు తమంతటి ప్రధాని ఎవరండీ?" అని అడిగితే చిరు నవ్వు నవ్వుకొని వూరుకొనే వారే గాని ఏమీ సమాధానం చెప్పే వారు కారు.

నయ భయాన చతురుడు నెహ్రూ

ఇండియా పరిపూర్ణత

భారతదేశం 15-8-1947 తేదీని స్వాతంత్ర్యం పొందింది.

రాష్ట్రాలుగా చీఫ్‌కమీషనర్ పాలనలోని మాగాణాలూ, సంయుక్తసంస్థానాలూ, ప్రత్యేక సంస్థానాలుగా ఉన్న బ్రిటీషు యిండియా 1217646 విస్తీర్ణమూ, 318790980 జనాభాగా ఉండగా సర్దార్ వల్లభాయిపటేలుగారి చాకచక్యముచేసి సంయుక్త సంస్థానాలూ, ప్రత్యేకసంస్థానాలు భారతయూనియన్‌లో చేరిపోయినాయి.

ఫ్రెంచియిండియా చేరిక

ఫ్రెంచి యిండియాగా 200 చ॥మైళ్ల విస్తీర్ణమూ 382 896 జనాభాగల పోర్చుగీసు ఇండియాగా 1470 చ॥మైళ్ల విస్తీర్ణమూ 531798 జనాభాగలవి మిగిలిపోయాయి.

జవహార్‌లాల్ నెహ్రూ ఫ్రెంచివారితోనూ, పోర్చుగీసు వారితోనూ వారివారి వలసప్రాంతాలను, యిండియాలో చేర్చాలని, అనేకవిధాల తనరాజకీయ చతురత ప్రదర్శిస్తూ, చాలాకాలం కృషి చేశారు ఆకృషిఫలితంగా ఫ్రెంచివారు, ఫ్రెంచియిండియాభూభాగా లన్నింటినీ అనగా చెన్నరాజధానిలోని పుదుచ్చేరి, కర్నాటక తీరానగల కారెక్కాలు, మలబారు తీరానగల మాహె గోదావరి జిల్లాల్లోని యానాము, బంగాళా రాజధానిలోని చంద్రనగరు యిచ్చివేశారు.

గోవా చేరిక

పోర్చుగీసు వారెన్నివిధాల యత్నించిననూ, వినలేదు. జవహార్‌లాల్‌గారు నయాన్ని, భయాన్ని కూడా సూచించి 18-12-1961 తేదీని భారతసైన్యాలను గోవాపైకి ఆక్రమించు కోవ

డాసికై పంపించారు. భారతవీరులు, మూడురోజులలో, 'పోర్చుగీసు యిండియా' అనబడే ''గోవా ప్రోవిన్సు'' ను అనగా పశ్చిమతీరము నందలి కొంకణ దేశపు సరిహద్దున బొంబాయికి ఉత్తరాన డామానూ, కతియవాడ ద్వీపకల్పము కడనున్న డయ్యూద్వీపమూనూ స్వాధీనం చేసుకొన్నారు. దీనినే గోవా అంటారు. గోపకరాష్ట్రమూ గోపవనరాష్ట్రమూ అని పూర్వం పిల్చేవారు, ''మార్మగోవా''అంటు న్నారు నేడు. ఈసమైక్యభాగాలతో, భారతదేశం 1961 సంవత్సరం నాటికి 1261411 చ॥ మైళ్లు విస్తీర్ణమూ 436533078 జనాభా గల్గి వున్నది. 16 భాషారాష్ట్రాలూ, అండమాన్ నికోబార్ దీవులు, కేంద్ర పాలితప్రాంతాలూ, గల్గిన సుసంపన్నశోభిత భారతదేశం కాశ్మీరునుండి కన్యాకుమారీ అగ్రంవరకూ 2000 మైళ్లు ఉత్తర దక్షిణాల నిడివీ తూర్పుపడమరలు 1400 మైళ్లు వైశాల్యమూ గల్గి ''నెహ్రూయే భారతదేశం, భారతదేశమే నెహ్రూ'' అనే ప్రపంచ మన్నన నందుకొన్నది.

మూడవజనరల్ యెన్నికలు

1952 వ సం॥ లోనూ, 1957 వ సం॥లోనూ వలెనే 1962 వ సంవత్సరంలో మూడవజనరల్ ఎన్నికలు జరిగాయి. ప్రధాని నెహ్రూగారియందు భారతప్రజలకుగల అచంచలభక్తి విశ్వాసాలతో కాంగ్రెసు అభ్యర్థుల్ని ఎక్కువ మెజార్టీతో గెల్పించారు. కేరళ రాష్ట్రం మినహా, మిగతా అన్నిరాష్ట్రాలలోనూ, కాంగ్రెసు మంత్రి వర్గాలు ఏర్పడ్డాయి. కేంద్రంలో కాంగ్రెసు ప్రతినిధులు గొప్ప మెజార్టీలో వున్నారు. జవహర్‌లాల్‌గారు భారతప్రధానిగా తన మంత్రిమండలిని ఏర్పరిచారు.

భారత రాష్ట్రపతులు

భారత దేశ తొలిరాష్ట్రపతిగా, డాక్టర్. బాబూ రాజేంద్ర ప్రసాదుగారు 26-1-1950 సం॥లో పదవిని స్వీకరించారు. అప్పటి నుండియూ 1962 వ సం॥ వరకు ఆయన ఆ పదవిని బహు సమర్థనీయం గానూ, ప్రపంచవాసుల ప్రశంసల నందుకుంటూ నిర్వహించారు. మూడవజనరల్ ఎన్నికలుజరిగిన అనంతరం ఆయన పదవీ విరమణ చేసారు.

ఇదివరలో ఉపరాష్ట్రపతిగా వున్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు రాష్ట్రపతిగా అధికారం స్వీకరించారు. గాంధీమహాత్ముని అనుచరులునూ, సేవాగ్రామ్‌లో తర్ఫీదుపొందిన విజ్ఞానవేత్తయునూ అగు డాక్టర్ జకీర్ హుస్సేనుగారు ఉపరాష్ట్రపదవి నలంకరించారు.

ఈ ప్రభుత్వాల, పరిపాలనాధిపతుల నియామకం జవహర్ గారి వల్లనే జరుపబడ్డాయి.

28-2-1963 తేదీని బాబూరాజేంద్రప్రసాదుగారు అస్తమించారు.

కామరాజు పథకం

1963 ఆగష్టునెలలో మద్రాసుముఖ్యమంత్రి కామరాజ్ నాడార్ ఒకపథకం ప్రవేశపెట్టారు. దానిలో "కాంగ్రెసులో ఉన్న మేధావులందరూ ప్రభుత్వపదవులలో వుండడంచేత సంస్థకు తగిన నాయకత్వం ఉండడంలేదనియూ, అందుచేత సంస్థ క్రమక్రమంగా బలహీనమవుతున్నదనిన్నీ, ముందు యీపరిస్థితివల్ల కాంగ్రెసు సంస్థకే గాక, దేశానికి కూడా మిక్కిలి నష్టం వస్తుందనిన్నీ, వయసు ముదిరిన వారల్లే పదవుల్ని బట్టుకొని ప్రాకులాడుత్తూవుంటే, యువకులకు ఉత్సాహం ఉండక వారిలో అసంతృప్తి బయలుదేరి దేశం బలహీనమవుతుంది." అని వివరించబడింది.

దానివలన మంత్రిపదవులలో చాలాకాలంగా వున్నవారు తమ పదవులకు రాజీనామా చేసి, కాంగ్రెసు సంస్థను బలీయం చేయడాన్నికై తమ కాలాన్ని వినియోగించాలని కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించింది.

ఆ కారణంచేత మంత్రివర్గంలో ప్రముఖ స్థానాలలోవున్న మురార్జీ దేశాయీ, జగ్‌జీవన్‌రాం, లాల్‌బహాదూర్ శాస్త్రి వంటి ప్రముఖులు తమ పదవులకు రాజీనామా చేసారు. రాష్ట్రముఖ్య మంత్రులందరూ రాజీనామాలు చేసారు. ఈ రాజీనామా పత్రాలు ప్రధాని నెహ్రూగారికి సమర్పించారు. ఏయే రాజీనామాలు ఆమోదించాలో ఆ అధికారం నెహ్రూగారికే వదలివేశారు.

నెహ్రూగారి రాజనీతి చతురత

నెహ్రూగారు తనకందిన రాజీనామాలలో తమ సోషలిస్టు కార్యక్రమాలకు అడ్డుతగిలేవారి రాజీనామాలను మాత్రమే ఆయన ఆమోదించారు. అందువల్ల సోషలిస్టు పథాన్ని నిష్కంటకం చేయవచ్చునని నెహ్రూగారు ఆశించారు.

కొన్నాళ్ళకు నెహ్రూగారి ఆరోగ్యం బాగుగా లేనందున ఆయనను విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించారు. అప్పుడు ఆయన లాల్‌బహాదూర్ శాస్త్రిగారిని తిరిగి మంత్రివర్గములోకి ఆహ్వానించారు. ప్రధానమంత్రిగా తనకుగల బాధ్యతల్ని శాస్త్రికి ఒప్పగించారు. ఈ విధంగా తన తర్వాతి తన స్థానాన్ని ఆక్రమించగల సమర్థుడు శాస్త్రియే సుమా, అన్నట్లు యిందుమూలంగా ప్రపంచానికీ భారతదేశానికీ పరోక్షంగా సూచించారు.

ఇదియే జవహర్‌లాల్‌గారి విశిష్టత. దీర్ఘాలోచన, రాజనీతి చతురతగా తరువాత రుజువయినాయి.

నెహ్రూగారి బహుముఖ ప్రజ్ఞాలేఖిని

జవహార్ లాల్ నెహ్రూగారి ప్రతిభ సర్వతోముఖమైనది. ఆయన పత్రికా నిర్వహణలో ప్రజ్ఞాశాలి. వివిధవిషయాల మీద వ్యాసాలు వ్రాయడంలో అందెవేసిన చెయ్యి, సర్వశాస్త్రాలమీదనూ సమస్త ప్రపంచపద్ధతుల మీదనూ, సకలరాజకీయాల మీదనూ, సంపూర్ణ విజ్ఞానంతో అనర్గళధారావాహినిగా ప్రసంగించే ప్రతిభగల పండితుడునూ, మహామేధావియునూ, సాహిత్యవేత్తయునూ, అని ప్రశంసలందుకొన్న బహుముఖ విజ్ఞానవేత్త.

వ్యాసాలు, ఉపన్యాసాలు

ఆయన వ్రాసిన వ్యాసాలు, చేసినప్రసంగాలు, వందలాదిగా ఉన్నాయి – 1929వ సంవత్సరములో "జవహార్ లాల్ నెహ్రూ ప్రకటనలు – ప్రసంగాలు, రచనలు" అనేపేరున ప్రకటించారు దీనికి మహాత్మాగాంధీగారు, ఉపోద్ఘాతం వ్రాశారు. "మత తత్వం, ఇతర విషయాలు" అనేవి. రెండు సంపుటాలు 1934 సం॥లో వెలువడ్డాయి. ఆ తరువాత "భారత దేశం, ప్రపంచం" అనేసంపుటం 1936 సం॥లో ప్రచురింపబడింది. "భారత దేశంలో పద్ధెనిమిది మాసాలు" అను సంపుటం 1939 సం॥లో ప్రకటించారు. "స్పెయిన్ యుద్ధం" అనే గ్రంథం 1940 సం॥లో ముద్రింపబడింది. "భారత దేశ ఐకమత్యం" అను పేరుగల సంపుటం 1941 సం॥లో అచ్చువేయబడింది.

జవహార్ లాల్ గారు ప్రధాని అయిన తరువాత, ఆయనయిచ్చిన ఉపన్యాసాలు, భారతప్రభుత్వ సమాచారశాఖవారు సంకలనంచేసి, 1946 సం॥ నుండి 1957 సం॥ వరకూ, మూడు సంపుటాలుగా అచ్చు వేయించారు. "పాత ఉత్తరాలపొత్తి" అనుపేరుతో నెహ్రూగారు సంకలనంచేసిన దానిని 1958 సం॥ లో అచ్చొత్తించారు. జవహార్

లాల్ గారు రాజకీయరంగంలో ప్రవేశించినది మొదలు 1912 నుండి పరమపదించేవరకూ 1964వరకూ. ఆ కవివ్యాసాలూ, ప్రసంగాలూ, గ్రంధరచనలూ, ప్రచురింప బడడమేగాక, ఆయనను గూర్చి దేశ దేశాలలోని పత్రికలలోనూ, గ్రంథాలుగాను, అనేకులు వ్రాశారు. (వివరంగా అనుబంధంలోచూడండి)

గ్రంథాలు

పండిట్ నెహ్రూగారు, అమూల్యాలైన ఆధారాలుగా ఉపక రించే, అయిదు గ్రంథాలు రచించారు.

1. తండ్రితనకూతురికి వ్రాసిన లేఖలు. "గ్లింసెస్ ఆఫ్ వరల్డు హిస్టరీ"అనే పేరుగలది.1928 సంవత్సరం వేసవిలో పదేళ్ల వయస్సు గల్గిన ఇందిరకు, నెహ్రూగారు వ్రాసిన ముప్పైలేఖలు ఇదిపిల్లల కోసం వ్రాసినదే. దీనిలో ప్రపంచ చరిత్రఅంతా క్లుప్తంగా పొందు పర్చబడింది. 1930 సం॥లో మొదటి ముద్రణ జరిగింది.

2. "సోవియట్ రష్యా" ఈ గ్రంధాన్ని సోవియట్ విప్లవ దశవార్షికాల సమయంలో 1929 సం॥లో రచించారు. సోవియట్ విప్లవం దాని పిమ్మట సోవియట్ యూనియన్ సాధించిన విజయాలూ దీనిలో నెహ్రూగారి అంచనాలూ, అభిప్రాయాలూ, ఉల్లేఖింప బడ్డాయి. వెంటనేముద్రింపబడి బహుళ ప్రచారమందిన గ్రంథము.

3. "టువర్డ్సుఫ్రీడమ్" తెలుగులో "ఆత్మకథ" అని ప్రసిద్ధి కెక్కిన గ్రంథరాజం. 1934 సం॥లో దీనిని జవహర్ లాల్ గారు నైనీ సెంట్రల్ జైలులోవుండగారచించారు. భార్య కమలా నెహ్రూపరలోక ప్రాప్తినందగా 1935 సం॥లో పూర్తిచేసి, సహధర్మచారిణికి అంకిత మిచ్చారు. ఇందులో తన తాతముత్తాతలనుంచి 1935 సం॥వరకూ నడచిన తన జీవిత చారిత్రము నంతనీ చక్కగా రచించారు. మన

దేశ స్వాతంత్ర్య సమరగాధను తూ.చా. తప్పకుండా తేదీలవారిగా వ్రాయడం ఒక ప్రత్యేకత. ఇది ప్రపంచంలో ఆత్మకథలలో అగ్ర శ్రేణికి చెందింది. 1936 సం॥ లో ప్రచురించబడింది.

4. "ప్రపంచ చరిత్ర రూపురేఖలు" నెహ్రూగారు తన కుమార్తెకు వ్రాసి పంపించిన రచన. జైలులోనే దీనిని వ్రాశారు. చరిత్ర రూపురేఖలు ఏలాంటివో దీనిలో చిత్రించారు. 1939 లో అచ్చువేయబడింది.

5. "డిస్కవరీ ఆఫ్ యిండియా" తెలుగులో "భారతదర్శనం" అనే దీనిని నెహ్రూగారు అహ్మద్ నగర్ కోటజైలులో 1942 నుండి 1945 వరకూ ఉన్నప్పుడే రచించారు. 1946 సం॥ ప్రచురించబడింది. సింధులోయ నాగరికతను గురించిన్నీ, భారతదేశంమీద యింగ్లీషు వారి పరిపాలన అంతమయ్యేవరకున్నూ గల మధ్యకాలంలోని చరిత్రను విశదీకరించారు. (ఈ గ్రంధాలను గూర్చిన సమీక్ష అనుబంధంలో చూడండి)

చైనావారి ఘాతుకచర్య

ఇండియా చైనాలమధ్య రెండువేల సంవత్సరాలుగా వున్న మైత్రిని పాటిస్తూ, నాయకులూ, సంస్కృతి సంఘాలూ అన్యోన్య దేశపర్యటనలు చేస్తూ వుండేవారు "చీనీ హిందూ భాయిభాయి" అంటూ నినాదాలు చేసేవారు.

నెహ్రూగారు యీ రెండు దేశాలమైత్రినీ దృఢతరం చేయాలని ఆశించారు. ఐక్యరాజ్యసమితిలో చీనా ప్రభుత్వానికి ప్రాతినిధ్యం యీవ్వాలని. ఇండియానిర్విరామంగా కృషి చేసింది. చైనా ప్రధాని భారతప్రధాని అన్యోన్య దేశాలు సందర్శించేవారు. అనేక విషయాలు స్నేహభావంతో చర్చించేవారు. 3-7-1914 సం॥వత్సరంలో, సిమ్లా

సమావేశంలో, చీనా, టిబెట్టు, ఇండియా సరిహద్దు రేఖ నిర్ణయించారు. దానినే "మక్ మోహన్ రేఖ" అంటారు.

టిబెట్టులో భారతప్రభుత్వానికి చెందిన పదకొండువిశ్రాంతి భవనాలూ, తంతి తపాలా సౌకర్యాలూ, నామమాత్రంగా కొద్దిపాటి విలువనే పుచ్చుకొని, భారతప్రభుత్వం చీనా ప్రభుత్వానికి వప్పగించింది. అక్కడవుండే భారతసైన్యాలను ఉపసంహరించుకొంది.

1954 సం॥ ఏప్రియలు నెలలో టిబెట్టు విషయమై భారత ప్రభుత్వమూ, చీనాప్రభుత్వమూ బడంబడిక వ్రాసుకొని సంతకాలు చేశారు. ఈ ఒడంబడికలో పంచశీలకు కట్టుబడి వుంటామని వుద్ఘాటించారు.

ఈ వడంబడికతో, యిండియాకు టిబెట్టులోతనకు సంక్రమించిన అదనపు ప్రాంతీయాధికారాలన్నీ వదలుకొని, టిబెట్టును పూర్తిగా చైనాకు చెందిన ప్రాంతంగా గుర్తింపబడింది.

చైనావారి దురంతాలు

టిబెట్టు మతరాజ్యం, దానికి మతాధిపతియే, రాజ్యాధిపతిగా ఉంటాడు. ఆయన్ని "లామా" అంటారు. 1955లో, దలైలామా అధిపతిగా వున్నాడు. చైనావారు టిబెట్టును స్వతంత్ర రాజ్యంగా గుర్తించినట్లు నటిస్తూ, కమ్యూనిష్టుసిద్ధాంతాల్ని లామాలపై రుద్దడానికి గట్టిప్రయత్నాలు చేయగా దలైలామా టిబెట్టులో నిలబడేఆస్కారం లేక 31-3-1959 సం॥లో భారతదేశానికి పారిపోయివచ్చాడు. నెహ్రూగారు చైనా ప్రధానికి తెలియజేసి, అంతర్జాతీయ న్యాయసూత్రం ప్రకారం దలైలామాకు ఆశ్రయమిచ్చారు. నెహ్రూగారి ఔదార్యానికి ప్రపంచరాజ్యాలు, పరమాశ్చర్యపడ్డాయి.

చైనావారి కుటిలనీతి

చైనాదేశ పటాలాలలో ఇండియా ఈశాన్య సరిహద్దు ప్రాంత మందు రమారమి. 36000 చ॥మైళ్లు ప్రాంతమూ, లడక్‌లో దాదాపు 12000చ॥ మైళ్లు ప్రాంతమూ చీనాభాగాలుగా చూపించారు. ఈ పొరపాటు విషయాన్ని గురించి, చీనావారి నడుగగా, "అవి కోమింగ్‌టాంగ్ ప్రభుత్వం కాలంనాటి వాటినిబట్టి తయారుచేయబడ్డవి" అంటూ కపట సమాధానం చెప్పేరు. దానిమీద జవహర్‌లాల్‌గారికి కష్టం కల్గింది. 7-8-1959 తేదీని పత్రికా విలేఖరుల గోష్ఠిలోనూ, 1959. సెప్టెంబరులో పార్లమెంటులోనూ, చైనావారి, చర్యలూ. మక్ మోహన్ రేఖ వృత్తాంతమూ వివరించారు. చైనా ప్రధానీ, నాయకులూ" చీనీ, హిందూ భాయి.భాయి." అంటూ చేసే కపట నినాదాల స్వరూపం నెహ్రూగారిని కలతపెట్టింది.

చైనావారి దురాక్రమణారంభం

నెహ్రూగారు చైనావారికిఉపకారాలు తలపెడుతూవుంటే "చౌ ఎన్ లై" భారత దేశంమీద దురాక్రమణలకూ, కపటపన్నాగాలకూ. ప్రయత్నించాడు 15-9-55 తేదీని, 23-4-56 తేదీని. చైనాసైనికులు భారతభూభాగంలోనికి, మైళ్ల తరబడి చొరబడ్డారు. ఈ చర్యలను గురించి భారత ప్రభుత్వం అసమ్మతి తెలియజేస్తే చైనావారు ఆ ప్రాంతం తమదేనని వాదించారు.

శాంతంతో సంప్రదింపులతో సరిహద్దు తగాదా పరిష్కరించుకోవాలని జవహర్‌లాల్‌గారు సూచించేవారు చౌ ఎన్ లై అప్పటికి సరేనంటూ తమదేశ కపట పన్నాగాలను యథావిధిగా జరిపిస్తూ, మొండితనంగా వాదిస్తూ, 2-6-1958వ తేదీని, లడక్‌లో గుర్నాటక్ కోట సైన్యాలచేత ఆక్రమింపజేసాడు. భారత

గ స్త్రీదళాలవారిని చంపడం, బంధించడం కూడా జరిపించాడు. పైగా తామాక్రమించిన ప్రాంతాలలో రోడ్డులు నిర్మింపజేసాడు. చౌ ఎన్ లై లే యీ కుటిలత తంగాలు. జరిపిస్తూ, తమ పత్రికలలో "ప్రపంచ శాంతిని కోరే చైనావారిని భారతీయులు కవ్విస్తున్నా 'రంటూ" నంగనాచితనంగా. ప్రకటింప జేస్తున్నాడు.

పండిత జవహార్ లాల్ గారు 14-12-58 వ తేదీని అధికార పూర్వకంగా చీనా ప్రత్రికలో చౌ ఎన్ లై కి యీ విషయాలన్నీ వ్రాశారు. అందుపై చైనా ప్రధాని మామూలు పాతపాటే పాడేడు. అనగా చైనా ప్రభుత్వం శతాబ్దాల తరబడి గుర్తింపబడి సంప్ర దాయ సిద్ధమైన, సుప్రసిద్ధమైన, సరిహద్దులు అధికార పూర్వకంగా నిరాకరించిందన్నమాట.

195 1సం॥ ఒడంబడికను త్రోసిపుచ్చి, పంచశీల సూత్రా- లను భంగపరచి, 1954 సం॥ నుండి 1959 సం॥ వరకూ భారతసరి హద్దునగల, 12000 చ॥ మైళ్ళ భూభాగాన్ని చైనావారు ఆక్రమించు కొన్నారు, భారత ప్రభుత్వం. ఎప్పటికప్పుడు తమ నిరసన పత్రా లను చైనావారికి పంపడం చైనావారు ఏ వే వో కుంటి సాకులూ, కుతర్కాలూ, మొండివాదనలూ, చెప్పుతూ వుంటడం పరిపాటి అయింది.

ఆ పరిస్థితులలో జవహార్ లాల్ గారికి మనోవ్యధకల్గేది. చికాకు సంభవించేది. కాని, ఆయన, సహనమూ, శాంతమూ, కన బరచేవారు.

చైనాప్రధాని 8-9-59 తేదీని "సరిహద్దు విషయమై ఒడం బడిక ఏదీలేదు, భారతభూభాగంలో 5000చ॥ మైళ్ళ ప్రాంతం మాది, అంటూ ఢిల్లీకి తెలియజేసాడు, అందుమీద.

26-9-59 తేదీని నెహ్రూగారు ఇండియా వుత్తర సరిహద్దు యావత్తూ, గురించి చర్చించే ప్రశ్నే లేదు, చారిత్రకంగానూ, భౌగోళికంగానూ, సంప్రదాయకంగానూ, అది యెన్నడో నిర్ణయమై పోయింది. సరిహద్దుల్లో అక్కడక్కడ చిన్న సర్దుబాటులు అవసరమైతే వాటిని గురించి చర్చించడానికి భారతప్రభుత్వం సిద్ధంగానే వుంది. అంతేగాని, భారత భూమిలో కొన్ని సువిశాల ప్రాంతాలు తమవనీ చీనావారి వాదనను మేము అంగీకరించము. అంటూ సహన ఔదార్య గాంభీర్యాలతో. చైనావారికి జవాబిచ్చారు, చౌ.ఎన్.లైని రమ్మని ఆహ్వానించారు 19-4-60 తేదీన చైనాప్రధాని ఢిల్లీవచ్చి, ఆరురోజులపాటు నెహ్రూగారితో సంభాషణలు జరిపారు. కాని, వివాదాలు పరిష్కారంకాలేదు.

చైనావారి మిత్రద్రోహం భారత్‌పై దాడి

చైనాప్రధాని వెళ్ళిపోయినది లగాయితూ, శాంతియుత సంప్రదింపు లంటూ ఒకవైపు ప్రకటిస్తూ, మరోవైపు సైనికచర్యలకు దిగడం యుద్ధపిపాసనీ, దుర్మార్గాన్ని, మిత్ర ద్రోహాన్ని నగ్నంగా నిరూపిస్తూ వున్నాడు.

నెహ్రూగారు. విశ్వశాంతి, ప్రపంచ మిత్రత్వాన్ని, పంచశీల సూత్రాలను పాటిస్తూవున్నారు.

చైనావారు. అకస్మాత్తుగా 20-10-62 తేదీని, భారీయెత్తున భారత ప్రాంతాలమీద దాడిచేసారు. మనకు చాలా నష్టంకల్గింది. వారంతవారే ఏకపక్షంగా 20-11-62 తేదీని యుద్ధవిరమణ చేసారు.

నెహ్రూగారి ధీరత్వం

జవహర్‌లాల్‌గారు చైనావారు కావించిన కపట ప్రేమా, మిత్రద్రోహమూ, దుస్తంత్రమూ, దుర్మార్గమూ, తలపోసి

పరితపించారు. కాని మేరునగధీరుడై చలించకుండా భారతప్రజా నీకాన్ని కూడగట్టుకొని, దేశరక్షణకు సర్వవిధాలా కృషి చేసారు.

"చైనావారి ఘాతుక చర్య" తో కూడిన దురాక్రమణకు, మనం గురియైనప్పటికీ మనం వాటిని తట్టుకొంటూ మన ప్రణాళికలను నిర్వహించుకోవాలి, దేశభద్రతను కాపాడుకోవాలి అని జవహర్‌లాల్ గారు ఉద్బోధించారు. భారతీయులందరూ ఒకటిగానిల్చి, ధనకనకాదులు సమర్పించారు. దేశాన్ని రక్షించుకోవడానికై సర్వప్రయత్నాలలో దీక్షాదక్షు లయ్యారు.

నెహ్రూగారి పరివేదన

జవహర్‌లాల్ గారికి, చైనావారు నెరపిన మిత్రద్రోహం హృదయశల్యంగా మెరుగుతూ వుంటే ఘాతుకచర్య వెన్నునబల్లెంపోటుగా నిల్చింది. చైనావారి దారుణాలవల్లనూ, వారి మిత్ర దేశాలవారి దుష్ప్రచారాల వల్లనూ, ప్రపంచ శాంతిదూతయైన నెహ్రూగారు పరివేదనతో కాలంగడుపుతూ, ఏ విదేశసందర్శనానికీ వెళ్లక, ఏ అంతర్జాతీయ రాజకీయాలలోనూ జోక్యం కల్పించుకొనక భారతదేశ సౌష్ఠవానికీ, రక్షణకూ అహరహమూ, యోచిస్తూ వుండేవారు. రక్షణవ్యయం పెంపుజేసినా పంచవర్ష ప్రణాళికలను ఆపుజేయలేదు. దేశం పురోగమించాలనే ఆశయానికి అడ్డురానీయలేదు. ప్రపంచరాజకీయాలలో నెహ్రూగారి ప్రతిష్ఠ పెరుగుతూ వుండడమూ!, విదేశాలలో నెహ్రూగారి ప్రతిభ రాణిస్తూ వుండడమూ చూచి, సహించలేని చైనా నాయకులూ, వారికి తాత్కాలిక మిత్రులైన పాకిస్థాన్ పాలకులూ కుటిలనీతితో దుస్తంత్రాలు పన్నుతూ దుష్ప్రచారాలు చేస్తూవుండేవారు. అయిననూ నెహ్రూగారు మిత్రత్వాన్నే సర్వదాకోరేవారు.

నెహ్రూ నిర్యాణము

ఇప్పటికి నెహ్రూజీకి 74 వత్సరములు వచ్చాయి. ఇంతవరకు యెప్పుడూ ఆయన అనారోగ్యం యెరక్కపోయినా ఇప్పటికి ఆయన ఆరోగ్యం చెడిపోయింది. ఎటువంటి వారికైనా కాయి కష్టాలకంటే మానసిక కష్టాలు యెక్కువగా దెబ్బతీస్తాయి. నెహ్రూజీకి తలిదండ్రులు కాలంచేసారు అంటే అది సహజం (విరుద్ధంకానిది). వారు పెద్దలై కాలధర్మాలు చెందారు. తర్వాత ఆయన సతీమణి కమల మంచిపడుచుతనంలో 30 సం॥ వయస్సులో తన యేకైక పుత్రికనీ భర్తనీ విడిచి చనిపోయింగి అంటే అది అన్యాయమే. నెహ్రూగారి హృదయానికి ఒకఫిరంగిగుండు దెబ్బయే. అయినా తాను పడుచు తనంలో వున్నాడు. పైగా తనదృష్టిఅంతా దేశసేవతో పరవశమై వుండేది. అందుచేత దాన్నియెల్లాగో తట్టుకోగలిగారు.

ఆయనకుమార్తె యిందిరనీ ఫిరోజిగాంధీ అనే ఆయనకిచ్చి వివాహంచేస్తే ఆమెకి యిద్దరు కుమాళ్లు 1 రాజీవ్. 2. సంజయ్ అనే వారు పుట్టారు 12, 10 సం॥ వయస్సుల్లో వున్నారు. అకస్మాత్తుగా గుండెపోటువచ్చి ఫిరోజిగాంధీ స్వర్గస్థులయ్యారు పాపం! ఇందిరకి అతి బాల్యంలోనే తల్లి పరలోకగతురాలు అయినా తండ్రినే తల్లిగానూ తండ్రిగానూ కూడా చూచుకుంటూ మాతృవియోగదుఃఖాన్ని మరచిపోయింది. కాని యిప్పుడు తనజీవితనాథుడైన భర్తృవియోగ వ్యథ నెల్లాభరించగలదు. ఆకూతురు మొగంచూచేసరికి నెహ్రూ గుండెచెరువైపోయేది. ఇంతకీ ఆయన చాలా దిట్టరిఅవడంచేత కూతురినీ మనుమలనీ తనదగ్గరకు తెచ్చుకొని వాళ్లకి తండ్రిలేనిలోటు తోపించకుండా విద్యాబుద్ధులు చెప్పించుకుంటూ పెంచుకొంటూ వస్తున్నారు. కాని ఆయనహృదయంలో మాత్రం కుమార్తెకు వచ్చినఅవస్థనుగురించిన బాధనిత్యమూ బాధిస్తూనేవుంది, కానిదాన్ని

పైకితోపించడము లేదు. అది క్రమంగా ఆయన ఆరోగ్యాన్ని పూర్తిగా పాడుచేసింది. ఆయన నిత్యమూ దినానికి 18, 19 గంటలసేపు దీక్షగా పనిచేస్తూవుండేవారంటే దానిఅంతరార్థం తీరికఎక్కువైతే ఆబాధలు తలపుకువస్తాయి. అవిమనస్సులోంచి పైకి వుబకడానికి సావకాశం లేకుండా ఏదో యిల్లాంటి కార్యదీక్షల్లో మునిగివుంటూ వుండేవారు. ఆయన చాలా గంభీరహృదయుడు అవడముచేత పైకిమాత్రం ఆ విచారచిహ్నాలు కనబడకుండా కూతురుతో కులాసాకబుర్లతోనూ మనుమలతో పిల్లవాడిలాగ ఆడుతూపాడుతూ వుండటాలతో కాలక్షేపంచేస్తూవచ్చారు. కాని ఆదురంతసంతాపం నిరంతరమూ ఆయనహృదయాన్ని దహిస్తూనేవచ్చింది. తుదకి 74వ యేట ఆయన్ని లొంగదీసింది.

1964వ సం॥ జనవరినెలలో భువనేశ్వరంలో అఖిలభారత కాంగ్రెస్ సమావేశం జరుగబోతూవుంటే దాన్ని చూడడానికని ఆయనావెళ్లారు. కాని తెల్లవారితే మీటింగులు ప్రారంభమౌతా యనగా ఆ రాత్రికే ఆయన్ని ఒళ్లెరగకుండా వుండేలాగపడగొట్టింది, ఆజబ్బేదోపాపంగుండెజబ్బనుకొన్నారుకొందరుఆసభాసమావేశాలలో ఒక్కదానికీ వెళ్లలేకపోయారు, చూడనూలేకపోయారు. ఎల్లాగైతే నేమి ఆయనని ఢిల్లీ తీసుకువచ్చారు. డాక్టర్లు ట్రీటుమెంటులుచేశారు. రోగాన్ని ఉపశమింపజేశారు. మళ్లీ లేచారు. నెహ్రూ లేడికిలేచిందే ప్రయాణ మన్నట్టుతనయథాకార్యక్రమాల్లో ప్రవేశించారు. ఆయన పైకి మేకపోతుగాంభీర్యంగా ''నాకేమీఫర్వాలేదు. నేను యింకా చాలాకాలం జీవిస్తాను'' అని యెన్ని చెబుతూవున్నా ఆయనకి తెలుసు తనకి మరణకాలం సమీపిస్తూవుందని. అందుకే ఆయన వొకకాన్ఫి డెన్షల్ విల్లువ్రాశి రిజస్టరీచేయించే వుంచారుముందుగా.

ఈవిధంగా భువనేశ్వరములో బయలుపడ్డరోగం కొంతఉపశమించగానే ఆయనతిరిగీ తనపార్లమెంటుభవనానికి వెళ్లడమూ, చర్చలలో పాల్గొనడమూ యథాప్రకారముగానే జరుపుకొంటూ వస్తున్నారు. 1964వ సం॥ మార్చి మాసంలో నేపాలుదేశంవెళ్లి ఆ ప్రభువుతో సంప్రదింపులుకూడా జరుపుకొనివచ్చేశారు. ఆతర్వాత బొంబాయిలో ''జాతీయమహాసభ'' జరిగితే దాన్నిచూడడానికి కూడావెళ్లి సుఖంగాయింటికి వచ్చేశారు. ఇంక 1964వ మేలో మృత్యుదేవత యెవళ్లకీతెలియకుండగావచ్చి జవహరుగారిని ఆవేశించింది. ఒంట్లో అస్వస్థతప్రవేశించింది. డాక్టర్లు పరీక్షించారు. దైవం యదార్థాన్ని వారికి కూడా తెలియనిచ్చాడుకాడు. విశ్రాంతికోసం యెక్కడికైనా వెళ్లండి కొన్నాళ్లపాటు అన్నారేగాని ముంచుకు వస్తూవున్నరోగాన్ని గ్రహించి ఆవిశ్రాంతిని యింటివద్దనే తీసుకోమని తగిన కట్టుదిట్టాలు చేయలేకపోయారు. 1964వ మే 22వ తారీఖున బయలుదేరి నెహ్రూగారు విశ్రాంతికోసమని డెహ్రాడూన్ వెళ్లారు, విమానంలో ధీమాగా. అక్కడ రెండుదినాలు వుండేసరికి ఆయనికి యేమి ఆందోళనవచ్చిందో! కడుపులోయేమిగాబరాబయలుదేరిందో, యింక అక్కడవుండడానికియిష్టం లేకపోయింది.ఆయనగంభీరంగాపైకి నటిస్తూవున్నారేగాని లోపల యేమి అనుమానంతోచిందో వెంటనే ఢిల్లీకి తిరుగుమొగంపట్టారు. ఆయన ఆపర్యాయం డెహ్రాడూన్ వెళ్లేటప్పుడే విమానాశ్రయందగ్గర ఒకపత్రికావిలేఖరి గోష్ఠిలో జవహరుగారివైఖరీ యేమి కనిపెట్టాడో ''అయ్యా! తమరాజకీయ వారసుడెవరండీ'' అని అడిగాడట! అడగ్గానే ఆయన ''నాజీవితం యింతలో ముగియదులెండి!'' అని నవ్వుతూ వేళాకోళంగా జవాబిచ్చారట! ఎంతగంభీరుడో.

జవహరు కన్నుమూత

విధి బలీయం కదా!

మే 26 వ తేదీ మంగళవారము సాయంత్రము జవహరు లాల్ గారు డెహ్రాడూను నుంచి యింటికివచ్చేటప్పటికి ఆయన యేమీ భారంగా లేరు. పైగా మామూలుగా కంటే ఆ వేళ చాలా ఉత్సాహంతోనూ చెలాకీ తోనూ చాలాసేపు మనుమలతో ఆడుకొన్నారు కూడాను. భోజనము కూడా మామూలు కంటే మరో రెండు ముద్దలు యెక్కువగానే తిన్నారు. భోజనానంతరం కుమార్తెతో కొంత సేపు కులాసాగా కబుర్లు చెప్పి ఆమెను వెళ్ళి పరుండమన్నారు. తాను తన గదిలోకి ఆఫీసు కాగితాలు చూచుకో వడానికి వెళ్ళారు.

ఒక గంటన్నర సేపు అవన్నీ చూచుకొని రాత్రి 11 గంట లపుడు మూడు ముఖ్యమైన వుత్తరాలు గుమాస్తాకి డిక్టేటు చేశారు. ఆతర్వాత గుమాస్తాని పంపేసి పత్రికలు తిరగవేశారు కొంత సేపు. కొన్ని విదేశపు కొత్త పత్రికలు వస్తే వాటెని. కూడా చూసారు. క్రొత్తగా ప్రచురితాలైన పుస్తకాలు నిత్యమూ యెన్నో వస్తూ వుంటాయి యెప్పుడూను. పేపర్లు తిరగవేత అయ్యాక "రేక్"లో వుండే ఒక క్రొత్త పుస్తకాన్ని కూడా తీసుకొని తన పడకగదిలోకి వెళ్ళారు. నిద్ర వచ్చేదాకా పరుండే చదువుకొన్నారు, మంచానికి అమర్చిన లైటు స్విచ్ ఆన్ వేసుకొని, కొంతసేపు చదివి లైటు తీసేసి పరున్నారు. అంతవరకూ (అంటే రాత్రి ఏ ఒంటిగంటో) ఏమీ అనారోగ్యం తోచలేదు ఆయనకి.

జవహరుగారి నైటు వాచరు నధూరామ్. అతడు అప్పటి దాకా ఆయన యేమిపని చెప్తారో అని కనిపెట్టుకొని వుండి అప్పుడే తమ చార్జీ మరో నౌకరుకు వప్పగించి వెళ్ళిపోయాడు.

ఆనౌకర్లు యిద్దరూ ఆయనయందు యెక్కువభక్తి విశ్వాసాలు కల వారు. ఆయనకి కూడా వాళ్ళిద్దరిమీదా యెక్కువ ప్రేమే. ఆ రెండో నౌకరు గుమ్మందగ్గర కాచుకునే కూచున్నాడు హనుమంతుడి లాగ.

తెల్లవారుకట్ల మూడుగంటలవేళ లేచారు నెహ్రూ. బాతు రూముకు వెళ్ళి వచ్చారు, మళ్ళీ పరున్నారు. తర్వాత గం 5–30లకి మళ్ళీ లేచి వరాండాలో అటూయిటూ కొంచెము తచ్చాడి మళ్ళీ గదిలోకి వెళ్ళి అక్కడవుండే ఇంకో మంచంమీద పరున్నారు. ఇంతలోకే నథూరామ్‌తిరిగిడ్యూటీలోలోనికివచ్చేశాడు, చూచాడు. నెహ్రూగారు నిద్ర పోవడము లేదు. నథూరామును పిలిచి "కొంచెం ఒళ్ళు పట్టు" అన్నారు. కాళ్ళు, నడుము, వీపు పట్టించుకొన్నారు. ఎప్పుడో కాని ఆయన ఒళ్లు పట్టించుకోరు, ఎక్కువగా అలిసి పోయి, పడుకొన్నా నిద్రపట్టనప్పుడే కాని.

కొంచెంసేపు ఒళ్ళు పట్టించుకొన్నా ఒంట్లో సుఖంగా లేక "కొంచెం – వెన్ను పోటుగా వుందిరా!" అన్నారు. "ఎల్లాగుంది బాబూ?" అని అడిగితే "ఏమీ బాగులేదురా! చాలా బాధగా వుంది" అన్నారు.

ఆ మాట వినేసరికి నథూరాము నడుము విరిగినంత పనైంది. యింకా నడుము పడుతూనే వున్నాడు. ఆందోళనతో – మెల్లి మెల్లిగా నెహ్రూగారికి స్మారకం తప్పుతోంది. పలకరించిచూచాడు నథూ. వెంటనే ఆయన్ని మెల్లిగా వాల్చి పడుకోబెట్టి, ఒక్క గంతులో యిందిర గది దగ్గరకి వెళ్లి కంగారుతో చెప్పాడు "బాబుగారి సంగతి ఏమీ బాగులేదు. రండి" అని, అప్పటికి బళ్లున తెల్లవారింది. ఆరుగంటలైంది.

ఆమె కంగారు పడుతూ ముందు డాక్టర్లకి ఫోన్ చేసి తండ్రి గారి దగ్గరకు వచ్చి పడింది. నిమిషాలమీద కారుల్లో వచ్చేశారు,

డాక్టర్లు. బేడీగారూ, డాక్టరు. విగ్‌గారున్నూ, పరీక్ష చేశారు నెహ్రూజీని. బ్లడ్ ప్రెషరు గబగబా దిగిపోతోంది. 200 లోంచి 140 అయిపోయిందప్పుడే. పెరగడానికి యింజక్షన్ చేశారు, మందులూ యిస్తున్నారు.

ఈ లోపుగా వూళ్లో వుండే గొప్పగొప్ప డాక్టర్లందరూ వచ్చేశారు ఫోనులంది. అందులో ప్రముఖులు కల్నల్ లాల్ డాక్టరు గోపీచందు, కల్నల్ అయ్యర్, డాక్టర్. యం. యం. సింగ్, డాక్టర్ ధండా, డాక్టర్. బలదేవ్ సింగ్ మొదలైన వారు అంతాకలిసి తమ ప్రేమాస్పదుడైన మహానాయకుణ్ణి బ్రతికించుకోవాలని మృత్యువుతో ఏడు గంటలసేపు హోరాహోరీగా పోరాడారు. మొదటి యిద్దరు డాక్టర్లూ వచ్చేసరికింకా నెహ్రూ అప్పుడప్పుడు జ్ఞానంతోనే మాట్లాడుతున్నారు. అందరు డాక్టర్లూ సమావేశమై ప్రక్క గదిలో కూచుని రోగనిర్ణయాన్ని, చికిత్సా నిర్ణయాన్నీ చేస్తూవుండే సమయంలో నెహ్రూ తమంతట తానే లేచి మళ్ళీ బాత్‌రూముకి వెళ్లారు. అంతే అక్కడే స్మారకం తప్పి పడి పోయారు.

డాక్టర్లంతా పరుగుత్తారు. మెల్లగా తీసుకొచ్చి మంచంమీద పరుండబెట్టారు. ఇంజక్షన్లు యిచ్చారు. ఉదయం గం. 8-30లకు ఒక్కమాటు కళ్ళు తెరచి తన ప్రక్కనే కూర్చున్న యిందిరకేసి ఒక్కక్షణం చూచి కళ్ళు మూసేశారు. అదేకడసారం. ఇంకమళ్ళీ స్పృహ రాలేదు. రక్తపోటు గబగబా దిగిపోతూనే వుంది. 140 నుంచి 70 అయిపోయింది. డాక్టర్లు మంచి రక్తమేదైనా యెక్కించితే నయమేమో అనుకొన్నారు. ఇందిర తన రక్తం యెక్కించమంది. డాక్టర్లు అల్లాగే చేశారు. డాక్టర్లు తమ శక్తికొలదీ తంటాలు పడుతున్నారు. ఎల్లాగైనా బ్రతికిద్దామని. ప్రాణవాయువుకూడా

ఎక్కించారు. రోగానికి మందులున్నాయి కాని ఆయుర్దాయానికి మందులున్నాయా? ఏకధారగా క్రొత్తరక్తాన్ని ఎక్కిస్తూ డాక్టర్లు రక్తపు పోటు 70 కి దిగిపోకుండా నాలుగ్గంటల సేపు ఆపగలిగారు. అంతే – అంతటినుంచి వాళ్ళ ఆశలు కూడా దిగజారి పోతున్నాయి. అయినా వాళ్లపనులు వాళ్లు మాన లేదు.

ఆవేళ ఉదయం గం11-30 కి రాబోయే మహోపద్ర వానికి భావి సూచకంగా చిన్న భూకంపం కూడా వచ్చింది. ఎవరిమట్టుకు వారే నిరాశులూ, హతాశులూ, అయిపోయారు. అందరూ నడుములు విరిగి దీర్ఘనిశ్వాసలు విడుస్తున్నారు. గుండెలు బరువెక్కుతున్నాయి. అంతే – సరిగ్గా మధ్యాహ్నం గం1-55 నిమిషాలకు భారత జ్యోతి ''టప్'' మని ఆరిపోయింది. అంతిమ శ్వాస విడిచేసింది. ఇంకేముంది అంతా ఆలగోల బాలగోలానూ.

శ్రీ నెహ్రూ మరణించే సమయంలో, ఆయన దగ్గర, మంచం చుట్టూ, కమార్తె ఇందిరాగాంధి, లాల్ బహదూర్ శాస్త్రి, గుల్జారీలాల్ నందా, టి.టి. కృష్ణమాచారి, మొదలైన వారు విషణ్ణవదనాలతో ఉన్నారు. భారతరత్నం అస్తమించడంచూచి, యిందిర ''పితాశ్రీ''అంటూ కెవ్వునఅరుస్తూ తండ్రిమీద పడిపోయింది. మిగిలినవారికి కన్నీటధారలు ప్రవాహాలుగావస్తూవున్నాయి. పెదవులు వణికిపోతూ నోటిమాటలేక, దుఃఖాలు ఆపుకోలేక గుదిల్లైపోతున్నారు.

1964 వ. సం॥ మేనెల 27. వ తేదీని. ఒకానొక ముఖ్యమైన బిల్లును ఆమోదింప జేయాలనే ఉద్దేశంతో పార్లమెంటులో ప్రత్యేక సమావేశం యేర్పాటు చేశారు నెహ్రూగారే స్వయంగా. అందుచేత ఆ రోజున అన్నిపార్టీలసభ్యులూ హాజరయ్యారు. కాని, భారత ప్రధాని తామే రాలేకపోయారు. ఇలాజరుగుతుందని ఆయనకు

మాత్రం ఏమి తెలుసు? అయినప్పటికీ ప్రజాప్రతినిధులందరూ ఢిల్లీలో వుండడం దైవికంగా, ఆపుణ్య పురుషునికి ఋజువైన ప్రజాభిమానానికి నిదర్శన మయింది.

పార్లమెంటు సమావేశం ప్రారంభమైయింది. పదకొండు గంటలకు దేశీయాంగమంత్రి యైన గుల్జారీలాల్ నందా బిక్క మొగంతో సభలోనికి వచ్చి "నెహ్రూగారి పరిస్థితి, చాలా అయోమయ పరిస్థితిలోవుంది" అని గద్గదకంఠంతో చెప్పి వెళ్ళిపోయారు.

"మన ప్రియతమ నాయకుడేమైపోతాడోగదా!" అని అందరికీ కూడా ఆందోళన కలిగింది. ఆయన్ని చూడాలని అంతా తహతహలాడుతూ. "ప్రధాని నెహ్రూ ఆయురారోగ్యాలు వర్ధిల్లాలి" అంటూ తమతమ యిష్టదైవాలను ప్రార్థిస్తూవున్నారు అంతట్లోనే. మంత్రి సుబ్రహ్మణ్యంగారు పార్లమెంటు సభలోనికి, పరుగెత్తుకొని. వచ్చి 'ప్రధానియిక లేరు,జ్యోతిఆరిపోయింది'అనిబావురుమన్నారు. ఇంకేమీ మాట్లాడకుండా, ముచ్చెమటలు పోసిన శరీరంతో వణకిపోయాడు. దాంతో సభ్యులంతా ఒక్కసారు గొల్లు మని పోయారు. వెంటనే ఎవరి మట్టుకు వారే నెహ్రూగారింటికి పరుగెత్తారు. అది పార్లమెంటుసభ అనిన్నీ అల్లా ఎవరిమట్టుకువారు పరుగెత్తుక వెళ్ళడం చట్టవిరుద్ధ మనిన్నీ.- ఎవ్వరికీ స్ఫురణే లేదు. తక్షణం సభమూసేసారు. త్రివర్ణ పతాకాన్ని. సగంవరకూ. క్రిందికి దించేశారు 1 గం 55 నిముషాలకు ఈవార్త అంతాటా వ్యాపించింది.

అంతట్లోనే నెహ్రూ మరణవార్త ఊరంతా మోగిపోయింది. ప్రజలంతా పరుగులెత్తుకొంటూ వచ్చేశారు నెహ్రూగారి భవనానికి. అంతా మౌనంగా గుమిగూడారు. మౌనంగానే అంతా ప్రార్థనలు చేస్తున్నారు, ఆయన ఆత్మశాంతికి, విధియింత క్రూరంగా చేస్తాడని యెవ్వరూ అనుకోలేదు. దైవఘటన యెవరు తప్పించ

గలరు ? భవనం యెదట మూగిన జనమంతా దుఃఖం ఆపుకోలేక వల వలా యేడ్చేస్తున్నారు. ఆ మహాపురుషుడి కడసారి దర్శనం ఒక్కమాటు చేసుకొందామని ఢిల్లీ యొవత్తూ వచ్చేశారు సముద్రంలాగ. అందరి కడుపులూ సముద్రా లైపోయాయి ఆయన్నీ, ఆ కూలబడిపోయి యేడుస్తూవున్న కుమార్తెనీ చూచేసరికి ఒక్కరూ దుఃఖము ఆపుకోలేక పోయారు.

ఇంతలోవచ్చి వాలారు విజయలక్ష్మి, కృష్ణభర్తతో సైతంగా అన్నగారి దేహంమీదపడి యేడ్చేశారు గొల్లుమంటూ. అల్లా కొంత సేపు యేడ్చి మేనత్తలు యిందిరని కౌగలించుకొని మళ్ళీ గోడు మంటూ యేడ్చేశారు "అమ్మా నీకెంత కష్టమొచ్చిందే" అంటూ. ఇంక మనుమలూ యేడ్చేస్తున్నారు "తాతోయ్ తాతోయ్!" అంటూ. అల్లా కొంతసేపు యేడ్చాక అంతా తల్చుకు తల్చుకు యేకవడ మారంభించారు. అప్పుడు విజయలక్ష్మి పండిట్

సీ. జోట జోటా కన్నీటి ♦ చుక్కలు రాల్చె నీ
మెరగులాబి వీ ♦ క్షించవేమి ?
గోడను తటతటా ♦ కొట్టు కొంటున్నది
తిలకించ వేమి నీ ♦ తెల్లటోపి ?
"తాత! తాతా!" యంచు ♦ తల్లడిలుతున్న నీ
మనుమల జేరర ♦ మ్మనవదేమి ?
కుయ్యో మొర్రో యంచు ♦ కూయిడు చున్నది
ప్రియమైన నీ కుక్క ♦ పిలువవేమి ?

తే. గీ. బాల లందరు నినుజూడ ♦ వచ్చినారు
చూడవేమన్న ? హాస్యోక్తు ♦ లాడవేమి ?
అన్న ? మమ్మందరను బాసి ♦ అమరపురికి
అరిగినాడవే! సంస్కృతు ♦ లరసిరావే!

—వాడ్రేవు శేష గిరిరాయకవి.

కొంతసేపటికి వారంతా తెప్పరిల్లారు. శ్రీమతి విజయలక్ష్మి, మనమల్నీ మేనకోడల్నీ తన చెల్లెలినీకూడా ఓదార్చుతోంది ఇంతటిలో నే ప్రశిడెంటు శ్రీ. యస్. రాధాకృష్ణగారుకూడా వచ్చారు. అయనకూడా తమప్రియతమ ప్రధానిని పోగొట్టుకొన్నందుకు యెంతగానో విచారించారు. పెద్దలందరి సమక్షంలోనూ కాన్ఫిడెన్షల్ వీలూనామా బయటికితీసి చదివి చూచారు. అందులో కొన్ని షరతులు యిల్లావున్నాయి —

1. తన మరణానంతరము తన ఆస్థిఅంతా తనకుమార్తె యిందిరా గాంధీకి చెందాలి.
2. తన భౌతిక దేహానికి దహనసంస్కారము చేయవచ్చునే కాని దినవారాలు శ్రాద్ధాలు చేయకూడదు.
3. తన చితాభస్మాన్ని అలహాబాద్ (గయ) లోనుండే త్రివేణీ సంగంలోనూ, భారత దేశంలోని యావత్తు నదీ జలాల్లోనూ కలపాలి. చితాభస్మాన్ని అస్తులనుకూడా అదేవిధంగా చెయ్యాలి. కొంత పంటపొలాల్లోకూడా చల్లాలి.
4. తన భౌతిక కాయానికి తనజ్యేష్ఠదౌహిత్రుడు సంజయ్ చేత అగ్ని సంస్కారం చేయించాలి. అని యింకాయింకా యేవేవో చాలా వున్నాయి అవన్నీ గ్రంధాంతాన్ని సమగ్రంగా చేర్చాము.

వెంటనే ప్రశిడెంటు రాధాకృష్ణగారి ఆదేశం ప్రకారం రాజ్యాంగానికి తాత్కాలిక ప్రధానిగా శ్రీ గుల్జారీలాల్ నందా గారు నీమింపబడ్డారు. భవనంముందు మూగిన లక్షలాది ప్రజా సందోహం అందరికీ అంతిమ దర్శనం లభించేలాగ నెహ్రూ దేహాన్ని వెలుపల వుండే వరండామీద ఎత్తుగా అమర్చిన శయ్యామీదపరుండ బెట్టారు. ఇంక అక్కడనుంచి వచ్చేజనం పోయేజనం మహాప్రవాహా మైపోయింది. ఆ పగలూ రాత్రీకూడా నిర్విరామంగా, అంతారావడం

"అయ్యో మాతండ్రి ! నీజీవితం యింతటితో సరిపోయిందా" అంటూ దండాలుపెట్టుకొంటూ కన్నీళ్ళు కారుస్తూ "జవహర్ లాల్ నెహ్రూ జిందాబాద్." "చాచానెహ్రూ అమర్ రహో" అంటూనినాదాలు చేసుకొంటూ చల్లగా వెళ్ళిపోవడమూను. అక్కడికివచ్చిన లక్షలాది జనమూకూడా బహుశాంతంగా "క్యూ" సిస్టంలోవచ్చి వెళ్ళిపోయే వారు. ఎవరినీకూడా పోలీసులు గదమడమైనా అక్కర లేక పోయింది. ప్రజలందరకూ ఆయన యందంతభక్తి. ఆయనకీకూడా అందరి యందూప్రేమ అల్లాగే వుండేది. "ప్రజలే నెహ్రూ – నెహ్రూయే ప్రజ" అనేలాగ వర్తించాడా మహాత్ముడు.

ఇక్కడ యిల్లా జరుగుతూవుండగా ఆవేళ మధ్యాహ్నాంగం 2-30 నిముషాలకి ఆలిండియా రేడియో ప్రసారించింది "భారత ప్రధాని శ్రీ నెహ్రూజీ శాశ్వతంగా కన్నుమూశారు" 'అనిన్నీ' మన భారత ఆశాజ్యోతి ఆరిపోయిందనిన్నీ, దానితో ఎక్కడివాళ్ళక్కడే నిర్విణ్ణులైపోయారు దేశమంతటా ! నగరాల్లో, పట్టణాల్లో, పల్లెలోనూకూడా, అంతా కొయ్యబారిపోయారు. అందరికీ హృదయాలు బరువెక్కాయి. కొందరికి స్పందనం కూడా ఆగేపోయింది. ఆవార్త విని కొందరు కుప్పల్లా కూలబడిపోయారు. అక్కడక్కడ కొందరు అసువులుకూడా కోల్పోయారు, ఆ పిడుగులాంటి దుర్వార్త విని. ఎక్కడివాళ్ళక్కడే స్తబ్ధులైపోయారు. గుడ్లువప్పగించి చూస్తూ ఒకళ్ళకీ గొంతుకు పెగలదు ఏమనడానికిన్నీ. అన్నీ రుద్ధకంఠాలే !

ఎవరైనా ఆవార్తవిననివాళ్లు వచ్చి 'ఏమిటని' అడిగితే 'నెహ్రూ' అంటారు. ఆపైని చెప్పడానికి నోరు రావడంలేదు; అర్థం చేసుకోవలసిందే, వాళ్ళ దైన్యమొగాలూ అవీచూచి. ఆ విన్నవాళ్ళు



నెహ్రూ నిర్యాణము.

కూడా ఆఁ! అని తెరిచిననోరు తెరిచినట్లేవుంచి నిర్ఘాంత పోతున్నారు.

'నిజమే?' అని ఆశ్చర్యపోయేవాళ్ళూ, ఛా! నీమొగం గదూ! అంటూ నమ్మనివాళ్ళూనూ, అందరికీ కాలికింద భూమి కదిలి పోతోంది. ఎక్కడికో పాతాళంలోకి పోతూన్నట్టు తోస్తోంది. తల తిరిగిపోతోంది, కళ్ళుతిరుగుతూన్నాయి, మహా జల ప్రళయంలో కొట్టుకుపోతూన్నట్టనిపించింది నెహ్రూ మరణవార్త వినగానే.

1. వైద్యనాథం రైలుస్టేషనులో ఒకడు అమాంతంగా కూల బడిపోయి ఒక్కక్షణంలో ప్రాణాలు విడిచిపెట్టేశాడు.

2. జాసిదిహ్ అనేవూళ్ళో మరొకరు ఈవార్త వినగానే గుండె ఆగిపోయి మరణించారు.

3. కుర్తాళం అనేవూళ్ళో ఒకకాంగ్రెస్ నాయకుడు నెహ్రూ మరణవార్తవిని వెంటనే కొయ్యైపోయాడు. కొంతసేపటికి తేరుకొని వూరంతా హర్తాళ్ జరిపించాడు. తుదకి రాత్రిదాకా యేడ్చియేడ్చి దుఃఖోద్రేకం భరించలేక రాత్రి 8 గంటలకి ప్రాణాలు విడిచిపెట్టే శాడు.

ఇంకా యిల్లాంటి సంఘటన లెన్నిజరిగాయో అవన్నీ నెహ్రూ గారియందు వారందరికీ వుండే భక్తికి నిదర్శనాలు. ది 27-5-1964 తేదీరాత్రి గం 8-10 నిమషాలవరకూ నెహ్రూ భౌతిక కాయాన్ని కడసారి చూపుగా అందరినీ చూడనిచ్చారు. ఆ పిమ్మట ఆయన శరీరాన్ని త్రివర్ణ పతాకంతో కప్పి వరండాలోనే వుంచేశారు. అయినా వచ్చేవారు వస్తూ, వెళ్ళేవాళ్లు వెళ్తూనేవున్నారు.

ఆమరునాడు (28 వ తేదీ)మధ్యాహ్నం గం 1-20 నిమషాలైనాక నెహ్రూగారి శవాన్ని మిలటరీ గౌరవాలతో పెద్దపూరేగింపుతో బయల్దేరదీశారు స్మశానానికి, వెనకాముందూ రక్షణ దళాలతోటి,

యిరవైమంది రక్షణదళ నాయకులు నెహ్రూశవాన్ని ఒక గన్ క్యారేజీ మీదపడుకోబెట్టి స్వయంగా లాగుకొంటూ తీసుకువెళ్లారు, రుద్రభూమికి.

ఆయన అంత్యక్రియలసమయంలో దగ్గరవుండటానికి అమెరికా విదేశాంగ కార్యదర్శి ''డీన్ రస్క్'' బ్రిటిష్, ప్రధానమంత్రి ''సర్ ఎలక్. డగ్లస్ హ్యూమ్, లార్డుమౌంటుబాటను, రష్యా ఉపప్రధాని ''అలెక్సీ కోసిగిన్, సిలోన్ ప్రధానమంత్రిణి శ్రీమతి ''బండారు నాయికే, యుగోస్లేవియాప్రధాని ''పెటార్ స్టాంబోలిక్'' పాకిస్థానువిదేశాంగమంత్రి ''భుట్టో'' యునైటెడ్ అరబ్ రిపబ్లిక్కు ఉపాధ్యక్షుడు హుస్సేన్ షఫేయ్, మొదలైన వారింకా యెందరోవచ్చి వాలేరు.

ముందు బ్యాండు, వెనకాల మిలిటరీ, ఆ వెనుక గన్ క్యారేజీ, దానివెనుక నెహ్రూ కుటుంబం అందరూనున్నా, రాష్ట్రపతిరాధాకృష్ణన్, విదేశప్రతినిధులూ అంతా బయలుదేరారు. ఇంక కడసారి ఆయన కాయానికి నమస్కారాలు అర్పించుకోవాలని రోడ్డుకు రెండు వైపులా బారులుతీరి నిల్చున్న జనానికి అంతులేదు. ఎల్లాగైతేనేమి సాయంకాలం నాలుగుంపావుకు శవం రాజఘాటు శ్మశానవాటికకి చేరింది. శవంవచ్చేలోపునే అక్కడ ఎత్తుగా వొకతిన్నెమీద మంచి గంధంమాకులతో కాష్ఠంపేర్చి వుంచారు. రక్షణ దళాధికారులే ఆ శవానికి వాహకులై ఆ కాష్ఠంమీద పడుకోబెట్టారు. కాష్ఠాన్నీ శవాన్నీ కూడా నేతితో తడిపేశారు. అక్కడకికూడా-లక్షలాది జనంవచ్చారు తల్లి ,భార్య, అస్థికలతో. ఆసమయంలో అక్కడున్న వారిలో కళ్లనీళ్లు కారనివారొక్కరూలేరు. ఆయన గౌరవానికి లాంఛనంగా, ఫిరంగులు పేల్చారు.

తరువాత అపరకర్మకాండవిదులైన బ్రాహ్మణమహాపండితులువచ్చి, నెహ్రూశవంమీద మంత్రాలు చదువుతూ, మనుమడు

సంజయ్ చేత మంత్రోదకం ప్రోక్షింపించారు, పునీతంచేయడానికి. ఆ పిమ్మట సంజయ్ చేత చితికి ముమ్మారు ప్రదక్షిణం చేయించి శిరసుకు నిప్పంటింపజేశారు, శ్రీ రాధాకృష్ణన్ గారుకూడావుండి. సంజయ్ తల్లి యిందిరకూడా దగ్గరే నుంచుని "బారు"మని యేడవసాగింది, తక్షణం మేనత్త విజయలక్ష్మి పండిట్ ఆమెకూడా కళ్లంట నీళ్లధారలు, కారుతున్నా మేనకోడలు యెక్కడ జడుసుకుంటుందో అని దగ్గరకువచ్చి రెక్కపట్టుకొనిల్చుంది. ఆప్రక్కనే కృష్ణకూడా యేడుస్తూ నిల్చుంది.

అంతా లాంఛనప్రాయంగా శవంనోట్లో తండులాలు, బంగారం,రత్నాలూ వేసి కాస్త కాస్త ఆజ్యంపోసితమతమ శ్రద్ధాంజలు లర్పించారు ఆసమయంలో మహావేదాంతి అయిన రాష్ట్రపతి రాధాకృష్ణన్ దుఃఖంఆగలేక యేడిస్తే యింక యెవరికాగుతుంది. అంతా ఒక్కమాటుగా బావురుమనేశారు. ఆ సమయంలో యిందిర వెక్కివెక్కి యేడ్చేస్తూ తూలిపోతూవుంటే అది కనిపెట్టి విజయలక్ష్మి ఆమెను దూరంగా తీసుకువెళ్లి తన వొడిలో యిముడ్చుకొని ఓ దార్చుతోంది. కృష్ణ కూడా అన్నగారికి తన కడసారి వందన మర్పించి అక్కగారి వద్ద కూర్చుంది.

ఇంక అగ్నిజ్వాలలు మిన్ను ముట్టు తున్నాయి. ఆ మంటల మధ్య నెహ్రూ యింక అదృశ్యుడైపోయాడు. ఆజ్యంతో ఆహుతై అరగంటలో భస్మీభూతమైపోయాడు. చుట్టూనిల్చిన ప్రజలంతా చితికి నిప్పంటించింది లగాయతు పూర్ణంగా దగ్ధంఅయ్యేవరకూ కూడా "జవహార్ లాల్ నెహ్రూ అమర్ హో" అని నినాదాలు చేస్తూనే వున్నారు.

ఈవిధంగా లక్షోపలక్షల జనం జోహారులర్పిస్తూవుంటే, వేద మంత్రాలు బ్రాహ్మణులూ, ఖురాన మహమ్మదీయులూ, బైబిలు

క్రిస్టియనులూ. గ్రంధిసాహెబ్ సిక్కులూ పఠిస్తూ వుంటే. ఆజ్య ధారలు విడిచే వారు విడుస్తు వుండగా, అగ్నిజ్వాలలు మిన్నునుతాకు తూవుంటే, మన భారతజనయిత్రి ముద్దు బిడ్డ, జాతీయస్వాతంత్ర్య మహాసంగ్రామవిజయుడు, అనుపమాన రాజ్యాంగవేత్త, సకలజనాప్త మిత్రుడు, మనప్రియతమ నాయకడు, విశ్వ మానవ శాంతికాముడు, సహజీవన సూత్రధారి, అఖండ మేధావి, నిరంతర కార్య దక్షా దక్షుడు, అయినమన భారతరత్నము, అగ్ని హోత్రునిద్వారా, అనంతవిశ్వంలో లీనమై పోయారు. ఇంక మిగిలింది ఏమిటి? చితాభస్మమే!

అనంతరం అందరూ విషణ్ణ వదనాలతోటి తమ తమనివాసా లకి చేరుకున్నారు. ఇంతటితో జవహర్ లాల్ కథ సమాప్తమయింది. ఇంక మిగతావారి కథ లెల్లానగ స్తాయో?

అ న ం త ర గా ధ

శ్రీ నెహ్రూను దహనం చేసిన,శ్మశానవాటికకు ''రాజఘూట్'' అనే పేరుండేది. శాంతి దూతియైన, నెహ్రూకు శాశ్వత నివాస స్థానమైన ప్రదేశానికి ''శాంతిఘూట్'' అని నామకరణం చేసారు. ఆయనకు గులాబీలు గల పూలతోట అంటే మిక్కిలి ప్రీతి కాబట్టి, అక్కడ ఒక పూలతోటను నిర్మించి దానికి ''శాంతి వనం'' అని పేరుంచారు.

జవహర్ లాల్ నెహ్రూ నిర్యాణవార్త యావత్ప్రపంచానికీ వైర్ లెస్ టెలిగ్రాములలో పంపబడింది. అన్ని దేశాల, ప్రము ఖులూ, అధిపతులూ, కూడా తమతమ సంతాపాలనూ, జవహర్ లాల్ ఆత్మశాంతి అభ్యర్థనలనూ, ఆయన కుటుంబానికి సానుభూతు లనూ, తెలియజేస్తూ, టెలిగ్రాము, వుత్తరాలూ పంపారు. అవి బళ్ల కొలదిగా వున్నాయి.

("ప్రముఖుల సంతాపాలు" అనే శీర్షికతో అనుబంధంలో వున్నాయి చూడండి.)

పండిట్‌జీని దహనం పరచిన, మర్నాడే, ఆయన మనమలు సంజయ, రాజీవ్, లు చేత అస్థి సంచయనము చేయించారు. రాష్ట్రపతులు, ప్రధానమంత్రి నందా, ఇతర మంత్రులూ, దేశ ప్రముఖులూ, ఆసమయంలో అక్కడే వున్నారు.

అస్థి సంచయన తరుణంలో, భగవద్గీత, కొరాన్, బైబిల్, గ్రంథి సాహెబ్ పఠించ బడినాయి.

అక్కడి అస్తికలనూ, చితాభస్మాన్నీ, ఎనిమిది రాగి పాత్రల్లో ఎత్తించి, ప్రధాని గృహానికి తీసుకవెళ్ళి వుంచారు. అనేకులు వచ్చి వాటి దర్శనం చేసుకున్నారు.

ఆయన అస్తికల్ని, భారతదేశంలోని ముఖ్య నదులలో కలపడానికి అన్ని రాష్ట్రాల వారికీ యిచ్చారు.

తల్లి స్వరూపరాణి అస్థికల్ని, భార్య కమల అస్థికల్ని ఆయన భద్రపరిచారు. వాటిని నెహ్రూ అస్థికలతో కలిపి, జూన్ 8వ తేదీని ఆయనజన్మ స్థలమయిన అలహాబాదువద్ద నున్న త్రివేణీ సంగమంలో, మంత్ర పఠనం జరుగుతూ వుండగా, అస్థినిమజ్జనం చేసారు. భారత దేశంలోని అన్ని నదులలోనూ కూడా అస్థినిమజ్జనం జరిపించారు. ప్రతీచోటా ఆ చితాభస్మ ఘటాలను బ్రహ్మాండమైన వూరేగింపుతో వేలాది ప్రజాసమూహంతో వూరేగుతూ, గౌరవ లాంఛనాలతో, చితా భస్మాన్ని నదులలో కలిపారు.

నెహ్రూగారు తన వీలునామాలో వ్రాసినట్లుగా, 12-6-64 తేదీని, భారత వైమానిక దళంవారు, దేశం నలుమూలలా పంట పొలాలమీద, ఆయన చితా భస్మాన్ని వెదజల్లారు, జూన్

పన్నెండవ తేదీలో జవహార్ లాల్ నెహ్రూగారి జీవితాధ్యాయం సమాప్తమయింది.

ఓం శాంతిః ఓం శాంతిః ఓం శాంతిః

తాత్కాలిక ప్రధానిగా గుల్జారీలాల్ నందాగారుండగా, అన్ని రాష్ట్రాల మంత్రులూ ఏకీభవించి, లాల్ బహదూర్ శాస్త్రి గారిని ప్రధాన మంత్రిగా నిర్ణయించారు - మహాత్మాగాంధీ గారి సూచన ప్రకారం, పండిట్ నెహ్రూగారి పథకం ప్రకారం, భారత దేశంలో ప్రజాసామ్యం విరాజిల్లింది.

జవహార లాల్ నెహ్రూ సమగ్రచరిత్ర

—: స మా ప్త ము :—

సర్వేజనా స్సుఖినో భవంతు

అనుబంధం

నెహ్రూ జీ ప్రతిభ

మ. తన కోటీశ్వర భాగ్యవైభవము విద్యా గౌరవంబంతయున్
ఘనగాంధీ గురుశాసనోన్నతికి విఖ్యాతిన్సమార్జింప న
ర్పణగావించిన నెహ్రుపండితుని మేల్బంగారు పంటం గడిం
చిన శ్రీభారతమాత యుజ్జ్వల యశశ్శ్రీ ధన్యురాలెంతయున్.

సీ. ప్రాక్పశ్చిమోదాత్త భవ్య విజ్ఞానా వ
ధుల నారసిన వినిర్మలచరిత్రుఁ
డాఖండలోరు భాగ్యవిశాలుఁడయ్యుఁ బ్ర
జల నెఱఁగిన కృపాకలితమూర్తి
వైదేశిక విధానమాదరించియు మాతృ
జన గౌరవమ్ముఁ బెంచుకొనిన మేటి
విశ్వవైదుష్యంబు వెలయించి శాంతి స్థా
పింప నెంచిన మహాప్రేమమూర్తి.

తే. మొనసి యాబాలగోపాలమునకు మంచి
పంచిన సహోదరన్యాయ భాసురుండు
ప్రథిత మేధావి వక్తృత్వ భాస్కరుండు
భారత హితుండు నెహ్రుజీ పండితుండు.

మ. వర శాంతిప్రియ బాపుజీ పలుకులలో భావాలు పండించి, దు
ష్కర కారాగృహవాసమున్ భరతదేశ ప్రాభవోదార కీ
ర్తి రమా మంజుల దీప్తికిన్సలిపి, చారిత్రన్ ; సువర్ణాక్షర
స్ఫురణం దీరిచి దిద్దె నీతఁడు తమస్సుల్వ్రచ్చి శోభిల్లగన్.

క. ఏవైపునఁ గల హానల
మావిఖ్యాతంబయినను నదె నెహ్రుజీ

వే వెడలి సమర్థించుఁ గ
దా॥ విశ్వప్రియుఁడను యశమతఁడు వహించెన్.

చ. తనరచనల్ ప్రపంచమున ధర్మపరాయణదృష్టినిల్పు పా
వనభరతోర్వికీర్తి గుణవల్లికలన్ వెలయింపఁజేయు నూ
తనహితభావచంద్రికలఁదన్పుచు లోకహితంకరమ్ములై
మనుగడ దేవతాత్తమునమార్చఁగ దేర్చున పూర్వవైఖరిన్.

భారతీవిహారము
19-3-66

చేబోలు చిన్మయబ్రహ్మము
"మధురకవి" కవితావిభూషణ

జవహర్‌లాల్‌ను గురించిన విశ్వవాణి

కూర్పరి : పున్నంరాజు నాగేశ్వరరావు

1. భారతజాతిపిత గాంధీజీకి రాజకీయ వారసుడు
2. సహజ సౌదార్య విజ్ఞాన విరాజితుడు
3. సర్వమత సహనశీలి
4. ప్రపంచ రాజనీతివేత్త
5. గొప్ప రాజకీయ సమర యోధుడు
6. ప్రపంచ భవితవ్యాన్ని తీర్చిదిద్దిన ధీమణుడు
7. ప్రపంచ శాంతిదూత
8. విశ్వవిఖ్యాతిగాంచిన రాజకీయవేత్త
9. ఆసియా ఖండపు ఆశాజ్యోతి
10. భారత ప్రజల ఏకైక నాయకుడు
11. నిజాయితీ, చిత్తశుద్ధి నిరంతరకృషీగల వ్యక్తి
12. పారిశ్రామిక ప్రగతికి పునాది వేసిన మహత్తర శక్తిమంతుడు.

నెహ్రూను ప్రభావితుని జేసిన ప్రాజ్ఞులు

మోతీలాల్ నెహ్రూ, మహాత్మాగాంధీ, రవీంద్రనాథటాగూరు ఈ ముగ్గురు ప్రాజ్ఞులవల్లనూ జనహర్‌లాల్ ప్రభావితుడయ్యారు.

మోతీలాల్ కుమారుడుగా ఆయన సాంప్రదాయమంతా నెహ్రూకు సంక్రమించింది. గాంధీగారి పర్యవేక్షణలో విమర్శనా దృక్పథమూ నిర్భయమైన శక్తీ, స్థిరధ్యేయం గల సాహసవంత మయిన నూతన ప్రపంచం వైపునకు మొగ్గడం జరిగింది. టాగూరు నుంచి అంతర్జాతీయ దృక్పథం, సంస్కారవంతములైన అభిరుచులూ, పట్టుబడ్డాయి.

వీటిని తన అభిరుచులనూ, గుణాలనూ, బాలోత్సాహమూ, మానసికౌన్నత్యమూ మానవతాదృష్టులనూ జోడించారు. ఆ జోడిం పులో జనహర్‌లాల్ ప్రభావితులయ్యారు.

నెహ్రూదృక్పథంలో మొగ్గు

జవహర్‌లాల్‌గారు, కొంతకాలం వరకూ జాతిసేవకు అర్పితులు కావడానికై పిలుపునిచ్చిన సంస్థ అయిన 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ''పట్ల ఆసక్తిచూపించారు. తరువాత ''బాలగంగాధర్ తిలక్'' అనిబిసెంట్‌లు స్థాపించిన 'హోంరూల్ లీగ్' ఆయన దృష్టిని మిక్కిలి ఆకర్షించింది తన తండ్రి క్రమంగా అనిబిసెంట్‌నకు, సన్నిహితుడవుతూ కాంగ్రెసులోని మితవాద ధోరణికి దూరమవడం జవహర్‌లాల్‌గారికి సంతోషం కల్గించింది. 1917వ

సం॥లో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించడానికి, హింస ననుభవిస్తున్న ఈ ప్రాచీన దేశపు ఆత్మవేదనను అభివ్యక్తం చేయడానికి బాబూజీ ఏతెంచారనిన్నీ తాను ఆయనకు సహాయపడాలనిన్నీ బాబూజీవైపు నెహ్రూ మొగ్గారు.

ఆ మొగ్గుదలే తాను బాబూజీకి రాజకీయ వారసుడగుటకు నాంది అయింది.

జవహర్‌లాల్ గారికి మక్కువైన ఇంగ్లీషు గేయం

అమెరికా కవి రాబర్టుప్రాస్టు వ్రాసిన ఆంగ్లగీతాన్ని జవహర్‌లాల్ స్వదస్తూరితో ఒక కాగితంమీద వ్రాసుకొని, తన వ్రాత బల్ల మీద, ఎదురుగా ఉంచుకొన్నారట.

''ఈ తమాలవనం, ఎంతో స్పృహణీయం
చిక్కని నీడలతో, చక్కని యీ వనాంతరం
మరీ అందంగా వుంది, కాని నేను మాత్రం ఆగను
నేను ఆగడానికివీలులేదు, విశ్రాంతికీనాకూచాలాదూరంఉంది.
ఎందరికో ఎన్నోమాటలు యిచ్చాను, అన్నీ యీలోపలేచెల్లించుకోవాలి.
అన్నమాటలను అలా గాలికి వదలలేను, నాకు అప్పుడే ఎక్కడి విశ్రాంతి.
ఇంకా చాలాదూరం పోవాలి, ఇంకా చాలాదూరం పోవాలి.
నేను వెన్నువాల్చడానికి లేదు, పోవలసినదూరం చాలావుంది'

(6–6–64 ఆంధ్రప్రభ)

పండిత నెహ్రూ ప్రతిభ

సంకలనం: ఎ. ఎల్. భాస్కరరావు

ప్రజానీకంలో ప్రబోధంకోసం 1919 వ సం॥లో ఇండిపెండెంటు అనే ఇంగ్లీషుపత్రికను మోతీలాల్ గారు, జవహర్ లాల్ గారు స్థాపించారు. ఆ పత్రికలో జవహర్ లాల్ ఉత్తేజకరమైన వ్యాసాలు వ్రాసేవారు. ఆ వ్యాసాలు చదివి అశేషప్రజానీకం ఉత్తేజం పొందింది.

*　　*　　*　　*　　*

కాకినాడలో 1923 సం॥లో కాంగ్రెసు మహాసభ జరిగింది. మోతీలాలుగారు పెద్దలపక్షమూ, జవహర్ లాల్ గారు యువకుల పక్షముగా భావించబడింది. జవహర్ లాల్ గారు రెండు పక్షాలకు రాజీకుదిర్చి సభ జయప్రదం గావించారు

*　　*　　*　　*　　*

1935 వ సం॥లోస్విడ్జర్లాండునకు జవహర్ లాల్ గారు వెళ్లారు. మన భారతీయులు పిరికిపందలనిన్నీ మూఢులనిన్నీ ప్రచారంచేయడం మూలాన విదేశీయుల దృష్టిలో భారత దేశానికి తగిన గౌరవం లేకపోవుటచేత "అదంతా సత్యదూరమనిన్నీ, దుర్బుద్ధిచేత చేసిన ప్రచారాలనిన్నీ" విదేశీయులకు తెలియడానికని జవహర్ లాల్ గారు నాయకులనూ, పత్రికాధిపులనూ కలిసి మాట్లాడియూ, వ్యాసాలు వ్రాసియూ వారికి భారతీయులమీద సానుభూతి కల్గించారు.

*　　*　　*　　*　　*

జవహర్ లాల్ గార్కి పన్నెండు సంవత్సరాల వయస్సు వచ్చేనాటికే యింటివద్ద గురువులకడ సంస్కృతమూ, హిందూస్తానీ,

ఇంగ్లీషూ భాషలునూ, భగవద్గీత, ఉపనిషత్తులు, మొదలైన ఆధ్యాత్మిక గ్రంధాలు అధ్యయసించారు.

*　　*　　*　　*　　*

1959 సం॥ నెహ్రూజీ ఆంధ్రప్రదేశ్‌లో సంచారం చేశారు. నాగార్జున సాగర్ వద్ద బత్తులరామయ్య అనే మేస్త్రి నెహ్రూగార్ని చూచి "ఇది మీరు వెలిగించిన దీపం" అని అన్నాడు. తెలుగులో అన్న ఆ వాక్యాన్ని పండిట్‌జీ, మనసం చేసుకొని, కంఠస్థంచేసి, తరువాత వెజవాడ బహిరంగసభలో వినిపించారు "తెలుగు మేస్త్రి అన్నమాటలు విన్నప్పుడు నేనెంతో ముగ్ధుడనయ్యాను. గర్వించాను. నాజీవితంలో అక్కడక్కడా యీలాంటి దివ్వెలను వెలిగించ గలిగితే, నా జన్మ సార్థకమవుతుంది" అని వచించారు.

జవహర్‌లాల్ చూపిన ఆశ్చర్యాలు, అద్భుతాలు.

1924సం॥లో గంగాపుష్కరం వచ్చింది. తీర్థస్నానానికి ప్రజలు లక్షోపలక్షలుగా వచ్చారు. నదీతీరం సరిగాలేనందున ఎవ్వరినీ స్నానానికి రానివ్వక, గుర్రపుదండుతో పోలీసులను కాపలా వేసారు. పండిత మదనమోహనమాలవ్యాగారు, స్నానాలకు అనుమతి యీయవలసినదని ప్రభుత్వాన్ని కోరారు అనుమతిని రాకరింపబడింది. మాలవ్యాగారు, జనాన్ని వెంటబెట్టుకొని స్నానానికి బయలుదేరారు. పోలీసువారు అటకాయించారు. ఇంతలో జవహర్‌లాల్‌గారు మెరపు తీగెలాగ చటాలున నదిలోనికి దూకి స్నానంచేసారు. అప్పుడు

మాలవ్యా మొదలైనవారు స్నానాలు చేసారు. నెహ్రూగారి సాహసాన్ని ప్రజలు వేనోళ్ల శ్లాఘించారు.

* * * * *

1945వ సం॥లో ఢిల్లీ ఎర్రకోటలో జరిగిన, అజాద్ హింద్ ఫౌజు. మీద ప్రభుత్వంవారు మోపిన నేరవిచారణకు జవహరులాల్ తాను ముప్పైసంవత్సరాలక్రితం విడిచిపెట్టిన బారిష్టరుగాను ధరించి, ఫౌజు తరపున వాదించడానికి వెళ్లారు.

* * * * *

నెహ్రూజీ దక్షిణభారత దేశపర్యటనలో, ఒకపల్లెటూరిలో కారుఆగింది. ఒకముసలాతడు వెదురుకర్రను "బెలూన్"లు తగిలించుకొనిఅమ్ముతున్నాడు. ప్రధానినెహ్రూ అతనిదగ్గరకు వెళ్లి, భుజంమీద చెయ్యివేసి, వాటిధరఅడిగిఒకటి బేడఅని తెలుసుకొని,అన్ని బెలూన్లూ కొని, డబ్బు యియ్యడానికని జేబులుతడుముకోగా, డబ్బు లేకపోవడంచేత, తనతో వస్తూవున్న బృందంలోని ఒకరివద్ద ఇరవై రూపాయలుతీసుకొని బెలూన్లాతనికిచ్చారు. వాటిని అక్కడున్న పిల్లలందరికీ స్వయంగా పంచిపెట్టేరు. జవహర్ లాలుగారిక్కి పిల్లలంటే ఆదరాభిమానాలు మెండు.

* * * * *

ఒక ఫొటోగ్రాఫరు నెహ్రూగారి ఫోటోతీసి పత్రికలో ప్రచురించాలి, నెహ్రూగారాగ్రహంగావున్నారు, ఎవ్వరినీ దగ్గరకు రానీయడంలేదు. అంతట ఫొటోగ్రఫరు ఒకఎర్రగులాబీపువ్వును తీసుకొచ్చి, నెహ్రూగారి షేర్వానీకి గుచ్చాడు. అంత ఆగ్రహం చిరునవ్వుగా మారింది. ఆఫొటోగ్రాఫరు తనకు వలసినన్ని ఫోటోలు తీసుకొని వెళ్లిపోయాడు. ఎర్రగులాబీ ఆయనకు ప్రియతమైనది

* * * * *

1931ఫిబ్రవరిలో మోతీలాల్ నెహ్రూగారు చనిపోయారు తరువాత మూడునెలలకు ఒకఉత్తరం, జవహర్ లాల్ గారికందింది దానిని,

28.2.1926 వ తేదీని సనతంౢడికనకు వ్రాసినది ఉత్తరాన్ని అందుకొని జవహర్‌లాల్‌గారు ఆశ్చర్యపడ్డారు 1926లో తాను భార్యతో సహా యూరపు దేశాలు దర్శించడానికి బయలుదేరినప్పుడు, అలహాబాదు నుంచి మోతీలాల్‌గారు వ్రాసారు. ఆవుత్తరం అనేక దేశాలు సంచారం చేసి, తిరిగి అలహాబాదులో జవహర్‌లాల్‌గారికి అయిదున్నర సంవత్సరాల కందింది.

*　　　*　　　*　　　*　　　*

రష్యా ప్రధానిగా నికితాసర్జనివ్ కృశ్చేవ్ ఆహ్వానించినప్పుడు నెహ్రూగారు రష్యా సందర్శించారు. రష్యాప్రధానీ, భారతప్రధానీ, అనేక విషయాలమీద ముచ్చటించుకొన్నారు. నెహ్రూగారి, రాజనీతికీ, శాంతిప్రియత్వానికీ,సర్వమానవసౌభ్రాతృత్వానికీ, కృశ్చేవ్ ముగ్ధుడై, ఆప్యాయంగా నెహ్రూగారిచేతికి కాగితాలిచ్చి "మీరాయిష్టంవచ్చిన శాంతి ప్రతిపాదనలు, వ్రాయండి" నేను, మాదేశం ఆమోదించినట్లుగా సంతకం పెడతాను" అన్నారు. అనగా ప్రపంచ మేధావులలో ఎవ్వరిమీదనూ యింతనమ్మకమూ, ఆదరణ రష్యానేతకు లేదు కాని, నెహ్రూగారంటే విశేషాదరాభిమానాలు రష్యావారికున్నట్లు ప్రస్ఫుటమైనది.

*　　　*　　　*　　　*　　　*

పంజాబులోని ఒక కుగ్రామంనుండి ఒకముసలిఅవ్వ, ఒకపాత్ర నిండా నెయ్యి తెచ్చి, నెహ్రూకు దహనసంస్కారానికి ఉపయోగించమని, ఆసమయానికి తెచ్చియిచ్చింది. ఆయవ్వ నెహ్రూగారిని కలుసుకుందట, నెహ్రూ సంతకంతో వున్న ఫోటో చూపించింది. ఆబాలగోపాలం ఆదరాభిమానాలు చూరగొన్న మహావ్యక్తి నెహ్రూ ఢిల్లీలో నెహ్రూగారు ఒకనాటి ఉదయాన కారులో వెడుతూ బయటికి చూచేసరికి, పాకీమనిషి వంగి పనిచేస్తూ వుండడం కనబడింది.

"అతడు తనపనిని మరికాస్త హాయిగానూ, ఇంకా కొంచెంతక్కువ శ్రమతోనూ, చేయడానికి వీలులేదా?" అంటూ ప్రశ్నించారు. ఆ ప్రశ్న ఫలితంగా, పాకీవారికి పొడుగాటి చీపుళ్ళు యివ్వబడ్డాయి. ఎదుటి వారి కష్టాన్ని గుర్తించే, కరుణాకరుడు. జవహర్.

*　　*　　*　　*　　*

ఢిల్లీలోనే మరోసారి, నడుముకున్న బెల్టుకే గ్రుచ్చివున్న గొడుగునీడను నిల్చొనివున్న ట్రాఫిక్ కానిస్టేబిల్‌ను చూచి జవహర్‌లాల్‌గారు కోపంచెందారు. "ఆతడు మనిషి కాడా? ఆగొడుగును ఆలా నడుముకు కట్టుకోకుండా. మరో ఏర్పాటులేదా?" అన్నారు. యిప్పుడు యిటుక సిమ్మెంట్లతో కట్టిన గొడుగులు రోడ్ల కూడళ్ళలో ఏర్పాటు చేయబడ్డాయి. ఆగొడుగుల నీడల్ని నిలబడి ట్రాఫిక్ కానిస్టేబిళ్ళు విధులను నిర్వర్తిస్తున్నారు

*　　*　　*　　*　　*

ప్రజలందరూ, సుఖంగా వుండాలనే వాంఛ గల ప్రధాని నెహ్రూ ఢిల్లీలో మరోసారి, కొంతమంది కార్పొరేషన్ పని వారొక పాతగోడను పడగొట్టడం, నెహ్రూగారు చూచి, కారును ఆపుజే యించి, దిగి వారిదగ్గరకువెళ్ళి "ఎందుకు పడగొడతున్నారీ గోడను?" అని అడిగారు, "ఆగోడను పడగొడితే. ఒకసందుకున్న అడ్డం పోతుం దని, దీన్ని పడగొడుతున్నాము" అని జవాబు చెప్పేసరికి. ప్రధాని కోపంతో "ఈగోడ ఈనాటిదికాదు. కొన్ని శతాబ్దాలక్రిందది. భారత దేశ చరిత్రలో ఒక అధ్యాయానికి సంబంధించిన, ఈగోడను పడగొట్టే వారికి చరిత్రజ్ఞానం లేదనుకోవాలి, ఢిల్లీనగరానికి గర్వ కారణమైన ఈ చారిత్రిక మైన గుర్తును చెరిపివేయకండి" అని చిరాకు పడ్డారు ఆపని అక్కడితో ఆపివేయబడింది ఈపైమూడు సందర్భాలను పురస్కరించుకొని, ఢిల్లీవాసులచేత, "దేశమంతటికీ తండ్రిగారు, ఢిల్లీకిఅన్నయ్యగారు" అంటూ నెహ్రూ భావించబడ్డారు.

జవహర్‌లాల్ నెహ్రూను గూర్చి స్వదేశ ప్రముఖుల ప్రశంసలు

మహాత్మా గాంధీజీ

సంకలనం : సన్నిధానం నరసింహశర్మ

1929లో అఖిల భారత కాంగ్రెసు సమావేశంలో గాంధీగారిని అధ్యక్షుణ్ణిగా ఎన్నుకోవాలని రాష్ట్రకాంగ్రెసు సంఘాలన్నీ సూచించాయి. అంతకు పూర్వం గాంధీగారు ప్రసిడెంటుగా ఒకసారే వున్నారు. పెద్దనాయకులంతా బాబుజీ కాంగ్రెసు అధ్యక్షులవుతారని విని సంతోషించారు.

కాంగ్రెసు సంస్థకు మకుటంలేని మహారాజు గాంధీజీ. ఆయన అనుమతి లేనిదే ఏ కార్యక్రమమూ జరిగేది కాదు. అధ్యక్షపదవికి ఒత్తిడిచేస్తే బాబుజీ తప్పక అంగీకరిస్తారని మిగతా నాయకులు నమ్మకంతో వున్నారు.

చివర ఘడియలలో తానంగీకరించకపోగా ప్రసిడెంటు పదవి జవహర్ లాల్‌నకు యివ్వాలని సూచించారు-కాంగ్రెసు నాయకులంతా నిర్ఘాంతపోయారు. గాంధీజీ తానంగీకరించక పోవడమేగాక, జవహర్‌లాల్‌ను సూచించారని కొందరు చిరాకు పడ్డారు. అంతట గాంధీగారు ఈక్రింది విధంగా జవహర్‌లాల్ నెహ్రూను ప్రశంసించారు.

ధైర్య సాహసాలలో జవహర్‌లాల్‌ను మించిన వారెవ్వరున్నారు? దేశాభిమానం అతనికంటే ఎవరికి ఎక్కువుంది? యుద్ధవీరుడిలో వుండే ఆవేశమూ, తొందరపాటూ జవహర్‌నిలో వుంటే వుండొచ్చు, కాని; వాటితోబాటు రాజనీతిజ్ఞునికి వుండవలసిన

కార్యదీక్ష, విజ్ఞతా, నెహ్రూలో వున్నాయి. జవహర్ లాల్ తన సాటివారికంటే ముందుగా ఆలోచిస్తాడు. కాని, తన అభిప్రాయా లను ఇతరుల నెత్తిమీద బలవంతంగా రుద్దాలనే అభిప్రాయం అతనికి లేదు. వినయ విధేయతలలో ఆతనికి సరితూగేవారు లేరు. జవహర్‌లాల్ చేతుల్లో మన దేశం భద్రంగా వుంటుంది.

*　　*　　*　　*　　*

అతివాదులకు ఆశాజ్యోతిలో అండగా నిల్చిన వ్యక్తి దేశంలో ఒక్కడే నెహ్రూ. నెహ్రూ కాంగ్రెసు వారితో సమానంగా యువకుల ప్రేమను కూడా పొందగల్గాడు. నెహ్రూ ప్రపంచ రాజకీయవేత్త, ప్రపంచ రాజకీయాలను గురించి చెప్పవలెనంటే, జవహర్‌లాలే చెప్పాలి అందుకనే మహాత్మా గాంధీగారు ఇలాగ న్నారు. "నేను ప్రపంచ రాజకీయాలను చర్చించ దలచుకొని వాటిపై నిశ్చితాభిప్రాయానికి రావలెనంటే జవహర్‌లాల్ నెహ్రూను కొలబద్దగా తీసుకుంటాను. నెహ్రూలో యువకులనెక్కు వగా ఆకర్షించగల్గే విశిష్టత వుంది, కాంగ్రెసు రాజకీయాంలలో నెహ్రూ అతివాదులకూ, మితవాదులకూ మధ్యగా వుంటాడు. ఇరు వురూ అతనిని ప్రేమించేవారే, ఇరువురూ ఆతని మాటను కాదన లేని వారే, ఇరువురిలోని అభిప్రాయ భేదాలు తీవ్రతరమగు సమ యంలో నెహ్రూసమాధాన పరిష్కారానికి ఇరువురు తల వొగ్గక తప్పదు. అట్టి విశిష్ట వ్యక్తి నెహ్రూ"

*　　*　　*　　*　　*

1928 సైమన్ కమీషను వచ్చినప్పుడు లాహోరులో పోలీసు అధికారి లాలాలజపతిరాయిని దారుణంగా కొట్టిన తరువాత సైమన్ కమీషను లక్నో వచ్చింది. అక్కడ నల్లజెండాల ప్రదర్శనానికి

నాయకత్వం వహించిన జవహర్ లాల్ నెహ్రూను, ఇంగ్లీషు సార్జెంటు లాఠీతో కొట్టించాడు. దెబ్బతిన్న నెహ్రూ శాంతం వహించి సింహకిశోరంలాగ ప్రజాసమూహాన్ని హెచ్చరిస్తూ, నల్ల జెండాలు చూపుతూ, తాను తలపెట్టినంత జయప్రదంగా సైమన్ కమీషను బహిష్కారం జరిపించారు. ఈ ప్రదర్శనంలోనే గోవింద వల్లభపంతుకు బలమైన దెబ్బలు తగిలాయి – ఈ సంఘటన జరిగిన వెంటనే గాంధీగారు యీలా ప్రశంసిస్తూ తెలియ జేసారు.

నా ప్రియమైన జవహర్

నా ప్రేమపూర్వక ఆశీస్సులు, అంతా చాలా ధైర్యంగా జరిగింది. నీవింకా ఎన్నో సాహసవంతమైన పనులు చేయాల్సివుంది. భారత దాస్య విముక్తికి భగవంతుడు నీకు ఎన్నో కాలాలు ఆయువు నిచ్చుగాక ! !

వార్ధా
3–12–28

నీ
బాపు

అసాధారణమైన ప్రతిభగల మహాపురుషుడు పండిట్ నెహ్రూ. ఆయన మానవజాతి విమోచనప్రదాత. భారత దేశ చరిత్రలో ఆయన ప్రభావం ఒక చెరగని ముద్ర వేసుకున్నదని చెప్పవచ్చు. భారత జాతికంతకూ తనలో రేగిన చైతన్యమనే అగ్నిని వ్యాపింప చేయగల దిట్ట. ప్రగాఢ విశ్వాసంతో అనుపమ ధైర్య సాహస సుగుణాలతో తన కర్తవ్య దీక్షయందే నిమగ్నమగు వ్యక్తి జవహర్ లాల్ నెహ్రూ వివిధ జాతులమధ్య సామరస్యం పెంపొందడానికి ఆయన చేసిన కృషి అమోఘమైనటువంటిది. ఆయన వాణి భారత ప్రజావాణి! చరిత్ర రంగంలో అరుదుగా కనుపించే మహాపురుషులలో నెహ్రూ ఒకరు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్.
భారత దేశ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త.

ఒకవైపున పెద్దయెత్తున సైనికబలాలనభివృద్ధి చేసుకొనే సమయమునందే మరొకవైపున శాంతియుత సహజీవన సిద్ధాంతాన్ని వారిచే ఆమోదింపచేశారంటే చాలా గొప్పవిషయం. శ్రీనెహ్రూ గాంధీ విధానాలను గుడ్డిగా అనుకరించలేదు. అనేక సందర్భాలలో నెహ్రూజీ ఆయనతో విభేదించారు మహత్తరమైన కాంగ్రెసు చరిత్రను అవగాహన చేసుకొన్న వారికి కాంగ్రెసు విధానాలలో చాలా ముఖ్యమైన మార్పులు తీసుకురాగలిగినది నెహ్రూజీ అన్న సత్యం అర్థమవుతుంది. ఆయన ప్రధానలక్ష్యం మానవోద్ధరణ! మానవ కారుణ్యం తొణికిసలాడే మహోన్నతమూర్తి నెహ్రూజీ! ఆయన ఒక యుగపురుషుడు!

కీ శే డాక్టర్ రాజేంద్ర ప్రసాదు
భారతదేశ మాజీ రాష్ట్రపతి.

వివిధరంగాల్లో వివిధ హోదాల్లో బ్రహ్మాండంగా పనిచేసిన నెహ్రూజీని గూర్చి వ్రాయడమంటే కష్టమైనపని దేశప్రజలలో మరియు విదేశీయప్రజలలో నెహ్రూకు ఒక గొప్పగౌరవస్థానం వుంది నెహ్రూయందు భారత ప్రజలకువున్న విశ్వాసం అచంచలమైనది

ఒకసారి ఆయన నానియోజకవర్గంలో పర్యటనకు వచ్చారు. ఆనాటిరాత్రి 10 గంటలకు ఒక బ్రహ్మాండమైన బహిరంగసభ ఏర్పాటు చేయబడింది శ్రీనెహ్రూ సభావేదిక యెక్కగానే వేలాది ప్రజలు త్రోసుకుంటూ వేదికవద్దకు వస్తూన్నారు ప్రజలు గోల చేయకుండా తొక్కిడి జరుగకుండా కార్యకర్తలు శాయశక్తులా ప్రయత్నించారు. కాని ఫలితం శూన్యమైంది. అప్పుడాయన హఠాత్తుగా వేదికపైనుండి దూకి వారిని వారించాడు. ఆయన ఆప్రజా వెల్లువలో కొద్దిసేపు అటూ యిటూతిరిగారో లేదో, కొద్దిసేపట్లోనే ప్రజలలో ప్రశాంతత నెలకొన్నది. తరువాత ఆసభలో ఒక్కరు

కూడా కిక్కురుమనలేదు. గంటసేపు జరిగిన ఆయన ప్రసంగాన్ని ప్రజలు అమితోత్సాహంతో విన్నారు. కోట్లాది ప్రజలచే ఆకర్షించు కొనబడిన మహోన్నతవ్యక్తి శ్రీ నెహ్రూజీ!

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి
భారత ప్రధాన మంత్రి.

ఆయనలో నిత్యనూతన యౌవనం తొణికిసలాడింది. ఆయనలో గొప్ప చలాకీతనం వుంది. ఆయన పూరించిన స్వాతంత్ర్య శంఖారావం భారతీయులను అమోఘంగా వుత్తేజపరచగల్గింది. స్వాతంత్ర్యసమరసమయాల్లో ఆయన మాట్లాడిన ప్రతీఒక్కమాట ఒక్కొక్క అగ్నికణంలా వుండేది. ఆయన చేసిన ప్రతీ వుపన్యాసం భారతీయులలో ఆత్మవిశ్వాసం ఆశాభావం నెలకొనడానికి వుపయోగపడింది. కోట్లకొలదీ ప్రజలను వజ్రసంకల్ప దీక్షాదక్షులుగా తయారుచేసినవి ఆయన వుపన్యాసాలే! జాతీయవాదంలో అంతర్జాతీయతను మేళవింప జేసి వుదాత్తమానవతను దానికి తోడుకలిపి ఒక క్రొత్తమతాన్ని సమగ్రంగా సృజింపజేసిన వ్యక్తి నెహ్రూజీ! సున్నిత హృదయుడు నెహ్రూజీ! ఆయనలో యౌవనప్రవాహం ఎప్పుడూ పరవళ్ళు త్రొక్కుతూంటుంది. ఆయన రాజకీయవేత్తయే కాక తత్త్వవేత్తకూడాను. ఆయన ఒక ప్రముఖ అంతర్జాతీయవాది.

శ్రీ వై. బి. చవన్
భారత దేశరక్షణమంత్రి

స్వాతంత్ర్యానంతరం భారతదేశం అనేక జటిలమైన సమస్యలతో సతమతమవుతూన్న సమయంలో నెహ్రూజీ! ప్రధానమంత్రి కావడం మన భారతదేశపు అదృష్టమనే చెప్పాలి. సహజీవన సూత్రం ద్వారా అంతర్జాతీయ వ్యవహారాలను ఆయన అమోఘమైన సేవ

చేశారు. మన చరిత్రా, మనసంస్కృతీ, మనతత్త్వశాస్త్రములు విదేశములలో విస్తరిల్లినవనిన, దానికిమన వైదేశిక నీతియే ప్రధాన కారణము. ప్రపంచవ్యవహారములలో ప్రముఖముగా కీర్తింపబడిన మన వైదేశిక నీతికి ఆధారపురుషుడు శ్రీనెహ్రూజీ! మన ప్రధానమంత్రేమనకు విదేశాంగ మంత్రి కావడం మన భారతీయుల అదృష్టమే! నిగ్రహ విగ్రహుడు, హుందాతనముగల వ్యక్తి మా నెహ్రూ!

స్వాతంత్ర్య సంపాదనకు పూర్వం గాంధీజీకి అంతర్జాతీయ విషయాలలో అంత ఆసక్తి వుండేదికాదు. విదేశ విషయాలలో గాంధీజీకి నెహ్రూ అత్యంత ఆత్మీయుడు. ఆయన తటస్థవిధాన రథ సారథి. ఏయితర విదేశాంగ మంత్రీ పొందనటువంటి గౌరవాన్ని ఆయన పొందారు.

ఎమ్. సి. చాగ్లా.
భారత దేశ విద్యాశాఖామంత్రి.

సాహిత్య జగత్తులో నెహ్రూకు మహోన్నత స్థానం వుంది. ఆయన వ్రాసిన 'ఆత్మకథ' ఒక మహాకావ్యంవలె కదంతొక్కుతూ నడక సాగిస్తుంది. స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకే పవిత్ర భారతజాతి సాగించిన పోరాట గాథను కండ్లకు కట్టినట్లుగా తెలిపే మహోత్తమగ్రంథం అది. నెహ్రూను చూస్తే ఒకరకమైన విచారం కలుగుతుంది. ఈ మహాపురుషుడు ప్రముఖ రాజకీయవేత్త కాకుండా వుంటే భారతదేశం యింకెంతటి మహారచయితను పొందివుండేదో అనేది ఆవిచారం. ఆయన వీరయోధుడు, గొప్ప కళాకారుడు. నిరాశా నిశిలో అలమటించే జనులకు ఆయన కంఠారావం ఒక ఆశాజ్యోతి. భావాలలో ఆయన గాంధీకి కంటె విశ్వకవి రవీంద్రునికి సన్నిహితుడు. మానవత్వం కళలద్వారా వృద్ధిగాంచుతుందని రవీంద్ర

కవీంద్రులు విశ్వసించినట్లే నెహ్రూజీకూడా విశ్వసించాడు. ఠాగూరు వలెనే నెహ్రూజీ కూడా అంతర్జాతీయవాది.

శ్రీ హుమాయూన్ కబీర్.
సుప్రసిద్ధరచయిత, విద్యావేత్త; మాజీకేంద్రమంత్రి.

తన దేశప్రజలకు విశాలదృక్పథాన్ని దూరదృష్టిని అలవర్చేందుకు కృషి చేసిన వ్యక్తి శ్రీనెహ్రూ స్వాతంత్ర్యసమరఘట్టాలతో యువకులైన మాకందరికీ నెహ్రూ ఆరాధ్యదైవంగా వుండేవాడు. ముఖ్యంగా మేమందరమూ నెహ్రూనుంచే ఉత్తేజమూ, వుత్సాహమూ పొందగలిగాము. మతశక్తులకు, విచ్ఛిన్నకరధోరణులకు నెహ్రూ తీవ్ర వ్యతిరేకి, ఆయనలో తరగని శక్తి స్తోమతులు వున్నాయి. నిర్మలమైన మేధాదృష్టి కలవాడు, సోషలిజం గూర్చి భారతీయులకు నచ్చచెప్పగల్గిన వ్యక్తి శ్రీనెహ్రూ.

శ్రీ అశోకమెహతా
సోషలిస్టు మేధావులలో అగ్రగణ్యుడు.

నెహ్రూయొక్క వ్యక్తిగత చొరవ వల్ల నే మన దేశంలో అనేక జాతీయ ప్రయోగశాలలు ఏర్పడ్డాయి. ఆయన నాయకత్వం విజ్ఞాన శాస్త్రవిషయాల్లో ఖచ్చితంగా వుంటున్నది. అణుశక్తిని అభివృద్ధిచేయడానికి పబ్లిక్ రంగంలో నూనెగనులూ, లోహపుగనులూ మొదలైన వాటికోసం అపారమైన నిధులు లభ్యమైనవి. ఆయన పట్టుదల వల్లనే దశాంశ నాణెములు, దశాంశ తూకపు పద్ధతి అమలులోనికి వచ్చినవి. విజ్ఞాన శాస్త్ర విప్లవాన్ని సంపూర్ణముగా అవగాహన చేసుకున్న వ్యక్తి శ్రీనెహ్రూ. ఆయనకు అచంచలమైన లక్ష్యాలు, బలీయమైన ధ్యేయాలు వున్నాయి. ప్రజలకు తన భావాలను అలవర్చడంలో ఆయన గొప్ప వుపాధ్యాయుడుగాను,

మహా విద్యావేత్తగాను పనిచేశాడు భారతదేశానికి ప్రణాళికా దృష్టిని అలవరచింది. నెహ్రూజీ అన్నది యథార్థం.

శ్రీ పి. సి. మహాలనోబిస్
పంచవర్ష ప్రణాళికల స్వరూపస్వభావాలను రూపొందిస్తున్న వ్యక్తి.

నెహ్రూయొక్క ప్రగాఢమైన వాంఛ యేమిటంటే అది సుఖ సౌభాగ్య భారతావనిని నిర్మించడం. మన దేశంలోగల కోట్లాది ప్రజలుఆయననుపూజించడానికి కారణంఆయనలోనివిశిష్ట లక్షణాలే! సంకుచిత భావాలకు అతీతుడై కాంగ్రెసుపార్టీలో పటిష్టమైనఐక్యతకై పోరాటం సాగించిన వ్యక్తి నెహ్రూ. ఒకసారి నెహ్రూ గాంధీజీతో వుద్రేకపూరితుడై మాట్లాడి వెళ్లాడు. తరువాత నేను''అంత వుద్రేకం ప్రదర్శించితే ఎందుకు సహించా''లని గాంధీని ప్రశ్నించాను. ఆయన ఈక్రింద విధంగా సమాధాన మిచ్చారు. ''జవహర్లాల్ గురించి నాకు తెలిసినంత అధికంగా నీకు తెలియదు అతని వుద్రేకాన్ని ఏసమయంలోనూ నేను పట్టించుకోను ఎందుకంటే అతని వుద్రేకంలో అసత్యం వుండదు'' ప్రపంచ ప్రజల ఆప్తుడు నెహ్రూ.

శ్రీమతి అమృతకౌర్.
భారతదేశమాజీ ఆరోగ్యమంత్రిణి.

న్యాయవాద వృత్తిలో అఖండ విజయాలను పొందే శక్తి సామర్థ్యాలున్నప్పటికీ జవహర్ లాల్ దేశభక్తుడై రాజకీయ రంగంలోనే దుమికాడు. అతడు న్యాయవాదిగా చేరిన రెండు సంవత్సరాలలోనే గొప్ప అనుభవంగలపెద్ద న్యాయవాది మోతీలాల్ మెప్పు పొందగలిగినాడు. ఒకసారి తన తండ్రితనకు ఒక కేసును అప్పగించాడు. ఆ కేసుపై రికార్డుపైన నెహ్రూ వ్రాసిన అభిప్రాయం

వల్లనే అంతటి ప్రస్నతస్థితిని అందుకోగలిగాడు. రాదాపు దివ్య దృష్టి వంటిది నెహ్రూకు వున్నది. మహాత్మాగాంధీ యొక్క భావాలను సరిగా అర్థంచేసుకున్న వ్యక్తి యెవరైనా వుంటే ఆ విశిష్టవ్యక్తి నెహ్రూయే! జాతీయవాదానికి శ్రీ నెహ్రూ ఆరాధ్యదైవం!

శ్రీ ఎన్. సి. చటర్జీ

భారతదేశంలోని ప్రముఖ న్యాయవాది;
హిందూమహాసభ మాజీ అధ్యక్షుడు

భారతీయులు నెహ్రూజీపట్ల ప్రదర్శించిన ప్రేమానురాగాలు, భక్తి విధేయతలను ప్రపంచమునందు మరొక నాయకుడెవరూ తన దేశ ప్రజలచే పొంది యుండలేదు. భారతీయులు ఆతని పల్కులు వింటే వెంటనే వుత్తేజితులవుతారు, ఆయన దర్శనం లభిస్తే వుప్పొంగిపోతారు, ఆయన సందేశపు గర్భిత విషయాలు అర్థంకాక పోయినా ముగ్ధులయిపోతారు. ఆవిధంగా పరవశులయే ప్రజలను చూచి నెహ్రూజీయే వివశుడైపోతాడు. విమర్శలనేవిఎన్ని ఆయనపై కురుస్తూన్నప్పటికీ, ఈ విశాలప్రపంచములో ఆయన పేరుప్రఖ్యాతులు హెచ్చుముఖంపడుతున్నాయేగాని తగ్గుముఖం పట్టడంలేదు. వివిధకోణాలనుండి పరిశీలింపదగిన వ్యక్తి శ్రీ నెహ్రూ.

శ్రీ హోమీమోడీ

ప్రముఖ పారిశ్రామికవేత్త, యు. పి. మాజీగవర్నర్.

భారతీయ సమాజంలో అట్టడుగున అణగారే దీనప్రజలతో నెహ్రూ యేకమై పోయాడు. జవహర్‌లాల్ నెహ్రూ భాగ్యంలో పుట్టాడు. భోగంగా పెరిగాడు. గాంధీజీ వలన ఆయన జీవితవిధాన పృకృథమే మారిపోయింది శ్రీ మోతీలాల్ నెహ్రూకూడతనకొడుకు ప్రభావానికి లోనయ్యారు. ఆయనలో బలీయమైన స్వాతంత్ర్యేచ్ఛ

వుండేది. అందువలననే ఆయన ఒకసారి కాదు, రెండుసార్లుకాదు, పలుసారులు జైలుకి వెళ్ళాడు. అధికారులు పెట్టేహింసలకు గురి అయ్యాడు. నమ్మడానికి వీలులేని కష్టాలను అనుభవించాడు. ఆయనది కరుణహృదయం. ఆయన త్యాగశీలం కలవాడు. తన దేశ ప్రజల సమస్యలకే కాక విదేశీయ సమస్యలలోకూడ సానుభూతిని అందజేసేవాడు, శ్రీనెహ్రూ జాతీయతకు, విశాలదృష్టి నొసంగినాడు. విశ్వజనీన భావాన్ని సృజింప చేశాడు.

శ్రీ పట్టాభి సీతారామయ్య
కాంగ్రెసు సాధికార చరిత్రకారులు; కాంగ్రెసు మాజీ అధ్యక్షులు

భారత రాజ్యాంగములో న్యాయపరిపాలనకు సరియైన స్థానం లభింపజేసిన వ్యక్తి నెహ్రూజీ! ప్రభుత్వాధికారుల చేతుల్లో న్యాయమూర్తులను తొలగించే అధికారం లేకుండా చేసింది నెహ్రూజీ! న్యాయాధికారులైన మేముచేసిన నిర్ణయాలను అనుసరింపక త్రోసి పుచ్చుమని కొందరు బాధ్యతగల కేంద్రమంత్రులు సలహాలిచ్చిన సంగతి నాకు తెలుసు. అయినప్పటికీ మన ప్రధానమంత్రి వారిసలహాలను పాటించకపోవడమే గాక అటువంటి తప్పుడు పనులు చేయరాదని వారిని హెచ్చరించాడుకూడా.

ఒకసారి "బోసుకమీషన్" పై ప్రధానమంత్రి చేసిన వ్యాఖ్యానం న్యాయపరిపాలనాయంత్రపు గౌరవమర్యాదలకు బాధాకరంగా వున్నదని విమర్శకులు ఆయనను తీవ్రంగా విమర్శించారు. తను నాయకత్వం వహిస్తున్న పార్టీయొక్క చిత్తశుద్ధిని, శంకించడం వలనవుగ్రుడై ఆవేడిలో మాటలువాడివుంటాడు. అపుడు న్యాయమూర్తి బోసే ప్రధానమంత్రిమాటలకు నవ్వివూరుకున్నారు తర్వాత భారతదేశ ప్రధానమంత్రియైన మన నెహ్రూజీయే న్యాయమూర్తి బోసుకు క్షమార్పణ చెప్పుకున్నాడు అంతేకాక భారత ప్రధాన

న్యాయమూర్తికికూడా బహిరంగంగా క్షమార్పణచెప్పుకొన్నాడు. చేసినపొరపాటు గురించి బహిరంగంగా క్షమార్పణలు చెప్పుకునే ధైర్యం ప్రపంచంలో ఎంతమంది ప్రధానమంత్రులకు వుంటుంది? రాజ్యాంగంలో ప్రధానన్యాయవిధానానికి ప్రధానిగా నెహ్రూచేసిన సేవ కీర్తింపదగినది. మన దేశంలో ప్రజాస్వామ్యం చక్కగా వుండాలంటే ఎక్కువ సమర్థవంతమైన న్యాయపాలనా వ్యవస్థ రూపొందాలని గ్రహించిన వ్యక్తి నెహ్రూ.

మెహర్‌చంద్ మహాజన్.

భారతదేశపు సుప్రీంకోర్టుమాజీ ప్రధానన్యాయమూర్తి

నేను రాజ్యసభలో స్థానం స్వీకరించిన తర్వాత ఆరుసంవత్సరములపాటు శ్రీ నెహ్రూ ప్రవర్తనను పరిశీలుస్తూ వచ్చాను. నెహ్రూజీ ప్రవర్తన పార్లమెంటుకు గొప్ప అదృష్టమనే అనుకోవాలి. నిండైన విగ్రహంగల నెహ్రూ, అచ్కాన్ ధరించి, బొత్తానికి వుండే కాజాలో చక్కటి యెర్రనిగులాబీ పుష్పం పెట్టుకొని వుభయసభలలోను అతి ముచ్చటగొల్పే వ్యక్తిగా అందరి దృష్టినీ ఆకర్షిస్తూండేవాడు. ఆయన అయస్కాంతం వంటి వ్యక్తి, తీవ్రాతీవ్రమైన చర్చజరుగుచున్నప్పుడు కూడా ప్రతిపక్షసభ్యులు తమదృష్టిని ఆయనవైపుకు కేంద్రీకరించడం నేను చాలాసార్లు గమనించాను. నెహ్రూ ప్రసంగించినప్పుడల్లా సభ ప్రేక్షకులతో క్రిక్కిరిసి వుంటుంది. ఆయన ప్రసంగం ప్రారంభమైతే చాలు సభికులంతా వివశులయి పోవలసినదే. ఆయన మనస్సులో త్వరత్వరగా వచ్చే మార్పులు ఆయన ముఖకవళికలలో వ్యక్తమవుతూంటాయి. నవరసాలు ఆయన ముఖకవళికలలో మనం గుర్తించవచ్చు. ప్రతిపక్ష సభ్యులు చెప్పే సద్విషయాలకు నెహ్రూ మనసారా హర్షించడం గొప్పవిషయంగా భావించాలి భారతదేశం.

శ్రీయాన్స ప్రసాద్ జెయిన్

ప్రముఖ పారిశ్రామికవేత్త, 1952-58 మధ్య రాజ్యసభ సభ్యులు.

ప్రజలు సౌందర్యారాధననువిస్మరించడాన్ని నెహ్రూ తీవ్రంగా విమర్శించాడు. సౌందర్యభరితమైన వస్తువులంటే ఆయనకు మిక్కిలి యిష్టం. ప్రపంచప్రజలలో సౌందర్యారాధననువిస్మరించేవారివిషయమై శ్రీనెహ్రూ ఒకసారి యిలా అన్నారు "అలా విస్మరించడం ఆధునిక యుగానికి చెందిన ఒక రోగలక్షణం". ఆయనకు పిల్లలంటే అమితమైన ప్రేమవుంది. తల్లిదండ్రులు పిల్లలవిషయమై తీసుకోవలసిన శ్రద్ధనుగురించి పలుసార్లు ఆయన చెప్పాడు. పిల్లలకు చిన్నప్పటి నుండీ సౌందర్యారాధనను పెంపొందింపజేయడానికి చక్కటిఅందమైన ఆటవస్తువులు యివ్వాలనేవాడు. కళాసంస్కృతులపట్ల నెహ్రూకు మెనలేని గౌరవం వుంది. విదేశకళాకారులను, బృందాలను మన దేశానికి ఆహ్వానించడంలోనూ మనదేశపు కళాకారులను బృందము లను విదేశాలకు పంపించడంలోనూ ఆయన ప్రత్యేకశ్రద్ధ ప్రదర్శించేవాడు. వైజ్ఞానిక సాంస్కృతిక ప్రదర్శనలను ఆయన స్వయంగా ప్రోత్సహించేవాడు. ఎన్నో రాజకీయకార్యక్రమాలతో సతమతమయే ప్రధానినెహ్రూ సాహిత్య అకాడమీ అధ్యక్షులుగా వుండటానికి ఒప్పుకోనడం ఆయన సాహిత్యాభిరుచికి నిదర్శనం. కార్టూనిస్టు 'శంకర్' ప్రతీ సంవత్సరం యేర్పాటుచేసే అంతర్జాతీయ బాలల కళాపోటీలలో నెహ్రూ అధికమైన వుత్సాహాన్ని ప్రదర్శించేవాడు. భారతావనికి నెహ్రూ వ్యక్తిత్వం ఒక చిహ్నంగా మారిందని సకల ప్రపంచ ప్రజలూ భావిస్తారు. ఆయన కళామతల్లికి ఎనలేని సేవ చేసిన వ్యక్తి.

కమలాదేవి చటోపాధ్యాయ
మాజీ కాంగ్రెసు నాయకురాలు,
మాజీ సోషలిష్టు నాయకురాలు

మా 'భాయ్' పేరుతో మేం చిన్నప్పుడు వేళాకోళాలాడుకొనే వాళ్ళం. నాకు రెండువిధాల ఆయనతో సంబంధం వుంది, ఒకటి నేను ఆయన సోదరినవడం, రెండు విదేశాల్లో ఆయన ప్రతినిధిని కావడం. మాచిన్నప్పుడు మేమందరం ఒకళ్ళనొకళ్లు యేడిపించుకు తినేవాళ్ళం చిన్న చిన్న కొంటెపాటలుకట్టి ఆయనకు ప్రజలూ, పత్రికలూ యిచ్చిన బిరుదులను సరదాగా ఆక్షేపిస్తూ పాడేవాళ్ళం. మా అన్నయ్య నాకు చాలా పాఠాలునేర్పాడు. వానిలో విలువైన ఒక పాఠం నాకు యిప్పటికి యిష్టమే! అదేమిటంటే 'జీవితం అంటే చిన్నచిన్న గదులలో జీవించడంకాదనేది. ఆయనకూ మామధ్యగల అనుబంధాలు, అనురాగాలు అతిఅమూల్యమైనవిగా మేం భావిస్తాం.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్.
నెహ్రూసోదరి, భారతమాజీరాయబారి,
ఐ. రా స మాజీ అధ్యక్షురాలు

జవహర్ ఒక్కడే ప్రపంచములో భారతదేశాన్ని ఐక్యంగా వుంచగలిగినవ్యక్తి. భావి భారతభాగ్యోన్నతికై అవిరళకృషి చేశాడు. ఆయన చిత్తశుద్ధీ, సత్యమూ సత్ప్రవర్తనా మొదలయిన వాటికి ఆయన కట్టుబడివుండడము, స్నేహితులపట్ల ఆయన విధేయతా ఎల్లప్పుడూ నన్ను ఆకర్షిస్తుండేవి. తను చెప్పినదానికి ఎవేవో చెప్పి భాయి సమర్థించుకోగల శక్తిని కల్గివున్నాడు ఆయనతో నేను గడిపినరోజులు, ముఖ్యంగా యూరపులో గడిపినరోజులు ఎన్నడూ మరువలేను ఆయన్ని మేం చాలాయెక్కువగా ప్రేమించేవాళ్ళం. ఆయన అపూర్వలక్షణాలతో శోభిల్లే ఒక అపురూపమైన వ్యక్తి.

శ్రీమతికృష్ణ హాతీసింగ్
రచయిత్రి; నెహ్రూ సోదరి.

'ఆనందభవన్' లో మామాజీ వున్నప్పుడు ఆయనను చూడ డానికి వేలాదిప్రజలు వచ్చేవారు. ఇంటివద్దకు వచ్చిన వారందరిని మామాజీ నవ్వుతూ పలకరించడం వారిని కుశలప్రశ్నలు వేయడం నాకు జ్ఞాపకముంది. అణచుకోలేని ఆయనహాస్యం మమ్మల్నందరినీ ఆనందంలో ముంచెత్తేది. మామాజీ సాహసంగలవాడూ, నిర్మలమైన మనస్సుగలవాడు

శ్రీమతి నయన్‌తారా సైగల్
నెహ్రూ మేనకోడలు,
నవలారచయిత.

ప్రపంచశాంతికి, మానవాళిసౌభ్రాతృత్వానికి ప్రధాని నెహ్రూ ప్రథమ ప్రతినిధి. వలసదేశాల ప్రజలు, జాతి విచక్షణా విధానంవల్ల అణగారిపోతున్న ప్రజలునలుగుతున్న జాతీయ హృద్యమాలనుగూర్చి స్వాతంత్ర్యమునకై కొనసాగిస్తున్న ఆందోళనలను గూర్చి పశ్చిమ రాజ్యాలకు విశదంచేసిన విశిష్టవ్యక్తి జవహర్‌లాల్! మహాత్మాగాంధీ హత్యోదంతం అనంతరం దేశంలో చెలరేగిన మతవిద్వేషాగ్నిని, సంక్షోభాన్ని, కలహాలను సమసిపోయేటట్లు చేసి మరలదేశాన్ని శాంతిమార్గాన పురోగమింపజేసిన వున్నతమనీషి నెహ్రూ! మత సామరస్య చైతన్యానికి ప్రతిరూపమే పండిట్ నెహ్రూ!

షేక్ అబ్దుల్లా
కాశ్మీరురాష్ట్రపు
మాజీప్రధాని.

ప్రపంచంలో ఇండియా యీనాడు ఒక గౌరవకరమైన స్థానాన్ని పొందిందంటే దానికి నెహ్రూ నిజాయితీ వ్యక్తిత్వములే ప్రబలకారణములు. ఆయన మేధాశక్తి హృదయార్ద్రత దేశంలోని యువకుల మనస్సులను చూరగొన్నవి. కల్తీలేని ప్రజాస్వామ్యవాది

ఆయన! విదేశాలకు మనం మంచిని అందివ్వాలి, వాటినుండి మనం మంచిని గ్రహించాలి అని అంటారు నెహ్రూజీ! "పంచశీలను" ప్రపంచ శీలంగా మార్చిన వ్యక్తిత్వుడు నెహ్రూ.

శ్రీ వి. వి. గిరి.
కేరళ గవర్నర్.

విదేశ ప్రముఖుల ప్రశంసలు

భారత స్వాతంత్ర్యసమరంలో గాంధీ తర్వాతఅంత ప్రముఖమైన వ్యక్తి నెహ్రూగా అని నేను మొదటినుండి భావిస్తూ వచ్చాను. ఆయన రచనలను చదవడం ద్వారా ప్రముఖమైన ఆయన రాజకీయ కార్యకలాపములను అవగతం చేసుకున్నాను. అంతర్జాతీయ వ్యవహారములలో భారతదేశం నిర్వహించే నిర్మాణాత్మక వైఖరికి, శాంతియుత విధానాలకు ఆయనే కారకుని తెలుపోస్తూంటాను. సుస్థిర శాంతికై జరిపే పోరాటంలో ఆయన అనన్యమైన పాత్రను పోషించారు భారతదేశ ప్రజలను త్రికరణశుద్ధిగా సేవజేస్తూ ఆ దేశపు అభ్యుదయానికై జీవితాన్ని అంకితం చేసిన విశిష్టవ్యక్తి శ్రీ నెహ్రూ. ఏసమస్యపై చర్చించినా మాఇద్దరిమధ్యా వెంటనే యేకీభావం కలిగేది. భారతదేశ సమైక్యతకై ఆయన గొప్పసేవ చేశారు. అంతర్జాతీయరంగంలో సహం శాంతివిధానాన్ని సహజీవన మార్గాన్ని గొంతెత్తి చాటిన మహోన్నతవ్యక్తి నెహ్రూ. అంతటి మహానాయకుడిని పొందినందుకు భారతదేశము నిజంగా అదృష్టవంతురాలు. ఆయన సజసంకల్పము, దూరదృష్టి, మనస్సువిప్పి మాట్లాడేవిధం నన్ను ముగ్ధుణ్ణి చేశాయి

జోసఫ్ బ్రాజ్ టిటో
1953 నుండి యుగోస్లావియా అధ్యక్షుడు.

సర్వవిధాలా సంపూర్ణమైన జీవితం శ్రీనెహ్రూది. ఆయనను కలుసుకొనే మహద్భాగ్యం నాకు అనేకసార్లు కలిగింది. నెహ్రూను కలుసుకోవడమంటే పెద్దసాహసకృత్యం వలే భావిస్తాను. మాయిరువురి మధ్య మైత్రిబలంగా వేళ్ళుపాతుకుపోయింది. ఆయనను కల్సుకున్న ప్రతీసారీ నేనేవో కొన్ని విషయాలు గ్రహిస్తూంటాను. అభివృద్ధి ప్రణాళికల విషయంలో నెహ్రూకు అధికమైన అవగాహనవుంద. ఒకసారి ఢిల్లీలో రామలీలామైదానంలో జరిగిన బహిరంగసభలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తున్నప్పుడు వినే సద్భాగ్యం నాకు కల్గింది. నెహ్రూకూడా గాంధీతో సరితూగగల నాయకుడనేభావం నాలో నాటుకుపోయింది. తనవున్నతాదర్శాలు ఫలించడానికై పోరాడగల దిట్ట ఆయన. ఆయన అభిప్రాయాలనూ, ఆదర్శాలనూ ఎదుటివారికి కండ్లకుకట్టే విధంగా బోధపరిచేవారు. బ్రిటను, ఫ్రాన్సు, ఇశ్రేల్ దేశాలు మూడూ ఈజిప్టుపై అన్యాయంగా ముట్టడిచేసినప్పుడు ఆయనపంపిన సందేశం మమ్మల్ని వుత్తేజితుల్నిచేసి గుండెధైర్యాన్నిచ్చింది. ప్రాక్పశ్చిమాలకు ఆయన ఒక కూడలి వంటివాడు.

గమాల్ అబ్దుల్ నాజర్
ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు.

భారతదేశప్రజలకు ప్రపంచప్రజలకు ఏది శుభప్రదమని తలుస్తాడో దానికోసం నెహ్రూ తన సర్వస్వం ఒడ్డుతాడు. ఇదిఒక గొప్పసుగుణం. భారతదేశానికి ప్రజాస్వామ్యంగూర్చి నేర్పాలనుకొన్నాడు. నిజంగా అది భగీరథయత్నమే. అయినా ఆయన అలా చేయగలగడం గణుతింపదగిన విషయం. నిరక్షరాస్యులు అధికంగా వున్న భారతదేశంలో ఆయన ప్రయత్నం సఫలమవుతూండడం హర్షించదగ్గఅంశం. ఆయన చిత్తశుద్ధీ, సాహసము, నేతృత్వము

ప్రపంచ ప్రజలకు, భారతప్రజలకు అధికమైన లాభం సమకూర్చి పెట్టాలూ.

ఎలియనార్ రూజ్వెల్టు
అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్టుసతి,
పత్రికా రచయిత్రి

ఆయనరచించిన రచనల్లోని భారత దేశ పోరాటం చూసి జాతీయవాదులు పులకితులైపోయారు. ప్రాచీనవ్యవస్థను నిర్మూలించిన వెంటనే మహావిప్లవకారులు మరణించడం తరచు సంభవిస్తూంటుంది. ఒక వేళవారు కొంతకాలం బ్రతికివుంటే వారు ఆశించిన విజయాలు లభ్యపడకపోయేటప్పటికి వారిని చరిత్రలో అంత ప్రత్యేకవ్యక్తులుగా పరిగణించడం సంభవించదు. ప్రధాని శ్రీనెహ్రూ యీరెండింటికీ అతీతుడు. ఆయన పాతవ్యవస్థను నిర్మూలించడంలోనూ విప్లవకారుడయ్యాడు. నూతనవ్యవస్థా స్థాపనలోను విప్లవకారుడయ్యాడు ఆయన ఆసియా మహావిప్లవకారులలో నిరంతరం ఒకడుగానే వున్నాడు.

లీక్వాన్ యూన్
స్వాతంత్ర్య సింగపూర్ ప్రథమ ప్రధాని

కామన్వెల్తుసమావేశాలలో ప్రతిసమావేశానంతరం నెహ్రూజీ అంటే నాకుగల మోజు అధికతరమవజొచ్చింది సమావేశ చర్చల సందర్భాలలో ఆయన ప్రదర్శించే హావభావాలు నేను పరిశీలించే వాణ్ణి. ఆయన వుపన్యాసం యెప్పుడూ వినాలనే కుతూహలంగా వుంటుంది. నెహ్రూ మాట్లాడేవిధం పరికిస్తే చాలముచ్చటగా వుంటుంది. తను చెప్పవలసిన యెక్కువవిషయాలు తక్కువమాటలలో చెప్పగలడు. భావస్పష్టత, గాంభీర్యము మొదలయినవాటికి లోటు

వుండగు. ఎక్కువ విజ్ఞానవంతునికి కాని యిలావుపన్యసించడం సాధ్యపడదు.

క్వామే ఎన్‌క్రుమా
స్వాతంత్ర్య ఘనా ప్రథమ ప్రధాని; తత్త్వశాస్త్ర, చరిత్ర గ్రంథాల రచయిత

శ్రీ నెహ్రూ తన లక్ష్యాలు సాధించడంలో బ్రహ్మాండమయిన విజయాలు పొందాడు. తానునిర్వహించే కార్యాలలో కృతకృత్యుడు అవుతున్నాడంటే నెహ్రూలో ఒకరహస్యం యిమిడి వుంది. అదేమిటంటే యుగధర్మాన్ని ఆకళింపుచేసుకోడం వర్తమాన స్థితిగతులకు అనుగుణంగా నడచుకోవడం.

నెహ్రూగారియొక్క డెబ్బదియేళ్ళచరిత్రలోనే ప్రపంచచరిత్రలో బ్రహ్మాండమయిన విజ్ఞానశాస్త్రాభివృద్ధి జరిగింది తత్ప్రభావాలు నెహ్రూతనలో జీర్ణించుకున్నాడు. అనంతమైన చరిత్రకలిగివున్న భారతదేశానికి ఆయనసారథ్యం వహించి ప్రపంచదేశాలలో దానికి మరింత వున్నతస్థానం సంపాదించకలిగాడు మానవజాతి చరిత్రను సంపూర్ణంగా అవగతంచేసుకున్నవ్యక్తి నెహ్రూ! చైతన్యవంతమైన మనస్సుగలిగియున్న నెహ్రూనిజంగా ఒక చరిత్రనిర్మాతే!

అబ్దుల్ కరీం కాసిమ్
సైనిక విప్లవవీరుడు, ఇరాక్ ప్రధాన మంత్రి

భారతదేశమునకు సరియైన ప్రముఖప్రతినిధు లిద్దరేయని చెప్పవచ్చును. ఒకరు భారతజాతిపిత గాంధీజీ రెండవవ్యక్తి భారతజాతి భవిష్యత్తును తనచేతుల్లో పెట్టుకున్న నెహ్రూజీ! ప్రపంచంలో చాలా దేశాలు అనుసరించే విదేశాంగవిధానాలకు భారతదేశం కూడలి అయింది. దీనికి కారణం నెహ్రూజీ! అపారమైన సైన్యాలు ఆయుధబలం లేకుండానే భారతదేశం తన నైతికాధి

పత్యంవలన అగ్రరాజ్యం కాగల్గింది. జాగృతిఅనే పదమునకే ఆయన ఒకచిహ్నం.

లుడ్విగ్ ఎర్‌హార్డ్
పశ్చిమజర్మనీ ఆర్థికమంత్రి, ప్రసిద్ధ ఆర్థికవేత్త.

భారతదేశంలో నెహ్రూను పోటిరాగల వ్యక్తి మరింకొకడు లేడు, త్రికరణశుద్ధిగా ప్రజాస్వామ్యాభివృద్ధికై పాటుపడేవ్యక్తి శ్రీనెహ్రూ. బ్రిటిష్ కామన్వెల్తు దేశాలు ప్రపంచంలో చాలా వున్నాయి. మొత్తం అయిదుఖండాలను వ్యాపించిన కామన్వెల్తు దేశాలలోని జనాభాలో సగానికిపైగా ప్రధాని నెహ్రూ పాలనక్రింద వున్నారు. భారతీయులు ఆయన సుందరమైన వాక్కు వేదవాక్కుగా తలపోస్తారు. ఆయనప్రసంగం గలగలాపారే సెలయేరువలె రమ్యమైన భారతీయ సంగీతంవలె శ్రవణానందాయకంగా వుంటుంది.

లార్డు పెథిక్ లారెన్సు
1946–47లో బ్రిటిష్ ప్రభుత్వంలో "సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఫర్ యిండియా"

నిజంగా భారతదేశంచేసుకున్న అదృష్టం వలననే ఆదేశానికి నెహ్రూవంటి విశిష్టసద్గుణసంపన్నుడు, వివేకపురుషుడు నాయకుడుగా లభించాడు. స్వాతంత్ర్యపోరాటాలలో నాయకత్వం వహించిన నాయకులు ప్రపంచంలో చాలామంది వుండవచ్చు. కాని వారికి పరిపాలనావ్యవహారాదులలో దక్షతవుండకపోవచ్చు శ్రీనెహ్రూ అటువంటి తరహాకు చెందిన వ్యక్తి కాడు. అటు స్వాతంత్ర్యసమరంలోనూ ఆయన మహానాయకుడె, యిటు పరిపాలనా సామార్థ్యం మొదలగు విషయాలలోనూ మహానాయకుడే.

ఆంగ్లేయప్రభుత్వం వలన ఆయన అనేక సంవత్సరాలపాటు జైయిళ్ళలోనే మగ్గవలసివచ్చింది. తద్వారా పలువిధములయిన బాధలకు లోనుకావలసివచ్చింది. అయినా ఆయన హృదయంలో కక్ష బయలుద్దేరలేదు. చిన్నచిన్న విషయాలను లక్ష్య పెట్టకుండా అత్యున్నతపథంలో ఆలోచించగల్గే వ్యక్తి నెహ్రూ. పాతప్రభుత్వంలో పనిచేసినవ్యక్తులలోకూడ దేశభక్తి వున్నదని గ్రహించినవాడై వారి శక్తిసామర్థ్యాలను సంపూర్ణంగా వినియోగించుకొనడానికి అంగీకరించాడు. స్వాతంత్ర్యం ప్రజాస్వామ్యం న్యాయపాలన, మొదలగువాటికై పోరాటం సాగించిన వ్యక్తి నెహ్రూ. ఎవ్వరిపట్ల ద్వేషభావంలేని సద్గుణుడు నెహ్రూ.

లార్డు అట్లీ
భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి
బ్రిటిష్ ప్రధాన మంత్రి.

భారతదేశానికి వైస్రాయిహోదాలో వెళ్ళాను. అధికార ప్రదానం జరిపించే బాధ్యత నాభుజాలపై పడింది. బ్రిటనుపట్ల నెహ్రూకు ఎటువంటి కసి లేనందున నేను చేయవలసినపని సులభంగా చేయడం జరిగింది. చక్కని రాజనీతివైదుష్యాన్ని ప్రదర్శించాడు.

సువిశాల భారతదేశపు ప్రథమగవర్నర్ జనరల్గా కూడా నేనుపనిచేశాను. అప్పుడు భారతదేశం ఎదుర్కొనవలసి వచ్చిన సమస్యలను పరిష్కరించడంతో ఆయన తీరునుచూచి మిక్కిలి ఆశ్చర్యం పొందాను.

బ్రిటనుపట్ల ఆయనకుగల స్నేహానికి తార్కాణం కామన్వెల్తులో భారతదేశం వుండడమే! భారతదేశంవిడిచి వచ్చిన తర్వాత

కూడ ఆయన నాతోనూ నాభార్యతోనూ స్నేహంకొనసాగిస్తూనే వున్నాడు. ఆయనకు చరిత్రలో ప్రముఖ స్థానం వుంటుంది.

లార్డు మౌంట్‌బాటెన్
అధినివేశ భారతదేశానికి తొలి గవర్నర్ జనరల్

మానవులఆశలు, అంచనాలు తలక్రిందులై చరిత్రగతియే మారుతున్న శకంలో మనం జీవిస్తున్నాం. మానవత్వ విధానాలనే తుదముట్టించే శక్తులు ప్రపంచంలో విజృంభిస్తున్నాయి అటువంటి మహావిచ్ఛిన్నకరశక్తులనడ్డగించే శక్తిసామర్థ్యాలు చాలాతక్కువ మంది మహాపురుషులకేవుంటుంది. ప్రధానమంత్రి జవహర్‌లాల్ అటువంటికోవకు చెందినవ్యక్తి. ధైర్యసాహసాలు, దూరాలోచనలు, వాస్తవికదృష్టి, వినయం, నిర్మలం మొదలగు సుగుణాలు నెహ్రూలో తిష్టవేసుకుక్కూచున్నాయ్.

అందుకే శ్రీనెహ్రూను తనవారసుడుగా గాంధీజీ ప్రకటించాడు. మాపూర్వీకులైన అమెరికన్‌విప్లవకారులు యే సదాశయ సాఫల్యాలకై సర్వస్వం అర్పించారో అటువంటి వాని కై పోరాడిన వ్యక్తి నెహ్రూ రాజకీయరంగమందు శ్రీనెహ్రూను మించినఆదర్శ పురుషుడు మార్గదర్శి యింకొకడు కన్పించడు. సంపన్నకుటుంబంలో పుట్టి సాదా మానవజీవితమునే కొనసాగిస్తున్న వ్యక్తి నెహ్రూ.

ఎడ్లాయ్ ఇ. స్టీవెన్‌సెన్
ప్రముఖ రాజకీయవేత్త, ప్రసిద్ధన్యాయవాది; రచయిత

నెహ్రూను నేను రెండుసార్లు కలుసుకోవడం తటస్థించింది. ఆరెండు సందర్భాలలోనూ నేను ఆయనతో ఆసియా ఆఫ్రికాలకు సంబంధించిన అనేక విషయాలు దీర్ఘంగా చర్చించాను. ఆచర్చలలో ఆయనవలన యెన్నోవిషయాలు తెలుసుకో గలిగాను. ఆసియా

ఆఫ్రికా దేశాల సమస్యలు క్షుణ్ణంగా గ్రహించిన వ్యక్తి నెహ్రూ! క్రియాత్మకతటస్థవిధానపరిశోధకుడు శ్రీనెహ్రూ!

ఝుక్రీ అల్‌కువాట్లీ.
సిరియా అధ్యక్షుడు (ఐక్యఅరబ్ రిపబ్లిక్ అవతరించేవరకు.)

ప్రజాస్వామ్యవ్యవస్థలో ఒకనూతన సాంప్రదాయాన్ని సృష్టించిన విశిష్ట మహిమాత్ముడు నెహ్రూ! చరిత్రయొక్క సంస్కృతికి నాగరికతకూ జవహర్లాల్ ఒకచిహ్నం.

మానవత్వపుహక్కులకు పోరాడినధీశాలి. నెహ్రూ ఒక రాజకీయవేత్తేకాదు, ఒకప్రముఖన్యాయమూర్తికూడాను.

విలియమ్. ఓ డగ్లస్.
1939నుండి అమెరికా సుప్రీంకోర్టు అసోషియేట్ న్యాయమూర్తి

నెహ్రూ అరబ్బుల పునర్వికాసానికి సర్వవిధాలా చేయూతనిచ్చాడు. ఆయననుండి వుత్తేజంపొందాలని అరబ్బులు అందరు కాంక్షించేవారు. విదేశాలస్వాతంత్ర్యాన్నికూడాతన దేశస్వాతంత్ర్యం వలెనే అత్యంతపవిత్రంగా యెంచుకొనేవ్యక్తి నెహ్రూ. కమ్యూనిష్టు నియంతృత్వంతో సంబంధంలేకుండానే ప్రజాస్వామిక సోషలిజంపంథాన సాంఘికవిప్లవాన్ని ఆర్థికాభివృద్ధిని సాధించవచ్చునని భారతదేశం ఋజువుచేసింది. అదిమాకు మార్గదర్శకం అయింది. మా అరబ్ దేశపు సంఘసంస్కర్తలు. ప్రసిద్ధప్రణాళికారచయితలు ప్రధాని నెహ్రూనుండివుత్తేజంపొందేరేకాని 'లెనిన్'నుంచి'మావో'నుంచికాదు. అనేకమంది అరబ్ నాయకులపై నెహ్రూప్రభావం ప్రస్ఫుటంగా

పడింది. మా దేశపు ప్రజల ఆత్మౌన్నత్యానికి పరిపరివిధాల సాయపడ్డ వ్యక్తి ఆయన. అరబ్బుల మార్గదర్శి నెహ్రూ!.

ఎడ్వర్ అతియాహ్
ప్రముఖ అరబ్ మేధావి, ప్రముఖరచయిత.

పాశ్చాత్యులకు అతీతమైన వృత్తిమానదర్శాలు కలిగివుండడంవల్ల నెహ్రూకు మరింత పలుకుబడి హెచ్చింది. అఖిలమానవాళిని దృష్టిలోపెట్టుకునే ఆయన యోచనేనా చేస్తాడు. సాలీనా అరకోటిజనాభావృద్ధిఅయ్యేభారత దేశంలో దారిద్ర్యవ్యతిరేకపోరాటంసాగించటమంటే మాటలుకాదు. భారతప్రజల జీవనప్రమాణాలను అధికతరంచేయడానికి ఆయన శాయశక్తులా కృషిచేశాడు.

తమతమ దేశాలస్వాతంత్ర్యపరిరక్షణకు తహతహలాడే దేశాలను, రష్యా లేదా అమెరికాల పెత్తనంక్రిందకు పోకూడదని నిర్ణయించుకొన్న జాతులకు ఆయన సారథ్యం వహించాడు. స్వతంత్ర్య జాతుల రథసారథిగా నెహ్రూను అభివర్ణించవచ్చును. అంతేకాదు ఆయన స్వాతంత్ర్యజాతుల అతిరథుడు!.

లార్డు బోయిడ్ ఓర్
ఐక్యరాజ్యసమితిఆహారవ్యవసాయసంస్థ
మాజీడైరక్టర్-జనరల్, నోబెల్ బహుమానగ్రహీత.

నెహ్రూవాక్కు ఆఫ్రికన్ మేధావులకు వేదవాక్కుగామారింది. నెహ్రూ స్వీయసిద్ధాంతాలకు మూలమైనది గాంధీతత్త్వశాస్త్రమే!.

జవహర్‌లాల్ తన అంతర్జాతీయదృక్పథాలనువివరిస్తూ చేసిన ముఖ్యప్రకటనలు యువక ఆఫ్రికన్లను మిక్కిలి వుత్తేజపరచినాయి. కాంతివంతమైన ఆసియా, ఆఫ్రికాఖండాలమధ్య అత్యంత ఆనందకరమైన అనురాగబంధాలను పెంపొందింపజేయడంలో నెహ్రూతో

సరితూగగల రాజకీయవేత్త మరొకరు లేడనవచ్చును. శతాబ్దాల నుండి సంకుచితదృష్టితో వున్న కొందరాఫ్రికనులకు నెహ్రూ వలన విశాలదృష్టి అలవరచుకొనుటకు వీలుకలిగినది.

దక్షిణాఫ్రికా, టాంగన్యీకా, వుగండా, కీన్యా మొదలగు ప్రాంతాలలోని భారతీయ వ్యాపారులకు నెహ్రూ చక్కని ప్రబోధం చేశాడు. అందులో ఆయన చెప్పినదేవిటంటే భారతీయవ్యాపారులు యేదేశంలోనైతే నివసిస్తున్నారో ఆదేశాభివృద్ధిని దృష్టిలోపెట్టుకుని ప్రవర్తించాలనీ, తమ ప్రయోజనాలకై భారతదేశంమీద ఆధార పడరాదనీ, ఆదేశప్రజలకు వ్యతిరేకులుగా వారు వ్యవహరించ రాదని.

నెహ్రూరచనలను చదివినవాడు ఆఫ్రికా మేధావంతులలో ఒక్కడుకూడా వుండడు.

ఆసియా–ఆఫ్రికా ఐకమత్యమునకు నెహ్రూ ఒక గొప్ప చిహ్నం.

జార్జి పాడమోర్

సుప్రసిద్ధ పాత్రికేయుడు; ఘనాప్రధాని సలహాదారు.

చరిత్ర విషమఘట్టాలలో ఒకగొప్ప దేశప్రజల ప్రజలనాయకుడుగా నెహ్రూ వెలుగొందినాడు. భయభరితమైన కర్తవ్యాలను యెదుర్కొనవలసివస్తుందని ఆయనకు ముందుగానే తెలుస్తూంటుంది. ప్రాక్పశ్చిమఖండాల బ్రహ్మాండవిజ్ఞానాన్ని అవగతంచేసుకొని మరెవ్వరూ చరించని రీతిగా ఆయన రాజకీయరంగంలో చరించాడు.

మరెవ్వరూ సంపాదించలేని అనుభవం ఆయన సంపాదించాడు.

న్యాయస్వాతంత్ర్యాలపై, శాంతీ, మానవత్వాలపై జవహర్ నెహ్రూకు మిక్కుటమైన మక్కువవుంది. వానిపట్ల ఆయనకుగల

గాఢంగా వేదనలను భవిష్యత్తులో ప్రపంచం తెల్సుకుంటుందని భావిస్తున్నాను. ఘనమైన రాజకీయవేత్త నెహ్రూ!

చార్లెస్ మాలిక్

1958-59 సంవత్సరంలో ఐ. రా॥ అధ్యక్షులు; లెబనాన్ మాజీ విదేశాంగ మంత్రి; రాయబారి

నేనాయనను కల్సుకొన్నప్పుడు ఆయన సహజీవనమూ పంచసూత్రాలపై ప్రపంచప్రజలలో అపనమ్మకమూ, శతృత్వమూ, భయాలు లేకుండా చేయవలిసిన ఆవశ్యకతను గూర్చి చెప్పారు. ''బలప్రయోగవిధానాలకంటే స్నేహాన్వితమైన శాంతియుతవిధానాల వల్లనే ఒకరాజ్యం మరొకరాజ్యంపై తన ప్రభావాన్ని ప్రసరించగలదు.'' అని శ్రీ నెహ్రూ నాతో అన్నారు. అప్పుడు నాకు చరిత్ర ప్రసిద్ధుడగు అశోకచక్రవర్తి జ్ఞాపకమొచ్చాడు. కళింగ యుద్ధానంతరం పశ్చాత్తాపంపొందిన అశోకచక్రవర్తి యీవిధంగా అన్నాడు. ''భక్తివిధానంద్వారాను, ధర్మపరిపాలనావిధానంద్వారాను మానవ హృదయాలను జయించడమే ఘనమైన, నిజమైన విజయం''

విశ్వసంస్కృతి మూర్తీభవించినవ్యక్తి జవహర్‌లాల్ శాంతి సందేశకులలో ప్రథమశ్రేణిలోనే ఆయన ప్రథముడు.

ఇల్యా ఎహ్రెన్‌బర్గ్

సుప్రసిద్ధ సోవియట్ పాత్రికేయురాలు; ప్రపంచ ప్రముఖ రచయిత.

కామన్‌వెల్తు దేశాల అభివృద్ధికీ, కామన్వెల్తుసంస్థ అభివృద్ధికీ జవహర్‌లాల్ నెహ్రూ పాటుపడినవిధంగా మరేరాజకీయనాయకుడూ పాటుపడలేదు. కామన్వెల్తు ప్రపంచంలో యింత విస్తృతమైన సంస్థగా రూపొందిందంటే దానికి నెహ్రూయేకారణం. ప్రపంచ శాంతి, సుహృద్భావం మొదలగు అంశాలలో కామన్వెల్తు సహాయకారిగా వుంటుందని ఆయన భావించారు.

1955 వ సంవత్సరంలో సుదీరమైన దీవుల్లో యేర్పడిన సంక్షోభం ప్రపంచయుద్ధమాసన్నమయ్యిందని అనిపించింది. ఆ సంక్షోభ సమయంలో తనవైఖరిని కొంతసడలించుకోమని అమెరికాపై కామన్వెల్తు ఒత్తిడి తేవడమన్నది జవహర్‌లాల్ వల్లనే జరిగింది.

కామన్వెల్తులో భారతదేశం చేరడాన్ని సమర్థించి నెహ్రూ మంచి రాజకీయవిజ్ఞత చూపించాడు. పురాతనచరిత్రకలిగియున్న అపూర్వనాగరికతకలిగియున్న, ఆసియాలో రెండవ పెద్దదేశమైయున్న భారతదేశం కామన్వెల్తులో యిప్పటికీ సభ్యరాలుగా వుండడం నెహ్రూవల్లనే.

సర్ ఫ్రాన్సిస్‌లో

"టైమ్స్ ఆఫ్ యిండియా" దినపత్రిక మాజీ సంపాదకులు.

నెహ్రూ సామాన్యమానవుడు కాడు. మానవాతీతమైన శక్తి యేదో జవహర్‌లాల్‌లో వుండి వుంటుంది. మంచి చెడులను నిర్ణయించే స్థిరమైన మంచివివేచనాశక్తి నెహ్రూలో వుంది. ఆయన ఆశువుగా చేసే వుపన్యాసం శ్రవణానందకరంగా వుంది. వుపన్యాసంలోని ప్రతిఒక్క మాట ఆయన హృదయంనుండే వెలువడుతుంది. ఈ విషయమందు ఆయనతో సరిపోగల రాజకీయవేత్త మరొకడు లేడు. మహోన్నతమైన తన ఆత్మబలాన్ని వుపయోగించిన అనంతరమే ఆయన యేదేనా నిర్ణయంచేస్తాడు. "జవహర్లాల్ నెహ్రూవంటి వున్నతవ్యక్తి నివసించిన కాలంలో జన్మించాం" అని మనం గర్వపడవచ్చు.

విన్ సెంట్ షియాన్.

సుప్రసిద్ధ అమెరికన్ లోకసంచారవిలేఖరి; వ్యాఖ్యాత; రచయిత.

రాజకీయవేత్తలకు చరిత్రపరిజ్ఞానం అత్యంతావశ్యకమైనది. నెహ్రూకు చరిత్రపరిజ్ఞానమేకాక చరిత్రకు సంబంధించిన తత్త్వశాస్త్రం కూడా తెలుసు. వర్తమాన భవిష్యత్ కాలాలకు సంబంధంవున్న విషయాలన్నా ఆయన సంపూర్ణంగా అవగాహన చేసుకొన్నాడు.

ఒకసారి ఆయన సింహళం వచ్చినపుడు మేమంతా 'కురునెగల' అనేచోట విందారగించాం. విందు సమయంలోనే జవం నెహ్రూను చూడాలనే ఆతృతకొద్దీ కిటికీలగుండా త్రోక్కిసలాడుతూ చూడసాగారు. అప్పుడు నెహ్రూ నాతో తను ప్రజలయెదుట చాలా పనులు చేయగలననీ కానీ ప్రజలు చూస్తుండగా భోజనంమాత్రం చేయలేననీ చెప్పాడు. దానిలో ఆయనలోగల రాజసం ప్రకటిత మవుతోంది.

ఆయన జీవితం విస్తృతమైనది, చరితార్థమైనది, సంపూర్ణమైనది.

ఎస్. డబ్ల్యు. ఆర్, డి, బండారునాయకే.

సెప్టెంబర్ 26వ తేదీన కాలధర్మం చెందేవరకు సింహళప్రధాని.

మానవత్వపు విలువలపైనా, శాంతిపైనా మక్కువగల ప్రతివారూ జవహర్‌లాల్ సాధించిన విజయాలకు ఆయనను తప్పక అభినందిస్తారు. జనాభాసమస్యపై నెహ్రూప్రభుత్వం మంచి విజ్ఞత చూపింది. ఈ విషయంలో పాశ్చాత్యులు సకాలంలో ప్రాచ్యఖండాన్ని సకారణంగా అనుసరించాల్సివుంది. ప్రాక్పశ్చిమ కూటాల మధ్య సామరస్యసహకారాలు పెంపొందడానికి ఆయన మెనలేని కృషి చేశారు. ప్రపంచయుద్ధం బ్రద్దలయే విషయ సమయాలలో దానిని నివారించడానికి నెహ్రూ నాయకత్వంతో భారత దేశం చాలా పాటుపడింది. రెండుకూటాలమధ్య మధ్యవర్తిత్వం నెరపడమంటే మాటకాదు. దానికి చాలాధైర్యం అవసరం. అటువంటి ధైర్యం నెహ్రూలో వుంది. చరిత్ర క్లిష్టదశయందున్నపుడు ఆయన తెలివిగా ప్రశాంతగా ఆలోచించే వ్యక్తి. భయాంధకార బంధురమైన ప్రపంచానికి వెలుగుజూపగల మహోపియుడు జవహర్‌లాల్ నెహ్రూ!

బెర్ట్రాండ్ రస్సెల్.

ప్రముఖతత్వశాస్త్రవేత్త; సాహిత్యసేవకు నోబెల్ బహుమతి పొందిన వ్యక్తి.

నెహ్రూ గారి
వ్యాసాలు - ఉపన్యాసాలు

నెహ్రూ గారి వ్యాసాలు - ఉపన్యాసాలు

అనువాదం :– బొమ్మకంటి వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి

ప్రస్తావన :– పండిట్ జీ; ఉద్వేగం, ఉత్సాహం, ఉరుకులు వేసే వాగ్ధాటితో ప్రసంగించే కవి; శిల్పి; విజ్ఞానవేత్త.

1915 వ సం॥ అలహాబాదు మీటింగులో ఈయన బాల్యంలో చేసిన ప్రథమప్రసంగానికి తేజబహాదూర్ సప్రూ ముగ్ధుడై సభావేదిక మీద కౌగలించుకొన్నాడు. నెహ్రూగారిని అప్పటినుండి 1964 సంవత్సరంవరకూ వందలాది ప్రసంగాలూ, వ్యాసాలు వున్నాయి. ఇవి సంపుటాలుగా ప్రచురింపబడ్డాయి వాటిలో కొన్నింటిని మచ్చుకు యిస్తున్నాను.

బొంబాయిరాష్ట్ర యువజనమహాసభ పూనాలో 12-12-28 తేదీని జరిగినప్పుడు అధ్యక్షస్థానంనుంచి జవహార్‌లాల్‌గారిచ్చిన మహోపన్యాసం దీనిలో సామ్రాజ్యవాదంమీదనూ, మతం మీదనూ, సంఘం లోపాలమీదనూ, గుడ్డితనంగా అనుసరించే ఆచారాలమీదనూ తిరుగుబాటు జరిపి నూతనపథంలో ప్రజలు ప్రవర్తించాలని ప్రబోధించే ఉత్తేజవంతమైన భావాలున్నాయి.

"మిత్రులారా! అనుచరులారా!

నాకు సభలమీదనూ, సమావేశాలమీదనూ కొద్దిగా అలసట కల్గింది. వీటియొక్క ప్రయోజనాల మీద కూడా కొలది అనుమానం పుట్టింది. వీట్లలో పాల్గొనాలనే ఉత్సాహంనాకు కొద్దిగా చల్లారినప్పటికీ, యువకుల సమావేశాలమీద నాకుండే ఉత్సాహమూ, ఆకర్షణలూ అలాగేవున్నాయి యువకులసభలు వృద్ధుల సమావేశాల రీతిగా వుండక పోవడమె నా ఉత్సాహ, ఆకర్షణలకు,

కారణం. మీరు యువకులుగా వున్నప్పుడు మీకు ప్రత్యేకసంపదగా వుండే, సాహసమూ, ఉత్సాహమూ, పెద్దవారైనపిదప మీలో చాలమంది మరచిపోతారు. అలా మరచిపోయి వయసు పెరిగిన కొందరు ఆపాతబురదలోనే దిగనూదిగగలరు.

ఏమయినవనూ ఈరోజున మీరందరునూ యువకులు సాహసమూ, ఉత్సాహమూ, ఉద్వేగమూ పరవళ్లుత్రొక్కుతూవున్న సింహాపుపిల్లలు నేనో సంవత్సరాలు మీదపడుతూవున్న కొలదికి మీ ఆశలలోనూ, సాహసధైర్యాలలోనూ భాగంపంచుకొనడానికి మీ యొక్క ఆశావిశ్వాసాలల్లో కొద్దిగానైన నా దినకృత్యాలలోకి తీసుకొని వెళ్లడానికంటూవచ్చారు. యువకుల ఆహ్వానం తిరస్కరింపరానిది కావుననే యిక్కడకు నే వచ్చాను. యువకుల ఆహ్వానాన్ని కాదనగలవారు ఏకొద్దిమందో వుంటారు. భారతదేశంలో ఇటీవల యువతరంలో పొడసూపిన నూతనోత్సాహవానికి నాయకులగుబొంగాయి యువతీ యువకులు మీరు అటువంటి మీరు నన్ను ఆహ్వానించడం నామట్టుకు గౌరవంగా నేను భావించి మీపిలుపును వినయవిధేయతతో ఆమోదించాను.

జనులు సభలు ఎందుకు చేసుకుంటారు. ఈదినాన్ని మీరందరూ యిక్కడకు ఎందుకు సమావేశమయ్యారు? కేవలమూ ప్రసంగాలు చేయడానికీ, వినడానికీ, కాదు. మీకార్యాలను చీ, ఆ పనో దాలనుంచి కొంచెం క్రొత్తమార్పుకోసం, విశ్రాంతికోసం కాదు సుమా రాజకీయరంగంలోనో కాక సాంఘికరంగంలోనో కేవలం ముఖ్యపాత్ర నిర్వర్తించడానికిగాని సుప్రసిద్ధులై సభికుల చేతిచప్పట్లు కొట్టించుకొనడానికిగాని యిక్కడమీరు సమకూడ లేదు. ఈనాడున్న పరిస్థితులతోడనూ, స్థితిగతులతోడనూ, మీరు సంతృప్తి పొంద

లేదు. కావున వానిని మార్చాలన్న కోరిక మీలో వున్నది కాబట్టి ఇక్కడ మీరు సమావేశమయ్యారు అని నేను భావిస్తున్నాను.

ఈ ప్రపంచాన ప్రతీదీ ఉత్తమమైనదే నని నమ్మడంలేదు. కావున మార్చవలసినది ఏదోవున్నదంటూ మీరునమ్ముతున్నారు. కావున భారతదేశప్రజల దుర్భర దరిద్ర దీనత్వాలభారాన్ని మానవ జాతి కడగండ్లభారాన్నీ, మీభుజస్కంధాలమీద వహించారు కావున ఈభారాన్నీ; కష్టాలబరువునూ, తొలగించమనీ, లేదా కొద్దిగానైనా తగ్గించగలమనీ, మీరు నమ్ముతున్నారు. కనుకనే యిక్కడకు మీరు చేరినారని నేననుకొంటున్నాను. ఇచ్చోట మిమ్ములను చేర్పించిన నిర్దిరోధకమైన కోరిక యిదే అయితే మీయీ సమావేశం చక్కనిదే. ఈలాంటి సమావేశాలద్వారానూ, చర్చలద్వారానూ, స్థిరమైన మేలు కొద్దిగానైనా సిద్ధించకతప్పదు. ప్రస్తుతపు పరిస్థితులతో మీరు అసంతృప్తిని పొందనిపక్షంలో మీలో అశాంతిని ప్రేరేపించి మిమ్ములను పరవళ్లు త్రొక్కించి కార్యోత్సాహులను చేసే ఈ నిర్దిరోధమైన కోర్కె మీలో లేనిచో, ఈసభలూ సమావేశాలతో కార్యాచరణకు దూరంగా మామూలుచర్చలతో కాలాన్ని గడపనెంచే ముసలిపండుల సమావేశానికీ మీసమావేశానికీ తేడాయేముంటుంది? ఈలోకంలో సంస్కరణలు కావించినవారు నిత్యము భద్రతకోసం తహతహపడేవారుగాని, అదా, ఇదా, అనే తలపట్లఆలోచనలతో, సందిగ్ధావస్థలతో కొట్టుకొనేవారుగానికాదు. ప్రపంచంలో మార్పులకు మేల్కొల్పులు పాడేవారుగా నిల్చిన వారు సుఖసంతోషాలతో ఎక్కువభాగం పంచుకొన్నవారుకాదు. ఉన్న స్థితిగతులలో పరిస్థితులతో అసంతృప్తిపొందినవారిమూలంగా అపనమ్మకం పెరిగి వారిమూలాన ప్రపంచంలో గోచరించే అన్యాయాలనూ, ఘోరాలనూ, చెడ్డగుణాలనూ, సహించలేనివారి మూలంగా ఈలోకం మార్పుచెందుతుంది అభివృద్ధినిగాంచుతుంది.

సంఘానికి పునాది కొద్దిరక్షణా కొంచెం స్థిరత్వమూ అని చెప్పడంలో సందియంలేదు. రక్షణా, స్థిరత్వం లేనిపక్షంలో సంఘం గాని సాంఘికజీవితంగాని, నిలబడజాలవు. కాని ప్రస్తుతం మన సంఘంలో ఈ రక్షణా; స్థిరత్వం ఎందరికుంది? అనేకమంది ప్రజలకు ఇవి శూన్యములని మీరెరుగుదురు. దేహాన్నీ, ఆత్మనూ జోడించి నిలబెట్టుకోగలందులకు తిండికూడా వారలకు లేదని మీరెరుగుదురు. రక్షణను గూర్చి వారితో సంభాషించడం అపహాస్యంగా వుంటుంది. రక్షణ అనేదానిలో బహుజనాంగానికి భాగం లేనంతకాలం, సుస్థిరమగు సంఘం వుండదు. ఆకారణంవల్లనే ప్రపంచ చారిత్రంలో ఒక్క-దాని తరువాత ఒకటిగా కొన్ని విప్లవాలు మీకు గోచరిస్తున్నాయి. వీటికి మూలం ఎవరో వ్యక్తికో; వర్గానికో, రక్తదాహ పిపాస వుండడంగాని, లేక అరాజికంగాని, అవ్యవస్థగాని, కాజాలదు. ఎక్కువ ప్రజానీకానికి, ఎక్కువగు రక్షణను సంపాదించాలనే వాంఛయే. ఈ విప్లవాలకు కారణం. స్థిరత్వమంటే జనులకు కాకపోయినా, ఎక్కువ సంఖ్య ప్రజానీకానికి శ్రేయస్సును కల్గించే చిహ్నం అవ్వాలి. అప్పటిదాకా ఈ లోకంలో అసలైన స్థిరత్వం సాధ్యం కాజాలదు. అటువంటిదినం చేరువలో లేకపోవచ్చు. అయిననూ సంఘంమాత్రం, నిత్యమూ, ఒక్కోసారి గుడ్డితనంగా కూడా, దానివైపు పోవడానికి పోరాడుతూవుంది. ఈపోరు ఎంత గొప్పదైతే, ఆవాంఛ అంత ప్రబలమవుతుంది. సంఘం కూడా అంత ప్రబలంగా ఆరోగ్యంగా శక్తివంతంగా తయారు కాగలదు. ఈకోర్కె పూర్తిగా లోపంచెందితే సంఘం కూడా. జీవచ్ఛవంలా అవుతుంది. కదలిక లేనిదవుతుంది. క్రమక్రమంగా రూపురేఖలే అదృశ్యాలై అంతరిస్తుంది.

అందువలన ప్రపంచం పరిపూర్తిగా దోష రాహిత్యమై సంపూర్ణత్వం పొందేవరకూ. ఆరోగ్యాన్వితసంఘంలో విప్లవబీజాలు

వుండితీరాలి. విప్లవమూ, ఆలోచనా, ఈరెండింటితోడనే అది నడ
వాలి. యువకుల బాధ్యతే సంఘానికి శక్తినందించేది. యువకుల
బాధ్యతే సంఘంలోని చెడ్డలమీద తిరుగుబాటు చేయవలసివుంటుంది.
ముసలివారిచేత ఏఅడ్డంకులూ సాంఘికాభివృద్ధికీ, సాంఘిక గమనానికీ
కలుగకుండా యువకులే బాధ్యత వహించాలి.

పాఠశాలల్లో పాఠాలు చెప్పేటట్టుగా. ఈవిధంగా నేను
ఏందుకు ఉపన్యసిస్తున్నానో అంటూ మీలో అనేకులకు అబ్బురం
కలగవచ్చు. అందుకు కొలదికారణం నేను మహావక్తను కాకపోవ
డమూ, సభావేదికలపైని మహావక్తను కాకపోవడమూ. సభావేది
కలపైని మహాప్రసంగికుడను కాకపోడమూను. ప్రస్తుతం మనకున్న
చిక్కులలో అత్యధికభాగం తప్పులుగల సిద్ధాంతాలమూలంగానే
అని నమ్మకం నాకుండడం మరోకారణం. పరదేశీయ ప్రాబల్యం,
రాజకీయ ప్రాబల్యం, ఆర్థికప్రాచిత్యాలు. ఇటువంటి అన్నిరకరకాల
పెత్తనాలూ సహితం చెడ్డవే. అయినను మన పాలకుల సిద్ధాంతాల్ని
మనంతట మనవే అంగీకరించడం మరీ అధ్వాన్నమని నా ఉద్దేశం.
నాయీ ఉద్దేశానికి ఒక ఆధారం సహితం వుంది. ఈ విధంగా పాల
కుల సిద్ధాంతాల్ని మన మామోదిస్తే. మనం చేస్తూవున్న యత్నా
లన్నీ స్తంభించుతాయి. ఏఆశయముమో. ఏఆదర్శమూ లేకుండా,
మనం గుడ్డితనంగా ఎటో నడుచుకోవలసి వస్తుంది. ఆకారణంవలన
వీలైనంతమట్టుకు నాయంతట నేను, ముక్కుసకు సూటిగా యోచించు
కోవడమే నా అభిమతము. నాబుద్ధిని కట్టివేయడం, నా కిష్టంకాదు.
ఆ విధంగానే మీరును వుండాలని నా అభిమతం. మనయొక్క ఆదర్శ
మేమిటో! మన లక్ష్యాన్ని నెరవేర్చుకొనడానికి మార్గమేమిటో
స్వచ్ఛంగా, మనంతట మనమే యోచించి తేల్చుకొనకుండా, ఏమే
మిటో రాజకీయ నినాదాలను ఏకరువు పెట్టినందుచేత లాభంలేదు.

నా ఉద్దేశాలతో మీ యావన్మందీ ఏకీభవించాలని, నా అభిమతం. అయితే మీరు నాతో ఏకీభవించుటకు ముందుగానే, ఆలోచించకుండా, నేను చెప్పినది మంచిదనే నమ్మకం కుదరకుండా, నాతో మీరు ఏకీభవించిననూ అందువలన ప్రయోజనం శూన్యమే. నేటి ప్రపంచంయొక్క పరిస్థితుల్ని మీరు చక్కగా ఆకళింపు చేసుకోవాలి. ఈ స్థితిగతుల్ని బాగుచేసే దీక్షాయుతకోరిక మీలో పుట్టాలని నా ప్రగాఢవాంఛ. ఏంచెయ్యాలో, ఏవిధంగా చెయ్యాలో; మీకు బాగుగా ఆలోచించుకొని, అన్వేషించేవారుగా కావాలి. ఈ యావత్తు విషయాలు మీలో కనిపించాలని నా వాంఛ. మీరు, నేను చెప్పినదానిని తప్పని భావిస్తే, నేను చెప్పినదానినంతనీ పూర్ణంగా గెంటివేయండి ఆవిధంగానే సంప్రదాయమూ, మతమూ; ఆచారమూ, మున్నగువాని ముసుగులోపలనుండి మీకు సరియైనవి కావనితోచిన విషయాల నన్నిటినీ, దయాదాక్షిణ్యాం లేకుండా గెంటివేయండి. సంప్రదాయమూ మతమూ పేర్లతో చలామణిగా వుండే విషయాలు తప్పులు అని కాని, లేక ప్రస్తుతపరిస్థితులకు పనికిరావని కాని, మీ హేతువాదనా పరిశీలనలో తోచితే వాని నన్నింటినీ తిరస్కరించండి. చైనావారి సామెత ఒకటి నుడివినట్లు "మయలు అనేకం, హేతువాదము మాత్రమొక్కటే?"

నేడు మన ఈలోకంలో మనకు గోచరించేది ఏమిటి? చెప్పనలవిగాని దరిద్రం ప్రస్తుతం. ప్రపంచంలో ఎక్కువజనాంగానికి సొత్తుగావుంది. కొలదిమంది రంగరంగ వైభవాలతో, వివిధవిలాసాలతో, వినోదంగా కాలక్షేపంచేస్తూవున్నారు అత్యధికసంఖ్యాకులు, తినతిండీ, కట్టబట్టా, ఉండగొంపా, లేక అలమటిస్తున్నారు. వారికీ మున్ముందైనా అభివృద్ధి గల్గే అవకాశాలు, అంగేసూచనలు లేక ఆక్రోశిస్తూవున్నారు. పోరాటాలూ, సంఘర్షణలూ, ప్రపంచ

మును దోపిడి చేస్తూవున్నాయి. మేలైనసమాజవ్యవస్థా నిర్మాణానికి ఉపయోగపడవలసిన, శక్తులూ, యుక్తులూ, అన్యోన్యపోటీకి, పరస్పరవినాశనానకి ప్రయోగింపబడుతున్నాయి. యావత్ప్రపంచంలో పరిస్థితులీ విధంగా వుండగా. ఇక భారతదేశంలో జరుగుతూవున్న దేమిటి? పరాయిప్రభుత్వం మనదేశాన్ని అంతూ పంతూలేని దరిద్రంలో ముంచివేసింది, లెక్కలేనికష్టాలకు గురిజేసింది, కాలదోషం పట్టినటువంటిఆచారాలకూ అభిప్రాయాలకూ,బంధింపబడిపోవడంతో దేశజీవితమే. నిస్సారమయినదైపోయింది.

ఈలోకంలో, ఏదోమౌలిక మయినటువంటిదోషం, ఎక్కడనోవుంది. మనయెదుట నృత్యంచేస్తూవున్నది. ఈ అరాచకానికీ, దుఃఖానికీ, వెనకాల ఈలోకానికి అసలు ఆశయమూ, ఉద్దేశమూ అంటూఏవయినా వున్నవా అనే సందియం కల్గుతూవుంది. రెండువేల అయిదువందల యేండ్లపూర్వం బుద్ధుడు ఈదైన్యాన్నీ, హైన్యాన్నీ తిలకించి ఆవేదనపొంది. తనకుతానే ఈప్రశ్ననువేసుకున్నాడు.

"పరమేష్ఠి ఈప్రపంచమును ఈవిధంగా ఎలాసృష్టిచేసాడు. సృష్టిచేసినదానిని దుఃఖానికి స్థానంగా ఏలవుంచాడు. ఆయన సమస్తశక్తియుక్తుడు. కావున ఈదుఃఖస్థానాన్ని ఈవిధంగానే వుంచితే, ఆసృష్టికర్త మంచివాడుకాదు. సమస్తశక్తియుక్తుడు కాకపోయినచో దేవుడే కాడు" ఈలోకానికి గొప్పఆశయం ఏదైనా ఉండినమా, లేకపోయిననూ. లోకంలో కనబడుతున్న ఈదైన్యాన్ని తగ్గించి, ఇంతకన్న శ్రేష్ఠమైనసంఘ నిర్మాణం, ప్రతీవ్యక్తికీ, వెంటనే జరిపించే ఆశయం కావాలి. ఒక దేశముపై ఇంకోదేశమూ! ఒకమనుజునిపై మరోమనుజుడూ, పెత్తనంచేయుటను లేకుండచేయుడమే ఈశ్రేష్ఠమైన సంఘవ్యవస్థ ఆదర్శము కావాలి. ఆసంఘువ్యవస్థపోటీని లేకుండజేసి ఆ స్థానములో సహకారాన్ని స్థాపించాలి.

ఆంగ్లేయ సామ్రాజ్యవాదంలో కష్టాలు పొందుతున్నారు. కావున, దానిని మీరు అనేకసారులు నిందించివుంటారు. కాని ఇది లోకంపోకడకు ఒకగుర్తు. మిక్కిలీ ఆక్షేపణీయమైన దురాక్రమణ తత్వముతోగూడిన గుర్తే అనుకోండి. దీన్ని అసలు చిహ్నాన్ని ఎప్పుడైనా మీరు గుర్తించారా. ఈలోకంయొక్క స్థితిగతికి మూల కారణం ఒకటి కూడా వుంది. లోకంలో ఎక్కువ భాగాన్ని పెట్టుబడిదారీ విధానం నేడుఆక్రమించి వున్నది. లోకంలోని సంఘవ్యవస్థ ఫలితమే ఈ ప్రపంచ సామ్రాజ్యవాదము. భారతదేశానికి స్వాతంత్రము సంపాదించడమే నాకూ, మీకూ, తక్షణ సమస్య. కాని, మనకడ్డమొస్తూవున్న సమస్యలలో ఇది ఒక్క భాగము మాత్రమే. సామ్రాజ్యవాదాన్ని కూకటివేళ్ళతో పీకి వేయనంతవరకూ మానవజాతి కొలదిమంది వలన దోపిడి చేయబడుతూనే వుంటుంది. నొక్కివేయబడుతూనే వుంటుంది. మనలో కొందరము దోపిడిదారుల శ్రేణిలో చేరితే చేరవచ్చు. కాని, అందుచేత దేశానికి స్వతంత్రము రాదు. అందువల్ల వివిధరకాల సామ్రాజ్యవాదాలను ధ్వంసంచేయడం తన పునాదిపై సంఘాన్ని తిరిగి నిర్మించడం మన ఆశయము కావాలి. సహకారం ఆ పునాది కావాలి. సోసలిజానికి మారుపేరే సహకారం. అందువలన "సహకార సోసలిస్టు కామన్ వెల్తు" స్థాపించడమే మన జాతీయాశయంకావాలి. సోసలిస్టు రాజ్యాల ప్రపంచ సమాఖ్యను నిర్మించడం. మన అంతర్జాతీయ ఆదర్శము కావాలి.

మనం మన ఆదర్శానికిముందు రాజకీయంగా విదేశీపరిపాలకులను సాంఘికంగా మనదేశాభివృద్ధికి అడ్డుతగిలే వ్యక్తులను ఎదుర్కొని బయటపడాలి. ఇంతకు పూర్వం మనం అనేక చిత్ర విచిత్రాలైన సంఘటనలని చూశాం. ఇండియాలో రాజకీయంగా తీవ్రవాదులైన కొందరు సాంఘికాభివృద్ధి నిరోధకులుగా మారటం రాజకీ

యంగా మితవాదులు సాంఘికంగా అభ్యుదయ వాదులవటం అన్నీ మనకి తెలుసు. దేశంలోని రాజకీయవ్యవహారలని, సాంఘిక, ఆర్థిక వ్యవహారలనుంచి దూరంచేయటమనేది సాధ్యంకానిపని. అదీగాక అలా వీల్లేదుకూడా. సంఘంలో ఉండే వ్యాధిని అందులోవుండే ఓ భాగానికి వైద్యంచేసి తగ్గించడమనేది అసాధ్యం. వ్యాధి పుట్టిన చోటు ఉట్టికట్టుకుని కూర్చోదు. అక్కడనుండి తక్కిన అన్ని భాగాలకూ వ్యాపిస్తుంది. శరీరంలో లోతుగావ్యాపించి లోలోపలే జీర్ణించి పోతుంది. అందువల్ల మన రాజకీయ తత్వం, కార్యక్రమం, సాంఘిక తత్త్వశాస్త్ర సమగ్రంగానూ, జాతీయశాఖలోని అన్ని శాఖలకూ వర్తించేవిగానూ ఉండాలి.

సాంఘిక అభివృద్ధి నిరోధకత్వానికి ఇండియానిలాగే బానిసత్వంలోనే ఉంచాలనుకునేవారికీ అత్యంతసాన్నిహిత్యం ఉన్నట్లు ఇదివరలో ఉన్నసందేహాలు ఈనాడు స్పష్టమయ్యాయి. జరిగిన కొన్ని నెలల్లో, జరిగిన అనేక సంఘటనలు, కావలసినన్ని సాక్ష్యాలతో పైవిషయాన్ని ఋజువుచేస్తాయి. సైమన్ కమీషన్ని ఎలాబహిష్కరించామో మీకందరికీ తెల్సు. మీరుకూడా పాల్గొన్నారు. అంతే కాదు జాతి అభిమతాన్ని కూడాకాదని త్రోసిపుచ్చి, కొంతమంది వ్యక్తులూ, కొన్ని సంఘాలూ- ఆ సైమన్ కమీషన్తో చేతులు కలిపిన సంగతికూడా మీారెరుగుదురు. ఈ విధంగా కమిషన్కు సహకరించిన వ్యక్తులు, సంఘాలు-ఎవరు? అని ప్రశ్నించుకుంటే వచ్చే జవాబిది—— సాంఘికాభివృద్ధి నిరోధకులు, కుల మతతత్త్వవాదులు కాక సమాజం ఏమవుతుందో, ఎలావుందో అనయినా చూడకుండా కేవలం స్వలాభాలకోసం దయాదాక్షిణ్యాలనర్థించే స్వార్థపరులు తప్ప వీళ్లలో మరెవ్వరూ లేరు.

ఈసాంఘిక, రాజకీయ అభివృద్ధినిరోధకత్వాలపాత్ర దీని కంటేకూడా విశదంగా మరోసందర్భంలో కూడా స్పష్టమయ్యాయి. దీనికి మరోప్రముఖనిదర్శనం సంఘసంస్కరణలపట్ల ప్రస్తుత భారత ప్రభుత్వ వైఖరి. ప్రమాదకరమైన సాంఘిక ఆచారాలని రూపుమాపేందుకు ప్రజాప్రతినిధులుచేసేప్రయత్నాలన్నీ ఈప్రభుత్వావరోధాల మూలంగా ఆగిపోయ్యాయ్. మనసమాజం తగినంతచురుకుగా అభివృద్ధిచెందకపోవటానికీ, మారుతున్నపరిస్థితులకి అనుగుణంగా సర్దుబాటుకాలేకపోడానికీ ముఖ్యకారణం ఈప్రభుత్వావరోధమే. హిందూ మహమ్మదీయ ఆచారసంప్రదాయాలకు 'పిలవనిపేరంటం'గా తనంతతానుగా సంరక్షణాభారం వహించింది బ్రిటిషుప్రభుత్వం. ఈమధ్యనే ప్రజాభద్రతాబిల్లు విషయంలోని చర్చాసందర్భంలో శాసన-సభలోని ప్రభుత్వప్రతినిధి హిందూ మహమ్మదీయ సాంఘిక వ్యవస్థల ఆదర్శాల ఉత్కృష్టతగురించి ప్రశంసిస్తుంటే, సోషలిస్టు భావాల వ్యాప్తిమూలంగారాబోయే ఆపదలను అభివర్ణిస్తోంటే అసెంబ్లీలో అధికారపక్షాన్ని అవలంబించే బ్రిటిషువారు 'శుద్ధి' వాదులలో కలసిపోతున్నారా అనిపించింది. భారతదేశ క్రైస్తవ పరిపాలకులు,హిందూమహమ్మదీయమతాలసంరక్షణాభారాన్ని వహించటం నిజంగానే ఓ విచిత్రసన్నివేశం.

పూర్వం ఈమతాన్ని కొందరు తమస్వతంత్రవాంఛకు ఎక్కువగా మత్తుమందుకింద ఉపయోగించారు. తాముదైవాంశ సంభూతులమని ప్రజల్ని నమ్మించటంకోసం రాజులు, సామ్రాట్టులు, తమ అగ్రవర్ణాలకున్న ప్రత్యేకసౌకర్యాలను భగవంతుడేకల్పించాడని నమ్మించటం కోసం అగ్రవర్ణాలవారూ, ఈమతాన్ని తమ ఇష్టం మేరకు ఉపయోగించుకున్నారు. ప్రజలుపడేబాధలకు మూలకారణం వారు పూర్వజన్మలలో చేసుకున్న పాపమేనని ఈమతసహాయం

తోటే నమ్మించారు. పూర్వకాలపు ఆటవికపద్ధతులకు చిహ్నమైన ఘోషాలనేర్పరచి ఈనాడుకూడా స్త్రీలను పురోగాములు కానివ్వటంలేదు. అగ్రవర్ణాలవారు, తమజీవితాలకి వెలుగు లేకుండా చెయ్యటం కోసం మతాన్ని ఎంతతుచ్ఛంగా ఉపయోగించారో తెల్సుకుని ఈనాడు ప్రచండప్రభంజనంలాఘోషిస్తున్నారు. నియంతృత్వానికి అడ్డుచెప్పకుండా తలవంచి శాస్త్రాలుచేసే విధానాలకి జన్మస్థలం ఈ మతంఅయింది. మనపాలకులు ఈసంగతి తెల్సుకుని, తమపాలనకూడా నియంతృత్వం మీద ఆధారపడి ఉన్నమూలంగా దానినే భారత దేశంలో అత్యంత తేజోవంతంగా చెయ్యాలనుకున్నారు. కాని ఈనాటి వైజ్ఞానిక విప్లవజ్వాలలు, పురాతన సాంప్రదాయాలకు, ఆచారాలకు తగిలితే నియంతృత్వ మూలవిధానాలే కాలి కూలి దానితోపాటు గానే బ్రిటిషుప్రభుత్వపు పునాదిరాళ్లు దద్దరిల్లి చిటిలి ఫెటిలిపడి బంభజ్యమానాలవుతాయి.

ఇండియాలో -ఇండియాలోనే కాదు యావత్ప్రపంచంలోనూ ఈనాడు సాంఘిక, రాజకీయ విషయాలమీద, అత్యున్నతమైన చర్చలు, వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఈచర్చలన్నిటిలోనూ నిగ్గు తేలుతున్న పరస్పర ప్రత్యర్థులైన రెండురకాల భావాలలోనూ ఒకటి-సంస్కరణభావం. అధికారుల, ప్రత్యేకసౌకర్యాలు పొందుతున్నవారి అనుమతితో పరిస్థితిబాగుచేయాలని, అలా బాగుచేయగల మని దీని నమ్మకం. రాజకీయ రంగంలో బ్రిటిష్ వారి అనుమతితో డొమినియన్ హోదా సాధించవచ్చునని దీనికి విశ్వాసంఉంది. ఆర్థిక రంగంలోమాత్రం, పెట్టుబడిదారులనుంచి భూస్వాములనుంచీ-ఇష్టపూర్వకంగానో పాక్షికంగానో లభించే అనుమతితోనే-నెమ్మదిగా అధికారాన్ని హస్తగతం చేసుకోటం అనేదానిమీద ఈవిధానం ఆధారపడింది. ఇక సాంఘికవిషయాల్లో ఈవిధాన ప్రకారం ఈనాడు అగ్ర

స్థానాల్లో ఉన్న వర్గాలస్థానే నెమ్మదిగా సంస్కరణలు చెయ్యాల్సి ఉంటుంది.

విప్లవభావం రెండోది. అతిత్వరితగతిని మార్పులు సాధించటమే దీని ఆదర్శం. ఈనాడు అధికారంలో ఉన్నవాళ్లెవళ్లూకూడా బలవంతంమీద తప్పితే, సౌమ్యంగానూ ఇష్టపూర్వకంగానూ తమ అధికారాన్ని వదులుకుంటారన్న ఆశ దీనికి లేదు. ఈవిషయంలో కూడా అధికారుల ఆమోదం అవసరం. కాని ఈ ఆమోదానికీ వారి ఇష్టాయిష్టాలతో ఏమాత్రం పనిలేదు. ఈఆమోదం కేవలం బలవంతంగా మాత్రమే సాధింపపడుతుంది.

పరస్పరం ప్రత్యర్థులైన ఈభావాలు రెండూ ఈనాడు ప్రాబల్యం కోసం పోరాడుతున్నాయి. ఈరెండిటిలోనూ విజయం దేనిని వరిస్తుంది అనే విషయంలో మనకేమాత్రంకూడా సందేహం అక్కర్లేదు. ఈపరిణామ, విప్లవపద్ధతులు రెండూకూడా ఎక్కువగా ఒకదాని ప్రక్క మరొకటి పనిచేస్తుంటాయి. ప్రతీవిప్లవానికీ ముందొక పరిణామదశ, కొంతసన్నాహం ఉంటాయి. కాని ఈరెంటికి చాలా తేడాఉంది. కాబట్టి ఈరెంటిలోనూ ఏదోఒకదాన్ని కోరుకుని, ఆ కోరుకున్న దాని తరఫున పనిచేయాల్సుంటుంది.

ఈనాడు అధికారం అనుభవిస్తున్న వారి నుంచి హితవాక్యాలతో తర్కంతో ఆ అధికారాన్ని వదులుకొనేటట్లు చెయ్యగలనమ్మకం మీలో ఎవరికైనా ఉంటే నేనుచెప్పేది ఒకటే – చరిత్రపరనం ఫల్ల మీకేంలాభంకలగ లేదని కాని, లేదా ఇటీవలఇండియాలో జరిగిన సంఘటనలని మీరు అంతశ్రద్ధతో పరిశీలించి ఉండిఉండరని చెప్పగల్ను. అధికారాన్ని నెగ్గటం ఎలాగా అన్నదే ప్రస్తుతం మన ముందున్న సమస్య. మనకౌన్సిలులోనూ, అసెంబ్లీలోనూ, ఎంత మెత్తగా, కర్కశంగా, తర్కంతో ఎన్నిఉపన్యసించినా, ఆ ఉపన్యా

లేవీ కూడా ఈఅధికారాన్ని చలింపలేకపోయాయి. పైకి హేతు వాదాలుగానూ, వాదనలుగానూ కల్పించే అధికారప్రతినిధుల మాటలు చాలా వరకూ సహించలేనివిగానూ, అవమానకరంగానూ ఉంటూంటాయి. ఈఅసెంబ్లీ, కౌన్సిళ్ళను కట్టిపెట్టి బయటకిరండి. బజార్లలోనూ పొలాలలోనూ జరుగుతూన్న విశేషాలు ఒక్కసారి పరిశీలించండి. ప్రజలకి ప్రభుత్వానికీ నడుమ ఎన్నిసార్లు సంఘర్షణాలు జరిగినా, ప్రభుత్వం ప్రజల వివాదంతో కాకుండా కాల్పులతోటి తుపాకులతోటి ఎదుర్కొంటూవచ్చింది, కాబట్టి నిజానికి మనం వాదించి జవాబీయవలసింది, ఢీకొట్టాల్సింది, ఆ తుపాకులకొయ్య ముక్కలకే. జీవంలేని కొయ్యశకలాలని. జడాలైన ఉక్కుకడ్డీలని ఏవాదంతో సమాధానపరుస్తాం? ఏతర్కంతో సంతృప్తిపరుస్తాం? అందువల్లే వాటినిమనోపద్ధతిలో ఎదుర్కోవాలి. మనకెదురుగా ఉన్న తుపాకులు, లాఠీలకన్న అమితశక్తివంతమైన అధికారాలతోటే మనం వాటిని ఎదుర్కోవాలి.

శాంతిభద్రతలు సంరక్షించటం ప్రభుత్వధర్మం అంటున్నారు. కాని ఈశాంతిభద్రతలు సంరక్షించేందుకు వారుతీసుకుంటున్న చర్యలు ప్రచండమైన అలజడులకి, అవ్యవస్థలకి ప్రజలహృదయాల్లో స్థావరం కల్పించి గాయాలు ఘోరమరణాలకి దారితీస్తుంటే ఇంకెందుకీశాంతి భద్రతలు? ఎక్కడుంటాయి శాంతిభద్రతలు? శాంతిభద్రతల పేరుతో జరిగే నేరాలు, ఘోరాలు, అపచారాలు, దౌష్ట్యాలూ, దౌర్జన్యాలు ప్రతీభారతీయుడికి తెల్సు. అయినా ఈ శాంతిభద్రతల భావం మనలో కొందర్ని వదిలిపెట్టలేదు. ఇప్పటికీ. అభివృద్ధినిరోధకులకు, నియంతలకి కట్టకడపటిఆయుధం ఈశాంతిభద్రతలు. అధికారంలోఉండి దాన్ని విడిచిపెట్టలేనివాళ్ళకివే ఆఖరిచరణాలు. సువ్యవస్థకి స్వాతంత్ర్యం, కూతురుగాదు-తల్లి-అంటాడు-ప్రౌంచిత త్వ

వేత్త-ప్రోథన్. అందువల్ల స్వాతంత్ర్యం లభించేదాకా శాంతిభద్రతలుండవు.

ఈనాడు సంస్కరణవాదులు మార్పులకోసం చేసే మృదు మధుర గంభీరోపన్యాసాలవల్ల కాని, హృదయాలు కరిగించే విజ్ఞప్తులవల్ల కాని, న్యాయవాదులలా చేసే వాదనలవల్ల కాని లాభం ఏమాత్రంకూడా ఉండదు. ఈ ఉపన్యాసాలకి, మానవులకి ప్రత్యర్థులు లేశమైనా మారరు. కారణం—ఈలాటివాటిమూలంగా తమ ప్రభుత్వానికేనష్టమూ లేదని తెల్సు వారికి. అందుకే హారికార్యక్రమాలని యథాతథంగా కొనసాగించుకుపోతున్నారు. ఈమాటలకి వాళ్ళ అధికారం లొంగిరాదు. వాటికి పునాదులు – తుపాకులు – లాఠీలు ఇంతకన్నా దారుణం – విచారకరమూ అయిన విషయం ఏమిటంటే ఈసంస్కరణవాదులంతా ఏసామాన్యప్రజలకోసం వాదస్తున్నారో ప్రసంగిస్తున్నారో అవి ఆ సామాన్యప్రజలని ఏమాత్రం మెప్పించటం లేదు. వారికి అర్థంకావటంలేదు. వారిని ఉయ్యాల లూగించటంలేదు పోనీ వారికి అర్థంఅయ్యేలా చెప్పటం కోసం వీళ్లు ప్రయత్నించటమూ లేదు. ఈనాటి శక్తియుక్తులన్నికూడా కేవలం స్వార్థంతోకూడిన జనశక్తులను నిద్రపుచ్చటంకోసం నాయకులనడుమ రాజీలు చెయ్యటానికే ఉపయోగపడుతున్నాయి. ప్రజలని మర్చిపోతున్నారు. ఇలాంటప్పుడు ప్రజలు నాయకులపిలుపుల విషయంలో ఉపేక్షించటంలో ఏమీ ఆశ్చర్యంలేదు. మనజాతి శిరం మొండానికి కనిపించనంత దూరంలో ఉంది.

స్వాతంత్ర్యం సంపాదించాలన్నా, గొప్పగొప్ప మార్పులు తీసుకురావాలంటే దారి ఇదికాదు. స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు. మార్పు కావాలని పిలిచేకంఠం విప్లవశంఖం కావాలి. కోట్లాది గళాలనుంచి ఆవిప్లవశంఖ ధ్వనికి ప్రతిధ్వనులవతరించి ఆ ఆరావపుం

జాలు నిరవకాశంగా భూమ్యాకాశాలను ప్రసరిల్ల చేయాలి. అంతే కాని, సరసపుమాటలతో, తీపిప్రసంగాలతో చేసే ఉపన్యాసాలవల్ల కించిత్కూడా లాభంలేదు. మేఘగర్జనకి ప్రతిగర్జనిచ్చే హర్యక్షా ల్లాగ కోట్లాదిగళాలు ప్రతిధ్వనించి మారోగుతుంటే ఆనాడు పూర్వం లాగే తిరిగి ఈ ఇంగ్లాండు తలవంచితీరుతుంది. కాని ఆవిప్లవకంఠం. ఆవేశ, ఆవేదనాపూరితహృదయాంతర్గత సంచలితఘోషగా భయం కరారావపుంజాలు విన్పించినంతవరకూ ఆంగ్లేయుల్ని అధికారంనుంచి దింపగలమని మాత్రం అనుకోకండి-కనీసం కలలోకూడా.

ప్రజలకుసంబంధించి ప్రజలఆర్థికపరిస్థితిని బాగుచేసే ఒకఆద ర్శాన్ని, ఒక కార్యక్రమాన్ని మీరు వారిముందుంచినపుడుమాత్రమే ఆవిప్లవకంఠం మోగుతుంది మనగమ్యం-మనత్యాగాలకు పోరా టానికి అర్థవమైందయినపక్షంలో ఆకంఠం మోగటం ఆరంభిస్తుంది. ఆవిప్లవకంఠ వీణానినాదకారణాలైన తంత్రులమీద వీరకరవాలంతో గీతం ఆలాపింపబడుతుంది. దానివెంటనే కార్యాచరణ తప్పక ప్రారంభం అవుతుంది.

తమ జాతి లక్షణాన్ని బట్టి మిత్రులెవరో, శత్రులెవరో, తెలివి తేటలతో తెలుసుకోండి అని ఓఫ్ తాలుకా ప్రజలకు సలహా ఇచ్చాడు మా రాష్ట్రగవర్నరు. నేను మీ కిచ్చే సలహాకూడా అదే అయితే ఈ మిత్రుల్ని ఎన్నుకోటంలో మీఎన్నిక ఓలా ఉండొచ్చు, నానిర్ణయం మరోలా ఉండొచ్చు. గవర్నర్ అభి ప్రాయం ఇంకోలాఉండొచ్చు. మీ మిత్రులు ఎవరో ఎన్ను కోటంలో దేశంలో ప్రధానశక్తులు ఎవరు? ఏ పార్టీలు ?? ఇండియాకి స్వాతంత్ర్యం రావటంవల్ల ఎవరు లాభిస్తున్నారు ??? బ్రిటిషువారు పాలించటం మూలంగా ఎవరు లాభంగడిస్తున్నారు ???? అనేవి మీరు కూలంకషంగా పరిశీలించాలి. వీటిల్లో మొదటిదేనే కోరుకోండి.

రెండోపక్షాన్ని ఒప్పించాలని కాని- మెప్పించాలనికాని మీ సమయాన్ని నాశనం చేసుకోకండి. అన్నిటికన్నా ముఖ్యంగా భారత ప్రజానీకంతో, కర్షకులతో, పారిశ్రామిక కార్మికులతో - ఏకం అవ్వండి - భుజాలూ భుజాలూ కలపండి. స్వతంత్రభారతదేశం అంటే వారేనని గ్రహించండి. వారిని మనస్సులో పెట్టుకొని ఆలోచించండి. వారి సౌభాగ్య, సంతోషాలను దృష్టిలో పెట్టుకుని ఇండియాని ఎలాదర్శించాలో ఆలోచించండి. మీరుకనక ఈ కార్యక్రమాన్ని చేయగలిగితే, సంస్కరణభావంలోని లోపాలను, ముఖ్యం కాని సంధిబేరాలు తేలికగా పరిష్కరింపబడతాయి. ఆనాడు— నిజమైన స్థితిగతుల జీవనాడి మీహస్తగతం అవుతుంది. కోట్లాది ప్రజల అండదండలతో మీకార్యక్రమం సజీవంగా చైతన్యంతో సాగుతుంది. ప్రజానీకానికి స్వాతంత్ర్యం కావాలనే నినాదాలనడుమ పరస్పర భుజాభుజా ధృత భారత స్వాతంత్ర్యసమరస్యందనం పయనిస్తూంటే ఆ మేరుసమానరథాంగపీడితులై ఈ బ్రిటిష్‌వారివి, తదితరులవి దోపిడీలు అంతమై తీరాలి. అదే ప్రజాళికి నిజమైన స్వాతంత్ర్యం. భారతదేశ స్వాతంత్ర్యం, సాంఘిక ఆర్థిక సమానావస్థలు పునాదిగా ఇండియాయొక్క సాంఘికవ్యవస్థ పునర్నిర్మాణం- ఈ రెండిటితోనూ మిళితమైందే ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం.

ఇండియాయొక్క స్వాతంత్ర్యం మనకు ప్రియమైందే. అయితే మామూలుదై నందిన అవసరాలకేమీలోటు లేనివారికక్కడ కొందరుండొచ్చు. స్వాతంత్ర్యంలేని కారణంగా శారీరకమైన కష్టాలు కొన్ని అనుభవించాల్సొచ్చినాకాని— స్వాతంత్ర్యం అనేది మనస్సుకు సంబంధించింది. కాని ఈ నాటి మనదేశ సాధారణప్రజానీకానికి ఈ నాటి పరిస్థితులలో ఆకలి, జీవితాన్ని పీల్చిపిప్పిచేసే దరిద్రం- ఈ రెండూ ప్రధాన సమస్యలు. వారి స్వాతంత్ర్యానికి ప్రధానం

శారీరకం. మన స్వాతంత్ర్య పోరాటానికి ముఖ్యోద్దేశం—సామాన్య ప్రజానీకానికి తిండి బట్టా అందించటమే. భారత దేశంలో ముఖ్యంగా కన్పించేది దరిద్రం. కాని ఈ దరిద్రం అనేది దేవుడు ఇచ్చిందికాదు. సంఘంలో తప్పించలేని స్థితీకాదు. కేవలం దేశంలోని స్వార్థపరులు, ప్రభుత్వము–ప్రజల కందవలసిన సదుపాయాల వస్తువులమీద అధికారం చెలాయించి వాటిని దాచివేయటమే. కావలసిన సదుపాయాలు, వస్తుజాలం రెండూ దేశంలో ఉన్నాయ్. ఉండేందుకు వీలు ఉన్నది. "దరిద్రానికి కారణం పేదప్రజల సహజమైన అల్పత్వమూ కాదు, త్రాగుడూ కాదు, దైవనిర్ణయాలూ కావు. కారణం—ఇతరులు పేదవారి జేబులు కొట్టెయ్యటమే—" అంటాడు రస్కిన్. దేశసంపదని కొంతమంది తమ అధీనంలో ఉంచుకుని వాటిని అదుపుచేయటంవల్ల చాలామందికి బాధ కల్గించటమే కాకుండా ఆపరిస్థితి మనస్సులమీద అధికారం చెలాయింపజూస్తుంది స్వాతంత్ర వాంఛావిముఖతని ఏర్పరుస్తుంది.

భారత దేశంలోని యువజనోద్యమానికి మీరు నాయకులుగా ఉన్నారు. మీసంఘాన్ని బలిష్టంగానూ, తేజోవంతమయిన దానినిగానూ నిర్మించారు. అయితే ఈ సమాజాలూ, వ్యవస్థలూ, ఆచారాలు ఇవన్నీ ఆదర్శంకోసం వాడుకునే సాధనాలు మాత్రమే. ఉత్తమ, ఉత్తేజకరాలైన భావాలతో వాటి బలంతో ముందుకు సాగినప్పుడే అవి చైతన్యవంతం అవుతాయి. మీ ఆదర్శాలను ఉన్నతంగా తీర్చి దిద్దండి. అల్పమైన రాజీలకోసం దాని అంతస్తును హీనపరచకండి. కోట్లకొద్దీ ప్రజలు రెక్కలు – ముక్కలయేలా చెమటోడ్చి కృషిచేస్తున్న ఆ పొలాలవంక, పరిశ్రమలవంక చూడండి మీ సమస్యల్లాటి సమస్యల్నెదుర్కొనే ప్రజాళిఉన్న దేశాల్ని చూడండి—జాతీయమూర్తులుగా ఉండండి—అతిపురాతనమైన మీ

మాతృభూమి దాస్యవిముక్తి కోసం సంతానం అయిన మీరు కృషి చేయండి——అంతర్జాతీయ పౌరులుగా మారండి——అడ్డుగోడలు—— సమంచితభావాలు, సరిహద్దులూ లేకుండా విశ్వానికి వివిధ దాస్యాల నుండి ముక్తికల్పించండి—ఆ కృషిసల్పే యువజన రిపబ్లిక్ సభ్యులు కండి——వెనకటి కో్రఫెంచి వ్యక్తి, గొప్పగొప్ప పనులు చెయ్యాలంటే మనిషి తాను చనిపోవల్సిన అగత్యం లేదన్నట్లు బ్రతకాలి—అన్నట్లు——మనం ఎవ్వరమూ చావునుండి తప్పించుకోలేము. కాని యువకులు 'మృత్యువు' గూర్చి ఆలోచించరు. వృద్ధులు తమకున్న ఏ స్వల్పమైన సంవత్సరాలకో పనిచేస్తారు——కాని యువకులు రాబోయే తరతరాల కోసం కృషిచేస్తారు

శ్రీ జవహాలాల్ నెహ్రూగారు 4—2—1936 తేదీని లండన్‌లో శ్రీ కారల్ హెత్తెగారి అధ్యక్షతలో బ్రిటిషు వారిచ్చిన ప్రశ్నలకు హుందాగాను నిశ్చలంగా, విజ్ఞానపూరితంగా జవాబులిచ్చారు. అపుడు నెహ్రూ యొక్క సమయస్ఫూర్తికి విజ్ఞానానికి వాక్చాతుర్యానికి పాశ్చాత్యులు విస్మయంతో స్తబ్ధులయ్యారు.

అధ్యక్షా! మిత్రులారా!

ఇపుడు మీ ప్రశ్నలకు సమాధానం చెప్పబోయే ముందు ఓవిషయాన్ని ముఖ్యంగా చెప్పదలచుకున్నాను. అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడిగానిర్ణయింపబడ్డా కాని ఆహోదాలో కాకుండా కేవలం వ్యక్తిగతంగా నా సొంత అభిప్రాయాలను మాత్రమే చెప్పబోతున్నాను. ఇటువంటి సమయాల్లో కాంగ్రెసు అధ్యక్షుడగా మాట్లాడటమనేది కుదరదు. అదీగాక చాలాకాలంగా, కాంగ్రెసు ఉద్యమనాయకులకు, నాతోటివారికి దూరంగా ఉంటున్నమూలంగా

దేశంలో లేని నాకు అక్కడి భావవీచికలు తెల్సుకోటం కష్టం. కాబట్టి ఇప్పుడు కాంగ్రెస్ పక్షాన మాట్లాడడమనేది సాధ్యంకాదు.

సభాధ్యక్షులు తయారుచేసిన ప్రశ్నలు చాలా సమగ్రంగా ఉన్నాయి. వాటికి జవాబులు ఎంతైనా చెప్పవచ్చు – లేదా – అతి సంగ్రహంగా కూడా చెప్పొచ్చు. అయితే నాకు ఇక్కడ ఉన్న సమయం చాలా స్వల్పం కాబట్టి వీలైనంతలో అన్నిటినీ సంగ్రహంగా చెప్పడానికి ప్రయత్నిస్తాను.

ఒకటో ప్రశ్న – "భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం" అనే దానికి అర్థమేమిటో తెలియజేస్తారా?"

ఈప్రశ్నకు శ్రీనెహ్రూ జవాబు –

ఈప్రశ్న కాంగ్రెసు నియమావళికి ఓంప్రథమంలో ఉన్న సూత్రానికి సంబంధించిన ప్రశ్న. అయితే కాంగ్రెసు నియమావళిలో ఉన్న 'సంపూర్ణస్వాతంత్ర్యం' అనేది, రాజకీయ విషయాలకే సంబంధించిందని, ఆర్థికవిషయాలేవీ అందులో చూపబడలేదని నా అభిప్రాయం. కాని ఈమధ్యే కాంగ్రెసుకూడా ఆర్థిక విషయాలలో ఆలోచన ప్రారంభించి, ఆర్థికవిధానాలని ఏర్పరుస్తోంది.

'ఆర్థిక స్వాతంత్ర్యం'లో 'రాజకీయ స్వాతంత్ర్యం' కూడా ఇమిడి ఉంటుందన్న దృష్టిలో మేంకొందరం సూత్రం మాత్రం ఆర్థిక స్వాతంత్ర్యదృష్టితోటే ఎక్కువ యోచిస్తుంటాము. కాంగ్రెసు నియమావళిలో ఉన్న 'సంపూర్ణస్వాతంత్ర్యం అనేమాటికి నిర్వచనం చెప్పాలంటే 'జాతీయస్వాతంత్ర్యం'అని మాత్రమే చెప్పాలి. జాతీయ స్వాతంత్ర్యం అంటే కేవలం దేశీయ వ్యవహారాల్లోనే కాకుండా విదేశాంగ,ఆర్థిక సైనిక మొదలైన ముఖ్య విషయాలన్నిటిలోకూడ స్వాతంత్ర్యం అని అర్థం చెప్పుకోవాలి. ఒక ముక్కలో చెప్పాలంటే ఈ జాతీయస్వాతంత్ర్యం అనేదానికి ఉన్న అర్థాలన్నీ ఈసంపూర్ణ స్వాతంత్ర్యానికూడా వర్తిస్తాయి. భారతదేశం ఏకాకిగా ఉండా

లనే కోరికతోగాని, ఇంగ్లండు మొదలైన విదేశాలతో విడిపోయి ఏవిధమైన సంబంధాలు ఉండకూడదనే భావంతోమాత్రం మేం ఈ మాట అంటంలేదు. బ్రిటిష్‌తోగల సామ్రాజ్యవాద సంబంధాలు తెగతెంపులు చేసుకోవాలన్నదే దీని అర్థం అన్నవిషయం మాత్రం నగ్నసత్యం. అయితే ఇంగ్లండులో సామ్రాజ్యవాదం ఉన్నంతకాలం ఇండియాతో ఏదో సంబంధం ఉండి తీరుతుంది. ఎలాగోఓలాగ భారతదేశంమీద సామ్రాజ్యవాదపు అధికారం చలామణీకావటమే ఆ సంబంధం. క్రమంగా ఈసామ్రాజ్యవాద ప్రభావం, అస్పష్టం అయినా అవ్వచ్చు, లేదా రాజకీయంగా భారతదేశంమీద ఈ సామ్రాజ్యవాద ప్రభావం ఉందన్న విషయం తోచకపోనూవచ్చు. అయినాసరే ఆర్థికంగా అది బలీయంగా జరిగే అవకాశం ఉంది. కాబట్టి సామ్రాజ్యవాద బ్రిటన్ దృష్ట్యాచూస్తే భారతదేశస్వాతంత్ర్యానికి, ఇండియా ఇంగ్లండుల తెగతెంపులే అర్థం అవుతుంది. సామ్రాజ్యవాదంతో ఏవిధమైన సంబంధంలేకుండా ఇండియా బ్రిటన్‌ల మధ్య పరస్పర సన్నిహితత్వం ఉండాలనేది వ్యక్తిగతమైన నా వాంఛ.

ప్రశ్న—సంపూర్ణస్వాతంత్ర్యానికి ముందు సంధి దశలాటి కొంత కాలం ఉండటం మంచిదనే విషయంతో మీరు ఏకీభవిస్తున్నారా? అలాఏకీభవించేపక్షంలో భారతదేశపు చట్టం ఈ విషయంలో ఏదైనా సహాయం చేస్తుందా? అలాచెయ్యకపోతే తీసుకోవలసిన చర్యలేమిటి?

శ్రీ నెహ్రూ సమాధానం:—

ఎప్పుడు ఎటువంటివిధంగా పరిణామదశలలో మార్పువచ్చినా పరిణామదశ సంధికాలంమాత్రం ఉండితీరుతాయి. అయితే ఆర్థికపరిణామాలూ, ఇంకాఏవేవోమార్పులు వాటిమట్టుకవి ముందుకి

పోతున్నా ప్రభుత్వవిధానాలుమాత్రం మారకపోటం తరచూ సంభ విస్తోంది తత్కారణంగా ఒకోసారి బ్రహ్మాండమైన మార్పులు వస్తూఉండటం, వాటిమూలంగా అనుకోనివిధంగా ప్రభుత్వవిధానాలు మారటం జరుగుతూంటుంది. ఆమార్పుల్నే మనం విప్లవాలంటాం. చివరికిలాంటి విప్లవసమయాల్లోకూడా పరిణామదశలుంటాయి. మీా ప్రశ్నకి ప్రభుత్వనిర్మాణపద్ధతికి చాలావరకూ సంబంధం ఉందను కుంటున్నాను. అయితే, అది చాలావిషయాలమీాద బేస్ అయి ఉండ టంమూలాన జవాబీయటం కష్టం. ఈప్రభుత్వనిర్మాణపద్ధతి అనేది ఓకొంతభాగం మామీాద, తక్కిన చాలామట్టుకు బ్రిటిష్ప్రభుత్వం మీాదా, జాతీయ అంతర్జాతీయశక్తులమీాద ఆధారపడిఉంటుంది. బ్రిటన్కూ ఇండియాజనాలికీ మధ్య పరస్పర అంగీకారాలతో కూడు కునిఉన్న ఒప్పందం అనేదంటూ ఉంటే ఆ గమ్యాన్ని చేరుకునేందుకు మధ్యస్థంలో పరిణామదశలు చాలాఉంటాయి అటువంటి లక్ష్యాన్ని అందుకోవాలంటే ఎక్కువసమయం తీసుకుంటుంది. కాని ఆమార్గంలో తప్పక తీసుకుతీరాల్సిన చర్యలు కొన్ని ఉన్నాయి. ఏఒక్కళ్లూకూడా ఒకేసారి హఠాత్పరిణామాన్ని తీసుకురాలేరు అలాకాకుండా పర స్పరం అంగీకారాల ఒప్పందంతో కొన్ని పరిణామాలే కనక తీసుకు రాలేకపోతే ఒక్కసారిగా గందరగోళాలు అల్లర్లు, ఊహించలేని ఫలి తాలతో ఏర్పడతాయి. అయితే ఈ అల్లర్లూ ఇవీ వీటిపరిణామాలు ఫలితాలు ఆర్థికసమస్యమీాదే ఆధారపడి ఉంటాయి. భారతదేశానికి ఆర్థికసమస్యే ప్రధానసమస్యని నాఉద్దేశం. అంచేత ఈఅల్లర్లు వీటి విషయంలో ఏంజరిగినా, ఎలాజరిగినా జరగొచ్చు. మరోముఖ్యమైన సమస్య భూసమస్య భూసమస్య అనేసరికి కేవలంభూమిమీాదే ఆధా రపడిఉన్నవాళ్ల నిరుద్యోగాలు, భూమమీాదబత్తిడిలాటి గొడవలన్నీ క్షేమంటేమేమని ముందుకొస్తాయి. వీటితో భూసమస్యకు అత్యంత

సన్నిహితత్వం కలిగిన పరిశ్రమలసమస్యొకటి సాక్షాత్కరిస్తుంది. భూ సమస్యతోపాటు పారిశ్రామిక సమస్యకూడా వెను వెంటనే పరిష్కరించాలి. ఇవిలాఉండగా మధ్యతరగతిజనులలో నిరుద్యోగం మొదలైనవి ఉన్నాయి. వీటన్నిటినీ ఏకంగా పరిశీలిస్తేతప్ప పరస్పర సంబంధం ఉండదు.

ఈసమస్యలన్నిటినీ పరిశీలించి పరిష్కరించేందుకున్న కారణాలలో ప్రజల ఆర్థికధోరణి దిగజారిపోటం ప్రధానమైంది. పైపరిస్థితులలో రాజకీయవ్యవస్థను మార్చినంతమాత్రంచేత ఈసమస్యలు పరిష్కరింపబడవు. రాజకీయవ్యవస్థ ఏదైనాసరే దానికి మేంపెట్టే పరీక్ష ఒకటే - అది - ఈరాజకీయసంస్థ మాకు తోడ్పడుతుందా? ఈసమస్య భేదనలలో మాకిది ఎంతవరకు సాయంచేస్తుంది?? మాశ్రమలను తగ్గించగలదా???

కాబట్టి పరిణామదశగురించి ఎవరుచెప్పినా ఒకటే చెపుతారు. పరిణామదశతప్పదు. అసలిప్పుడు మేంఉన్నదే పరిణామదశ అయితే ఇదిపరస్పర అంగీకారం ఒప్పందాలప్రకారం జరుగుతుందో లేదా హారాత్పరిణామానికే దారితీస్తుందో చెప్పగలిగింది మాత్రం 'భావి' ఒక్కటే.

ఈదిక్కుకు సంబంధించిన రాజకీయవిషయాల పరిశోధనకు రాజ్యాంగపరిషత్తును ఏర్పర్చటం, సముచితమైన, ప్రజాస్వామ్య విధానం అవుతుందని కాంగ్రెస్ పార్టీ, మరికొన్నివర్గాల సూచన. అంటే ఇండియాప్రజలే ఇండియారాజ్యాంగాన్నేర్పర్చుకోవాలని దీని తాత్పర్యం. రాజ్యాంగవిధానాల్లో పరాయిప్రభుత్వం ఇష్టంవచ్చినట్లు చేస్తూంటే, ఇండియా జనాళి నోరుమూసుకుని కేవలం వాటినిచూస్తూ కూర్చోడాన్ని కాంగ్రెస్ సమ్మతించదు. ఇండియామీద తనప్రాబల్యాన్ని వదులుకోటానికి, బ్రిటిష్ వారు తమంతటతామే ఆలోచించు

కుని, ఇండియారాజ్యాంగాన్ని ఏర్పర్చుకునే అవకాశం ఆప్రజలకే వదిలివేయకపోటం మూలాన ఈప్రతిపాదన ఆచరణసాధ్యంగాను, ఇండియా ప్రజల కోరికలకు ఓమోపాన్నిచ్చే ప్రతిపాదనగాను, లేదు. ఇండియాలో బ్రిటిష్‌ప్రభుత్వం తన అధికారాన్ని ఆపుజేసే నిర్ణయాన్ని తనంతతాను తిసుకున్నా తీసుకోకపోయినా – కాలప్రభావం పరిస్థితులప్రభావం – ఆపని చేయించితీరతాయి. రాజ్యాంగపరిషత్తే ర్పడింది. అంటే క్రమక్రమంగా ఇండియాలో బ్రిటిష్‌అధికారం అణగిపోటమే.

'నాయకులు' అనబడేవారంతా ఓచోటు కూర్చుని రాజ్యాంగాన్ని ఏర్పరచటం రాజ్యాంగపరిషత్తు కాబోదు. దేశంమొత్తం మీాద వయోజనులైన స్త్రీ పురుషులంతా కలసి ఆరాజ్యాంగపరిషత్తును ఎన్నుకోవాలి. ఆవిధంగాచేసినప్పుడు మాత్రమే ప్రజలకు రాజ్యాంగ పరిషత్తులో, సామాన్యప్రజల ఆర్థికసమ్యలను ప్రతిబింభింపచేసేవిధంగా ప్రాతినిధ్యం లభిస్తుంది. ప్రస్తుతం భారతదేశంలో ఉన్న పెద్దచిక్కేమిటంటే మధ్యమ తరగతికన్న కొంచెంఉన్నతస్థానంలో ఉన్నవాళ్లంతా ప్రజల ఆర్థికస్థితిగతుల గురించి ఆలోచించటం మానేసి క్రొత్తరాజ్యాంగంలో రాబోయే అధికారాలూ–పదవులూ వీటిగురించే యోచిస్తున్నారు. ఇలాటిది కొన్ని మతసమస్యలకి కూడా దారితీయొచ్చు. అందువల్ల సాధారణప్రజలుకూడా ఎన్నికల్లో పాల్గొంటే వారికి ఉద్యోగాలూ–పదవుల మీాద ఆసక్తి ఉండనికారణంగా వారిప్రాతిపదికమీాద ఏర్పడ్డ రాజ్యాంగ పరిషత్తు. సాంఘిక, ఆర్థిక సమస్యల గురించె ఆలోచించి తీరుతుంది. దేశానికి ముఖ్యంగాకపోయినా, నడ్డువిగా కనపడే అనేకస్వల్పమయిన చిక్కులు వాటంతటవే వెనకబడిపోతాయి. వాటితోబాటే మతసమస్య.

సంపూర్ణ స్వాతంత్ర్యాశయాన్ని పూర్తిచేసుకోబోయేముందు ఇండియాచట్టం ఏమైనా సాయపడుతుందా ? అని కూడా ప్రశ్నించారు కదూ. రాజ్యాంగానికి సరైన పరీక్షమిటో ఇప్పుడే చెప్పాను. మమ్మల్ని ఎదుర్కొంటున్న సమస్యలే మాకు నిజమైన సమస్యలు. ఆసమస్యల్ని ఛేధించటంలో మాకు సౌలభ్యాన్ని ఇస్తుందా ఇవ్వదా అనేదే రాజ్యాంగానికి ముఖ్యమైన పరీక్ష ఈపరీక్షలో కృతార్థత పొందిందే మంచి రాజ్యాంగమవుతుంది. ఇండియాలోఉన్న ప్రతీఒక్క వర్గమూ కూడా ఇండియాచట్టాన్ని కూలంకష్టంగా పరిశీలించి నిశితంగా విమర్శించాయ్-సూటిగా నిరసించాయి. ఆచట్టాన్ని అంగీకరించేందు కసలు భారతదేశంలో ఎవరున్నారా ? అని నాసందేహం. ఒహవేళ దానిని అంగీకరించేవారుకనక ఎవరైనా ఇండియాలో ఉంటేవారే స్వార్థపరులవర్గంవారైనా అయ్యుండాలి, లేదా, బ్రిటిష్‌ప్రభుత్వం చేసే ప్రతిపనినీ అవివేకంతోనో, లేక అనుభవంకొద్దీ పరిపాటయి పోయినవాళ్లో అయ్యుండాలి. ఈరకంవ్యక్తులెవరో బహుతక్కువ మంది తప్ప భారతదేశంలోని ప్రతీఒక్కరూ ఈచట్టంవిషయంలో తమ ఆక్షేపణాలు తయారుచేశారు. 'ఈచట్టం ఉపకారంచెయ్యక పోతే పోయెగాని మమ్మల్ని ముందుకిసాగనియ్యకుండా మాఅవయ వాలని బంధిస్తోందని' ఇప్పటికా ఇండియాలో ప్రతీతి. ఈచట్టంతో ఇండియాలోఉన్నస్వార్థపరులందరికీ బ్రిటన్‌లోస్థానంలభించింది. దీన్ని బట్టి, ఒక్కవిప్లవంద్వారాతప్ప ఇండియాలో వివిధమైన ఆర్థిక, రాజకీయ, సాంఘికపరిణామాలూ రావడానికి వీలులేదు కనీసం ఈ చట్టాన్ని సంస్కరించే అవకాశంకూడా ఏకోశానా లేదు. మీారంతా అనుకుంటున్నట్లు మాఅభివృధికి తోడయ్యే ప్రజాస్వామిక మార్గాలీ చట్టంలో అసలు లేనేలేవు పైగా ఎప్పుడో కెనడా మొదలైన డొమినియన్లలో స్వపరిపాలనముందున్న చర్యలతో ఈ చట్టాన్ని

పోల్చవద్దు. వాళ్ల సమస్యలు చాలా స్వల్పమైనవి. అక్కడ ఏ చర్య తీసుకున్న అభివృద్ధి జరుగుతుంది. అంతేజరిగింది కూడా. కాని ఈ నాడు భారత దేశం ఎదురుగానున్న సమస్యలు అవి కావు-అలాటివి కావు-అంత తేలికైనవీకావు. అత్యంతకష్టసాధ్యమైన ఆర్థికసమస్యలతో మాపోరాటం అలాగని ఈసమస్యలమీద తీసుకోవలసిన నిర్ణయాల్ని వాయిదా వేసేందుకు అసలువీల్లేదు.

కనీసం ఈఇండియాచట్టాన్ని వృద్ధిచేసే అవకాశాలుకూడా లేవు. బ్రిటిష్ ప్రభుత్వమే ఈచట్టాన్ని మారిస్తే ఏమూ చెప్పలేం. అసలీచట్టంలోమార్పులుచేసేందుకువీలయేవస్తుజాలం లేదు. స్వార్థంతో కరుడుగట్టుకుపోయిన మనుషులు, భారతప్రజల్ని శాశ్వతబంధితులుగా చేసే అవకాశం ఈచట్టంలో ఉంది. ఈచట్టంద్వారా ఆలోచిస్తే భారత దేశానికున్న మార్గాలు రెండేకన్పిస్తున్నాయ్. అవి-ఒకటి- ఇంతే చేశావా భగవంతుడా అని నోరునొక్కుకుని దీన్ని సహించటమో, రెండు-లేదా దీనిని మార్చుకోవాలనేఉద్దేశ్యంతో విప్లవమన్నా లేపడమో తప్ప మరోగతిలేదు. పై కారణాలచేత సంపూర్ణస్వాతంత్ర్యాశయసిద్ధికిపూర్వం పరిణామదశగా ఈఇండియా చట్టం అసలేమాత్రంకూడా ఉపయోగపడదు ఈచట్టక్రింద- ఓట్లు మాత్రం ఇదివరకుకన్నా ఎక్కువమందికే వస్తాయి. కాని ఇదితప్ప చట్టంమొత్తంలో కాగడాపట్టి వెతికినా మరో మంచిలేదు.

3 వ ప్రశ్న — ప్రపంచసమస్యలకీ, భారతదేశసమస్యలకీ ఏమిటిసంబంధం? ఈవిషయంలో నానాజాతిసమితి ఏవిధంగానయినా ఉపకరించగలదా ??

శ్రీ నెహ్రూ సమాధానం —

ప్రస్తుత ప్రపచంలో భారదేశంలో అవనివ్వండి, అమెరికా అవనివ్వండి, చైనా అవనివ్వండి, ఎక్కడైనాసరే మనం ఎదుర్కో-

బోయే ప్రధానసమస్యలు ఒకదానితో ఒకటి సంబంధం కలిగే ఉంటాయి. వీటిలో ఏఒకసమస్య పరిష్కరించాలన్నా తక్కినవాటిని కూడా పరిశీలించి తీరాలి. ప్రపంచంలో విభిన్నాలయినవన్నీ పరస్పర సంబంధాలతో ఒకదానికి మరొకటి ఆధారభూతాలుగా తయారవు తున్నాయి. ప్రపంచంలోని ఏఒక్క భాగంలోనైనా ఎటువంటి పరిస్థితు లేర్పడినా దాని తాలూకు ప్రభావం తక్కిన భాగాలన్నిటి మీదా తప్పక ప్రసరిస్తుంది. ఏ అంతర్జాతీయ యుద్ధమో వచ్చిం దంటేచాలు మొత్తం ప్రపంచ మే గగ్గోలయిపోతుంది. అలాగే ఆర్థిక, విషమపరిస్థితుల్లాటి ఈపెద్దపెద్ద సమస్యాపేటికలు ప్రపంచంలోని ప్రతీ చోట కదలాడతాయి. అందుచేత భారత దేశానికి సంబంధించిన సమస్యలు ఇతర దేశాలతో ముడిపడి ఉన్నాయన్నసంగతి స్పష్టమయి నట్లేగా! భారత దేశంలో ఎటువంటి పరిణామం వచ్చినా, దాని తాలూకు ప్రభావం బ్రిటిషుప్రభుత్వం-వాని అధీనంలో ఉన్న ఇది తర దేశాలమీద ప్రసరించితీరుతుంది. ఈనాటి ప్రపంచ రాజకీయా లలో అతిముఖ్యమైంది బ్రిటిషు సామ్రాజ్యవాదం కాబట్టి దాని మీద తన ప్రభావాన్ని ప్రసరించ గల్గిన ప్రతీసంఘటనా ఇండియాని మరింత తేజోవంతంగా చేస్తుంది. గడచిన ఒకటిన్నర శతాబ్దాల నుండీ బ్రిటిష్ విదేశాంగవిధానం ఇండియా ననుసరించే నడుస్తోంది. నెపోలియన్ సమయంలో భారత దేశం చాలా స్వల్పపాత్రను వహిం చింది. కాని నెపోలియన్ దండయాత్రలు చదివేప్పుడు ఇండియా గురించి మనకసలేమీ కన్పించనే కన్పించదు. కాని ఆనాటి బ్రిటిష్ విదేశాంగ విధానం మీంద ఎక్కువ ప్రభావాన్ని కనబరచింది భారత దేశమే. కావాలంటే మీరు క్రిమియాయుద్ధాన్ని తీసుకోండి, లేదా ఈజిప్టుఆక్రమణ తీసుకోండి. ఎందులో చూసినాసరే, ప్రతీదాని లోనూ కూడా భారత దేశ ప్రభావం అగుపిస్తూనే ఉంది. ఈ

విషయాల్లో బ్రిటిష్ ప్రభుత్వం వహించిన విదేశాంగ విధానలక్ష్యం ఒక్కటే-అది ఇండియాచేరేందుకు ఎన్నిమార్గాలున్నాయో వాట న్నిటినీ కాపాడుకోటం. ఇండియాచేరేందుకు సంబంధించిన మార్గాలు దృష్టిలో పెట్టుకునే, బ్రిటిష్‌వారు-తమ విధానాల్ని ఏర్పరుచు కున్నారు. మీలో చాలామందికి జ్ఞాపకం ఉండే ఉంటుంది. ఇండియా సరిహద్దులనుంచి కాన్‌స్టాంట్‌నోపిల్‌వరకూ కూడా మధ్యప్రాచ్య రాజ్యాన్ని ఏర్పర్చాలని యుద్ధానంతరంకూడా శ్రీ విన్‌స్టన్ చర్చిల్ గారి అభిప్రాయం! కాని అది ఆచరణలోనికి రాలేదు. ఆ ఉద్దేశ్యం ఇప్పుడు మనకి బలేచిత్రంగా అగుపిస్తుంది కాని అనాటికి అంటే యుద్ధానంతరం-ఆ ప్రదేశం అంతా బ్రిటిషువారి అధీనంలో ఉండేది. పర్షియా, మెసపొటేమియా, పాలస్తీనా, అరేబియాలో ఇంకా కొన్నిభాగాలు, అన్నీకూడా బ్రిటిషువారి ఏలుబడిలోనే ఉన్నయ్. దీన్నిబట్టి చూస్తే మధ్యప్రాచ్యరాజ్యాన్ని ఏర్పర్చటం అనేది ఆనాడు మనం ఇప్పు డనుకుంటున్నంత ఆశ్చర్యకరమైంది కాదు. కాని ఆ కార్యం ఫలించకుండా అనేకమైన గొడవలు విఘ్నం కలిగించాయి. ఓవైపుని సోవియట్ యూనియన్, మరోవైపుని పర్షియా టర్కీలలో హఠాత్తుగా అనేక నూతనపరిణామాలు ఏర్పడ్డంలాటివి జరగటంతో ఈ 'మధ్యప్రాచ్య రాజ్య'పు ఆలోచనలు తారుమారయ్యాయి.విమా నాలు రావటంతోనూ, మోటర్‌రవాణా అభివృద్ధితోనూ భూమా ర్గంలో ప్రాధాన్యతరావటంతో ఏలాగైనాసరే భారతదేశానికున్న భూమార్గాన్ని తనచేతుల్లో ఉంచుకోవాలి. అనే దురాశే అసలు ఈ 'మధ్యప్రాచ్యరాజ్య నిర్మాణాలోచనకిపునాది అసలు 'మాసూల్'కు ఇంగ్లండుకు మధ్య ఘర్షణ పెరగటానికి ముఖ్యకారణం 'మాసుల్' భారత దేశానికి చేరే భూమార్గాల్లో అతిముఖ్యమైంది కావటమే.

అంచేత ఇండియా సమస్య ప్రపంచంలో ప్రతివిభాగంమీదా తన ప్రభావాన్ని ప్రసరింపచేస్తుంది. ఇండియాలో ఏం జరిగినాసరే దాని తాలూకు పరిణామాలు ప్రతిచోటా ఏర్పడి తీరతయ్.

ఇక నానాజాతి సమితిగురించి ఆలోచిద్దాం. ఇండియా దృక్పథాన్ని సరైనరీతిలో నానాజాతి సమితిముందు ఉంచగలిగితే, నానాజాతిసమితి ఇండియాకేమైనా సాయం చేస్తుందేమో మరి. కాని ఇప్పటి విధానాలదృష్ట్యా సమితికి ఇండియాకి అసలు ఏవిధమైన సంబంధమూ లేదు. ఏదో నామకః ఇండియాపేరుమీద ఎవళ్లో ఒకళ్ళు సమితిలో పాల్గొనట తప్పితే నిజానికి సమితికీ ఇండియాకి ఏవిధమైన సంబంధమూ లేదు సమితిలో భారతప్రతినిధులుగ చలామణీ అయ్యే వీళ్ళంతా, ఇండియా ప్రజాభిప్రాయవిషయంలో ఏమాత్రంకూడా ప్రాధాన్యాన్ని వహించరు. సూక్ష్మంలో చెప్పుకోవాలి అంటే అసలు సమితిలో భారతప్రతినిధి అనేవాడు లేడు. అక్కడ ఉన్నదల్లా ఆపేరుతో బ్రిటిష్‌ప్రభుత్వానికి మరో అదనపుప్రతినిధి మాత్రమే. ప్రపంచపరిస్థితిని యథాతథంగా నిలబెట్టడమే ప్రధానోద్దేశ్యంగా స్థాపించబడ్డ ప్రపంచసంస్థ—నానాజాతిసమితి. కాని ప్రస్తుతం భారత ప్రజ కోరుకుంటున్నది—ఉన్న పరిస్థితిని మార్చమని. అయినాకాని ఇండియాకి సమితిలో సరియైన ప్రాతినిధ్యం యిస్తే సమితి ఏదైనా చెయ్యగలదనే నా ఊహ. ఒకవేళ సమితిలో ఇండియాకి ప్రాతినిధ్యం ఇచ్చినా, ప్రతినిధులు చెయ్యగలిగిందేమీ ఉండదు. ఎంచేతంటే—మా ప్రతినిధి ఏదైనా ముఖ్యమైన ప్రతిపాదనొకటి చేస్తే అది 'బ్రిటిష్ సామ్రాజ్య అంతరంగవిషయాలలో జోక్యం' అనే ఏకారణమో ఏర్పాటుచేసి మా ప్రతిపాదనవిషయంలో అసలు చర్చకికూడా అవకాశం ఈయకపోవచ్చు.

నాలుగో ప్రశ్న – మతసమస్యలకు ఆర్థిక విధానాలు ఎంత వరకూ కారణాలు కాగలవు?

శ్రీ నెహ్రూ సమాధానం –

మీరీప్రశ్నని చాలా వంకరటింకరగా అడిగారని నా ఊహ. అంటే మతసమస్యకి మూలకారణం ఆర్థికవిధానాలు కావనిమాత్రం స్పష్టం చెయ్యదల్చుకున్నాను. కాని ఈమతసమస్య వెనకాల ఆర్థికవిషయాలజోక్యం ఉండటంమాత్రం ఉంది. ఈ ఆర్థికవిధానాల ప్రభావం తరచూ మతసమస్యమీదకూడా ప్రసరిస్తూ ఉంటుంది. మీరు ముఖ్యంగా గుర్తుపెట్టుకోవాల్సింది ఒకటుంది—అది—(1) మతిసమస్యకు మూలకారణం మతములుమాత్రం కావు. (2) ఈ మతిసమస్యలకు అతిముఖ్యకారణం–రాజకీయకారణాలు. ఈసమస్యకీ మతవిరోధాలకి–కక్షలకి–గల సంబంధం బహుస్వల్పం. ఈ మత ద్వేషాలుండటం ఉన్నాయి–అవి ఎంతవరకూ అంటే–కేవలం ఏవో ఊరేగింపులూ–ఉత్సవాలలో – తగవులదాకానే. అవన్నీ చాలా అరుదు. దేశంలో ఇప్పుడున్న మతపరిస్థితుల్నీ, నమ్మకాల్నీ ఆధారం చేసుకునికొంతవరకూ కల్లోలాలు కలగటం నిజమేఅయినా ఇప్పటి ఈ సమస్యమాత్రం కేవలం మతాలకి సంబంధించింది కాదు. ముఖ్యంగా ఇదిమధ్యతరగతివారిలో కొంచెం ఉన్నతస్థితిలో ఉన్నవాళ్ళతో కూడుకున్న రాజకీయసమస్య జాతీయోద్యమాన్ని నిస్తేజం చెయ్యటానికి బ్రిటిష్‌వారు చేసిన చర్యలు కొంత, ఇండియాకి రాజకీయాధికారం వస్తే దానిలో హోదాలు సంపాదించుకోవాలనే దురాశ కొంతా–ఈసమస్యకి ముఖ్యకారణాలు. ఇంతవరకూ దీన్నిబట్టి ఆలోచించి చూస్తే–ఇదొక ఆర్థికసమస్యనే చెప్పాలి మరి. హిందువులతో కంపేర్ జేస్తే మహమ్మదీయులు పేదవర్గంగా కనబడతారు – భారత దేశంలో సాధారణంగా హిందువులు ఋణదాతలుగానూ, భూస్వాములుగానూ, మహమ్మదీయులు ఋణగ్రహీతలుగానూ, కౌలుదారులుగానూ కన్పిస్తుంటారు. అంటే హిందువులలో గానూ

కన్పిస్తుంటారు. అంటే హిందువులలో కౌలుదారులు లేరని కాదు. ఎక్కువమంది కౌలుదారులు హిందువులే. సాధారణంగా ఘర్షణ అనేది ఋణదాత, ఋణగ్రహీతలనడును, భూస్వామి కౌలుదారులనడుమ జరుగుతుంటుంది. అలాగే జరుగుతున్నాయి. కాని పత్రికలన్నీ ఈనిజాన్ని కప్పిపుచ్చి హిందూమహమ్మదీయుల మతసంఘర్షణగా అతిశయోక్తిగా వర్ణించాయి. మధ్యతరగతికి ఓమెట్టు పైనున్న హిందూమహమ్మదీయులమధ్య పదవులకోసం జరిగిన గొడవలే-ఈసమస్యకు అతిముఖ్యకారణం. ఈసమస్యలతో సామాన్యప్రజకేవిధమైన సంబంధం లేదు. మతసమస్యలవిషయంలో ఉన్న కొన్ని అభ్యర్థనలను పరిశీలిస్తే వాటిలో ఆర్థిక క్లిష్ట పరిస్థితులు గాని, సామాన్యప్రజల ప్రసక్తి కాని అసలేమాత్రమూ కనిపించవు. ఆ అభ్యర్థనలన్నీ కేవలం శాసనసభలలో సీట్లకో. కాకపోతే ఎప్పుడో రాబోయే ఉద్యోగాలకు చెందినవో అయిఉంటున్నాయి. వాటిని సరిగ్గా పరిశీలించిచూస్తే ఈవిషయం ఎవరికైనాసరే అతిసులభంగా తెలుస్తుంది

అయిదోప్రశ్న - వాయవ్యసరిహద్దులోపల సమస్యల్ని పరిష్కరించే విషయంలో మీసలహా ఏమిటి? అలాగే బెంగాల్ విషయంలోకూడా మీ అభిప్రాయం ఏమిటి?

శ్రీ నెహ్రూ సమాధానం -

వాయవ్యసరిహద్దుల్లోని సమస్యలవిషయంలోపరస్పరంసుహృద్భావంతో ఏదోఒకరీతిగా సంధికి దిగటం ఆసమయంలోనే ఆ సమస్యని వీలైనంతలో ఆర్థికసమస్యలరీత్యా పరిష్కరించుకోమని నా సలహా. సరిహద్దుప్రాంతాల ప్రజలకి ఆర్థికరీత్యా చిక్కులెక్కువే. కొండలమీద నివసిస్తూండేవారు. కేవలం ఆర్థికసమస్యలమూలంగానే కొండదిగువకు వచ్చి దోపిడీలు అవీ సాగిస్తుంటారు ఈసరిహద్దు సమస్య ఏమంత క్లిష్టమైందిగా తోచటం లేదు నాకు, మిత్రత్వంతో,

సంస్థైన విధానాన్ననుసరిస్తే అతిసులభంగా ఈసమస్యని పరిష్క-రించవచ్చు. ఇటువంటిది కాకపోయినా దీనితో అనేకమైన పోలిక లున్న ఓగొప్పసమస్య, గతశతాబ్దంలో రష్యాని ఎదుర్కొంది. సరిగ్గా ఇలాటిసమస్యనే అప్పట్లో జార్ ప్రభుత్వానికి సరిహద్దు ప్రజల ద్వారానే ఏర్పడింది. నేనెఱుగున్నంతలో ఈసమస్య విషయంలో వారేమీ ఇంతిగా హడావుడి చెయ్యలేదు. ఇప్పట్లో మనకి కళ్ళకి కట్టినట్లు అగుపిస్తున్న సంగతి ఒక్కటే-అది-బ్రిటిషు ప్రభుత్వపు సరిహద్దువిధానం పూర్తిగా విఫలమయింది. ఇన్నాళ్ళుగా ఈసమస్య గురించి అనేకచర్యలు తీసుకుంటున్నారు. కొంచెం అటూఇటూల్లో ప్రతీయేడాదీ యుద్ధాలు - నెత్తురుటేరులు సృష్టిస్తూనేఉన్నారు. కాని ఇంతవరకూ కూడా ఈసమస్యని సక్రమంగా పరిష్కరించలేక పోయారూ- అంటే- బ్రిటిష్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంలో ఏదో పొరపాటుండుండాలి. జార్ ప్రభుత్వానికేనాడూ ఏర్పడని చిక్కులు ఈనాడు సరిహద్దుప్రజలతో బ్రిటిషుప్రభుత్వానికేర్పడటం ఆశ్చర్యమే. బహుశా జార్ ప్రభుత్వానికిదో పెద్దసమస్య కాలేదు అంటే దానికి ముఖ్యకారణాలు రెండేరెండు - అవి-ఒకటి - ప్రజల సాధారణజీవితాలకి తగినఏర్పాట్లు చేసింది- రెండు- వారికిభూములూ అవీ ఇచ్చి వారి స్థిరనివాసానికి అవకాశాలు కల్పించింది. మీరు మరోలా భావించవద్దు. కేవలం- ఇది నా సూచనమాత్రమే- మరీ ఈ బ్రిటిష్ ప్రభుత్వానికేర్పడినన్ని చిక్కులు జార్ ప్రభుత్వానికెందుకు కలగలేదో మాత్రం నాకు పూర్తిగా తెలియదు. ఏదిఏమైనా— సరిహద్దుప్రజల సంఖ్యా- అతిస్వల్పం, కాబట్టి ఆధికవసతులూ- అవీ ఏర్పాటుచేసి సమస్యని పరిష్కరించటం అతిసులభం. కాని- ఒకటి- మిగిలిన విషయాలన్నిటిలోనూమాత్రంమైత్రినిపాటిం చాలితప్ప- వైషమ్యాలకేమాత్రం కూడా తావివ్వకూడదు. అలా

వైషమ్యాలకిపోయేకదా నిష్ఫలులమవుత! అయితే ఇక్కడ మరో ముఖ్యవిషయం ఉంది. సరిహద్దు ప్రజలంతా మూర్తీభవించిన సాహసమే. ఉన్నామా- చచ్చామా- అనేవిషయాలు వాళ్ళకసలు కలలో కూడా రావు. కాని- తమమీద పరాయివాళ్లెవరైనా అధికారం చెలాయిస్తేమాత్రం సహించరు. అందరుకొండప్రాంతీయుల్లాగే వాళ్లు కూడా స్వేచ్ఛకోసం ప్రాకులాడతారు. వారిని తమ క్రిందివారిని చేసుకోటం బ్రిటిష్‌ప్రభుత్వానికి సాధ్యంకాలేదు. ఎప్పుడైనాఓసారో రెండుసార్లో- బ్రిటిషుప్రభుత్వం వాళ్ళని ఓడిస్తే ఓడించవచ్చేమో గాని వారిని పూర్తిగా తమగుప్పెట్లో పెట్టుకోటంమాత్రం సాధ్యం కాని పని.

మైత్రితో కూడిన కొన్నివిషయాలను గర్వించేందు నాకు వారు చాలాసార్లు గాంధీజీని అక్కడికి ఆహ్వానించారు ఒకటి రెండు సారి అక్కడికి వెళ్లారనే నాకు జ్ఞాపకం. కాని ఆయన అక్కడ్నించి వెంటనే వచ్చేశారు తప్ప సరిహద్దును అతిగమించలేదు. సరిహద్దుకు ఆవల ఈవలప్రాంతాల్లోగాంధీజీకి మంచిపలుకుబడి, గౌరవం ఉన్నాయి. చాలాసార్లు వాళ్ళు ఆహ్వానించినాసరే ప్రభుత్వం అంగీకరించక పోవటంతో ఆయనకి అక్కడికి వెళ్లే అవకాశం కలగలేదు ఈ విషయంలో ఆయనకు ఘర్షణ ఇష్టంలేదు. కాబట్టి ఆయనకి అక్కడ్నించి ఆహ్వానం వచ్చినప్పుడల్లా దాన్ని ప్రభుత్వంవారికి తెలియపరచటం. దానికి ప్రభుత్వం 'అక్కడికి వెళ్ళడానికి వీల్లేద'ని సమాధానం ఇవ్వటం జరుగుతూ వచ్చింది. మహాత్మునిలాగే సరిహద్దు ప్రజలలో మంచి గౌరవం ఉన్న మరోవ్యక్తి అబ్దుల్ గఫర్ ఖాన్ వెనకడుగు వేయని విప్లవకారులయిన పఠానుల్లో అంతటి గౌరవమున్న వ్యక్తిని ఏప్రభుత్వ అధికారమైనా ద్వేషిస్తుంది. అదిసహజం. అదే మన అబ్దుల్ గఫర్ ఖాన్ విషయంలోకూడా జరిగింది ఖాన్‌జీ ప్రస్తుతం

కారాగారంలో ఉన్నారు. కాంగ్రెస్ వ్యవస్థలోని ఉన్నతకార్య వర్గంలో ఆయన సభ్యులన్నసంగతి మీకు తెలిసేఉంటుంది. ఆయనకున్న బలుకుబడి కేవలం సరిహద్దుప్రాంతాల్లోనే కాదు ఇండియా మొత్తంమీద పేరుప్రఖ్యాతులున్న కొద్దిమంది నాయకులలోనూ ఈయనకూడా ఒకరు. ఆ పేరును చూడగానే ఆయన ముస్లిమ్ అన్న సంగతి మీరు కనిపెట్టి ఉంటారు. కాంగ్రెస్ ఉద్యమంలో ఒక ఉచ్చ స్థానంలో ఉన్న ఖాన్ జీ,మహాత్ములు ఇద్దరూకలిసి సరిహద్దుప్రాంతాలకు కనక వెళ్ళినట్లయితే ఇతనరికగా ఏఒక్కడికీ లభ్యంకాని ఘన స్వాగతం ఇస్తారు అక్కడిప్రజలు సరిహద్దు సమస్యగురించి అక్కడి వారితో చర్చిస్తారుకూడా. ఈ సమస్యాపరిష్కారం ఏమంత క్లిష్టమైందని నేననుకోను అంతమాత్రంచేత వాళ్ళిద్దరూ ఆప్రాంతాలకే వెళ్ళి చర్చించినంతమాత్రాన పరిష్కరింపబడుతుందని చెప్పలేను అది జరగనిపని. ఏవేవో చిక్కులు అప్పుడప్పుడు ఉద్భవించినా, వీరి ప్రయాణం మూలంగా అక్కడ స్థిరత్వానికి నాంది పలకవచ్చు. మధ్యమధ్యలో కుక్కగొడుగుల్లా మొలిచే ఈ చిన్న చిన్న సమస్యల్ని ఆర్థికసదుపాయాలతో అంతం చేయొచ్చునని నా ఊహ.

తరవాత బెంగాల్. బెంగాల్లోని టెర్రరిజం, దౌర్జన్యాల గూర్చి పత్రికలలోనూ వాటిలోనూ అసలుని అమాంతం పెద్దదిగా చేసేసి ప్రచారం చేశారు. ఈటెర్రరిజం అనేది గతంలో ఎప్పుడో ఉంది. ఇప్పుడుకూడా చాలాఅరుదుగా ఉందన్న మాటమాత్రం నిజం. అయితే ఇండియాఅంతటి విస్తారమైన దేశంలోని, బెంగాల్ వంటి ఒక పెద్దరాష్ట్రంలో ఏ రెండుమూడేళ్ళకోసారో ఒకటి లేదా రెండుమూడు దౌర్జన్యకాండలు జరిగాయంటే అదేమంత గొప్పవిషయమూ కాదు. ఆశ్చర్యపడాల్సింది అంతకన్నా కాదు. ఇలా అన్నానుగదాఅని వాటిని నేను సమర్థించటంలేదుసుమా! ఈటెర్రరిస్టు

వర్గం బెంగాల్‌లో ఉండేది ప్రస్తుతం నాస్తి నాకు తెలిసున్నంత వరకూ ప్రస్తుతం బెంగాల్‌లో సుశిక్షితమైన టెర్రరిస్టువర్గం ఏమీ లేదు. అంటే ప్రజలకు బలప్రయోగంమీద విశ్వాసంలేదని కాదు నేను చెప్పటం. చాలామంది బలప్రయోగాలమీద, విప్లవాలమీద నమ్మకం కలవారున్నారు. ఆనాడు టెర్రరిస్టువర్గాలలోని కొందరు ఈనాడుకూడా దౌర్జన్యంలేనిదే స్వాతంత్ర్యం రాదనే నమ్ముతున్నారు. కాని అనేకమంది ఆవర్గంనుండి విడిపోయి మహాత్ముని శాంతి ఉద్యమంలో చేరారు ఈ టెర్రరిస్టువర్గాలు ఇవన్నీ జాతీయోద్యమానికి శిశుదశలు. కాని సువిశాలమైన ఈజాతీయోద్యమంలో అలాటి వర్గాలకి ఏమాత్రం తావు లేదు. జాతీయోద్యమ ప్రారంభదశలో చాలాచోట్ల నిరాశా నిస్పృహలు ఆవరించటం, దాంతో యువకులంతా రెచ్చిపోయి ఇటువంటి వర్గాల్ని ఏర్పరచటం మామూలే. కాని ఉద్యమంబలపడి అంతా ఓ ప్రణాళికా సహితంగా ఏర్పడిన తర్వాత ఇక ఇలాటి వర్గాలేవీ నిలబడవు. ఈనాడు ఇండియాలో ఈటెర్రరిజం పూర్తిగా నాశనమైపోయినా, ప్రస్తుతం బ్రిటిషువారు అనుసరిస్తున్న మహాక్రూరమైన నిరంకుశత్వానికి తమ బంధువులో మిత్రులో ఆహూతి అవటంతో రెచ్చిపోయిన ఏ యిద్దరుముగ్గురు పాత టెర్రరిస్టువర్గంవారో-అలా నిరంకుశంగా ప్రవర్తించిన వ్యక్తి మీద కక్షగట్టి ఏదైనా చెయ్యవచ్చు అవన్నీ వ్యక్తిగతమైనవి. పోయిన రెండేళ్లుగా ఈమాదిరి పరిస్థితులు కూడా ఏమీ ఏర్పడ లేదు.

సరే, ఇహదీన్నిలా అట్టేపెట్టండి. ఇక ఆపాత టెర్రరిస్టులందర్నీ పోలీసులు వెంటాడటం మానలేదు. బంధించి జైళ్ళకంపటమూ మానలేదు- ఉరితియ్యటమూ మానలేదు చాలామందిని ఇప్పటికే ఉరితీశారు పోలీసులు. కాని ఇంకా కొంతమంది రహస్యంగా తిరుగు

స్తూనే ఉన్నారు. రెండేళ్ల క్రిందట ఈ టెర్రరిస్టు ఉద్యమంలోని ఓ పెద్ద వ్యక్తిని నేను కల్సుకోటం సంభవించినప్పుడు, ఆయన నాతో-ఈ టెర్రరిస్టు కార్యక్రమాలవల్ల ఏమాత్రంకూడా లాభంలేదన్న సంగతిని నిర్ధారణ చేసుకున్నాను ఇకముందలాంటి విషయాలకెళ్ళటానికి నామనసంగీకరించటంలేదు. నాతోటివారికి కూడా ఎలాగో చెప్పి ఈ టెర్రరిజంకాండని మాన్పించాలని చూస్తున్నాను. కాని ఏం చెయ్యగలను చెప్పండి. పోలీసులు మమ్మల్ని కుక్కలకన్న హీనంగా తరుముతున్నారు. ఇక్కణ్ణుంచి అక్కడికీ అక్కణ్ణుంచి ఇక్కడికీ ఎలాగో రహస్యంగా తప్పించుకుంటూ తిరుగుతున్నాను. దొరికానా ఉరి తప్పదు ఉరిశిక్షకి మాత్రం నేనంగీకరించను. అంతగా ఒకవేళ దొరికిపోయే పరిస్థితేకనక వస్తే కాల్పులుమాత్రం జరిపి తీరతాను'' అన్నారు. సరిగ్గా పోలీసులకు తాము చిక్కేసమయాల్లోమాత్రమే ఈపాటి టెర్రరిస్టులు కాల్పులు జరుపుతున్నారు. వారి ఆలోచన ఒక్కటె -- ఈ ప్రభుత్వానికి దొరికి ఉరిశిక్షనుభవించేకంటె కాల్పులు జరిపి కాల్చుకుని చావటమే మంచిది.

ఇంతకూ నేను చెప్పేదేమిటంటే అసలీ టెర్రరిజం అనే ఉద్యమం ఇప్పుడు బెంగాలులో లేదు. ఎవరైనా ఒకవేళ ఏదైనా దౌర్జన్యకాండకు దిగినా దానికి కారణం టెర్రరిజమాత్రం కాబోదు అలాంటప్పుడు వీటివిషయంలో శాశ్వతంగా ఏదో సైనికశాసనం నిర్మించడం అనేది కేవలం అసందర్భంమాత్రమే అవుతుంది.

తనజీవితంతో తనే చెలగాట మాడుకునేవ్యక్తే టెర్రరిస్టవుతాడు. అతనేదౌర్జన్యకృత్యం చేసినా ఆమరుక్షణమే అతన్ని మృత్యువు ఆహ్వానిస్తుంది. ఈవిషయం తెలిసికూడా టెర్రరిస్టు అపనులే చేస్తున్నాడంటే అతను ప్రాణాలకి తెగించే మనిషని తెలుస్తూనే ఉంది. సాధారణంగా వీళ్లు అంతో ఇంతో విషం దగ్గర పెట్టే

పెట్టుకుంటారు. ఇంతసులభంగా ప్రాణాలు తీసుకోనేందుకు సిద్ధపడే వ్యక్తుల్ని సైనికచర్యల పేరుతో భయపెట్టడం ఎలాచేస్తారో నాకు బోధపడటం లేదు.

శ్రీ కారల్ హెత్తె (సభ అధ్యక్షులు) — శ్రీ నెహ్రూ మన మడిగిన ప్రశ్నలు అన్నిటికీ జవాబులరూపంలో ప్రస్తుత ఇండియా ప్రధానసమస్యలను, వాటిస్వరూప స్వభావాలని కూలంకషంగా విన రించారు. సభ్యుల్లో కాని, ప్రేక్షకుల్లో కాని ఎవరైనా ఏవైనా ప్రశ్నలు అడగదల్చుకున్నవారు అడిగితే ఆయన జవాబిస్తారు

ప్రశ్న - బ్రిటిషువారు భారతదేశాన్నుండి బయటకిరావటం, జపాన్ యుద్ధానికిమార్గం అవుతుందని విమర్శఒకటిఉంది. ఇదివరకల్లా- బ్రిటిష్ వారు తప్పుకుంటే ఇండియాని రష్యా ఆక్రమిస్తుందనేవారు. కాని ప్రస్తుతం జపాన్ ఆక్రమిస్తుంది అని అంటున్నారు. ఈ విషయమై శ్రీ నెహ్రూగారి అభిప్రాయం తెల్సుకోగోర్తున్నాం.

శ్రీ నెహ్రూ సమాధానం -

ఇటువంటి వార్తలు చెప్పుకునేవారందరికీ కూడా భారతదేశా నికి సంబంధించినంతవరకూ ఇప్పటి జపాన్ పరిస్థితి, భావిలో దాని పరిస్థితికాని ఏమాత్రమూకూడా తెలియదనే చెప్పాలి. ఈ ప్రశ్న లకి చాలారకాలైన సమాధానాలు చెప్పగలిగినా ఇలా చెబుతాను. అసలు ఏమార్గంగుండా జపాన్ భారతదేశం వస్తుందని మీఉద్దేశ్యం? భూమార్గంగుండానా, జలమార్గంగుండానా ? చైనానిజయించిన తర్వాత ఇండోచైనామీదికి వస్తుందా లేకపోతే ముందుగానే ఇండియా మీదకి వస్తుందా ??? జలమార్గంగుండా అయితే భారతదేశా న్నుంచి, ఇంగ్లాండ్ చేరేందుకు పట్టేసమయంకన్న, జపాన్ చేరాలంటే ఎక్కువసమయం తీసుకుంటుంది. భూమిద్వారాగాని, ఆకాశంనుంచి గాని ఇంగ్లండ్ నుంచి ఇండియా వెళ్ళేందుకు పట్టేకాలంకన్న, జపాన్

నుండి ఇండియాచేరేందుకు ఎక్కువకాలం పడుతుందన్నసంగతి విస్మ
రించకండి. హిమాలయాలను, మధ్యలోఉన్న ఆఎడారులను అధిగ
మించటం అంటే మాటల్తో అయ్యే పనికాదు. కాబట్టి జపాన్,
చైనాగుండా ఇండియా రావాలంటే సింగపూర్ మీదుగా రావల్సిఉం
టుంది. ఈమధ్యలో దానికి ఈనాడున్న శత్రువర్గాలలో ఏదైనా
సరే ఏకొంచెం నావికాబలంతోనైనా ప్రతిఘటించ వచ్చు వీటన్ని
టినీ నిర్జించి ఒకవేళ జపాన్ ఇండియామీదకి వస్తుందే అనుకోండి
కాని దానికి ముఖ్యమైన సమస్య ఇదికాదు. చైనాను సంపూర్తిగా
ఓడించి తనలో కల్పుకునేదాకా కూడా భారతదేశాన్ని
జయించేవిషయం జపాన్ కల్లోకూడాఊహించదు. చైనానుజయించట
మనేది చాలా జటిలమైన విషయం ఒకవేళ ఉత్తరచైనాలో ఏకొంత
భాగాన్నో వశంచేసుకున్న, దక్షిణంగా మరోకొంత దూరంవరకూ
ఆక్రమించుకున్న చైనాచరిత్ర తెలిసినవారుగాని, ఇప్పటి పరిస్థితులు
పూర్తిగా తెలిసినవాళ్లుగాని జపాన్ చైనాని లోబరుచుకుంటుందని
అనుకోరు చైనా జపాను పాలిట ఓపెద్దగడ్డుసమస్య ఒకవేళ జపాన్
చైనాని జయించినా దానిని పూర్తిగా తన అధీనంలో ఉంచుకునేందు
గ్గాను తనసంపూర్ణశక్తినీ అక్కడే ఉపయోగపరచటం, తద్వారా
తనే సమూలంగా నాశనమవటంతప్పదు ఒకప్రపంచశక్తిగా జపాన్ని
ఎవరైనా పరిశీలిస్తే అది అతిబలిష్ఠంగా అవుపడుతుంది. ప్రస్తుతం
జపాను ప్రాంతీయచర్యలలో ఏఒక్కరూకూడా కలగచేసుకోటం లేదు.
ఉత్తరచైనా, మంచూరియాలలో అది తనిష్టంవచ్చినట్లు చేసుకొని
పోతున్నా ప్రపంచదృక్పథరీత్యా అది హర్షించదగ్గది కాదు. ఈనాడు
జపాను స్థితి-ప్రపంచానికి అతిదూరంలోఉంటున్న-ఏకాకి. దానికిప్రపం
చంలో ఏవిధమైన మిత్రులూ లేరు. దానికోప్రక్కన అమెరికా అం
తటి రాజ్యం ఉన్న దానికీ-జపానుకీ ఏవిధమైన సాన్నిహిత్యమూ లేదు.

దానికి మరో ప్రక్క-ఉన్నది-చైనా. చైనా అత్యంతబలసంపన్నమైన దేశమే అయినా చైనా నాయకులలో కొందరు కపటదేశభక్తులవటంమూలానా ప్రస్తుతం కొంచెం బలహీనంగా ఉన్నమాట వాస్తవమే ఈప్రస్తుత బలహీనత 'చాంగ్ కై షేక్' లాంటి దేశద్రోహులైన నాయకుల దోషాని చైనా దేశానిది మాత్రం కాదు. 'చాంగ్ కై షేక్' పదవీచ్యుతుడైన అనంతరం తిరిగి ఈపరిస్థితులు చక్కబడి దేశం సుసంఘటితం కావచ్చు. అందువల్ల ఏపరిస్థితుల్లోనైనా చైనాను జపాను ఎదుర్కోవలసి ఉంటుంది. అమెరికా, చైనా, రష్యాల్లాంటి బలిష్టమైన దేశాలు మూడు చుట్టూ ఉండగా సుమారు ఇరవై రోజులు ప్రయాణం చేసికాని చేరుకోలేని ఇండియామీద యుద్ధం చెయ్యటానికి సన్నిద్ధం కావటం నాఊహకు అందని సంగతి ఒకవేళ దురాక్రమణే జరిగినా భారత దేశం చేతులు నలుపుకుంటూ కూర్చోదు. తన సంపూర్ణ శక్తియుక్తులతో దురాక్రమణాని ప్రతిఘటించి తీరుతుందన్న విషయాన్ని విస్మరించకండి.

ప్రశ్న — ఇండియాకి, సోవియట్ మూలంగా అతిసన్నిహిత ప్రమాదం ఉన్నదని భారతప్రభుత్వం పేర్కొన్నది. కాని-బ్రిటన్‌తో ఎటువంటి ఒప్పందాలు రాజీలు కాని షరతులుకాని ఏర్పడక ముందే బ్రిటిషుసామ్రాజ్యవాదం ఇండియానుండీ నిష్క్రమించాలి. అంటున్నారు శ్రీనెహ్రూ. వాయవ్యసరిహద్దు ప్రాంతాన్ని చాలా కాలంగా దురాక్రమణలనుంచి బ్రిటిషు సామ్రాజ్యవాదమే రక్షిస్తోంది. అలాంటప్పుడు నిజంగానే ఈసామ్రాజ్యవాదం నిష్క్రమిస్తే వాయవ్య సరిహద్దు ప్రాంతాల గతిఏమిటి? అగ్రరాజ్యాలైన సోవియట్‌రష్యా బ్రిటన్‌లమధ్య పరస్పర అనుమానాలకు ద్వేషాలకు కారణభూతమైన సామ్రాజ్యవాదమే నశించక నశిస్తే భారత దేశ రక్షణపరిస్థితి సంగతేమిటి?

శ్రీ నెహ్రూ సమాధానం -

రష్యా, బ్రిటన్‌ల మధ్యగల పరస్పర వైషమ్యాలు అంతం అయితే సరిహద్దు ప్రాంతాల్లో శాంతి ఏర్పడుతుంది.

ఇక వేళ సోవియట్ దాడిచేస్తే భారత దేశరక్షణపరిస్థితి ఏమిటి? అనే విషయం గురించి యోచిద్దాం.

ప్రశ్న - ఆఫ్ఘనిస్తాన్ మాటేమిటి? అదికూడా ఆలోచించాల్సింది కాదా?

శ్రీ నెహ్రూ జవాబు -

నిజమే. అదికూడా పరిశీలనార్హమైందే. ఆఫ్ఘనిస్తాన్ వెనకబడ్డ దేశం. అందువల్ల దానికెంత సైనికబలం ఉన్నా అది దాని హద్దుల వరకే. అది పూర్తి పర్వతప్రదేశం అవటం మూలాన, అప్రజలు గొప్పవీరులవటం మూలాన దానిమీద యుద్ధానికి వెళ్ళటం కష్టం. కాని అదికనక ఎవరిమీదికైనా దాడిచెయ్యాలంటే మాత్రం - దానంత బలహీన దేశం మరొకటి ఉండబోదు. కాబట్టి దానిగురించి అట్టే ఆలోచించనక్కర్లేదు.

ఇక సోవియట్ గురించి ఆలోచిద్దాం. ప్రస్తుత ప్రపంచంలో రష్యావంటి శాంతియుత దేశం కాని, దురాక్రమణాది దురాలోచనలు కాని లేని దేశం మరొకటి లేదంటే మీరు ఒప్పుకుంటారనుకుంటా రనుకుంటున్నాను. ఈసంగతి బ్రిటిష్ విదేశాంగ శాఖామంత్రి శ్రీ ఈడన్ చెప్పటమేకాకుండా, విదేశాంగ శాఖే ఈవిషయాన్ని బహిరంగంగా అంగీకరించింది.

ప్రశ్న - భారత ప్రభుత్వం ఇలా చెప్పటం లేదు సరికదా పూర్తి వ్యతిరేక భావాన్ని వ్యక్తం చేసింది. ఎందుచేత?

శ్రీ నెహ్రూ జవాబు - ఇండియాకు ముడిసరకులు సరఫరాచేసే శక్తికలిగి ఉన్నందువల్ల బ్రిటన్, జపానులకు భారత దేశం ఎంతైనా అవస

సరం, కాని కావలసిన ముడిసరుకులు అన్నీ ఉన్న సోవియట్‌కు ఇండియా ఏదైనా చిన్న సహాయం చేయగలదేమో. అంచేత రష్యాకు భారతదేశ అవసరం లేదు. పైగా రష్యాకు అనేక సొంతసమస్యలు ఉండటం చేతనూ, ఆర్థికాభివృద్ధిచర్యలలో మునిగిపోయి ఉండటంమూలంగానూ యుద్ధాలకు సాహసించదు. అయినా—ఇండియామీద యుద్ధం అంటే సులభసాధ్యమైనది కాదు. అంటే ఇండియాకి ఒక గొప్పశక్తి ఉందనే ఉద్దేశ్యంతో నేనీమాటలు అంటంలేదు. ఇండియామీద దాడి అనేదే కనక జరిగితే అది అంతర్జాతీయ క్లిష్టసమస్యలకి దారితీస్తుంది ఒకవేళ జపానే కనక ఇండియామీదకు వస్తే, ప్రజలని ఓడించటంతో విజయం పూర్తికాదు. అనేకరంగాల్లో అనేక సమస్యల్ని ఎదుర్కోవాలి. దాంతో తక్కిన విదేశాలుకూడా ఈవివాదాల్లో కలగజేసుకోటం తద్వారా అంతర్జాతీయక్లిష్టపరిస్థితులు ఏర్పడటం జరిగి తీరతాయి. కాబట్టి ప్రస్తుతంలో రష్యావిధానం శాంతియుతంగా ఉండక తప్పదు అనటంలో ఏమీ అనుమానం లేదు. లేకపోతే—తూర్పున జపాన్ తోటి, పశ్చిమంగా జర్మనీతోటి చిక్కులు వస్తాయనైనా భయపడుతుంది రష్యా. అయిరోపాలోని అనేక రాజ్యాలు ఏక్షణాన రష్యా వచ్చి దాడిచేస్తుందోనని భయపడుతూనే ఉన్నాయి. ఆ భయం తోటి యుద్ధసామగ్రి నిర్మాణంలో మునిగిపోయాయి ఇవన్నీ. కాబట్టి రష్యాకు దాడిజరిపే అవకాశం లేదు. వ్యక్తిగతంగా నేను సోవియట్ లాంటి ప్రభుత్వాలనే ఆమోదిస్తాను. ఇండియాకూడా అలాంటి ప్రభుత్వమే రావాలని ఆశిస్తాను కూడా. రష్యా మేమూ పరస్పర సాన్నిహిత్యంతో స్నేహంతో మెలగాలని అనుకుంటున్నాను. ఇండియాప్రభుత్వం సోషలిస్టు అయినా, కాకపోయినా సరిహద్దు రక్షణ విషయంలో తగిన చర్యలుమాత్రం తీసుకునితీరాలి.

ప్రశ్న — ఇంతకీ రక్షణఎవర్నుంచో?

నెహ్రూజీ జవాబు –

'రక్షణ ఎవర్నుంచి?' అనేది అసలు సమస్య కానేకాదు. ఈవిషయంలో విస్తృతమైన చర్యలు తీసుకోకపోవచ్చు కానిసరిహద్దు రక్షణక్రింద కొన్ని చర్యలు తీసుకోటం తప్పదు. వాయవ్య సరిహద్దులో భారతదేశాన్ని–దురాక్రమణల్నుంచిరక్షించటం సులభమే నని నాఉహ. వాయవ్యదిశమీదుగా భారతదేశంమీద అనేక సార్లు దురాక్రమణలు జరిగాయని మీరు చరిత్రలో చదివినా – అందులో చాలామట్టుకు అతిశయోక్తే. అవి ఎప్పుడో రెండు మూడు వేల సంవత్సరాలపూర్వం జరిగినవి. అదైనా దేశంలోని ఆంతరంగిక పరిస్థితులమూలంగానే జయప్రదం అయ్యాయి. వాయవ్యసరిహద్దుల మీదుగా జరిగే దురాక్రమణలను కొద్దిపాటి సైన్యంతో ఆపవచ్చు. దాడులనుంచి దేశాన్ని రక్షించుకునేందుకుగాను ఇండియాలో తగినంత రక్షణబలాన్ని ఏర్పరచాలి. దాడులకు భయపడేదేశమే ఒకనాడు సైనికంగా బలీయమైనదిగా మారుతుంది. నాజీదండయాత్రలకు ఎక్కువ భయపడ్డది ఫ్రాన్సే అయినా–ప్రపంచం మొత్తంమీద అత్యధిక యుద్ధసామగ్రిగల దేశం ఫ్రాన్సే.

ప్రశ్న –ఇండియా పునరుజ్జీవన కృషిలో భారతస్త్రీల పాత్రను – వివరిస్తారా... ..?

నెహ్రూజీ జవాబు :–

పోయిన, 15, 16 సంవత్సరాల్లోనూ జాతీయోద్యమంలో భారతస్త్రీలు ఎనలేని పాత్రవహించారు. 1930 లో ఉప్పుపై వేసిన పన్ను సమస్యలోని శాసనోల్లంఘన ఉద్యమంలో భారతస్త్రీలు వహించినపాత్ర మాకే ఆశ్చర్యాన్ని కలుగజేసింది. పురుషులంతా చెరసాలలకు వెళ్ళిన అనంతరం స్త్రీలు తమంతటతామే ముందుకు వచ్చి–అటువంటి కార్యాల్లో అనుభవం లేకపోయినా– పురుషులు

సహాయం లేకపోయినాసరే-ధైర్యంగా ఆ ఉద్యమాన్ని చేబట్టి పురుషులకన్నా కూడా అతిసమర్థవంతంగా నిర్వహించి భారతమహిళల శక్తిసామర్థ్యాలను యావత్ప్రపంచానికీ తెలియజేసారు పూర్వం వారు ఎన్నో కష్టాల ననుభవించారు. పూర్వమే కాదు ఇప్పుడు కూడా ఇంకా కొన్నికష్టాలని అనుభవిస్తున్నారు. సాంఘికంగానూ, మత విషయకంగాను వారికున్న అనేకఅవరోధాలను తొలగించుకునేందుకు వారుచేసే ప్రయత్నంలో వారి అభివృద్ధి నిరోధకులైన పురుషులతో ఘర్షణ పడాల్సి ఉంటుంది. కాని స్త్రీలు తమ ఈ అడ్డంకులనుండి తప్పుకోకుండా పూర్వాచార శక్తులు ప్రతిబంధకాలవుతున్నాయి. వారి కృషిని వారు నిర్వహించుకుంటుంటే వారిని ఏఒక్కరు కూడా ప్రతిఘటించలేరు. జాతీయోద్యమంలో స్త్రీల పాత్రగురించి మీకందరికీ తెల్సినదే. ఇది తెల్సుకునికూడా ఆర్థికంగానూ, సాంఘికంగానూ స్త్రీని అణచి పెట్టాలనే దురూహ జాతీయవాది అయినవా డెవడికీ కలగదు.

ప్రశ్న -మతసమస్యకి. రాజకీయ ఈర్ష్యాద్వేషాలు, దురాశలూ మాత్రమే ప్రధాన కారణాలని మీరంటున్నారు? కాని జాతీయోద్యమదృష్ట్యా-అదెలా పరిష్కరింప బడుతుందని...?-ఎటువంటిపరిణామాలకి దారి తీస్తుందని-మీరు ఊహిస్తున్నారు !కేంద్రీయమైన జాతీయాదర్శం అన్ని వర్గాలను సమైక్యం చేయగల్గినంత పెద్దదిగా ఉంటుందని మీ అభిప్రాయమా ?

నెహ్రూజీ జవాబు -

కాదు, నా అభిప్రాయం మతసమస్యకి ముఖ్య కారణం రాజకీయమని తప్ప మతకారణాలు లేవనికాదు. మధ్యతరగతిలోని నిరుద్యోగసమస్య ఈమతసమస్యకి కారణభూతమైనంతవరకూ ఆర్థిక

సమస్యగానే భావించవచ్చు. జాతీయభావం, జాతీయవాదధోరణి ఈ సమస్యను పూర్తిగా అణచిపెట్టగల్గినవే అయినా సంపూర్తిగా రూపుమాపటం అనేది మాత్రం జరగలేదు. ఆర్థికసమస్యలూ, సాంఘికసమస్యలూ, బాగా ముందుకు వచ్చినప్పుడు మాత్రమే ప్రజల దృష్టి మతసమస్యనుండి తప్పించటం, మతసమస్యని రూపుమాపటం జరుగుతుంది. మొట్టమొదటిసారిగా 1921 సం॥లో సహాయ నిరాకరణోద్యమం జరిగినప్పుడు ఈ మతసమస్యల నాయకులెవరూ కూడా బయటకు రాలేకపోయారు. ఏదైనా ఒక పెద్ద రాజకీయసమస్య తలెత్తినప్పుడే ఈ మతసమస్యల నాయకులు ముందుకు రావటం జరుగుతోంది. ఇండియాలోని బ్రిటిషుప్రభుత్వం అలాంటివాటినే ముందుకు తోస్తుంటుంది. సామాన్య జనాళికి సంబంధించిన ఆర్థికసమస్యల మీద చర్చలు ఆరంభిస్తే ఈ మతసమస్య వెనక బడుతుంది. ఇండియా చట్టం ఇండియాని ఏడో-లేక-ఎనిమిదో మత విభాగాలుగా విభజించి, ఆర్థిక, సాంఘిక సమస్యల చర్చకు అవకాశమివ్వక పోటం మూలానే, ఆచట్టాన్ని ఆక్షేపిస్తున్నాను !

ప్రశ్న -మతసమస్యలో, కులాల సమస్య ప్రాధాన్యం ఏమిటి ! బ్రాహ్మణ, బ్రాహ్మణేతర సమస్య కందులో తావు లేదా ?

నెహ్రూజీ –

మతసమస్యలో కులాల ప్రసక్తి పెద్దగా ఏమీలేదు. కాని దక్షిణ భారతదేశంలో కులాల సమస్య తీవ్ర విరోధములను సృష్టించింది. అక్కడైనా-ప్రస్తుత పరిస్థితులు నాకంతగా తెలియవుగాని, బ్రాహ్మణ, బ్రాహ్మణేతర సమస్యకంటె, బ్రాహ్మణేతరులకు స్వార్థపర పక్షానికి మధ్య సమస్యగానే ఉంది, వీటన్నిటినీ ఆర్థిక విషయాలుగా మార్చి ఆ దృక్పథంతో చూస్తే, పరిస్థితి సరిగ్గా బోధపడు

తుంది. బ్రాహ్మణ, బ్రాహ్మణేతర సమస్య అంత ప్రధానమైనదిగా నేను అనుకోటం లేదు. కాంగ్రెసులో బ్రాహ్మణేతరులు అనేకమంది ఉన్నా ఈ సమస్య అక్కడ ఉత్పన్నం కాదు. దక్షిణాదిని మాత్రం అక్కడక్కడా ఈసమస్యకు స్థానికంగా కొంత ప్రాధాన్యత ఉన్న మాట వాస్తవమే కానీ. ఈసమస్య- మతసమస్యలలోనికి వస్తుందని నే ననుకోను.

ప్రశ్న -ఆర్థిక పద్ధతుల విషయంలో-పన్నుల విషయంలోఇండియా ఏవిధంగా పురోగమించాలని-మీ అభిప్రాయం?

నెహ్రూజీ -

కేవలం నా స్వంత దృక్పథంతో మాత్రమే చెప్పబోయే నా ఈ వ్యక్తిగతవాంఛ-యావద్భారతానని కోరుతుందని నేను చెప్ప లేను.

ముఖ్యంగా మేముభూసమస్యని దానికి సంబంధించిన నిరుద్యోగ సమస్యని ఎదుర్కోవాలి. పెద్దఎత్తున ఏ-సమిష్టివ్యవసాయమో-సహ కారవ్యవసాయమోఏర్పరిస్తే తప్ప ఈభూసమస్యని పరిష్కరించలేం. అలాచేసినట్లయితే అసహ్యజనకాలైన ఈ చిన్నచిన్న భూసమస్యలు నాశనమయ్యి, ఉత్పత్తి పెరుగుటేకాక ఇంకా అనేక లాభాలు సమ కూరతాయి. కాని దీంతో నిరుద్యోగ సమస్య మాత్రం అంతం కాక పోవచ్చు. నిజానికి శాస్త్రీయ వ్యవసాయాన్ని ప్రవేశపెట్టడంతో-నిరు ద్యోగం మరింత అధికంకావచ్చు. శాస్త్రీయ వ్యవసాయం వల్ల భూములమీద ఇంతమందికి పని ఉండకపోవచ్చు. ప్రజలకు- పని చూపించటం కోసం వారిని పారిశ్రామికాభివృద్ధిలోనికి, కుటీర, భారీ పరిశ్రమలలోనికి మళ్లించాలి. ఇండియాలో ఇప్పుడు సంఘసేవలు అంకురాలా లేవనే చెప్పాలి. పరిశ్రమల అభివృద్ధి భూములు ఈ రెం టిని ఒకటిగానే పథకం ఏర్పాటుచెయ్యాలి. వీటిని విడిగా పరిష్క

రించటం అనేది కుదరదు. ఈసమస్యల పరిష్కారాన్ని లాభం పొంద టమేఉద్దేశ్యం కాకుండా, నిత్యజీవనంలో వాడకం మూల ప్రాతిపది కగా ఉండాలనేదీ నా అభిప్రాయం. అలాకాకుండా లాభంకోసమే కనక ఉత్పత్తి నారంభిస్తే బజార్లు ఈవస్తువులతో నిండిపోడం-వీటిని కొనేందుకు ప్రజలవద్ద ధనం లేకపోవటం తద్వారా వస్తువులు అలాగే ఉండిపోవట-ఉత్పత్తి పెరగటం-ప్రజల కొరతలు తీరక పోవటం జరుగుతుంది.

పరిశ్రమలను-ఉత్పత్తిని పోషలిస్టు ప్రాతిపదికమీద ఏర్పర చాలి. పెద్దఎత్తున-సహకార లేక సమిష్టి వ్యవసాయాలు కావాలీ, యంత్రపరిశ్రమలు అవసరం, అయితే కుటీర పరిశ్రమలు-ఆ పెద్ద పెద్ద యంత్రపరిశ్రమలతో పోటీచేస్తే వృద్ధిలోకి రాలేవు. భారీ పరి శ్రమలతోబాటే ఈ కుటీరపరిశ్రమలు కూడా వృద్ధవడానికిగాను ఇండియాలో-ఇంకా చాలాకాలందాకా-చాలా అవకాశాలున్నా యని అనుకుంటున్నాను. పెట్టుబడిదారీ ప్రాతిపదికమీద కనక ఈ భారీపరిశ్రమలను-అధికం చేయని పక్షంలో-అవి ప్రజలకి కావల్సిన సామాన్యవస్తువులను మాత్రమే ఉత్పత్తిచేస్తాయి. అందువల్ల మన కున్న-శక్తియుక్తులన్నీ కూడా వృథా అవటం ఆగిపోతుంది. వీట న్నిటినీబట్టి చూస్తే మమ్మల్ని ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్క రించుకొనటంలో ముందుప పోగలంకాని, ప్రస్తుతం ఈ పరిస్థితి ఈ విధంగా జరుగుతోందని నాకు అన్పించటంలేదు?

ప్రశ్న - పరిశ్రమలూ, వ్యవసాయం-సోవియట్ వారిలాగే జరిపించా లని మీ ఉద్దేశ్యమా!

నెహ్రూజీ -

వ్యక్తిగతంగా నా వాంఛ అదే కాని ప్రస్తుతానికి నేను ఊహిస్తోన్న దానిలో ఈసోవియట్ తరహా బహుకొద్ది మాత్రమే.

ఏదో ఒక ప్రత్యేక స్థితిలోకి బలవంతంగా ప్రవేశపెట్టడం నా ధ్యేయం కాదు ఇలాటి బలాత్కారాలు జరపడానికి చేయాల్సిన త్యాగం చాలా అధికం. ఇన్ని త్యాగాలు చేసినా రావల్సిన ప్రయోజనం రామూరాదు. అంతేగాక ఈ 'దౌర్జన్యం' అనే పద్ధతి మంచిది కాదు. నాకుతోచిన మార్గంలో వెళ్ళాలన్నదే నా వాంఛ. కాని ఆమార్గంలో నేను ప్రయాణం చెయ్యగలిగిన దూరం బహు స్వల్పమే అవ్వొచ్చు కాని-మార్గం అదే ఇంతవరకూ నేను మీకు చెప్పినవన్నీ వ్యక్తిగతాభిప్రాయలుగా చెప్పానుగాని-ఇండియా తరఫున మాత్రం కాదు

పండిట్‌జీ భారతదేశ తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా 6-9-1946వ సంవత్సర తేదీని రేడియోద్వారా భారతప్రజానీకాన్ని ఆనందసందోహమున ఓలలాడేటట్లు ప్రసంగించారు. ఈ పవిత్ర ప్రసంగంలో భారతదేశ సంపూర్ణస్వాతంత్ర్య కృషి, కలకత్తా విషాదగాధలు, మత సామరస్యము, భవిష్యత్కార్యక్రమాలు, విదేశాల స్నేహసంబంధాలు, ఆసియాఖండాభిమానము మొదలైన విషయాలను సహజ గాంభీర్య చమత్కారాలతో ప్రసంగించారు.

మిత్రులారా! అనుచరులారా! జైహింద్!

నేనూ నాసహచరులూ కలసి ఆరురోజులక్రిందట భారత దేశంలోని ఉన్నతపదవులలో ఆసీనులమయ్యాము. అతిపురాతనమైన ఈ దేశంలో ఒక క్రొత్తప్రభుత్వం ఏర్పడింది మన దేశ సంపూర్ణ స్వాతంత్ర్యానికి ఒక సోపానమయిన దీనిని మనమంతా తాత్కాలిక ప్రభుత్వమని అంటున్నాం.

దేశంలోని, ప్రపంచంలోని వివిధ భాగాల్నుంచిమాకు అశేషమైన అభినందనలు, శుభకాంక్షలు అందాయి. ఇది చరిత్రాత్మక

మైనదైనప్పటికీ ఈసందర్భంలో ఎటువంటి ఉత్సవాలు కూడాజరప కూడదని చెప్పి, ప్రజల సంతోషానికి, ఉత్సాహానికి కించిత్తుఆటంకం కల్పించాం. దానికి కారణం మనమింకా పథమధ్యంలోనే ఉన్నామని గుర్తుకే, మనం సంపూర్తిగా మనగమ్యస్థానాన్ని చేరుకోలేదని ప్రజలు గ్రహించటానికీ మాత్రమే. మనం అనుకున్నంత త్వరగా గమ్యస్థానాన్ని చేరలేకపోవచ్చు. ఇటువంటి సమయాల్లో ఏమాత్రం అశ్రద్ధని ప్రదర్శించినా అవివేకంగా సాగినా మన ఆశయానికే అది గొడ్డలిపెట్టు కావచ్చు.

మనహృదయాలు ప్రస్తుతం కలకత్తా విషాదసంఘటన మూలంగా, మన సహోదరులే పరస్పర వైషమ్యాలుసాధించుకునేందుకు ప్రయత్నించటం మూలంగా బాధాక్రాంతులయ్యాయి. తరతరాలుగా ఎనలేని బాధలకోర్చి, అశేష త్యాగనిరతితో మనం ఆశించి సంపాదించుకున్న ఈస్వాతంత్ర్యం, ఒక పక్షానికీ ఒక మతానికి సంబంధించింది కాదు. ఇది యావద్భారత ప్రజానీకానిది.

జీవితానికి ఓవిలువ, ఓభావాన్ని యిచ్చే ప్రతీవిషయంలోనూ ప్రజలందరికీ సమానావకాశాలనిచ్చే సహకార మంత్రిమండలిని లక్ష్యంలో పెట్టుకొనికూడా ఈ భయవైషమ్యాలు దేనికి ?

మాపట్ల మీరుచూపిన ప్రేమాభిమానాలకు, సహకారానికి, మీకు మా కృతజ్ఞత తెలియజెయ్యాలని తప్పితే, ఏవేవో విధానాలగురించి, భావికార్యక్రమాల గురించికాని చెప్పటానికి కాదు. నా ఈ ప్రసంగం మీ ఆదరాభిమానాలు, సహాయం రాబోయే గడ్డుదినాల్లో మరింత ముఖ్యమవుతాయి మాకు. ఓమిత్రుడు నాకు "ప్రభుత్వనౌకకు తొలినావికులైన మీరు ప్రతిఒక్క జంఝూప్రభంజనాన్ని ఎదుర్కొని విజయలక్ష్మిని చేపడుదురుగాక" అని సందేశం పంపాడు. కాని రాబోయే గాలివానలకు తట్టుకునేవాటిశక్తి మన

నౌకకు ఉంటుందా? అన్నదే సందేహం. మన ప్రభుత్వ నౌక అతిప్రాచీన మైంది, రంధ్రాలుకూడా ఉన్నాయి. పైగా ఇదసలీఈతరానికి సరి పోయేదికాదు. దీన్ని తప్పించి మరో కొంగ్రొత్తనావకి స్థానం ఇయ్యాలి.

కాని, నౌక ఎంతదుర్బలమైనా. నావికుడు నిర్బలుడయినా కోటానుకోట్ల హృదయాలూ, కరయుగళాలు దానికి సాయపడేం దుకు సంసిద్ధంగా ఉన్నాయి. ఆ ఆత్మవిశ్వాసంతోటే భావిని మనం ఎదుర్కోగలం.

అప్పుడే భవిష్యత్తు ఓరూపాన్ని ఏర్పర్చుకుంటోంది. బహు పురాతనం, ప్రియతమమూ అయిన భారతావని కష్టాలలోనూ, వ్యథలలోను త్రోవ వెదుక్కుంటోంది. అనేక సంవత్సరాలుగా సంకుచితంగానూ, చీకటిలోనూ గమ్యం తెలియక తారాట్లాడిన భారత దేశం, సాహసమనే కన్నుల తేజంతో, ఆత్మవిశ్వాసంతో, పట్టుదలతో, తిరిగి యౌవనదశను పొంది, పరిపూర్ణ కాంతిలో అనంత జగత్తును చూస్తూ, పరస్పర వైషమ్యాలూ, కక్షలూ, కుళ్లులతో, కయ్యానికి కాలుదువ్వే ఈలోకానికి తన మిత్రత్వ హస్తాన్ని అంది స్తూంది.

స్వతంత్రమైన భారత దేశపు రాజ్యాంగాన్ని ఏర్పరచేందుకు త్వరలోనే సమావేశం అవబోతున్న మహావిస్తృత ప్రణాళికలో ఒక భాగం- ఈ తాత్కాలిక ప్రభుత్వం. సంపూర్ణ స్వాతంత్ర్యం లభించ బోతోందన్న భావనతోటే ఈప్రభుత్వంలో అడుగుపెట్టాం, దేశీయ, విదేశీయ వ్యవహార సంబంధాలలో మన స్వాతంత్ర్యాన్ని ఆచరణ రూపంలోకి తెచ్చే కృషి చేయాలని, పరిపూర్ణ స్వతంత్ర రాజ్యంగా అంతర్జాతీయ సమావేశాలలో పూర్ణపాత్ర వహిస్తామని, విదేశీయు

లతో సంబంధాలు పెంచుకొని ప్రపంచంలోని శాంతిస్వేచ్ఛల అభి వృద్ధికి పాటుపడాలనీ మనం కోరుకుంటున్నాము

పరస్పర వైషమ్యాలతో పనిచేస్తున్న మురాలని అధికార రాజకీయాలను దూరంగా ఉంచాలి ఎందువల్లనంటే ఒకప్పుడు ఇవే ప్రపంచయుద్ధాలకు దారితీశాయి. కాని ఈనాడు అవి అంతకన్న ఘోర కృత్యాలకే పాల్పడవచ్చు శాంతి, స్వాతంత్ర్యాలు అవిభాజ్యాలని, స్వేచ్ఛ, శాంతులకు ఎక్కడ ఆటంకం కల్గినా మరో ప్రదేశంలోని శాంతి, స్వాతంత్ర్యాలకు ప్రమాదం వాటిల్లి కదనానికి దారితీయగల దనీ మన నమ్మకం. జాతితత్వాన్ని ప్రతిపాదించే 'నాజీయిజం' ఎక్కడఉన్నాసరే దాన్ని పూర్తిగా అణచివేస్తాం. పరులమీద అధి కారంకాని, ఇతరులకన్న 'ప్రత్యేకతలు' కాని మనంకోరం. కాని మనప్రజలకు ప్రతిచోటా ఇతరులతో సమానమైన గౌరవాదరాలు లభించాలి. మనపట్ల ఎటువంటి భేదాన్ని కనపరచినా సహించం.

స్పర్థలు, ద్వేషాలు, అంతర్గత విభేదాలు ఎన్నున్నా కాని పర స్పర సహకారాలతో సాగిపోయే యేప్రపంచం అయితే ఉందో, ఒకవర్గం మరొకవర్గాన్ని దోచుకొని యేప్రపంచం అయితేఉందో, స్వాతంత్ర్య దేశాల ప్రజలు పరస్పరం సహాయం చేసుకునే యే ప్రపంచం అయితేఉందో ఆ ఏకప్రపంచం కోసమే, దాని నిర్మాణం కోసమే స్వతంత్రభారత దేశం కృషి సలుపుతుంది.

ఇంగ్లాండ్‌తో ఇప్పటివరకూ విరోధాలు, ఘర్షణలతో నిండిన సంబంధాన్ని కలిగిఉన్నాం మనం. కాని స్వతంత్రభారత దేశానికి ఇంగ్లాండ్‌తోనూ బ్రిటిష్ కామన్వెల్తుతోను, తత్సంబంధమైన దేశాలతోనూ సహాయయుతాలైన సంబంధాలుంటాయని ఆశిద్దాం.

అంతర్జాతీయ కార్యకలాపాల్లో అమెరికాకు ఓముఖ్యమైన పాత్రను ఏర్పరచింది చరిత్ర. ఆదేశప్రజలకు మన శుభాకాంక్షలు.

అమెరికా తనమీదున్న ఈ ఉత్కృష్టమైన బాధ్యతను యావత్ప్రపంచంలోనూ శాంతిస్వేచ్ఛలు నెలకొల్పడానికి ఉపయోగపరుస్తుందని ఆశిద్దాం. అభ్యుదయ ప్రపంచంలో మరో పెద్దదేశం సోవియట్. సోవియట్ ప్రజలకు కూడా మన శుభాకాంక్షలు. వీరు మన పొరుగువారవటంమూలాన వారితో కలసి మనం చేయాల్సినవి, మన మిరువురం కల్సిచేయాల్సినవి చాలా ఉన్నాయ్.

మనం ఆసియావాసులమయిన కారణంగా ఇతరులకన్నా కూడా ఆసియా ప్రజలు మనకు బాగా దగ్గర. జాగ్రఫీప్రకారం ఆగ్నేయ, దక్షిణ, పశ్చిమ ఆసియాలకు భారతదేశం సరిగ్గా మధ్యలో ఉంది. పూర్వకాలంలో మనసంస్కృతి ఆదేశాలకు తరలివెళ్ళి అక్కడ విహరించింది. ఆ దేశవాసులీదేశానికొచ్చారు. ఆ సంబంధబాంధవ్యాలు తిరిగి పూర్వోక్తంగా సాగింపబడుతున్నాయ్. స్వేచ్ఛాదేశాలైన భారతదేశం, ఆగ్నేయఆసియా, ఆఫ్ఘనిస్థాన్, ఇరాక్, అరబ్ దేశాలమధ్య పరస్పర సహకార,సన్నిహితత్వాలు ఏర్పరిచేందుకు మనం దృఢనిశ్చయులం కావాలి. ఇండోనిసియా ప్రజలు తమ స్వాతంత్ర్యంకోసం సలిపిన పోరాటాన్ని పురస్కరించుకుని వారికి కూడా మన శుభాభినందనలు అందజేస్తున్నాం.

పూర్వకాలంనుంచీ మనకు మిత్రరాజ్యమూ, మన పొరుగు రాజ్యాలలో బలవత్తరమయినదీ చైనా. ఇప్పట్లో అది ఎదుర్కొంటున్న సమస్యలు విడిపోయి సమైక్య ప్రజాస్వామిక చైనా అవతరించి ప్రపంచ శాంతిని అభివృద్ధి చేయటానికి కృషి చేస్తుందని ఆశిద్దాం.

ఇకముందు మనం అనుసరించబోయే విధానాలు ఏమిటి! అనేవిషయం నేనింతవరకూ ఏమీ చెప్పలేను. అసలు చెప్పాలనుకోటంలేదు కూడా. కాని ఇంతకాలంగా మనం ఏ ఆశయాలకోసం అయితే కృషిసల్పామో వాటికి అనుగుణమైన విధానాన్నే మనం

అవలంబించాలి. మన దేశ పరిపాలకులు సామాన్యమానవుణ్ణి విస్మరించారు. అటువంటి సామాన్యమానవునకు తగిన సౌకర్యాలేర్పరచటం అతని జీవన ప్రమాణాన్ని పెంచి, అతని శ్రేయస్సుకు పునాదివేయటమే మన లక్ష్యం. అసమానత. అస్పృశ్యతలమీద పోరాటాన్ని సాగిస్తాం. వెనుకబడ్డ వారికి సహాయంకోసం ప్రయత్నిస్తాం. ప్రస్తుతం కోట్లకొద్దీ ప్రజలు తింటానికి తిండి, కట్ట బట్ట, ఉండ ఇల్లు లేక కరువు సమయాల్లోకన్నా హీనంగా బాధపడుతున్నారు అయినప్పటికీ ఆహారధాన్యాలు పంపి ఇతర దేశాలు చేసే సహాయంతో ఈ తక్షణ అవసరాలని గట్టెక్కిస్తామని ఆశిద్దాం.

ఇలాగే ప్రస్తుతం దేశంలో ఉన్న మరో తక్షణసమస్య అనైక్యత. ఎంతోకాలంగా మనం కలలుగని నిర్మించుకోబోతున్న భారత స్వాతంత్ర్య భవనాన్ని అనుమానాలు, పరస్పరమైన విరోధాలు అనే పునాదులమీద నిర్మించలేం. రాజకీయ పరిణామాలు ఏవిధంగా మారినాసరే మనమంతా కలిసికట్టుగా ఉండాలి.

భారతదేశ స్వాతంత్ర్యరథం జడత్వానికి స్వస్తి చెప్పింది. ఈ నవభారత స్వతంత్రస్యందనం ప్రయాణం ప్రారంభించింది. ఇంతవరకూ మనం కేవలం ప్రేక్షకులుగా, పరులచేతి కీలుబొమ్మలుగా చాలాకాలంగా గడిపాం. కాని ఈనాడు మనజనాళి స్వతంత్రంగా ముందుకు సాగుతున్నారు. తమకు నచ్చినచరిత్రను తామే సృష్టించుకోబోతున్నారు. ఈ మహోత్కృష్టమైన ఉద్యమంలో మనం కూడా చేతులుకలపి, మనకందరికి సర్వకారణమైన దానినిగా, శాంతి, అహింసావిధానాలలో యావత్ప్రపంచానికే అగ్రగామిగా మన మాతృభూమిని తీర్చిదిద్దుకుందాం. ఈ కార్యరంగంలో ప్రతివారు పాల్గొనవచ్చు. అందరికోసం ద్వారాలు తెరుచుకునే ఉన్నాయ్. అందరికీ స్వాగతం అదిగో! చరిత్ర మనల్ని ఆహ్వానిస్తోంది. పదండి

ముందుకు-కలసికట్టుగా - ఒక్కటిగా-సహచరులంగా ముందడుగు వేద్దాం. అంతాకలిసి విజయలక్ష్మిని చేబట్టటమో, లేక చరిత్రలోని అగాధాల్లోపడి అంతమయిపోటమో ఏదోఒకటి జరగాలి. అందుకే, ఎవరు గెలుస్తారు, ఎవరు ఓడిపోతారన్న ప్రశ్నలు వదిలేయండి. నెగ్గామా అంతా నెగ్గుతాం, లేదా, అంతా ఓడిపోతాం. కాని మనకి 'ఓటమి' అనేదే లేదు-మనమెప్పుడూ భవిష్యత్తులోకి చూసుకు పోతాం- జయలక్ష్మి స్వాతంత్ర్యం సలభైకోట్లుభారతీయుల స్వేచ్ఛా శ్రేయస్సులవద్దకు-చేరితీరతాం. జై హింద్!

కలకత్తాలో జరిగిన మతకలహాల అలజడిని తెల్సుకోవాలని 1949, జూలై నెలలో భారతప్రధాని కలకత్తా వెళ్ళినప్పుడు, బ్రహ్మాండమైన బహిరంగసభలో, యువకుల దౌర్జన్యాలూ,ప్రజల సహనము, కమ్యూనిస్టుల ఉపద్రవాలు, ప్రజల కర్తవ్యము. పౌర స్వాతంత్ర్యము, ప్రభుత్వము ప్రజలయొక్క బాధ్యతలు గూర్చి ప్రజారంజకంగా ప్రసంగించారు ప్రధానిజవహర్లాల్ గారు.

''ఇక్కడి పరిస్థితులను పరిశీలించి సరిదిద్దడానికితప్ప, ప్రభుత్వాన్ని వారికార్యాలని సమర్థించటానికిమాత్రం నేను ఇక్కడికి రాలేదు. చాలామంది నాకు ప్రభుత్వచర్యలగురించి, కాంగ్రెస్ గురించి ఫిర్యాదులు చేశారు. ఈనాడు బెంగాలుకాంగ్రెసు విభజింపబడి పదవీవ్యామోహంలో పడిపోయింది

ఇదివరలో అనేక కష్టసమయాల్లో కాంగ్రెస్ ప్రజలకు అండగా నిలబడి ఒక గౌరవస్థానాన్ని సంపాదించుకుంది. ఏ ప్రజాసేవ చేసి కాంగ్రెస్ ఉన్నత స్థానాన్ని చేరగలిగిందో, ఆ ప్రజాసేవనే మానిననాడు అది పతనమైపోతుంది. జనదృష్టిలో నీచమైపోతుంది.

తాతలనాడు నేతులు తాగాం మూతులు వాసన చూడండనే పూర్వ కాలపు గొప్పలతో ఏ సంస్థా నిలబడలేదు. ప్రజల ప్రత్యక్ష పరోక్ష దైనిక సమస్యలు, కష్టాలు తొలగించాలి. అంతేతప్ప ప్రజలకు దూర మయితే కాంగ్రెస్ ప్రభుత్వాలు పనిచేయలేవు.

మరోవిషయం అవినీతి. దేశంలో అవినీతి విలయతాండవం చేస్తోందన్న సంగతి నాకు తెలుసు. అయితే ఈ అవినీతిని కేవలం అధికారుల నెత్తిని రుద్దలేం. సంఘంలో కూడ అవినీతి ఉంది. ఈ అవి నీతికి మూలకారణం యుద్ధం. స్వాతంత్ర్యయుద్ధంలో పాల్గొన్న మన నాయకులంతా చెఱసాలల్లో ఉన్నప్పుడు దుర్మార్గులయిన వర్తకులు, లోభులు ఏకమై ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పిచేసి డబ్బు సంపాదించారు. అందువల్లే లక్షల కొద్దీ ప్రజలు తినడానికితిండి లేక ఆకలితో మలమల మాడి మరీ మరణించారు. కరువుకాటకాలు కలకత్తాలో విలయ తాండవం చేస్తున్నా, వీధులలో స్త్రీలు, వృద్ధులు, బాలురు ఎంతో మంది దారుణ మరణానికి గురిఅవుతున్నా, ఆధనవంతుల హృదయాలు కనీసం చలించనయినా లేదు. జైళ్ళనుండి విడుదలకాగానే ఈ దుర్మార్గులందర్నీ ఉరితీయాలన్నాను. ఆవిషయం నాకింకా గుర్తుంది. సంఘంలో అవినీతిని నాశనం చేయటానికి ప్రభుత్వం తీర్మానించింది. కాని ఇది కేవలం ప్రభుత్వ తీర్మానంతో అయ్యేపనికాదు. సమాజం లోని అవినీతి, పక్షపాతం, దొంగవ్యాపారం, లాభాలదోపిడీలు అంతమొందించాలంటే ప్రజలు, ప్రభుత్వంతో పరిపూర్ణంగా సహక రించాలి.

ఈమధ్యనే కలకత్తాలో పోలీసుకాల్పులు జరిగాయి. ఆకాల్పు లలో ఎంతోమంది తమ ప్రాణాలు కోల్పోయారు. కాని ఈ పోలీసు కాల్పులు ఎంత అసహ్యమైనవో, వాటికి కారణభూతమైన సంఘ విద్రోహుల చర్యలు అంతకి రెండింతలు అసహ్యకరాలు. ఇటువంటి

ఘోరాలనుంచి సమాజాన్ని రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంతో బాటు ప్రజలకికూడా సమానమే.

బెంగాలు కమ్యూనిస్టులు బాంబులు ప్రదానకాలు ఉపయోగించి అరాచకం ఏర్పరచడానికి నిశ్చయించారు. కాని ఇంతటి మహానగరంలో ఓకొద్దిమంది కమ్యూనిస్టులు ఈ కార్యక్రమాలెలా కొనసాగిస్తున్నారో, వాళ్లు వచ్చి ట్రాములు, బస్సులఆపుచు దిగి పొమ్మని అడిగి వాటిని దగ్ధం చేస్తుంటె ప్రజలూతా వాళ్ళ చర్యలకెందుకు ఎదురు చెప్పటంలేదో నాకర్థంకావటం లేదు. ఇలాగే ఇది మరికొంతకాలం సాగితే ప్రజాజీవనమే స్తంభిస్తుంది. ఈ ఆపదని తొలగించటానికి పోలీసులు. సైనికులతో బాటు ప్రజలుకూడా తోడైతేనే శాంతి భద్రతల స్థాపన జరుగుతుంది.

భారత కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు సిద్ధాంతాలకు వ్యతిరేకులు. దోపిడీలు-దహనాలతో కమ్యూనిస్టువ్యవస్థ నెలకొల్పటమే వారి ధ్యేయమైతే అది అసంభవం అవుతుంది. ఈ కమ్యూనిస్టులు ప్రస్తుతం కొనసాగిస్తున్న ఈ కార్యక్రమాలని మరికొంతకాలం సాగనిచ్చినట్లయితే దేశం మొత్తం నాశనమయిపోతుంది. ప్రభుత్వం మీాద ప్రజలకీ న్యాయమైన అక్షేపణలే ఉండొచ్చు. కాని ఇలాటి దుర్మార్గాలతో దేశనాశనాన్ని ప్రజలు ఉపేక్షించకూడదు.

గడచిన ముప్ఫయి సంవత్సరాలుగా మనం మహాత్మాగాంధీ సారథ్యంలో మన శత్రువుతో తీవ్రమైన యుద్ధం సాగించాం. మనం సాగించిన ఆ స్వతంత్రసమరం ఉదాత్తమైంది. మహాత్ముని అహింసా సందేశంతో ముందుకి సాగింది. దేశవిదేశాల మన్ననలందుకుంది. ఆవిధంగా అహింసతో అంతటి శత్రువునోడించి స్వాతంత్ర్యం పొందిన మనం కేవలం బాంబులు, ప్రదానకాలూ, దొంగతనాలు-దోపిడీలు,

దహనాలు రాజకీయ సాధనాలుగా మన సమస్యల్ని హింసతో పరిష్కరించుకోవటం సమంజసం కాదు.

తమ లక్ష్యమే గొప్పదనీ, ఆహింసాపద్ధతితోనే ప్రభుత్వాన్ని పడగొట్టగలమని వారనుకుంటే అది వెర్రితనమే అవుతుంది. ఇలాంటి కార్యక్రమాలే ఇక ముందు కూడా కొనసాగితే మిలటరీపాలన తథ్యం. తద్వారా ఫాసిజమూ, నాజీజమూ, హిట్లరిజమూ తిరిగి మొలకెత్తుతాయి. ఓసారి జర్మనీలో ఇలాగే సోషల్ డెమోక్రాటీలకు, కమ్యూనిస్టులకూ జరిగిన సంఘర్షణ ఫలితంగానే అక్కడ నాజీజం బలపడింది.

ఇక ప్రజలజీవనప్రమాణం. ప్రజల జీవనప్రమాణం పెంచాలంటే ఉత్పత్తిని అధికం చెయ్యాలి. అలాచేస్తే సంపద అభివృద్ధి చెందుతుంది. దేశీయ సంపద వృద్ధయితే ప్రజల సంపద వృద్ధవుతుంది. ఈ రీతిగా నిరుద్యోగం మొదలయిన వాటిని తప్పించి ప్రజా జీవన ప్రమాణం పెంచాలంటే పరిశ్రమలూ-ఉత్పత్తీ అధికం చెయ్యాలి. ఈ అధికం చెయ్యటం అనేది కేవలం నినాదాలవల్ల పూర్తయేది కాదు. ఈ శుద్ధ కేకలు మొదలైనవి కార్యకలాపాలకి అడ్డుతగలటమే కాకుండా లేనిపోని హడావిడులు తెస్తాయి. జాతీయ వికాసానికి భంగం కల్గిస్తాయి. తద్వారా ఉత్పత్తికి అడ్డంకులు కల్పించి దేశంలో అల్లకల్లోలం లేవదీయాలనుకున్నారు భారత కమ్యూనిస్టులు. ప్రజలకి బాధలు హెచ్చితే వారిలో అసంతృప్తి పెరుగుతుంది. దాన్ని ఆసరాగా తీసుకుని వారు మరింత పటిష్టత సంపాయించుకుంటారు. వారి పక్షాన్ని అనేకులు అవలంబిస్తారు. ఈ అరాచకాన్ని మరింత హెచ్చుస్థాయిలో జరిపే అవకాశాలేర్పడతాయి. అందువల్లే వారు దేశంలో అశాంతి కల్పించటానికి పూనుకున్నారు. ఈ ఆపదని దృష్టిలోపెట్టుకుని ప్రజలు అప్రమత్తులుగా ఉండాలి.''

అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ ఆహ్వానంపై జవహర్ లాల్‌గారు 1949 సం॥ అక్టోబరు, నవంబరు మాసాలలో అమెరికాలో పర్యటించారు. ఆసందర్భంలో అమెరికా ఉభయశాసనసభలలోనూ నెహ్రూజీ ఉపన్యసించారు. దీనిలో విశ్వమానవకోటి కళ్యాణాన్ని కాంక్షిస్తూ ప్రపంచ శాంతిని కోరుతూ వసుధైక కుటుంబం కావాలనివాంచిస్తూ అమెరికా,భారతదేశాల స్వాతంత్ర్య సమరాలను పోలుస్తూ, అమెరికా సహాయసహకారాలర్థిస్తూ, భారతదేశ విదేశాంగ విధానాన్ని విశదీకరిస్తూ అలీన విధాన ప్రాతినిధ్యాన్ని ప్రధాని ఈ ప్రసంగంలో అభివర్ణించారు.

"ఈ పార్లమెంటుసభలో ఉపన్యసించే అవకాశం ఇచ్చిన మీకందరికీ నాకృతజ్ఞతలు నిజంగానే ఇది నాకో గౌరవమనుకుంటున్నాను

మానవకోటి హృదయాల అభ్యుదయాలనిత్యం ఊహించగల్గుతున్న అమెరికా సంయుక్త ప్రజారాజ్యానికి మీరంతా ప్రతినిధులు మీరు చేసిన గొప్పగొప్ప కార్యాలనుగురించి తెల్సుకోటం కోసమూ, మా దేశప్రజల తరపున అభినందించటం కోసమే నేనిక్కడకి వచ్చాను. ఉభయరాజ్యాల ప్రజలనడుమా సామరస్యం పెంపొందించటం. మన ఇరువురి పరస్పర సంబంధాల్ని మరింత పటిష్టం చెయ్యటమే నా రాకలోని ప్రధానోద్దేశం. నిజానికి మన రక్తసంబంధాలకన్నా కూడా, కనుపించని ఈ బంధాలే దట్టంగా పెనవేసుకుంటాయి.

మొన్న అధ్యక్షుడు ప్రసంగిస్తూ అభిగుంభనంగా నేను అమెరికాని కనిపెట్టడానికి వచ్చానన్నారు. అతిదూరప్రదేశమైన మా దేశానికికూడా మీఅమెరికాసంయుక్తరాష్ట్రాలు బాగా తెలుసు.

స్వాతంత్ర్య సముపార్జనకోసం అనుసరించిన విధానం ఒకటే – అది ప్రజావిప్లవం. మీలాగే మేం కూడా ప్రజాప్రభుత్వాన్ని స్వతంత్రంగా రాష్ట్రసమాఖ్యగా ఏర్పరుస్తున్నాం. ఇక్కడిలాగే మా దేశం వంటి రాజ్యాలలో కేంద్ర ప్రభుత్వాధికారానికీ రాష్ట్రత్వాధికారానికీ, సమప్రమాణం అతిసునిశితంగా నిర్ధారణ కావాల్సి ఉంది. స్వాతంత్ర్యం, సమానత్వం, అభ్యుదయం కోసం అవసరమయిన హక్కులన్నిటినీ మా రాజ్యాంగచట్టంలో నిర్వహించి, పాలనా సంస్థలలో, ప్రజాహృదయాలలో, ప్రజాస్వామ్యభావానికి వేరునాటిన మేము స్వతంత్ర రాజ్యమండలిలో స్థానాన్ని స్వీకరిస్తున్నాం.

స్వాతంత్ర్యాన్ని సాధించాం. కాని పరివర్తన మిగిలింది. అదింకా అసంపూర్ణంగానే ఉంది. కొనసాగుతూనే ఉంది. ఆర్థికంగా లభ్యమయ్యే జీవితసుఖాలు లేకపోతే ఈరాజ్యాంగ స్వాతంత్ర్యం ప్రజలకే అసంతృప్తిని కలిగిస్తుంది. కాబట్టి ప్రజల జీవితాల సౌఖ్య ప్రమాణాన్ని పెంచాలి. మాకు వ్యవసాయం. అమరకపు విధానాలు గొప్పసమస్యలు వీటిని సరిదిద్దుకున్నాం సామంతుల కాలంనాటి పద్ధతుల్ని తప్పించి, శ్రమకుడికే ఫలసాయం లభించే హక్కులు స్థిరపరుస్తున్నాము. వ్యవసాయమే మా దేశపు ముఖ్యవృత్తి. కాబట్టి సామాన్య ప్రజల క్షేమానికి ఈ సంస్కరణ అవసరం. ఈ నాటి అనేక రాజ్యాలలోని సంక్షోభాలకి కారణం ఈ వ్యవసాయదారుల అసంతృప్తే.

ప్రపంచంలో పారిశ్రామికంగా ముందడుగు వేసిన దేశాలలో ఇండియా ఏడోదిగానో, ఎనిమిదోదిగానో, తేలింది. అంతమాత్రం చేత భారతీయులలో చాలామంది అనుభవిస్తూన్న దారిద్ర్యాన్ని ఇలాటి నీతులతో కప్పిపుచ్చలేం. ఈస్థితి రూపుమాయాలంటే ఉత్పత్తి, విద్య, ఆరోగ్యం అభివృద్ధి చెందాలి. మాకున్న మొట్ట

మొదటి సమస్య. కర్తవ్యం కూడా ఇదే. స్వయంకృషి ఒకటే దీనికి ఉపాయం. అది మాకు తెల్సు. ధర్మంగా మేం వహించాల్సిన బాధ్యతలో లేశమైనా పరులమీద పెట్టటం లేదు. మా దేశం అన్ని సంపదలతో తులతూగుతూన్న వాటిని వినియోగించేందుకు తగిన సాంకేతిక సలహాలు సహాయాలుముఖ్యం. ఇరుపక్షాలకూ పరస్పరం లాభాన్నిచ్చే షరతుల మీద అటువంటి సహాయం పొందేందుకు మేం సంసిద్ధంగా ఉన్నాం.

దురదృష్టంకొద్దీ మాకన్నా వెనుకబడ్డ దేశాలు కొన్ని ఉన్నాయి. అలాటివాటికి, పారిశ్రామికంగా వెనుకబడ్డ మరికొన్ని దేశాలకు ఇలాటి సలహా, సహకారాలు లభిస్తే ప్రస్తుతం ప్రపంచం ఎదురిస్తున్న అనేక సమస్యలు వాటంతటవే పరిష్కరింప బడతాయి.

అంతమాత్రంచేత మేం కష్టపడి సంపాయించిన స్వతంత్రతకు వినిమయంగా మాత్రం ఈ సలహాలూ సహాయాలూ నేఅవి మాకు అక్కర్లేదు.

మా విదేశాంగవిధాన లక్ష్యాలు రెండేరెండు. అవి–ఒకటి – ప్రపంచ శాంతి రక్షణ–రెండు– సర్వమానవ స్వాతంత్ర్యవిస్తరణ.

మా దేశానికీనాటి ప్రపంచరాజకీయాలు అపరిచితాలు కావచ్చు. సైనికబలంకూడా– ఈ దేశపు సైనికబలంలో లెక్కలోనిది కాకపోవచ్చు. కాని అసమానజ్ఞానానికి–అనుభవానికి భారతదేశం అతిపురాతనమైంది. భారతదేశం ఎప్పుడూ శాంతితోనే జీవిస్తోంది. ఆ శాంతివల్లే నిన్నటిదాకా మాకు శతృవులనుకున్న వారీనాడు స్నేహితులయ్యారు. దురాక్రమణని ప్రతిఘటించాలంటే శాంతి సామరస్యాలు రెండే సహాయంగా నిలబడతాయి. మన మనస్సు దానిమీదే లక్షింపబడాలికాని ద్వేషం, భయాలతో గూడుకట్టి మలినపడి వెఱ్ఱితలలు వెయ్యకూడదు.

ఇదే మావిదేశాంగవిధానానికి ప్రాతిపదిక. అయితే స్వాతంత్ర్యానికీ న్యాయానికీ ఏమాత్రం అడ్డంకు తగిలినా, ఎక్కడ దురాక్రమణ రెచ్చినా సవాల్ అందునేందుకు మేం ఎప్పుడూ సిద్ధమే. అలాంటి సమయాల్లో సహనం చూపటంకాని, తటస్థులమవటం కాని ఒరిగదు. అచంచల విశ్వాసంతో, మనోవాక్కాయకర్మల ద్వారా శాంతిని సాధించటమేమా ధ్యేయం. మాజీవనవిధానాల్లో సాధ్యమయి నంతవరకూ వీటిని అనుసరించడానికే ప్రయత్నిస్తున్నాం. మీ ఈ అతులిత ప్రజాస్వామ్యదేశం మా యీ విధానాల్ని ప్రశంసిస్తుందని నమ్ముతున్నాను. ప్రజాస్వామ్య సూత్రాలతో నెలకొల్పబడ్డ మీ దేశానికి కూడా వీనికి భిన్నమైన ఆశయాలుండటానికవకాశంలేదు. ఇటువంటి మన దేశాలమధ్య స్నేహ సహకారాలు సహజం. భారత దేశం తరఫున ఈ స్నేహసహకారాలని మీకు అర్పిస్తున్నాను నేను.''

20-10-1962వ తేదీని చైనావారు అకస్మాత్తుగా హిందూ దేశంమీద దాడిచేశారు. చైనావారి ఘాతుకచర్య, మిత్రద్రోహం, తలపోసి పండిట్ జవహర్‌లాల్ పరితపించారు. ఆవిషయాన్ని పురస్కరించుకుని 1962, డిశంబరునెలలో లోక్‌సభలో ప్రధాని నెహ్రూగారు చేసిన ప్రసంగం ఇది. దీనిలో చైనాసవాల్‌ను ఎదుర్కొనేందుకు భారతప్రజానీకాన్ని ప్రబోధించటం దురాక్రమణ దారుని తరిమివేతకు ప్రతిజ్ఞపూనటం గురించి ప్రసంగిస్తూ భారతీయుల ధైర్యస్థైర్యాలని పునరుద్ఘాటించారు.

మన ఉత్తరసరిహద్దు ప్రాంతాలలో సుమారుఅయిదుసంవత్సరాలుగా చైనావారు దురాక్రమణ జరుపుతున్నారు తొలుత చిన్న

చిన్న సరిహద్దు తగాదాల రూపంలో కన్పించిన ఆ సంఘర్షణలే ఈ నాడు భారీ సైన్యాలతో భారతదేశంమీద యుద్ధానికి దారితీశాయి.

పూర్వమే కాకుండా- ఇప్పటికీ తను సామ్రాజ్యవాదానికివ్యతి రేకినని ప్రకటిస్తున్న చైనా- ఈనాడు- ఆసామ్రాజ్య వాదాని కేమాత్రమూ తీసిపోనివిధానాన్ని అవలంభించింది. 18,19శతాబ్దాల నాటి పాతసామ్రాజ్యవాదాన్ని అనుకరిస్తూ సామ్రాజ్యవిస్తరణకీ దురాక్రమణకీ తలపడింది- చైనా.

విశ్వశాంతిని ఆకాంక్షిస్తూ- చైనాతో స్నేహాన్ని పాటిస్తూ, మర్యాదనీ- ఓర్మినీ ప్రదర్శించి, ఆదేశప్రయోజనార్థం ప్రపంచ సంస్థ లలో అనేకసార్లు వాదించిన మనభారతజాతి- ఇలాంటి దురాక్రమణకి గురికావటం శోచనీయమైందే, గత రెండుశతాబ్దాలుగామనంఇంతటి విపత్కరపరిస్థితిని చూసిఉండం, ఇటీవల కొన్నిసంవత్సరాలబట్టి- మనకీ వారికీ సూయజుకాల్వలాటి విషయాల్లో సంఘర్షణలు జరిగినా కాని- ఇటువంటి దురాక్రమణనిమాత్రం మనం ఊహించుకోలేక పోయాం. గత అయిదుసంవత్సరాలుగా ఉత్తరసరిహద్దుల్లో చైనా వారు జరిపిన దురాక్రమణలు మనల్ని కాస్తతికమకలుపెట్టినా-చివరి కిలా యుద్ధరూపం ధరిస్తుందని ఊహించలేదు. మనతోబాటే ఇతర దేశాలుకూడా దిగ్భ్రమచెందాయి.

మలుపు తిరిగిన చరిత్ర

మన స్వాతంత్ర్య, సమైక్యతలకు అడ్డుతగిలే ఈ దుష్కరపరి స్థితిని ప్రతిఘటించాలి. ఇది-ఆసియా చరిత్రకేమలుపుకాదు, ప్రపంచ చరిత్ర దీనివల్ల మలుపుతిరిగింది. దీనివల్ల అంతర్జాతీయ నైతికపరిణా మాలు తలక్రిందవటంతో మొత్తం ప్రపంచమే కల్లోలమయింది. స్వేచ్ఛ- సమైక్యతలను గౌరవించే మన భారతదేశం ఈపరిస్థితికి

తలపెంచదు. చివరకిది ఎటువంటి పరిణామాలకు దారితీసినాసరే- దీన్ని ఎదిరించటానికే మనం నిశ్చయించుకున్నాము.

ఇది మనకు సవాలేకాకుండా- ఒకగొప్ప అవకాశమని కూడా చెప్పొచ్చు. ఈసవాలును ఎదుర్కొనేందుకు కోట్లాదిభారత ప్రజలు అసాధరణమైన ఐకమత్య, ఉత్సాహాల్ని, ప్రదర్శించారు.

మెక్ మేహన్ రేఖ మనసరిహద్దనీ-అదిపూర్వకాలంనుంచీగుర్తింప బడుతుందనీ మనం ఇదివరకే అనేక సాక్ష్యాలతో నిరూపించాం. నిజానికి ఆసరిహద్దు, భారత చైనా దేశాలనువిభజించేహిమాలయంలోనిజలమార్గాలచేత ఏర్పడిందేకాని-మెక్ మేహన్ గుర్తించిందికాదు. బర్మాకు సంబంధించినదాకా ఈ రేఖను ఆమోదించటమేకాకుండా పరోక్షంగా కూడా చైనావారు కొంతవరకు ఈసరిహద్దుని అంగీకరించారు. రాజకీయ న్యాయసంబంధమైన విషయాలలావుండగా, లోంగ్జూ అనే గ్రామంలోకి చొరబడ్డానికిముందు చైనావారు సరిహద్దునెప్పుడూ అతిక్రమించలేవన్న సంగతి మీకందరికీ తెల్సినదే. 1914వ సంవత్సరంలో సరిహద్దురేఖగా నిర్ణయించబడి అనేక సంవత్సరాలుగా మనకు సరిహద్దుగా ఉంటున్న ఈ రేఖ అక్రమయిందంటున్నారు. చైనావారిప్పుడు సుమారు 50సంవత్సరాలకు పూర్వంనుండీకూడాఇదిమనకు ఉత్తరసరిహద్దుగా ఉంటోంది. చైనా దానిని అంగీకరించకపోయినా 50 సంవత్సరాలుగా మనసరిహద్దుగా ఇది మ్యాపులో గుర్తింపబడుతోంది. మనరాజ్యాంగాల్లో పరిపాలనా వ్యవస్థలలో అనేక పర్యాయాలు చూపబడింది. 1914 సం॥లో ఈరేఖను నిర్ణయించినప్పుడు చేసుకున్న ఒడంబడికలో చైనా, టిబెట్ అంతరసరిహద్దు గురించిమాత్రం ఆక్షేపణ తెలుపుతూ, దీనివిషయంలో మౌనం వహించింది.

అబద్ధాన్ని నిజంగాను, నిజాన్ని అబద్ధంగాను ప్రచారం చేసే చైనాకృషి నాకాశ్చర్యం కల్గిస్తోంది. మెక్ మేహన్ రేఖవరకూ అనేక సంవత్సరాలుగా మనఅధికారం చెల్లుతోంది. కాని-ఇంతవరకూ-మనం ఎవరిభూమినీ కోరనూలేదు- మన సరిహద్దు రేఖదాటి ఒక్క అంగుళమైనా ముందుకి వెళ్ళనూలేదు. ఇక చైనావాదం చూద్దాం-గడచిన 10,000సం॥లోనూ — ఏనాడూ తమ అధికారంలో లేని ప్రాంతం తమదీ అని వాదిస్తున్నారు. ఇప్పటి చైనాప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12సం॥లయ్యింది. ఒకవేళ ఈవిషయంలో వారికేమైనాహక్కు కనకఉంటే ఈ12సం॥ లోనూ తెలియజెయ్యాలి. లేదా అంతకు పూర్వం అయినట్లయితే- ఏ టిబెట్ ద్వారానో తెలియజెయ్యాలి ఇదివరకునుంచీ-అంటే బ్రిటిషువారి సమయం నుంచీకూడా టిబెట్‌కి మనకీ మధ్య సరిహద్దువిషయంలో గొడవలున్నమాట వాస్తవమే కాని అవన్నీ స్వల్పమైనవి. అంతేతప్ప, లడక్‌లో ఓపెద్దభాగం నిఫాలో మూడింటరెండు వంతులు తమవని టిబెట్టెప్పుడూ వాదించ లేదు.

దీన్నిబట్టి చాలాకాలంగా భారత భూభాగంగా ఉంటూ, భారతప్రభుత్వపాలనలోనే ఉంటున్న ఈవిశాలభాగాల్ని ఆక్రమించుకోవాలనే దుర్బుద్ధితోటే చైనా—ఈదాడి జరిపింది అనేదిసుస్పష్టం. సరిహద్దుప్రాంతాలలో వారికేదైనా హక్కుంటూవుంటే మనతో ముచ్చటించి శాంతియుతంగా పరిష్కరించుకోవచ్చు. లేదా మధ్యవర్తిపరిష్కారాన్నేర్పర్చనూవచ్చు-అలాగాకాకపోతే ఏహేగ్‌లోని అంతర్జాతీయ కోర్టుకో వెళ్ళనూవచ్చు.

కాని పైవిధానాలు దేన్నీ పాటించకుండా, మనమే చైనా భూభాగంమీద దాడిచేశామనే వాదనవచ్చి అబద్ధంకాకపోతే మరేమవుతుంది! ఈవాదనలోని ఆంతర్యం ఏమిటో—అవివేకినయిన నాకు

అర్థం కావటం లేదు. మనమీద మనమే దురాక్రమణ జరుపుకుంటామా? మన భూభాగాన్నే మనం ఆక్రమించుకుంటామా? వాళ్ళు పర్వతాలు అధిగమించివచ్చి దురాక్రమణనుండి ఆ ప్రాంతాల్ని రక్షించడమా?? వాళ్ళు చేసే నీచ కార్యాల్ని సమర్థించుకునేందుకు నిజాన్ని కప్పిపుచ్చి—మరెన్నో ఘోరాలు చెయ్యటానిక్కూడా వడిగట్టారన్నమాట.

ఈనాడు చైనాకి ఐక్యరాజ్యసమితిలో స్థానం లేకపోటం నిజంగా విచారం. సమితిలో చైనాప్రజాప్రభుత్వానికి—ప్రాతినిధ్యమీయవల్సిందిగా చేసిన మనవాదన-గౌరవసభ్యులకాశ్చర్యాన్ని కలిగించవచ్చు. ఈనాడు చైనా మనమీద కత్తిగట్టినా మనవాదననుపసంహరించలేదు. ఎందువల్లంటే—ఇది మన ఇష్టాఇష్టాలకి సంబంధించింది కాదు. ఇందువల్ల దుష్ప్రవర్తన అంతమయి—నిరాయుధీకరణకు వీలవుతుంది. చైనా తప్పించి—ప్రపంచమంతా నిరాయుధీకరణతో నిండటం ఊహించరానిదేకాకుండా—చైనాఆయుధయుతం కావటమనేది—ప్రపంచానికే ప్రమాదకరం. అందుచేత—ఈనాడు చైనా మనమీదకి దాడిచేసినాసరే, ఇతరవిషయాల్ని దృష్టిలో పెట్టుకొని మనం, చైనాకు సమితిలో ప్రాతినిధ్యం ఇప్పించటంకోసం పాటుపడుతున్నాం. అసలు ముఖ్యమైన సమస్యేమిటంటే—ఇప్పుడు చైనా ఏవిధంగా ప్రవర్తించికాకాని—దాన్ని సంజాయిషీ అడిగేందుకు వీల్లేకుండా పోయింది. ప్రపంచ న్యాయస్థానంకాని, సమితిగాని దాన్ని పిలిపించేందుకు ఏవిధమైన అవకాశంలేదు. ఏ సమస్యా పరిష్కారానికైనాసరే—యుద్ధమే సరైనదారని నమ్మే దేశం అది. ప్రస్తుతం నేను కమ్యూనిజాన్ని గురించి కాని—దానికి ప్రతిపక్షాన్ని గురించికాని మాట్లాడటం లేదు. అది ముఖ్యమనికూడా నేననుకోను. సామ్రాజ్య

తత్వం కరుకుకట్టిన దేశం, కుటిల విస్తరణనీతితో మనమీద దండెత్తి రావటం అనేవిషయమే ప్రధానమైంది.

చైనావారి ఈదాడినుండి – మనసరిహద్దును మాతృభూమినీ రక్షించుకొందుగ్గాను–మిత్రదేశాల్ని సహాయం కోరాం. మన విజ్ఞప్తి ననుసరించి—మనకు సానుభూతి సహకారాల్నందించిన వివిధ దేశాలకి మనకృతజ్ఞతల్నందజేస్తున్నాను. మన మీాసహాయం పొందేందుగ్గాను ఏవిధమైన షరతులు లేనికారణంగా మన తటస్థవిధానానికేవిధమైనభంగమూ కలగదు. మన తటస్థవిధానాన్ని వదులుకోనక్కర్లేదని మిగతా దేశాలుకూడా స్పష్టంచేశాయి. అమెరికా, ఇంగ్లాండు–మరికొన్ని మిత్రదేశాలు–అతిత్వరితంగ మనకు సహాయాన్నందించాయ్. తక్కిన దేశాన్నుండికూడా త్వరలోనే సహాయం లభిస్తుంది. సోవియట్ యూనియన్, ఫ్రాన్సనంటిమరికొన్ని దేశాల్ని ఆయుధపరికరాలు మొదలైన ముఖ్యవస్తుజాలాలు పంపుదల విషయంలో అర్థించటం జరిగింది.

ఎవరి భూభాగాన్నీ మనం కోరటంలేదని, మనకసలలాంటి ఊహకూడా లేదనీ మనం చాలాసార్లు ప్రకటించాం. మనకున్నది మనకుచాలు. కాని మనభాగాన్ని మింగెయ్యాలను కునేవారికి లొంగడంమాత్రం జరగనిపని. ఈ దోపిడిదారులు మనకు సంబంధించిన కొన్ని భాగాల్నాక్రమించినాకాని మనం వారికి లొంగలేదు. అసలు వాళ్ళ ఉద్దేశ్యమేమిటో నాకు బోధపట్టంలేదు. ప్రారంభంలో నాలుగైదు విజయాలు పొందేసి—కాళ్ళబేరానికి దిగుదామనో—లేక మరేదయినా కుతంత్రమో తెలియకపోయినా—దురాక్రమణదారులకి–తలబగ్గడంమాత్రం అసంభవం.

ఈ విషయంలో యావద్భారతజాతికూడా కృషి చెయ్యాలి. కొంతమందన్నారు – ప్రజలంతా సాయుధులై ఉండాలని – కాని

ఇప్పుడు కావాల్సింది సాయుధులు - మ. యుద్ధభూమిలో అవనివ్వండి పంటంపొలంలో అవనివ్వండి, ఫ్యాక్టరీలో అవనివ్వండి, ఆఫీసుల్లో కానివ్వండి—ఎక్కడైనాసరే, మొక్కవోని దీక్షతోనూ-శ్రద్ధతోనూ-కృషిచేసి-జాతిని బలవత్తరం చెయ్యాలి-అపుడే మనకి విజయం తథ్యం. ఈ సమయంలో—ఆయుధాలూ-అధికోత్పత్తి—మనకి సమానవసరాలు,

'కనీసం' అనేశబ్దం-మన ఈ 'కృషినిఘంటువులో' ఉంటానికే వీల్లేదు. తాత్కాలికోత్సాహోద్రేకాలు కాకుండా—దీర్ఘకృషి సాగితేనే మన ఆశయం సిద్ధిస్తుంది—

రణరంగంలో, అత్యంత భీకరపరిస్థితుల్లో-ప్రాణాలకి తెగించి అసాధారణస్థితిలో మాతృదేశరక్షణార్థం దివారాత్రులు విశ్రమించకుండా శ్రమిస్తున్న మన వీరజవాన్లకు, వైమానికులకు యావద్భారతదేశం తరపున నా శుభాకాంక్షలు అందజేస్తున్నాను. వారికి మన సంపూర్ణ సహకారాలు సదా లభిస్తాయని హామీ యిస్తున్నాను. మాతృదేశ రక్షణార్థం మరణించిన వీరులకు మన జోహార్లు. వారిని మన తరంవారుకాని-మన తర్వాత తరాలవారుకాని ఏనాటికీ మర్చిపోలేరు. చిరకాలంగా శాంతి సుహృద్భావాలకు కట్టుబడిఉన్న స్వతంత్రభారతదేశం ఎల్లవేళలా - ఇకముందుకూడా వాటికోసం కృషి సల్పుతుందని, దురాక్రమణదారుల్ని ఎదిరించి తీరుతుందని-ఈ సభలోని అన్ని పక్షాలవారూ ఒక్కటై, నిరూపిస్తారని దృఢంగా విశ్వసిస్తున్నాను.

జై హింద్

చైనాదండయాత్రకు మూలకారణం- భారతదేశాన్నిహస్తగతం చేసుకోటం అనే విషయం అందరికీ విశదమే. నెహ్రూగారి

గౌరవం పెరుగుతూండడమూ- ప్రణాళికలద్వారా దేశాన్ని అభివృద్ధిచేసుకోటమూ సహించలేక అకస్మాత్తుగా దాడిచేశారు. ఈ దాడి ఫలితంగా మన ప్రణాళికలు జాతీయాభివృద్ధి ఏమాత్రమూ కుంటుపడకూడదని భావించి దేశరక్షణకు అభివృద్ధికార్యక్రమాలను నిర్విరామంగా జరిపించాలని ప్రజలనిప్రబోధిస్తూ 18-1-1963 వ. తేదీని ఢిల్లీలోని జాతీయాభివృద్ధి మండలి, స్థాయీసంఘ సమావేశంలో జవహర్ లాల్ గారు ఈక్రింది ప్రసంగం చేశారు.

మనం ఇక్కడ సమావేశం అవటానికి ముఖ్యకారణం ఇప్పటి ఈ అసాధారణ పరిస్థితిలో దేశాభివృద్ధిని గురించి ఆలోచించటం. ఈ అత్యావశ్యక పరిస్థితిని ఎలా ఎదిరించాలి? దేశాభివృద్ధికి ఎలా కృషిచేయాలి?? అనే ప్రశ్నలకి మనం సమాధానం ఆలోచించాలి. హఠాత్తుగా ఈ అత్యవసర పరిస్థితి ఏర్పడటంతో—ఇక మన ప్రణాళికంతా గొడ్డలిపెట్టుగా భావించారు కొంతమంది. అయితే పరిస్థితులరీత్యా మన ప్రణాళికలో కొన్నిటిని తగ్గించటమో లేదా కొన్నిటిని సర్దుబాటు చేసుకోటమో జరగవచ్చు. మన ప్రణాళికలో ఎక్కువ భాగం దేశరక్షణకు అత్యావసరమవటం మూలంగా—ఇది — రక్షణ వ్యయమనీ—ఇది—మరోదానికని చెప్పటం—భావ్యంకాదు. ఉదాహరణకి వ్యవసాయాన్ని తీసుకోండి. వ్యవసాయాభివృద్ధి దేశరక్షణకు అతిముఖ్యం. వ్యవసాయోత్పత్తులు పెరగటం మూలాన — విదేశీ ద్రవ్యం మిగలటమే కాకుండా-పరిశ్రమలుకూడా అభివృద్ధి చెందుతాయి. దేశరక్షణకు ఆయుధాలు ఎంత అవసరమో — ఆహారధాన్యాలుకూడా అంతే అవసరం.

ఈసూత్రమే - పరిశ్రమలకు కూడా అన్వయిస్తుంది. అతి ముఖ్యమైన వస్తువుల ఉత్పత్తికి మన ప్రణాళికలో ప్రాధాన్యత ఈయ

బడింది. జాతిని పటిష్టం చేసేందుకు అవసరమైన పరిశ్రమలన్నిటినీ ఇందులో పొందుపరిచాం. పరిస్థితులనుబట్టి వాయిదా వేయాల్సినవి కొన్ని ఉండవచ్చు. లేదా వాటి క్రమంలో ఏమైనా మార్పులు చేయాల్సిరావొచ్చు. ఏదిఏమైనా మన ప్రణాళికలో నిపదించబడ్డ పెద్దపరిశ్రమలన్నీకూడా దేశరక్షణకు అవసరమైనవే విద్యుదుత్పత్తి రవాణా సౌకర్యాల విస్తరణకూడా ఇలాంటివే. దేశరక్షణతో వీటన్నిటికి అతివగ్గర సంబంధం ఉంది. ఈముఖ్యమైనవి నాలుగైదే ప్రణాళికలో, 85% వరకూ ఉన్నాయి.

తక్కిసవిద్య, సాంఘికసంక్షేమ పథకాలుకూడా దేశరక్షణకు అవసరమైనవే. దేశరక్షణకు-ఇంజనీర్లు -- తదితర సాంకేతిక వర్గం అధికంగా తయారైనటు గాలా ముఖ్యం. ఇతరరకాల విద్యల వల్లకూడా మన పారిశ్రామికవ్యవసాయ రంగాలు విస్తరిస్తాయి అందువల్ల అక్కడక్కడ స్వల్పమైన మార్పులతో మన అభివృద్ధి ప్రణాళికలను సంపూర్తిగా ఆచరించాలన్నమాట.

ఇప్పుడున్న పరిస్థితులదృష్ట్యా ఇది ఒక ఉత్కృష్టమైన కార్యమే అవుతుంది. ఒకవైపు యుద్ధ విషయంలో, తగిన కృషి చేస్తూనే, మరోవంక ప్రణాళికను జయప్రదం చేసుకోవాలి. మనం చేయగల కృషికుండే పరిమితులు పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి. అసాధారణ పరిస్థితుల్లో పరిమితులు మార్పు చెందుతాయి. సామాన్య పరిస్థితులు వేరు, యుద్ధకాలం వేరు. యుద్ధసమయాల్లో పరిస్థితులు మారతాయి. ఎంచేతంటే-ఆసమయంలో జాతి తన మనగడకోసమే యుద్ధం చేస్తుంది. కాబట్టి శక్తివంచన లేకుండా కార్యక్రమాలలో కృషి చెయ్యాలి-అదే ఈనాటి మన కర్తవ్యం.

ఈనాటి మనఅత్యవసర పరిస్థితులవల్ల దేశంలో చైతన్యం కలిగింది. ప్రజలుఉత్సాహోద్రేకాలతో మనల్నిముగ్ధుల్ని చేశారు. కేవలం

రక్షణనిధిమీద ఆధారపడి యుద్ధంచెయ్యటమనేది సాధ్యముకాదు. సమంజసమూకాదు. ఈనాటి రక్షణనిధులవల్ల వచ్చిన విరాళాలన్నీ సామాన్య ప్రజానీకంవల్లే వచ్చాయి. ఇలా అంటున్నానని-ధనికులని విమర్శిస్తున్నానని మాత్రం భావించకండి. ప్రతీవాడూ యథాశక్తి సాయపడాలి. అత్యవసర పరిస్థితుల్లో దేశరక్షణకి తాము కూడా సహాయపడుతున్నామనే దృష్టి వారికి కలగాలి. యుద్ధపరిస్థితి ఏర్పడిన తర్వాత ఎంతోమంది తమ ప్రాణాల్ని బలిచేశారు- ఎందరో ఎన్నో కష్టాల్ని అనుభవించారు. అటువంటప్పుడు రక్షణ నిధికి యథాశక్తితో సాయపడలేమని ఏ ఒక్కరూకూడా అనకూడదు.

వీలైనంతవరకూ మన శక్తిస్తోమతలమీదే ఆధారపడి యుద్ధ పరిస్థితిని ప్రతిఘటించటం - మన దేశానికేకాకుండా - ప్రపంచానికే ఓ విశేషం అవుతుంది. ఈ అత్యవసరపరిస్థితిలో - ఇంగ్లాండ్ - అమెరికా - ఇంకా కొన్ని దేశాలు మనకు ముఖ్యంగా సాయపడుతున్న సంగతి మీకు తెలుసు. మనం వారిసహాయాన్ని కోరటం - ఆసహాయం స్వీకరించటం యుక్తమైందేనని నాఊహ. కాని మనం మన స్వయంశక్తిమీదే ఎక్కువ ఆధారపడి కృషిచెయ్యాలిగాని, యుద్ధ పరిస్థితిబాధ్యతల్ని నెరవేర్చలేక పరులమీద ఆధారపడుతున్నామని అనుకోనివ్వకూడదు. అలా చెయ్యటంవల్ల మన నైతికస్థాయి దెబ్బ తింటుంది.

ఇటువంటప్పుడు మనం స్వశక్తిమీద ఆధారపడి శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామనే నమ్మకం వారికి కలిగినట్లయితే వారు మనకు మరింతగా సహాయంచేస్తారు. ఏమైనా ఈపరిస్థితిని ధైర్యంతోనూ స్వశక్తితోనూ ప్రతిఘటించటమే నేటి మన కర్తవ్యం.

ఇకమన అభివృద్ధి ప్రణాళికల విషయం చూద్దాం. ప్రజల జీవనప్రమాణాన్ని వృద్ధిచేసేందుకేర్పడ్డ ఈ ప్రణాళికలు జాతి పటిష్ఠ

తెకుకుండా దోహదం చేస్తాయి. ఈనాడు మనకి అతిముఖ్యమైన ఆయుధాలు - విమానాలు మొదలైనవాటికోసం విదేశాలమీద ఆధారపడకండా స్వయంగా తయారుచేసుకోగల్గాలి. ఈనాడు ప్రపంచంలో పెద్దపెద్దదేశాలన్నీ శక్తివంతాలుగా ఉన్నాయంటే - దానికి కారణం ఆ దేశాలన్నీకూడా పారిశ్రామికంగా అభివృద్ధి చెందటమే కాబట్టి నిజమైన శక్తిసామర్థ్యాలు - పారిశ్రామికాభివృద్ధివల్ల ఆధునిక విధానాలవల్ల సంపాందుతాయన్నది - స్పష్టమైంది. కాబట్టి ఇప్పటి ఈఉపద్రవాన్ని ఎదుర్కోవాలంటే - వీటిని ఉపేక్ష చెయ్యకుండా, అవసరమైన చిన్నచిన్న సర్దుబాట్లు చేసుకుంటూ అభివృద్ధిపైపుకు పురోగమించాలి. ప్రస్తుత యుద్ధపరిస్థితినేకాకుండా - దేశ భవిష్యత్తును దృష్టిలోపెట్టుకుని ఈకృషి సాగించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఏవిధమైన సంఘర్షణలూ లేవుకదా! - అనుకోవచ్చు మీరు. కాని ఈనాటి ఈ అత్యవసర పరిస్థితికి కారణభూతమైన చైనా దండయాత్ర తిరిగి జరగొచ్చు. ఇప్పుడు జరక్కపోయినా ఎప్పుడూ మనకిదో ఉపద్రవమే. కాబట్టి దేశగౌరవాన్ని, దేశరక్షణని, ప్రాదేశికసమగ్రతని కాపాడేందుకుగాను - సైనికంగానూ-ఆర్థికంగానూ బలపడటమే మన ధ్యేయంగా ఉండాలి. వీటితోటూను చిక్కులు పోయాయనిగాని - లేదా త్వరలోనే సమసిపోతాయనిగాని అనుకోటం తప్పు. మీరు మీమీ రాష్ట్ర ప్రజలకీవిషయాన్ని తీవ్రంగా తెలియచెయ్యాలి. మనం రణపిపాసులం కాదు. యుద్ధం ఉండకూడదనే మనం కోరుతున్నాం. కాని మనం కనక బలహీనులమైతే ఈ యుద్ధాన్ని ఆపలేం. చైనా దురాక్రమణ నెదుర్కొనేందుకు మనం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండకపోతే చాలా ప్రమాదం సంభవిస్తుంది. కాబట్టి ఈసన్నాహాలు, ప్రజల ఉత్సాహోద్రేకాలు - కుంటుపడ్డానికి వీల్లేదు.

ప్రస్తుత ముఖ్యవిషయాల్లో గ్రామ స్వచ్ఛంద సేవకదళం ఒకటి నాదృష్టిలో ఇది ప్రధానమైందిగా తోస్తూంది. ఎందువల్ల నంటే - ఈపథకం-

గ్రామీణ ప్రజానీకాన్ని కార్యోన్ముఖుల్ని చెయ్యగలదు - యుద్ధకృషికి దేశాభివృద్ధికి దోహదంచేసే అనేక పనులు చేయ గలదు-

ఇది పూర్తిగా జయప్రదంఅయినా అవకపోయినా అద్భుత మైన ఫలితాన్ని సాధిస్తుంది-

భారత దేశ స్వరూపాన్నే మార్చేస్తుంది-

ఇది యుద్ధానికి పోకుండా- గ్రామ ప్రాంతాలందలి శాంతి - భద్రతలని రక్షిస్తుంది-

కర్షకులు- వ్యవసాయోత్పత్తిని పెంచటం తమకేకాకుండా మొత్తం దేశానికే ముఖ్యం అన్న సంగతిని గుర్తించాలి.

యుద్ధకృషిలో ఈవిధంగా తాముకూడా పాలుపంచుకుంటు న్నామని వారు భావించాలి. ఈపథకం జయప్రదంచేసేందుగ్గాను సహకరించాల్సిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

ఇక సాంఘిక సంక్షేమపథకాల్ని తగ్గించటం అనేది -ఏమంత మంచిదిగా తోచటంలేదు- నాకు. ఆరోగ్యపథకాలైనా- విద్యాప థకాలైనా సంఘానికి ఆయువుపట్టుల్లాంటివి. యుద్ధకాలంలో అతి ప్రధానమైనవి. యుద్ధకాలంలో శత్రువులవల్లజరిగే- ప్రమాదాలు- మరణాలకన్నకూడా గొప్పనష్టం - ఆసమయంలో వ్యాపించే వ్యాధులవల్లకలుగుతుందన్నసంగతి గుర్తించాలి.దీన్నిబట్టి-ఆరోగ్య, విద్యాపథకాలలో ఏవిధమైన లోపమూ చెయ్యకూడదన్న విషయం స్పష్టం అవుతోంది. ఇంతకు పూర్వం బేసిక్ విద్యగురించి సమాలో చించాం. కాని కార్యాచరణలో లోపంజరిగింది. ఇది చాలా ముఖ్య

మైంది. దీన్ని ఉపేక్షించవద్దని ఇదివరలో ఓసారి విద్యామంత్రిత్వ శాఖకు సూచన చేశాను. మీకున్కూడా అదే సూచననిస్తున్నాను. ఈవిషయంలో కొన్ని రాష్ట్రాలు శ్రద్ధ తీసుకోటంలేదని నాకు తెలియవచ్చింది. కొందరిది చాలా పాతది అని అనుకుంటున్నారు. కాని ఇది శుద్ధ నవీనం. మానవ మేధకు- తదితర విషయాలకు ఇది సరిగ్గా నప్పుతుంది. పనిద్వారా ఉత్పాదకకృషి- అని అనగానే చాలా మంది- చరఖాతిప్పడమేననుకుంటారు. చరఖాతిప్పటంకూడా అలాటిదే అయినా యుద్ధానికవసరమయ్యే అనేక వస్తుసామాగ్రి ఈపారశాలలలో తయారు చెయ్యొచ్చు.

ఇక . సాంకేతికవిద్యగురించి చూద్దాం- సాంకేతికవిద్యల్లో శిక్షణ అతిముఖ్యం- అందునా ఇలాటివిషయాలో మరీను. అర్హులైన విద్యార్థులకు ఉచిత వేతనాలిస్తామని ఇదివరలో అన్నాం. ఆ యిచ్చే వేతనం సరిపోయేదిలా ఉండాలి. ఇప్పట్లోమనకి సాంకేతికవర్గం ముఖ్యం కాబట్టి వాళికి తగినంత వేతనాలివ్వాలి. వీటివల్ల విద్యార్థులకు ప్రయోజనం కల్గుతోందని తెల్సుకున్న ప్రజలు హర్షిస్తారు. ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ మనంప్రజలనుండి పన్నులరూపంలో చాలా రాబడుతునాం. దానికి తగ్గట్లుగా ప్రజలకు ప్రయోజనాలు కల్పించటం మనవిధి. ముఖ్యంగా విద్యార్థులకు ఉచిత వేతనాలివ్వటం చాలామంచిదని నాఊహ. అంతమాత్రంచేత ప్రజాశ్రేయస్సుకు విరివిగా దోహదంచేసే విద్య-ఆరోగ్యపథకాలను ఆపివేయటం సమంజసంకాదు. వాటిని కొనసాగిస్తూనే విద్యార్థులకు వేతనాలివ్వాలి. మెడికల్- ఇంజనీరింగుల్లాంటి ప్రత్యేకమైన కోర్సులకి ఈ స్కాలర్‌షిప్పులు ఎక్కువగా లభ్యంకావాలి. దీనివల్ల మనకి ఖర్చయినా కాని- దానికంటేకూడా కలగబోయే ఎక్కువ ప్రయోజనాలమూలంగా- ఆఖర్చు మనకు ఆటంకం అవదు.

పోతే .. ఇక అసలుసంగతి చూద్దాం ప్రస్తుతం మనం ఉపద్రవాన్ని ఎదుర్కొంటున్నాం- ఇప్పుడేకాదు ముందుముందూ- ఇటువంటి ఉపద్రవాన్ని ఎదుర్కోవలసిరావచ్చు దీనిని-స్థిరమైనసన్నాహాలతో సర్వదా తీవ్రంగా ప్రతిఘటించేందుకు సిద్ధంగా ఉండాలి. ఇందువల్ల మనకు కొన్నిలాభాలున్నాయి. ప్రజలు జాగరూకతతో ప్రవర్తిస్తారు. యుద్ధం భీకరంఅయినదే అయినా దీనివల్ల చాలానూతనాంశాలు కన్గొనబడతాయి జీవితంలో శాస్త్రవిజ్ఞానానికున్న పాత్రని మీరు గుర్తించాలి. యుద్ధంకూడా దానిమీదే ఆధారపడి ఉంది కాని రాజపుత్రుల బలపరాక్రమాల మీద కాదు. వారిబలపరాక్రమాలు గొప్పవయినా- అవి ఉద్రేకపూరితాలయిన ఈనాడు కావల్సింది మాత్రం శాస్త్రవిజ్ఞానం. వస్తుఉత్పత్తికి సరైన శాస్త్రీయవిధానాలు కావాలి. ఆరోగ్యరక్షణాపద్ధతులు కావాలి. అన్నిటికీ కూడా మన కావల్సింది- శాస్త్రవిజ్ఞానం. ఇతరదేశాల్లాగే మనంకూడా ఈ శాస్త్రపరిశోధనవిషయంలో అధికవ్యయం చేస్తున్నాం. కానిదీనివల్ల వ్యయానికి మించిన ప్రయోజనాలున్నాయన్న సంగతి విస్మరించకూడదు.

మానవులలో చెడువిధానాలనుప్రవేశపెట్టె ఈయుద్ధం భయంకరమైందేకాకుండా- తుచ్ఛమైందికూడా. కాని ఇలాంటి పరిస్థితే ప్రజలలోఉత్సాహోద్రేకాల్ని పెంపొందిస్తుంది. కాబట్టి ఈయుద్ధంలో ఉన్న చెడునువిడిచి మంచినేగ్రహించాలి - కానిఅదిమనచేతుల్లో పనికాదు ఏదిఎల్లాఉన్నా ఈ అత్యవసరపరిస్థితినెదుర్కొని తీరాలి. దీనిద్వారా ప్రయోజనంపొంది- మన అభివృద్ధికార్యక్రమాలని- అతిచురుగ్గానూ- ఉత్సాహంగానూ కొనసాగిస్తూ ఉపద్రవాన్నెదుర్కోవాలి ఈపరిస్థితి గడ్డుదేఅయినా దీనివల్ల మనకు గొప్పగొప్ప అవకాశాలుకూడా లేకపోలేదు. ఇలాటిపరిస్థితే - జాతీయ శక్తిస్తోమతలు పెంచేందుకు అన్నివిధాలానుకూలమైన సమయం.

పండిట్ జీ-సూటి-మాటలు

కూర్పు: ఓగేటి శివరామకృష్ణశాస్త్రి

ప్రస్తావన – మహాత్ములమాటలు హృదయాలమీద పనిచేస్తాయి. అందులో కొన్ని విన్న వెంటనే సూటిగా హృదయానికి తగిలి-చెరగనిముద్ర వేసుకొంటాయి. శ్రీజవహర్ లాల్ జీ యొక్క-వ్యాస, ప్రసంగాలలోని అలాటిమాటలే ఈసూటిమాటలు. వాటినిందులో విలిఖిస్తున్నాం.

1. హృదయంలోనుంచి వెలువడినమాట వ్యర్థంగా పోదు.
2. మాటలో యథార్థంతోబాటు, శక్తికూడా వున్నప్పుడే ఆకాశం ప్రతిధ్వనిస్తుంది.
3 మనమాటల్లో సత్తావుంటేనే, లోకం వింటుంది.
4. పట్టుదలవుంటే, అసాధ్యమైన కార్యంకూడా సాధ్యమవుతుంది.
5. చెప్పడం తేలికే, చేసిచూపడం కష్టం.
6. పడకకుర్చీలు మనిషిని సోమరిగా తయారుచేస్తాయి.
7. న్యాయ ప్రవర్తనగల మానవుడు, విధిగాఅభివృద్ధి నొందుతాడు.
8. న్యాయాన్ని అణచివేయటానికి పూనుకున్నప్పుడు విప్లవం తలెత్తుతుంది.
9. అనుకున్నంతలో కార్యాలు కావు! తగిన ప్రయత్నం చెయ్యాలి.
10. తాను ప్రతీదానిలోనూ, ముందుగా వుండలనేవాంఛ, ఒకరకపు వైరితనం.
11. ప్రపంచంలో గౌరవాన్ని మించిన దేదీలేదు.
12. అన్ని మతాలూ, అందరినీ గౌరవించమనే చెబుతాయి.
13. తానుగౌరవించబడాలంటే; ఇతరులను గౌరవించడం నేర్చుకోవాలి.

14. మనకు అన్నిటికన్న చరిత్రయే మంచి గుణపాఠం.
15. మనకు చరిత్రమూలాధారమయింది దానిపవిత్రపాఠాలు మరచి పోరాదు.
16. ప్రతీసమయంలోనూ మనిషి మేలును గూర్చి యోచించేవారే నిజమైన మానవులు.
17. అభ్యాసాలబ్బడం మన చేతిలోనే వుంది.
18. సగంపనిచేసి విడిచిపెట్టడం, అసమర్థుల లక్షణం.
19. తన ఎదుటను తన్ను స్తుతించే వ్యక్తి. తనకు శత్రువే,
20. త్వరితంగా పెరుగుతూవున్న జనాభా, దేశ స్వతంత్రానికి వినాశకరగుర్తు.
21. ఎక్కువఉత్పత్తిని సాధించేశక్తి వుంటేనే ? జనాభాను పెంచు కోనాలి.
22. ఎక్కువ తక్కువ భేదాలు, జాతిని నిర్వీర్యం చేస్తాయి.
23. రాబడినిమించి ఖర్చుపెట్టేవారు. కడపట శోకిస్తారు.
24. చెప్పవలిసింది. ఎదుటను చెప్పడం వీరత్వం చాటున చెప్పడం పిరికితనం.
25. మాతృభూమికి కళంకంవచ్చే ఏకార్యాన్నీ చేయరాదు.
26 గుండెనిబ్బరంవున్న మనిషే అందరిలోనూ ఘటికుడు.
27. సత్కార్యాలను చేసే అలవాటు, సత్వరంగా అబ్బదు.
28. అలవాట్లపట్ల తెలివిగా సంచరించకపోతే, అవి స్వభావసిద్ధంగా మారుతాయి.
29. మనసునినే భగవంతుడుగా నేను భావిస్తాను.
30. దేశమే దేవునికంటే గొప్పది.
31. సమాజంకోసం, క్రొత్తవాటిని సృష్టించేవాడు దేవుడే.
32. అహంతో విరిగిపడేవాడు, ఎప్పటికీ లేవనట్లు పడపోతాడు.

33. అప్పూసప్పూ చేసి బ్రతకడంకంటే! అడుక్కు-తినడం మేలు.
34. కానుక లిచ్చే వారు ఏకాంతో స్వార్థాన్ని ఎంచుకొనే వుంటారు.
35. పెద్ద పెద్ద ఆశలు పెంచుకొని, కృంగడంకంటె స్వల్ప స్వల్ప కార్యాలు సాధించడం శ్రేష్ఠం.
36. స్వరాజ్యాన్ని సాధించడంకంటె దానిని రక్షించుకోవడం మిక్కిలి కష్టం.
37. నూరు చెడ్డలకన్న ఒక్క-మంచిది ఉత్తమోత్తమ మయినది.
38. మనసులోని కోరికలకూ నిద్రలోని కలలకూ, పెద్ద తేడా లేదు.
39. ప్రతీవారికీ తమలోని ఆవేశాన్ని, హద్దులో వుంచే వివేచనా శక్తి వుండాలి.
40. తరుచు సహనాన్ని విడుస్తూ వుండవచ్చుగాని, ధైర్యాన్ని విడువ రాదు.
41. పట్టుదలలోని శక్తి, అహింసకంటే, ఎన్నో రెట్లు మిన్న.
42 అవకాశవాదుల్ని, ఏసందర్భంలోనూ నమ్మరాదు.
43 పిరికివాళ్లూ, దుర్బలహృదయులూ, గోరంతలను కొండంతలుగా చెప్తారు.
44 చెడ్డపనికి ఫలితంగా, బంగారంలాంటి లంక భస్మమైపోవడమే నిదర్శనం.
45. మహాత్మాగాంధీ నాయకత్వాన దేశమంతను ఆరాధించడమే గొప్ప అదృష్టం.
46. దేశ స్వాతంత్ర్య పోరాటంలో యోధుడు కావడమే గొప్ప గౌరవం.

47. భక్తి విశ్వాసాలూ, ప్రేమానురాగాలూ, కొనేవికావు. హృదయానికి సంబంధించినవి.
48. ఇండియా ఉజ్జ్వల భవిష్యత్తు నిస్సందేహమైనది.
49. శాంతి, సత్యమూ, సమరసభావమూ మన పరమాశయాలు
50. సత్సహవాసము, మానవునికి సత్ఫల ప్రదము.
51. మానసిక ధ్యానంలోనే నిజమైన శక్తి వుంటుంది.
52. వయోజనులు ఓట్లు, ఆ దేశ చారిత్రాన్ని నిర్మిస్తాయి.
53. బలంకలవారు, బలహీనులను దెబ్బతీయడం పరమనీచమైనది.
54. ముందుగనే చెప్పి, ప్రత్యక్షంగా నిల్చి పోరాడు వీరత్వం అదే.
55. పరువు ప్రతిష్ఠలు. కులాన్నీ జన్మనూ, ధనాన్నిబట్టికాక శక్తియుక్తుల్నిబట్టి, చేసే పనుల్నిబట్టి, రావాలి.
56. మానవులను నశింపజేసేది హింసే. హింసవల్ల మేలుకల్గడం కల్ల.
57. మూర్ఖత్వానికి ముద్దుపేరుగా చెలామణిఅయ్యేది అతి తెలివి సుమా.
58. ముందే ఆలోచించాలి, తరువాత విచారిస్తే, ప్రయోజన ముండదు.
59. ఏలాంటి భాగ్యవంతమైన దేశమైననూ, పట్నాలలో పరిశుభ్రం లేకపోతే, అంతా నిష్ప్రయోజనమే.
60 ప్రపంచాన్ని అంతర్జాతీయం చేసింది విజ్ఞాన శాస్త్రమే.
61. అన్యోన్యాధారంతో బ్రతకవలసిన అవసరాన్ని కల్గించింది విజ్ఞాన శాస్త్రమే.
62. తనతరంనాటి స్థితిగతులమీద తిరుగుబాటు చేసినవ్యక్తి మహాపురుడే.

63. నిరంకుశమైన ప్రభుత్వానికి, పాలించే అర్హత లేదు అలాంటి పాలన అసహ్యాకరం.

64. జాతీయాభివృద్ధికి, వ్యక్తి స్వేచ్ఛ మిక్కిలి అవసరం.

65. ప్రజాబాహుళ్యానికి, భద్రతలో భాగం లేకపోతే, సుస్థిర సంఘం వుండదు.

66. నిస్స్వార్థమూ ఆత్మపరిశీలనలో వుంటేనే. మనం సరైనమార్గంలో నడుస్తాము.

67. అనేక పన్నుల్ని. ఒకేసారిచేయాలని, పూనుకోవడం మహా తప్పు.

68. ఒకే నమ్మకం, ఒకే సిద్ధాంతం. ప్రతీవారికీ వుండాలి

69. పిసినిగొట్టు తాను తినడు। పరుల్ని తిననీయడు. అట్టి వాని జీవితం నిరర్థకం.

70. దేశరక్షణలో పిరికితనం చూపడం కన్న, మరణించడం మిన్న.

71. హృదయాలు కలిస్తేనే సోదరత్వంగాని। భుజాలు కలిసినంత మాత్రాన కాదు.

72. కార్యంలో కఠినం వుండడం మంచిది. మాటలో వుండడం చెడ్డది.

73. నూరు సత్కార్యాలు సాధించినకీర్తి, ఒక్క దుష్టవర్తనతో నాశనమవుతుంది.

74. అపరాధుల్ని హత్యచేసేలాంటి, తప్పుడుపని ప్రపంచంలో మరొకటి లేదు.

75. చిన్న గుడ్డముక్కకూడా తనతో రాదు, అని తెలిసి రాత్రిం బవళ్ళూ దేవులాడడ మెందుకు?

76. తనలోని దుర్బలత్వాన్ని ముందు పోగొట్టుకొని, పరుల్ని ఎంచి చూపించాలి.

77. ఘనకార్యాలు చేస్తానికి సిద్ధపడక ముందే వాని గొప్పలు చెప్పుకోరాదు.

78. చెడ్డపనులు జరుగుతూ వుండడం చూచి, మాట్లాడని మనిషి కళ్ళుండి గ్రుడ్డివాడే.

79. తన మనస్సులో మాలిన్యం ఉన్నవాడు, పరులమేలు కోరకే పనీ చేయజాలడు.

80. అనుకున్న పనిని పూర్తి చేయలేకపోతే, తనని తనే బలహీన పర్చుకోవడమగుతుంది.

81. తాను చేసే కృషిమీదనే, ఫలితం ఆధారపడి కనబడుతుంది.

82 ముందుగా ఆలోచించి చేయబోయే కృషిని, నిర్ణయించుకోవాలి

83. తన దుర్బలత్వాన్ని, పరులమీద పులమడం, మరింత దుర్బలత్వమేగాని, వేరుకాజాలదు.

84. కాని బుద్ధితో లక్షసంపాదించడంకంటే, కష్టపడి కాసు సంపాదించడం ఉత్తమం.

85. కాశ్మీరము భరతమాత కిరీటంలోని అనర్ఘరత్నం.

86. ఎవరికైతే కర్తవ్య జ్ఞానముంటుందో, వాని దాపునకు అపకీర్తి చేరలేదు. చూడలేదు.

87. తన పూర్వీకులు ఆర్జించిన దానిని తాననుభవిస్తూ కూర్చోవడం మంచిది కాదు.

88 చేసినదానినీ, ముందు చేసేదానినీ తలపోసుకోవడంకంటె, ప్రస్తుతం చేసేపనిలో లీనమవడమే శుభకరం.

89 దేశ కాల పరిస్థితులనుబట్టి, మనిషి మసలుకోవాలి

90. ఋజుమార్గాల్ని మనిషిని నడిపిస్తూ, మరింత ఉన్నతుని చేసేదే కళ.

91. చీకిటి మాటికీ, ఒట్లువేసుకోవడం ధూర్తుని లక్షణం

92. మనస్సులో ఆలోచించి మాట్లాటటం ఉత్తమం నోటికొచ్చినట్లు మాట్లాడడం అధమం.

93. మంచి పనులనూ, చెడ్డపనులనూ, నిర్ణయించుటకు బోధనకన్న చర్చించు పద్ధతే ప్రశస్తము.

94. స్వేచ్ఛగా ఆలోచన చేయలేకపోవడమే గ్రుడ్డితనంగాని, చీకు గ్రుడ్డితనంగాదు.

95. తానే అన్నీ తెలిసినవాడనని తెగనీల్గేవాడు మూర్ఖులలో మూర్ఖుడు.

96. తాను చెవితో విన్న విషయాలన్నీ, సత్యాలని తలంచరాదు.

97. చెడ్డవార్త ఆచెవినుంచి యీ చెవికి శీఘ్రంగా వ్యాపిస్తుంది, మంచివార్త ఆనోటినుంచి యీనోటికి నెమ్మదిగా వ్యాపిస్తుంది.

98 మానవహక్కుల్ని హరించే చట్టాలను,మాఫు చేయడం అవసరం.

99. పరులకు నకలుగా తయారవడమంటే, మనకుండే సహజత్వాల్ని చంపవేయడమే

100. మానవులలోని మంచితనం, పువ్వులలోని సువాసనలాగ గుబాళిస్తుంది.

101. క్రమబద్ధంగా చేసే కార్యాలు, నిరర్ధకం కాజాలవు

102. వ్యవసాయదారుడే, దేశమాతకు ప్రాణాలు.

103. కృషీవలులకు ఉపకారం కల్గినప్పుడే, దేశానికీ కుశలం కల్గుతుంది.

104. మంచిగ్రంధాలు అసలైన ఆప్తమిత్రుల వంటివి.

105. పొదుపు ఉద్యమం ఉత్తమమయినదే. అవసరం వచ్చినప్పుడు అది ఆదుకొంటుంది.

106. ఆడవారివలె సిద్ధం కావడం. విజ్ఞానమన్పించుకోదు.

107. అదృష్టంకన్న మిన్నయైనది విశ్వాసం. పట్టుదలగలకార్యాకర్త అదృష్టంకోసం అర్రులు చాపడు.

108. గునపాన్ని చేత్తోపట్టుకుంటే, భూదేవి బంగారాన్ని యిస్తుంది గునపాన్ని పట్టే రైతులంటే నాకెంతో ప్రీతి.

— -

నెహ్రూజీ సుభాషితాలు

(కూర్పరి : వాడ్రేవు శేషగిరిరావు)

ప్రస్తావన – మహామహులు ఏమాట మాట్లాడినా అది సుభాషితమే అవుతుంది. ఆకోవకే చెందిన శ్రీ జవహర్ ఎవరు ఎప్పుడు ఎక్కడ దేనినిగురించి అడిగినా అప్పటికప్పుడు ఆశుగా ప్రజారంజకంగా ప్రసంగించటం, వ్యాసరచన రాయటం పరిపాటి. అలా ఆయన చేసిన రాసిన, ప్రసంగ, వ్యాసాలలోని కొన్నిటిని తీసుకుని నేర్పుగా ఏర్పరచి మార్పుచేసినవే ఈ సుభాషితాలు. వీటి నిందులో పొందుపరుస్తున్నాం

"ఏదైనా ఒక ప్రచండమైన ఒత్తిడి, ఆపనిని విధిగా చేయిస్తే తప్ప, ఒక ప్రబలమైన సామ్రాజ్యం. ఒక దేశంపై తన అధికారాన్ని వదులుకుంటుందని, ఒక ఉన్నతజాతి తన గౌరవాధికారాలను వదులుకుంటుందని భావించడం భ్రమయే కాగలదు". 1

"సుడిగాలీ, పెనుగాలీ, తుఫానులూ, ఎంత భీకరంగా వీచినా స్వాతంత్ర్య జ్యోతిని మనం ఆరిపోనివ్వరాదు". 2

"ఈ ఏకప్రపంచంలో శాంతి అవిభాజ్యమైనది. అలానే స్వేచ్ఛ, సౌభాగ్యం, విపత్తులుకూడాను. ఏమాత్రమూ వీటిని విడి విడిగా విడదీయరాదు". 3

"ప్రతీ దేశంలోకూడా, ఆత్మస్తుతి, ఆత్మనింద, అనే భిన్న మార్గాలు గోచరిస్తున్నాయి. ఈ రెండూకూడా అవాంఛనీయము లూను, అపరిగణనీయములూను. మనం భావోద్వేగ పూరిత మార్గాలద్వారా కాక, వాస్తవాన్ని ధైర్యంగానూ, గంభీరముగాను ఎదుర్కొనడం ద్వారా జీవితాన్ని అర్థం చేసుకోవాలి". 4

"రహస్యమైన పనిగాని, రహస్యంగా వుంచాలనుకొనే పని గాని! ఎన్నడూ చేయకు. ఏదైనా దాచాలనే కోరిక నీభీరుత్వాన్ని వెల్లడిచేస్తుంది. ఈ భయమనేది చాలా చెడ్డది. అది నీవు సిగ్గు పడవలసిన విషయం." 5

"మనం పూర్తిగా తెలిసినవారిలా, కాకపోవుడం మంచిదే అయింది. ఒకానొకవేళ అలాంటి వారు ఎవరైనా వుంటే, "ఇక నేర్చుకోవడానికి ఏమీ లేదుకదా?' అన్నా వారు అప్పుడప్పుడు విచారమందక తప్పదు." 6

"ఈరోజులలో, మన నాగరికతౌన్నత్యాన్నీ, విజ్ఞాన వింతల్నీ గూర్చి డంబాలు పలికేవారు చాలామంది కనిపిస్తున్నారు. వీరు మాటలేగాని, చేతలు ప్రజలకు చూపలేనివారు సుమా?" 7

"మనం దారిద్ర్యాన్నీ, క్లేశాన్నీ, మన మాతృభూమినుంచి పారదోలాలి. మన ముందున్న ఘనతర కార్యసాధనలో మనతో సహకరించకుండానూ, ఆలోచించకుండానూ, చేస్తూవున్న పెక్కు మంది మెదళ్ళలోని బూజునుకూడా సాధ్యమైనంత వరకూ తొల గించాలి." 8

"మానవులు జన్మిస్తూ వుంటారు, మరణిస్తూ వుంటారు, ప్రభుత్వాలూ, సామ్రాజ్యాలూ, కొంతకాలం గొప్పగా ప్రకాశించి గతంలోనికి మరుగుపడిపోతూ వుంటాయి కాని! ప్రాచీన సంప్రదాయం మాత్రం పరంపరగా వస్తూనే వుంటుంది. తరం, తరువాత తరం, దీని ముందు మోకరిల్లుతూనే వుంటుంది." 9

"మనం గతంతో సంబంధాలు ఉంచుకోవడం, ఎంత ఆవశ్యకమో, మన ప్రగతిని అడ్డగించే సనాతన దురాచార బంధాలను త్రెంచుకోవడంకూడా అంతే ఆవశ్యకం సుమా!" 10

"ఏది చెయ్యవచ్చు? ఏది చెయ్యరాదు? ఏది తప్పు? ఏదిఒప్పు? అనే విషయాన్ని నిర్ణయించుకోవడానికి. వాదోపవాదం సరియైనది కాదనినాఊహ. మనందానిని గురించి వాదోపవాదాలు చేస్తూ, తర్కిస్తూ వుండాలి. అందువేత కోలదిగా నిజం బయట పడుతుంది." 11

"పంటపొలాలలోని రైతూ ఫ్యాక్టరీలలోని శ్రామికుడూ! ప్రపంచానికి ఆహారాన్నీ, వస్తువుల్ని ఉత్పత్తి చేస్తున్నప్పటికీ పేరు పేదవారై వుండడం ఆశ్చర్యకరం. మన దేశస్వాతంత్ర్యాన్ని గురించి మనం ముచ్చటిస్తున్నాము. అయితే ఈ తారుమారు విధానం అంతరించి పోవాలి. అలా జరగనంతవరకూ, ఎవరి శ్రమఫలితాన్ని వారనుభవించు పరిస్థితులు రానంతకాలం, మనమే స్వరాజ్యాన్ని సాధించినా లాభమేమిటి?" 12

"తమకై తాము కష్టించి పాటుపడడం. తమ పరువుకు భంగకరమనుకొంటూ మూర్ఖులు భావిస్తారు. ఈ భావన నీచమైనది" 13

"గతం మనకు అనేక వరాలను ప్రసాదించింది. ఈనాటి మన నాగరికతా, సంస్కృతీ, శాస్త్రవిజ్ఞానమూ, సత్యాన్ని గూర్చిన

కొన్ని దృక్పథాల పరిజ్ఞానమూ, ఈలాంటివన్నీ మనకు సుదీర్ఘం అయిన గతం ప్రసాదించిన వరాలే." 14

"భవిష్యత్తుపట్లకూడా మనకొక బాధ్యతవుంది, గతం పట్ల మనకున్న ఉపకార బద్ధతకన్నకూడా ఈ భవిష్యత్తుపట్ల గల బాధ్యత అత్యధిక స్థానాన్ని కోరుతుందనటం సత్యమే. ఏలననగా గతం గతించి పోయింది. కావున దానిని మార్చలేము. భవిష్యత్తు ఇకముందు రాబోతుంది. కనుక దానిని ఏకొంచెమైనా మార్చి తీర్చి దిద్దగలమేమో? గతం సత్యాన్ని గూర్చి ఏ కొంచెమైనా జ్ఞానాన్ని ప్రసాదించినట్లయితే, భవిష్యత్తుకూడా జ్ఞానాన్ని గూర్చిన దృక్పథాలను కొంచెం దాచి వుంచుతుంది. దానిని వెదకకొనుటకై మనలను ఆహ్వానిస్తుందని భావించాలి." 15

"భవిష్యత్తును భావిస్తూ, గతాన్ని స్మరిస్తూ, వర్తమానాన్ని పరిశోధించి దానిని కదిలించేశక్తుల్ని కనుగొన ప్రయత్నించడంద్వారా సూటి సమాధానాన్ని పొందాలి నిగ్గుతేల్చి, నికరమైన జ్ఞానాన్ని సంపాదించుకోవాలి." 16

"కష్టపడి పనిచేయడం ఈతరంవారి కర్తవ్యం. ఈ కష్టం నిర్మాణాత్మకంగా వుండాలి. కాయకష్టాన్ని నిర్మాణయుక్తంగానూ, సృజనాత్మకంగానూ, సక్రమమార్గంలో పెట్టి ముందు తరాలవారు సుఖపడడానికి, అనువుగా దేశాన్ని బలోపేతంగా చేయడానికి మన తరంవారు శాయశక్తులా కృషిచేసారనే పేరు తెచ్చుకోవాలి." 17

"మనం విధిగా సాగించవలసివచ్చిన బ్రహ్మాండమగు ఈపోరాటంలో అందరమూ, ఏమతానికి చెందిననూ, ఏవర్గానికి చెందిననూ, ఏ పార్టీకి చెందిననూ, ఒకరినొకరు కలసి చేయిచేయి కలిపి సోదరుల్లాగ నడుచుకోవాలని కోరుమన్నాను. భారత జాతీయులలో,

లక్ష్యంలో, మన దేశభవిష్యత్తులో, నాకుసంపూర్ణ విశ్వాసం వుంది దేశ భవిష్యత్తుకై చేసే కృషిలో మనం కొన్ని చిక్కులను ఎదుర్కొనవలసివస్తుంది. భవిష్యత్తులో మనకు ఏలాంటి యిబ్బందులు సంభవించిననూ, వాటిని ధైర్యంగా ఎదిరించాలనిన్నీ, భారత దేశ ఉజ్జ్వల భవితవ్యంపట్ల పరిపూర్ణ విశ్వాసం వుంచాలనిన్నీ, మీ అందర్నీ నేను కోరుతున్నాను.” 18

“ఇదివరలో కొన్ని శతాలుగా ప్రపంచ రాజకీయాలలో ఏలాంటి సంబంధమునూ పెట్టుకోని కొన్ని దేశాలున్నాయి. కాని ఈనాడవన్నీ మేల్కొన్నాయి ఆ దేశ వాసులలో ఈనాడు చైతన్యం వచ్చింది, ఇంత దాకా లెక్కజేయని వాటినిన్నీ, చూసీచూడనట్లు దాటించుకొనిపోయిన వాటినిన్నీ ఇక ముందునుంచి ఏమాత్రమూ ఉపేక్షింపరాదని వారు తలపోస్తున్నారు ఆసియా ప్రస్తుతం ప్రపంచ విషయాలలో ముందడుగు వేసిందని నేను గట్టిగా చెప్పగలను. భవిష్యత్తులో యిది మరింతగా ముందడుగు వేయగలదు.” 19

“అమెరికాను గూర్చి భారత దేశపు మారుమూలల్లోసహితం తెలియనివారంటూ లేరు. అమెరికాను ఉన్నతస్థానంలో ప్రతిష్ఠించిన, ఆ దేశపు ఆశయాలూ, ఉద్దేశాలూ అంటేనే మనమెంతో గౌరవిస్తాం. అభినందిస్తాం. అయిననూ మనం ఆయా దేశాల చారిత్రములనూ, సంస్కృతులనూ తెలుసుకొన్నప్పటికిన్నీ, మనం మన ఆశయాలతో ఏకీభవించని దేశవాసులనుగూడా, మంచిమనస్సుతో అర్థంచేసుకోవడమూ, వారిని అభినిందించగల హృదయముండడమూ కూడా అవసరమే. ఈలాగున పరస్పరం ఒకరి నొకరు మంచి మనస్సుతో అర్థం చేసుకోవడంవల్ల సమిష్టి ధ్యేయాన్ని ఏర్పరచుకోవడానికి మంచి రాచబాట ఏర్పడుతుంది.” 20

"ప్రస్తుతం, ప్రపంచంలో దేశదేశాలమధ్య ప్రజలమధ్యనూ పరస్పరావగాహనయూ, అభినందనయూ, లోపించిందనవచ్చును. ఆకారణంచేత అమెరికా, అంతరంగాన్ని అర్థం చేసుకోవడానికిన్నీ, మీ యెదుట మాహృదయాన్ని బయటపెట్టడానికిన్నీ నేను యిక్కడికి యీ యాత్ర సలిపివచ్చాను. ఈవిధమైన పరస్పరావగాహనసూ, సహకారాన్నీ మనం వృద్ధి చేసుకోగలమని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను." 21

"శాంతి ధ్యేయంగా లేని విజయం శాశ్వత సత్ఫలితాల్ని యివ్వజాలదు. గెల్చిన వారును, ఓడినవారును, కూడా భయంకరమైన గతంలోని గాయాల శాధలలోనూ, భవిష్యత్తుపై నెలకొన్న భయంలోనూ ఒకేరకంగా శాధలుపడతారు. ప్రపంచం నేడీ స్థితిలోనే వున్నది. మానవుని కర్కశ శక్తినిగాని, మనందరి మానవత్వాన్ని గాని గొప్పచేసి చెప్పడం కాదిది. దురదృష్టకరమైన ఈ వాతావరణం యిలాగే వుండిపోతుందా! ఈ శాస్త్రవిజ్ఞానము, సంపద వినాశనానికే తలవొగ్గుతుందా? పెద్దా చిన్నా అనే తేడా లేకుండా ప్రతీ దేశీయులూ యీప్రశ్నలకు జవాబు యియ్యాల? ఎంత పెద్ద దేశమయితే, యీ నా ప్రశ్నకు సమాధానం యివ్వడంలో అందులకు కృషిచేయడంలో, దాని బాధ్యత అంత పెద్దదిగా వుంటుంది?" 22

"ఆత్మ భవిష్యజ్జీవితం. కార్యాకారణ కర్మసిద్ధాంతాలను నమ్మే వాతావరణంలో నేను పుట్టిపెరిగాను. వీటి ప్రభావం నా మీద వుంది. అందుచేత ఒకవిధంగా యీ సిద్ధాంతాలను నేను అనుకూలుడనగే చెప్పుకోవాలి. చిట్టచివరకు మిగిలేదానిని గూర్చి ఆలోచిస్తే, అనేక సంపదచిక్కులకు దారితీసినప్పటికీ, జీవి భౌతిక దేహం మరణించిన తర్వాతకూడా, ఆత్మ నశించకుండా వుంటుందనీ, జీవిత

చర్యలు కార్యకారణ సిద్ధాంతానికి లోబడే వుంటాయనీ అనడం హేతుయుక్తంగా వుంటుంది. ఆత్మను విశ్వసిస్తే, పునర్జన్మ సిద్ధాంతంలో కొంత న్యాయం వున్నట్లు గోచరిస్తుంది.'' 23

''ప్రాచీన శిథిలాలూ, గ్రంథాలూ, అవశేషాలూ, గత వైభవ సంస్కృతి చిహ్నాలు. ఇవన్నీ భారత దేశాన్ని అర్థం చేసుకోవడానికి ఉపయోగపడినా, అవి నేనెదురుచూస్తూవున్న సమాధానం ఇవ్వడంగాని, నన్ను సంతృప్తి పరచడంగాని చేయలేవు.'' 24

''భారతీయుడు అనే పదానికంటే, దేశానికి గాని, సంస్కృతికిగాని, మన విభిన్న సంప్రదాయాల చారిత్రక సంకలనానికిగాని, సరిగా అర్థించే సరియైనపదం ''హిందీ'' హిందుస్థాన్‌కు సంక్షిప్త రూపమైన ''హింద్'' నుంచి ఈ పదం పుట్టింది. ఈ ''హింద్'' అనేక భారత దేశానికి పర్యాయపదంగా ప్రస్తుతం కూడా వాడుకలో వుంది, పశ్చిమ ఆసియా, ఇరాన్, టర్కీ, ఇరాక్, ఆఫ్ఘనిస్థాన్, ఈజిప్టు, మొదలైన దేశాలలో, భారత దేశం, ఎప్పుడూను ''హిందూ దేశం'' అనే వ్యవహరింపబడుతుంది.'' 25

''ప్రతీపనికీ ఆటంకాలు ఎదురవుతుంటాయి. అలా జరిగినంత నే చేతులు ముడుచుకొని కూర్చోకూడదు. ఒక చేతితో ఆటంకాలను గెంటివేస్తూ, మరో చేతితో తలపెట్టిన పనిని చెయ్యాలి. అలా చేస్తే, మనం ముందుకు వెళతాను.'' 26

''తమ ప్రజలు తన కేదో క్రొత్తవిధానాన్ని కల్పించినంత మాత్రాన, తాము మహానాయకులు కాజాలరు. జనాంగంలో, దానివున్న వుత్తమ భావాలను గుర్తించి, వానినిసక్రమ పద్ధతులలో మంచి ఫలవంతాలుగా చేయగల్గితేనే మహానాయకులవుతారు.'' 27

''మానవుడు, తననాల్కతో నేర్పుగా మాట్లాడిననూ, తెలివిగా రెండుచేతులూ వాడిననూ, మెదడు మిక్కిలీ పనిచేసిననూ;

లాభం లేదు. విశాలదృక్పథమూ, సక్రమప్రవర్తనమూ, ఈ రెండే ప్రధానమయినవి. కావున ఈ రెంటికిన్నీ బలమైన పునాదులు పడ్డప్పుడే మానవుని జీవితం సార్థకమవుతుంది.'' 28

''మన పూర్వపు సంస్కృతిక సంపద, పరంపరా సంక్రమించడం కంటె లాభసాటి అయినదీ, గర్వప్రదమయినదీ, ఇంకొకటి లేదు. అంతమాత్రాన కేవలం పూర్వ సంస్కృతికి సంపదను చూచుకొంటూ, మురుస్తూ, చేతుల్ని ముడిచి కూర్చోని జీవించడం కంటే ప్రమాదమైనది మరొకటి లేదు.'' 29

''యథాతథంగా మన పూర్వులను అనుకరించినంతమాత్రాన ఎవ్వరూ సౌభాగ్యవంతులు కాజాలరు, నూతన విధానాలను కనుగొనే ప్రయత్నమునూ, సృజనాత్మక కృషినీ, మిక్కిలి ఉత్సాహంతో చేయడం, వీటి మూలంవలననే ప్రతీ జాతీ సౌభాగ్యవంతమవుతుంది.'' 30

''విజ్ఞాన శాస్త్రంవలన, శాస్త్రీయ దృక్పథమూ, శాస్త్రీయ స్వభావమూ, జనులకు ఏర్పడతాయి. విజ్ఞానశాస్త్ర అనుభవాన్ని సంతరించుకోవడమూ, దానిని ఆచరణలో పెట్టడంకంటే శాస్త్రీయ దృక్పథాన్నీ, శాస్త్రీయ స్వభావాన్నీ అలవాటు చేసుకోవడం ఉత్తమమయింది.'' 31

''మన ఆశయాలను వదలుకొనుటయూ హక్కుల్ని విడనాడుటయూ, అవమానానికి గౌరవహీనంగా లొంగిపోవడమూ, అసలయిన అపజయం'' 32

''ఎటువంటి వికారమూ, ఏలాంటి చలనమూ, పొందక, పైపై పొగడింపులను, అన్నింటినీ, అధిగమించేవాడు ఒక ఋషి అవుతాడు. అందుకు భిన్నంగా వుండేవాడు, మానవాడవుడగు [illegible]సుడవుతాడు'' 33

"ప్రజలు ప్రకృతిలో తమకేలాంటి సంబంధమూ లేదు." అనుకునేకాలం గతించిపోయింది. ప్రకృతి ప్రసాదించే శక్తిపై ప్రజల భవిష్యత్తు ఆధారపడియే వుంటుంది" 34

"మానవునికి జీవితంమీద కోరికా, కృషియూ, తగ్గినకొలదీ స్వయం నిర్మాణశక్తియూ, తక్కువై అనుకరణభావం పెరుగుతుంది" 35

"పగవారు కావించే గాయాలకంటె స్వయంకృతివల్ల కల్గిన గాయాలు మానడానికి చాలా కాలం పడుతుంది" 36

"హేతువాదంనకు అతీతమువకుండా ప్రయోగంచేతనూ, అనుభవంవల్లనూ తెలిసుకొన్న జ్ఞానానికి మనం కట్టుబడి వుండాలి. మనుష్యుని దైనంది జీవితంనకు సంబంధం లేనటువంటి, ఆకాశ పంచాంగానికి దూరంగా వుండడం మంచిది" 37

"ప్రకృతియొక్క అపారశక్తి ముందు మానవుడు చిన్న పురుగువంటివాడు. అంతములేని ఈ జగతిలో ఆతడు ఒక యిసుక రేణువే, అయినను, ఆతని బుద్ధివలన పంచభూతాలను ఎదిరించి వాటిని తాను జయించడమునకు తయారవుతాడు" 38

"మన కుండుకున్నదీ, మనమూ, గతంలోంచి రావడమే. గతంలోపుట్టి, గతంలో మునిగే మనమున్నాము, కనక గతాన్ని గుర్తించకుండా వుంటే, వర్తమానం సహితం మన కవగాహన కాజాలదు" 39

"జరిగిన దానిని, జరుగుతూవున్న దానితో కలిసి, జరుగబోయేదానికి ముడిపెట్టడం, అలా ముడిపెట్టలేనివో తెంపు చేసుకోవడం, యోచిస్తూవుండడం, కృషిచేయడం ఇవి అన్నీ జీవితమునకు చైతన్యాన్ని చేకూరుస్తాయి" 40

"భారతీయులలో, భిన్నత్వమూ, వివిధత్వమూ, ఎంతగా గోచరించినప్పటికీ, ఎందెందు పరిశీలించినా ఆశ్చర్యకరమైన ఏకత్వం సహితంవుంది. యుగయుగాలుగా మనమెన్ని చిక్కులలో పడినను, ఆ ఏకత్వమే, భారతీయుల్ని ఒక్కటిగా వుంచగల్గుతుంది" 41

"కులతత్వం, ఆలోచనలోనూ, ఆచరణలోనూ, రాచరికీయ లక్షణాలతో వుంది. ఇది ప్రజాసామ్య పద్ధతికి వ్యతిరేకమయినది" 42

"నాగరికత ఏదైనా, పైవారినుండి కొట్టే దెబ్బల మూలం కన్న, అంతర్గత వైఫల్యాల మూలంగానే మిక్కిలీ క్షీణిస్తుంది" 43

"యుద్ధాల మూలంగా, మానవుల మేధస్సులు బండబారుతాయి. తమ జాతి దృక్పథంగాక, ఇతర ఆలోచనలను పుట్టనివ్వవు" 44

"జరిగిపోయిన దానిని గ్రుడ్డితనంగా గౌరవించడమెంత చెడుగో దానిని తిరస్కరించడం సహితం అంతే చెడుగు. ఈ దృక్పథాలు రెంటిమీదను, ముందు జరుగబోయేది నిర్మితం కాజాలదు. జరుగుతూవున్నదిన్నీ జరుపవలసినదిన్నీ, జరిగిపోయిన దానినుండియే పుట్టి, దాని ముద్రనే వహించి వుంటాయి" 45

"మానవజీవితంలోని క్షణక్షణమూ మిక్కిలి విలువైనది. అనవసరంగా గడిచిపోయిన క్షణాలు ఎంత ఖరీదుపెట్టిననూ, మరలా రాజాలవు" 46

"పొదుపునకు ఒక రకమైన నియమంగలదు. ఆ నియమాన్ని పాటించనప్పుడు, పొదుపరితనంకూడా లోభితనమే అవుతుంది". 44

"దేశద్రోహులు, సుందరమైన దేశమాత శరీరంపై కుష్ఠువ్యాధివంటివారు" 47

''తప్పుడు మార్గాలను, ప్రవర్తించే వారు నాయకులుగా, ఉండినంత కాలమూ దేశానికి అపాయం దాపురిస్తుంది'' 49

''వంశ పరువుప్రతిష్ఠల కొరకు కొందరు ప్రాణాలర్పిస్తారు. ఆలాంటి వంశాలకు భారతమాత తల్లి, అట్టి భారతాంబ గౌరవ మర్యాదల్ని సదా మనస్సులో వుంచుకోవాలి'' 50

''మనస్సు మలినంగా వుంటే. దేవాలయంలో దీపం వెలిగించడం శుద్ధ దండుగ'' 51

''ఆత్మశక్తి వుంటే, సింహాన్ని సహితం, వట్టి చేతులతోనే ఎదురించి తరిమి వేయవచ్చును'' 52

''బిరుదము నిన్ను దానంతట అదే వెదుక్కొని రాగల కార్యాన్ని చేయాలి కాని, బిరుదము కొరకు నీవే కార్యాన్ని చేయరాదు'' 53

''కొండెము చెప్పే వారితో మిత్రత్వం నెరపడమంటే, తనను తానే నాశనం చేసుకోవడ మన్నమాట'' 54

''అనేక పనులు మనముందు వుంటాయి; వాటిలో సీుచిత్తమొచ్చిన పనిని నిర్ణయించుకొని, దానిని సంపూర్తి చేయుడమే ఉత్తమం'' 55

''ఎలెక్షన్‌లలో, తప్పులు జరుగరాదు. అవి చాల పవిత్రవంతములైనవి. ఎలెక్షన్‌లు ఒప్పుగా వుంటేనే, దేశం ఒప్పుగా వుంటుంది'' 56

''ఛాతీ విరుచుక తిరగడం. వీరత్వం కాజాలదు, తుపాకీ నూటాలకూ, గుండ్లకూ, ఎదురొడ్డి నిల్వగలమా, నిల్వలేమా, అనే భావనలోనే వీరత్వముంటుంది'' 57

''నీళ్ల లోని ఓడవంటిదే దేశం. దానిలో ఏపాటి బలహీనత అనే చిల్లి వుండినమా, దానికి అపాయమే'' 58

"పరుల గొప్పతనాన్ని చూచి. అసూయపడడం కంటె, మనమున్నూ, వారిలాగే ఉంటానికి ప్రయత్నించుకోవాలి" 59

"జయ్ అంటూ జండాపట్టుకొని, ముందు నడిచినంత మాత్రాన తాను నాయకుడు కాడు. నాయకుడు కావడానికి సామర్థ్యమూ, ప్రజల అభిమానమూ, ముఖ్యావసరం" 60

"వాగ్వాదాలవల్లనూ, కలహాలవల్లనూ, ఏవిషయమూ పరిష్కారం కాదు. పరస్పర సంభాషణలతో చర్చించినచో ఏవిషయమైన పరిష్కారమగుతుంది" 61

"అసత్య వాక్యాలాడుతూ, పనిచేయవచ్చును. కాని, కొన్నాళ్లకైనా వాటి బండారం బయటపడక మానదు. అప్పుడా అసత్య వాక్యాల విలువ దాగదు" 62

"జీవితం పరమోత్తమమైనది, వీలయినంతవరకూ, దానిని సత్కార్యాలకే సమర్పించాలి" 63

"దేశంయొక్క బలాన్ని, దానికున్న సైనికసంఖ్యనూ, ఆయుధ సంపత్తినీ, బట్టి అంచనా వేయరాదు. ఆ దేశంలోని ప్రజలలో గల సంఘీభావాన్నీ, సోదరభావాన్నీ బట్టి అంచనా వేయాలి" 64

"దేశంయొక్క బలము, ఆ దేశపరిస్థితులమీదనే గాక, మొత్తం ప్రపంచానగల రకరకాల శక్తుల బలాబలాల తూకంమీద సహితం ఆధారపడివుంటుంది" 65

"అసమర్థతగా ప్రభుత్వం తయారయినపుడు. ఏకొంచెం విమర్శనచేసిననూ, ప్రభుత్వ కోమలదేహానికి నొప్పి కల్గుతుంది. అసమర్థతగా తయారైన కొలదీ, విమర్శకులమీద ఆగ్రహావేశాలు వెళ్లగ్రక్కుతూవుండడం జరుగుతుంది" 66

"ప్రపంచానికి అతీతంగావుండే విషయాలను గురించి, ముచ్చటించడం పిచ్చితనమే. ప్రపంచానికి సంబంధించిన విషయాలనుగురించే

ముచ్చటించుకోవడం ముఖ్యం. మనస్సూ, హృదయమూ. ప్రపంచ లోనే ఉండడం. ప్రయోజనమవుతుంది'' 67

''మానవుల్ని అనేకవిధాల వెనక్కి, మధ్యయుగాలనాటికి నడిపించేది ఫాసిజం. ఇది జాత్యాధికారాన్నీ, జాత్యహంకారాన్నీ; ప్రోత్సాహం చేస్తూంది. ''రాజు దైవాంశ సంభూతుడు'' అనే దానికి మారుగా ''ఒక నాయకుడు దైవాంశ సంభూతుడు''అంటూ వాకొంటుంది ఫాసిజం'' 68

''గడ్డిపరకా, గడ్డిపరకా, ఒకటిగా ఏకమయితే, ఏనుగును బంధిస్తుంది. అలాగే, ఐక్యతవల్లనకల్గే శక్తిచేత ఏఅసాధ్యకార్యాన్నైనా సాధించ వచ్చును. 69

''చిన్న నిప్పురవ్వ గ్రామానంతటినీ పరశురామప్రీతి చేస్తుంది. ఆవిధంగానే ఒక్క దేశద్రోహి దేశంలోని ప్రజలనందరినీ బానిసలుగా చేస్తాడు'' 70

''దేశానికి మానవుని ప్రతీరక్తంచుక్కా ఉపయోగపడాలి. రక్తం ధారపోసిగాని, దేశాన్ని రక్షించుకోలేము. వెండి బంగారాలు దేశస్వతంత్రమును కాపాడలేవు'' 71

''ప్రకృతిసిద్ధంగా మొగానికి అందం వస్తుంది. హృదయానికి అందం మనం చేసుకుంటేనే గాని రాదు. ఈరెండింటిలో హృదయ సౌందర్యమే ఘనమైంది. 72

''అహంభావం గలవానిని మంచిమార్గాన్ని త్రిప్పాలంటే వానితో మాట్లాడరాదు. ఆతనిని చూడరాదు, ఇదిఅతని అహంభావం పోవడానికి ఔషధం'' 73

''ఈశతాబ్దంలో రవీంద్రనాథ టాగూరూ, మహాత్మాగాంధీ, భారతదేశంలోని ప్రముఖ వ్యక్తిద్వయం. వారిని అర్థంచేసుకొని, పరి

శీలిస్తే మిక్కిలీ ప్రయోజనమవుతుంది. టాగూరు శ్రామికులందు సానుభూతితో ప్రజాస్వామ్యవాది అయితే; గాంధి ప్రజలమనిగనూ, భారతీయ రైతుకు ప్రతిబింబంగనూ, ప్రాచీన సంప్రదాయానికి ప్రతినిధిగానూ అయ్యారు. టాగూరు ఆలోచనాపరుడు. గాంధీ కార్యశీలుడు. వీరిద్దరూ భారత దేశపు వేరు వేరు దృక్పథాలకి ప్రతినిధులుగా మనమూహించాలి. వీరిద్దరి దృక్పథాలూ శృతికలిసి ఒకదానిని మరొకటి ప్రశంసించేవిగా వుంటున్నాయి'' 74

''మన పంటభూములే మనకు స్వర్గం, ఏలననగా పంటపొలాలలో బంగారం పండుతుంది'' 75

''బీదల పేదతనం గారడీ చేస్తే పోదు. అందుకు తగిన కృషిని చెయ్యాలి పేదల్ని ఆదరిస్తే, మనగౌరవం అతిశయిస్తుంది'' 76

''పేదరికం మానవుని తరచుగా ఘనునిని చేస్తుంది. పేదరికం మనకు చాలా గుణపాఠాలు బోధిస్తుంది'' 77

''ధర్మమనగా సత్యమూ, అహింసా, వీటి ఆచరణమే కాకుండా దేశకాల పరిస్థితులనుబట్టే, వ్యక్తుల విధానాన్ని బట్టే నిర్వచించాల్సి వుంటుంది. మూలసూత్రాలు మాత్రం మారజాలవు. అయితే, కాలానుగుణ్యముగా విధులునూ, బాధ్యతలునూ మార్పు జెందుతూ వుంటాయి'' 78

''నిత్యమునూ మార్పులు జెందుతూవున్న, ఈప్రపంచాన ఒకవిషయము మరోదాని ఫలితాన్ని చెప్పుటకు సాధ్యంకాదు'' 79

''విప్లవకరమైన మార్పులు రావాలని చెప్పుతున్నారు. ఆ మార్పులకొరకు నిలబడాలంటే, ప్రజల్లో విప్లవకరమగు మనస్తత్వాన్ని వృద్ధిచేయాలి. అందుకు వ్యతిరేకముగా జరిగే ప్రతీపనియూ దేశానికి ప్రమాదాన్ని తెచ్చిపెడుతుంది'' 80

''కులవ్యవస్థ సంప్రదాయ వాదముమీద ఆధారపడిన అహం భావపు దృక్పథము. ఈదృక్పథం నూతన స్థితిగతులకూ,పరిస్థితులకూ ప్రజాస్వామ్యానికీ పూర్తిగా వ్యతిరేకమైనది. కావున ఆదృక్పథం పూర్తిగా మారాలి'' 81

''ఇంటిలోని తగవులు బయటవారు వినకుండ చేసుకోవాలి, ఇంటిని స్వర్గతుల్యంగా చేసుకోవాలంటే పిన్న పెద్దలెల్లరికోడనూ కలిసికట్టుగా వుండాలి'' 82

''హృదయంలో మలినం ఉన్న వ్యక్తి ఆరోగ్యంగా వుండడు. హృదయాన్ని గాయపర్చుకోకూడదు. అది గాయపడితే మానవునికి ఏనాటికైనా ప్రతీకారం చేయకమానదు. కావున హృదయాన్ని పరిశుభ్రంగా వుంచుకోవాలి'' 83

''నాల్గుగోడలమధ్యనూ, నివసించే మానవుని అభిప్రాయాలు చెడతాయి. నాల్గుగోడలమధ్యనూ కూర్చున్న అభిప్రాయాలు నిలువ నీరుతో సమానమై సంకుచితంగా వుంటాయి. 84

''పై పై మార్పుల్ని మాత్రమే కలిగించే, ఇతర విప్లవాల లాంటివికాజాలదు.సాంఘిక విప్లవంయీవిప్లవంలో రాజకీయ విప్లవం సహితంకూడి వుంటుంది.ఇది సంఘచరిత్రనే మార్పు చెందిస్తుంది''85

''దేహానికి విశ్రాంతిన్నీ, మనస్సుకు శాంతిన్నీ, మంచివే. అవి ఆలోచనలకు త్రోవ చూపిస్తాయి. విశ్రాంతి మంచిదైననూ. దానిని సోమరితనం సైదోడుగా వుంటుంది. 86

''కవిన్నీ, చిత్రకారుడున్నూ, రాబోయే ఫలాలను సూచించే వారుగా భావించబడడంలేదు. వీరికి ప్రస్తుతం గౌరవం సున్న. వీరి కెప్పటికైనా గౌరవం రావడం వుంటే, అది వారి మరణం తర్వాతనే వస్తుంది'' 78

"ప్రస్తుతపు పరిస్థితులు అనుకూలంగా తమకున్నప్పుడు ఎటు వంటి వారునూ మార్పును కోరరు. మార్పును కోరకపోవడమే గాక, యథాతథంగా వుండడానికై శాయశక్తులా కృషిచేస్తారు. అయితే అలాంటి మార్పు వస్తేనే, అభివృద్ధియూ, ప్రజలయొక్క పరిస్థితులు చక్కబడుటయూ,సంభవించ గలదు"? 88

యుద్ధం ఎప్పుడైననూ, ఘోరమగు సంగతే, తరుచుగా జరిగే అంతః కలహాలు. దానికన్నా ఘోరం" 89

"సామ్రాజ్యతత్వంవల్ల జాతీయత ఉద్భవిస్తుంది ధనికతత్వం వల్ల పరిశ్రమలలో కార్మికులు సంఘాలుగా చేరుతారు వారు కలసి కట్టుగానిల్చి యజమానులతో పోరాడ్తారు. ఉద్యమాన్ని అణచాలనిన్నీ, ప్రజలను పీడించాలనిన్నీ దమననీతిని ప్రయోగిస్తే, వారు మిక్కిలి బలపడి, దృఢసంకల్పులుగానిల్చి, విజయాన్ని సాధించేటట్లు తయారవుతారు.

"యుద్ధాలు వస్తే, దారుణంగా ధనం వెచ్చించాల్సివస్తుంది. కిమ్మత్తుగల సామానును అది గుటకాయ స్వాహా చేస్తుంది. అందు వలన పర్యవసానమేమంటే, విధ్వంసమూ, అభివృద్ధి నిరోధమూ కల్గుతాయి. అందుచేత మానవుల శక్తిని వినాశ కార్యాలవైపు మళ్ళించ వలసివస్తుంది" 91

"దుష్టమైనకార్యాన్ని సిసలుగా హింసా రహితంగా నిరోధించడమే సత్యాగ్రహం. అదే శాంతి యుతమైన విప్లవం. అదే నాగరిక యుద్ధం. ప్రభుత్వ బల్మికి అది గొడ్డలి పెట్టు, జనులను కార్యోత్సాహాలను చేయడానికి గొప్పమార్గం. భారతీయుల ఆంతరంగిక మనో ప్రవృత్తికి సరిగ్గా అది సరిపడింది" 92

"ఉద్యోగంలో ఉండే వార్నీ, రాజకీయ కార్యవేత్తలనూ, సైనికుల్నీ వార్తాపత్రికలు గొప్పగా ప్రశంసిస్తూ, ఇంతటి మహాను

భావులు లేరంటూ ప్రచారం చేస్తాయి. మామూలు జనాంగం, నిజంగా వారు గొప్ప తెలివిగలవారనిన్నీ, కార్యశూరులనిన్నీ భావిస్తుంది వారికి లేనటువంటి ఘనతలు, మనం అజ్ఞానంచేత వారికి ఆపాదిస్తాము. కొద్ది పరిచయమైన పిదప వారునూ మామూలు మానవులే అని తేలగలదు'' 93

''ప్రజలందరకూ నిజాయితీతో, పరులకోసమూ. భాగ్యవంతుల కోసమూ, పరుల శ్రమను దోచుకొనేవారి కోసమూ, కాకుండా సమాజంకోసమూ, తనకోసమూ పాటుపడాలని సోషలిజం చెప్తుతుంది'' 94

''విజ్ఞానం విరివిచెందిన కొలదీ, మూఢనమ్మకాలు దూరమైపోతాయి. విజ్ఞానం నానాటికీ ఎన్నో ప్రశ్నలకి జవాబులిస్తూవుంటుంది. జీవితాన్ని తెలుసుకోవడానికి తోడ్పడు తుంది'' 95

''ఒక్కొక్క సమయంలో, అన్యాయమూ, అసౌఖ్యమూ, లోకపురోషమూ మనల్ని దయాదాక్షిణ్యాలు లేకుండా నొక్కివేస్తూవుంటాయి. మన మనస్సులను చీకటికోణాలుగా చేస్తాయి. ఆ అంధకార బంధురంలో దారీతెన్నూ కనబడదు. ఈలాంటి పరిస్థితులలో, మనం ఆత్మవంచన చేసుకోకుండా ఉండడమే. మనకు మనమైనా నిజాయితీతో వర్తించడం మే లైరము?' 94

''ప్రతీ ప్రమాదమూ, దూరాన్నుంచి చూస్తే, నిజంగా మహాభీకరంగా వుంటుంది. అది దగ్గరకు వస్తే అనుకున్నంత భయంకరంగా వుండదు. నిజం చెప్పాలంటే, అది జీవితమునకు నూతన తేజాన్ని కల్పించే ఆ ప్తమిత్రంతో సమానమయింది'' 97

''హోదా చేజిక్కించుకొని, శ్రామికవర్గాన్ని అణచివుంచడానికి ప్రజాస్వామిక సంస్థలు తమకు ఉపయోగపడినంతకాలమూ

"కాపిటలిజము" ప్రజాస్వామికాన్ని పెంపొందనిస్తుంది. అది వీలు పడనప్పుడు కాపిటలిజము ప్రజాస్వామికాన్ని, త్రోచివేసి, పబ్లిక్కుగా భయోత్పాదకమైన హింసా సాధనంతో "ఫాసిస్టు" దారిని పడుతుంది" 98

"సోషలిజం జయప్రదంగా జరగాలంటే, అంతర్జాతీయంగానే అది జయప్రదం కావాలి. కాలగమనాన్ని ఎవ్వరూ వెనక్కి త్రిప్పలేరు" 99

"అనేక దేశాలలో జాతీయ ఏకత్వవాదాన్ని తిరిగి ఉద్ధరించడానికి "ఫాసిస్టులవంటివారు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తూవున్నారు. అట్టి వారల యత్నాలు నేటి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అంతర్జాతీయ లక్షణాలకు వ్యతిరేకమయినవే కావున అవి చెడిపోక తప్పదు" 100

"తమ లాభాలకు వీలైనంత కాలమూ యజమానులు తమ హక్కులను రక్షించుకోవడానికై ప్రజాస్వామిక సూత్రాలను పాటిస్తారు. అట్లుకాక అది తమ లాభాలకు వ్యతిరేకంగా వుండి, తమ హక్కులకు భంగం వచ్చేటట్లుంటే, అప్పుడు ప్రజాస్వామ్యాన్ని విడిచి, నియంతృత్వ విధానాన్ని అనుసరిస్తారు" 101

"కాపిటలిజానికి, కట్టకడపటి ఆశ్రయము ఫాసిజమే. ఇదే ప్రస్తుతం ప్రపంచ రంగంలో కమ్యూనిజానికి ప్రత్యర్థిగా నిలచి వున్నది" 102

"శాంతి గభీలున గగనంనుండి వూడిపడే వస్తువుకాదు. ప్రమాదమునకు మూలమైన కారణాలు తొలగిపోతేనే శాంతి సాధ్యమవుతుంది" 103

"యుద్ధంలో గెల్చినవారునూ, ఓడినవారునూ, ఎప్పటికైనా ఒకటి కాగలరేమోగాని, కమ్యూనిస్టులూ, కాపిటలిష్టులూ, ఏలాంటి

పరిస్థితులలోనూ కలవజాలరు. ఈ యిరుపక్షాలమధ్య సఖ్యత ఎప్పుడూ వుండదు. ఉన్నదల్లా తాత్కాలికమగు రాజీయే'' 104

''కొన్ని కొన్ని దేశాలలో ఆయుధాలను తయారుచేసే సంస్థలు, అన్నిటికీ దగ్గర సంబంధాలున్నాయి. దేశభక్తిని అవి ముసుగుగా ధరించి మృత్యు దేవతతో చెలగాటాలాడుతున్నాయి'' 105

''రాజకీయ సమానత్వమూ; ఆర్థిక సమానత్వమూ, సాధించడానికి ప్రజాస్వామ్య పరిధుల్ని విస్తరింప జేయాలి. ఈ ఆర్థిక సమానత్వం, మనకు శాస్త్ర, సాంకేతిక, విజ్ఞానాన్ని నేర్పి దానితో సరి సమానంగా ముందుకు నడిపిస్తుంది. ఈ సమానత్వం అటు సామ్రాజ్య వాదానికిన్నీ; ఇటు పెట్టుబడిదారీ విధానానికిన్నీ ఏవిధంగానూ సరిపడేది కాజాలదు'' 106

''ప్రతీ మతాన్నీ, ప్రతీ వ్యక్తినీ, ప్రేమ పూర్వకంగా చూడాలి. ఇదే మనలోని మంచి తనానికి ప్రత్యక్ష నిదర్శనం'' 107

''సాంఘిక సమానత్వమూ. వివిధ దేశాల మిత్రత్వమూ, ప్రపంచ సమాఖ్యా, మనలక్ష్యం అయినచో బలవంతంగా సోషలిస్టు రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవడం కొరకు మనం పని చేసి తీరాలి'' 108

ఓం శాంతిః

ప్రణాళికలూ - ప్రణాళికలు సాధించిన అభివృద్ధి

సంగ్రహణ : హరి వెంకటేశ్వర్లు B. A; B. Ed.

ప్రస్తావన :- ముందుగా నిర్ణయించుకుని చేసిన కార్యక్రమాలు ఫలవంత మౌతాయి. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే శ్రీ నెహ్రూ దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం కొన్ని కార్యక్రమాల్ని ముందుగా నిర్ణయించి అయిదు వత్సరాలు వాటికి గడువు పెట్టారు. వాటినే పంచవర్ష ప్రణాళిక లంటారు. ఒక్కొక్క ప్రణాళికలో ఒక్కొక్క విషయానికి ఎంత ఖర్చయింది - మొత్తం ఎంత! అవి సాధించిన అభివృద్ధేమిటి అనేవిషయాలు ఇందులో మీరు చదవగలరు.

I ప్రథమ పంచవర్ష ప్రణాళిక 1951 ఏప్రిల్—1956 మార్చి

ప్రథమ పంచవర్ష ప్రణాళిక 1951 వ ఏప్రిల్ 1 వ తారీఖు నుండి 1956 వ సంవత్సరము మార్చి 31 వ తేదీ ఆఖరుకు ఈ అయిదేళ్ళల్లోనూ సాధించవలసిన కార్యక్రమాలు, వాటికి వేసిన అంచనా ఖర్చులు:—

పని	దానికి కావలసిన సొమ్ము
1. వ్యవసాయము, సామాజకాభివృద్ధి	361 కోట్లు
2. నీటిపారుదలలు	168 ,,
3. బహుళార్థ ప్రాజక్టులు, జల విద్యుత్ప్రోజక్టులు	266 ,,
4. శక్తి (ఎలెక్ట్రిసిటీ)	127 ,,
5. రవాణా, వార్తా సౌకర్యాలు	497 ,,
6. పరిశ్రమలు	173 ,,

7. సంఘుసేవలు	340 ,,
8. వలస వచ్చిన వారి కొరకు	85 ,,
9. ఇతర పనులు	52 ,,
మొత్తం	2069 కోట్లు

అందుకు అయిన ఖర్చును యీ దిగువ రీతిని సంపాదించిరి. ఈ మొత్తం ప్రణాళిక ప్రారంభంనాటికే సేకరింపబడి ప్రారంభింపబడ్డాయి.

సంపాదించిన విధము	మొత్తము కోట్లలో	
1. రివెన్యూ, రైల్వే మొదలగు వానివల్ల	738	కోట్లు
2. అంతర్గత ఋణాల వల్ల	520	,,
3. దేశీయ యితర పన్నులు, అప్పులుయింకా రావలసిన విదేశీ సహాయము	365	,,
4. చేతికి అందిన విదేశీ సహాయం	156	,,
5. ఇంకా లోటు వచ్చిన సొమ్ము	290	
మొత్తం	2069	కోట్లు

పైన వ్రాసిన జాబితాలోని "చేతికి అందిన విదేశీయసహాయము" అన్న బాపతు సొమ్ము 156కోట్ల రూపాయలున్నా అమెరికా నుండిన్నీ కామన్ వెల్తునుండిన్నీ అంతర్జాతీయ బ్యాంకునుండిన్నీ సంతరించబడింది. తుదకి ఈ ప్రథమ పంచవర్షములూ పూర్తయ్యే సరికి మొత్తం 2331కోట్లుమాత్రమే ఖర్చు పడ్డాయని ప్రకటింపబడినది.

ఈప్రణాళికలో ప్రభుత్వదృష్టి విశేషంగా వ్యవసాయము మీదను, నీటి పారుదలల మీదను మాత్రమే కేంద్రీకరింపబడినది. అందు చేత బాక్రానంగల్, చెంబల్, దామోదరలోయ,హీరాకుడ్

తుంగభద్రావంటి పెద్ద ప్రాజక్టులు ప్రారంభింపబడినవి. నీటిపారుదల సౌకర్యాలు కలిగించుటకోసమై ఎక్కువ సంఖ్య చిన్నప్రాజక్టులు నిర్మాణములుకూడా ప్రారంభింపబడ్డాయి కొన్ని ఫ్యాక్టరీలు కూడా ప్రారంభింపబడ్డాయి.

ఈ ప్రణాళికలోనే చిత్తరంజను రైలుయింజనుకర్మాగారము, సింద్రీ యెరువుల కర్మాగారము, హిందూస్థాన్ భారీయంత్రాలకర్మాగారము, కోచ్ ఫ్యాక్టరీకూడా ప్రారంభింపబడ్డవి. ఇంకావిశేషంగా జాతీయ శాస్త్ర పరిశోధనాలయాలుకూడా ప్రారంభింపబడ్డాయి.

1949-50సంవత్సరములో కంటె1953-54సం॥ములో మనము 11.4మిలియనుల టన్నుల ఆహారధాన్యాలు యెక్కువగా పండించాము 1951లో అమ్మోనియం ఉత్పత్తి 96వేలటన్నులుమాత్రమే అయితే 1953-54లో అది 307వేలటన్నులవరకూ పెరిగింది. అదే విధంగా విద్యుచ్ఛక్తి రవాణా, తంతి, తపాలా మొదలైన అన్ని రంగాలయందు అభివృద్ధులను సాధించాము. ఈ ప్రణాళిక దిగ్విజయంగా కొనసాగిందని చెప్పకొనవచ్చు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక 1956ఏప్రిలు 61వమార్చి

ద్వితీయ పంచవర్షప్రణాళిక 1956వ సం॥ఏప్రిలు1వ తేదీనుండి 1961వసం॥ మార్చి31 ఆఖరువరకు గల అయిదు సంవత్సరాలు ఈ ప్రణాళికలో చాలావరకు బేసిక్కు యిండస్ట్రీలు అభివృద్ధి పరుపబడ్డాయి. నిరుద్యోగ సమస్యా పరిష్కారానికై ఎక్కువగా వుద్యోగాలు అన్ని రంగాలలోను వృద్ధి పరుపబడ్డాయి. కొన్ని అఫీసులనే క్రొత్తగా యేర్పాటు చేశారు. ఈ ప్రణాళికలోనే భిలాయ్, రూర్కేలా, దుర్గాపూర్ లలో వుక్కు కర్మాగారాలున్నూ, భోపాల్ వద్దభారీ విద్యుచ్ఛక్తి పరికరాలను తయారుచేసే కర్మాగారము కూడా ప్రారంభింపబడింది

ఈ ప్రణాళికలో అంచనా వేసిన బడ్జెట్టు సొమ్ము 4800 కోట్ల రూపాయలు. వాటి వివరాలు .—

పని వివరము	కావలసిన సొమ్ము కోట్లలో	
1. వ్యవసాయము, సామాజకాభివృద్ధి కేంద్రాలకి	568	కోట్లు
2. నీటి పారుదల, వరదల నివారణలకు	486	,,
3. విద్యుచ్ఛక్తి, వరదల నిరోధములకు	427	,,
4. పరిశ్రమలకు, ఖనిజోత్పత్తులకు	890	,,
5. తంతి, తపాలా, సౌకర్యాలకున్నూ రవాణా సౌకర్యాలకునూ	385	,,
6. సమాజక సేవలకు	945	,,
7. ఇతర పనులకు	99	,,
మొత్తం	4800	కోట్లు

ఈ ప్రణాళికలో పరిశ్రమలన్నింటి విషయంలోనూ ఎక్కువగా శ్రద్ధ తీసుకోబడ్డదని పైన వ్రాసిన పట్టిక వల్లనే తెలియుచున్నది. విద్యుదుత్పత్తి కోసము వ్యయమయ్యే సొమ్మును పరిశ్రమల అభివృద్ధి కోసము వ్యయపరుప దలచుకొన్నారని తెలియుచున్నది. ఈవిధంగా సుమారు 1300 కోట్ల రూపాయలు పరిశ్రమల కోసమై కేటాయించ బడినవి. పరిశ్రమాభివృద్ధికి, రవాణా సౌకర్యాలకి దగ్గర సంబంధమున్నది. రవాణా సౌకర్యాలు లేనిదే పరిశ్రమలు అభివృద్ధి చెందిన ఫలము లేదు. అందుచేత తంతి, తపాలా, రవాణా సాధనాల కోసము ప్రత్యేకమూ 1385 కోట్లు కేటాయించబడ్డాయి. ప్రథమ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికి యెక్కువ ప్రాధాన్యం యివ్వబడింది. అయినప్పటికీ యీ ప్రణాళికలో దానిని ఉపే

క్షించ లేదు. నీటి పారుదల వరద నిరోధక కార్యక్రమాలకి కూడా సుమారు 1000 కోట్లు వ్యయపరుప దలచారు. ఆహారము, వస్త్రాలు మొదలైన భౌతిక సౌకర్యాలకి మాత్రమేగాక ''సామాజక సేవ'' అనే పేరుతో 945 కోట్లు విడదీశారు. ఆ డబ్బు ప్రజల మానసికోన్నతి కోసం వినియోగింపబడాలి. దీనిలో విద్య, ఆరోగ్యము, మనో రంజక కార్యాలు పొందు పరుపబడ్డవి. ఈ ప్రణాళికలో దేశం యొక్క సర్వాంగణాన్న కోసము ఎక్కువగా శ్రద్ధ తీసుకోనబడిన దని తెలిసి కోవలెను.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు సమకూర్చిన ధనము — ఏవిధముగా సంతరించినవి.	ఎంత సొమ్ము	
1. విధించిన పన్నులలో మిగులు	800	కోట్లు
2. సార్వజనిక ఋణాలు	1200	,,
3. రైల్వే, ప్రోవిడెంటుఫండు, ఇతర కేంద్రములలో నిలవయున్న సొమ్ము	400	,,
4. విదేశీ ద్రవ్య సహాయము	800	,,
5. లోటు ఆదాయము	1200	,,
6. ఇంకనూ లోటు వచ్చిన సొమ్ము మన దేశము నుండియే యితరోపాయాలచేత పూర్తి చేయుటకు	400	,,
మొత్తం	4800	కోట్లు

ఈ ప్రణాళికలో ఈ పట్టీలో యివ్వబడిన పరిమితాలకు వివిధ వస్తువులను అధికంగా ఉత్పత్తి చేయాలని సంకల్పింప బడింది.

1. ధాన్యము = 650 లక్షల టన్నుల నుండి 7500 లక్షల టన్నుల వరకు.

2. నీటి పారుదల 160 లక్షల ఎకరాలనుండి 810 లక్షల ఎకరాల వరకు.
3. విద్యుచ్ఛక్తి :— 34 లక్షల కిలోవాట్లనుండి 69 లక్షల కిలో వాట్ల వరకు
4. రోడ్లు :— 12,900 మైళ్లనుండి 13800 మైళ్ళ వరకు
5. మంచినీటి వసతి :— 6 లక్షల టన్నులనుండి 9 లక్షల టన్నుల వరకు
6. వైద్యశాలలు :— 10,000 నుండి 12,600 వరకు
7. సామాజకోన్నతి కేంద్రాలు — 1122 నుండి 4920 వరకు
8. పాఠశాలలు — 2,63.000 నుండి 3,50,000 వరకు
9. ఉక్కు — 13, లక్షల టన్నుల నుండి 6,00 లక్షల టన్నుల వరకు
10. బొగ్గు — 3,80 లక్షల టన్నులనుండి 600 లక్షల టన్నులవరకు
11. సిమ్మెంటు — 43 లక్షల టన్నులనుండి 130 లక్షల టన్నుల వరకు

మన దేశం 13 సం॥ క్రితమున్న పరిస్థితిని బట్టి చూస్తే మొదటి రెండు ప్రణాళికలవల్లా చాలా మేలు పొందింది. 1962—63 సంవత్సరాల మధ్య 8 కోట్ల టన్నుల ఆహారధాన్యాలను ఎక్కువగా ఉత్పత్తి చేసింది. దేశమంతటా సహకార సంఘాలు నెలకొల్ప బడ్డాయి. వ్యవసాయ దారులకి 280 కోట్ల రూపాయలు అప్పులివ్వబడ్డాయి.

వస్త్రాలు, పంచదార, సిమ్మెంటు, సైకిళ్లు, కుట్టుపరికరాలు పెద్దసంఖ్యలలో ఉత్పత్తులు చేస్తున్నారు. అంతేగాక పరిశ్రమలకు గావలసిన యంత్రపరికరముల ఉత్పత్తి ప్రారంభించారు. ఇంతకు పూర్వం వీటినన్నింటిని విదేశాలనుంచి తెప్పించుకొనేవాళ్లం. విమానాలు, కార్లు, స్కూటర్లు, బస్సులు, లారీలు, ఓడలు, రైళ్లు, యిం

జనులు ఉత్పత్తి చేయడంలో చెప్పుకోదగినంత అభివృద్ధిసాధించాము. ప్రస్తుతం బొగ్గుగనులనుండి యెక్కువగా నేలబొగ్గు తీయుచున్నాము. ఉక్కునుకూడా యెక్కువగా తయారు చేస్తున్నాము. క్రొత్తరకాల జట్ విమానాల వుత్పత్తిని ప్రారంభించాము. ప్రపంచంలోనికల్లా పెద్ద వని చెప్పదగిన ఉక్కుకర్మాగారాలని నిర్మించుకున్నాము. 1950-51వ సం॥ము కంటె మూడురెట్లు యెక్కువగా విద్యుచ్ఛక్తిని తయారు చేస్తున్నాము.

ఇంక అణుపరిశోధనారంగంలో భారతదేశం యొక్క ప్రతిభని ప్రపంచదేశాలన్నీ కూడా గుర్తించాయి. అనతికాలంలోనే అణుశక్తితో పరిశ్రమలు నడిపించడముకూడా సాధ్యమౌతుంది. వెనుకబడ్డజాతుల విద్యార్థులు 50 లక్షలమందికి విద్యార్థివేతనాలు యిస్తున్నాము. రోగాలవల్ల మరణించేవారి సంఖ్య చాలావరకు తగ్గింది. వైద్యశాలలు, ప్రసూతివైద్యశాలలు పెద్దసంఖ్యలో స్థాపించబడ్డాయి. ఏటేటా పెద్దసంఖ్యలో నర్సులకి, ఉపాధ్యాయులకి శిక్షణలిస్తున్నాము. మంచినీటి సరఫరా పథకాలక్రింద పెద్దమొత్తాలు వెచ్చించబడుతున్నాయి.

ఈప్రణాళికలవల్ల జరిగిన యేళ్లల్లో ముఖ్యమైనది పాకిస్థానం నుండి వచ్చిన 89 లక్షల ప్రజలకి గృహావసతులు భూవసతులు కల్పించి వుద్యోగాలేర్పరచుట, వాళ్లకి శాశ్వతమైన ఉపాధులు కల్పించడానికి 200 కోట్లు ఖర్చుపడ్డాయి. 1961-62 వ సం॥ములో మన జాతీయఆదాయం 14,600 కోట్ల రూపాయలు.

విద్య, ఆరోగ్యము, వ్యవసాయము, పరిశ్రమలు, రవాణా అభివృద్ధి పథకాలువల్ల గత పదిసంవత్సరాలలో 120 లక్షల మంది వుద్యోగాలు సంపాదించుకొన్నారు. దేశావసరాలు అంటె అసంఖ్యా

కంగా వుంటాయి గనుక యింకా 90 లక్షల మందికి వుద్యోగాలు చూపించవలసి యున్నాము.

తృతీయ పంచవర్ష ప్రణాళిక 1961 ఏప్రిల్—1966 మార్చి

తృతీయ పంచవర్ష ప్రణాళిక 1961 వ సం॥ ఏప్రిలు 1 వ తేదీ నుండి 1966 వ సం॥ మార్చి 31 ఆఖరువరకూ జరుగుతుంది. దేశ పునర్నిర్మాణంలో ద్వితీయ ప్రణాళికలో పూర్తికాగా మిగిలిన వద్దనుంచి యీ ప్రణాళికలో అన్ని కార్యక్రమాలూ ప్రారంభింప బడ్డాయి. అనేక కారణాలవల్ల యీ ప్రణాళిక చాలా పెద్దది అని చెప్పుకోవాలి.

ఈ ప్రణాళికావ్యయము11,600 కోట్లు.అందులో ప్రయివేటు రంగాల పెట్టుబడులవల్ల 4,100 కోట్లున్నూ కేంద్ర ప్రభుత్వము ఖర్చుపెట్టినది 7,500 కోట్లున్నూ కలిసి 11,600 కోట్లు కాగలదని అంచనా వేయబడింది. (కాని ఆధనము ఏయే విధాలుగా సమకూర్చ బడినదీ తెలియ లేదు.)

భారీ పరిశ్రమలకు గనులకు	1520 కోట్లు
వ్యవసాయము, సామాజకాభివృద్ధి కేంద్రాలకు	1068 ,,
నీటిపారుదలల అభివృద్ధికి	650 ,,
రవాణా వార్తా సౌకర్యాలకు	1486 ,,
గ్రామాభివృద్ధికి, లఘుపరిశ్రమలకు విద్యుచ్ఛక్తి సాంకేతిక సేవ, విద్య, ఆరోగ్యము గృహావసతులు, మంచినీటి సరఫరా వెనుకబడ్డజాతుల సంక్షేమానికీ	6876 ,,
కేటాయించి వినియోగిస్తున్నారు	మొత్తం 11,600 కోట్లు

1951–56 మధ్య దేశజనాభా నాలుగో వంతు పెరిగింది. జనాభా పెరుగుతూ వుండడము వల్లను కూడా అవసారాలు యెక్కువౌతున్నాయి.

1. సంవత్సరానికి 5% చొప్పున జాతీయాదాయం అభివృద్ధి చేయడము.

2. కావలసిన అన్నిరకాల ఆహారధాన్యాలు పైన్లా అభివృద్ధి పరచడము.

3 మనమే మన స్వంతయంత్రాలు నిర్మించుకొనే నేర్పు సంపాదించడము.

4. పరిశ్రమాభివృద్ధి, ఉక్కు. బేసిక్ పరిశ్రమలు అభివృద్ధి చేయడము.

5. నిరుద్యోగ నిర్మూలనకై లక్షలాది యింజనీర్లను, వైద్యులను సాంకేతిక నిపుణులను తయారు చేయడము.

6. అవసారాన్ని బట్టి వీలైనంత మానవశక్తిని వినియోగించుకొనుట.

యీ మన తృతీయ పంచవర్ష ప్రణాళికా లక్ష్యాలై యున్నాయి.

ప్రస్తుత వుత్పత్తికన్న 2 కోట్లు టన్నుల బియ్యము, గోధుమలు మొదలైన ఆహారధాన్యాలు యెక్కువగా వుత్పత్తి కావాలి. అందుకు సరిపడే కాయధాన్యాలుకూడా 10 కోట్లు టన్నులు కావాలి.

రెండో ప్రణాళికాంతంలో 35లక్షల టన్నుల వుక్కు తయారు చేశారు. ఇంకా 32 లక్షల టన్నులు ఎక్కువగా ఉత్పత్తి అయితేనే గాని సరిపోదు. సహకార సంఘాలు అభివృద్ధి చేయుట సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం యివ్వడము, పంచదార, ప్రత్తి జనపనార తేయాకు, పుగాకు మొదలగువాని ఉత్పత్తులు కూడా యింకా అభివృద్ధి కావలసియున్నాయి.

II ప్రణాళికలు సాధించిన అభివృద్ధి

మనది సర్వసంపదలతో కూడిన భారత దేశము. ప్రకృతి భారతావనికి సువిశాలమైన పంటభూములు, సారవంతమైన నదీలోయలు విస్తారమైన ఖనిజసంపద. ఉన్నతమైన పర్వతశ్రేణులు మొ॥ పెక్కు సంపదలను ప్రసాదించింది. మన సంపదను వినియోగించుకునేహక్కు మనస్సులోని భావాలను పైకి చెప్పుకునేహక్కు మొ॥నవి మనకు స్వతంత్రులమైన తర్వాత లభించాయి వర్గరహిత సమాజస్థాపన, సర్వసమానత్వసాధన మొ॥ ఉన్నతాశయములతో స్వతంత్ర భారతపాలన ప్రారంభమైంది. స్వర్గీయ శ్రీ నెహ్రూ వీనిసాధనకోసం అనువైన కార్యక్రమాలన్నింటిని ప్రారంభం చేశారు. అయితే మంచి కార్యాన్ని సాధించడంలో అనేక సమస్యలు ఎదురౌతూఉంటాయి. వాటిని ఎదుర్కొంటూ అచంచలమైన విశ్వాసంతో దీక్షతో కార్యక్రమాన్ని సాగించినపుడు ప్రభుత్వంతన గమ్యాన్ని చేరుకుంటుంది. అటువంటి దృఢమైన విశ్వాసంతో నెహ్రూ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టింది దేశమందలి ప్రకృతిసంపద, ప్రభుత్వ ధనం సద్వినియోగమై సత్ఫలితాలను ఇవ్వడంకోసం ప్రణాళికారచన స్వర్గీయ నెహ్రూ కాలంలో ప్రారంభమైంది. ప్లానింగ్ కమిషన్ ఏర్పాటు స్వర్గీయ నెహ్రూ అధ్యక్షతతో జరిగింది. 1950 లో ప్రణాళికారచన ప్రారంభమైంది. ఇప్పటికి మూడు ప్రణాళికలు సమాప్తమై చతుర్థప్రణాళికా రచన సాగుతూఉంది.

ప్రణాళికలు ప్రథమంగా రష్యాలో ప్రారంభం అయ్యాయి. వీటిని ప్రారంభించి, వీటిద్వారా దేశపురోభివృద్ధిసాధించిన ఘనత స్టాలిన్‌కు దక్కింది. వీనిద్వారా రష్యా సాధించిన ప్రగతి మనకు మార్గదర్శకమైంది. ప్రణాళికరచన అంటే సామాన్యమైన పని కాదు. దేశంలోని ప్రకృతిసంపద వివిధరంగాలలో ఉండేసమస్యలు ప్రభుత్వ

రాంగకీ మొ॥న వివిధవిషయాల్ని దృష్టిలో ఉంచుకని ప్రణాళికల్ని తయారు చేయాలి ఇది గురుతరమైన బాధ్యతతో కూడిన పని. అందుకే నెహ్రూప్రభుత్వం దేశంలోని అతిమేధావులైన వ్యక్తుల్ని ప్రభుత్వరంగంలో ప్రముఖపదవుల్ని నిర్వహిస్తూ సమాజంలో విశిష్టమైన స్థానాన్ని సంపాదించిన వారిని ప్లానింగ్ కమీషన్ మెంబర్లుగా నియమించింది. ప్లానింగ్ కమిషన్ అత్యంత శ్రద్ధాసక్తులతో తన బాధ్యతల్ని నిర్వహిస్తూఉంది. గడచిన ప్రణాళికల్లో ధనాన్ని కేటాయించడంలో ప్రణాళికారచనాసంఘం వ్యవసాయం. పరిశ్రమలు, విద్య, ఆరోగ్యం, సాంఘికసంక్షేమం మొ॥లైన రంగాలకు ప్రాధాన్యతను ఇచ్చి హెచ్చు మొత్తాల్ని కేటాయించింది.

దేశానికి స్వాతంత్ర్యము లభించింది మొదలు నేటివరకు ప్రభుత్వం అనేకసమస్యల్ని ఎదుర్కొంటూ ఉంది. వీనిలో మిక్కిలి జటిలమైంది, ప్రముఖమైంది ఆహారపదార్థముల ఉత్పత్తి సమస్య. ఆనాటికానాడు త్వరితగతిని పెరుగుతూ ఉన్న జనులకు కావలసినంతగా తిండిగింజలను ఉత్పత్తి చెయ్యాలి. అందుకు వ్యవసాయరంగంలో వివిధరకములైన నవీనపద్ధతులను అమలుపరుస్తూ. అభివృద్ధి సాధించిన రైతులకు బహుమతులను బిరుదులు ఇస్తూ, రేడియో ప్రసారముల ద్వారా వారిచేత సలహాల్ని ఇప్పిస్తూ అభివృద్ధి సాధనకోసం కృషిచేస్తూఉంది. మన ప్రభుత్వం వ్యవసాయరంగంలో ఉపయోగించేవాటిల్లో నదులు ప్రముఖ స్థానాన్ని వహించాయి. ఉత్తరభారతంలో గంగా, యమునా, బ్రహ్మపుత్ర, సింధు మొ॥నవి దక్షిణ భారతంలో గోదావరి, కృష్ణ కావేరీనదులు, వాని ఉపనదులు తమ నీటితో సేద్యానికి ఎంతో ఉపకరిస్తూన్నవి.మనదేశ సౌభాగ్యం వీటి మీద ఆధారపడి ఉంది. ప్రాచీనకాలంలో ఈనదీజలాలు హెచ్చుగా సముద్రంతో కలుస్తూ ఉండేవి. వ్యవసాయానికి ఉపయోగించిడం

స్వల్పంగా ఉండేది. కాని ఈనాడు మన ప్రభుత్వం వ్యవసాయరంగంలో వీని ఉపయోగాన్ని అవసరాన్ని గుర్తించి వీనికడ్డంగా ఆనకట్ట. ప్రాజెక్టులు నిర్మాణంచేసి. నదీజలాల్ని పంటభూములకు తరలించుచున్నది. పవర్ హౌసుల నిర్మాణము ద్వారా విద్యుదుత్పత్తి జరుగుచున్నది. భాక్రానంగల్, హీరాకుడ్, తుంగభద్ర, చంబల్, రిహాండు, కోసీ, నాగార్జునసాగర్ మొ॥ ప్రాజెక్టులనిర్మాణము జరుగుచున్నది. వీని నిర్మాణంకోసం కోట్లకొలది ధనం ప్రణాళికల్లో కేటాయింపబడింది.

రెండవప్రపంచయుద్ధము మన దేశానికి అనేక నష్టాల్ని కలిగించింది. వీనిలో ఆహారపదార్థముల కొరత ముఖ్యమైనది. పాకిస్థాన్ ఏర్పాటువల్ల సమృద్ధిగా ఆహారపదార్థాల్ని పండించే పశ్చిమపంజాబు సింధు, అస్సామ్‌లోని సిల్హెట్ ప్రాంతాలు మననుండి దూరమయ్యాయి. ఆహారపదార్థాల కొరతి హెచ్చయింది. దీన్ని నివారించడంకోసం ప్రభుత్వ సాగుకుపనికివచ్చే భూముల సంఖ్యను పెంచవలసివచ్చింది. 1951 లో 17 శాతము భూమిమాత్రమే నీటి సౌకర్యాన్ని కలిగిఉండేది. దీన్ని పెంచడంకోసం మొదటి పంచవర్ష ప్రణాళికలో సేద్యపు నీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వబడినది. మిగతావానిలో కూడ వీనికి సముచిత స్థానం లభించింది. నీటిపారుదల పథకములలో చిన్న నీటినదులు, మధ్యరకంపథకములు, ప్రాజెక్టులు. భారీ ధనపెట్టుబడితో జరిగేవి మేజరుపథకాలు, స్వల్ప పెట్టుబడితో జరిగేవి మైనరు పథకాలు, ప్రాజెక్టులు ఆనకట్టలు మేజర్ పథకాలు. బావులు, గొట్టపు బావులు, చెఱువులు, కాల్వలు మైనరుపథకాలు. గత దశాబ్దిలో ప్రభుత్వం దేశంలో హెచ్చు సంఖ్యలో బావులు చెఱువుల త్రివ్వకం, పాతవాని మరమ్మత్తు పంపిలుసెట్లు ఏర్పాటు చేసింది. గొట్టపు బావుల నిర్మాణంలో

ప్రభుత్వం విశేషమైన శ్రద్ధ చూపించింది. 1951లో 2500 సంఖ్యలో ఉన్న వీనిని రెండవ ప్రణాళికకాలం పూర్తినాటికి 9000 వరకు పెంచింది. ప్రాజెక్టుల నిర్మాణంలో కూడ ప్రభుత్వం విశేషపరిశ్రమ చేసింది. స్వాతంత్ర్యసిద్ధికి పూర్వం దేశంలోని ప్రాజెక్టులు వ్యవసాయంకోసం ఉపయోగిస్తూ ఉండేవి. వరదలను అరికట్టుట, జలమార్గాల అభివృద్ధి రవాణా సౌకర్యాల ఏర్పాటు మొదలైన వివిధ ప్రయోజనాలను సాధించే బహుళార్థసాధక ప్రాజెక్టుల నిర్మాణాన్ని నెహ్రూప్రభుత్వం ప్రారంభించింది. కొనసాగిస్తూ ఉంది. జలసంపద 1951 లో నూటికి 6 శాతము మాత్రమే సరియైన మార్గంలో వినియోగింపబడుతూ ఉండేది. రెండవ ప్రణాళిక పూర్తినాటికి ఇది 27 కు పెరిగింది. మూడవ ప్రణాళిక పూర్తినాటికి ఇది 36 కు పెరుగుతుందని ప్రభుత్వ ఆశ అందుకు తగిన కృషిని చేస్తూఉంది. విద్యుదుత్పత్తి పారిశ్రామికరంగానికి హెచ్చుగాఉపయోగిస్తుంది. ఆర్థికాభివృద్ధిలో దీనికి కీలక స్థానం ఉన్నది. వస్తూత్పత్తి త్వరితగతిని జరగడానికి విద్యుచ్ఛక్తి ఉపయోగిస్తుంది. మొదటి ప్రణాళికకు పూర్వం దీని ఉత్పత్తి 23 లక్షల కిలోవాట్లు. రెండవ ప్రణాళిక ముగిసేనాటికి దీని ఉత్పత్తి 57 లక్షలకిలోవాట్లకు పెరిగింది. మూడవ ప్రణాళిక పూర్తయేసరికి దీని ఉత్పత్తి 126 లక్షల కిలోవాట్లకు పెంచాలని ప్రభుత్వ సంకల్పం. దీనివలన దేశంలోని మారుమూల గ్రామాలకు కూడ విద్యుచ్ఛక్తి సరఫరా జరగడానికి అవకాశం ఉంది. 1951 లో దేశంలో 3687 గ్రామాలు, పట్టణాలకుమాత్రమే విద్యుత్ సౌకర్యం ఉండేది. ప్రణాళికా కాలంలో ప్రభుత్వం చేసిన కృషి ఫలితంగా విద్యుత్ సౌకర్యాన్ని పొందే గ్రామాలు, పట్టణాల సంఖ్య 1961 లో 23000 వరకు పెరిగింది. 1966 నాటికి ఈసౌకర్యాన్ని 2000-5000 జనసంఖ్యకల్గిన చిన్నగ్రామాలకు విస్తరింప

చేయడానికి కృషి జరుగుతూవుంది. వరదలనిరోధానికి నిల్వనీరు తొలగింపు మొదలైన వ్యవసాయ కార్యక్రమాలకు ప్రభుత్వం మూడవ ప్రణాళికలో 61 కోట్లు రూపాయలు కేటాయించింది. జలమార్గాల అభివృద్ధికి కూడ ప్రభుత్వం కృషిచేస్తూ ఉంది. దీనివల్ల వ్యవసాయ రంగంలో విశేషమైన ప్రగతి లభించగలదు. పారిశ్రామికరంగంలో కూడ కృషిజరుగుతూఉంది. భారీయంత్రపరిశ్రమలు నిర్మింపబడు చున్నవి. రూర్కెలా, భిలాయి మొదలైన ఉక్కు కర్మాగారము లకు జర్మనీ రష్యా దేశముల సహాయము లభించింది. అమెరికా, ఆస్ట్రేలియా కెనడా మొదలగు విదేశాలు కూడ తమ యథోచిత సహాయాన్ని అందిస్తూ ఉన్నాయి. విద్యారంగంలో విద్యావంతుల సంఖ్య పెంచుటకు ప్రభుత్వం నిర్బంధ ప్రాథమిక విద్యావిధానాన్ని అమలుపర్చడం, పాఠశాలల స్థాపన, నిర్వహణ సరిగాలేని పాఠ శాలల పాలనా బాధ్యతను వహించుట మొదలైన కృషిచేసూ ఉంది. సాంఘిక సంక్షేమం, ఆరోగ్యం మొదలైన ఇతర రంగాల్లో కూడ కృషిజరుగుతూ ఉంది.

సంపూర్ణమైన ప్రజాసహాకారంతో బాల్యావస్థల్లో ఉన్న భారతప్రభుత్వం స్వయంపోషకశక్తివి పెంపొందింప చేసుకుని ప్రగతి మార్గంలో దేశాన్ని, ప్రజల్ని నడిపిస్తూ ఉంది. వర్గరహిత సమాజ నిర్మాణం పంచాయితీరాజ్యస్థాపన నేటి మన ప్రభుత్వ ఆశయాలు. దీనికి ఆధారము మన ప్రియతమ నాయకులు శ్రీ నెహ్రూ.

ఫండమెంటల్ రైట్సు

1931 మార్చి నెలలో కాంగ్రెసు మహాసభ కరాచీలో జరిగింది సర్దార్ వల్లభాయి పటేలుగారధ్యక్షత వహించారు "గాంధీ యిర్విన్ ఒడంబడిక" ఆ సభలో ఆమోదించబడింది. జవహర్

లాల్ నెహ్రూగారు, ఆ సభలోనే, ఫండమెంటల్ రైట్సు, తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదింప జేసారు. అది సామాన్య ప్రజానీకానికి అవసరమయినదే. ఈ తీర్మానమే. నవ భారత రాజ్యాంగంలో చాల వరకు పొందుపర్చ బడింది.

తీర్మాన ముఖ్య విషయాలు

1. ప్రతీ భారతీయునకూ, వాక్స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం వుండాలి.

2. సంఘం యొక్క శాంతికీ, నీతి నియమాలకూ, భంగం వాటిల్లకుండా వుండే పద్ధతిలో, ప్రతీవ్యక్తీ తన మతాన్ని, తన యిష్టం వచ్చినట్లు నిర్ణయించుకో వచ్చును.

3. స్త్రీ పురుష భేదాలూ, జాతిమత వ్యత్యాసాలూ, లేకుండా పౌరులంతా, శాసనాల ఫలితాన్ని ఒకే విధంగా పొందాలి, వృత్తులలోనూ, వ్యాపారాది విషయాలలోనూ, కుల మత భేదాలు పాటించరాదు.

4. పబ్లిక్ సంస్థలన్నిటిపైనా, ప్రజలందరకూ సమానహక్కులుండాలి

5. వయస్సు వచ్చిన ప్రతీవారికీ, ఓటింగు హక్కు వుండాలి.

6. అందరికీ ప్రభుత్వం వారే నిర్బంధ విద్య ఉచితంగా చెప్పించాలి.

7, మరణ శిక్షను రద్దు చేయాలి.

8. ప్రతీవ్యక్తీ దేశమంతటనూ సంచారం చేయడానికీ, తన యిష్టం నీచ్చిన చోట వృత్తి సాగించి, ధనార్జన చేయడానికీ హక్కు వుండాలి.

9. కార్మికులకు దాస్య నిబంధన పనికిరాదు. కార్మికకర్షకుల్ని తమ రక్షణాలకు సంఘాలు నెలకొల్పుకొననీయాలి.

10. ఉప్పుపన్ను రద్దు చేయాలి.

11. నిషా వస్తువుల్ని వైద్యానికి మినహా, తదితరంగా వాడ నీయరాదు.

12. దేశంలోని ముఖ్య పరిశ్రమలన్నీ, ప్రభుత్వ పరమై వుండాలి.

నెహ్రూ సూత్రీకరించిన పంచశీల

"పంచశీల" అంటే. అయిదు శాంతి సూత్రాలువున్న ఒక వైదేశిక మైత్రీ పత్రం. మన జవహరులాలుగారు స్వదేశ రాజ్యాంగ నిర్మాణ దక్షుడే కాకుండా వైదేశిక రాజ్యాంగ నిర్మాణ కౌశలు డున్నూ, యావత్ప్రపంచ శాంతికాముకుడున్నూ కావడము చేత ఒక రాజ్యం మీద వొకరు దురాక్రమణాలూ, దండయాత్రలూ చేసు కొంటూ ప్రజానాశనం చేసుకోకుండా అందరూ అన్యోన్యంగా ఎవరి హద్దులో వారు వారివారి యిష్టావిధానాలతో పరిపాలనలు సాగించు కొంటూ వుంటే అంతా అభివృద్ధి పొందుతారు" అని అయిదు ముఖ్య సూత్రాలు తయారుచేశారు. వాటితో యావత్ప్రపంచ రాజ్యాలనీ కట్టివేయాలని. అవి - (1 శాంతి, 2 సత్యం, 3 ధర్మం, 4 అహింస, 5 సహజీవనము నని అయిదు సూత్రాలు. అంటే)

1. ప్రాదేశిక భద్రత. సార్వభౌమాధికారము, అన్యోన్య పరి రక్షణ ఇవి మొదటి సూత్రం.

2. దురాక్రమణలు చేయకుండా వుండడము రెండో సూత్రం.

3. ఆర్థిక సంబంధమైన రాజకీయాల ఆంతరంగిక వ్యవహా రాలలో ఒకరి కొకరు ఏ జోక్యమూ కలుగ చేసుకోకుండడము మూడవది.

4. అందరూ సమాన భావాలతో వుండడము నాలుగో సూత్రం.

5. ఒకరొకరికి ఏమైనా తగవలు వచ్చినా వాటిని శాంత మార్గాన పరిష్కారం చేసుకొని అందరూ కలిసి మెలసి సహజీవనం చేయడము అయిదో సూత్రం. వీటినే 'పంచశీల' అంటారు.

అది ఒక విధంగా చూస్తే అందరూ(ప్రపంచ రాజ్యాలు) కలిసి వ్రాసుకొన్న ఒడంబడిక పత్రమన్న మాట. దాని మీద "చాలా బాగుంది. అలాగే చేద్దాం" అని ప్రప్రథమంగా సంతకం పెట్టింది చౌయెన్ లేయే. ఎంతో స్నేహంగా వున్నట్టు నటిస్తూనూ. ఆయన తర్వాత శ్రీ నెహ్రూ ఏ విదేశ సమావేశాలకి వెళ్ళినా ఈ పంచశీల కూడా తీసుకువెళ్ళి దాన్ని గురించి వుపన్యసించి, అందరిచేత ఒప్పించి చాలా దేశస్థులచేత దానిమీద సంతకాలు పెట్టించారు. అప్పట్లో ప్రపంచ దేశాల్లో ఎక్కడ యేసమావేశం జరిగినా మన నెహ్రూ గారిని తప్పకుండా ఆహ్వానించేవారు. మంచికీ చెడ్డకీకూడాయీయన దే ఆధ్వర్యంగా నడిచేది. జవహరుగారికి కూడా మహాత్మాజీకి మళ్ళేనే చాలా దూరదృష్టి, సమయస్ఫూర్తి వుండేవి. అందుచేతనే నెహ్రూ గారిని విదేశీయులంతాకూడా "శాంతిదూత అని, శాంతి కాముకుడు" అని అనేవారు.

శ్రీ నెహ్రూ పండితుని లేఖలు

రచన

పో లి శె ట్టి నా గే శ్వ ర రా వు

శ్రీ నెహ్రూపండితుడు 1928 సంవత్సరములో పన్నెండేళ్ళ తన కుమార్తె ఇందిరకు భూమిపుట్టుకగురించి అనేక విజ్ఞానవిషయాల మీద లేఖలు రాశారు. అవే తరువాత "ఇందిరకు లేఖలు" అనే పేరున గ్రంథరూపమున వెలువడ్డాయి. ఈ లేఖలు చదివిన పిల్లలు, ఈ ప్రపంచమంతా వివిధ జాతుల ఏకకుటుంబమనే భావం పొందగలరని శ్రీ నెహ్రూ ఆశించారు. జగత్కథలాంటి పెద్ద విషయాన్ని తీసుకుని, చిన్న పిల్లలకు అర్థమయ్యే భాషలో రచించారు. శ్రీ నెహ్రూ ఒక్కొక్క విషయం ఎంత ప్రతిభతో ఆయన రాశారో చూద్దాం.

భూమి పుట్టుక గురించి ఇలా రాశారు.

"భూమి సూర్యుడి చుట్టూ తిరుగు తుందనీ, చంద్రుడు భూమి చుట్టూ తిరుగుతాడనీ, భూమి లాగే సూర్యుడి చుట్టూ తిరిగే అనేక గోళాలు చాలా వున్నవనీ నీకు తెలుసు వీటన్నిటికీ మన భూమికీ గ్రహాలని పేరు. ఈ గ్రహాలకి ఉపగ్రహాలు కూడా వున్నాయి. సూర్యుడూ, గ్రహాలూ, ఉపగ్రహాలూ కలిసి ఏకకుటుంబంగా ఏర్పడింది. దీనికే సూర్య కుటుంబం అని పేరు. రాత్రుళ్లు మనకు అనేక నక్షత్రాలు కనిపిస్తాయి. వీటిలో కొన్ని గ్రహాలు, కొన్ని నక్షత్రాలు, కాని అన్నీ నక్షత్రాలు కావు. గ్రహాలనీ, నక్షత్రాలనీ గుర్తించడానికి ఓ మార్గంవుంది. నక్షత్రాలు మినుకు మినుకు మంటాయి. గ్రహాలు మినుకు మినుకు మనవు. ఎం చేతనంటే గ్రహాలకి సూర్యుడినుంచే కాంతి వస్తుంది. గ్రహాలమీదా

చంద్రుడిమీదా పడే సూర్యకాంతే మనకు కనిపిస్తుంది. నక్షత్రాలు సూర్యుడి లాంటివి. నక్షత్రాలకి వేడి, తేజస్సూ వుండటం వల్ల స్వయంగా ప్రకాశిస్తాయి. నిజానికి సూర్యుడు కూడా నక్షత్రమే. సూర్యుడు మనకి దగ్గరగా వుండటంచేత పెద్ద అగ్నిగోళంగా కనిపిస్తున్నాడు.

మన భూమి సూర్యకుటుంబము లోనిది. ఖగోళ శాస్త్రజ్ఞులు మన భూమీ, ఇతర గ్రహాలూ సూర్యుడిలోని భాగాలని చెపుతున్నారు. ఇప్పటిలాగే సూర్యుడు, పూర్వంకూడా మండుతూ వుండేవాడు. అప్పుడు ఎలాగో కొన్ని భాగాలు సూర్యుడి నుంచి విడిపోయాయి. కాని ఆభాగాలు తమ తండ్రిఅయిన సూర్యునుంచి పూర్తిగా విడిపోలేక, తాటితో కట్టబడినట్టు అవి సూర్యుడి చుట్టూ తిరగడం మొదలుపెట్టాయి తాటితో పోల్చబడిన ఆ వింతశక్తి చిన్న పదార్థాలను పెద్దవాటివేపు ఆకర్షిస్తుంది.

ఈ విధంగా భూమి సూర్యుడినుంచి బైటకువచ్చింది. మొదట భూమి వేడిగావుండి, భయంకరమైన వేడిగాలితో ఆవరింపబడివుంది కాని అది సూర్యుడికంటె చిన్నది గనుక చల్లారడం ఆరంభించింది సూర్యుడు కూడా చల్లబడుతున్నాడు కాని బాగా చల్లబడటానికి కొన్నికోట్ల ఏళ్ళుపడుతుంది భూమి సూర్యుడికంటె చిన్నది కాబట్టి కొద్దిఏళ్ళలోనే చల్లబడింది. అప్పుడు దానిమీద మనుషులుగాని, చెట్లుగాని లేవు.

సూర్యుడి నుంచి ఓ భాగం విడిపోయి భూమి ఏర్పడినట్టుగానే భూమినుంచి ఓ భాగం విడిపోయి చంద్రుడు ఏర్పడ్డాడు. ఇప్పుడు అమెరికా జపానుల మధ్యవున్న పసిఫిక్ మహాసముద్రం ఖాళీస్థలం లోంచే చంద్రుడు వెలువడ్డాడని చాలామంది అభిప్రాయం.

భూమి చల్లబడటానికి చాలాకాలం పట్టింది. క్రమేపి భూమి పైభాగం చల్లబడింది. కాని లోపలిభాగం వేడిగానే వుంది. ఇప్పటికీ బొగ్గుగని గుండా భూమిలోకి పోయినకొద్దీ వేడి ఎక్కువగా వుంటుంది. ఇంకా అడుగుకిపోతే చింతనిప్పులా ఎర్రగా వుండవచ్చు. చంద్రుడుకూడ చల్లబడ్డం ఆరంభించాడు. కాని భూమికంటే చంద్రుడి పరిమాణం చిన్నదికావటంచేత త్వరగా చల్లబడ్డాడు. చంద్రుడు హాయిఅయిన చల్లదనం యిస్తాడుకదా! బహుశా చంద్రుడిలో మంచుగడ్డలూ, మంచుప్రవాహాలూ ఎక్కువగా వున్నాయి కాబోలు. భూమి చల్లబడ్డప్పుడు గాలిలోని నీటిఆవిరి గడ్డకట్టి వర్షంగా మారివుండును. అప్పుడు కుంభవృష్టి కురియడంచేత భూమిమీద కాళీలన్నీనిండి సముద్రాలూ, మహాసముద్రాలూ ఏర్పడ్డాయి భూమీ, మహాసముద్రాలూ చల్లబడినకొద్దీ జీవములు సముద్రాల్లోనూ భూమిమీదా నివసించడానికి వీలయింది.

(శ్రీ) నెహ్రూ 'భూమిమీది తొలి జీవములు' గురించి యిలా రాశారు.

చాలా కాలంవరకూ భూమి అతి వేడిమిగా వుండటంచేత జీవములు ఏవీ దానిమీద వుండలేకపోయాయని కిందటిలేఖలో చదివాం. భూమిమీద ప్రాణులజీవితం ఎప్పుడు ఆరంభమయింది? మొదటి జీవములేవి? ఇవి చాలా కుతూహలంకలిగించే ప్రశ్నలే కాని వీటికి జవాబుచెప్పటం చాలాకష్టం. జీవితం అంటే ఏమిటో ముందు ఆలోచిద్దాం మనుషులూ జంతువులూ మాత్రమే జీవములని నీవు అనుకుంటావేమో, చెట్లు, తుప్పలు. కూరకాయలు వాటిమాట ఏమిటి? నిజంగా ఇవికూడా జీవములే, ఇవి కూడా నీళ్ళు తాగి గాలిపీల్చి పెరిగి మరణిస్తాయి. చెట్టుకీ, జంతువుకీ, ముఖ్యభేదం ఏమంటే, చెట్టు కదలలేదు. లండనులో క్యూతోటలో నీవు చూచిన కొన్ని మొక్కలు

నీకు జ్ఞాపకం వున్నాయనుకుంటాను. ఆర్చిడులు, పిచరులు అనే ఈ మొక్కలు ఈగలను తింటూ సముద్రం అడుగున నివసిస్తూ కదల లేని స్పాంజి పేరుగల జంతువులు కొన్నివున్నాయి. ఒక్కొక్కప్పుడు అది మొక్కో, జంతువో తేల్చలేనిప్రాణులుకూడ కొన్నివున్నాయి. రాళ్ళకు కూడా ఒకవిధమైన ప్రాణంవుందని, అవికూడ బాధ అనుభ విస్తాయని కొందరు చెబుతారు

భూమి చల్లబడ్డాక మొట్టమొదటి జీవములు మృదువైన పాకంవంటి వస్తువులు. వీటికి పై పెంకుగాని ఎముకలుగాని లేవు. సముద్రంలో యిప్పటికీ యిట్టి జిగట పదార్థాలు అనేకం వున్నాయి, ఇవి గుండ్రంగా వుంటాయి. కాని ఎముకలుగాని పై పెంకుగాని లేక పోవటంచేత వాటి రూపం ఎప్పుడూ మారుతూ వుంటుంది. మన భూమిమీద జీవములు యిలాంటివే ఈ పాకంవంటి పదార్థముల తరువాత సముద్రపు రెల్లు, నత్తగుల్లలు, పీతలు, పురుగులు, మొద లగునవి పుట్టాయి, తరవాత చేపలు పుట్టాయి.

భూమిమీద శీతోష్ణస్థితి మారినకొద్దీ, అవయవములు లేని సముద్రపు జంతువులు మారి అవయవాలు గల జంతువులు ఏర్పడ్డాయి. భూమి మీద పొడినేల ఎక్కువయినకొద్దీ యిప్పటి మొసళ్ళ కప్పలు వలే భూమి మీదా నీటిలోను నివసించే జంతువులు బయలు దేరాయి. వాటి తరవాత కేవలం భూమి మీద తిరిగేవి ఆ తరవాత గాలిలో ఎగిరే పక్షులు పుట్టాయి. మొదట భూమిమీద తిరిగే వాటిలో పెద్దపాములూ, బల్లులూ, మొసళ్ళూ మొదలగునవి ఎక్కు వగా వుండేవి. వీటిలో కొన్ని నూరు అడుగుల పొడుగు వుండేవి. ఇటువంటి జంతువుల అవశేషములు లండను మ్యూజియంలో వున్నాయి. ప్రస్తుతం మనకు కనిపించే జంతువులు తరవాతపుట్టాయి. ఇవి పిల్లలకు పాలుయిస్తాయి వీటికి యమ్మాల్సు అనిపేరు. ఇవి కూడ

పూర్వం చాలపెద్దవిగా వుండేవి. వీటిలో మనిషిని ఎక్కువగా పోలి వున్నది కోతి. కనుకనే మనిషి కోతిసంతతికి చెందినవాడని తలుస్తున్నారు

'ఆదిమ మానవుల' గురించి శ్రీనెహ్రూ యిలా రాశారు.

మనిషికీ, యితర జంతువులకీ ముఖ్యభేదం మనిషికిగల బుద్ధి సూక్ష్మత. దీనివల్లనే అతడు తనకంటే పెద్దజంతువుల చేత నాశనం చేయబడలేదు. మనిషి బుద్ధి వికశించినకొద్దీ అతని శక్తి కూడా వృద్ధి పొందింది మొదట శత్రువుల్ని ఎదుర్కొనేందుకు తగిన ఆయుధాలు మనిషికి లేవు. రాళ్లనుమాత్రం విసిరేవాడు. క్రమంగా అతడు రాళ్లతో గొడ్డళ్లు, ఖడ్గాలు, సన్నని సూదులు చేయడం ఆరంభించాడు.

ఆరోజుల్లో ఇళ్లుగాని, ఇతరకట్టడాలుగాని లేవు. మనుషులు గుహాలలో నివసిస్తూ వుండేవారు. వ్యవసాయం లేదు. పళ్లూ, కాయలూ, జంతువులూ, మనుషులు తినేవారు. మొనదేరిన పనిముట్లతో కొండగుహాల గోడలమీద జంతువుల బొమ్మలు గీసేవారు.

ఇప్పుడు మనం వర్ణించిన మనుషులకి పూర్వ శిలాయుగపు మనుషులని పేరు. వీరు పనిముట్లు రాతితో చేసుకునే వారు కాబట్టి ఆకాలానికి శిలాయుగం అనిపేరు. వీరికి లోహాల వాడకం తెలియదు.

తరవాత నవీన శిలాయుగపు ప్రజలు అడవుల్లో నివశించడం మొదలు పెట్టారు. వీరు వ్యవసాయం చేయడం అనే కొత్త విషయం కనిపెట్టారు. మట్టితో కుండలను తయారు చేసుకుని వంట చేసుకునేవారు. ఆవు, కుక్క, గొర్రె మొదలైన జంతువులను మచ్చిక చేసుకున్నారు. వీరికి బట్టల నేత కూడా తెలుసు.

వీరు ఇళ్లూ, గుడిసెలూ నిర్మించుకున్నారు. వీరు తరుచు గుడిసెలను సరస్సుల మధ్య కట్టుకోవడం చేత అడివి జంతువుల వల్ల

ఆపద ఆట్టే వుండేది కాదు. పీరు రాగి కంచుతో పనిముట్లు తయారు చేసేవారు. పీరు బంగారం కూడా వుపయోగించి నగలు తయారు చేసుకునే వారు.

"మానవ కుటుంబంలోని జాతులు, భాషలు" గురించి శ్రీ నెహ్రూ ఇలా రాశారు.

ప్రపంచంలో మొదట ఏభాగంలో మానవకుటుంబం ఏర్ప డిందో, మానవ నివాసస్థానాలు ఎక్కడ నిర్మింప బడ్డాయో మనం చెప్పలేం. ఈవిశాలమైన భూమి మీద అనేక ప్రదేశాల్లో ఇంచు మించుగా ఒకేసారి మానవుడికి కుటుంబాలు వృద్ధిపొంది వుండవచ్చు.

నదీతీరాల్లో నేల సారవంతంగా వుంటుంది గనుక వ్యవసా యానికి అనుకూలం. అంచేత ఆకాలం ప్రజలు నదుల దగ్గిర స్థిర నివాసం ఏర్పరుచుకునేవారు. హిందూదేశంలో సింధు గంగా నదుల వంటి పెద్ద నదుల సమీపాన ప్రజలు స్థిరనివాసం ఏర్పరచుకున్నా రని మనం ఊహిస్తున్నాం.

హిందూదేశంలో మనకు తెలిసిన మొదటి జాతివారు ద్రావి డులు. తరువాత ఆర్యులు, మంగోలియనులు వచ్చారు. ద్రావిడులు చాలా అభివృద్ధి పొందిన ప్రజలు పీరికి వేరు వేరు భాషలు వున్నాయి. పీరు విదేశీయులతో ఎక్కువ వ్యాపారం చేసేవారు.

ఆకాలంలో మధ్య ఆసియాలోనూ, పడమటి ఆసియాలోనూ తూర్పు ఐరోపాలోనూ ఒక కొత్తజాతి వృద్ధి పొందుతుండేది. దీనికి 'ఆర్యజాతి' అని పేరు. సంస్కృత భాషలో ఆర్య శబ్దానికి 'మర్యాద కలవాడు' 'గొప్ప కులంలో పుట్టిన వాడు' అని అర్థం. ఆర్యుల భాషల్లో సంస్కృతం ఒకటి. అంచేత తాము చాలా మర్యాద గల వాళ్ళ మనీ, ఉన్నత కులంలో పుట్టిన వాళ్ళమని వారు భావిస్తు న్నట్టు దీనివల్ల స్పష్టం అవుతున్నది.

ఆర్యులు ఉత్తర ఆసియాలోనూ, ఐరోపాలోనూ విశాలమైన గడ్డి బీడులలో సంచరిస్తూ వుండే వారు. కాని వారి సంఖ్య ఎక్కువై వర్షాలు తక్కువై గడ్డి అయిపోవడంతో వారందరికీ సరిపోయే తిండి లేక పోయింది అప్పుడు ఆహారం వెదుకుకుంటూ వారు ప్రపంచం లోని ఇతర భాగాలకి వెళ్ళవలసి వచ్చింది. క్రమంగా వారు ఐరోపా అంతా వ్యాపించి, హిందూదేశం, పర్షియా, మెసపొటేమియా ప్రాంతాలకు కూడా చేరారు ప్రస్తుతం ప్రపంచంలో వున్న ఎక్కువ మంది ప్రజలకి ఆర్యజాతి మూలజాతి అని స్పష్టంగా చెప్పవచ్చు.

మంగోలియా జాతి కూడా గొప్పదే ఈ జాతి తూర్పు ఆసియా లోని చీనా, జపాను, టిబెట్టు, సయాం, బర్మాలలో వ్యాపించింది.

ఆఫ్రికా మొదలైన కొన్ని దేశాల ప్రజలకు నీగ్రోలని పేరు. వారు ఆర్యులూ కారు, మంగోలియనులూ కారు. వారు చాలా నల్లగా వుంటారు.

అరేబియా, పాలస్తీను దేశాలలోని అరబ్బులూ, హీబ్రూలూ మరోజాతికి చెందినవారు.

వివిధ జాతులను గుర్తించుటలో వారి వారి భాషలను పరిశీలించుట ఒక ముఖ్యమైన విషయం. మొదట ఒక్కొక్క జాతికి ఒక్కొక్క మూలభాష వుండేది. కాలక్రమాన ఈ మూలభాషల నుంచి వేరు వేరు భాషలు బయలుదేరాయి. ఈభాషలు పరికించి చూస్తే, అవన్నీ ఎక్కువగావున్నా మూలభాషలు తక్కువ అని గ్రహించగలం.

సంస్కృతం, లాటిను, గ్రీకు, ఇంగ్లీషు, ఫ్రెంచి, జర్మను, ఇటాలియను మరికొన్ని యితర భాషలు ఏకకుటుంబానికి చెందినవి. హిందీ, బెంగాలీ, ఉర్దు, మరాఠి, గుజరాతి మొదలైన భాషలు అన్నీ సంస్కృతభాషనుంచి పుట్టినవే. కనుక ఆర్యకుటుంబానికి చెందినవే.

చీనా భాషాకుటుంబం కూడా పెద్దదే. దీనిలో బర్మాభాష, టిబెటుభాష, సయాంభాష వున్నాయి.

అరబిక్, హీబ్రూభాషలు చేరివున్న సెమిటిక్ కుటుంబం వేరొకటి.

టర్కీభాష, జపానుభాష మొదలైనవి పైకుటుంబాలలో దేనిలోనూ చేరవు. తమిళం, తెలుగు, కన్నడం, మళయాళం మొదలైన దక్షిణ హిందూదేశ భాషలూ ఈ కుటుంబంలో చేరవు. ఇవి చాలా ప్రాచీనమైన ద్రావిడ కుటుంబం లోనివి.

శ్రీ నెహ్రూ 'భాషా సంబంధములు' గురించి ఇలా రాశారు.

ఆర్యులు అనేక దేశాలకి వెళ్ళి, తమ భాష వ్యాపింపజేశారు. కాని వేరువేరు శీతోష్ణస్థితిగతులు, వేరువేరు పరిస్థితులు ఆర్యుల తెగలలో అనేక భేదాలు కలిగించాయి. ఒక్కొక్క తెగా కొత్త అలవాట్లూ, కొత్త ఆచారాలూ ఏర్పరుచుకుని మార్పుచెందుతూ వుండేది. ఆరోజుల్లో ప్రయాణ సౌకర్యాలు లేకపోవడం చేత ఒక తెగ మరోతెగ వారిని కలుసుకునే వీలు లేకపోయింది. అంచేత ఒక దేశం ప్రజలు నేర్చురున్న కొత్తవిషయాలు, మరో దేశం ప్రజలకు తెలియజేయ లేకపోయేవారు. ఇలా మార్పులు చెంది కొన్ని తరాలకు, ఒక్కొక్క ఆర్యకుటుంబం అనేక చీలికలు అయింది. వాళ్లు అందరూ ఒకే పెద్దకుటుంబానికి చెందిన వాళ్ళనికూడా మరిచి పోయారు. మొదట ఒక్కటిగా వున్న ఆర్యభాష అనేక భాషలై అవి పరస్పరం భిన్నమైనట్టు కనబడ్డాయి.

అవి ఎంత భిన్నంగా కన్పించినా వాటిలో సామాన్య పదాలను బట్టి, ఆభాషలన్నీ ఒకప్పుడు ఒకటే అని చెప్పవచ్చు.

తం[డి, తల్లి అనే రెండు మామూలు పదాలను పరిశీలిద్దాం. సంస్కృతంలోనూ, హిందీలోనూ ఆపదాలకు 'పితా, మాతా' అంటారు. లాటినులో 'పేడర్, మేటర్' అనీ. [గీకులూ 'పేటర్, మీటర్' అనీ, ఇంగ్లీషులో 'ఫాదర్, మదర్ అనీ, జర్మనులో 'ఫాతర్, ముతర్' అనీ, [ఫెంచిలో 'పీరే, మీరే' అనీ అంటారు. ఇవన్నీ ఒకదానితో ఒకటి పోలివున్నాయికదా. దీనినిబట్టి ఇప్పుడు వివిధదేశాల్లో నివసిస్తూ, వివిధభాషలు మాట్లాడే [పజలు, ఒకప్పుడు ఒకే కుటుంబానికి చెందినవారని తెలుసుకోన గలుగుతున్నాం.

[పతిదేశంలోని [పజలూ, వాళ్ళే గొప్పవాళ్ళమనీ బుద్ధి మంతులమనీ, మిగతా దేశాలవాళ్ళు తమ కంటే తక్కువనీ తలు స్తుంటారు. ఇంగ్లీషువాడు తననూ, తనదేశాన్నీ గొప్పగా తలు స్తాడు. అలాగే [ఫెంచి, జర్మను, ఇటాలియను [పజలు తలుస్తారు. [పపంచ దేశాలన్నిటిలోకి హిందూదేశం గొప్పదని చాలామంది భారతీయుల అభి[పాయం. ఇది అంతా అహంభావం అనిపించు కుంటుంది.

నిజానికి [పతిమనిషిలోనూ కొంత మంచీ, కొంతచెడ్డా, వుంటుంది. అలాగే కొంతచెడ్డా కొంతమంచీలేని దేశంవుండదు. కనుక మంచి ఎక్కడవున్నా [గహించి, చెడ్డను వదిలివేయాలి. దురదృష్ట వశాత్తూ [పస్తుతం మనదేశం దుస్థితిలోవుంది. మన[పజలు పేదవారై హీనస్థితిలోవున్నారు. వారిజీవితాల్లో సౌఖ్యంలేదు. వారికి ఎక్కువ సౌఖ్యం కలుగజేయడం ఎలాగో మనం ఆల్లోచించాలి. మన ఆచార వ్యవహారాల్లో మంచివి ఏవో ఆలోచించి వాటి నుంచి చెడు తీసి వేయాలి. ఇతరదేశాల్లో మనకి ఏదైనా మంచికన్పిస్తె దాన్ని తప్పక [గహించాలి.

మనం భారతీయులం గనుక భారతదేశంకోసం పాటుపడాలి. కాని మనం ప్రపంచమనే పెద్దకుటుంబానికి చెందినవాళ్ళమనీ, ఇతర దేశస్థులు మన దగ్గిరబంధువులనీ మరిచి పోకూడదు. ప్రపంచంలోని ప్రజలందరూ సుఖంగా వుండటం చాలా మంచి విషయం గనుక మనం అందరం విశ్వకళ్యాణంకోసం ప్రయత్నించాలి.

'నాగరికత' గురించి ఇలా రాశారు శ్రీ నెహ్రూ.

నిఘంటువు చూస్తే నాగరికతకు అర్థం బాగు చేయడం. నాజూకుతనం కలిగించడం, మోటుఅలవాట్లు పోగొట్టి, మంచి అలవాట్లు చేయడం. ఇది సంఘానికీ, ప్రజాసమూహానికీ వర్తిస్తుంది జంతువుల కంటే కొంచెం బాగావుండే మనుషుల మోటుస్థితికి ఆటవికస్థితి లేక కిరాతస్థితి అని పేరు. నాగరికత దానికి భిన్నమైనది ఆటవికస్థితికి దూరమైనకొద్దీ నాగరికత వృద్ధిపొందుతూ వుంటుంది.

''ఒక సంఘంగానీ, వ్యక్తిగానీ'' ఆటవికస్థితిలో వున్నదీ, లేక నాగరికస్థితిలో వున్నదీ మనం ఎలా తెలుసుకోగలం?

వీధిలో ఇద్దరు మనుషులు దెబ్బలాడుకుంటూ వుంటే, పోలీసు విడదీస్తాడు. వాళ్ళు నట్టి తెలివితక్కువవాళ్లని అందరూ అనుకుంటారు. కాని పెద్దపెద్ద దేశాలు ఒకదానితో ఒకటి పోరాడి లక్షల కొద్దీ జనాన్ని చంపటం ఎంత బుద్ధితక్కువపని? అడివిలో ఇద్దరు కిరాతులు పోరాడుకోనుటలాంటిదే ఇది. అడవిమనుషులను కిరాతులు అంటే, ఇలా అజ్ఞానంలో ప్రవర్తించే దేశాలు ఇంకెంత కిరాతమైనవి?

ఈవిధంగా చూస్తే ఐరోపామహాయుద్ధంలో పోరాడిహత్యలు చేసిన ఇంగ్లండు, ఫ్రాన్సు, ఇటలీ మొదలైన దేశాలన్నీ ఎంత మాత్రం నాగరికమైనవి కావు అయినా ఈ దేశాల్లో ఎన్నో సుందరమైన వస్తువులు వున్నాయి. సత్పురుషులూ వున్నారు.

సుందర భవనాలూ, మనోహర చిత్రాలూ ఆహ్లాదకరమైన గ్రంథాలు-సుందరమైన వస్తువులన్నీ నాగరికతా చిహ్నాలే. కాని స్వార్థం వదలి ఇతరులతో కలిసి, సంఘశ్రేయస్సుకు పాటుపడే ఉత్తమ వ్యక్తి నాగరికత కింకా గొప్ప చిహ్నం. ఒంటరిగా పాటుపడేకంటె ఇతరులతో కలిసి పాటుపడటం ఉత్తమ పద్ధతి, ఐకమత్యంతో సర్వజన సౌఖ్యంకోసం పాటుపడటం ఉత్తమోత్తమ పద్ధతి.

'మతం ఆరంభం' గురించి ఇలా రాశారు.

ఆది మానవుడు ప్రతివస్తువూ చూచి భయపడుతూ వుండేవాడు. కష్టాలన్నీ కోపిష్ఠి దేవతలవల్ల కలుగుతున్నాయనుకునేవాడు. ఇలాంటి ఊహవల్ల కల్పింపబడ్డ దేవతలు అన్ని స్థలాల్లో, అడవుల్లో, పర్వతాల మీద, నదుల్లో. మబ్బుల్లో వాళ్ళకి కనబడేవారు వాళ్ళ దృష్టిలో దేవుడు దయామయుడు కాడు, కోపిష్టి, ఆయన కోపానికి భయపడే ఆయన్ని శాంతింప చేయడానికి ఏదో లంచం ముఖ్యంగా ఆహారం పెట్టడానికి ప్రయత్నించేవారు.

ఎప్పుడైనా భూకంపాలూ, వరదలూ, రోగాలూ వస్తే భయపడి, దేవతలకి ఆగ్రహం కలిగిందనుకునేవారు. అప్పుడు వాళ్ళని తృప్తిపరచడానికి, పురుషుల్నీ, స్త్రీలనూ, పిల్లలను కూడా చంపి బలి ఇచ్చేవారు. ఇది చాలా ఘోరమైన విషయమే కాని భయపడ్డవాడు ఏపని చెయ్యడానికైనా సందేహించడు.

మతం ఇలాగే ఏర్పడి వుంటుంది. మతం మనకి అనేక మంచి విషయాలు బోధిస్తుంది. మతం ఇంత సత్కారం పొందినా, మతం పేరున అనేకులు యుద్ధాలు చెయ్యటం, తలలు పగలగొట్టుకోవడం మనం యిప్పటికీ చూస్తున్నాం.

శ్రీ నెహ్రూ 'ప్రాచీన నాగరికత' గురించి ఇలా రాశారు

ఆది మానవుల గురించి మనకు అంతగా తెలియదు. కాని పూర్వ నవీన శిలాయుగపు ప్రజలకంటే వీరిని గురించి ఎక్కువ సంగతులు తెలుస్తున్నాయి. వేలకొద్దీ ఏళ్లకు పూర్వం నిర్మింపబడ్డ బ్రహ్మాండమైన కట్టడాల శిధిలాలు ఇప్పటికీ వున్నాయి. ఆ కట్టడాల్నీ, దేవాలయాల్నీ, భవనాల్నీ చూచి వారు ఎలా వుండేవారో ఎలాసంచరించేవారో మనం తెలుసుకోగలం. ఆ ప్రాచీన కట్టడాలలోని ప్రతిమలూ, చెక్కడాలు మనకు విశేషంగా తోడ్పడుతున్నాయి. ఈ ప్రతిమలవల్ల ఆకాలపు ప్రజలు ఎలాంటి దుస్తులు ధరించేవారో తెలుస్తూవుంది.

మొట్టమొదట మానవులు ఎక్కడ స్థిరనివాసం ఏర్పరచుకుని నాగరికత అభివృద్ధిచేశారో, నిశ్చయంగా చెప్పలేం. అట్లాంటిక్ మహాసముద్రంలో 'అట్లాంటిసు' అనే ఓ గొప్పదేశం వుండేదనీ, అది చాలా నాగరికత కలిగిన దేశమని చెబుతారు. కాని కాలక్రమాన అది అట్లాంటిక్ మహాసముద్రంలో మునికిపోయిందంటారు. దీనికి రుజువు లేదు. కాని కొన్ని కథలూ, సిద్ధాంతాలూ వున్నాయి.

పూర్వకాలంలో అమెరికాలో గొప్ప నాగరికతగల ప్రజలు వుండేవారని చెబుతారు. ఉత్తర అమెరికాలో వున్న మెక్సికోలోని యుకటానులోనూ, దక్షిణ అమెరికాలోని పెరూలోనూ ప్రాచీన భవన శిధిలాలు వున్నాయి. అంచేత అక్కడ నాగరిక ప్రజలు నివసించారని ఖచ్చితంగా చెప్పనచ్చు.

యూరపు, ఆసియా, మెసపొటోమియా, ఈజిప్టు, క్రీటు హిందూదేశం, చీనా దేశాలనూ ప్రాచీన నాగరికతలు వృద్ధిపొంది వుండేవి.

ప్రాచీన మహానగరాల్లు గురించి ఇలా రాశారు,

పెద్దనగరాలు నదులవడ్డున వుండేవి. మెసపొటోమియాలో బేబిలను, నినెవా, అస్సూరు మొదలైనవి వుండేవి. ఇవన్నీ చాలా కాలం క్రిందటే నాశనమై పోయాయి. భూమిని లోతుగా తవ్వితే ఒకొక్కప్పుడు వీటి శిథిలాలు కనిపిస్తూ వుంటాయి.

శిరియాలోని డెమాస్కసు మరొక ప్రాచీననగరం. ఇది నాశనమైపో లేదు. ఇప్పటికీ మహానగరంగా వుంది. ప్రపంచంలో అన్ని నగరాలలోకీ ప్రాచీనమైనది డెమాస్కసని కొందరి అభిప్రాయం.

హిందూ దేశంలో కూడా ప్రాచీన నగరాలు నదీతీరాల్లోనే వున్నాయి. ఢిల్లీ సమీపంలోవున్న ఇంద్రప్రస్థం అన్నిటిలోకీ ప్రాచీన నగరం. కాని అది ఇప్పుడు లేదు. కాశీనగరంకూడా ఇప్పుడు ప్రపంచంలోవున్న ప్రాచీన నగరాల్లో ఒకటి. అలహాబాదు కాన్పూరు, పాట్నా మొదలైన అనేక పట్టణాలు నదీతీరాల్లోనే వున్నాయి.

'ఈజిప్టు, క్రీటు' గురించి ఇలా రాశారు.

ఈజిప్టులోని పిరమిడ్లు, స్ఫింక్సు, లుక్సారు దగ్గిర దేవాలయాలు ప్రాచీనమైనవి.అవి ఇప్పటికీ వున్నాయి. పిరమిడ్లు బ్రహ్మాండమైన 'కట్టడాలు' ఇవి ఈజిప్టులో పూర్వకాలం ఏలిన ఫేరోల సమాధులు. ఈ పిరమిడ్లను నిర్మించిన వారు గొప్ప ఇంజనీర్లు.

క్రీటు అనే చిన్నద్వీపం మధ్యధరాసముద్రంలో వుంది. ఇది గొప్పప్రాచీన నాగరికత గలది. ఇందులో నాసాసు దగ్గిర గొప్ప భవనం వుండేది. దాని శిథిలాలు యిప్పటికీ వున్నాయి.ఈ భవనంలో స్నానశాలలు, నీటికుళాయిలు, మొదలయినవి వున్నాయి. ఇవన్నీ కొద్దికాలం క్రితమే కనిపెట్టారని అజ్ఞానులు అనుకుంటూ వుంటారు. చాలా అందమైన పాత్రలు, రంగుచిత్రాలు నాజూకైన లోహపు వస్తువులు, దంతపు పనిముట్లు కూడా అప్పుడు వుండేవి.

'చీనా, భారత దేశాలు' గురించి ఇలా రాశారు.

ఈజిప్టు, క్రీటు, మెసపొటేమియా మొదలైనవి నాగరికలతో వుండే కాలంలో, చీనా, హిందూ దేశాల్లో కూడా నాగరికతతో మంచి అభివృద్ధిలో వుంది. ఇతర చోట్లవలె చీనాలోకూడా ప్రజలు నదీ మైదానాల్లోనే స్థిరనివాసం ఏర్పరచుకున్నారు. వీరికే మంగోలియనులు అనిపేరు. వీరు కంచుతోనూ ఇనుంతోనూ పాత్రలు చేసేవారు. కాలవలూ, కట్టడాలు నిర్మించారు.

చైనా దేశపు సరిహద్దుల్లో బ్రహ్మాండమైన గోడవుంది. మంగోలియనుల దాడి అపటానికి ఇది కట్టబడింది. ఈగోడ యిప్పటికీ వుంది.

హిందూ దేశంలో ప్రాచీన కట్టడాలు శిధిలాలు అనేకం మట్టిలో పూడ్చబడివున్నాయి. ఎవరైనా తవ్వేవరకూ అవి మరుగు పడేవుంటాయి. ప్రాచీన శిధిలాలుకొన్ని ఉత్తర హిందూ దేశంలో బయల్పడినవి. ఆర్యులు రాకపూర్వం ద్రావిడులు అక్కడ ఉండే వారని, వారి నాగరికత గొప్పదని మనకి తెలుస్తున్నది. వారు ఇతర దేశ ప్రజలతో వ్యాపారం చేసేవారు. ఓడలతో బియ్యం, మిరియాలు వంటి సుగంధ ద్రవ్యాలు టేకు కలప పంపేవారు. బంగారం ముత్యాలు, దంతాలు, నెమళ్ళు కోతులు కూడా భారత దేశం నుంచి పడమర దేశాలకు పంపేవారని తెలుస్తున్నది. నాగరికతగల ప్రజలే వ్యాపారం చెయ్యగలరు.

ఆర్యులను గురించీ రామాయణ మహాభారతాలను గురించి శ్రీ నెహ్రూ ఇలా రాశారు.

ఆర్యులు హిందూదేశానికి ఇప్పటికి 5, 6 వేల ఏళ్ళకు పూర్వమే వచ్చి వుంటారు. ఆర్యులు ఎలాంటివారో తెలుసుకోడానికి వారి గ్రంథాలు ఆధారం, వీటివల్ల మనకి అనేక అంశాలు తెలు

స్తాయి. వేదాలవంటి గ్రంథాలు ప్రపంచంలో ప్రాచీనమైనవి. అవి అందమైన సంస్కృత భాషలో రచింప బడ్డాయి, హిందువులు వేదాల్ని చాలా పవిత్రగ్రంథాలుగా భావిస్తారు. వేదం అంటే జ్ఞానం అని అర్థం. ఆకాలపుజ్ఞానులైన ఋషులు సేకరించిన జ్ఞానంతో వేదాలు నిండివున్నాయి. వేదాలు మొదట రచింపబడలేదు. అవి వల్లెవేయబడి తరతరాలుగా పఠింపబడుతూ వుండేవి అప్పటివారి జ్ఞాపకశక్తి ఆశ్చర్యకరం.

'ఆర్య' పదానికి పూజింపతగిన వాడని అర్థం. వారు గొప్ప పరాక్రమవంతులు పాండిత్యం కలవారు. వ్యవసాయం బాగా తెలిసినవారు నదులు నీటిని యిస్తాయి కాబట్టి, పూజించేవారు. ''

వేదయుగం తరవాత పురాణయుగం వచ్చింది. ఈకాలంలో గొప్పవీరుల కథలు తెలిపే రెండు పురాణాలు రాయబడ్డాయి, వీటికి రామాయణ, మహాభారతయుగ మని పేరు.

రామాయణంలో సీతారాముల కథా, సింహళ దేశం రాజైన రావణునితో యుద్ధమూ వర్ణించబడ్డాయి. మొదట ఆకథ వాల్మీకి సంస్కృతంలో రచించాడు.

దక్షిణ హిందూదేశంలో రాముడికి వానరులు సాయం చేసారనీ, వారిలో హనుమంతుడు గొప్పవీరుడనీ రామాయణంలో చెప్పబడింది. ఆర్యులకూ, దక్షిణ దేశీయులకూ జరిగిన యుద్ధమే రామాయణకథ కావచ్చును. బహుశా దక్షిణదేశంలో నివసిస్తూ ఉండే నీల వర్ణులే వానరులేమో.

రామాయణంలో అనేక మంచికథలు వున్నాయి. రామాయణం రాసిన చాలాకాలానికి మహాభారతం రాయబడింది. అది చాలా పెద్దగ్రంథ . దానిలో ఆర్యులకీ ద్రావిడులకీ గాక ఆర్యులలో

ఆర్యులకే జరిగిన యుద్ధం వర్ణింపబడింది. దానిలో మంచి ఆదర్శవంత మైన అద్భుతకథలు వున్నాయి. వీటినిబట్టి చూసినా అది మహాగ్రంథమే. అంతేగాక దానిలో భగవద్గీత అనే రత్నంలాంటి పద్యకావ్యం వుండటంచేత అది మనకందరికీ పూజనీయమైనది. హిందూదేశంలో వేలకొద్దీ ఏళ్ళకిందట ఇటువంటి గ్రంథాలు రచింపబడ్డాయి. మహాజ్ఞానులుతప్ప, మరెవరు యిటువంటి గ్రంథాలు రాయగలరు? ఇవి ఎప్పుడురాయబడ్డా ఇప్పటికీ, జీవకళలలో ప్రకాశిస్తూవున్నాయి. వీటిని మనదేశంలో పిల్లలూ, పెద్దలూ అందరూ ఎరుగుదురు. యువతీ యువకులు వీటివల్ల ధర్మవర్తనకు ప్రేరేపింప బడుతున్నారు.

జవహర్‌లాల్ నెహ్రూ గ్రంథ సమీక్ష

బెజవాడ వెంకటేశ్వరరావు

జవహరులాల్ నెహ్రూ గొప్ప రచయిత. నెహ్రూ తన గ్రంథములన్నిటిని ఆంగ్లములోనే రచించారు. ఈయన ఆంగ్ల భాషా శైలి అతి మనోహరము. ఈయన రచించిన అమూల్య గ్రంథములు అయిదు. వీనిలో రెండు లేక మూడు గ్రంథములు చిరస్థాయి పొందును. ఈ పుస్తకము లన్నియు స్వరాజ్య పోరాటము రోజులలో, ఆయన సుదీర్ఘ కారాగార వాసములో వ్రాయబడినవి.

ఈ అయిదు గ్రంథాలు నెహ్రూ ఇతివృత్తాన్ని విశదీకరిస్తాయి భారత ప్రధాని అయిన తరువాత, దేశ పరిపాలనలో తీరుబడి, విశ్రాంతి లేక నెహ్రూ మరి యెట్టి గ్రంథమును రచించ లేదు.

జవహర్ మొదటి గ్రంథము. "సోవియట్ రష్యా" దీనిని ఆయన 1929 సంవత్సరములో రచించారు. సోవియట్ విప్లవ దశ వార్షికోత్సవాల సందర్భములో నెహ్రూ మాస్కోను సందర్శించిన పిమ్మట ఈ రచన వెలువడింది. సోవియట్ విప్లవము, అటుతరువాత దశాబ్దంలో సోవియట్ యూనియన్ సాధించిన విజయాలనుగురించి, నెహ్రూ అంచనాలు, అభిప్రాయాలు యిందులో పొందు పర్చ బడినవి.

నెహ్రూ రెండవ గ్రంథము "చిరంజీవి ఇందిరకు – లేఖలు" 1928 సంవత్సరము వేసవికి, ఇందిరవయస్సు పదేళ్లు. ఆ వేసవిలో నెహ్రూ ఇందిరకు రాసిన ముప్పయి లేఖలు యిందులో పొందుపర్చ బడినవి. ఇందులో మానవుని ఆది చరిత్ర మనకు తెలుస్తుంది; ఇది ప్రధానంగా పిల్లలకోసం ఉద్దేశింప బడినది. ఈ పుస్తకం తొలుత 1930 లో ప్రచురింప బడినది.

నెహ్రూ "ఆత్మకథ" మూడవ గ్రంథముగా 1936 సంవత్సరములో ప్రచురింప బడినది. 1934 సంవత్సరములో నైనీ సెంట్రలు జైలులో ఈ గ్రంథ రచన పూర్తి అయింది. తరువాత ప్రచురణలలో కొన్ని అనుబంధములు చేర్చబడినవి. ఈ గ్రంథములో నెహ్రూ జీవితగాథ కళ్లకు కట్టినట్లు ఉత్తమ శైలిలో రచింప బడింది ఈ గ్రంథమువల్ల నెహ్రూ ఆధ్యాత్మిక, నైతిక, సాంఘిక దృక్పథములు మనకు అవగతమగుతాయి ఆయన రాజకీయ, ఆర్థిక సమస్యలభావములు కూడ ఈ పుస్తకంలో పొందు పరిచారు. మహాత్మాగాంధీ నాయకత్వాన జరిగిన స్వాతంత్ర పోరాట చరిత్ర కూడ మనకు ఈ పుస్తకం ద్వారా తెలియ వస్తుంది.

గాంధీజీ, యితర దేశ నాయకులతో, నెహ్రూ కున్న సందర్భములు, తనకు వారికి మధ్య ఉన్న దృక్పథములు ఈ గ్రంథములో, యెట్టి దాపరికము లేకుండా వర్ణింప బడినవి.

"ప్రపంచ చరిత్ర" నెహ్రూ తొలుత లేఖల రూపంలో తన పుత్రికి ఇందిరకు రాసి పంపిన రచన యిది. ఇదీ జైలులోఉండగా రాసిన గ్రంథమె. నెహ్రూ దృష్టిలో చరిత్ర రూపు రేఖలు ఏలాంటివో ఈ గ్రంథము మనకు తెలియ పరుస్తుంది. ఈ లేఖలో నెహ్రూ భావాలు విస్పష్టంగా కొట్టవచ్చి నట్లుంటాయి. దీనిని మొదట 1939 సంవత్సరములో లండనులో ప్రచురించారు.

"ప్రపంచ చరిత్ర" కేవలం చరిత్రలోని సంఘటనల జాబితా మాత్ర మేగాక రచయిత వ్యక్తిత్వానికి ప్రతిబింబము కూడా ఆయన మేధా శక్తి సునిశిత హృదయం కారణంగా ఈ రచన కేవలం చరిత్రగా గాక ఉత్తమ రచనగా తయారయింది. ఎదుగుచున్న బిడ్డలకు ఆసక్తి కలిగించే ఉత్తరాల రూపాన్ని పొందిన యీ రచనలో సరళత, స్పష్టత కన్పిస్తాయి. ఏ విషయాన్ని పైపై గాక నిశితంగానే

పరిశీలించారు రచయిత. ఈ చరిత్ర ముద్రణ పొందిన మూండేళ్లలో ప్రపంచ మంతా - ఇండియాలో సహా - మహత్తర సంఘటనలను, చరిత్రాత్మక, విప్లవాత్మక మార్పులను చూడ వలసి వచ్చింది. ఈ సంఘటనలు ఈపుస్తకంలోని అనేక భావాలకు జీవాన్ని, అర్థాన్ని, ఆత్మను కల్పించాయి. ఈ పుస్తకంలోని భావాలు అనేకం అర్థరహితం కావని యిటీవలి సంఘటనలే రుజువు చేశాయి నెహ్రూ గొప్ప చరిత్ర కారుడని, సాహసంతో అంతర్ దృష్టితో భావి పరిమాణాలను మనకు సూచించారని యిటీవల జరిగిన సంఘటనలు రుజువు చేశాయి.

"భారత దర్శనము" నెహ్రూ కడపటి గ్రంథము. 1942-45 సంవత్సరముల వరకు అహమద్ నగర్ కోట జైలులో గడిపిన దీర్ఘ కాలంలో ఈ గ్రంథాన్ని నెహ్రూ రచించారు. 1946 సంవత్సరములో ఈపుస్తకం ప్రచురింప బడింది. సింధులోయ నాగరికత నాటినుంచి మనతరం వరకూ — ఈ మధ్య కాలంలోని భారత చరిత్ర, సంస్కృతుల వివిధ దృక్పథాలను గురించి ఆయన మనసులో మసక మసకగా ఉన్న భావాలు విస్పష్టరూపం దాల్చాయి. అహమద్ నగర్ కోటలో ఆయన సహచరులుగా ఉన్న పదకొండు మంది. భారతదేశ వైవిధ్యాన్ని ప్రదర్శించే వ్యక్తుల భాషా సంపదలవల్ల నెహ్రూకు లాభించే అవకాశం లభించింది. రెండు వందల ఏళ్ళగా పరాధీనమై కృంగి పోయిన భారతదేశం స్వతంత్రం వైపుకు పురోగమిస్తున్నది. అట్టి మన దేశ చరిత్ర, సంస్కృతి, కళలను గూర్చి నెహ్రూ ఆధ్యాత్మిక, నైతిక, సాంఘిక, రాజకీయ ఆర్థిక దృక్పథాలతో వ్యాఖ్యానించి, విశ్వ మానవాళికి, భారతదర్శనావకాశం కల్పించారు ఆయన లక్ష్య ప్రేక్షకుడు గానూ, లక్ష్యంతోనూ కూడా వ్యవహరిస్తూ, తాను భారతదేశంలోను విదేశాలలోను పొందిన స్వీయానుభవా

లను అంత రాంతరాల్లోకి దృష్టి సారిస్తూ చరిత్ర గమనంలోని సంచ లనాత్మక శక్తులను, శాశ్వితత్వాన్ని మనకళ్ళకు కట్టాడు. తనగాథ ఆవేశయుత జీవితాన్ని యింతకు ముందెన్నడూ యింత స్పష్టంగా, నిర్ద్వంద్వముగా వెలిబుచ్చలేదు. ఈ గ్రంథం మనతరంలోని ఒక మహోన్నత వ్యక్తి, ఆధునిక సమస్యల్ని విశాల, సంపూర్ణ చారిత్రక దృష్టితో చూసి, చేసిన సమగ్ర సవివర వాఖ్యానం. విశ్వసాహిత్యంలో మహోత్తమ కృతిగా ప్రసిద్ధిచెంది అనేక భాషలలోనికి అనువాదం పొంది లక్షలాది పాఠకులచే మననం చేయబడినది-చేయబడుచున్నది.

నెహ్రూ భారత ప్రధాని అయిన పిమ్మట చేసిన ప్రసంగాలను భారత ప్రభుత్వ సమాచార శాఖవారు మూడు సంపుటాలుగా సంకలనం చేసి ప్రచురించారు. చారిత్రిక ప్రాధాన్యముగల నెహ్రూ ఉత్తర ప్రత్యుత్తరాలను "పాత ఉత్తరాల పొత్తి" పేరిట 1958లో ప్రకటించారు. విశ్రాంతి తీసుకోవడం కోసం కలూలోయలో గడపిన కొద్ది రోజులలో నెహ్రూయే ఈ సంపుటిని సంకలనము చేశారు. నెహ్రూ జీవితగాథ, వ్యక్తిత్వము, భావనలు, రాజకీయ ఆర్థిక తత్వములను గురించి పలువురు ప్రముఖ రచయితలు గ్రంథ రూపములో వెలువరించి యున్నారు. ఇటీవల ఉత్తమ శ్రేణికి చెందిన రెండు జీవిత గాథలు వెలువడినవి. సుప్రసిద్ధ పాత్రికేయుడు "ఫ్రాంక్ మోరేస్" రచించినది. విశిష్టమైన శైలిలో ఈ రచన సాగింది. పోతే రెండవ జీవితగాథ "నెహ్రూ జీవిత గాధను" మేక్ గిల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మైకెల్ బ్రెచర్ రచించినది. నెహ్రూ రాజకీయ జీవితాన్ని, 1912 నుంచి నేటివరకు భారతదేశం లోని రాజకీయ ఆలోచనా వాహినులను నిశిత దృష్టితో యిందులో రచయిత పరిశీలించారు

"ప్రపంచ పత్రికలదృష్టిలో-నెహ్రూ"

సేకరణ :- పురాణపండ (చిత్ర)

ప్రావడా :

రష్యా పత్రిక ప్రావడా నెహ్రూజీ నిర్యాణంగూర్చి సంతాపం వెలిబుచ్చుతూ ఆయన ప్రతిభా సంపదలను ప్రచురణచేసింది. నెహ్రూ సోవియట్ రష్యాను మూడుమార్లు సందర్శించారని ఆ సందర్భంలో సోవియట్ ప్రధాని భారత ప్రధాని శ్రీ నెహ్రూకు స్వాగతం పల్కారని పత్రికలు ప్రకటించాయి. భారత సోవియట్ దేశాలమధ్య విడిపోని అనుబంధం మైత్రి వర్ధిల్లడానికి నెహ్రూ ఎంతో కృషిసలిపి అందు సఫలత పొందారు.

జవహర్ లాల్ భారత స్వాతంత్ర్యోద్యమయోధుడుగా పేరొందిన ప్రఖ్యాతపురుషుడు. శాంతిపథం వీడని శాంతిదూత భారతనేత ప్రపంచ కాముక దేశాలకు మార్గదర్శకుడు.

ప్రస్తుత ప్రపంచ నాయకులలో ప్రసిద్ధినంది రాజనీతిజ్ఞుడై శాంతికాముకుడై సోవియట్ దేశానికి ప్రియస్నేహితుడై అలరారిన నెహ్రూను రష్యా ప్రజ మరువలేదు. మరువలేదు, మరువలేదు.

కౌస్విలె, కెంటుకి, కోరియర్ జర్నల్ :

పరమపదించిన పండిట్ నెహ్రూపట్ల సానుభూతి కనబరుస్తూ సహృదయపూర్వకంగా తన అభిప్రాయాన్ని ప్రకటించుతూ పై పత్రిక ''స్వతస్సిద్ధమైన కొద్దిమంది ప్రజానాయకులలో ఒకరిని మరల ఈ ప్రపంచం కోల్పోయింది'' అని అన్నది.

చికాగో ట్రిబ్యూన్ :

తనకు తనే సాటి అనిపించుకున్న నేటి మేటి నాయకుడు నెహ్రూ. అట్టి ఆ జగజెట్టి, భారతనిర్మాత, భరతదేశపునేత నాపని

అయిపోయిందని పరంధామం చేరుకున్నారు. ఆయనకు ప్రత్యామ్నాయమైన వ్యక్తి లేదు.

శాన్ ఫ్రాన్సిస్కో క్రానికల్ :

విశ్వ విఖ్యాతిని ప్రపంచ ప్రఖ్యాతిని ఆర్జించి ఆదర్శప్రాయమైన నెహ్రూజీ తానొక ఘనుడు. ఇది త్రికాలాబాధ్యమైన సత్యము. అశేష ప్రజల గౌరవాదరాలు పొంది తనంతటి వ్యక్తి రాజకీయ రంగంలోనే లేడనిపించి ప్రాచ్య ఖండానికి అండగా నిలచిన నెహ్రూ నేడు భారత దేశానికి లేకపోవడం అది కేవలం హిందూదేశానికే గాక యావత్ ప్రపంచానికే తీరని నష్టమే అని చెప్పాలి

వాషింగ్టన్ పోస్టు :

పేరెన్నిక గన్న ప్రముఖ నాయకులలో పండిట్ నెహ్రూజీ ఒకరు. అటువంటివారిని నేడు భారత దేశం కోల్పోయింది. చరిత్రలో విచిత్రస్థానం సంపాదించిన నెహ్రూజీ జీవితం చరిత్ర గత మౌతుంది.

క్రిష్టియన్ సైన్సు మానీటర్ .

వివిధ జాతుల వారిని ఏకజాతిగా ఏక త్రాటిపై నడపించిన నాయక శిఖామణి. నెహ్రూ జనతకు జనకుడే సారథియై ప్రజలను చక్కదిద్ది నడపించాడు. ప్రజాస్వామ్య పటిష్ఠతకు దోహదం చేసారు.

చికాగో సన్‌టైమ్సు :

బానిసత్వంలో బాధపడే భారత దేశానికి స్వాతంత్ర్యం కలుగ జేయుటలో శ్రమకోర్చి ఫలితం సాధించాడు. జాతీయ వ్యక్తిగత స్వాతంత్ర్యాలకు పరిపోషించడం, వర్ణవిచక్షణ, అజ్ఞానం, లేమి, వ్యాధులను నిర్మూలించడం నెహ్రూజీ లక్ష్యాలు. ఆ లక్ష్యాలు

అమెరికా వాసులందరికీ ఆచరణ యోగ్యాలే. మనిషిగా జన్మించి మానిషై వెలుగొందిన ఇరవైయవ శతాబ్దములో పేరెన్నికగన్న ప్రజానాయకుడై ప్రజలకు ప్రేమపాత్రుడయ్యాడు. ధీమంతుడై, బుద్ధిమంతుడై-శక్తివంతుడయిన నాయకుడుగా కీర్తి నార్జించాడు.

అట్లాంటా జార్జియాకాన్స్టిట్యూషన్ :

ఆర్థిక పరిస్థితిని ఎప్పటికప్పుడు అభివృద్ధిపరచాలని నెహ్రూజీ తన వారసులకు తోడ్పడేవాడు. అటువంటి వ్యక్తికి అమెరికా శ్రద్ధాంజలి ఘటించింది.

న్యూ యార్కు టైమ్స్ :

''జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపిగరీయసీ'' అన్న ఆర్యోక్తి అక్షరాలా నెహ్రూజీలో చూడవచ్చు. తనకన్న మిన్నగా తన దేశాన్ని ప్రేమించాడు. దేశప్రజలను పెంచాడు. దేశంకోసం నిర్విరామ కృషి సలిపిన కార్యదక్షుడు. ప్రజల సుఖ సంతోషాలలో పాలు పంచుకొంటూ వారి ఆనందమే తన ఆనందముగా వారిదుఃఖమే తన దుఃఖముగా భావించి నడచుకొనే వ్యక్తి. వివిధ విచిత్రవర్ణన సమ్మేళనా స్వభావం గల ఆ వ్యక్తిని అశేషప్రజానీకం ఆత్మీయునిగా ఆదరించి అభిమానించింది. ఆ ఆదరాభిమానాలు కారణంగా నెహ్రూజీ భారత హృదయ సామ్రాజ్యానికి ఎదురులేని ఏలిక కాగలిగారు. ఎంతటి క్లిష్టసమస్యనైనా ఎంతటి భయంకర శాధ్యతనైనా సునాయాసంగా సమర్థించడంలో శక్తిసామర్థ్యాలు గల నెహ్రూ నేడు అమరుడే అయ్యాడు.

న్యూ యార్కు హెరాల్డు ట్రిబ్యూన్ :

భారతదేశంపై నెహ్రూజీకి పరిపూర్ణమైన అధికారం ఏర్పడింది. ఆయన మరణంతో భారతదేశమేగాక ప్రపంచంగూడా ఒక రత్నాన్ని కోల్పోయింది.

న్యూ యార్క్ డైలీ న్యూస్.

క్లిష్ట సమస్యలలో కూడా నెహ్రూ నియమానుసారంగా నడచి దేశాన్ని నడిపించాడు. అదే ఆయన గొప్పతనం.

టైమ్స్ :

ప్రపంచ మేధావులలో భారత ప్రధాని నెహ్రూ ఒకడు. ఆశియా ఖండంలో జన్మించి ప్రపంచ రంగంలో ప్రవేశించిన తొలి నాయకుడు. స్వాతంత్ర్య పోరాట యోధుడై స్వతంత్ర భారత ప్రధానియై యశోపతాకం ఎగుర వేసాడు. జాతీయ నాయకుడు గానే కాకుండా ఆయన అంతర్జాతీయ ఆదర్శాలకు ప్రపంచం అంజలి ఘటించింది.

గార్డియన్

కామన్ వెల్తుకు నూతన నామాన్ని సమకూర్చింది శ్రీ నెహ్రూజీయే. పండిట్ జీ మహానాయకుడే.

డైలీ టెలిగ్రాఫ్ :

జవహర్ లాల్‌లో నాయకునకు మించిన ప్రతిభ వున్నది. ఆయన వ్యక్తిగా గాక జాతిగా వెలుగొందాడు. ప్రతిభా సంపన్ను లలో నెహ్రూజీదే అగ్రతాంబూలం. భారత దేశ చరిత్రలో నెహ్రూ నూతనాధ్యాయం ప్రవేశపెట్టారు.

డెయిలీ మెయిల్

భారతదేశ తారా పథంలో అగ్రతారగా ప్రవేశించాడు, పండిట్ జవహర్ లాల్. "నాలో 'ప్రాక్' పశ్చిమాల" కలయిక వున్నది" అని అనేవాడు. వారి భావమే ప్రపంచంలో ఒక నాయకు నిగా తీర్చి దిద్దింది. ఒక కమ్యూనిస్టు చైనా ప్రజాస్వామ్య భారత దేశం. తాత్త్విక పోరాటంలోవున్న క్లిష్ట సమయంలో ఆశియా

భవిష్యత్తును నిర్ణయించ వలసిన సమయంలో నెహ్రూజీ పరమపదించాడు. నెహ్రూ వున్నత వ్యక్తి. ఆయన మరణంతో ప్రపంచం గొప్ప సంపదను కోల్పోయిందని చెప్పాలి.

డైలీ హెరాల్డు

నేడు నెహ్రూ మరణానికి ప్రపంచం నిజంగా దుఃఖిస్తే ఇప్పటి కన్న ఇక ముందు ఇదే ప్రపంచం భారత దేశానికి సహాయం చేసి తీరాలి. అప్పుడే ప్రపంచం నెహ్రూను భారత దేశాన్ని గుర్తించిందన్నమాట.

డైలీ స్కెచ్:

ప్రపంచరాజకీయ వ్యవహార రంగంలోనే గాక భారత జాతి ఐక్యతలోనే జవహరు ఔన్నత్యము దాగి వున్నదని చరిత్రకారులు తెలుప వలసిన సమయం. చరిత్ర నిరూపించ వలసిన విషయం.

డైలీ వర్కర్ :

జవహరు మరణవార్త అశేషప్రజానీకాన్ని దుఃఖసాగరంలో ముంచింది. భారత స్వాతంత్రియానికై పోరాడి ఫలితం సాధించిన నెహ్రూ ఆ పోరాటంలో దాదాప్యం పొందాడు. కావుననే వలస పాలితులు తమ విమోచ నానికై సాగించిన పోరటాలలో ఆయనకు సంబంధం వుండేది.

ఇత్తెపాక్ (తూర్పు పాకిస్థాన్) :

నెహ్రూజీ వివాద గ్రస్తమైన అనేక అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించి దోహాద కలుగ జేసాడు. తటస్థ రాజ్యాంగ విధానానికి ఈయనయే కర్త. అల్లకల్లోలాలతో శాంతి లేక అణు యుద్ధప్రమాదంతో కూడుకున్న ప్రపంచంలో శాంతికై పోరాడిన శాంతిదూత. సామ్రాజ్యవాదంవలన పాలనకు వ్యతిరేకంగాపోరాటం

సాగించిన యోధుడు ఇతడే. ఆఫ్రికా ఆశియా దేశాల ఐకమత్యము నకు చాలా కృషిసల్పాడు.

పాకిస్థాన్ అబ్సర్వర్ :

నెహ్రూ సౌమ్యవైఖరి చూపించినచో భారత పాకిస్థాన్ దేశ ముల మధ్య సంబంధములు మరింతగా బెడసి వుండేవేమో. ఇటు వంటి జరిల సమస్యలలో పరమపదించడం దుఃఖాన్ని, భయాన్ని జనింపచేస్తున్నాయి.

టైమ్స్ ఆఫ్ సిలోన్

స్వతంత్ర సమర యోధుడుగా గౌరవ ప్రతిష్ఠలతో కూడిన సత్సంబంధాలను నెలకొల్పడంలో న్యాయ పరిరక్షణలో చాక చక్యం చూపి గొప్ప వ్యక్తిగా పేరొందిన నెహ్రూ పేరు దేశ చరి త్రలో లిఖించ బడుతుంది.

టైమ్స్ ఆఫ్ సిలోన్ :

మహా యోధుడుగా పేరెన్నికగన్న నెహ్రూజీ చివరివాడుగా కన్ను మూశాడు. శక్తి సంపన్నుడైన నెహ్రూ నవభారతావని పురోభివృద్ధికి పాటుబడే సమయంలో సమసిపోయాడు. ఆయన మర ణంలో భారత దేశం భారతజాతి సంపదను కోల్పోయింది

వర్కింగ్ పీపిల్స్ డెయిలీ (రంగూన్) :

భారత జ్యోతి ఆరిపోయింది. ప్రధాని నెహ్రూ నిర్యాణంతో ప్రపంచంలోనే చాలా అరుదైన నటువంటి గొప్ప మనీషులలో ఒకరు మరణించి నష్టైనది.

గార్డియన్ (రంగూన్) :

స్వతంత్రప్రాప్తి సాధనకై జవహరు చేసిన కృషి అర్పించిన త్యాగము అనుభవించిన బాధలు బర్మాలోని స్వాతంత్ర యోధు

లకు ప్రేరణ కలిగించాయి. శ్రీ నెహ్రూ భారతదేశపు సారథిగా నిర్వహించిన ఉదాత్తమైన పాత్రను ఆగ్నేయాయాశి దేశాలు ఆయనను ప్రశంసించాయి

లెఫిగారో (ఫ్రాన్సు) :

జవహారులాల్ మహామానిషి. విశేషప్రజ్ఞానిధి రాజకీయ చతురుడు. ప్రజల మన్ననలందుకొన్న భారత ప్రధాని. జనసముదాయం ఆయన్ని ప్రేమించింది. ఆయన ప్రజలను, ప్రభుత్వాన్ని ప్రేమించాడు. మేధావులు నెహ్రూను కొనియాడారు.

లెసొరోర్ (ఫ్రాన్సు)

భారతదేశం పొందాడు నెహ్రూ హిమాలయానంటి ఉన్నతమైన వ్యక్తిగా పేరు పొందాడు. కానీ ఆయన మరణంతో ఉత్తర దిశ శిఖరం కృంగిందనడంలో అతిశయోక్తి లేదు.

కంబాట్ (ఫ్రాన్సు)

ఒకస్థాయినందుకొని స్థిరపడనున్న సమయాన నెహ్రూ మరణంతో భారతదేశ స్థిరత్వానికి గొడ్డలి పెట్టైంది. ప్రపంచానికి ఒక పెద్ద అండ కూలిపోయింది.

లీపాప్యు లేర్ :

భారత జాతిగా మూర్తీభవించిన జవహరులాల్ భారత భూమి భారం వహించి సమర్థతగల నాయకుడని చాటుకోగలిగాడు. అట్టి ప్రతిభావిశేషాలు ఇప్పుడెవరిలో వున్నాయి? లేవనుటలో అతిశయం లేదు.

లీహ్యూయనైట్ :

యుద్ధాక్రమణాలతో శాంతిలేక విప్లవకారులతో కల్లోలితమైన ప్రపంచంలో ''శాంతి శాంతి శాంతి'' అని శాంతి మార్గం

కోరాడు నెహ్రూ అదే మార్గాన నడచి ప్రపంచ పురోగతికి తన యావత్ శక్తిని వినియోగించాడు. అందుకే శాంతియుతంగా వెళ్ళి పోయాడేగాని విప్లవ కారిగా వెళ్ళలేదు.

ఆంకి మౌధ్రాడ ఎడెన్

ప్రపంచోద్ధారకులలో పేరెన్నికగన్నవారు ఎందరోవున్నారు. వారిలో క్రీస్తు, మహమ్మదు, బుద్ధుడు వంటి వీరులు ప్రముఖులు. క్రీస్తువంటి వ్యక్తి నెహ్రూ కూడా.

ఆల్ అయ్యూమ్ (ఎడెన్) :

భారత ఖండమేగాక ప్రపంచం యావత్తు ఈనాడొక రాజకీయ వ్యక్తిని కోల్పోయింది.

అర్బే ఇదెర్బ లైట్ (నార్వే) :

గాంధీజీ ఆదర్శాలను యథాతథంగా పాటించిన వారిలో పండిట్‌జీ ఒకరు. బాపూజీ వలె నెహ్రూజీ కూడా దృఢవిశ్వాసం గల మనిషి.

డాగెన్ సైస్టెర్ (స్వీడన్).

నెహ్రూ తటస్థవాదానికి ప్రవక్త అనడంలో ఏమాత్రం వెను దీయ నక్కరలేదు.

స్టాల్‌హోమ్స్ టిట్‌వింజన్ (స్వీడన్):

నెహ్రూ నాయకత్వంలో ప్రజాస్వామ్యం మనగలదని నిరూపంచబడింది.

రాండ్ డెయిలీ మెయిల్ (ద॥ ఆ॥)

20 వ॥ శ॥ పు ఆశియామనీషులలో నెహ్రూ ఒకడు. ఆయన ఆదర్శవాది. కావుననే ప్రపంచ ఆదర్శ పురుషుడయ్యెను.

కేప్స్ టైమ్స్ (దక్షిణాఫ్రికా)

రాజనీతిజ్ఞతగల వ్యక్తి నెహ్రూ. సువిశాలమైన దృక్పథం గల మనిషి నెహ్రూ. ఆధారమైన చరిత్రజ్ఞానంగల మనిషి నెహ్రూ. ఆయుధాస్త్రాలూ ఆటంబాంబులూ లేని దేశంకూడా శక్తివంతంగా వుండగలదని చాటిచెప్పాడు నెహ్రూ. భారతదేశ ఔన్నత్యానికి నెహ్రూ సాగించిన రచనా విధానానికి యావత్ ప్రపంచం జోహారు లర్పించాలి.

యునీషియా వాలక పక్షం అధికారిక పత్రిక

నెహ్రూ తానొక రాజకీయవేత్త సిద్ధాంతాలకు కట్టుబడ్డ మనిషి. స్వాతంత్ర్యం శాంతి సహజీవనములు ఆయన ముఖ్యసిద్ధాంతములు.

అసాహిషింబుల్ (జపాను)

నెహ్రూ రాజనీతిజ్ఞతకు తార్కాణంగా మనకు అభివృద్ధి చెందుతున్న దేశాలు రాజకీయాలలో పరిగణన చెందడమే.

యుక్యోషింబుల్ ·

శాన్ ఫ్రాన్సిస్కో ఒప్పందంపై సంతకం చేయడానికి అంగీకరించలేదు నెహ్రూ. ఈ విషయం 1951 వ॥ సం॥ లో జరిగింది. ఆయన నిరాకరణతో జపాను హిందూదేశానికి కృతజ్ఞురాలై నిలచింది. ఒప్పందం మేరకుజపానుకొరత భూభాగాన్ని కోల్పోయింది.

లాసుస్సే (జనీవా) ;

కేవల భారత ధర్మానికి నాయకుడేగాక పాశ్చాత్యదేశాలకు మిత్రుడు కూడా.

బార్బా (యుగోస్లోవియా) :

ప్రపంచము, భారతఖండము ఇకముందు నెహ్రూలేని లోటు లోటుగానే చూస్తుంది. మనిషిగా జన్మించి మనిషై వెలుగొందిన నెహ్రూ చరిత్ర చరిత్రలో నూతనాధ్యాయాన్ని రచించగలిగింది. నెహ్రూవ్యక్తిత్వ శాంతిపథాలే భారత దేశపు పురోభివృద్ధికి తోడ్పడ్డాయి. అవే భారతానవనికి వారసత్వాలు

బాల్టిమోర్ సన్ (అమెరికా) :

ఎందరో మహానుభావులు యుగపురుషులు ఈ ప్రపంచంలో జన్మిస్తుంటారు. అట్టి కోవకు చెందినవాడే శ్రీ నెహ్రూ మహాపురుషులు కార్యశూరులుగా మేధావులుగా విలసిల్లుతారు. అలా భాసిల్లిన వారిలో భారత దేశంలో ముఖ్యంగా ఇద్దరిని చెప్పాలి. ఒకరు గాంధీజీ రెండు నెహ్రూజీ ఇప్పుడు. వీరిద్దరూకూడా తమ అవతారాలను చాలించినవారే. గాంధీజీ పరమ పదించినపుడు "భారత జ్యోతి ఆరిపోయిందని" నెహ్రూ అన్నట్లుగానే మరల నెహ్రూజీ మరణంతో మరల కొండెక్కిందా జ్యోతి.

ఎకానమిస్టు (లండన్) :

నెహ్రూజీ ఆశియాఖండానికే కాక దానితో పాటు తదితర దేశాలకు కూడా అమోఘమైన సేవచేసాడన్న విషయం ప్రపంచం గుర్తించేవుంది. గాంధీజీ అడుగులలో అడుగేసి కాంగ్రెసు సంస్థను 25 సం॥ల పాటు నిర్విరామకృషి చేశాడీవ్యక్తి. వ్యక్తిగా సిలబడి జాతినంతనూ ఏకత్రాటిమీద నడపగల శక్తి సంపాదించి కాలగర్భములో కలిసిపోయాడు.

డెయిలీ మిర్రర్ (సిలోన్)

విశ్వమును దుఃఖసాగరానముంచిన సౌజన్యమూర్తి సమసిపోయాడు. నేడు మనకు ఆశాంతిదూత లేడు లేడు లేడు.

డెయిలీ న్యూస్ (సిలోన్)

భారత దేశంలోపుట్టి భారత ముద్దుబిడ్డడై వెలుగొందిన నెహ్రూ ఇటు ప్రాచ్య దేశ సంస్కృతినీ అటు పాశ్చాత్య దేశ సభ్యతను అలవర్చుకొన్నాడు. ఇప్పుడు ప్రపంచం నెహ్రూమార్గాన్ని అనుసరించాలనే తలంపుతో వుంది

టంజుగ్, యుగోస్లోవియా అధికారికవార్తాసంస్థ

సామ్యవాద మార్గాన్ని అనుచరించి ఆచరించాలని చెప్పిన ప్రప్రథమ పురుషుడు భారతప్రధాని నెహ్రూ. భారత దేశపు ఘనుడైన నెహ్రూను కేవలం భారత దేశమేగాక యుగోస్లోవియా కూడా మిత్రునిగా కోల్పోయింది.

హేట్ ప్రిజీ ఓక్ (ఆమ్స్టర్ డామ్)

మరోయుగం ముగిసింది. అదే నెహ్రూయుగం దేశమునకు ఒక ఆకృతికలిగించిన నెహ్రూ భారత దేశ ఆత్మగా రూపొందాడు.

ఆల్ అరబ్ :

సర్వమత సభ్యులకూ ప్రేమపాత్రుడు నెహ్రూ. దేశంలో నూతన ఘట్టాన్ని ప్రారంభంచేసిన వ్యక్తి పండిట్ జీ ముఖ్యంగా ఆ మనిషి సహనశాలి.

నార్తర్న్ న్యూస్ (మధ్యఆఫ్రికా)

అంతర్జాతీయరంగంనుంచి మహామహుడొకడు అంతరించాడు. రాజకీయవేత్త ఈ ప్రపంచాన్ని వదలివెళ్ళిపోయాడు.

సిడ్నీ మార్నింగ్ హెరాల్డు

ప్రపంచం యావత్తూ శ్రద్ధాంజలి ఘటించేవ్యక్తి, ఈ విశాల విశ్వాన్నుండి వెళ్ళిపోయాడు 20 వ శతా॥పు యుగపురుషుడు కాల గర్భంలో కలసిపోయాడు.

ఆంధ్రపత్రిక

ప్రేమానురాగములతో ప్రజానురంజకంగా ఈ భారత దేశాన్ని ఇన్ని సంవత్సరాలు నిరాటంకంగా పాలించిన నెహ్రూ అశోక చక్రవర్తి వంటివాడు. ఇతరులదోషాలను ఖండిస్తూ తన దౌర్బల్యాలను అంగీకరిస్తూ పాలనసాగించిన నెహ్రూముమ్మాటికీ ఘనుడే. భారతదేశపు అనర్ఘరత్నమే.

ఆంధ్రప్రభ :

నవభారత భాగ్యవిధాత లేడు. లేడు లేడు మనకిక లేడు.
మనసారథి మనసచివుడు
మన వియ్యము మన సఖుండు
మన బాంధవుడున్
మన విభుడు గురుడు దేవర
మనలను దిగనాడి చనియె.

విశాలాంధ్ర :

నవభారత నిర్మాణం మూడు పునాదులపై ఆధారపడివుంది. ఒకటి తటస్థ వైదేశికనీతి. రెండు ప్రభుత్వ రంగవిస్తరణమును మత ప్రమేయంలేని లౌకిక రాజ్యాంగ వ్యవస్థ ఈ మూడింటినీ ఆధారంగా నవభారత సౌధాన్ని నిర్మించటానికి నిర్విరామకృషి సలిపి తన జీవితాన్ని దేశానికి అర్పించిన గొప్ప రాజకీయ చతురుడు నెహ్రూ.

ఆంధ్రజ్యోతి :

నిరంతర కృషిసాధనతో కార్యదక్షతతో గాంధీజీ సంపాదించి ఇచ్చిన స్వాతంత్ర దేశానికి నెహ్రూ ప్రధానియైదానిని పెంపుచేసాడు. అంతేగాకుండా ఐకమత్యం ప్రజాస్వామ్యం సెక్యూలరిజం, సోషలిజం మొదలైన వాటిని సమకూర్చగలిగాడు ప్రణాళికలతో కూడిని ఆర్థిక పద్ధతుల నూతనధ్యేయంగా పెట్టమన్నాడు.

ఆంధ్రభూమి :

స్వాతంత్ర్య పోరాట సమయంలో పండితి నెహ్రూగా స్వాతం త్ర్యపు ఉషఃకాలంనుండి ప్రధాని నెహ్రూగా భారతదేశమంటే నెహ్రూ, నెహ్రూఅంటే భారత దేశం అన్నంతగా చరిత్ర సృష్టించగల వ్యక్తిగా రూపొందాడు నెహ్రూ. మహాత్ముల కోవకు చెందిన వాడు నెహ్రూ. అమృతమూర్తి నెహ్రూ.

గోలుకొండ పత్రిక :

ప్రజాస్వామిక సామ్యవాద, దేశాభ్యున్నత జగత్కల్యాణ పలురకమైన చతుర్విధాశయాలకీ నెహ్రూ సాధన సంపత్తులు. ఆ చతుర్విధోసాధనసంపత్తితోనే సువిశాల భారత దేశాన్ని నడుపగలిగి యశస్సునార్జించాడు.

ఆంధ్ర జనత :

నవభారత దేశానికి గాంధీ దివ్యజ్యోతికాగా నెహ్రూఅశా జ్యోతి, గాంధీజీ తత్వవేత్తగా వెలుగొందగా నెహ్రూ తత్వప్రచార కుడే అయ్యాడు. అహింసమూర్తి బుద్ధుడుగా రూపొందాడు గాంధి. అశోకుడై వెలిశాడు నెహ్రూ. గాంధీ మహాప్రస్థానంకాగా నెహ్రూ మహాయాత్రికుడుగా యాత్ర సాగించారు. గాంధీజీ ఆధ్యాత్మిక శక్తి నిచ్చిన అవతార పురుషుడు పోతే నెహ్రూ ఆర్థిక, సామాజిక శక్తిని అభివృద్ధిపరచిన యుగపురుషుడు. ఒకడు పునాదికాగా రెండవవారు సౌధమైనాడు.

హిందూ :

దేశవిభజన, జాత్యహంకార ఉద్వేగాలు, వివిధ భాషోద్య మాటా మొదలైనవాటన్నింటినీ లక్ష్యపెట్టక నెహ్రూ భారత దేశాన్ని మతవివక్షత లేని ప్రజాసామ్య విధానపు కట్టుదిట్టాలతో

వుంచి సంక్షోభావం పురికొల్పి దేశాన్ని ఆర్థికాభివృద్ధివైపు వినూత్న పథంపై నడిపించగల శక్తిసామర్థ్యాలుగల మహానాయకుడవడంలో సంశయంలేదు. ప్రాచీన పోకడలనే అనుసరించక నవీన పద్ధతుల ఆచరించడానికి ప్రోత్సాహం కలుగజేసి దేశపురోభివృద్ధికి పాటు పడ్డాడు నెహ్రూ. ప్రధానమంత్రిగా ఆయన సాధించిన మహత్తరాభివృద్ధికి శాశ్వతిమైన స్మారకచిహ్నంగా ఉండిపోతుంది ఆయన చరిత్ర.

టైమ్స్ ఆఫ్ ఇండియా :

ప్రపంచశాంతికి అంకితమైన ఒక ఉత్తమ ప్రపంచ పౌరునిగా నెహ్రూ సంస్కరణం విభిన్న దేశాలకు చెందిన ప్రభుత్వాలనూ వ్యక్తులను ఏకోన్ముఖులనుగాచేసి తాను నివసించి, కృషిచేసిన దేశ సరిహద్దులకు అతీతమైనది విజ్ఞతను చూపిన ఆమహావ్యక్తి అంతిమ యాత్రను అందరూ సహకరించేటట్లు ప్రేరేపించింది.

హిందూస్థాన్ టైమ్స్ :

తన స్థానాన్ని తనంత సమర్థంగా నిర్వహించగల వ్యక్తి కాడనే వ్యక్తినేడు మనకు లేడు తన సర్వస్వాన్ని దేశానికి సమర్పణచెసి ఆఖరి శ్వాసవరకూ దేశసేవకే జీవితం అంకితంచేసి మానవోత్తముడుగా మనగలిగాడు మన నెహ్రూ. నెహ్రూ జీవిత చరమాంకంలో రాజనీతి విధానాలు మరింత బహిరంగంగానూ నిర్మాణయుతంగానూ ప్రతిఘటింపబడ్డాయి. ప్రజాపాలకుడుగా నెహ్రూ సాధించిన విషయం అమోఘమైంది.

ట్రిబ్యూన్

విప్లవాత్మకమైన ఈశకంలో సీజరుతత్వం ఎప్పుడూ అతిసమీపంలో వుంటుంది. అని నెహ్రూ తనొక అనామక వ్యాసంలో

ఉల్లేఖించారు. జవహర్‌లాల్ తానుకూడ సీజరులాగే భావించడం సంభవంకాదా? అక్కడే ఆయనకూ భారత దేశానికీ ప్రమాదం పొంచివుంది.

స్టేట్‌మన్ :

ఉత్సాహమూ, విశ్వాసమూ ఆయన సొత్తుగా నెహ్రూ దైవ స్వరూపాన్ని కలిగి వుండేవారు. ప్రధానమంత్రిగావున్న పదహారు సంవత్సరాలూ ఇదే విశ్వాసం కొనసాగుతూ వచ్చింది.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ :

నెహ్రూ మరణం భారత దేశానికి శూన్యతను కలుగజేసింది. ఒక నిజమైన ప్రజాసామ్యవాదిగా నెహ్రూ) దేశానికి నాయకత్వం వహించి ప్రజలను అనుసరించాడు. తరతరాలవరకూ తన కథను పదిమందీ చెప్పుకొనేటంత చరిత్ర సాధించగలిగాడు నెహ్రూ.

ఫ్రీప్రెస్ జర్నల్

ఏ కొద్దిమందికో లభించే అత్యంత సఫలవంతమైన జీవితం నెహ్రూకు లభించిందన్న విషయం ప్రపంచానికి తెలుసు. భారత దేశంలో ఆయన వెలిగించిన జ్యోతియందు తరాలవారికీ గర్వకారణంగా ప్రకాశించగలదు.

పేట్రియట్

భారతజాతి స్వచ్ఛందనాయకుడుగా స్వతంత్ర భారత దేశపు ప్రథమ ప్రధానిగా వెలుగొందాడు (శ్రీ) నెహ్రూ. ప్రపంచ వ్యవహారాలలో శాంతి, అంతర్జాతీయ అవగాహనలను పెంపొందించడంలో నెహ్రూ గణనీయమయిన కృషి చేసాడు. అనేక ప్రభుత్వాధినేతలు నెహ్రూ విధానాలలో ఏకీభవించ నప్పటికీ ప్రపంచవాణికి ఆయన ప్రతినిధి అయ్యారు.

మెయిల్ :

ప్రపంచ రాజకీయ నాయకులలో నెహ్రూ ప్రత్యేకత ప్రత్యేకంగానే గోచరిస్తుంది. ఆయనది విశాలమైన దృష్టి. నేడు ప్రపంచంలో ప్రచ్ఛన్నయుద్ధం ఛాయలు తగ్గడానికి స్వాతంత్ర్య ఉద్యమాలు తీవ్రతరం కావడానికి అగ్రరాజ్యాల రాజకీయ వ్యవహారాలు కట్టు తప్పక పోవడానికి కారణం నెహ్రూ నాయకత్వం ఏర్పడిన మూడవ శక్తి మాత్రమే. నెహ్రూ పాశ్చిమ దేశాలమధ్య సామరస్యం పొసగ చేసారు.

ధకున్ క్రానికల్ :

నెహ్రూ తన స్వశక్తి స్వబుద్ధితోనే ప్రధాన మంత్రి వంటి ఉన్నతమైన భాధ్యతగల పదవికి వచ్చారు. సమస్యలను ఎక్కువ ప్రయత్నం లేకుండానే త్వరిత గతిని అవగాహన చేసుకోడానికేగాక జాతిని విశిష్టమైన పునాదులపై ఏర్పాటు చేయడానికి కూడా ఆయనకు గల సహజ సిద్ధమైన బుద్ధికుశలత తోడ్పడింది. దేశీయ వ్యవహారాల తోనే ఆయన పూర్తి కాలాన్ని వినియోగించారు.

డైలీ న్యూస్

గత కొన్ని శతాబ్దాలుగా జాతి ఆశయాలు జాతి లక్ష్యాలు జాతి ఘనవిజయాలతో పెనవేసుకొన్న నాయకుణ్ణి భారత దేశం కోల్పోయింది. ఉత్తమ ఉన్నత ఆదర్శాలకు ఆయన నిదర్శనం.

పైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్

ఈ విశాల ఉప ఖండం యొక్క రాజకీయ ఆర్థిక పురోభివృద్ధిపై నెహ్రూ విధానాల ప్రభావం ఏవిధంగా ఉన్నప్పటికీ అనేక ఖండాల పేలో ఆయన ప్రజల మార్గదర్శకత్వానికీ ప్రోత్సాహానికీ ఎదురు చూచునట్లు చేసిన ఆయన మానవతా వాదిగా స్థానం పొందిన పొంది.

ఎకనామిక్ టైమ్స్ :

పోప్ ప్రపంచ ప్రఖ్యాత పురుషుడుగా గుర్తించినట్లే నెహ్రూను కూడా ఈ ప్రపంచం అంతటికి వాడిగానే పేర్కొంది. నెహ్రూ వాక్సుధాగరిమ, బాల్య జీవితకథలు, కుటుంబ చరిత్ర నిశ్యం దేహంగా చేసిన త్యాగాలు, పడిన బాధలు ఇవన్నీ ఆయనకు జాతిపై ఒక విధమైన అధికారాన్ని ఇచ్చాయి. నెహ్రూ స్వేచ్ఛ పూరిత వాది. పశ్చిమ దేశాల భౌతిక వాదలకు తూర్పు దేశాల ఆధ్యాత్మిక వాదాలకు గల అగాధాన్ని గూర్చి ఆయన ఎప్పుడూ అతిశయోక్తిగా వచించేవారు.

ఈ రీతిగా అనేక దేశాలు అనేక విధాలుగా భారత దేశం భవ్యంగా ఆంధ్ర బ్రహ్మాండంగా నెహ్రూను మేధావిగా యుగ పురుషునిగా రాజకీయ చతురునిగా ప్రజ్ఞానిధిగా ఇలా తమ తమ అభిప్రాయాలు వివిధ పత్రికల ద్వారా సంపాదకీయాల ద్వారా ప్రచురించి ప్రకటించారు. ఆయా పత్రికలలోని విషయ సర్వస్వాన్ని స్వీకరించి సారాంశ పూర్వకంగా నెహ్రూజీపై గల వ్యక్తిగత అభిమానాన్ని తెలియజేసికో గలిగాను. ఇది కేవలము సేకరణేగాని సహజ సిద్ధ భావాలు కావు.

జై హింద్

అమరజీవికి అశ్రుతర్పణం.

విదేశ ప్రముఖుల విషాద ప్రకటనలు.

సంకలన : సన్నిధానం నరసింహాశర్మ

ప్రధాని నెహ్రూ కీర్తిశేషులయి నందున అమెరికా దేశమునకు కలిగిన నష్టమును మాటలద్వారా చెప్పనలవికాదు. స్వతంత్ర భారత దేశమునకు ఆయన చేసిన సేవ చరిత్రపుటలలోనికి యేనాడో యెక్కినది. ప్రపంచంలో యుద్ధం లేకుండా చేయడానికి ఆయన అసమానమైన కృషి చేయడం ద్వారా సమస్తమానవాళికి ఆయన యెంతో సేవచేశారు. యుద్ధరహిత ప్రపంచమే ఆయనకు చక్కటి స్మృతి చిహ్నం.

శ్రీ లిండన్ జాన్సన్
అమెరికా అధ్యక్షుడు.

శ్రీ నెహ్రూ మరణం అపారమైన నష్టం. మనస్సుద్ధిగల ఒక ఆప్తస్నేహితుని కోల్పోయినాము. అభ్యుదయకర శక్తు లన్నింటికీ ఆయన మృతి విచారకరమైనది. భారత సోవియట్ దేశాల ప్రజల మధ్య మైత్రికి ఆయన చాలా కృషిచేసిన వ్యక్తి.

శ్రీ ఎన్. ఎస్. కృశ్చేవ్
రష్యా ప్రధానమంత్రి.

పండిట్ నెహ్రూ మాకు గొప్ప స్నేహితుడు. ఆయన ఒక ముఖ్యమైన రాజనీతిజ్ఞుడు. ఆయన మరణం ప్రపంచానికంతకూ తీరని నష్టం. ఆయన గొప్పమానవతావాది, తన ప్రజలకేగాక యావత్ప్రపంచమానవాళికీ శాంతీ, సౌఖ్యం చేకూర్చడానికై కృషి గావించిన మహామనీషి !

శ్రీ టిటో
యుగోస్లేవియా అధ్యక్షుడు.

ప్రధాని నెహ్రూ సోవియట్ ప్రజల స్నేహితుడు. మన తరం లోని మహానాయకులలో ఆయన ఒకరు. ఆయన మృతి యావత్ప్రపంచానికీ తీరనినష్టం.

శ్రీ బ్రజ్నేవ్
రష్యా అధ్యక్షుడు.

శాంతి రక్షణకు, సాంఘికాభ్యుదయానికి, ప్రజాస్వామ్యానికి కృషి చేసిన, సేవజేసిన గొప్ప రాజకీయ నాయకుడు నెహ్రూ! ఆయన మరణించారన్న వార్త నాకెంతో విచారాన్ని కలిగించింది. ఆయనను మేమెన్నడూ మరువలేము.

జనరల్ డీగోల్
ఫ్రాన్సు అధ్యక్షుడు.

శ్రీ నెహ్రూ మరణం నాకు చాలా విచారాన్ని కలిగించింది. సంక్షుభిత పరిస్థితులలో భారతజాతి ఒకగొప్ప నాయకుని కోల్పోయింది. భారత దేశమునకు యిది తీరని లోటు.

జనరల్ అయూబ్‌ఖాన్
పాకిస్తాన్ అధ్యక్షుడు.

శ్రీ జవహర్లాల్ నెహ్రూ మరణవార్త విని విచారించాను. ఈ సందర్భమున నా సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ చౌ-ఎన్-లై
చైనా ప్రధానమంత్రి.

ప్రధాని నెహ్రూ మరణం భారత దేశమునకేకాక మొత్తం ప్రపంచమంతటికి తీరని నష్టం కలిగించింది. అయన దూరదృష్టి గల

శ్రీ నెహ్రూ దివంగతులయిన వార్త విని కామన్వెల్తు దేశాలలోని ప్రజలేకాక, మొత్తం ప్రపంచ ప్రజలే విచారిస్తున్నారు. భారతదేశమునకు తీవ్రనష్టం కలిగిన యీ పరిస్థితులలో నేను నా కుటుంబంతో సహా సంతాప సందేశాన్ని పంపిస్తున్నాను.

బ్రిటిష్ రాణి ఎలిజబెత్.

శ్రీ నెహ్రూ మరణంవలన యావద్భారతదేశం ఒక మహానాయకుని! ప్రపంచం ఒక ఘనుడైన రాజకీయవేత్తను పోగొట్టుకొంది. ఆయన మరణం వలన కలిగిన విచారాన్ని వ్యక్తంచేయడానికి మాటలు చాలవు.

శ్రీ ఎన్‌క్రుమా
ఘనా అధ్యక్షుడు.

ఆయన (నెహ్రూజీ) మరణంతో నేనొక అంతరంగిక మిత్రుని కోల్పోయాను.

శ్రీ నాసర్
యునైటెడ్ అరబ్ రిపబ్లిక అధ్యక్షుడు.

భారతదేశానికే కాక మొత్తం ప్రపంచానికే నెహ్రూ మరణం వలన తీవ్రనష్టం కలిగింది.

శ్రీ ఆలీసబ్రీ
యునైటెడ్ అరబ్ రిపబ్లిక ప్రధానమంత్రి.

జవహర్లాల్ వంటి మహానాయకుని, శాంతిదూతను కోల్పోవడం ప్రపంచానికి దురదృష్టకరము.

శ్రీ ఇకెడా
జపాన్ ప్రధానమంత్రి.

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అస్తమించడం వలన ప్రపంచం ఒక శాంతి దూతను కోల్పోయింది. ఈ సందర్భముగా నా ప్రగాఢ సంతాపమును తెలియజేయుచున్నాను.

ఇరాన్ రాజు.

జవహర్లాల్ నెహ్రూ ఆసియా ఆఫ్రికాఖండాలలోని స్వాతంత్ర్యోద్యమాలకు మార్గదర్శకునిగానుండిన మహారాజనీతిజ్ఞుడు. ఆయన మరణం మనందరకు చాల నష్టం కలుగ జేసినది.

శ్రీ టుంకూ అబ్దుల్ రహమాన్

మలేషియా ప్రధానమంత్రి.

నేడు మహోన్నతమైన రాజకీయవేత్తను ప్రపంచం కోల్పోయింది. మానవజాతి శ్రీ నెహ్రూను మరువజాలదు.

శ్రీ మిల్టన్ ఓబోటే

ఉగాండా ప్రధానమంత్రి.

ప్రపంచశాంతి సాధనకు, అసంఖ్యాకమగు భారతీయుల సంక్షేమమునకు తనయావజ్జీవితమును అంకితము చేసిన వ్యక్తి శ్రీ జవహర్లాల్! ప్రధాని నెహ్రూ మరణ వార్త ప్రపంచానికి తీరని సంతాపమును కలుగజేయుచున్నది.

శ్రీ ఐసెన్ హోవర్

అమెరికా దేశపు మాజీ అధ్యక్షుడు.

శ్రీ నెహ్రూ తన దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను సరిగా అవగాహన చేసుకుని, సమస్యల పరిష్కారములలో ఎదురయ్యే అడ్డంకులను అన్నిటినీ దాటుకునిపోయె అపారమైన ధైర్యస్థైర్యములు కలిగియున్న వ్యక్తి. భారత స్వాతంత్ర్య వీరునిగా, స్వాతంత్ర్యానంతరం క్లిష్టపరిస్థితులలో ప్రథమ భారత ప్రధానిగా ప్రజలు ఆయనను జ్ఞప్తియందుంచుకొనెదరు.

శ్రీ అవెరల్ హారిమన్

అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి.

శ్రీ నెహ్రూ మరణం వలన ప్రపంచం ఒక శాంతి పరిరక్షకుని కోల్పోయింది. భారత దేశపు దుఃఖంలో అమెరికా పాలు పంచుకొంటున్నది.

శ్రీ డీన్‌రస్కు
అమెరికా విదేశాంగ మంత్రి.

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఎంత రాజనీతిజ్ఞుడో అంతగానూ రచయిత, వేదాంతికూడా, దాక్షిణ్యపరుడు, సంస్కృతీ సంపన్నుడూ మేధావంతుడు అయిన ఈ వ్యక్తి చేసిన అమోఘకృషివలన భారత దేశం ఒకేజాతిగా తయారయింది.

ఈ అమోఘనాగరికుడు మరణించాడని విని మేమందరమూ దుఃఖసాగరములో మునిగిపోయాము. ఆయన సమస్తమానవ కోటికీ చెందినవారు. వారి మరణం వలన మనలో మనకే ఏదో లోపం వస్తుందనిపిస్తుంది.

ప్రొఫెసర్ గాల్‌బ్రేత్
ఇండియాలో అమెరికన్ మాజీ రాయబారి.

విశ్వశాంతికోసం దీక్షతో కృషి చేస్తూ, మానవ స్వేచ్ఛా అవధులను విస్తరింప జేయడంలో పాటుపడిన కొద్దిమంది ఉత్తమ పురుషులలో నెహ్రూ ఒకరు. ఆయన మృతితో ప్రపంచం నిజంగా పేదదైపోయింది.

శ్రీ కార్ల్ రోవెన్
అమెరికా సమాచారశాఖ డైరెక్టరు.

శ్రీ నెహ్రూవలె ప్రపంచంపై తమ ప్రభావాన్ని ప్రసరింప జేసినవారు చాలా తక్కువమంది వుంటారు. నీతిపేరుతో స్నేహితులకు శత్రువులకు గుణపాఠాన్ని ఆయనంత కట్టుదిట్టంగా నేర్పినవారు

కూడా తక్కువమందే వుంటారు. ఆయన మృతివల్ల మానవజాతికి అపారనష్టం సంభవించింది.

సెనెటర్ మైక్ మాన్స్ ఫీల్డు
అమెరికా సెనేటు మెజారిటీ నాయకుడు.

ప్రధానమంత్రి నెహ్రూ మానవతావాది. మానసిక ఆత్మ సౌందర్యం కలవారాయన. ప్రపంచశాంతికై ఆయన అహర్నిశలూ కృషి చేశారు. భారతదేశమూ, ప్రపంచమూ ఒక మహానాయణ్ణి ఒక ఉత్తమవ్యక్తిని కోల్పోయాయి.

సెనెటర్ జాన్ షేర్మన్ కూపర్
ఇండియాలో అమెరికన్ మాజీ రాయబారి

మన తరంలో భగవంతుని గొప్పసృష్టిలో శ్రీ నెహ్రూ ఒకరు. ఆయన మరణంవలన కలిగిననష్టం ఏమిటనీ, ఎంతటిదనీ చెప్పగలమా? ఆయన మరణించారని తెలిసి కోటానుకోట్ల మానవ హృదయాలు ఉడికి పోయాయి.

శ్రీ అడ్లాయ్ స్టీవెన్సన్
ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారి.

తన దేశానికీ, ప్రపంచానికీ తన సేవలను, ఆలోచనలను అందిచ్చిన వ్యక్తి శ్రీ నెహ్రూ! ప్రస్తుతం మనతరం మహానాయకులలో ఆయన ఒకరనేది విశదమైన సంగతే! ఆయనలోగల స్నేహశీలత, ఆకర్షణ ఆయనకు మరింత వన్నె దెచ్చినది. ప్రధాని శ్రీ నెహ్రూ మృతిని నావ్యక్తిగత నష్టంగా అభివర్ణించు చున్నాను.

ఎల్స్ వర్త్ బంకర్
ఇండియాలో పూర్వపు అమెరికా రాయబారి.

ప్రధాని నెహ్రూ 14 సంవత్సరములు కారాగారములలో గడిపినా, తన జీవితంలో అధిక కాలాన్ని హరించివేసినవారిపై ఏవిధమై

నటువంటి క్రోధమును చూపమని మహాత్ముడు. ప్రపంచ ప్రముఖ శాంతిప్రియుడైన శ్రీ నెహ్రూ కీర్తిశేషులయినందుకు నేను చాలా విచారించుచున్నాను.

శ్రీ బెర్ట్రాండ్ రస్సెల్
ప్రపంచ ప్రముఖ తత్వవేత్త, అణ్వస్త్ర వ్యతిరేకి.

ప్రధాని నెహ్రూ మరణవార్తకు క్యూబన్ ప్రజలు అమితమైన దుఃఖమును పొందుచున్నారు.

శ్రీ అయోన్ వించా
క్యూబన్ అధ్యక్షుడు.

శ్రీ జవహర్‌లాల్ నిర్యాణవార్త స్విట్జర్లెండ్ ప్రభుత్వానికి దిగ్భ్రాంతి కలిగించింది. మహత్తర భారతజాతి ఒక గొప్ప రాజనీతిజ్ఞుని పోగొట్టుకున్న యీసమయంలో స్విట్జర్లెండ్ ప్రభుత్వం, ప్రజల యొక్క గాఢ సానుభూతిని తెలియజేయుచున్నాను. ఆయన మా దేశం పట్ల ప్రదర్శించిన ఆదరాభిమానాలను మేము ఎన్నడునూ మరువజాలము.

శ్రీ హెవ్ లుడ్విగ్ వాన్‌మూన్
స్విట్జర్లెండు అధ్యక్షుడు.

ప్రముఖ రాజనీతిజ్ఞుడు, భారతప్రధానియైన జవహర్‌లాల్ ఆకస్మిక మరణవార్త మమ్ములను కదిలించివేసినది. మా ప్రజలు, ప్రభుత్వం గాఢముగా విచారించుచున్నవి.

శ్రీ గుస్టాఫ్ అడోల్ఫ్
స్వీడన్ రాజు.

మా ఇండోనేషియా స్వాతంత్ర్య సమర సమయంలో శ్రీ నెహ్రూ మహోన్నత పాత్ర నిర్వహించుట వలన భారత ప్రజల వలెనే ఇండోనేషియా ప్రజలకునూ ఆయన సుపరిచితులు

నా ప్రియ స్నేహితుడు శ్రీ జవహర్‌లాల్ మృతికి మా ప్రభుత్వం తరపున, ప్రజల తరపున, నా తరపున విచారాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ సుకర్ణో
ఇండోనేషియా అధ్యక్షుడు.

భారత ప్రధాని మృతికి మా తీవ్ర సంతాపము తెలియ జేయుచున్నాము.

శ్రీ ఆంటోనిన్ నికోట్నా
చెకోస్లోవాకియా అధ్యక్షుడు.

శ్రీ నెహ్రూ మరణం సింహాళమునకు అతి దుఃఖ హేతుకమైన విషయ మయినది.

ఈ యుగమందు చీకటిని పారద్రోల గలిగిన ఒక దివ్యజ్యోతి ఆరిపోయినది

శ్రీమతి సిరిమావో బండారనాయికే
సింహాళ దేశ ప్రధాన మంత్రిణి.

నా ఆప్త మిత్రులలో ఒకడైన శ్రీ నెహ్రూ చరిత్రలో ఒక మహనీయమైన వ్యక్తి. ఆయనంటే నాకు అమిత గౌరవం వుంది. ఎన్నో సంవత్సరాలు తనను జైళ్ళలో వుంచినప్పటికి నీ బ్రిటన్ మీాద ఆయనకు ఆత్మగత ద్వేషభావం లేదు. అట్టి విశిష్టవ్యక్తి మృతివలన ప్రపంచమునకు అపార నష్టం సంభవించింది.

లార్డ్ మౌంట్ బాటెన్
ఇండియాలోని కడపటి వైస్రాయి.

భారత ప్రధాని మృతి మొత్తం ప్రపంచానికే విభ్రాంతి కరమైన విషయమయినది. ఇండియా తన ఘన నాయకుని కోల్పోయినది. శాంతి స్థాపనకు కృషి చేసిన వారిలో ఆయన దిట్ట!

శ్రీ వి. జె. సుక్సులైనెన్
మాజీ ఫిన్నిష్ ప్రధాని.

ప్రధాని శ్రీ నెహ్రూ మహా పురుషుడు! ప్రపంచమున గల రాజకీయ నాయకులందరిలోనూ ఆయన గొప్పవారు.

లార్డ్ అట్లీ
బ్రిటిష్ మాజీ ప్రధాన మంత్రి

ప్రధాని నెహ్రూ ఆసియా మహానాయకులలో ఒకరు. ఆయన మరణం అత్యంత విచార విషయం

శ్రీ లీ కువాన్ యూ
సింగపూర్ ప్రధాని

భారత ప్రధాని మృతి భారత దేశానికే కాక ప్రపంచమునకే తీరనిలోటు. ప్రపంచం ఒక ఘననాయకుని పోగొట్టుకున్నది.

కీన్యాటా
కీన్యా ప్రధాని.

శ్రీ నెహ్రూ మృతితో ఆసియా ఒక గొప్ప నాయకుని, శాంతి దూతనూ కోల్పోయినది. ఇందుకు ఫిలిప్పీన్స ప్రజలు దుఃఖించు చున్నారు

శ్రీ మాకపాగల్
ఫిలిప్పీన్స అధ్యక్షుడు

నెదర్లెండ్ విషయంలో శ్రీ నెహ్రూకు అమితాసక్తి వుండె డిది. ఆయన డచ్ చరిత్రను రచించారు. శ్రీ నెహ్రూ గొప్ప రాజకీయ నాయకుడు. ఆయనకు మా జోహార్లు అర్పించు చున్నాము.

డాక్టర్ జోసెఫ్‌లన్స
నెదర్లెండ్ విదేశాంగ మంత్రి.

శ్రీ నెహ్రూ మరణం అల్జీరియా ప్రజలకు తీవ్రవిచారాన్ని కలుగ జేసింది.

శ్రీ బెన్ బెల్లా
అల్జీరియా అధ్యక్షుడు.

జవహర్‌లాల్ మృతి జెందితిరన్న వార్త మాకు చాలా విచారాన్ని కలుగ జేసినది.

శ్రీ జాల్మన్ సాజన్
ఇజ్రాయిల్ అధ్యక్షుడు.

మానవతాగుణాలు మూర్తీభవించిన మహనీయు శ్రీ నెహ్రూ ఆయన మృతికి మిక్కిలి విచారిస్తున్నాము.

శ్రీ హుస్సేన్
జోర్డాన్ రాజు.

శ్రీ నెహ్రూ మృతి వలన సమస్త మానవాళికీ తీరని నష్టం సంభవించిది.

శ్రీ గిసప్పే సాగరల్
ఇటలీ విదేశాంగ మంత్రి

ప్రధాని జవహర్‌లాల్ భారత దేశమునకు చేసిన సేవ సుందు ముందు యింకనూ బాగుగ తెలిసిరాగలదు.

అనేక సంవత్సరములుగ నాకు ఆయనతో గల సన్నిహిత సంబంధాలను కలకాలము జ్ఞప్తిపెట్టు కొనెదను.

భారతదేశం తన మహానాయకుని, ప్రపంచ శాంతిని, న్యాయాన్ని ప్రేమించే ఘనులలో ఒక ప్రముఖుని కోల్పోయినది

శ్రీ చెస్టర్ బౌల్స్
ఇండియాలోని అమెరికా రాయబారి

గాంధీజీఆత్మ చైతన్యం మేళవించిన శ్రీ జవహర్లాల్ నెహ్రూ చైతన్యం కూడా కలకాలం నిలిచి వుండగలదు. నవభారత నిర్మాత, ఈ శతాబ్దపు మహోన్నత నాయకులలో ఒకరైన శ్రీ నెహ్రూ మనకిలేరు.

ప్రిన్స్‌నరోత్తం సిహనౌక్
కంబోడియా అధినేత.

శ్రీ నెహ్రూ మృతితో ప్రపంచం న్యాయంకోసం పోరాడే ఒక గొప్ప వీరుని కోల్పోయినది.

శ్రీ హెన్రిక్ లూబెక్
పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు.

శ్రీ జవహర్‌లాల్‌తో నాకు అనేక సంవత్సరాలుగా సన్నిహిత సంబంధాలు వున్నాయి. ఆ కారణం వలన ఆయన మృతి వ్యక్తిగతంగా నాకు చాలానష్టం.

శ్రీ హాల్యోక్
న్యూజిలాండ్ ప్రధాని.

ప్రపంచ శాంతి సాధనకై బ్రహ్మాండమైన కృషి సాగించిన మహనీయుడు శ్రీ నెహ్రూ! ఆయన మృతికి నేను అమిత విచారాన్ని పొందితిని.

శ్రీ కోన్రాడ్ అడినోవర్
పశ్చిమ జర్మనీ మాజీ ఛాన్సలర్

మహోన్నత భారతజాతికి ప్రియతమ నాయకులు, గురువు, అయిన శ్రీ నెహ్రూ మృతికి నేను మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం. ఆయన హఠాన్మరణం అభ్యుదయ కాముకులైన యావత్ప్రపంచ ప్రజలకు తీరనినష్టం, మా ప్రభుత్వం తరపున, కృశ్చేవ్ తరపున నేను గాఢ విచారాన్ని వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ అలెగ్జీ కోసిగిన్
రష్యా తొలి ఉపప్రధాని.

భారత స్వాతంత్ర్యోద్యమంలోను, స్వాతంత్ర్య సాధనానంతర కాలంలో తన జాతి అభివృద్ధికై శ్రీ నెహ్రూ చేసినకృషి, ప్రపంచ శాంతికై ఆయన చేసినకృషి, ప్రపంచ చరిత్రయందు చిరకాలం

నిలచిపోగలదు. ఆయన మరణానికి మాతీవ్ర సంతాపం తెలియ జేస్తున్నాం.

శ్రీ జహీర్ షా
ఆఫ్ఘనిస్థాన్ రాజు.

శ్రీ నెహ్రూ నవభారత నిర్మాత. ప్రపంచ రాజకీయములలో ఆయన ప్రదర్శించిన నిర్మాణాత్మక వైఖరే ఆయనకు ప్రముఖస్థానాన్ని సంపాదించి పెట్టింది. ఏ వ్యక్తీ సాధించలేని లక్షలాది ప్రజల అభిమానాన్ని ఆయన చూరగొన్నారు. ఆయన పవిత్రవాణిని మనం యిక వినలేము.

సర్ రాబర్ట్ మెకంజీస్
ఆస్ట్రేలియా ప్రధాని.

శ్రీ నెహ్రూ వర్గ, ప్రాంతీయ అభిమానాలు లేని విశిష్టవ్యక్తి మత ప్రసక్తి లేని రాజ్య వ్యవస్థకు ఆయన మూలపురుషుడు. ఈసను యమున నా ప్రగాఢ సంతాపమును తెలియజేయు చున్నాను.

ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్
'సరిహద్దు గాంధి'.

ప్రధాని నెహ్రూ మరణంవలన ఒక్క భారత దేశానికే కాక యావత్ప్రపంచానికీ, ముఖ్యంగా కామన్వెల్త్ దేశాలకు తీవ్రనష్టం సంభవించింది. భారత దేశమునకు మాహృదయ పూర్వక సంతాపం తెలియజేయు చున్నాము.

సర్ విలెక్ డగ్లస్ హ్యూం
బ్రిటిష్ ప్రధాన మంత్రి.

II స్వదేశీ ప్రముఖుల సంతాపాలు

1. రాష్ట్రపతి డా॥ యస్. రాధాకృష్ణన్ – శ్రీ నెహ్రూ స్వయంగా నిర్మించిన ఆధునిక భారత దేశం ఆయన అనుపమానమైన కృషికి గొప్ప చిహ్నం. అణురంగంలో సాధించిన అద్భుతమైన విజయాలకు ముగ్ధుడైన శ్రీ నెహ్రూ, మానవుడు పోరాటం సాగించ వలసిన ప్రబల శత్రువు. ఏ దేశమూ కాదని, యుద్ధాన్నే అతను ఎదిరించవలసి వుందని అభిప్రాయపడ్డారు. కనుకనే ఆయన శాంతి యుత సహజీవనం, సహకారం, అలీన సిద్ధాంతాలద్వారా వివిధ దేశాలమధ్య అవగాహనను పెంపొందించడానికి శాయశక్తులా కృషి చేశారు.''

2. గుల్జారీలాల్ నందా – ''శ్రీ నెహ్రూ నిఖిల ప్రపంచానికీ ఆప్తుడు. భారత దేశం ద్వారా ఆయన మానవాళికి సేవ చేశారు. జాతి పిత అందించిన స్వాతంత్ర్యజ్యోతిని ప్రకాశింప జేశారు గాంధీజీ ప్రబోధించిన సత్యమార్గాన్ని అన్ని యిబ్బందులనూ అధికమిస్తూ అనుసరించి జాతీయలక్ష్యానికి ఆయన నూతనత్వాన్ని చేకూ ర్చారు.''

3. ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ – ''గత 17 సం వత్సరాలనుంచి మన ప్రజాస్వామిక రిపబ్లిక్‌కు మార్గగామిగావున్న ఆ మహామేధావి యిక మనకు లేరు''

4. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ పట్టంథానుపిళ్ళై – ''ఇండియా ఒక విఖ్యాత జాతీయనాయకుడిని కోల్పోయింది. అన్ని దేశాలు అన్ని తరాలకు చెందిన గొప్ప రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు.''

5. జమ్ము–కాశ్మీర్, సదరెరియాసత్, డా॥ కరణ్ సింగ్ భారత దేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించిన నాయకాగ్రేసరులలో

ఆయన ఒకరు. అంతేకాదు, గత 17 సంవత్సరాలుగా ఆయన దేశానికి ఏకైక నాయకుడు''

6. మద్రాస్ గవర్నర్ జయచామరాజవడయార్ —''ఆయన మరణంవల్ల భారతావని ఒక గొప్ప దేశభక్తుడిని, నాయకుడిని కోల్పోయింది. ప్రపంచం ఒక రాజనీతిజ్ఞుడిని, పోగొట్టుకొన్నది''

7. గుజరాత్ గవర్నర్ మెహ్దీనవాజ్ జంగ్ — జవహరులాల్ జీ మృతితో దేశంలోవలెనే, మన హృదయాలలోకూడ శూన్యం ఏర్పడింది. ఆయన మార్గదర్శకత్వం అత్యవసరమైన ఈ తరుణంలో యీ దారుణం జరగడం మన దురదృష్టం''

8. ఒరిస్సా గవర్నర్ డా॥ ఎ. యన్. ఖోస్లా — ''భారత మాత ప్రకాశమానమయిన తన పుత్రరత్నాన్నీ కోల్పోయింది''

9. పాండీచరీ లెఫ్టినెంటు గవర్నరు. యస్. యల్. శిలం:— ''పండితనెహ్రూ మరణవార్త ఒక పెద్ద విఘాతం''

10. కాశ్మీర్ ప్రధాని జి. యం సాదిక్ — ''భారత దేశానికే కాక యావత్ప్రపంచానికీ తీరని లోటు.''

11. మహారాష్ట్ర ముఖ్యమంత్రి వి. పి. నాయక్ — ''దేశం ఈ విషాదాన్ని ఎలా తట్టుకుంటుందో ఊహించలేకుండా వున్నాను''

12. మద్రాస్ ముఖ్యమంత్రి ఎం. భక్తవత్సలం — ''దేశానికి మహావిపత్తు సంభవించింది.''

13. గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బలవంతరాయ్ మెహతా.— ''భారతదేశం జాతినేతను కోల్పోయింది''

14. యస్. యన్. త్రివేది.— ''మానవాళి గొప్ప శాంతి ప్రియుడిని కోల్పోయింది''

15. కె. యం మున్షీ।— ''మన జాతికి జీవితం ఆత్మ అయిన మన నాయకాగ్రేసరుడు రాలిపోయారు''

16 ప్రొఫెసర్ యన్. జి. రంగా ।– ''ఆయన అస్తమయంతో ఒక శకం ముగిసింది. నూత్నశకం ప్రారంభమయింది.''

17. యస్. ఏ. డాంగే – ''శ్రీ నెహ్రూ నిర్యాణం చెందడంతో మన జాతీయ చరిత్రయొక్క ఒక ఉజ్జ్వల ఘట్టం పరిసమాప్తమయింది. క్రొత్త అధ్యాయం ప్రారంభమవుతుంది.''

18. యు. యస్. ఢేబర్ – ''రాజకీయ నాయకు లెవ్వరూ కూడా యివ్వలేని శాశ్వత విలువలను గాంధీజీ, పండిట్ జీలు మనకు ప్రసాదించారు.''

19. మధులిమాయె – ''దేశ స్వాతంత్ర్యోద్యమంలో ఆయన అనుపమానమయిన పాత్రవహించారు''

20 సి. యన్ అన్నాదురై – ''సంఘర్షణలు కలతనవల్ల దేశానికి హాని కలుగకుండా కాపాడి దాని సర్వతోముఖాభివృద్ధికి కృషి చేశారు.''

21. శ్రీ ప్రకాశ – ''ఆయన లక్షలాది ప్రజలకు శక్తి ఉత్సాహాల నిచ్చిన ధీరోదాత్తుడు.''

22. బికనీర్ మహారాజా – ''మనం ప్రపంచానికి బుద్ధుడినీ, గాంధీని ప్రచాదించాము. ఇప్పుడు జగతికి ఒక నెహ్రూనుకూడా సమర్పిస్తున్నాము.''

23. సభాపతి సర్దార్ హుకుంసింగ్ – ''ప్రపంచంలోని ఐశ్వర్యాలన్నింటిలోకీ జనసంపదే శ్రీ నెహ్రూకు అత్యంత ప్రియమైనది. ప్రజానీకపు గౌరవ ప్రపత్తుల ఉన్నతికే ఆయన సర్వదా కృషి సల్పారు పరాధీనతతో క్రుంగేవారు ప్రపంచంలో యెక్కడయే ప్రాంతంలో వున్నవారికొరకు ఆయన హృదయం పరితపించేది. ఆర్థిక రాజకీయ యిత్యాది వలస తత్వాలన్నింటి నిర్మూలనకూ ఆయన ఎల్లప్పుడూ అగ్రగామిగా వుండి పోరాడారు.''

24. యం. సి. చాగ్లా :— "నౌక తన నాయకుడిని కోల్పోయింది. సాగరం యెంత అల్లకల్లోలంగా వున్నా సరే నౌకాయానం కొనసాగించ వలసిందే."

25. భూపేష్ గుప్తా :— "మానవాళి జీవించి వున్నంతవరకు శ్రీ నెహ్రూలాల్ పేరుకుండా నిలిచివుంటుంది."

26. కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ :— "సహనభావంతో యిచ్చి పుచ్చుకొనే వైఖరిని అవలంభించాలని శ్రీ జవహార్‌లాల్ నెహ్రూ మాకు నేర్పారు."

27. వి. కె. కృష్ణమీనన్ :— "మన దేశంలోనే కాదు ప్రపంచంలోనే జ్యోతి ఆరిపోయింది నేటి ప్రపంచ విఖ్యాత పురుషులలో ఆయన ఒకరు. మన జ్యోతి అనాధ అయింది."

ఇవి 1964 సం॥రం జూలై నెల "ఆంధ్రప్రదేశ్" అను సంచిక నుండి గ్రహింపబడినవి.

ఓం శ్శాంతిః, శ్శాంతిః, శ్శాంతిః

శ్రీ కొండపల్లి ముద్రాక్షరశాల, రాజమండ్రి-2.